స్వర్ణాంధ్రప్రదేశ్ సారథి

నారా చంద్రబాబు నాయుడు

అసెంబ్లీ ప్రసంగాలు

(2004 - 2014)

టి.డి. జనార్థన్

విక్రమ్ పూల

ప్రచురణ

Jayaprada Foundation

Hyderabad

NARA CHANDRABABU NAIDU
ASSEMBLY PRASANGALU (2004 - 2014)

©Jayaprada Foundation, Hyderabad

Edited by: TD Janardhan, Vikram Poola

Co-ordination: Venkat Koduri

First Edition: April, 2025

Copies: 1000

Price: Rs. 400 / $ 25

Published by:

Jayaprada Foundation

3A, Akshara Grand, Spaces & More Business Park,
Gachibowli, Hyderabad, Telangana - 500 032.
Phone: +91-96180 90983, 9885587666,
e-mail: support@jayapradafoundation.org
ntrc1923@gmail.com

Cover Design: Srinivas K.

Layout Design: Prasad Pala

DTP: Ismaiel Baig, Naresh Butta

Printed at: Kala Jyothi Process Pvt. Ltd.
#1-1-60/5, Iftekar Mansion Lane,
RTC Cross Road, Musheerabad,
Hyderabad - 500 020 (T.G.) Ph: 040-2764 5536

Copies Availabile at: Amazon & Navodaya Book Houe

Disclaimer: All rights reserved for Jayapradha Foundation, Hyderabad. This book or parts thereof may not be reproduced in any form, stored in any retrieval system or transmitted in any form by any means electronic, Print, Web Channels, recording or otherwise without prior written permission of the Writer.

దివ్యస్మృతి

శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి తల్లిదండ్రులు

కీ॥శే॥ నారా ఖర్జూరనాయుడు - శ్రీమతి అమ్మణ్ణమ్మ

పుణ్యదంపతులు

కీ॥శే॥ నందమూరి తారక రామారావు

శ్రీమతి బసవతారకం దంపతులు

ఆయన నిర్ణయాలు రాష్ట్ర దశ, దిశను మార్చాయి



పి. అశోక్ గజపతి రాజు

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన శాసనసభలో మాట్లాడిన ప్రసంగాలను సంగ్రహంగా రూపొందించిన పుస్తకానికి నేను 'ముందుమాట'ను అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ పుస్తకం ఆయనకు అన్ని ప్రభుత్వ రంగాల పట్ల గల అసమాన అవగాహనకు, వాటిపై వ్యూహాత్మక ప్రసంగాలకు మరియు తెలుగు ప్రజల ఉన్నత భవిష్యత్తు పట్ల అచంచలమైన నిబద్ధతకు నిదర్శనంగా కనిపిస్తుంది, నిలుస్తోంది.

ఆయన చేసిన ప్రసంగాలు తన దార్శనికత మరియు విధానాలను స్పష్టతతో మరియు దృఢ నిశ్చయంతో వ్యక్తీకరించడంలో అసాధారణ సామర్థ్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన ప్రసంగాలు స్ఫూర్తినివ్వడమే కాకుండా పారదర్శక పాలన, ఆర్థిక వృద్ధి మరియు సాంకేతిక పురోగతికి మార్గదర్శకంగా నిలిచాయి. ముఖ్యమంత్రిగా శాసనసభలో ఆయన ప్రసంగాలు, చేపట్టిన సంస్కరణలు, తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర దశ, దిశను మార్చడమే కాకుండా ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయమై, పాలన మరియు అభివృద్ధిపై ఆయనకున్న లోతైన అవగాహనను ప్రతిబింబించాయి.

అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఆయన చేసిన ప్రసంగాలు ప్రజల గొంతుకగా ఉంటూ క్లిష్టమైన సమస్యలను తనదైన శైలిలో లేవనెత్తుతూ, ప్రభుత్వ అసమర్థ విధానాలను ప్రశ్నిస్తూ నిర్మాణాత్మక పరిష్కారాలను సూచించేవారు. ఈ సమయాల్లో ఆయన సహనంతో చేసిన ప్రసంగాలు స్థితప్రజ్ఞత, ప్రజాస్వామ్య విలువలు మరియు బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకుడి పాత్రకు ఒక పాఠంగా/ఉదాహరణగా పనిచేస్తాయి/నిలుస్తాయి.

ఈ పుస్తకం విధాన నిర్ణేతలకు, రాజకీయ విద్యార్థులకు, పాలన మరియు నాయకత్వం యొక్క సూక్ష్మ నైపుణ్యాలను తెలుసుకోవాలనుకునే పౌరులకు ఒక అమూల్యమైన సంకలనం. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ పట్ల ఆయనకున్న అచంచలమైన అంకితభావాన్ని, విశాల దృక్పథానికి మరియు పాలక నాయకుడిగా, ప్రతిపక్ష గొంతుకగా తెలుగు ప్రజల భవిష్యత్తును రూపొందించడంలో ఆయన పాత్ర స్పష్టంగా కనిపిస్తుంది. ఈ అంతర్దృష్టితో కూడిన సేకరణను ఒకచోట చేర్చినందుకు రచయితను నేను అభినందిస్తూ మరియు ఇది రాబోయే తరాలకు ప్రేరణగా ఉపయోగపడుతుందని నమ్ముతున్నాను.

పి. అశోక్ గజపతి రాజు

తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు,
మాజీ కేంద్రమంత్రి

'అధికారంలోనే కాదు ప్రతిపక్షంలో కూడా ఆదర్శంగా నిలిచారు'

టి.డి. జనార్థన్

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సుదీర్ఘకాలంపాటు ముఖ్యమంత్రిగా సేవలందించిన అరుదైన నాయకుడు.. **శ్రీ నారా చంద్రబాబునాయుడు.** ఆయన రాజకీయ జీవితంలో అత్యంత క్లిష్టమైన సమయం ఏదంటే 2004-14 మధ్య ప్రతిపక్షంలో ఉన్న దశాబ్దకాలమేనని చెప్పాలి. 1995-2004 మధ్య దాదాపు 9 సంవత్సరాలపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాలలో అగ్రస్థాయిలో నిలిపిన శ్రీ చంద్రబాబునాయుడు గారిని రాజకీయంగా అణిచివేయడానికి ఈ సమయంలో అనేక కుట్రలు జరిగాయి. అప్పటి పాలకులు చంద్రబాబునాయుడు గారిని రైతు వ్యతిరేకిగా ముద్ర వేయాలని ప్రయత్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఐటీని ప్రోత్సహిస్తే, దానిని పేదల వ్యతిరేక నిర్ణయంగా చిత్రీకరించాలని చూశారు. అక్రమంగా అనేక కేసులు బనాయించారు. అసెంబ్లీలో సభా సంఘాలు వేశారు. చివరకు తెలుగుదేశం పార్టీని, చంద్రబాబునాయుడి గారిని బలహీన పర్చడానికి కొందరు నాయకులు వేర్పాటు వాదాన్ని తలకెత్తు కొన్నారు. రెండు ప్రాంతాల ప్రయోజనాలను కాపాడడానికి చంద్రబాబు గారు ప్రయత్నిస్తే.. రెండు కళ్ల సిద్ధాంతం పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు.

ఎవరు ఏవిధంగా విమర్శించినా, చంద్రబాబునాయుడు గారు మాత్రం ప్రాంతాలకతీతంగా తెలుగు ప్రజల శ్రేయస్సు కోసమే తపించారు. ఆ క్రమంలోనే ఆయన రైతులు, భూ నిర్వాసితులు, చేనేత కార్మికులు, బీడీ కార్మికులు, మత్స్యకార్మికులు, మహిళలు, విద్యార్థులు తదితర వర్గాల ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా అసెంబ్లీ వేదికపైన, అసెంబ్లీ వెలుపలా గట్టిగా గళమెత్తి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చైతన్యం కలిగించారు. రైతుల ప్రయోజనాల కోసం చంద్రబాబునాయుడు గారు 2 పర్యాయాలు ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. బాబ్లీ అక్రమ

ప్రాజెక్టు అంశంలో ఉద్యమించిన చంద్రబాబునాయుడి గారిని మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేశారు. నిజం చెప్పాలంటే ప్రతిపక్షంలో ఉన్న ఆ 10 సంవత్సరాలు నిరంతరం పోరాటమే ఊపిరిగా చంద్రబాబునాయుడు గారు ముందుకు సాగారు. 'వస్తున్నా మీకోసం' అంటూ నాటి ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు, దమన కాండ వల్ల నష్టపోయిన బాధితుల్లో భరోసా కల్పించడానికి రెండు పర్యాయాలు రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేశారు. చంద్రబాబునాయుడు గారు చేసిన ఉద్యమాలకు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున మద్ధతు లభించింది. పలు రాజకీయ పార్టీలు, సంస్థలు ముందుకొచ్చి ఆయనకు సంఘీభావాన్ని తెలిపాయి. ఈ ఐదేళ్లూ ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడిగారి నాయకత్వంలో తెలుగుదేశం కార్యకర్తలు సంఘటితమై సాగించిన పోరాటాలు, ఉద్యమాలు చరిత్ర సృష్టించాయి, నాటి పాలకుల వెన్నులో వణుకు పుట్టించాయి. పరిపాలనలో తన విశిష్టముద్రను వేసిన శ్రీ చంద్రబాబునాయుడు, ప్రతిపక్షం సమర్థవంతంగా తన బాధ్యతను ఎలా నిర్వర్తించాలో కూడా ఈ కాలంలో తెలియజెప్పారంటే అతిశయోక్తి కాదు.

ఈ మొత్తం సంఘటనలపై ఆనాడు అసెంబ్లీలో వాడీవేడీ చర్చలు జరిగాయి. నాటి పాలక పక్షం అనుసరించిన పేదలు, రైతు, బలహీన వర్గాల వ్యతిరేక విధానాలను అసెంబ్లీలో ఎండగట్టడంలో చంద్రబాబునాయుడు గారు విజయం సాధించారు. తనపై సాగిన రాజకీయ కుట్రలను పటాపంచలు చేశారు. ప్రజల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొన్నారు. ప్రతిపక్షనాయకుడిగా చంద్రబాబునాయుడు గారు అసెంబ్లీని నిర్మాణాత్మకంగా ఉపయోగించుకొన్న తీరు.. ఒక్క మాటలో చెప్పాలంటే అనన్య సామాన్యం. 2004-14 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన ఘటనలకు అద్దం పట్టే చంద్రబాబునాయుడి గారి అసెంబ్లీ ప్రసంగాల సంకలనాన్ని తెలుగుదేశం పార్టీ ఇన్‌హౌస్ మేగజైన్‌కు ఎడిటర్‌గా సుదీర్ఘకాలం పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ విక్రమ్ పూలతో కలిసి పుస్తకరూపంలో అందిస్తున్నాము. శ్రీ చంద్రబాబునాయుడి గారి విశిష్ట నాయకత్వం, ప్రజా ప్రయోజనాలు, హక్కుల పట్ల ఆయనకున్న నిబద్ధతకు ఈ అసెంబ్లీ ప్రసంగాలు అద్దం పడతాయి. ఈ తరం యువ నాయకులకు ఆయన ఆనాటి ప్రసంగాలు ఖచ్చితంగా మార్గదర్శకత్వం వహిస్తాయి.

టి.డి. జనార్థన్
మాజీ ఎం.ఎల్.సీ,
తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు
మరియు
చైర్మన్, ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ & వెబ్‌సైట్ కమిటీ
చైర్మన్ - జయప్రద ఫౌండేషన్

లోపలి పేజీలలో...

గవర్నర్‌గారి ప్రసంగాలపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాలు..

1. 'ప్రభుత్వానికి సహకరిస్తాం..
   తప్పదు నిర్ణయాలు తీసుకొంటే వ్యతిరేకిస్తాం' 1
2. 'రైతాంగాన్ని అవమానించడం కాంగ్రెస్ నేతలకు తగదు!..... 16
3. సంక్షేమ బడ్జెట్‌లో కోతలు పెట్టి
   బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారు 47
4. ఈ ప్రభుత్వంలో పేదల బతుకులు దారుణం 66
5. 'ఈ పాలనలో అన్ని రంగాల్లో అవినీతి, అక్రమాలు రాజ్యమేలుతున్నాయి'..... 83

చర్చలు..

1. అనంతపురం జిల్లా శాంతిభద్రతల
   పరిస్థితులపై చర్చ– వివరణ..... 103
2. నాడు వ్యతిరేకించిన వారే.. నేడు రాజకీయ
   పునరావాసం కోసం మండలి తెస్తున్నారు 107
3. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో
   ప్రాధాన్యతలు విస్మరించిన ప్రభుత్వం 112
4. చేనేత కార్మికుల సంక్షేమం–ఆత్మహత్యలు..... 141
5. రాజోలి బండ మళ్లింపు పథకం ఉన్న ప్రదేశంలో
   మినీ జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు అక్రమ నిర్మాణం 143
6. రాజోలి బండ మళ్లింపు పథకం ఉన్న ప్రదేశంలో
   జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు అక్రమ నిర్మాణం (కొనసాగింపు) 145

7. 610 జి.వో. అమలు..... 148
8. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, సిద్దేశ్వరంలపై సందేహాలు 151
9. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గురించి (కొనసాగింపు)..... 154
10. కోనేరు రంగారావు కమిటీ నివేదిక సిఫారసులపై చర్చ 165
11. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర అందించడం..... 183
12. మంత్రి మండలిపై అవిశ్వాస ప్రతిపాదన – చర్చ 201
13. తిరుమల తిరుపతి దేవస్థానపు పవిత్రతకు భంగం..... 247
14. రాష్ట్ర ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఇతర రాష్ట్రాలలోని సాగునీటి ప్రాజెక్టుల అక్రమ నిర్మాణం..... 252
15. ముస్లిం మైనారిటీలకు 4% రిజర్వేషన్‌లు..... 255
16. మిలియన్ మార్చ్ సందర్భంగా విగ్రహాల ధ్వంసం..... 260
17. మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం చర్చ 268
18. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లు–2013పై చర్చ 307
19. విద్యుచ్ఛక్తి ఒప్పందాలపై సమీక్ష..... 312
20. హెరిటేజ్ ఫుడ్స్‌పై కాలుష్యం ఆరోపణ – చర్చ..... 319
21. తెలుగును ప్రాచీన భాషగా గుర్తించుట 323
22. గంగవరం గ్రామంలో కాల్పులు – పోలీసుల దమనకాండ 327
23. బీడీ కార్మికుల సంక్షేమం..... 330
24. చేతి వృత్తుల వారికి బడ్జెట్‌లో సముచిత కేటాయింపులపై చర్చ..... 334
25. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలి!..... 338
26. రాష్ట్రలో విద్యుత్ పరిస్థితి – చర్చ 341

సంతాప తీర్మానాలు..

1. దేశంలో సంస్కరణలకు ఆద్యులు 345
2. కనివిని ఎరుగని ఉపద్రవం... సునామీ 347
3. పేదప్రజల పెన్నిధి 349
4. సామాన్యుడి స్థాయి నుంచి అసామాన్యుడిగా ఎదిగారు.....351
5. గొప్ప పోరాటయోధులు... స్ఫూర్తిదాత 353
6. నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన ప్రజాస్వామ్యవాది 356
7. గరీబోళ్ల నేతగా పేరుతెచ్చుకొన్నారు..... 359
8. విలువలకు చిరునామాగా నిలిచారు 361
9. 'ముంబై ఉగ్రదాడిలో అమరులైన వారికి నివాళి' 364
10. ఆయన మరణం రాజకీయాలకు తీరనిలోటు 369
11. తెలంగాణ తొలి, మలి ఉద్యమాలలో క్రియాశీల పాత్ర పోషించారు 371



ఎన్.టీ.ఆర్. స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

గవర్నర్‌గారి ప్రసంగాలపై
ధన్యవాదాలు తెలిపే తీర్మానాలు..

అసెంబ్లీలో శాసనసభ్యునిగా ప్రమాణం

'ప్రభుత్వానికి సహకరిస్తాం.. తప్పడు నిర్ణయాలు తీసుకొంటే వ్యతిరేకిస్తాం'

గవర్నర్ గారి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

04 జూన్, 2004

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఈనాడు గవర్నర్ ప్రసంగం గురించి మాట్లాడమన్నారు. ఇటీవల ఎన్నికలు జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాలు గెలవడం, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అపోజిషన్ పార్టీగా వచ్చిన సందర్భంలో ఈనాడు గవర్నర్ అడ్రెస్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడాలి. ఇటీవల జరిగిన ఎన్నికలు చూసినట్లయితే, 9 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండడం, అదేవిధంగా ఈ 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేయడం జరిగింది. ఎన్నికలు చూసినట్లయితే, 1,31,96,938 ఓట్లు తెలుగుదేశం పార్టీకిరాగా, 1,37,15,294 కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. ఆ విధంగా రెండు పార్టీల వ్యత్యాసం చూసినట్లయితే 5,18,356 ఓట్లు. కాంగ్రెస్ పార్టీవారు మిత్రపక్షాలయిన టీఆర్ఎస్, కమ్యూనిస్టుల అలయన్స్ వల్ల గెలవడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఒకసారి ఆలోచిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అందరం గౌరవించవలసిన అవసరం ఉంది. ఆ విధంగా తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా ప్రజల తీర్పును శిరసా వహిస్తుంది.

ఈ రోజు దేశవ్యాప్తంగా చూసినట్లయితే కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు తీర్పు ఇవ్వలేదు. ఇంతకుముందు 114 సీట్లు పార్లమెంట్‌లో ఉంటే ఇప్పుడు 135 సీట్లు గెలిచారు. ఇక్కడి నుంచి లోక్‌సభకి 31 సీట్లు వచ్చాయి. క్లియర్‌కట్‌గా కాంగ్రెస్‌పార్టీకి తీర్పు రాలేదు. కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మిత్రపక్షాలతో అధికారంలో ఉన్నా, ఈనాడు ఇద్దరు పోటీ పడ్డారు. కేరళ, పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్ట్ పార్టీలను చూసినట్లయితే తెలుస్తుంది. వారు ఆ రాష్ట్రాలో గెలిచి, కేంద్రంలో సపోర్ట్ చేయడం జరిగింది. ఈవిధంగా కేంద్రంలో క్లియర్‌కట్‌గా కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు తీర్పు ఇవ్వలేదన్న విషయం గుర్తుపెట్టుకోవాలి. కోయలేషన్ ప్రభుత్వంలో తప్పకుండా కమ్యూనిస్ట్ పార్టీలు సహకరించడం, ఆవిధంగా కొన్ని సీట్లు రావడం, ప్రభుత్వాన్ని ఫార్మ్ చేయడం జరిగింది. ప్రజాస్వామ్యంలో మెజారిటీ పార్టీకే తప్పకుండా హక్కు ఉంటుంది, అదే అధికారంలోకి రావడం జరుగుతుంది. అధికారంలో ఉన్నా, అపోజిషన్‌లో ఉన్నా మేము ప్రజల శ్రేయస్సు కోసం ముందుకు పోతామని స్పష్టంగా చెప్పాము. ఆ విధంగానే పని చేస్తాము. నేను కాంగ్రెస్‌పార్టీ తరపున సీఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారిని అభినందిస్తున్నాను. వారు అధికారంలో ఉన్నారు. మేము ప్రతిపక్షంలో ఉన్నాము. వారు నెరవేర్చే మంచి కార్యక్రమాలకు మేము ఎప్పుడూ సహకరిస్తాము. ప్రజల పక్షాన ఉంటాము.

ఈనాడు అభివృద్ధి కోసం వారు చేసే పనులకు తప్పకుండా మా పూర్తి సహకారం ఉంటుంది. ఆ విధంగానే వ్యవహరిస్తామని తెలియచేస్తున్నాను. ఈనాడు గవర్నర్ అడ్రెస్ చూసినట్లయితే, ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇక్కడ చాలా మంది సీనియర్ సభ్యులున్నారు. మొత్తం తెలుగుదేశం పార్టీలో ఏమయితే చేశామో, అవన్నీ చాలావరకూ రిపీట్ చేయడం జరిగింది. అవన్నీ వచ్చాయి. ఆ విధంగా తెలుగుదేశం పార్టీ పాలనలోని అంశాలను ప్రభుత్వ పాలనలో అంశాలుగా దాన్నే డిటోగా తీసుకువచ్చారని మరొకసారి గుర్తుకు తెస్తున్నాను. దేశంలో మొట్టమొదటిసారిగా యాంటీఇన్‌కంబెన్సీ ఫ్యాక్టర్ పని చేసింది. మన రాష్ట్రంలోనే కాకుండా చాలా రాష్ట్రాల్లో చూస్తే, పరిపాలన మారాలన్న ప్రగాఢ విశ్వాసం ప్రజలలో ఉండడం కనబడుతోంది. కేరళలో రెండున్నర సంవత్సరాలుగా యు.డి.ఎఫ్. పోయి కాంగ్రెస్ వచ్చింది. పంజాబ్, హర్యానా, గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర చాలా రాష్ట్రాల్లో యాంటీఇన్‌కంబెన్సీ ఫ్యాక్టర్ బ్రహ్మాండంగా పని చేసింది. ఇదే కాకుండా తెలుగుదేశం పార్టీకి ఈ విధంగా ఎలా జరిగిందనేది ఒకసారి అనలైజ్ చేసుకోవాలి. ఎప్పుడైనాకూడా రాజకీయ పార్టీలు పని చేసేది ప్రజల సమస్యలను పరిష్కారం చేసి ప్రజల నమ్మకాన్ని కూడగట్టుకోవడానికే.

ఆ విధంగా 9 సంవత్సరాలు ఈ రాష్ట్రంలో పరిపాలన చేసిన తరువాత ఈ రోజు ఎందుకు ఈ విధంగా ఓట్లు వచ్చాయి, ఏ విధంగా మార్పులు, చేర్పులు చేసుకోవాలో ఆలోచించే ప్రయత్నం చేస్తున్నాము. ఆ విధంగా ఆలోచిస్తే, చాలా విషయాలు చాలా స్పష్టంగా తెలిశాయి. ఒక పక్కన రాష్ట్రంలో కరువు, ఇంకొక పక్క సామాజిక వర్గాలు దూరంకావడం, మరొక పక్క ఉద్యోగ వర్గాలు వీరు ఎందుకు చేశారో? కొన్ని వీరు రాజకీయంగా ఉపయోగించుకోవడం వల్ల ఇలా జరిగింది. ఆ విషయాలన్నీ సమీక్ష చేసుకొని రాబోయే రోజులలో ముందుకు పోవాలనే పరిస్థితికి వచ్చాము. ఈ రోజు ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా రిఫార్మ్ ద్వారా

(మానవీయకోణంతో) హ్యూమన్ ఫేస్‌తోపోతాము. ఇందులో వారు చెప్పడం జరిగింది. మన్మోహన్‌సింగ్ గారు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రిగా ఎకనామిక్ రిఫార్మ్స్ ప్రారంభించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా ఎకనమిక్ రిఫార్మ్స్ హ్యూమన్‌ఫేస్‌తో ముందుకుపోవడం జరిగింది. గత 9 సంవత్సరాలు చూస్తే అనేక విషయాలు ఆలోచించుకొని ఈరాష్ట్రంలో ఏ విధంగా పేదరిక నిర్మూలన కోసం అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి? మెరుగైన జీవన ప్రమాణాలు ఎలా పెంచాలని ఆలోచించి ఆ విధంగా అనేక కార్యక్రమాలు చేశామని తెలియచేస్తున్నాను.

నేను ముఖ్యమంత్రి అయ్యే నాటికి, రాష్ట్రం ఒక పక్క ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉండేవి. కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్రం ఉన్నప్పుడు నేను ముఖ్యమంత్రి అయిన విషయాన్ని మీద్వారా ఈ సభ దృష్టికి తెస్తున్నాను. వనరులు పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అనేక వనరులు, ప్రాజెక్టులను క్లియర్ చేసుకోవడం జరిగింది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే డబ్బు అవసరం ఎంతో ఉంటుంది. తక్కువ వడ్డీతో వనరులను మొబిలైజ్ చేసుకొనేందుకు చర్యలు గైకొంటే, ఇదే సభలో వరల్డ్ బ్యాంకు నుంచి అప్పు తెస్తున్నందుకు క్రిటిసైజ్ చేశారు. ఆ రోజు వరల్డ్ బ్యాంకు నుంచి కాకుండా, విదేశీ సంస్థల నుంచి రూ.15,364 కోట్లు తీసుకువచ్చాము. అందులో అప్పుగా రూ.8,611 కోట్లు, గ్రాంటుగా రూ.6,835 కోట్లు ఉంది. అంటే, 44 శాతం గ్రాంటుగా తీసుకువచ్చామని తెలియజేస్తున్నాను. ఈ డబ్బుని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైన, హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ పైన ఖర్చు చేసి ముందుకు వెళ్లామని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి, ఎప్పటికప్పుడు ఏ విధంగా డబ్బు తెచ్చుకోవాలో ఆ విధంగా తెచ్చుకొన్నాము.

ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్రం ఉన్నప్పుడు నేను ముఖ్యమంత్రి అయిన విషయాన్ని ఈ సభ దృష్టికి తెస్తున్నాను. వనరులు పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అనేక వనరులు, ప్రాజెక్టులను క్లియర్ చేసుకోవడం జరిగింది.

దూరదృష్టితో ఆలోచించి, రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి, మెరుగైన జీవన ప్రమాణాలు ఏ విధంగా ఇవ్వాలి, మౌలిక వసతులు ఎట్లా పెంచాలన్న విషయమై ఎక్కువగా శ్రద్ధ వహించి చేశాము. రాష్ట్ర భవిష్యత్తుని ఆలోచించి, స్ట్రక్చరల్ లోన్స్ అడ్జస్ట్‌మెంట్ కింద రూ.1,440 కోట్లు తీసుకువచ్చాము. అందులో ఎక్కువ భాగం గ్రాంటు క్రింద వచ్చింది. ఫిస్కల్ ఇన్సెంటివ్ కింద, సమర్థవంతమైన ఆర్థిక విధానంతో పనిచేయడం వల్ల, రూ.173 కోట్ల డబ్బుని ఎన్నికలకు ముందే కేంద్రం నుండి మనం తీసుకోగలిగాము. ఎ.పి.డి.ఆర్.పి. కింద పవర్ సెక్టార్ ఉంది. పవర్ సెక్టార్‌ని సమర్థవంతముగా రన్ చేయడం వల్ల రూ.265 కోట్ల క్యాష్ వచ్చింది. రూ.800 కోట్లకి క్లెయిమ్ చేశాము. కేంద్రంలో ఏ ఏ స్కీమ్స్ ఉన్నాయో, ఆయా స్కీమ్స్‌ని మన రాష్ట్రానికి తీసుకురావడానికి పనిచేశామని మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. దేశంలో తలసరి సగటు ఆదాయంలో మన రాష్ట్రాన్ని 5వ స్థానానికి, గ్రోత్ రేటులో నాల్గవ స్థానానికి తీసుకువచ్చాము. దూరదృష్టితో ఆలోచించి మేము తీసుకొన్న నిర్ణయాలను ప్రణాళికా సంఘం అనేక పర్యాయాలు అభినందించిన

విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరుతున్నాను. ఒకప్పుడు వరల్డ్ బ్యాంకు నుంచి ఋణాలు తెస్తుంటే మీరు క్రిటిసైజ్ చేశారు. నిన్న, మొన్న రోశయ్య గారు మాట్లాడుతూ, మేమూ వరల్డ్ బ్యాంకు నుంచి ఋణాలు తెస్తామని, దానికి వ్యతిరేకం కాదని చెప్పారు. నేను వారిని తప్పు పట్టడం లేదు. ప్రభుత్వం అన్న తరువాత, ఏ విధంగా చేయాలో ఆ విధంగా చేస్తారు. ముందు ఏ విధంగా మాట్లాడారో, నేడు ఏ విధంగా మాట్లాడుతున్నారో, రేపు రాబోయే రోజుల్లో ఏ విధంగా వ్యవహరిస్తారో ప్రజలే గమనిస్తారు. ప్రభుత్వానికి డబ్బు కావాలంటే, వనరులను సమకూర్చుకోవాలి. అది కాకపోతే, కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్‌లో అక్కడ నుండి తెచ్చుకొనే వసతులు ఉన్నాయి. అదీ కాకపోతే, బయట నుండి బారోయింగ్స్ చేస్తాము. మార్కెట్ బారోయింగ్స్, బాండ్స్ లాంటి వాటి వల్ల కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వీటి నిమిత్తం, కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వాల్సి వస్తుంది.

దీంట్లో లిబరల్‌గా చేయరు. బయట నుండి తీసుకురావాలంటే పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ కానీ, ఇంకోటికాని ఉంటుంది. ఏ బారోయింగ్స్ తీసుకురావాలన్నా కొన్ని ఇబ్బందులు ఉంటాయి. దాని ప్రకారంగా బారోయింగ్స్ చేస్తాము. చాలా పర్యాయాలు ఈ సభలో ఎక్సటర్నల్ ఏజెన్సీస్ ఏమిటి? ఏ విధంగా రేటాఫ్ ఇంట్రస్ట్ ఉంటుందన్న విషయాల గురించి డిస్కషన్స్ వచ్చినప్పుడు చెప్పాను. అలా చెప్పినప్పుడు, కావాలంటే దీని కంటే తక్కువ ఇంట్రస్ట్‌కి సొమ్ము వచ్చే పరిస్థితి ఉంటే, దాని గురించి ప్రతిపక్షాలు చెబితే, అక్కడ నుండి నేను బారో చేస్తానని అనేక పర్యాయాలు చెప్పాను. కానీ, మీరు బాగా విమర్శించారు. గ్రామ గ్రామానికి వెళ్లి ప్రతి ఒక్కరిపైనా అప్పు భారం ఉంటుందని చెప్పారు. కానీ, నేడు మీరు తక్కువ వడ్డీకి డబ్బు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే అభినందిస్తాను. రాష్ట్రాభివృద్ధి జరగాలి. తెలుగుదేశం పార్టీ రాష్ట్రాభివృద్ధినే కాంక్షిస్తుంది తప్ప మరొకటి కాదని, రాష్ట్రాభివృద్ధికి మీ ప్రభుత్వం తీసుకొనే చర్యలకు ఎప్పుడూ సహకరిస్తామని తెలియజేస్తున్నాను. ఆ రోజు మేము బారోయింగ్స్ చేస్తే అప్పులు చేశామని చెప్పారు. ఈ రోజు మీరు మాట్లాడుతున్నారు. మీరు ఏ విధంగా డబ్బు మొబిలైజ్ చేస్తారు? తక్కువ వడ్డీకి ఎక్కడెక్కడ నుండి డబ్బు తీసుకు వస్తారు? కేంద్రంలో మీ ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలుగుదేశం పార్టీ 9 సంవత్సరాలు అధికారంలో ఉండగా 7 సంవత్సరాలకు గాను మేము బలపరిచిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. ఆ సమయంలో మేము ఏ విధంగా వనరులు తీసుకువచ్చామో ఆ లెక్కలన్నీ మీ దగ్గర ఉన్నాయి. నేడు మీరు ఏ విధంగా కేంద్రాన్ని ఒప్పించి, డబ్బు తీసుకువస్తారు? ఏ విధంగా రాష్ట్రాభివృద్ధి చేస్తారు? ఏ విధంగా పర్‌క్యాపిటా ఇన్‌కం పెంచి ముందుకు వెళతారు? ఏ విధంగా అప్పు భారం తగ్గిస్తారో, ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని తెలుపుతున్నాను. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, పాలక పక్షంలో ఉంటే మరో మాట అనే పరిస్థితి పోవాలి. వాస్తవిక దృక్పథంతో ఆలోచించాలని కోరుతున్నాను.

తెలుగుదేశం పార్టీ రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు సంవత్సరాల పాటు కరువు వచ్చింది. ప్రజలు అనేక ఇబ్బందులపాలయ్యారు. రాష్ట్రంలో పేదవారికి పని లేకుండా పోయింది. వ్యవసాయంలో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. పూర్తిగా పంటలు రాక నష్టపోయే పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితులను అధిగమించడానికి పెద్దఎత్తున కార్యక్రమాలు

చేయడం జరిగింది. కరువు కోసం, రైతుల కోసం గవర్నర్ అడ్రెస్‌లో చాలా విషయాలు చెప్పారు. అప్పట్లో ప్రొడక్టివిటీ పెంచడం, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పెద్దఎత్తున చేశాము. ఆరోజు రాష్ట్రంలో ఆరు వందల కోట్ల రూపాయలతో ఒక ప్యాకేజీ ఇచ్చాము. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి వడ్డీ మొత్తం రైటాఫ్ చేయించాము. ఆరు శాతం వడ్డీ మాఫీ ఇచ్చాము. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చెప్పాము. నాలుగు శాతం వడ్డీకి ఇస్తామని చెప్పాము. మీరు మూడు శాతానికి ఇస్తామని అన్నారు. చాలా సంతోషం. దీన్ని అమలు చేసి పూర్తిగా కమర్షియల్ బ్యాంకులు, కో-ఆపరేటివ్ బ్యాంకులకి, ఎవరైతే ఆర్టిజన్స్, డ్వాక్రా తదితరులందరికీ మూడు శాతానికే ఇస్తామని అన్నారు. ఇది మంచిదే. మీరు ఇవ్వగల్గితే సంతోషమని తెలియజేస్తున్నాను.

పెద్ద ఎత్తున ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాము. పోయిన సంవత్సరం రూ.175 కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకొన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. 7.40 లక్షల క్వింటాళ్ల విత్తనాలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాము. 75శాతం సబ్సిడీ ఇచ్చాము. పంటలు పూర్తిగా నష్టపోయిన మన రైతులు మళ్లీ వర్షాలు పడితే, మళ్లీ విత్తనాలు కావాలంటే 90 శాతానికి ఇచ్చాము. జింక్ సల్ఫేట్, జిప్సం సరఫరా చేశాము. మెక్రో న్యూట్రియంట్స్‌ని ఇచ్చి భూసారాన్ని ఏ విధంగా పెంచాలో అన్ని చర్యలు తీసుకొన్నామని తెలియజేస్తున్నాను. ఇది కాకుండా పవర్ సబ్సిడీలో రూ. 400 కోట్ల గురించి చెప్పారు. సంతోషం. ఈ రోజు రూ.1,600 కోట్ల చొప్పున ప్రతి సంవత్సరం క్రాస్ సబ్సిడీకని, గవర్నమెంట్ నేరుగా ఇవ్వడం కానీ, ఆ విధంగా చూస్తే 19,482 కోట్లు రాష్ట్రంలో మనం సబ్సిడీ ఇచ్చాము.

అదేవిధంగా గవర్నమెంటు గడచిన 9 సంవత్సరాలలో రూ.19,482 కోట్ల సబ్సిడీ ఇచ్చిందని తెలియజేస్తున్నాను. అదే విధంగా రైతుబంధు పెట్టాము. టెక్నాలజీ తీసుకువద్దామని అనుకున్నాం. అది కూడా మీరు యాక్సెప్ట్ చేశారు. 9 సంవత్సరాలలో రూ.10,286 కోట్లను ఖర్చుపెట్టాం. 12 లక్షల 37 వేల ఎకరాల భూమికి నీళ్లు ఇచ్చాము. 17 లక్షల 59 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరణ చేశాము. ఈ రోజు మీరు ఎక్కడ ఇచ్చారని అంటున్నారు. రికార్డులు ఉన్నాయి. వాటిని చూడండి. ఏఏ ప్రాజెక్టులలో ఎంత అదనంగా ఆయకట్టు తీసుకువచ్చామో చూడండి. ఎంత గ్యాప్ ఆయకట్టు ఫిలప్ చేశామో రికార్డులు మీ వద్ద ఉన్నాయి. చూడండి. కరువు వచ్చినపుడు ఆంధ్ర రాష్ట్రంలో మనకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గడచిన 40 సంవత్సరాలలో 20 సంవత్సరాలు కరువు వచ్చింది. గడచిన 20 సంవత్సరాలలో 12 సంవత్సరాలు కరువు వచ్చింది. అదేవిధంగా ఒకసారి కరువు వస్తుంది, ఒకసారి సైక్లోన్ వస్తున్నది. ఈ విధంగా రైతాంగానికి, రాష్ట్రం పైన ఆర్థిక వ్యవస్థకి చాలా ఇబ్బందులు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. అందువల్ల ఆ రోజు మేము అందరం ఆలోచించి వాటర్‌షెడ్ డవెలప్మెంట్ తీసుకువచ్చాం. ఆ రోజు 'నీరు-మీరు' కార్యక్రమాల ద్వారా అప్ ల్యాండ్స్ ఎక్కడ ఉన్నాయో అక్కడ పెద్ద ఎత్తున స్ట్రక్చర్స్ నిర్మించాలనుకున్నాము. రూ.2,500 కోట్లు ఖర్చు పెట్టాము. ఆ రోజు మీరు ఇక్కడ ప్రతి పక్షంలో ఉండి ఈ కార్యక్రమం అనవసరమని అనేక విధాలుగా మాట్లాడారు. ఈ రోజు ఈ బడ్జెట్‌లో చూస్తే దానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, అప్ ల్యాండ్ అంతా కూడా ఈ వాటర్ స్ట్రక్చర్స్ వస్తే తప్ప మరొక మార్గం లేదని అన్నారు.

మీరు ఇక్కడ 'నీరు-మీరు' అని పేరు చెప్పాల్సి వస్తుందని బాధపడుతూ, ఆ పేరు మార్చి వాటర్ స్ట్రక్చర్స్ అంటూ ఇక్కడ యాజిటీజ్ పెట్టారని తెలియజేస్తున్నాను. మనం ఒకటి ఆలోచించాలి. ఈ రాష్ట్రంలో ఉన్న నీటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆ విధంగా ఉపయోగించుకోవాలి. మనకు మేజర్‌గా రెండు రివర్స్ ఉన్నాయి. ఒకటి కృష్ణ, రెండవది గోదావరి. ఈ రోజు కృష్ణా నదిని చూసినట్లైతే నీరు ఎంత ఉన్నదో మనకు తెలుసు. ఇదివరకు మీరు ఇక్కడ ఉన్నారు. స్ట్రక్చర్స్ లేకుండా, కాల్వలు, ప్రాజెక్టులు లేకుండా నీళ్లు రావు. ఆల్మట్టి కట్టిన తర్వాత, పైన ఇంకా వాళ్లకు కావలసిన పెండింగ్ ప్రాజెక్టులు వచ్చిన తర్వాత మనకు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ఆ విషయాన్ని మేము పదే పదే అడిగాము. మిమ్మల్నీ సహకరించమని చెప్పాము. యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్‌లో ఆ రోజు ప్రధాన మంత్రిగా దేవెగౌడ గారు ఉన్నారు. వారిని అడిగి యునైటెడ్ ఫ్రంట్ తరపున ఐదుగురు సభ్యుల కమిటీ ఒక దానిని వేశాము. జ్యోతి బసు గారి ఆధ్వర్యంలో ఆ ఐదుగురి సభ్యుల కమిటీ ఆల్మట్టిపై 524 మీటర్స్ ఎత్తు కాదనీ, 519 మీటర్స్‌కే కన్ఫైన్ కావాలి అని రిపోర్ట్ ఇప్పించగలిగాము. అయితే మొన్నటి వరకు మీరు మాట్లాడలేదు. మీ ప్రభుత్వం వచ్చాక కృష్ణా నదీ జలాల విషయం పరిష్కరిస్తామనే ఉద్దేశంతో మీరు నాడు మాట్లాడలేదు.

ఈ రోజు ప్రజలు మీకు ఇక్కడ ఓట్లు వేశారు. కర్ణాటకలో, మహారాష్ట్రలో, కేంద్రంలో మీ ప్రభుత్వమే ఉన్నది. ఇక్కడా మీ ప్రభుత్వమే. నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను ఈ విషయమై మీరు ఈ రోజు ఆలోచించండి. ఏదయితే ఎడిషినల్ సర్‌ప్లస్ వాటర్ ఉందో దానిపైన మనకు హక్కు ఉంది. ఈ రోజు మనం ప్రాజెక్టులు కట్టిన తర్వాత నీళ్లు కూడా అవసరం. ఒకసారి ఫ్లడ్ వస్తే అవి పనికి వస్తాయి గానీ, ప్రతి సంవత్సరం కృష్ణా నదిలో వాటర్ ఉండాలి. కృష్ణా నదిలో నీరు తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఆ విధంగా నీరు తగ్గినపుడు మనకు వచ్చే నీరు రాకపోతే చాలా ప్రమాదాలు వస్తాయని తెలియజేస్తున్నాను. అందువల్ల ఈ రోజు మన సి.ఎమ్ గారు చాలా గట్టిగా చెప్పారు. నిన్న, మొన్న మాట్లాడుతూ ఈ విషయంలో ట్రిబ్యునల్‌కు వదలిపెట్టామని అన్నారు. నేను అడిగేది ఈ రాష్ట్రం ప్రయోజనం పొందాలి. మన రాష్ట్రాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

మీకు అక్కడ పరపతి ఉంది. ఆ పరపతిని ఉపయోగించుకోవాలి. మీ ప్రభుత్వమే అక్కడా ఉంది. ఈ రాష్ట్ర ప్రజలు మీకు ఎక్కువ ఓట్లు వేశారు. మీరు మెజారిటీతో ఉన్నారు. టీడీపీ ప్రభుత్వం కేంద్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఉన్నపుడు చాలా వరకు ఎన్నో బెనిఫిట్స్ తీసుకువచ్చింది. మీరు కూడా ఈ విషయం ఆలోచించండి. ఈ సమస్య పరిష్కారం కాంగ్రెసు పార్టీ చేతుల్లో ఉంది. వేరే పార్టీ చేతిలో లేదు. ఒకప్పుడు మా టీడీపీ పార్టీ నుంచి ఎన్.డి.ఎ.లో ఎన్నో ప్రాజెక్ట్‌లను మేము అడిగాము. ఈ రోజు మీ ప్రభుత్వం నాలుగు చోట్ల ఉంది. కేంద్రంలో, 3 రాష్ట్రాలలో ఉంది. మీరు అందరూ ఆలోచించుకుని శాశ్వతంగా సర్‌ప్లస్ వాటర్‌ను, మనకు రావలసిన షేర్‌ను తెప్పించుకోవడం కోసం కృషి చేయండి. ప్రజలు మిమ్ములను అభినందిస్తారు. ఆ విధంగా మంచి జరుగుతుంది. రాష్ట్రం ముందుకు పోవడం కోసం పూర్తిగా ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను.

గోదావరిలో నీళ్లు ఉన్నాయి. నిన్న మీ మంత్రి గారే చెప్పారు. 3 వేల టీఎమ్‌సీల నీరు 30 సంవత్సరాలుగా సరాసరి సముద్రంలోకి పోతున్నదని అన్నారు. భూములన్నీ మెట్ట ప్రాంతంలో పైన ఉన్నాయి. నీరు కింద జెనరేట్ అవుతున్నది. ఆ నీరు కావాలంటే మనకు లిఫ్ట్ ఇరిగేషన్ తప్ప వేరే మార్గం లేదు. ఆ విధంగా గోదావరి నదిలోని సర్‌ప్లస్ వాటర్‌ను సముద్రంలోనికి వెళ్లే నీటిని మనం ఉపయోగించుకోవాలి. అందుకు గాను మీరు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఒక టైం బౌండు ప్రోగ్రాం ఇచ్చారు. చాలా సంతోషం. మీరు అది చేయగలిగితే అందరూ అభినందిస్తారు. అయితే మీరు ఇచ్చిన టైమ్ బౌండు ప్రోగ్రాంలో డబ్బులు ఏ విధంగా మొబిలైజ్ చేస్తారు? అది చెప్పే పరిస్థితిలో మీరు లేరు. డబ్బులు ఎంత అని చెప్పకుండా కడమవి అన్నీ మాట్లాడితే మీరు చెప్పిన ప్రకారం కార్యక్రమం నెరవేర్చలేరు. ఏ విధంగా చేసి మీరు ఈ ప్రాజెక్ట్‌లను పూర్తి చేయడం కోసం ప్రయత్నం చేస్తారు? వనరులు ఏ విధంగా సమకూరుస్తారు? ఆ విషయాలను మీరు ఆలోచించాలి. రాష్ట్రంలో మీరు దూరదృష్టితో ఆలోచించి కృష్ణానదీ జలాలను ఏవిధంగా ఉపయోగించుకోవాలో ఆ విధంగా ఉపయోగించుకోండి.

గోదావరి వాటర్‌కు ఒక ప్రణాళిక తయారు చేసి ఆ ప్రణాళిక ద్వారా కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించాము. ఈ రోజు మీరు ఇచ్చిన 26 ప్రాజెక్టులు అన్నీ కూడా మేము చూస్తే కొన్ని టెండర్స్ పిలిచారు. కొన్ని సగంలో ఉన్నాయి. కొన్ని కంప్లీటెడ్ స్టేజ్‌లో ఉన్నాయి. ఆ విధంగా మీరు రూ.2,300 కోట్లు 5 సంవత్సరాలలో ఖర్చు పెడితే, మేము 9 సంవత్సరాలలో టీడీపీ హయాంలో రూ.10,250 కోట్లు ఖర్చు పెట్టాము. వాటర్ డెవలప్‌మెంట్ కోసం పెద్ద ఎత్తున నిధులు మొబిలైజ్ చేసి అవన్నీ మేము మెట్ట ప్రాంతాలలో ఇంప్లిమెంట్ చేశాము. 'నీరు-మీరు' కింద రూ.2,500 కోట్లు ఖర్చు పెట్టి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను చేశాము. ఈ రోజు మీరు రూ.1,200 కోట్లు మైక్రో ఇరిగేషన్ కింద, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకిల్ ఇరిగేషన్ కింద పెట్టాము. సమగ్ర వాటర్ మేనేజ్‌మెంట్ మీద కాన్సెన్‌ట్రేట్ చేయాలి. ఈ రాష్ట్రంలోని ప్రతి ఒక్క నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు మేము ఆలోచించాము. మీరు ఇంప్లిమెంట్ చేయడానికి ముందుకు వస్తున్నట్లు కనిపిస్తున్నది. కానీ మీరు ఆలోచించవలసినది మైక్రో, డ్రిప్, స్ప్రింకిల్ ఇరిగేషన్ గురించి. మేము ఆ రోజు ఈ రాష్ట్రంలో మెట్ట ప్రాంతాలలో పూర్తిగా 5 సంవత్సరాలలో 2 లక్షల హెక్టార్స్ రావాలని ఒక ప్రణాళిక చేశాము.

దానివల్ల నీరు పొదుపు అవుతుంది, అనేక విధాలుగా ఉపయోగపడుతుందని ఆ రోజు ముందుకు పోయామని తెలియజేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలో ఈ కార్యక్రమాలు ఏ విధంగా చేయాలో మీరు ఆలోచించాలి. ఆవిధంగా చేసి మనం ముందుకు పోవాలని తెలియజేస్తున్నాను. రైతుల విషయంలో చూసినట్లైతే ఆత్మహత్యల గురించి మాట్లాడారు. దాని గురించి ఆలోచించి మీరు ఒక ప్యాకేజ్ ఇచ్చారు. ఇదే హౌస్‌లో మనం డిస్కస్ చేశాము. చాలా సార్లు మాట్లాడారు. ఇంకా ఏ విధంగా అన్న దానిని గురించి మీరు క్లారిటీ ఇవ్వలేదని నా అభిప్రాయం. ఆత్మహత్యలు చేసుకున్న వారికి మీరు పదే పదే చెప్పింది రూ.50 వేలు కమర్షియల్‌గా, మొత్తం రుణాలు సెటిల్ చేయడానికి ఇస్తున్నామని అన్నారు. ఒక లక్ష రూపాయలు వ్యవసాయ ఆపరేషన్స్ కోసం, జాయింట్

అకౌంట్ వేస్తామని అన్నారు. మీరు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. రూ.50 వేలతో మృతుని పేరిట ఉన్న లక్ష, రెండు లక్షల రూపాయల అప్పును బ్యాంకర్స్ సెటిల్ చేయడానికి ఒప్పుకున్నాయా అని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఈ విషయమై మీరు బ్యాంకర్స్‌తో మీటింగు పెట్టారా? ఆ బ్యాంకర్స్ మీటింగ్‌లో ఎంత అప్పు ఉన్నా సెటిల్‌మెంట్ రూ.50 వేలతో చేయగలుగుతారా? లేకపోతే ఇది పేపర్ పైన మాత్రమే ఉంటుందా?

ఇంకొక పక్క లక్ష రూపాయలు పెట్టి ఎమ్.ఆర్.ఓను రైతును పెట్టారు. అనునిత్యం రైతు ఎమ్.ఆర్.ఓ వద్దకు పోయి, ప్రతి రోజూ పర్మిషన్ తీసుకుని వ్యవసాయం చేయాలంటే అది సాధ్యమా అని అడుగుతున్నాను. ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఎందుకు లిబరలైజ్ చేయలేదని అడుగుతున్నాను. అసలే తమ సభ్యులు చనిపోయి బాధ పడుతూ ఉంటే ప్రతి రోజూ మళ్లీ ఎమ్.ఆర్.ఓ వద్దకు పోయి అక్కడ ఆఫీసులో నిలబడితే ఈ సమస్య పరిష్కారం కాదు. ముఖ్యమంత్రి గారు చాలా క్లియర్‌గా హెల్ప్‌లైన్ పెట్టారు. అందులో చాలా స్పష్టంగా చెప్పారు. ఈ పాలసీ ఎనౌన్స్ చేస్తూ ఎవరైతే ఆత్మహత్యలు చేసుకోవాలని అనుకుంటున్నారో అలాంటి వారు ఈ హెల్ప్ లైన్ ఆఫీసుకు ఫోన్ చేయండి. ఇమ్మీడియెట్‌గా ఆఫీసర్లు మాట్లాడుతారు. మీకు అనేక విధాలుగా సహాయం చేస్తారని మీరు చెప్పారు.

రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడారు. దాని గురించి ఆలోచించి మీరు ఒక ప్యాకేజ్ ఇచ్చారు. ఇదే హౌస్‌లో మనం డిస్కస్ చేశాము. చాలా సార్లు మాట్లాడారు. ఇంకా ఏ విధంగా అన్న దానిని గురించి మీరు క్లారిటీ ఇవ్వలేదని నా అభిప్రాయం.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి నియోజకవర్గం నుంచి నారపరెడ్డిగారు అనే వ్యక్తి వస్తే ఆయనతో మాట్లాడుతూ "కుటుంబ సభ్యులు ఎంతమంది ఉన్నారు, ఎంత ఆదాయం వస్తుంది" అని అడిగారు. ఆయనకు మొత్తం 4 లక్షల రూపాయలు అప్పు ఉన్నది. ఈ అప్పు ఏ విధంగా సెటిల్ చేయాలి? ఆయన "రేపు ఊరికి పోతాను" అంటే బస్సు చార్జీలు ఇచ్చి అతన్ని పంపించారు. రేపు ఆర్‌డీఓ మీ ఇంటికి వస్తాడు, మీతో మాట్లాడి మీ సమస్యను పరిష్కారం చేస్తారని పాలసీని డిమాన్‌స్ట్రేషన్ చేశారు. 50 వేల రూపాయలు ఆయన లోన్సు అన్నీ సెటిల్ చేయడానికి ఇస్తామని, లక్ష రూపాయలు వ్యవసాయానికి ఇస్తామని వారు చాలా స్పష్టంగా చెప్పారు. నేను చెప్పడం కాదు వారి స్పీచ్ ఉంది, ఫోటోలు ఉన్నాయి. నిన్న మంత్రి రఘువీరారెడ్డిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. 'హెల్ప్‌లైన్ ఉన్నది. హెల్ప్‌లైన్ కౌన్సెలింగ్ చేయడానికి ఉపయోగపడుతుంది' అన్నారు. అయితే, కౌన్సెలింగ్ అంటే ఏమి చేస్తారని నేను అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఒక పాలసీని ఇచ్చారు మంత్రులు కౌంటర్ చేయడానికి వీలు లేదు. అప్లికేషన్సు ఇప్పుడు ఎన్ని వచ్చాయి? ఎంతమందికి హెల్ప్‌లైన్‌లో వచ్చిన అప్లికేషన్సుకు సహాయం చేశారు. ఆత్మహత్యలకు మీరు డబ్బులు ఇస్తామన్నారు. మేము ఒక లిస్టు మీకు ఇచ్చాము.

పేపర్లో చూస్తే ప్రతిరోజూ 15, 20 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారు ప్రమాణం స్వీకారం చేసినప్పుడు, ఈ రోజు నుంచి ఆత్మహత్యలు జరగవని చాలా గట్టిగా చెప్పారు. ఇక ఆత్మహత్యలు జరగవని మేము ఆశించాము. ప్రతిరోజూ పేపర్లో చూస్తున్నాము

ప్రాక్టికల్‌గా ఫీల్డులో చాలా జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజీ గ్రాస్ రూట్‌లో ఇంతవరకు డబ్బులు చేరిన పరిస్థితి లేదు. ఆత్మహత్యల గురించి.. 47 మందివి కన్‌ఫర్మ్ అయినాయని, 14 మందిని వెరిఫికేషన్ చేస్తున్నామని, మిగిలినవి కరెక్టు కావని చెప్పారు. 421 జి.ఒ. ఇష్యూ చేశారు. 1998 నుంచి ఎక్కడైతే ఆత్మహత్యలు జరిగాయో ఆ ఆత్మహత్యలు అన్నింటికీ డబ్బులు ఇస్తామని చెప్పి అప్లికేషన్ పెట్టుకోమన్నారు. అప్లికేషన్ పెట్టుకున్న తరువాత ఇంతవరకు ఒక్కరికి కూడా డబ్బులు ఇచ్చిన దాఖలాలు లేవు. రివైవ్ చేసినా ఎక్కడా కనబడడం లేదు. దీనిపైన మీ స్టాండ్ ఏమిటో చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రజలు ఒక పక్క కష్టాల్లో ఉండి, డబ్బులు ఎప్పుడు ఇస్తారని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. దీనిపైన ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని, ఎవరికీ కూడా ఎలాంటి అనుమానాలు లేకుండా ఒక క్లారిటీ ఇచ్చి ప్రజలను ఆదుకోవలసిన అవసరం ఉందని మీకు తెలియచేసుకుంటున్నాను. వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ రంగంలో మేము చేయవలసిన పనులు చాలా స్పష్టంగా చేశాము.

మేము చేసిన పనులవల్ల ఈ సంవత్సరం వర్షాలు పడితే తప్పకుండా అన్ని స్ట్రక్చర్స్‌లోకి నీరు వస్తే భూగర్భ జలాలు విపరీతంగా పెరుగుతాయి. రాజశేఖరరెడ్డిగారు.. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకటి చెప్పారు, ఈ రోజు మరొకటి మాట్లాడుతున్నారు. గవర్నర్ గారి అడ్రెస్‌లోనూ మీరు అదే చెప్పారు. పూర్తిగా ఏవైతే పాలసీలు ఉన్నాయో అవి ఏ విధంగా చేశామో మీకు చెబుతున్నాము తప్ప ఇంకొటి కాదు అని తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చి 15 రోజులు మాత్రమే అయింది. కనుక ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశ్యంతో నేను చెప్పడంలేదు. 9 సంవత్సరాల మా అనుభవాలను, గతంలో ఏ పనులు చేశాము? రాష్ట్ర అభివృద్ధి కోసం ఏ విధంగా ముందుకు పోయాము? ప్రభుత్వం ఏ డైరెక్షన్‌లో పోయింది. అనే వాటిపై మీకు సలహా ఇవ్వడం కోసమే మేము ప్రయత్నం చేస్తున్నాము అనే వాటిపై విద్యుత్ రంగాన్ని ఒకసారి చూస్తే, మొత్తం రైతులకు 19,482 కోట్ల రూపాయలు సబ్సిడీ ఇవ్వడమే కాకుండా నేను ముఖ్యమంత్రి అయిన తరువాత 5,626 మెగావాట్లు ఉత్పత్తి ఉంటే 10,635 మెగావాట్లకు పెంచడం జరిగింది. అదనంగా 5 వేల మెగావాట్లు ఈ 9 సంవత్సరాలలో తీసుకొని వచ్చాము. ఈ రోజు చూస్తే 11 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి గ్రామీణ ప్రాంతాలలో డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ స్ట్రెంథెన్ చేశాము. 400 కె.వి. సబ్ స్టేషన్లు, 222 కె.వి., 132 కె.వి. కొన్ని లక్షల ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టి అదనంగా 3 వేల మెగావాట్లు కరెంటు ట్రాన్స్‌మిషన్ చేయడానికి వీలుగా ట్రాన్స్‌మిషన్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ లైన్లు స్ట్రెంథెన్ చేశాము.

అదే విధంగా నష్టాలు 37 శాతం నుంచి సుమారు 19.5 శాతానికి తగ్గించాము అంటే 50 శాతానికి తగ్గింది. అన్ని గ్రామాలకు 24 గంటలకు కరెంటు ఇవ్వడానికి లైన్లు అన్నీ వేశాము. అప్పుడు మేము అయితే ట్రైల్ చేశాము. వర్షాలు కురవకపోవడం వలన హైడల్ పవర్ పూర్తిగా పోయింది. గత 9 సంవత్సరాలకు ముందు ఒకసారి ఆలోచిస్తే పంటలు ఎండిపోయి, పంపు సెట్లు, బల్బులు కాలిపోయాయి, ఓల్టేజీ పెంచాము, డిస్ట్రిబ్యూషన్‌లో చూస్తే 1,2,3 స్థానాలలో కేటీపీసీ, ఆర్‌డీపీపీ, వీటీపీఎస్ కొత్తగూడెం వచ్చాయి. జనరేషన్‌లో బాగా ముందుకు పోయాము.

పీఎల్ఎఫ్ అయితే హైయ్యెస్ట్ ప్రొడ్యూస్ చేశామని నేను గర్వంగా చెబుతున్నాను. గత సంవత్సరం కరువు వచ్చినా ఒక్క ఎకరం పంట కూడా ఎండిపోకుండా కాపాడాము. సమర్థవంతమైన ట్రాన్సిమిషన్ కంపెనీ, డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, జనరేషన్ కంపెనీలు మీకు అప్పచెప్పాము. ఎవరూ లెక్కలు మార్చలేరు, దీనిని ఇంకా ఎంత సమర్థవంతంగా పెంచుతారు? మెరుగైన సేవలు ఎలా వినియోగదారులకు ఇస్తారు? రిఫామ్స్ వచ్చినప్పుడు సమర్థత పెంచి వినియోగదారులకు రేట్లు తగ్గిస్తామని ఆ రోజు చెప్పాము. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రోల్ బ్యాక్ చేయమని డిమాండ్ చేశారు. ఇంత సమర్థవంతమైన కంపెనీలు మీ చేతికి వచ్చాయి, ఏ విధంగా నడుపుతారో రాబోయే రోజులు నిర్ణయిస్తాయి. గవర్నర్ అడ్రెస్ చూశాము. సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు ఎక్కడా కనపడడం లేదు. పేదవాళ్ల కోసం పెద్దగా ఏమీ కనిపించడం లేదు.

తెలుగుదేశం పార్టీ సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చింది. ఎడ్యుకేషన్ కోసం చాలా ప్రాధాన్యత ఇచ్చాము. పిల్లలు బాగుండాలని వెలుగు ప్రాజెక్టు కింద 340 రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టాము. సుమారు 500 రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టాము. బ్రహ్మాండమైన స్కూల్ బిల్డింగ్స్ కట్టి ముందుకుపోయాము. అదే విధంగా 22 వేల బ్యాక్‌లాగ్ పోస్టులు ఉంటే రెండు వేల పోస్టులు తప్ప మిగతావి అన్నీ భర్తీ చేశాము. ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగులకు ప్రమోషన్సులో రిజర్వేషన్ కల్పించాము. ల్యాండ్ కొని ఇచ్చాము, పెన్షన్సు ఇప్పించాము, భారతదేశంలో ఎక్కువ పెన్షన్సు ఇచ్చేది మన రాష్ట్రంలోనే. 26 లక్షల ఇళ్లు కట్టించి ఇచ్చాము. మన రాష్ట్రంలో 7 సంవత్సరాలుగా హౌసింగ్ బోర్డు కింద ఎక్కువ క్వాలిటీ ఇళ్లు కట్టించి ఇచ్చాము. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీస్‌కు అనేక కార్యక్రమాలు చేపట్టాము. ఆ కార్యక్రమాలన్నీ కూడా ఉపాధి కల్పించి సామాజికంగా, ఆర్థికంగా వారిని పైకి తేవాలనే ఉద్దేశ్యంతో చేపట్టాము. బిలో పావర్టీ లైన్ ఎంత? అర్బన్ పావర్టీ లైన్ ఎంత ఫిగర్సు ఇచ్చారు? భారతదేశంలో బీపీఎల్ రేషియో చూస్తే మనం రాష్ట్రంలో 15.77 శాతం ఉంది. మిగిలిన రాష్ట్రాలకంటే బీపీఎల్ తక్కువగా ఉంది. కర్ణాటకలో 20.04, మధ్యప్రదేశ్‌లో 37,43, మహారాష్ట్రలో 25.02 శాతం ఉన్నది. తమిళనాడు మన కంటే తక్కువ ఉంది. పావర్టీ ఎరాడికేషన్‌లో ముందుకు వెళ్లాము, అనేక కార్యక్రమాలు ఉపయోగపడ్డాయి. మైనారిటీస్ కోసం మసీదులకు డబ్బులు ఇచ్చాము, షాదీఖానాలు కట్టించాము. ఎకనమిక్‌గా, సామాజికంగా, చదువుల పరంగా ముందుకు తీసుకొని పోయామని ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను.

అదేమాదిరిగా స్పీచ్‌లో ఎడ్యుకేషన్ గురించి మాట్లాడేటప్పుడు, లిట్రసీ విషయం మీరు మాట్లాడారు, చాలా కన్వీనియెంట్‌గా మాట్లాడారు. 1989-94 మధ్య కాలంలో మీరు ఉన్నప్పుడు ఒక్క టీచర్‌ను కూడా నియమించలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 46,000 స్కూల్ బిల్డింగ్స్ కట్టాము. 1991లో లిటరసీ రేటు 41% ఉండగా దానిని 73%కు పెంచాము. ఈనాడు ఈ లిటరసీ శాతం ఇంకా పెరిగే అవకాశం ఉన్నది. 2005-06 సంవత్సరానికల్లా 100% లిటరసీ సాధించాలనే కార్యక్రమం పెట్టాము. దానిని ఏవిధంగా సాధించాలో మీరు ఆలోచించాలి. 1,76,000 మంది టీచర్స్‌ను ఇచ్చాము. పాపులేషన్ కంట్రోల్‌లో చాలా స్పష్టంగా

ముందుకుపోయాము. మానవ వనరుల అభివృద్ధిని మీరు చూస్తే ఒక పక్క పాపులేషన్‌ను కంట్రోల్ చేస్తూ ఇంకో పక్క ఎడ్యుకేషన్‌కి ప్రాధాన్యం ఇచ్చాము. గేట్, ఆల్ ఇండియా లెవెల్లో జరిగే పరీక్షలో రాష్ట్ర విద్యార్థులు ముందుండే పరిస్థితి తెచ్చాము. 20 లక్షల ఇంటి జాగాలు ఇచ్చాము. మహిళలకు అనేక కార్యక్రమాలు చేశాము. గడచిన 9 సంవత్సరాల్లో ఒక నిర్దిష్ట కార్యక్రమం పెట్టుకుని మానవ వనరులను అభివృద్ధి చేశాము. గతంలో ఈ రాష్ట్రంలో ఎక్కడా పి.హెచ్.సి. బిల్డింగ్స్ లేని విషయం మీకు చూశారు. రిఫరల్ హాస్పిటల్స్‌కు పెద్దపెద్ద బిల్డింగ్స్ కట్టి ఎక్విప్‌మెంట్ ఇచ్చాము, డాక్టర్స్‌ను నియమించాము, టోటల్‌గా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చాము. ఇదే హౌస్‌లో ఎయిడ్స్ వంటి కమ్యూనికబుల్ డిసీజెస్‌పైన మనం చర్చించాము.

జన్మభూమి గురించి మాట్లాడుతూ అది రద్దుచేస్తామని మాట్లాడారు. ఈ విషయాన్ని మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. జన్మభూమిని ఎప్పుడూ ఒక కార్యక్రమంగా తీసుకోలేదు. దీనిని ఒక ఉద్యమ స్ఫూర్తిగా తీసుకున్నాము. ప్రజల్లో దేశభక్తిని ప్రమోట్ చేయాలనే ఉద్దేశ్యంతో, ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజలకు తెలియచేయాలని, వారిలో ఒక చైతన్యం తీసుకురావాలని, ప్రజల యొక్క భాగస్వామ్యం అవసరమని గుర్తెరిగి ఈ కార్యక్రమం చేపట్టాము తప్ప ఇంకొక ఉద్దేశ్యంతో కాదు. డీసెంట్రలైజేషన్‌లో భాగంగా ప్రజలకు ఎంపవర్‌మెంట్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో గ్రామసర్పంచ్ ఆధ్వర్యంలో మండల టీమ్ అంతా కలిసి ఈ కార్యక్రమం చేశారు. మూడు నెలలకు, ఆరు నెలలకు ఒకసారి గ్రామసభలు పెట్టాము. గ్రామ సమస్యలు విన్నాము. ఎన్ని సమస్యలు వీలైతే అన్ని సమస్యలూ పరిష్కరించటానికి దీనిద్వారా మార్గం దొరికింది. మీరు ఇప్పుడు ఏ కార్యక్రమమైతే చేస్తున్నారో దానిని ప్రజలకే వదిలిపెడుతున్నాను. ఈ కార్యక్రమాలవల్ల ప్రజలకు లాభం చేకూరుతుందో, లేదో రాబోయే రోజుల్లో ప్రజలకే తెలుస్తుంది. దానిగురించి నేను మాట్లాడటం లేదు. స్థానిక సంస్థలను బలోపేతం చేయటానికి చాలావరకు ఆర్డర్స్ ఇష్యూ చేశాము.

అదేవిధంగా జన్మభూమిని స్ఫూర్తిగా తీసుకోమన్నామే తప్ప జన్మభూమి వల్ల స్థానిక సంస్థలు బలహీనపడిన పరిస్థితి లేదు. దీనిని ఒక స్ఫూర్తిగా తీసుకోమన్నాము. ఆవిధంగా ప్రజలకు దగ్గర కావటానికి జన్మభూమి ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో ముందుకుపోయాము. గ్రామసభలు గతంలో జరపలేదు. మా 9 సంవత్సరాల పరిపాలనలో ప్రతి 3 నెలలకి లేక 6 నెలలకి ఒకసారి గ్రామసభలు పెట్టాము. అందుకు ఈ జన్మభూమి కార్యక్రమమే ఒక ఉదాహరణ. ప్రభుత్వం చేసే ప్రతి ఒక్క కార్యక్రమం ట్రాన్స్‌పరెంట్‌గా చేశాము. అన్ని వివరాలు ఆయా ఊర్లలో పెట్టాము. అధికారులను బాధ్యులను చేశాము. ప్రజలకు కూడా అధికారులను అడిగే ధైర్యం ఇచ్చాము. అధికారులు ప్రజలవద్దకు వెళ్లే పరిస్థితి తెచ్చాము. ఆవిధంగా చేశాము తప్ప ఇంకొకటి కాదు. ప్రతి ఒక్క పార్టీకి కొన్నికొన్ని ప్రోగ్రామ్స్ ఉంటాయి. మీరు ఇప్పుడు కొన్ని ఆలోచిస్తున్నారు. అవి ఏవిధంగా పనిచేస్తాయో మీకే తెలుస్తుంది. నేను దానిపై కామెంట్ చేయటంలేదు. మేము కొందరి కోసం జన్మభూమి కార్యక్రమం పెట్టలేదు. నేను ఆ కార్యక్రమం పెట్టింది రోశయ్యగారు చెప్పారని కాదు, పనుల కోసం కాదు, ప్రజలకు దగ్గర కావాలని ఆ కార్యక్రమాన్ని పెట్టాము. చాలామంది

ప్రజాప్రతినిధులు ప్రజలవద్దకు వెళ్లే పరిస్థితి లేకుంటే జన్మభూమి ద్వారా అనునిత్యం వారిని ప్రజలకు దగ్గరగా చేయాలని ఇది పెట్టాము. ఎవరేమనుకున్నా ఈ కార్యక్రమం మంచే చేసింది.

రాబోయే రోజుల్లో ప్రజలే నిర్ణయిస్తారు. ఈనాడు గవర్నర్స్ అడ్రెస్ చూశాము. రెండు, మూడు విషయాలు ఇక్కడ ప్రస్తావించాలి. గతం 40 సంవత్సరాల్లో ఎప్పుడూ లేనంతగా ఇటీవలి కాలంలో మన రాష్ట్రంలో కరువు వచ్చింది. గవర్నర్స్ అడ్రెస్‌లో కనీసం కరువు గురించి మాట్లాడలేదు. సమస్యను మీరు హైడ్ చేయాలని, డైల్యూట్ చేయాలని భావిస్తున్నట్లుగా దాన్నిబట్టి అర్థమౌతోంది. ఈ రాష్ట్రంలో వచ్చిన సమస్యలన్నింటికీ ప్రధానమైన కారణం కరువు. గతంలో మా ప్రభుత్వం 55 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం తెచ్చి కరువు బారినుండి ప్రజలను ఆదుకుంది. గ్రామీణ ప్రాంతాలలో పేదవారిని ఆదుకోగలిగాము. ప్రజలు పనులు చేసుకున్నారు, కాంగ్రెస్ పార్టీవారు కూడా పనులు చేసుకున్నారు. మేము ప్రతిదానినీ రివ్యూ చేశాము.

ఒకటి, రెండు తప్పులు జరిగితే వాటిని ప్రజలకు భూతద్దంలో చూపించే ప్రయత్నం చేశారు. తప్పులేమైనా ఉంటే వాటిని కరెక్ట్ చేసుకోవటంలో నేను మొదట ఉంటాను. నాకు భేషజాలు లేవు. 1975-80 మధ్య కాలంలో మీరు ఏవిధమైన కార్యక్రమాలు చేశారో కూడా ఒక్కసారి గుర్తుపెట్టుకోవాలి. నేనెవరినీ క్రిటిసైజ్ చేయటంలేదు. మీ ఫెయిల్యూర్స్‌ను మీరు ఒప్పుకున్నారు. డబ్ల్యు.టి.ఒ. గురించి మాట్లాడారు. "ఈమధ్యనే ఏర్పాటుచేసిన రైతుమిత్ర గ్రూపులను మరింతగా బలోపేతం చేస్తాం. టెక్నాలజీ, క్షేత్ర పరిజ్ఞానం, మెరుగైన విధానాలను బదిలీ చేయటంలో ఇవి కేంద్ర స్థానంగా ఉంటాయి. డబ్ల్యు.టి.ఒ.కు సంబంధించిన చిక్కుల గురించి రైతులకు తెలియచెప్పాలి. డబ్ల్యు.టి.ఒ. ఒప్పందానికి సంబంధించి ఉత్పన్నమయ్యే సవాళ్లను ఎదుర్కోవటానికి వీలుగా రైతులను చైతన్యపరచాలి" అనే మాట చెప్పారు. ప్రభుత్వాన్ని గురించి చెప్పుకున్నారు. ఇది మేము చేశామని చెప్పుకున్నారు. మీరు కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడే ఈ డబ్ల్యు.టి.ఒ. వచ్చింది. అది కూడా ఒప్పుకుంటే బాగుండేది. మీరు ఆ రోజు ప్రజలతో చర్చించకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. దానికి పర్యవసానంగా చాలా సమస్యలు వచ్చాయి. ఈనాడు రైతుల సమస్యలకు కారణం డబ్ల్యు.టి.ఒ. ఒప్పందమే నన్న విషయం మర్చిపోరాదు.

అదేమాదిరిగా అధ్యక్షా, ఇంకొకపక్క చూస్తే రోడ్ల గురించి మాట్లాడారు. పోర్ట్స్ గురించి మాట్లాడారు. ఎయిర్‌పోర్ట్స్ గురించి మాట్లాడారు. ఇవన్నీ చూస్తే, మేము ఆ రోజు ఏవైతే ప్రారంభించామో అవన్నీ మాట్లాడారు తప్ప కొత్తవి ఒక్కటి కూడా లేదు. లెదర్ పార్క్, అపెరల్ పార్క్, టెక్స్‌టైల్ పార్క్, స్పెషల్ ఎకనమిక్ జోన్‌లన్నీ మీరు చెప్పారు. ఆరోజు మా ప్రభుత్వం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏయే స్కీమ్స్ తీసుకొచ్చిందో, అవన్నీ ఇక్కడికి తీసుకొచ్చాము. ముఖ్యంగా ఈ లెదర్ పార్క్ వల్ల ఏడు లక్షల మంది మాదిగ కులస్తులు ఎవరైతే లెదర్ వర్క్ చేస్తారో వారికి ఉపాధి కల్పించడం జరిగింది. అదేవిధంగా అపెరల్ పార్క్ వల్ల ఆ వృత్తి దారులకు ఉపాధి కల్పించడం జరిగింది. ఇక మీరు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల గురించి చెప్పారు. నాలుగు వేల మెగావాట్లను అదనంగా తీసుకొస్తామని మీరు చెప్పారు. ఆ రోజు మేము దాన్ని తీసుకురావడానికి చర్యలు తీసుకుని టెండర్స్ ఖరారయ్యే దశలో ఎలక్షన్స్ రావడం వల్ల

ముందుకుపోలేకపోయాము. ఇక ఇండస్ట్రీస్ గురించి మాట్లాడారు. వాస్తవాలను అవాస్తవాలుగా మాట్లాడే పరిస్థితికొచ్చారు. ఇండస్ట్రీస్‌లో 22వ ప్లేస్‌లో ఉన్న రాష్ట్రాన్ని రెండు/మూడు స్థానానికి తీసుకువచ్చాము. ఫిగర్స్‌ను ఎవరూ మార్చలేరు. ఇవి ఆల్ ఇండియా లెవెల్‌లో ఉంటాయి. ఈ రాష్ట్రాన్ని అనేక విధాలుగా అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకుపోగలిగాము.

ఆ కాలంలో మంచి ఇన్‌స్టిట్యూషన్స్ బిల్డప్ చేయాలనే ఉద్దేశంతో ముందుకుపోయాము. ప్రతి దానిలో రిఫార్మ్ తీసుకువచ్చాము. ఆ విధంగా తీసుకురావడం వల్ల ఈనాడు రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలోనూ మెరుగైన సదుపాయాలు కల్పించబడుతున్నాయి. ఆ రోజు తీసుకున్న నిర్ణయాల వల్ల ఈనాడు హైదరాబాద్‌తో సహా అన్ని కార్పొరేషన్లలోనూ, మునిసిపాలిటీలలోనూ ఆదాయం గణనీయంగా పెరిగింది. దుబారా లేదు. ఆ విధంగా అనేక పనులు చేశాము. ఈ రోజు డి.ఎఫ్.ఐ.డి. ద్వారా డబ్బు తీసుకొచ్చి ఎంప్లాయ్మెంట్ కోసం ముందుకు పోయాము. నీటి విషయంలోనూ చాలా సంతృప్తికరమైన పరిస్థితి ఉంది. పబ్లిక్ సెక్టార్ చూస్తే చాలా వరకు దాన్ని స్ట్రీమ్‌లైన్ చేశాము. లాస్ మేకింగ్ వాటిని లాభాల బాటలోకి తీసుకురాగలిగాము. రూ. 1,250 కోట్ల నష్టాలతో నడుస్తున్న సింగరేణి కాలరీస్‌ను నష్టాల నుండి గట్టెక్కించి నేడు రూ. 400 కోట్ల మేరకు లాభాలు సాధించే విధంగా తీసుకురాగలిగినందుకు గర్వపడుతున్నాను. అదేవిధంగా చూస్తే చాలా కార్యక్రమాలతో మేం ముందుకు పోయాము, ఈ రోజున ఈ ప్రభుత్వంలో గవర్నర్స్ అడ్రెస్ చూస్తే కొత్త ఆలోచనలు పెద్దగా లేవు. బహుశా, బడ్జెట్‌లో ఏవైనా ఇన్నోవేటివ్‌గా రోశయ్య గారు చేస్తారేమో చూడాలి. I Wish him all the best. ఈ గవర్నర్స్ అడ్రెస్ చూసినప్పుడు చాలా వరకు పాతవి తప్ప కొత్తవి పెద్దగా లేవు. వ్యవసాయ రంగాన్ని ప్రొడక్టివ్‌గా చేయాలనే ఉద్దేశంతో సాయిల్ న్యూట్రియన్స్ దగ్గరి నుంచి ఏవిధంగా స్ట్రీమ్‌లైన్ చేయాలో, ఏవిధంగా రైతులను ఆదుకోవాలో ఆ కార్యక్రమాలను గురించి అమలుచేయాలని కోరుతున్నాను.

ఆ రోజు తీసుకున్న నిర్ణయాల వల్ల ఈనాడు హైదరాబాద్‌తో సహా అన్ని కార్పొరేషన్లలోనూ, మునిసిపాలిటీలలోనూ ఆదాయం గణనీయంగా పెరిగింది. దుబారా లేదు. ఆ విధంగా అనేక పనులు చేశాము.

మేము రైతులకు 75 శాతం నుంచి 90 శాతం వరకు విత్తనాలపై సబ్సిడీ ఇచ్చాము. రాష్ట్రంలో ఇంకా కరువు ఉంది. ఇప్పుడు కూడా రైతులకు మేలైన విత్తనాలను సబ్సిడీకి సరఫరా చేయవలసిన అవసరముంది. ఇప్పుడు మంచి క్లారిటీతో ఖరీఫ్‌కు పోవలసిన అవసరముంది. అందుకోసం రైతులకు రుణాలను ప్రొవైడ్ చేయాలి. కానీ రుణాల విషయంలో బ్యాంకులు ముందుకు రాకపోవచ్చుననే మాట వింటున్నాము. అదేవిధంగా కోఆపరేటివ్ బ్యాంకులకు సంబంధించి కూడా రుణాల మంజూరు విషయంలో కొన్ని సమస్యలున్నట్లు ముఖ్యమంత్రి గారు చెప్పారు. రైతులకు రుణాలు దొరక్కపోతే ప్రమాదకర పరిస్థితి ఏర్పడే అవకాశముంది. ఈ విషయంలో మీరు ఏవిధంగా దృష్టి పెట్టదలచుకున్నారో ఆ విషయాన్ని సభ ముందు పెట్టాలని కోరుతున్నాను. ఇక ఈరోజే ఉదయం సభలో చర్చించుకున్నాము. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపైన దాడులు జరుగుతున్నాయన్న

విషయం గురించి దయచేసి నేను ప్రభుత్వాన్ని కోరేది ఒకటే. మీ సమయాన్ని మంచి పనులు చేయడానికి వినియోగించుకోండి. అనవసరంగా తెలుగుదేశం కార్యకర్తలపై దాడులు చేయడం వల్ల మీకు లాభం కలగదు. దీని వల్ల మీకే నష్టం జరుగుతుంది. అది మంచిది కాదు. మీపార్టీ కార్యకర్తలపైన దాడులు జరిగితే మీరు ఏవిధంగా చేస్తారో అదేవిధంగా తెలుగుదేశం కార్యకర్తలను కాపాడుకోవడానికి మేము కూడా ముందుంటాము.

అధ్యక్షా, రైతుల విషయంలో ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకోబోతుందో, ఏయే చర్యలు తీసుకోవాలనుకుంటున్నారో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. వీటి కోసం ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ముందుకు పోవలసిన అవసరముంది. వారి రుణాలను ఎన్ని రోజుల్లో సెటిల్ చేస్తారు? ఖరీఫ్ సీజన్ వస్తోంది కాబట్టి వారికి ఖరీఫ్ రుణాలను ఏవిధంగా సమకూర్చాలను కుంటున్నారో చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా హెల్ప్‌లైన్ ప్రోగ్రామ్ కింద ఇప్పటివరకు ఎంతమంది రైతులకు సహాయం అందించారో, ఏవిధంగా ప్రొసీజర్‌ను స్ట్రీమ్‌లైన్ చేయాలనుకుంటున్నారో చెప్పాలి. ఇప్పుడు రైతులకు విత్తనాలు ఇవ్వవలసిన అవసరముంది. అదే మాదిరిగా భూసార పరిరక్షణ చర్యలు కూడా తీసుకోవలసిన అవసరముంది. భూసార పరిరక్షణకు అవసరమైతే సబ్సిడీ ఇవ్వాలి. జిప్సమ్‌కు 70 శాతం, సల్ఫేట్‌కు 50 శాతం సబ్సిడీని ఇచ్చి మేము భూసార పరిరక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా పెస్ట్‌ను కూడా పూర్తిగా కంట్రోల్ చెయ్యడం జరిగింది. అదేమాదిరిగా పెస్టిసైడ్స్ విషయంలో అడల్టేషన్‌ను కూడా కంట్రోల్ చేశాము. ఈ విషయాలలో మీరు ఏమి చేయాలనుకుంటున్నారో చెప్పాలి. సీడ్ సబ్సిడీ విషయంలో మీరు 90 శాతం ఇస్తారా? ఇస్తే ఏవిధంగా ఇవ్వాలనుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా అధ్యక్షా, ఎన్నికల సందర్భంలో మీరు ఎన్నో హామీలిచ్చారు. కొన్ని హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చేర్చారు. ఇరిగేషన్ ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. కానీ నిన్న మళ్లీ ఈ హౌస్‌లో జరిగిన చర్చలో ఐదేళ్లలో చేస్తామన్నారు. రేపు, ఎల్లుండి ఇంకేమి మాట్లాడతారో అర్థం కావడం లేదు. హామీలు ఇవ్వడం మాత్రమే కాదు. వాటిని నిలబెట్టుకోవడం కూడా చాలాముఖ్యం అని మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం పరిపాలనలో అనేక విషయాల్లో ముందుకు పోయాము. ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని, ఒక ఆదర్శ రాష్ట్రంగా తయారు చేయాలని చాలా కార్యక్రమాలు చేపట్టాము. మీరు కూడా చెప్పండి. మీరు ఏమేమి కార్యక్రమాలు చేపట్టాలను కుంటున్నారో చెప్పండి.

ఆరోజు మేము ఏవైతే కార్యక్రమాలు ప్రారంభించామో వాటినే మీరు కూడా ప్రారంభించారు. అయితే మీరు ఏవిధంగా కార్యక్రమాలు చేస్తారు? ఏవిధంగా వనరులు సమీకరిస్తారు, ఏవిధంగా ఈ కార్యక్రమాలను జయప్రదం చేస్తారో చెప్పాలి. ఒకవైపు అనేక హామీలు ఇచ్చారు, అదే విధంగా సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను దూరదృష్టితో అమలు చేస్తారా? ప్రతి ఒక్కరి సమర్థత పెంచాలని అనునిత్యం పని చేశాం. పబ్లిక్ సెక్టార్‌లో గానీ, ప్రతి డిపార్టుమెంటులో గానీ, మున్సిపాలిటీలలో గాని సమర్థత పెంచడానికి ప్రయత్నం చేశాం. రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో

ఎన్నికలు జరిగితే అక్కడ బీఎస్‌పీ ఫ్యాక్టర్ పని చేసిందని, అక్కడ రోడ్లు, కరెంటు, నీళ్లు ఈ మూడు పని చేశాయని అంటున్నారు. కానీ ఇక్కడ ఆ మూడు సమస్యల గురించి మాట్లాడ లేదు. వ్యక్తిగత సమస్యల మీద దృష్టి పెట్టారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో గానీ, ప్రతి విషయంలో కూడా ఒక పద్ధతి ప్రకారం చేసుకుంటూ వెళ్లాం. ఆ విధంగా ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఈ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వానికి పది, ఇరవై సార్లు ఫోన్లు చేసి స్ట్రక్చరల్ లోన్ అడ్జస్ట్‌మెంటు, పవర్ సెక్టార్‌కు సంబంధించిన లోన్, అదే విధంగా ఫిస్కల్ ఇన్సెంటివ్ తదితర రూపాలలో డబ్బులు తీసుకొచ్చాం.

ఆవిధంగా ఒక మంచి వ్యవస్థను తెచ్చాం. మీరు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం కోసం ఏవైతే ఇనిస్టిట్యూషన్స్ ఉన్నాయో వాటిని ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి మా పూర్తి మద్దతు ఉంటుంది. ఒక కన్‌స్ట్రక్టివ్ అప్రోచ్‌తో పని చేస్తాం. ఏదైనా ప్రజలకు అన్యాయం చేసినపుడు మాత్రం చాలా గట్టిగా పోరాడుతాం, అందులో రాజీ లేదు. తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షాన ఉంటుంది. రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడానికి చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలలో మేము భాగస్వాములమవుతాం. ఎక్కడైనా సరే తప్పుడు నిర్ణయాలు ఉంటే నిర్మొహమాటంగా పోరాడుతాం, ప్రజల పక్షాన ఉంటామని మరొకసారి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

క్షేత్రస్థాయిలో రైతాంగ సమస్యల పరిశీలన

'రైతాంగాన్ని అవమానించడం కాంగ్రెస్ నేతలకు తగదు!

గవర్నరుగారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

21 ఫిబ్రవరి, 2005

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను సబ్జెక్ట్‌కు వెళ్లే ముందు చెప్పేదేమిటంటే ఈ రోజు మాతృభాషా దినోత్సవం. ప్రపంచం అంతా కూడా మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. అలాంటప్పుడు ప్రభుత్వమే ముందుకు వచ్చి ఒక తీర్మానం ప్రవేశపెట్టి ఉంటే బాగుంటుంది. 1983వ సంవత్సరములో ఎన్.టి.రామారావుగారు మొట్టమొదటిసారిగా తెలుగును పాలనా భాషగా సెక్రటేరియట్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. దీనికి సంబంధించి జీవోను కూడా ఇష్యూ చేశారు. రాష్ట్రంలోని పాఠశాలలు అన్నింటిలో కూడా తెలుగును బోధనా భాషగా తప్పనిసరిగా పెట్టాలని 2003 జనవరిలో జీవో ఇష్యూ చేయడం జరిగింది. మనందరమూ మాతృభాషను కాపాడుకోవలసిన అవసరం ఉన్నది. అందుకని ఈ రోజు మాతృభాషా దినోత్సవాన్ని మనమందరమూ జరుపుకోవాలి. ప్రభుత్వం ఇంతవరకూ అధికార భాషా సంఘం అధ్యక్షుడిని నియమించ లేదు. అది కూడా తొందరగా నియమిస్తే బాగుంటుంది. తెలుగు నేర్చుకొని, తెలుగు భాషలోని గ్రంథాలను ఆంగ్లములోకి తర్జుమా చేసిన శ్రీ బ్రౌన్ గారిని ఈ సందర్భముగా మనం

స్మరించుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజున ప్రభుత్వాన్ని నేను కోరేదేమిటంటే, తెలుగు భాష అమలు కొరకు ఏవైతే జీవోలు ఉన్నాయో వాటిని తప్పకుండా అమలు చేయాలని, ఆ విధంగా ఆర్డర్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు పాఠశాలలు అన్నింటిలో కూడా ఐదవ తరగతి వరకు తెలుగు విద్యాబోధనను కంపల్సరీగా చేయాలి. వృత్తి విద్యలో కూడా ఆంగ్లముతో సమానంగా తెలుగును కూడా బోధించాలి. రాష్ట్రంలోనే కాకుండా రాష్ట్రం వెలుపల ఉండే వారందరిలో కూడా ఈ భాషను ఏమేమి చేయాలో, మాతృభాషను ప్రమోట్ చేయడం కోసం మనం ఆలోచించాలి. తెలుగు భాషా దినోత్సవాన్ని ఈ సంవత్సరము కాకపోయినా వచ్చే సంవత్సరము నుండైనా పెద్దఎత్తున జరపవలసినదిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

భాష అనేది మనందరినీ కలిపేది. భాష చాలా ముఖ్యం. మన నాగరికతను కాపాడుకోవాలని, మన సంస్కృతీ సంప్రదాయాలను నిలబెట్టుకోవాలని నేను ప్రభుత్వమును కోరుతున్నాను. తెలుగు భాషకు ఒక ప్రత్యేకత ఉంది. ఈ భాషను కాపాడుకోవాలి. ఆవిధంగా ఈ భాషను ప్రమోట్ చేయడం కోసం ప్రభుత్వం ముందుకు రావలసిందిగా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. అధ్యక్షా, ఈ రోజున మనం గవర్నర్స్ అడ్రెస్ పైన మాట్లాడినప్పుడు మనమందరమూ కూడా ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈ హౌస్‌లో చాలా మంది పెద్దలు ఉన్నారు. వారందరినీ నేను ఒకసారి కోరుతున్నాను. మన రాష్ట్రం ఏ వైపు పోతోంది? ఎక్కడకు తీసుకుపోతున్నాము? అందరమూ ఈ రాష్ట్రాన్ని పరిరక్షించుకోగలమా, లేదా అన్న విషయం మీరు ఆలోచించుకోవాలి.

(అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం)

అందులో కూడా ఒక పది, పదిహేను మంది ఉంటారు. ఎవరూ ఈ రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని అనుకోవడం లేదు. అధికార పార్టీ కావచ్చు, ప్రతిపక్ష పార్టీ కావచ్చు. ఈరోజు జరిగే పరిణామాలను చూసి నేను ఒక్కటే మిమ్ములను కోరుతున్నాను. ఈరోజు కాదు, భావితరాలలో కూడా మనం ఏ విధంగా ఇన్‌ఫ్లుయెన్స్ చేయగలుగుతున్నాము, ఎక్కడకు ఈ రాష్ట్రాన్ని తీసుకుపోతున్నామో ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు పేపర్ చూస్తే, ఇది మీ అటెన్షన్ కొరకు చెబుతున్నాను. ఈ రోజు పేపర్లో చూస్తే రాష్ట్రం ఏవిధంగా ఉందో అర్థం అవుతోంది.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

వారు సమాధానం చెప్పవచ్చు, నా అభ్యంతరము ఏమీ లేదు. వాళ్లు చేసిన పనులు, ఇంకా గట్టిగా చెప్పుకోవచ్చు. వెంకటరెడ్డి గారు ఒక గంటా నలభై ఆరు నిమిషాలు చాలా గట్టిగా చెప్పారు. అదే మాదిరిగా నన్ను కూడా చెప్పనివ్వండి. నేను ఏమీ కామెంట్ చేయడం లేదు. వాస్తవాలు చెబుతున్నాను. అధ్యక్షా, సబ్జెక్ట్‌కు వెళ్లే ముందు ఈ హౌస్‌లో సభా సంప్రదాయాలు ఏమిటంటే, న్యూస్ పేపర్ చదవకూడదు కానీ, న్యూస్ పేపర్‌లో ఉండేవి చెప్పొచ్చు. నేను అందుకే రిఫరెన్స్ ఇస్తున్నాను. పేపర్‌లో మీరు చూస్తే, 'మీనా.. మీ విధి ఇదేనా?', 'ఎఫ్ఐఆర్‌లో రంధ్రాన్వేషణ', జగన్, సూరి పేర్లపై అభ్యంతరం, రవి హత్య రోజే అనంతలో పంచాయితీ, అర్ధరాత్రి మూడున్నర గంటలు ఇదే పని, సీఐపై చిందులు.. మెమో జారీ, 'అసలు బాధ్యతలు.. గాలికి!', అదేవిధంగా

మరో పంచన, మొదటి కేటగిరీలోనూ అక్రమాలు!, రూ.900 కోట్లు పెరిగిన అంచనాలు, కాంట్రాక్టర్లు, ఇంజనీర్ల కుమ్మక్కు, కాంగ్రెస్ ఎం.పీ, ప్రజాప్రతినిధుల ప్రమేయం, నెట్టెంపాడు టెండర్ల ఖరారు, నలుగురు ఇంజనీర్ల బదిలీ, ఇంకొక పేపర్‌లో చూస్తే, రెండు వేల కోట్లకు టెండర్లు, రాత్రికి రాత్రే పెరిగిన క్యాటగిరీ (1) అంచనాలు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు, రాత్రి ఎనిమిది గంటల తరువాత అంతర్గత అంచనాలు, సీఎంకు అందజేసినవి ఒకటి, ఇంటర్నెట్‌లో పేర్కొన్నవి ఒకటి, వరద కాలువ, యాడికి, కల్వకుర్తి, పోలవరంలో భారీ అవినీతి నిన్న పేపర్‌లో అయితే, 'భలే మంచి చౌక మద్యం.. సీఎం', 'బలవంతపు నిషేధం.. నిష్ఫలం', 'కంపుకొడుతున్న కల్వకుర్తి, నెట్టెంపాడు టెండర్ల బాగోతం', ఒక ఎంపీ, నలుగురు ఎంఎల్ఏల జోక్యం, వ్యయ అంచనాలపై పునఃసమీక్ష, కొత్త కమిటీ, ఇవీ ఇంకొక పేపర్. నేను పేపర్ ఏదని చెప్పడం లేదు. ఇక్కడ అధికార పార్టీ ఎంపీకి సంబంధించిన పేపర్ కూడా ఉంది. చూడు చూడు కోతలు, నెరవేరని మాటలు, హామీల గ్యాసు, కిరోసిన్ దొరక్క, పని దొరక్క చిమ్మచీకట్లు.

అధ్యక్షా, నేను ముందుగానే మిమ్మల్ని ఒక అపీల్ చేశాను. ఈరోజు ఈ రాష్ట్రం ఎటుపోతుంది? ఇక్కడ ఉండే మనకు బాధ్యత లేదా? మనందరం ఈ రాష్ట్రాన్ని కాపాడుకోలేమా? అందరం కూడా మనస్సాక్షిగా ఆలోచించుకోవాలి. ఐదు, పది మంది అరవవచ్చు, మాట్లాడవచ్చు, గట్టిగా మాట్లాడవచ్చు, రాష్ట్రంలో ఎనిమిది కోట్ల జనాభా నోళ్లు మీరు ముయ్యలేరు. అది మీకు సాధ్యంకాదు, ఎవరికీ సాధ్యం కాదు. నేను అందరినీ తప్పు పట్టడం లేదు. వాళ్లలో కూడా విజ్ఞులు ఉన్నారు. నేను చెప్పేది. మీరు వినండి. ఆలోచించండి. మనస్సాక్షిగా ఆలోచించండి. నేను చెప్పింది తప్పయితే, వదిలిపెట్టండి. మంచి అయితే ఏమి చెయ్యాలో మీరు ఆలోచించుకోండి తప్ప, ఇంకొకటి కాదు. ఆ విషయాన్ని చెబుతున్నాను.

అధ్యక్షా, నేను ముందుగానే మిమ్మల్ని ఒక అపీల్ చేశాను. ఈరోజు ఈ రాష్ట్రం ఎటుపోతుంది? ఇక్కడ ఉండే మనకు బాధ్యత లేదా? మనందరం ఈ రాష్ట్రాన్ని కాపాడుకోలేమా? అందరం కూడా మనస్సాక్షిగా ఆలోచించుకోవాలి.

(అంతరాయం)

మీకు మనస్సాక్షి లేకపోతే, ప్రజలే మనస్సాక్షిగా పనిచేస్తారు. దాని గురించి బాధ లేదు. నేను అందుకే ఆలోచించమంటున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మనం చూస్తే, గవర్నర్స్ అడ్రెస్ రెండవసారి చేయడం జరిగింది. మొదటిసారి గవర్నర్స్ అడ్రెస్‌కి, రెండవసారి గవర్నర్స్ అడ్రెస్‌కి అనేకమైన వైవిధ్యాలున్నాయి. ఎక్కడా పొంతన లేకుండా కొన్ని ఫిగర్స్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా 9 నెలలకు ముందు గవర్నర్స్ అడ్రెస్ పెడితే 61.11 శాతం ఈ రాష్ట్రంలో అక్షరాస్యత ఉందని అన్నారు. ఈ 9 నెలల్లో 61.11 పెట్టారు తప్ప ఈ తొమ్మిది నెలల్లో అక్షరాస్యత పెరిగిందో, తగ్గిందో పెట్టలేదు. అంటే, తెలుగుదేశం పార్టీ హయాంలో అక్షరాస్యత పెరగలేదని నిరూపించాలనుకుంటున్నారు తప్ప, ఇందులో చిత్తశుద్ధి కనబడడం లేదు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చాలా స్పష్టంగా చెప్పారు, ఆరు నెలల్లో రెండున్నర లక్షల

ఉద్యోగాలను భర్తీ చేస్తామని, తొమ్మిది నెలలు అయ్యింది. 2,502 చేసామని చెప్పారు. రెండు లక్షల యాభై వేలలో 2,500 చేస్తే, ఒక్క పర్సెంట్ చేసి, ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో ఆలోచించండి. పేదలకు గ్యాస్ సిలిండర్‌పై వంద రూపాయలు సబ్సిడీ ఇస్తామన్నారు, వృద్ధులకు 275 రూపాయలు ఇస్తామన్నారు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలకు అనేక కార్యక్రమాలు చేస్తామన్నారు. గవర్నర్స్ అడ్రెస్ ఎప్పుడూ కూడా ఒక పాలసీ డాక్యుమెంట్.

ఈ ప్రభుత్వం చేసే పనులు చెప్పుకోవడం, చేసిన పనులు చెప్పుకోవడం, చెయ్యబోయే పనులు చెప్పుకోవడానికి ఇదొక మాధ్యమం కింద ప్రయారిటైజ్ చేసుకుని ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. గవర్నర్‌గారి అడ్రెస్ చూస్తే, అటువంటి చిత్తశుద్ధి కానీ, సమస్యల మీద అవగాహన కానీ ఎక్కడా కనిపించడం లేదు. అదే బాధ వేస్తోంది. సమగ్రమైన భవిష్యత్ విధానం వారికి లేదు. ఈ రోజు ఏం చెయ్యాలి అనేది లేదు. ఇంతకు ముందు ఒక సమస్య వచ్చింది. వాటర్ మేనేజ్‌మెంట్ ఏ విధంగా జరిగింది అనేది చూడాలి. ఈరోజు ఏం చెయ్యాలి? భవిష్యత్తులో ఏం చెయ్యాలి? ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలి? అనేది ఎక్కడా లేదు. పదవులు కానీ మనం కానీ శాశ్వతం కాదు. రాష్ట్రం శాశ్వతం. దయచేసి ఆలోచించండి. ఈ రాష్ట్రం కోసం ఆలోచించండి. భేషజాలకు పోకండి. తప్పులుంటే కరెక్ట్ చేసుకుని, ముందుకు పొండి. దానిని ప్రజలు అభినందిస్తారు. భేషజాలకు పోతే ప్రజలు ప్రభుత్వాన్ని గురించి ఆలోచించే పరిస్థితి ఉండదని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. అనుభవం విషయంలో వారందరి కంటే నాకు ఎక్కువ అనుభవం ఉందని నేను అనుకుంటున్నాను. 9 సంవత్సరాల పాటు నేను ముఖ్యమంత్రిగా పని చేశాను. 25 సంవత్సరాలుగా ప్రధాన ప్రతిపక్షంలోను, అధికార పక్షంలోనూ ఎక్కువ సమయం ఉన్నాను.

ఏ విధంగా ఆలోచించినా ఈ రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో నేను కూడా భాగస్వామినే. నా కంటే పెద్దలు రోశయ్య గారు ఉన్నారు. వారు ఉన్నప్పటికీ కూడా నేను ఈ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉండే అవకాశం వచ్చింది. బాధతోనో, కోపంతోనో మాట్లాడడం లేదు. రోశయ్య గారిని అడుగుతున్నాను. వారు ఫైనాన్స్ మినిస్టర్ గారు. నేను చెప్పేది విని, వాటిలో వాస్తవాలు ఉంటే రెస్పాండ్ కమ్మనండి, రియాక్ట్ కమ్మనండి. రాజశేఖరరెడ్డిగారు ఈ రాష్ట్రాన్ని ఎక్కడకు తీసుకుపోతున్నారో, ఏమవుతుందో మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. నేను అడుగుతున్నాను. 9 నెలలుగా ఏ ఒక్క కార్యక్రమాన్ని అయినా జయప్రదం చేశారా? ఏవయినా ఫలితాలు వచ్చాయా? అని ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉంది. లాస్ట్‌టైం గవర్నర్ అడ్రెస్‌లో కానీ, ఈసారి గానీ, ఈ బడ్జెట్‌లో కానీ చూస్తే, లా అండ్ ఆర్డర్ సమస్య గురించి ఎక్కడా మాట్లాడలేదు. ఎక్ట్రీమిజం గురించి తప్ప లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడలేదు. లా అండ్ ఆర్డర్ గురించి వారికి పట్టదా? 'మేము ఏమయినా చేస్తాము, లా అండ్ ఆర్డర్ అవసరం లేదు, ప్రజలు ఆమోదిస్తారు' అనే విధంగా ముందుకు పోతున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదు. అది ఉంటేనే అభివృద్ధి సాధ్యం. ఒక్కొక్కసారి అభివృద్ధి జరిగినా, లా అండ్ ఆర్డర్ లేకపోతే లాభం లేదని తెలియచేసుకుంటున్నాను.

ఆర్థిక శాఖా మంత్రిగారు ఉన్నారు. బడ్జెట్‌లో సర్‌ప్లస్ చూపాము అంటున్నారు. డబ్బులు ఖర్చు చెయ్యకుండా సర్‌ప్లస్ చూపిస్తే, ఉపయోగం ఏమిటి? ఏదో పాత కార్యక్రమం చేసింది చూపి, సర్‌ప్లస్ చూపిస్తూ, రాబోయే రోజుల్లో డెఫినిట్ ఉండదని, పూర్తిగా నార్మల్‌గా చేస్తామంటూ చాలా గొప్పగా చెబుతున్నారు. దానివల్ల ఫలితం ఉండదు. ఖర్చు వల్ల అభివృద్ధి ఏ విధంగా జరిగింది? పేదరికం ఏవిధంగా పోయింది? పేదలు ఏవిధంగా ప్రయోజనం పొందారు, పేదలు ఏమనుకుంటున్నారు అది ముఖ్యం. ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్. పేదల వ్యతిరేక బడ్జెట్. పూర్తిగా సంక్షేమాన్ని నెగ్లెక్ట్ చేశారు. రిఫార్మ్స్ వచ్చినప్పుడు, వాటి వల్ల ఎవరు ఇబ్బందిపడతారో, వారిని ఆదుకోవలసిన బాధ్యత మన మీద ఉంది.

ఆ రకంగా వారిని ఆదుకున్నారా? సంక్షేమ కార్యక్రమాలకు చాలా వరకూ డబ్బు విడుదల చెయ్యలేదు. నూతన పథకాలు లేవు. సంక్షేమ కార్యక్రమాల పేర్లలో మార్పు తప్ప, ఏ కార్యక్రమమూ చేసిన పరిస్థితి లేదు. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ కానీ వృద్ధాప్య పింఛనులు కానీ, ఇళ్లు కట్టే కార్యక్రమాలు కానీ, అన్నిటిలోనూ చాలా వెనుకబడి ఉన్నారు. మరొక వైపున చూస్తే, గవర్నరు గారి ప్రసంగంలో 2004-05లో రూ.625 కోట్లు సబ్సిడీ బియ్యం ఇస్తున్న దానికి పెట్టారు. 2005-06లో రూ.550 కోట్లు ఖర్చు చేస్తామని పెట్టారు. నేను అడుగుతున్నాను. రూ.74 కోట్లు తగ్గింది. అంటే ప్రభుత్వం ఏమయినా కార్డ్స్‌కట్ చేస్తుందా? బియ్యం ధరను పెంచుతారా? సప్లిమెంటరీ బడ్జెట్‌ను పెడతారా? దేని ప్రకారం బడ్జెటులో తగ్గించారు? పద్ధతి ప్రకారం బడ్జెట్‌లో చూపలేదు. యాక్చ్యువల్ ఫిగర్స్ ఎందుకు చూపలేకపోయారు? ఇళ్ల కార్యక్రమం ఉంది. 2004-05లో రిపోర్టు ఇచ్చారు. ఎకనమిక్ సర్వేలో 2 లక్షల 67 వేలు కట్టామని అన్నారు. గవర్నర్ ప్రసంగంలో 2 లక్షల 27 వేల ఇళ్లు కట్టామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టుకే పొంతన లేకుండా ఉంటే, ఏ విధంగా శ్రద్ధ ఉందనేది దీనిని బట్టే అర్థం చేసుకోవచ్చును. మరొక వైపున చూస్తే, ఈరోజున మాటలు చెప్పారు కానీ మిగతా కార్యక్రమాలలో చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. అవన్నీ కూడా ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది.

నేను మెన్షన్ చేశాను. గవర్నర్ అడ్రెస్ ఉంది, బడ్జెట్ ఉంది. బడ్జెట్ ప్రసంగంలో నాలుగయిదు పేజీలలో గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాల కింద అప్పుడు సరిగ్గా జరగలేదు కనుక, ఈ రోజు కార్యక్రమాలు జరగలేదు అని మాట్లాడుతున్నారు. ఒకసారి ఎకనమిక్ సర్వే చేశారు. రిపోర్టును చూడండి. 2003-04లో జీఎస్‌డీపీ గ్రోత్ రేట్ 7.64 శాతం ఉంది. ఈ సంవత్సరం అడ్వాన్స్ ఎస్టిమేట్స్ 4.96 శాతం ఉంది. అలాగే అగ్రికల్చర్ గురించి ఒకసారి ఆలోచించండి. పోయిన సంవత్సరం 17.94 శాతం గ్రోత్ ఉంటే ఈసారి మైనస్ 5.63 శాతం ఉంది. వ్యవసాయానికి బాగా చేశామంటున్నారు. ఈసారి వర్షాలు పడ్డాయి. మెట్ట పైర్లు వచ్చాయి. వాటర్ మేనేజ్‌మెంట్ సరిగ్గా చెయ్యలేక, పూర్తిగా వ్యవసాయాన్ని చెడగొట్టారు. దెబ్బతీసిన పరిస్థితి ఉంది. మరొకవైపున చూస్తే, గ్రాస్ ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఫార్మేషన్ ఆల్ ఇండియా లెవెల్‌లో 1998-99లో 6.37 శాతం, 1999-00లో 7.42 శాతం, 2000-01లో 7.70 శాతం, 2001-02లో 7.71 శాతం, 2002-03లో 7.77 శాతం ఉంది. దీనిని బట్టి అర్థం చేసుకోవాలి. భారత దేశంలో అన్ని

రాష్ట్రాల కంటే మన కాంట్రిబ్యూషన్ వర్షాలు లేకపోయినా, కరువు ఉన్నా ఇంత వరకూ కాపాడుకుంటూ వచ్చాము. పోయిన సంవత్సరం 7.67 శాతం గ్రోత్ రేట్ ఉంది కనుక ఈ సంవత్సరం రెవెన్యూ బాగా వచ్చిందని అన్నారు. అయినప్పటికీ ఆర్థికంగా సరిగ్గా మేనేజ్‌మెంట్ చెయ్యలేదు. సంక్షేమ కార్యక్రమాలకు సరిగ్గా ఖర్చు చెయ్యలేదు. 2003-04లో బాగా అభివృద్ధి జరిగింది కనుక 2004-05 సంవత్సరాలలో మంచి గ్రోత్ రేట్ వచ్చింది.

అదేవిధంగా పెట్రోలియం ప్రోడక్ట్స్‌లో ఎక్కువగా ట్యాక్స్‌లు వచ్చాయి. ఆ విధంగా గణనీయంగా ఆదాయం వచ్చింది. అన్ని విధాలుగా రెవెన్యూ రిసీట్స్ బాగా వచ్చినా సరిగ్గా డబ్బు ఖర్చు చెయ్యలేదు. సంక్షేమ కార్యక్రమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఆర్థిక వ్యవస్థ అన్ని విధాలుగా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. ఇది హౌస్‌లో చాలా సార్లు చెప్పాము. మొత్తం ఏరియా ఆయకట్టు తగ్గింది. పోయిన సంవత్సరం చూస్తే, 43.03 లక్షల హెక్టార్ల ఆయకట్టు ఉండగా, ఈ సంవత్సరం అది 38.91 లక్షల హెక్టార్లకు వచ్చింది. అంటే మైనస్ 4.12 లక్షల హెక్టార్లు. పోయిన సంవత్సరం 136 టీఎంసీల వాటర్ శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో వస్తే, ఈ సంవత్సరం 514 టీఎంసీలు వచ్చింది. ఎందుకు ప్రొడక్షన్ పడిపోయింది? ఆయకట్టు ఎందుకు తగ్గిందనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. 86.29 లక్షల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తి లాస్ట్ ఇయర్ వస్తే, ఈ సంవత్సరం 77.87 లక్షల మెట్రిక్ టన్నులే వచ్చింది. అంటే, మైనస్ 8.69 లక్షల మెట్రిక్ టన్నులు తగ్గింది. వర్షాలు పడలేదంటున్నారు. కానీ, మెట్ట పైర్లకు అనుకూలంగా వానలు పడ్డాయి. పోయిన సంవత్సరం 6 లక్షల 7 వేల మెట్రిక్ టన్నుల వేరుశనగ వచ్చింది. ఈసారి 6 లక్షల 56 వేల మెట్రిక్ టన్నులు వచ్చింది. అంటే 50 వేల టన్నుల వరకూ అదనంగా వేరుశనగ వచ్చింది. మీరు 1980-90కి కంపేర్ చేసి, గొప్పగా చెప్పుకున్నారు. అప్పట్లో 8 సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. 1981-89 తప్ప, 1989-94 తప్ప మిగతా కాలంలో తెలుగుదేశం పార్టీనే అధికారంలో ఉంది.

అదే మాదిరిగా మీరు కన్వీనియంట్ 2002-04 సంవత్సరాలను కంపేర్ చేసుకున్నారు. అధ్యక్షా, ఎక్కడ చూసినా ఏదో మమ్మల్ని తప్పు పట్టడానికే ప్రయత్నం చేశారు తప్ప, మీరు చేసింది చెప్పుకోలేకపోయారు. మీరు చేసింది కూడా ఏమీ లేదు. మీరు వస్తూనే ఆల్ ఇండియా లెవల్‌లో 2 పర్సంట్ గ్రోత్ రేటు తగ్గింది. అది కూడా మంచి సంవత్సరంలోనే తగ్గిందంటే, రాబోయే సంవత్సరాల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో మీరు ఆలోచించాలి. బడ్జెట్ కూడా అనుకున్న దాని కన్నా రూ.3 వేల కోట్లు తగ్గించారు. రూ.49 వేల కోట్లే మీరు ఖర్చు పెట్టారు. ఆ విధంగా బడ్జెట్ తగ్గింది. ఓవరాల్‌గా చూస్తే కొత్త ప్యారా మీటర్స్ పెట్టడం కూడా మంచిది కాదని తెలియచేసుకుంటున్నాను. రైతుల కోసం ఎన్నో చేశామని మాట్లాడుతున్నారు. నేను ఇంతకు ముందు పే ఫిగర్స్ ఇచ్చాను. 5.36 శాతం గ్రోత్ రేటు తగ్గింది. మరోవైపు, రాష్ట్రంలో ఆత్మహత్యలు యాజ్ ఇట్ ఈజ్‌గా పెరుగుతూనే ఉన్నాయి. ఏమీ తగ్గింది లేదు. ఇంకా పెరిగే పరిస్థితి ఉంది. ఈరోజు చూస్తే, 2,231 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. 222 మంది ఆకలి చావులకు గురయ్యారు. ఇది చాలా దారుణం, బాధాకరమైన పరిస్థితి. 2,453 మంది ఆత్మహత్యల వల్ల

కాని, ఆకలి చావుల వల్ల కానీ మరణించారు. ఇంతవరకు వాటి గురించి చెప్పలేకపోయారు కానీ, రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వమే దీనికంతటికి కారణం అని మీరు చెప్పుకోలేరు. పోయిన సంవత్సరం పంటల పరిస్థితి బాగుంటేనే ఇన్ని ఆత్మహత్యలు జరిగితే, ఈ సంవత్సరం కరువు ఏ విధంగా ఉందో మీరు సీరియస్‌గా ఆలోచించాలి.

అదే మాదిరిగా, ఈరోజు వ్యవసాయ రంగానికి ఎంతో చేశామన్నారు. నేను అడుగుతున్నాను. మీరు వ్యవసాయానికి ఏమి చేశారని? మీరు ఏమేమి చెప్పారో ఒకసారి ఆలోచించుకోవాలి. ఆ రోజున మీరు వస్తే వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. మొట్టమొదట ఆ ఫైల్ మీదే సంతకం పెట్టారు. ఆఫైలుకే చిల్లు పెట్టారు. రెండో పక్కన చూస్తే, 40 శాతం అగ్రికల్చర్ ప్రొడక్షన్‌లో పెరుగుదల తీసుకుని వస్తామన్నారు. ప్రతి సంవత్సరం ఆరు శాతం గ్రోత్ రేటు పెంచుతామని చెప్పుకున్నారు. బిందు సేద్యం, తుంపర్ల సేద్యానికి 90 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు. వ్యవసాయదార్లకు మార్కెట్ గానీ, సేల్స్ ట్యాక్స్‌గానీ 4 శాతం నుండి 2 శాతానికి తగ్గిస్తామన్నారు. అయితే విత్తనాలను కూడా వ్యాట్ కిందకు తీసుకుని వచ్చి, నాలుగు శాతం అదనంగా ఈ రోజు కలెక్టు చేసే పరిస్థితికి వచ్చారు. నాణ్యమైన విత్తనాలు, క్రిమిసంహారక మందులు సరఫరా చేస్తామన్నారు. అది ఎక్కడా కనపడటం లేదు. చాలా అధ్వాన పరిస్థితి ఏర్పడింది. ఆరు శాతం వడ్డీకే అప్పులిస్తామన్నారు. రైతులకు ఆరు శాతం రిబేట్ గురించి మీరు ఆలోచించారా? అని అడుగుతున్నాను. సహకార సంస్థల్లో వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఇస్తామన్నారు. మొత్తం సహకార సంస్థలను రివైవ్ చేస్తామని మాట్లాడారు.

అదే మాదిరిగా లేబర్‌కు శ్రామిక బ్యాంక్ పెడతామన్నారు. అంతేకాకుండా చనిపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం లక్షా యాభై వేల రూపాయలు, ప్రధానమంత్రి సహాయ నిధి కింద మరో 50 వేలు మొత్తం రెండు లక్షల రూపాయలు ఇస్తామన్నారు. ఏమైనా ఇచ్చారా? అని అడుగుతున్నాను. ఆత్మహత్యల విషయం చూస్తే, మీరు అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతిరోజు ఎనిమిది నుండి తొమ్మిది మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ రోజున కూడా నాలుగు ఆత్మహత్యలు జరిగాయి. గత ప్రభుత్వంలో మూడు వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆ రోజున మీరు లెక్కలు చూపించారు. ఎంతమందిని మీరు ఎస్టాబ్లిష్ చేశారని అడుగుతున్నాను. 1-7-1998 నాటికి ఎవరైతే ఆత్మహత్యలు చేసుకున్నారో, వారికి రూ. 2లక్షల ప్యాకేజ్ వర్తిస్తుందని, అదే మాదిరిగా ఇప్పుడు చేసుకున్న వారికి కూడా ఆ ప్యాకేజ్ ఇస్తామన్నారు. అయితే ఎంత మందికి ఇచ్చారని అడుగుతున్నాను. మేము ఎప్పటికప్పుడు లిస్టు తయారు చేశాము. మీకు మళ్లీ పంపిస్తాను. 2,453 మంది పేర్లు, వారి అడ్రస్సులు అన్నీ పంపిస్తాను. అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి కూడా ఇస్తాము. మీరు ఇప్పటికైనా సరే ఎంత మందికి రెండు లక్షల రూపాయలు ఇచ్చారు? ఎంత మందికి ఈ ప్యాకేజ్ వర్తింపజేశారు? ఎంత మందిని ఆదుకున్నారో చెప్పవలసిన అవసరం. ఎంఆర్ఓ పేరు మీద జాయింట్ అకౌంట్ పెట్టారు. అది ఆచరణ సాధ్యం కాదని అన్నాము. ఎంత మందికి పెట్టారు మీరు? ఎంత మంది రైతుల్ని వ్యవసాయంలో రివైవ్ చేశారో చెప్పాలి.

తెలుగుదేశం పార్టీ హయాంలో ఏవయితే ఆత్మహత్యలు జరిగాయో, అవన్నీ డిఫరెంట్ టైమ్‌లో జరిగినట్లుగా మీరు డిఫరెంట్‌గా ఇచ్చారు. ఇటీవల ఏకసభ్య కమిషన్‌కు 1,064 మంది చనిపోయారని మీరు ఇచ్చారు. మూడు వేల మంది అని మీరు గతంలో మీరు చెప్పారు. అంటే ఆ రోజున మీరు తప్పుడు సమాచారం ఇచ్చారు. అసత్యాలు చెప్పారు. ఈరోజున వాస్తవాలు చూస్తే, అనంతపురం జిల్లాకు సోనియా గాంధీగారు వచ్చినపుడు, ఏదయితే మీరు 22 వేల రూపాయలు ఇచ్చారో, వారికి కూడా మీరు లక్షా యాభై వేల రూపాయలు, ప్రధానమంత్రి సహాయ నిధి కింద ఇచ్చి 50 వేల రూపాయలు ఇవ్వలేదు. ఆ విధంగా మీరు ఇచ్చిన మాట మీద మీరే నిలబడలేక పోయారు. నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ రోజున నేను చెప్పిన పేర్లు కానీ, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఎంత మంది చనిపోయారనే దానిపై ఇప్పటికైనా సరే వాస్తవాలు చెప్పే ధైర్యం మీకు ఉందా? ఉంటే.. చెప్పవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఇంకొక పక్క హెల్ప్‌లైన్ అన్నారు. నేను ఎందుకు చెపుతున్నాను అంటే మీరు ఒక పాలసీగా తీసుకున్నారు.

(అధికార పక్షం నుండి అంతరాయం)

నేను వాస్తవాలు చెపుతున్నాను. కాదంటే, మీరు రిప్లయ్‌లో చెప్పండి. మేము కూడా వింటాము, రాష్ట్ర ప్రజానీకం కూడా వినాలి. ఆడంబరంగా మీరు ఏదంటే అది స్టార్ట్ చేసి, ఆ తరువాత ఆ స్కీమ్ ఏమయిందో కూడా మానిటర్ చేయకపోవడం వల్ల ఎక్కడా ఫలితాలు రాని పరిస్థితి వస్తోందని మీకు తెలియచేసుకుంటున్నాను. మీ హెల్ప్‌లైన్ ఏమైందని అడుగుతున్నాను. రైతుల ఆత్మహత్యల గురించి మీరేమైనా పట్టించుకున్నారా అని అడుగుతున్నాను. మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్లు చదివి వినిపిస్తాను. 'ఏది ఏమైనా ఆత్మహత్యలు జరగనీయము, ఎవరైనా ప్రాణం తీసుకుంటే, ఎంఆర్ఓలదే బాధ్యత. ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్', 'ఆత్మహత్యల్ని క్రమంగా తగ్గిద్దాము – ముఖ్యమంత్రిగారు', 'ఆత్మహత్యలు చేసుకుంటారా, చేసుకోండి – రైతులపై డీఎస్ కస్సుబుస్సు'. ఎందుకంటే వారికి ఇరిటేషన్ వచ్చి ఆ విధంగా మాట్లాడే పరిస్థితికి వస్తున్నారు. అదే మాదిరిగా 'సీఎం ఆఫీసు ఎదుటే రైతు ఆత్మహత్య ప్రయత్నం అందని సహాయం', 'ఆగని ఆత్మహత్యలు, మూడు నెలల్లో 1,168 మంది రైతుల ఆత్మహత్యలు – వాటిని ఆపలేని హెల్ప్‌లైన్', పులివెందుల రైతు నారపరెడ్డికి హెల్ప్‌లైన్ హామీ, 'నేను వెళ్లిపోతున్నాను – నువ్వే ఆదుకోవాలి మరో రైతు వాంగ్మూలం, ముఖ్యమంత్రికి విన్నపము', 'విద్యుత్ తీగలు పట్టుకుని రైతు ఆత్మహత్య, ప్రాణాలు తీసుకున్న మరో ఆరు మంది' 'వైఎస్ సభలో ఆత్మహత్య ప్రయత్నం' అధ్యక్షా, ఈ విధంగా విషయాలుంటే, ఇక్కడ వ్యవసాయ శాఖ మంత్రిగారు మాట్లాడుతూ...

(అధికార పక్షం నుండి అంతరాయం)

వ్యవసాయశాఖ మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను చూడండి అధ్యక్షా...

(అంతరాయం)

"రైతుల ఆత్మహత్యలలపై – భేషజాలు ఎందుకు? 'రైతులందరూ కూడా ఫంక్షన్ హాళ్లలో పెళ్లిళ్లు చేసుకుంటున్నారు, కార్పొరేట్ హాస్పిటళ్లో ఆరోగ్యం చూపించుకుంటున్నారు. రైతుల ఇళ్లలోని

ఆడవాళ్లకు కేవలం బంగారం, జ్యుయలరీ పైనే ప్రేమ ఉంది, అందువల్లే అప్పులు ఎక్కువ చేసి, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు' అని మంత్రిగారు మాట్లాడే పరిస్థితి ఉంది. ఎంత దారుణం అధ్యక్షా? మీరు ఆలోచించుకోండి. 'రైతుల ఆత్మహత్యలు ఆపే మార్గం చూపించండి – మానసిక వైద్యులను కోరిన రఘువీరారెడ్డి', 'వ్యవసాయం జూదం కాబట్టి వ్యవసాయం చేయవద్దు రఘువీరారెడ్డి హితవు'. సంబంధిత మంత్రిగా వ్యవసాయం జూదం అని చెప్పే పరిస్థితికి వస్తే ఎక్కడికి పోతున్నామో అర్థం కావడం లేదు. ఏ విధంగా ఆత్మహత్యలు ఆపాలో ఆలోచించి చెప్పే పరిస్థితి లేదు. అలాంటి స్టేట్‌మెంట్ ఇచ్చే పరిస్థితిలో లేరు...

అధ్యక్షా, ఈ ప్రభుత్వం వారు హెల్ప్‌లైన్ పెట్టామన్నారు. అది హెల్ప్‌లెస్ లైన్‌గా తయారయింది. ఆ రోజు ఎంత ఆడంబరంగా చెప్పారంటే ఎవరైనా సరే ఆత్మహత్యలు చేసుకోవాలనే ఇంటెన్షన్ ఉంటుందో, అటువంటి వారు ఈ హెల్ప్‌లైనుకు ఫోన్ చేస్తే, వెంటనే కలెక్టరుగారు పిలిపిస్తారు, ఆత్మహత్యలు చేసుకున్న వారికి ఏ విధంగా అయితే ప్యాకేజ్ అమలుపరుస్తున్నామో, వీరికి కూడా దానిని వర్తింపచేస్తామని చెప్పారు. ఆర్‌డీఓ, డీఎస్‌పీ, ఎంఆర్ఓలతో కలిసి ఒక కమిటీని వేశారు. నేను అడుగుతున్నాను ఎంతమందికి ఈ హెల్ప్‌లైన్ ద్వారా మీరు సహాయం చేశారు? నాకు తెలిసినంతవరకు ముఖ్యమంత్రిగారు స్వయంగా మానిటర్ చేసి, పులివెందులకు చెందిన నారపరెడ్డికి మాత్రమే ఈ హెల్ప్‌లైన్ ద్వారా సహాయం చేయడం జరిగింది తప్ప, రాష్ట్రంలో ఎవరికీ జరగలేదు. ఇది వాస్తవము. ఎంత మందికి మీరు సహాయం చేశారో చెప్పవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అతను కూడా ఆత్మహత్య చేసుకుంటాను అంటే, తన నియోజకవర్గంలో సమస్య వస్తుందని భావించి ఆయనకు మాత్రమే సహాయం చేశారు తప్ప, రాష్ట్రంలో ఎక్కడా చేసిన దాఖలాలు లేవు. అదే మాదిరిగా అధ్యక్షా, మారటోరియం విధించారు. నేను ఎందుకు ఇవన్నీ చెపుతున్నానో మీరు ఆలోచించుకోవాలి. తొందరపడి నిర్ణయం చేయడంతో దుష్ఫలితాలు వస్తున్నాయి.

(అధికార పక్షం నుండి అంతరాయం)

అధ్యక్షా, జూన్ 21వ తేదీన అసెంబ్లీలో ప్రైవేట్ రుణాలపై మారటోరియం విధించారు. ఆరోజున మేము చెప్పాము రాష్ట్రంలో కమర్షియల్ బ్యాంకులు, కోఆపరేటివ్ బ్యాంకులు కూడా ఉన్నాయి, వాటి రుణాలపై కూడా మారటోరియం పెట్టమని. వాటికి మాత్రం విధించకుండా ప్రైవేట్ రుణాల మీద మీరు పెట్టారు. అది డిసెంబరు 21 తేదీతో ముగిసింది. మీరు సాధించింది ఏమిటని అడుగుతున్నాను. మారటోరియం వల్ల ప్రైవేట్ రుణాలు ఇచ్చే వారికి, తీసుకునే వారికి గానీ నమ్మకం పోయింది. వారు డబ్బులు ఇవ్వమని చెప్పే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా నెగెటివ్ రిజల్టు వచ్చింది. ఈనాడు 68 శాతం మంది ప్రైవేట్ వ్యక్తుల నుండి డబ్బులు తీసుకుంటున్నారు. 32 శాతం మాత్రమే వాణిజ్య, సహకార బ్యాంకుల ద్వారా డబ్బులు తీసుకునే పరిస్థితి ఉంది. అప్పులు చెల్లించలేదనే నెపంతో ఈ రోజు పొలాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఒక రైతును అయితే ఒక మేస్త్రీ బెదిరింస్తూ, 'కనీసం నువ్వు ఆత్మహత్య అయినా చేసుకుంటే, నీకు రెండు లక్షల రూ.లు వస్తుంది, అది నాకే వస్తుంది' అని చెప్పే పరిస్థితి ఉంది.

ఈ విధంగా రాష్ట్రంలో మారటోరియం వల్ల నెగెటివ్ ఫలితాలు వచ్చాయి తప్ప మీరు సాధించింది ఏమీ లేదు. ఏమి సాధించారని అడుగుతున్నాను? ఒకవేళ మంచి ఫలితాలే వస్తే, మళ్లీ ఎందుకు మీరు దానిని ఎక్స్‌టెండ్ చేయలేకపోయారని నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రుణ సౌకర్యం రూ.11,205 కోట్లుగా మీరు ప్రణాళిక పెట్టుకున్నారు. ఖరీఫ్‌కు 705 కోట్ల రూ.లు ఇస్తామన్నారు. రుణాలను 18 నుండి 36 శాతం పెంచుతామన్నారు. కానీ, ఎక్కడా రైతులకు రుణాలు అందలేదు. రైతులు బాగా కష్టపడే పరిస్థితికి తీసుకుని వచ్చారు. మీరు ఎంతో ఆడంబరంగా చెప్పారు. 6 శాతం వడ్డీ రాయితీ ఇస్తామన్నారు. రూ.11 వేల కోట్ల రుణంపై ఆరు శాతం వడ్డీ వేసుకుంటే, రూ.666 కోట్లు అవుతుంది. అయితే, దాని కోసం మీరు బడ్జెట్‌లో ఎంత పెట్టారని అడుగుతున్నాను. గతంలో కేవలం మీరు 65 కోట్ల రూపాయలు మాత్రమే పెట్టారు. ప్రస్తుత బడ్జెట్‌లో అయితే ఒక్కపైసా కూడా పెట్టలేదు. అదే మాదిరిగా సాగునీరు విషయానికి వస్తే, 2003-04లో 227, 2004-05లో 156 2005-06లో 514 టీఎంసీల నీళ్లు వచ్చాయి.

కానీ, మీ మిస్‌మేనేజ్‌మెంట్ వల్ల పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి వచ్చింది. నాగార్జునసాగర్ ఎడమ, కుడి కాలువల కింద గుంటూరు, ప్రకాశం, నల్గొండ, కృష్ణా జిల్లాల్లో 14,51,302 ఎకరాల్లో రైతులు పంట వేసుకున్నారు. అయితే వాటికి ఈ రోజున నీరు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం 514 టీఎంసీల నీళ్లు వచ్చాయి. కానీ, పోయిన సంవత్సరం తక్కువ నీళ్లు వచ్చినా మనం నీటిని సర్దుబాటు చేసుకోగలిగాము. నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను జనవరి 20 నుండి ఫిబ్రవరి 14 వరకు శ్రీశైలం నుండి నీటిని ఎందుకు రిలీజ్ చేయలేదు? ఈ రోజున రాష్ట్రంలో చాలా ఆందోళన ఉంది. ఒక పక్కన కరువు ఉంది. మరో పక్క సుమారు 14 లక్షల ఎకరాల్లో వేసుకున్న పంటకు నీళ్లు ఇచ్చి ఉన్నట్లయితే మనం అన్ని పంటలను కాపాడుకునే వాళ్లము. 14 లక్షల ఎకరాల్లో పంట అంటే ఎంత ప్రొడక్టివిటీ వచ్చేదో ఆలోచించమని కోరుతున్నాను.

రాష్ట్రంలో మారటోరియం వల్ల నెగెటివ్ ఫలితాలు వచ్చాయి ఒకవేళ మంచి ఫలితాలే వస్తే, మళ్లీ ఎందుకు మీరు దానిని ఎక్స్‌టెండ్ చేయలేక పోయారని నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఇప్పుడు కూడా శ్రీశైలంలో 120 టీఎంసీ నీళ్లున్నాయి. 125 టీఎంసీల నీళ్లు పెట్టుకుని కూడా శాసనసభ్యులు అసెంబ్లీలో ఎండిపోయిన పైర్లను చూపించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలి. ఈ సంవత్సరం ఎక్కువ నీళ్లు వచ్చినప్పటికీ ముఖ్యమంత్రి గారు గానీ, సంబంధిత మంత్రి గారు గానీ, ఇక్కడ ఉండే అధికారులు గానీ సరిగ్గా మేనేజ్ చేయలేక పోయారు. మొత్తం డెల్టాలోనే గాక, నాగార్జున సాగర్ ఆయకట్టు రైతాంగం అంతా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. నేను అడిగేది, ఒక హౌస్ కమిటీని వేసి, ఎన్ని నీళ్లు వచ్చాయి? ఎందుకు మేనేజ్ చేయలేకపోయారు? అవకతవకలు ఎందుకు జరిగాయి? దీనికి ఎవరు బాధ్యులు? ఇందులో ఎవరి తప్పు ఉంది? అనేవి తేల్చవలసిన అవసరం ఉంది. మీ దురుద్దేశాల కోసం, మీ స్వార్థం కోసం రైతులను బలి చేయడం మంచిది కాదు. నీళ్లు ఇవ్వడంలో ఈ ప్రభుత్వం విఫలం అయింది. నీళ్లు

పెట్టుకుని, ఎందువల్ల ఇవ్వలేకపోయారో చెప్పాలి. ఈ రోజు ఎమ్మెల్యేలను పిలుస్తామని అన్నారు. చాలా సంతోషం. రాష్ట్రంలో ఆందోళన చేశాక, రైతాంగం ముందుకు వచ్చాక, ఇప్పుడు ఎమ్మెల్యేలను పిలుస్తామని అంటే ఇది సరైన మార్గం కాదని తెలియజేసుకుంటున్నాను.

అదేవిధంగా రబీకి పూర్తిగా మొండిచెయ్యి చూసారు. ఇంకో పక్క విత్తనాలు సరిగ్గా ఇవ్వలేదు. వేరుశనగ, సోయాబీన్ విత్తనాలు తప్ప ఏ విత్తనాలూ ఇవ్వలేదు. మొక్కజొన్న విత్తనాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. విత్తనాలు ఇచ్చినా నకిలీవి వచ్చాయి. అందువల్ల కూడా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. ఈ రోజు రాష్ట్రంలో నకిలీ ఎరువులు వచ్చాయి. ఎరువుల షార్టేజీ వచ్చింది. ఇటీవల 15 సంవత్సరాలలో ఎప్పుడూ యూరియా షార్టేజీ రాలేదు. ఈ సంవత్సరం యూరియా షార్టేజీ వచ్చింది. బ్లాకులో అమ్మే పరిస్థితి వచ్చింది. బస్తా రూ.250 ఉంటే ఇప్పుడు రూ.300 నుంచి రూ.325 అమ్మే పరిస్థితి వచ్చింది. పెస్టిసైడ్సు, కల్తీవి వచ్చి రైతులు చాలా అవస్థలు పడుతున్నారు. ఇంతకు ముందు జింక్ సల్ఫేట్ ఇస్తామంటే దాన్ని కూడా ప్రస్తావించారు. ఈరోజు రైతు మిత్ర గ్రూప్స్ ఎక్స్‌టెన్షన్ చేసి, బాగా పనిచేసే గ్రూపులను కూడా నిర్వీర్యం చేశారు. అని ఎక్కడా పనిచేసే పరిస్థితి లేకుండా పోయింది. వ్యవసాయ విస్తరణ కోసం 7,876 మంది సిబ్బంది ఉంటే అందరినీ తీసివేశారు. దానికి ఆల్టర్నేట్ అరేంజ్‌మెంట్ ఏమీ చేయలేదు. దీనివల్ల ఎక్స్‌టెన్షన్ పూర్తిగా దెబ్బతినే పరిస్థితి. మైక్రో ఇరిగేషన్ గురించి మాట్లాడుతున్నారు. ఎంత దారుణంగా బిహేవ్ చేశారంటే 90 శాతం సబ్సిడీ ఇస్తామని అన్నారు. ఇప్పుడు 50 శాతానికి వచ్చారు.

అదీ.. లక్ష ఎకరాలకు చేస్తామని 12 వేల ఎకరాలకే చేశారు. అంటే.. 10 శాతం కూడా పెర్ఫార్మెన్సు లేదు. ఇందులో కూడా ధరలు 20 శాతం పెంచారు. ఒకప్పుడు అగ్రిమెంటు చేసుకుని, ఆ ధర కోసం సుమారు 4 లక్షల హెక్టార్స్ చేసే పరిస్థితి ఉంటే, కాలయాపన చేసి, ధరలు పెంచే పరిస్థితి వచ్చింది. మీ మనుష్యులకు ఇచ్చుకోవడం కోసం, నంది పైప్స్ ఉంది. ఇది మీ పార్టీకి సంబంధించిన ఎంపీది. ఆ విధంగా ఆరుగురిని పెంచారు. పాత వాళ్లను పెట్టారు. డ్రిప్ ఇరిగేషన్ మొత్తం ఎక్కడా ఇవ్వలేని పరిస్థితి తెచ్చారు. కరువు ఉంటే కాలయాపన చేసి, రాష్ట్రంలో రైతులను పూర్తిగా దెబ్బతీసే పరిస్థితి వచ్చింది. దీనిని గురించి ఆలోచించాలి. ఈరోజు రైతులు బజారులో ఉన్నారు. రోడ్లమీద ఆందోళన చేస్తున్నారు. నిన్న మినిస్టర్లు పోతే ఘెరావ్ చేశారు. ఆదిలాబాద్‌లో కాటన్ ప్రైసెస్ రాలేదని ఘెరావ్ చేశారు. ఆ పరిస్థితి వచ్చింది.

ఈ రోజు, మిర్చి, పొగాకు, పత్తి, చెరకు, టమాటా రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. మార్కెట్ ఫ్లక్చ్యుయేషన్ ఫండ్ పెట్టి రైతలను ఆదుకుంటామని, ప్రభుత్వం చెప్పింది. మిరపకాయల ధర రూ.2 వేలకు పడిపోయింది. ఒకప్పుడు రూ.2,700 నుంచి రూ.3,500, రూ.4 వేలకు అమ్మిన రోజులున్నాయి. ఇంతకుముందు మార్క్‌ఫెడ్ ద్వారా కొనేవాళ్లం. నాఫెడ్ ద్వారా కొనేవాళ్లం. ఈ సంవత్సరం ప్రభుత్వం ఏం పట్టించుకోవడం లేదని, రైతులు ఆందోళనలో ఉన్నారు. నిన్న మార్కెట్‌కు తీసుకువచ్చిన మిర్చికి ధర రాక రైతు ఒకరు ఆత్మహత్య చేసుకుంటే, ఆ పంటకు వచ్చిన డబ్బు అతని అంత్యక్రియలకే సరిపోతుందని న్యూస్ పేపర్లలో వస్తే, ఏ విధంగా పరిస్థితి ఉందో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు ప్రభుత్వంలో డబ్బులు ఇచ్చాము.

నష్టాలు భరించాము. ఎప్పటికప్పుడు మార్కెట్ ఫ్లక్చ్యుయేషన్ ఫండ్ పెట్టుకుని మార్క్‌ఫెడ్‌కు నష్టం వస్తే, ఆ డబ్బు రీయింబర్సు చేసి, రైతాంగాన్ని ఆదుకున్నాము. ఈరోజు సీసీఐ ఉంది. అదీ పత్తిని కొనలేదు. ఈ సంవత్సరం మహారాష్ట్రలో రూ.2,500ల చొప్పున క్వింటాల్ ధర ఉంటే మన రాష్ట్రంలో రూ.1,200 నుంచి రూ.1,500 మాత్రమే ఉంది. అంటే క్వింటాలకు వెయ్యి రూపాయలు తగ్గిపోయింది.

ఇలా తగ్గిపోవడానికి కారణం ఎవరు? దీనికి ఎవరు బాధ్యత తీసుకుంటారు? గతంలో రాష్ట్రంలో మార్క్‌ఫెడ్, సీసీఐ కొంటే.. అక్కడ 4 శాతం సబ్సిడీ ఇచ్చాము. సేల్స్‌ట్యాక్స్ రైటాఫ్ చేశాము. అది కొంత వరకు ఉపయోగపడింది. ఇంతకు ముందు మార్క్‌ఫెడ్ కూడా ప్యారలల్‌గా కొనేవాళ్లం. ఈరోజు ఆ పద్ధతి లేదు. దీనికి కారణం ఏమిటి? మీకు రైతుల పైన అభిమానం ఉంటే, ప్రేమ ఉంటే ఈ సమయంలో ఆదుకోవలసిన అవసరం ఉంది. ఇంకా 7 లక్షల పత్తి బేళ్లు కొనాల్సి ఉంది. కాబట్టి వారిని ఇమీడియెట్‌గా ఆదుకోవాలి. పొగాకు కిలో రూ.31 ఉంటే రూ.34కి పెంచాలని డిమాండు చేశారు రైతులు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక రూపాయి మాత్రమే పెంచారు. ఈ రోజు చూస్తే కర్ణాటక రైతులు పొగాకు అమ్ముకున్నాక, మనం అమ్మే పరిస్థితి దీనివల్ల మార్కెట్ దెబ్బతినే పరిస్థితి. మనకు సరైన రేట్లు రావడం లేదు. 1994 నుంచి 2000 వరకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోఆపరేటివ్ సొసైటీకి డబ్బు ఇచ్చి, అన్ని పంటలూ కోంటున్నాం. ఆ విధంగా బ్యాలెన్సు చేశాం. టమాటాకి కిలోకి 30 పైసలు కూడా వచ్చే పరిస్థితి లేదు. చాలా ఇబ్బందులున్నాయి. మేఘమథనం గురించి మేము మొన్న అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చాం. రైతుకి బర్నింగ్ సమస్య ఏమి ఉందో, ముందు దానిని చూడాలి. అలా ప్రభుత్వం స్పందిస్తే ఈ సమస్యలు రావు. సమస్య వచ్చినపుడు సభా సంప్రదాయం ప్రకారం, ప్రభుత్వం ఒక స్టేట్‌మెంట్ ఇస్తే రైతులకు ఉపయోగపడుతుంది.

కానీ అందులో మీరు ఫెయిల్ అవుతున్నారు. మిరపకాయల మీద 4 శాతం సేల్స్ ట్యాక్సు కలెక్టు చేస్తున్నారు. దానిని ఇమ్మీడియెట్‌గా రైటాఫ్ చేయండి. మార్క్‌ఫెడ్‌ను ఫీల్డులో పెట్టండి. అటు పత్తిగాని, మిరపగాని భారీ ఎత్తున కొనకపోతే ఇబ్బందులు వస్తాయి. ఒకప్పుడు జాయింట్ కలెక్టరును ఇన్‌చార్జిగా పెట్టి అన్ని మార్కెట్లలో ఎప్పటికప్పుడు పంట కొనిపించాము. కానీ, నేడు ఆ పద్ధతి లేదు. ఇలా ఉదాసీనంగా పోతే చాలా ప్రమాదం వస్తుంది. రైతుల ఆత్మహత్యలు పెరుగుతాయే తప్ప తగ్గవు. ఈ రోజు ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మేఘ మథనానికి మొత్తం 19 కోట్లు ఖర్చు చేశాం. రూ.3 కోట్లు అవినీతి జరిగిందని వస్తోంది. ఎవరెవరు తిన్నారో తెలుసుకోవలసిన అవసరం ఉంది. దీనిలో కోఆర్డినేషన్ లేదు. లాజిస్టిక్స్ వర్కవుట్ చేసిన పాపాన పోలేదు. రికార్డులు తెచ్చి చూస్తే ఏ విధంగా ఆర్గనైజ్ చేశారో తెలుస్తుంది. 16 జిల్లాలలో చేశారు. 804 మండలాల్లో చేశారు. 510 మండలాల్లో మేఘమథనం చేసిన రికార్డు, రిజల్టు వెరిఫై చేయాలి. ఏ రోజు చేశారు? నాకనిపిస్తుంది, వీళ్లను చూసి ప్రజలు భయపడుతున్నట్లే, మేఘాలు కూడా భయపడి, హెలికాప్టర్స్ పోయినప్పుడు పారిపోయి వర్షాలు కురవటం లేదు. దీనిలో మీరు దారుణంగా విఫలం అయ్యారు. ఫెయిల్ అయింది. దానికి కారణాలు టెక్నాలజీ ఒకటైతే, రెండవది, మీ నిర్లక్ష్యం.

రాష్ట్రంలో వ్యవసాయంలో చాలా ఇబ్బందులు వచ్చాయి. ఎప్పటికప్పుడు చూస్తే, ప్రత్యేకంగా వ్యవసాయాన్ని కుప్పకూల్చారు. అందుకనే, ఈ సంవత్సరం 5.63 శాతం నెగెటివ్ గ్రోత్ వచ్చింది. బాగా వర్షాలు పడినప్పటికీ పూర్తిగా చేయలేకపోయారు. ఉన్న నీళ్లను కూడా ఉపయోగించుకోలేకపోయారు. అటకెక్కిన రైతు సంక్షేమం. మీరు వేసిన వ్యవసాయ కమిషన్ రిపోర్టు. వ్యవసాయ సంక్షోభం వచ్చిందని తేల్చి ఇంతవరకూ మీరు మాటలు చెప్పారు. ఉహాలోకంలో విహరించారు. ఇకనైనా.. భూమి మీదకు రండి, వాస్తవాలు ఆలోచించుకోండి. వాస్తవాలను మథ్యపెట్టి ప్రవర్తిస్తే, రైతుల ఆగ్రహానికి గురి కావలసి వస్తుంది. ఇప్పుడిప్పుడే ప్రజలలో స్టార్టు అయింది. మీ మినిస్టర్లు, ఎమ్మెల్యేలు కైకలూరు పోయి 2వ పంటకు నీళ్లిస్తామని అంటే, 'ఒక పంటకు నీళ్లు ఇవ్వండి, అది లేకపోయినా కనీసం తాగడానికి నీళ్లివ్వండి, లేకపోతే మేము వేరే రాష్ట్రాలకు పోవలసివస్తుంది'. అని రైతులు వాపోయారు.

ప్రజలు మరోచోట ఎంఎల్ఏలను ఘెరావ్ చేస్తే, అక్కడ నుండి తప్పించుకునే పరిస్థితి ఉంది. అందుకని మీరు దీని గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఇంకొక వైపు రాష్ట్రంలో విపరీతంగా కరువు ఉంది. కానీ, ప్రభుత్వానికి ఇదేమైనా పడుతోందా? మీకు ఏమాత్రం కరువు లేదు. మీకు మాత్రం ఫ్లడ్స్ వస్తున్నాయి, బ్రహ్మాండంగా చేసిన పనులకు, టెండర్లకు, ఎక్కడ చూసినా పనులు, మీరు ఆనందంగా ఉన్నారు. కానీ ప్రజలు చాలా కష్టాలలో ఉన్నారు. వారిని మీరు పట్టించుకున్న పాపాన పోవడంలేదు. పోయిన సంవత్సరం కంటే ఈ ఏడాది వర్షపాతం తక్కువ పడింది. అయితే మీరు కరువు పనులు ఏం చేశారు? నిరుడు మేము పెద్దఎత్తున పనికి ఆహార పథకం కింద బియ్యం తెచ్చి ఖర్చుపెట్టి పనులు క్రియేట్ చేశాము. వేల కోట్ల రూపాయలు తిన్నారు, అవన్నీ కూడా చెబుతాను. ఒకటి కాదు, రెండు కాదు, వేల కోట్లు తిన్నారు. అవన్నీ మాట్లాడుతాను. కానీ ఈ రోజు వాస్తవాలు మీ ముందు పెడుతున్నాను. ఎవరెవరి భాగం ఎంత? ఎవరెవరి షేర్ ఎంత? ఇవన్నీ వస్తాయి.

ఈరోజు 85 లక్షల మంది కూలీలు గానీ 16 లక్షల మంది మధ్యతరగతి రైతులు గానీ వలస వెళ్లే పరిస్థితి ఉంది. 8 జిల్లాల్లోనే పనికి ఆహార పథకం పెట్టారు. మిగిలిన జిల్లాల పరిస్థితి ఏమిటి? రబీ సగం తగ్గింది. కరెంటు సరిగా ఇవ్వలేని పరిస్థితి ఉంది. మీరు నిర్లక్ష్యంగా ఉన్నారు. 1 లక్షా 82 వేల మెట్రిక్ టన్నుల బియ్యం వస్తే ఏమి చేశారో అర్థం కాలేదు. పోయిన సంవత్సరం కరువు ఇంత తీవ్రంగా లేకపోయినా, 20 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చాము. 10 కిలోల బియ్యం ఇచ్చాము. రూ.75 పెన్షన్‌గా ఇచ్చాము. ఈ సంవత్సరం పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం మీరు ఎన్ని లక్షలు ఇచ్చారో అది కూడా సమాధానం చెప్పండి. గ్రామాలకు గ్రామాలు వలస పోతున్నారు. ఒక జిల్లా కాదు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వలస ప్రారంభం అయింది. నల్గొండ జిల్లాలోని గోధుమకుంట గ్రామం మొత్తం ఖాళీ అయింది. రంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌లో పని లేకపోతే ముంబాయి వెళ్లే పరిస్థితి ఉంది. నల్గొండ జిల్లాలోని 32 మండలాల్లో 45 వేల కుటుంబాలు వలస వెళ్లాయి అంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో ఆలోచించండి. మహబూబ్‌నగర్ నుండి రాజస్థాన్‌కు పనులకు వలస వెళ్లే పరిస్థితి ఉంది.

ఒక్క కరీంనగర్ నుండే ముంబాయి, భివాండీ, లాతూరు, సూరత్ వెళ్లే పరిస్థితి ఉంది. కడప జిల్లాలో కూడా మొత్తం గడపలు ఖాళీ అవుతున్నాయి. అక్కడ వాళ్లు పనులకు బయటకు వెళ్లిపోతున్నారని వార్తలు వస్తున్నాయి. ఇంతటి భయంకరమైన పరిస్థితి ఉంది. మెదక్ జిల్లాలోని దుబ్బాక మండలంలో నాయని రాములు అనే 45 సంవత్సరాల వ్యక్తి కరువు కారణంగా దొరికింది తిని, కడకు మట్టి తిని చనిపోయాడు. కనుక, ఎంత ప్రమాదకరమైన పరిస్థితి ఉందో మీరు అర్థం చేసుకోండి. అనంతపూర్ జిల్లాలో రషీద్ అనే వ్యక్తి మూత్రపిండాలు అమ్ముకొని ఆ డబ్బుతో కరువు నుండి బయటపడే పరిస్థితికి వచ్చాడు. దీని తీవ్రతను మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మీ జిల్లా నిజామాబాద్‌లో కూడా మాచారెడ్డి మండలంలో ఒక కుటుంబంలో నలుగురుంటే, వారిలో ముగ్గురు ఆత్మహత్య చేసుకుని చనిపోయారు ఇది చాలా బాధాకరం. ఈరోజు రాష్ట్రం మొత్తం మీద 35 లక్షల 51 వేల 713 హెక్టార్లలో రబీ వేయవలసి ఉండగా, 19 లక్షల 98 వేలు మాత్రమే వేయగలిగారు. దీనివలన కూలీలకు పనిలేక వలస వెళ్లే పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితి ఉంటే ఏ ప్రభుత్వమైనా అప్రమత్తతతో ఉంటుంది. కానీ మీరు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. రుణాలు రీ షెడ్యూలు చేయడానికి ఏమి చేశారు? ఉపాధి సంగతేంటి? తాగునీటికి యాక్షన్ ప్లాన్ ఏదీ? పశుగ్రాసానికి ఏ చర్యలు చేపట్టారు? ఇప్పుడు ఫిబ్రవరిలోకి ప్రవేశించాము. ఈ సంవత్సరం ఎండలు విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉంది. మరి, అలాంటప్పుడు ఏ విధంగా చేయబోతున్నారు? రాష్ట్రంలో తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉంది. 'తెలంగాణ పల్లెల్లో ముంబాయి బస్సుల కిటకిట', 'కూలియాత్ర స్పెషల్ రైలెక్కిన కూలీలు లక్షమంది', ఒక్క కర్నూలు జిల్లాలో లక్షమంది రైలెక్కి వెళ్లిపోయారు అని వార్తలు చూస్తున్నాం అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఆలోచించుకోండి. పనికి ఆహారం పథకాన్ని 92 మండలాల్లో 270 గ్రామాలలో మాత్రమే మీరు ప్రారంభించారు. మిగిలిన 700 మండలాలకు మొండిచెయ్యి చూపించారని తెలియజేస్తున్నాను. అదేవిధంగా అధ్యక్షా...

(అంతరాయం)

ఇప్పటికే సగం గ్రామాలలో నీటి ఎద్దడి ఉంది. ఆ రకంగా చూచినపుడు చాలా పెద్ద ఎత్తున కరువు ఉంది. దీనిపై మీరు ఇచ్చిన డబ్బు, బడ్జెట్‌లో పెట్టిన డబ్బు ఏ మూలకూ చాలే పరిస్థితి కనిపించడంలేదు. ఇంతవరకు ప్రభుత్వంలో కదలిక లేదు. మీ దగ్గర ఇప్పటికి రాష్ట్రంలో ఎంతమంది వలసలు వెళుతున్నారు? ఏయే గ్రామాల నుండి వెళ్లారో? దానిని నివారించడానికి ఏమి చేశారు? పశువుల గడ్డి, ఉపాధి కల్పన, తాగునీటికి ఎంత డబ్బు ఇప్పటి వరకు ఖర్చు చేశారు? ఎంత ఖర్చు చేయబోతున్నారు? ఏ విధంగా ఈ సమస్య పరిష్కారం చేస్తున్నారు? అనేదానికి స్పష్టంగా జవాబు చెప్పాలని కోరుతున్నాను. ఇంకొక వైపు టెండర్లు, సాగునీటి పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఆలోచించుకోవాలి. కాంట్రాక్టర్ల నుండి లక్షలు వచ్చేవాళ్లు ఆనందంగా ఉన్నారు. కానీ, రాష్ట్ర ప్రజానీకం మాత్రం చాలా కోపంగా ఉంది. మీరు పంచుకోవడంలో చాలా ముందు ఉన్నారు కాబట్టి మీకు ఆనందంగా ఉంటుంది. కానీ, మనకు రాష్ట్ర ప్రజల ఆనందం కావాలి. వాస్తవాలు, ఆ డాటా మీ ముందు పెడతాను. ధైర్యం ఉంటే వాస్తవాలు ప్రజలకు

తెలియజేయండి. అప్పుడు ఎవరు ఎలాంటి వ్యక్తులో ప్రజలే నిర్ణయించే పరిస్థితి వస్తుంది. 43 ప్రాజెక్టులు కడతామని అన్నారు. రూ.46 వేల కోట్లు ఖర్చు చేస్తామని అన్నారు. 65 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని అన్నారు. 36 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరిస్తామని అన్నారు. జలయజ్ఞం అని పేరు పెట్టారు. మేము కూడా మీకు సిన్సియారిటీ ఉందని అనుకున్నాము. కానీ, ఇది జలయజ్ఞం కాదు.. ధనయజ్ఞం. ఒక వ్యక్తి ఆశకు మితం ఉండాలి. మితం లేని పరిస్థితి నుంచి మీరు బరితెగించి పోతున్నారని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

నేను అన్నీ వాస్తవాలు చెబుతున్నాను. రిప్లయి ఇవ్వమనండి. 2004-05లో రూ.4,245 కోట్లు బడ్జెట్లో పెట్టారు. రూ.1,487 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు. ఈ పనులు చేస్తే ఏబీఐపీ, ఆర్ఐడీఫ్ ఇవన్నీ ఖర్చుచేసే పరిస్థితిలో లేరు. విదేశాల ఆర్థిక సహాయం రూ.136 కోట్లు వస్తే రూ.18 కోట్లు ఖర్చు చేశారు. ఆర్ఐడీఎఫ్ తుంగభద్ర ఎగువ దిగువ కాలువలు, జూరాల, పులివెందుల బ్రాంచి కెనాల్, చాగల్నాడు ఎత్తిపోతల స్కీంకు రూ.37 కోట్లకు రూ.10 కోట్లు ఖర్చుచేశారు. రాష్ట్ర ప్రణాళికలో రూ.444 కోట్లు పెట్టి, రూ.382 కోట్లు రిలీజ్ చేసి రూ.207 కోట్లు ఖర్చు చేశారు. తుంగభద్ర ఎగువకాలువకు రూ.27 కోట్లుకు గాను రూ.5 కోట్లు ఖర్చుచేశారు. ఏఐబీపీ క్రింద రూ.180 కోట్లు పెడితే జూరాలకు రూ.85 కోట్లు రిలీజ్ చేసి రూ.49 కోట్లు ఖర్చుచేశారు. భీమాకు రూ.50 కోట్లు కేటాయించి ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదు. ఆర్ఐడీఎఫ్‌కు రూ.106 కోట్లు కేటాయించి రూ.85 కోట్లు విడుదల చేసి రూ.49 కోట్లు ఖర్చుచేశారు. మీకు సిన్సియారిటీ ఉంటే ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులకు డబ్బు ఎందుకు ఖర్చు చేయలేదు? మీ అసలు ఉద్దేశ్యం అది కాదు. ఎక్కడ ఆదాయం వస్తుందో, ఎక్కడ కమీషన్లు వస్తాయో ఆ పనులపై కాన్సన్‌ట్రేట్ చేశారు తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కానే కాదు. ఆ విషయమే నేను చెప్పాలని అనుకున్నాను.

అధ్యక్షా, చేసిన పనులకు కూడా డబ్బులు ఇవ్వలేదు. చేయించడానికి స్తోమత లేదు. ఎవరైతే టెండర్లు వేశారో, వారినందరినీ పట్టుకుని 'రండి, రండని' పిలిచి, 'మేము మొబిలైజేషన్ ఫండ్స్ అడ్వాన్స్ ఇస్తాము, మా కమీషన్ మాకు ఇవ్వండని' అనే పరిస్థితికి వచ్చారంటే, ఎంత దారుణమో ఒకసారి ఆలోచించండి. నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఇంత జరిగినా ముఖ్యమంత్రి గారు మాట్లాడడం లేదు. నేను అడిగిన ప్రశ్నలకు వారిని సమాధానం ఇవ్వమనండి, ప్రజలకు క్లారిఫికేషన్ ఇవ్వమనండి. అప్పుడు ఎవరిది తప్పో, ఎవరిది రైటో ప్రజలే నిర్ణయించుకుంటారు. ఈ నాటకంలో, నేను స్పష్టంగా చెబుతున్నాను, ముఖ్యమంత్రి గారి పాత్ర ఉంది, అందులో సందేహమే లేదు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

ఒక పద్ధతి ప్రకారం పోయారు. రూ.100 కోట్లు ఏవైతే ఉన్నాయో, దానికి కొత్త రూల్‌ను కనిపెట్టారు. ప్రీ-క్వాలిఫైడ్ కింద తీసుకువచ్చారు. దానికి ఎగ్జాంపుల్ చెబుతున్నాను. ఎప్పుడైతే పెద్ద పెద్ద వర్క్స్ పెట్టారో, ఏ విధంగా అవి జరిగాయో, మీ డిపార్ట్‌మెంట్‌లో, మీ హయాంలో

జరిగినవాటి గురించే చెబుతున్నాను. వీరు పెట్టిన క్వాలిఫికేషన్స్‌కు ఇద్దరే వచ్చారు. ఇద్దరే వచ్చారు కాబట్టి, ఇంకొక ఏడు కలుపుకుని, వారికి ఏ క్వాలిఫికేషన్స్ కావాలో, వాటిని రిలాక్స్ చేసి, వారికి 21 ప్యాకేజీలు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అంతలోనే అవన్నీ కోట్ చేశారు. వారు వేసిన దాని మీద 'జమీన్ రైతు' ఎడిటర్ ఒకాయన కోర్టుకు వెళితే, అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలని, ప్రభుత్వం చేసింది తప్పు అని చాలా క్లియర్‌గా కోర్టు మొట్టికాయలు వేస్తే, మీరు నిర్ణయం తీసుకోలేదు. అప్పుడే క్యాటగిరీ-2కు టెండర్లు పిలిచారు. ఆ టెండర్లు ఓపెన్ చేసి, అవి రెండూ కంపేర్ చేసుకుంటే క్యాటగిరీ-1కూ, క్యాటగిరీ-2కూ 26 శాతం తేడా వచ్చింది. 26 శాతం తేడా వచ్చినపుడు మీరు ఇమ్మీడియట్‌గా క్యాటగిరీ-1 క్యాన్సిల్ చేసి ఉండాల్సింది. మీరు క్యాటగిరీ-1ను క్యాన్సిల్ చేయలేదు. దానికి బదులుగా క్యాటగిరీ-2ను క్యాన్సిల్ చేశారు.

దాంట్లోనే మీ దురుద్దేశం బయట పడింది. అంతే కాదు, మీకు వాస్తవం అవసరం లేదు, మీకు కావలసిందల్లా ముడుపులు ఎక్కడ వస్తాయి? కమీషన్లు ఎక్కడ వస్తాయి? అనేది మాత్రమే. మీరు ఎక్కడైతే లాలూచీ నడిపారో, అక్కడ మాత్రమే చేశారు. మీరు వాస్తవంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయలేదని స్పష్టంగా చెబుతున్నాను. ఒక్కరు కాదు, పత్రికలన్నీ ఘోషించాయి, టెండర్లను రద్దు చేసి, పారదర్శకంగా ముందుకు పొమ్మని అన్నారు. ఎక్స్‌పర్ట్‌లు చెప్పారు. ఎవరు చెప్పినా మీరు వినలేదు. మీ మానాన మీరు పనిచేసుకుంటూ పోతే, వారు రివ్యూ పిటిషన్ వేస్తే, మీ అడ్వొకేట్ జనరల్ కనీసం ఒక్క మాట కూడా మాట్లాడలేక పోయారు. అందుకనే ఆ రోజే 'అడ్వొకేట్ జనరల్‌ను సభకు పిలిపించండి, మా డౌట్స్ అన్నీ క్లారిఫై చేయాలి అని అన్నాము. మీరు అతనిని ఇక్కడకు రప్పించడానికి భయపడ్డారు. మీరు చేసిన తప్పులు బయట పడతాయనే ఉద్దేశ్యంతో ఆ రోజు అతనిని రాకుండా చేశారు. రివ్యూ పిటిషన్‌లో అతనికి ఫేవరబుల్‌గా తీర్పు వస్తే, మీరు ఆనందపడ్డారు. దీనిపైన సుప్రీంకోర్టుకు వెళ్లమని మేము చెప్పాము. నేను వాస్తవాలు చెబుతున్నాను. డబ్బులు ఇచ్చిన వారు ఆనందంగా ఉండవచ్చు కాని మిగిలిన వారు ఆనందంగా ఉండరు. నేను చెప్పేది వాస్తవం. మేము డాటా ఇస్తాము. మీరు ఫైల్స్ తెప్పించుకుని చూడండి. మీ ముఖ్యమంత్రి గారిని, మిమ్మల్ని కన్‌విన్స్ చేయమనండి, వాస్తవాలు చెప్పమనండి, వాస్తవాలను చూసిన తరువాత మనం ఆలోచిద్దాము.

క్యాటగిరీ-1కూ, క్యాటగిరీ-2కూ 26 శాతం తేడా వచ్చింది. 26 శాతం తేడా వచ్చినపుడు మీరు ఇమ్మీడియట్‌గా క్యాటగిరీ-1 క్యాన్సిల్ చేసి ఉండాల్సింది. మీరు క్యాటగిరీ-1ను క్యాన్సిల్ చేయలేదు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

క్యాటగిరీ-1 కింద సుప్రీంకోర్ట్‌కు వెళ్లడం, అక్కడ మళ్లీ కాంట్రాక్టర్లు అడ్వొకేట్‌ను పెట్టుకోవడం జరిగింది. తర్వాత అడ్వొకేట్ జనరల్, కాంట్రాక్టర్ల అడ్వొకేటు, ఇద్దరూ కలసి ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టారంటే, వారి ఉద్దేశ్యం ఏమిటని అడుగుతున్నాను. మీరూ, వారూ కలిసి పనిచేశారా? అని అడుగుతున్నాను. ఆ జడ్జ్‌మెంట్ రాగానే మంత్రిగారు స్వీట్స్ పంచారు. ముఖ్యమంత్రి గారికి మంత్రిగారు ఫ్లవర్స్ ఇచ్చారు. 'మనం గెలిచాము, మనం అనుకున్న కమీషన్స్

సేవ్ అయ్యాయి, మనకు డబ్బులు వస్తున్నాయి' అనుకుంటే, ప్రజలు ఏ విధంగా ఆలోచిస్తారో మీరే ఆలోచించండి. ఇక్కడ 2 ఇష్యూలు ఉన్నాయి. ఒకటి, క్యాటగిరీ-1లో రూ.5,000 కోట్ల పనులు. ఇంకొక్క పక్క చూస్తే, క్యాటగిరీ-2లో కొన్ని వర్క్స్‌కు మీరు టెండర్లు పిలిచారు. మొత్తం 21 పనులు క్యాటగిరీ-1లో ఇచ్చారు. 30 పనులను క్యాటగిరీ-1 లో నిన్న ఓపెన్ చేశారు. ఓపెన్ టెండర్ల కింద 15 ప్యాకేజీలు పెట్టారు. మొత్తం రూ.5,000 కోట్లు, మొత్తం రూ.17,500 కోట్లలో క్యాటగిరీ-2 కింద 20 శాతం లెస్ పోయింది, ఇక్కడ 5 శాతం ఎక్సెస్ అయింది.

ఆ విధంగా 25 శాతం లేక కనీసం 20 శాతం చొప్పునైనా మొత్తం 17,500 కోట్లలో రూ.4,000 కోట్లవుతుంది. రూ.4,000 కోట్లలో క్యాటగిరీ-1, క్యాటగిరీ-2కు ఎక్సెస్ ఇచ్చే పరిస్థితికి వచ్చారు. రెండో విషయం ఏమిటంటే, క్యాటగిరీ-2లో ఫస్ట్ టైమ్ 61 ప్యాకేజీలను పిలిచారు. రూ.3,000 కోట్లలో 25 శాతం లెస్‌కు పోయింది. అంటే నేను ముందు చెప్పిన లెక్క ప్రకారం సుమారు రూ.650 కోట్లు. ఈ రోజు ఇంకొక పక్క చూస్తే, క్యాటగిరీ-2ను క్యాన్సిల్ చేశారు. అవన్నీ రెండోసారి టెండర్లను పిలిచారు. అవి ప్లస్ 5 శాతం ఎక్కువ పోయింది. అంటే రూ.150 కోట్లు పోయింది. నేను అడుగుతున్నాను, క్యాటగిరీ-2లో ఆ రోజు టెండర్లను పిలిచినందువల్ల సుమారు రూ.650 కోట్లు సేవ్ అయితే, మళ్లీ రీ-టెండర్లు పిలిచి, రూ.150 కోట్లకు అధికంగా పిలిస్తే, ఏ విధంగా ప్రజలు మిమ్మల్ని సమర్థిస్తారో ఆలోచించుకోండి. ఎస్.ఆర్.ఎస్.పి. ఫ్లడ్ ఫ్లో కెనాల్ పనులు తెలుగుదేశం హయాంలో ఎట్లా జరిగాయో మేము చెప్పాము. ప్రెస్‌ను అక్కడకు తీసుకుపోయాము, కిలోమీటర్ 70 నుంచి 122 వరకూ మీరు రూ.500 కోట్ల ఎస్టిమేషన్లు తయారు చేయించారు. క్యాటగిరీ-2లో ముందు 30 శాతం లెస్ వచ్చింది. అంటే రూ.350 కోట్లకు వచ్చింది.

ఈ రోజున మీరు చేసిన పని, 7 ప్యాకేజీలను 3 ప్యాకేజీలుగా చేసి, క్యాటగిరీ-1కు పుష్ చేశారు. రూ.500 కోట్ల నుంచి రూ.630 కోట్లకు ఎస్టిమేషన్లను పెంచి దాని మీద టెండర్లను క్యాటగిరీ-1లో పిలిచి, ఆ టెండర్లను ఈ రోజు రీ-ఓపెన్ చేయబోతున్నారు. దీనివల్లనే క్యాటగిరీ-2లో ఎస్టిమేట్లు రూ.500 కోట్లు కాగా, దానిపై ఇంకొక రూ.282 కోట్లు పెంచారంటే దీనికి సమాధానం చెప్పే పరిస్థితులలో మీరు ఉన్నారా అని అడుగుతున్నాను. మీ శాసనసభ్యులందరూ ఆలోచించుకోండి. అందరూ తప్పని నేను అనడం లేదు, కొంత మంది మీలో కూడా కాంట్రాక్టర్లు ఉండవచ్చు. కాంట్రాక్టర్లు లూటీ చేసే పరిస్థితి ఉంటే, ప్రభుత్వం ఏ మాత్రమూ కన్‌సర్న్ లేకుండా ఉండడం కరెక్ట్ కాదు. నేను చెప్పింది తప్పయితే, అవసరమైతే మా పార్టీ వారమందరం రాజీనామాలు చేసి మళ్లీ ఎలక్షన్లకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాము. నేను వాస్తవాలు చెబుతున్నాను.

(తిరిగి అంతరాయం)

ఆ విధంగా మీరు కూడా రాజీనామాలు చేయండి, మీ భాగోతం తెలుస్తుంది, వాస్తవాలను మనం ఎస్టాబ్లిష్ చేయవచ్చు. తెలుగుగంగ ప్రాజెక్టులో సి.ఇ., శ్రీకాళహస్తి 3 ప్యాకేజీలను క్యాటగిరీ-1 కింద పిలిచారు. లైనింగ్ వర్క్స్ 15 శాతం ఎక్సెస్ అయ్యాయి. ఎస్టిమేటెడ్ వర్క్

రూ.680 కోట్లు. ఈ 3 ప్యాకేజీలను కూడా క్యాటగిరీ-1 నుంచి 8 ప్యాకేజీలుగా డివైడ్ చేశారు. 8 ప్యాకేజీలుగా డివైడ్ చేసినందువల్ల 5 శాతం లెస్ పోయింది. నేను 2 ఎగ్జాంపుల్స్ ఇస్తాను. మనం కామన్‌సెన్స్‌తో ఆలోచించాలి.

క్యాటగిరీ-1 కింద ఎవరూ సొంతంగా పనులు చెయ్యరు. మీరు వారికి పనులను వారు సబ్ కాంట్రాక్టర్లకు ఇచ్చుకుంటారు. తెలుగుగంగ ప్రాజెక్ట్‌లో 3 ప్యాకేజీలు క్యాటగిరీ-1 కింద ఉంటే, వాటిని 8 ప్యాకేజీలుగా చేస్తే, అక్కడ 15 శాతం ఎక్సెస్ పోయి, ఇక్కడ 5 శాతం లెస్ పోయాయి. అంటే 20 శాతం బెనిఫిట్ వచ్చింది. రూ.136 కోట్లు సేవ్ అయింది. మీరు ఇంకొక పక్కన క్యాటగిరీ-2 నుంచి క్యాటగిరీ-1 కిందకు తీసుకొచ్చారు. ఫ్లడ్ ఫ్లో కెనాల్ విషయంలో మొత్తం 7 ప్యాకేజీలను 3 ప్యాకేజీలుగా చేశారు. దానిపైన చూస్తే, రూ.282 కోట్లు ఇంతకు ముందు పోయిన దానికీ, ఇప్పుడు ఇచ్చిన దానికీ తేడా వచ్చింది. ఇప్పుడు క్యాటగిరీ-1కు పోయింది కాబట్టి ఆటోమేటిక్‌గా వారు కూడా పెంచే అవకాశం ఉంది. వారు పెంచిన తరువాత ఎంత వస్తుందనేది మనం నిర్ణయించుకునే పరిస్థితి వస్తుంది. రాష్ట్రం అంతా అడుగుతున్నారు. ఇందులో పెద్దఎత్తున కుంభకోణం జరిగిందని అంటున్నారు. డబ్బులు మారాయని, కమీషన్లు వచ్చాయని, ఎక్కడికక్కడ చెబుతూ ఉంటే, ప్రభుత్వం మాత్రం ఏమాత్రమూ పట్టించుకునే పరిస్థితి లేదు. మొత్తం రూ.26,000 కోట్ల పనులలో రూ.17,500 కోట్ల పనులను క్యాటగిరీ-1 కింద పెట్టారు. ఆ క్యాటగిరీ-1లో లెక్క వేస్తే, రూ.4,000 కోట్లు ఎక్సెస్ పోతుంది. ఇంకా మా సభ్యులు దేవేందర్ గౌడ్‌గారు చెప్పారు. వారు ఆ రోజు ఛాలెంజ్ చేశారు. క్యాటగిరీ-1కి రూ.5,000 కోట్లు మేము ఛాలెంజ్‌కి ఒప్పుకుంటున్నాము. దానిని 20 శాతం లెస్ చేసి మళ్లీ ఆ పనులు సక్రమంగా పూర్తి చేస్తారా? అని ఛాలెంజ్ చేస్తే ప్రభుత్వ పరంగా ఇంతవరకు వారు రెస్పాండ్ కాలేకపోయారు. నేను తమ ద్వారా వారిని అడిగేదేమంటే, రూ.4,000 కోట్లను ఎవరెవరు పంచుకున్నారో చెప్పమనండి...

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయిల్పాడు): వారిని రిజైన్ చేయమనండి...

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: దీనికి ఎవరు రిజైన్ చేయాలో మాట్లాడుదాము. ఎవరెవరికి ఎన్ని కమీషన్స్ వచ్చాయి? ఎవరి తప్పు అయితే వారు రాజీనామా చేస్తారుకానీ, వారి కోసం రాజీనామా చేయడానికి ఇక్కడ లేము. దీనిలో చాలా అవకతవకలు జరిగాయి. టెండర్ విషయంలో ఎవరయినా, ఎక్కడయినా మన దగ్గర రూ.10 ఉంటే, రూ.15, రూ.20ల పనులు చేస్తాము. రూ.1,500 కోట్ల ఖర్చు ఈ సంవత్సరం పెట్టారు. రాబోయే సంవత్సరంలో రూ.6,500 కోట్లు వీరు బడ్జెట్‌లో పెట్టారు. వీరు తీసుకున్న రూ.26,000 కోట్ల పనులు మోనోపలి అయింది. దాని మీద 20 శాతం లెస్ వేసుకుంటే సుమారు రూ.5,000 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యే పరిస్థితి. ఎందుకు ఇంత తొందరపడుతున్నారని అడుగుతున్నాను. దీని మీద అనేక సందర్భాలలో వారి ఎంపీ, ఎంఎల్ఏల పేర్లు వస్తున్నాయి. ఇంతవరకూ ప్రభుత్వం ఏ మాత్రమూ చర్య తీసుకునే పరిస్థితిలో లేదు. ఈపీసీ, ఏ విధంగా మారిందంటే, ఇప్పుడు ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ కాదు.. అ ఇంజనీర్స్, అధికార పార్టీ ప్రతినిధులు, పొలిటీషియన్స్, కాంట్రాక్టర్స్ పంచుకునే కార్యక్రమం తప్ప మరొకటి కాదు. తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా చెప్పడం

జరిగింది. మేము ప్రాజెక్ట్స్‌కి వ్యతిరేకం కాదు. జల యజ్ఞానికి వ్యతిరేకం కాదు, ధన యజ్ఞానికి వ్యతిరేకం, ధన కైంకర్యానికి వ్యతిరేకం. లూటీకి, తప్పుడు కార్యక్రమాలకు వ్యతిరేకం. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా చేశారు. ప్రపంచంలో ఎక్కడా ఒకే సంవత్సరంలో రూ.26,000 కోట్ల పనులు తెచ్చిన సందర్భం లేదు. రూ.26,000 కోట్ల డబ్బును ఏమాత్రమూ టైఅప్ చేయలేదు. అంటే వారికి ఆ నిధులు వచ్చే పరిస్థితి లేదు. ఇది వాస్తవమని తెలియచేసుకుంటున్నాను.

ఇక విద్యుచ్ఛక్తికి సంబంధించి చూసినట్లయితే, ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. దానిని ఏ విధంగా చేశారో తమరే చూశారు. రైతులందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామనీ, విద్యుత్ ఛార్జీలన్నీ 2,000 సంవత్సరం నాటికి రోల్‌బ్యాక్ చేస్తామని, పేదలందరికీ, ఆక్వా కల్చర్ రైతులకు, ఎత్తిపోతల పథకాలకు, ఉచిత కరెంటు ఇస్తామని, 100 రోజుల్లో పెండింగ్ విద్యుత్ కనెక్షన్స్ క్లియర్ చేస్తామని, 30 రోజుల్లో కొత్త దరఖాస్తులన్నీ క్లియర్ చేస్తామన్నారు. ఎక్కడ నుండి డబ్బులు తెస్తారంటే, పి.పి.ఏలన్నీ రివ్యూ చేస్తామన్నారు. మొత్తం డబ్బులు వస్తాయని ఆ రోజు చెప్పారు. అది ఈ రోజు ఏమయిందని అడుగుతున్నాను. ఆనాడు వారు చెప్పింది చూస్తే, ఉచిత విద్యుత్ దేశానికి ఆదర్శమని అన్నారు. మరి పంజాబ్‌లో ఎందుకు చేయలేకపోయారు? అంటే, 'అక్కడ బొగ్గులేదు, మన దగ్గర బొగ్గు ఉంది. బొగ్గు ఉంటే ఊరికే కరెంటు వస్తుందనీ, కాబట్టి ఉచిత కరెంటు ఇస్తాం' అని ముఖ్యమంత్రి మాట్లాడారు. మేం ప్రచారం కోసం ఖర్చు చేసిన డబ్బులు కొంత ఇస్తే ఇది సాధ్యమని అన్నారు. అంతేకాకుండా, కరెంటు బిల్లులు కట్టవద్దని, అనాడు డి.ఎస్, వై.ఎస్. చెప్పారు. వారి మెంబర్ శంకర్‌మోహన్ విద్యుత్ ఇవ్వలేము, ఇది కష్టమని చెబితే, 'ఆయన ఎవరు, ఆయనకు ఏమి తెలుసు, మేము ఇస్తాం' అరన్నారు. ప్రియరంజన్‌దాస్ మున్షీ గారు ఉచిత కరెంటు ఇవ్వడం సాధ్యం కాదని పార్లమెంట్‌లో చెబితే, 'ఆయనకు ఇవన్నీ తెలియవు, ఈ రాష్ట్రంలో ఇవ్వవచ్చు' అని అన్నారు. జయరాం రమేష్ గారు అలాగే మాట్లాడితే, 'ఆయన ఎవరు?' అని అన్నారు. రోశయ్యగారు ట్రాన్స్‌కోని మాకు అప్పచెబితే ఖచ్చితంగా కరెంటు ఇస్తామన్నారు.

వారొక మాట మాట్లాడారు. చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నారు. 'బెగ్, బారో అండే స్టీల్', ఎక్కడా డబ్బు దొరకకపోతే దొంగిలించైనా ఉచిత కరెంటు తప్పకుండా ఇస్తామని అన్నారు. నేను వారిని తమ ద్వారా అడిగేదేమంటే, వారికి అధికారం వచ్చిన తరువాత మొత్తం 'యు' టర్న్ తీసుకున్నారు. 'అంత ఇవ్వలేము, మెరుగైన కరెంటు ఇవ్వడానికి ఇవన్నీ చేస్తున్నాం' అని ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఎప్పుడూలేని విధంగా అన్‌ఆథరైజ్డ్ కనెక్షన్స్ పేరుతో రైతులను వేధించే పరిస్థితి ఉంది. సర్‌ఛార్జెస్ అనే నిబంధనలు పెట్టారు. దీంతో చాలామందికి కరెంటు ఇచ్చే పరిస్థితి లేదు. ఇన్‌కమ్‌ట్యాక్స్ కడితే వారికి కరెంటు లేదన్నారు. కౌలు చేసుకునేవారికీ నో చెప్పారు. మూడు బోర్స్ ఉన్న వారికీ లేదని, ఆయకట్టు కింద రెండున్నర ఎకరాలు దాటితే వారికీ ఇవ్వమనీ, రబీలో వరి పంట వేసుకుంటే వారికీ ఇచ్చే సమస్యే లేదని అన్నారు. ఎవరయితే ఐఎస్ఐ స్టాండర్డ్ మోటార్స్ పెట్టుకోరో వారందరికీ ఇవ్వము అన్నారు. ఒక్కో ఐఎస్ఐ మోటార్ రూ.25,000 నుంచి రూ.28,000 వరకూ అయ్యేపరిస్థితి ఉంది. ప్రభుత్వానికికానీ, ఒక వ్యక్తికికానీ విశ్వసనీయత ఉండాలి. క్రెడిబిలిటీ ఉండాలి. పబ్లిక్

మీటింగ్‌లో మొదటి ఫైల్ మీద ఆ రోజు సంతకం పెట్టి తప్పకుండా చేస్తానని, 8 నెలలు కాకముందే ఆ ఫైల్‌కి చిల్లు పెట్టే పరిస్థితి వస్తే ప్రజలు వారిని నమ్ముతారా, నమ్మేపరిస్థితి లేదని చెబుతున్నాము.

ఈనాడు 10 శాతం ఇచ్చినట్లు మాట్లాడుతున్నారు. గతంలో చెన్నారెడ్డిగారు ఉచిత కరెంటు ఇస్తే జనార్దనరెడ్డిగారు రివ్యూ చేశారు. పంజాబ్‌లో ఉచిత కరెంటు ఇస్తే, మళ్లీ ముఖ్యమంత్రి సాధ్యం కాదని రివ్యూ చేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి చాలా స్పష్టంగా ఆచరణసాధ్యం కాదన్నారు. 'శివసేన ఇస్తామంది. మేము ఇవ్వకుంటే బాగుండదు, అందుకే మాటిచ్చాం. కానీ అది సాధ్యం కాదు' అని ఇప్పుడు అంటున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: పేదవాళ్ల ఇళ్లలో ఒక బల్బు ఉంటే ఉచితంగా కరెంటు ఇస్తామని అన్నారు. వారికి కరెంటు ఇవ్వలేదు కానీ మంత్రుల కార్లపై ఉచిత బల్బు పెట్టుకొనే పరిస్థితికి వచ్చారు. అది ఎప్పటి నుండో ఉంది. నేను తప్పు పట్టడం లేదు, కానీ, అవి ఇప్పుడు ఇంకా బ్రైట్‌గా వెలుగుతున్నాయి. కరువు వల్ల పేదవారైన ఎస్.సి, ఎస్.టి.లు పనులు దొరక్క ఇబ్బందిపడుతున్నారని గుర్తించి మేము ఆనాడు రూ.250 కోట్లు రైటాఫ్ వేయాలని క్యాబినెట్‌లో డెసిషన్ తీసుకొని ఇంప్లిమెంట్ చేయాలని ఆదేశాలు ఇచ్చాము. మీరు ఈ రోజు ఆ రూ.250 కోట్లను వసూలు చేస్తున్నారు. మీరు దీనిపైన కేవలం సర్‌చార్జీని మాత్రమే రైటాఫ్ చేశారు. ఆ విధంగా చూస్తే మీరు మొత్తం కలెక్ట్ చేసే పరిస్థితికి వచ్చారు. డబ్బు చెల్లించని వారి కనెక్షన్స్ కట్ చేస్తున్నారు. ఒక బల్బు కోసం ఉచితంగా పది రూపాయలు ఇస్తామని చెప్పారు. గత సంవత్సరం బడ్జెట్ చూశాము. రూ.8.50 కోట్లు మాత్రమే ఇచ్చారు. రోశయ్య గారు అప్పుడు ఏమి మాట్లాడారో, ఇప్పుడేమి మాట్లాడుతున్నారో చూడండి. 'ఉచితం అనుచితమని బోధపడింది. నాడు ఈ పర్యవసానం ఆలోచించలేదు' అని ఉచిత విద్యుత్‌పై రోశయ్య గారు వ్యాఖ్య చేశారు. ఆ రోజు మీకు అర్థం కాలేదు. ఆనాడు, ఇదే సభలో విద్యుత్‌పై చర్చ జరిపినప్పుడు మీరు ఏ విధంగా మాట్లాడారో ఒకసారి గుర్తు చేసుకొంటే బాగుంటుంది. ఉచితంగా విద్యుత్ ఇస్తామని, ఇవ్వకుండా పేద వారికి అన్యాయం చేశారు. దీని వల్ల కరప్షన్ పెరుగుతోంది. పేదవారికి మంచి జరగడం లేదు. ఇది వాస్తవం

హైడల్ విద్యుత్ ఈ సంవత్సరం పెరిగింది. పోయిన సంవత్సరం 2,934 మిలియన్ యూనిట్స్ ఉండగా, ఈ సంవత్సరం ఉత్పత్తి 5,000 మిలియన్ యూనిట్స్‌ని పెరిగినా సరైన విద్యుత్‌ని ఇవ్వలేకపోతున్నారు. ఎక్కడ చూసినా ఓల్టేజీ సమస్యలు ఉన్నాయి. ఆ రోజు మేము 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తుంటే, 12 గంటలపాటు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోకుండా మేము కాపాడతామని చెప్పినప్పటికీ వినలేదు. కానీ, నేడు మీరు 9 గంటలపాటు విద్యుత్ ఇస్తామని చెప్పి కేవలం 7 గంటలు మాత్రమే ఇస్తున్నారు. కొన్ని చోట్ల అదీ లేదు. కేవలం నాలుగు నుండి ఐదు గంటలు మాత్రమే సరఫరా చేసే పరిస్థితికి వచ్చారు. రైతాంగానికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని హామీని నెరవేర్చక కుండా ప్రజలకు ద్రోహం చేశారు. ప్రజలను వంచనకు గురిచేశారు. ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పిన

మాటను మీరు నిలబెట్టుకోవాలని కోరుతున్నాను. పేద వారికి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడా అమలు కావడం లేదు. బడ్జెటులో సొమ్ము కేటాయిస్తున్నప్పటికి దాన్ని ఖర్చు చేయడం లేదు. వెనుకబడిన వర్గాలకు 2004-05వ సంవత్సరంలో రూ.267 కోట్లు ఖర్చు చేస్తే, ఈ సంవత్సరం రూ.265 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. మైనారిటీల కోసం 2004-05వ సంవత్సరంలో రూ.39 కోట్లు కేటాయించగా రూ.30 కోట్లు మాత్రమే ఖర్చు చేసే పరిస్థితికి వచ్చారు. మేము బి.సి.లకు 2003-04వ సంవత్సరంలో రూ.348 కోట్లు ఖర్చు చేశాము. 2005-06వ సంవత్సరంలో దానిని రూ.300 కోట్లు తగ్గించారు. మీ బడ్జెటు సైజు 17.7 శాతం పెరిగినా, ఆ ప్రకారం వెనుకబడిన వర్గాలు, షెడ్యూల్డు కులాలకు సంబంధించిన నిధులు పెరగలేదని తెలియజేస్తున్నాను. మైనారిటీలకు 2003-04 సంవత్సరంలో రూ.62 కోట్లు ఖర్చు చేస్తే 2005-06 సంవత్సరానికి రూ.49 కోట్లు తీసుకువచ్చారు. మీరు పెంచకపోతే ఫర్వాలేదు. గానీ తగ్గించడం సరికాదని తెలియజేస్తున్నాను. బడ్జెట్ ఫిగర్స్‌పై నేను మాట్లాడడం లేదు. ఆ రోజు మేము ఖర్చు చేసిన డబ్బు గురించి మాట్లాడుతున్నాను. మీరు బడ్జెటులో పెట్టిన ఫిగర్స్ గురించి చెపుతున్నాను.

ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఆ రోజు ఎన్నికల ప్రణాళికలో ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి 50 వేల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు, బీసీలకు 70 వేల పోస్టులు ఇస్తామని చెప్పారు. ఎన్ని వేల ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని కోరుతున్నాను. ప్రజలకు ఏవేవో మాటలు చెప్పి మోసం చేయవచ్చు అని మీరు అనుకొంటున్నారు. కానీ, ఇది కరెక్టు కాదని తెలియజేస్తున్నాను. ఎస్.సి. వర్గీకరణను తీసుకువచ్చాము. సాంకేతిక కారణాల వల్ల దానిని సుప్రీంకోర్టు కొట్టివేస్తే, మళ్లీ దానిని తేవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. కేంద్రంలో మీ ప్రభుత్వం అధికారంలో ఉంది. కాబట్టి తప్పక క్యాటగిరైజేషన్ తీసుకురావాలి. దీనికి సంబంధించి చేసిన తీర్మానంలో స్పష్టత లోపించింది. నిజంగా సామాజిక న్యాయం చేయాలంటే దళితుల, ఎ.బి.సి.డి. క్యాటగిరైజేషన్ చాలా ముఖ్యమని తెలియజేస్తున్నాను.

హృద్రోగంతో బాధపడుతున్న చిన్న పిల్లలకు ఆపరేషన్ చేయిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మా ఎమ్మెల్యే దయాకరరావు వచ్చి ముఖ్యమంత్రి గారి వాగ్దానం గురించి వచ్చి చెబితే, నేను కుడా సంతోషించాను. ఇప్పటికీ 5,550 మంది హృద్రోగంతో బాధపడుతున్న చిన్నారులు ఉన్నట్లు ఎన్యూమరేట్ చేశారు. కానీ, ఆపరేషన్స్ మాత్రం కేవలం 50 శాతం మందికే చేశారు. ఇలాంటి పిల్లలకు ఆపరేషన్ నిమిత్తం రెండు వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా ఉండగా కేవలం రూ.8 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తామంటే సమస్యను ఏవిధంగా పరిష్కరిస్తారని అడుగుతున్నాను. ఈ విషయంలో ఆ రోజు చెప్పిన మాటను మీరు నిలబెట్టుకోవాలని కోరుతున్నాను. వెనుకబడిన వర్గాలకు స్కాలర్‌షిప్స్‌ని సక్రమంగా ఇవ్వలేకపోతున్నారు. తక్కువ డబ్బు ఇస్తున్నారు. ఆ విద్యార్థులు పోరాటం చేస్తున్నారు. దీని విషయం ఆలోచించాలి. మైనారిటీల కోసం 5 శాతం రిజర్వేషన్ పెట్టామని చెప్పారు. రిజర్వేషన్‌ని ఆ రోజు మీరు తొందరపాటుగా పెట్టడం వల్ల కోర్టులో కొట్టి వేశారు. 5 శాతం రిజర్వేషన్ పెట్టామనేది చెప్పుకోడానికే తప్ప,

మైనారిటీలకు దానివల్ల ఒరిగింది ఏమీ లేదని తెలియజేస్తున్నాను. బడ్జెటులో డబ్బు పెట్టలేదు. రిజర్వేషన్ పేరుతో మైనారిటీలను మోసం చేశారు.

ఎన్నికల సమయంలో చాలా విషయాలు చెప్పారు. వాటిలో ఒక్కటీ అమలు చేసిన పాపాన పోలేదు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడతామని చెప్పారు. విజయవాడలోని నిడమానూరు దగ్గర కొండపల్లి ఖాజీకి చెందిన రూ.40కోట్ల విలువచేసే 39 ఎకరాల భూమిని రూ.2.4 కోట్లకి అమ్మారు. అందులో ఎకరం రూ.6 లక్షల చొప్పున రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు. దీనికి సంబంధించి పేపర్లో అనేక ఆర్టికల్స్ వచ్చాయి. ముఖ్యమంత్రి గారి పేషీ వారు స్వయంగా ఫోన్ చేసి ఇమీడియట్‌గా రిజిస్ట్రేషన్ చేసి ల్యాండ్ హ్యాండోవర్ చేయమని చెప్పారు. తరువాత అక్కడ యాజిటేషన్ ప్రారంభమైతే క్యాన్సిల్ చేశామని చెప్పారు. ఈ రోజు వారు రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు. ప్రైవేటు వారికి అమ్ముకొన్నారు. అయితే, ఇది లిటిగేషన్ కింద వస్తుంది. మీ పరిస్థితి చూస్తుంటే 'మేము క్యాన్సిల్ చేస్తాము, మీరు కోర్టుకి వెళ్లి తెచ్చుకోండి' అని చెప్పే పరిస్థితికి వచ్చారు. ఆ విధంగా భూములను అన్యాక్రాంతం చేసి. మైనారిటీలకు అన్యాయం చేస్తున్నారని తెలియజేస్తున్నాను. అలాగే 'దుకాన్ అవుర్ మకాన్' అని కార్యక్రమం ఉంది. దీన్నీ నీరు గార్చారు. ఈ సంవత్సరం 40 లక్షల ఇళ్లు కడతామని అంటున్నారు. 2004-05వ సంవత్సరానికి మీ లెక్కల ప్రకారం ఎన్ని ఇళ్లు కట్టారు. మేం ప్రారంభించిన 2 లక్షల 27 వేల 530 ఇళ్లు మీరు పూర్తి చేశారే తప్ప మీరు కొత్తగా ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. కానీ, పది కోట్ల రూపాయలు ఖర్చు చేసి బ్రహ్మాండమైన ప్యాలెస్‌ని ముఖ్యమంత్రి కోసం కట్టారు. పేదలకు ఇళ్లు లేవు గానీ, మీకు విలాసవంతమైన ఇల్లు కావాల్సి వచ్చిందా అని అడుగుతున్నాను. ఒక కోటి రూపాయలు రెండు ఇళ్లకు ఖర్చు పెట్టారు. అందులో అవినీతి ఉంది. దానికి కమిటీ వేసే పరిస్థితి వచ్చింది. అది చాలా దారుణం. ఇక పెన్షన్స్ విషయంలో రూ.75 నుంచి రూ.225కి పెంచుతామని చెప్పారు. దానిని రూ.100 మాత్రమే చేశారు. ఎన్నికల ముందు చెప్పిన దానిని చేయకుండా రూ.25 మాత్రమే పెంచడం అన్నది మోసం చేయడమే. అందులో పేదలు ముసలి వారు, అనాథలకు పెన్షన్ రూ.225 వస్తుందని ఆశలు పెట్టారు. ఇప్పుడు రూ.25 మాత్రమే పెంచి మోసం చేశారు.

దీపం కార్యక్రమంలో 27 లక్షల కనెక్షన్స్ ఇచ్చారు. రూ.100 సబ్సిడీ ఇస్తామని అన్నారు. సబ్సిడీ ఇవ్వడం దేవుడెరుగు. రేట్లు విపరీతంగా పెంచారు. ఈ రోజు మనం చూస్తే గ్యాస్ రీఫిల్ చేసే పరిస్థితి కూడా లేదు. ఇది చాలా బాధాకరంగా ఉంది. సిలండర్లు బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముకునే పరిస్థితి వస్తున్నది. ఈ ప్రభుత్వం పేదలకు సంక్షేమంలో పూర్తిగా అన్యాయం చేస్తున్నారు. ఎప్పుడైనా రిఫార్మ్ వచ్చినప్పుడు సంక్షేమం చూడటం ముఖ్యం. ఎకనమిక్ రిఫార్మ్ విత్ హ్యూమన్ ఫేస్ అంటే పేదలను కాపాడాల్సిన అవసరం ఉంది. కానీ, ఈ ప్రభుత్వ హయాంలో పేద వారిని ఆదుకోకపోగా, లూటీ చేసే విధంగా పరిస్థితి ఉంది. పోయిన సంవత్సరం కంటే మీరు ఈ సంవత్సరం పేద వారికి మరింత సాయం చేయాలి. కానీ మీరు పేద వారికి హామీలు ఇచ్చి, వాటిని ఆ హామీలను నిలబెట్టుకోలేకపోయారు. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ పథకానికి 'రాజీవ్ యువశక్తి' అని పేరు పెట్టారు. ఆ రోజు సీఎంఈవై అని పెట్టాము. మేము ముఖ్యమంత్రి ఎవరైనా

సరే, వారు ఈ విషయంపై శ్రద్ధ పెట్టాలన్న ఉద్దేశ్యంతో ఆ పేరు పెట్టాము. దానిని వీరు రాజీవ్ యువశక్తి అంటున్నారు. దాని కోసం డబ్బులు ఖర్చు పెట్టామనీ చెబుతున్నారు. కానీ, ఖర్చు పెట్టిన దాఖలాలు ఎక్కడా లేవు. పోయిన సంవత్సరం చాలా తక్కువ ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ ఖర్చు పెడతామని అన్నారు. ఇంటర్వ్యూలకు పిలిచారు. రికమెండేషన్స్ పోతున్నాయి. ఎవరైతే నిజమైన నిరుద్యోగ యువకులు ఉన్నారో వారికి ఆ సాయం ఇచ్చే పరిస్థితి లేదు. ఇక్కడా దళారీల వ్యవస్థ తయారైంది. ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయి. ఆ విధంగా ఈ కార్యక్రమం విషయంలో మీరు చిత్తశుద్ధితో చేయడం లేదు. ఒకప్పుడు డ్వాక్రా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వంటి వాటిని ఒక పద్ధతి ప్రకారం చేశాము. కానీ, మీ వ్యక్తులకు ఇవ్వడం కోసం ఈ కార్యక్రమాన్ని భ్రష్టు పట్టించారు. ఇది మంచిది కాదు.

ఈ రోజు డ్వాక్రా, వెలుగు పథకాలు ఉన్నాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ 5,50,000 డ్వాక్రా మహిళా సంఘాలు పని చేస్తున్నాయి. వాటికి అవసరమైన రివాల్వింగ్ ఫండ్ కూడా ఇవ్వడం లేదు. ఉపాధి కల్పించడం లేదు. అలాగే గ్యాస్ కనెక్షన్ కూడా ఇవ్వడం లేదు. వాటిని తీసివేసే పరిస్థితి వచ్చింది. ధరలు విపరీతంగా పెరిగాయి. పెట్రోలు ధరలు 13.97 శాతం పెంచారు. ఇప్పటికీ మూడు సార్లు పెంచారు. డీజిల్ ధర కూడా 18.64 శాతం పెరిగింది. దీనిని మూడు సార్లు పెంచారు. గ్యాస్ ధర 40 రూపాయలు పెంచారు. అంతకు ముందు రూ.100 రిబేట్ ఇస్తామని అన్నారు. ఈ రోజు మీరు ఇక్కడ ఉన్నప్పుడు హయ్యస్ట్ పెట్రోల్ సేల్స్‌ట్యాక్స్ కలెక్టు చేస్తున్నామని నిలదీశారు. మరి, ఈ రోజు మీరు ఎందుకు దానిని తగ్గించరని అడుగుతున్నాను. రాష్ట్రంలో ధరలు విపరీతంగా పెరగడానికి ఈ యొక్క పెట్రోల్, డీజిల్ రేట్లే కారణమని తెలియజేస్తున్నాను.

గతంలో తెల్ల కార్డులపై ఏడాదికి కిరోసిన్ 23 లీటర్ల కిరోసిన్ ఇచ్చేవారు. మీరు దానిని 13 లీటర్లకు తగ్గించారు. పింక్ కార్డుల వారికి ముందు 10 లీటర్లు ఇవ్వగా మీరు దానిని 7 లీటర్లకు తగ్గించారు. ఈ రోజు ఎక్కడా కూడా కిరోసిన్ అందుబాటులో లేదు. చింతపండు ధర రూ.70లకు పెరిగింది. మీరు రైతు బజారులను నిర్వీర్యం చేస్తున్నారు. ఇన్‌ఫ్లేషన్ రేట్ 8 శాతం పెరిగింది. అదే విధంగా గత 5, 6 సంవత్సరాలలో ఇంతగా ధరలు ఎప్పుడూ పెరగలేదు. ఇంతకు మునుపు ధరల నియంత్రణకు ఒక మెకానిజం పెట్టాము. దానిని మీరు పట్టించుకోకపోవడం వల్లే ధరలు ఇంతగా పెరిగాయి. దీని వలన పేదలు కష్టపడే పరిస్థితికి పచ్చారు. ఇది కాకుండా సర్వీస్ ట్యాక్స్ పెట్టారు. 71 సర్వీస్‌లకు రూ.5,500 కోట్లు అదనంగా కలెక్టు చేస్తున్నారు. సర్వీస్ చార్జ్ 8 శాతం నుంచి 10 శాతానికి పెంచారు. దీని వల్ల కూడా ధరలు పెరిగాయి.

ఈ రోజు ఎక్సైజ్ గురించి చెప్పారు. రోశయ్య గారికి జ్ఞాపకం ఉండే ఉంటుంది. 'తెలుగుదేశం ప్రభుత్వం వారు ఉగ్గు పాలతో లిక్కర్ కలిపి అందరికీ తాగిస్తున్నారు' అన్నారు. ఇదే మాటను నాడు ఊరూరా మీరు చెప్పారు. మరి మీరు చేస్తున్నది ఏమిటి? 2001 సంవత్సరం జనాభాను లెక్కకు తీసుకున్నారు. 1999 జనాభా లెక్కలు తీసుకుంటే తక్కువ ఉంటుందని 2001 జనాభా

లెక్కలు తీసుకుని 25 వేల జనాభా ఉన్న ప్రతిచోటా ఒక బార్ పెడతామంటున్నారు. ఇప్పుడు 7 వేల బెల్ట్‌షాపులు ఉంటే మరో 2 లేక 3 వేల షాపులు ఇస్తాము అంటున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: ఫ్యాక్ట్స్ చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, (వార్తాపత్రికలు చదువుతూ) 'బారులు తీరిన బార్లు.' ఇవన్నీ వాళ్లు ఆలోచించుకోవాలి. 'బారు పల్లె బాట', 'మద్యోపదేశం' అంటూ ఈ రోజు రోశయ్య గారిపై కార్టూన్స్ చాలా వచ్చాయి. వాటిలో ఆయన ప్రజలను నిలబెట్టి, ఒంగోబెట్టి బలవంతంగా తాగిస్తున్నట్లుగా ఉంది. ఆయనకు ఆదాయం కావాలి. కాబట్టి ఆ ఆదాయం కోసం ఆయన ఏమైనా చేయడానికి ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. మద్యం మంచిది కాదు అంటూనే, బాటిల్ తెచ్చి నోరు తెరచి బలవంతంగా పట్టిస్తున్నారు. 'విపరీతంగా మద్యం కొనండి. తాగుడు మాత్రం మానండి. ఇది ముఖ్యమంత్రి గారి యాడ్. అది మద్యాన్ని ప్రమోట్ చేస్తున్నట్లు ఉంది. ప్రజలు ఏ విధంగా ఉన్నారో నేను రిఫరెన్సు మాత్రమే ఇస్తున్నాను ఊరికే ఉదాహరణ ఇచ్చాను. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు 'పేదలు తాగుడుకు బానిసలు అవుతున్నారు. దానివల్ల వారి కుటుంబాలు సర్వ నాశనం అవుతున్నాయి' అని చెప్పారు.

మద్యపాన నిషేధం దశల వారీగా పెడతాము అని చెప్పిన మీరు ఈ రోజు డబ్బులు కావాలని, ఓపెన్‌గా బరితెగించి ఇంప్లిమెంట్ చేస్తున్నారు, దశల వారీగా ప్రమోట్ చేస్తున్నారు. వచ్చే యేడాది ఆరోగ్య సారా కూడా పెడతామని అంటున్నారు.

అలాగే గతంలో మేము బెల్ట్‌షాపులు పెట్టాము. అది ఒక పద్ధతి ప్రకారం పెట్టాము. మద్యపాన నిషేధం దశల వారీగా పెడతాము అని చెప్పిన మీరు ఈ రోజు డబ్బులు కావాలని, ఓపెన్‌గా బరితెగించి ఇంప్లిమెంట్ చేస్తున్నారు, దశల వారీగా ప్రమోట్ చేస్తున్నారు. రాబోయే సంవత్సరంలో ఆరోగ్య సారా కూడా పెడతామని అంటున్నారు. అది కొత్త స్లోగన్. రాష్ట్రంలో కొన్ని ఉద్యమాలు చేసిన మాట వాస్తవం. ఆరోజు మేము ఒక పద్ధతి ప్రకారం దీనిని రిస్ట్రిక్ట్ చేయాలని ఫీజ్డ్‌గా కంట్రోల్ చేయాలని ముందుకు పోయాము, కానీ మరీ బరితెగించి మేజర్ పంచాయతీలలో కూడా బార్లు పెట్టడం, ఇంటింటికీ బెల్ట్‌షాపులు పెట్టడం, 2001 నాటి జనాభా తీసుకుని పేదల బతుకులను ఇంత దారుణంగా దెబ్బతీస్తారని ఎవరూ ఊహించలేదు.

అధ్యక్షా, క్వాలిటీ సారాయిని తక్కువ ఖర్చుకి సప్లయి చేస్తామని మంత్రులు మాట్లాడుతున్నారు. ఎక్కువ డబ్బులు కావాలి కాబట్టి తక్కువ రేటుతో ఎక్కువ ప్రమోట్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. కొత్త పాలసీవల్ల లిక్కర్ ధరలు తగ్గుతాయని, దీనివల్ల లాభం వస్తుందని మాట్లాడే పరిస్థితికి మీరు వచ్చారు అంటే ఎంత దారుణంగా మీరు ఆలోచిస్తున్నారో తెలుస్తోంది. మాటలకు, చేసే పనులకు పొంతన లేదు. రాష్ట్రంలో ఏ మహిళా మీకు సహకరించే పరిస్థితి ఉండదు. ఇది చాలదు అన్నట్టు ఉండే మద్యం షాపులన్నీ క్యాన్సిల్ చేసి, వాటిని మీ మనుష్యులకు ఇప్పించుకోడానికి, సిండికేటు పెట్టుకొని అందులో డబ్బులు సంపాదించుకోవాలని చూస్తున్నారు.

ప్రజల కోసం కానేకాదు. ఎక్సైజ్ పాలసీలో ఇంతకుమునుపు మేము ఆలోచించాము షాపులను మళ్లీ రెన్యువల్‌కి పిలిస్తే అవినీతి పెరిగిపోతుందనే ఉద్దేశ్యంతో రెన్యువల్‌కి పిలవకుండా కంట్రోల్ చేస్తూ వచ్చాము. ఈ రోజు 7 వేల షాప్పును మీ మనుషులకు ఇవ్వాలని మీరు ఆలోచిస్తున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, వీళ్లకు అంత కోపం వస్తుంది ఎందుకు? 7,500 షాప్పును ఎందుకు క్యాన్సిల్ చేయవలసి వచ్చింది? మీరు స్ట్రిక్టుగా నడపాలంటే రైడ్సు చేయండి, విజిలెన్సు పెట్టండి, మీరు ఏదో ఒక పద్ధతి ప్రకారం చేయండి. ఇప్పుడే పేపర్‌లో చూస్తున్నాము ఈ షాపులమీద ఒక జిల్లాలో 40 కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. మొత్తం మోనోపలీ చేయాలని ఆలోచిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో మీ వాళ్లు ఏయే షాపు ఎవరికి కావాలని అప్పుడే ఇన్‌వాల్వు అయినారు. ఈవెన్ కొన్ని షాప్స్‌ని జైల్ నుంచి కూడా కంట్రోల్ చేసే పరిస్థితికి వస్తున్నారు. ఇది ఎంత దారుణమో మీరు ఆలోచించుకోవాలి. విద్య గురించి గతంలో మేము ఒక పద్ధతి ప్రకారం ఆలోచించాము. కానీ, ఈరోజు ఈ గవర్నమెంటు విద్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోలేకపోతోంది. ఆ రోజు 17,500 ఉద్యోగాలు శాంక్షన్ అయితే, నేటికీ వాటిని భర్తీ చేయలేకపోయారు.

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత టిటరసీ రేటును 41 శాతం నుంచి 75 శాతానికి పెంచగలిగాము. బాలకార్మిక వ్యవస్థని నిర్మూలించడానికి ప్రయత్నం చేశాము. టీచర్-స్టూడెంట్ రేషియోని పెంచాము. ఈ రోజు కనీసం టీచర్సును కూడా రిక్రూట్ చేయలేని పరిస్థితి ఈ రోజు టీచర్ సర్వీస్ రూల్స్‌ని ఫైనలైజ్ చేయవలసి ఉన్నది. దీనిపై టీచర్సు ఉద్యమించే పరిస్థితికి రావడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు పాపులేషన్‌ను కంట్రోల్ చేయడం మీద దృష్టిపెట్టాము, ఆల్ ఇండియా లెవల్లో పాపులేషన్ గ్రోత్‌ని 23 శాతం నుంచి 14 శాతానికి తగ్గించాము. ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టినట్టు లేదు. ఇంకో పక్క చూస్తే, ఆసుపత్రులు అధ్వాన్నంగా తయారైనాయి. కమ్యూనికబుల్ డిసీజెస్, ఎయిడ్స్ వంటి వాటిని పట్టించుకున్న పరిస్థితి కనిపించడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 1996 నుంచి 2003 వరకు 700 కోట్ల రూపాయల నుంచి 1,400 కోట్ల రూపాయలకు ఈ రంగానికి బడ్జెట్ పెంచాము.

ఈ రోజు చూస్తే, 'పేదలకు వైద్యం పెద్ద చోద్యం', 'కిడ్నీ బజారు', 'పేదవాడి కిడ్నీ ఎం.పి. బేరం - 70 వేల రూపాయలకు ఒప్పందం'. 'దవాఖానాలకు సుస్థి', 'ఆరోగ్యానికి అనారోగ్యం', ఇవన్నీ చూస్తా ఉంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత విద్య ఆరోగ్యం పైన ఏమాత్రం శ్రద్ధ చూపించలేదు. 21వ శతాబ్దం నాలెడ్జికి సంబంధించినది, ఈ సెంచరీలో నాలెడ్జి పెంచుకుని మానవవనరులను అభివృద్ధి చేసుకునే దేశాలే ప్రగతిని సాధిస్తాయి. కానీ ప్రభుత్వం విద్య, పేదల ఆరోగ్యం విషయంలో ఎలాంటి శ్రద్ధ చూపడం లేదు. పైగా ఆ రోజు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కార్యక్రమాలకు బొక్క పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. హైటెక్ సిటీ, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, గంగవరం పోర్టు, గోల్ఫ్ కోర్సు, వోక్స్ వ్యాగన్, విశాఖ ఫార్మర్స్ సిటీ పైన వీరు అనేక ఆరోపణలు చేశారు. ఈ హౌస్‌లోనే మేము ఒక క్యాబినెట్ సబ్ కమిటీ వేశాము అన్నారు. క్యాబినెట్ సబ్‌కమిటీ వేసి, అన్నిటికీ మళ్లీ పర్మిషన్ ఇచ్చారు. ఒక్క ఐఎంజికి తప్ప. నేను

అడుగుతున్నాను ఆరోజు మీరు చేసిన ఆరోపణలు ఏమైనాయి? ఎందుకు మీరు రివ్యూ చేశారు. డబ్బుల కోసమే మీరు రివ్యూ చేశారు. డబ్బులు దండుకున్నారు తప్ప మీకు చిత్తశుద్ధిలేదు. మీకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు రావాలని లేనేలేదు.

దీనాపై కొన్ని పేపర్లు చూస్తే, 'నాడు నీతి చంద్రిక-నేడు రాజముద్ర', 'గోల్ఫ్ కోర్సుకు ఒ.కె.' అధికారంలో అదే చేస్తారని ఈ రోజు ఆర్యూ చేసే పరిస్థితి వచ్చింది. ఆ రోజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకి అన్నీ తీసుకొనివచ్చాము. మా మీద 14 ఎంక్వైరీ కమిటీలు వేశారు. ఏవైతే డబ్బులు వస్తాయో క్లియర్ చేసుకున్నారు. వారు అందరు డబ్బులు ఇచ్చారని ప్రజలు కూడా మాట్లాడుకుంటున్నారు. మా మీద బురద చల్లడం కోసమే 14 ఎంక్వైరీలు వేసిన మాట వాస్తవం కాదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. పిపిఎలు చెప్పారు. ఇక్కడ కూర్చొనప్పుడు 5 సంవత్సరాలు మీరు పోరాడారు. 'మేము అది చేశాము' ఇది చేశాము అన్నారు. మీరు చెప్పిన ఉపన్యాసాలు ఈ రోజు ఏమైనాయి అని నేను అడుగుతున్నాను. ఈ రోజు రోడ్ల విషయంలో బడ్జెట్ బాగా తగ్గింది. అవినీతి విపరీతంగా పెరిగింది. రాబోయే రోజుల్లో రోడ్లు అన్ని ఇన్‌ఫీరియర్ క్వాలిటీతో వేసే పరిస్థితి వస్తుంది. 9 సంవత్సరాలలో రోడ్లను బాగుచేసి తీసుకొనివస్తే, అప్పుడే డిటీరియేషన్ మొదలైంది. రోట్ల విషయంలో కరప్షన్ బాగా పెరిగింది. మేము అధికారంలో ఉన్నప్పుడు చేసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు అన్నిటికీ ఫౌండేషన్ స్టోన్ వేసి ఇనాగరేషన్ చేయడం తప్ప మీరు కొత్తగా ఏమి చేయలేకపోయారు. మీరు అవినీతి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత గౌరవం ఉంటుంది ఈ రోజు ముఖ్యమంత్రిగారిపైనే ఇన్ని ఆరోపణలు వస్తాఉంటే మిగిలిన వాళ్లపైన ఎన్ని ఆరోపణలు వస్తాయో ఆలోచించుకోవలసిన అవసరం ఉన్నది.

(అంతరాయం)

మనం ఒక స్టేట్ హెడ్‌గా ఉన్నప్పుడు ఎలాంటి సిగ్నల్స్ కింద వాళ్లకు ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. నిర్మొహమాటంగా మనం ప్రవర్తిస్తే తప్ప అవినీతి కంట్రోల్ కాదు. ముఖ్యమంత్రిగారే గేట్స్ ఓపెన్ చేస్తే, అందరూ గేట్స్ ఓపెన్ చేయడం ఖాయం.

(అంతరాయం)

నేను అందరినీ అనడం లేదు. అవినీతిలో ఎవరైతే ఇన్‌వాల్వ్ అయ్యారో వాళ్లే బాధపడాలి. మంచి వాళ్లు బాధపడాల్సిన అవసరం లేదు. మీలో గిల్టీ ఫీలింగ్ ఉంటే స్పందించండి, నాకేమీ బాధలేదు.

అధ్యక్షా, ఒకటి, రెండు కాదు, చాలా విషయాలు ఉన్నాయి. సెక్రటేరియట్‌కు వేల్యూ లేకుండాపోయి ఒక ఫిష్ మార్కెట్‌లాగా తయారైనది. కొన్ని వేలమంది వస్తున్నారు. ప్రతీరోజు కొంతమంది పైరవీలు చేసుకోవటమే పని, అంతా పైరవీకారుల రాజ్యంగా మారిపోయింది. నిజాయితీగా పనిచేసే అధికారులు, ప్రజాప్రతినిధులకు బాధకలిగే పరిస్థితి ఏర్పడింది. కొంతమంది మంత్రులు, పి.ఎ., పి.ఎస్.లు దీంట్లో ఇన్‌వాల్వ్ అయ్యారని పేపర్లలో ఎన్నో ఆర్టికల్స్ వచ్చాయి. ఐ.జి., విజిలెన్స్ వారికి చెప్పి యాక్షన్ తీసుకుంటున్నామని మీరు చెప్పారు. బదిలీలు, ప్రమోషన్స్‌లో

పూర్తిగా అవినీతి పేరుకుపోంది. పశుసంవర్థకశాఖ పనులలో కూడా అవినీతి. మునిసిపల్ శాఖలో అవినీతికి రేట్లు పెట్టారు. గ్రేడ్-1 మున్సిపాలిటీకి ఇంత, గ్రేడ్-2 మున్సిపాలిటీకి ఇంత, పదిహేను, పది, ఏడు లక్షలు అంటూ రేట్లుపెట్టి ఆ ప్రకారం పోస్ట్స్ ఇస్తున్నారంటే ఎంత దారుణమో ఆలోచించాలి. ఏ డిపార్ట్‌మెంట్‌లో అయితే డబ్బులు ఎక్కువగా ఇన్‌వాల్వ్ అయి ఉంటాయో ఆయా డిపార్ట్‌మెంట్‌లలో, మున్సిపల్, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్‌లలో ఇవన్నీ జరుగుతున్నాయి. పంచాయతీరాజ్‌లో వేయిమందికి ట్రాన్స్‌ఫర్ పెట్టి పెద్దయెత్తున డబ్బుతీసుకున్నారని ఎంతోమంది మాట్లాడుకునే పరిస్థితి ఉన్నది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, వాణిజ్యపన్నులు, మైనారిటీస్ డిపార్ట్‌మెంట్‌లలో రొటీన్‌గా జరిగే పనులను కూడా వదిలిపెట్టకుండా అక్కడ కూడా డబ్బులు తీసుకునే పరిస్థితి వచ్చిందంటే ఏవిధంగా జరుగుతుందో ఒక్కసారి ఆలోచించాలి. మంత్రుల పేషీలలో నిఘాపెట్టారని, చాలా పెద్దయెత్తున ఈ అవినీతి కార్యక్రమాలు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నాయి. ఇంత పెద్దయెత్తున ఇవన్నీ వచ్చినప్పుడు మీరు ఏవిధంగా చేస్తారని అడుగుతున్నాను. సోషల్‌వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కిందకు వచ్చే పారామెడికల్ స్టాఫ్ విషయంలో మెరిట్ సీట్లు కొన్ని ఇవ్వాలి. మిటిలిన మేనేజ్‌మెంట్ సీట్లు వారు అమ్ముకుంటారు. ఈనాడు మెరిట్ సీట్లు వదిలిపెట్టి వాటిని మేనేజ్‌మెంట్ కోటాకింద పూర్తిచేస్తామనే పరిస్థితి వచ్చింది. మంత్రిగారు దీనిని సమర్థించుకోవటం చాలా దారుణం.

ఒక జి.ఓ. ఉంటే ఇంకొక జి.ఓ. అవసరంలేదు. ఆ జి.ఓ. ఎందుకు ఇవ్వవలసి వచ్చిందో దానిపైన డిస్కస్ చేయాలి. ఒక జి.ఓ. బాగా ఉన్నప్పుడు దానిని రీప్లేస్ చేసి మరొక జి.ఓ. ఎందుకు ఇచ్చారు? నేను అందుకే చెప్పాను. మెరిట్ సీట్లు ఇగ్నోర్ చేసి మేనేజ్‌మెంట్ కోటా కింద తీసుకోవటానికి ప్రయత్నంచేస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు. దానిని సమర్థించుకున్నారు. అది కూడా పేపర్లలో వచ్చింది. ముఖ్యమంత్రిగారు కూడా ఆలోచించి సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు ఏదైతే చెప్పారో అదే స్ఫూర్తితో టెండర్స్ ఫైల్స్ అన్నీ పెట్టమనండి. నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. ఆ ఫైల్స్ మీ సమక్షంలో పెట్టమనండి, ఒప్పుకుంటాము. ఈ ప్రభుత్వం ఏమి చేస్తుందో అవన్నీ బయటకువస్తాయి. నేను కొన్ని ఆరోపణలు చేశాను.

ఈ రోజు రాష్ట్రంలో చూస్తే పోస్టింగ్స్‌లోగానీ, ప్రమోషన్స్‌లోగానీ అవినీతి విచ్చలవిడిగా పెరిగింది. పనులలో కరప్షన్స్ విపరీతంగా పెరిగింది. ఏ.పి. మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌లో జి.ఎమ్. పోస్ట్‌కు శ్రీనివాసరావు అనే వ్యక్తిని నియమించాలని ఒక ఎమ్.ఎల్.ఎ. రికమెండ్ చేస్తే ముఖ్యమంత్రిగారు ఎండార్స్ చేస్తూ ఈయన బ్రహ్మాండమైన వ్యక్తి, ఈయనను పోస్ట్ చేయాలని పంపించారు. అతనిని పోస్ట్‌చేయలేదని ఒక సీనియర్ ఆఫీసర్‌ను సస్పెండ్‌చేయటం, అవన్నీ జరిగాయి. ఈ ఫైల్స్ కూడా పెట్టమనండి. వాస్తవాలు బయటకు వస్తాయి. ముఖ్యమంత్రిగారు దీనిపైన సంతకం పెట్టి పంపిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. రికమండ్ చేసిన ఆ ఎమ్.ఎల్.ఎ. ఎవరో పేర్లు కూడా ఉన్నాయి. అవన్నీ నేను ఇప్పుడు మాట్లాడటంలేదు. ముఖ్యమంత్రిగారు సాక్షాత్తు సంతకం పెట్టి ఒక కరప్ట్ ఆఫీసర్‌ను జి.ఎమ్.గా పోస్ట్‌చేయమని చెప్పిన మాట వాస్తవం కాదా? ఈ విషయాన్ని వెరిఫైచేయాలని కోరుతున్నాను. అక్రమ

వ్యాపారాలు, భూకబ్జాలు, టెండర్ వాటాలు, సెటిల్‌మెంట్‌లు, బదిలీలు, పోస్టింగ్‌లు, రౌడీయిజం ఈ గవర్నమెంట్‌లో సర్వసాధారణం అయిపోయాయి. లోకాయుక్త జస్టిస్ రామాంజనేయులుగారు నలుగురు కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఎ.లపైన ఆరోపణలు ఉన్నాయని, ఎంక్వైరీ చేస్తున్నామని చెప్పారంటే కరప్షన్ ఏవిధంగా ఉన్నదో అర్థంచేసుకోవచ్చు.

ఇటువంటివి ఒకటి, రెండు కాదు, ఇంకా చాలా ఉన్నాయి. 'మంత్రి పేషీకి ముడుపులు', 'సంబంధంలేకున్నా ఫైల్స్ తెప్పించుకున్న సిబ్బంది'. 'కప్పం కట్టకుంటే దుంపతెగుతుంది', 'ఆమాత్రం చేసుకునే అర్హత మాకు లేదా?' ఈ వార్తాలు చూస్తే ఎంతకు బరితెగించారో అర్థమౌతుంది. మంత్రులు మాట్లాడే మాటలు చూస్తుంటే, 'నాకు ఈమాత్రం స్వేచ్ఛ లేదా? మా ఇంట్లోవారు. ఈమాత్రం ట్రాన్స్‌ఫర్ అడిగితే ఇది కూడా చేయలేకపోతున్నాము' అనే పరిస్థితి చూస్తుంటే అవినీతికి ఇది పరాకాష్ట అనేది మీరు ఆలోచించుకోవాలి. రాష్ట్రంలో ప్రభుత్వ భూములన్నీ కబ్జాకు గురవుతున్నాయి. చాలామంది ఇదే పనిలో బిజీగా ఉన్నారు. చెరువులు, చర్చిలు, దేవాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, పార్క్‌లు, చివరకు శ్మశానాలు కూడా వదిలిపెట్టకుండా ల్యాండ్ గ్రాబ్ చేసే పరిస్థితికి వస్తున్నారు. ఇది చాలా దారుణం. హైదరాబాద్‌లో చూస్తే బాలానగర్ మైసమ్మ చెరువు, కీసర మండలంలోని కాప్రా చెరువు, అంబర్‌పేటలోని బతుకమ్మకుంట, మొగళ్ల చెరువులలో ల్యాండ్ గ్రాబ్ అవుతోంది. ఈ రోజున బంజారాహిల్స్‌లోని పోష్ ఏరియాలోనూ ల్యాండ్ గ్రాబ్‌చేశారు. తిరుపతిలో ఒకటి కాదు, రెండు కాదు మొత్తం 14 ప్రాపర్టీస్‌ను, ఐదారు వందల కోట్ల విలువ చేసే భూములను కబ్జా చేసే పరిస్థితికి వచ్చారు. మంగళగిరిలో, వరంగల్, హైదరాబాద్, తిరుపతి.... ఇలా ఏ టౌన్‌లో చూసినా ఇమీడియట్‌గా ల్యాండ్ గ్రాబ్ చేసే పరిస్థితి వచ్చింది. ఇది చాలా దారుణం, చాలా బాధాకరమని తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, ఈ రోజున ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన వ్యక్తులు ప్రభుత్వ ఆస్తులను ధారాదత్తం చేసే పరిస్థితికి వస్తున్నారు. ఇది చాలా బాధాకరం.

రాష్ట్రంలో రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగర బాట పేరుతో మీరు ఏ విధంగా జన్మభూమిని రీప్లేస్‌మెంట్ చేస్తారో అర్థం కావడం లేదు. జన్మభూమి ఒక స్ఫూర్తి, ఈ విధంగా ఒక వ్యక్తి తిరిగితే సమస్యలు ఏ విధంగా పరిష్కారమౌతాయో అర్థం కావడం లేదు.

ఇంకొకవైపున ఈ రోజు మీరు ఎన్నో హామీలు ఇస్తున్నారు. రాష్ట్రంలో రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగర బాట అనే పేరుతో మీరు ఏ విధంగా జన్మభూమి కార్యక్రమాన్ని రీప్లేస్‌మెంట్ చేస్తారో అర్థం కావడం లేదు. జన్మభూమి అనేది ఒక స్ఫూర్తి, ఈ విధంగా ఒక వ్యక్తి తిరిగితే సమస్యలు ఏ విధంగా పరిష్కారమౌతాయో అర్థం కావడం లేదు. మీరిచ్చిన హామీలను నిలబెట్టుకోలేని స్థితిలో మీరున్నారు. మీరిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలంటే 64 వేల కోట్ల రూపాయలు అవసరమౌతాయి. ఈ హామీలను ఐదేళ్లలో కూడా నిలబెట్టుకోలేని పరిస్థితి ఉంది. జన్మభూమిని ఒక స్ఫూర్తిగా తీసుకొని ఒక అకౌంటబిలిటీ ఇచ్చాము. మొత్తం అధికారులు గ్రామాలకు పోయి పనులు చేసే పరిస్థితి కల్పించాము. కానీ, ఈ రోజున ముఖ్యమంత్రి గారొక్కరే పోయి ఎక్కడికక్కడ ఆర్జీలను తీసుకొస్తున్నారు. ఈ రోజు మీరు హామీలిస్తున్నారు తప్ప వాటిని

నెరవేర్చలేకపోతున్నారు. మీ తొమ్మిది నెలల పరిపాలనలో అధికార యంత్రాంగం పూర్తిగా స్తంభించింది. ఎక్కడా పనులు కావడం లేదు. కొన్ని ఇన్‌స్టిట్యూషన్స్ అయితే కుప్పకూలిపోయాయి. అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఏవిధంగా దిగజారిపోయిందో..... దాని గురించి ఇప్పుడు మాట్లాడదలచుకోలేదు. రేపు మాట్లాడతాను, రాష్ట్రంలో రాజకీయ హత్యలు పెరిగిపోయాయి. రౌడీయిజం పెరిగిపోయింది. ఈ ప్రభుత్వం లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేయడంలో పూర్తిగా విఫలమైంది. అదే మాదిరిగా రాజకీయ హత్యలు పెరిగిపోయాయి. సాక్షాత్తూ ప్రభుత్వం, పోలీసులు కలిసి రాజకీయ హత్యలు చేస్తున్నారు. ఇది చాలా బాధాకరం అధ్యక్షా, మనం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను ఒకసారి అనలైజ్ చేసుకోవలసిన అవసరముంది. ఈ తొమ్మిది నెలల కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీనీ నెరవేర్చలేని పరిస్థితి. ముఖ్యమంత్రి గారు ఇటీవల ఢిల్లీ వెళ్లారు, అక్కడ 'క్షణక్షణం నిరీక్షణం', 'తల మీద చేయి పెట్టుకొని కూర్చున్న ముఖ్యమంత్రి, ఇలా.... ఏ విధంగా కేంద్ర మంత్రులను కలవడానికి ఆయన ఢిల్లీలో నిరీక్షించవలసి వచ్చిందో పేపర్లలో రాశారు. ముఖ్యమంత్రిని ఢిల్లీకి రమ్మని అధిష్ఠానం చెప్పడం, ఢిల్లీ ఆయన ఏ విధంగా నిరీక్షించవలసివచ్చిందో అవన్నీ ఫోటోలతో సహా పేపర్లలో వచ్చాయి. కానీ ఆయన మాత్రం ఢిల్లీలో తమ నాయకురాలిని కలుసుకున్నానని, ఆమె తనను మెచ్చుకున్నారని చెప్పారు. నాయకురాలు ఆయనను మెచ్చుకున్నారో, ఏం చేశారో అన్నది వారి నాయకురాలికి, వారికే తెలియాలి. కానీ ఇక్కడ మాత్రం వై.ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ ఇమేజ్ దిగజారిపోయిందంటూ ఇక్కడి నుండి ఒక రిపోర్టును అధిష్ఠానానికి పంపించారని చెప్పడం జరిగింది.

(కాంగ్రెస్ పక్షం వైపు నుండి తీవ్ర అభ్యంతరాలు)

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇది నేను చెప్పడం లేదు. ప్రణబ్ ముఖర్జీ గారే ఈ మాటలన్నారు. తన ఉద్యోగాన్ని కాపాడుకోవడానికి ఢిల్లీకి పోయారు, తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాదని, అదే విధంగా వచ్చిన అవకాశాన్ని కాపాడుకోలేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరో నేపాల్‌గా మారిపోయేలా చేశారని, పీసీసీ ప్రెసిడెంట్ కేశవరావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చాలా ఆందోళన కలిగిస్తున్నదని, పార్టీ ఇమేజ్ దెబ్బతినిందని వారే చెప్పినట్లు, అదేవిధంగా సీపీఐ పార్టీవారు వైఎస్ పాలనపై అసంతృప్తిగా ఉన్నారని, సీపీఎం అయితే వైఎస్ పాలన నిరాశ కలిగిస్తున్నదని చెప్పినట్లు... ఈ విధంగా ఈ విషయాలన్నీ పేపర్లలో చూశాము అధ్యక్షా,

(కాంగ్రెస్ పక్షం వైపు నుంచి అభ్యంతరాలు)

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, గవర్నమెంటులో ఉన్న డిపార్ట్‌మెంట్స్ అన్నింటినీ ఈ తొమ్మిది నెలల కాలంలో డిఫంక్ట్ చేశారు. తొమ్మిది సంవత్సరాల మా పాలనలో కష్టపడి, ఎన్నో రిఫార్మ్స్ తీసుకొచ్చి వాటిని సమర్థవంతంగా తీర్చిదిద్దితే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కంప్లీట్‌గా అన్నీ కొలాప్స్ అయిపోయే పరిస్థితి వచ్చింది. మా తొమ్మిదేళ్ల పాలనలో టెండర్స్ విషయంలో

ఎప్పుడైనా ఎలాంటి ఆరోపణలు వచ్చాయా అని అడుగుతున్నాను. కానీ మీ తొమ్మిది నెలల కాలంలో చూస్తే అన్ని టెండర్ల విషయంలో పది శాతం కమీషన్‌కు కక్కుర్తిపడి నాలుగు వేల కోట్ల రూపాయల అదనపు భారాన్ని మిగతా 90 శాతంపై పడేలా చేయడం చాలా దారుణమని తెలియజేసుకుంటున్నాను. కేంద్రంలో ఎన్‌డీఏ గవర్నమెంటున్నపుడు మేము పనికి ఆహార పథకం గానీ, క్లియరెన్సెస్ గానీ ఈవిధంగా అనేక కార్యక్రమాలు తీసుకొచ్చాం. అయితే ఈ ప్రభుత్వం ఈరోజు కేంద్రం నుంచి ఏదీ తీసుకురాలేకపోతోంది. పూర్తిగా విఫలమవుతున్నారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచం వ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. ఇప్పుడు నెగెటివ్‌గా ఆంధ్రప్రదేశ్ అంటే రాజకీయ హత్యలు, అవినీతికి ఆలవాలమని దేశమంతా తెలిసే పరిస్థితి వచ్చింది. అధ్యక్షా, ఈ హౌస్‌లో ప్రతిపక్షాన్ని ఒక విరోధి కింద చూస్తున్నారే తప్ప సలహాలు, సూచనలు తీసుకుని ముందుకు పోదామనే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా లేదు. ప్రతిపక్షాన్ని పూర్తిగా అణగదొక్కుతున్నారు, వీరు చేసే అవినీతి కార్యక్రమాలకు ఎవరైనా అడ్డుపడితే, వారిపై ఏవిధంగా కక్ష తీర్చుకోవాలనే దిశలోనే ఆలోచిస్తున్నారు. సహనం కోల్పోయి మామీద ఎదురుదాడికి దిగుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు పూర్తి అయింది. పోయిన అసెంబ్లీ సమావేశాలలో ఇదేమాదిరిగా మేము నిర్దిష్టమైన ఆరోపణలు చేస్తే ఆనాడు ముఖ్యమంత్రి గారు ఒక ఫిలాసాఫికల్ ధోరణిలో మాట్లాడారు. 'మొట్టమొదటిసారిగా కరెంట్ వస్తే ఆయిల్ ఇంజిన్లను తీసేసి బావిని అప్‌గ్రేడ్ చేయడానికి మేమంతా అక్కడిపోయాం, ఇనాగరేషన్ చేశాం. నీరు పైకి వచ్చినపుడు పప్పులు బెల్లాలు పంచిపెట్టాం. ఆ నీటిని చూసి ఎంత ఆనందపడ్డామంటే అంత ఆనందపడ్డాం' అని ఆయన ఆరోజు వేదాంత ధోరణిలో మాట్లాడారు.

మేము నిర్దిష్టమైన ఆరోపణలు చేశాం. మీరు వాటిని అవాయిడ్ చేసి, ఫిలాసఫికల్‌గా మాట్లాడుతూ సబ్జెక్టును మరుగున పడేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో రాజకీయ కక్షలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇంకొకవైపు ఈ రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా తయారుచేసే పరిస్థితి వచ్చింది. హత్యలు పెరిగిపోయాయి. రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, సుప్రీంకోర్టులో కాంట్రాక్టర్లకు ఫేవరబుల్‌గా జడ్జిమెంటు వస్తే మీరు పండుగ చేసుకునే పరిస్థితి వచ్చింది. ఈ రాష్ట్రాన్ని ఎక్కడికి తీసుకెడుతున్నారని నేను అడుగుతున్నాను. రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉన్నా, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయి. పేద వాళ్లకు కావలసిన కార్యక్రమాలు తీసుకోలేకపోతున్నారు. మేము ఏదైనా మాట్లాడితే, గత చరిత్ర చెబుతున్నారు.

అధ్యక్షా, ఎవరైతే నాయకుడిగా ఉండి, అది కూడా ముఖ్యమంత్రిగా ఉండి ఇలాంటి అవినీతి కార్యక్రమాలు, అధికార దుర్వినియోగం, రాజకీయ హత్యలు చేస్తారో, అలాంటి వ్యక్తి రాష్ట్రానికి అధిపతిగా ఉంటే రాష్ట్రానికి చాలా కష్టనష్టాలు వస్తాయి. ప్రతిదానికీ దాడికి దిగే పరిస్థితి ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. మనుష్యులం ఈరోజు ఉంటాం, రేపు చనిపోతాం. కానీ ఈ సమాజం, ప్రజలు శాశ్వతంగా ఉంటారు. అలాంటి సమాజంలో మనం ఏవిధంగా పనులు చేయాలో ఆలోచించాలి. అది నేను చెప్పినా, మా పార్టీ చెప్పినా ఎదురుదాడి ఒకటే మార్గమని

వారు అనుకుంటున్నారు. మేము నిర్దిష్టమైన ఆరోపణలు చేశాం, వాటికి డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఉంది. పద్ధతులు మార్చుకోవడానికి ప్రయత్నం చేయకుండా మా మీద ఎదురుదాడికి దిగడం మంచిది కాదు. ఒక మనిషి స్వార్థంతో ముందుకుపోతే అవినీతిపరుడుగా మారిపోతాడు. మనిషి తనకున్న విచక్షణా జ్ఞానాన్ని కోల్పోతాడు. ప్రేమ, సహనం పోయి, ద్వేషం, పగ పెరిగే పరిస్థితి వస్తుంది. మీరు తొమ్మిది నెలలుగా అధికారంలో ఉంటూ పరిపాలన చేసినా అన్ని రంగాలలో విఫలమయ్యారు. మీరు ఏ పనులు తీసుకున్నా వాటి వల్ల ఫలితాలు రాలేదు. వాటి వల్ల రైతులకు గానీ, ప్రజలకు గానీ, ఇటు ఇరిగేషన్‌లో గానీ ఎటువంటి ప్రయోజనం చేకూరలేదు. అన్ని రంగాలలో ఈ ప్రభుత్వం విఫలమైంది. ఆ విషయాన్ని చాలా స్పష్టంగా నేను చెప్పాను.

మాది **Caring Government** అని మీరు అంటున్నారు. **Caring**లో **C for Corruption, A for Arrogant, R for Rude, I for Irresponsible, N for Non-committal, G for Grabbing** అని చెప్పక తప్పదు. అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు నవ్వుతున్నారు. ఆయన నవ్వు ఒక్కటే నేర్చుకున్నారు. ఏ తప్పులు చేసినా నవ్వితే పోతాయనుకుంటున్నారు ఆయన. ఒకటి మాత్రం బాగా గుర్తు పెట్టుకోండి. మీరు ఇంకా బాగా నవ్వండి, మీరు ఎంత అవహేళన చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఏమి చేయాలో ప్రజలే నిర్ణయిస్తారు. రాజశేఖరరెడ్డిగారు తన అసమర్థతను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి రాజకీయ హత్యలు చేస్తున్నారు, దాడులు చేస్తున్నారు. గవర్నమెంటు ఇనిస్టిట్యూషన్స్‌ను పూర్తిగా కొలాప్స్ చేసే పరిస్థితికి తీసుకొచ్చారు. ఇది మంచిది కాదు. ఇక్కడ ఏదైతే గవర్నర్స్ అడ్రెస్ పెట్టారో అది ఏమాత్రం పేదవాళ్లకు ఉపయోగపడే స్పీచ్ కాదు.

ఈరోజు బడ్జెట్ వివరాలు కూడా వచ్చాయి. అక్కడ కూడా పేద వాళ్లకు, గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడే పద్ధతులు అవలంబించలేదు. కడకు స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసే పరిస్థితి వచ్చింది. అపోజిషన్‌లో ఉన్నపుడు స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టాలని కోరారు. నేను అడుగుతున్నాను, మీకు ధైర్యం ఉంటే ఇప్పుడు మున్సిపల్ ఎలక్షన్స్ పెట్టండి. ప్రజలే నిర్ణయిస్తారు, ఎవరేమవుతారో, మీరేమవుతారో తెలుస్తుంది. అందుకే మీకు ఎన్నికలు పెట్టే ధైర్యం లేదు, కాంగ్రెస్‌కు ఆ సంప్రదాయం కూడా లేదు. వీళ్లు ఈ రకంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో భ్రష్టు పట్టిస్తున్నారు. గవర్నర్ అడ్రెస్ అంటే మామూలుగా ప్రభుత్వమే తయారు చేసే స్పీచ్. వీరే దాన్ని తయారుచేశారు. ఇందులో దశ, దిశా లేదు, ఒక డైరెక్షన్ అంటూ ఏమీ లేదు. ఈవిధంగా గవర్నర్ అడ్రెస్‌ను మేము వ్యతిరేకిస్తూ, ఆవిధంగా నిర్ణయం తీసుకుని ముందుకు పోతామని తెలియజేసుకుంటూ, ఈ అవకాశాన్ని ఇచ్చిన మిమ్ములను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

క్షేత్ర స్థాయిలో వృత్తి దారుల సమస్యలను తెలుసుకుంటూ...

సంక్షేమ బడ్జెట్‌లో కోతలు పెట్టి బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారు

గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపితే తీర్మానం

15 ఫిబ్రవరి, 2008

శ్రీ చంద్రబాబు నాయుడు: ప్రభుత్వానికి ఆదాయం బాగా పెరిగిందని చూపించారు. 1995-2004లో సగటు వార్షిక ప్రగతి 12.22 శాతంగా చూపించి, 2004-08లో 21.83 శాతం రికార్డు అయిందని గొప్పగా చూపెడుతున్నారు. అదేవిధంగా బడ్జెటుచూస్తే 2003-04లో రూ.10,776 కోట్లయితే, 2007-08లో రూ.30,013 కోట్లు చూపించడం జరిగింది. ఈ డబ్బులు ఎక్కడికి పోయాయని అడుగుతున్నాను. పేద వారికి ఏవిధంగా ఖర్చు పెట్టారు? బడుగు బలహీన వర్గాలకు పెట్టారా లేక సంక్షేమానికి పెట్టారా? రైతులకు పెట్టారా? అనేది మీరు చెప్పాలి. గవర్నర్ ప్రసంగం చూస్తుంటే, వీళ్ల నాలుగేళ్ల పాలనలో రూ.44,564 కోట్లు అదనంగా అప్పు తీసుకొచ్చారు. మీరు అన్నింటికీ ట్యాక్సులు పెంచారు. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచారు, మోటారు వెహికల్ ట్యాక్సులు పెంచారు, పేదవారు తాగే చీప్ లిక్కర్ రేటు విపరీతంగా పెంచి రూ.3వేల కోట్ల నుంచి రూ.9వేల కోట్ల వరకు ఆదాయాన్ని పెంచుకున్నారు. ఎక్కడ పడితే అక్కడ బెల్ట్ షాపులు పెట్టారు. సర్వీసు ట్యాక్సులు పెట్టి గతంలో ఉన్న రూ.20 వేల కోట్ల ఆదాయాన్ని రూ.50

వేల కోట్లకు పెంచుకున్నామని ఘనంగా చెప్పుకుంటున్నారు. గత నాలుగేళ్లలో రూ.44,564 కోట్ల అప్పులు తీసుకొచ్చారు. రూ.75 వేల కోట్ల నుంచి రూ.119 లక్షల కోట్లకు నేడు ఏపీ రుణభారం పెరిగింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నంతవరకు రూ.9,588 తలసరి రుణభారం. కాగా, మీరు రాగానే అది రూ.14,666కు పెరిగింది. అంటే, సుమారు రూ.5 వేలు అదనంగా ప్రతి పౌరుడి మీద అప్పు మోపే పరిస్థితి వచ్చింది. అప్పులు చూస్తే మేము తొమ్మిది సంవత్సరాలలో సగటున సంవత్సరానికి రూ.4వేల కోట్లు అప్పులు చేస్తే, మీరు నాలుగేళ్లలో సగటున సంవత్సరానికి రూ.9 వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారు.

అధ్యక్షా, ఈరోజు ఒకసారి హైదరాబాద్, దాని చుట్టుపక్కల భూముల విలువలు పెరిగాయి. అదేదో మీ ఘనత అన్నట్లుగా బడ్జెట్‌లో చెప్పుకుంటున్నారు. పెద్దఎత్తున 10.54 శాతం గ్రోత్ పెరిగిందని చెప్పుకుంటున్నారు. ఆల్ ఇండియా లెవెల్ గ్రోత్ రేటులో ఎక్కువగా ఉన్నామని చెప్పుకుంటున్నారు. ఇంతకు ముందు కూడా ఇలాంటివి చాలా సందర్భాలున్నాయి. 2003-04లో ఆల్ ఇండియా లెవెల్‌లో 8.5 శాతం వృద్ధిరేటు ఉంటే మన రాష్ట్రం గ్రోత్ 9.3 శాతానికి పెరిగింది.

2004-05, 2005-06, 2006-07లలో ఏపీ గ్రోత్ ఆల్ ఇండియా లెవెల్ కంటే తక్కువ ఉందనే మియాన్ని వారు మరచిపోయారు. ఈ రోజు మానవ వనరుల అభివృద్ధి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో మేము తీసుకున్న చర్యలు తప్ప కొత్తగా మీరు తెచ్చింది ఏమీ లేదు. రైతుల భూములు లాక్కుని ఎస్ఈజెడ్‌లు తెచ్చారు. ఎస్ఈజెడ్‌లు రియల్ ఎస్టేట్ బిజినెస్‌లుగా మారాయి. ఆరోజు మేము చేసిన డెవలప్‌మెంట్‌ను మీరు ముందుకు తీసుకువెళ్లలేదు. ఆరోజు మేము స్ట్రాంగ్ ఫౌండేషన్ వేస్తే దానిని మీరు ముందుకు తీసుకువెళ్లడంలో ఫెయిల్ అయ్యారు. మీరు ఒరగపెట్టింది ఏమీ లేదు. 2004-07లో మొత్తం మూడు సంవత్సరాలు మీరే ఉన్నారు. గ్రోత్‌రేటు తగ్గింది. అంతేకాక ఆల్ ఇండియా లెవెల్‌కంటే పడిపోయింది తప్ప ఇంకొకటి కాదు.

గత మూడు సంవత్సరాలలో వర్షాలు బాగా పడ్డాయి. అయినా అభివృద్ధి చూపించలేకపోయారు. వ్యవసాయం ద్వారా జీఎస్‌డీపీ పెరిగిందని ఈ ప్రభుత్వం బ్రహ్మాండంగా చూపిస్తుంది. 1999-2000లో వ్యవసాయం ద్వారా రూ.28,061 కోట్లు వస్తే, మీరు వచ్చిన తరువాత 2006-07లో రూ.26,085 కోట్లు వచ్చింది. ఏ విధంగా చూసినా జీఎస్‌డీపీ తగ్గే పరిస్థితి వచ్చింది. ఇరిగేషన్‌లో మీరు ఎన్నో చెప్పారు. అవన్నీ నిజంగా ఫలితాలు వస్తే, ఇప్పుడు దీని ఫలితం కనిపించవలసి ఉంది. కానీ ఇక్కడ ఏదీ కనిపించడం లేదు.వారు రోడ్ల గురించి మాట్లాడారు. రోడ్లన్నీ గుంతలు పడ్డాయి. ఆర్‌అండ్‌బీ వారు మూడున్నర, నాలుగు సంవత్సరాలు హాలిడే డిక్లేర్ చేశారు. ప్రతి జిల్లాలో విమాన సర్వీసులు, త్రీస్టార్, ఫోర్ స్టార్ హోటల్స్, జిల్లాకు ఒక ఎస్ఈజెడ్ పెడతామని అన్నారు. సామాన్య ప్రజలకు విమానాశ్రయాలు అవసరం లేదు. ప్రయివేటులో లాభాలు వస్తాయి. గనుక వాళ్ళు చేయగలుగుతారు. మీరు చేయవలసింది ఏమీ లేదు. ప్రయివేటు వ్యక్తులు పెట్టుకుంటారు. మీరు పేదల పొట్టగొట్టి వారికి ఇవ్వవలసిన అవసరం లేదు. దీని గురించి ఆల్ ఇండియా లెవెల్‌లో పెద్ద ఆందోళన జరుగుతోంది. మీరు జిల్లాల్లో మట్టి

రోడ్లు కూడా వేయడం లేదు కానీ ఫోర్ లేన్ రోడ్స్ వేస్తామని అంటున్నారు. సాయినాథ్ గౌడ్ అని మా పార్టీ లీడర్ ఒకతను నా దగ్గరకు వచ్చాడు. ఆయనకు ఐదుగురు తమ్ముళ్లు ఉన్నారు. వారింట్లో పదమూడు మంది పిల్లలున్నారు. వారింట్లో పెండ్లికి నన్ను పిలవడానికి వచ్చాడు. పిల్లలు ఏమి చేస్తున్నారని అడిగితే, ఏడుగురు ఐటీ రంగంలో పనిచేస్తున్నారని, ఇద్దరు ఇంజనీరింగ్ చదువుతున్నారని ఆయన చెప్పాడు. తొమ్మిది మంది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పైకి వచ్చారు. ఒకప్పుడు దీనిపై మాట్లాడితే మమ్ములను ఎగతాళి చేశారు. కానీ, ఈ రోజు మేమే చేశామని మీరు చెప్పుకునే పరిస్థితి వచ్చింది. అయితే, మీరు ఎంత చెప్పినా జనం నమ్మరు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ఈ దేశంలో ఒక డైరెక్షన్ ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించింది మా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తప్ప మరెవరూ కాదు.

(ఈ దశలో కాంగ్రెసు వైపు నుండి కొంతమంది బల్లలు చరిచారు)

మీరు ఇక్కడ కొట్టండి, మిమ్ములను బయట కొడతారు. మీరు ఇదే మాదిరిగా ఉంటే బయట మీవాళ్లే మిమ్మల్ని కొడతారు. రాష్ట్రంలో 84 శాతం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, బీసీలు, మైనారిటీ వర్గాల వారున్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో బడ్జెట్‌లో మీరు పెట్టిన ఫిగర్సు చూస్తే అన్నివిధాలా అన్యాయం చేశారు. ఎక్కడా డబ్బులు ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. అలకేషన్ చూస్తే ఇంకా తగ్గించే పరిస్థితి వచ్చింది. అదే కాకుండా ఈ రోజు రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది.

(ఈ దశలో కాంగ్రెసు వైపు నుండి కొంత నుంది 'ఓ'.... అని అరిచారు)

కనీసం దీనిలో అయినా మీకు ఐకమత్యం ఉందని నాకు అర్థం అయింది. దానిలో ఏమీ అనుమానం లేదు. అందరూ కలిసి సమిష్టిగా చేస్తున్నారు కాబట్టి బ్రహ్మాండంగా ఎదురుదాడి చేస్తున్నారు. అది నాకు తెలుసు. అయితే, అంత ఈజీగా మేం వదలిపెట్టము. ఆంధ్ర రాష్ట్రం కరడుకట్టిన నేరస్తులకు స్థావరంగా, ఉగ్రవాదానికి ఒక అడ్డాగా తయారయ్యే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ చూస్తుంటే ఈ నాలుగు సంవత్సరాలలో రాష్ట్రానికి ఉన్న పేరు కూడా భ్రష్టు పట్టే పరిస్థితి వచ్చింది. వ్యవసాయం గురించి ఈ ముఖ్యమంత్రిగారు, మంత్రులు ఎన్నో మాటలు చెప్పారు. వ్యవసాయాన్ని ఉద్ధరిస్తామని చెప్పారు. ఈ మూడు సంవత్సరాలలో మీరు పెట్టిన బడ్జెట్ చూడండి. బడ్జెట్‌లో వ్యవసాయానికి సంబంధించి 2004-05లో మొత్తం 6,19 శాతం పెడితే, 2005-06లో 3.56 శాతానికి తగ్గించారు. 2006-07లో అది 3.98 శాతంగా ఉండి. దీనిని బట్టి చూస్తే మీరు వ్యవసాయం మీద ఎంత శ్రద్ధ చూపించారో తెలుస్తుంది. మీరు ఏవిధంగా వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించారో అనేందుకు ఇదొక ఉదాహరణ మాత్రమే. నేను వ్యవసాయం శుద్ధ దండుగ అని అన్నానని ప్రతి ఒక్కసారి కాంగ్రెస్ నేతలు మాట్లాడారు. దానికి సంబంధించి ఒక్క ఎవిడెన్స్ చూపించమని ముఖ్యమంత్రిగారిని అడిగితే చూపించలేకపోయారు. ఇప్పుడు చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారుమన రైతులు సేద్యం నుండి బయటకు రావాలని ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. రైతులను వ్యవసాయం నుండి మళ్లించాలని ప్రధానమంత్రిని మీరే కోరారు. ఇంకోపక్క వ్యవసాయం కంటే పరిశ్రమలు మేలని మీరే అన్నారు. రైతుల పిల్లలు

సాగు వదలిపెట్టాలనీ మీరే అన్నారు. మీరు ఏ మీటింగుకు వెళ్లినా వ్యవసాయంలో లాభం లేదని మాట్లాడుతున్నారు తప్ప, వ్యవసాయం ఏ విధంగా లాభసాటిగా చేయాలి? ఏవిధంగా రైతులను ఆదుకోవాలో ఒక్క నిమిషం కూడా మీరు ఆలోచించడం లేదు. మిర్చికి, పొగాకుకు రుణాలు ఇవ్వవద్దని మీరు బ్యాంకర్లకి సజెషన్సు ఇచ్చారు. ఇవన్నీ చూస్తే రైతుల మీద మీకు ఎంత ప్రేమ ఉందో, మీరెంత కపట నాటకం ఆడారో అందరికీ స్పష్టంగా అర్థం అవుతుంది. మీరు పాదయాత్ర చేసినప్పుడు ఖమ్మంలో మిర్చికి రూ.3వేలు ధర నిర్ణయిస్తే, అది చాలా తక్కువని ఇప్పుడే అమ్మవద్దని, నాలుగు రోజులాగమని ఇంకా రేటు ఎక్కువ వస్తుందని ఆనాడు చెప్పడం జరిగింది. కానీ, మీరు అధికారంలోని వచ్చాక ఏ రోజైనా మిర్చి రైతుల గురించి పట్టించుకున్నారా అని అడుగుతున్నాను. ఎందుకు పట్టించుకోలేదని అడుగుతున్నాను. ఇక్కడ స్పష్టంగా అర్థమవుతుంది. ఈ నాలుగు సంవత్సరాలలో రైతులు గిట్టుబాటు ధర లేక సుమారు ఇరవై వేల కోట్ల రూపాయలు నష్టపోయారు. ఈ రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చూస్తుంటే ఎంత భయంకరంగా ఉందంటే దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే చాలా దయనీయంగా ఉంది, బాధాకరంగా ఉందని చెబుతున్నాను.

ఈ నాలుగు సంవత్సరాలలో రైతులు గిట్టుబాటు ధర లేక సుమారు ఇరవై వేల కోట్ల రూపాయలు నష్టపోయారు. ఈ రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చూస్తుంటే ఎంత భయంకరంగా ఉందంటే దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే చాలా దయనీయంగా ఉంది.

అధ్యక్షా, ఈ రోజున చూస్తే ముఖ్యమంత్రి గారు గానీ, కాంగ్రెస్ పార్టీ గానీ ఎన్ని హామీలు ఇచ్చారు ఎలక్షన్ల ముందు? ఏమయ్యాయి ఆ హామీలు? ఒకసారి మీరు ఆలోచించండి. మీరు రైతులకు ఉచిత కరెంట్ ఇస్తామని అంటున్నారు. ఉచిత కరెంటు పేరుతో రైతులను మోసం చేశారు. తొమ్మిది గంటలు ఇస్తామని రెండు గంటలు తగ్గించారు. పన్నెండు గంటలు ఇమ్మంటే తొమ్మిది గంటలు ఇస్తామని అన్నారు. రెండు గంటలు తగ్గించారు. రెండు గంటల కరెంటు విలువ 800 కోట్ల రూపాయలు. మీరు ఇచ్చింది నాలుగు వందల కోట్ల రూపాయల రాయితీ. ఈ రోజు ఎక్కడా కూడా తొమ్మిది గంటల కరెంటు, ఏడు గంటల కరెంటు రావడం లేదు. నాలుగు గంటలు, ఐదు గంటలు కరెంటు ఇచ్చే పరిస్థితి వచ్చింది. మీ నిర్వాకం ఎట్లా ఉందంటే 2,600 మంది రైతులు రాత్రిపూట కరెంటు కోసం పొలాలకు పోతే షాక్ కొట్టి, పాములు కరిచి చనిపోయే పరిస్థితి వచ్చింది. ఈ రోజు రైతుల కాపురాలు పంప్స్ దగ్గర ఉన్నాయి తప్ప ఇళ్ల దగ్గర ఉండే పరిస్థితి లేదు. రైతాంగం అంతా ప్రభుత్వాన్ని శాపనార్థాలు పెట్టే పరిస్థితి ఉంది. మీరు ఇచ్చిన కరెంటు ఆ మాదిరిగా ఉంది. ఇంకొక ప్రక్క మోటార్లు కాలిపోతున్నాయి. దానివల్ల ఎక్కువ నష్టం వస్తుంది. ఇంకొక ప్రక్క మీరే చెప్పారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా ప్రొడక్టివిటీని, ఉత్పాదకతను నలభై శాతం మీరు పెంచుతామని అన్నారు. ఎంత శాతం పెంచారని అడుగుతున్నాను. చెప్పే ధైర్యం మీకు ఉందా అని అడుగుతున్నాను. అదే మాదిరిగా వరి దిగుబడిని 2,980 కేజీల నుండి 4,000 కేజీల వరకు పెంచుతామని అన్నారు. 2003-04లో వరి దిగుబడి 3,011 కేజీలుగా ఉంటే ఈ రోజు అది 2,984 కేజీలకు పడిపోయింది. ఇది వాస్తవమా, కాదా ముఖ్యమంత్రి గారూ? ఇవి మీ రికార్డ్సే, నా రికార్డు కాదు. మీరు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఆ రోజున మీరు

రైతులకు నాణ్యమైన విత్తనాలు, క్రిమిసంహారక మందులు ఇస్తామని అన్నారు. కానీ, ఎక్కడ చూసినా నాసిరకం మందులు. చరిత్రలో మొట్టమొదటిసారిగా ఎరువుల కొరత వచ్చింది. ఈ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వస్తే అప్పుడు ఎరువుల కొరత, బ్లాక్ మార్కెట్ వస్తుంది. ఈ రోజున ఫాస్ఫేట్ ఎరువులు నల్ల బజారులో దొరికే పరిస్థితి వచ్చింది తప్ప మీరు ఎక్కడా కూడా ఇవ్వడం లేదని మీకు మనవి చేస్తున్నాను.

ఈ రోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని తీసుకున్న నిర్ణయాల వల్ల కూడా రైతులకు చాలా ఇబ్బందులు వస్తున్నాయి. ఈవెన్, సాయిల్ అంతా కూడా చెడిపోయే పరిస్థితి వస్తోంది. వ్యవసాయ రంగం అంతా భ్రష్టుపట్టే పరిస్థితి వస్తుందని కూడా తెలియజేస్తున్నాను. ఇంకొక ప్రక్క రాష్ట్రంలో ఆత్మహత్యలు పెరిగాయి. ఆరోజున మీరు ఏమి మాట్లాడారో ముఖ్యమంత్రిగారూ, మీరు గుర్తుపెట్టుకోవాలి. ఈ రోజు నుండీ రైతులు ఎక్కడా ఆత్మహత్యలు చేసుకోడానికి వీలులేదని అన్నారు. హెల్ప్‌లైన్ అని నిన్న కూడా మాట్లాడారు. ఆ హెల్ప్‌లైన్ ఎక్కడ పనిచేస్తుందని అడుగుతున్నాను. ఈ రోజున ఆ హెల్ప్‌లైన్‌ను చూస్తుంటే ఎంత దారుణమంటే మహారాష్ట్ర తరువాత ఎక్కువ ఆత్మహత్యలు జరిగిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కాదా అని అడుగుతున్నాను.

అధ్యక్ష, ఈ రోజున కేంద్రంలో కాంప్లెక్స్ ఎరువులు తయారుచేస్తున్నారు. పది లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉందని ఇంతకు ముందే చెప్పాను. అదే మాదిరిగా బస్తా ధర మీద వంద రూపాయలు పెంచి బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారు. ఇంతవరకూ ముఖ్యమంత్రి గారు గానీ, అగ్రికల్చర్ మినిస్టరు గానీ ఏరోజూ దీనిని పట్టించుకున్న పాపాన పోలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో దారుణంగా మన రాష్ట్రంలో కూడా ఎరువుల కొరత వస్తోంది. ట్రాన్స్‌పోర్టేషన్ లేకుండడం వల్ల ఇంకా ఇబ్బంది వచ్చే పరిస్థితి వస్తుంది. ఆ రోజున తెలుగుదేశం పార్టీ హయాంలో, ఎంపీడీఓలను, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను వేశాం అధ్యక్షా. 7,500 మందిని ఒకే రోజున వేశాము. ఈ రోజున ఈ ముఖ్యమంత్రి గారు, వెయ్యి రూపాయల వేతనంతో ఇప్పటికే 25 వేల మంది ఆదర్శ రైతులను వేశారు. ఇంకొక 25 వేల మందిని వేస్తామని అంటున్నారు.

వాళ్లందరూ కూడా కాంగ్రెస్ నాయకులనా? కార్యకర్తలనా? వ్యవసాయం అంటే తెలియని వాళ్లను, పొలానికి పోనివాళ్లను, ఎక్కడెక్కడో బజార్లు తిరిగేవాళ్లను, ఎక్కడా భూమి లేని వాళ్లను ఆదర్శ రైతులని ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు అయినంత మాత్రాన వారు ఆదర్శ రైతులు కారా? అని మీరు మాట్లాడే పరిస్థితి వచ్చింది. ఇంత దారుణంగా మీరు బరితెగించి వీళ్లందరినీ వేస్తే ఏ విధంగా పని చేస్తారో మీరు ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరముంది. ఇలాంటి విషయాలు చూసినప్పుడు ఈ రోజున వ్యవసాయంలో చాలా సమస్యలు వచ్చాయి. దీనికి తోడుగా మంత్రులైతే 'ఆత్మహత్యలు చేసుకుంటారా, చేసుకోండి', అని ఒకాయన మాట్లాడడం, వ్యవసాయ శాఖ మంత్రి 'వ్యవసాయం ఒక జూదం' అని మాట్లాడడం. 'మద్యం ఖర్చు, బిర్యానీ ఖర్చు తగ్గిస్తే కెపాసిటర్లను పెట్టుకోవచ్చు' అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి మాట్లాడడం, 'ఆత్మహత్యలు చేసుకోవడం కూడా మానసిక రోగమే' అని పీసీసీ అధ్యక్షుడు మాట్లాడడం, 'వరి వేస్తే తల్లి రొమ్ము నుండి రక్తం తాగినట్లే' అని వ్యవసాయశాఖ మంత్రి మాట్లాడటం, మద్దతు ధర

లేని పంటలు వేస్తే రుణాలు ఇవ్వద్దని సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారే బ్యాంకర్స్‌కు ఆదేశాలు ఇవ్వడం, 'రైతులు సోమరిపోతులు' అని కేంద్ర జౌళిశాఖ మంత్రి మాట్లాడారు. ఇవన్నీ చూస్తే రైతుల పట్ల మీకు ఏ మాత్రం అభిమానం ఉందో అర్థమవుతుంది. ఇంకొకప్రక్క జయతీఘోష్ కమిషన్ వేశారు. 174 రికమెండేషన్‌లు ఇచ్చారు. కీలకమైన సిఫార్సులు ఇచ్చారని ఇదే హౌస్‌లో మీరు చెప్పారు. వాటిని మీరు ఎందుకు అమలుచేయలేదని అడుగుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్‌కు రిపోర్టు ఇచ్చానని వారే చెప్పారు. దానిని అమలు చేసే విషయం వేరే గానీ, కనీసం దానిని చదవలేదని వారే మాట్లాడే పరిస్థితి వచ్చింది. ఆత్మహత్యల మీద రామ్ చెన్నారెడ్డి కమిషన్ వేశారు. మామీద మీరు వేసిన ఆరోపణలు చూస్తే రెండు వేలు, మూడు వేల ఆత్మహత్యలు జరిగాయని ఆనాడు మీరు సోనియాగాంధీ గారిని తీసుకువచ్చి, లేని ఆత్మహత్యలు సృష్టించి అనంతపూర్‌లో పెద్ద సమస్య చేశారు. ఈ రోజున భారతదేశంలో ఎక్కువ ఆత్మహత్యలు ఆంధ్రప్రదేశ్‌లో జరిగాయి. ఈ రోజున నేను చెప్పడం కాదు. ఈ రోజున మీ గవర్నమెంట్ కేంద్రంలో ఉంది. ఇది 2006, నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో, మినిస్ట్రీ ఆఫ్ హోం ఎఫైర్స్ వారి నివేధిక. ఇందులో 2006లో ఏపీలో 2,604 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఇచ్చారు. దీనికి సమాధానం చెబుతారని అడుగుతున్నాను. ఈ రోజున దేశంలో మహారాష్ట్ర తరువాత ఎక్కువ ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. విదర్భ తరువాత ఆత్మహత్యలు ఎక్కువ ఇక్కడే మహారాష్ట్రలో, కేంద్రంలో, ఇక్కడా కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది. ఆత్మహత్యలు నివారించలేని మీరు ఇంకా ప్రభుత్వంలో ఉండడానికి అర్హులా అని అడుగుతున్నాను. రైతులు ఇబ్బందులలో ఉన్నారని ఎన్నికల ముందు చెప్పి, ఎన్నికలు అయిన తరువాత ఆత్మహత్యలు నివారించడంలో ఈ మూడు ప్రభుత్వాలు విఫలమయ్యాయనే మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఆనాడు స్వామినాథన్ కమిషన్‌ను వేశారు. స్వామినాథన్ గారు చాలా రికమండేషన్స్ ఇచ్చారు. వ్యవసాయం లాభసాటిగా లేదు, చాలా సమస్యలు వస్తున్నాయి, భవిష్యత్ ఈ విధంగా ఉంటే ఆహార భద్రతకు ముప్పు వస్తుంది కాబట్టి వ్యవసాయం చేస్తున్నప్పుడు వాళ్లు పెట్టిన పెట్టుబడి, కరువు వస్తే అందులో రిస్క్ ఫ్యాక్టర్ తీసుకొని అరవై శాతం అదనంగా ఇవ్వమన్నారు. 2006 అక్టోబర్‌లో ఆ రిపోర్టు ఇచ్చారు. ఇప్పుడు 2008లో ఉన్నాము. ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ అమలు చెయ్యలేదు? ఎందుకు ఊరికే ఉన్నారని అడుగుతున్నాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏమాత్రం మేలు చెయ్యలేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అప్పులలో ఉన్నారు, రుణాలు మాఫీ చెయ్యాలని గతంలో ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాలలో చెప్పారు. ఇటీవల ఢిల్లీకి వెళ్లినప్పుడు రుణాలు మాఫీ చెయ్యక్కరలేదని చెప్పారు. అయిదు వేల రూపాయలు సబ్సిడీ ఇస్తే సరిపోతుందని చెప్పారు. రైతులు అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా మీరు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం లేదు. గోధుమలకు ఆరోజు వెయ్యి రూపాయల మద్దతు ధర ఇచ్చారు. వరికి మాత్రం ఆరు వందల నలభై అయిదు రూపాయలిచ్చారు. మేము గట్టిగా పోరాడాము. రెండు

సార్లు వందరూపాయల బోనస్ ఇచ్చారు. మీరు వరి మద్దతుధరపై పోరాడతామన్నారు కానీ, ఎక్కడా పోరాడలేదు. ఇక్కడ మాట్లాడారు. ఢిల్లీకి వెళ్లి అక్కడ సరెండర్ అయ్యారు.

అధ్యక్షా, దీనిపైన రైతు గర్జన, ఏరువాక కార్యక్రమాలను పెట్టాము. దేశమంతా మేము ఆందోళన చేస్తున్నాము. రైతుల ఎజెండా మెయిన్ ఎజెండాగా పెట్టుకున్నాము. ఆ విధంగా ముందుకు వెళ్లగలుగుతున్నాము. మేము ప్రెస్టేజ్‌కి పోము. ఈ ప్రభుత్వం చెయ్యదనే ఉద్దేశ్యంతో, కేంద్రానికి వెళ్లి, ఎవరైతే ధరలు నిర్ణయిస్తారో ఆయనను కలిశాము. నేను రెండు మూడు సార్లు కేంద్ర మంత్రి శరత్‌పవార్‌కి ఉత్తరాలు రాస్తే ఆయన నాకు ఒక లెటర్ రాశారు. వరి ధాన్యానికి ఎక్కువ ఇవ్వలేము, బియ్యం ధర పెరుగుతుంది, వరికి, గోధుమకి పోలిక లేదని అన్నారు. వారు రాసిన లెటర్‌లో మొదటి పేరాగ్రాఫ్‌లో గోధుమకి, వరికి ముప్పై రూపాయల తేడా ఉందని రాశారు. లాస్ట్‌కి వచ్చేసరికి వరిని గోధుమలతో పోల్చకుండా, బియ్యాన్ని గోధుమలతో పోల్చి బియ్యానికి పదకొండు వందల రూపాయలు వస్తున్నాయి కాబట్టి, ఎలాగూ ఇంతకంటే ఎక్కువ ఇవ్వలేమని చెప్పారు. మీరు చెయ్యలేకపోయారు కాబట్టి కేంద్రంపై మేము ఒత్తిడి తీసుకొస్తాము. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరిగే వరకు ఈ ఉద్యమం ఆగదు. అది జరిగితీరుతుంది. అది ఇంకా ఎన్నో రోజులు పట్టదు. మీరు ఆ రోజు చెయ్యలేకపోయారు. అక్కడ సి.ఏ.సి.పి. చైర్మన్ ఉన్నారు. ఆయన సానుకూలంగా విని, మీరు చెప్పింది వాస్తవం, ఈ సమస్య ఉంటే భారతదేశంలో ఆహారధాన్యాల కొరత వస్తుంది, చాలా సమస్యలు వస్తాయి కాబట్టి మద్దతుధర పెంచాలని అన్నారు.

దేశంలో జనాభా 1.9 శాతం పెరుగుతుంటే, ఆహారధాన్యాల ఉత్పత్తి మాత్రం 1.8 శాతమే పెరుగుతోంది. 2001లో ఆహారధాన్యాల ఉత్పత్తి 211 మిలియన్ మెట్రిక్ టన్నులుంటే, 2007-08 సంవత్సరంలో కూడా అంతే ఉంది. నష్టం వస్తోందని, గిట్టుబాటుధర రావడం లేదని రైతు వ్యవసాయం వదిలేస్తున్నాడు. ఆ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. మన రాష్ట్రం అన్ని రాష్ట్రాల కంటే అధ్వానంగా ఉంది. కాంగ్రెస్ హయాంలో వ్యవసాయం చేసే రైతులు 4,500 మంది అదనంగా అప్పులోకి వెళ్తున్నారు. ఈ లెక్క నేను చెబుతుంది కాదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో మీ పార్టీ పరిపాలించే ప్రభుత్వం, లెక్కలన్నీ పార్లమెంట్‌కి ఇచ్చింది. ఇది వాస్తవం. ఒక పక్క రైతులకి గిట్టుబాటుధర లేకుండా ఉంటే, మరో పక్క ప్రభుత్వం నీటిపారుదల అంటోంది. నీటిపారుదల గురించి మొట్టమొదటిసారిగా గవర్నర్స్ అడ్రెస్‌లో 'నలభై అయిదు వేల కోట్ల రూపాయలతో, నలభై మూడు భారీ, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తాము. కొత్తగా అరవై అయిదు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తాము. ముప్పై అయిదు లక్షల ఎకరాలను స్థిరీకరిస్తాము. అదనంగా 2,700 మెగావాట్ల కరెంట్ ఇస్తాం' అని అన్నారు. రెండవ సంవత్సరం మళ్లీ గవర్నర్స్ అడ్రస్‌లో 8 ప్రాజెక్టులను రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తాము, మిగిలిన ప్రాజెక్టులను అయిదు సంవత్సరాలలో పూర్తి చేస్తామని అన్నారు. మూడవ సంవత్సరంలో, పాత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని 69 లక్షల ఎకరాల ఆయకట్టును 21 లక్షల ఎకరాలను స్థిరీకరిస్తామన్నారు. నిన్న మళ్లీ అదే మాట్లాడారు. నాలుగు సంవత్సరాలలో మీరు ఏమి చేశారు? ఇది జలయజ్ఞం కాదు. పూర్తిగా ధనయజ్ఞం. మీరు పూర్తిగా అవినీతిలో కూరుకుపోయారు. ఈ

విషయం నేను చెబుతున్నది కాదు. అందరూ చెబుతున్నారు. 46 వేల కోట్ల రూపాయలన్నారు. 46 వేల కోట్లు యాభై వేల కోట్ల రూపాయలు కావొచ్చు కాని లక్షా ముప్పై ఆరు వేల కోట్ల రూపాయలు కాదు. లక్షా ముప్పై ఆరు వేల కోట్ల రూపాయలకు ఎస్టిమేట్స్ ఇచ్చారు. కాంట్రాక్టర్ ఎంత పెంచితే దానిని ఆమోదించారు తప్ప ఏమీ చెయ్యలేకపోయారు.

అధ్యక్షా, దుమ్ముగూడెం, ప్రాణహిత చేవెళ్ల రెండు ప్రాజెక్టులను యాడ్ చేశారు. ఈ రెండు ప్రాజెక్టులను యాడ్ చేస్తే లక్షా యాభై అయిదు వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే పరిస్థితి ఉంది. ఇప్పుడు 2008వ సంవత్సరంలో ఉన్నాము. ఎన్నికలకు ఇంకా ఒక సంవత్సరం మాత్రమే ఉంది. అది కూడా ఒక వర్కింగ్ సీజనే! ఎన్ని ప్రాజెక్టులను కంప్లీట్ చేశారో ధైర్యంగా చెప్పే పరిస్థితి లేదు. 2001-02 సంవత్సరంలో పదహారు లక్షల యాభై వేల హెక్టార్లలో కెనాల్ ఇరిగేషన్ ఉంది. 2005-06 సంవత్సరంలో పదిహేను లక్షలా డెబ్భై అయిదు వేల హెక్టార్లకు తగ్గిపోయింది. దగ్గర దగ్గర లక్ష హెక్టార్లు జలయజ్ఞంలో తగ్గిపోయింది తప్ప అడిషనల్‌గా ఆయకట్టు రాలేదు. ఇది వాస్తవం. ఈ లెక్కలు మీరిచ్చిన ఫిగర్స్. తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి అన్ని ప్రాజెక్టులలో అవినీతి జరిగింది. ఎంతో దారుణంగా పేపర్లలో వచ్చాయి. అయినా లెక్క పెట్టడం లేదు. ఏదైనా అడిగితే ఎదురుదాడి చేస్తున్నారు.

జలయజ్ఞం ఫలితాలు ఇవ్వడంలేదు. అది ధనయజ్ఞంగా మారింది. జలయజ్ఞం ఫలితాలు రైతులకు రావడంలేదనేది వాస్తవం. రైతులకు, ప్రజలకు అప్పులు మిగిలాయి. ఎక్కడ చూసినా ప్రభుత్వం అవినీతిని పెంచిన విషయం వాస్తవం.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు గురించి ఇదే హౌస్‌లో చర్చించాము. నేను ఆ రోజు ముఖ్యమంత్రి గారికి చెప్పాను. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే ఇదే హౌస్‌లో సన్మానం చేస్తానని అన్నాను. ఇంటర్ స్టేట్ ప్రాబ్లమ్, రాష్ట్రంలోని సమస్యపైనా హెచ్చరించాను. ఆరోజు వినలేదు. పుష్కర, తాటిపూడి ప్రాజెక్టుల లిఫ్ట్ ఇరిగేషన్ జరుగుతుంటే, అవి పూర్తి చెయ్యకుండా పేరలల్‌గా కుడి కాలువ, ఎడమ కాలువ రెండూ తవ్వారు. గోదావరితో సమానంగా కాలువలు తవ్వారు. ఈ కాలువలు తవ్వకుండా ముందు ప్రాజెక్టులు కట్టండి అని చెప్పాను. కాంట్రాక్టర్స్ చెప్పిన పనులు చేశారు. ఎస్.ఆర్.ఎస్.పి. వరద కాలువ ఉంది. అక్కడ పెద్దఎత్తున అవినీతి జరిగింది. ఆ రోజు చెప్పినా కూడా లెక్క పెట్టకుండా దానిని పూర్తి చేసే పరిస్థితి తెచ్చారు.

ఈ విధంగా ఒకటి రెండు ప్రాజెక్టులు కాదు, చాలా ప్రాజెక్టుల్లో అవినీతి విచ్చలవిడిగా జరిగింది. ఆ విషయాన్ని తరువాత అవినీతిపైన మాట్లాడే సమయంలో చెపుతాను. ఆ విధంగా రాష్ట్రంలో మీరు చెప్పినట్లుగా జలయజ్ఞం ఫలితాలు ఇవ్వడంలేదు. అది ధనయజ్ఞంగా మారింది. జలయజ్ఞం ఫలితాలు రైతులకు రావడంలేదనేది వాస్తవం. రైతులకు, ప్రజలకు అప్పులు మిగిలాయి. ప్రభుత్వం అవినీతిని పెంచిన విషయం వాస్తవం. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పేదలందరి ఇళ్లకు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నాను. గృహావసరాలకు ఇరవై నాలుగు గంటల విద్యుత్ ఇస్తామన్నారు కానీ ఇచ్చిన పరిస్థితి లేదు. విద్యుత్ ఛార్జీలను 2000 సంవత్సరానికి ముందు ఉన్నట్లు రోల్

బ్యాక్ చేస్తామన్నారు. మరి చేశారా? అని అడుగుతున్నాను. పీపీఏలు సమీక్ష చేస్తామన్నారు. ఎందుకు చేయలేదు? మీరు వారితో లాలూచీ పడ్డారా? మీరు ఇచ్చిన హామీలను ఎందుకు నిలబెట్టుకోలేకపోయారో ప్రజలకు వివరించాల్సిన అవసరముంది. విద్యుత్ పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. అదనంగా విద్యుదుత్పత్తి చేయడంలేదు.

నాలుగు సంవత్సరాలు రిజర్వాయర్లు పూర్తిగా నిండాయి కానీ విద్యుత్ మాత్రం ఇవ్వలేకపోయారు. రాష్ట్ర ప్రజలకు కరెంటు విషయంలో మీరిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయారు. గ్రామాల్లో విద్యుత్ లైను ఫ్యూజు పోతే వేసే దిక్కు లేదు. లైన్‌మెన్ల పోస్టులు ఇరవై ఐదు వేలవరకు ఖాళీలున్నాయి. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జెన్‌కో తరఫున హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రాజెక్టు పెడతామని లేఖ రాసినా, వారే ప్రాజెక్టు స్థాపించుకున్నారు. కాబట్టి మీరు అవసరంలేదని లేఖ రాసిన పరిస్థితి వచ్చింది. జెన్‌కోకు ఉన్న అనుభవంతో ప్రాజెక్టు కాంపిటీషన్‌లో కాకుండా ప్రయారిటీ బేస్ చేసుకొని ఎందుకు క్యాన్సిల్ చేశారో చెప్పాలి. ఆ విషయంలో కూడా అనుమానాలున్నాయి. ఆ ఫైలు ఇప్పుడు ఎక్కడ ఉందో ముఖ్యమంత్రిగారు చెప్పాల్సిన అవసరముంది.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో వ్యవసాయం తరువాత పెద్దఎత్తున క్యాజువాలిటీస్ సంక్షేమంలో జరిగింది. రాష్ట్ర ఆదాయం ముప్పై వేల కోట్ల రూపాయలకు, కేంద్ర ప్రభుత్వ ఆదాయం మూడు లక్షల కోట్లకు పెరిగింది. రాష్ట్రంలో యాభై రెండు శాతం ప్రజలు వెనుకబడిన తరగతులకు చెందినవారున్నారు. కానీ వారికి బడ్జెట్‌లో కేటాయించింది, ఖర్చు పెట్టింది కేవలం .5 శాతం మాత్రమే. వెనుకబడిన తరగతులకు చెందిన ఎనిమిది లక్షలమంది పిల్లలు చదువుకుంటుంటే వారికి ఫీజులు కూడా ఇవ్వకపోవడంతో చివర్లో వారు రక్తాన్ని అమ్మి పరీక్ష ఫీజులు కట్టే పరిస్థితి వచ్చిందంటే ఎంత దారుణమో ఆలోచించుకోవాలి. కాగ్ అక్షింతలు వేసినా, జాతీయ మానవ హక్కుల సంఘం హెచ్చరించినా పట్టించుకోలేదు. హాస్టళ్లలో ఉంటున్న 312 మంది పిల్లలు చనిపోయారు. 2003-04 సంవత్సరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపుల్లో 2.51 శాతం అనగా 270 కోట్ల రూపాయలు కేటాయిస్తే, మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2006-07లో 216 కోట్లకు తగ్గించడంతో బడ్జెట్‌లో 1.21 శాతానికి కేటాయింపు తగ్గిపోయింది. అంతేకాకుండా బీసీ విద్యార్థులకు స్కూల్ ఫీజులు కూడా సరిగా ఇవ్వడంలేదు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వకుండా వారిని ఇబ్బందులు పెడుతున్నారు. మొదటి సంవత్సరం 2.5 లక్షల మంది బీసీల పిల్లలకు, రెండో సంవత్సరం 5 లక్షలమంది పిల్లలకు స్కాలర్‌షిప్స్ ఇవ్వలేదు. డైట్ ఛార్జీలు కోతపెట్టారు.

కులవృత్తులను, చేతి వృత్తులను పూర్తిగా నిర్వీర్యం చేసినందున వారు ఇబ్బందులు పడుతున్నారు. చేనేత కార్మికులు, గీత కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కార్పొరేషన్‌కు తెలుగుదేశం హయాంలో 110 కోట్ల రూపాయలు ఖర్చు

పెడితే, మీరు గత మూడు సంవత్సరాల కాలంలో కేవలం పదిహేడు కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. వెనుకబడిన తరగతుల గురించి సభలో మాట్లాడుతుంటే ముఖ్యమంత్రిగారు లేచి వెళ్ళిపోయారు. వెనుకబడిన తరగతులకు అన్యాయం చేస్తున్నారని మేం ప్రస్తావిస్తుంటే భరించలేకనే వెళ్లిపోయారు.

తెలుగుదేశం పార్టీ నుంచి చాలా స్పష్టంగా ఆరోపణ చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన తరగతులను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా కక్షతో అణగదొక్కుతున్నది. నాలుగు సంవత్సరాలలో బీసీలకు ఇచ్చిన పదవులు, బడ్జెట్ కేటాయింపులు చూసినా మేం చేసిన ఆరోపణ పూర్తిగా నిరూపణ అవుతుంది. ఇందులో ఏమాత్రం అనుమానం లేదు. కావున మరొకసారి నా మాటలకు కట్టుబడి ఉన్నాను. ప్రభుత్వం నుంచి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. మొట్టమొదటిసారిగా వెనుకబడిన తరగతులకు చెందిన 93 కులాలలో బీసీ గర్జన సభపెట్టాం. ఆ సభతో ప్రభుత్వంపై బీసీల్లో ఉన్న ఆక్రోశం, బాధ, కోపం తెలిసింది. దానికి కారణం ఈ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రపంచీకరణ విధానం. దాని వల్ల వారి కులవృత్తులు పూర్తిగా దెబ్బతిన్నాయి, చేతివృత్తులు ఆదరణకు నోచుకోలేకపోయాయి. ప్రభుత్వాలకు పెరిగిన ఆదాయాన్ని ఎక్కడ ఖర్చు పెడుతున్నారో తెలియడంలేదు. రైతులకు ఖర్చుపెట్టడంలేదు, వెనుకబడిన తరగతులవారికి ఖర్చు పెట్టడం లేదు. సంక్షేమ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. 2004వ సంవత్సరంలో సునామీ వచ్చినపుడు రాష్ట్రంలో 107 మంది చనిపోయారు. కేంద్రం నుంచి 317 కోట్ల రూపాయల సహాయం అందింది. ఇప్పటివరకు కేంద్రానికి ఇందుకు సంబంధించిన లెక్కలు సమర్పించలేదు. మత్స్యకారులను పూర్తిగా నిరాదరణకు గురిచేశారు. గీత కార్మికుల విషయానికొస్తే, ప్రభుత్వానికి దేవేందర్ గౌడ్‌గారు జ్ఞాపకం వస్తారు. గీత కార్మికులను పూర్తిగా అన్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు వెళుతోంది. 767 జీవో ఎందుకు విడుదలచేశారని అడుగుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మద్య నిషేధం ఉన్నా కూడా కల్లు మీద ఎక్కడా నిషేధం పెట్టలేదు. 767 జీవో ద్వారా సొసైటీలను రద్దు చేస్తూ చేసిన పరిస్థితి ఎక్కడా లేదు. గీత కార్మికులను చూసినపుడు ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీకి అంత కక్ష ఎందుకు? హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు యాభై కిలోమీటర్ల పరిధిలో 147 కల్లు సొసైటీలను ఎందుకు రద్దుచేశారు? 1,100 కల్లు దుకాణాలను పూర్తిగా రద్దుచేసి వారి పొట్టకొట్టారు. దానితో నగరం, చుట్టుప్రక్కల ప్రాంతంలో 24 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్రం మొత్తంమీద 159 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రొహిబిషన్ పెట్టినప్పుడు కూడా గీత కార్మికుల కోసం సొసైటీలను రద్దు చేయలేదు, ఇది వాస్తవం రికార్డు ఉంది ఒకసారి చూసుకోండి. 5 సంవత్సరములకు ఒకసారి రెన్యువల్స్ మేమే చేశాం. భవిష్యత్తులో కల్లును ఎక్సైజ్ నుంచి కూడా తీసివేస్తామని చెప్పాం, **that is our commitment.** కల్లు గీత కార్మికులు ఎంత ఆందోళన చేసినా కాంగ్రెస్ పార్టీ ఏమాత్రం పట్టించుకోలేదు. 2007-08 సంవత్సరంలో ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన ఎక్స్‌గ్రేషియా రూ.2,50,000/-అనగా ఒక్కొక్క వ్యక్తికి రెండు లక్షల

రూపాయలు ఇస్తామని చెప్పి సంవత్సరం మొత్తం ఇచ్చింది రూ.2,50,000/-. వ్యవసాయ కార్మికుల తరువాత చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారని, చనిపోయిన వారందరికీ రైతులతో సమానంగా రూ.1,50,000/- ఎక్స్‌గ్రేషియా ఇస్తామని, యాభై వేల మందికి వృద్ధాప్య పింఛన్లు ఇస్తామని ఎన్నెన్నో చెప్పారు. రోశయ్య గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేశారు. ఆయన నేతృత్వంలోని కమిటీ 35 సిఫారసులతో రూ.300 కోట్లు ఖర్చు అవుతుందని ఒక రిపోర్టు ఇచ్చింది. కానీ, ఒక్క పైసా కూడా ఇవ్వలేదు.

ఆ రిపోర్టు ఎక్కడుంది? ఎందుకు అమలు చేయలేదు? అని నేను అడుగుతున్నాను. మీ నిర్వాకంతో రాష్ట్రంలో 517 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆకలి చావులతో చనిపోయారు. రాష్ట్ర ఆదాయం 30 వేల కోట్లు పెరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి గారు రాత్రికి రాత్రే కొన్ని వందల మందిని కోటీశ్వరులను చేస్తున్నారు. రాత్రికి రాత్రి రూ.359 కోట్లు అనుచితంగా కాంట్రాక్టరుకి దోచి పెట్టారని ఎల్లంపల్లి మీద కాగ్ రిపోర్టు ఇచ్చింది, లోకాయుక్త కూడా రిపోర్టు ఇచ్చింది, ఈ విషయం మేము అసెంబ్లీలో ప్రశ్నించాం, ఆ డబ్బుని రికవరీ చేయమన్నాం, ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ రూ.359 కోట్లు తీసుకొని ఉంటే ఆ డబ్బులతో ఈ చేనేత కార్మికులకు ప్యాకేజీ ఇచ్చి ఉంటే ఇప్పుడు చేనేత కార్మికులకు ఈ సమస్య ఉండేదా? అని నేను అడుగుతున్నాను. ఆ విషయాన్ని చెప్పమని అడుగుతున్నాను.

ఈ రోజు ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించాలి, కోటీశ్వరులను ఇంకా కోటీశ్వరులుగా చేయడానికి ఉన్న ఉత్సాహం, పేద వారి మీద లేదనడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. ఆప్కో కూడా నష్టాలతో నడుస్తున్నది, దాన్ని కూడా ప్రభుత్వం ఆదుకునే పరిస్థితిలో లేదు. గొర్రెల కాపర్ల విషయానికొస్తే, 70 వేల కుటుంబాలకు చెందిన 14 లక్షల గొర్రెలు చనిపోయి, రూ.240 కోట్లు నష్టం వస్తే, ఒక్క పైసా కూడా ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. స్వర్ణకారుల విషయానికి వస్తే, ఒక వైపు రెడీమేడ్ ఆభరణాలు వచ్చి వారు బాధపడ్తున్న సమయంలో, దొంగ బంగారం తెచ్చారని పోలీస్ కేసులు పెట్టి వారిని వేధిస్తున్నారు. ఫిబ్రవరి 8వ తారీఖున హిందూపూర్ పోలీసులు పెట్టిన బాధలు భరించలేక 'నురాల్' అనే స్వర్ణకారుడు, పోలీసుల కళ్లెదుటే సైనైడ్ తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఈ విషయాన్ని ఎన్నోసార్లు చెప్పాం, మహాసభ ద్వారా చెప్పాం, మీకు చీమ కుట్టినట్లు కూడా లేదు. నేను అడుగుతున్నాను, కోటీశ్వరులు ఎంత మంది ఏమేమి చేస్తున్నారో మీరు చూస్తున్నారు, కానీ మీ ప్రతాపం నిరుపేదలపైన తప్ప ఇంకొకటి కనబడడం లేదు. ఇప్పటికి నాలుగు సంవత్సరాల్లో 50 మంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీకు ఎప్పుడన్నా వినబడిందా? మీకు అర్థమైందా? అర్థమైతే ఏమి చేశారో మీరే ఆలోచించవలసిన అవసరం ఉంది. వడ్రంగి కార్మికులు ప్రపంచీకరణ వల్ల పూర్తిగా దెబ్బతిన్నారు. ఈ ప్రపంచీకరణలో చైనా నుంచి ఫర్నిచర్ వస్తున్నది, దుబాయ్ నుంచి వస్తున్నది, వారికి ఉపాధి పోయింది, కానీ ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. ఈనాడు చేతిఉత్పత్తులు గానీ కులవృత్తులు గానీ, పూర్తిగా దెబ్బతినడానికి ప్రధానమైన కారణం వారు ఆ పని తప్ప వేరే పని చేయలేరు, వంశపారంపర్యంగా వచ్చింది,

చేతివృత్తులు తప్ప వేరే పని చేయలేరు. అలాంటి వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది, ప్రభుత్వం ఏమాత్రం వారిని పట్టించుకోకుండా గాలికి వదలి వేసే పరిస్థితి వచ్చింది. కమ్మరి వృత్తి అలాగే ఉంది, శిల్పులు అలాగే ఉన్నారు, కంచెర్లు అట్లాగే ఉన్నారు. వీరందరి పరిస్థితి ఇట్లా ఉండగా, భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వృత్తిదార్లపైన సర్వీస్ ట్యాక్సులు వేశారు. సెలూన్లు, లాండ్రీలపైన కూడా సర్వీస్ ట్యాక్సులు వేసే పరిస్థితి వచ్చింది. ప్రతి సేవ పైన ట్యాక్సువేసే పరిస్థితి వచ్చింది. ఈ విషయాలను ప్రభుత్వం ఏ విధంగా సమర్థించుకుంటుందో చెప్పాల్సిన అవసరం ఉందని నేను ఈ సభలో అడుగుతున్నాను.

92 కులాలు, 52 శాతం మంది ప్రజలు వెనుకబడిన వర్గానికి చెందిన వారు ఉన్నారు. వీరు చేతి వృత్తులు, కుల వృత్తులపైన ఆధారపడ్డారు. వీరికి ఎంత బడ్జెట్ కేటాయించారు? ఏ విధంగా వారిని ఆదుకున్నారు? ఇదే సభలో రాజీవ్ అభ్యుదయ ప్రవేశపెట్టారు. నిన్న సభలో కూడా మీరు వీరి కోసం రూ.1,300 కోట్లు ఖర్చు పెడతామని సమాధానం చెప్పారు. 5 సంవత్సరాలలో ఖర్చు పెడతామని చెప్పి, 2005-06లో బడ్జెట్ కేటాయించింది రూ.5 కోట్లు, ఖర్చు పెట్టింది రూ.5 కోట్లు, 2006-07లో కేటాయించింది రూ.5 కోట్లు ఖర్చు పెట్టింది రూ.2.50 కోట్లు, 2007-08లో బడ్జెట్ కేటాయించింది రూ.10 కోట్లు కాగా ఖర్చు పెట్టింది రూ.7.50 కోట్లు మొత్తం కలిపి ఈ మూడు సంవత్సరాల్లో ఖర్చు పెట్టింది రూ.15 కోట్లు ఇది మీరు చెప్పిన సమాధానమే. మూడు సంవత్సరాల్లో ఈ విధంగా ఖర్చు పెడితే, రూ.1,300 కోట్లు ఖర్చు పెట్టటానికి కనీసం 300 సంవత్సరాలు పడుతుంది. అంటే మరో 300 సంవత్సరాలు వారు ఇలాగే బాధపడితే అప్పటికి మీరు చేస్తారు తప్ప ఇంకొకటి కనబడడం లేదు. దీనికి సమాధానం చెప్పవలసిన నైతిక బాధ్యత మీ మీద ఉందని నేను తెలియజేస్తున్నాను. పెట్టిన ఈ ఖర్చు కూడా మునిసిపల్ ఎన్నికల కోసం పట్టణ ప్రాంతాల్లో పెట్టారు తప్ప గ్రామీణ ప్రాంతాల్లో కానే కాదు.

జీఓ నెం.23 తీసుకువచ్చి చాలా కులాల్ని అనగా గౌడ, పద్మశాలి, మున్నూరుకాపు, ముదిరాజ్ కులాల్ని తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఓపెన్ పెట్టారు. దాని మీద తెలుగుదేశం పార్టీ రీసెర్చ్ చేసింది, దాని మీద ప్రభుత్వం మాట్లాడకుండా పెండింగ్‌లో పెట్టే పరిస్థితికి వచ్చింది. ఈ విధంగా చూస్తే సామాన్యుడికి మీరు న్యాయం చేశారా? అని నేను ప్రశ్నిస్తున్నాను, కేంద్రంలో 8 మంది మంత్రులు ఉన్నారు. కానీ ఒక్క వెనుకబడిన తరగతికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వలేకపోయారు, ఎందుకు ఇవ్వలేక పోయారు? అని నేను అడుగుతున్నాను. ఇది నిర్లక్ష్యం కాదా? అని నేను అడుగుతున్నాను. రాజ్యాంగ పరంగా చాలా పదవులు వచ్చాయి, ముఖ్యమంత్రి, స్పీకర్, హ్యూమన్ రైట్స్ కమిషన్, లోకాయుక్త, అడ్వొకేట్ జనరల్, పంచాయతీరాజ్ కమిషనర్ అనగా ఎన్నికల అధికారి, సర్వీస్ కమిషన్ వంటి చాలా పదవులు ఉన్నాయి, ఈ పదవులివ్వటానికి వెనుకబడిన తరగతికి చెందిన వారు ఒక్కరు కూడా మీకు కనబడలేదా? ఈ ముఖ్యమంత్రిగారు గానీ ఈ ప్రభుత్వం గానీ ఎందుకు ఇవ్వలేదు? అని నేను అడుగుతున్నాను. అంటే వెనుకబడిన వర్గాలంటే మీకు లెక్కలేనితనం లేదా వారి మీద కక్ష ఉండబట్టే అణగదొక్కే వైఖరిని అవలంబిస్తున్నారు. రాజకీయంగా పదవులు ఇవ్వరు, ఆర్థికంగా

వారిని పైకి రానివ్వరు, సామాన్యంగా ఎదగనీయకుండా అన్నివిధాలుగా మీరు అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా దారుణమైన పరిస్థితి. దీన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది, గర్హిస్తున్నది, దీన్ని ప్రభుత్వం అర్థంచేసుకోవలసిన పరిస్థితి ఉంది.

వెనుకబడిన తరగతులకు చెందిన వారు మాట్లాడలేకపోవచ్చు, వారికి నోరు లేకపోవచ్చు, మీ ఇష్ట ప్రకారం చేస్తే తప్పకుండా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అనుభవించాల్సిన పరిస్థితి వస్తుంది. ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే అధ్యక్షా, చాలా మొండిగా ప్రవర్తిస్తున్నారు. ఈ శాసనసభలో మేము చాలాసార్లు చెప్పాము. మేము ముఖ్యమంత్రిగారిని అడిగేది ఏమిటంటే మీరు ఇందూ ప్రాజెక్టుకు ఎన్ని వందల ఎకరాలు ఇచ్చారు? అని అడుగుతున్నాను, కూకట్‌పల్లిలో 50 ఎకరాలు ఇచ్చారు, 200 ఎకరాలు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వద్ద ఇచ్చారు, ఇంకొక దగ్గర 100 ఎకరాలు ఇచ్చారు, 350 ఎకరాలు ఇళ్లు కట్టడానికి, వ్యాపారం చేయడానికి ఇచ్చారు. ఎకరా విలువ రూ.20 కోట్లు, రూ.30 కోట్లు ఉంది, మొన్నే మీరు (ప్రభుత్వం) అమ్మారు, ఒక ఎకరా రూ.22 కోట్లు, రూ.23 కోట్లకు అమ్మారు, 15 ఎకరాలు రూ.330 కోట్లకు అమ్మారు. ఈ లెక్కన చూస్తే నాలుగు, అయిదు వేల కోట్లు అవుతుంది. ఆ నాలుగు, అయిదు వేల కోట్లు ఒక్క వ్యక్తికి ఇచ్చిన డబ్బుని వెనుకబడిన వర్గాలపైన పెట్టి ఉంటే మొత్తం కమ్యూనిటీ బాగుపడేది, వారి జీవితాలు మెరుగుపడేవి. ఆత్మహత్యలు జరిగేవి కావు, చాలా సమస్యలు పరిష్కారం అయ్యేవి. మీరు ఆ ప్రాపర్టీని విపక్షానికి అప్పగించండి. మూడు వేల కోట్ల రూపాయలు ఇప్పుడే ప్రభుత్వానికి ఇప్పిస్తాము అని నేను మీకు తెలియజేస్తున్నాను. అదీ ఒక కంపెనీకి ఇచ్చిన ప్రాపర్టీని.

ఇదంతా నేను ఆవేదనతో, బాధతో చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు పేదల పట్ల వివక్ష చూపిస్తున్నారు, కక్ష చూపిస్తున్నారు. డబ్బులు ఉన్న వారికి మాత్రం సేవ చేస్తున్నారు, ఇది మంచిది కాదనే నేను బాధతో చెప్పాను తప్ప, ఇంకొకటి కాదని తెలియజేస్తున్నాను. గంగవరంలో ఆ రోజు వీళ్లు ఉద్యమిస్తే, మత్స్యకారులపై లాఠీచార్జీ చేసి పోలీసు కాల్పులు చేస్తే ఒకరు చనిపోయారు. చేనేత రిజర్వేషన్‌పైన ఉద్యమిస్తే, వాళ్లపైన లాఠీచార్జ్ చేసే పరిస్థితి వచ్చింది. గొర్రెలు చనిపోయాయని వారు నష్టపరిహారం అడిగితే, వాళ్ల మీద లాఠీచార్జ్ చేసే పరిస్థితి వచ్చింది. 762 జి.ఓ.ను రద్దుచేయమని గీతకార్మికులు రోడ్డుపైకి వస్తే అక్కడా వాళ్ల మీద కేసులు పెట్టే పరిస్థితి వచ్చింది. ఈ విధంగా ఆలోచిస్తే అధ్యక్షా, వెనుకబడిన వర్గాల వారిని పూర్తిగా అణగద్రొక్కారే తప్ప ఇంకొకటి కాదు. ఈ విషయంలో ఇప్పటికైనా సరే, కాంగ్రెస్ పార్టీలో చాలా మంది పెద్దలు ఉన్నారు. మీరు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది, ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. 4 సంవత్సరాలు అయ్యింది, 5వ సంవత్సరం ఎన్నికల సందర్భంగా ఈ రోజు మీరు ఇవన్నీ ఆలోచించుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉంది అని కూడా నేను వారికి తెలియజేస్తున్నాను.

ఈరోజు షెడ్యూల్డ్ కులాలకు రాజ్యాంగపరంగా కొన్ని హక్కులు ఉన్నాయి. ఈ రోజు మనకు సబ్‌ప్లాన్ ఉంది. 16.6 శాతం షెడ్యూల్డ్ కులాలకు ఖర్చు పెట్టాలని, సుమారు 6.6 శాతం దగ్గర దగ్గర ఎవరైతే గిరిజనులు ఉన్నారో వారికి ఖర్చు పెట్టాలని చాలా స్పష్టంగా ఉంది. మేము

ఎన్నోసార్లు చెప్పాము. ఈరోజు మీరు చూస్తే అధ్యక్షా, 2003-2004లో రూ.829 కోట్లు ఖర్చు పెడితే, అక్కడ నుంచి తగ్గుతూ వచ్చింది. ఎస్.టి.ల కోసం మీరు కేటాయించిన బడ్జెట్ చూస్తే 2004-2005లో రూ.744 కోట్లు కేటాయించి, నేటికి దానిని రూ.116 కోట్లకు తగ్గించారు. 2005-2006లో రూ.612 కోట్లు పెడితే, అది రూ.407 కోట్లకు తగ్గిపోయింది. 2006-2007లో రూ.962 కోట్లు కేటాయించి, రూ.590 కోట్లు ఖర్చు పెట్టకుండా చేశారు. ఈ సంవత్సరం రూ.1,719 కోట్లు పెట్టి, కేవలం రూ.680 కోట్లు ఇప్పటికి ఖర్చు పెట్టే పరిస్థితి వచ్చింది. మీరు బడ్జెట్‌లో పెట్టేది ఒక ఫిగరు, అదీ తక్కువ పెట్టారు. నేను అందుకనే అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం పేదవాళ్ల వ్యతిరేక ప్రభుత్వం, రైతు వ్యతిరేక ప్రభుత్వం. కోటీశ్వరులను మాత్రం ఇంకా కోటీశ్వరులను చేయడానికి ఉండే ఉత్సాహం, ఈ పేద వాళ్లకు సాయం చేయడానికి వీలు లేకుండా పోయింది. ఈ ఫిగరు నేను చెప్పినది కాదు. మీరు ఇచ్చిన ఫిగరు, మీరు పెట్టిన బడ్జెట్. దానికి ఏం సమాధానం చెబుతారో, ఈ ముఖ్యమంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది.

ఇంకొకపక్క గిరిజనులు. రాజ్యాంగంలో వారికి కొన్ని హక్కులు ఉన్నాయి. వాటిని మనం పరిరక్షించవలసిన అవసరం ఉంది. ఎక్కడో అడవుల్లో చాలా పేదరికంలో మగ్గుతూ ఉంటారు. అలాంటి వారి బడ్జెట్‌కు కూడా మీరు కోతపెట్టారంటే, మీ ప్రభుత్వాన్ని ఏవిధంగా సమర్థించాలి, ఈ గవర్నరు ప్రసంగాన్ని ఏవిధంగా ఆమోదించాలో మీరే ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. 2005-2006లో రూ.471 కోట్లు పెట్టి, తరువాత రూ.161 కోట్లు కోత పెట్టారు. 2006-2007లో రూ.544 కోట్లు పెట్టి, రూ.111 కోట్లు కోత పెట్టారు. ఈవిధంగా ఆలోచిస్తే, షెడ్యూల్డ్ కులాలకు కోత పెట్టడం, గిరిజనులకు కోత పెట్టడం, ఇదే అసెంబ్లీలో కూడా మేమంతా ఈ సబ్‌ప్లాన్ కోసం పెద్దఎత్తున పోరాడితే, విధి లేని పరిస్థితిలో ఆ సబ్‌ప్లాన్ కోసం ఒక జి.ఓ. ఇవ్వడం, కాని మళ్లా అది కూడా అమలుచేయకపోవడం, నోడల్ ఏజెన్సీ సబ్‌ప్లాన్ కోసం మేము పోరాడితే, అది ఇచ్చి, అది కూడా అమలుచేసే పరిస్థితి లేదు. అధ్యక్షా, కాగ్ వారు 2006-2007లో చాలా తీవ్రంగా వ్యాఖ్యలు చేశారు. దళితుల్లో, గిరిజనుల్లో ప్రతిభను ప్రోత్సహించడానికి ఇచ్చిన నిధులను పూర్తిగా ఖర్చు పెట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని, ఈరోజు మొత్తం ప్రభుత్వ పథకాలు ఏవిధంగా అమలు చేస్తున్నాయనే విషయంలో పూర్తిగా సర్వే చేయలేదని, ఎవరేమి చేస్తున్నారు? ఎవరికి నిధులు వస్తున్నాయి? సరిగ్గా తెలియదని, ఇవన్నీ కూడా ప్రభుత్వం మార్చుకోవాలని చెప్పి చాలా స్పష్టంగా చెప్పారు. పేద పిల్లలు ఉండే హాస్టల్స్‌లో కనీస సదుపాయాలు లేవని, స్కాలర్‌షిప్‌లు దారిమళ్లాయని, బుక్ బ్యాంక్ స్కీము కింద కూడా 2006-2007లో ఒక్కరికి కూడా ఇవ్వలేదని చెప్పారు. దీనికి అదనంగా, ఈరోజు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.

మీరు షెడ్యూల్డ్ కులాల పట్ల ఏవిధంగా వ్యతిరేకులుగా ఉన్నారనే దానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇంటర్మీడియట్‌లో, ప్లస్ టూలో 60 శాతం మార్కులు వస్తేనే తప్ప స్కాలర్‌షిప్‌లు ఇవ్వమని అంటున్నారు. నేను ఇది సబబా అని అడుగుతున్నాను. ఆ రోజు తెలుగుదేశం పార్టీ

అధికారంలో ఉన్నప్పుడు, ఇంజనీరింగ్ కాలేజీల్లో మినిమమ్ కటాఫ్ మార్కులు ఉంటే, అది కరెక్ట్ కాదు, రిజర్వేషన్ కలిగిన వారు ఎంతమందికి కావాల్సి ఉన్నాకూడా, ఏమాత్రం కటాఫ్ మార్కులు లేకుండా పూర్తిగా అకామడేట్ చేయమని ఆ రోజు ఆదేశాలు ఇచ్చాము. ఈరోజు మిమ్మల్ని చూస్తూ ఉంటే, చాలా దారుణంగా మీరు ఇవన్నీ చేశారు. దీనివల్ల 3 లక్షల మంది ఎస్.సి., ఎస్.టి. పిల్లలు వృత్తి విద్యకు దూరమయ్యే పరిస్థితి వస్తుంది. ఈరోజు 60శాతం మెరిట్ వారికి వస్తే మీరు స్కాలర్‌షిప్‌లు ఇవ్వక్కర్లేదు, వారే చదువుకోగలుగుతారు. కానీ పేద పిల్లల్లో సరియైన అవకాశాలు లేక, చదువుకోవాలనే కోరికతో బాధపడుతున్నారు కాబట్టి మీరు స్కాలర్‌షిప్పులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. దీన్ని కూడా నిర్లక్ష్యం చేసే పరిస్థితి వచ్చింది. అదేమాదిరిగా మెస్ ఛార్జీలు చూస్తే, ఈ రోజు 300 శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి, మీరు పెంచింది ముప్పై శాతం కూడా పెంచలేదు. మీరు ఒకప్రక్క కాన్సెప్ట్ స్కూల్స్ పెడతామంటున్నారు. ఎవరికోసం కాన్సెప్ట్ స్కూల్స్ పెడతామంటున్నారు అని అడుగుతున్నాను. ఈరోజు స్కూళ్లలో టీచర్లు లేరు, మీ హాస్టల్స్‌లో బాత్రూములు లేవు, కిటికీలు లేవు, చాలీచాలని తిండి, కడకు కప్పుకోవడానికి చలికాలంలో దుప్పట్లు కూడా ఇవ్వలేని మీరు ఈ రోజు వాళ్లకందరికీ ఏదేదో చేస్తామంటారు. ఏవిధంగా దీనిని సమర్థించుకుంటారు. మీరు ఎన్నోసార్లు చెప్పారు. 360 సమీకృత వసతి గృహాలను నిర్మిస్తామని చెప్పారు. ఏ ఒక్కటైనా మీరు ఇచ్చారా అని అడుగుతున్నాను. స్టడీ సర్కిల్స్ పోయినాయి, గొప్పగా పెట్టారు 4 సంవత్సరాలు. పేద వారికి ఇళ్లు నిర్మిస్తామని మీరు రూ.1,000 కోట్లు కేటాయించి, అందులో కేవలం రూ.190 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు.

సంవత్సరం, సంవత్సరం మీ హాస్టల్స్‌లో పిల్లలు తగ్గిపోయే పరిస్థితి వచ్చింది. మీ ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎందుకు తగ్గిపోతున్నారు? ఎందుకు ఈ హాస్టల్స్‌కు పిల్లలు రావడం లేదో మనం ఒకసారి ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది.

అంటే 20 శాతం కూడా మీరు ఖర్చు పెట్టలేదు. ఏవిధంగా మీరు పని చేస్తున్నారో అనేదానికి ఇది ఒక ఉదాహరణ. ఇంకొకపక్క అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.90 కోట్లు కేంద్రం నుంచి నిధులు వస్తే, కేవలం రూ.30 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు, అది కూడా వేరే విధంగా డైవర్ట్ చేసే పరిస్థితి వచ్చింది. ఇంకొకపక్క రెండు శాతం కమిషన్‌కు కక్కుర్తిపడి, రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ గ్యారంటీ ఇవ్వకుండా ఎన్.ఎస్.ఎఫ్.డి.సి. నుంచి రూ.75 కోట్లు డబ్బులు రాకుండా పోయే పరిస్థితి వచ్చింది. ఈ రోజు మీరు హాస్టల్స్ చూశారు. సంవత్సరం, సంవత్సరం ప్రభుత్వ హాస్టల్స్‌లో పిల్లలు తగ్గిపోయే పరిస్థితి వచ్చింది. మీ ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎందుకు తగ్గిపోతున్నారు? ఎందుకు ఈ హాస్టల్స్‌కు పిల్లలు రావడం లేదో మనం ఒకసారి ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది.

ఆవిధంగా ఎక్కడికక్కడ చూస్తూ ఉంటే 2003-2004లో 2,73,933 మంది ఈ వెల్ఫేర్ హాస్టల్స్‌లో పిల్లలు ఉంటే, అది ఇప్పుడు 2,47,182కు తగ్గిపోయింది. అంటే చదువుకునే పిల్లలు లేరా? లేక మీరు పెట్టే తిండి భరించలేక, అక్కడ ఉండే పరిస్థితులు ఏమాత్రం నచ్చక పిల్లలు పారిపోయే పరిస్థితి వచ్చిందా? స్కూళ్లలో ఉండే పరిస్థితి లేదు, హాస్టల్స్‌లో ఉండే పరిస్థితి లేదు.

ఈరోజు ఇవన్నీ చూసిన తరువాత అధ్యక్షా, నేను అడుగుతున్నాను ఈ మధ్య పేపర్‌లో చూశాను ముఖ్యమంత్రిగారి ఇంటికైతే ఒక బాత్రూంకు రూ.2 కోట్లు ఖర్చు పెట్టుకున్నారని. పర్వాలేదు, ఆయన ఇల్లైతే ఇంద్రభవనమే కట్టుకున్నారు, బాధ లేదు. పది కోట్లు, పన్నెండు కోట్లు పెట్టారు. రికార్డింగ్ థియేటర్‌కు కూడా ఇంకొక పది కోట్లు ఖర్చు పెట్టారు. కానీ పేద పిల్లలు ఉండే హాస్టల్స్‌కు మాత్రం ఒక కిటికీ లేకపోతేనో, బాత్రూం లేకపోతేనో దాని మీద మీకెవ్వరికీ శ్రద్ధ లేదు. దీన్ని మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది.

ఈరోజు ఆ విషయంలో నేను అడుగుతున్నాను. ఎస్.సి., ఎస్.టి. నిధులు మళ్లించారని, ఎస్.సి., ఎస్.టి. ఆఫీసర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ వాళ్లంతా కూడా అనలైజ్ చేసి రూ.1,700 కోట్లు 2006-2007కు పెట్టారని, కానీ అందులో ఖర్చు పెట్టింది మాత్రం రూ.800 కోట్లు మాత్రమేనని వాళ్లే మీకు చెప్పే పరిస్థితి వచ్చింది. ఇది చెప్పింది ఎవరో కాదు, చదువుకున్న అధికారులు అందరూ మీ ప్రభుత్వాన్ని తప్పు పట్టే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ చూసిన తరువాత చాలా వరకు కాగ్ వాళ్లు కూడా మీకు చురకలు వేశారు. చాలా స్పష్టంగా చెప్పారు. సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయి, దళితులు, గిరిజనులు ఎంతమంది చదువుకున్నారో లెక్కలు కూడా లేవు. 6 జిల్లాల్లో 137 ఎస్.సి., 47 ఎస్.టి. హాస్టళ్లు పరిమితికి మించి విద్యార్థులతో నిండిపోయాయి. విద్యార్థులకు 8 గదులు ఉండాల్సి ఉంటే కేవలం ఒకే గది ఉంది. 60 ఎస్.సి., 7 ఎస్.టి. హాస్టళ్లలో స్నానాల గదులు, మరుగుదొడ్లు లేవని చెప్పారు.

ఈ విధంగా మీరు చూసుకుంటూ పోతే మహబూబ్‌నగర్ జిల్లా, వనపర్తిలో 380 మంది విద్యార్థులు ఉంటే కేవలం 4 బాత్రూంలు ఉన్నాయి. ఆ నాలుగు బాత్రూములో ఏవిధంగా స్నానాలు చేస్తారు, అది కూడా మనం ఊహించుకోవాల్సిన అవసరం ఉంది. నేను అందుకనే ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మీరు కాన్సెప్ట్ స్కూల్స్ కాదు, ముందుగా మీరు చేయవలసింది వెల్ఫేర్ హాస్టల్స్ ఉండే పిల్లల్ని బాగా చదివించండి. మీరు ఒక్కరిని కోటీశ్వరుని చేసి పదివేలు, ఐదువేల కోట్లు ఇచ్చారు, ఆ డబ్బులు ఇటు మళ్లించండి, ఆ డబ్బులు ఇక్కడ ఖర్చుపెడితే ఈ హాస్టళ్లు బాగుపడతాయి, పేద పిల్లలు చదువుకుంటారు అని ఆలోచించమని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా రెసిడెన్షియల్ పాఠశాలలు రావాలని ఆలోచించినది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ ఎన్.టి.రామారావు గారు. ఆ విధంగా దేశానికే ఆదర్శంగా వెనుకబడిన వర్గాల వారికి, ఎస్.సి., ఎస్.టి. వర్గాల పేద పిల్లలు చదువుకొని పైకి రావాలనే ఉద్దేశంతో సుమారు 500 రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టామని నేను గుర్తు చేస్తున్నాను. మీరు ఇప్పుడు కొత్తగా పెట్టి ఉద్ధరించిందేమీ లేదు. మంత్రులందరూ కూడా గుర్తుపెట్టుకోవలసినదేమంటే ఆ రోజే విజన్ 2020 తయారు చేశాము. మీరు ఒక్కసారి తిరగేసి చూసుకోండి ఇందులో మీ నాయకులు చేసిందేమీ లేదు. హైదరాబాద్ నగరంలో ఆస్తులు పెరిగాయి. వాటి విలువలు పెరిగాయి. ఇప్పుడు దాన్ని పూర్తిగా మీరు దోచుకోవాలని చూస్తున్నారు తప్ప పేదవాళ్లకి ఆ ఫలితాలు వెళ్లాలని మీరు ఆలోచించడం లేదు. నేను అడుగుతున్నా, ఈ సంవత్సరం లక్ష కోట్ల రూపాయలు బడ్జెట్ ఖర్చు పెడుతున్నామని చెబుతున్న మీరు, ఎస్.సీ.లకు

ఎస్.టీలకు, బీ.సీ.లకు బడ్జెట్‌లో ఏమీ పెట్టకుండా పోతే ఏమనాలి? ఈ రోజు పేద పిల్లలను చదువుకోనీయకుండా చెయ్యడం భావ్యమా? మీ సి.ఎం.గారు కాన్సెప్ట్ స్కూల్స్ గురించి మాట్లాడారు. ఈ కాన్సెప్ట్ స్కూల్స్ డబ్బులున్న వాళ్ల పిల్లలకోసం, లేకపోతే ప్రైవేటు యాజమాన్యం వారికోసం. ఆ భూములేవైతే ఇస్తున్నారో అవి ఈ పిల్లలకిస్తే ఇంకా బాగా చదువుకునే అవకాశం ఉంటుంది. నా ఆవేదన ఒకటే పేద పిల్లలలో కూడా తెలివితేటలు ఉన్నాయి. కష్టపడే మనస్తత్వం ఉంది. వారికి కనీస అక్కడ సౌకర్యాలు లేవు. ఆ మధ్య నేను కుప్పం నియోజకవర్గంలోని ఒక బ్రిడ్జ్ స్కూలుకు వెళ్లి చూసినప్పుడు 21 మంది టీచర్లు ఉండవలసిన చోట ఒకే ఒక్క టీచరు ఉన్నారు. ఇలా ఉంటే ఆయన ఏ విధంగా ఆ పిల్లలకు చదువు చెప్పే అవకాశం ఉంటుందో మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. కొన్ని స్కూల్స్‌లో టీచర్లు లేరు, కనీస సౌకర్యాలు లేవు. వాటి పరిస్థితి చాలా దారుణంగా ఉంది.

(అంతరాయం)

తెలుగుదేశం పార్టీ బి.సి. గర్జన పెట్టిన తరువాత, సంక్షేమ యాత్రలో హాస్టల్స్‌ను ఇన్‌స్పెక్ట్ చేసిన తరువాత, కనీసం మూడు లక్షలమంది పేద పిల్లలకు దుప్పట్లు పంచిన తరువాత, ఈ ప్రభుత్వానికి మెలకువ వచ్చింది తప్ప అంతకు ముందు రాలేదు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పేద పిల్లలకు న్యాయం చెయ్యాలనే ఏకైక ఉద్దేశంతో ఆ రోజు మేము దుప్పట్లు పంచాము తప్ప ఇంకొకటి కాదు. మీరు ఇక్కడ మాట్లాడుతున్నారు గానీ అక్కడకు పోయి చూద్దాం రండి కావాలంటే ఒక హాస్టలుకు పోయి చూద్దాం. వాళ్లకు కడుపు నిండా తిండి పెట్టి సరిగా చూస్తూ ఉంటే మీరేం చెప్పినా మేం వింటాం. అలా కాకుండా ఈ విధంగా మాట్లాడడం కరక్ట్ కాదు.

ఈ రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమం కూడా పూర్తిగా కుంటుపడింది. మైనారిటీ సంక్షేమానికి 2003-04లో అరవై కోట్ల రూపాయలు ఖర్చు పెడితే మీరు వచ్చిన తరువాత రూ.35 కోట్లు, తరువాత రూ.46 కోట్లు అయింది. ఈ విధంగా తగ్గించారే తప్ప పెంచలేదు. అదేవిధంగా 2006-07లో 36 శాతం బడ్జెట్ ఖర్చు పెట్టే పరిస్థితి వస్తోంది. మైనారిటీ జనాభా సుమారు 8 నుంచి 10 శాతం ఉంది. వారికి మీరు కేటాయించిన బడ్జెట్‌లో కేవలం 36 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. మీకు ఇదే హౌస్‌లో చాలాసార్లు చెప్పాము. మీరు రిజర్వేషన్ పెడదాం అన్నారు. సరే అని సయోధ్యగా ముందుకు వచ్చాము. ఇవన్నీ చూసిన తరువాత కనీసం 3 శాతం పెంచుదాం. అప్పుడు మొత్తం రిజర్వేషన్ 49 క్రాస్ కాదు. ఈ మూడు శాతం ఆమోదిద్దాము అని ఎంతో నచ్చజెప్పాము. కానీ, మీరు 'కాదు కాదు' అని 6 శాతం పెంచుతామని చెప్పి, 5 శాతం చేసి రాత్రికి రాత్రే జి.ఓ ఇచ్చి అదే విధంగా హైకోర్టులో కొట్టివేయించారు.

మళ్ళీ హైకోర్టులో రిజెక్ట్ అయిన తరువాత ఆల్ పార్టీ మీటింగ్ పెట్టమంటే మళ్లా మీటింగ్ పెట్టలేదు. దాంతో, అది సుప్రీంకోర్టుకు పోయింది. సుప్రీంకోర్టుకు పోయినప్పుడు మీ ప్రభుత్వం చిత్తశుద్ధి ఎంతుందంటే మీ పార్టీ ప్రభుత్వం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో దీనికి వ్యతిరేకంగా కౌంటరు అఫిడవిట్ కూడా ఫైల్ చేసే పరిస్థితి వచ్చింది. మీదొక సిద్ధాంతమా? ఢిల్లీలో ఉండే మీ పార్టీదొక సిద్ధాంతమా? మీరు తేల్చుకోవలసిన అవసరం ఉంది. ఎవరు మైనారిటీల కోసం

ఉన్నారో తేలుతుందని రాజ్యాంగ సవరణ కోసం ముందుకు పోదాం మీరు పార్లమెంటులో బిల్లు పెట్టమని చెప్పాము. ఇంతవరకు మీరు ముందుకు రాలేదంటే దీన్నిబట్టే అర్థమవుతోంది మీరు మైనార్టీలను మోసం చేస్తున్నారని. ఒక పక్క చూస్తే మక్కా మసీదులో బాంబు పేలుళ్లు. అది జరిగిన తరువాత మైనారిటీ పిల్లలను తీసుకువచ్చి ఉగ్రవాదులనే పేరుతో విపరీతంగా కొట్టి బాధ పెట్టిన సందర్భాలున్నాయి. మీరు ఇన్వెస్టిగేషన్ చెయ్యండి. దోషులను పట్టుకోండి. అట్లా కాకుండా ఉగ్రవాదులనే పేరుతో మైనారిటీ పిల్లలను తీసుకువచ్చి మీరు బాధ పెట్టడం కరెక్ట్ కాదు.

అధ్యక్షా, ఇంకొక పక్క వక్ఫ్ ప్రాపర్టీస్ ఉన్నాయి. ఇవన్నీ కూడా పూర్తిగా అన్యాక్రాంతమ వుతున్నాయి. పేపర్లలో పెద్ద పెద్ద స్టేట్‌మెంట్లు ఇచ్చారు, తెలుగుదేశం పార్టీ హయాంలో అయినాయి అని. ఆ రోజు అని రికార్డులలో లేవు; అవి వక్ఫ్ ప్రాపర్టీస్ కింద నోటిఫై చెయ్యలేదు. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత నోటిఫై చేశారు. అమ్ముకోవడంలో ఉన్న ప్రేమ వక్ఫ్ బోర్డులపైన లేదా అని ఈరోజు నేనడుగుతున్నాను. అంతే విలువైన ఆల్టర్నేట్ భూములను వక్ఫ్ బోర్డులకు ఇవ్వండి. ఇందుకు మీరు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

ఇంకొక ప్రక్క సచార్ కమిటీ, ఆ కమిటీలో కూడా చాలా స్పష్టంగా చెప్పారు. భారతదేశం మొత్తంలో చూస్తే ఏపీలో మైనార్టీలు చాలా వెనుకబడ్డారు, అనేక ఇతర ఇబ్బందులు ఉన్నాయి అన్నారు. నేను అడుగుతున్నాను కాంగ్రెస్ పార్టీని ఎందుకు దీనిని అసలు చేయలేకపోతున్నారు. సచార్ కమిటీ ఇచ్చిన రికమెండేషన్సు పూర్తిగా అమలు చేయడంలో ఈ ప్రభుత్వం ఫెయిల్ అయింది. మీకు ఎంత అభిమానం ఉన్నదో ఆయేషా కేసు ఒక ఉదాహరణ. ఆ కేసులో చూస్తే మీరు, మేము అందరం కూడా ఇక్కడే ఉన్నాము, పేపర్‌లో మీరు చూశారు. తల్లిదండ్రులు వచ్చి నాకు చెప్పారు. నేను వారినోట విన్నప్పుడు చాలా బాధ కల్గింది. దానిని కూడా ఎగతాళి చేస్తే నేను ఏమి చేయలేను గానీ, ఎంత బాధ కల్గింది. అంటే ఒక అమ్మాయి చదువు కోసం వెళ్లింది. సాయంత్రం వాళ్ల తల్లి స్వయంగా తీసుకొనిపోయి హాస్టల్‌లో వదిలిపెట్టి వచ్చింది. తెల్లవారి ఉదయమే మీ అమ్మాయికి సుస్తిగా ఉన్నది వెంటనే రమ్మని ఫోను వచ్చింది. అది మీ జిల్లా అధ్యక్షా, అక్కడ నుంచే ఆ తల్లి పోయింది, తల్లి పోతానే రూమ్‌లో రెండు సెల్‌ఫోన్లు చూశాను అని తల్లి స్వయంగా చెప్పింది. చెప్పులు కూడా చూశామని చెప్పారు.

అక్కడ జరిగిన సంఘటన ఘోరాతిఘోరంగా జరిగింది. ఆ అమ్మాయిని కొట్టడం, గోడకుపోయి తగలడం, తగిలిన తరువాత అక్కడ రక్తం ఉండడం, 50 మంది ఆడపిల్లలు ఉండే హాస్టల్‌లో, వార్డెన్ కూడా ఉండే హాస్టల్లో, అక్కడ నుంచి లాక్కొని బాత్రూమ్‌లోకి తీసుకొని పోవడం, బాత్రూమ్‌లోకి తీసుకొని పోయి ట్యాప్‌కు ఒక కాలు, డోర్కి ఒక కాలు కట్టివేసి చాలా దారుణంగా బట్టలు కూడా విప్పివేసి ఆ తరువాత రేప్ చేశారని, తల్లి చెప్పిన మాట వింటే ఎంత ఘోరం జరిగిందో మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉన్నది. ఇంత సంఘటన జరిగితే ముఖ్యమంత్రిగారు స్పందించరా అని నేను అడుగుతున్నాను. ఈ రోజుకు 50 రోజులు అయినది, 50 రోజులు అయిన తరువాత కూడా మీరు స్పందించారా? ఎందుకు రివ్యూ వేయలేకపోయారు? ఎందుకు సమీక్ష చేయలేకపోయారు.

అదే మాదిరిగా తరువాతైనా మీరు స్పాట్‌కి వెళ్లి ఇన్‌స్పెక్టు చేయలేకపోతే, మీ మంత్రి పోయి కొంతవరకైనా గట్టిగా అసెర్టుగా పనిచేసి, అక్కడ ఉండే వార్డెన్ వాళ్ల అందరిని కస్టడీలోకి తీసుకుంటే ఈ రోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఎక్కడన్నా ఒక అఫెన్సు జరిగితే వెంటనే చేసే పని, ఆ అఫెన్సు జరిగిన తరువాత ఎవిడెన్స్‌ను ప్రొటెక్టు చేయడం కోసం అక్కడికి ఎవర్నీ రానీయకుండా, డెస్ట్రాయి కాకుండా కాపాడుతారు. అక్కడ ఏమీ కాపాడలేదు. ఆ రోజు మీ కమిషనర్ 3 రోజుల్లో పట్టుకుంటాము, 4 రోజుల్లో పట్టుకుంటాము అన్నారు. కానీ ఈరోజు ఎవిడెన్సు ఏమీ లేదు. మేము ఏమి చేయలేమని అంటున్నారు. ఈ హౌస్‌లో అందరం ఉన్నాము. ఈ హౌస్‌లో ఆడపడుచులు ఉన్నారు, మనకు పిల్లలు ఉన్నారు, మనకు చెల్లెళ్లు ఉన్నారు, తల్లులు ఉన్నారు, మనం ఆలోచించవలసింది ఇలాంటివి జరిగినప్పుడు రాజకీయాలకు అతీతంగా ఎవరైనా సరే చాలా స్ట్రిక్ట్‌గా డిమాన్‌స్ట్రేషన్ చేయకపోతే ఎలాంటి మెసేజ్ మీరు ఇస్తున్నారో మీరు ఆలోచించుకోవాలని కోరుతున్నాను.

మీరు మైనారిటీస్ గురించి మాట్లాడుతున్నారు. నా బాధ అంతా ఈ రాష్ట్రంలో ఆ అమ్మాయికి జరిగిన అన్యాయానికి, ఆమె తల్లి ఒకే మాట చెప్పింది. మా అమ్మాయిని చాలా అపురూపంగా చూసుకున్నాము, డబ్బులు లేవు తప్ప అభిమానంలో కొరత లేకుండా చూసుకున్నాము. మా అమ్మాయికి జరిగిన తరువాత ఇలాంటివి పునరావృత్తం కాకుండా వేరే కుటుంబానికి జరగకుండా పోరాడుతాను అన్నారు. మీరు శ్రద్ధ తీసుకోలేకపోయారు. ముఖ్యమంత్రి గారి దగ్గరకు, హోం మంత్రి గారి దగ్గరకు వచ్చి చెప్పారు. యాజిటేషన్ చేస్తున్నారు. మీరు ఏ విధంగా స్పందించారో ఆలోచించుకోవలసిందిగా నేను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

కాంగ్రెస్ పాలనలో పేదలు
ఎదుర్కొంటున్న ఈతి బాధలు
తెలుసుకుంటున్న చంద్రబాబు

ఈ ప్రభుత్వంలో పేదల బతుకులు దారుణం

గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

16 ఫిబ్రవరి, 2008

MR. SPEAKER: Now motion of thanks on the Governor's address. Chandrababu Naidu garu will conclude.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, గవర్నర్స్ అడ్రెస్‌ను ఎందుకు వ్యతిరేకిస్తున్నానో అందరూ ఈరోజు పేపర్‌లో చూసే ఉంటారు. రైతులకు గిట్టుబాటుధర, మద్దతుధర ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ ఎన్నో రోజుల నుండి పోరాడుతోంది. ఒక మాటలో చెప్పాలంటే పాక్షికంగా విజయం సాధించామని నా అభిప్రాయం. ఏరువాక కార్యక్రమం చేశాము. 1991 సంవత్సరం నుండి ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుండి దేశంలో సంపద సృష్టించబడింది. ఆరోజున మేము ప్రారంభించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తప్ప మీరు కొత్తగా ఏమి తీసుకురాలేదు. పవర్ సెక్టార్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, ఇంజనీరింగ్ కాలేజీలు, హైటెక్ సిటీ, ఎం.ఎం.టి.ఎస్ ఆ రోజు మేము ప్రారంభించినవే. ఈ రోజు మూడున్నర లక్షల కోట్ల రూపాయలు కేంద్రానికి ఆదాయం పెరిగింది. ముప్పై వేల కోట్ల రూపాయలు రాష్ట్రానికి అదనంగా ఆదాయం వచ్చిందని అంటున్నారు. ఆ రోజు మేము తీసుకున్న నిర్ణయాల వల్ల ఈ రోజు అదనంగా ఆదాయం వచ్చింది తప్ప మీరేమీ ప్రాజెక్టులు తీసుకురాలేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఆర్థిక సంస్కరణల ఫలితాలు సామాన్య ప్రజలకు చేరాలని మూడు సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా చెబుతోంది. రైతులు ఇబ్బందులలో ఉన్నారని చాలాసార్లు చెప్పాము అయినా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ఈరోజు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టామని మాట్లాడుతున్నారు. లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టినా రైతుల ఆత్మహత్యల విషయంలో ఈ రాష్ట్రం భారతదేశంలో రెండవ స్థానంలో ఉందని, అందుకు మనం సిగ్గుపడవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఆ పరిస్థితులు ఎందుకు వచ్చాయో అధ్యయనం చెయ్యవలసిన అవసరం ఉంది. అందుకని ఏరువాక కార్యక్రమం పెట్టి, రైతులను చైతన్యవంతులను చేశాము. విజయవాడలో 'రైతుగర్జన' పెట్టి పోరాటానికి నాంది పలికాము. కాంగ్రెస్ పార్టీ ఒక రీజనల్ పార్టీగా మారిపోయే పరిస్థితిని తీసుకొచ్చాము. విజయవాడ 'రైతుగర్జన' పై ఎన్.డి.ఏ, కమ్యూనిస్ట్ పార్టీలు కడకు ప్రైమ్ మినిస్టర్ గారు మాట్లాడే పరిస్థితి తీసుకొచ్చామంటే అది తెలుగుదేశం పార్టీ సాధించిన విజయమని చెబుతున్నాను. ఈ రాష్ట్రం నుండి దగ్గరదగ్గర నలభై రెండు మంది కాంగ్రెస్ పార్టీ ఎం.పీలున్నారు. ఎనిమిది మంది కేంద్ర మంత్రులున్నారు. ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు. గోధుమలకు వెయ్యి రూపాయల మద్దతు ధర ఇచ్చి, వరికి ఆరు వందల నలభై అయిదు రూపాయలిస్తే మాట్లాడలేని అసమర్థులుగా ఉండిపోయారు.

అధ్యక్షా, కేంద్రానికి ఒక లెటర్ రాశాము. అగ్రికల్చర్ మినిస్టర్ గారు రిప్లై ఇచ్చారు. గోధుమలకు, వరికి ముప్పై అయిదు రూపాయల డిఫరెన్స్ ఉందని ఆ రిప్లైలో చెప్పారు. అ విధంగా మనం ఆయనకు చెప్పినదానిని బట్టి 645 రూపాయలు వరికి, వెయ్యి రూపాయలు గోధుమలకు ఇచ్చారు. ఇంకా అదనంగా కావాలంటే వంద రూపాయలు ఇస్తామని మాట్లాడారు. రెండవ పేరాలో మాట్లాడుతూ వ్యవసాయ శాఖామంత్రిగా ఉన్న ఆయన మీద నాకు ఇంతకు ముందు నమ్మకం ఉండేది. వారు రాసిన లేఖ మీకు పంపిస్తాను చూడండి. ఆయన రాసిన దానిలో వరికి, గోధుమకు ముప్పై ఐదు రూపాయలు తేడా ఉంటే మూడవ పేరాలో పోల్చి చూసినట్లయితే 1,117 రూపాయలు బియ్యానికి, గోధుమలకు వెయ్యి రూపాయలు ఇస్తామని రాశారు. గోధుమలకు, వరికి వ్యత్యాసం ముప్పై ఐదు రూపాయలు మాత్రమే పెంచారు. బియ్యానికి క్వింటాలుకు 1,117 రూపాయలు, గోధుమలకు వెయ్యి రూపాయలు ఇస్తుంటే మీరు మాట్లాడలేని పరిస్థితి. వరికి మద్దతు పెంచితే వినియోగదారునికి రేట్లు పెరుగుతాయని, వరి ధాన్యానికి రేటు పెంచమని వారు చెప్పారు. గోధుమలకు రేటు పెరిగితే వినియోగదారునికి గోధుమ పిండి రేటు పెరగదా అని నేను అడుగుతున్నాను. రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి ఇప్పుడు సభలో ఉన్నారు.

వారు వరికి మద్దతు ధర 700 సరిపోతుందన్నారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ తాను కరీంనగర్ జిల్లాకు వెళ్లినపుడు వరికి 645 రూపాయలకు తోడు బోనస్‌గా 50 రూపాయలు ఇస్తున్నామంటే అక్కడి రైతులు తెగ ఆనందపడిపోయారని చెబుతున్నారు. కేంద్రంలో ఉన్న మంత్రులు ఎవరూ మాట్లాడలేదు. మేం ఎక్కడా ప్రెస్టీజీకి పోలేదు. జాతీయ స్థాయిలో మేం నాలుగు ర్యాలీలు నిర్వహించాము. విదర్భలోని అకోలా, ముంబై, రాంచీ, మరియు హర్యానాలో ర్యాలీలు పెట్టాం. తరువాత డా. స్వామినాథన్ గారితో వర్క్‌షాప్ కూడా నిర్వహించాం. ఆ సదస్సులో వారు

మాట్లాడుతూ, భారతదేశంలో ఆహారధాన్యాల భద్రతకు ముప్పు వస్తుందని చెప్పినా కూడా మద్దతు ధర పెంచలేదు. ఢిల్లీలో సీఏసీపీ చైర్మన్‌ను కూడా కలిసి, వారికి వాస్తవాలు వివరించాం. ప్రభుత్వం చెప్పిన విషయాలు వినకుండా, వాస్తవాలు దృష్టిలో పెట్టుకుని మద్దతు ధర ఇవ్వమని కోరాం. వరికి వెయ్యి రూపాయలు, జొన్నకు 860 రూపాయలు, మొక్కజొన్నకు 840 రూపాయలు, రాగులకు 915 రూపాయలు, తూర్ దాల్‌కు రూ. 2 వేలు, మూంగ్‌దాల్‌కు రూ.2,520, వేరుశెనగకు రూ.2,100, సోయాబీన్‌కు రూ.1,350, సన్‌ఫ్లవర్‌కు రూ.2,215, నువ్వులకి రూ.2,750, నైజర్ సీడ్‌కు రూ.2,405, కాటన్‌కు రూ.2,005 నుంచి మూడు వేలకు, ఎఫ్ 2 రకం పొగాకుకు రూ.4,350, ఎల్ 2 రకం పొగాకుకు రూ.4,550కు పెంచడానికి రికమెండ్ చేశారు.

ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. మీ పార్టీ ఎంపీలు కేంద్రంలో మంత్రులుగా ఉన్నారు కానీ వారు సొంత పనులకు పరిమితమయ్యారు. ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్లినపుడు, వారి పార్టీ కేంద్ర నాయకులను పొగడడం తప్ప మన రాష్ట్రానికి కావలసిన పనులు చేపించలేకపోయారు.

రైతులకు గిట్టుబాటు ధర తెచ్చామంటే ఇది తెలుగుదేశం సాధించిన పాక్షిక విజయం. గతంలో ప్రధానమంత్రిని కలిసి, మద్దతు ధర గురించి కోరినపుడు సీఏసీపీ స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ అని, ఆ సంస్థ సిఫార్సుచేస్తే తప్ప నేను కూడా ఏమీ చేయలేనని చెప్పారు.

తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండి, అందునా నలుగురు ఎంపీలు మాత్రమే ఉండి కూడా ఆల్ ఇండియా లెవెల్‌లో రైతుల సమస్యను ప్రస్తావించి, రైతుల పక్షాన నిలబడి గిట్టుబాటు ధర తెచ్చామంటే ఇది తెలుగుదేశం పార్టీ సాధించిన పాక్షిక విజయమని చెప్పాలి. గతంలో ప్రధానమంత్రిని కలిసి, మద్దతు ధర గురించి కోరినపుడు సీఏసీపీ స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ అని, ఆ సంస్థ సిఫార్సుచేస్తే తప్ప నేను కూడా ఏమీ చేయలేనని చెప్పారు. కానీ ఇప్పుడు ఆ స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ మద్దతు ధర పెంచడానికి సిఫార్సు చేసింది. కావున ప్రస్తుతం ప్రధానమంత్రిగానీ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కానీ, యూపీఏగానీ దీనిని కాదనలేని పరిస్థితి వచ్చింది. కావున తప్పకుండా ఆ మద్దతు ధరలను సాధించి తీరుతామనే తెలుగుదేశం పార్టీకి విశ్వాసం ఉంది.

ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లి రుణాల మాఫీకి ప్రయత్నం చేశారని పేపర్లలో కూడా వచ్చింది. ఎన్‌డీఏ, కమ్యూనిస్టులు కూడా రుణాల మాఫీకి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లి రుణాలు మాఫీ చేయవద్దని, ఐదు వేల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీ మాత్రమే ఇవ్వమని ఎందుకు కోరారు? ఇప్పుడు రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణం రుణ భారం. అదే మాట మీరు కూడా చెప్పారు. కానీ రైతుల రుణభారం తగ్గించడంలో మీరు అడ్డం పడవద్దు. కేంద్రం ఇస్తామంటే మీరు అడ్డం పడితే ప్రజలు, ముఖ్యంగా రైతులు మిమ్మల్ని క్షమించరు. రుణభారం పూర్తిగా తొలగిపోయేవరకు తెలుగుదేశం పార్టీ రైతుల పక్షాన పోరాడి, సాధించి తీరుతాం. స్వామినాథన్ కమిటీ రిపోర్టులో కూడా చాలా స్పష్టంగా చెప్పారు. వ్యవసాయదారులకు వ్యవసాయం ఖర్చులు, భూమి కౌలు, కూలి ఖర్చులు పెరగడంతోబాటు ఇంకొకపక్క వరదలు, కరువులు ఇబ్బందిపెడుతున్నాయి. ప్రకాశం జిల్లాలో ఇటీవల అకాల భారీ వర్షాలు కురిశాయి.

మొన్న వ్యవసాయ శాఖమంత్రిగారు వెళ్లి రైతులతో, మేం అధికారంలోకి వచ్చిన తరువాతనే వర్షాలు పడుతున్నాయని మాట్లాడారు. దేవుడు మాపక్కన ఉన్నాడు అందుకే వర్షాలు కురుస్తున్నాయని చెప్పిన పెద్ద మనుషులు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఐదు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందున సిగ్గుపడాల్సింది పోయి, ఇలా మాట్లాడడం బాధ కలుగుతోంది.

అధ్యక్షా, స్వామినాథన్ కమిటీ రిపోర్టు అమలు చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. స్వామినాథన్ గారి రిపోర్టులో వ్యవసాయదారులకు ఖర్చులన్నీ పెరిగాయని, వరదలు కరువును దృష్టిలో పెట్టుకొని వ్యవసాయదారులు పెట్టిన ఖర్చుపోను, ఖర్చు పెట్టిన మొత్తానికి అదనంగా కనీసం యాభై శాతం వచ్చే విధంగా ధరలు నిర్ణయించాలని చెప్పారు. అలాగే పంటల బీమాకు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని, పంటలను బీమా చేయాలని చాలా స్పష్టంగా చెప్పారు. వారి సిఫార్సులు అమలుజరిగి ఉంటే ప్రకాశం జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలవల్ల రైతులు నష్టపోయేవారు కాదు. ప్రకాశం జిల్లా పంగులూరు మండలంలో బాచిన వెంకటేశ్వర్లు తన పొలం 5 ఎకరాలు గాక కౌలుకు మరో 5 ఎకరాలు తీసుకొని వేరుశనగ వేశాడు. వర్షాలవల్ల పంట దెబ్బతినడంతో ఏమి చేయాలో తెలియక ఈ రోజు తెల్లవారు జామున ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామని ఇప్పుడైనా ముఖ్యమంత్రి సభలో ప్రకటన చేయాలి. రైతులను ఆదుకుంటామని స్పష్టమైన వైఖరితో చెప్పండి. ప్రకాశం జిల్లాలో చాలా సమస్యలు ఉన్నాయి. నేను వెళ్లినపుడు కూడా ప్రత్యక్షంగా చూశాను. ఆ సమస్యలు అన్నీ పరిష్కారం కావాలి. ప్రజలలో నమ్మకం రావాలంటే ముఖ్యమంత్రిగారు తప్పకుండా ప్రకాశం జిల్లాకు వెళ్లి బాధితులను ఓదార్చడం ముఖ్యం. పంటలు నష్టపోయినవారికి పంట రుణాలు మాఫీ చేస్తే తప్ప రైతులు కోలుకోని పరిస్థితి ఉంది కనుక వారిని ఆదుకోవాల్సిన అవసరముంది. లేకపోతే చాలా ఘోరాలు జరుగుతాయి, వాటికి మీరే బాధ్యత వహించవలసి ఉంటుంది.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పేద వాళ్ల విద్య ప్రశ్నార్థకంగా తయారు అయింది. ఈ 21వ శతాబ్దంలో ఎవరికైతే తెలివితేటలు ఉంటాయో, ఎవరైతో బాగా చదువుకుంటారో వారికే భవిష్యత్తు ఉంటుంది. ప్రతి ఒక్క రెవెన్యూ డివిజన్‌లో ఒక ఇంజనీరింగ్ కాలేజీ పెట్టాము. దానిలో ముఖ్య ఉద్దేశం అందరూ బాగా చదువుకుంటే మంచి ఉద్యోగాలు వస్తాయి అనుకొని బ్యాక్‌వర్డ్ ఏరియాలో ఉండే రెవెన్యూ డివిజన్లలో కూడా ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టాము. అక్కడ చదువుకున్న విద్యార్థులు అమెరికాలో, ఆస్ట్రేలియాలో, హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారు, ఆ విధంగా వారు బాగుపడే పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2006 డీఎస్సీ ఒకటి చేశారు అది ఇంకా పూర్తి అయ్యే పరిస్థితి లేదు, ఈ ప్రభుత్వం ఇప్పుడే కాదు 1989-1994 లో కూడా ఒక్క డీఎస్సీ కూడా పెట్టలేదు, ఒక్క టీచర్ పోస్టు కూడా ఇవ్వలేదు, ఇప్పటికీ 70 వేల టీచర్ పోస్టులు వేకెన్సీ ఉండే పరిస్థితి వచ్చింది. పేదవాళ్ల పిల్లలు చదువుకోవాలనుకుంటే ఈ స్కూల్‌లో ఇంత మంది టీచర్లు లేకపోతే ఏ విధంగా చదువుకుంటారో మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. 2015 సంవత్సరం నాటికి వంద శాతం అక్షరాస్యతను సాధిస్తామని ఈ ప్రభుత్వం చెబుతున్నది. కానీ ఆనాడు 2007 సంవత్సరం నాటికే వంద శాతం లిటరసీ సాధించాలని తెలుగుదేశం పార్టీ

ఒక నిర్దిష్టమైన విధానం పెట్టుకొంటే దాన్ని ఈ ప్రభుత్వం 8 సంవత్సరాలు పొడిగించే పరిస్థితి వచ్చింది. ప్రతి ఒక కిలోమీటర్‌కు ఎలిమెంటరీ స్కూలు, ప్రతి మూడు కిలోమీటర్‌లో అప్పర్ ప్రైమరీ స్కూలు, అయిదు కిలోమీటర్‌కి హైస్కూలు, ప్రతి ఒక్క మండల పరిధిలో జూనియర్ కాలేజీ, రెవెన్యూ డివిజన్‌లో ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీపెట్టే ప్రయత్నం చేస్తే అవన్నీ మూసివేసుకుంటూ వస్తున్నారు. ఇప్పటికి 1,022 పాఠశాలలు మూసివేశారు. ఇంకా 6,600 దాకా మూసివేతకు సిద్ధంగా ఉన్నాయి. పిల్లలు లేరని అంటున్నారు, కానీ పిల్లలందరు పొలాలలో పని చేస్తున్నారు. ఆ పిల్లలను తీసుకురాకుండా స్కూళ్లు మూసివేస్తున్నారు. టీచర్లు కూడా స్కూళ్లకు పోవడం లేదు, చాలా మందిని మేము అడిగితే మా స్కూలుకి టీచర్లు రావడం లేదు, టీచర్లు రాకపోతే స్కూలుకి పంపించి ఉపయోగం ఏముంది, ఏదన్నా పనికి పంపిస్తే రూ. 20 వస్తాయి. అని చెప్పే పరిస్థితికి వారు వచ్చారు. మీరు విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు. చాలా దారుణంగా చేస్తున్నారు. ఇంకొక వైపు ఫీజులు పెంచారు, ఎస్సీ, ఎస్టీ పిల్లలకి, వెనుకబడిన వర్గాల పిల్లలకి ప్రభుత్వం ఫీజులు కట్టే పరిస్థితిలో లేదు, స్కాలర్‌షిప్‌లు ఇచ్చే పరిస్థితిలో లేదు.

పేద పిల్లలకు ఉపయోగపడే మధ్యాహ్న భోజనం పథకాన్ని కూడా డైల్యూట్ చేసే పరిస్థితి వచ్చింది. ఈ మధ్యాహ్న భోజన పథకంలో కూరగాయలు, నూనె, వంట సామగ్రి కొనుక్కోవడానికి కావలసిన వస్తువులకు బకాయిలు ఉన్నాయి, 4, 5 నెలలుగా మీరు పే చేయడం లేదు, ఆనాడు మేము డ్వాక్రా సంఘాలు పెట్టి వాటి ద్వారా చేశాము. ఈనాడు ధరలు పెరిగితే దానికి అనుగుణంగా రేట్లు పెంచే పరిస్థితిలో లేరు, వారు ఏమి తింటారు? అని నేను అడుగుతున్నాను. ఇంకొక విషయం సర్వశిక్షా అభియాన్‌కి భారత ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బులే కాక ప్రతి ఒక్కరి దగ్గరా ట్యాక్స్ రూపేణా మనం వాహనాలకు వాడే ఇంధనం, పెట్రోల్ మీద అడిషనల్ సెస్సు వేశారు, ఆ విధంగా కలెక్ట్ చేసి డబ్బులు ఇస్తే దాంట్లో కూడా అవినీతికి పాల్పడే పరిస్థితికి ఈ ప్రభుత్వం వస్తే, ఏమి చెప్పాలో నాకైతే అర్థం కావడం లేదు.

పేద పిల్లల చదువు కోసం, వాళ్ల స్కూలు బిల్డింగ్‌ల కోసం, వాళ్ల టీచర్ల కోసం ఈ సర్వశిక్షా అభియాన్ ప్రోగ్రామ్ పెడితే అందులో కూడా మమూలు వ్యక్తి కాదు, ముఖ్యమంత్రి గారికి ఎప్పుడూ అండగా ఉంటారే, ఆయనే ఇన్‌వాల్వ్ అయ్యాడని ఆరోపణలు వస్తే, ఏ మాత్రం చర్య లేదు, కంటితుడుపుగా ఎంక్వైరీ వేశారు, ఇంత వరకూ చర్య లేదు, కేంద్ర ప్రభుత్వం మేము డబ్బులు ఇవ్వలేము అని చెప్పే పరిస్థితికి వస్తే వీళ్లకు చలనం లేదు. మీ ప్రక్కన ఉండే వ్యక్తులు ఇలాంటి ఘోరమైన తప్పులు చేసినప్పుడు శిక్షించే బాధ్యత మీకు లేదా? ఉంటే ఏమి చేశారు? అని నేను అడుగుతున్నాను. దీనికి సమాధానం ఏమి చెబుతారో చెప్పాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఎలాంటి సందేశాలు మీరు ఇస్తున్నారు, ఎలాంటి మెసేజ్ మీరు ఇస్తున్నారు, మీ ప్రక్కన ఉంటే ఎలాంటి తప్పులు చేసినా అడగరని మెసేజ్ ఇస్తున్నారా? ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇప్పటికీ వెక్కిరించినట్లు మీ ప్రక్కన నిలబడి ఉంటారు, ఎక్కడికి పోయినా ప్రక్కన ఉంటాడు, ఒక ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పారదర్శకంగా బాధ్యత నిర్వహించాలి. ఈ రాష్ట్రానికి మీరు ముఖ్యమంత్రి. ముఖ్యమంత్రి రాష్ట్రంలో న్యాయాన్ని కాపాడాలి, అవినీతి పైన పోరాడాలి,

చట్టబద్ధంగా పని చేయాలి. వైద్య, ఆరోగ్యం విషయానికొస్తే, నేను అడుగుతున్నాను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పెట్టాము, ఆనాడే బిల్డింగులు కట్టాము, రిఫరల్ ఆసుపత్రులు పెట్టాము, హైదరాబాద్‌లో గాంధీ ఆసుపత్రిలో గానీ, ఇలా ఆసుపత్రులలో మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏచ్చాయి. డాక్టర్లను నియమించాము, ఈనాడు ఒక్క ఆసుపత్రిలో కూడా మందులు లేవు, పేదవారి ఆరోగ్యం ఏమి కావాలని నేను అడుగుతున్నాను. ఏజెన్సీ ఏరియాలైన ఆదిలాబాద్, విశాఖపట్టణం మొదలైన మారుమూల గిరిజనులు ఉండే ఏజెన్సీ ఏరియాలో డాక్టర్లు లేకుండా, మందులు లేకుండా మలేరియా వ్యాధితో చనిపోతున్నారు, అంటువ్యాధులతో పెద్ద యెత్తున చనిపోతున్నారు.

కనీసం ఈ ప్రభుత్వం దగ్గర లెక్కలు ఉన్నాయా? అని నేను అడుగుతున్నాను. మొన్నీమధ్య వరకు మంత్రులు లేరు, ఒక వైపు అతివృష్టి, ఇప్పుడు మరలా అనావృష్టి. ఆ డిపార్టుమెంటును మూడు ముక్కలు చేసి ముగ్గురు మంత్రులను నియమించారు. వారు ఏమి చేస్తారో ఎవరికీ అర్థం కాదు. ఈ ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను, ఎన్ని వేల డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి? ఎన్ని స్టాఫ్ నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి? మీరు ప్రాథమిక ఆరోగ్యం పైన శ్రద్ధ చూపించకుండా, సూపర్ స్పెషాలిటీల గురించి మాట్లాడుతున్నారు. 'ఆరోగ్యశ్రీ' పెట్టామని మీరు అంటున్నారు. ఇన్సూరెన్స్ పెట్టామని అంటారు, నేను దాన్ని అపోజ్ చేయడంలో కూడా ఓ భాగోతం ఉంది. ఇన్సూరెన్స్ ఏజెంట్ల కోసం 'ఆరోగ్యశ్రీ' పెట్టారు తప్ప పేదవారి కోసం కాదు, అవి కూడా త్వరలో బయటకు వస్తాయి, ప్రూవ్ చేస్తాము. పేద వారి ఆరోగ్యం కోసం మందులకు రూ. 100 కోట్లు ఈ ప్రభుత్వం దగ్గర లేవు.

కానీ, ముఖ్యమంత్రి గారు మాత్రం నిద్ర లేచింది మొదలు మేము 'ఆరోగ్యశ్రీ' పెట్టామని, వందల కోట్ల విలువైన ప్రకటనలు ఇస్తారు, ఇది న్యాయమా అని మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్యం కుప్పకూలి పోయే పరిస్థితి వచ్చింది. చాలా దారుణంగా ఉంది, ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ప్రతీరోజు నిద్రలేస్తే ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు పెట్టామని, ఆ గ్రామాల్లో అందరికీ పింఛన్లు ఇస్తున్నామని, ఇళ్లు కడుతున్నామని పెద్దయెత్తున చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారూ, 'అందులో ఉన్న అవినీతి మీకేమి కనబడదు'. అర్హులైన వారికి పింఛన్లు ఇవ్వడం లేదు, అనర్హులైన వారికి పింఛన్లు ఇస్తున్నారు. నేను ఆధారాలతో చెబుతున్నాను. కడప జిల్లాలో...

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి, please sit down.

అధ్యక్షా, నలభై సంవత్సరాలు కూడా నిండని వ్యక్తులకు వృద్ధాప్య పింఛన్లు ఇచ్చారు, నేను జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు చూపించాను, తండ్రికి వృద్ధాప్య పింఛను ఇవ్వరు, కొడుక్కు ఆ పింఛను ఇస్తారు. అత్తకు పింఛను ఇవ్వరు, కోడలికి ఇస్తారు. ఉదాహరణకి కడప జిల్లా, సిద్ధపట్నం వాసి 'సావిత్రమ్మ'కి నలభై సంవత్సరాలు ఉంటే ఆమెకు వృద్ధాప్య పింఛను ఇచ్చారు. ఇంకొక వింతలో వింత ఏమిటంటే, నిజామాబాద్‌లో ఒక వ్యక్తి 'నేను బ్రతికున్నాను, కానీ నా భార్యకు వితంతు పింఛను ఇచ్చారు' అని చెప్పాడు. ఏమిటీ లీలలు? అలాగే పురుషులకి వితంతు పింఛన్లు

ఇచ్చారు. వరంగల్ 36,106 మందికి పింఛన్లు ఇస్తే వాటిలో 14,108 బోగస్ పింఛన్లు. మీరు రండి ఇవన్నీ నేను చూపిస్తాను. మీరు ఎక్కడెక్కడ పింఛన్లు ఇచ్చారో, ఎవరెవరికి ఇచ్చారో మేము నిరూపిస్తాము, ఏ ఊరికైనా పోదాం, అర్హులైన వారికి ఇచ్చారో లేదో తేలుతుంది.

ఇక్కడ నాచేతిలో ఉన్నది, రూరల్ డెవలప్‌మెంట్ భారత ప్రభుత్వంచే ప్రింట్ చేయబడిన పాస్ బుక్. ఇది ఆంధ్రప్రదేశ్‌లో 'ఇందిరమ్మ నేషనల్ పెన్షన్ స్కీమ్' అని ఇంకొక పాస్ బుక్. (రెండు పాస్ పుస్తకాలను శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గౌరవ సభ్యులకు చూపించారు) కొత్త పాస్ బుక్ వేశారు, దీనిలో ఏమీ బొమ్మలు లేవు, ఇది సొంత డబ్బులతో ముద్రించినది కాదు, ప్రభుత్వ సొమ్ము. ఇందులో చూస్తే ఇందిరమ్మ గుర్తింపు కార్డు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛను పథకం. ఇంకొక వైపు ముఖ్యమంత్రి ఫొటో, రాజీవ్ గాంధీ ఫొటో, చెయ్యి గుర్తు. ప్రతిపక్షాలు వారందరు ఆలోచించుకోవాలి, చెయ్యి గుర్తు వేసినా కూడా మనం అడిగే పరిస్థితిలో లేమంటే ఈ ముఖ్యమంత్రి బరి తెగింపు తప్ప ఏమిటిది అధ్యక్షా? ఇది అధికారమా? ప్రజాస్వామ్యమా? లేకుంటే వారి పార్టీస్వామ్యమా నాకైతే ఏమీ అర్థం కావటం లేదు. ఇవన్నీ ప్రజలు క్షమిస్తారని మీరనుకుంటే అదంతా కల, మిమ్మల్ని ప్రజలు క్షమించే పరిస్థితిలో లేరు. ఒక్కసారి ఈ పాస్‌బుక్కులను స్పీకర్ గారి నోటీస్‌కు పంపిస్తున్నాను, ప్రభుత్వ నోటీస్‌లోకి నేను పంపడం లేదు అధ్యక్షా, మీ నోటీస్ కోసం, మీ సమాచారం కోసం మీ దగ్గరకు పంపిస్తున్నాను.

(శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు,
పైన తెలిపిన పాస్ పుస్తకాలను గౌరవ సభాపతికి పంపించారు)

అధ్యక్షా, పశుక్రాంతి అనే మరో పథకం ఉంది. ఇది పశు క్రాంతి కాదు, పశు భ్రాంతిగా తయారయింది. హర్యానా నుంచి పశువులను తీసుకువచ్చారు. అది కూడా అప్పులుండే వాళ్లకోసం. ఇందులో కూడా అవినీతి. ఇదొక వైట్ ఎలిఫెంట్ మాదిరిగా తయారయినది. అవి పాలు ఇస్తున్నాయని అన్నారు గానీ అవి పాలు ఇవ్వడంలేదు. ఎంత మేపాలో వీరికి తెలియడంలేదు. ఇదొక గుదిబండగా తయారై రైతులు దిగాలు పడిపోయే పరిస్థితి వచ్చింది. అప్పులు ఉండే వాళ్లకు ఇంకా అప్పులు పెరిగిపోయాయి.

ఇంకొక పక్కన రాజీవ్ గృహనిర్మాణం. ఇది ఎంత ఫార్స్ అంటే రాష్ట్రంలో ఈ గవర్నమెంట్ ఎన్ని కోట్ల ఇళ్లు ఇస్తుందో నాకు తెలియదు కానీ అర్హులకు మాత్రం ఎక్కడా ఇళ్లు రావడం లేదు. అనర్హులు మాత్రం ఇద్దరు, ముగ్గురు పేరుతో ఒకరే ఇల్లు కట్టుకుంటున్నారు. పేదవారు ఎవ్వరూ ఇళ్లు కట్టే పరిస్థితిలో లేరు. కట్టినా అప్పు తీర్చలేరు. సిమెంటు ధర పెరిగింది, స్టీలు ధర పెరిగింది. అందుకే పేదవారు ఇల్లు కట్టుకోలేరు కాబట్టి వారికి ఉచితంగా ఇళ్లు కట్టించి ఇవ్వడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉన్నదని చెపుతున్నాము. ఇంకొక విషయం ఏమిటంటే సగటున 20 రూపాయలు తీసుకునే కూలీలు ఎవరైనా 60 వేల రూపాయలతో ఇల్లు కట్టుకునే పరిస్థితి ఎక్కడైనా ఉంటుందా? ఒకవేళ అలా జరిగినా ఆ ఇంటికి రీపేమెంట్ కట్టగలరా? కాబట్టి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రుణాలు మాఫీ చేస్తామని మేము చాలా స్పష్టంగా చెప్పాము. పేదవాని బాధ మీరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నిన్ననే నేనొక హాస్పిటల్‌కు వెళ్లాను, అక్కడ 9 మంది ఆయాలు, నర్సులు వచ్చారు. వారికి రూ.1,200 నుండి రూ.3,000 జీతం వస్తుంది. వారిలో ఎవ్వరికీ ఇంటి జాగా లేదు. ముఖ్యమంత్రిగారిని నేనడుగుతున్నాను హైదరాబాద్‌లో ఒక్కరికైనా ఇల్లు కట్టించారా? కనీసం భవిష్యత్తులో ఇల్లు కట్టాలంటే ప్రభుత్వ భూములను ఏమైనా మిగిల్చే పరిస్థితిలో మీరు ఉన్నారా? ఇంత దారుణమైన పరిస్థితి ఎక్కడైనా ఉందా? మరొక విషయమేమంటే అధ్యక్షా, ఎప్పుడో ఏప్రిల్ నుండి రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని చెప్పి అక్టోబర్ నుండి లిక్కరు ధర పెంచారు. అదికూడా పేదవాడు తాగే మద్యానికి ధర పెంచారు. కోటీశ్వరులు తాగే లిక్కరుకు ధర తగ్గించారు. పాపం కోటీశ్వరులు వీరు డబ్బులు పెట్టుకోలేరని వాళ్లకు రేట్లు తగ్గించాలి, పేదవాళ్లకు మాత్రం రేట్లు పెంచాలి. ఇదెక్కడి న్యాయమని నేనడుగుతున్నాను. ఈ ప్రభుత్వంలో మొత్తం అసైన్ భూములను లాక్కుంటున్నారు. ఇవన్నీ ఎవరికిస్తున్నారంటే కోటీశ్వరులకు ఇస్తున్నారు, కొన్ని అమ్ముకుంటున్నారు. ఇది కూడా చాలా దారుణంగా జరుగుతోంది. ఈ ప్రభుత్వం పేదవాళ్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్నది. వాళ్లను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లకు మాయమాటలు చెప్పి మభ్యపెట్టారు తప్ప వాళ్లకు ఒరగబెట్టిందేమీ లేదు. ఇందిరమ్మ ఆదర్శగ్రామాలు అవినీతి గ్రామాలయ్యాయి.

ఇంకొకపక్క స్థానికసంస్థలు, ముఖ్యమంత్రిగారు అపోజిషన్‌లో ఉన్నప్పుడు 'నేను ముఖ్యమంత్రి కాగానే స్థానికసంస్థలకు అధికారాలను బదలాయించడం కోసం మొట్టమొదట సంతకం పెడతాను' అని చెప్పారు. ఇంతవరకు దాని విషయంలో మీరేమీ చెయ్యలేదు. ఇసుకరేవులను వేలంపాట వేయడంలో మీ ఎమ్.ఎల్.ఏలు ఇంటర్‌ఫియర్ అయ్యి, వారు రికమెండ్ చేసే పరిస్థితి వచ్చింది. ఏలూరులో మనం చూశాం ఎమ్.పి.టి.సి.లకు అధికారం ఇమ్మని గొడవ చేస్తే, తప్పుడు కేసు పెట్టి జైలులో పెట్టారు. పద్ధతిగా సంసారం చేసుకునే ఆడపిల్లలు రాజకీయాలలోకి వస్తే, వాళ్లని జైలులో పెట్టించి, బంగారం పెట్టుకోడానికి వీలు లేదని తాళిబొట్టుకూడా తీసి వేయించారు. ముఖ్యమంత్రిగారికి సెంటిమెంటు లేదు. మీరు అన్నింటికీ నవ్వుతూనే ఉంటారు, మీకు ఏవిధమైన బాధా లేదు. ఈ విధంగా చేయించినందుకు మీ ప్రభుత్వం సిగ్గుపడాలి. ఆడపిల్లల తాళిబొట్టు కూడా తీయించి జైలులో పెట్టారంటే వారి బాధ, తపన అర్థం చేసుకునే పరిస్థితి మీకుందా? మీకు సెంటిమెంటు లేకపోవచ్చు, కానీ సాధారణ ప్రజానీకానికి సెంటిమెంటు ఉంటుంది. వారు ఎంత బాధ పడ్డారంటే, జైలు నుండి రాగానే తిరిగి వారి భర్తల చేత తాళి కట్టించుకున్నారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఉన్నట్లయితే సభ్యత గల ఆడపిల్లలెవరూ రాజకీయాలలోకి రారు. మీరు అధికారాలు ఇవ్వలేకపోవచ్చు కానీ ఈ విధంగా చెయ్యడం ఏమీ బాగోలేదు.

అక్కడే ఆడపడుచులు, మహిళా ఎమ్.ఎల్.ఏలు ఉన్నారు. వారిని అడగండి, జైలుకు వెళ్లిన వారి మనోభావాలు ఏవిధంగా ఉంటాయో వారు చెపుతారు. ఆర్ అండ్ బీ రోడ్లకు నాలుగు సంవత్సరాలు హాలిడే డిక్లేర్ చేశారు. విజయవాడ నుండి హైదరాబాద్ వరకు నేషనల్ హైవేలో మెయిన్ రోడ్డు మీద వరిపంట వేసే పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రిగారు విమానంలో, హెలికాప్టర్‌లో తిరుగుతున్నారు అధ్యక్షా, తొమ్మిది సంవత్సరాలలో ఈ రోడ్లన్నీ పతనావస్థకు

చేరుకున్నాయి. ఎలక్షన్లు వస్తున్నాయి కాబట్టి మంత్రులు వెయ్యి కోట్లు ఖర్చు పెడుతున్నామని మాట్లాడుతున్నారు. దీనికి పరాకాష్ట ఏమిటంటే ఆ మధ్య ఎన్.ఆర్.ఐ. ఒకరు 5 నెలల గర్భవతియైన తన భార్యను విజయవాడ పంపించారు. తిరిగి వస్తూనే కడుపులో బిడ్డ డైరెక్షన్ మారి ఆమె విమాన ప్రయాణం చేసి తిరిగి అమెరికా వెళ్లే పరిస్థితిలో లేదు. డెలివరీ వరకు ఇక్కడే ఉండాలని డాక్టర్లు చెప్పారు. ఈ విధంగా వారికి పుట్టబోయే బిడ్డ అమెరికా సిటిజన్‌షిప్ కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఒక పక్కన రోడ్లన్నీ ఇంత అధ్వాన్నంగా ఉంటే మంత్రిగారి ఇంట్లో టాయిలెట్లకు నాలుగు లక్షలు ఖర్చు పెట్టి సోకు చేస్తున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వచ్చినా తెలుగువాడికీ, తెలుగు జాతికీ అవమానాలు తప్పవు. చాలా వివక్షత ఉంది. ఎప్పుడూ న్యాయం జరిగే పరిస్థితి లేదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

అధ్యక్షా, తెలుగువారి ఆత్మగౌరవం కాపాడడానికే తెలుగుదేశం పుట్టింది. ఆ రోజుకానీ, ఈ రోజు కానీ అధికారంలో ఎంతో మంది కాంగ్రెస్ నాయకులు ఉన్నారు కానీ మొట్టమొదటిసారిగా తెలుగువారు ఒకరు ఉన్నారనీ, తెలుగువారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి శ్రీ ఎన్.టి.రామారావుగారు తప్ప కాంగ్రెస్ నాయకులు కారు. ఎప్పటికప్పుడు ఢిల్లీకి పోయి పైరవీలు చేసుకుంటూ అక్కడి నాయకుల మన్ననలను పొందాలని ప్రయత్నించారే తప్ప మీకు తెలుగుజాతిపైన గౌరవం గానీ, అభిమానం గానీ ఎప్పుడూ లేనే లేదు.

తెలుగు జాతిపైన గౌరవం కానీ, ప్రతిష్ట కానీ, ఆత్మగౌరవం కానీ ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలకి లేనే లేదు. అందుకని ఒకప్పుడు తెలుగు వారు బొంబాయికి పోయినా, ఢిల్లీకి పోయినా మద్రాసి అని పిల్చే పరిస్థితి. అయితే, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, ప్రపంచం మొత్తానికి చాటింది తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్.టి.రామారావుగారు. ఆ తరువాత నేను చాటాను. ఈ రోజు మీరు చూస్తే తెలుగు భాషకు ప్రాచీన భాష హోదా కావాలని మనం అడుగుతున్నాము. కేంద్రం తమిళ భాషకు ప్రాచీన భాష హోదా ఇచ్చింది. ఈ నాయకులను ఎవరికైనా వెన్నెముక ఉంటే ధైర్యం ఉంటే, ఢిల్లీకి వెళ్లండి, ప్రాచీన భాష హోదా తీసుకురండి, అంతే కానీ ఇక్కడ మా మీద విరుచుకుపడటం కాదు. మీకు ఏమాత్రం తెలుగు భాష పైన అభిమానం ఉన్నా ప్రాచీన భాష హోదా తెమ్మని అందరినీ డిమాండ్ చేస్తున్నాను. ఇంతవరకు కాలేదు. సింహాద్రి పవర్ స్టేషన్ వెయ్యి మెగావాట్లు. ఆ రోజు కేంద్రంలో ప్రధానిగా దేవెగౌడ ఉన్నారు, తమిళనాడు, కర్ణాటక, నేతలు కేంద్ర ఫైనాన్స్ మినిస్టర్ చిదంబరం ఇవ్వడానికి వీలులేదు అంటే నేను కొట్లాడి ఆంధ్రప్రదేశ్ కోసం డెడికేటెడ్ యూనిట్ క్రింద ఓన్లీ ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చే విధంగా ఒప్పించి వెయ్యి మెగావాట్ల ప్రాజెక్టు తీసుకొచ్చాము. ఈ రోజు మీరు ఎక్స్‌పాన్షన్‌కు పోతున్నారు, ఎక్స్‌పాన్షన్ పేరుతో ప్రాజెక్టుని మళ్లీ సదరన్‌గ్రిడ్ అంటూ పేరుపెట్టి, 4 రాష్ట్రాలకు కేంద్రం పంచితే మీరు ఏమి మాట్లాడలేని నిస్సహాయస్థితిలో ఉన్నారు. ఆ ప్రాజెక్టు పెట్టింది మన కోసం కనుక మనం ఇతరులకు ఎందుకివ్వాలని అడుగుతున్నాను. ఆ రోజు పోరాడి తీసుకొచ్చిన హక్కును కూడా మీరు కాపాడలేకపోయారు అంటే మిమ్ములను ఏమి అనాలో నాకు అర్థం కావడం

లేదు. ఈ రోజు మెరైన్ యూనివర్సిటీ ఇక్కడకు వచ్చింది, పోయింది. ఇప్పటికి 4 సంవత్సరాలుఅయిపోయింది. రైల్వే 5వ బడ్జెటు వచ్చింది. రైల్వేలో మన ఆదాయం చూస్తే 2వ స్థానం, ఏమి కొత్త ప్రాజెక్టులు, కార్యక్రమాలు వచ్చాయి? ఏమీ రాలేదని ఏపీకి అన్యాయం జరిగిందని కడకు ముఖ్యమంత్రిగారు కూడా వాపోయే పరిస్థితి. మీ పార్టీ అక్కడ అధికారంలో ఉండి రైల్వే బడ్జెటులో ఏపీకి అన్యాయం కంటిన్యూగా జరుగుతాఉంటే ఏమి చేశారు? మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

నేషనల్ హైవేస్, ఒకప్పుడు తమిళనాడు రోడ్ల కంటే, మన రోడ్లు మెరుగుగా ఉండేటివి. ఈ రోజు నేషనల్ హైవేస్‌కి రావలసిన బడ్జెటు అంతా తమిళనాడుకు వెళ్లిపోయింది. ముఖ్యమంత్రిగారు బాధపడే పరిస్థితికి వస్తున్నాడు, బాధపడితే సమస్య పరిష్కారం కాదు. మీకు శక్తి ఉంటే పోరాడండి, గట్టిగా ఫైట్ చేయండి. అన్యాయం మీద పోరాడి న్యాయం చేయించే శక్తి ఉండాలి. మీరు ఏదో పేపర్ల కోసం స్టేట్‌మెంటు ఇస్తే లాభం లేదు. ఈ రోజు పూర్తిగా నేషనల్ హైవేస్‌లో మనకు అన్యాయం జరిగింది. వాళ్లకి మాత్రము గ్రాంట్ అంతా పోయి వాళ్లు రోడ్లు వేసుకుంటే, మీరు ఈ రోజు బీఓటీ క్రింద టోల్‌గేట్ పెట్టుకుని డబ్బులు వసూలు చేసే పరిస్థితి వస్తాఉంది. సౌత్ ఇండియాకు రావలసిన డబ్బు అంతా తమిళనాడుకే పోయింది, ఎందుకు పోయింది? ఎందుకు తెచ్చుకోలేకపోయారు? అని అడుగుతున్నాను. ఈ ఆంధ్రప్రదేశ్ మొత్తం ఎం.పీ.లు 42 మంది, ఏమి చేశారని నేను అడుగుతున్నాను.

నేషనల్ హైవేస్‌కి రావలసిన బడ్జెటు అంతా తమిళనాడుకు వెళ్లిపోయింది. ముఖ్యమంత్రిగారు బాధపడే పరిస్థితికి వస్తున్నాడు, బాధపడితే సమస్య పరిష్కారం కాదు, పోరాడండి ఫైట్ చేయండి, న్యాయం చేయించే శక్తి ఉండాలి.

దానికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. పెట్రో కెమికల్ ఇన్‌స్టిట్యూట్ వస్తే అది కూడా పోయింది. ప్రకృతి వైపరీత్యాలకు 13,652 కోట్ల రూపాయలు అడిగితే ఇచ్చింది 482 కోట్ల రూపాయలు అంటే మీకు 3 శాతం డబ్బులూ రాలేదు. ఇటీవల జాతీయ స్థాయిలో ఏఐబీపీ క్రింద ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకున్నారు. 14 ప్రాజెక్టులు ఇచ్చారు. ఒక్క ప్రాజెక్టు కూడా తెచ్చుకొనే శక్తి మీకు లేదా అని అడుగుతున్నాను. సమాధానం చెప్పవలసిన అవసరం ఉన్నది. మీకోసం కాదు, ఇది రాష్ట్ర ప్రజల కోసం, కేంద్రంలో మీ ప్రభుత్వం ఇరిగేషన్‌లో 14 ప్రాజెక్టులు ఇస్తే 1, 2 ప్రాజెక్టులు కూడా ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడానికి మనస్సు రాలేదా? మామూలుగా ఎఐబిసి క్రింద అయితే 70, 80 శాతం ఇస్తారు, ఇది 100 శాతం ఇస్తారు, నేషన్‌వైడ్ ప్రోగ్రాము తీసుకొని 70, 80 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే, మీరు ఒక్క ప్రాజెక్టు సాధించుకోలేకపోయారు. తెలంగాణ కోసం 8 వేల కోట్ల రూపాయలు అడిగారు. ఒక్క పైసా రాలేదు. మోటరోలా, నోకియా, అల్కాటెల్, డెల్, సిడాట్, మహేంద్ర అండ్ మహేంద్ర అన్నీ తమిళనాడుకు పోయినాయి, ఇంకో దగ్గరకు పోయినాయి. మనకు రావలసింది మాత్రం రావడం లేదు.

రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు. ఇది ఒక పెద్ద జోక్, ఆ ప్రాజెక్టు నేను తెచ్చాను, ప్రధాన మంత్రితో 32 మీటింగ్‌లు, 5 వేల ఎకరాలు ల్యాండ్ ఎక్విజిషన్ నేనే చేయించాను. ఆ

ప్రాజెక్టుకి నేను వివక్షచూపించాలనుకుంటే రాజీవ్ గాంధీ పేరే తీసివేసేవాడిని. నేను ఆరోజు ఆలోచించింది ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు రాజీవ్ గాంధీ పేరుతో, డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుకి ఎన్.టి.రామారావు పేరుతో రెండూ కంటిన్యూ చేద్దామని అనుకున్నాను. దేశంలోనే తొలి గ్రీన్‌ఫీల్డు ఎయిర్‌పోర్టు ఇది. దానిలో మీరు సాధించింది ఏమీ లేదు. మీరు చేసిన పని.. ఎన్.టి.రామారావుగారి పేరు మార్చి రాజీవ్‌గాంధీగారి పేరు పెట్టడం, అర్హత లేకపోయినా యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీని పిలిపించండి. మీరు ఏమన్నా చేయండి నాకు అభ్యంతరం లేదుగానీ ప్రధానమంత్రిని పిలవకుండా సోనియాగాంధీగారిని పిల్చి ఫౌండేషన్ వేస్తారా? ఆమె చేతనే ఇనాగరేషన్ చేస్తారా? మీ పదవులు కాపాడుకోవాలంటే సోనియాగాంధీ భజన తప్పదు, అది తప్ప మీకు వేరే మార్గం లేదు. ప్రధానమంత్రిని కూడా ధిక్కరించే పరిస్థితి వచ్చింది. ఆయన పేరు ప్రస్తావించే పరిస్థితి కూడా లేదు.

మళ్లీ ఈ రోజు నేను చెబుతున్నాను. ఆ పేరు మార్చి ఎన్.టి.రామారావుగారి పేరు ఎయిర్-పోర్టుకి పెట్టకపోతే చూడండి. అది తప్పకుండా చేసి తీరుతాము. మాకూ అవకాశం వస్తుంది, ఆ రోజు మాట్లాడుతాము. నిన్న మీ సభ్యుడు శశిధర్‌రెడ్డి చెప్పాడు. నిన్న మీరు లేరు అధ్యక్షా, ఉన్నారేమో నాకు తెలియదు జనార్దనరెడ్డిగారి కండోలెన్సు మోషన్ వచ్చినప్పుడు ఇక్కడ శశిధర్‌రెడ్డిగారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని చూసి నేర్చుకోవాలి, ఆనాడు మాజీ ముఖ్యమంత్రి, మా తండ్రిగారు చనిపోతే ఫ్యూనరల్ గురించి అన్నీ అరేంజ్ చేయడమే కాకుండా ఒక మెమోరియల్ క్రియేట్ చేశారు. ఏ విధంగా చేయాల్నో అలాచేసి హుందాగా ప్రవర్తించారని వారు చెప్పడం జరిగింది. రాజకీయాల్లో హుందాతనం ఉండాలి. మీరు గౌరవంగా చేయాలి. ఒకవేళ నేను రాజకీయంగా ఆలోచిస్తే వెంగళరావుగారి పేరు పార్కుకు పెట్టను. వెంగళరావుగారి స్టాట్యూ కూడా పెట్టను. విజయభాస్కరరెడ్డిగారి పేరున కర్నూలులో బ్రహ్మాండమైన మెమోరియల్ క్రియేట్‌చేయటమేకాక హైదరాబాద్‌లోని ఒక స్టేడియంకు ఆయన పేరు పెట్టి ఒక స్టాట్యూ పెట్టించాము. బ్రహ్మానందరెడ్డిగారి పేరున పార్కు, స్టాట్యూ. మాజీ ముఖ్యమంత్రులైనా నేషనల్ లీడర్సు. ఎన్.టి.రామారావుగారి పేరు తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా ఉంటుంది.

అలాంటి వారిని మీరు అవమానం చేస్తున్నారు. అలాంటి వాళ్లను అవమానం చేసి, మీ ఉద్యోగాలు కాపాడుకోవాలని ఈ రోజు పేరు మార్చారు. ఇది అంత ఈజీగా వదిలిపెట్టము, మీరే చూస్తారు. కాంగ్రెస్ పార్టీలో కాస్తో కూస్తో ఒక స్థాయికి వచ్చింది పి.వి.నరసింహారావుగారు, ఆయన పేరు ఆలోచించవచ్చు కదా? అన్నిటికి రాజీవ్ గాంధీగారి పేరో, సోనియాగాంధీగారి పేరో కాకపోతే పి.వి.నరసింహారావుగారి పేరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు పెట్టవచ్చు కదా. దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకొనివచ్చింది పి.వి.నరసింహారావుగారే. సంపద ఏ విధంగా సంపాదించాలనే మార్గం చూపించింది పి.వి. నరసింహారావుగారే. ఆ పేరు తీసివేసి పి.వి.నరసింహారావుగారి పేరు పెట్టడంలో మాకు ఏమీ అబ్జెక్షన్ లేదు. ఈ రాష్ట్రంలో ఉండే వాళ్లను చూస్తే కేంద్ర కాంగ్రెస్ నాయకులకు చులకన, లెక్కలేని తనం. డొమిస్టిక్ ఎయిర్‌పోర్టుకు

ఎన్.టి. రామారావుగారి పేరు పెట్టమనండి. పి.వి.నరసింహారావుగారి పేరు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు పెట్టమనండి. అంతే కానీ ఎదో మాట్లాడి ఇవన్నీ చేయడం కరెక్టు కాదు. కడకు వీళ్ల పరిస్థితి ఎట్లా ఉందంటే, మా మీద వీళ్లు పులులు, ఢిల్లీకి పోతే పిల్లులు. మాకు ఆ పరిస్థితి లేదు. వెంకటస్వామిగారు మీ అందరి కంటే సీనియర్ మెంబరు. ఆయన సి.డబ్ల్యు.సి. మెంబర్‌గా ఉండి ఏ.ఐ.సి.సి. మెంబర్‌గా ఉండి, వయస్సు మళ్లిన తరువాత కూడా చలిలో ఢిల్లీకి వెళ్లి నాలుగు రోజులు కూర్చొన్నా మీ అధినాయకురాలు ఇంటర్వ్యూ కూడా ఇవ్వక, తిరిగి హైదరాబాద్‌కు వచ్చే పరిస్థితి వచ్చింది. ఇది తెలుగు వారి ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయము.

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన దళిత నాయకుడు ఒక పని మీద ఢిల్లీకి వెళితే అంత సీనియర్ నాయకుడిని కూడా మీరు అవమానించే పరిస్థితి వస్తే ముఖ్యమంత్రిగారూ, మీరు మీ పార్టీ ఆలోచించుకోవాలి. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న అంజయ్య గారికి అవమానం జరిగింది. తెలుగువారి ఆత్మగౌరవం పేరుతో తెలుగుదేశం పార్టీ పుట్టింది. ఈ రోజు వెంకటస్వామిగారికి జరిగిన అన్యాయం ఈ రాష్ట్రంలో పెనుతుఫాను సృష్టిస్తుంది తప్ప అంత తేలికగా పోదు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పోరాడే పార్టీ తెలుగుదేశం. వెంకటస్వామి గారు కావచ్చు. పి.వి.నరసింహారావు గారు కావచ్చు, ఇంకో తెలుగు వారు కావచ్చు వీళ్ల కోసం పోరాడతాము, మీ కాంగ్రెస్ పార్టీని ఎండగడతాము. తెలుగు వారి పౌరుషమేమిటో, ఆత్మగౌరవం ఏమిటో చేసి చూపిస్తాము అని నేను మీకు తెలియచేస్తున్నాను.

ఇంకొక విషయము లా అండ్ ఆర్డర్. అసలు ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా? మనము ప్రజాస్వామ్యంలో ఉన్నాము. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం శాంతిని పరిరక్షించాలి, లా అండ్ ఆర్డర్ చూడాలి, అన్ని వ్యవస్థలను సవ్యంగా నడిపించే శక్తి ఉండాలి. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను చంపితే, రాజకీయ హత్యలు చేస్తే, తప్పుడు కేసులు పెడితే తెలుగుదేశం పార్టీ భయపడుతుందని వారు అనుకుంటున్నారు అధ్యక్షా. మా పార్టీకి చెందిన 128 మందిని చంపారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా చంపారు. ఆస్తులు ధ్వంసం చేశారు, తప్పుడు కేసులు పెట్టారు, ఎస్.సి, ఎస్.టి. యాక్ట్ క్రింద 10,000 మంది పైన తప్పుడు కేసులు పెట్టే పరిస్థితి వచ్చింది. ఏ ఎమ్.ఎల్.ఎ.కి మా పార్టీ వారి మీద కోపం వస్తే, వారి మీద ఎస్.సి, ఎస్.టి యాక్ట్ క్రింద కేసు పెట్టడం, ఏదో అఘాయిత్యాలు చేశారని, లేకపోతే వేధింపులు చేయడం కోసం అన్ని కేసులు పెట్టే పరిస్థితి వచ్చింది. నేను ఈ పార్టీకి ఒక విషయము చెపుతున్నాను. దేశవ్యాప్తంగా 159 పొలిటికల్ హత్యలు జరిగితే అందులో 83 ఆంధ్రప్రదేశ్ నుంచి ఉన్నాయని 2006 నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరోలో చెప్పటం జరిగింది. దీనికి మీరు ఏమి సమాధానం చెబుతారు? మొత్తం 52.2 శాతం రాజకీయ హత్యలు ఆంధ్రప్రదేశ్‌లో జరిగాయంటే, మన రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా, లేదా? ఒక చట్టబద్ద పాలన ఈ రాష్ట్రంలో ఉందా, లేక అరాచకం ఉందా, అని మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది.

రాష్ట్రంలో జరిగే రాజకీయ హత్యల్లో, భౌతికంగా జరిగే హత్యల్లో ప్రథమ స్థానంలో, ఆర్థిక నేరాల్లో రెండవ స్థానం, ఐ.పి.సి. నేరాల్లో మూడవ స్థానం, ఆస్తుల విధ్వంసంలో మూడవ స్థానం, పోలీసులపైన ఫిర్యాదులు రావడంలో రెండవ స్థానం, పోలీసు కాల్పుల వల్ల మృతి చెందిన

వారిలో రెండవ స్థానం, భూ కబ్జాలు, రాజకీయ హత్యలు, ఫ్యాక్షనిజంకు ఇంక అడ్డమే లేదు. కడప దౌర్జన్యాలు శృతి మించి పోయాయి. హైదరాబాద్‌లో సీమ ముఠాల బీభత్సం, కడప గడప తొక్కారో ఇక్కడ టెండర్లు వేస్తే ఖబద్దార్, చంపేస్తాం. కడపలో అన్నదాతపైన పిస్తోలు, కడప వాసినంటూ బెదిరించిన కాంట్రాక్టరు, హంద్రీ – నీవాలో అలైన్‌మెంట్ మార్పు, నేను చూడలేదు, ఆర్‌డీవో, చూశానని చెబితే ఆయన ఉద్యోగం పోతుంది. ఇంకొక ప్రక్క బాంబుల తీయండిరా, హెచ్.ఎ.ఎల్.లో ఉద్యోగుల భూమిలో కట్టడాలు నేలమట్టం. రాయలసీమ వ్యక్తుల వీరంగం. ఐదు కోట్లు ఇవ్వకుంటే చంపేస్తాం, పులివెందుల వాసులమంటూ బెదిరింపులు, నగర శివార్లలో రాయలసీమ రియల్టర్ల వీరంగం, ముఖ్యమంత్రిగారూ వీటన్నిటిపైనా ఆలోచించుకోవాలి.

ఈ రోజు మీరు చూస్తే మొత్తం పులివెందుల నియోజకవర్గంలోనే రక్షణ లేని పరిస్థితి. ముఖ్యమంత్రిగారి నియోజక వర్గం చూస్తే ఫ్యాక్షన్ కార్యకలాపాలు, హత్యలు, బాంబులు, దాడులు, ఎర్రచందనం, చీకటి వ్యాపారం, అపహరణలు, వీటన్నింటిపైనా వారు సమాధానం చెప్పాలి. మీ నియోజకవర్గంలోనే లా అండ్ ఆర్డర్ పాటించలేకపోతే రాష్ట్రం మొత్తం లా అండ్ ఆర్డర్ పాటిస్తారా? అని అడుగుతున్నాను. హైదరాబాద్‌లో, చెన్నైలో, బెంగళూరులో, విజయవాడలో, తిరుపతిలో మీ అనుచరులు వెళ్లి వీరంగం, రౌడీయిజం చేస్తున్నారు. భూకబ్జాలు చేయడమే కాకుండా సెటిల్‌మెంట్‌లలో ఇన్‌వాల్వ్ అయ్యే పరిస్థితి వస్తోంది. ముఖ్యమంత్రిగారు ఒక మాఫియాగా తయారవుతున్నారు. 2006లో లింగాల మండలంలో గుణకలపల్లి సర్పంచ్ రాజగోపాల్‌ని చంపేశారు. 2006లో మీ మండలం సింహాద్రిపురంలో చంద్రునితో పాటు ఇంకొకరిని చంపేశారు. 2007లో మహేష్‌ని పులివెందులలో చంపేశారు. మహేష్ బంధువులు ఇద్దరిని దారుణంగా తల, కాళ్లు, చేతులు నరికేసి విడివిడిగా పడేస్తే ఐదు రోజుల తరువాత బాడీ రికవర్ చేశారు.

2007, జూలైలో పులివెందుల సినిమా హాలు దగ్గర ఒకరిని, ఎర్రగుడి దగ్గర ఇద్దరిని చంపేశారు. మీ నియోజకవర్గంలోనే ప్రజల ప్రాణాలకు లెక్కలేకపోతే రాష్ట్రం ఎలా ఉంటుంది? హైదరాబాద్ నేరాలకి ఒక అడ్డాగా మారిపోయింది. నిన్న ఆయేషా కేసులో నేను అనని మాటలు అన్నానని చెప్పి ముఖ్యమంత్రిగారు ఎదురుదాడి చేసే పరిస్థితి వస్తే, ఎక్కడికి తీసుకుపోతున్నారో అర్థము కావడం లేదు. వాకపల్లిలో గిరిజన మహిళల పైన అత్యాచారం జరిగితే ఇంతవరకు చర్య తీసుకోలేదు. హైదరాబాద్‌లో కానీ, రాష్ట్రంలో ఎక్కడైనా గానీ హత్యలు జరిగినా నేరాలన్నిటికీ హైదరాబాద్ కేంద్రంగా మారింది. వారణాసి, ముంబాయి, అక్షరధామ్ పేలుళ్ల వ్యూహ రచనకి కేంద్రం హైదరాబాద్. నాలుగు సంవత్సరాలలో ఐదుగురు కమీషనర్లు మారారు. మీ బాధ తట్టుకోలేక బల్వీందర్ సింగ్ 'సెలవు పెట్టి వెళ్లిపోతున్నాను' అని వెళ్లే పరిస్థితి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ నేడు నేరాంధ్ర ప్రదేశ్‌గా మారింది. అవినీతి విచ్చలవిడిగా, లెక్కలేనితనంగా ప్రారంభమయ్యే పరిస్థితి వచ్చింది.

నీటిపారుదల విషయం చూస్తే తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు దేవాదుల ప్రాజెక్టు ఎస్టిమేట్స్ చేయించాము, సీఈ, సీడీఓ క్రింద డిజైన్స్ తయారు చేయించి ఇంటర్నెట్ ద్వారా గ్లోబల్ టెండర్స్ ద్వారా ఫైనల్ చేశాము. ఆ రోజు ఎక్స్‌ప్లనేషన్ క్లాజ్ లేకుండా ఏదైతే ఇచ్చామో అదే

చేయాలని చాలా స్పష్టంగా చెప్పాము. కానీ మీరు IBM (Internal Bench Mark), EPC అని, EPC అనే పేరుతో మొత్తం కాంట్రాక్టర్లని షార్ట్ లిస్ట్ చేశారు. రాష్ట్రంలో ఎంతో మంది కాంట్రాక్టర్లు ఉంటే మీరు వారి సంఖ్యను తొమ్మిదికి తీసుకువచ్చారు. కోర్టుకు వెళితే ఇంకొకరిని ఇచ్చారు. రాజశేఖరరెడ్డిగారు తెలివిగా తొమ్మిది మంది కాంట్రాక్టర్లను నవగ్రహాలుగా పెట్టుకున్నారు. వారికే మొత్తం కాంట్రాక్టులను ఇవ్వాలనుకున్నారు. ఈ ప్రభుత్వము ఉన్నంతవరకు ఈ ప్రాజెక్టు ధర పెరగదు. అంతే ఉంటుంది. జ్యూజ ద్వారా వచ్చే కాంట్రాక్టుని సిమెంటు ధర పెరిగినా, స్టీలు ధర పెరిగినా ధర అంతే ఉంటుందని మీరు చెప్పారు. ఈ రోజు దానికి వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇచ్చి ధర పెంచే పరిస్థితికి వచ్చారు. 2007-2008 లో రెండు వేల కోట్ల రూపాయలు వారికి ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు ఆనాడు సబ్ కాంట్రాక్టర్లు ఉండరని చెప్పారు.

అదేవిధంగా ఒక వర్క్‌కు ఉదాహరణ చూస్తే 10 మంది క్యాటగిరీ ఎలో ఉన్నారు, 64 మంది క్యాటగిరీ బీలో ఉన్నారు. ఆరోజు వాళ్లే పనిచేస్తారు అని చెప్పారు. సబ్ కాంట్రాక్ట్ ఉండదు అన్నారు. ఇటీవలయితే మీరు షాక్‌కు గురైనట్లు పేపర్లో లీక్ చేసుకున్నారు. సబ్ కాంట్రాక్టర్లు లేరా ఉన్నారా? ఎందుకు ఉన్నారు? ఉంటే యాక్షన్ తీసుకోమని మాట్లాడే పరిస్థితి వచ్చింది. మీ పేషీ ఎవరెవరికి సబ్ కాంట్రాక్టు ఇవ్వాలో డిసైడ్ చేస్తోంది. ఇది వాస్తవం, మీరు నటించడం కరెక్టు కాదు. ఇక్కడ ఉన్నవాళ్లు చాలామంది సబ్ కాంట్రాక్టర్లుగా ఉన్నారు, కొంతమంది మెయిన్ కాంట్రాక్టర్లుగా ఉన్నారు. ఇరిగేషన్ ఒక ఫార్స్‌గా తయారయింది. ఈరోజు థర్డ్‌పార్టీ కంట్రోల్ అన్నారు. ఎక్కడా లేదు. వారికి శక్తి లేదు. పేరుకు పెద్ద, వూరికి దిబ్బగా తయారయిన పరిస్థితి ఉంది. ఇంకొకవైపు ఈ రోజు ఎంతమంది ఎంపిలు, ఎంఎల్ఏలు కాంట్రాక్టర్లుగా ఉన్నారు? వారి కుటుంబసభ్యులు సబ్ కాంట్రాక్టరుగా ఉన్నారో మీకు తెలుసా? అని అడుగుతున్నాను. మీకు తెలిసినా మీరు మాట్లాడరు. మీరే ఇప్పిస్తున్నారు కాబట్టి మీరు మాట్లాడే పరిస్థితి లేదు. ఒక ఉదాహరణ చెబుతున్నాను. టీడీపీ ఉన్నా, కాంగ్రెస్ ఉన్నా, కాంట్రాక్టరును, కాంట్రాక్టరుగా డీల్ చేయాలి తప్ప ప్రలోభపెట్టి రాజకీయం కోసం చూసుకోవడం మంచిది కాదు. ఎస్ఆర్ఎస్పీ మీవైపు క్యాటగిరీ 2లో 7 ప్యాకేజ్‌లు ఇచ్చారు. 35 శాతం లెస్ కోట్ చేశారు. రూ.500 కోట్ల విలువ గల ఆ పని రూ.349 కోట్లకు ఐపోయేది. దానిని 3 ప్యాకేజ్‌లుగా డివైడ్ చేశారు, 7ను 3 చేశారు, క్యాటగిరీ 1 క్రిందకు మార్చారు. అది టెండరు పిలిచారు. 12.1 ఎక్సెస్‌కు పోయింది.

అదేముందు క్యాటగిరీ 2 క్రిందకు వస్తే మైనస్ 35 శాతం. అదే క్యాటగిరీ 1 క్రిందకు వస్తే 12.5 శాతం ఎక్సెస్. రెండూ కలుపుకుంటే 47 పర్సంట్ ఎక్సెస్ కోట్ చేసే పరిస్థితి వచ్చింది. 47 శాతం మీకు పోయే పరిస్థితి వచ్చింది. రూ.50 వేల కోట్ల విలువ చేసే పనులు మీరు ఇచ్చారు. అందులో 40 పర్సంట్ వేసుకున్నా రూ.22 వేల కోట్లు కాంట్రాక్టర్లకు దోచిపెట్టే పరిస్థితి వచ్చింది. అన్నింటిలో ఇవే ఉన్నాయి. ఇంకొక ఎగ్జాంపుల్. ఎల్లంపల్లికి సంబంధించి ఆ రోజు ప్రతిపక్షంలో మేము ఉండి 2.3.2006 నుండి 17 రోజులపాటు అసెంబ్లీలో చర్చించాము. చివరకు సస్పెండ్ చేశారు. ఆ రోజు టెక్నికల్‌గా పట్టుకుని ఆ పని చేశారు. కాగ్, లోకాయుక్త మీకు రిపోర్టు ఇచ్చింది. దానికి సమాధానం ఏమి చెబుతారని అడుగుతున్నాను. రెండూ స్పష్టంగా

కాంట్రాక్టర్లకు లాభం చేయడం కోసం అనుచితమైన లాభం కలిగించడం కోసం రూ. 369 కోట్లు ప్రభుత్వం వారికి ఇచ్చారని చెప్పారు.

మీ ప్రభుత్వంలో ఎడ్వయిజర్‌గా పనిచేసే వ్యక్తి ఎన్ఎస్ఈలో పనిచేసే వ్యక్తి కోర్టుకు వెళ్లి లోకాయుక్త రిపోర్టు లీక్ చేయవద్దని అడ్డంపడ్డారు.. హైకోర్టు ఆర్డరు ఇచ్చింది, లోకాయుక్త డైరెక్షన్ ఇచ్చింది. అందులో ఏమన్నారంటే "Since the Report of Hon'ble Lokayukta is ready and kept in a sealed cover in accordance with Section 12 of the Act 11/1987, it should be forwarded to the completent authority." కోర్టు ఆర్డరు ఇచ్చి చాలారోజులయింది ముఖ్యమంత్రిగారూ, 31.12.2007 న ఇచ్చారు. చీఫ్ సెక్రటరీ దగ్గరకు మా ఎంఎల్ఎలు వెళ్లారు. కనీసం ఆ రిపోర్టు ఇవ్వండని అడిగారు. కాగ్ రిపోర్టుపైన కూడా ఎలాంటి యాక్షన్ లేదు. లోకాయుక్త రిపోర్టుపైన ఏమీ మాట్లాడే పరిస్థితి లేదు. మీకు ఇన్‌వాల్వ్‌మెంట్ లేకపోతే మీకు భాగస్వామ్యం లేకపోతే, మీ పేషీ ఇన్‌వాల్వ్ కాకపోతే ఇన్నిరోజులు ఎందుకు యాక్షన్ తీసుకోలేకపోయారు? రెండు సంవత్సరాయింది. రెండు సంవత్సరాలలో యాక్షన్ లేదంటే నాకు ఏమిచెప్పాలో అర్థం కావడంలేదు. మీరు కూడా ఆలోచించండి.

అధ్యక్షా, ఈ రోజు జలయజ్ఞం జెట్ స్పీడ్‌లో పోతోంది. దీనితో అన్ని ఇంజనీరింగ్ విభాగాలలో నాణ్యతా నియంత్రణ కుప్పకూలిపోయింది. ప్రత్యామ్నాయం. ఒక భ్రమ. అందరూ కాంట్రాక్టర్లుగా మారిపోయారు ముఖ్యమంత్రి పేషీలో నీటి పారుదల వ్యవహారం చూసే కార్యదర్శి కుమారభాను ప్రకాశిస్తున్నారు. రాష్ట్రంలో మిగిలిన శాఖలన్నింటికీ నీటి పారుదల శాఖ ఆదర్శంగా మారిపోయింది. ఎవరు ఇచ్చారు? ఎవరయితే విజిలెన్స్ కమిషనరుగా ఉన్నారో ఆయనే ఇచ్చారు. గామన్ ఇండియా మీకు బాగా తెలుసు. వారు హైదరాబాద్‌లో వర్క్ చేస్తున్నారు . పంజాగుట్ట ఫ్లైఓవర్‌కు పనిచేస్తే అది కూలిపోయింది. మనుషులు చనిపోయారు. వారిపైన యాక్షన్ తీసుకోలేదు. దానికి కమిటీ వేశారు. రిపోర్టు ఇచ్చారుగానీ యాక్షన్ మాత్రం తీసుకోలేదు. ఇదే గామన్ ఇండియా పనిచేసిన కల్వకుర్తి ప్రాజెక్టులో ప్యాకేజ్ 3 చూస్తే సర్జి పోల్ నిర్మించారు. 10 లక్షల క్యూబిక్ మీటర్లు పనిచేయాలని రూ. 250 నుండి రూ. 580 చొప్పున పనిచేయాలంటే వారు చేసింది 3 లక్షల క్యూబిక్ మీటర్లు. వారికి పే చేసిన డబ్బులు రూ. 73 కోట్లు పాతరేట్ల ప్రకారం 10 లక్షలకు ఎంత పనిచేస్తారో అంత ఇచ్చారు. ఇదే గామన్ ఇండియా సబ్ కాంట్రాక్ట్‌ను దీపికా కనస్ట్రక్షన్‌కు ఇచ్చారు. ఇదే గామన్ ఇండియా మీ జిల్లాలో మీ బ్రదర్ ఇన్‌లా ఎవరైతే మేయర్‌గా ఉన్నారో ఆ రవీంద్రనాథ్ రెడ్డికి సబ్ కాంట్రాక్టుకు ఇచ్చారు. ఇదే గామన్ ఇండియా మీ కుమారుడు కడుతున్న సిమెంట్ ఫ్యాక్టరీ కోసం బీహార్ నుంచి మనుషులను తెచ్చి చేయిస్తుంటే, అక్కడకూడా కూలిపోతే, ఒక మనిషి చనిపోయారు, ఆరోజు మీరు ప్రవేశపెట్టిన 108 అంబులెన్స్‌ను స్పాట్‌లోకి రానివ్వకుండా చేశారు. ఇక, మీకు నైతిక హక్కు ఏముందో మీరు చెప్పాలి.

అదే గామన్ ఇండియా ఎన్ని అరాచకాలు చేసినా యాక్షన్ తీసుకోలేదంటే దీనిని బట్టి స్పష్టంగా అర్థమవుతుంది. ఈ కాంట్రాక్టర్లందరూ పూర్తిగా మీ కనుసన్నలలో మెలుగుతున్నారు. ఇదికాక నిన్న ఎంత ధైర్యం అధ్యక్షా, సోమశిల స్వంత వాళ్లకే, బ్రాహ్మణి జగన్ కర్మాగారాల కోసం

12 టీఎంసీ నీళ్ల తరలింపునకు వ్యయం రూ.3,500 కోట్లు. మీ స్వంత ఫ్యాక్టరీల కోసం రూ.3,500 కోట్లు ఖర్చు పెట్టించి, ఏ నెల్లూరుజిల్లాకు నీళ్లు ఇవ్వాలో వారికి ఇవ్వకుండా మీ ఫ్యాక్టరీకి తెచ్చుకునే పరిస్థితి వస్తే ఎంత దారుణమో మీరే ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇది నేను చెప్పడం కాదు, మీ కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారు ఈ ప్రభుత్వంలో అవినీతి, మనోవేగాన్ని మించిపోయిందని చెబుతున్నారు. నేను పేర్లు చెప్పి ఇబ్బంది పెట్టదలచుకోలేదు. వాళ్లే చెప్పే పరిస్థితి వచ్చింది. ఇంకొకాయనయితే ఈ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయం అయింది అంటూ లెటర్ రాశాడు. పార్టీపేరు చెప్పి వందల కోట్లు, వేల కోట్లు దోపిడీ చేస్తున్నారు అంటూ వాళ్ల ఎంపీలు, ఎంఎమ్ఏలు మాట్లాడే పరిస్థితి ఉంది.

రెండవది భూములు. బ్రిటిష్‌వారు గానీ, నిజాంగానీ కొంత భూమిని భావితరాల కోసం వదిలిపెట్టారు. వీళ్లు మాత్రం చాలా దారుణం ఏ డిపార్ట్‌మెంట్‌నూ వదిలిపెట్టలేదు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని వేశారు చైర్మన్‌ను మాత్రం వేశారు. నాలుగు సంవత్సరాలయింది. మెంబర్స్‌ను వేస్తే మీటింగ్ పెట్టాలి అని మీటింగ్‌లు పెట్టకుండా మొత్తం సెటిల్‌మెంట్ చేసుకోడానికి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని వేసుకున్నారు. ఇంకొకవైపు హౌసింగ్ బోర్డు పెట్టారు. ఈ భూములలో పేద, మధ్య తరగతి వర్గాలకు ఇండ్లు కట్టించి ఇస్తామని హౌసింగ్ బోర్డు పెట్టారు. హౌసింగ్ బోర్డు ద్వారా ఏ కార్యక్రమం చేశారు? ఇంకొకవైపు ఐఐసీ ఇండస్ట్రీస్ కోసం పెట్టారు. అది పూర్తిగా అవినీతిమయం అయే పరిస్థితి వచ్చింది. ఎంత దారుణమంటే 25 మంది వ్యక్తులకు రూ.97 వేల కోట్ల విలువచేసే ఆస్తులను ఇచ్చారు. ఒక ప్రొసీజర్, ఏదీలేకుండా 97 వేల ఎకరాలు సుమారు 1 లక్ష కోట్ల విలువచేసే ఆస్తిని మీకు కావలసిన వ్యక్తులకు అప్పగించారు. ల్యాండ్ గ్రాబింగ్‌లో ఇన్‌వాల్వ్ అయ్యారు. ఇన్‌ఫోసిన్‌కు 447 ఎకరాలు ఇచ్చారు. అది సుమారు రూ.2,000 కోట్లు అమ్ముతుంది. ఇందుకు సంబంధించి నిన్ననే చెప్పాను. ఆ ప్రాజెక్టుకు ఎవరైనా కనీసం రూ.3,000 వేల కోట్లు ఇస్తారు. విశాఖపట్టణంలో అడిలైట్ కంపెనీకి 1,000 ఎకరాలు ఇచ్చారు. ఇది సుమారు రూ.4,000 కోట్ల విలువచేసే భూమి. అదేవిధంగా పుప్పాలగూడ, కోకాపేట ఇవయితే ఎకరా సుమారు 20 కోట్లు చేస్తుంది. ఈ విధంగా భూములను మీరు అన్యాక్రాంతం చేసే పరిస్థితి వచ్చింది ఇట్లాగే నాదర్‌గుల్ భూములు ఇచ్చారు.

ఈరోజు ఎంబీఎన్ అని గచ్చిబౌలి దగ్గర రాంకీ, ఎండీఎం సంస్థలకు ఇచ్చారు. ఇందులో ఎంబీఎన్‌కు 19 ఎకరాలు, రాంకీకి 19 ఎకరాలు, ఇందూకు 65 ఎకరాలు ఇచ్చారు. దాని పక్కనే కేపీఎస్‌బీ పక్కన 24 ఎకరాలు ఆక్షన్ వేశారు. దానిని మిలీనియం ప్రాపర్టీస్ అనే కంపెనీ రూ.22 కోట్లు ఎకరా వంతున కొనుగోలు చేసింది. మొత్తం 252 కోట్లకు ఆ భూమి కొన్నారు. వీరి ముగ్గురికి ఇచ్చింది 103 ఎకరాలు. దాని విలువ చూస్తే రూ.2,266 కోట్లు చేస్తుంది. ఈ ముగ్గురు వ్యక్తులకు వేలకోట్లు భూమి పంచిపెట్టే పరిస్థితి వచ్చింది. ఈ రోజు ఔటర్‌రింగ్‌రోడ్ మొత్తం వంకర టింకరగా కొన్ని వేల కోట్లు ఇందులో చేతులు మారాయి. ముఖ్యమంత్రిగారి కుటుంబం, బంధువులు, ఎంఎల్ఏలు, ఎంపీలు ఇన్‌వాల్వ్ అయిన పరిస్థితి ఉంది. హౌసింగ్ బోర్డులో జాయింట్ వెంచర్ పెట్టారు. పట్టణ భూ గరిష్ట పరిమితికి తూట్లు పెట్టారు. ఇంకొకవైపు అర్బన్ ల్యాండ్ సీలింగ్ 500

ఎకరాలు ఇచ్చే పరిస్థితి ఉంది. ఇది కాకుండా పట్టణాభివృద్ధి సంస్థలు అన్నీ కూడా ఉదాహరణకు మియాపూర్‌లో చూస్తే 104 ఎకరాలు ఆక్షన్ వేసే రూ.500 కోట్లు వచ్చింది. ఇలాంటి విలువ కలిగిన భూములు అమ్మే పరిస్థితి వచ్చింది. ఇంకొకవైపు రంగారెడ్డి జిల్లాలో ఎపీఐఐసీ అయితే చాలా దారుణం. హైదరాబాద్ చుట్టుప్రక్కల 1,500 ఎకరాలు భూమి కావాలని నోటిఫికేషన్ ఇవ్వడం, 6 వేల ఎకరాలు ఎస్టిమేషన్ చేసుకోవడం, ఇందులో కూడా నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత విత్‌డ్రా చేసుకోవడం జరిగింది. తుమ్మలూరు, ముంబాలలో ల్యాండ్ ఎక్విజిషన్‌కు పెట్టి మళ్లీ నోటిఫికేషన్ విత్‌డ్రా చేసుకుని 470 ఎకరాలు చేశారు. ఇవన్నీ చూచినపుడు రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఎంత దారుణంగా ప్రవర్తిస్తున్నదో, సుమారు 1 లక్ష ఎకరాలు కొట్టేసే పరిస్థితి ఉన్నది. ఇది కాకుండా ఎస్ఈజెడ్‌లలో కూడా పెద్దఎత్తున అవినీతి జరుగుతున్నది. 71 ఎస్ఈజెడ్‌లు తీసుకున్నారు. అందులో చాలా పెద్దఎత్తున అవినీతి జరుగుతోంది.

ఇక మూడవది ఖనిజ సంపద. రాష్ట్రంలో ఖనిజసంపదను ముఖ్యమంత్రిగానీ, ముఖ్యమంత్రి బినామీ కంపెనీలు గానీ అన్యాక్రాంతం చేసుకునే పరిస్థితి వచ్చింది. దీనికి ఒక ఉదాహరణగా గెలాక్సీ గ్రానైట్‌ను జనార్ధన రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తన కొడుక్కు ఇస్తే ఇదే హౌస్‌లో మేము పోరాడి కాపాడాము. గ్లోబల్ టెండరులో రూ.44,900 క్యూబిక్ మీటరుకు ఇస్తే, దానిని ఈ ముఖ్యమంత్రి వచ్చి క్యాన్సిల్ చేసి రూ.4,400 కోట్లకు ఇచ్చారు. ఈ ఒక్క టెండరు వల్లనే ప్రభుత్వానికి రూ.9 వేల కోట్లు నష్టం వచ్చింది. ఆ రూ.9 వేల కోట్లు వచ్చి ఉంటే ఈ ప్రభుత్వానికి డబ్బుల సమస్య లేదు. రైతులకు సమస్య లేకుండా, ఆత్మహత్యలు చేసుకోకుండా చూసే పరిస్థితి ఉండేది.

హౌసింగ్ బోర్డులో జాయింట్ వెంచర్ పెట్టారు. పట్టణ భూ గరిష్ట పరిమితికి తూట్లు పెట్టారు. ఇంకొకవైపు అర్బన్ ల్యాండ్ సీలింగ్ 500 ఎకరాలు ఇచ్చే పరిస్థితి ఉంది.

ఓబుళాపురంలో ఐరన్‌ఓర్ కొన్ని వేల కోట్ల రూపాయల విలువచేసే ఆస్తి అన్యాక్రాంతం చేసి స్టీల్ ఫ్యాక్టరీ పెట్టుకునే పరిస్థితి వచ్చింది. ఇంకొకవైపు గిరిజనుల హక్కులు కాలరాసేవిధంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా బాక్సైట్ మొత్తం తీసుకునే పరిస్థితి వచ్చింది. బీచ్‌శాండ్ కూడా అదే పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రంలో కాబోయే రోజులలో ఎక్కడా కూడా మైనింగ్ ఉండదు మొత్తం అన్యాక్రాంతమయింది. ఇది చాలా దారుణమని తెలియజేస్తున్నాను. ఇంకొక వైపు రాష్ట్రంలో 2,600 విజిలెన్స్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో 230 మంది పేర్లుంటే ముఖ్యమంత్రిగారి పేషీనుండి వారికి అండగా నిలబడి ఇవన్నీచేసే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారు గానీ, మంత్రులు గానీ, ఎంఎల్ఏలు గానీ పూర్తిగా అవినీతికి పాల్పడుతున్నారు. ఒక మంత్రి డ్రైవర్ల పేరుతో, వంటమనుషుల పేరుతో సిమెంట్ ఫ్యాక్టరీలు పెట్టే పరిస్థితి ఉంది. ఇంకొక ఎంఎల్ఏ ల్యాండ్ కొంటున్నాడంటే ఆయన డ్రైవరుపేరుతో, పనిచేసేవారి పేర్లతో, చివరకు రౌడీషీటరు పేరుతో కొనే పరిస్థితి ఉంది.

(స్పీకర్ సభను వాయిదా వేశారు)

కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి విధానాలపై
తెలుగుదేశం పార్టీ ధర్నా

'ఈ పాలనలో అన్ని రంగాల్లో అవినీతి, అక్రమాలు రాజ్యమేలుతున్నాయి'

గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

09 జూన్, 2009

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఎన్నికలు అయిన తరువాత, మొట్టమొదటిసారిగా గవర్నర్ గారు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం చేయడం, దానిపైన ఈరోజు మొట్టమొదటిసారిగా చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా ఎన్నికలయిన తరువాత, మొట్టమొదటిసారిగా మనమందరం ఇక్కడ సమావేశమయ్యాం. ఈ సందర్భంగా 2004లో తొలిసారి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ, తిరిగి 2009 ఎన్నికల్లో కూడా ప్రభుత్వం కొనసాగించేందుకు ప్రజలు తీర్పునివ్వడం, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని, అదేమాదిరిగా ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారిని తెలుగుదేశం పార్టీ తరఫున అభినందిస్తున్నాను. మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను...

అదే సందర్భంగా అధ్యక్షా, కొన్ని విషయాలు కూడా గుర్తు పెట్టుకోవాలి. ఈ ఎన్నికల్లో మీరు కూడా అక్కడుండి, కొన్ని విషయాలు చెప్పారు. మీ అబ్జర్వేషన్స్ ఇచ్చారు. అయితే, ఎన్నికల్లో కూడా ఇటీవల ముఖ్యమంత్రి గారు కూడా కొన్నిచోట్ల మాట్లాడుతున్నారు. ఇందులో సమీక్ష

చేసుకునేటప్పుడు, రూలింగ్ పార్టీ కూడా ప్రాపర్‌గా సమీక్ష చేసుకుంటే, ఎవరికి ఏవిధంగా ప్రజలు తీర్పునిచ్చారో అర్థమవుతుంది. ఎందుకంటే అధ్యక్షా, ఎన్నికల్లో గెలవడం ముఖ్యం. ఒక్క ఓటుతో గెలిచినా గెలుపే.. అందుకే చాలా స్పష్టంగా వాళ్లు గవర్నమెంట్ ఫార్మ్ చేశారు. అందుకే నేను వారికి అభినందనలు తెలియజేశాను, అయితే 36.56 శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తీర్పిచ్చారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ 1.8 శాతం ఓట్ల తేడాతో గెలిచింది. ముఖ్యమంత్రిగారు ఫస్ట్ మీటింగ్‌లోనే చాలా విషయాలు, చాలా విమర్శనాత్మకంగా స్టాటిస్టికల్ ఫిగర్స్ అన్నీ ఇచ్చి మాట్లాడారు. నేను కూడా వారిని విమర్శించాలని విమర్శించడం లేదు. కానీ, వాస్తవాలను ప్రజలకు ఈ సభ ద్వారా తెలియజేయాల్సిన అవసరముంది. అదీగాకుండా ఇది ఇర్రెలవెంట్ కూడా కాదు. ఎందుకంటే ప్రభుత్వ కొనసాగింపు, సుస్థిరత, పనితీరు కోసం నిర్ణయాత్మకంగా ఓటు చేయడంలోనూ, అన్ని రకాల ప్రలోభాలను, వేర్పాటువాద, వ్యతిరేకవాద రాజకీయాలను సంపూర్ణంగా నిరాకరించడంలోనూ, ప్రజలు పరిపక్వ స్థాయికి చేరుకోవడం పట్ల ఆశ్చర్యపడుతున్నానని గవర్నర్ గారు చెప్పారు.

అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం క్యాబినెట్ అప్రూవ్ చేసి పంపించేదే కాబట్టి, వారు చెప్పినదానికి నేను ఇవన్నీ మీకు చెప్పాల్సి వస్తోంది. ఇంకొకపక్క, 2004లో కాంగ్రెస్ పార్టీకి 48.64 శాతం ఓట్లు వచ్చాయి. ఈరోజు వచ్చింది 36.56 శాతం. అంటే దగ్గరదగ్గరగా 12 శాతం ఓట్లు అప్పటికీ ఇప్పటికీ... తగ్గే పరిస్థితి వచ్చింది. 2004లో తెలుగుదేశం పార్టీకి 37.60 శాతం ఓట్లు వస్తే, 2009లో మీకు వచ్చింది 36.56 శాతం. 2004లో మాకు వచ్చిన దాని కంటే తక్కువ ఓట్లు వచ్చినా, ఈ రోజు మీరు గవర్నమెంట్ ఫార్మ్ చేశారు. దానికి అనేక కారణాలున్నాయి.

అదేవిధంగా మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్రంలో 1978లో త్రిముఖ పోటీ జరిగింది. మళ్లీ 2009లో త్రిముఖ పోటీ జరిగింది. ఆ రోజు జనతాపార్టీ, రెడ్డి కాంగ్రెస్, ఇందిరా కాంగ్రెస్ వీళ్లందరూ పోరాడితే, 39 శాతం ఓట్లతో 175 సీట్లు గెలిచారు. ఈసారి 36.56 శాతం ఓట్లతో 156 సీట్లు కాంగ్రెస్ వాళ్లు వీళ్లు గెలిచారు, అధ్యక్షా, ఈ రోజు మీరొక్కసారి ఆలోచిస్తే, ప్రజలు 47 మందిగా ఉన్న టీడీపీ మెంబర్లను, 92 మందిని గెలిపించారు. మహాకూటమి నుంచి మొత్తం 107 మందిని గెలిపించారు. మీరు 156 మంది గెలిచారు. ఇంకొకపక్క గెలుపు ఓటములను చూస్తే, ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మొట్టమొదటిసారిగా 1983లో వచ్చిన తరువాత చూస్తే, కాంగ్రెస్ పార్టీకి దీటైనటువంటి ఒక ప్రతిపక్షంగా, ఒక ఆల్టర్‌నేటివ్‌గా మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్రంలో రావడం జరిగింది. అంతకుముందు చరిత్ర చూస్తే, ఎప్పుడూ కూడా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఏ పార్టీ కూడా ఉండేది కాదు. ఆవిధంగా మీరు కూడా నిన్న మీ తండ్రి గారి రాజకీయ జీవితం గురించి చెప్పారు. ఆ విధంగా ఆలోచించినప్పుడు, మొట్టమొదటిసారిగా 1983లో కాంగ్రెస్ పార్టీకి దీటుగా తెలుగుదేశం పార్టీ వచ్చి ఆ ఎన్నికల్లో 203 సీట్లు గెలిచింది. అప్పుడు కాంగ్రెస్ పార్టీకి 60 సీట్లు వచ్చాయి.

ఎందుకంటే చరిత్ర కూడా ఒకసారి చూడాలి. ఈ రోజు మీరు మాట్లాడినప్పుడు, అది కూడా విశ్వసనీయత గురించి మాట్లాడుతున్నాను. 1985లో చూస్తే, 202 సీట్లు తెలుగుదేశం పార్టీకి

వస్తే, 50 సీట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. 1989లో 74 సీట్లు తెలుగుదేశం పార్టీకి వస్తే, 181 సీట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. 1994లో 216 సీట్లు తెలుగుదేశం పార్టీకి వచ్చి, 34 సీట్లు మా మిత్రపక్షాలకు రాగా, 26 సీట్లు మాత్రం కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. ఆరోజు ప్రధాన ప్రతిపక్షంగా కూడా కాంగ్రెస్ పార్టీ లేకుండా పోయే పరిస్థితి వచ్చింది. 1999లో 180 సీట్లు తెలుగుదేశం పార్టీ గెలిచి, 12 సీట్లు ఆరోజు మిత్రపక్షమైనటువంటి బి.జె.పి. గెలిచింది. 2004లో కాంగ్రెస్ పార్టీ చూస్తే, మిత్రపక్షాలతో కలిసి కూటమిగా ఆరోజు 230 సీట్లు మీరు గెలిస్తే, మేము 47 సీట్లు గెలిచాం. ఈరోజు మీరు 156 సీట్లు గెలిస్తే, మేము 107 సీట్లు గెలిచే అవకాశమొచ్చింది. దీన్ని బట్టి అనేక సందర్భాల్లో మీరు చూస్తే, మొత్తం 7 సార్లు ఎన్నికలు జరిగితే, 4 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తే, 3 ఎన్నికల్లో మీరు గెలిచారు తప్ప, ఈరోజు ఏదో ఓడిపోయినంత మాత్రాన ప్రజల మ్యాన్‌డేట్ లేదనే విధంగా మాట్లాడటం కరెక్టు కాదు. ఆ విషయాన్నే నేను చాలా స్పష్టంగా చెప్పదలుచుకున్నాను.

తెలుగుదేశం పార్టీ ఒక ప్రతిపక్షంగా, నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఎక్కడికక్కడ ప్రజల సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తాం, ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువస్తాం. ఎప్పటికప్పుడు మీరు చేసే మంచి పనులకు పూర్తిగా సహకరిస్తాం. మీరు కేంద్రం నుంచి ఫండ్స్ తీసుకురావాలంటే మావంతు కర్తవ్యాన్ని కూడా మేము నెరవేరుస్తాం. అదేమాదిరిగా, ప్రజా వ్యతిరేక విధానాలుంటే, ఎక్కడికక్కడ చెప్పడం, మీ మీద ఒత్తిడి తీసుకురావడం, మా ప్రధానమైన బాధ్యతని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను. అనేక సందర్భాలలో మనం చూస్తున్నాం. సాంప్రదాయాల గురించి మాట్లాడుతున్నారు. అదేమాదిరిగా, ఇంకోపక్క చూస్తే, విలువల గురించి మాట్లాడుకుంటున్నాం. ఈ హౌస్‌లో ఒక సంప్రదాయం ఉంది. ఎవరైతే సీనియర్ మోస్ట్ మెంబర్ ఉంటారో, వారిని ప్రొటెం స్పీకర్‌గా పెట్టే ఆనవాయితీ, ఇప్పుడు కాదు అధ్యక్షా, ఎప్పటినుంచో వస్తోంది. ఏ రాజకీయ పార్టీలోనైనా ఇది ఉంది.

అధ్యక్షా, డెమొక్రసీలో ఏ రాజకీయ పార్టీ అయినా, వారి అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం ఉంది. ఇదే హౌస్‌లో కొన్ని చర్చకు వచ్చినప్పుడు ఆ అంశాలపైన మా అభిప్రాయాలను కూడా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఆ ఉద్దేశంతోనే నేను ఇవన్నీ చెబుతున్నానుగాని మరొకటి కాదు. నేను కూడా బ్రీఫ్‌గానే ఇవన్నీ చెప్పబోతున్నాను. కానీ, ఒక్క విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. ఏ సాంప్రదాయమైనా వన్ సైడ్ ఉండదు. రెండు పక్కల ఉంటుంది. దీనికి ఎక్కువ బాధ్యత అధికారపక్షంపైన ఉంటుంది. దానిని గౌరవించే బాధ్యత ప్రధాన ప్రతిపక్షం పైన ఉంటుంది. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోకుండా, మేము ఏం చేసినా, ప్రధాన ప్రతిపక్షం వినాలి, చేయాలి. మేము చెప్పిందే జరగాలి, అనే ఆటిట్యూడ్ ఉన్నప్పుడు, తప్పకుండా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజాస్వామ్యంలో ఏం చేయాలో అది చేసే హక్కు కూడా తెలుగుదేశం పార్టీకి ఉందని, ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా, ప్రొటెం స్పీకర్, స్పీకర్ ఎంపిక విషయంలోగాని చర్చ జరిగినప్పుడు మీరు క్లారిఫికేషన్ బీఏసీలో ఇస్తే, నేను కూడా మీకు చెప్పాను. మేము కూడా పూర్తిగా సహకరిస్తామని చెప్పి, డిప్యూటీ స్పీకర్ విషయం వస్తే, ఇంకా ఒక అడుగు

ముందుకు వచ్చి, నామినేషన్ వేయకుండా మేము సహకరించిన విషయం మీరు మర్చిపోరనే విషయం కూడా నేను గుర్తుచేస్తున్నాను. కాబట్టి, ఈ విషయాలన్నింటినీ మనం ఆలోచించినప్పుడు ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఒక్క రాజశేఖరరెడ్డిగారి మార్క్ ప్రజాస్వామ్యం కాదు. చాలా చోట్ల ప్రజాస్వామ్యాలున్నాయి, హౌసులున్నాయి. ప్రధానంగా పార్లమెంట్ ఉంది. ఈ విషయాలను మనం గుర్తుపెట్టుకొని, సభా సంప్రదాయాలనుగానీ, కన్‌వెన్షన్స్ గానీ, ట్రెడిషన్స్‌ను గానీ మీరు గౌరవిస్తే, తిరిగి గౌరవించడానికి తెలుగుదేశం పార్టీ అన్నివిధాలా సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, విశ్వసనీయత గురించి మాట్లాడాలి. ఎందుకంటే, ముఖ్యమంత్రిగారు, నేను ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చాము. ఎవరెవరి విశ్వసనీయత ఏమిటి? అనే దాని మీద డా॥ రాజశేఖరరెడ్డి గారికి, నేను కొన్ని సూచనలను కూడా చేయదల్చుకున్నాను. నన్ను గురించి ఇంతకు ముందు కూడా మాట్లాడారు. ఈరోజు హౌస్‌లో ఒక్కసారి చూస్తే, తెలంగాణ అంశాన్ని ఒక ఉదాహరణగా తీసుకుందాం. ఎవరెవరి విశ్వసనీయత ఎంత అనేది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ అధ్యక్షా, కరెంట్ సబ్జెక్ట్ కూడా అది. 2004లో మీరు తెలంగాణ ఇస్తామని చెప్పి, టి.ఆర్.ఎస్.తో పొత్తు పెట్టుకొని, ఆరోజు ఎన్నికలకు వెళ్లారు.

ఈ విషయాలను మనం గుర్తుపెట్టుకొని, సాంప్రదాయాలనుగాని, కన్‌వెన్షన్స్ గాని, ట్రెడిషన్స్ గాని గౌరవిస్తే, తిరిగి గౌరవించడానికి తెలుగుదేశం పార్టీ అన్నివిధాలా సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇది విశ్వసనీయతకు సంబంధించిన విషయం. ముఖ్యమంత్రిగా ఉండే ఒక వ్యక్తికి విశ్వసనీయత పెరిగితే, దానివల్ల రాష్ట్రానికి మేలు జరుగుతుంది. ప్రజలకు మేలు జరుగుతుంది. అదేమాదిరిగా ప్రతిపక్ష నాయకుడిగా, నేను కూడా విశ్వసనీయతను పెంచుకోవాల్సిన అవసరముంది. ఎప్పుడైతే, అటువంటి విశ్వసనీయత పెంచుకుంటామో, అప్పుడు మనకు గౌరవం పెరుగుతుంది. సభ హుందాతనం పెరుగుతుంది. రాష్ట్ర ప్రజలకు కూడా ఆదర్శంగా ఉంటాం. చెప్పేదొకటి, చేసేదొకటి అన్నట్లుగా చేస్తే, అది కరెక్ట్ కాదు అధ్యక్షా. అందుకనే ముఖ్యమంత్రిగారికి ఒక సూచన చేస్తున్నాను. వారి రిప్లైలో చెప్పమనండి.

అధ్యక్షా, ఈరోజు తెలంగాణ అంశానికి సంబంధించి ప్రణబ్ ముఖర్జీ కమిటీ వేశారు. దానికి సంబంధించి ఇక్కడ మీ పార్టీ నుంచి కనీసం ఒక ఉత్తరం కూడా ఇవ్వలేదు. మీ ఒపీనియన్ కూడా చెప్పలేదు. ఎక్సెప్ట్ కాంగ్రెస్ పార్టీ అన్ని రాజకీయ పార్టీలు చెప్పాయే తప్ప కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ దాని అభిప్రాయం చెప్పలేదు. ఇక్కడ టి.ఆర్.యస్. పార్టీని ఏవిధంగా స్ప్లిట్ చేశారో చూశాము.

అధ్యక్షా, మీ దగ్గర కాపీ ఉంటే తెప్పించుకోండి లేదంటే ఒకసారి నేను ఆ కాపీని పంపిస్తాను మీరు చూడండి. ఇదే హౌస్‌లో 12.11.1999 నాడు ఈ ముఖ్యమంత్రిగారు అపోజిషన్ లీడర్‌గా ఏం మాట్లాడారో ఒకసారి చూడండి అధ్యక్షా. నేను ఆవిధంగా హార్ష్‌గా కూడా ఎక్కడా పోవడం లేదు. వ్యక్తిగత విమర్శలకు కూడా పోవడం లేదు. కేవలం వాస్తవాలు మాత్రమే చెబుతున్నాను. "ప్రభుత్వ కొనసాగింపు సుస్థిరత, పనితీరు కోసం నిర్ణయాత్మకంగా ఓటు చేయడంలోను అన్ని

రకాల ప్రలోభాలు, వేర్పాటువాద, వ్యతిరేకవాద రాజకీయాలు సంపూర్ణంగా నిరాకరించడంలోను ప్రజల పరిపక్వ స్థాయికి నేను ఆశ్చర్యపోతున్నాను" అని గవర్నర్ గారు చెప్పారు. ఈ విశ్వసనీయత చూసిన తర్వాత ఆశ్చర్యపోయేది ఆయన కాదు, ప్రజలు ఆశ్చర్యపోతున్నారని నేను చెబుతున్నాను. ఎన్నికల కంటే ముందు ఇదే కాంగ్రెస్ పార్టీ చెప్పింది ఏమిటి? తెలంగాణ వస్తే మాతోనే వస్తుంది, మేమే తీసుకువస్తామని చెప్పారు. కాంగ్రెస్ నాయకులంతా ఊరూరా ఆ మాట చెప్పినది వాస్తవం. అదేవిధంగా ఎన్నికలు అయ్యాయి, ఫేజ్-1 అయింది, ఫేజ్-2 వచ్చింది. ఫేజ్-2 వస్తూనే ముఖ్యమంత్రి గారు వెంటనే నంద్యాలకు వెళ్లి మాట మార్చేసి 'ప్రజలారా జాగ్రత్త, తెలంగాణ విడిపోతే ఆంధ్ర ప్రాంతం వారు హైదరాబాద్‌లో వ్యాపారాలు మరియు ఇతర పనులు చేసుకోకుండా తెరాస చంద్రశేఖర్‌రావు కోత పెడతారు. హైదరాబాద్ మన రాష్ట్రంలో లేకుండా పోతుంది. అక్కడికి వెళితే విదేశీయులం అవుతాము' అని చెప్పారు. ఆవిధంగా ముఖ్యమంత్రిగారు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. హైదరాబాద్ వెళ్లాలంటే వీసా తీసుకోవాలనే విధంగా వారు మాట్లాడే పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రిగారి కుటుంబ సభ్యులు బెంగళూరులో వ్యాపారాలు చేస్తున్నారు. మరి బెంగళూరు మన రాష్ట్రంలో లేదు. బెంగుళూరు వెళ్తూ వ్యాపారాలు చేస్తూ వారు వీసాలు తీసుకుంటున్నారా అని చెప్పవలసిందిగా నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, గవర్నర్స్ అడ్రెస్‌లో వేర్పాటు వాదాన్ని తిరస్కరించారని ఒక పక్క చెబుతూనే మళ్లా రోశయ్య గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేశాం, ఆ కమిటీ రిపోర్టు వచ్చిన తర్వాత ఏం చర్యలు తీసుకోవాలో తీసుకుంటామని వారు చివరికి చెప్పారు. అంటే ఇన్నిసార్లు మాట మారిన దానికి విశ్వసనీయత ఏమిటో ముఖ్యమంత్రి గారే చెప్పాల్సిన అవసరం ఉన్నది. రెండవది, ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ నా విశ్వసనీయత గురించి విమర్శిస్తూ మాట్లాడుతుంటారు. ముఖ్యమంత్రిగారు 1978 సంవత్సరంలో ఏ పార్టీ నుంచి గెలిచారు? రెడ్డి కాంగ్రెస్‌లో గెలిచారు. ఇందిరా కాంగ్రెస్‌లో గెలవలేదు. మూడు నెలలు కాగానే రెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి ఇందిరా కాంగ్రెస్ పార్టీకి వచ్చారు. ఆ సమయంలో నేనూ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను. ఆరోజు శ్రీమతి ఇందిరా గాంధీ ఆంధ్రప్రదేశ్‌కు వస్తే బట్టలు మార్చుకోవాలంటే రూం ఇవ్వకుండా అడ్డుపడిన పార్టీ రెడ్డి కాంగ్రెస్. గెస్ట్‌హౌస్ కూడా ఇవ్వకుండా బట్టలు కూడా మార్చుకోవడానికి సహరించకుండా చేశారు. అయితే అధ్యక్షా, ముఖ్యమంత్రి మొదటి నుంచి ఇందిరా కాంగ్రెస్‌లో ఉన్నట్లు, ఆ పార్టీని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినట్లు మాట్లాడటం ఇదేనా మీ విశ్వసనీయత అని నేను అడుగుతున్నాను. మూడవది 1999 ఎన్నికల గురించి వారికి గుర్తు చేస్తున్నాను. రాబోయే రోజులలో విశ్వసనీయత కోసం ప్రయత్నం చేస్తారేమో. మనం ఒక రోజు ఒక మాట చెప్పాం. ఆ మాట తప్పితే మనం విశ్వసనీయతను కోల్పోతామనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి గారికి అప్పుడప్పుడు నేను రిమైండ్ చేస్తుంటాను. ఇప్పుడు రిమైండ్ చేస్తున్నాను. 1999 ఎన్నికలలో ముఖ్యమంత్రి గారు మొత్తం బాధ్యతలు తీసుకుని ఒక మాట చెప్పారు. ఈ ఎన్నికలలో మేం గెలవకపోతే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటానని అప్పుడు చెప్పారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ తమది మాట తప్పే వంశం కాదని చెబుతుంటారు, ఇప్పుడు కూడా అంటూనే ఉన్నారు. నేను దాని గురించి కూడా అడగడం లేదు. ఆ విషయాన్ని వారి విజ్ఞతకు, విశ్వసనీయతకు వదిలి పెడుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి విశ్వసనీయత గురించి నేను కొన్ని సలహాలు ఇస్తాను. మీరు అన్యథా భావించకూడదు. ఎందుకంటే, నిన్న ఉదయం జరిగిన సంఘటన. అధ్యక్షా, మీకు తెలుసు. **Yesterday,** ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఏమిటంటే.. 1996వ సంవత్సరంలో తాను పార్టీకి వ్యతిరేకంగా పనిచేశానని, ఆ తరువాత ఎంపీ ఎన్నికలలో సొంత పార్టీ అభ్యర్థులపైన, తాను కూడా ఓడిపోయే పరిస్థితి వచ్చిందని, ఆరోజు తాను చేసిన పని మీరు చేయొద్దని సొంత పార్టీ నేతలకి హితవు చెప్పారు. అదీ వారి విశ్వసనీయత. అధ్యక్షా, మొన్న సాధారణ ఎన్నికలు జరిగాయి. సరే మేము కూడా గెలుస్తామని అనుకున్నాం. 2004వ సంవత్సరంలో మీరు ఊహించినట్టుగానే, మేము కూడా ఇప్పుడు అదే మాదిరిగానే ఊహించాం. మీరు కూడా 2004లో గెలవమనే ఉద్దేశంతో ఇడుపులపాయకు, బెంగళూరుకు వెళ్లారు. ఎలాగూ గెలిచారు. ఎట్లా గెలిచారో మీకే అర్థం కాని పరిస్థితి వచ్చింది. ఆశ్చర్యకరమైన రిజల్ట్స్ వచ్చాయి. దానిపైన మీరు కూడా ఆశ్చర్యపోయారు. ఇది వాస్తవం.

సరే, అధ్యక్షా, కొన్ని కొన్ని జరిగిన సంఘటనల గురించి నేను చెప్పనక్కర్లేదు. వాస్తవంగా చూస్తే, గెలిచిన తరువాత ముఖ్యమంత్రి గారు ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడకూడదు, మీరు గట్టిగా ఉండాలి అని హితవు చెప్పారు. అధికారుల విషయంలో ఎ.సి.బి. వాళ్లకు చెప్పి ఎవరు తప్పు చేసినా యాక్షన్ తీసుకోమని అక్కడ వాళ్లకు చెప్పడం జరిగింది. అలాగే, 'ఎంత అధికారం వస్తే, అంత ఒదిగి ఉండాలి' అని కూడా అన్నారు. అది నాకు చాలా బాగా నచ్చింది. ముఖ్యమంత్రి గారు చాలా బాగా చెప్పారని అనుకున్నాను. నెక్స్ట్ డే ఇరవై నాలుగు గంటలు గడిచాక, శ్రీ యస్.యస్.పి.యాదవ్ గారిని తీసుకువచ్చి మళ్లీ డి.జి.పి. స్థానంలో పెట్టారు. అదే మాదిరిగా శ్రీ నాగిరెడ్డి గారిని ఎన్నికల కమిషన్ మారిస్తే, మళ్లీ ఆయన్ని అక్కడే పెట్టారు. ఆ తరుణంలో డి.జి.పి. ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి మాట్లాడుతూ 'చూశారా, నేను ఎప్పుడో అనుకున్నాను. నేను డి.జి.పి.ని అవుతానని' అని చెప్పుకొచ్చారు.

ఎప్పుడైనా మనస్సాక్షితో ఆలోచించి, విశ్వసనీయతను ఏవిధంగా పెంచుకోవాలో సీఎం గారు కూడా ప్రయత్నం చేయాలి. తప్పకుండా నేను కూడా ప్రయత్నం చేస్తాను. దాంట్లో మనం పోటీ పడదాం. మా తప్పులు ఏమైనా ఉంటే మీరు చెప్పండి. అపోజిషన్‌లో ఉండే వాళ్ళు ఎక్కువ తప్పులు చేయలేరు, రూలింగ్‌లో ఉండే వాళ్లు ఎక్కువ తప్పులు చేయడానికి ఆస్కారం ఉంది కాబట్టి, మీ తప్పులను ఎప్పటికప్పుడు మేం చెబుతాం. ఇది నిర్మాణాత్మకమైనటువంటి ప్రతిపక్షం. **Positive, Constructive Opposition.** నేను వాస్తవాలే మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, ఇదే హౌస్‌లో 1999వ సంవత్సరంలో, నేటి ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టినప్పటి నుంచి ఎవరు ఏ ప్రాజెక్టులు కట్టారో మొత్తం విషయాల్ని చెప్పారు. మేము కూడా విన్నాం. అయితే, ఒక విషయం వారు గుర్తు పెట్టుకోవాలి. ఈరోజు వారు బడ్జెట్‌లో పెట్టినప్పుడు, గవర్నర్స్ అడ్రెస్ పెట్టినప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైన ఎక్కువ డబ్బులు

ఖర్చు పెడితే, దాని వల్ల గ్రోత్ పెరుగుతుంది. గ్రోత్ ఎక్కువ పెరిగితే, ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. ఇది మేము చేశాం అని మాట్లాడారు. ఆరోజుల్లో శ్రీ పి.వి.నర్సింహా రావు గారు కేంద్రంలో ఆర్థిక సంస్కరణలను తీసుకువస్తే, సెకండ్ జనరేషన్ రిఫామ్స్ తీసుకువచ్చిన ఘనత దేశంలో తెలుగుదేశం పార్టీదనే విషయాన్ని మరచిపోలేం.

రాష్ట్రంలో రోడ్లు గానీ, పోర్టులు గానీ, ఎయిర్‌పోర్ట్ గానీ, ఆరోజు మేము చేసినవే అభివృద్ధి కార్యక్రమాల్లో మీరు కొత్తగా సాధించింది ఏమీ లేదు. ఆరోజున మేము మొక్కలు పెడితే, అవి పెరిగి ఫలాలు ఇస్తుంటే మీరు అధికారంలోకి వచ్చి ఎంజాయ్ చేశారు తప్ప, ఇది మీ ఘనత కాదు. నాటి మా పథకాలనే మీరు కంటిన్యూ చేస్తున్నారు. మీరు మంచి చేస్తే ఎప్పటికప్పుడు మేము అభినందిస్తాం. ఇంకో పక్క ఈ రోజు ఆదాయం పెరిగింది. 2008-09వ సంవత్సరంలో చూస్తే ఒక లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టి ఎనభై వేల కోట్ల రూపాయలు మాత్రం ఫుల్‌ఫిల్ చేశారు. అంటే, ఈ రోజు మెరిట్ వస్తే, ఏదో మొత్తం నాలుగు సంవత్సరాలు మీరేదో చేశారని చెప్పి అనుకుంటున్నారు. మేం కంటిన్యూగా ఆర్థిక సంస్కరణలు పెట్టిన, అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తరువాత ఆదాయం పెరిగింది, సంపద వచ్చింది.

అధ్యక్షా, అయితే, ఈరోజు ప్రపంచమంతా ఆర్థిక మాంద్యం వచ్చినప్పుడు, ఇక్కడ కూడా ఇబ్బందులు ఉన్నాయని మీరు చెబుతున్నారు. ఈ ఇబ్బందులు ఎంతవరకు వాస్తవమో, ఆరోజు అభివృద్ధి కార్యక్రమాలు కూడా అదే మాదిరిగా వాస్తవం. 2009-10వ సంవత్సరానికి ఒక లక్షా ఐదు వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను మీరు పెట్టారు. అవన్నీ ఇప్పుడు మీరు తగ్గించే పరిస్థితికి వచ్చారు. అవన్నీ మీకు తెలుసు. ఆర్థిక మాంద్యం ఉందని చెప్పి మీకు తెలుసు. కానీ, ఆరోజు ఎన్నికల సమయానికి ముందు ఏదో పెట్టాలని పెట్టి, ఆవిధంగా ప్రజల్లోకి పోవాలని పోయారు. 18% ఆదాయం పెరిగింది అని గొప్పగా చెప్పుకుంటున్నారు, నేను కాదనడం లేదు. నిజమే పెరిగింది. వ్యాట్ వచ్చింది. ఇంకో పక్క పెట్రోల్ మీద దేశంలో ఎక్కడ వేయనంతగా 33% ట్యాక్స్ మీరు చేశారు. ఆవిధంగా కూడా ఆదాయం పెరిగింది. వనరులు పెంచుకోవడానికి మీరు ప్రయత్నం చేశారు. ఇంకో పక్క ఎక్సైజ్ విషయానికి వస్తే, మూడు వేల కోట్ల రూపాయల ఆదాయం ఉన్నటువంటి ఎక్సైజ్‌ను ఈరోజున పన్నెండు వేల కోట్ల రూపాయలకు పెంచారు, అంటే రాష్ట్రంలోని మొత్తం పేద వాళ్లందరి చేత బాగా తాగించి, ఆదాయాన్ని పెంచారు.

నేను ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఏమిటంటే, ఎన్నికలు అయిపోయినాయి సమాజం ముఖ్యం ప్రజలు ముఖ్యం పేదవాళ్ల ఆరోగ్యం ముఖ్యం వాళ్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితి ముఖ్యం ఈరోజుకైనా మీరు ఆలోచించండి. బెల్టుషాపులను తీసివేయించండి. అదే మాదిరిగా ఎక్సైజ్ పైన నియంత్రణ పెట్టండి. ఎందుకంటే, పేదవారిని తాగుడుకు బానిసలను చేయొద్దని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా దానికి సానుకూలంగా స్పందిస్తారని నేను ఆశిస్తున్నాను. మేము ఏదో ఇంప్రాక్టికల్‌గా మొత్తం బెల్టుషాపులు తీసివేయమని చెప్పడంలేదు. ముఖ్యమంత్రిగారు నవ్వుతున్నారంటేనే మాకు అర్థం అవుతోంది. 'మా ఆదాయం పోతే ఎలా?' అన్నట్లుగా ఉంది మీ నవ్వు. ఏమి బాధలేదు. నేను

సీఎం గారిని ఒక్కటే అడుగుతున్నాను. ఎన్నికల కమిషన్ వారు ఎన్నికల కోడ్ వల్ల బెల్టుషాపులు అన్నీ క్లోజ్‌చేసి నియంత్రణ పెట్టారు. దీనివల్ల ఎలక్షన్స్ బాగా జరిగాయి. మీటింగ్స్‌లో నేతలు చక్కగా అడ్రెస్ చేయగలిగారు. కొంచెం మానవత్వంతో ఆలోచించండి, పేదవాళ్ల ఆరోగ్యం గురించి ఆలోచించండి, ఆడపడుచుల గురించి మీరు మాట్లాడుతున్నారు. వారి మంగళ సూత్రాలు ఉండడానికి ఆలోచించండి. ఇక్కడ కూడా చాలా మంది ఆడపడుచులు ఉన్నారు. అమ్మా మీరు కూడా చెప్పండి, ఇది న్యాయమా? 12 వేల కోట్ల రూపాయల ఆదాయం కోసం విచ్చలవిడిగా బెల్టుషాపులు పెట్టి తాగించడం మంచిది కాదు. జాతి నిర్వీర్యం అయిపోతుంది, ఆరోగ్యాలు చెడిపోతున్నాయి. దయచేసి ముఖ్యమంత్రిగారు ఆలోచించి దీనిపైన నిర్ణయం తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను. తాను తప్పు చేస్తున్నానని ముఖ్యమంత్రిగారి మనస్సులో కూడా ఉంది.

ఆయన కూడా మనిషే, మహిళా మంత్రులు ఎవ్వరూ మాట్లాడడంలేదు వాళ్లకు కూడా అర్థం అయిపోయింది. మిగతా మంత్రులు మాత్రం చాలా హుషారుగా ఉన్నారు. అయితే, అక్బరుద్దీన్ ఒవైసీ తప్పకుండా ఆల్కహాల్ విషయంలో మాతో సహకరిస్తాడు, ఎందుకంటే తాగకూడదని వారి రిలీజియన్‌లో ఉంది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు కూడా పాజిటివ్‌గా స్పందిస్తారని నేను కోరుకుంటున్నాను. ఇంకొక పక్కన ఆదాయం పెంచుకోడానికి చాలా పనులు చేశారు. మోటారు వెహికల్స్ ట్యాక్సేషన్ పెంచారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచారు. ఎక్కడ ప్రభుత్వ భూమి దొరికితే ఆ భూములు అన్నీ అమ్మివేశారు. ఈ రోజు ప్రభుత్వ అవసరాలకు భూమి లేకుండా చేశారు. ముఖ్యమంత్రి గారు ఇప్పుడైనా ఆలోచించండి ప్రభుత్వ భూములు అమ్మడం మానండి. పేదవాడి ఇంటికి, స్కూలుకు, ఆఫీసులకు భూమి అవసరం చాలా ఉంది.

12 వేల కోట్ల రూపాయల ఆదాయం కోసం విచ్చలవిడిగా బెల్టుషాపులు పెట్టి తాగించడం మంచిది కాదు. జాతి నిర్వీర్యం అయిపోతుంది, ఆరోగ్యాలు చెడిపోతున్నాయి. దయచేసి సీఎంగారు ఆలోచించి దీనిపైన నిర్ణయం తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు కొత్త డెఫినిషన్ పెట్టారు. 'భూమి అనేది నిరర్ధకమైన ఆస్తి' నిరర్ధకమైన ఆ ఆస్తిని డబ్బులు వస్తున్నాయి అని, ముఖ్యమంత్రిగారి ఆలోచన. మీరు చాలా పెద్ద ఎకనమిస్టు, మీరు ఎకానమీ చేయలేదు కానీ డాక్టర్ చదివి ఈ రోజు ఎక్కడ డబ్బులు వస్తాయో తెలుసుకోగల బ్రహ్మాండమైన తెలివితేటలు మీకు ఉన్నాయి. నేను కాదనడంలేదు. అందుకని దయచేసి ప్రభుత్వ భూమి అమ్మవద్దు అని ముఖ్యమంత్రిగారిని నేను కోరుకుంటున్నాను. అందరికీ ఇంటి జాగాలు ఇస్తామన్నారు. టాప్ ప్రయారిటీలో దానిని పెట్టండి. పేదవాళ్లకు ఇంటికి జాగా ఇద్దాము, ఇళ్లు కట్టి ఇద్దాము. మీరు నిన్నో, మొన్నో హైదరాబాద్‌లో తిరిగారు, వెంటనే ఇళ్ల పట్టాలు ఇవ్వమన్నారు. చాలా సంతోషం, పేదవాళ్లపైన కొంచెం కనికరం చూపిస్తున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారి చెడ్డ పేరు పోవాలంటే భీమ్‌రావ్‌బాడలో పేదవాళ్లకి అక్కడే ఇళ్లు కట్టించండి, పీసీసీ ఆఫీసు కావాలంటే ఇంకోచోట కట్టుకోండి, ఒక 5 ఎకరాలు తీసుకోండి. కానీ వాళ్లకి అక్కడ ఇళ్లు కట్టిస్తే మీరు చేసిన పాపాలు కొన్నైనా పోతాయి.

ఇక్కడే కాకుండా పేదవాళ్లు నివాసం ఉండే స్థలాల్ని పెద్దవాళ్లకు ఇవ్వడానికి ప్రొక్లెయిన్లతో కూలగొడుతున్నారు, అది మానండి. ఎన్నో సంవత్సరాలుగా వాళ్లు అక్కడ కాపురాలు ఉంటున్నారు, వాళ్లకి అక్కడనే పట్టాలు ఇవ్వండి, దీనివల్ల వాళ్లకి కూడా న్యాయం జరుగుతుంది. పేదవాడికి 60 గజాలు స్థలం ఇస్తే అది విలువైన ఆస్తిగా తయారు అవుతుంది, భద్రత ఉంటుంది. ఈ విషయం కూడా ఆలోచించమని చెప్పి నేను కోరుతున్నాను. ఈ 5 సంవత్సరాలలో ఎక్కడపడితే అక్కడ అప్పులు చేశారు, ముఖ్యమంత్రిగారు ఇకనైనా తగ్గించండి. నిన్న కూడా గవర్నర్ గారి ప్రసంగంలో రేటింగ్ పెరిగిందని ఒక మాట అన్నారు. రేటింగ్ పెరిగింది కాబట్టి అప్పులు చేయడానికి అవకాశం ఎక్కువ వచ్చిందని రెచ్చిపోతున్నారు మీరు. కొంచెం సంయమనం పాటించండి, 5 సంవత్సరాలలో 62 వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకొచ్చారు. సంవత్సరానికి 12,400 కోట్ల రూపాయలు అప్పులు తీసుకొచ్చారు. అయితే, ఏటా 8 వేల కోట్ల రూపాయలు అప్పులు లేదా వడ్డీలు కడుతున్నారు. ఇంకొక 2,3 సంవత్సరాలు పోతే అప్పులు కట్టడానికి కొత్త అప్పులు తేవాల్సిన పరిస్థితి వస్తుంది. ఆ పరిస్థితి రాష్ట్రానికి రానీయవద్దు అని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. దానిపై బాధ్యతతో మీరు ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాను. అప్పులు చూసినప్పుడు నేను ఎప్పటికప్పుడు రెక్టిఫికేషన్ కోసం కొన్ని సూచనలు ఇస్తున్నాను, మీరు ఎటూ ఇవ్వలేరు. ముఖ్యమంత్రిగారిని చూస్తే కొంచెం భయపడుతున్నారు. ప్రతిపక్షంగా కొన్ని సూచనలు అయినా మమ్మల్ని ఇవ్వనీయండి. వ్యవసాయం గురించి చూస్తే 5 సంవత్సరాలలో పెట్టుబడి ఖర్చు పెరగలేదు. కానీ, పంటల కనీస మద్దతు ధర 80 శాతం పెరిగిందని మీరు చెప్పారు. ఇది వాస్తవం కాదు. ఎందుకంటే ఖర్చులు పెరిగాయి, డీజిల్ ధరలు, పురుగుల మందుల ధర 150 నుంచి 300 శాతం మేర పెరిగింది. రసాయనిక ఎరువులు 50 శాతం నుంచి 100 శాతం పెరిగాయి. కూలి రేట్లు కూడా గణనీయంగా పెరిగిపోయాయి. గోధుములకు వెయ్యి రూపాయలు ఇస్తున్నారు, కనుక ధాన్యానికి కూడా వెయ్యి రూపాయలు ఇవ్వాలని మనం పోరాడుతున్నాము. పీఏసీ, చైర్మన్ రికమెండ్ చేసినా ఇంకా వెయ్యి రూపాయలు రావడంలేదు. వెయ్యి రూపాయలు ఇవ్వడానికి మీరు ప్రయత్నం చేయండి, మేము పూర్తిగా సహకరిస్తాము.

ఈ రోజు 930 రూపాయలు కనీస మద్దతు ధర ఇవ్వాల్సి వస్తే 800 రూపాయలు కూడా ఇవ్వడంలేదు. వర్షాలు రాకమునుపు 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రొక్యూర్ చేయలేకపోయారు. ఎక్కడ చూసినా వర్షాలు పడడం మొత్తం ధాన్యం తడిచిపోవడం, దీనివల్ల రైతులు పూర్తిగా నష్టపోయారు. మన రాష్ట్రంలో చూస్తే బఫర్ క్రాప్ వస్తుందనే ఉద్దేశ్యంతోనే 30 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా గోడౌన్ కెపాసిటీ క్రియేట్ చేయాలని కేంద్రంపైన ఎఫ్‌సీఐ ద్వారా ఒత్తిడి తీసుకొచ్చి 30 లక్షల మెట్రిక్ టన్నులు అదనపు కెపాసిటీ క్రియేట్ చేశాము. ఈ రోజు నార్త్ ఇండియాలో గోధుమలు ఎక్కువగా పండాయి కాబట్టి నేరుగా ఆ గోధుమలను మన గోడౌన్సులో పెట్టి మనం పండించిన ధాన్యానికి స్పేస్ లేకుండా చేసే పరిస్థితి వచ్చింది. మీరు పోరాడండి, మేము కూడా కావాలంటే సహకరిస్తాము. వాళ్ల కోసం మనం త్యాగం చేయవలసిన పనిలేదు. మన రాష్ట్ర రైతాంగం దీనివలన పూర్తిగా నష్టపోతున్నారు.

అధ్యక్షా, దయచేసి వెంటనే ఆ గోడౌన్ స్థలం కానీ, తడిసిన ధాన్యాన్ని కూడా కొని రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ రోజు కొత్తగా మీరు ఒక కాన్సెప్ట్ తీసుకొని వచ్చారు. ఆ కాన్సెప్ట్ చూస్తే, ముఖ్యమంత్రి గారు చెప్పింది, చైనా, ఇజ్రాయిల్ తరహాలో కో ఆపరేటివ్ మూమెంట్ పెడుతున్నారు. దీనికి మేము కూడా సాక్షి. కుప్పంలో సేమ్ తరహా ఇజ్రాయిల్ టెక్నాలజీ పెట్టాం. అనేక కారణాల వల్ల ఏమి జరిగిందో నాకు తెలియదు కానీ, ఈ రోజు అది పులివెందులకు తీసుకొని పోతామని అంటున్నారు. కానీ, అది పెట్టారో, పెట్టలేదో కూడా నాకు తెలియదు. అయితే, ప్రయోగాలు చేయడంలో తప్పు లేదు. మన ఈ దేశంలో కో-ఆపరేటివ్ మూమెంట్ విజయవంతం కాలేదని మీరే ఒప్పుకున్నారు. డ్రిప్ ఇరిగేషన్ పెట్టి, వాటర్ సేవింగ్ పెట్టి, ఏవైతే ఫెర్టిలైజర్స్ కానీ, పెస్టిసైడ్స్ ఇవన్నీ సైంటిఫిక్‌గా అప్లయ్ చేయవచ్చు. ఆ విషయం కూడా ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తారని నేను కోరుతున్నాను. ఇంకొక్క పక్క ధాన్యం, బియ్యానికి సంబంధించి ఒక విషయం ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి. 800 రూపాయలు కూడా క్వింటాలు ధాన్యానికి మనం ఇవ్వలేకపోతున్నాం. అయితే బియ్యం ధర మాత్రం 35 రూపాయలు ఉంది. ఈ రెండింటినీ మీరు బ్యాలెన్స్ చేయవలసిన అవసరం ఉంది. పోయిన సంవత్సరం విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విషయంలో చాలా ఇబ్బందులు వచ్చాయి. ఇప్పుడు కూడా ఆ ఇబ్బందులు మరల ప్రారంభం అయినాయి. మీరు ముందుచూపుతో ఇవన్నీ చేయవలసిన అవసరం ఉంది. వ్యవసాయ మంత్రి గారు ఇక్కడ అయితే లేరు. ఆయన తన శాఖ తప్ప అన్ని శాఖలలో ఎక్కువ పనిచేస్తా ఉంటారు. కనుక ఆయనను కూడా ఈ విషయమై కోరుతున్నాను.

అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి గారిని కోరేది ఈ సంవత్సరం ఇవి అన్ని కూడా ప్రాపర్‌గా చేసి, అన్నివిధాలా రైతులను ఆదుకోవడం కోసం ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. ఏ రైతు కూడా ఆనందంగా లేడు. రైతులు ఆనందంగా ఉంటే, రైతులు ఆత్మహత్యలు చేసుకోవల్సిన అవసరం లేదు. దేశంలో ఎక్కువ ఆత్మహత్యలు జరిగే రాష్ట్రాలు మహారాష్ట్ర, తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఈ విషయం మీరు గుర్తు పెట్టుకోవల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు కూడా ఆరోజు చాలా స్పష్టంగా చెప్పారు. ఒక ఎకరా పంటను కూడా ఎండనివ్వను, నా పాలనలో ఒక రైతు కూడా ఆత్మహత్యలు చేసుకోవడానికి వీలు లేదు. అంతేకాకుండా హెల్ప్‌లైన్లు పెడతాం, మొత్తం పూర్తిగా ఆదుకుంటామని చెప్పారు. మీరు చెప్పిన తర్వాత 5,800 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

ఈ విషయం కూడా మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. నేను పేర్లతో సహా ఇస్తాను. మీరు కావాలంటే ఒక హౌస్ కమిటీ వేద్దాం, పోయి పరామర్శించండి. తర్వాత ఆత్మహత్యలు జరుగకుండా ఏమి చేయాలో మనందరం కలిసి ఆలోచిద్దాం. ఇంకొక్క పక్క మీరు ఈరోజు అగ్రికల్చర్ క్లినిక్స్ పెడుతా ఉన్నారు, మొబైల్ వెహికల్స్ పెడుతా ఉన్నారు. 104 మరియు 108 తరహాలో పెట్టి రైతులను ఆదుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రిగారిలో ఇప్పటికైనా మార్పు వస్తుందని ఆశిస్తున్నాను. ఎందుకంటే, వారు మారిన మనిషి కాబట్టి, డిఫరెంట్ రాజశేఖ-

రరెడ్డి గారిని నేను చూడాలని అనుకుంటున్నాను. తప్పకుండా చూస్తానని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రిగారూ, మీరు ఆదర్శ రైతులను పెట్టారు. వ్యవసాయ శాఖలో ఉండే 7,800 మంది అగ్రికల్చర్ ఆఫీసర్స్ అందరినీ తీసివేసి, 55,000 మందిని మీరు ఆదర్శ రైతులను పెట్టారు, ఈ ఆదర్శ రైతులకు ఒక్కొక్కరికి నెలకు 2,000 రూపాయలు ఇస్తున్నారు. ఒకప్పుడు ఆదర్శ రైతులకు ఒక్కొక్కరికి నెలకు 1,000 రూపాయలు అని అనుకున్నారు.

ఇప్పుడు ఆదర్శ రైతులకు ఒక్కొక్కరికి నెలకు 2,000 రూపాయలు ఇస్తున్నారు. నెలకు 11 కోట్ల రూపాయల చొప్పున, ఏడాదికి 130 కోట్ల రూపాయలు వారికి ఇచ్చే పరిస్థితి ఉంది. నేను ఒకటి అడుగుతున్నాను, ముఖ్యమంత్రి గారు ఇప్పటికైనా రియలైజ్ అయి వారిని తీసివేసి, క్వాలిఫైడ్ పర్సన్స్, ఏవరైతే అగ్రికల్చర్‌లో బీఎస్సీ చేశారో, అలాంటి అనుభవం ఉన్నటువంటి వ్యక్తులను పెట్టి మళ్లీ ఎక్స్‌టెన్షన్‌ను స్ట్రీమ్‌లైన్‌ను వ్యవసాయంలో విస్తరణకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవల్సిందిగా కోరుతున్నాను. అది చేస్తారని ఆశిస్తున్నాను. ఇంకొక పక్క మీ ప్రభుత్వం కేంద్రంలో ఈ రోజు స్వామినాథన్ కమిటీని వేసింది. ఈ రోజు ఏ పని చేసైనా ఇతరులు డబ్బులు సంపాదించగలుగుతున్నారు గానీ, రైతులు మాత్రం డబ్బులు సంపాదించలేకపోతున్నారు. పిల్లలను చదివించలేకపోతున్నారు, అనారోగ్య సమస్యలు వస్తున్నాయి, డబ్బులు పెట్టుకోలేకపోతున్నారు. ఏ రైతు కూడా వ్యవసాయం చేసి, ఒక కోటి రూపాయలు, యాభై లక్షల రూపాయలు సంపాదిస్తాడా అంటే అటువంటి రైతు ఎక్కడా లేడు. సన్న కారు కాని, పెద్ద రైతు గానీ ఎక్కడా ఆ పరిస్థితి లేదు. గిట్టుబాటు ధర ఇవ్వకపోతే, ఆహార భద్రతకు కూడా ముప్పు వచ్చే పరిస్థితి ఉ ంది. ప్రపంచంలోని చాలా దేశాలలో ఆహార ధాన్యాల కొరత వచ్చింది. ప్రపంచం మొత్తం ఆర్థిక మాంద్యం వచ్చింది. అన్ని ధరలు తగ్గిపోయినా నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం తగ్గడం లేదు.

ఈ విషయంలో మనం గుర్తు పెట్టుకోవాల్సింది మనం ఎన్ని చెప్పినా రైతుకు గిట్టుబాటు ధర రాకపోతే రైతు వ్యవసాయం చేసే పరిస్థితి లేదు. ఆ విషయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి, కేంద్రంలో స్వామినాథన్ కమిటీ రిపోర్టు ఏదైతే ఇచ్చారో, దాన్ని అమలు చేయాలని కేంద్రంపై మీరు కూడా ఒత్తిడి తీసుకొని రండి. అవసరం అయితే ఈ హౌస్‌లో ఒక తీర్మానం పాస్ చేద్దాం. దీనికి పూర్తిగా ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను. ఇంకొక్క పక్క సాగునీటి ప్రాజెక్టులు, జలయజ్ఞం గురించి మాట్లాడారు. నిన్న కూడా టాప్ ప్రయారిటీ అన్నారు. అందులో 26 ప్రాజెక్టులు 46,000 కోట్ల రూపాయలతో ప్రారంభం అయినాయి. ఈ రోజు 81 ప్రాజెక్టులు 1,00,076 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఇప్పటివరకు మీరు పెట్టింది 40,000 కోట్ల రూపాయలు మాత్రమే. ఈరోజు మన రాష్ట్రం నుంచి చూస్తే, 33 మంది కాంగ్రెస్ ఎంపీలను ప్రజలు గెలిపించారు. పోయిన ప్రభుత్వంలో కూడా ఆంధ్రప్రదేశ్ నుంచి పోయిన ఎంపీల వల్లనే కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం వచ్చింది. ఈరోజు ఈ రాష్ట్రానికి కూడా కేంద్రం అన్నివిధాలా సహకరించవలసిన అవసరం ఉంది. మీకు అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, మీకు అక్కడ ఇన్‌ఫ్లుయెన్స్ ఉంది. మీ మాట కాదని అనరు.

ఎందుకంటే ఈ రోజు ఎక్కువ సీట్లు సంపాదించిన ముఖ్యమంత్రిగా ఢిల్లీలో మిమ్మల్ని గౌరవించే పరిస్థితి వచ్చింది. ఆ గౌరవాన్ని మా కోసం కాదు, మీ స్వార్థం కోసం కాదు. పేద ప్రజల కోసం, రైతుల కోసం పోలవరం, ప్రాణహిత-చేవెళ్ల, దుమ్ముగూడెం, సాగర్, టేల్‌పాండ్ వంటి వాటికి డబ్బులు తీసుకొని వచ్చి ఇక్కడ ఖర్చు పెడితేనే, కేంద్రానికి 33 మంది ఎంపీలను ఇచ్చిన దానికి మన రాష్ట్రానికి న్యాయం జరుగుతుంది. మేము నిన్నే చూశాం అధ్యక్షా, కేంద్రంలో మంత్రి పదవులు కూడా సక్రమంగా పంపిణీ కాలేదు. సరే, మంత్రి పదవులు రాలేదు, రాష్ట్రానికి అధిక నిధులైనా ఇచ్చి ఆదుకుంటారని ఆశిస్తున్నాం. దాని కోసం కాంగ్రెస్ ఎంఎల్ఏలు అందరూ రండి. మేము కూడా వస్తాం, అవసరం అయితే అందరం కలిసి ఢిల్లీకి పోదాం. ఈ 5 ప్రాజెక్టులను నేషనల్ ప్రాజెక్టులుగా తీసుకునే వరకు మేము మీకు సహకరిస్తాం. మా ముఖ్యమంత్రి గారే పోతారు, తెస్తారని అంటే మాకు ఏమీ బాధ లేదు. మరలా అయిదేళ్లకు ఎన్నికలు వస్తాయి, ప్రజలు కూడా వాచ్ చేస్తున్నారు. ఎవరు ఏవిధంగా చేస్తారో, అధ్యక్షా ఒకటి గుర్తు పెట్టుకోవాలి. గత 7 ఎన్నికలలో మూడుసార్లు మీరు గెలిస్తే, నాలుగు సార్లు మేము గెలిచాం. ఒక విషయం మీరు గుర్తు పెట్టుకోండి, ఈ మాత్రం మీకు ఢిల్లీలో గౌరవం ఉందంటే, తెలుగుదేశం పార్టీ వల్ల మీకు గౌరవం తప్ప, లేకపోతే మిమ్మల్ని ఢిల్లీలో పలకరించే వాళ్లు కూడా ఉండరు. మీరు గుర్తు పెట్టుకోవాలి. ఎందుకంటే ఈ దేశంలో తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచం మొత్తం చాటి చెప్పింది ఎన్టీ రామారావు గారు. ఆ విషయం మరిచిపోవద్దు.

ప్రాజెక్టులన్నింటినీ ప్రయారిటైజ్ చేయండి. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి. ఇక్కడ మీ గవర్నమెంటు ఉంది. మహారాష్ట్రలో కూడా మీ గవర్నమెంట్ ఉంది. ఢిల్లీలో మళ్లీ మీ గవర్నమెంటే వచ్చింది. బాబ్లీ పైన ఇప్పటికే పన్నెండు ప్రాజెక్టులు కట్టారు. ఇంకా కడుతున్నారు. బాబ్లీ పైన ఈ ప్రాజెక్టులన్నీ కడితే మొత్తం ఎస్.ఆర్.ఎస్.పి. పూర్తిగా ఎండిపోయి, ఉత్తర తెలంగాణ ఎడారిగా మారిపోతుంది. ముఖ్యమంత్రి గారు, వరుణ దేవుడు వారి పార్టీలో ఉన్నారని, తప్పకుండా వర్షాలు కురిపిస్తారని పదే పదే చెప్పారు. ఇప్పటి పరిస్థితి చూస్తే వరుణదేవుడు వారిని చూసి అలిగి పారిపోయినట్లుగా ఉంది. నేను మీ ద్వారా రాష్ట్ర ప్రజల ద్వారా మూడు, నాలుగు విషయాలను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మరొక ఆందోళనకరమైన విషయం బాబ్లీ. బాబ్లీని మీరు అడ్డుకోకపోతే, మనం ఎన్ని ప్రాజెక్టులు కట్టినా నీరు వచ్చే పరిస్థితి లేదు. నీళ్లు రాకపోతే మనం కట్టిన ప్రాజెక్టులన్నీ వృథా అవుతాయి. రెండవ అంశం కృష్ణా ట్రిబ్యునల్ అవార్డ్. ఇటీవల పేపర్లో చూస్తున్నాం. అడ్వొకేట్లు సరిగా ఆర్గ్యూ చేయకుండా ఉండటం వల్ల మన హక్కులు కూడా పూర్తిగా పోతాయని పేపర్లలో వస్తున్నాయి.

నేను ముఖ్యమంత్రి గారిని కాషన్ చేస్తున్నాను. మీరు పర్సనల్ ఇంటరెస్ట్ తీసుకోండి. మంచి అడ్వొకేట్స్‌ను పెట్టండి, మన హక్కులు కాపాడండి. గవర్నర్స్ అడ్రెస్‌లో మహబూబ్‌నగర్, నల్గొండ, ప్రకాశం, కర్నూలు మరియు రాయలసీమలో నాలుగు జిల్లాలు అనగా మొత్తం ఎనిమిది జిల్లాలకు ఇరవై అయిదు లక్షల ఎకరాలకు అదనంగా కృష్ణా బేసిన్‌లో కృష్ణా వాటర్ ప్రాజెక్టులు కడతామని మీరు హామీ ఇచ్చారు. మనకు నీరే రాకపోతే ఏమి ప్రాజెక్టులు కడతారో నాకు తెలియదు.

దయచేసి అటువంటి విషయాలపై శ్రద్ధ చూపించండి. అవసరమయితే అన్ని పార్టీలను మీటింగుకు పిలవండి. మీటింగులో అందరికీ వివరించండి. మేము కూడా మా ఆలోచనలతో సూచనలు ఇస్తాం. మనందరం కలసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన అవసరం ఉంది. భావితరాల ప్రయోజనాలను మనం కాపాడకపోతే చాలా ప్రమాదం వస్తుంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారు సీరియస్‌గా తీసుకోవలసిందిగా వారిని కోరుతున్నాను. ఒరిస్సాలోని బహుదా నదిపైన డామ్‌ను కడుతున్నారు. 95 అడుగులు ఎత్తు ఉన్న దానిని 109 అడుగులకు పెంచారు. దీంతో నీరు అంతటినీ డైవర్ట్ చేసే పరిస్థితి వస్తోంది. అదేవిధంగా వంశధార పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వస్తోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రిగారు, సంబంధిత మంత్రులు తగినటువంటి జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. మన హక్కులను కాపాడుకోకుండా ఎన్ని ప్రాజెక్టులను కట్టినా, చివరకు నీరు లేకపోతే మనం పెట్టిన పెట్టుబడి కూడా వృథా అయ్యే పరిస్థితి వస్తుంది. ఈ విషయంలో చొరవ తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మరొక ముఖ్యమైన అంశం రోడ్లు. మన రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి విజయవాడ రోడ్డుపై ప్రయాణం చేసే ప్రజలు ఐదు సంవత్సరాలు చాలా అవస్థ పడ్డారు. అటువంటి రోడ్డుకు రావలసిన డబ్బులు తమిళనాడుకు తీసుకువెళ్లారు. ఇప్పుడు వారి పార్టీ నేత కమల్‌నాథ్ మంత్రిగా ఉన్నారు. ఇంతకు మునుపు అన్యాయం జరిగింది. కనీసం ఇప్పుడైనా అన్యాయం జరగకుండా చూడండి. రూరల్ రోడ్లు పూర్తిగా అధ్వాన్నంగా ఉన్నాయి. చాలా బాధాకరంగా ఉంది. రూరల్ రోడ్లు, మెయిన్ రోడ్లకు కేంద్రం నుంచి రావలసిన డబ్బులు మీరు రాబట్టవలసిన అవసరం ఉంది. ఈరోజు మనం పెట్రోల్‌పైన, డీజిల్ పైన ట్యాక్స్ కడుతున్నాం. రోడ్లకన్నిటికీ రాయల్టీ కింద డబ్బులు పే చేస్తున్నాం. సెస్ పే చేస్తున్నాం. మనం కట్టిన సెస్ అంతా తీసుకువచ్చి మన రాష్ట్ర రోడ్లకే పెట్టవలసిన అవసరం ఉంది. తమిళనాడులో టోల్ ఫ్రీ రోడ్లన్నీ వాళ్లు వేసుకొని మన దగ్గర మాత్రం టోల్ పెట్టి బి.వొ.టి. కింద ఇచ్చే పరిస్థితికి వస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు. మనకు రావలసిన పైకం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

మరొక ముఖ్య అంశం మహిళా సాధికారత, ఈ అంశం గురించి గవర్నర్స్ అడ్రెస్‌లో పెడతారని నేను ఆశించాను. మహిళల రిజర్వేషన్ల మీద మనందరం ఒత్తిడిని తీసుకువస్తే తప్ప ఈ బిల్లు పాస్ అయ్యే పరిస్థితి లేదు. దేశంలో మొట్టమొదటి సారిగా 1987 సంవత్సరంలో ఎన్.టి.రామారావు గారు స్థానిక సంస్థలలో ఎనిమిది శాతం రిజర్వేషన్లు మహిళలకు పెట్టారు. రాజీవ్‌గాంధీ గారు అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థలలో రిజర్వేషన్స్‌ను 33 శాతానికి పెంచారు. 1997వ సంవత్సరంలో ఇదే శాసనసభలో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ కావాలని తీర్మానం చేసి పంపాము. యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంటు వచ్చిన తర్వాత బిల్లు కూడా తయారు చేసి ఆ రోజు ప్రవేశపెట్టారు. కాని దురదృష్టవశాత్తు అప్పటి నుంచి గవర్నమెంట్లు మారినా మహిళా రిజర్వేషన్ల బిల్లుకు ఏమాత్రం మోక్షం రావడం లేదు. ఇప్పుడు మళ్లీ కదలిక వచ్చింది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కోసం తెలుగుదేశం పార్టీ తరఫున

అన్నివిధాలా సహకరిస్తామని హామీ ఇస్తున్నాను. ఈ అంశంపై మీరు ఎందుకు పెట్టలేదో తెలియదు కానీ, మా పార్టీ తరఫున కట్ మోషన్లు పెట్టాం. దానిలో ఒక తీర్మానం పెడదాం. ఆ తీర్మానాన్ని అమెండ్మెంట్ కోసం పెట్టాం. వారు దానికి ఒప్పుకుంటారా? లేకపోతే దానిపై ఒక తీర్మానం పెట్టి మనం పంపిద్దామని కూడా నేను ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను. దానివల్ల శాసనసభలో సాలిడారిటీ వస్తుంది. అందరూ కూడా యునానిమస్‌గా ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మహిళల రిజర్వేషన్ల కోసం ముక్త కంఠంతో సపోర్ట్ చేస్తుందనే మెసేజ్ పోతే దేశంలో కూడా ఇది ఒక ట్రెండ్ సెట్ అయ్యే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని ముందుకు తీసుకువెళ్లవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్ పెడతామన్నారు. చాలా సంతోషం, 50 శాతానికి మేము కూడా స్వాగతిస్తాం. బిల్లును తీసుకురండి. కాన్స్టిట్యూషన్ అమెండ్మెంట్‌లో దానిని అమలు చేయండి. లేకపోతే మున్సిపల్ ఎలక్షన్స్‌లో కనుక మీరు పెట్టగలిగితే మనం అడిగే అవకాశం ఉంది. ఇటీవల బిహార్‌లో స్థానిక సంస్థలలో 50 శాతం పెట్టారు. మీరు కూడా దీనిని మున్సిపల్ ఎలక్షన్స్‌లో తీసుకువస్తే 50 శాతం రిజర్వేషన్లు పెట్టి ముందుకు పోయే అవకాశం ఉంది. బిల్లు తీసుకురావలసిందిగా, దానికి మేము పూర్తిగా సహకరిస్తామని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వానికి హామీ ఇస్తున్నాను.

డ్వాక్రా సంఘానికి పావలా వడ్డీ తీసుకువచ్చారు. చాలా సంతోషం. రివాల్వింగ్ ఫండ్ కూడా ఇప్పించండి. రివాల్వింగ్ ఫండ్ వల్ల వారికి ఎకనామిక్ యాక్టివిటీకి పనికి వస్తుంది. ఒక్క పావలా వడ్డీతోనే పూర్తిగా వారు పైకి వచ్చే అవకాశం ఉండదు.

డ్వాక్రా సంఘానికి పావలా వడ్డీ తీసుకువచ్చారు. చాలా సంతోషం. రివాల్వింగ్ ఫండ్ కూడా ఇప్పించండి. రివాల్వింగ్ ఫండ్ వల్ల వారి ఎకనామిక్ యాక్టివిటీకి అది పనికి వస్తుంది. ఒక్క పావలా వడ్డీతోనే పూర్తిగా వారు పైకి వచ్చే అవకాశం ఉండదు. అది కూడా కన్సిడర్ చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మరొక అంశం గ్యాస్. 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికల సమయంలో కూడా గ్యాస్‌పై రూ.100 తగ్గిస్తామని వారు చెప్పారు. కారణాలు ఏమయినప్పటికీ మీరు ఇవ్వలేకపోయారు. ఇప్పుడు గ్యాస్ ఉంది. సగం ధరకే గ్యాస్ వచ్చే అవకాశం ఉంది. ప్రతి ఒక్క మహిళకు మీరు గ్యాస్ ఇవ్వగలిగితే వంట చేసుకొనుటకు వారికి చాలా సులభమవుతుంది. మేము చెప్పాం కాబట్టి వారు ఇవ్వకూడదు అనుకోకుండా, వారు పూర్తిగా బాధ్యతగా ఆలోచించి రాష్ట్రంలో ప్రతి ఒక్క మహిళకు వంట గ్యాస్ సిలిండర్ సగం ధరకే ఇచ్చే అవకాశం ఉంది. అవి ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రిగారిని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మరొక అంశం ఎలక్ట్రిసిటీ. దేశంలో మొట్టమొదటిసారిగా ఎలక్ట్రిసిటీ విషయంలో రిఫార్మ్ తీసుకువచ్చింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఒరిస్సాలో ఈ రిఫార్మ్ తీసుకువచ్చినా వారు ఫెయిల్ అయ్యారు. ఒరిస్సాలో నాలుగు శాతం అగ్రికల్చర్ ఉంది. కానీ రిఫార్మ్ తీసుకువచ్చి సరిగా ఇంప్లిమెంట్ చేయలేక అక్కడ ఫెయిల్ అయ్యారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మనం తెచ్చిన రిఫార్మ్ దేశానికే ఆదర్శం అయ్యాయి. మనకు కూడా చాలా ఉపయోగపడింది. వారు తొమ్మిది గంటల

నుంచి పన్నెండు గంటలవరకు కరెంట్ ఇస్తామన్నారు. ఎందుకంటే మనకు గ్యాస్ వస్తోంది. అందువల్ల పన్నెండు గంటలు కరెంటు ఇచ్చే అవకాశం ఉంది. వారు తొమ్మిది గంటలు కరెంటు ఇచ్చినా, 12 గంటలు కరెంటు ఇచ్చినా రైతు ఒకే కరెంటు వాడుకుంటాడు. తొమ్మిది గంటలు కరెంటు ఇస్తామన్నారు. దానిని మేము స్వాగతిస్తున్నాం. ఇచ్చే కరెంటును రాత్రి పూట కాకుండా పగలు పూట ఇవ్వండి. చాలా మంది రైతులు రాత్రుళ్లు కరెంటు వేయడానికి వెళ్లి పాము కరిచి చనిపోవడం, షాక్ కొట్టి చనిపోవడం జరుగుతోంది. ఈ రోజు డిస్ట్రిబ్యూషన్ కూడా చాలా అస్తవ్యస్తంగా ఉంది. దానిని కూడా బాగు చేయండి. చాలా ప్రమాదంగా ఉంది. కొన్నిసార్లు రాత్రుళ్లు పోతే వైర్లు పడిపోవడం వల్ల చాలామంది చనిపోయే ప్రమాదం ఉంది.

అది కూడా మీరు గుర్తు పెట్టుకుని స్ట్రీమ్‌లైన్ చేయవలసిందిగా కోరుతున్నాను. విజయవాడ, భూపాలపల్లిలో రెండు పవర్ జనరేషన్ యూనిట్లు వస్తాయంటున్నారు. ఆరోజు ప్రవేశపెట్టిన ప్రాజెక్టులన్నింటికి ప్రస్తుతం గ్యాస్ వచ్చింది కాబట్టి అవి ఫంక్షన్ చేసి కొంతవరకు ఆదుకుంటున్నాయి. మొత్తం 24 లిఫ్ట్ ఇరిగేషన్లు ఉన్నాయి. వాటికి మొత్తం 1,10,000 మెగావాట్లు కావాలి. మీరు అన్ని లిఫ్ట్ ఇరిగేషన్లూ ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామంటున్నారు. అయితే, దానికి ఎంత పవర్ కావాలో మీరు ఆలోచించండి. దీనికి తగిన విధంగా డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ గానీ, జనరేషన్ కానీ మీరు ఒక్కసారి ఫైనలైజ్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు చేయకపోయినా ఇప్పుడయినా ప్రణాళిక వేసుకోకపోతే చాలా ఇబ్బందులు వస్తాయి. వాటిపై కూడా సరైన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఇటీవల ఆస్ట్రేలియాలో విద్యార్థులపైన దాడులు జరుగుతున్నాయి. ఈ అంశాన్ని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరుస్తారని అనుకొన్నాను. భారతీయులు ప్రపంచంలోని వివిధ దేశాలకు వెళుతున్నారు. అమెరికా కంటే ఆస్ట్రేలియాలో తక్కువ ఖర్చుతో విద్యనభ్యసించడానికి ఉంటుందని చాలా మంది మన విద్యార్థులు అక్కడకు వెళుతున్నారు. వీరి వల్ల ఆ దేశం యొక్క జి.డి.పి. పెరిగింది. వారికి ఆదాయం వస్తోంది. మన వారి తెలివితేటల వల్లనో లేక జాతి వివక్షత వల్లనో, మన వారిపైన నేడు అక్కడ దాడులు జరుగుతున్నాయి. అవి ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మనం దీన్ని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉంది. ఈ సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి కేంద్రానికి పంపిస్తే వారిపైన ప్రెజర్ వస్తుందని నేను ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. తెలుగువారిపై ఆస్ట్రేలియాలో ఎక్కువగా దాడులు జరుగుతున్నందున, ఈ శాసనసభ సమావేశాలు ముగిసిన వెంటనే ఒక బృందాన్ని ఆస్ట్రేలియాకు పంపి అక్కడ ఉంటున్న భారతీయుల్లో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేసి వారిని ఆదుకొంటామన్న భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది. గల్ఫ్ దేశంలో కూడా ఆంధ్రా వారు సఫర్ అవుతున్నారు. ముఖ్యమంత్రి గారి జిల్లాకు సంబంధించిన వారు చాలా మంది అక్కడ ఉన్నారు. గల్ఫ్‌లో బాధపడుతున్న మన వారిని ఏవిధంగా ఆదుకోవాలా అన్నది ఆలోచించాలి, శ్రీధర్ బాబుగారిని గల్ఫ్ మరియు ఇతర దేశాల్లో మన వారి సమస్యలను అధ్యయనం చేయడానికి నియమించారని ఇటీవల పేపర్స్‌లో చూశాను.

కనీసం మీరైనా యాక్టివ్‌గా ఉండి వారి ఇబ్బందులను, వారిని ఏవిధంగా ఆదుకోవాలి అన్న

విషయాలపై అధ్యయనం చేసి ఆదుకోవాలని కోరుతున్నాను. ప్రజారోగ్యం విషయానికి వస్తే, 'ఆరోగ్యశ్రీ' పథకం సర్వరోగ నివారిణిగా మీరు ఆలోచించారు. కానీ సూపర్ స్పెషాలిటీ వంటి కొన్ని జబ్బుల వరకే దీన్ని పెట్టారు. క్లినికల్, పోస్ట్ ఆపరేటివ్ ఎక్స్‌పెండిచర్, కమ్యూనికబుల్ డిసీజెస్ వంటివి ఇందులో లేవు. రాష్ట్రంలో డాక్టర్స్ లేక ప్రాథమిక ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రి గారు ఒక విషయం ఆలోచించాలి. కడపలో ఉన్న మీ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలోని డాక్టర్లకు ఒక లక్ష రూపాయల జీతం ఇస్తున్నారు. అదే ఏజెన్సీ మారుమూల ప్రాంతాలైన అనంతపూర్, ఆదిలాబాద్, విశాఖపట్టణంలో ఉండే డాక్టర్స్‌కి పది వేలు, ఎనిమిది వేల రూపాయలు ఇచ్చే పరిస్థితి ఉంది. మారుమూల ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్స్‌కి ఎక్కువగా జీతాలు ఇస్తే, వారు అక్కడే ఉండి పనిచేసే అవకాశం ఉంటుంది. జీతం ఎక్కువగా ఇవ్వకపోతే వారు అక్కడకి వెళ్లి పనిచేయని పరిస్థితులు ఏర్పడతాయి.

ఒకప్పుడు ఏజెన్సీలో ప్రత్యేకమైన సర్వీస్ రూల్స్ పెట్టాము. స్పెషల్ సర్వీసెస్ పెట్టి అక్కడ రిక్రూట్ చేసిన వారిని ట్రాన్స్‌ఫర్ చేయకుండా చూశాము. ఈరోజు అవన్నీ దెబ్బతిన్నాయి. నేడు అక్కడ కమ్యూనికబుల్ డిసీజెస్ తీవ్రంగా పెరిగాయి. టైఫాయిడ్, కలరా, ఆంత్రాక్స్ వంటి జబ్బులు వచ్చాయి. మొన్నీమధ్య భోలక్‌పూర్‌లో డ్రింకింగ్ వాటర్, సీవరేజీ పైప్‌లైన్స్‌లో కలిసిన వాటర్ వస్తే, ఆ కలుషితమైన నీటిని తాగి 12 మంది చనిపోయారు. చిన్న చిన్న పిల్లలకు ఇన్ఫెక్షన్స్ వచ్చాయి. కలరాగా మారే పరిస్థితి కూడా ఏర్పడింది. ఏజెన్సీ ఏరియాలో ఆంథ్రాక్స్, కలరా, మలేరియా, టైఫాయిడ్, అతిసార వ్యాధులు విపరీతంగా ప్రబలుతున్నాయి. ఆ ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో డాక్టర్స్ కూడా ఉండే పరిస్థితి లేదన్న విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. హైదరాబాద్‌లో కలరా, స్వైన్‌ఫ్లూ వచ్చింది. ఇప్పటికే ఆరు స్వైన్‌ఫ్లూ కేసులు బయటపడ్డాయి. ఇంకా ఎంత మందికి వస్తుందో తెలియదు. వీటి విషయంలో శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలో ఉంటే, వాస్తవాలపై శ్రద్ధ చూపించకుండా మీరు వెళుతున్నారు. గవర్నర్స్ అడ్రెస్‌లోని పేజీ నెం. 5, 10లో కొన్ని విషయాలు చెప్పారు. "Employment access for every citizen, food and health care security to 80% of people are unheard of in any part of the world." ప్రపంచంలో ఎక్కడా లేనిది ఇక్కడ జరుగుతున్నట్లు, ఫుడ్, ఆరోగ్యం ఇక్కడ ఉన్నట్లు చెప్పారు. ఇది వాస్తవం కాదు. వాస్తవానికి దూరంగా ఉంది.

దీన్ని మీరు అనలైజ్ చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలి. అలాగే పేజీ నెం. 5లో చెప్పారంటే "All these have contributed to improving the quality of life of a large number of people in the State like never before in history." అని చెప్పారు. ఈ రోజు మాల్ న్యూట్రిషన్‌తో ఆకలి చావులు సంభవిస్తున్నాయి. ట్రైబల్ ఏరియాల్లో అనీమియా వస్తోంది. కొన్నిప్రాంతాల్లో ఆకలితో చనిపోయే పరిస్థితి ప్రజలకు వస్తోంది. చేనేత కార్మికుడు ఎంత బలహీనంగా ఉన్నాడంటే అంత బలహీనంగా ఉన్నాడు. అవాస్తవాలు గవర్నర్ అడ్రెస్‌లో చెప్పుకొంటే అవి వాస్తవాలైపోవు. దయచేసి దీనిపైన మీరు శ్రద్ధ చూపాలని కోరుతున్నాను. ట్రైబల్ ల్యాండ్స్ ఉన్నాయి. ట్రైబల్స్ పట్టాల కోసం ఎంతో కాలం పోరాడారు. ఇటీవల కాలంలో ట్రైబల్స్‌కి పట్టాలు

ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకొంది. ఇది శుభదాయకం. ల్యాండ్స్ సర్వే చేసి, పూర్తిగా వారికి అండగా ఉండి, వారికి పూర్తిగా నిధులు కేటాయించి వారు గార్డెన్స్ పెట్టుకొంటామన్నా, ఏ పంటలు వేసుకొంటామన్నా వారికి నీటి సౌకర్యాల వంటివి కల్పించాలని కోరుతున్నాను. లంబాడ తండాలు, ట్రైబల్ గూడేంలను ప్రత్యేక పంచాయతీలుగా చేస్తామని చాలాసార్లు హామీలు ఇచ్చాము. ఈ రోజు ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే, 500 జనాభా ఉండే లంబాడ తండాలను, గూడేంలను ప్రత్యేక పంచాయతీలుగా చేసి వారికి నిధులు ఇచ్చి పూర్తిగా ఆదుకోవాలని కోరుతున్నాను. మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు పెట్టాము. ఐదు శాతం చేయాలని ఆ రోజు మేమూ చెప్పాము, వారూ చెప్పారు. ఈ నాలుగు, ఐదు శాతం రిజర్వేషన్ ఒక్క స్కూల్స్ కాలేజీల్లోనే కాకుండా రాజకీయంగా రిజర్వేషన్స్‌ని మీరు పెట్టండి. స్థానిక సంస్థల్లో మీరు వీరికి రిజర్వేషన్స్ పెట్టండి, ఆవిధంగా బిల్ తీసుకురండి. మేము పూర్తిగా సహకరిస్తామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రపంచీకరణ వల్ల కులవృత్తుల వారు, చేతివృత్తుల వారు దెబ్బతిన్నారు. మీరు కొన్ని నిర్ణయాలు తీసుకొన్నారు. గౌడ కులానికి సంబంధించిన గీత కార్మికులు, చేనేత కార్మికులు, గొర్రెల కాపరులు, కమ్మరి, కుమ్మరి వీరంతా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. వీరికి భూములు లేవు. ఆస్తులు లేవు. ఉపాధి లేదు. వీరు కేవలం చేతివృత్తులపైన, కులవృత్తులపైన ఆధారపడి ఉన్నారు. వీరికి ఆధునికమైన పనిముట్లు ఇచ్చి గౌరవించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అన్నివిధాల వీరిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. స్వర్ణకారులపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించి వారిని చాలా బాధ పెడుతున్నారు. వీరిని కూడా ఆదుకోవాలని కోరుతున్నాను.

ఉద్యోగస్తుల విషయానికి వస్తే, వీరికి పే రివిజన్ చేయాల్సి ఉంది. ఇప్పటికే ఆరు నెలలు లేట్ అయిందని మేము చెప్పాము. అలాగే మీరు కూడా చెప్పారు. తప్పకుండా వెంటనే పి.ఆర్.సి. నివేదికను తీసుకురావాల్సిన అవసరం ఉంది. పి.ఆర్.సి. ఇవ్వాలి, అతి ముఖ్యమైనటువంటి ఉద్యోగుల సమస్యను కూడా ఇక్కడ తీసుకొంటారని అనుకొన్నాను. కానీ తీసుకోలేదు. ఉద్యోగులకు పి.ఆర్.సి.ని వర్తింపజేసి ఆదుకోవాల్సిన అవసరం ఉంది. టీచర్స్‌కి సంబంధించిన ఏకీకృత రూల్స్‌లో చాలా ఇబ్బందులు ఉన్నాయి, అది కూడా మీరు చేయలేకపోతున్నారు. దీని విషయంలో మీరు కాన్సన్‌ట్రేషన్ పెట్టి, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాను ఒప్పించి, తప్పకుండా ఈ ఏకీకృత సర్వీసు రూల్స్‌ని తెచ్చి వారిని కూడా ఆదుకోవాలని కోరుతున్నాను. ఉద్యోగులకు నిన్ననే హౌస్ సైట్స్ ఇస్తామని అన్నారు. ఆ మాటను స్టేట్మెంట్‌కే పరిమితం చేయకుండా, ఈ ఉద్యోగస్తులందరికీ వీలైనంత తొందరలో హౌస్ సైట్స్ ఇచ్చే విధంగా ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేయండి. ఈ ఉద్యోగస్తులందరూ ఇంకా బాగా పనిచేయాలంటే, వీలైతే వారానికి ఐదు రోజులే పని దినాలుగా పెట్టండి. ఇంకా సమర్థత పెరుగుతుంది. అది చేయగల్గితే మంచి ఆలోచన. ఇందిరమ్మ కార్యక్రమం విషయంలో పేజీ నెం.10, 11లో ఒకసారి ఐదు సంవత్సరాలని, మరోచోట మూడు సంవత్సరాలని అన్నారు. మీరు ఈ కార్యక్రమం విషయంలో కాన్సన్‌ట్రేషన్ చేసినట్లు లేదు. ఇది పవిత్రమైన మీ పాలసీ డాక్యుమెంట్. కాబట్టి ఇటువంటివి పెట్టినప్పుడు ఇంకా శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. లోకల్ బాడీస్‌కి అధికారాలు ఇస్తామని అన్నారు. రాజ్యాంగంలోని 73, 74 అధికరణలకు సవరణలను రాజీవ్ గాంధీ గారు తీసుకు వచ్చారు. వీరు గొప్పలు చెబుతున్నారుగానీ

ఐదు సంవత్సరాలైనా మీరేమీ చేయలేదు. మేము ఇచ్చిన అధికారాలను కూడా మీరు తీసుకొన్నారు. ఇప్పటికైనా ఫేజ్డ్ మ్యానర్‌లో కాకుండా వెంటనే పూర్తిగా అధికారాలు ఇవ్వడానికి అన్నివిధాలా నిర్ణయం చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హైదరాబాద్‌లోని ఔటర్ రింగు రోడ్డు ఎన్ని వంకర్లు తిరిగిందో తెలియదు. సి.బి.ఐ. రిపోర్టు ఏమైందో తెలియదు. ఆ రిపోర్టుని పెట్టండి. తప్పులు ఉంటే కొంత మందిపై యాక్షన్ తీసుకొంటే మిగిలిన వారికి భయం ఉంటుంది. ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్టు ఉంది. దీనికి పి.వి. నర్సింహారావు గారి పేరు పెట్టారు. కానీ మీరు ఆ పేరు చెప్పాలంటేనే ఎందుకో భయపడుతున్నారు. పి.వి. ప్రాజెక్ట్ అని పెట్టారు. అలా కాకుండా పి.వి.నర్సింహారావు పేరు ఇందులో రాయడానికి కూడా మీరు సంకోచిస్తున్నారు. ఆర్థిక సంస్కరణలను ఈ దేశంలో పి.వి. నర్సింహారావు గారు ప్రారంభించారు. ఆ సంస్కరణలకు ఫలితాలు కూడా వస్తున్నాయి. ఎందుకో మీరు పి.వి. నర్సింహారావు గారి పేరు పెట్టలేదు. కాబట్టి అది పెట్టాలని నేను రిమైండ్ చేస్తున్నాను. ఇంకో పక్క మెట్రోరైల్ ప్రాజెక్టు. ఒక విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. మైటాస్‌కు ఇచ్చారు. నేను ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 3 ప్రాజెక్టులు వచ్చాయి. ఒకటి హైదరాబాద్, రెండు బెంగళూరు, మూడు అహ్మదాబాద్. మూడూ ఒకటేసారి ప్రారంభమయ్యాయి. ఈ రోజు బెంగళూరు అయితే అడ్వాన్స్‌డ్ స్టేజ్‌కి వెళ్లిపోయింది. మనది మాత్రం యింకా ప్రాబ్లమ్స్ నుంచి బయటపడే పరిస్థితి లేదు. దీనిని కూడా చేయకపోతే మనం పూర్తిగా ట్రాఫిక్ నుంచి బయటపడే పరిస్థితి లేదు. పొల్యూషన్‌ను కంట్రోల్ చేసే పరిస్థితిలేదు. దీనిని కూడా మనం ఆలోచించవలసిన పరిస్థితి ఉంది.

హైదరాబాద్‌లో డ్రింకింగ్ వాటర్ సమస్య ఉంది. కృష్ణా వాటర్‌ను తీసుకువచ్చాము. అయినప్పటికీ ఇంటింటికీ వాటర్ యిచ్చే పరిస్థితిలో మనం లేము. ఇమీడియట్‌గా ఇంటింటికీ నీళ్లు యిచ్చే ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. రెండో లైను వేశామన్నారు. ఇంకా నీళ్లు పూర్తిగా యివ్వలేదు. గోదావరి నీరు విశాఖపట్నం తీసుకుపోతే, కృష్ణా నీరు హైదరాబాద్‌కు తీసుకురాగలిగితే అదే మాదిరి కనీసం ఇంటింటికీ నీరు యివ్వడానికి చాన్స్ ఉంది. ఇప్పటికీ 5 ఏళ్లు అయింది. ఈ పనికి ఇంకా ఎన్నేళ్లు కావాలో ఆలోచించండి. హైదరాబాద్‌లో హౌసింగ్ మీద కాన్సన్‌ట్రేట్ చేయండి. హౌస్ సైట్సు మీద కాన్సన్‌ట్రేట్ చేయండి. రోడ్స్ మీద కాన్సన్‌ట్రేట్ చేయండి. డ్రైనేజీ పెద్ద సమస్యగా ఉంది. వర్షం పడితే డ్రైనేజీ పూర్తిగా ఆఫ్ అయ్యే పరిస్థితి ఉంది. ఒకప్పుడు హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా ఉండేది. ఈ రోజు అధ్వాన్నమైన పరిస్థితికి వస్తున్నది. ఓల్డ్ సిటీకి మీరు 3 నుంచి 4 వేల కోట్ల రూపాయలు యిస్తున్నారు. ఎంత యిచ్చారో ఒకసారి ఆలోచించండి. ఆ డబ్బులు కూడా యివ్వండి. ఓల్డ్ సిటీని అభివృద్ధి చేస్తే హైదరాబాద్ సమగ్రంగా అభివృద్ధి చెందుతుంది. అది కూడా చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఎక్కడా అన్నిటి గురించి మాట్లాడలేదు. కానీ నిన్నా మొన్నా మాత్రం అందరికీ ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చారనీ, మంత్రులూ, ఎమ్మెల్యేలూ ఇన్వాల్వ్ కాకూడదని బయట న్యూస్ పేపర్లలో వస్తోంది తప్ప యిక్కడ మాత్రం ఎక్కడా రాలేదు. అలాంటి ముఖ్యమైన సమస్యలు మనం మాట్లాడకపోతే ప్రజలకు రాంగ్ సిగ్నల్స్ వెడతాయి. అవినీతిని పూర్తిగా నిరోధిస్తే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా పేదవాళ్లకు చేరవు. ఈ విషయాన్ని

మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు మీరు ఇండస్ట్రీస్ గురించి మాట్లాడారు. ఏదో మీ దగ్గర ఉండే ఇద్దరు ముగ్గురు ఇండస్ట్రీస్ పెడితే రాష్ట్రం మొత్తం అంతా ఇండస్ట్రీస్ వచ్చినట్లు మాట్లాడారు. బాక్సైటో, స్టీలు ఫ్యాక్టరీయో వస్తే రాష్ట్రం అంతా ఫ్యాక్టరీస్ వచ్చినట్లు మాట్లాడారు. గత 5 సంవత్సరాలలో ఇండస్ట్రీస్ ద్వారా ఎంతమందికి ఉపాధి వచ్చింది? ప్రభుత్వానికి ఎంత ఆదాయం పెరిగింది? ఇదేమన్నా ఎసెస్‌మెంట్ చేశారా? చేసి ఉంటే ఆ వివరాలు కూడా చెప్పండి. 101 సెజ్‌లు పెట్టారు. ఒకాయన అన్నారు. 'మా ఊరిలో సెజ్ పెట్టారు, ఉపాధి యిస్తామన్నారు. ఉద్యోగాలు మాకు యివ్వలేదు. కనీసం పని ప్రారంభించలేదు' అని. అంతేకాదు పరిశ్రమలు పెట్టకపోతే కనీసం ఈ సెజ్‌లో నా భూమి తిరిగి యివ్వండి. వ్యవసాయం చేసుకుంటాను. ఎప్పుడు ఇండస్ట్రీ పెడితే అప్పుడు వాళ్లకే తిరిగి హ్యాండోవర్ చేస్తాను అని కూడా రైతులు అంటున్నారు. అది కూడా మీరు ఆలోచించండి. రెండవది, సెజ్‌లు పెట్టినప్పుడు రైతులకు న్యాయం జరగవలసిన అవసరం ఉంది. ఇరిగేషన్ ప్రాజెక్టులలో గానీ, సెజ్‌లలో గానీ, ఇండస్ట్రీస్‌లో గానీ ఎక్కడికక్కడ రైతులకు సరైన ప్యాకేజీ ఇచ్చి రిహాబిలిటేషన్ గాని, నష్ట పరిహారంగాని పూర్తిగా ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇంకో పక్క లా అండ్ ఆర్డర్. దీనిని గురించి ఒక్క పేజీలో చెప్పేశారు. లా అండ్ ఆర్డర్ చాలా బాగుందని చెప్పేశారు.

సెజ్‌లు పెట్టినప్పుడు రైతులకు న్యాయం జరగవలసిన అవసరముంది. ఇరిగేషన్ ప్రాజెక్టులలో గాని, సెజ్‌లలో గాని, ఇండస్ట్రీస్‌లో గాని రైతులకు సరైన ప్యాకేజీ ఇచ్చి రిహాబిలిటేషన్ గాని, నష్ట పరిహారం గాని పూర్తిగా ఇవ్వాల్సిన అవసరం ఉంది.

అమెరికాలో ఉండే అమెరికన్ ఫారిన్ ఎఫైర్స్ మినిస్టర్ చాలా క్లియర్‌గా చెప్పారు, ఇండియాలో ఇన్వెస్ట్‌మెంట్ పెట్టొద్దని చెప్పే పరిస్థితికి వస్తున్నారు. లా అండ్ ఆర్డరును మీరు ఛాలెంజ్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. మీరు చాలా వరకూ దీనిని సింప్లిఫై చేస్తున్నారు. మహిళలపైన యాసిడ్ దాడులు జరుగుతున్నాయి. అత్యాచారాలు గణనీయంగా జరిగిపోయాయి. ఇంకోపక్క చూస్తే హైదరాబాద్‌లో మక్కామసీదులో, లుంబినీ పార్కులో, గోకుల్ ఛాట్‌లో ఒకటి రెండు సంఘటనలు జరిగాయి. నిన్నా మొన్నా మీరంతా ఎక్కడికక్కడ చెకింగులు స్ట్రెంగ్తెన్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇవన్నీ చూసినప్పుడు లా అండ్ ఆర్డరు మీరు మరింత పకడ్బందీగా చేయకపోతే చాలా సమస్యలు వస్తాయని మీరు ఆలోచించాలి. ఇక పోతే రాజకీయ కక్షలు. నేను ముఖ్యమంత్రి గారిని ఒకటే కోరుతున్నాను. పోయిన 5 సంవత్సరాలలో 156 మంది తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు బలైపోయారు. ఆ విధంగా 418 మంది పైన దాడులు జరిగాయి. ఆస్తి ధ్వంసం 749 మంది విషయంలో జరిగింది. తప్పుడు కేసులు 140 పెట్టారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నారు. ఎక్కడికక్కడ అటెమ్ట్ టు మర్డరు కేసులు పెడుతున్నారు. దయచేసి ఆలోచించండి. ఇది కరెక్టు కాదు. ఎన్నికలు అయిన తర్వాత ఇప్పటికి ఆరుగురిని చంపేశారు. 23వ తారీకున సత్యభానును రాజమండ్రిలో చంపేశారు. 29న పాశం ఏడుకొండలును గుంటూరు జిల్లాలో చంపారు. 2వ తేదీన ధర్మవరంలో ఒకరిని చంపారు. ఫక్రుద్దీన్ అనే అతనిని కర్నూలులో 19న చంపారు. రామ్మోహనరెడ్డిని పఠాను పల్లెలో చంపారు. మురళీకృష్ణ, యాదవ్ అనే అతనిని ముఖ్యమంత్రి గారి జిల్లా ప్రొద్దుటూరులో చంపారు.

నేను ఒకటే ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. రాజకీయాలలో ఉంటాము. కక్షలూ కార్పణ్యాలూ మంచివి కాదు. దీని వల్ల లాభం ఉండదు అధ్యక్షా. రాజకీయాలలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గారు ఒక సిగ్నల్ యివ్వవలసిన అవసరం ఉంది. అన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలనూ కాపాడే బాధ్యత, రాజకీయ నాయకులను, ఎమ్మెల్యేలను కాపాడే బాధ్యత పూర్తిగా ముఖ్యమంత్రి గారు తీసుకోవాలి. పోయిన అసెంబ్లీలో మేము పెద్ద ఎత్తున పోరాడాము, ఇప్పుడు మళ్లీ జరుగుతున్నాయి, ముఖ్యమంత్రి గారిని కోరేది ఏమనగా పోలీసులకు ఒక డైరెక్షన్ యివ్వండి. ఎక్కడా కూడా పొలిటికల్‌గా రాజకీయ కక్షలు లేకుండా చూడండి. ఎవరైనా హత్యలు చేస్తే ఏమాత్రం వారిని రాజకీయంగా ప్రొటెక్టు చేయకుండా అన్నివిధాలా శిక్షిస్తే తప్ప, పరిస్థితి అదుపులో ఉండదు. అది కూడా చేయాలని కోరుకుంటున్నాను. గవర్నర్ గారి అడ్రెస్‌లో ముఖ్యమంత్రి గారు లాస్ట్‌లో కె.ఆర్.నారాయణ గారి కొటేషన్ పెట్టారు అధ్యక్షా. It reads.

"Fifty years into our life in the Republic we find that justice social economic and political remains an unrealized dream for millions of our fellow citizen. The benefits of our economic growth are yet to reach them. We have one of the world's largest reservoirs of technical personnel, but also the world's largest number of illiterates; the world's largest middle class, but also the largest number of people below the poverty line, and the largest number of children suffering from malnutrition....."

అదే మాదిరిగా నిన్న మొన్న రాహుల్ గాంధీ ఒకటి మాట్లాడారు అధ్యక్షా, He says,

"My father Rajiv Gandhi used to say that only ten paise out of one rupee reached the genuine people. But I say that the needy people still get 10 paise out of one hundred rupees under the Central Government Fund Welfare Schemes." అంటే ఆరోజు ఆయన వన్ రూపీ ఖర్చు పెడితే టెన్ పైసా అవుటాఫ్ వన్ రూపీ వస్తే, ఇపుడు ందఖర్చు పెడితే పది పైసలు కూడా చేరలేదని మీ లీడర్ రాహుల్ గాంధీ గారు చెప్పే పరిస్థితి వచ్చింది. అందుకని మేం ఒకటే చెప్పాము. భేషజాలు వద్దు, ఈ దేశంలో ఈ సమస్య పరిష్కారం కావాలంటే, మనం అనుకున్న ఫలితాలు రావాలంటే నగదు బదిలీ తప్ప వేరే మార్గం లేదు. అందుకనే మేం కోరుతున్నాం, నగదు బదిలీని మనం ఎంత చేయగలుగుతామో అంత డబ్బుల రూపంలో లబ్ధిదారులకు పంపించగలిగితే బాగుంటుంది. బ్యాంకింగ్ వ్యవస్థ టెక్నికల్‌గా కూడా చాలా ముందున్నాం. ఏరోజు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా ఆ రోజున నగదు బదిలీ తప్పకుండా జరుగుతుంది. ప్రభుత్వం కూడా భేషజానికి పోకుండా నగదు బదిలీని ఆమోదిస్తే చాలా సనుస్యలకు పరిష్కారం వస్తుంది. పేదవారికి మధ్యతరగతికి కనీసం రూ.రెండు వేలు నెలకు యివ్వడం పెద్ద కష్టం కాదు. రాజశేఖరరెడ్డి గారూ మీరు బయోమెట్రిక్ చేస్తున్నారు. దీని ద్వారా మనం చాలావరకూ నిజమైన బెనిఫిషరీని ఐడెంటిఫై చేయవచ్చు. పేదలను, నిరుపేదలను, మధ్య తరగతి వారిని ఐడెంటిఫై చేసి ఈ స్కీమ్‌ని ఇంప్లిమెంట్ చేయగలిగితే దాని ద్వారా ప్రజలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలియజేసుకుంటూ, అధ్యక్షా, ఈ అవకాశం యిచ్చిన మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

చర్చలు

కాంగ్రెస్ పాలనలో క్షీణించిన శాంతిభద్రతలు

అనంతపురం జిల్లా శాంతిభద్రతల పరిస్థితులపై చర్చ- వివరణ

లఘు చర్చ

29 జూన్, 2004

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, 1989-94లో అనంతపురంలో ఇదే మాదిరిగా హత్యలు జరిగాయి. ఆ రోజు ఆల్ పార్టీస్ వెళ్లి ప్రొటస్ట్ చేశాము. చిత్తూరులో కూడా ఈ విధంగా ఒకే నియోజకవర్గంలో 16 మర్డర్స్ జరిగాయి. ఆ రోజూ ఇదే విధంగా పోరాడాము. మర్డర్స్‌ను ఎవరు సమర్థించినా రాజకీయ మూల్యం చెల్లిస్తారని మేము అంటుంటే వారు పదే పదే కావాలంటున్నారు. రఘువీరారెడ్డి గారు మాట్లాడినప్పుడు ఇంకా కొద్ది రోజులు ఈ విధంగానే జరుగుతాయి అన్నారు. మీరు రికార్డ్ చూడండి. అంటే, ఒక పథకం ప్రకారం మర్డర్స్ చేయిస్తారా! అని అడుగుతున్నాను. ఒక బాధ్యత గల మంత్రిగా వారు ఈ విధంగా మాట్లాడడం సమంజసం కాదు. ఈ చర్చ వల్ల రాష్ట్రంలో మర్డర్స్ తగ్గాలని, హింసా రాజకీయాలు పోవాలని మేము అనుకుంటుంటే, హింసా రాజకీయాలు జరగాలని, మర్డర్స్ పెరగాలని వారు కోరుతున్నారు. ఇది మంచిది కాదు.

అధ్యక్షా, ఏదైతే నిన్న ఈ రోజు ఇక్కడ రెయిజ్ చేసినటువంటి, హత్యా రాజకీయాల గురించి చెప్పాము. రాష్ట్రంలో 14 మంది టీడీపీ కార్యకర్తలు గానీ, నాయకులు గానీ హత్యగావించబడ్డారు.

అదేవిధంగా మరో 98 సంఘటనలు జరిగాయి. దాని పైన మేము మిమ్ములను నిన్న గానీ, ఇటీవల జరిగిన సెషన్స్‌లో గానీ రిక్వెస్ట్ చేశాము. ఈ రోజు అనంతపురంలో 6 హత్యలు జరిగాయి. మేము ఏ ఉద్దేశ్యంతో అయితే ఈ సభలో ఈ విషయమై నోటీసు ఇచ్చామన్న దానిని గురించి ఒకసారి నేను మంత్రి గారి దృష్టికి చాలా బ్రీఫ్‌గా వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఎబైడ్ అయి ఇవ్వడం జరిగింది. అయితే వారు ఆ ఉద్దేశ్యాన్ని టోటల్‌గా ఇక్కడ డైల్యూట్ చేశారు. దాని గురించి ఎక్కడా రిఫరెన్సు ఇవ్వలేదు. ఇన్ని హత్యలు జరిగాయని ఎక్కడా చెప్పలేదు. సంబంధం లేని విషయాలను గురించి చెప్పారు. గత చరిత్రలో ఏమి జరిగిందో వాటి గురించి చెప్పారు తప్ప మరొకటి లేదు. 45 రోజులలో 14 మంది హత్య కావించబడ్డారు. మేము ఈ హత్యలను ఏ విధంగా మీరు కంట్రోల్ చేస్తారని అడిగాము. దానికి ఒక్క మాట కూడా మాట్లాడకుండా జనరల్ ఫ్యాక్షనిజం గురించి వారు మాట్లాడారు. ఈ హత్యలు ముఠా కక్షలు, రాజకీయ కారణాలతో జరిగాయి. ఈ ఆరుగురి హత్యల గురించి ఇంతకు ముందు వెంకట్ రావు గారు మాట్లాడుతూ చాలా డీటెయిల్డ్‌గా చెప్పారు. సింగనమల నియోజకవర్గంలో బుక్కరాయ సముద్రంలో జరిగిన సంఘటనపై ఎంత మందిని అరెస్టు చేశారని నేను అడుగుతున్నాను. ఈ 6 హత్యలకు సంబంధించి మరియు మొత్తం 14 హత్యలకు సంబంధించి మీరు ఎంతమంది నిందితులని అరెస్టు చేశారు? ఎంత మందిపై యాక్షన్ తీసుకున్నారు? తీసుకోకపోతే ఎందుకు తీసుకోలేదు? వాటిని గురించి మీరు చెప్పవలసిన అవసరం ఉంది.

చల్లా శ్రీనివాస్ విషయంలో మీరు చూసినట్లైతే, నిజంగా ఇంత దారుణంగా సినిమాలలో కూడా ఈ మాదిరిగా జరుగదు. ఆ విధంగా చేశారు. అతని ఇంటికి 60 మంది వెళ్లారు. తలుపులు కొట్టారు. అతను బైటకు రాలేదు.

శివయ్య రెడ్డికి సంబంధించి మంత్రి గారికి సమాచారం ఉందో లేదో కానీ, అతనిని ఆసుపత్రికి తీసుకు పోతూ ఉంటే, కాంగ్రెస్ వారు అడ్డుపడి వేట కొడవళ్లతో చంపడం జరిగింది. అదే విధంగా కలేకల్ మండలంలో ఎరిస్వామిని సాయంత్రం పూట బైటకు తీసుకుపోయారు. అతని చేత బలవంతంగా తాగించారు. తర్వాత దారుణంగా చంపి బయట పారవేశారు. ఆ విషయంపై మీరు ఇంతవరకు ఎంత మంది పైన యాక్షన్ తీసుకున్నారు? ఎంతమందిని అరెస్టు చేశారు? అలాగే సలీం భాషాకు సంబంధించి చూసినట్లయితే, అతను మునిసిపల్ కౌన్సిలర్, ధర్మవరానికి సంబంధించిన వాడు. అతనిని ఎంత దారుణంగా చంపారంటే, అతని పేగులు బయటకు వచ్చాయి. అతనికి పేగులు బయటకు వచ్చి బాధపడుతూ ఉంటే, పోలీసులు అక్కడికి వెళ్లి నీ పేరేమిటి? నిన్ను ఎవరు చంపారు? ఇంకా ఎవరెవరు వచ్చారు? ఇంకా ఏమిటి? అంటూ కావాలని ప్రశ్నలు వేస్తూ కాలయాపన చేశారు. హాస్పిటల్‌కు తీసుకుపోలేదు. తర్వాత అతని కుటుంబ సభ్యులు, బంధువులు వచ్చి అతనిని హాస్పిటల్‌కు తీసుకుపోయారు. మరి ఆ పోలీసాఫీసరు పైన మీరు ఏమి చర్యలు తీసుకున్నారు? వారిని సస్పెండు చేశారా? యాక్షన్ తీసుకున్నారా? అదే విధంగా ఈ రోజు వెంగయ్యను అతి దారుణంగా హత్య చేశారు. ఇంతవరకు యాక్షన్ తీసుకున్నట్లు లేదు. చల్లా శ్రీనివాస్ విషయంలో మీరు చూసినట్లైతే, నిజంగా ఇంత దారుణంగా సినిమాలలో కూడా ఈ మాదిరిగా జరుగదు. ఆ విధంగా చేశారు. అతని ఇంటికి 60 మంది వెళ్లారు. తలుపులు కొట్టారు. అతను బైటకు రాలేదు. ఇంటి పైకి ఎక్కారు అక్కడ హోల్

పెట్టి రాళ్లువేశారు. అప్పటికీ కూడా అతను బైటకు రాలేదు. రాకపోతే కిరోసిన్ తీసుకువచ్చి పోసి అంటించారు. దానితో వేడెక్కడంతో అతను బయటకు వస్తే అతనిని అతి దారుణంగా చంపారు. అక్కడ నుంచి 12 తులాల బంగారం తీసుకుపోయారు. రూ.25 వేలు కూతురు పెళ్లి కోసం తెస్తే వాటిని కూడా తీసుకుపోయారు. అలాగే హ్యాండ్లూమ్స్‌ను, అన్నింటినీ పూర్తిగా ధ్వంసం చేశారు. ఏమైనా యాక్షన్ తీసుకున్నారా? మీరు వాటిని ఏమైనా రికవర్ చేశారా?

మరొక విషయం, నరసింహయ్యకు సంబంధించింది. అధ్యక్షా, ఇది దారుణం. మీరు ఒకసారి చూడాలి. అతనే ఈ విషయం చెప్పాడు. అవమానకరమైన పద్ధతిలో అతనిని గ్రామం విడిచి వెళ్లే పద్ధతిలో చేస్తున్నారని చెప్పాడు. అక్కడ పామిళ్ల గ్రామంలో ఆ గ్రామం వదలి కట్టుబట్టలతో భార్యాపిల్లలను వదిలి వెళ్ళిపోయారు. ఆ గ్రామంలోని వారిని పంటలు కూడా పెట్టుకోనీయడం లేదు. 30 కుటుంబాలు గ్రామాలు వదిలి వెళ్లిపోవలసివచ్చింది. అక్కడ జరుగుతున్న అరాచకాలను అడ్డుకోకపోతే మరెన్నో కుటుంబాలు గ్రామాన్ని వదలి వెళ్లిపోవలసి ఉంటుంది. ఆ విధంగా గ్రామాలలో ప్రజలు పంటలు వేసుకునేందుకు, బయట తిరిగేందుకు భద్రత లేకుండా పోయింది. వీటన్నింటినీ చూస్తే ఎలా ఉందంటే, ఇది నేను చెప్పడం కాదు ఎవరైతే అక్కడ చంపబడ్డాడో ఆ వ్యక్తి గోరంట్లలో స్వయంగా రాసి ఇచ్చిన లెటర్ ఉంది. ఎస్.పి. గారికి ఇచ్చింది. ఇందులో చాలా స్పష్టంగా ఉంది. ఇంకొకటి పామిడిలో ఇటీవల వసుంధరా దేవి అనే ఆమెపై ఒత్తిడి తీసుకువచ్చి నీవు నీ పదవికి రాజీనామా చేయాలి. లేదా నీ కొడుకు ఎస్.వి.ఎస్. బద్రీనాథ్‌ను నడి బజారులో పడవేసి, గొంతు కోస్తాం అని బెదిరించారు. అంతేగాకుండా మీకు సంబంధించిన ఆస్తులపై దాడి చేస్తామని హెచ్చరించారు. 'మా నాయకుడు జె.సి. దివాకర రెడ్డి గారు ఈ విషయాలను మీకు స్వయంగా తెలియజేయమని చెప్పారు. మీరు ఆయన మాట వినకుంటే మేము ఏం చేయడానికైనా వెనుకాడం, ఏమి జరిగినా నేను చూసుకుంటాను, కేసు విషయంగానీ, పోలీసుల విషయంగానీ మీకు ఎలాంటి భయం లేదు, ప్రభుత్వం మనదే ఉంది. 5 సంవత్సరాలు అధికారంలో ఉంటామని, మాకు ఎమ్ఎల్ఏ గారు పూర్తిగా భరోసా ఇచ్చారు' అని జేసీ అనుచరులు అన్నారు. అందువల్ల తప్పకుండా ఈ విధంగా చేస్తామని వారన్నారు.

అధ్యక్షా, వీటిని కుల పోరాటాలలోకి తీసుకువస్తున్నారు. వీరంతా కూడా వైశ్య వృత్తికి సంబంధించిన వారు. వారు నా వద్దకు వచ్చి బాధపడ్డారు. బద్రీనాథ్‌కు ఇప్పటికి కూడా ప్రొటెక్షన్ లేదు. ఇప్పుడు కూడా ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. రాజీనామా చేయకపోతే, రాజకీయాల నుంచి విరమించుకోకపోతే చంపేస్తామని అంటున్నారు. 15 లక్షల రూపాయల ఆస్తిని, ఆయన సినిమా థియేటర్‌ను, బ్రాందీ షాపును, ఇంటినీ పూర్తిగా లూటీ చేశారు. మీరు ఏమి యాక్షన్ తీసుకున్నారు? ఇంకా చాలామందిని మీరు అరెస్టు చేయలేదు. ఈరోజు 7 జీపులకు అడ్రెస్‌లు ఇస్తే, ఒక జీపు పైన యాక్షన్ తీసుకున్నారు. టీచర్ రామాంజనేయులు, రిటైర్డు లెక్చరర్ చిన్నకేశవరెడ్డి, బాబు సన్యాసి, బండి శివ, బండిరాజు, డ్రైవర్ రామాంజనేయులు, వెంకటరామిరెడ్డి, పరమేశ్వరరెడ్డి, పరంధామరెడ్డి, డ్రైవర్ కోయ ప్రసాదు వీరి అందరి పేర్లు ఇచ్చారు, ఎందుకు మీరు అరెస్టు చేయలేదని నేను అడుగుతున్నాను. ఎందుకు నిర్లక్ష్యం అని అడుగుతున్నాను. 15 లక్షల రూపాయలు నష్టం జరిగిన తరువాత కూడా మీరు అరెస్టు చేయలేదు. అనంతపురం జిల్లాలో 6

హత్యల పైన, ఆస్తుల నష్టంపైన ప్రభుత్వం ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు. నేను పాత చరిత్ర మాట్లాడడం లేదు, ఇటీవల జరిగిన 14 హత్యలు పైన మీరు ఎంతమంది పైన యాక్షన్ తీసుకున్నారు. ఎంతమందిని అరెస్టు చేశారు?

దీనికి పోలీసుల నిర్లక్ష్యం అని నేను చెబుతున్నాను. ధర్మవరంలో ఒక వ్యక్తి నాప్రాణాన్ని కాపాడమని అడుగుతూ ఉంటే, అట్లా కాకుండా 'నిన్ను ఎవరు పొడిచారు, నీపేరు ఏమిటి? నీ వివరాలు ఏమిటి?' అని మాట్లాడిన పోలీసులపైన ఏమి చర్య తీసుకున్నారో చెప్పవలసిన అవసరం ఉన్నది. చాలా స్పష్టంగా నిన్న చనిపోయిన వ్యక్తి ఎంఎల్ఏ పైన చెప్పారు, ఆయనపైన ఏమి యాక్షన్ తీసుకున్నారు. పామిళ్లలో ఆస్తుల నష్టంలో మంత్రి దివాకరరెడ్డిగారిపైన చాలా స్పష్టమైన ఆరోపణలు పెట్టారు, మీరు ఏమి యాక్షన్ తీసుకున్నారని నేను అడుగుతున్నాను. నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను, ఒక స్పెషల్ కోర్టు వేయండి, కాంగ్రెస్ పార్టీ వారు కానీ, తెలుగుదేశం పార్టీ వారు కానీ, ఎవరు దౌర్జన్యం చేసినా కేసులు అన్నీ రిఫర్ చేయండి. ఆ విధంగా రిఫర్ చేసేటప్పుడు పోస్టు ఎలక్షన్ తరువాత ఇటీవల 45 రోజుల్లో ఎక్కడెక్కడ హత్యలు జరిగాయి, ఎక్కడెక్కడ లూటీలు జరిగాయి, ఆ కేసులు అన్నీ రిఫర్ చేయండి. స్పెషల్ కోర్టు ద్వారా ఎంక్వైరీ చేయించండి, దానివల్ల న్యాయం జరుగుతుంది, భయపడతారు, ఆ విధంగా చేయకపోతే న్యాయం జరగదు అని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఆస్తులు పోయిన వారి అందరికీ కూడా కాంపెన్సేషన్ పే చేయండి. చనిపోయిన వారికి కాంగ్రెస్ పార్టీ లేదా ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వండి. ఇలాంటి హత్యలు జరగకుండా దౌర్జన్యాలు జరగకుండా సెక్యూరిటీ ఇవ్వవలసిన అవసరం ఉన్నది.

మీకు ఒక నమ్మకం రావాలంటే మీ ఎంఎల్ఏ పైన, అతను డెత్ డిక్లరేషన్ కూడా ఇచ్చారు, ముందుగానే లెటర్ పెట్టాడు మీ గోరంట్ల ఎంఎల్ఏను అరెస్టు చేస్తే తప్ప అక్కడ పరిస్థితులు చక్కబడవు, అరెస్టు చేయవలసిందిగా కోరుకుంటున్నాను. వీటి అన్నింటికీ కారణం జె.సి.దివాకరరెడ్డిగారు, అలాంటి వ్యక్తి క్యాబినెట్‌లో ఉండడం మంచిది కాదు. అతన్ని డిస్‌మిస్ చేయండి, డిస్‌మిస్ చేస్తే ప్రజలలో కూడా నమ్మకం వస్తుంది. నేను పార్టీ అధ్యక్షునిగా, అపోజిషన్ లీడరుగా తప్పకుండా మా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకి నమ్మకం కల్గించాల్సిన అవసరం ఉంది. ఒకవేళ వారికి అన్యాయం జరిగితే వారిని కాపాడుకోవలసిన బాధ్యత మా పైన ఉన్నది. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మీ పైన ఉన్నది. మీకు అధికారం ఉందని ఇష్టప్రకారం చేయలేరు. ఒక విషయం చెప్పాను, వడ్డీతో సహా అంటే రాజకీయంగా చెల్లిస్తారని చెప్పాను తప్ప ఇంకో విధంగా కాదు, నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. 1989-94లో అనంతపురం జిల్లాలో మీరు ఎన్నో హత్యలు చేశారు, ఆ రోజు కూడా 14 సీట్లలో, 13 సీట్లలో మేమే గెల్చాము. ఒకే సీటు మీరు గెల్చారు. నేను ఒకటే మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ హత్యల వల్ల మీకు లాభం లేదు. హత్యలు చేయవద్దు. చేసిన వాళ్లను కఠినంగా శిక్షించండి, అప్పుడే కరెక్టుగా ఉంటుంది. మీకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా నేను చేసిన 4 డిమాండ్లకు మీరు ఒప్పుకోండి. ఇకనైనా లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేస్తారని విశ్వసిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

లెజిస్లేటివ్ కౌన్సిల్

నాడు వ్యతిరేకించిన వారే.. నేడు రాజకీయ పునరావాసం కోసం మండలి తెస్తున్నారు

శాసనమండలి ఏర్పాటు ప్రతిపాదనపై చర్చ

08 జూలై, 2004

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజు శాసనమండలి తేవాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాను. ఇప్పుడు కూడా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షం తరఫున ప్రజల ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. మంచిపనులు చేస్తే తప్పకుండా సహకరించేవారము. అదేవిధంగా ప్రజల పైన భారం పడేలా ప్రభుత్వం తీసుకున్నప్పుడు తప్పనిసరిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది. ఈ విషయం అనేకసార్లు చెప్పాము. ఈరోజు విధానమండలికి చాలామంది గట్టిగా సపోర్ట్ చేస్తున్నారు. ఈ నిర్ణయం వలన వారి మనుషులకు మళ్లీ పదవులు వస్తాయి తప్ప రాష్ట్ర ప్రజలకు లాభం లేదు 'మీరే చూడబోతున్నారు. శాసనమండలిలో కార్యకర్తలు, నాయకులు కొంతమందికి రాజకీయంగా పునరావాసం కల్పిస్తారు తప్ప దీనివలన బ్రహ్మాండంగా శాసనాలు వస్తాయి, రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుంది అనేది వాస్తవం కాదని తెలియజేస్తున్నాను.

ఈ రోజు హిస్టారికల్‌గా చూసినా శాసనమండలి ఏ మాత్రమూ అవసరం లేదు. ఒకప్పుడు లిటరసీ రేటు ఎక్కువగా ఉండేది కాదు, చదువుకునేవారు ఎక్కువ వచ్చేవారు కాదు. అందుకే

శాసన మండలిలో కొంతమంది ఇంటలెక్చువల్స్‌ను తీసుకొచ్చి చర్చించాలనే ఉద్దేశ్యం ఉండేది. ఈ రోజు ఈ శాసనసభలో ఉన్న 294 మంది శాసనసభ్యులలో మంచి క్వాలిటీ వచ్చింది, చదువుకున్న వారు వచ్చారు, బాగా అనుభవం ఉన్న వారు వచ్చారు. ఇంత కంటే బెటర్‌గా శాసనమండలిలో అనుభవం ఉన్న వారు వస్తారంటే అది ఏ మాత్రమూ నమ్మశక్యంగా లేదని తెలియజేసుకుంటున్నాను. ఈ రోజే కాదు, 1918లో మాన్స్‌ఫర్డ్ కమిటీ పరిశీలించింది. అప్పుడు కూడా చాలాసార్లు పరిశీలించి శాసనమండలి వస్తే, శాసనాలు పాస్ కావడంలో డిలే అవుతుందని, ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని చెప్పారు. అదే విధంగా 1930లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్రాలు కావాలంటే రెండవ సభ పెట్టుకోవచ్చునని, దీనివల్ల ఏమాత్రం లాభం ఉండదని కాంగ్రెస్ పార్టీ కూడా అపోజ్ చేసింది. ఈవిధంగా ఆలోచిస్తే, 1934 అక్టోబర్ 26న బాబూ రాజేంద్ర ప్రసాద్ కూడా ఇదే స్పష్టంగా చెప్పారు. ఆ రోజు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సమావేశంలో దీని వల్ల లాభం ఉండదు, నష్టం మాత్రమే ఉంటుంది, ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతుంది. పైగా, శాసనాల ప్రక్రియ ఆలస్యమవుతుంది అని చెప్పడం జరిగింది.

ఆ రోజు రాజ్యాంగంలో కూడా దీని ప్రస్తావన రావడానికి గల కారణమేమిటంటే, మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నికయ్యే సభ్యులలో చాలా మంది చదువుకున్న వారు లేకపోవడం వల్ల, ఆ విషయాలను ఆలోచించి శాసన మండలిని పెట్టుకోవచ్చునని రాజ్యాంగంలో చెప్పిన విషయాన్ని మనం గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. 1950 నుంచీ శాసన మండలి బ్రహ్మాండంగా విజయవంతమైంది అనుకుంటే, దేశంలో కేవలం 8 రాష్ట్రాలలోనే రెండు సభలు వచ్చాయి. కాలక్రమేణా 3 రాష్ట్రాలలో శాసనమండలిని రద్దు చేశారు. నేడు కేవలం 5 రాష్ట్రాలలోనే శాసనమండలి ఉంది.

దీనిని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు. నిజానికి ప్రపంచంలో ఎక్కడా 2 స్థాయిలలో ఈ తరహా చట్ట సభలు ఉన్న దాఖలాలు లేవు. దానివల్ల డూప్లికేషన్ అవుతుంది తప్ప ఇంకొకటి కాదు. ఈ రోజు చాలా దేశాలలో జాతీయ స్థాయిలో రాజ్యసభ వంటి ఏర్పాటు చేసుకున్నారుగానీ, రాష్ట్ర స్థాయిలో ఎక్కడా పెట్టుకోలేదని గుర్తు చేస్తున్నాను. ఈ రోజు శాసన మండలి వల్ల ఆర్థిక భారం పడుతుంది. బిల్లుల ఆమోదంలో కాలయాపన జరుగుతుంది, దగ్గర దగ్గర రూ.20 కోట్లు శాసనమండలి వల్ల అధిక భారం పడుతుంది. టైమ్ కన్‌జ్యూమ్ అవుతుంది. ఈ రోజు ఇక్కడ నుంచి ఒక బిల్‌ను పంపిస్తే అది శాసనమండలికి వెళ్లి అక్కడ పాస్ కావడం, లేకపోతే, వారు వెనుకకు తిప్పి పంపిస్తే మళ్లీ ఇక్కడ డిస్కషన్‌కు రావడం – ఈ విధంగా కాలయాపన జరుగుతుంది. ఆర్థికేతర విషయాలలో మండలికి కొన్ని పటిష్టమైన అధికారాలంటూ ఏమీ లేవు. ఆర్థిక బిల్లులు అన్నీ శాసన సభే ఆమోదించే పరిస్థితి వస్తుంది. ఏదైనా ఒక బిల్లు చట్టం కాకుండా ఆపగలిగే శక్తి మండలికి కేవలం 4 మాసాలు మాత్రమే ఉంటుంది. ఆ తరువాత ఆటోమేటిక్‌గా అది చట్టమవుతుంది. రాజ్యాంగ సవరణలు వచ్చినా రాష్ట్ర శాసనసభకే తప్ప మండలికి ప్రమేయం ఉండదు. కడకు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఎలక్షన్‌లో కూడా వారికి ఓటింగ్ రైట్ లేదు. లిమిటెడ్ పవర్స్ తప్ప ఏమాత్రమూ ఉపయోగం శాసనమండలి వల్ల లేదు. పెద్ద పెద్ద మేధావులు

వస్తారనడానికి కూడా లేదు. శాసనమండలికి లోకల్ బాడీస్ నుంచీ, ఇతర రంగాల నుంచీ నామినేట్ చేసే అవకాశం ఉంది.

మన రాష్ట్రానికి సంబంధించి 1958 జూలైలో శ్రీ నీలం సంజీవరెడ్డి గారి నేతృత్వంలో విధాన మండలిని ఏర్పాటు చేశారు. అప్పటినుంచీ చూస్తున్నాము. ఇది ఒక పునరావాస కేంద్రంగా ఏర్పడింది తప్ప ఇంటలెక్సువల్స్ వచ్చి, పెద్దగా కంట్రిబ్యూట్ చేసిన పరిస్థితులు లేవు. 1978లో చెన్నారెడ్డిగారి ప్రభుత్వం ఉండగా, ప్రతిపక్ష నాయకులు చాలా తీవ్రమైన ఆరోపణలు చేస్తే, వారినందరినీ ఏ విధంగా పార్టీలో కలుపుకోడానికి ప్రయత్నం చేశారో నేను చెప్పవలసిన అవసరం లేదు. అది ఒక చరిత్రగా ఉంది. అక్కడ, అప్పుడు ఉన్న వారిలో బాగా అనుభవం ఉన్న వారు ఇప్పుడూ ఇక్కడున్నారు. అదే మాదిరిగా ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రి అయినపుడు, 1983లో ఆ రోజున కూడా దీనిగురించి ఆలోచించాము. ప్రజలపైన ఆర్థికభారం పడుతుందనే ఉద్దేశ్యంతోనే 1985 మే 31 నాడు శాసనమండలిని రద్దు చేయడం జరిగింది. ఈ అంశంపై సి.పి.ఎం.వారు ఏమాత్రం మారలేదు, ఆ రోజు తీసుకున్న నిర్ణయానికి నేడూ వారు కట్టుబడి ఉన్నారు. అయితే సి.పి.ఐ. వారు మాత్రం మారారు, ఎందుకు మారారో నాకైతే తెలియదు. ఆ రోజు రద్దును సపోర్ట్ చేశారు, ఈ రోజు శాసనమండలికి అనుగుణంగా సపోర్ట్ చేస్తున్నారు. అదే మాదిరిగా ఎం.ఐ.ఎం. వారు ఆ రోజు రద్దును సపోర్ట్ చేశారు, ఈ రోజు వారు శాసన మండలి కావాలని అంటున్నారు.

గతంలో శాసనమండలి కావాలని కాంగ్రెస్ పార్టీ వారు ఈ సభలో తీర్మానం పాస్ చేసి సాక్షాత్తు అప్పటి ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీగారి మీద చాలా ఒత్తిళ్లు తీసుకువచ్చారు. ఆయన ఒకటే ఆలోచించి, దీనివల్ల లాభమేమీ లేదని అన్నారు. 1989లో కాంగ్రెస్ పార్టీ వారు అధికారంలోకి వచ్చినపుడు మళ్లీ శాసనమండలి కావాలని చెన్నారెడ్డి గారు 1990 జనవరి 23 నాడు తీర్మానం ప్రవేశపెట్టారు. ఇది నేను చెప్పడం కాదు, ఆ రోజున కాంగ్రెస్ పార్టీలో ఉండే వ్యక్తులే దానిని అపోజ్ చేశారు. ఈనాడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖరరెడ్డిగారు ఆ రోజున దానిని గట్టిగా అపోజ్ చేస్తూ, శాసనమండలి చేతికి ఆరవ వేలు వంటిదని, బండికి 5వ చక్రం వంటిదని, మీ మనుషులకు పదవులు ఇవ్వడం కోసమే ఈ శాసనమండలిని తెచ్చారని చాలా బిట్టర్‌గా అపోజ్ చేశారు. ఈ రోజున మన దగ్గర చరిత్ర ఉంది. అటువంటి ముఖ్యమంత్రి ఇప్పుడు శాసన మండలి కావాలని చెప్పారంటే దాని గురించి ఆలోచించాలని నేను తెలియజేసుకుంటున్నాను.

ఆ రోజున చెన్నారెడ్డి గారి ప్రభుత్వం శాసన మండలి కావాలని తీర్మానం ప్రవేశపెట్టి పంపించిన తరువాత అక్కడ నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ ఉండడం, ఆ బిల్‌ను ఆమోదించకుండా పోవడం జరిగింది. ఇవన్నీ చూసినపుడు చాలా స్పష్టంగా అనేక సందర్భాలలో ఈ శాసన మండలిని ఏర్పాటు చేయాలా వద్దా అనే చర్చలు వచ్చాయి. చాలా మంది అపోజ్ చేశారు. ఇప్పుడు కూడా మీరు ప్రజాభిప్రాయం అన్నారు. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చాలా పాయింట్స్ పెట్టారు. ఇక్కడ ఉండే కాంగ్రెస్ నాయకులకు, అభ్యర్థులకు కూడా తెలియకుండా కూడా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఏమేమీ పెట్టారు. ప్రజలు కొన్ని కారణాలవల్ల మీకు అధికారాన్నిచ్చారు. ఇటీవలి

కాలంలో శాసనమండలి పెడతామని పేపర్లలో వచ్చింది. శాసనమండలి పెడతామని పేపర్లలో వచ్చిన తరువాత, ఎక్కడ చూసినా ప్రజలలో వ్యతిరేకత వస్తోంది. కొన్ని ఒపీనియన్స్ కూడా గేదర్ చేస్తే, రాజకీయ పునరావాస కేంద్రంగా శాసనమండలిని మారుస్తున్నారని ఒక వ్యక్తి అంటే, చట్టాల రూపకల్పనలో తీవ్రమైన జాప్యం జరుగుతుందని ఒకరన్నారు. శాసనమండలి ప్రభుత్వానికి పెనుభారమని ఒకాయన అంటే, రాజకీయ లబ్ధి కోసమే శాసనమండలిని పెడుతున్నారని ఒకాయన అన్నారు. శాసన మండలి ఏర్పాటును విరమించు కోవాలని ఒకాయన అంటే, శాసనమండలి ఏర్పాటు ప్రజలపై భారం వేస్తుందని, రాజకీయ పునరావాసం కోసమేనని ఇంకొకాయన అన్నారు. మీ మనుషులకు పునరావాసం కల్పించాలి. మీ పార్టీలో కూడా కొంత అన్ ఎంప్లాయ్‌మెంట్ ఉంది.

ఆ విధంగా ఉపాధి కల్పన కోసం వారు పెడుతున్నారుతప్ప మరొకటి కాదు. ఈనాడు ఈ ప్రభుత్వాన్ని అడిగేదేమంటే, వీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో చాలా విషయాలు చెప్పారు. పేదవారికి చాలా హక్కులు ఇచ్చారు. ఈనాడు రూ.225 పింఛన్ ఇస్తామన్నారు. రూ.500 కోట్లు ఖర్చు పెట్టి యువతకి కార్పస్‌ఫండ్ మాదిరి పెట్టి బాధ లేకుండా చేస్తామన్నారు. 8 లక్షల ఇళ్లు కడతామని 6 లక్షల ఇళ్లు చూపితే మేము ఇచ్చిన 4 లక్షలు కూడా క్యాన్సిల్ చేస్తూ, దానిలో అడ్జస్ట్ చేసే పరిస్థితికి వచ్చారు.

శాసనమండలి పెడతామని పేపర్లలో వచ్చిన తరువాత, ఎక్కడ చూసినా ప్రజలలో వ్యతిరేకత వస్తోంది. కొన్ని ఒపీనియన్స్ చూస్తే, రాజకీయ పునరావాస కేంద్రంగా శాసనమండలిని మారుస్తున్నారని అంటున్నారు.

ఈనాడు కరువు విలయతాండవం చేస్తోంది. విత్తనాలకు సబ్సిడీ ఇవ్వమంటే ఇచ్చేపరిస్థితి లేదు. ఎం.ఎస్.పీ ఆపరేషన్స్ లేకుండా మిరపకాయలు కొనలేదని మేము ఈ సభలో చెప్పినా వారు వినే పరిస్థితిలో లేరు. ఈ విధంగా చూసినట్లయితే రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. అనేక సమస్యలున్నప్పుడు ఆ సమస్యలను పక్కదారి పెట్టి ఈ రోజు కౌన్సిల్ విషయాన్ని ఆలోచిస్తున్నారు. ఇది వారికి ప్రయారిటీనా అని అడుగుతున్నాను. ముందుగా వారిని వారు ఇచ్చిన హామీలను నెరవేర్చమనండి.

ఆ రోజున శ్రీనివాస్ గారు, గులాంనబీ ఆజాద్ గారు, రాజశేఖరరెడ్డిగారు ఉన్నారు. 14,000 నామినేటెడ్ పోస్టులు ఉన్నాయి. మీరందరూ ఎన్నికల్లో బాగా పని చేయండి. మీరు ఎవరు భయపడవద్దు. ఈ పోస్టులు ఇస్తామని ఆనాడు వారు చెప్పారు. శాసన మండలి బిల్లు తప్పకుండా తెస్తామని, మద్దతు ఇస్తామని ఆనాడు గులాంనబీ ఆజాద్ చెప్పారు. మొదటి సమావేశంలో చేస్తామని అన్నారు. వారు ఇచ్చిన హామీలు గ్రామగ్రామాలకు పోయాయి. ప్రతి ఒక్కరికి ఆశ కల్పించి అన్ని పనులు చేస్తామని వారి పనులు చేసే పరిస్థితిలో లేరు కానీ వీరు మాత్రం వారి వారికి ఉద్యోగాలు ఇవ్వడానికి పునరావాసం కల్పించడానికి కంకణం కట్టుకుని పని చేస్తున్నారు. ఇది మంచిది కాదు. అవసరమయితే, వీరు చేసేది కరెక్ట్ అయితే ప్రజలను ఒక్కసారి అడగమనండి. ప్రజాభిప్రాయాన్ని తీసుకోమనండి. దీనిని ఈ రోజు పాస్ చేయవద్దు. శని, ఆదివారాలు వస్తున్నాయి, అందరూ వారి వారి ఊళ్లకు వెళతారు. అక్కడి గ్రామాలకు వెళ్లినప్పుడు

ప్రజలకు ఈ బిల్లు అవసరమా అని అడగమంటున్నాను. మేమంతా అడుగుతున్నాము, బిల్లును పెట్టాలని అనుకుంటున్నాము, ప్రతిపక్షనాయకులు వద్దని అనుకుంటున్నారు అని ప్రజలను అడగమనండి. ప్రజలు ఒప్పుకుంటే ఈ బిల్లును పెట్టమనండి. అవసరమయితే ఒక రెఫరెండం కండక్ట్ చేయమనండి. మరొక్కసారి ప్రజాభిప్రాయాన్ని తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రజాభిప్రాయం తీసుకొని నిర్ణయం చేసినట్లయితే ఏ విధంగా తీసుకున్నా బాధ లేదు.

ప్రజల జీవితాలతో ఆడుకునే విధంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా ఉండకూడదు. ఏ విధంగానూ ఉపయోగంలేని ఈ శాసనమండలి బిల్లును ప్రవేశపెట్టడానికి వీలు లేదు. వేలాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. ప్రజల మీద ఈ భారాన్ని మోపడం జరుగుతుంది. శాసనమండలి వస్తే సమయం కూడా ఎక్కువ పడుతుంది. అనేక నష్టాలున్నాయి. దీనివల్ల ఎటువంటి లాభం లేదు. కాబట్టి ఇటువంటి బిల్లు అవసరం లేదు. ముఖ్యమంత్రిగారికి, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారికి తమ ద్వారా ఈ విషయాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మొట్టమొదటిసారి కాదు. ఇటీవల చాలా రాష్ట్రాల్లో ఈ విధంగా బిల్లు పాస్ చేసి పంపించినా అక్కడ యాక్సెప్ట్ చేయడం జరగలేదు. అనేక కారణాలవల్ల బిల్లు పార్లమెంట్‌లో, రాజ్యసభలో రిజెక్ట్ కావడం జరుగుతోంది. ఇక్కడేదో చేయడం, అక్కడ రిజెక్ట్ కావడం లేకపోతే వీరి ప్రభుత్వం ఉంది కాబట్టి వీరు అక్కడ పాస్ చేసుకోవచ్చు. కానీ ఏది ఏమైనా, ప్రజలు ఎట్టి పరిస్థితిలోనూ దీనిని ఆమోదించరు.

ఇటువంటి ఆమోదం లేని బిల్లును పాస్ చేయడం మంచిది కాదు. దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. ఇప్పటికైనా ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోమని, ఈ తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను. ఒకసారి రెఫరెండం ప్రజల ముందు పెట్టాలని, అందరూ ఊళ్లకు వెళతారు కాబట్టి ఒక్కసారి కనుక్కొని రమ్మనండి సోమవారమో, మంగళవారమో పాస్ చేసుకుందాము, ఈ సభ ఇంకా 20 రోజుల వరకూ, నెలాఖరు వరకూ కొనసాగుతుంది. అప్పుడు పాస్ చేసుకుందాము. ప్రజలు ఒప్పుకుంటే పాస్ చేసుకుందాము. ప్రజలందరూ ఒప్పుకుంటే మేము కూడా సహకరిస్తాము. దానిలో అబ్జెక్షన్ లేదు. ప్రజలు ఒప్పుకోకపోతే మేము వారికి సహకరించే పరిస్థితి లేదు. దయచేసి ఆలోచించమనండి. వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవద్దండి. మీరు ప్రజలకు వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని, మమ్ములను సపోర్ట్ చేయమని అడగవద్దు. ప్రజాధనాన్ని వారి నాయకులు, కార్యకర్తల కోసం దుర్వినియోగం చేసే విధంగా ఈ శాసనమండలిని తేవొద్దని మరొక్కసారి కాంగ్రెస్ పార్టీవారికి తమ ద్వారా చెబుతున్నాను. మిత్రులు కూడా ఎందుకు సహకరించారో తెలియదు. కరెక్ట్‌గా ఈ బిల్లును అందరూ అపోజ్ చేయాలని సీపీఐ, ఎంఐఎంవారు కూడా తమ అభిప్రాయాలను మార్చుకుంటారని ఆశిస్తున్నాను. వారు కూడా ఈ బిల్లును అపోజ్ చేయాలని మరొక్కసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

దేవాదుల ప్రాజెక్టు

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రాధాన్యతలు విస్మరించిన ప్రభుత్వం

లఘుచర్చ

08 డిసెంబర్, 2004

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఏదైతే నిన్నటి నుంచి ఈ టెండర్స్ విషయంలో, ప్రభుత్వం ప్రాజెక్టులను మరుగున పెట్టి, టెండర్స్‌ని, ఏవిధంగా అధిగమించాలి, స్కామ్‌ని ఏ విధంగా అధిగమించాలి అన్న ప్రయత్నం చేశారు. మూడు నెలల నుంచి రాష్ట్రం అంతా కూడా భారీ ఎత్తున న్యూస్ పేపర్స్, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రెస్ కానీ పొలిటికల్ పార్టీస్ కానీ కడకు కాంగ్రెస్ పార్టీలో కూడా చాలామంది వారి నిరసన తెలియజేశారు. అలాంటి పరిస్థితులలో ఈ రోజు ఈ హౌస్‌లో మనం అంతా.....

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుంచి నో, నో అన్న కేకలు)

అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయి. అన్ని ఎవిడెన్సెస్ ఉన్నాయి. అన్నీ మాట్లాడదాము. నిన్న బిజినెస్‌లో చూస్తే ఇంత విషయం జరిగితే, ఈ విషయం పైన ప్రతిపక్షంగా మేము రెయిజ్ చేస్తాము అన్న భయంతో దానిని స్టాల్ చేయడానికి ఇరిగేషన్ ప్రాజెక్టులు తెచ్చారు. నిన్న బి.ఏ.సి.లో కూడా చాలా స్పష్టంగా చెప్పాము. టెండర్స్ వేరుగా, ఇరిగేషన్ ప్రాజెక్టులు వేరుగా చర్చ పెట్టమని అడిగాము.

మిత్రులు ఇక్కడ ఉన్నారు. మిత్ర పక్షాలు ఉన్నారు. సీపీఐ, సీపీఎం ఉన్నారు. వారు ఇప్పుడు అర్థం చేసుకుని ఉంటారు. టెండర్స్ గురించి మాట్లాడటం ప్రభుత్వానికి ఇష్టం లేదు. ఇరిగేషన్‌లో ఏదో చేశాము అని ప్రాజెక్టుల విషయం మాట్లాడి ఈ టెండర్స్ విషయం ఎవాయిడ్ చేయాలని, ఆవినీతిని పూర్తిగా కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఉదయం కూడా రోశయ్య గారు మాట్లాడారు. మాకు ఫేస్ సేవింగ్ ఇస్తామని మాట్లాడారు. మాకు ఫేస్ సేవింగ్ కాదు మీరు ఇవ్వవలసింది, మీరు ప్రజానీకానికి ఇవ్వాలని ఈ అసెంబ్లీలో మిమ్ములను కోరుతున్నాను. ప్రజా సమస్యల కోసం మేము దీనిని మార్నింగ్ ప్రస్తావించాము తప్ప మరొకటి కాదు. ఇప్పుడు మంత్రి గారు ఇచ్చిన సమాధానం తరువాత మీరు అందరూ ఏ విధంగా ఆలోచిస్తారో నాకు తెలియదు. కనీసం ఒక్క ముక్క కూడా ఇరిగేషన్‌లో జరిగిన భారీ కుంభకోణం గురించి మాట్లాడలేదు. అంటే ఏ విధంగా మాట్లాడారో మనకు అర్థం కావడం లేదు. **It is very clear indication.** ఈ అసెంబ్లీలో దాచి పెట్టగలిగారు కానీ రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేయలేరు.

(అంతరాయం)

ఎవరైతే ఎక్కువగా అరుస్తున్నారో వారి జాతకాలు అన్నీ మా దగ్గర ఉన్నాయి. ఎన్ని కోట్లు తిన్నారో ఉన్నాయి. కొంచెం ఓపిక కావాలి. నేను సబ్జెక్ట్‌కు పోయే ముందు ఇరిగేషన్ విషయం ఒకసారి ఆలోచించాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మేము ఏదో ఇరిగేషన్‌కు పెద్దగా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. మీరు చేసింది ఫౌండేషన్స్ వేయడం తప్ప ఏమీ లేదు. భూమి పూజలు తప్ప ఇంతవరకు మీరు చేసింది ఏమీ లేదు.

అధ్యక్షా, ఈరోజు ఒక పాలసీ ఎనౌన్స్ చేశారు. ఈ పాలసీలో చూస్తే 8 ప్రాజెక్టులను రెండు సంవత్సరాలలో కంప్లీట్ చేస్తాము అన్నారు. అదే విధంగా 18 ప్రాజెక్టులను 5 సంవత్సరాలలో పూర్తి చేస్తాము అన్నారు. వంశధార స్టేజ్-2 కానీ, తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ కానీ, పుష్కరం లిఫ్ట్ ఇరిగేషన్ కానీ, సోమశిల ప్రాజెక్టు, తెలుగు గంగ ప్రాజెక్టు, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, ఇవన్నీ రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తాము అన్నారు. తోటపల్లి బ్యారేజ్, జంఝావతి, పులిచింతల, గుండ్లకమ్మ, రామతీర్థం లిఫ్ట్ ఇరిగేషన్, కేసీ కెనాల్ మోడ్రనైజేషన్, గాలేరు-నగరి సుజల స్రవంతి, పెన్నా, అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, హంద్రీ నీవా, చిత్రావతి, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, అదే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజ్-2, ఎస్ఆర్ఎస్పీ ఫ్లడ్‌ఫ్లో కెనాల్ అదే మాదిరిగా భీమా కల్వకుర్తి వెలిగొండ ప్రాజెక్టు నెట్టెంపాడు అధ్యక్షా, ఇవి కొత్తగా మీరు ఇన్నోవేట్ చేశారా? ఆరోజు మేము చేసిన ప్రాజెక్టులకు ఫౌండేషన్స్ వేశారు. అవి **on going Projects.** ఆ ప్రాజెక్టుల గురించి కూడా మీరు మాట్లాడారు. **You go through records.** ఏడు నెలల్లో సాధించలేనిది మీరు 6 గంటలలో ఏమి సాధించగలుగుతారు? ఆ రోజు మేము పోలవరం, ఇచ్చంపల్లి, దుమ్ముగూడెం, ఎల్లంపల్లి ఇలా కొన్నిట్లో డబ్బు ఖర్చు పెట్టాము. మీరు ఈ రోజు ఎక్కడా పనులు జరగలేదు అని మాట్లాడారు.

(అంతరాయం)

మీకు వినే ఓపికలేకపోతే ప్రజలే చూస్తారు. నేను ఫ్యాక్ట్స్ చెబుతున్నాను. **It is on record.**

You go through on the records. కరీంనగర్ జిల్లా ఎమ్.ఎల్.ఏలు ఇక్కడ ఉన్నారు. మంత్రి సత్యనారాయణ రావు గారు ఉన్నారు. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్-1 మొత్తం 1994 వరకు రూ.950 కోట్లు ఖర్చు పెట్టి 3.50 లక్షల ఎకరాలకు నీరు తెచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం రూ.1,764 కోట్లు ఖర్చు పెట్టి 3 లక్షల ఎకరాలకు అదనంగా నీరు ఇచ్చి, మరో 3 లక్షల ఎకరాలను స్టెబిలైజ్ చేసింది. కరీంనగర్ ఎమ్ఎల్ఏలు ఆత్మసాక్షిగా మాట్లాడవలసిన అవసరం ఉంది. **Facts are facts.** మనం కావాలంటే పోయి చూద్దాం. అదే విధంగా జూరాల ప్రాజెక్టు 1980లో ప్రారంభం అయితే...

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: జూరాల ప్రాజెక్టు 1980లో ప్రారంభం అయింది. ఇవాళ వారు ఎవరికి చెప్పుకున్నా అబ్జెక్షన్ లేదు. వారు అందరూ మాట్లాడుకోవచ్చు.

(అంతరాయం)

ఎస్.ఆర్.ఎస్.పీ. మేము తీసుకువచ్చింది తప్ప మీకు మాట్లాడడానికి ఇక్కడ అర్హత లేదు. జూరాల ప్రాజెక్టును మీరు 1980లో ప్రారంభించి 1994 వరకు రూ.180 కోట్లు ఖర్చు చేస్తే, ఆ తర్వాత రూ.395 కోట్లు ఖర్చు చేసి మహబూబ్‌నగర్ జిల్లాకు నీరు యిచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే చెందుతుందని తెలియజేసుకుంటున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

యస్ఆర్‌బీసీ, కర్నూల్, దీనికోసం అంతకుమునుపు రూ.300 కోట్లు ఖర్చు చేస్తే, మేము రూ.900 కోట్లు ఖర్చు చేసి 60 వేల ఎకరాలకు నీరు యిచ్చాము, కేసీ కెనాల్ మోడ్రైనైజేషన్ ప్రాజెక్ట్ కొరకు రూ.608 కోట్లు ఖర్చు చేశాము. తద్వారా 2 లక్షల 75 వేల ఎకరాలకు స్టెబిలైజేషన్ తీసుకువచ్చాము. ఏఎంఆర్ ప్రాజెక్ట్ విషయంలో కాంగ్రెస్ హయాంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో 1984 నుండి రూ.29 కోట్లు ఖర్చు చేస్తే, రూ.561 కోట్లు ఖర్చు చేసి నల్గొండలో నీరు తెచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే. అదే విధంగా చాగలనాడును రూ.79 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేశాము. సమయం లేదు కనుక నేను జిల్లాలవారీగా పోవడం లేదు. ఒక్క ఆదిలాబాద్ విషయంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 1995 వరకు రూ.46 కోట్లు ఖర్చు చేస్తే, రూ.190 కోట్లు తెలుగుదేశం హయాంలో ఖర్చు చేసి ప్రాజెక్టు పూర్తి చేశాము. రూ.282 కోట్ల పనులు జరుగుతున్నాయి. ఈవిధంగా చూసినట్లయితే రాష్ట్రంలో ఏవైతే ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయో, ఆ ప్రాజెక్టులలో మ్యాగ్జిమం డబ్బు ఖర్చు చేశాము.

(ఇంటరప్షన్స్)

మీరంతా చాలా హుషారుగా ఉన్నారు, కూర్చోండి. అధ్యక్షా, ఇంకా చాలా చరిత్ర ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 1999-2000 వరకు మొత్తం భారతదేశంలో అన్ని రాష్ట్రాలు కలిసి ఇరిగేషన్ మీద ఖర్చు చేసింది రూ.77,953 కోట్లు.

(ఇంటరప్షన్స్)

1989-94 మధ్యకాలంలో, కాంగ్రెస్ హయాంలో రూ.2,379 కోట్లు ఖర్చు చేసి 1 లక్షా 57 వేల ఎకరాలకు నీరు ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1995 నుండి 2004 వరకు మొత్తం రూ.10,392 కోట్ల 89 లక్షలు ఖర్చు చేశాము. తద్వారా 10 లక్షల 60 వేల ఎకరాల ఆయకట్టును అదనంగా తీసుకురాగలిగాము. మొత్తం మీద చూస్తే 29 లక్షల ఎకరాల ఆయకట్టును అదనంగా తెచ్చి రాష్ట్రంలో ముందుకు పోయాము. డబ్బు విషయంగా చూసినప్పుడు ఆంధ్ర ప్రాంతంలో మొత్తం రూ.2,325 కోట్లు ఖర్చు చేస్తే, తెలంగాణలో రూ.4,556 కోట్లు ఖర్చు చేశాము. రాయలసీమలో రూ.3,510 కోట్లు ఖర్చు చేశాము అధ్యక్షా, ఆయకట్టు విషయంలో చూసినప్పుడు ఆంధ్రలో 3 లక్షల 54 వేల 899 ఎకరాల ఆయకట్టును తీసుకువచ్చాము. తెలంగాణలో 12 లక్షల 81 వేల 751 ఎకరాల ఆయకట్టును తీసుకువచ్చాము. రాయలసీమలో 2 లక్షల 32 వేల 861 ఎకరాల అదనపు ఆయకట్టును తీసుకువచ్చాము. గ్యాప్ ఆయకట్టు కాకుండా అదనంగా 10 లక్షల ఎకరాల ఆయకట్టు తెచ్చాము.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఫౌండేషన్ వేసి వదిలిపెట్టిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ మొదటిదశ, శ్రీశైలం కుడి కాల్వ, వంశధార మొదటి దశ, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, ఇవి కాకుండా వట్టివాగు మొదటిదశ, సాత్నాల, కౌలాసనాల, తాల్పేరు, వెంగళరాయసాగర్, ఆంధ్ర, బుగ్గవంక, వరదరాజస్వామి గుడి ప్రాజెక్టు, మద్దువలస, పాల్వాయి పురుషోత్తమరెడ్డి ప్రాజెక్టు, ఎర్రకాలువ మొదలైన వాటికి వెంగళరావు గారు ఫౌండేషన్ వేస్తే, తెలుగుదేశం పార్టీ హయాంలో ఆ ప్రాజెక్టులను పూర్తి చేసి ముందుకు పోయినాము. ఈరోజు మీరు ఏదో ఒకటి మాట్లాడవచ్చు. కానీ వాస్తవాలు వాస్తవాలే. ఽష్ట్రవంవ ఖశ్రీశ్రీ ఖతీవ టుఖీం. అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి భీమా ప్రాజెక్ట్, శ్రీరాంసాగర్ రెండవదశ, వరద కాలువలకు పర్మిషన్స్ తెచ్చాము. ఈ ప్రాజెక్టులన్నింటిని గ్రౌండ్ చేశాము. చాలావరకు డబ్బు పెట్టాము. కొన్ని పూర్తి చేశాము. కొన్ని జరుగుతున్నాయి. అధ్యక్షా, నాగార్జునసాగర్‌ను ఎప్పుడో మొదలుపెడితే ఇప్పుడు కూడా పనులు అవుతున్నాయి. ఇంకా పూర్తిగా టెయిల్ ఎండ్ ఏరియాలకు నీరు పోయే పరిస్థితి లేదు. వాస్తవాలు ఆ రకంగా ఉంటే ఈరోజు ఏవో 26 ప్రాజెక్టులను మీరే ఇన్నోవేట్ చేసినట్లు, మీరే తెచ్చినట్లు, మీరే పూర్తి చేస్తామన్నట్లు ఉపన్యాసాలు చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

మీరు వచ్చి ఏడు నెలలైనా ఏమీ కాలేదు. మేము ఫౌండేషన్స్ వేస్తే మీరు భూమి పూజలు చేశారు. మేము ఫౌండేషన్స్ వేస్తే మరలా ఫౌండేషన్స్ వేశారు. అంతకంటే ఏమీలేదు మీరు సాధించింది. ఇది మీరు గుర్తుంచుకోవాలి. అధ్యక్షా, కొన్ని వాస్తవాలను ఈ హౌస్‌లో ఆలోచించాలి. ఈరోజు డబ్బు కేటాయించే విషయంలో కూడా 2 సంవత్సరాల్లో 8 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. 5 సంవత్సరాల్లో 18 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని అన్నారు. బడ్జెట్‌లో కొంత డబ్బు ఖర్చుపెడతామని అన్నారు. ప్రాజెక్టుల ప్రయారిటైజేషన్ కూడా ఒక పద్ధతి ప్రకారం చేయలేదు. కేసీ కెనాల్ ఆధునికీకరణ, ఎ.మాధవరెడ్డి ప్రాజెక్టు, జంఝావతి, చిత్రావతి, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ రెండవ దశ, ఇవన్నీ ఐదేళ్లలో పూర్తి చేస్తామని అన్నారు.

కానీ డబ్బు ఉంటే రెండేళ్లలో పూర్తవుతాయి. ప్రయారిటీ సరిగా లేదు. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ఎప్పటికి పూర్తి చేస్తారు? ఇప్పుడు మొదలుపెట్టి పూర్తి చేస్తారా? అది ఫేజ్ వన్. తెలంగాణకు ఎక్కువగా గోదావరి నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు తీసుకురాగలము. ఇక్కడ ఎక్కువ నీరు లేదు. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్‌లకు ఎంత పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు పెడితే అంతగా ఫలితాలు వస్తాయి. ఆ విషయంలో క్లారిటీ ఉందా అని అడుగుతున్నాను. అది కంప్లీట్ చేస్తారా అని అడుగుతున్నాను. పూర్తి స్థాయిలో ప్రాజెక్టులు కంప్లీట్ చేస్తారా లేక టెండర్స్ పిలిచి అక్కడికే పరిమితం అవుతారా అనేది చెప్పాలి. తెలుగుగంగకు రూ.1,200 కోట్లు కావలసి ఉండగా రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పి రూ.200 కోట్లు మాత్రమే పెట్టారు. మీరంతా ఇక్కడ అందరూ యాక్టివ్‌గా ఉన్నందువల్ల మాట్లాడుతున్నారు తప్ప మరొకటి కాదు. వాస్తవాలను ఫీల్డ్‌లో చూడాలి. తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.355 కోట్లు అవసరం కాగా రూ.30 కోట్లు పెట్టారు. పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.344 కోట్లు అవసరమైతే, రూ.44 కోట్లు ఖర్చుపెట్టారు. మరొక విషయం, ప్రాజెక్టుల విషయంలో మీరు చెప్పే మాటలకు, మీరు చేసే పనులకు పూర్తిగా పొంతన లేని పరిస్థితి ఉంది. ఈ విషయం నేను మాట్లాడడం కాదు.

కృష్ణా జలాలకు సంబంధించి బచావత్ అవార్డ్ 2000 సంవత్సరం నాటికి అయిపోయింది. రెన్యూ చేయడం కోసం ట్రిబ్యునల్‌ను కాన్‌స్టిట్యూట్ చేశారు. 811 టీయంసీ వాటర్ ఎలకేషన్ ఉంది. సర్‌ప్లస్ వాటర్ ఎంతో తెలియదు.

మనకు కృష్ణా, గోదావరి నదులు ఉన్నాయి. ఈ రెండింటి నుండి మనం నీరు ఉపయోగించుకోవాలి. రాష్ట్ర ప్రజానీకాన్ని కూడా కోరుతున్నాను. ఇందులోని వాస్తవాలను సభ చర్చించాలి. కృష్ణా జలాలకు సంబంధించి బచావత్ అవార్డ్ 2000 సంవత్సరం నాటికి అయిపోయింది. రెన్యువల్ చేయడం కోసం ట్రిబ్యునల్‌ను కాన్‌స్టిట్యూట్ చేశారు. 811 టీయంసీ వాటర్ ఎలకేషన్ ఉంది. సర్‌ప్లస్ వాటర్ ఎంతో తెలియదు. మనకు ఎలాట్ చేసిన వాటర్ కూడా రాని పరిస్థితి ఉంది. వాస్తవాలు మరచిపోయి ఇష్టప్రకారం మాట్లాడితే ప్రయోజనం లేదు. రాబోయే రోజుల్లో ప్రజలు అమాయకంగా ఉండరు.

ఈ విషయం మనం గుర్తుంచుకోవాలి, అప్పర్ రైపేరియన్ ఏరియాస్ గురించి మనం ఆలోచిస్తే మహారాష్ట్ర, కర్ణాటక వాళ్లు ప్రాజెక్టులు కట్టిన తరువాత మనకు వచ్చే నీరు తగ్గుతుంది. ఈ సంవత్సరం కృష్ణా డెల్టాకు రెండవ పంటకు నీరు ఇవ్వలేక పోయినాము. నాగార్జునసాగర్‌లో నీరు పెట్టుకొని కూడా ప్రభుత్వం నీరు ఇవ్వలేని పరిస్థితిలో ఉందంటే దీన్ని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. మీరు వాటర్ మేనేజ్‌మెంట్ సరిగా చేయలేకపోతున్నారు. మరొక పక్క గోదావరి రివర్ ఉంది. గోదావరి నదిలో 700 టీయంసీ నీరు మనకు ఎలకేట్ చేసినది ఉంది. ఫ్లడ్ వాటర్ కూడా ఉంది. రాష్ట్రం మొత్తం మీద 2,764 టీయంసీ నీరు మనకు ఎవైలబుల్‌గా ఉండే అవకాశం ఉంది. అది మైనర్ ఇరిగేషన్, మేజర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇరిగేషన్‌లో వస్తుంది. ఇప్పటికి 2,000 టీయంసీ నీరు వాడుకుంటున్నాము. ఇంకా 700 టీయంసీ నీరు ఉ

పయోగించుకోవలసి ఉంది. గోదావరిలో మనకు 1,480 టీయంసీ నీరు ఇచ్చారు. ఈ 1,480 టీయంసీ నీటిలో 21 టీయంసీ వాటర్‌కు తప్ప, మిగతా వాటర్‌ను ప్రాజెక్టుల వారీగా ఎలకేషన్ చేసుకున్నాము. కొన్ని ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టులు ఉన్నాయి. కొన్ని అన్ గోయింగ్ ప్రాజెక్టులు ఉన్నాయి. కొన్ని కాంటెంప్లేటెడ్‌గా, కొన్ని వర్క్ స్టార్ట్ చేయడానికి తీసుకున్న ప్రాజెక్టులు ఉన్నాయి. ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టులలో 708 టీయంసీ వాటర్, అన్ గోయింగ్ ప్రాజెక్టులలో 110 టీయంసీ వాటర్, కాంటెంప్లేటెడ్ ప్రాజెక్టులలో 599 టీయంసీ వాటర్ ఉంది. ఇది కాకుండా ఫ్లడ్ వాటర్ ఉంది. ఫ్లడ్ వాటర్ వచ్చినప్పుడు ఏవిధంగా ఉపయోగించాలనేది ఇంటర్ స్టేట్ ఎఫైర్. ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందో లేదో తెలియదు గాని బచావత్ అవార్డ్ గాని, గోదావరి వాటర్ ట్రిబ్యునల్ గానీ, ఈ రెండింటినీ గురించీ ఆలోచించవలసి ఉంది.

Sir, according to the Bachawat Award and Godavari Water Tribunal "Subject to the clearance of Polavaram by the Central Water Commission for an FRL MWL+150 ft., the State of Andhra Pradesh with the quantum of 80 tmc. and 75% dependability on Godavari Waters from Polavaram Project can be diverted into Krishna River above Vijayawada, discharged from Nagarjuna Sagar Project for Krishna Delta, thus enabling the use of the said 80 tmc. for projects upstream Nagarjuna Sagar. The State of Andhra Pradesh and Karnataka agrees that the said quantum of 80 tmc. shall be shared in the proportion of Andhra Pradesh 45 tmc and Karnataka and Maharastra together 35." Sir, it is also agreed that if the diversion of 75% dependability as stated in Clause-A above exceeds, the State's quantity of 80 tmc due to diversion of Godavari Waters from the proposed Polavarm Project into Krishna River further diminishing the releases from Nagarjuna Sagar Project. In such a case, the quantity shall be shared between the three States in the same proportion as in Clause-B." అంటే అధ్యక్షా, గోదావరి వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ అవార్డు ఏదైతే ఉందో, మనం కనుక గోదావరి నుండి ఎంత నీటిని కృష్ణా బేసిన్‌కు తీసుకుని వస్తామో, అందులో నుండి ఆటోమేటిక్‌గా, అంతే మొత్తంలో కర్ణాటక, మహారాష్ట్రలకు నీరు పోతుంది. మీరు ఎంత ఎక్కువగా వాటర్ తెస్తే, అంత వాటర్ ఆ విధంగా వారికి పోయే పరిస్థితి ఉంది.

అది కూడా అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంట్‌లో సీడబ్ల్యూసీ మనకు క్లియరెన్స్ ఇచ్చిన మరుసటి రోజు నుండే వాళ్లు నీళ్లు వాడుకునే అవకాశం ఉంది. దానిని గురించి మీరు ఆలోచించారా అని అడుగుతున్నాను. ఎందుకంటే ప్రాజెక్టు కట్టకుండా దీనికి పోతున్నారు. కానీ, మనం ప్రాజెక్టు ముందు కట్టి దానికి పోతే బాగుంటుంది. దానిని ఆలోచించవలసిన అవసరం ఉంది.....

(పరిశ్రమల శాఖమంత్రి శ్రీ బొత్సా సత్యనారాయణ నుండి అంతరాయం)

ఆయనకు రాష్ట్రం అవసరం లేదు. నేను ఎక్కువగా పోవడం లేదు, బ్రీఫ్‌గా చెపుతున్నాను.....

(అంతరాయం)

"In the event of the augmentation of waters to the river Krishna by the diversion of any other river, no State shall be debarred from claiming before any authority or Tribunal, even before the year 2000 that it is entitled to a greater share for the waters of the river Krishna on account of such augmentation or shall any State be debarred from disputing such claim. అంటే, ఈ రెండవ దాని ఉద్దేశ్యం, ఒకసారి గోదావరి నుండి నీళ్లు తెస్తే, 45, 35 రేషియోలో పైన వాళ్లు నీటిని వాడుకునే అవకాశం ఉంది. అదే మాదిరిగా 80 టీఎంసీలే కాకుండా, ఇంకా ఎక్కువ నీళ్లుతీసుకుని వస్తే, అందులో కూడా వాళ్లకు షేర్ వచ్చే అవకాశం ఉంది. దాని గురించి కృష్ణా బచావత్ అవార్డులో చాలా స్పష్టంగా ఉంది.

అధ్యక్షా, ఇక్కడ మనం ఆలోచించుకోవలసింది, ఈ రోజు మనం ఇక్కడ మాట్లాడుకుంటున్నాము, మేము ఎంత ఖర్చు పెట్టామో చెప్పాను. ఈ రోజు మంత్రిగారు కూడా చెపుతున్నారు. నిన్న, మొన్న జైరామ్ రమేష్ కూడా రూ. 200 నుండి 300 కోట్ల కంటే ఎక్కువ రాదని చాలా స్పష్టంగా చెప్పారు. అంతే కాకుండా, ఇంకొక విషయం నేను ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్లు ఉన్నాను.....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఈ రాష్ట్రంలో ఎన్.టి.రామారావుగారు ఏడేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ 15 సంవత్సరాల్లో అయిదేళ్లుమీరు, పన్నెండేళ్లు మేము అధికారంలో ఉన్నాము. ఇవ్వాళ రూల్ మార్చేశారేమో నాకు అయితే తెలియదు కాని,,

(అంతరాయం)

వాళ్లు ఎంత ఇంపల్సివ్‌గా ఉన్నారో చెప్పలేకపోతున్నాను. అంతా కోచింగ్ ఇచ్చినట్లుగా ఉన్నది. నేను ఒకటే చెపుతున్నాను, డబ్బుల్ని మొబిలైజ్ చేయడం మీరు ఆలోచించుకోవాలి. ప్రాజెక్టులకు క్లియరెన్సు లేకపోతే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కానీ, ఏఐబీపీ కానీ, నాబార్డు కానీ, బ్యాంకులు కాని, external agencies గాని ఇంతవరకు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వలేదు. ఈ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. వేటికయితే క్లియరెన్సులు ఉన్నాయో ఆ ప్రాజెక్టులకే మనకు ఫైనాన్స్ వచ్చింది. ఈ రోజున మనం తెలుగుగంగ కట్టినా, ఎస్.ఎల్.బి.సి. కట్టినా, ఇతర పెండింగ్ ప్రాజెక్టులు ఏవయితే ఉన్నాయో, వాటికి క్లియరెన్సు లేకపోవడం వలన మన డబ్బులతో వాటిని కట్టడం జరిగింది. కాబట్టి ఈ రోజున assured water ఉంటే తప్ప ఫైనాన్స్ చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. సీడబ్ల్యూసీ క్లియరెన్స్ కావాలి, environmental clearance కావాలి, ప్లానింగ్ కమిషన్ అప్రూవల్ కావాలి, అప్పుడే ఇవన్నీ సాధ్యమయ్యే పరిస్థితి వస్తుంది. మీరు ఏడు నెలల నుండి చెపుతున్నారు, డబ్బులు వచ్చాయని. నేను అడుగుతున్నాను, మీరు ఎంత డబ్బు తీసుకుని వచ్చారు? నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు Life Insurance Cor-

poration రూ. 1,500 కోట్లను తక్కువ వడ్డీకి ఇస్తామంటే, అప్పుడు ఒప్పుకున్నాను. మీరు వచ్చిన తరువాత ఆ డబ్బులు తీసుకుని, మీరు ఇరిగేషన్‌కు డైవర్ట్ చేసుకున్నారు. అది తప్ప, ఎక్కడైనా సరే మీకు డబ్బు వచ్చిందా? మీరు తీసుకుని వచ్చారా అని అడుగుతున్నాను. వాళ్లు ఇస్తారు, వీళ్లు ఇస్తారు అని ఇంతవరకు చెపుతున్నారే తప్ప, ఒక్క పైసా కూడా తెచ్చిన పరిస్థితి లేదు. ఇంకొక విషయం గుర్తు పెట్టుకోవాలి. ఈ రోజున రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మేము పూర్తిగా సహకరిస్తామని మాట్లాడుతున్నాము. తెలుగుగంగ ప్రాజెక్టును కాని, హంద్రీ నీవా ప్రాజెక్టును కాని, గాలేరు-నగరి ప్రాజెక్టును కాని స్టార్ట్ చేసినపుడు, ఇదే రాజశేఖరరెడ్డిగారు ఏ విధంగా మాట్లాడారు అంటే, ఎవరికి కావాలి సార్ సర్‌ప్లస్ వాటర్, మాకు assured water కావాలి, ఈ ప్రాజెక్టులు అవసరం లేదంటూ అనునిత్యం అడ్డుపడ్డారు...

(అంతరాయం)

Yes, it is on record. ఆ రోజున మీరు ఆ విధంగా మాట్లాడారు. మీరు అప్పుడు కనీసం ఆ మాట చెప్పకుండా ఉంటే, మహారాష్ట్ర, కర్ణాటక వాళ్లు అప్రమత్తంగా ఉండే వారు కాదు. ఎప్పుడయితే మీరు ఈ మాట చెప్పారో, మనం ఎక్కువ నీళ్లు వాడుకుంటున్నామని చెప్పి, వాళ్లు అప్పటి నుండి ప్రాజెక్టులు కట్టడం మొదలుపెట్టారు....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అది ఆలోచించుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఇంకొక విషయం కూడా గుర్తు పెట్టుకోవాలి. ముఖ్యమంత్రిగారు ఎక్కడకు పోయినా, ఆల్మట్టి ప్రాజెక్టు నిర్మాణాన్ని మేము ప్రొటెస్టు చేయలేదంటున్నారు. ఆల్మట్టి ప్రాజెక్టును కట్టినపుడు కర్ణాటకలో మీ గవర్నమెంటే ఉంది. నేను ఎప్పటికప్పుడు ఫైట్ చేస్తూ వచ్చాను. దేవెగౌడ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నేను డిఫర్ అయి, అవుట్‌సైడ్‌కు చెందిన ఇంజనీర్లతో అయిదు మంది సి.ఎం.లతో ఒక కమిటీని వేసి, ఆ రోజు మన ఆంధ్రప్రదేశ్‌కు ఫేవర్‌గా ఒక రిపోర్టు ఇప్పించాను. అధ్యక్షా, ఈ రోజున ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, కర్ణాటకలో కూడా మీ కాంగ్రెస్ గవర్నమెంటే వచ్చింది. తాగే దానికి నీళ్లు అయినా ఇవ్వమని అడిగితే, నీళ్లు ఇవ్వకపోతే, ఆ సి.ఎం.ను హైదరాబాద్ తీసుకుని వచ్చి సన్మానం చేసిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకే దక్కిందని నేను తెలియచేసుకుంటున్నాను....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు షేమ్ షేమ్ అని నినాదాలిచ్చారు)

ఈ రోజున ఇక్కడ, కర్ణాటకలోనూ, మహారాష్ట్రలోనూ మీ ప్రభుత్వాలే ఉన్నాయి. కేంద్రంలోనూ మీ ప్రభుత్వమే ఉంది. కాబట్టి కృష్ణా బేసిన్‌లోకి మీరు ఎన్ని నీళ్లు తీసుకుని వస్తారు? ట్రిబ్యునల్ అవార్డు కంటే ఎక్కువగా నీళ్లు తెచ్చే ధైర్యం ఉంటే తెప్పించండి, ఆ తరువాత మాట్లాడండి అని నేను మనవి చేసుకుంటున్నాను. అంతే తప్ప ఈ విధంగా మాట్లాడటం కరెక్టు కాదు.

అధ్యక్షా, నిన్న కూడా ఈ హౌజ్‌లో చూశారు. ఇప్పుడు కూడా మంత్రిగారు సమాధానం చెప్పారు. ఎవరయితే ప్రాజెక్టుల నిర్మాణానికి అడ్డు వస్తారో, వారు నరకానికి పోతారని, అన్నారు. అయితే, ఎవరయితే ప్రాజెక్టుల పేర్లతో భోంచేస్తారో, వారు సీదా స్వర్గానికి

వెళ్లిపోతారనుకుంటున్నారు. అది మీ ఉద్దేశ్యం అనుకొంటున్నాను. నేను తెలుగుదేశం పార్టీ తరఫున అడుగుతున్నాను మీరు కట్టే ప్రాజెక్టులను మేము ఎక్కడ అడ్డుకున్నాము? ఎక్కడ నిరసన తెలియచేశాము? నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫౌండేషన్లు వేసిన దగ్గరే తిరిగి మీరు ఫౌండేషన్లు వేసినా, టెండర్లు తిరిగి పిలిచినా, తిరిగి భూమి పూజలు చేసినా, మేమేమి మాట్లాడలేదు. మేము అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు కంప్లీట్ చేస్తే, మీరు వాటిని ఇనాగరేటు చేసుకుని, మళ్లీ మమ్మల్నే తిడితే, మేమేమీ మాట్లాడలేదు. మీరే ఆ ప్రాజెక్టులు కట్టినట్లుగా మాట్లాడుతున్నారు. మేము మీతో సహకరిస్తామన్నాం. గాంధీ మార్గంలో సహకరిస్తామన్నాము....

(కాంగ్రెస్ పార్టీ గౌ.సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రమదానం చేస్తామన్నాం. ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు. మీ శ్రమదానం అవసరం లేదు, అవసరం అయితే నేను దొంగతనం చేసైనా డబ్బులు తెస్తాను అన్నారు. అంటే మీ ముఖ్యమంత్రి అట్లా మాట్లాడితే, మీరందరూ దొంగలుగా మారుతారా అని అడుగుతున్నాను. మీరందరూ దొంగలుగా మారి ఎవరిని లూటీ చేస్తారు, ఎక్కడ నుండి డబ్బులు తెస్తారు, ఎక్కడ ఖర్చు పెడతారు అని అడుగుతున్నాను.....

(అంతరాయం)

అంటే దీనిని బట్టే అర్థం చేసుకోవాలి....

(అంతరాయం)

స్పీకర్: ప్లీజ్ కన్‌క్లూడ్..... చాలా మంది సభ్యులు ఉన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఒక విషయం అధ్యక్షా. మీరు కూర్చోమంటే నేనేమీ మాట్లాడకుండా కూర్చొంటాను. మేము అందుకే అడిగాము– టెండర్సు వేరుగా, ప్రాజెక్టులు వేరుగా పెట్టమని. కానీ మీరు రెండూ కలుపుతామన్నారు. దానికి కూడా ఒప్పుకుని వచ్చాము. అయినా మీరు మమ్మల్ని మాట్లాడకుండా గమ్మున కూర్చోమనడం కరెక్టు కాదు. నాకు **sufficient** time ఇవ్వాలి. నాకింకా గంటన్నర టైము పడుతుంది.

MR. SPEAKER: Kindly co-operate with the chair. There are many other Members to speak on this issue.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఇది అందరికీ చాలా ఉపయోగపడేది. ఇదే హౌసులో షార్ట డిస్‌కషన్సు రెండు, మూడు గంటల సేపు మాట్లాడిన సందర్భాలున్నాయి. మీరు కూడా రికార్డులు చూడండి. మూడు గంటలు మాట్లాడారు. నేను వీలైనంత త్వరగా పూర్తి చేస్తాను. మినిమం గంటన్నర టైమ్ ఆవసరం. వాళ్లు డిస్టర్బు చేయకపోతే త్వరగా ఆవుతుంది. చేస్తే ఆ టైమును కూడా కలపండి. అధ్యక్షా, ఇక్కడ కమ్యూనిస్టు పార్టీల వారున్నారు. కాంగ్రెసేతర పార్టీల వారున్నారు. మిగిలిన వాళ్లున్నారు. కాంగ్రెస్ పార్టీలో కూడా విజ్ఞులైన వారున్నారు. అందరినీ ఒకే గాటలో కట్టడం లేదు. అరవడం కాకుండా ఆలోచించండి. ఆలోచనకి పదును పెట్టండి.

నేను చెప్పే దానిలో వాస్తవాలు ఉంటే తీసుకోండి. వాస్తవాలు లేకపోతే మరిచిపోండి. బయట ప్రజలు నిర్ణయిస్తారు. నేను చెప్పేది, ఓపిగ్గా వినమని, కాంగ్రెస్ పార్టీని, మిత్ర పక్షాల వారినీ కూడా కోరుతున్నాను. చాలా ఎవిడెన్సులు ఇస్తున్నాను.

(అంతరాయం)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 6 నెలలయింది. సాగునీటి ప్రాజెక్టుల విషయం చూస్తున్నాము. ఇంత త్వరగా ఏ ప్రభుత్వమూ కూడా అప్రదిష్ట పాలయిందని అనుకోవడం లేదు. టోటల్‌గా అప్రదిష్ట పాలయ్యారు. దీనికి కారణం ఏమిటి? వాస్తవాలు ఏమిటి?

('హైకోర్టు తీర్పు ఇచ్చింది.' అని ట్రెజరీ బెంచీల నుంచి గౌరవ సభ్యులొకరు అన్నారు)

హైకోర్టు తీర్పిచ్చింది గవర్నమెంటుకి కాదు. కాంట్రాక్టర్లకి. ఆ తీర్పు మీకనుకుంటున్నారా? మీకు ఇవ్వలేదు. కాంట్రాక్టర్లకిచ్చింది. మీరు కాంట్రాక్టర్లని సపోర్టు చేస్తారో, ప్రజలని సపోర్టు చేస్తారో ఆలోచించుకోండి. వేలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఈ ఇరిగేషను ప్రాజెక్టుల మీద మనం ఖర్చు చేసేటప్పుడు పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉంది. కానీ ఆ పారదర్శకత ఎక్కడా లేదు. అందులో ప్రత్యక్షంగా ప్రభుత్వ అధినేతకి సంబంధాలున్నాయని సర్వత్రా అందరూ చెప్పే పరిస్థితికి వచ్చారు. ఇది చాలా బాధాకరం.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఈ విధంగా చాలా విషయాలు జరిగాయి కాబట్టి, నేను కూడా రిఫరెన్సులు చెప్పాను. మీరు చెప్పారు కాబట్టి, ఇప్పుడు నోటీసు పంపించి, మళ్లీ ఎవరు అవినీతిపరులో చెబుతాను.

అధ్యక్షా, రోశయ్యగారు ఎంత హుషారుగా వచ్చారంటే, ఏదో అయిపోయింది, ఏదో చెప్పారు పెద్దగా స్కోర్ చేశారని పరిగెత్తుకుని వచ్చారు. మామూలుగా అయితే ఎప్పటికప్పుడు **season wise productivity of selected crops, source wise acres irrigated of that area-** అంటే ఒకసారి కరువు ఉంటే తక్కువ ఇరిగేట్ చేస్తాము. కరువు లేకుండా నీళ్లు వస్తే ఎక్కువ ఇరిగేట్ చేస్తాము. 2002-2003లో తీవ్రమైన కరువు ఉంది. కాబట్టి **net area** ఇరిగేషన్ తగ్గింది. ఇది ఫ్యాక్ట్, దీనిని పెట్టుకుని ఏదో మాట్లాడడం కరెక్టు కాదు. ఇవన్నీ గత 5, 6 సంవత్సరాలుగా కరువు వల్ల కొన్ని కొన్ని సంవత్సరాలు తగ్గుతుంది, కొన్ని సంవత్సరాలు పెరుగుతుంది. నేను ఒకటే అడుగుతున్నాను ప్రాజెక్టు వారీగా, కెనాల్ వారీగా నేరుగా మీ ద్వారా వారికి పంపుతాను వాళ్లు ఎక్కడ వెరిఫై చేసుకోవాలో అక్కడ చేసుకోమనండి. ఏదైతే ఏరియా క్రాప్ స్టెబిలైజ్‌కు కొత్తగా ఆయకట్టుకు వచ్చిందో ఇప్పుడే మరో 5 నిమిషాలలో స్పీచ్ ముగిసిన తరువాత స్పీకర్‌గారి ద్వారా పంపుతాను. ప్రాజెక్ట్ వైజ్ ఏ విధంగా వెరిఫై చేస్తారో చేయండి. ఇంకా ఇంటర్‌వీన్ కావడం మంచిది కాదు. మీడియాలో మొత్తం వచ్చింది. ఏ మీడియా అంటే మీ ఎంపీ గిరీష్ సంఘీ గారి మీడియాలో కూడా వచ్చింది. అందరూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. కనీసం మిత్రపక్షాలు టీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, స్వపక్షం వారు అంతా దీంట్లో అవకతవకలు జరిగాయని చెప్పారు. ఇది ఒకసారి మీరు వినాలి. ప్రభుత్వానికి గల పరిమితి, సాధన సంపత్తులను

దృష్టిలో ఉంచుకుని ఇన్ని ప్రాజెక్టులను అవలీలగా పూర్తిచేయడం సాధ్యమా అనే ప్రశ్న తప్పక తలెత్తుతుంది. కన్నుమూసి తెరిచేలోగా ఒక్కొక్క ప్రాజెక్టుకు భూమిపూజ చేస్తూ, కొన్ని నదుల ప్యాకేజీ పనులకు టెండర్లు పిలుస్తూ సాగిపోతున్న ఈ క్రతువు సవ్యంగా పూర్తి అవుతుందా అనే అనుమానం సహజంగా అందరికీ కలుగుతుంది.

అధ్యక్షా! టెండర్ల వడ్డనపై వెల్లువెత్తుతున్న విమర్శల గురించి చెప్పుకోవలసిన పనీ లేదు. వాటిని పొందిన కొన్ని కాంట్రాక్టు సంస్థల యోగ్యత వివాదాస్పదమైంది. పారదర్శకత మొదట బలికావడం బాధాకరం. ప్రీ క్వాలిఫైడ్ బిడ్డింగ్ పేరిట 9 సంస్థలను ఎంపికచేసి ముఖ్యమైన పనులు వాటికి కట్టబెట్టడం తీవ్ర విమర్శలకు తావిస్తున్నది. కాంట్రాక్టులు పొందిన కొన్ని బడా కాంట్రాక్టు సంస్థలు తాము పొందిన పనులు సగం కిమ్మత్తుకే సబ్ కాంట్రాక్టుకు ఇచ్చి ఆ తేడా సొమ్ము జేబులో వేసుకుని చేతులు దులుపుకున్నారని వినిపిస్తుంది. అస్మదీయ బడా కాంట్రాక్టర్లకు మేలు చేయడానికి అనువుగా ప్రభుత్వం నియమ నిబంధనలు మారుస్తున్నారంటూ వచ్చిన నింద మంచిది కాదు. దీనివల్ల భవిష్యత్తులో మీరు రాజకీయ పరంగా అపరిమిత మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ఒక్కుమ్మడిగా, ఇన్ని ప్రాజెక్టులు చేపట్టి ఐదేండ్లలో పూర్తి చేయాలని అనుకోవడం వింతగా అనిపిస్తుంది. నేను కాదు మీ ఎంపీకి అనిపిస్తున్నది. మీ పేరిట వెలువడుతున్న నిర్ణయాలలో చిత్తశుద్ధి, నిజాయితీ లోపించిందనే అపఖ్యాతికి ఇప్పటికే అంకురార్పణ జరిగింది.

ఈ ప్రాజెక్టుల పరంపరలో అరచేతిలో వైకుంఠం చూపించి దళారుల ఇంట బంగారుపంట పండించడంతో సరిపెట్టుకుంటే సెల్ఫ్‌గోల్ కొట్టుకునే పరిస్థితి అవుతుంది. మీ రాజకీయ భవిష్యత్తు బలి కావడంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లే ప్రమాదం దాపురిస్తుంది ముఖ్యమంత్రిజీ, ఆలోచించమని మీ ఎంపీ మాట్లాడారు. ఇంకొకవైపు చూస్తే, ఇంకొక ఆర్టికల్‌లో, ఎదురుగా ఉన్నది గోడో, ద్వారమో గమనించకుండా మయసభలో దుర్యోధనుడి మాదిరిగా దూసుకుపోతే తల బొప్పి కడుతుందనే విషయం ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారికి ఇప్పటికే బోధపడి ఉంటుంది. ప్రాజెక్టుల నిర్మాణం వాయువేగ, మనోవేగంతో పూర్తిచేయాలనే ఆలోచనతో ఆరాటపడుతున్నారు చూసుకోకుండా పరుగెత్తడం వలన కాలువిరిగి చతికిల పడే పరిస్థితి వచ్చింది. పులిచింతలపై వచ్చిన తీర్పు అనుమతి లేని ప్రాజెక్టు గాజు తలుపుగా గుర్తించాలి. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కాబట్టి తగిన ఒత్తిడి తెచ్చి అనుమతి సంపాదించి చేపట్టాలి.

సరైన ఎస్టిమేట్స్ లేకుండా టెండర్లు పిలిచారనే ఆరోపణ. ఆయా కాంట్రాక్టు సంస్థలు, ఇరిగేషన్ శాఖ అధికారులు కుమ్మక్కై ఉజ్జాయింపు ఎస్టిమేట్స్‌తో కుదించారని మరొక ఆరోపణ. నేను మొత్తం చదవడంలేదు. రూ.46 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి 30 ప్రాజెక్టులు నిర్మిస్తున్నప్పుడు అంతటి భారీ ప్రజాధనాన్ని ఎంత జాగ్రత్తగా నిర్వహించాలనేది చెప్పనవసరం లేదు. ప్రతి విషయం తగిన శ్రద్ధ తీసుకోవాలి. ఉన్నత ప్రమాణాలను మీరు పాటిస్తే రూ.10 వేల కోట్ల విత్తం ఆదా కాగలదని నిపుణులు భావిస్తున్నారు. రూ.46 వేల కోట్లలో రూ.10 వేల కోట్లు ఆదా అవుతుందని మీ ఎంపీ ఎడిటోరియల్‌లో రాస్తే మీరు ఆలోచించరా అని అడుగుతున్నాను. ఆలోచించే పరిస్థితిలో లేరని తెలియజేస్తున్నాను. ఇదే కాకుండా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద

కాలువకు సంబంధించి ఒకటవ క్యాటగిరీలో కిలోమీటరు అంచనావ్యయం రూ. 13 కోట్లు కాగా, రెండవ క్యాటగిరీలో ఆదే పనికి రూ. 8 కోట్లు, గత ప్రభుత్వం రూ. 4 కోట్లుగా నిర్ధారణ చేయడం జరిగింది. ఇది చాలా క్లియర్‌గా చెప్పారు. క్యాటగిరీ 1కు రూ. 13 కోట్లు, 2కు రూ. 8 కోట్లు, తెలుగుదేశం ప్రభుత్వం అదే పనికి రూ. 4 కోట్లు చేశారని ఎడిటోరియల్‌లో వచ్చింది. ఈ రోజు డీపీసీ విధానం స్వచ్ఛత మీద దట్టంగా అనుమానాలు అల్లుకున్నాయి. దేవాదుల ప్రాజెక్టు.. ఇది టెక్నికల్‌గా స్పెషలైజ్డు ప్రాజెక్టు, దేవాదుల పనులు, ఎత్తిపోతల విషయంలో ఇటువంటి అవసరం ఏర్పడవచ్చు గానీ మామూలు నీటి ప్రాజెక్టుల విషయంలో కూడా ఇది తలెత్తుతోంది. ఈపీల ఆసరాతో దోచి పెట్టడానికే అనే అభిప్రాయం సహజంగా అందరికీ కలుగుతుంది.

రూ. 46,000 కోట్లు ఖర్చు పెడతామని ప్రభుత్వం చెప్పింది. రెండు సంవత్సరాల్లో, 5 సంవత్సరాల్లో పనులు చేస్తామని చెప్పారు. ఈనాడు కాంట్రాక్టర్స్‌ని, కొన్ని సిస్టమ్స్‌ని మార్చారు. ప్రీ క్వాలిఫైడ్ తీసుకువచ్చారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కొంత మందినే షార్ట్ లిస్ట్ చేసి వారికే అన్ని పనులు అప్పజెప్పడం జరిగింది. ఇ.పి.సి. తెచ్చారు. ఇంజనీరింగ్ ప్రొక్యూర్మెంట్ కన్‌స్ట్రక్షన్ ఈ మూడూ వారికే ఇస్తామని వర్కౌట్ చేశారు. ఈ ప్రాజెక్ట్స్ అన్నీ చూస్తే మామూలుగా గ్లోబల్ టెండర్స్‌ని పిలవాలి. పిలవకుండా, అది కూడా వారం రోజులు టైమ్ మాత్రమే ఇచ్చి రూ. 46,000 కోట్ల పనులు చేయడం కోసం వారం రోజుల టైమ్ ఇచ్చారంటే దానిని బట్టే అర్థం అవుతుంది. ఏ విధంగా ప్రభుత్వం కాంట్రాక్టర్స్‌తో కొల్యూడ్ అయ్యారో తెలుస్తుంది. ఒకప్పుడు 'ఈ' ప్రొక్యూర్‌మెంట్ ఉంది. అది ఎందుకు తీసివేశారు. కొంత మంది ఫ్యాక్షన్ లీడర్స్, రౌడీలు రింగ్ అవ్వడం వల్ల లేనిపోని సమస్యలు వస్తున్నాయి.

ఈనాడు కాంట్రాక్టర్స్‌ని, కొన్ని సిస్టమ్స్‌ని మార్చారు. ప్రీ క్వాలిఫైడ్ తీసుకువచ్చారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కొంత మందినే షార్ట్ లిస్ట్ చేసి వారికే అన్ని పనులు అప్పజెప్పడం జరిగింది. ఇ.పి.సి. తెచ్చారు.

ఆ విధంగా ఉన్నప్పుడు 'ఈ' ప్రొక్యూర్‌మెంట్ ఉంటే, వారు ఇంటి దగ్గర నుండే టెండర్ వేసే అవకాశం ఉంటుంది. దానిని పూర్తిగా డిస్‌కనెక్ట్ చేశారు. టెండర్ విషయానికి వస్తే రెడీమేడ్ కండీషన్స్ పెట్టారు. ఏ విధంగా చేశారో, ఆ కాంట్రాక్టర్స్ ఎవరు ఉన్నారో వారికి అనుకూలంగా టైలర్‌మేడ్ నిబంధనలు తయారు చేసి దాని ప్రకారంగా టెండర్స్ ఒక వారంలో పిలిచారు. రూ. 46,000 కోట్ల పనులు పూర్తి చేయాలంటే ఎక్కడైనా 30,40 రోజుల గడువు ఇచ్చి వైడర్ పబ్లిసిటీ ఇస్తే ప్రపంచం మొత్తం నుండి కాంట్రాక్టర్స్ వస్తే తక్కువ ధరకు టెండర్లు వస్తాయి. అలా కాకుండా వారికి కావలసిన నిబంధనల ప్రకారంగా ఇచ్చి తరువాత ఇ.పి.సి., పెట్టారు. ఒక్కసారి ఆలోచిస్తే మనం ఎస్టిమేట్ ఇవ్వడం లేదు. వారే ఎస్టిమేట్ తయారు చేసుకుంటున్నారు. మంత్రిగారు 5 శాతం తగ్గిస్తామని అన్నారు. దేని మీద 5 శాతం అని అడుగుతున్నాను. వీరు ఎస్టిమేట్ ఇచ్చిన తరువాత 5 శాతం తగ్గిందంటే పరవాలేదు. వారే ఎస్టిమేట్ తయారు చేసుకుంటున్నారు. దాని మీద 5 శాతం వారే డిక్లేర్ చేసుకుంటే అది ఏ విధంగా వస్తుందో మనందరం ఆలోచించవలసిన అవసరం ఉంది.

దీనికి ప్రభుత్వం సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను. టెండర్ ప్రొసెస్‌ను కంట్రోల్ చేస్తున్నారనే ఉద్దేశ్యంతో ఐ.ఎస్.ఒ. రిజిస్ట్రేషన్ పెట్టారు. ఇంకో పక్క స్టేట్ గవర్నమెంట్ రిజిస్ట్రేషన్ పెట్టారు. ఇవి రెండూ పెట్టి చాలా మందిని రానివ్వకుండా చేయాలని అనుకున్నారు. కానీ వాస్తవంగా చూస్తే, వీరు పిలిచిన తరువాత ఇద్దరే మిగిలారు. ప్రీ క్వాలిఫైడ్ అయ్యారు. ఏడుగురికి ఎగ్జెంషన్ ఇచ్చారు. అందులో పటేల్ సోమాకి అయితే ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ లేదు. ఇ.ఎస్.ఓ రిజిస్ట్రేషన్ లేదు. హిందుస్తాన్ కన్‌స్ట్రక్షన్స్ ఏ.పి. అండ్ ఐ.ఎస్. రిజిస్ట్రేషన్ లేదు. జయ ప్రకాష్, గాయత్రి కన్‌స్ట్రక్షన్స్‌కి కూడా ఏ.పి. అండ్ ఐ.ఎస్.ఒ. రిజిస్ట్రేషన్ లేదు. ప్రోగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్స్‌కి ఏ.పి. అండ్ ఐ.ఎస్.ఓ. రిజిస్ట్రేషన్ మినహాయింపు ఇచ్చారు. టర్నోవర్‌కి రూ.400 కోట్లు పెట్టి అది కూడా మినహాయింపు ఇచ్చారు. ఎల్ అండ్ టికి, ఏ.పి. అండ్ ఐ.ఎస్.ఒ. రిజిస్ట్రేషన్ మినహాయింపు ఇచ్చారు. షెహన్‌షా కన్‌స్ట్రక్షన్స్‌కి ఏ.పి. అండ్ ఐ.ఎస్.ఒ. రిజిస్ట్రేషన్ మినహాయింపు ఇచ్చారు. గామన్ ఇండియాకి కూడా ఏ.పి. అండ్ ఐ.ఎస్.ఒ. రిజిస్ట్రేషన్ మినహాయింపు ఇచ్చారు. వీరందరికి మినహాయింపు ఎందుకు ఇవ్వవలసి వచ్చింది? ఆరోజు రెండు కంపెనీలు వచ్చి ఉంటే మళ్లీ టెండర్స్ పిలిచి 30 రోజుల గడువు ఇచ్చి ఉంటే చాలా మంది వచ్చేవారు. టైలర్‌మేడ్ చేసి అందులో రాకపోతే మళ్లీ వీరి అధికారులు ఎగ్జెంషన్ ఇస్తున్నారు.

వారికి అలాంటి అధికారం ఎక్కడ ఉంది. ఇది క్లియర్ వయిలేషన్ కాదా అని అడుగుతున్నాను. గామన్ ఇండియావారిని చిత్తూరు జిల్లాలో ఒక వాటర్ స్కీమ్‌కి సంబంధించి బ్లాక్ లిస్ట్‌లో పెట్టమని కమిషనరేట్ ఆఫ్ టెండర్స్, గవర్నమెంట్‌కి రెకమెండ్ చేస్తే ఆయనను క్వాలిఫై చేశారు. గాయత్రీ కన్‌స్ట్రక్షన్స్‌ను కూడా బ్లాక్‌లిస్ట్‌లో ఎస్.ఆర్.ఎస్.పి.లో పెడితే వారికి మళ్లీ వర్క్ ఇచ్చే పరిస్థితి వచ్చింది. మొత్తం పనులు ఐదారు మందికి ఇవ్వాలని అనుకున్నారు. ఇద్దరే వచ్చారు. ఏడుగురు వెళ్లిపోయారు. మొత్తం 9 మంది అయ్యారు. 9 మందికి మొత్తం 34 టెండర్స్ పిలిచారు. అందులో 21 టెండర్స్‌లో 9 మందికి ఇచ్చారు. నోటిఫికేషన్ చూస్తే, ఏ తేదీ అనేది చదువుతాను. (1) ప్రీ క్వాలిఫికేషన్ క్యాటగిరీ 1లో 1.7.2004 ఇస్తే లాస్ట్ డేట్ అప్లైడ్ ఫర్ ఫస్ట్ క్యాటగిరీ 12.7.2004కి ఇచ్చారు. 7 పని దినాలు ఇచ్చి వెంటనే పూర్తి చేశారు. క్యాటగిరీ 2లో 16.8.2004 ఇస్తే 28.8.2004న చేశారు. ఏ పనుల్లో నైపుణ్యత ఉందో ఆ పనికి ప్రీ క్వాలిఫికేషన్ క్రింద కాంట్రాక్టర్‌ని ఎంపిక చేయాలి. ఇ.పి.సి. మీద చాలా రిజర్వేషన్స్ ఉన్నాయి. మొన్ననే ముఖ్యమంత్రిగారు ఒక సమావేశానికి వెళ్లారు. కిసాన్ ఫోరమ్‌లో వారి అభిప్రాయాలు చెప్పారు. ముఖ్యమంత్రిగారు వెళ్లారు. వారు డెవలప్‌మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, రోల్ ఆఫ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ వర్క్ షాప్ పెడితే, అక్కడ చాలా స్పష్టంగా ఇ.పి.సి. తప్పు, అవలంబించవద్దు, ఎక్కువ డబ్బులు పోతాయి, ప్రభుత్వానికి నష్టం వస్తుంది, అది చేయవద్దని తీర్మానం పాస్ చేస్తే ముఖ్యమంత్రి ఏమీ మాట్లాడలేదు. ఇ.పి.సి. విధానము, గైడ్‌లైన్స్ చెప్పమని ఒక లెటర్ ఇరిగేషన్ మంత్రి గార్కి మేము వ్రాశాము.

(అంతరాయం)

శ్రీ పి.లక్ష్మయ్య: అధ్యక్షా, ఆయన సభకి చాలా తప్పుడు సమాచారం ఇస్తున్నారు. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. I would like to clarify.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ప్రభుత్వం వారు సదరు సమాచారం అంతా వెబ్‌సైట్‌లో ఉందని, మమ్మల్ని చూసుకోమని అన్నారు. మేము చూసుకొన్నాం, కానీ వారు చూసుకొన్నట్లు లేదు. యునైటెడ్ నేషన్స్ వెబ్‌సైట్‌లో ఈ విధంగా ఉంది. సభ్యులందరూ వినండి. **For the works the Government is intending to complete in a period of two to five years, the EPC tum-key method is not relevant since they involve substantial ground work. As such the prospective contractors will have to assess properly the cost of the work and there is every possibility for quoting highest rates and amounts** అని చాలా స్పష్టంగా ఉంది. రెండు, ఐదు సంవత్సరాలు పనిచేసే పనులన్నింటికి **EPC** వర్తించదని, అందులో కూడా అండర్ గ్రౌండ్ ఉంటే ఇది ఎస్టిమేట్ చేయడంలో చాలా కష్టమని, చేయవద్దని చెప్పారు. **EPC**కి మీరు ఎంత సమయం ఇచ్చారు. ప్రీ క్వాలిఫైడ్‌కి వారం రోజుల సమయమే ఇచ్చారు. **EPC**కి చాలా తక్కువ సమయం ఇచ్చి, వారు ఏ ఎస్టిమేట్స్ తయారు చేసుకొంటే ఆ ఎస్టిమేట్స్‌కి మీరు ఒప్పుకొన్నారు. మీ దగ్గర ఎస్టిమేట్స్ లేవు. ఎంత అవుతుందో ఎవరికీ తెలియదు.

అటువంటి పరిస్థితుల్లో మీరు 5 శాతం తగ్గించామని చెప్పుకొంటున్నారు. ప్రీ క్వాలిఫైడ్ కాంట్రాక్ట్స్ చేసినప్పుడు ఒకసారి కాలువ తవ్వడం, సొరంగ మార్గాలు తవ్వడం, ఇవన్నీ కట్టకట్టి కాంట్రాక్టర్ ఎంపికని **category I** కింద వేశారు. వారికి ఏవిధమైన అనుభవం ఉంది, ఎటువంటి పనులు అప్పగిస్తున్నారో కూడా చూసుకోకుండా ఆ విధంగా మీరు పనులు అప్పగిస్తే ఎట్లా? ఇంతకు ముందు అన్ని కండిషన్స్ అనుసరించే పనులను ఇచ్చాము. ఆ రోజు ప్రాజెక్టులు సరిగా చేయలేకపోయిన కాంట్రాక్టర్లకు మీరు ఈనాడు ఇంత లిబరల్‌గా, సపోర్టు చేసే పరిస్థితికి వస్తే, వారు లూటీ చేయకుండా, ఎందుకు ఉంటారని అడుగుతున్నాను. అదే ఇక్కడ జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రీ క్వాలిఫైడ్ బిడ్‌లో అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలి. టెండర్‌లో క్యాటగిరీ వన్‌లో గానీ, క్యాటగిరీ టులో కానీ, ఒకసారి టెండర్ ప్రాసెస్ ప్రారంభించిన తరువాత, ఎందుకు మార్పులు చేశారు? దీని విషయంలో సమాధానం చెప్పే ధైర్యం మీకు ఉందా అని అడుగుతున్నాను. **You do not have any right. I am very clear.** కండిషన్స్ మాట్లాడే రైట్ మీకు లేదు. ఇది కూడా అధికార దుర్వినియోగమే అవుతుంది. వ్యక్తిగత లబ్ధి కోసం ఇది చేశారే తప్ప, ట్రాన్స్‌పరెన్సీ లేనే లేదని చెపుతున్నాను. నేషనల్ హైవే అథారిటీ నిబంధనల ప్రకారం, ప్రపంచబ్యాంకుగానీ, మీరు నేషనల్ హైవేస్ కోట్ చేశారు.

మామూలుగా టర్నోవర్ తీసుకొంటే, జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం టర్నోవర్ రూ.120 కోట్లు, 250 కోట్లు, 500 కోట్లు ఉంటుంది. కానీ మీరు టర్నోవర్ రూ.400 కోట్లు ఏవిధంగా పెట్టారు. ఆ కాంట్రాక్టర్లు వ్రాసిచ్చినట్లుగా రూ.400 కోట్లని పెట్టారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ చూడలేదు. 90 శాతం పనులు చేసి ఉండాలన్న నిబంధన అసంబద్ధంగా ఉంది. దీన్ని ఎందుకు పెట్టారో అర్థం కావడం లేదు. ఎంత కాలంలో ఆ పని చేశారో అది కూడా పెట్టలేదు.

ఇవన్నీ సీతాపతిరావు గారి చాంబర్‌లో 'మైట్స్ సంస్థ' జి.ఎమ్.నర్సింహారావు, కాంట్రాక్టర్ కేశవరావు, ధవళేశ్వరం ఎస్.సి.వెంకటేశ్వరరావు వంటి ఐదు, ఆరు మంది కూర్చొని, మొత్తం తయారు చేసి, ఆ గైడ్ లైన్స్‌ని మీకు ఇస్తే, మీరు ఆ గైడ్ లైన్స్‌ని పెట్టుకొని టెండర్లను పిలిచారు. ఇది సబబేనా అని అడుగుతున్నాను. లోకం కోడై కూస్తోంది. అందుకే 'మైట్స్' 'నాగార్జున' జాయింట్ వెంచర్‌లో కూడా క్వాలిఫై అయిపోయింది. ఇది రికార్డులో ఉంది. రికార్డులు తెప్పించుకొంటే వాస్తవాలన్నీ బయటకు వస్తాయి. ఇంజనీర్-ఇన్-చీఫ్, టి.ఎస్. ప్రకాశరావు అయితే, ప్రీ క్వాలిఫై ఇవాల్యుయేషన్ కోసం 'కెన్‌స్కా' సంస్థను ఎంపిక చేయలేదు. ఆయన 8 సంస్థలనే ఎంపిక చేశారు. ఇవన్నీ సీతాపతిరావు గారి దగ్గరకు తీసుకొని వెళితే, మొత్తం చించేసి, ఆయన ఓన్‌గా వ్రాసి 'కెన్‌స్కా' సంస్థను యాడ్ చేశారు. అప్పుడు 8 ఉండేవి, 9 అయ్యాయి. అంతకు ముందు ప్రకాశరావు సంతకం పెడితే, దానిపైన సీతాపతిరావుకూడా సంతకం చేశారు. ప్రకాశరావుగారి దగ్గర ఫైల్ ఉంది. 'ప్రకాశరావు గారు ఈ నెలలో రిటైర్ అవుతున్నారు. ఇటీవలే మీరు చూశారు. నేను ఇవన్నీ భరించలేను, రేపు ఏదైనా వస్తే అదంతా నాపై వస్తుంది, నేను లీవులో వెళతానని ఆయన అంటే, మీరు ఆయనపై ఒత్తిడి తీసుకువచ్చి కంటిన్యూ చేశారంటే, ఎంత దారుణంగా ఉందో ఆలోచించుకోవాలి'. ఇ.పి.సి. ప్రీ క్వాలిఫైడ్ కరెక్టు కాదని ఇదే ప్రభుత్వానికి ఆయన రెండు పర్యాయాలు లేఖ వ్రాసినా, సమాధానం చెప్పకుండా దాటేసే పరిస్థితి వచ్చింది. మంత్రిని కలిశారు. ముఖ్య కార్యదర్శిని కలిశారని చెప్పారు. మనం చెప్పే విధానం, చేసే విధానం మంచిది కాదని అనేక సార్లు చెప్పినా మీరు పట్టించుకోకపోతే ఆయన ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారంటే ఎంత దారుణమో మీరే ఆలోచించాలి. ఈ 9 సంస్థలకు, వారి ఆర్థిక స్థోమతకు మించి పనులు ఇచ్చారు.

మోహన్‌కందా గారికి ఒక డౌట్ వచ్చింది. అసలు ఇ.పి.సి. అంటే ఏమిటి? అంతర్జాతీయ స్థాయిలో దాని నిర్వచనం ఏమిటి? ప్యాకేజీలన్నింటికి ఎస్టిమేట్స్ ఉన్నాయా? ప్యాకేజీ ఎట్లా ఖరారు చేస్తున్నారు? 5 శాతం ఎక్సెస్ దాటితే టెండర్లు అంగీకరించడమేంటని అంటున్నారు. ఈ 5 శాతం ఎక్సెస్ అంచనాలకు ఎట్లా వచ్చారని 5వేల కోట్ల రూపాయల విలువగల టెండర్లను ఖరారు చేసిన తరువాత ఆయనకు ఈ డౌట్ వచ్చింది. అంటే ఇ.పి.సి. అంటే ఏమిటని అడిగి ఏ విధంగా ఎస్టిమేట్స్ వేశారు. ఏ విధంగా ముందుకు వెళ్లారని అడిగే పరిస్థితికి వస్తే..... నేను అడిగేది ఏమంటే, ఇక్కడ ఉన్న మంత్రులకు, ఎమ్.ఎల్.ఎ. లకు కనీసం మీకైనా ఇ.పి.సి. అంటే తెలుసా? ఆ విధంగా చేశారు. దీంట్లో ఎన్నో లొసుగులు ఉన్నాయి. ఆ విషయాలు తెలుసా అని అడుగుతున్నాను.

మరో పక్కచూస్తే హైపవర్ కమిటీ రికమండేషన్స్‌పై ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. హైపవర్ కమిటీ రికమండేషన్స్‌పై 13.10.2004లో ముఖ్యకార్యదర్శి అప్రూవల్ ఇచ్చారు. ఆ విధంగా ఇస్తే, సి.ఎస్.కి 23,24వ తేదీల్లో అనుమానం వచ్చింది. ఇన్ని వేల కోట్లాది రూపాయల పనుల విషయంలో, కనీస ఎక్సర్‌సైజ్ చేయకుండా మీ కింది వారికి అప్పగించి, ఏ విధంగా పనులు కావాలో అనే చూసుకొంటున్నారే తప్ప ప్రజాధనాన్ని సేవ్ చేయాలనే ఆలోచన మీ ప్రభుత్వానికి రాలేదు. ఆ సమాచారం లీకైతే, ఇంటెలిజెన్స్ వారితో ఎంక్వైరీ చేయించారు. 34

పనుల్లో 21 ప్యాకేజీల్లో 5 వేల కోట్ల రూపాయలకు మీరు ఇచ్చారు. ఇవన్నీ ఎక్కడ జరిగాయని అడుగుతున్నాను. ప్రీ క్వాలిఫైడ్ పైన కాంట్రాక్టర్లు బెంగళూరు, బొంబాయి, ఢిల్లీల్లోని ఫైవ్ స్టార్ హోటళ్లలో కూర్చొని ఎప్పటికప్పుడు ఏ విధంగా పంచుకోవాలా అని ఆలోచించి పంచుకొంటున్నారు. మీరు ఏమి చేశారు? మీరెవరూ పట్టించుకోలేదు. ఎంకరేజ్ చేశారు. ఇవన్నీ ఒక పద్ధతి ప్రకారం చేయాలని పూర్తిగా ప్రోత్సహించడం జరిగింది తప్ప ఇంకొకటి కాదని తెలియజేస్తున్నాను. ఈ విషయంలో ఒకటి ఒప్పుకోవాలి మరొక విషయం గుర్తు పెట్టుకోవాలి. 26 సాగునీటి ప్రాజెక్టులు ఉన్నాయి. ఇదే హౌస్‌లో రామనారాయణ రెడ్డి గారు చెప్పారు. నేను చెప్పేది కాదు. ఇది హౌస్ రికార్డు. 26 సాగు నీటి ప్రాజెక్టులను 5 సంవత్సరాలలో పూర్తి చేయడానికి రూ. 5 లక్షల ఎకరాల భూమి సేకరించాలి. అందులో అటవీ భూమి ఉంటుంది. అది నష్టమవుతుంది అన్నారు. కాల్వలు, బ్రిడ్జ్‌లు, అక్విడెట్స్, టెన్నల్స్ కట్టేందుకు సరైన్ డిజైనర్స్ కావాల్సి ఉంది. ప్రభుత్వం అనే స్పెషల్ లేన్ ఉంది. ఈ అండ్ సీ కార్యాలయంలో తప్ప ఎక్కడా లేదని వారు చెప్పారు. అదే విధంగా రూ.400 కోట్ల విలువ గల పని చేసే కాంట్రాక్టర్స్ ఎవరూ లేరు, ఆ విధంగా ఇస్తే ఇద్దరు ముగ్గురు బోగస్ కాంట్రాక్టర్స్ కలసి మొత్తం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తారని వారు చెప్పడం జరిగింది.

అదే విధంగా రూ.400 కోట్ల పని చేసిన కాంట్రాక్టర్స్ ఈ రాష్ట్రంలో ఒక్కరు కూడా లేరని స్పష్టంగా ఈ హౌస్‌లో వారు చెప్పారు. ఈ రోజు సీతాపతి రావు గారిని ఎందుకు వేశారని అడిగారు. నేనూ అడుగుతున్నాను. అందరూ రిటైర్ అయిన ఆఫీసర్లను తీసి వేశారు. కానీ ఆయనను మాత్రం తీసి వేయలేదు పదవిలోనే పెట్టుకున్నారు. ఇందులో ఏమి ఉంది? మీకు అంత ఇంట్రస్ట్ ఏమిటి? ఆయనపై అమితమైన ప్రేమ ఏమిటి అని నేను అడుగుతున్నాను. ఇంత కాంట్రవర్షియల్ ఆఫీసరును మీరు ఎందుకు పెట్టుకున్నారు? దీనిలో మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి ఏం లాలూచీ ఉందో మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అందువల్ల ఇక్కడ కేటగిరీ 1లో మొత్తం రూ.8 వేల కోట్ల విలువ గల పనులు దగ్గర దగ్గరగా ఇచ్చారు. 21 టెండర్స్‌కు 9 మంది కాంట్రాక్టర్స్‌కు 21 పనులు రూ.5 వేల కోట్లకు ఇచ్చారు. ఆ 5 వేల కోట్ల రూపాయలకు సంబంధించి ఇప్పుడు ఆలోచిస్తే కేటగిరీ 2 ఒకటి ఉంది. మనం ఆ రెండింటినీ కంపేర్ చేయవచ్చు. కేటగిరీ 2 అంటే రూ.100 కోట్లకు తక్కువ పైన అయితే కేటగిరీ 1 అవుతుంది. కేటగిరీ 2లో 64 ప్యాకేజ్‌లు 46 సంస్థలకు అర్హత కల్పించి ప్రీ క్వాలిఫై చేశారు.

ఒకసారి టెండర్స్‌ను పిలిచిన తర్వాత చాలా మంది ఈ టెండర్లలో నకిలీ పత్రాలు మీకు ఇచ్చారు. బోగస్ సర్టిఫికెట్స్ ఇచ్చి వారు క్వాలిఫై అయ్యారు. ఒకసారి ప్రాసెస్ మొదలైన తర్వాత ఈ అండ్ సీ ఆఫీసులో ఆఫీసర్లు, కాంట్రాక్టర్స్ అందరినీ పిలిపించి మీరు మీరూ అడ్జెస్ట్ చేసుకోండనీ, అప్పుడే పనులు వస్తాయని మీరు పంచుకున్నారు. దానిలో వారికి యునానిమిటీకి రాలేదు. అందువల్ల అప్పుడు ఒక కండిషన్ పెట్టారు. ముగ్గురికి వర్క్ ఇచ్చారు. అది కూడా రూ.150 కోట్లలోపే మీరు పని చేయాలి. దాని కంటే ఎక్కువ పనిచేస్తే మేము ఇవ్వమన్న కండిషన్ పెట్టారు. ఆ కండిషన్‌కు కాంట్రాక్టర్స్ ఒప్పుకోలేదు. రిటన్ ఆర్డర్స్ పంపించారు. నేను

అడుగుతున్నాను ప్రభుత్వం ఏ విధంగా ప్రవర్తించాలి? కాంట్రాక్టర్ల వింగ్, మీ అధికార యంత్రాంగం, ఆ విధంగా పోటీకి వస్తారని మూడు వర్క్ రిస్ట్రిక్షన్స్ పెట్టారు. రూ.150 కోట్లు అని లిమిట్ పెట్టారు. రూ.100 కోట్లు పైన ఎన్ని వేల కోట్లకు అయినా చేయవచ్చు. రూ.46 వేల కోట్లు రూ.20 వేల కోట్లుగా చేసుకోవచ్చు. అదే విధంగా రూ.100 కోట్లకు తక్కువ ఉంటే మూడు వర్క్స్ చేయాలని నిబంధన పెట్టారు. అది ఎందుకు పెట్టారని అడుగుతున్నాను. మీకు హైయ్యెస్ట్ ఉంటే అక్కరలేదు. లోయెస్ట్ అయితే ముగ్గురు కావాలి. హైయ్యెస్ట్ అంటే పంచి పెట్టవచ్చు. ఇది ఎందుకు చేశారు. అది కూడా రూ.100 కోట్లు కాకుండా చిన్నచిన్న బిట్స్ చేసి ఉంటే మీకు ఎక్కువ ఆదాయం వచ్చి ఉండేది. మీకు పోటీ వచ్చి ఉండేది. ఎక్కువ కాంట్రాక్టర్లు వచ్చే వారు. అదీగాక ఎంత డబ్బులు మన వద్ద ఉన్నాయో అంతకు టెండర్స్ పిలిస్తే ఫరవాలేదు. రాబోయే 3,4 సంవత్సరాలకు అవసరం అయినట్లు 20, 30 వేల కోట్ల రూపాయలకు టెండర్లు పిలుస్తున్నారంటే ఎందుకు ఆ విధంగా చేస్తున్నారని అడుగుతున్నాను. ఒకసారి దీనిని మీరు ఆలోచించుకోవాలి. మీరు ఏదో అనుకొని దానికై ఏదో చేస్తున్నారు తప్ప దానిపై మీకు కన్సిడరేషన్ లేదని, మీ కన్సిడరేషన్ మరోటని కూడా తెలియజేస్తున్నాను.

కేటగిరీ రెండు కై ఎంతో గొడవ అయింది. రిసార్ట్స్‌లో కూర్చుని పంచుకోవాలన్న ప్రయత్నం చేశారు. అడ్జెస్టు చేసుకోవాలనుకున్నారు. కానీ అది కుదరలేదు. ఎలక్ట్రానిక్ మీడియా మీ వెంట పడ్డారు. అక్కడ నుంచి ఎక్కడికి పోయినా ప్రెస్ వెంట పడ్డారు. ప్లేస్ టు ప్లేస్ మార్చారు. బహిరంగంగా ప్రతి రోజూ దీని గురించి పేపర్స్‌లో వచ్చాయి. ప్రభుత్వం ఏమీ పట్టించుకోలేదు. ఒకప్పుడు టెండర్స్ కోసం ఎస్.పి. ఆఫీసులో టెండర్ బాక్స్‌లను పెట్టడం, తర్వాత ఇక్కడ పెట్టడం చేశాము. టెండర్ బాక్స్‌లు పెట్టి పోలీసు కస్టడీలో చేయమని చెప్పాము. అప్పుడు ఏమి జరిగింది? ఇదే హైదరాబాద్‌లో మీ ఎమ్.ఎల్.ఏలు పోయి స్వైర విహారం చేశారు. టి.వి.-9 వారిని కొట్టారు. నేను అడుగుతున్నాను హైదరాబాద్‌లో ఈ అసెంబ్లీ పక్కనే రక్షణ లేని పరిస్థితి? ఈ రాష్ట్ర ప్రభుత్వం క్రియేట్ చేస్తే, టెండర్స్‌లో ఇంత దౌర్జన్యం చేస్తే ఎలా? దీనికి మీరు సమాధానం చెబుతారా? కేటగిరీ-1లో 5 శాతం ఎక్సెస్‌తో టెండర్స్ వేశారు. వారు ఓన్‌గా ఎస్టిమేషన్ వేసి చేసుకున్నారు. కేటగిరీ-2 వాళ్లు పోటీ వస్తే వాళ్ల బండారం బయటపడుతుందని, వాస్తవాలు బయటకు వస్తాయని, ఎట్టిపరిస్థితులలోను ఈ ఆల్ కాంట్రాక్టర్స్ వింగ్ కావాలని అన్నివిధాలుగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేసింది. మీరు విఫలం అయ్యారు. వారు టెండర్స్ వేశారు. ఆ టెండర్ 3 నుంచి 59 శాతం లెస్ వచ్చింది.

ఏ విధంగా మీరు దీనిని సమర్థించుకుంటారని నేను అడుగుతున్నాను. చిన్న బిట్స్ పెట్టి, ఎవరైనా పోటీకి వస్తే 3 నుంచి 59 శాతం లెస్ వస్తే అది మీరు చెప్పే కేటగిరీ-1 నవగ్రహాలు. ఆ నవగ్రహాలకు మీరు అప్పజెప్పారు. వాళ్లు ఏమి చేశారు? వాళ్ల ఓన్ ఎస్టిమేషన్ మీద 5 శాతం ఎక్కువ వేసుకున్నారు. ఇదివరలో ఎప్పుడయినా ఈ విధంగా జరిగిందా? ఎందుకు ఈ ప్రభుత్వం లాలూచీపడిందని అడుగుతున్నాను. మీకు సమాధానం చెప్పే అవకాశం, పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను.

ఒక విషయం నేను ఏదీ కాంట్రవర్షియల్‌గా చెప్పడం లేదు. ముఖ్యమైన విషయాలన్నీ చెబుతున్నాను. అందరు సభ్యులూ దీని గురించి ఆలోచించుకోవాలని చెబుతున్నాను. కనీసం ఇప్పటికైనా దీనిని కరెక్టు చేసుకుంటే మన అందరికీ గౌరవం ఉంటుంది. ఈ అసెంబ్లీకి గౌరవం ఉంటుంది. ఈ అసెంబ్లీలో సమాధానం దొరకకపోతే ప్రజలు గౌరవించరు. చాలా వరకు మనం అంతా అప్రతిష్టపాలు అవుతాము. కేటగిరీ-2, రూ.3,800 కోట్ల విలువగల పనులకు టెండర్స్ పిలిచారు. 21 శాతం లెస్ రూ.3,200 కోట్ల పని చేస్తామని ముందుకు వచ్చారు. అంటే సుమారు రూ.700 కోట్లు దగ్గర దగ్గర దీనిలో పొదుపు అవుతుంది. ఒకసారి మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు, రోశయ్య గారు మీరు దీని గురించి ఆలోచించుకోవాలి. కేటగిరీ-1, కేటగిరీ -2 కొన్ని కండిషన్స్ పెట్టారు. ప్రీ క్వాలిఫై కోసం క్రైటీరియా పెట్టారు. కేటగిరీ-1 రూ.400 కోట్లు in two financial years during last five years. అదే విధంగా కేటగిరీ-2 రూ.50 కోట్లు in two finanacial years during last five years. అక్కడ రూ.400 కోట్లు, ఇక్కడ రూ.50 కోట్లుగా అంటే రూ.99 కోట్ల పని చేయడానికి రూ.50 కోట్లు చాలు. రూ.101 కోట్లు పని చేయాలంటే రూ.400 కోట్లు కావాలి. అలాంటి వారు తక్కువ ఉంటారు. కాబట్టి వాళ్లు రాసి ఇచ్చారు. మీరు పెట్టుకున్నారు. అదే విధంగా నెట్‌వర్క్ రూ.100 కోట్లు కేటగిరీ-1లో కావాలన్నారు. కేటగిరీ-2లో రూ.5 కోట్లు చాలు అన్నారు. అంటే 20 సార్లు తగ్గించారు. అందువల్ల పోటీ వచ్చింది. అందరూ ముందుకు వచ్చారు.

అదే టోటల్ నంబర్ పార్ట్‌నర్స్ ముగ్గురిని, ఇద్దరిని, ఇంకో విషయం one partner of the JV should meet the requirement of turnover of Rs.400 crores and all partner should meet 25% annual turnover individually. ఇక్కడ కేటగిరీ-2 లో the annual turnover of JV partners put together at least in two financial years in a block period of five years should be Rs.50 crores and the partner other than the lead partner should make 25% of the annual turnover of Rs.50 crores individually. అందరూ కలసి రూ.50 కోట్లు, అక్కడ జాయింట్ వెంచర్ పార్ట్‌నర్ రూ.400 కోట్లు. అంటే ఇవన్నీ కామన్ మెన్ టెండర్ గొడవ తెలిసిన వారికి ఎవరికి ఇచ్చినా రెండు నిమిషాలలో చెబుతారు. ఇవన్నీ కొంత మంది కుమ్మక్కై చేసిన గైడ్ లైన్స్ అనే పరిస్థితి వస్తుందని, ఎందుకు ఇలా చేశారని నేను అడుగుతున్నాను. One partner of JV should meet similar work on the criteria of Rs.100 crores. సిమిలర్ వర్క్ రూ.100 కోట్లు అని గుర్తు చేయాలి. In category II, JV partner should jointly complete the criteria of similar works of Rs.20 crores. ఇక్కడ జాయింట్ పార్ట్‌నర్స్ అందరూ కలసి రూ.20 కోట్లు చేయవచ్చు అన్నారు. అంటే అది వయలేషన్ ఉందని అర్థం చేసుకోవాలి. అదే విధంగా, one partner of JV should meet net worth criteria of Rs.5 crores and other parnter should meet at least 25% individually.

అక్కడ రూ. 100 కోట్లు, ఇక్కడ రూ. 5 కోట్లు. ఐ.ఎస్.ఓ హైయ్యెస్ట్ అక్కడ కావాలి, స్టేట్ రిజిస్ట్రేషన్ అక్కడ కావాలి ఇక్కడ మేము ఐ.ఎస్.ఓ అవసరం లేదు. అందువల్ల ఎక్కువ పోటీకి

వచ్చారని నేను అడుగుతున్నాను. మీకు అసలు ఈ ఐఎస్ఓ ఐడియా ఎందుకు వచ్చింది? ఎవరు ఇచ్చారు. ఒకసారి కాంట్రాక్ట్ ఇచ్చిన తర్వాత అతను రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేసుకోవాలి. ఆ ప్రొసీజర్ అంతకుముందు ఉండేది దానిని మార్చారు. ఎందుకు మార్చారు? సమాధానం చెప్పగలరా అని నేను అడుగుతున్నాను. ఇవన్నీ వేరే వాళ్లను రానీయకుండా చేయడం కోసం మీరు రిజిస్ట్రేషన్ అని, సమయం తక్కువ ఇచ్చారు. అందులో ఈ 8,9,7 ప్రీ క్వాలిఫై చేయడం కోసం దుర్బుద్ధి, దురుద్దేశ్యం అని, అందుకే మీరు చేశారని నేను తెలియజేస్తున్నాను.

All the JV partner who meet the criteria individually must have been net profit. మనకు పనులు చేసేటప్పుడు నెట్ ప్రాఫిట్ కావాలని చెప్పే పరిస్థితికి వచ్చారు. ఈరోజు ప్రభుత్వం ఆలోచించుకోవాలి, కావాలని చెప్పి క్యాటగిరీ-1లో కొన్ని గైడ్ లైన్సు పెట్టుకున్నారు. అవన్నీ కూడా 9 మంది నవగ్రహాలు ప్రిపేర్ చేశారు. దాని ప్రకారమే మీరు ఇచ్చారు. క్యాటగిరీ-2లో కొన్ని లిబరలైజ్ చేశారు. మీరు కంట్రోల్ చేయాలనుకున్నా కంట్రోల్ చేయలేకపోయారు కాబట్టి పోటీ వచ్చింది. ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. నేను ఒకటి అడుగుతున్నాను 46 వేల కోట్ల రూపాయల పనులు చేయాలని మీరు అనుకుంటున్నారు. క్యాటగిరీ-2లో ఇంతకు ముందు మంత్రిగారు ఎన్నోన్నో చెప్పారు. నేను ఆ డిటేల్సులోకి పోవడం లేదు. ప్రీవియస్ గవర్నమెంటులో తప్పులు జరిగితే మీరు యాక్షన్ తీసుకోండి, నేను సపోర్టు చేయడంలేదు, డిమాండ్ చేస్తున్నాను. నేను ఈ సభలో ఒకటే అడుగుతున్నాను క్యాటగిరీ-2లో 21 శాతం లెస్ వచ్చి క్యాటగిరీ 1లో ఎస్టిమేట్సులో వాళ్లే సొంతంగా 5 శాతం ఎక్కువ వేసుకొని ముందుకు పోయారు. కానీ 5 శాతం ఎంతో మనం చెప్పలేము బజారులో వీళ్లు మాట్లాడుతున్నారు, వాళ్లు సొంతంగా పనులు చేయడం లేదు, చిన్న కాంట్రాక్టర్లకు పని ఇస్తున్నారు. వాళ్లు 20 శాతం కమీషన్ తీసుకుంటున్నారు. వాళ్లకు మిషన్సు ఇస్తున్నారు. డిప్రిషియేషన్ తీసుకున్నారు. వాళ్ల దగ్గర రెంటు తీసుకుంటున్నారు. ప్రభుత్వంలో ఉండే పెద్దలకు 10 శాతం ఇస్తున్నామని వాళ్లు ఓపెన్‌గా చెబుతున్నారు. చాలా స్పష్టంగా 10 శాతం ఇస్తున్నానని వాళ్లు చెప్పే పరిస్థితి వచ్చింది. ఎవరికి ఇస్తున్నారని నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వానికి సిన్సియారిటీ ఉంటే క్యాటగిరీ 2లో 21 శాతం లెస్ వచ్చిన తరువాత మీరు ఆలోచించారా అని నేను అడుగుతున్నాను.

మీకు అసలు ఈ ఐఎస్ఓ ఐడియా ఎందుకు వచ్చింది? ఎవరు ఇచ్చారు. ఒకసారి కాంట్రాక్ట్ ఇచ్చిన తర్వాత అతను రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేసుకోవాలి. ఆ ప్రొసీజర్ అంతకుముందు ఉండేది దానిని మార్చారు. ఎందుకు మార్చారు?

అధ్యక్షా, ఒక ఎగ్జాంపుల్ ఫ్లడ్‌ఫ్లో కెనాల్ తెలుగుదేశం పార్టీ హయాంలో 28.4 కిలోమీటర్లు చేశాము. ఎస్టిమేట్ కాస్టు వచ్చి 212 కోట్ల రూపాయలు, అగ్రిమెంటు కాస్టు వచ్చి 117 కోట్ల రూపాయలు, వర్క్ డన్ కాస్టు వచ్చి 142 కోట్ల రూపాయలు, కిలోమీటరుకు 5 కోట్ల రూపాయలు అయినది. ఈపీసీ క్యాటగిరీ 1లో 530 కోట్ల రూపాయలు, 41.6 కిలోమీటర్లు, 530 కోట్ల రూపాయలు ఎస్టిమేటు కాస్టు వేసి దానిపైన 555 కోట్ల రూపాయలకు పెంచుకున్నారు. క్యాటగిరీ 2లో అది కూడా కాలిక్యులేట్ చేయండి.

(అంతరాయం)

మీరు చెప్పండి, మేము ప్రూవ్ చేస్తాము. **We will prove it.** వాళ్లని చెప్పమనండి, మాటలు ఏమి చెప్పినా లాభం లేదు. ఇ.పి.సి. క్యాటగిరీ 2లో 40.5 కిలోమీటర్లు. ఎస్టిమేటు కాస్టు 533 కోట్ల రూపాయలు, అగ్రిమెంటు కాస్టు 373 కోట్ల రూపాయలు, కాంపిటేషన్ వచ్చింది కాబట్టి 373 కోట్ల రూపాయలకు తగ్గింది. ఇది 9.20 కోట్ల రూపాయలు. ఇక్కడ ఒకటి గుర్తు పెట్టుకోవాలి, క్యాటగిరీ 1, క్యాటగిరీ 2 గురించి నేను మాట్లాడాను. మళ్లీ ఒకసారి సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. క్యాటగిరీ 1లో 530 కోట్ల రూపాయలు ఎస్టిమేటు కాస్టు, 555 కోట్ల రూపాయలు అగ్రిమెంటు కాస్టు, కిలో మీటరుకు 13.34 కోట్ల రూపాయలు, క్యాటగిరీ 2లో 533 కోట్ల రూపాయలు, అయితే 373 కోట్ల రూపాయలు అగ్రిమెంటు కాస్టు బాగా తగ్గింది 9.20 కోట్ల రూపాయలు. ఈ రెండులో మీరు చూస్తే 4.14 కోట్ల రూపాయలు కిలోమీటరకు క్యాటగిరి 1లో, క్యాటగిరీ 2లో తేడా ఉంది. అంటే ఇంకా పనులలో ఎంత డిఫరెన్సు ఉంటుందో మీరే చూడాలి. ఏ విధంగా నవగ్రహాలు దోస్తున్నాయో మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉన్నది. క్యాటగిరీ 1లో కండిషన్సు మార్చారు. వాళ్లు ఫ్రేమ్ చేసినవే పెట్టారు. మీరు ఇప్పటికే 5 వేల కోట్ల రూపాయలు వాళ్లకి అప్పచెప్పారు. 21 శాతం ప్లస్ 5 శాతం అయితే 26 శాతం అంటే 1,300 కోట్ల రూపాయలు అదనంగా వాళ్లకి ఇస్తున్నారు. రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి ఒక డైరెక్షన్ ఇచ్చింది. ఈ పనులు మీరు స్టార్టు చేయవద్దు ఒకవేళ ప్రారంభిస్తే మీ సొంత రిస్క్‌తో మీరు స్టార్టు చేయాలని ఆ రోజు హైకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది.

ఆదరాబాదరాగా అన్ని అగ్రిమెంట్సు చేయించారు, కావాలని ప్రాసెస్ స్టార్టు చేశారు. వీళ్లకు అప్పచెప్పారు క్యాటగిరీ 2 వచ్చిన తరువాత అప్పటికి ఒక కంప్యారిజన్ వచ్చింది. కనీసం క్యాటగిరీ 2 వచ్చిన తరువాత మీలో మార్పు రావాలి, ప్రజాధనాన్ని కాపాడాలనే బాధ్యత, ఒక బాధ్యత కల్గిన ప్రభుత్వంగా మీరు ఆలోచించాలి, మీరు ఆలోచించలేదు. అప్పుడు కూడా ప్రీ క్వాలిఫైడ్ మళ్లీ అందరిని కూడా తీసుకోమన్నారు. అప్పుడు మీరు పిల్చారు. ఎవరు రాకుండా మ్యానేజ్ చేస్తాము అనుకున్నారు. కానీ, మీరు మ్యానేజ్ చేయలేకపోయారు. ఈసారి 16 మంది వచ్చారు. అందరినీ అప్రోచ్ అయ్యారు, చేయలేకపోతే అప్పటికప్పుడు ఆలోచించి ఈ 16 మంది వచ్చారు కాబట్టి అన్ని వర్క్ పోతాయని మళ్లీ ఈ ప్రభుత్వం వాళ్లను కోర్టుకు పంపించారు. ఇద్దరు ప్రీ క్వాలిఫై ఉన్నారు, వాళ్ళు మళ్లీ రివ్యూ పిటిషన్ వేశారు. రివ్యూ పిటిషన్ వేసిన తరువాత మీ అడ్వొకేటు జనరల్ ఒక్క మాట మాట్లాడలేదు, ఎందుకు మాట్లాడలేదని నేను అడుగుతున్నాను. మీ దగ్గర సమాచారం లేదా? మిమ్ములను అడుగుతున్నాను. క్యాటగిరీ 2లో ఏవిధంగా వచ్చాయి. పేపర్లో వార్తలు వచ్చాయి, లోకం కోడై కూస్తోంది. కనీసం మీరు ఒకసారి ఆలోచించాలి. ప్రభుత్వం తరఫున ఆర్యూ చేసే అవసరం లేదా. ప్రీ క్వాలిఫైడ్ అందరూ వచ్చారు, మేము పిలిస్తాము, పిల్చి దాని యూనిఫార్మటిగా తగ్గిస్తామని ఒక మాట చెప్పుకోండి. మీరు కాంట్రాక్టర్ల తరఫున కోర్టులో పనిచేసే పరిస్థితికి వచ్చింది.

రోశయ్యగారు డబ్బులు లేవని అంటున్నారు. వెల్ఫేర్ ప్రోగ్రామ్సుకు డబ్బులు ఇవ్వడంలేదు. కరువు వస్తే డబ్బులు ఇవ్వడంలేదు. గీత, చేనేత కార్మికులకు చాలా సమస్యలు వచ్చే పరిస్థితి

వస్తే వాళ్లకి మాత్రం డబ్బులు లేవు. మీరు కావాలని టెండర్ల పేరుతోటి నవగ్రహాలకు మొత్తం అప్పచెబితే మీ పని అవుతుందని ఆలోచించారే తప్ప ప్రజల గురించి మాట్లాడే పరిస్థితిలో లేరు. అసలు అదీ సత్యం. క్యాటగిరీ 1లో ఏమి జరిగింది? క్యాటగిరీ 2లో ఏమి జరిగింది? 9 కంపెనీలకు ఎంత వర్కు ఇచ్చారు? దానివల్ల 1,300 కోట్ల రూపాయలు పోతున్నాయా? లేదా? ఆ విషయాన్ని మీరు ఆలోచించుకొని దీనిని ఏ విధంగా కరెక్టు చేస్తారు? మీరంతా ఆలోచించుకోవాలని కాంగ్రెస్ పార్టీ వారిని కోరుతున్నాను. ఈనాడు ఇది మన ఒక్కరి బాధ్యత కాదు. మిత్రులు ఉన్నారు. వారందరూ ఆలోచించాలి. ప్రభుత్వం ఆలోచించాలి. ప్రెస్టేజ్‌కు పోవద్దు. ప్రజాధనం సద్వినియోగమయ్యేట్లు చూడాలి. ధనం ఊరికే రావటంలేదు. మనం డబ్బులు బారో చేస్తున్నాము. అప్పులు తీసుకువస్తున్నాము. రైతాంగాన్ని ఆదుకోవాలని అనుకుంటున్నాము. అయితే ఆ పేరుతో మనం స్వాహాచేస్తే చరిత్ర క్షమించదు. చాలా సమస్యలు వస్తాయి. కొంతమంది కావాలని ఏదైనా మాట్లాడే పరిస్థితికి రావచ్చు. ఇంకా కొన్ని ఉన్నాయి. 'సుసి హైటెక్' అనే సంస్థ టర్నోవర్ రూ.50 కోట్లుకాగా, దానిని రూ.38.5 కోట్లకు తగ్గించారు. ఒక ఎమ్.ఎల్.ఎ. రికమండ్ చేస్తే, నేను పేరు కూడా ఇచ్చాను. నల్గొండ ఎమ్.ఎల్.ఎ. కోమటి రెడ్డి వెంకటరెడ్డిగారి సోదరుని కంపెనీ ఇది. ఆయన ప్రెజర్‌చేస్తే ఇది చేస్తున్నారు. నోటీస్ ఇచ్చాము.

అధ్యక్షా, ఒక్కొక్కసారి ప్రజల తరఫున కొన్నికొన్ని విషయాలు చెప్పినప్పుడు అటువైపునుండి వచ్చే దాడులకు, బురదకు కూడా నేను సిద్ధం కావాలి. వారెన్ని తిట్టినా నాకెటువంటి బాధలేదు. నేనేమి బాధపడటంలేదు. అంతేకాకుండా ఇంట్లోవారిని కూడా ఇక్కడకు తీసుకువచ్చినా నేను బాధపడటంలేదు. ప్రజల తరపున జరిగిన అన్యాయంగురించి నేను చెప్పినప్పుడు నేచురల్‌గా అతనికి చాలా కోపం రావచ్చు, బాధపడవచ్చు. బయట కూడా నన్ను ఏదైనా చేయవచ్చు. అది వేరే కథ. నేనేమన్నానంటే ఫలానా విషయం వాస్తవం అవునా, కాదా అని అడిగాను. రూ.50 కోట్లు అని పెట్టారు. మీవద్ద రికార్డ్స్ పెట్టమనండి, మాట్లాడదాము. రికార్డ్స్ అన్నీ పెడితే మాట్లాడదాము. మీరు చెప్పినవన్నీ కాదని ప్రూవ్ చేయటానికి మేము సిద్ధంగా ఉన్నాము. రికార్డ్స్ పెట్టండి. అన్ని విషయాలు మాట్లాడదాము.

8-10-2004 నాడు కోర్టు ఒక ఇంటీరియమ్ ఆర్డర్ ఇచ్చింది. ఆ కాంట్రాక్ట్ అన్నీ ఏవైనా ఇచ్చినట్లయితే మీ రిస్క్‌తో మీరు చేసుకోవాలని, మేము మాత్రం చాలా క్లియర్ చెబుతున్నామని, ఫైనల్ జడ్జ్‌మెంట్ వచ్చేవరకు ఏమీచేయవద్దని 8-10-2004 నాడు కోర్టు చెబితే 20-10-2004 నాడు. 51లో 21 ప్యాకేజెస్ మీరు అప్పచెప్పారు. విషయం కోర్టులో ఉన్నప్పుడు నాలుగు రోజులు వెయిట్ చేస్తే మీకేమి నష్టం వచ్చింది? ఒకవేళ మీరు ఇచ్చినప్పటికీ మీరొక కండిషన్ పెట్టాలి. **Subject to Court's decision** అని మీరు పెట్టకుండా అప్పచెప్పారంటే అడుగడుగునా మీరు ఏవిధంగా వత్తాసు పలికారో, ఏవిధంగా సహకరించారో దీనినిబట్టి చాలా స్పష్టంగా అర్థమౌతోంది.

ఈనాడు నేను కొన్ని క్వశ్చన్స్ గవర్నమెంట్‌ను అడుగుతున్నాను. గవర్నమెంట్ వాటికి జవాబుచెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. సాంకేతిక పరిజ్ఞానం అవసరమైన ప్రత్యేకమైన పనులకు

ఇ.పి.సి. కాంట్రాక్ట్ విధానం అవసరమై ఉండవచ్చు. కాని సాంకేతిక పరిజ్ఞానం అవసరంలేని పనులకు కూడా ఇ.పి.సి. కాంట్రాక్ట్ విధానం అవసరమా? ప్రపంచవ్యాప్తంగా ఏమి జరుగుతోన్నది? ఈరోజు కూడా ఒక టెండర్ వచ్చినది, దాంట్లో కూడా చాలా స్పష్టంగా వారు ఇ.పి.సి. పిలుస్తున్నారు. అది కూడా టైమ్ ఇస్తున్నారు. టర్న్ కీ విధానానికి పోతున్నారు. ఇ.పి.సి.కి మరియు టర్న్ కీ విధానానికి డిఫరెన్స్ ఉన్నది. మీరు పెట్టిన ఇ.పి.సి.లో చూస్తే సిమెంట్, స్టీల్ ధరలు 5% కంటే ఎక్కువ పెరిగితే ఎస్కలేషన్ కాస్ట్ పెట్టారు. ఎంత పెరిగితే అన్ని డబ్బులు యాక్చ్యువల్‌గా పే చేస్తామని చెబుతున్నారు. అంటే ఎన్ని ఏళ్లయినా కట్టుకోవచ్చు, ఏదైనా చేసుకోవచ్చు. పెరిగితే మీరు డబ్బులు ఇస్తారు. కాంట్రాక్టర్‌లకు మీరు అన్నివిధాలా సహకరించటం కోసం చేస్తున్నారు. గతంలో టర్న్ కీ విధానం ఎప్పుడు ఉండేదంటే ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి టర్న్ కీ ఇచ్చి ఎక్కువ ఎస్కలేషన్ కాస్ట్ పెట్టకుండా ఇచ్చే పరిస్థితి ఉండగా మీరు ఆవిధంగా కాకుండా పూర్తిగా వారికి డబ్బులు దోచి పెట్టే విధంగా ముందుకుపోయారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కంపెనీలు సిండికేట్ అవ్వటానికి అవకాశం కల్పించేవిధంగా ప్రీక్వాలిఫైడ్ టెండర్స్ వేసిన మాట వాస్తవమా? 9 కంపెనీలు సెలెక్ట్ చేసి 36 ప్యాకేజ్‌లుగాచేసి అందులో 3 క్యాన్సిల్ అయితే 21 ప్యాకేజ్‌లు ఈ 9 మందికి కట్టబెట్టారు.

దానివల్ల మనకు రూ.1,300 కోట్లు ఎక్కువగా పే చేయవలసిన పరిస్థితి వచ్చింది. రెండవదశ ప్రీ క్వాలిఫికేషన్‌లో 46 కాంట్రాక్టర్‌లలో 20 మంది నకిలీపత్రాలు సమర్పించారు. అవి హౌస్‌ముందు పెట్టండి. ఫ్లోర్‌లీడర్స్ అందరినీ చూడనీయండి. **They will decide.** సి.ఎమ్. పేషీనుండి ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నారు. ఎక్కువమంది కాంట్రాక్టర్స్ టెండర్స్‌లో పాల్గొనేట్లు చూస్తే వారు సిండికేట్ అయ్యే అవకాశం ఉండదు. సి.ఎమ్.గారి పేషీ ఎందుకు టెండర్స్ విషయంలో ఇన్‌వాల్వ్ అవుతున్నది? రూల్స్ ఏమైనా మార్చారా? పేషీ ఇన్‌వాల్వ్ అవ్వాలని మీరే నిర్ణయించుకున్నారా? అది మీరు చెప్పాలి. రెండవదశలో 70 ప్యాకేజ్‌లకు షెడ్యూల్‌ను విడుదలచేసిన తరువాత, కొందరు కాంట్రాక్టర్స్ సిండికేట్ అవ్వటానికి ఒప్పుకోవటంవల్ల అస్మదీయులకు నచ్చచెప్పి దీంట్లో ఒక్కొక్కరికీ మూడు ప్యాకేజ్‌లు కావాలనే రూల్ విధించారు. ఇది వాస్తవమా, కాదా? చిన్నచిన్న ప్యాకేజ్‌లు పెట్టి ఉంటే సిండికేట్ అయి ఉండేవారు కాదు. ఆవిధంగా సిండికేట్ అవ్వటానికి మీరు దోహదపడిన మాట వాస్తవమా, కాదా? కాంట్రాక్ట్ సంస్థల ఎంపిక మీద హైకోర్ట్‌లో వ్యాజ్యం పెండింగ్‌లో ఉన్నప్పటికీ యథాప్రకారం కాంట్రాక్ట్ అప్పచెప్పటంలోని పరమార్థం ఏమిటి? ఎందుకు చేయవలసి వచ్చింది? ఎందుకు వెయిట్ చేయకూడదు? ఎక్కువ ప్యాకేజ్‌లు, తక్కువ కాంట్రాక్టర్లు ఉంటే సిండికేట్ అవుతారా లేక తక్కువ ప్యాకేజ్‌లు, ఎక్కువ కాంట్రాక్టర్లు ఉంటే సిండికేట్ అవుతారా? ఈ రెండింటిలో ఏ విధానం ఎంచుకుంటే కాంపిటీషన్, క్వాలిటీ వస్తుందో, ప్రజాధనం దుర్వినియోగం కాదో మీరే చెప్పాలి.

ఈనాడు టెండర్స్ ఆమోదించే సమయంలో ముఖ్యమంత్రిగారినుండి టెలిఫోన్ సమాచారాలు వెళ్లాయని, టెలిఫోన్ ఆర్డర్స్ వెళ్లాయని తెలుస్తోంది. ఎప్పుడైనా టెండర్స్ ఆమోదించవలసినది, రద్దుచేయవలసినది హైపవర్ కమిటీ చేస్తుంది. ఈనాడు ముఖ్యమంత్రిగారు ఏదైనా అధికారం

తీసుకున్నారా? ముఖ్యమంత్రిగారే స్వయంగా మానిటర్ చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారే స్వయంగా మానిటర్ చేస్తున్నప్పుడు ఈ అవకతవకలను మీరేవిధంగా సమర్థించుకుంటారు? ఆమోదించిన 22 ప్యాకేజ్‌లకుగాను సమగ్రమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ ఉన్నదా? డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ ఉన్నాయా? డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ లేనిచో 5% అదనంగా దేనిని ఆధారంగా చేసుకుని కోట్ చేశారు. దీనికి ఒక కొలబద్ద ఏమిటో చెప్పగలరా?

అదేమాదిరిగా పనుల అంచనాల టెండర్లు వేసిన తరువాత మార్పుచేసి, పెంచి 5% లోపల ఉన్నట్లు మీరు చూపించిన మాట వాస్తవం అవునా, కాదా? అదేమాదిరిగా నీటి పారుదల శాఖకు సంబంధించి చిత్తూరు జిల్లాలోని కల్వకుంట మంచినీటి పథకం పనులు చేపట్టడంలో నకిలీ పత్రాలు సమర్పించారని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినప్పటికీ సీఓటీ చే సిఫార్సు చేయించడం ద్వారా గ్రామన్ ఇండియా కంపెనీకి అర్హత ఏవిధంగా కల్పించారో చెప్పగలుగుతారా? అదేమాదిరిగా హైకోర్టు ధర్మాసనం ముందు ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో టెండర్స్‌లో ఎక్కువ కంపెనీలు పాల్గొనడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌ను అదే మాదిరిగా ISO నియమనిబంధనలను లేకుండా చేసిన మాట వాస్తవమా కాదా? దీనికి మీ ఎక్స్‌ప్లనేషన్ ఏమిటి? అదేమాదిరిగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఎందుకు లేకుండా చేయవలసివచ్చింది? అదేకాకుండా ఈ రోజు రిటైర్డ్ సీఈని పెట్టుకున్నారు. ఇతనిని ముఖ్యమంత్రి గారే డైరెక్ట్‌గా హ్యాండిల్ చేస్తున్నారు.

అధ్యక్షా, ఇరిగేషన్ మినిస్టర్ గారు చెప్పాలి. పెద్దగడ్డ రిజర్వాయర్ పనులు రెండు సార్లు టెండర్స్ రద్దు చేసి మూడవసారి ఇచ్చారు. దీనివల్ల మూడు కోట్ల రూపాయలు తక్కువ వచ్చింది. మీరు దీనికి సమాధానం ఏం చెబుతారని అడుగుతున్నాను. రెండుసార్లు మీరు క్యాన్సిల్ చేశారు. దీనికి మీరు ఎక్స్‌ప్లనేషన్ చెప్పగలుగుతారా అని అడుగుతున్నాను. దీనిలో ఎవరు ఇంటర్‌ఫియర్ అయ్యారు? ఎవరివల్ల ఈవిధంగా చేశారు? దీనివల్ల మూడు కోట్లు ఎక్కువైంది. మామూలుగా ఫస్ట్‌టైం, సెకండ్ టైం మీరు చేసి ఉంటే ఈ విధంగా తక్కువ వచ్చేది కాదు. కానీ మీరు కావాలని, మీరు అనుకున్న కంపెనీ వచ్చేవరకు మీరు మేనేజ్ చేసి మూడు కోట్ల రూపాయలు ఎక్కువ తీసుకున్న మాట వాస్తవమా, కాదా? మీరు క్లారిఫై చేయండి. ఇది అన్ని పేపర్లలోనూ వచ్చింది. ఇందులో మంత్రిగారు ఇన్‌వాల్వ్ అయ్యారని ఇది అవునో కాదో చెప్పమనండి తరువాత డిసైడ్ చేసుకుందాము.

అధ్యక్షా, మీద్వారా ఇంకొక విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టును ఎస్ఈసీ, కిర్లోస్కర్ అనే జాయింట్ వెంచర్‌కు ఇచ్చాం. అక్కడ ఒక రోడ్డుకు సంబంధించి వాళ్లతో ఒప్పందం కూడా ఉంది. ఆ రోడ్డు వాళ్లే చేయాలి. కాని అక్కడ నక్సలైట్లు ఉన్నారు మేము చేయలేమంటూ రూ. 11 కోట్ల విలువైన పనులను వాళ్లు చేయకుండా వదిలేశారు. దానికి సంబంధించి టెండర్లు పిలవమని అధికార్లు మీకు రికమెండ్ చేస్తే టెండర్లు పిలవకుండా నామినేషన్‌పై ఇచ్చిన మాట వాస్తవమా? ఇచ్చుంటే ఎందుకు ఇచ్చారు? అదేవిధంగా నాణ్యతను పరీక్షించడానికి రేడియోగ్రఫీ నూరు శాతం చేయాలి, కాని దాన్ని కూడా exempt చేసిన విషయం వాస్తవమా?

తాడిపూడి, పుష్కర్ ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్ల విషయంలో కూడా భారీ ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయి. వీటికి సంబంధించి టెండర్లు పిలిచిన తర్వాత అంచనా వ్యయాన్ని రూ.150 కోట్ల వరకు అధికంగా పెంచి ఎల్-2గా ఉండే సంస్థలకు వాటిని అప్పజెప్పారు. ఎల్-1 కింద ఎల్ అండ్ టి వస్తే, కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్‌ను చూపించి వాళ్లను పక్కన బెట్టి ఎవరైతే ఎల్-2గా ఉన్నారో వారికి అప్పజెప్పారు. ఈ రెండు టెండర్లను రద్దుచేసి మళ్లీ టెండర్లు పిలవాలని ధవళేశ్వరం ఎస్.ఇ. వెంకటేశ్వరరావు చెప్పినా మీరు వినకుండా ఆ పని చేశారు. దాని మీద రూ.150 కోట్లు అదనంగా ఖర్చు వచ్చింది. దీనికి కారణమేమిటని అడుగుతున్నాను. ఏదేమైనా అవినీతికి పాల్పడిన వాళ్లను వదిలిపెట్టే పరిస్థితే లేదు. మీరు ఎంత గట్టిగా మాట్లాడినా, మీరు కరప్ట్ కాకపోతే మిమ్ములను ప్రజలు పట్టించుకోరు, కరప్ట్ అయితే మాత్రం మీరు తప్పించుకోలేరు. ప్రజలు అంతా గమనిస్తున్నారు, మేము ప్రజల తరఫున వాచ్‌డాగ్‌లా పనిచేస్తాం. ఏ చెడ్డ పని చేసినా మేము దాన్ని ఎత్తి చూపుతాం. మీ పార్టీలోని వాళ్లందరి మీద ఆరోపణలు చేయడం లేదు. ఎవరైతే ఇలాంటి పనులు చేస్తున్నారో వాళ్ల పైన ఆరోపణలుంటాయి. వాళ్లను వదలిపెట్టే పరిస్థితే లేదు.

ఈరోజు హైకోర్టులో జడ్జిమెంటు వెలువడిన తర్వాత, తమకు సంబంధించి ఎటువంటి స్ట్రిక్చర్స్ అందులో లేవని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. దీని మీద ప్రభుత్వం, మీరు ఏమి చర్యలు తీసుకున్నా మేము అభ్యంతరం చెప్పడం లేదు, కానీ డిమాండ్ చేస్తున్నాం. మద్యం గురించి కూడా డిస్‌కస్ చేద్దాం. నెలవారీ మామూళ్లు వస్తున్నాయి. దాని మీద కూడా మాట్లాడుదాం. చాలా విషయాలున్నాయి, మంత్లీ మామూళ్లు ఎవరికి వస్తున్నాయో దాన్ని కూడా చర్చిద్దాం.

Sir, they are important observations. It was thus observed: "Subject to relaxation of essential criteria in the matter of qualification prescribed for enlisting as a pre-qualified tender was granted which should not have been done more particularly after the notification had been issued and bids had been submitted. There is no transparency in the matter and taking decision to relax the pre-qualified criteria. It was alleged that such action of the respondents in selectively granting relaxation to some of the selected agencies is not bonafide and is motivated by extraneous considerations. In any case, the petitioner's case is that the procedure adopted by the State does not satisfy the test of transparency, reasonableness and fairness. అదేవిధంగా రెండవ విషయం చూస్తే, The second respondent in his affidavit, categorically stated that only two bids satisfied all the conditions of pre-qualification.

మీ అడ్వొకేట్ జనరల్, మీ ఆఫీసర్లే చాలా స్పష్టంగా అఫిడమిట్ ఫైల్ చేశారు. The remaining did not qualify during technical evaluation. Out of the seven con-

tractors most of their registrations with State of Andhra Pradesh had expired. Requests for renewals were under process in respect of whom they have applied for registration as well as I.S.I. certificates. We are not informed whether renewal was applied for after the issue of notification notifying bids or prior to that. There is no dispute that in the matter of execution of irrigation projects of such magnitude, it is essential to maintain sanctity and integrity of process of evaluating the bids. శాంక్టిటీ గాని, ఇంటిగ్రిటీ గాని మీరు ఫాలో కాలేదని చాలా స్పష్టంగా చెప్పారు. ఈ జడ్జిమెంటు రెండవ జడ్జిమెంటు. మీ తరఫున రాలేదు, కాంట్రాక్టర్స్‌కు ఇచ్చిన జడ్జిమెంటు ఇది, ఇందులో మీకు ఎటువంటి రిలీఫ్ లేదు. మీ మీద చేసిన కామెంట్స్ గాని, స్ట్రిక్చర్స్ గాని ఎక్కడా పోలేదు.

Adherence to the instructions cannot be given a go-by. Otherwise it would amount to encouraging and providing scope for discrimination, arbitrariness and favouritism. The very purpose of prohibiting the pre-qualification in the tender notice is to ensure its enforcement lest the rule should be a casuality. There being no such power reserved to relax or waive a rule or a condition of any pre-qualification, action of respondents 1 and 2 in relaxing or waiving essential qualification is nothing but arbitrary exercise of power thereby impairing the rule of transparency, fairness and providing room for manipulation to suit the whims of State agency and choosing a bidder for awarding contract. The apex Court held that such an approach is always avoided. Even in such cases where power to relax or to waive a condition exists, the law expects that such power existing in the rules has to be strictly complied with. దీనికి ఏమంటారో ఆలోచించాలి. రోశయ్యగారు మాట్లాడుతున్నారు. చాలా క్లియర్‌గా మీకు అధికారం లేదని, మీరు ఎక్సర్‌సైజ్ చేశారని ఇవన్నీ పద్ధతి ప్రకారం చేశారని కామెంట్స్ పాస్ చేశారు. స్టేట్‌కు అధికారం లేదని స్పష్టంగా చెప్పారు. దానికి సెకండ్ జడ్జిమెంట్‌లో ఎక్కడ ఉందో చెప్పండి.

Relaxation or waiver of a rule or a condition unless so provided in the tender document by the State or its agencies in favour of one bidder would create justifiable doubt in the mind of the other bidder and would impair the rule of transparency and fairness and provide room for manipulation to suit the whims of State agencies and choosing the bidder for awarding contract. The Court also ruled that where power to relax or waive a rule or a condition exists under the rules it should be strictly in compliance with the rules. But what was expected as a matter of fair play before

taking any decision to relax in favour of any chosen one is to have made known of those who would have otherwise been interested in participation in the bidding process. ఎవరికీ చెప్పకుండా మీరే ఇవన్నీ చేసుకున్నారు. ఇది ఇంపార్టెంట్. అందరూ వినాలి. ఏమి లేవని రోశయ్యగారు అంటున్నారు. మీరు చూడాలి.

32వ పేజీ లాస్ట్ పేరా. We are of the view that the action of the respondents in waiving an essential pre-qualification condition in favour of the seven bidders qualifying them as pre-qualified tenders is patently arbitrary, irrational and discriminatory. For that reason, selection of seven bidders having been placed on the selected list of short listed pre-qualified tenders is bad in law. చట్ట ప్రకారం తప్పని చాలా స్పష్టంగా చెప్పారు. తరువాత ఇక్కడ వెరీ క్లియర్‌గా గవర్నమెంట్‌కు చాలా స్పష్టంగా చెప్పారు. "Till this process is completed we restrain the respondents 1 and 2 from going ahead in awarding any of the 51 packages aforementioned or any part thereof to any of the nine short-listed tender respondents. చాలా క్లియర్‌గా డైరెక్షన్ ఇచ్చారు. ఎవరికీ ఇవ్వవద్దని దాని తరువాత మీరు ప్రాసెస్ స్టార్ట్ చేశారు. కోర్టులో అడిగారు. ఈ మాదిరిగా వర్క్ ఇచ్చారు. ఏమి చేయాలంటే after the judgment is announced the learned counsel for the petitioner pointed that during the pendency of the writ petitions, respondents 1 and 2 have gone ahead in awarding some of the 51 packages aforementioned to some of the nine short-listed tenders. Since it was made clear that any action done during the pendency of writ petitions will be subject to the result of the writ petition, we quash and set aside anything done in pursuance to calling for tenders for awarding any of the 51 packages aforementioned or any part thereof." మీకు వచ్చింది దీని పైననే రోశయ్యగారు అర్థం చేసుకోవాలి. కాంట్రాక్టర్స్ దీనిపైన కోర్టుకు వెళ్లారు. కోర్టుకు వెళ్ళిన తరువాత, గవర్నమెంట్ ఇచ్చిన దానిని కోర్టు ఇచ్చింది చూస్తే, we may notice an important aspect. రివ్యూ పిటిషన్ నాలుగవ పేజీలో లాస్ట్ పేరా. ఇవన్నీ మీకు తెలియాలి.

మీకు రిలీఫ్ వచ్చిందని చంకలు కొట్టుకుంటున్నారు. కాని మీకు రిలీఫ్ రాలేదు. "We may notice an important aspect that it was not a petition in which rival bidder had come forward before us. The writ petition was filed only as a public interest litigation. In such public interest litigation the anxiety shown was to ensure that public money is not wasted. In case more bidders can be brought in case they are otherwise eligible and entitled to relaxation, the same be also directed to be brought in. In such a case we are of the opinion that without going into various aspects including equity etc., fur-

ther order passed is likely to be corrected. Mistake having occurred which is apparent on the face of record will have to be corrected. The error is the ultimate direction which was not the subject matter of the writ petition but was the subsequent act, subsequent to filing of writ petition. Only at the time of pronouncing the final order, additional direction was given affecting the rights of the applicants also.

Accordingly we will dispose of the application modifying the last part of the judgment. మీకు ఎక్కడా కూడా రెమిడీ ఇవ్వలేదు. Last para is very clear. Interest of the justice would be met in case the package already awarded and contract entered into will continue to hold good. But the remaining 30 packages will be awarded only after the further biddings for short listing are finalised. With the above direction, W.P.M.P. No.29234 and 29234/04 are disposed of అంటే మీరు ఇక్కడ అర్థం చేసుకోవలసింది మీరు ఎక్కడా కూడా రెమిడీ ఇవ్వలేదు. మీరు ఇంటీరియమ్ డైరెక్షన్ ఫాలో అయి ఉంటే ఈ డైరెక్షన్ వచ్చేది కాదు. ఫైనల్ జడ్జిమెంట్ వచ్చిన తరువాత చాలా కామెంట్స్ వచ్చాయి. మీరు దానిని కూడా పట్టించుకోలేదు. మీరు ఏమైనా చేసుకోండి, నాది ఏమి పోయింది అనే యాటిట్యూడ్ చూపించారు తప్ప కోర్టు ఈ విధంగా ఇన్‌స్ట్రక్షన్స్ పాస్ చేసిందనో, కామెంట్స్ చేసిందనో మీరు ఎక్కడా కూడా పట్టించుకొనే పరిస్థితిలో లేరు. ఈ రోజున ఇవన్నీ వచ్చాయి కాబట్టి మళ్లీ కొంతమంది కాంట్రాక్టర్లు వెళ్లినందువలన జడ్జిమెంట్ వాళ్లకు ఫేవరబుల్‌గా వచ్చింది. నాలుగైదు రోజుల నుండి మేము చూస్తూనే ఉన్నాము.

మీరు ఇంటీరియమ్ డైరెక్షన్ ఫాలో అయి ఉంటే ఈ డైరెక్షన్ వచ్చేది కాదు. ఫైనల్ జడ్జిమెంట్ వచ్చిన తరువాత చాలా కామెంట్స్ వచ్చాయి. మీరు దానిని కూడా పట్టించుకోలేదు. మీరు ఏమైనా చేసుకోండి, నాది ఏమి పోయింది అనే యాటిట్యూడ్ చూపించారు.

ముఖ్యమంత్రి గారు స్వీట్స్ తింటున్నారు. తిని ఆనందపడుతున్నారు. టీడీయల్‌పీలో ఫోటోలు మేము చూస్తూనే ఉన్నాము. దేనికి ఆనందమో నాకు అర్థం కాలేదు. ఇది ముఖ్యమంత్రి గారి విజయమని పేపర్లలో వేస్తున్నారు. పెద్ద గార్లెండ్ వేసి ఇది ముఖ్యమంత్రి గారి విజయమని వేస్తున్నారు. అంటే ఈ రాష్ట్రంలో 1,300 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు కట్టబెట్టడంలో మీరు విజయం సాధించారా అని అడుగుతున్నాము. మీరు కాంట్రాక్టర్ల పక్షాన ఉన్నారో, ప్రజల పక్షాన ఉన్నారో మీరు నిర్ణయించుకోవాలి. మీరు కాంట్రాక్టర్ల పక్షాన ఉంటే ప్రజలేమి చేయాలో వారు చేస్తారు. మీరు అట్లాకాకుండా ప్రజల పక్షాన ఉండాలని నేను అనుకుంటున్నాను. ప్రజల పక్షాన లేకపోతే ప్రజలు మనలను స్పేర్ చేసే పరిస్థితిలో ఉండదు. ప్రతిరోజూ మీరు ఎక్కడకు వెళితే అక్కడ ప్రజలకు మీమీద ఏదో చెప్పి, మీకు అడ్డం పడుతున్నామని మీరు అనుకుంటున్నారు. ఎప్పుడైనా ఈ ప్రాజెక్టులు కట్టొద్దు అని మేము చెప్పామా అని అడుగుతున్నాము. కనీసం

సత్యనారాయణ గారు ఒకటి, రెండు సార్లు అన్నారు. నీళ్లు లేవు, పర్మిషన్ లేదు, ప్రాజెక్టులు ఎందుకు కడుతున్నారని వారు ధైర్యంగా చెప్పారు గానీ మేము ఆ మాట కూడా చెప్పడం లేదు.

ఆ విధంగా మీరు ఆలోచిస్తే ప్రాజెక్టుల విషయంలో ఇన్ని వేల కోట్ల రూపాయలు పెట్టి కడుతున్నారంటే ఒకసారి ఆల్ పార్టీలను పిలవడానికి ఎందుకు భయమని నేను అడుగుతున్నాను. మేము సజెషన్స్ ఇస్తాము. ఒకవేళ మేము కాకపోతే సీపీఐ, సీపీ(ఐ)యం., వారిని పిలిపించి అడగవచ్చు. అక్బర్ ఉన్నారు, వారినైనా పిలిపించి అడగవచ్చు. ఎవరినీ అడగకుండా అందరూ ఆల్ పార్టీ అని అడిగితే, ఆల్ పార్టీ కూడా సుముఖంగా లేని పరిస్థితిలో ఉన్నారంటే మీరు చేసిన తప్పులు బయటపడతాయని మీరు భయపడుతున్నారా అని నేను అడుగుతున్నాను. ఈ రోజు ఇంత స్పష్టంగా హైకోర్టు జడ్జిమెంట్ వచ్చింది.

ఈ రోజున పేపర్లన్నీ కోడై కూస్తున్నాయి. నేను ఆ విషయానికి కూడా పోవడం లేదు. అందుకని నేను ఈ రోజున స్పష్టంగా అడుగుతున్నాను. ఇది చాలా క్లియర్ కట్‌గా ఎస్టాబ్లిష్ అయిన కేసు. ముఖ్యమంత్రి గారికి ఏ మాత్రం సంబంధం లేదనుకుంటే ఆయన ఇమ్మీడియట్‌గా సుప్రీంకోర్టుకు వెళ్లి, ఏవైతే ఉంటే వాటినన్నింటినీ క్యాన్సిల్ చేయించి, ఫ్రెష్ టెండర్లను పిలిచి, ఆ విధంగా లెస్ దేనికి వచ్చిందో దానికి ఆయన ఎబైడ్ అవుతారా అని నేను అడుగుతున్నాను. ఒకవేళ దానిని మీరు ఒప్పుకోకపోతే తప్పకుండా మీరు కాంట్రాక్టర్ల పక్షాన ఉన్నారు, వారికి ఫేవర్ చేస్తున్నారు. ఇది ప్రజలు భరించే స్థితిలో లేరు. ఇక్కడ ప్రజాధనం కూడా దుర్వినియోగం అవుతుంది. అందుకని మా పార్టీ తరఫున నేను చాలా స్పష్టంగా అడుగుతున్నాను.

ఐదవ పేజీలోని ఏడవ లైనులో చూస్తే.... "accordingly, we will dispose of the application modifying the last part of the judgement saying that the interest of justice would be made met in case the packages already awarded and contracts entered into will continue to hold good but the remaining 30 packages will be awarded only after the further bids for shortlisting are finalized" నేను మీకు సజెషన్ ఇస్తున్నాను. చాలా క్లియర్‌గా ఇంటీరియమ్ డైరెక్షన్ ఇచ్చారు. మీరు ఫాలో కాలేదు. జడ్జిమెంట్ ఇచ్చారు, మీరు చూశారు. రివిజన్ పిటిషన్ వచ్చింది. అందులో ఎక్కడా మీకు రిలీఫ్ రాలేదు. ఇదీ మన ప్రభుత్వానికి వచ్చిన ప్రతిష్ట అని నేను అంటున్నాను. మీరు కూడా ఆలోచించండి. సుప్రీంకోర్టుకు వెళితే ఇవి పోతాయి. మనకు న్యాయం జరుగుతుంది. 1,300 కోట్ల రూపాయలు ఆదా అవుతాయి. మీకు సిన్సియారిటీ ఉందా? మీకు చిత్తశుద్ధి ఉందా? అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రజాధనాన్ని సేవ్ చేస్తారో లేక 1,300 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు ఇస్తారో మీరే నిర్ణయించుకోండి, మా పార్టీ తరఫున మాత్రం చాలా స్పష్టంగా కోరుతున్నాము. మీరు సుప్రీంకోర్టుకు వెళితే గవర్నమెంట్ సైడ్ వస్తుంది, 1,300 కోట్ల రూపాయలు మిగులుతుంది. అది మీరు చేయవలసిందిగా మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాను. రెండవ డిమాండ్ ఏమిటంటే ఈ ఫైల్స్ ప్రాసెసింగ్‌లో చాలా గందరగోళాలు జరిగాయి. నేను చాలా ఎగ్జాంపుల్స్ చెప్పాను. కేటగిరీ 1 ఉంది, కేటగిరీ 2 ఉంది. చాలా

మ్యానిప్యులేషన్స్ జరిగాయి. ఈ మ్యానిప్యులేషన్స్‌కు ఎవరెవరు కారణమో ఇవన్నీ మనం చెప్పవలసిన అవసరముంది. ఫస్ట్ ఆఫ్ ఆల్ మీరు మా కస్టోడియన్ కాబట్టి ఆ ఫైల్స్ అన్నిటినీ మీరు తెప్పించుకోండి. మనమందరమూ కూర్చుందాము. మీరు చూపించండి, మేము చూస్తాము. మీరు ఏ విధంగా అనుకుంటే అన్ని ప్రతిపక్షాలను పిలిపించండి, ఫ్లోర్‌లీడర్స్ అందరినీ పిలిపించండి. అందరమూ కూర్చుందాము. ఫైల్స్ అన్నీ చదువుదాము. తప్పులుంటే కరెక్ట్ చేద్దాము. తప్పులు లేకుంటే మనం గవర్నమెంట్‌ను అభినందించవచ్చు. తప్పు లేదు. ఆ ఫైల్స్ అన్నీ తెప్పించమనండి. దానికి ప్రభుత్వం వారు సిద్ధముగా ఉన్నారా? తప్పనిసరిగా ఆ ఫైల్స్ అన్నీ పెట్టాలని కోరుతున్నాను.

అధ్యక్షా, చాలా వరకు అవకతవకలు జరిగాయి. ప్రాసెస్ స్టార్ట్ అయిన తరువాత వారికి అధికారం లేదు. ట్రాన్స్‌పరెన్సీ ఉండాలి, అందరికీ ఈక్వల్ ఆపర్చ్యునిటీస్ ఉండాలి. ఎవరు చెప్పారో ఏమో కాని మొత్తం టెండర్లు మార్చారు, రెండు విషయాలలో మార్చారు. అలాంటిని అన్ని బయట పడాలంటే, సి.బి.ఐ.వి ఎంక్వయిరీ వేయించండి, వాస్తవాలు బయటకు వస్తాయి. నాల్గవ డిమాండ్ ఏమిటంటే, ఇండిపెండెంట్ హై పవర్ టెక్నికల్ కమిటీ కావాలి. ఈనాడు వర్క్ లిస్ట్ చేశారు, దాని మీద వారికి ఐడియా లేదు, ఏవిధంగా చేయాలో అర్థం కానటువంటి పరిస్థితి ఉంది. పదమూడు వందల కోట్ల రూపాయలు వాళ్లు, వర్క్‌కి ఎస్టిమేషన్ వేశారు, ఇండిపెండెంట్ హై పవర్ టెక్నికల్ కమిటీ వేస్తే, అన్నీ బయటకు వస్తాయి. తప్పకుండా ఈ విషయాలపై మీరు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. వారి సిన్సియారిటీని, నీతి నిజాయితీని ప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి గారి మీద పడిన అపవాదు పోవాలంటే మేము పెట్టిన డిమాండ్స్‌ని ఫుల్‌ఫిల్ చేయమనండి. ఆ విధంగా చేస్తే, ప్రజానీకంలో ఉన్న డౌట్స్ తొలగిపోతాయి. మేము వారు చేస్తున్న కుంభకోణాలకు అడ్డువస్తున్నాం తప్ప వారు కట్టే ప్రాజెక్టులకు అడ్డురావడం లేదు. వారు, రాష్ట్ర ప్రజాధనాన్ని మొత్తం లూఠీ చేస్తున్నారు, దానికి అడ్డుపడుతున్నాం తప్ప, వారు చేసే మంచి పనులకు కాదు. వాళ్లు ఈ నాలుగు డిమాండ్లను ఒప్పుకొని నీతి నిజాయితీని ప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మరొక్కసారి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఆత్మహత్యలు చేసుకున్న వ్యక్తుల కుటుంబాలకు పరామర్శ

చేనేత కార్మికుల సంక్షేమం-ఆత్మహత్యలు

లఘుచర్చ

09 మార్చి, 2005

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీ ద్వారా మినిష్టరు గారిని అడుగుతున్నదేమిటంటే, సమస్య చాలా తీవ్రంగా ఉంది. ఇప్పటికే 249 మంది చేనేత కార్మికులు ఆకలి చావులతో చనిపోయారు. ముఖ్యంగా కరీంనగర్‌లో 63 మంది, మెదక్‌లో 62 మంది, వరంగల్‌లో 25 మంది, అనంతపురంలో 14 మంది, ప్రకాశం జిల్లాలో 10 మంది ఈ విధంగా 249 మంది చనిపోయిన మాట వాస్తవమేనా? అది మీ దృష్టికి వచ్చిందా?

రైతు ఆత్మహత్య చేసుకుంటే లక్షన్నర రూపాయలు రాష్ట్రప్రభుత్వం, యాభై వేలు కేంద్రప్రభుత్వం ఇస్తున్నారు. అంతకంటే దారుణంగా ఆకలిచావులతో చనిపోయారు. ఇది చాలా బాధాకరం. అలాంటి వారికి కూడా ఈ పథకం వర్తింపచేస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అదేవిధంగా జనతా చీరలు, ధోవతుల పథకాన్ని పునరుద్ధరిస్తామని ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చాలా స్పష్టంగా చెప్పారు, అదే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థల అవసరాల కోసం ప్రాథమిక సంఘాల నుండి స్వయం సహాయక సంఘాల నుండి వస్త్రాలు కొనుగోలు చేస్తామని చెప్పారు, అది ఇంప్లిమెంట్ చేస్తున్నారా? వలస పోయిన చేనేత కార్మికులందరినీ పిలిపించి వారికి ఉపాధి

కల్పిస్తామన్నారు, ఉండే వాళ్లకే ఉపాధి లేదు, దీనికి ఏవిధంగా చేస్తారో చెప్పాలని కోరుతున్నాం. అదే విధంగా సబ్సిడీ రేటు ఇస్తామన్నారు, ఇంకా ఆప్కో షాప్స్ పెడతామన్నారు, ఇవన్నీ ఏవిధంగా చేస్తారు? వారికి పది కోట్లు రిలీజ్ చేశామని చెప్పారు, ఇంకా చేరలేదు, వాళ్లకిచ్చిన డబ్బులనే అడ్జెస్ట్ చేసుకోమంటున్నారు, దాని వల్ల కొనుగోళ్లు నిలిచిపోయాయి. ఆ పది కోట్ల రూపాయలు రిలీజ్ చేశారా? రిలీజ్ చేస్తే ఎప్పుడు రిలీజ్ చేశారో చెప్పాలి. జి.ఒ. కాదు, డబ్బులు రిలీజ్ చెయ్యాలని మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా ఈనాడు చేనేత మగ్గాలు చాలా తగ్గిపోయాయి, దీనిపై చర్య తీసుకొని, ఎవరికైతే ఉపాధి అవకాశాలు కావాలో వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. అదే విధంగా వైట్ రేషన్ కార్డ్స్ లేకుండా అవస్థ పడుతున్నారు, వారికి కార్డ్స్ ఇవ్వడం, బియ్యం ఇవ్వడం వంటివి చేస్తే బాగుంటుంది. ఆకలిచావులను అరికట్టడం కోసం ఏ చర్యలు తీసుకుంటున్నారో మంత్రి గారు చెప్పాలి. ముప్పై కోట్ల రూపాయల స్టాక్ ఉందని చెప్పారు. ఒక్క సహకార సంఘాలు కాకుండా సహకారేతర సంఘాలున్నాయి. అందులో కూడా చాలా స్టాక్ ఉంది. దాని పైన ఏ నిర్ణయం తీసుకుంటున్నారో చెప్పాలి. ఫైనల్‌గా, ఈ స్టాక్స్ పోవాలంటే కనీసం 20 శాతం సబ్సిడీ ఇవ్వాలని, ఇచ్చి కొనుగోలు చెయ్యాలని ఆ విధంగా చెయ్యకపోతే స్టాక్ అమ్ముడుపోయే పరిస్థితి లేదని, ఆ విధంగా చెయ్యాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది. ఆ తీవ్రత ఏ విధంగా ఉందో నేను మంత్రి గారికి చాలా సార్లు చెప్పారు. ఎన్ని సార్లు చెప్పినా, మంత్రి గారైతే ఆశాజనకంగా రిప్లై ఇవ్వలేదు. ముఖ్యమంత్రి గారు పోచంపల్లిలో ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ఎలక్షన్స్ కంటే ముందు ప్రకటించారు. ఆ విధంగా ఇవన్నీ చెప్పిన తరువాత నేచురల్ డెత్స్ గురించి మాట్లాడుతున్నారు. మీ డిపార్ట్‌మెంట్ సహజ మరణాలు రికార్డ్స్ చేస్తున్నారు కానీ ఆకలి చావులు, ఆత్మహత్యలు రికార్డ్ చెయ్యడం లేదు. 249 మంది ఆకలి చావులతో ఆత్మహత్యలు చేసుకున్నారు.

నా దగ్గర డేటా ఉంది. ఆ డేటా మీకు పంపిస్తాను. అందుకని ఈ 249 మందికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని డిమాండ్ చేశాము. కేంద్రం ఇచ్చే రూ.50 వేలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1.50 లక్ష రెండూ కలిపి రూ.2.00 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని మేము కోరిన దానికి మీరు ఇవ్వకుండా పోయిన దానికి నిరసనగా మేము వాకౌట్ చేయదలచుకున్నాము. అదే మాదిరిగా మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో చేనేత చీరలు, ధోవతులు పబ్లిక్ రంగ సంస్థలతో కూడా కొనిపిస్తాము అని చెప్పారు. ఇంతవరకూ వారు వీటిని కొనే పరిస్థితులలో లేరు. దానికి నిరసన తెలియజేస్తున్నాము. బడ్జెట్‌లో రూ.76 కోట్లు పెట్టారు. ఎన్నికలలో రూ.300 కోట్లు పెడతాము అన్నారు. చేనేత సహకార రంగం కాకుండా సహకారేతర సంఘాలలో ఎక్కువ స్టాక్ ఉంది. వారి నుంచి కొనడం లేదు. దీని వల్ల సమస్య ఇంకా జటిలం అవుతోంది. దానికి నిరసన తెలియజేస్తున్నాము. 20 శాతం రిబేటు కూడా ఇవ్వడం లేదు. దానికి నిరసన తెలియజేస్తున్నాము. మీరు ఇచ్చే పెన్షన్ సరిపోవడం లేదు. రూ.225 లు ఇస్తామన్నారు. అది ఇవ్వమని డిమాండ్ చేస్తున్నాము. మీరు ఇవ్వనంటున్నారు. దానికి నిరసన తెలియజేస్తున్నాము.

రాజోలి బండ ప్రాజెక్టు

రాజోలి బండ మళ్లింపు పథకం ఉన్న ప్రదేశంలో మినీ జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు అక్రమ నిర్మాణం

లఘు చర్చ

10 మార్చి, 2005

అధ్యక్షా, ఈ ప్రాజెక్టు ఈ రోజుది కాదు. ఇండిపెండెన్స్ కంటే ముందు ఆ రోజు నిజాం కట్టినటువంటిది ఈ ఆర్.డి.ఎస్. అదే విధంగా 45 వేల .....

(అంతరాయం)

I am talking about RDS only. వారు ఆరోపణలు చాలా చేశారు. దాని గురించి మాట్లాడడం లేదు. ఈ హౌస్‌లో వారికి ఆరోపణలు చెయ్యడం అలవాటైపోయింది. ప్రజా సమస్యలు ఏవైనా వస్తే ఎదురుదాడి చెయ్యడం. ఎదురుదాడి చేస్తే ప్రజలు వాళ్లని అభినందిస్తారని అనుకుంటున్నారు. ప్రతి విషయంలోకూడా మీరు చూస్తూనే ఉన్నారు. ఈనాడు ఆర్.డి.ఎస్. విషయం మీ దృష్టికి తీసుకొస్తే వారు మా మీద ఆరోపణలు, బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు. అయినా మేము బాధ పడడం లేదు. ఎంత బురద జల్లినా మేము ప్రజల కోసమే మాట్లాడుతున్నాము. వాళ్ళు అరచినా నేను బాధ పడను.

అధ్యక్షా, ఈ విషయంలో, ఈ హౌస్‌లో అందరూ అన్ రీజనబుల్‌గా ఉంటారని నేను అనుకోవడం లేదు. ఆర్‌డీఎస్ విషయంలో చాలా సంవత్సరాలుగా ఆందోళన జరిగింది. 87 వేల ఎకరాలలో పూర్తిగా ఆయకట్టుకు నీళ్లు రాలేదు. ఆర్‌డీఎస్ ఆనకట్ట దగ్గర కొన్ని స్లూయిస్ ఉన్నాయని, ఈ హౌస్‌లో, బయట ఆందోళన జరిగిన మాట వాస్తవం. అలాంటప్పుడు 100 యార్డ్స్‌లో ఈనాడు పవర్ ప్రాజెక్టు కడుతున్నారు, పైన కంపేర్ చేస్తున్నారు. పైన కూడా తెలిస్తే మనం అపోజ్ చెయ్యాలి. మన హక్కులను మనం కాపాడాలి. 100 యార్డ్స్‌లో చూస్తే 850 క్యూసెక్కుల నీరు ఆర్‌డీఎస్‌లో ఫ్లో కావాలి మొత్తం ఆయకట్టు కావాలంటే. 850 క్యూసెక్కులు 143 కి.మీ పోవాలి. ఈరోజు 100 యార్డ్స్‌లో సుమారు నలభై అడుగుల డీప్ పెట్టి మొత్తం 1,083 హైట్ లెవల్ పెట్టి.. 1,089 హైట్ ఉంటే తప్ప 850 క్యూసెక్కుల నీళ్లు పోయే పరిస్థితి లేదు. అలాంటప్పుడు ఒక్క చుక్క కూడా ఆర్‌డీఎస్‌కి రాదు. ఆర్‌డీఎస్‌కి పోయే నీళ్లు కూడా రివర్స్ ఫ్లో వచ్చి మొత్తం ఈ పవర్ ప్రాజెక్ట్ మీద పడే పరిస్థితి వస్తుంది. ఆ విషయం ఆలోచించకుండా ఎంతసేపూ వ్యాపారం చేసుకోకూడదా అంటారు. ఆ విషయం ఇక్కడ నేను మాట్లాడడం లేదు. వాళ్లని వ్యాపారం చేసుకోమనండి. ఆర్‌డీఎస్ రైతులు ఎన్నో సంవత్సరాల నుండి బాధ పడుతున్నారు. ఈనాడు లింక్ కెనాల్ తీసుకొచ్చి ముప్పై వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చాము. దీని వల్ల యాభై వేల ఎకరాలకు నీళు ఇవ్వాలి. ఎట్టి పరిస్థితులలో అయినా ఇది వస్తే ఒక్క ఎకరాకు కూడా నీళ్లు రావు. అదే మా ఆవేదన. అది మేము చెబుతుంటే వినే పరిస్థితిలో లేరు. మంత్రి గారు సమాధానం చెప్పారు. 850 క్యూసెక్కుల సాగునీటి కాలువకు గాను 4,765 క్యూసెక్కుల మేరకు...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు మినిస్టర్ గారిని క్లారిఫై చెయ్యనివ్వండి. మినిస్టర్ గారు క్లారిఫై చేసిన తరువాత మీరు అడగండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీరు అర్థం చేసుకోవాలి. రోశయ్య గారు చెప్పిన దానికి నేను చెబుతున్నాను. సబ్జెక్టును డీవియేట్ చెయ్యాలని ప్రయత్నం చేస్తున్నారు. రోశయ్య గారు, మా మంత్రి గారు వేరే సమాధానం చెబుతున్నారు, మా మెంబర్ వేరే చెబుతున్నారని అంటున్నారు. అంటే వారి ఉద్దేశ్యం, వారి పార్టీ వ్యూ ఒకటి, మంత్రి గారి వ్యూ ఒకటి. ఇద్దరికీ ఒక వ్యూ లేదు. ఒకసారి రికార్డ్స్ చూడండి. ముద్దుకృష్ణమ నాయుడు గారు ఏమి మాట్లాడారు, మంత్రి గారు ఏమి సమాధానమిచ్చారో ఒకసారి చూడండి. రెండింటికి సంబంధం లేదు. నేను అందుకే ముఖ్యమంత్రి గారిని స్పష్టంగా అడుగుతున్నాను. ఆర్‌డీఎస్ నీళ్లు ఇవ్వాలని అనుకుంటున్నారా? ఈ పవర్ ప్రాజెక్టు ద్వారా నష్టం ఉంటుందా? కర్ణాటక గవర్నమెంట్ మిమ్మల్ని అడిగి చేశారా? మీకు ఈ ఇన్‌ఫర్మేషన్ వచ్చిందా? ఇన్‌ఫర్మేషన్ వచ్చినప్పుడు మీరు ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ముఖ్యమంత్రి గారి తోడల్లుడు ఈ ప్రాజెక్టు కట్టారని కాదు, కట్టుకోకూడదనే పరిస్థితి వస్తే ఇది చాలా దారుణమని మనవి చేస్తున్నాను. రోశయ్య గారు! మీరు వ్యాపారం చేసుకోండి. ఈ ప్రాంత ప్రజలని దెబ్బతీసే పరిస్థితి తేవొద్దని మిమ్మల్నందరినీ కోరుతున్నాను.

రాజోలి బండ మళ్లింపు పథకం ఉన్న ప్రదేశంలో జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు అక్రమ నిర్మాణం

(స్పీకర్ గారు అధ్యక్ష స్థానం వహించారు.) - లఘు చర్చ (కొనసాగింపు)

11 మార్చి, 2005

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇదేహౌస్‌లో ఆర్‌డీఎస్ ఇష్యూ వచ్చినపుడు నామీద, జనార్దన రెడ్డిగారి మీద ఏదోవిధంగా ఆరోపణలు చేస్తూ, ఎదురుదాడి చేశారు. అప్పుడు కూడా నేను చెప్పాను. మీరు ఎదురుదాడి చేస్తే మళ్లీ చేయాల్సిన అవసరం లేదు ఆర్‌డీఎస్‌ను పక్కదారి పట్టించడం కోసం కావాలని ఎదురుదాడి చేస్తున్నారు అని చెప్పాము. ఈ రోజు రికార్డులు వైరిపై చేసి రూలింగ్ ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారు లేచారు ఏమి మాట్లాడారు. ఒక తోడల్లుడు ఆ ప్రాజెక్టు తీసుకున్నారు అనిచెప్పే విషయం తప్ప ఆరోపణలు ఏమీ చేయలేదు. ఎక్కడనుండి స్టార్ట్ చేశారు? ఏమి మాట్లాడుతున్నారు? ఆయన కుటుంబం గురించి, రాజకీయ హత్యల గురించి, గత చరిత్ర గురించి, ఆయన చరిత్ర గురించి చెబుతున్నారు. ఈ విధంగా మీరు ఫ్రీగా ఇస్తారా? అదే విధంగా ఎవరు ఏదన్నా మాట్లాడవచ్చు, ముఖ్యమంత్రిగారే ఆదర్శం, మీరు మాట్లాడేది మీరు మాట్లాడవచ్చు, వారు మాట్లాడేది వారు మాట్లాడవచ్చు, అపోజిషన్ పార్టీ మాట్లాడండి అంటే ఎవరికీ బాధ లేదు. దీనిపై ఒక రూలింగ్ ఇవ్వండి, ముఖ్యమంత్రిగారికి ఒక రూలింగ్, మాకు ఒక రూలింగ్ అని మీరు ఒక రూలింగ్ ఇవ్వండి. ఆ తరువాత ఆర్‌డీఎస్‌పై ఒక రూలింగ్ కన్‌సైన్ చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుంది. తప్పించుకోవాలని ఆర్‌డీఎస్ తప్పించి మిగిలినవి మాట్లాడడం మంచిది కాదు. ముఖ్యమంత్రిగారు ఇక్కడ మాట్లాడినదానిపై మీరు ఒక రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

Thank you sir. అదేవిధంగా కమిటీ వేశామని అన్నారు. కమిటీ అవసరంలేదని మా పార్టీ అభిప్రాయం. ఎందుకంటే అక్కడి ఇ.ఇ. పర్సనల్‌గా వెళ్లి స్పాట్ మొత్తం చూసిన తరువాత చాలా క్లియర్‌గా నష్టం ఏవిధంగా వస్తుందో తెలియచేస్తూ ఒక లెటర్ పంపించారు. 06-01-05 నాడు పంపించిన లెటర్ మంత్రిగారివద్ద ఉన్నది. అందులో డీటెయిల్స్ ఉన్నాయి. ఆయన చెప్పినదాంట్లో, The scheme is meant to draw water during floods above 1090.5 feet. But the bed level of the open channel is proposed at 330.08. Hence, there is every likelihood of flowing 4,765 cusecs into the open channel, leaving less scope to draw 850 cusecs into R.D.S. Canal. As such,

the bed level of the project has to be modified suitably before escavation.

At the site of the work, flood flow has been extended into the river bed with huge quantity of escavating scrap consisting of big boulders, due to which supply of water to R.D.S. Head Regulator gets badly affected. Unless the entire obstruction with huge boulders is removed from the site the supply of water will badly affect the scheme. The construction drawings for the mini hydel scheme are not approved by the Technical Officers of the Government of Karnataka. A private company is executing the works as per the drawings prepared by the consultants' viz., Renewal Energy Constructions Private Limited.

అంటే ఇతను రాసిన లెటర్లో కర్ణాటక గవర్నమెంట్ అప్రూవ్ చేయలేదు, ప్రైవేట్ పార్టీ వారు అప్రూవ్ చేశారని, అదే మాదిరిగా ప్రైవేట్ పార్టీ వారు ఆ ప్రాజెక్టు కడుతున్నారని చాలా స్పష్టంగాచెప్పడం జరిగింది. దీనిని బేస్ చేసుకొని ఎస్ఈ కర్ణాటక గవర్నమెంటుకు లెటర్ రాయడం జరిగింది. కాబట్టి దయచేసి ఇష్యూను డైవర్ట్ చేయకుండా ఆలోచించమని కోరుతున్నాను. In this connection.. ఇది very important. అధ్యక్షా. "It is observed that though the RDS Project is inter-state Project, no concurrence of the Government of Andhra Pradesh was obtained for the newly proposed hydel scheme being taken up in the vicinity of RDS anicut side. The scheme is meant to draw water during flood above 332.28 and the bed level of open channel has been proposed at 330.8. The FSL of RDS canal Head Regulator is 331.92. Hence, there is every likelihood of flowing 4,765 cusecs in the open channel leaving less scope to draw 850 cusecs into RDS Canal....."

అధ్యక్షా, నేను ఒకటే మిమ్మల్ని అడిగేది. నేను రెండు లెటర్స్ చదివి వినిపించాను. ఈ లెటర్స్లో రాసిన వాటిని కూడా Copy to the Engineer-in-Chief, Irrigation, Hyderabad for favour of kind information and taking further action in the matter with reference to memo so and so dated 7.2.05. Copy to the Engineer-in-Chief, Tungabhadra Project, Central Zone, Muneerabad, Karnataka for information and necessary action. Copy forwarded to the EE, RDS...

అధ్యక్షా, నేను మిమ్మల్ని కోరేది ఏమిటంటే ముఖ్యమంత్రి గారు చాలా విషయాలు అన్ రిలేటెడ్ మాట్లాడారు. వన్ అవర్ చెప్పారు. నేను ఆ ఇష్యూలోకి పోవడం లేదు. ఎక్స్పర్ట్ కమిటీ అవసరం లేదని చెబుతున్నాను.

అధ్యక్షా రెండు నిమిషాలైనా వినే ఓపిక లేకపోతే ఎట్లా అండీ? మేము వన్ అవర్ విన్నామండీ. అధ్యక్షా, చాలా స్పష్టంగా అక్కడ ఈఈ కాని ఎస్ఈ కానీ చాలా స్పష్టంగా కర్ణాటక

గవర్నమెంటుకు రాశారు. దానిపైన మళ్లీ కొత్తగా ఎక్స్‌పర్ట్ కమిటీ అవసరం లేదు, దాని వల్ల అనవసర కాలయాపన తప్ప జరిగే ప్రయోజనం లేదని తెలియజేస్తున్నాను. ఈ రోజు మంత్రి గారు లెటర్ రాశారు. దానిపైన కర్ణాటక గవర్నమెంట్ రిప్లై ఇచ్చింది. ఆ రిప్లై మీరు చూశారు. అందులో చాలా స్పష్టంగా చెబుతూ ఈ ప్రభుత్వం మళ్లీ ఫాలో అప్ చేయలేదు కాబట్టి దాని పైన యాక్షన్ తీసుకోలేమని చెప్పారు. ఇవన్నీ చూస్తూ ఈ రోజు ఈ హౌస్‌లో మాట్లాడితే, ఎదురుదాడికి దిగడం వారికి బాగా అలవాటైంది. మెంబర్స్ ఎదురు దాడికి దిగితే ఫరవాలేదు. కానీ, మంత్రులు కూడా ఎదురుదాడికి దిగే పరిస్థితికి వచ్చారు. కడకు ముఖ్యమంత్రి గారు కూడా ఎదురుదాడి చేస్తున్నారు. అయితే, బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం మంచిది కాదు. ఈ విషయం ఇప్పటికైనా గుర్తించవలసిన అవసరముంది. మేము ప్రజా సమస్యలపైన స్పందించి మాట్లాడుతుంటే దానిపైన ఎదురు దాడి చేస్తున్నారు. మేము ఆరోపణలు చేసిన తరువాత ఏదో మా మీద బురద చల్లాలని, ఎదురుదాడి చేస్తే భయపడతామని అనుకుంటున్నారు. మేము ప్రజా సమస్యలపైన స్పందించి మాట్లాడుతున్నాము.

ఈ విషయంలో ఎక్స్‌పర్ట్ కమిటీ అవసరం లేదు. అదేవిధంగా ఈ ఆర్‌డీఎస్ ఏదైతే ఉందో దాని కింద నిర్మాణవ-హౌతున్న ఈ హైడల్ ప్రాజెక్టు పూర్తయితే ఒక్క డ్రాప్ ఆఫ్ వాటర్ కూడా ఆ ఆయకట్టు రైతులకు ఉపయోగపడే పరిస్థితి ఉండదు కాబట్టి ఈ విషయంలో మాపార్టీ తరఫున సహకరిస్తాము. ముఖ్యమంత్రి గారు వ్యాపారం చేసుకుంటానంటే మేము మాట్లాడేవాళ్లం కాదు. ఆయన తోడల్లుడు వ్యాపారం చేసుకుంటున్నారన్నది వాస్తవం. కాని ఈ విషయం కూడా వారు చెప్పడం లేదు. అందువల్ల ఈ విషయంలో మీ నిజాయితీ నిరూపించుకోవలసిన అవసరముంది. ఈ విషయంలో కర్ణాటక గవర్నమెంటుపైన ఒత్తిడి తెద్దాం. అవసరమైతే కేంద్రంపై కూడా ఒత్తిడి తెద్దాం. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఆర్‌డీఎస్ విషయంలో మన రైతుల హక్కులను కాపాడుదాం. ఆ విధంగా మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుందాం. కర్ణాటక రాష్ట్రం చేస్తున్న పని తప్పు. ఈ రాష్ట్రం యావత్తు దీనిని ఖండించవలసిన అవసరముంది. ఇందులో ముఖ్యమంత్రి గారి బంధువు ఇన్‌వాల్వ్ అయ్యారు కాబట్టి దీనికెంతో గ్రావిటీ ఉంటుంది. అందువల్ల ఈ ప్రాజెక్టును ప్రభుత్వం క్యాన్సిల్ చేయాలని కోరుతున్నాను. అందరం కలిసి దీనిని క్యాన్సిల్ చేయించవలసిన అవసరముంది. కాబట్టి ఈ ప్రాజెక్టును క్యాన్సిల్ చేయించడానికి అందరూ సహకరించాలని ఆర్‌డీఎస్ క్రింద మన రైతుల హక్కులను కాపాడడంలో సహకరించాలని ఈ విషయంలో ప్రభుత్వం కూడా సహకరించాలని డిమాండ్ చేస్తున్నాను.

ఈ రోజు మంత్రి గారు లెటర్ రాశారు. దానిపైన కర్ణాటక గవర్నమెంట్ రిప్లై ఇచ్చింది. ఆ రిప్లై మీరు చూశారు. అందులో చాలా స్పష్టంగా చెబుతూ ఈ ప్రభుత్వం మళ్లీ ఫాలో అప్ చేయలేదు కాబట్టి దాని పైన యాక్షన్ తీసుకోలేమని చెప్పారు.

610 జి.వో. అమలు

304వ నియమము కింద ప్రస్తావించబడిన అంశము

28 మార్చి, 2005

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, చంద్రశేఖర్‌రావు గారు మాట్లాడుతూ జై ఆంధ్ర ఉద్యమంలో నా మీద కేసు పెట్టారని అన్నారు. ఇదే మాదిరిగా ఒక స్టేట్‌మెంట్ వస్తే ఆయన ఒక ఎక్స్‌టెంట్ ముందుకు వెళ్లి నా మీద ఒక పోలీసు కేసు ఉందని అంటే.. నేను ఛాలెంజ్ చేస్తూ ప్రూవ్ చేయమని అన్నాను. 1970లో జై ఆంధ్ర మూమెంట్ ఉంది. నా విషయం రామకృష్ణుడుగారు మాట్లాడుతుంటే, వాస్తవం తెలియదని, నేను లోపలి నుండి బయటకి వచ్చి క్లారిఫై చేశాను. టీఆర్ఎస్ వారికి సభ్యత ఉండాలి. నేరుగా నేనే క్లారిఫై చేసిన తరువాత ఇదంతా ఏమిటి? 1970 సాక్ష్యాధారాలు ఉంటే రావాలి. కానీ ఎర్రన్నాయుడు మా పార్టీ లీడరు కావచ్చు. కానీ నేను ఉన్నప్పుడు ఏమి చేసింది ఆయనకు తెలియదు కదా. అది వెరిఫై చేయకుండా మాట్లాడడం మంచిది కాదు. వాటిపై క్లారిఫికేషన్ కూడా ఇచ్చాను. ఇప్పుడే చెప్పాను. మరలా ఛాలెంజ్ చేస్తున్నాను. మీ దగ్గర, మీ నాయకుడు చెప్పిన దానిలో ఎవిడెన్సు ఉందని అన్నారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. జై ఆంధ్రలో నన్ను అరెస్టు చేశారని అన్నారు.

మీ దగ్గర సాక్ష్యాధారాలుంటే వచ్చి మాట్లాడండి తప్ప ఊరికే అనవసరంగా మాట్లాడి సమయం వేస్ట్ చేయవద్దని హితవు చెబుతున్నాను. ఇది వాస్తవం కాదు. ఇంకొక విషయం, ఈ హౌస్‌లో చూస్తున్నాము. ఒక ఆనవాయితీ అయిపోయింది. లెజిస్లేటివ్ మినిస్టరుగారు ఉన్నారు. నాలుగవ రోజు 610 జి.ఒ. గురించి చర్చిస్తున్నాము. మేమందరం సహకరిస్తున్నాము. మేమందరం 610 జి.ఒ. ఇంప్లిమెంట్ చేయాలని చెప్పాము. చెప్పిన తరువాత ఆ సమస్యనే తీసుకుంటూ ప్రతిరోజూ ఇదే సమస్య తీసుకొని ముందుకు పోవడం కరెక్ట్ కాదు. ఒక్కో సభ్యునికి ఒక గంట సమయం ఇస్తున్నారు. 304 స్పిరిట్ తీసివేసే విధంగా చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం చేయాలి. ఇప్పుడే నర్సింహయ్యగారు కూడా చెప్పారు. ఆర్టిజాన్స్ ఇష్యూ ఉంది. ఎక్సైజ్ మీద స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. టెండర్సు ఇష్యూ ఉంది. దయచేసి వైండప్ చేసి మరల మ. 1.30కి అడ్జర్న్ చేయకుండా కొనసాగించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ ఇష్యూలో రోశయ్యగారు నా దగ్గరకు వచ్చినప్పుడు చాలా క్లియర్‌గా చెప్పాము. ఇది ఒక సున్నితమైన విషయం ఎవరికి కూడా అనుమానం లేకుండా చేయవలసిన అవసరం

ఉన్నది. అయితే ఇనిషియేట్ తీసుకున్నామని చెప్పి వారు చెప్పారు. చరిత్ర కూడా మనం ఒకసారి చూస్తే ఎట్లా వచ్చింది అంటే 1973లో సిక్స్ పాయింట్ ఫార్ములా రావడం జరిగింది. 1975లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రావడం జరిగింది. 1986లో ఇవి అన్నీ ఇంప్లిమెంటు కాలేదు. ట్రూస్పింట్‌తో కంటే మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 610 జీ.ఒ. ఇవ్వడం జరిగింది. తరువాత 1989-94 మళ్లీ కాంగ్రెస్ గవర్నమెంటు ఉండడం, 1994 తరువాత తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఇవి అన్ని ఒక క్రానిలాజికల్‌గా జరిగాయి. తరువాత 610 జీఓ సరిగా అమలు జరగలేదు. వాటిని మళ్లీ రైజ్ చేసినప్పుడు హౌస్ కమిటీ, గిర్‌గ్లానీ కమిషన్ వేయడం జరిగింది.

ఈ రోజు చాలా మంది సభలో ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. కొంతమంది చాలా స్పష్టంగా కూడా చెప్పారు. ఇవి అన్ని కూడా ఇంప్లిమెంటు చేయాలి, తెలుగుదేశం పార్టీకూడా పూర్తిగా సహకరిస్తుంది. ఇవి అన్ని కూడా ఒకసారి ఆలోచిస్తే కాంగ్రెస్ పార్టీ, టీఆర్ఎస్ ఒక కొలిషన్ గవర్నమెంటుగా ఇక్కడ ఉంటారు. కేంద్రంలో కూడా ఒక కొలిషన్ గవర్నమెంటుగా ఉన్నారు. ఏడుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీ వేసుకున్నారు. మీలో మీరు ఒక అవగాహనకు రావలసిన అవసరం ఉంది. ఎందుకంటే అధికార యంత్రాంగం మీ దగ్గర పనిచేస్తున్నారు. ఇంతవరకు ఇచ్చిన రిపోర్ట్ను మీ దగ్గర ఉన్నాయి అన్నీ రిపోర్ట్ను తీసుకొని సిక్స్ పాయింట్ ఫార్ములా ఎట్లా ఉన్నది? ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో ఏమి ఉన్నది? 610 జీఓ ఎందుకు ఇచ్చారు? స్పిరిట్ ఏమిటి? ఎక్కడెక్కడ వైలేషన్సు జరిగాయి? వైలేషన్ జరిగిన తరువాత మీలో స్పష్టమైన ఒక అవగాహనకు వచ్చి ఏ ప్రాంతం వారికి కూడా ఏ జోన్‌లో కూడా ఎవరికి కూడా అపోహలు లేకుండా తేవలసిన బాధ్యత మీ పైన ఉన్నది. అలాంటి విషయాలలో ఆల్ పార్టీ మీటింగ్ పెట్టినప్పుడు మీరు ఒక మెకానిజం ఎస్టాబ్లిష్ చేసుకోవడం అవసరం. ఇప్పుడే సత్యనారాయణరెడ్డి గారు చెబితే ఒకటి అన్నారు ఆల్ పార్టీ మీటింగ్ కాదు, మళ్లీ డిఫరెన్సు ఆఫ్ ఒపీనియన్సు చెబుతారు, మేము చాలా సీరియస్‌గా ఆలోచిస్తున్నామని మీరు చెబుతున్నారు. మీరు ఆలోచించిన తరువాత ఎలాంటి మెకానిజాన్ని ఎస్టాబ్లిష్ చేస్తారు? మీరు మెకానిజం ఎస్టాబ్లిష్ చేసిన పోస్టులు అన్ని కూడా మీరు తీసుకొని ఎవరికీ అనుమానం లేకుండా 610 జీఓను చిత్తశుద్ధితో అమలు చేయవలసిన అవసరం ఉన్నది. గతంలో వైలేషన్స్ అన్నీ కరెక్టు చేయవలసిన అవసరం ఉన్నది.

మీరు మాట్లాడితే ఇంతకుమునుపు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏమి జరగలేదు అన్నట్లు మాట్లాడుతున్నారు అది వాస్తవం కాదు. నా దగ్గరకు టీచర్సు విషయం వచ్చింది. 80:20 ఉన్నప్పుడు టీచర్సు అందరికీ పే స్కేల్స్ పెరిగాయి. పే స్కేల్స్ పెరిగితే ఆటోమ్యాటిక్‌గా 70:30 రేషియోకి వచ్చినప్పుడు నా నోటిస్‌కి వస్తే టీచర్సు రిక్రూట్‌మెంటు అయినప్పుడు ఒకసారి ప్రెసిడెంటు దగ్గరకు కూడా పంపించారు. మళ్లీ దీనిని 80:20 క్యాటగిరీలో రిక్రూట్‌మెంటు చేశాము. ఆ విధంగా నాన్ లోకల్ అయితే 30 శాతం కరక్టు కాదు, స్థానికులు రావాలనే ఉద్దేశ్యంతో 70:30 నుంచి 80:20 మనం పెట్టి చేశాము, దానివల్ల అన్ని జిల్లాలో అన్ని జోన్‌ల్లో కొంత న్యాయం జరిగే పరిస్థితి వచ్చింది. రంగారెడ్డి జిల్లాలో నిన్న కూడా దేవేందర్ గౌడ్ చెప్పారు. ఎన్.టి.రామారావుగారు ఉన్నపుడు చాలామంది డిప్యుటేషన్ మీద వచ్చారు. ఇప్పుడుకూడా మీరు అన్నారు ఇంటర్నల్ జోనల్

ట్రాన్స్‌ఫర్లు చేశారని అక్కడనే మీరు కేర్‌ఫుల్‌గా ఉండవలసిన అవసరం ఉన్నది. ఆ రోజు చాలా మంది ఆంధ్ర నుంచి ఇక్కడకు రావడం, రాయలసీమ నుంచి రావడం, అందరు కూడా హైద్రాబాద్ సరౌండింగ్స్, హైద్రాబాద్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు. వైఫ్ అండ్ హజ్‌బెండ్ కానీ ఇలాంటివి చాలా ఉన్నాయనే ఉద్దేశ్యంతో డిలిబ్రేట్‌గా ఆ రోజు బ్యాన్ పెట్టాము. దానికి ఒక ఇది ఉంది. ఇంటర్నల్ జోనల్ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము. దీనివల్ల 91 మందిని ట్రాన్స్‌ఫర్ చేశాము కొంతవరకు ఉపయోగపడిందని మీరు చెప్పారు. దీనిని జాగ్రత్తగా చూసుకొని ఇక్కడ నుంచి అక్కడకు పోతామంటే అబ్జెక్షన్‌లేదు. కానీ మళ్లీ ఇన్ బ్యాలెన్సు చేయకుండా మీరు కాపాడుకోవలసిన అవసరం ఉన్నది. ఫైనల్‌గా సున్నితమైన విషయాన్ని మనందరం కూడా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. మీరు ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాము ముందు స్టార్టు చేయండి. కొన్ని డిపార్టుమెంట్సుతో స్టార్టుచేస్తే ఒక నమ్మకం వస్తుంది. దానిని ఒక పద్ధతి ప్రకారం చేసుకోకపోతే మీరు సూపర్‌న్యూమరరీ పోస్టులు క్రియేట్ అయ్యేటట్లు చేస్తారా? లేకపోతే ఎవరైనా విల్లింగ్‌గా ఉంటే ఏమి చేస్తారు? ఏ విధంగా 610 జిఒ, సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ట్రూ స్పిరిట్‌తో చేయడం కోసం మీరు ఏమేమి చేయాలని మీ దగ్గర ఉన్న రిపోర్టు ఆధారంగా, మీ ఆఫీసర్సు ఇన్‌ఫర్మేషన్ మీద ఆధారపడి మీరు చేయవలసిన అవసరం ఉన్నది. ఆ రోజు కొంత ఇన్‌ఫర్మేషన్ కలెక్టు చేశాము. నోముల నరసింహయ్యగారు ఇన్‌ఫర్మేషన్ రాలేదని చెప్పారు.

గవర్నమెంటులో మేము సిన్సియర్‌గా పనిచేసి ఇన్‌ఫర్మేషన్ కొంత కలెక్టు చేశారు. ఆ ఇన్‌ఫర్మేషన్ మీ దగ్గర ఉంది. ఇంకా అడిషనల్‌గా ఇన్‌ఫర్మేషన్ కావాలి ఎక్కడెక్కడ ఒమిషన్సు ఉన్నదీ తీసుకుంటే ఇవి అన్నీ కలెక్టు చేసుకొని మీరు ముందుకు పోండి. అవసరం అయితే ఆ ఇన్‌ఫర్మేషన్ ఆల్ పార్టీ మీటింగ్‌లో పెట్టండి. ఎవరి దగ్గరైనా ఇంకా అడిషనల్‌గా సమాచారం ఉంటే అది కూడా తీసుకొని వెరిఫై చేసుకొని అది వాస్తవం అయితే దాని మీద ఫాలో కావలసిందిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఫైనల్‌గా చెబుతూ దీనికి ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి వెంటనే స్టార్టు చేయండి కాలపరిమితి పెట్టుకోండి. ఏమేమి చేయాలని చూడండి. అన్నీ ఒక్కసారే చేయమని కాకుండా ఎక్కడెక్కడ మీకు వైలేషన్ కనబడుతున్నాయి? ఏవిధంగా పరిష్కారం చేయగల్గుతారని ఆవిధంగా చేయమని మిమ్ములను కోరుతున్నాను.

హౌస్ కమిటీ రిపోర్టు ఇచ్చారు. హౌస్ కమిటీ రిపోర్టులో కొన్ని మేము అమలు చేశాము. రికార్డ్స్ మీ దగ్గర ఉన్నాయి అదే విధంగా కొన్ని అమలు చేశాము. ఇంకా కొన్ని అమలు చేయవలసిన అవసరం ఉన్నది. అవి అన్నీ మీరు చూసుకొని వెరిఫై చేసుకోమని నేను కోరుకుంటున్నాను. మీరు ఒక మెకానిజం ఎస్టాబ్లిష్ చేసుకోండి ఫైనల్‌గా మెకానిజం పెడతారో ఆల్ పార్టీ మీటింగ్ పెడతారో, మీరుక్యాబినెట్ కమిటీ వేస్తారో, మీరు ఎప్పటికప్పుడు మిగిలిన పార్టీలకు సమాచారం ఇవ్వండి మా పార్టీలో కూడా మేము డిస్‌కస్ చేసుకుంటాము. ఆ విధంగా ఒక కాన్‌సెన్‌సెస్‌కు వచ్చి ఎక్కడ అన్యాయం జరిగినా, ఏ ప్రాంతానికి అన్యాయం జరిగినా చిత్తశుద్ధితో సమస్యను పరిష్కారం చేయడం కోసం పూర్తిగా కృషి చేద్దాము.

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, సిద్దేశ్వరంలపై సందేహాలు

లఘు చర్చ

05 అక్టోబర్, 2005

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మొదటి నుంచి పులిచింతల ప్రాజెక్టు రావాలని, దీనివల్ల ఎవరికీ నష్టం లేదని తెలుగుదేశం పార్టీ చెప్పింది. ఆ విషయం గమనించకుండా ఎన్నికలప్పుడు చెప్పామని చెప్పారు. మీ పార్టీ ఆ రోజు కృష్ణా డెల్టాను కాపాడాలని ఉద్యమం చేసింది. రాయలసీమకు కూడా నీళ్లు పోనివ్వమని వారు మాట్లాడారు. నల్గొండలో ఈ నీళ్లు ఆ పక్కకు పోవడానికి లేదని మాట్లాడారు. ఆ రోజు గుండు కొట్టించుకుని ఊరేగారు. ఆ రోజు ఇదే హౌస్‌లో డిస్కషన్ అయితే ముఖ్యమంత్రి గారు అన్నారు. ఎవరెవరి ఇంట్రెస్ట్ వారు కాపాడుకుంటారని, మాకేమీ సంబంధం లేదని ఈనాటి ముఖ్యమంత్రి ఆ రోజు ప్రతిపక్షనాయకుడిగా మాట్లాడారు. ఆ రోజు కూడా టెండర్స్ ఇవన్నీ చెప్పిన తరువాత ఎన్ని ఒత్తిడులు వచ్చినా పులిచింతలకు టెండర్సు పిలిచింది తెలుగుదేశం పార్టీ తప్ప మరొకటి కాదు. తరువాత మీరు డిలే చేశారు. ఈ రోజు కూడా రాష్ట్రంలో పులిచింతల పైన తెలుగుదేశం పార్టీకి ఒక స్పష్టత ఉంది. మీలో ఆ స్పష్టత లేదు. నల్గొండలో ఒక మాట, హైదరాబాద్‌లో ఒక మాట, ఇంకో చోట ఇంకో విధంగా మాట్లాడుతారు. అదే విధంగా కృష్ణా

డెల్టా మీరు ఆలోచిస్తే నీళ్లు తక్కువగా ఇస్తే ఒక పంటకు నీళ్లు ఇస్తే ఫస్ట్ కృష్ణా డెల్టాకు ఇవ్వాలని, ఒకవేళ మళ్లీ నీళ్లు వస్తే అవసరం అయితే నాగార్జునసాగర్‌కు ఇద్దాము, ముందు ఆ విధంగా సీజన్ ప్రకారం ఇద్దాము అని ముందుకు పోయాము. ఈ విషయంలో కూడా తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా ఉంది.

ఈ రోజు పోతిరెడ్డిపాడు వచ్చింది. వచ్చినప్పుడు మీరు అందరినీ పిలిపించి ఎందుకు మాట్లాడలేకపోయారు? ప్రాజెక్టు విషయంలో అందరికీ న్యాయం జరిగే విధంగా ఈ రాష్ట్రంలో మాట్లాడుకోవలసిన అవసరం ఉంది ఆ విధంగా మాట్లాడకుండా అపోహలు వచ్చే విధంగా, సమస్యలు వచ్చే విధంగా మీరు మాట్లాడుతున్నారు. ఆ విధంగా మీరు ముందుకు పోతున్నారు. మా పార్టీ దీనిపై చాలా స్పష్టంగా ఉంది. మాలో ఏ మాత్రం డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ లేదు. అన్ని ప్రాంతాలకు న్యాయం జరగాలి, వెనుకబడిన ప్రాంతాలు బాగుపడాలి. ఎవరికీ అపోహలు రాకూడదు. అందరికీ నీళ్లు పోవాలి, అందరికీ న్యాయం జరగాలన్నదే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. ఆ విధంగా ముందుకు పోతున్నాము. మీలో డిఫరెన్సెస్ ఉన్నాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా మాట్లాడుతున్నారు. మీరు అది క్లారిఫై చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ విషయం నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీలో ఎక్కడా విభేదాలు లేవు. మొదటి నుంచీ ఈ నీటి విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాము అని మనవి చేస్తున్నాను.

నేను సమస్యైన ఏమి మాట్లాడాననేది రాష్ట్ర ప్రజలు చూడవలసిన అవసరం ఉంది అధ్యక్షా. మీరు వాచ్ చేయవలసిన అవసరం ఉంది. నెహ్రూ గారు మాట్లాడిన దానికి మా పార్టీపరంగా క్లారిఫికేషన్ యిచ్చాను. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏమిటి అధ్యక్షా, ఇంత దారుణంగా మాట్లాడుతున్నారు? అటువంటి భాష నేను మాట్లాడలేను. వారి విజ్ఞతకే వదలివేస్తున్నాను. ఈ హౌసేకాకుండా రాష్ట్ర ప్రజలు వాచ్ చేస్తున్నారు. అధ్యక్షా, మేము ముందే చెప్పాము. మునిసిపల్ ఎన్నికలను పరోక్ష పద్ధతిలో పెట్టి, అవినీతి కార్యక్రమాలు చేసి గెలిచారు. అది గెలుపు అనుకోకండి, ఇది వాపు తప్ప బలుపు కాదు. అని మొన్ననే చెప్పాను. ఈరోజు ఛాలెంజ్ చేస్తున్నాను. మరలా ఎన్నికలు రాబోతున్నాయి. మీరు ఒకటే అనుకుంటున్నారు. గెలిచే ప్రయత్నం తప్ప, రాష్ట్రం ఎంత అప్రతిష్టపాలయినా, వ్యవస్థ ఎంత భ్రష్టు పట్టినా ఫరవాలేదనే ఉద్దేశంతో పోతున్నారు. కానీ చరిత్ర మిమ్ములను క్షమించదు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై డిస్కషన్ వచ్చిన సందర్భంగా, పులిచింతల విషయం గతంలో ఇదే హౌస్‌లో డిస్కషన్‌కు వస్తే – రికార్డులు చూడండి – పులిచింతల సబబేనని ఈనాటి ముఖ్యమంత్రి ఆనాడు చెప్పి ఉంటే బాగుండేది. ఒక్కరోజు కూడా చెప్పకుండా, ముఖ్యమంత్రి అయిన తరువాత మాట్లాడుతున్నారు.

ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక్కరూ మాట్లాడలేదు. ఈనాడు కృష్ణా డెల్టాపై ఎక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చినట్లు మాట్లాడే పరిస్థితి ఉంది. కృష్ణా డెల్టాకు నీరు యివ్వాలని నేను ఆల్ పార్టీ మీటింగ్ పెడితే ఆ మీటింగ్‌కు వచ్చి అందరికీ సమానంగా యివ్వాలని, అక్కడ యివ్వడానికి వీలులేదని చెప్పిన రాజశేఖరరెడ్డి, ఈనాడు ఆ ప్రాంతంపై ఎక్కడ లేని ప్రేమతో మాట్లాడే పరిస్థితికి వస్తున్నారు. ప్రాజెక్టులన్నీ వీరే కట్టినట్లుగా మాట్లాడుతున్నారు. తెలుగుగంగ, హంద్రీ – నీవా

ఎవరు కట్టారు? యస్ఆర్బీసీకి రూ.1,000 కోట్లు వరల్డ్ బ్యాంక్ డబ్బు వస్తే అది అంతకుముందు ప్రభుత్వం ఖర్చు చేయలేకపోతే, మరలా వరల్డ్ బ్యాంక్ నుండి యస్ఆర్బీసీకి ఖర్చు చేయడానికి, కేసీ కెనాల్ మోడ్రనైజేషన్ కోసం రూ.1,000 కోట్లు తెచ్చాము. ఈనాడు వీరు ఏదేదో మాట్లాడుతున్నారు. ఈరోజు జూరాల, మాధవరెడ్డి కెనాల్ మొదలైనవి చేశాము అధ్యక్షా, వెంగళరావుగారు, అంజయ్యగారు ఫౌండేషన్ వేసిన ప్రాజెక్టులు పూర్తి చేశాము. కృష్ణా వాటర్స్‌ను ఎలా యుటిలైజ్ చేయాలనేది ఫైనలైజ్ చేశాము. ఈరోజు అందరి ఆవేదనను మీరు గమనించాలి. నేను కాంట్రవర్సీకి పోదలచుకోలేదు. అన్ని ప్రాజెక్టులకు వాటర్ ఎలకేట్ చేశాము. మీరు ఏది చేసినా ప్రజలకు అపోహలు కలుగకుండా, ప్రాంతాల మధ్య లేనిపోని విద్వేషాలు రాకుండా అందరం కలిసి చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేయకుండా మీరు ఇష్టం వచ్చిన నిర్ణయాలు తీసుకుంటే ఆ నిర్ణయాల వల్ల వివిధ ప్రాంతాల మధ్య అపోహలు వచ్చే అవకాశం ఉంది. నేను దాని గురించి మాట్లాడుతున్నాను. ముఖ్యమంత్రి హుందాగా, గౌరవప్రదంగా ఉంటే బాగుంటుంది.

ఈరోజు ఇక్కడ మీ సభ్యులు ఎక్కువ మంది ఉన్నారని మీరు మాట్లాడవచ్చు. అపోజిషన్ లీడర్‌ను స్నబ్బింగ్ చేస్తూ దురుసుగా మాట్లాడడం మీ సంస్కృతి కావచ్చు. మీరెంత హ్యుమిలియేట్ చేసినా, దౌర్జన్యం చేసినా నేను ప్రజలకోసం భరించాలి కాబట్టి భరిస్తాను. అల్టిమేట్‌గా సబ్జెక్టును డివియేట్ చేసే పరిస్థితి తీసుకురావద్దు. ఈ సమస్యను ఎలా పరిష్కారం చేసుకోవాలో ఆ విధంగా పరిష్కారం చేసుకొని ముందుకు పోవలసిన అవసరం ఉంది.

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గురించి (కొనసాగింపు)

లఘుచర్చ

08 అక్టోబర్, 2005

మిస్టర్ స్పీకర్: నిన్నటి లెఫ్ట్ ఓవర్ ఎజెండా క్లారిఫికేషన్స్ పైన ఉన్నాము. లీడర్ ఆఫ్ అపోజిషన్ చంద్రబాబు నాయుడు గారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: పోతిరెడ్డిపాడు పైన డిస్కషన్ ప్రారంభించి 5 రోజులు అయింది. ఈ రోజు రాష్ట్రంలో చాలా అనుమానాలకు, అపోహలకు దారితీసే పరిస్థితి వచ్చింది. అంతే కాకుండా ఇప్పుడు ఇంతకు ముందు నాలుగు రోజులు మాట్లాడినప్పుడు ఈ పోతిరెడ్డి పాడు కానీ, అక్కడ వచ్చిన ప్రాజెక్టులు కానీ అవన్నీ చాలా వివరంగా అందరూ మాట్లాడారు. కృష్ణా రివర్‌లో సర్‌ప్లస్ వాటర్‌ను ఉపయోగించుకోవాలని మొదటిసారిగా తెలుగుదేశం పార్టీ ఆలోచించింది. 1982 కంటే ముందు ఈ సర్‌ప్లస్ వాటర్‌ను ఉపయోగించుకునే ఆలోచన ఏనాడు రాలేదు. 1982 తరువాతనే బచావత్ అవార్డ్‌లో ఈ సర్‌ప్లస్ వాటర్ వాడుకునే అవకాశం రాగా, ఆవిధంగా వాడుకోవాలని ఆ రోజునుంచి ప్రారంభించడం దానిపైన కూడా చాలా చర్చ జరిగింది. అస్యూర్డ్ వాటరా? అని చాలా చర్చ జరిగి ఆ విధంగా ఈ సర్‌ప్లస్ వాటర్ కానీ, మిగులు జలాలు కానీ వరద జలాల పైన ఈ ప్రాజెక్టులు నిర్మించడం జరిగింది.

అయితే పోతిరెడ్డిపాడు మీద అన్ని పొలిటికల్ పార్టీస్‌లో అనుమానాలు ఉన్నాయి. ప్రజాప్రతినిధులలో కన్‌ఫ్యూజన్ ఉంది, రైతులలో, జనరల్ పబ్లిక్‌లో కూడా చాలా కన్‌ఫ్యూజన్ ఉ ంది. ఈ రోజు కృష్ణా, గోదావరి నదుల్లో మనకు నీళ్లు ఎలకేట్ అయ్యాయి. ఆ విధంగా మీరు చూసుకున్నా కానీ ప్రాజెక్టులకు ఏ విధంగా నికర జలాలను ఇవ్వాలని ప్రాజెక్టుల వారీగా ఎలకేట్ చేశారు. అలాగే ఫ్లడ్ వాటర్, సర్‌ప్లస్ వాటర్ పైన కొన్ని ప్రాజెక్టులు కన్సీవ్ చేసుకున్నాము. ఈరోజు ఇక్కడ చూసినా ఈ యొక్క ప్రొటెక్టెడ్ వాటర్ ఏదైతే కృష్ణాలో ఉన్నదో అవన్నీ చాలా స్పష్టంగా కృష్ణా డెల్టాకు 181, నాగార్జున సాగర్‌కు 281, మైనర్ ఇరిగేషన్‌కు 116, కేసీ కెనాల్ 39, ఎల్ఎల్‌సీ 29, హెఎల్‌సీ 32.5 ఇది కాకుండా శ్రీశైలంలో 33, జూరాల 17.84 రిటర్న్ సోర్స్‌స్ 11 టీఎంసీలు ఈ విధంగా ఎలకేట్ చేసుకోవడం జరిగింది. అదే మాదిరిగా నికర

జలాలు పోయిన తరువాత మిగులు లేదా వరద జలాల పైన తెలుగు గంగ 29, గాలేరు నగరి 38, వెలుగొండ 43, హంద్రీ నీవా 40, ఎస్.ఆర్‌బీసీ 19, భీమా 20, ఎస్ఎల్‌బీసీ 26, కల్వకుర్తి 25, నెట్టెంపాడు 13.4 ఇలా 140 టీఎంసీల ఎలకేటెడ్ వాటర్ ఉంది.

వాళ్లు మహారాష్ట్రకు 834.10 అడిగారు. కర్ణాటకకు 778.06 అడిగారు. ఆంధ్రప్రదేశ్‌కు 447.84 ఇమ్మని అడిగారు. ఎస్యూర్డ్ వాటర్ గురించి ఎస్యూర్డ్ వాటర్‌లో 447.87 తగ్గించాలని అన్నారు. కర్ణాటక వారు మహారాష్ట్రకు 974, ఆంధ్రప్రదేశ్‌కు 544 ఇవ్వాలని ఫైల్ చేశారు. ఈ రోజు మీ చర్యలు గానీ, ఇక్కడ చర్చలు గానీ ఏ విధంగా చేస్తున్నారనేది చెప్పడానికి, ఆవేదనతో చెబుతున్నాము. మంత్రిగారికి ఆ గుర్తింపు ఉంటే ఈ చర్చ ఇంతవరకు వచ్చి ఉండేది కాదు. ఆల్‌పార్టీ మీటింగ్‌కు పిలుస్తూ, అన్ని రాజకీయపార్టీలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవలసిన అవసరం ఉంది. అది కూడా చేయలేదు. ఇప్పుడే మెంబరు, ఆవేదన తెలిపారు. లక్ష్మయ్యగారు చెప్పారు, ఢిల్లీ గెస్ట్‌హౌస్‌లో ఏ ఏ ప్రాజెక్టులు కడుతున్నాము, ఎంత వాటర్ వస్తుంది అనేది పెద్ద పెద్ద ఫోటోలతో డిస్‌ప్లే చేశారు. దేశమంతా చూచిన తరువాత ఇది రహస్యం అని ఎట్లా అనుకుంటామో నాకు అర్థం కావడంలేదు. నిన్న వాటర్ లెక్కలు కూడా చదివి వినిపించారు. మీరు చెప్పిన ఉపన్యాసం వలన బయట ఒక మాట వస్తోంది. చాలా వాటర్ ఉంది. అని అవతల వాళ్లు మన ఫిగర్స్ కోట్‌చేసి సర్‌ప్లస్ వాటర్ ఉంది కాబట్టి ఇవ్వాలని చెప్పే పరిస్థితి ఉందని, ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఉండి ఉంటే బాగుండేది. మంత్రులు దీనికి జవాబు చెబుతారని ఆశిస్తున్నాను. ఈ రోజు ప్లీ పెట్టారు.

రాబోయే రోజులలో టీమ్.బి. వాటర్ పంచుకోవలసి వచ్చినపుడు, రెండవ వైపు అస్యూర్డ్ వాటర్ వచ్చింది. వాటర్ కూడా ఏపీకి ఎక్కువ ఇచ్చారు మాకు తక్కువ ఇచ్చారు క్యాచ్‌మెంట్ ఏరియా చూచినా, పాప్యులేషన్ చూచినా, డ్రైనేజ్ చూసినా మాది ఎక్కువగా ఉంది కాబట్టి ఎక్కువ ఇవ్వాలని ఫైట్ చేసే పరిస్థితి వస్తుంది. బచావత్ అవార్డు చూస్తే 2000 సంవత్సరంతో అయిపోయింది. ట్రిబ్యునల్ కానిస్టిట్యూట్ అయింది. ఆర్గ్యుమెంట్స్ ప్రారంభం అయినందున సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉంది. వాటర్‌ను ఒకసారి గమనించితే 98-99 నుండి బాగా తగ్గింది. 99-2000లో 844, 2000-2001లో 562, 2001-02లో 543, 2002-03లో 224, 2003-04లో 156, 2004-05లో 511 టి.ఎం.సిలు ఉంది. పోయిన సంవత్సరం వర్షాలు పడినందువలన 511 టి.ఎం.సి. మనకు వచ్చింది. రెండవ విషయం చూస్తే ఇంతవరకు ఈ వాటర్ మనకు తగ్గింది గానీ కర్ణాటక, మహారాష్ట్ర వారికి రావలసిన వాటర్ వారు వాడుకుంటూనే ఉన్నారు ఇంకా ఎక్కువ కూడా వాడుకునే పరిస్థితి ఉంది.

ఈ రోజు కృష్ణా, గోదావరి చూస్తే రెండు ఏరియాలలో ఆల్మట్టి కాకుండా ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టారు. చాలా వాటర్ డైవర్ట్ చేస్తున్నారు, ఎంత వాటర్ అవసరమో అంత తీసుకుని మిగిలిన వాటర్ మనకు వచ్చే పరిస్థితి వస్తుంది. ఈ మొత్తం డీటెయిల్స్ మనం ఇంకా సంపాదించుకోవలసి ఉంది. ఇక గోదావరి విషయం కూడా ఆలోచించాలి. గోదావరిలో 1,480 టీఎంసీ మనకు అస్యూర్డ్ వాటర్ ఉందని ఎస్టిమేట్ తయారుచేసుకున్నాము. ఎ.పి.టి.వో కూడా

ఎనలైజ్ చేసి 1,440 అని కన్ఫం చేశారు. మిగిలింది మిగులు జలాల కిందకు వస్తుంది. ఒక్కొక్కసారి వరదజలాలు కూడా వస్తున్నాయి. ఎందుకంటే మీ స్టేట్‌మెంట్ వలన లేనిపోని కన్ఫ్యూజన్ వస్తుంది. అందుకే మంత్రిగారిని కోరుతున్నాను. మిగిలిన మంత్రులు కూడా ఆలోచించండి. ఎవరినీ క్రిటిసైజ్ చేయడానికి కాదు. వాస్తవాలు ముందు పెడితే, వాస్తవాలు కాకపోతే ఫరవాలేదు గానీ వాస్తవాలైతే ఈ అపోహలు తొలగించాల్సిన అవసరం ఉంది. బాధ్యత కలిగిన రాజకీయపార్టీలు ఒక ప్రాంతంలో, ఒక ఏరియాలో, జిల్లాలో అనుమానం వచ్చే అవకాశం ఉన్నపుడు దానిని నివృత్తి చేయాల్సిన బాధ్యత మన అందరి మీద ఉంది కాబట్టి ఈ విషయం చెప్పడానికే ఈ డీటెయిల్స్ చెబుతున్నాను.

దుమ్ముగూడెం నుంచి వాటర్ లిఫ్ట్ చేసి టెయిల్‌పాండ్‌కు తీసుకుపోతామనీ, గోదావరి వాటర్ తెచ్చి, కృష్ణాకు ఇస్తామనీ చెబుతున్నారు. ఆ ఇంటిగ్రేషన్, టోటల్ అప్రోచ్‌లో చెబుతున్నాను తప్ప నేను ప్రాజెక్టువైజ్ పోవడంలేదు. ఎందుకంటే ఎప్పటికప్పుడు స్టేట్‌మెంట్స్ ఇచ్చేదానివలన లేనిపోని అపోహలు, కన్ఫ్యూజన్ వస్తుంది. ఆ విషయం మీ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాను. 469 టిఎంసి వాటర్ ఇప్పటికే ఎలాట్ చేశాము. ప్రాజెక్టులు పూర్తి అయినాయి. అందులో 44 టిఎంసితో 11, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, 22 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు, 136 టిఎంసిలతో కొన్నివేల ప్రాజెక్టులు పంచాయతీ రాజ్ లేక మైనర్ ఇరిగేషన్‌కు ఇచ్చాము. ఇక ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు కన్‌టెంప్లేడ్‌గా చూస్తే 106 టీఎంసీలతో 4 ప్రాజెక్టులు, మీడియం ఇరిగేషన్ 6 ప్రాజెక్టులు, మైనర్ ఇరిగేషన్‌లో 87 ప్రాజెక్టులు, 2 టీఎంసీలతో వస్తున్నాయి. ఇవికాక మనం కంటెంప్లేట్ చేసిన వర్క్స్ అంతా ఎలాట్ చేశాము. 572 టీఎంసీ వాటర్ 11 ప్రాజెక్టుల ద్వారా 23 లక్షల ఎకరాలకు మేజర్ ఇరిగేషన్‌లో తీసుకున్నాము. మీడియం ఇరిగేషన్ ద్వారా 12 ప్రాజెక్టులు 21 టీఎంసీలుగా తీసుకున్నాము. ఫర్‌దర్ డీటెయిల్స్ మీరు ఇచ్చింది శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ స్టేజ్-I 234 నుండి 284 వరకు 42 టీఎంసీ, స్టేజ్-II 40 టీఎంసీ, ఫ్లడ్ ఫ్లో కెనాల్ 20 టీఎంసీ, చాగల్నాడు లిఫ్ట్ ఇరిగేషన్ 2.85, నిజాంసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం దగ్గర దగ్గర 5.6, లెండి 2.3, లోయర్ పెన్‌గంగ 5.1, ప్రాణహిత 5.7, ఎల్లంపల్లి 63, ఇచ్చంపల్లి 85, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ 50 టీఎంసీ దేవాదుల, సింగారెడ్డి పల్లి 20 టీఎంసీ, దుమ్ముగూడెం 5.2, పోలవరం 325, పోలవరం లిఫ్ట్ ఇరిగేషన్ 4.7 టీఎంసీలు.

బాధ్యత కలిగిన రాజకీయపార్టీలు ఒక ప్రాంతంలో, ఒక ఏరియాలో, జిల్లాలో అనుమానం వచ్చే అవకాశం ఉన్నపుడు దానిని నివృత్తి చేయాల్సిన బాధ్యత మన అందరి మీద ఉంది కాబట్టి ఈ విషయం చెప్పడానికే ఈ డీటెయిల్స్ చెబుతున్నాను.

అంటే మొత్తం మీరు ఒకసారి చూసినట్లయితే నేను ఎందుకు ఈ లిస్టు ఇచ్చానంటే, 1,480 టీఎంసీల నీరు ఏదయితే అవైలబుల్‌గా ఉందో, మిగిలిన ఫ్లడ్ వాటర్ ఏదయితే ఉందో అవన్నీ ఒకేసారి వెళ్లతాయి. అది వేరే గాని, availability of waterను కనుక ఇటీవల ఒకసారి చెక్ చేస్తే, వాక్సో ద్వారా కూడా చెక్ చేయించాము. అది తెలుగుదేశం హయాంలోనే వేశాము. అది

రిపోర్టు కూడా ఇచ్చింది. మొత్తం 1,480 టీఎంసీల నీటిని వివిధ ప్రాజెక్టులకు ఇప్పటికీ కేటాయింపు చేశారు. ఇక మనకు ఉండేది సర్‌ప్లస్ వాటర్, లేకపోతే ఫ్లడ్ వాటర్ తప్ప, అస్యూర్డ్ వాటర్ ఏ మాత్రం రెగ్యులర్‌గా అల్‌కేట్ చేసేందుకు గోదావరిలో లేని విషయం గుర్తుపెట్టుకోవాలి. ఏదైనా చేస్తే లిఫ్ట్ గాని, ఫ్లడ్ వాటర్ గాని, లేకపోతే మిగులు జలాలు గానీ చేయవలసిన అవసరం ఉంది.

ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి అధ్యక్షా. ఎందుకంటే పదే పదే ఈ ప్రభుత్వం ఏదో తామే ఇరిగేషన్ ప్రాజెక్ట్ చేపడుతున్నట్లుగా మాట్లాడుతూ, మళ్లీ వాళ్ళ మాటల్ని వాళ్లే కాంట్రడిక్ట్ చేసుకునే పరిస్థితికి వస్తున్నారు. నిన్న ఈ హౌజ్‌లో ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. రాయలసీమలోని ప్రాజెక్టులన్నీ మీ పీరియడ్‌లోనే కొన్నింటికి ఫౌండేషన్స్ వేశారు. కొన్నింటిని ప్రారంభించారనే మాట చెప్పారు. ఆ మాదిరిగా మీ కన్వియంట్ వచ్చిన దగ్గర మీకు అవసరం ఎట్లా ఉంటే అట్లా మాట్లాడే పరిస్థితికి వస్తున్నారు. మీరు వాస్తవాలు మాట్లాడే పరిస్థితిలో లేరు. ఆ విషయాన్ని మీ ద్వారా వారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. 1989-94లో మీరు అధికారంలో ఉన్నారు. ఈ ఫిగర్స్ మీ దగ్గరా ఉన్నాయి. నేను చెప్పే ఫిగర్సే నిన్న ముఖ్యమంత్రిగారు చదివారు. తెలంగాణ ప్రాంతానికి రూ.835 కోట్లు ఖర్చు పెట్టారు. రాయలసీమకు 918 కోట్ల రూ.లు, ఆంధ్ర ప్రాంతానికి రూ.625 కోట్లు ఆ రోజున ఇరిగేషన్ కొరకు ఖర్చు పెట్టి, తెలంగాణలో 54,700 ఎకరాలు, రాయలసీమలో 31,700, ఆంధ్రాలో 71,200 ఎకరాలను ఆయకట్టు కింద తీసుకుని వచ్చారు.

(డా. జి. చిన్నారెడ్డి నుండి అంతరాయం)

నేను కాంట్రవర్సీకి పోవడం లేదు. ఆరోపణలు చేయడం లేదు. ఈ సభలో క్లారిటీ రావాలి. అందుకే **facts and figures** చెపుతున్నాను. మీరు ఏ డెసిషన్ తీసుకున్నా బాధ లేదు. అదే మాదిరిగా అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా విషయాలు మాట్లాడారు. 1989-94 మధ్యనే రూ.379 కోట్లు ఖర్చు పెడితే, 1994-2004 సంవత్సరాల మధ్య రూ.10,400 కోట్లు ఖర్చు పెట్టాము. ఆ 10,400 కోట్ల రూపాయల్లో రూ. 4,556 కోట్లు తెలంగాణ ప్రాంతానికి ఖర్చు పెట్టాము. రాయలసీమకు రూ.3,510 కోట్లు ఖర్చు పెట్టాము. ఆంధ్రలో రూ.2,325 కోట్లు ఖర్చు పెట్టాము. ఆయకట్టు కూడా ఒకసారి చూస్తే...

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: సార్, వాళ్ల గవర్నమెంట్ ఏమి చేసిందో ఇప్పుడెందుకు? పోతిరెడ్డిపాడుకు దీనికి సంబంధం ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: నేను ఎక్కువగా డిటేల్స్‌కు పోవడం లేదు. చాలా బ్రీఫ్‌గా వెళుతున్నాను. తెలంగాణలో కొత్త ఆయకట్టు 5,22,800 ఎకరాలు, గ్యాప్ ఆయకట్టు 12,81,000 ఎకరాలు, రాయలసీమలో కొత్త ఆయకట్టు 1,80,000 ఎకరాలు, గ్యాప్ ఆయకట్టు 2,32,000, ఆంధ్రలో 3,56,000 ఎకరాలు, కొత్త ఆయకట్టు 3,54,000, గ్యాప్ ఆయకట్టు మొత్తం కలుపుకుంటే 29 లక్షల ఎకరాలు, 10,60,000 ఎకరాలు కొత్త ఆయకట్టు గాని, 18,68,000 గ్యాప్ ఆయకట్టు కాని మొత్తం ఫిల్ అప్ చేసి, 29 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే పరిస్థితికి తీసుకుని వచ్చాము. ఇది వాస్తవము. వాస్తవాలు ఈ విధంగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగారు పదే పదే

మాట్లాడుతూ, మీరు ఏమి చేశారని మాట్లాడుతున్నారు. మీరు నిర్లక్ష్యం చేశారని మాట్లాడుతున్నారు. ఇది కరెక్టు కాదు. ఈ సభ ద్వారా మీ అందరి దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఈ రోజున టి.ఆర్.ఎస్. వారు. కూడా ఆలోచించుకోవాలి. పవర్ సెక్టార్‌లో గానీ, ఎడ్యుకేషన్ సెక్టార్‌లో గానీ, రోడ్ల విషయంలో కానీ, మీరు ఒకసారి ఫిగర్స్ చూస్తే, వెనుకబడిన అన్ని ప్రాంతాల్లో ఎక్కడా సమస్య లేకుండా ఖర్చుపెట్టాము...

(అంతరాయం)

అన్ని విషయాలపై క్లారిటీ ప్రజల దగ్గరకు పోవలసిన అవసరం ఉంది. ఆ విషయాల్నే చెపుతున్నాను. రాజకీయాలు కానీ, ఇంకొకటి గానీ మాట్లాడటం లేదు. అదే మాదిరిగా అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాల్లో అదనపు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసినందు వల్లే ఇప్పుడు అందరూ ఇరిగేషన్ గురించి మాట్లాడే పరిస్థితికి వచ్చారు. ఏ ప్రాంతంలో అయినా సరే, వెనుకబడిన ప్రాంతాల్లో అయినా సరే మా ఏరియాలో కరెంటు లేదనో, స్కూల్ బిల్డింగులు లేవనో, రోడ్డు లేదనో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదనో ఎవరూ మాట్లాడే పరిస్థితి లేకుండా చేశాము. ఆ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశాము కాబట్టే....

(అంతరాయం)

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా ప్రాజెక్టులకు ఇనాగరేట్ చేస్తూనే, మేము చేసిన ప్రాజెక్టులన్నీ ఈ సంవత్సరం ఇనాగరేట్ చేశారు. ఇనాగరేషన్ చేస్తూ తిరిగి మమ్మల్ని తిట్టే పరిస్థితికి వచ్చారు తప్ప ఇంకొకటి లేదు. ఆ విషయమే నేను చెపుతున్నాను. గడిచిన ఆరు సంవత్సరాలుగా తీవ్ర కరవు వచ్చింది. వర్షాలు లేవు. దాని వల్ల ఎకానమీ దెబ్బతినే పరిస్థితి వచ్చింది. అయితే ఈ విధంగా మేము అదనపు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయడం వల్ల కొంత వరకు బ్యాలెన్స్ అయింది. ఒకసారి మీరు ఆలోచిస్తే అగ్రికల్చర్ సెక్టార్ చూసినట్లయితే, బ్రహ్మాండంగా రిజల్ట్ వచ్చే పరిస్థితి వచ్చింది. ఈరోజున ఐఇఅఐబఎ శీబ్ జూబ్ వస్తున్నది అంటే గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో మేము తీసుకున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వల్లే ఈ రోజున ఈ విధంగా ఫలితాలు వస్తున్నాయి. ఆ ఫలితాలను ఈ సంవత్సరం మనం చూడబోతున్నాము. అగ్రికల్చర్‌కు సంబంధించి ఎక్కడ కూడా పవర్ సమస్య లేకుండా చేశాము. అదే మాదిరిగా ఈ హౌస్‌లో డిస్‌కస్ చేశాము. ఒక విషయం ఇక్కడ మీరు గుర్తుపెట్టుకోవాలి. నీరు– మీరు గురించి కూడా క్రిటిసైజ్ చేశారు. ఈ రోజున నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్ కింద వాటర్ కన్జర్వేషన్ గురించి ఖర్చు పెట్టే పరిస్థితి వచ్చింది...

ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ రాయలసీమ కరువు గురించి రిఫర్ చేశారు. ఈ రాష్ట్రంలో 1982 వరకూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అయితే 1982 వరకు ఎన్ని ప్రాజెక్టులు కట్టారు? 1982 తర్వాత ఎన్ని కట్టారు? రాయలసీమకు ఏఏ ప్రాజెక్టులు ఇచ్చారో అందరూ ఆలోచించాలి. రాయలసీమకే కాదు ఇతర ప్రాంతాలకు కూడా 1982లో తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలో పెడుతూ, ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ సుమారు 30 ఏళ్లు పరిపాలించింది. ఆ సమయంలో చుక్క నీరు తెచ్చారా? కరువు కాటకాలకు నిలయమైన రాయలసీమకు కృష్ణా

జలాలను మళ్లించాలని, స్వాతంత్ర్యం రాకముందు నుంచి ప్రజలు ఆందోళన చేస్తున్నారు. కానీ ఆ కోరిక ఈనాటికీ ఈడేర లేదు. ప్రాణధార అయిన శ్రీశైలం కుడి కాలువకు కేంద్రం నుంచి అనుమతి లభించినా, అందుకోసం కేటాయించిన నిధులు సూక్ష్మాతి సూక్ష్మమై అత్యంత ప్రధానమైన ప్రాజెక్టుల పట్ల కాంగ్రెసు పార్టీ చూపిన అలసత్వ వైఖరిని టీడీపీ గర్హిస్తున్నది.

అధికారంలోకి రాగానే శ్రీశైలం కాలువల పనికి త్వరితగతిన అవసరమైన అన్ని చర్యలు తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుంది. కరువు పీడిత ప్రాంతాల ప్రజల ఆర్తిని తీర్చడానికి తన శక్తియుక్తులను వినియోగిస్తుందని ఆ రోజు పెట్టారు. అదే మాదిరిగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తూనే ఈ రోజు తెలుగు గంగ ప్రారంభించింది. అంతకు ముందు మీకు ఐడియా వచ్చిందా? వస్తే 1982 కంటే ముందు ఎందుకు ఆలోచించలేకపోయారు? తర్వాత మద్రాసుకు నీరు కావాలంటే అండర్‌గ్రౌండ్ పైప్ వేయాలంటే, కరువు పీడిత రాయలసీమకు నీళ్లు ఇవ్వాలని మొట్టమొదటిసారి తెలుగుగంగను తీసుకువచ్చింది. ఎన్.టి. రామారావు గారు తీసుకువస్తే మేము ఆందోళన చేశాము, మా వల్లనే వచ్చిందని అంటున్నారు. మేము లేకపోతే అది రాదు అని అంటే, మరి అంతకు ముందు మీరు రాజకీయాలలో ఉన్నారు. అప్పుడు ఎందుకు ఆందోళన చేయలేదు? అప్పుడెందుకు తీసుకురాలేదు? తెలుగుగంగ వస్తే మీరు అపోజిషనులో ఉండి ఆందోళన చేస్తారు. మేము భయపడి తెచ్చామన్నారు. మీరు రూలింగులో ఉంటే మీకు ఏదీ జ్ఞాపకం రాదు. ఇది ఆలోచించాలి.

ఇంకో విషయం ఆలోచిస్తే, ఒక్క తెలుగుగంగ ద్వారా రాయలసీమ అని కాకుండా, తెలంగాణలోని నల్గొండ వెనుకబడి ఉన్నదని ఆ రోజు ఎస్ఎల్‌బీసీ ఇక్కడ ప్రారంభించి, నల్గొండకు నీళ్లు తేవాలని నిర్ణయించింది. తెలుగుదేశం ప్రభుత్వం అనేది అందరికీ తెలుసు. ఎవరికీ డిఫరెన్సులు లేకుండా మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ముగ్గురు ముఖ్యమంత్రులు, మరో పక్క ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ గారిని తీసుకువచ్చి ఫౌండేషను వేయించడమే కాకుండా చెక్కులు కూడ తీసుకుని, జాతీయ స్థాయిలో అందరికీ ఆమోదయోగ్యమైన స్థితిలో తెలుగుదేశం ప్రభుత్వం చేసింది. ఒక్కసారి ఫిగర్సు చూస్తే రూ.16 కోట్లు తెలుగుగంగకు ఖర్చు చేస్తే, మొన్న ఇక్కడ నుంచి ఏ-బండ్, బి-బండ్ ఇనాగ్యురేట్ చేస్తూ 3 నెలల్లో కంప్లీట్ చేశారు. ఎలక్షన్స్‌కు 3 నెలల ముందు ఇనాగ్యురేట్ చేసి, ఏ పనీ తెలుగుదేశం చేయలేదని అన్యాయంగా అన్నారు. దీనిని గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. డబ్బులు పెట్టలేదు అన్నారు. ఒకసారి ఆలోచిస్తే, ఎస్ఆర్‌బీసీకి వరల్డ్ బ్యాంకు ఇచ్చింది. ఆ డబ్బు ల్యాప్స్ అయిపోతే మళ్లీ ఎపి-2 కింద వెయ్యి కోట్ల రూపాయలు ఎస్ఆర్‌బీసీ కింద తెలుగుదేశం ఖర్చు చేశాము. కెసి కెనాల్‌కు రూ.600 కోట్లు ఖర్చు చేసి మోడ్రనైజేషన్ కెనాల్ తీసుకు వచ్చాము. రాయలసీమలో ఒక పక్క రూ.1,600 కోట్లు తెలుగుగంగకు, వెయ్యి కోట్లు ఎస్ఆర్‌బీసీకి, 600 కోట్లు కేసీకెనాల్‌కు తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేసింది కానీ ఇంకొకటి కాదు. ఇంకా సుంకేశుల, అవుకు రిజర్వాయరు ఇవన్నీ తెలుగుదేశం ప్రభుత్వంలో చేశాము. గాలేరు, హంద్రీనీవా చేసింది తెలుగు దేశం ప్రభుత్వమే. కన్సీవ్ చేసింది తెలుగు దేశమే ఇంకా ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అవి ప్రభుత్వం చేయాలి. ఇంకో మాట కూడా చెప్పారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ 3 స్లూయిస్ పెట్టి ఒక పక్క కేసీ కెనాల్‌కు గానీ,

ఎస్ఆర్బీసీకి గానీ, ఎస్కేప్ కెనాల్‌కు గానీ 11,500 క్యూసెక్కు పెట్టారని అన్నారు.

అది కూడా తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిందే. ఎన్‌టి రామారావు గారి పేరు వాడుకున్నారు. ఆ రోజు ఏవిధంగా ప్రవర్తించారు? ఈ రోజు ఎట్లా మాట్లాడుతున్నారు? ఎన్‌టిఆర్ ఆత్మ గురించి మాట్లాడే పరిస్థితి వస్తే రాజశేఖరరెడ్డి గారు ఆ రోజు ఏమి చేశారో మరచిపోయారా? ఎన్.టి.రామారావు గారు బ్రతికి ఉన్నంత వరకూ ఏమి చేశారో చూశాము. సెక్రటేరియట్‌లోనికి ఎన్.టి.రామారావు గారిని పోనివ్వకపోతే అడ్డం పడుకుంటే ఒక రోజు అక్కడే కూర్చున్న సందర్భం ఉంది. ఇలాంటివి చాలా జరిగాయి. ఈ రోజు మీ అవసరాలకోసం ఎవరు ఏదైనా మాట్లాడతారు. అది మీకు వెన్నతో పెట్టిన విద్య. ఒకసారి ఆలోచిస్తే ఇదే ముఖ్యమంత్రి గారు, కాంగ్రెస్ నాయకులు ఆ రోజు ఎన్.టి.రామారావు గారు ఈ ప్రాజెక్టు పెట్టినప్పుడు వేరే రాష్ట్రాలతో సమస్య వస్తుందని మనకి ఉన్న జలాలతో వస్తాయన్నారు. వేరే ప్రాంతాలలో విద్వేషాలు వస్తాయని, ఎష్యూర్డు వాటర్ అడగవద్దని అంటే, మీరు ఆ రోజు తెలుగుగంగకు ఎష్యూర్డు వాటర్ ఇవ్వమని అన్నారు. ఎంత గట్టిగా అడిగినా ఇవ్వమన్నారు. లేని పోని గొడవ చేశారే తప్ప ఇంకొకటి కాదు. ఈ రోజు అదే సి.ఎం., అదే వ్యక్తులు సర్‌ప్లస్ వాటర్ గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణ విషయంలో ఎస్ఆర్ఎస్పీ స్టేజ్-2కి రూ.1,750 కోట్లు ఖర్చు చేశాము. మాధవ రెడ్డి కెనాల్‌కు రూ.600 కోట్లు ఖర్చు చేశాము. డ్రింకింగ్ వాటర్‌కు రూ.147 కోట్లు ఖర్చు చేశాము. ఆదిలాబాద్‌లో రూ.500 కోట్లు ఖర్చు చేసి సాత్నాలా, పట్టివాగు, సుద్దవాగు కంప్లీట్ చేశాము, ఇది గాక జూరాల ప్రాజెక్టుకు ఒక్క పైసా పెట్టలేదన్నారు. రూ.551 కోట్లు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పెట్టకుండా పూర్తిగా విఫలం అయ్యారు. దేవాదుల, అలీసాగర్, గుత్ప, నెట్టెంపాడు, కల్వకుర్తి, ఆర్‌డీఎస్, భీమా, కోయల్‌సాగర్‌లు ఆ రోజే చేశాము తప్ప ఈ రోజు కొత్తగా పెట్టినవి కాదు.

ఆ రోజు కన్‌ఫ్యూజన్ లేకుండా స్టార్ట్ చేసి టెండర్లు పిలిచి ముందుకు పోయాము. ఎందుకు ఈ విషయం చెబుతున్నానంటే, మొత్తం ఉండే వాటర్‌కు మనం ప్రాజెక్టులు ప్రిపేర్ చేసుకొని టెండర్లు పిలిచి ముందుకు పోవలసిన పరిస్థితిలో అనుమానాలు, అపోహలు వస్తున్నాయి. దానిని క్లారిఫై చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దాని కోసం చెబుతున్నాను. ఉత్తరాంధ్రలో కూడా మద్దివలస, ఆండ్ర, వంశధార, వెంగళరాయ సాగర్, పెద్దగడ్డ, తోటపల్లి ఇవన్నీ కూడా అప్పుడే ప్రారంభించాము. ఇది కాక కృష్ణా డెల్టాకు సంబంధించి మనవాళ్లు రకరకాలుగా మాట్లాడారు. ఉదయం స్టేట్‌మెంట్ ఇచ్చారు. తాటిపూడి పుష్కర్ లిఫ్ట్ ఇరిగేషన్ తెలుగుదేశం పార్టీ వారే చేశారు అని మాట్లాడే పరిస్థితికి వచ్చారు. మరి.. ఈ ప్రాజెక్టులు అన్నీ ఆ రోజు స్టార్ట్ చేస్తే మీరు చెప్పేది టీడీపీ హయాములో ఏమీ జరగలేదని అంటున్నారు. మేము చేశాము, ఆ రోజు నిర్లక్ష్యం అయింది, నిర్లక్ష్యం వచ్చింది కాబట్టి ఆందోళన కార్యక్రమం వచ్చింది అనే పరిస్థితికి వచ్చారు. అది కాకుండా మనం ఇప్పుడు ఏదైతే ఇక్కడ కూర్చుని మాట్లాడుతున్నామో, ఈ జీవోలు ఇచ్చారు. ఈ జీవో ఇచ్చినందువలన అనుమానాలు పెరిగే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు చేసిన పనికి జీవో ఇచ్చారు. ఇంతకుముందు కొన్ని జీవోలు ఉన్నాయి. టిఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్నికల్లో కలిపి పోటీ చేశారు. నిన్నటి ఎన్నికల్లో డిఫర్ అయ్యారు. చాలా స్పష్టంగా ఈ జీవోను అబ్జెక్ట్

చేస్తున్నారు. సీపీఐ, సీపీఎం కూడా నిన్న మునిసిపల్ ఎన్నికల్లో కలిసి పోటీచేశారు. మీరు వారిని కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోలేదు. మీ క్యాబినెట్‌లో అందరితో ఒకసారి మాట్లాడుకుని ఈ పరిస్థితి బసకచర్ల నుండి నీరు తీసుకుని పోయి పోతిరెడ్డిపాడుకు చేయాలనే మాట మీ వాళ్లతో మాట్లాడిన దాఖలాలు లేవు. ఈ విధంగా చేశారు కనుక ప్రజలలో అనుమానం వచ్చింది. శ్రీశైలం రిజర్వాయరు నీళ్లు మనం తీసుకుపోవలసిన.....ఈ హౌస్‌లో చెప్పారు. కృష్ణా డెల్టాకు పూర్తి అధికారం ఉందని చెప్పారు.

(అంతరాయం)

సబ్జెక్ట్‌కే వస్తున్నాను. డీవియేట్ కావడంలేదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడినపుడు కృష్ణా డెల్టాకు పూర్తి రైట్ ఉంది, నాగార్జున సాగర్‌కు రైట్ ఉందని మాట్లాడారు. చేసే పనులు చూచినప్పుడు అనుమానం రేకెత్తించే విధంగా చేశారు. చివరగా సిద్ధేశ్వరం పేరు కూడా చెప్పారు. ఎవరికీ అర్థం కానిది ఈ సిద్ధేశ్వరం ఎక్కడ నుండి వస్తుంది ఎక్కడ ప్రారంభం అవుతుంది, ఏ ప్రాంతాల నుండి వస్తుందో అర్థం కాని అయోమయ పరిస్థితిలో పడే స్థితికి వచ్చారు. మహబూబ్‌నగర్‌కు నీళ్లు వస్తాయని అన్నారు. ఇంకా ఎక్కడో నీళ్లు వస్తాయని మాట్లాడే పరిస్థితికి వచ్చారు. పూర్తి అవగాహనతో ఉన్నారా? మీరు, మీరు చర్చించుకున్నారా? వాటర్ అనేది సెన్సిటివ్ సబ్జెక్టు. ఈ సంవత్సరం అదృష్టం కొద్దీ వర్షాలు వచ్చాయి. మహారాష్ట్రలో 99 మి.మీ. అంటే ఒక్క సంవత్సరంలో పడే వర్షం ఒక్కరోజులో పడింది. ఆ వర్షం వచ్చింది కాబట్టి అది సముద్రంలోకి పోవాలి కాబట్టి వరదలు వచ్చాయి. అది చూసుకుని మొత్తం నీళ్లు ఉన్నాయని ఏమన్నా చేస్తాము అంటే చాలా ప్రమాదం అనే విషయం ఈ సభద్వారా తెలియజేస్తున్నాను. అందువలన కన్‌ఫ్యూజన్ క్రియేట్ అయింది. ఒకసారి ఆలోచించుకోవాలి.

ముఖ్యమంత్రిగారు మాట్లాడినపుడు కృష్ణా డెల్టాకు పూర్తి రైట్ ఉంది, నాగార్జున సాగర్‌కు రైట్ ఉందని మాట్లాడారు. చేసే పనులు చూచినప్పుడు అనుమానం రేకెత్తించే విధంగా చేశారు. చివరగా సిద్ధేశ్వరం పేరు కూడా చెప్పారు.

ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్స్ చూస్తే ఈ రోజు హైదరాబాద్ అసెంబ్లీలో ఒకటి చెబుతారు, కడప పోతే ఒకమాట మాట్లాడుతారు, గుంటూరు పోతే ఇంకొకమాట మాట్లాడడం, ప్రజలలో అనుమానం ఏమిటంటే, ఈ ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్స్ వలన ఈ రాష్ట్రంలో ఏదైతే గ్రావిటీ ద్వారా నీరు వస్తుందో వారికి లిఫ్ట్ ద్వారా ఇస్తామని అంటారు. ఇంకొకవైపు నికరజలాలు ఉన్నచోట వరదనీరు ఇస్తామని అంటారు. ఇంకొకవైపు ఆ బేసిన్ నుండి ఈ బేసిన్‌కు నీళ్లు తెస్తామని అంటారు. తేవచ్చు. లక్ష్మయ్యగారు అంటున్నారు, జాగ్రత్తగా మాట్లాడాలి, అందరూ వాచ్ చేస్తున్నారు అంటారు. దుమ్ముగూడెం నుండి నీళ్లు టెయిల్‌ఫాండ్‌కు తెచ్చి శ్రీశైలం నీళ్లు పూర్తిగా రాయలసీమకు ఇస్తామని అంటారు. బేసిన్‌లు మార్చివేసే పరిస్థితికి వచ్చారు. ఏదంటే అది మాట్లాడుతున్నారు. ఈ స్టేట్‌మెంట్స్ ఒకసారి చూడండి. కృష్ణా ఆయకట్టుకు గోదావరి నీళ్లు, సీమ పెండింగ్ ప్రాజెక్టులు కృష్ణ తరలింపు, దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నేరుగా టెయిల్‌ఫాండ్‌కు నీళ్లుఇచ్చి, టెయిల్‌ఫాండ్‌కు వచ్చిన నీళ్లు నాగార్జునసాగర్‌లోకి చేర్చి ఈ నీళు

రాయలసీమ ప్రాంతానికి తీసుకుని పోతామని చెప్పడం. శ్రీశైలం నీరు సీమకే అని కడప జిల్లా సభలో ముఖ్యమంత్రి అంటారు. డెల్టాకు గోదావరి, ఇంకొకవైపు సొరంగమార్గం ద్వారా మూడు సంవత్సరాలలో సాగునీరు అన్నారు. ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్‌కు పూర్తిగా నీళ్లు ఇవ్వలేకపోయారు. మూడు సంవత్సరాలలో ఇది చేస్తామని ఒక సంవత్సరం క్రింద చెప్పారు. తెలంగాణలో ప్రతి ఎకరానికి గోదావరి జలాలు ఇస్తామని మళ్లీ మాట్లాడుతున్నారు. ఈ స్టేట్‌మెంట్స్ ఇచ్చిన తరువాత కృష్ణా రివర్ నీళ్లు ఉపయోగించుకోవడంలో బచావత్ 2000 సంవత్సరంతో అయిపోయింది. కొత్త ట్రిబ్యునల్ వచ్చింది.

మనకు ఇచ్చే నీళ్లు ఎక్కువ ఇస్తున్నారు తగ్గించాలని కర్ణాటక, మహారాష్ట్ర మన ముందు ఫైట్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మీరు ఏమిచేయాలి? అందరికీ, రాష్ట్రంలో ఉండే అన్ని రాజకీయ పార్టీలను, మీ పార్టీలో ఉన్న అన్నిప్రాంతాల వ్యక్తులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని అందరం కలిసి ఏ విధంగా ముందుకు పోవాలో పోవలసిన అవసరం ఉంది. ఇక పోతిరెడ్డి పాడుకు గోదావరి నీళ్లపైన, కృష్ణా అధికజలాలు, మిగులు జలాలు, తరుగు జలాలు నీటిపై ఒక అవగాహనకు వచ్చాము. ప్రాజెక్టువైజ్ పనులు చేయాలని అనుకున్నాము. వాటిని ఇంప్లిమెంట్ చేయాలి. అది చేయకుండా ఎక్కడికక్కడ కనఫ్యూజన్ చేసే పరిస్థితికి వస్తున్నారు. అయోమయంలో పడేసే పరిస్థితికి వస్తున్నారు, దీనివలన ట్రిబ్యునల్ దగ్గర ఎంత నష్టం వస్తుంది ఆలోచించండి. మనందరం కలిసి కర్ణాటకపైన, మహారాష్ట్రపైన పోరాడి, కేంద్రంపైన ఒత్తిడి తేవలసిన సందర్భంలో మీరు చేస్తున్న పని వలన మనలో మనకు చీలికలు, విద్వేషాలు, విభేదాలు రావడం ఇది మంచిదా అని అడుగుతున్నాను. ఎందుకు తొందర పడ్డారని అడుగుతున్నాను. మొన్న వర్షాలు రావడం వలన 56 టీఎంసీలు పోతిరెడ్డిపాడుకు తీసుకుని పోతున్నాము. నికరజలాలు ఉన్నపుడు తీసుకుని పోయే అవకాశం లేదు. వరద వస్తే, మిగులు జలాలు వస్తే తీసుకుని పోయే అవకాశం ఉంది.

అందరినీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవలసిన అవసరం ఉందా లేదా? ఈ విధంగా డిఫరెన్సెస్ పెరుగుతున్నాయి. ఇంకొక మాట అన్నారు. ఒక విషయం, రోశయ్యగారూ, మీరు కూడా ఆలోచించాలి. మొదటి నుండి టీడీపీ ప్రాజెక్టుల విషయంలో ఎక్కడా విభేదించడంలేదు. క్లారిటీతో పోతున్నాము. ఎక్కడ అవార్డు చేశారో, అవినీతి విషయంలో ఎక్కడ అవార్డు చేశారో అక్కడ డిఫర్ అవుతున్నాము. ఈ వారం రోజుల్లోనే ఎన్ని స్టేట్‌మెంట్ వచ్చాయో మీరే చూశారు. దానిపైన ఒక బాధ్యత కల పొలిటికల్ పార్టీగా తప్పకుండా డిఫర్ అవుతాము. ఆ విషయంలో రాజీ లేదు. మీరు డిఫర్ కాకుండా ప్రాజెక్టులు కడతామంటే డిఫర్ అయ్యే సమస్య లేదు. తప్పకుండా కోఆపరేట్ చేస్తాము. రోశయ్యగారు చెప్పాలి. తెలుగుగంగ విషయంలో రామారావుగారు ఆ రోజు ఆయన ప్రారంభిస్తే, ఎన్ని విధాలుగా ఎస్యూర్డ్ వాటర్ కావాలని, ఇప్పుడే ఎనౌన్స్ చేయాలని మీరు ఇబ్బంది పెట్టారు. మేము ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు. ప్రాజెక్టులు కావాలని అంటున్నాము. కృష్ణాకు వెళ్లి 150 సంవత్సరాల డెల్టా, రైట్ ఉందని మాట్లాడి, కర్నూల్ వచ్చి నీళ్లు ఇచ్చి తీరాలని మాట్లాడారు.

మేము ఆ విధంగా ఎక్కడా మాట్లాడలేదు. పులిచింతల విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాము. మొన్న కూడా మాట్లాడుతూ, ఒక శాసనసభ్యున్ని కంట్రోల్ చేయలేకపోయారని మాట్లాడారు. మీరు ఏ ప్రాజెక్టు గానీ కడుతుంటే టీడీపీ శాసనసభ్యుడు గానీ, కార్యకర్త గానీ

ఎక్కడైనా ఇబ్బంది పెట్టిన పరిస్థితి ఉందా? ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు. మీరు అవినీతి చేస్తున్నా, ప్రాజెక్టుల నిర్మాణంపై సమస్య క్రియేట్ చేయడంలేదు. గట్టిగా చెబుతున్నాము. అవినీతిపై పోరాడుతున్నాము. అక్కడ రాజీ పడరాదని కోరుకుంటున్నాము. ఇక ఆర్‌డీఎస్ విషయం, అక్కడ ఎప్పటినుండో తూములు ఉన్నాయి. నీళ్లు రాలేదు. గ్యాప్ ఆయకట్టు వచ్చింది. దానిపైన అక్కడ కర్నూలు శాసనసభ్యులు గానీ, మహబూబ్‌నగర్ శాసనసభ్యులు ఉంటే ముఖ్యమంత్రిగారు వెళ్లి రెండు వైపులా మాట్లాడే పరిస్థితి వచ్చింది. ఆ రోజు లింక్ కెనాల్ తెచ్చి ఆయకట్టు పూర్తిచేశాము. రెండు ప్రాంతాలవారికి న్యాయం జరగాలని, రైతులకు న్యాయం జరగాలని పోతే రాజకీయ లబ్ధి కోసం రెచ్చగొట్టారు. హైదరాబాద్‌కు కృష్ణా జలాలు డ్రింకింగ్ వాటర్ కోసం అక్కంపల్లి నుండి తెస్తే అది కూడా రాజకీయం చేశారు.

నేను ఏమంటున్నానంటే, మీలో కొన్ని డిఫరెన్సెస్ ఉన్నాయి. నీటి సమస్యను రాజకీయంగా ఉపయోగించుకోవాలని అనుకుంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఎందుకంటే నికర జలాలు మనకు లేవు. నికర జలాలు ఎల్‌కేట్ అయిపోయాయి. మనకు ఉండేదంతా ఇప్పుడు మిగులు జలాలు, ఫ్లడ్ వాటర్ ఉంది. మనం రెండు రాష్ట్రాలతో ఫైట్ చేయవలసిన అవసరం ఉంది. కేంద్రంపై ఒత్తిడి చేయవలసిన అవసరం ఉంది. మనం మన న్యాయమైన హక్కులను సాధించుకోవాలి. ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే, మేము సరిగ్గా పని చేయకనే వేర్పాటు ధోరణులు వచ్చాయని అన్నారు. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వచ్చింది. 1972లో ప్రత్యేక ఆంధ్రా ఉద్యమం వచ్చింది. అప్పుడు తెలుగుదేశం పార్టీ ఉందా? మీరు ఎందుకు ఈ విధంగా మాట్లాడాలి? తెలంగాణ రాష్ట్ర సమితితో పొత్తు పెట్టుకుని, ఈ రోజు పనయిపోయిన తరువాత తెలంగాణ రాష్ట్ర సమితితో సంబంధం లేదనే పరిస్థితికి వచ్చారు. మీరు మాట్లాడుతున్నారు కానీ, మేము ఎప్పుడూ అలా అనలేదు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మేము ఆ రోజు కానీ, ఈ రోజు కాని, సమైక్య ఆంధ్రప్రదేశ్‌గా ఉండాలి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కావాలి, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా ముందుకు పోవాలి, దానికి ప్రభుత్వాలు కృషి చేయాలని మేము ఆ రోజూ మాట్లాడాము, ఈ రోజూ మాట్లాడుతున్నాము. అధికారం కోసం ఒక మాట, అధికారం లేనపుడు ఇంకొక మాట ఎప్పుడూ మాట్లాడలేదు. ఈ రోజు చాలా సమస్యలున్నాయి, ఇంత గందరగోళం కావడానికి వీలు లేదు. ఇక్కడ ఉండే బాధ్యత కలిగిన రాజకీయ పక్షాలు, మంత్రులూ, శాసన సభ్యులూ ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ప్రాజెక్టులు కట్టడం ఎంత ముఖ్యమో, నీరు తెచ్చుకోవడం కూడా అంతే ముఖ్యం. మనలో విద్వేషాలు వస్తే, సమస్యలు కూడా జటిలం అవుతాయి. అది కూడా ఆలోచించుకోవాలి. ఈ రోజు అన్ని పార్టీలూ డిమాండ్ చేశాయి. మన ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఇష్యూను ఎంతో సక్సెస్‌ఫుల్‌గా గందరగోళంలో పడేశారు. మేము మొత్తం ప్రాజెక్టులను కట్టేసాము అనే నెపంతో కర్ణాటక, మహారాష్ట్రలను అప్రమత్తం చేయడం, రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో విభేదాలు వచ్చేటట్లుగా, మనస్పర్ధలు వచ్చేటట్లుగా చేశారు. మొత్తమంతా గందరగోళమయ్యే పరిస్థితి వచ్చింది. ప్రతి ఒక్కరికీ అనుమానం ఉంది. ఈ సంవత్సరం అందరూ

పనులలో ఉన్నారు, బాధ లేదు. కానీ, ఈ సంవత్సరం కృష్ణా డెల్టాకు నీళ్లు ఎక్కడ నుంచి వస్తాయి? గోదావరి నుంచి వస్తాయా? పులి చింతల నుంచి వస్తాయా? దుమ్ముగూడెం నుంచి లిఫ్ట్ ద్వారా వస్తాయా? అనేది అర్థం కావడం లేదు. ప్రతి ప్రాంతం వారికి నికర జలాలు వస్తాయా? మిగులు జలాలు వస్తాయా? ఫ్లడ్ వాటర్ వస్తుందా? అనేది కన్ఫ్యూజన్ ఉంది.

బేసిన్ టు బేసిన్ మార్చినపుడు పోలవరం నుంచి నీరు కృష్ణా డెల్టాకు ఇచ్చేందుకు ప్రకాశం బ్యారేజ్‌కు తీసుకువస్తే, అందులో 45 టి.ఎం.సి.లు మనకు వస్తే, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు 35 టి.ఎం.సి.లు కట్ చేసుకునే పరిస్థితి ఉంది. ఈ రోజు ఈ హౌజ్‌లో అందరూ ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. పోతిరెడ్డిపాడు ఒక ఇష్యూ. ఏయే ప్రాజెక్టులకు నికర జలాలు ఇచ్చారు, మిగులు జలాలు ఇచ్చారు. ఫ్లడ్ వాటర్ ఎంత వస్తోంది, ఏయే ప్రాజెక్టులు ఏయే ప్రాంతాలలో అనుకుంటున్నాము, ఏ విధంగా ప్రయారిటైజ్ చేయాలి అనేది ఆలోచించుకోవలసిన బాధ్యత మన అందరిపైనా ఉంది. అట్లా కాకుండా ఏ పార్టీకి ఆ పార్టీ ముందుకు వెళ్లి ప్రజలను రెచ్చగొట్టడం, రాజకీయ లబ్ధి పొందడం మంచిది కాదు. ఇంకొక విషయం మీరు ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు. ప్రాజెక్టులను మేమూ చేశాము. మీరు ఈ రోజు చేస్తామని అంటున్నారు, చేయండి, కాలమే నిర్ణయిస్తుంది. ఏ ప్రభుత్వం వచ్చినా, ఇరిగేషన్ ప్రాజెక్టులను కన్‌స్ట్రక్ట్ చేయాలి. అభివృద్ధి కార్యక్రమాలను చేయాలి, అందులో అనుమానాలు లేవు. ఎవరెవరు ఏమేమి చేశారనేది ముందుకు వెళ్లినపుడు తెలుస్తుంది. నేను ఒక్కటే కోరుతున్నాను.

పోతిరెడ్డిపాడు జి.వో.ను ఎబేయెన్స్‌లో పెట్టండి. ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి, ఒక టెక్నికల్ కమిటీ వేయండి, అందరం కూర్చుందాము. ఎస్.ఆర్.బి.సి., కె.సి. కెనాల్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, ఎస్కేప్ ఛానెల్ వీటన్నిటి గురించి క్షుణ్ణంగా ఆలోచిద్దాము, వాటికై టెక్నికల్ ఒపీనియన్ తీసుకుందాము. ఇవన్నీ డిస్కస్ చేసి ముందుకు పోదాము. ఒక మంచి పని చేయదలచుకున్నపుడు, మిగులు జలాలను తీసుకోవాలనుకున్నపుడు అందరినీ కన్విన్స్ చేసి ముందుకు పోతే బాగుంటుంది. దీనిపైన క్లారిటీ తీసుకుందాము. ఇక్కడ రాగద్వేషాలు కాని, భేషజాలు కాని లేకుండా అందరమూ కూర్చుని నిర్ణయం తీసుకుని, మన రాష్ట్రానికి ఎటువంటి ప్రాబ్లమ్ లేకుండా చేసి, పొరుగు రాష్ట్రాలతో మనకు న్యాయంగా రావలసిన నీటిని గురించి పోరాడుదాం, నీరు తెచ్చుకుందాం. మనవి లోయర్ రైపేరియన్ రైట్స్. మనం దిగువ భాగంలో ఉన్నాము. వారు ఎగువన ఉన్నారు. ఎగువన ఉన్న వారు ఇల్లీగల్‌గా ప్రాజెక్టులు కట్టి, మీ ఇష్టమొచ్చింది చేసుకోండని అంటున్నారు. కృష్ణానది పైన వారి ఇష్టమొచ్చినట్లుగా ప్రాజెక్టులు కట్టారు. మనమందరం ఐకమత్యంగా ఉండాలి, యునైటెడ్‌గా ఉండాలి. దయచేసి ఈ విషయాలను గురించి అందరూ ఆలోచించాలని, ఈ జి.వో.ను ఎబేయన్స్‌లో పెట్టాలని, టెక్నికల్ కమిటీ వేయాలని, మనస్పర్ధలు, అపోహలు లేకుండా ఆలోచించి ఫైనలైజ్ చేయాలనీ కోరుతున్నాను.

KONERU RANGA RAO COMMITTEE
RECOMMENDATIONS

Implementation

కోనేరు రంగారావు కమిటీ నివేదిక సిఫారసులపై చర్చ

లఘు చర్చ

26 జూలై, 2007

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అసైన్‌మెంట్ భూముల గురించి మాట్లాడుతూ, ఈ నివేదికను పటిష్టంగా అమలుపరచడానికి కొన్ని సవరణలు చేసినట్లు రిప్లై ఇచ్చారు. పేదవారికి జాగా ఇవ్వకుండా ఇళ్లు కట్టించి ఇస్తామని అన్నారు. అసలు ఇళ్ల స్థలాలే ఇవ్వమని చెప్పడం జరిగింది. ఒక బృహత్తర కార్యక్రమాన్ని తీసుకొన్నామని చెపుతున్నారే తప్ప, ఇందులో మీరు ఏ మాత్రం పద్ధతి లేకుండా సమాధానం చెప్పారు. మీకు దీంట్లో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తెలియజేస్తున్నాను. రాష్ట్రం మొత్తంలో, హైదరాబాద్‌లో కూడా ప్రతి ఒక్క మండల హెడ్ క్వార్టర్స్ ఆందోళనలు జరుగుతున్నాయి. సి.పి.ఐ., సి.పి.ఎమ్. ఆందోళనలు చేస్తుంటే కొన్ని వేల మంది వచ్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి ఉంది. కనీసం మాకు ఇంటి జాగా అయినా వదిలిపెడతారా? భవిష్యత్తులో ఇదైనా దొరుకుతుందా? మొత్తం వీరే ఆక్యుపై చేసుకొనే పరిస్థితి వస్తుందా? అన్న ఆందోళనలో ప్రజలు ఉన్నారని తెలియజేస్తున్నాను. చరిత్రలో ఎప్పుడూ ఇంత ఆందోళన రాలేదు. షెడ్యూల్డు కులాలు,

తెగలు, మైనారిటీ వర్గాలు, వెనుకబడిన తరగతుల వారు, పేదవారు చాలా ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా చేసిన కార్యక్రమాలు ఏమీ లేవు. దీంతో జనం ఎక్కడికక్కడ తిరుగుబాటు చేసే పరిస్థితుల్లోకి వస్తున్నారు. మీరు లాఠీలతో కొట్టినా దౌర్జన్యంగా పోలీసులు స్టేషన్‌లో పెట్టినా, భయపడకుండా మళ్లీ మళ్లీ రోడ్డుపైకి వస్తున్నారు. దీన్ని బట్టి సమస్య ఎంత జఠిలంగా ఉందో అర్థమౌతోంది. మళ్లీ మీరు మా తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత 'ఇందిరమ్మ ఇళ్ల స్థలాల' గురించి, గడచిన రెండు సంవత్సరాల క్రింద, అంటే 2006-07, 2007-08వ సంవత్సరానికి, గ్రామీణ ప్రాంతాల్లో రెండు సంవత్సరాలకు గాను రూ.400 కోట్ల చొప్పున 800 కోట్లు అని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో వంద కోట్ల చొప్పున చెప్పారు. సంవత్సరానికి 500 కోట్లు, 500 కోట్లు పెడితే, రెండు సంవత్సరాల్లో వెయ్యి కోట్లు ఖర్చు పెట్టాలి.

మీరు మొత్తం విడుదల చేసింది రూ.131 కోట్లు. ఖర్చు పెట్టింది రూ.98 కోట్లు. దీనిని బట్టి మీరు ఆలోచించుకోవలసింది మీరు బడ్జెటులో కేటాయించిన నిధుల్లో కనీసం 10 శాతం మొత్తాన్ని కూడా మీరు పేదలకు ఖర్చు పెట్టలేదు. బడ్జెట్‌లో ఫిగర్సు పెట్టి పేదలను మోసం చేయడం తప్ప ఇంకోటి కాదని తెలియజేస్తున్నాను.

ఇంకో ప్రక్కన మీరు ఇందిరమ్మ ప్రభలో చాలా అర్భాటంగా నవంబర్ 14, 2004లో దీనిని ప్రారంభించారు. దానిలో చూస్తే సాయిల్ అండ్ మాయిశ్చర్ కన్సర్వేషన్ కార్యక్రమం గానీ కాంప్రెహెన్సివ్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అని పెద్ద ఎత్తున మాట్లాడారు. 3 లక్షల 94 హెక్టార్సు కోసం రూ.500 కోట్ల ప్రాజెక్టు తయారు చేశామని చెప్పారు. దీనికి నాబార్డ్ రూ.450 కోట్లు ఇచ్చింది. మీరు రూ.124 కోట్లు పెట్టాలి. మొత్తం కలిపి రూ.550 కోట్లు. అయితే ఇందులో మీరు ఇంతవరకూ ఖర్చు పెట్టింది. రూ.198 కోట్లు. మొత్తం నాబార్డు ఇచ్చిన డబ్బులు, మీరు పెట్టవలసిన డబ్బులు మిగిలిపోయాయి. మొత్తం రూ.352 కోట్లు మిగిలిపోయాయి. ఇది ఆర్ఐడీఎఫ్ -9, ఆర్ఐడీఎఫ్- 10 కింద వచ్చింది. వచ్చి 3 సంవత్సరాలు అయిపోయింది. ఈ 3 సంవత్సరాలలో మీరు ఖర్చు పెట్టలేదు కాబట్టి, తర్వాత ఆర్ఐడీఎఫ్- 11, ఆర్ఐడీఎఫ్-12, ఆర్ఐడీఎఫ్-13 వచ్చింది. కానీ మీరు ముందు ఇచ్చిన వాటిని ఖర్చు పెట్టలేదు కాబట్టి, మీరు ఖర్చు పెట్టలేరన్న ఉద్దేశ్యంతో వారు మీకు ఇవ్వడం మానేశారు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు ఒకసారి ఈ విషయాలను ఆలోచించుకోవాలి. నాకు అభ్యంతరం లేదు. మీరు నేను చెప్పే దాన్ని రాసుకోండి. తర్వాత రిప్లై ఇవ్వండి. పేదవారి పైన, అందులో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారిపై మీకు ఎంత అభిమానం ఉందో దీనిని చూస్తేనే అందరికీ అర్థం అవుతుంది. నా దగ్గర ఉన్న డాక్యుమెంట్సు అన్నీ ఇస్తాను. చూడండి, తర్వాత మీరు సమాధానం చెప్పండి. మీకు ధైర్యం ఉంటే. ఈరోజు మీరు చూస్తే 3 విడతలలో ఈ ప్రభుత్వం 4 లక్షల 37 వేల ఎకరాల భూమి పంచింది. ఇవన్నీ కాగితాల మీదే ఉన్నాయి. ఆధీనంలో ఉన్న భూములనే తిరిగి పంచారు. ఒకరికి ఇచ్చిన భూములను తిరిగి లాగేసుకుని మరొకరికి పంచారు. తండ్రుల

భూములను పిల్లలకు ఇచ్చారు. ట్రాన్స్‌ఫర్ చేశారు. పట్టాలు ఇచ్చారు. భూములు చూపించలేదు. రాళ్లూ రప్పలతో కూడిన భూములు ఇచ్చారు. ఆక్రమణలుండే అన్ని భూములను ఇచ్చి చేతులు దులుపుకునే పరిస్థితి వచ్చింది. నేనీ ప్రభుత్వాన్ని ఒకటి అడుగుతున్నాను. మీకు ఎంత శాంక్టిటీ ఉంది? ఎంతవరకు మీరు చేస్తున్నారో ఒక ఉదాహరణ మీరు చెప్పండి. నిన్న కూడా అసెంబ్లీకి వచ్చి ఆల్ పార్టీ వారూ కలిశారు.

2006 ఆగస్టులో మెదక్ జిల్లాలో ప్రధానమంత్రి ఈ భూపంపిణీ కార్యక్రమం పెట్టారు. ఆ కార్యక్రమం పెడితే రెండవ విడత భూపంపిణీ ఎంతో ఆర్భాటంగా బ్రహ్మాండంగా చేయించారు. మద్దళి గ్రామం వద్ద జరిగిన కార్యక్రమంలో 20 వేల దళిత కుటుంబాలకు, 40 వేల ఎకరాల భూమిని పంచారు. అక్కడ ఉండేది 9 ఎకరాల భూమి. ఆ 9 ఎకరాలూ ఇచ్చి, వేరే వారికి 40 ఎకరాలూ ఇచ్చారు. అక్కడ పెద్ద గొడవ అయితే ఇంతవరకూ కూడా మీరు అక్కడ భూమి చూపించే స్థితిలో లేరు. ఇది వాస్తవం అవునా కాదా చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇక రెండవ ప్రక్క కొండపాక మండలం తిరిశన్నగండిలో 100 ఎకరాల భూమి ఉంటే, ప్రధాన మంత్రిచే పంపిణీ చేయించారు. భూమి ఉన్న వారికే భూమిచ్చారు. మీరు కామినీ బాయి అనే ఆమెకు భూమి ఇచ్చారు. ఆమెకు ఆల్రెడీ 5 ఎకరాల భూమి ఉంది. మీరు ఆ విధంగా భూమి ఉన్న వారికే భూమి ఇస్తున్నారు తప్ప, పేద వారికి భూమి పంచే పరిస్థితి లేదు.

ఈరోజు మీరు, మంత్రి గారు ఆలోచించినట్లయితే, హైదరాబాద్ వరంగల్ రూట్‌లో నేమురగోమ్ల అనే విలేజ్ ఉంది. ఇందిరా క్రాంతి పథకంలో దీనిని ఇచ్చారు. డెవలప్ చేశారు. దీనిని చూస్తే ఇది భూదాన ఉద్యమంలో వచ్చిన భూమి, పేదవాళ్లకు చెందవలసిన భూమి ఇది. వాళ్లే దానిని డెవలప్ చేసుకున్నారు. కావాలని దౌర్జన్యంతో ఆ ఊర్లో ఉపేందర్ రెడ్డి పట్వారి, సంజీవ రెడ్డి ఈ ఇద్దరూ కలసి ఆ భూములన్నీ లాక్కున్నారు. అందులో ఎల్ఐ లిష్టు 30 సంవత్సరాల నుంచి నా వద్ద ఉంది, నేనే అనుభవిస్తున్నాను అని ఆల్ ఆఫ్ సడన్‌గా లాక్కున్నారు. దానిని తిరిగి ఇమ్మని అందరినీ అడిగాను. వాళ్ల చుట్టూ తిరిగాను. కానీ ఎవరూ సమాధానం చెప్పే పరిస్థితిలో లేరు అని ఆ గ్రామవాసి బాధపడుతూ చెప్పారు. అలాగే నేను చదును చేశాను అన్నీ రెడీ చేశాను, ఆ విధంగా రెడీ చేస్తే కావాలని లాక్కుని నాకు ఇవ్వకుండా చేస్తున్నారు అని గిడ్డం నాగయ్య వాపోయాడు. చిట్యాల మండలం, మైలాలపల్లి గ్రామం ముఖ్యమంత్రి ఎస్టేట్ ప్రక్కనుండే ప్రదేశం అక్కడ 400 ఎకరాలు గవర్నమెంటు ల్యాండు ఉంది. అందులో ఒక్క సెంటు భూమి కూడా మాకు ఇవ్వలేదని శ్రీరాములు బాధపడుతున్నాడు. ఏ ఆధారం లేని ఈశ్వరమ్మయితే మాకు చెందవలసిన భూమిని భూస్వాములు అనుభవిస్తున్నారని బాధపడటం జరిగింది. ఇంకోరు సుబ్బారాయుడు అయితే మేం కాళ్లరిగేలా తిరిగాం, ఇంతవరకూ భూమి ఇవ్వలేదని అంటున్నారు. మూడుసార్లు తిరిగారు. మీరు 3 సార్లు కార్యక్రమం పెట్టారు. మరి ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నాను.

ఈ విధంగా నేను చెప్పినవి కొన్ని ఎగ్జాంపుల్స్ మాత్రమే. ఇంకా కోకొల్లలు ఉన్నాయి. దానియొక్క పర్యవసానం, రియాక్షన్ రాష్ట్రం మొత్తంలో ఉందని నేను తెలియజేస్తున్నాను. ఇంకో విషయం ఈ ప్రభుత్వం తీసుకున్న అస్తవ్యస్త విధానాల వల్ల ఎంత దారుణంగా తయారైంది అంటే

అవుటర్ రింగ్‌రోడ్‌లో, హిమాయత్ నగర్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేటలో పెసరకాయల సత్తెమ్మ, ఈవిడ అయితే వాళ్లు చేసిన ఘనకార్యానికి దిగులుతో, హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయే పరిస్థితి వచ్చింది. మీరు చేసిన కార్యక్రమాల వల్ల వారు చనిపోయే పరిస్థితి వచ్చింది. మీరు ఇళ్లు కట్టాము అంటున్నారు. ఎక్కడకట్టారు? మీరు కట్టిన ఇళ్లన్నీ పేద వారికి దక్కలేదు. మీ వారికి దక్కాయి. ఈరోజు ఈ ఇళ్ల కార్యక్రమం చాలా దారుణమైన ప్రహసనంగా తయారైంది. మీరు ఈ ఇళ్లు కట్టే కార్యక్రమం కేవలం కాగితాల మీద ఉంది తప్ప మరొకటి కాదు. మా ఎమ్మెల్యే చెప్పారు. అక్కడ జిల్లా సమీక్షా సమావేశంలో అక్కడ హౌసింగ్ మినిస్టర్ ఉన్నారు. జిల్లా మంత్రి ఉన్నారు. వారి సమక్షంలోనే ఇందిరమ్మ గ్రామాలలో ఇళ్లుకట్టడంలో చాలా అవకతవకలు జరిగాయి అని జోగులు గారు చెబితే, ఆయన పైన దౌర్జన్యం చేసే పరిస్థితి వచ్చింది. వారు చెప్పడమే కాదు, జిల్లా సమీక్షా సమావేశాలకు మీ ముఖ్యమంత్రి గారు పోతే అక్కడి ఇందిరమ్మ కాకిలెక్కలు విని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇదే శ్రీకాకుళంలో ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు డీడీఆర్ఎస్ మీటింగ్‌లో, ఎంపీలు, ఎమ్మెల్యేలు అందరూ చాలా బాధపడిపోయి ఈ లెక్కలన్నీ మనమే ఇచ్చాం, ఇళ్లన్నీ మనమే శాంక్షన్ చేశాం, ఇప్పుడు అధికారులను మీరు సస్పెండ్ చేస్తున్నారు. ఆ విధంగా సస్పెండు చేయవద్దని ప్లానింగ్ బోర్డు చైర్మన్ పైన ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ రోజు రాష్ట్రంలో మీరే చాలామందిని సస్పెండ్ చేశారు. అవకతవకలు జరిగాయని మీరే ఒప్పుకున్నారు. అక్కడ కొంత మంది మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల ఒత్తిడి మూలంగానే హౌసింగ్ అధికారులు తప్పు చేశారని, కాబట్టి వారి మీద యాక్షన్‌తీసుకోవద్దని మీ వాళ్లే చెప్పే పరిస్థితి ఉంది. ఈ రోజు ఇందిరమ్మ గ్రామాలలో... మీరే చెప్పారు ఇళ్లు కూడా కట్టిస్తున్నామని. అందుకే రిఫరెన్సు ఇస్తున్నాను. మీ మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో మేము ఇంటి జాగాలు ఇవ్వడం లేదు ఇళ్లే కట్టిస్తున్నామని చెప్పారు. మీ మంత్రి గారే చెప్పారు కాబట్టి ఆ విషయాన్ని రిఫరెన్సు ఇస్తున్నాను.

మీరు ఇళ్లకు సంబంధించి కాకిలెక్కలు చూపించి ప్రజలకు అందకుండా చేస్తున్నారు. బినామీ పేర్లతో లెక్కలు చూపిస్తున్నారు. ఇందిరమ్మ గ్రామాలతో విసిగిపోయారని మీ ఎంఎల్ఏలు చెప్పే పరిస్థితి వచ్చింది. ఇందిర ఆవాస్ యోజనలో 1,33,914 ఇళ్లు వచ్చాయి. వాటిని అందులో కలిపి వేశారు. కొన్ని గ్రామాలలో ఇళ్లు ఇచ్చే పరిస్థితి లేదు. గైడ్‌లైన్సును వయిలేట్ చేసి ఇళ్లు ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఇంటికి రూ.25 వేలు ఇస్తున్నారు. సిమెంటు, స్టీలు, ఇటుక, కూలీల రేట్సు బాగా పెరిగాయి. మీరు ఇచ్చే డబ్బులు సరిపోవు, పేదవాళ్లంతా అప్పుల వలయంలో చిక్కుకుంటున్నారు. ఇళ్లు కట్టకుండా దొంగ లెక్కలు తీసుకునే పరిస్థితి వస్తుంది. ముందు కట్టిన ఇళ్లకు బిల్లులు తీసుకుంటున్నారు. మధ్యలో రెండు, మూడు ఇళ్లు ఐస్ ఫ్యాక్టరీలు, బంగళాలు కట్టుకుంటున్నారు. అందుకని 35 మందిని సస్పెండ్ చేశారు. ఇంకా చాలామందిని సస్పెండ్ చేసే పరిస్థితికి వచ్చారు. దీనికి స్వచ్ఛంద అవినీతి వెల్లడి పథకం పెట్టారు. మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పారు. అక్రమాలు జరిగాయి. స్వచ్ఛందంగా ఒప్పుకుంటే యాక్షన్ లేదని ఒక జీఓ ఇచ్చారు. మెమో నెం.5612 జూలై-5, ఈఅండ్‌పీ ఇందిరమ్మ ఫేజ్ క్రింద 1/2006లో

సర్క్యులర్ జారీ చేశారు. 8 రకాల అక్రమాలను తెలుపుతూ జూలై 13 ఆఖరి తేది పెట్టారు. తరువాత జూలై 25వ తేదీకి పెంచారు. థర్డ్ పార్టీ వెరిఫికేషన్ ఎంతవరకు వచ్చింది? మీరు కట్టిన ఇళ్లలో నిజాయితీగా ఎంతమంది పేదవారికి అందాయి? బినామీ పేర్లతో ఎంతమందికి ఇచ్చారు? ఖద్దరు చొక్కాలు వేసుకొని ఖద్దరు టోపీలు పెట్టుకొని పేదవారిని మోసం చేశారు.

దీనిని నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మీకు ధైర్యం ఉందా? ఇళ్లు అన్నీ ఫార్స్‌లాగా తయారయ్యాయి. వారు కట్టే ఇళ్లు లెక్కల వరకే పరిమితం అవుతున్నాయి. వారి పేరుతో 2, 3 ఇళ్లు కట్టడం, పశువుల దొడ్లు, బంగళాలు కట్టడం వల్ల పేదలలో రియాక్షన్ వచ్చింది. భూమికి ఎందుకింత గిరాకీ వచ్చిందో ఆలోచించాలి. హైదరాబాద్‌లో ఇటీవల ఆర్థిక సమస్యలు మొదలయ్యాయి. ఏదైనా పెంచగలం కాని, భూమిని పెంచే అవకాశం లేదు. దానికి విలువ పెరుగుతుంది. పేదవారి ఇంటి ముందు భూమి కనిపిస్తుంది. ఇతనికి ఇంటి జాగా లేదు. ఆ భూమి కోటీశ్వరులకు ఇస్తున్నారు. నాకు రెండు సెంట్లు భూమి ఇవ్వమంటే ఇవ్వడంలేదని బాధ పడుతున్నారు. తెలుగుదేశం హయాంలో భూమి పట్టాలు ఇస్తే మీరు రాగానే అవన్నీ క్యాన్సిల్ చేశారు. వాళ్లు పేదవారు కాదా? అవన్నీ ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

(అంతరాయం)

పేదవారి ఇంటి ముందు భూమి కనిపిస్తుంది. ఇతనికి ఇంటి జాగా లేదు. ఆ భూమి కోటీశ్వరులకు ఇస్తున్నారు. తనకు రెండు సెంట్లు భూమి ఇవ్వమంటే ఇవ్వలేదని బాధ పడుతున్నారు. మా హయాంలో పట్టాలు ఇస్తే మీరు అవన్నీ క్యాన్సిల్ చేశారు.

హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో పేదవారికి ఇంటి జాగా ఇస్తే ఆ ఇంటి జాగా క్యాన్సిల్ చేసే పరిస్థితికి వచ్చారు. పేదవారికి ఇంటి జాగా ఉండవలసిన అవసరం లేదా? దానిని రాజీవ్ గృహకల్ప క్రింద ఇళ్లు కట్టిస్తామని, పేదవారి ఇంటి జాగా కూడా లాక్కునే పరిస్థితి వచ్చింది. నేను ప్రూవ్ చేస్తాను. చాలామందికి పాత ఇంటి జాగాలు తీసివేసి ఇళ్లు ఇస్తామనే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలో భూమి విలువ పెరిగింది. దానికి అనేక కారణాలున్నాయి. ఆర్థికంగా చాలామందికి డబ్బులు వచ్చాయి. ఎక్కడ ఇన్వెస్ట్ చేయాలో తెలియక వారు భూములు కొంటున్నారు. ఆటోమేటిక్‌గా రేట్లు పెరిగే పరిస్థితి వచ్చింది. సామాన్య ప్రజలు రెండు, మూడు సెంట్లు ఉంటే రూ. 1.5 లక్ష వస్తే, మీరు చూసి ఓర్వలేకపోతున్నారు.

అందువల్ల ఆ భూమిని లాక్కునే పరిస్థితి వచ్చింది. కొన్ని జిల్లాలో కడప మిగిలి ప్రాంతాలలో ఈ భూమి అంతా ప్రభుత్వ భూమి అని మరల మీరు కొనుక్కోండని చర్యలు తీసుకునే పరిస్థితి వస్తుంది. దీనివల్ల ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. అసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కుంటుంది లేదంటే మీ పార్టీ వాళ్లు లాక్కుని రెగ్యులరైజ్ చేసుకునే పరిస్థితి వచ్చింది. అందువల్ల పేదలలో పెద్ద రియాక్షన్ ఉంది. అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్స్ ఉన్నారు. మూడున్నర సంవత్సరాలైంది. ఇంతవరకు ఛైర్మన్స్‌ను చేశారు కాని డైరెక్టర్స్‌ను ఎందుకు వేయలేదు. వారిని చేస్తే చర్చలు జరుగుతాయి. అందుకని చేయలేదు. వారు ఎన్నో అవకతవకలకు పాల్పడుతున్నారు. హౌసింగ్ ప్రాజెక్ట్ కావాలంటే ల్యాండ్ కొనాలని అంటారు. రోడ్డు వేయడానికి భూమి కొని రోడ్డు

వేస్తారు. ఏదో ఒక విధంగా డబ్బులు సంపాదించాలని ధ్యాస తప్ప పేదవారికి మెరుగైన సదుపాయాలు కల్పించాలని లేదు. ప్రాజెక్టు రాకముందే ఎక్కడ ప్రాజెక్ట్ వస్తుందో ముందే ఊహించుకొని భూములు కొని తరువాత ప్రాజెక్ట్ అనౌన్స్ చేస్తున్నారు. ఇలాంటివి చాలా ఉన్నాయి. అవన్నీ మీ ముందు పెడతాను. ఇంకా చాలా ఉన్నాయి. లాస్ట్‌లో చెప్పింది మీరు వింటే ఈ హౌస్‌లో ఉండే వారు ఎంత దారుణం జరుగుతుందో అన్నీ చెబుతాను. ఆ డాక్యుమెంటరీ ఎవిడెన్సు ఇస్తాను. మీలో ఒకరిద్దరు నిజాయితీగా ఉంటే మీరే ఆలోచించుకునే పరిస్థితి వస్తుంది. అదే ఇప్పుడు చెప్పబోతున్నాను.

(అంతరాయం)

నేను ఇచ్చే సజెషన్స్ ప్రకారం ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలి, ప్రభుత్వం మార్చుకోలేకపోతే ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు. ఈరోజు మీరు చూస్తే మొన్నటివరకూ సీపీఐ, సీపీఎం ఉద్యమాలు స్టార్ట్ అయినవి. ప్రజా సంఘాలు, అఖిల పక్షాల పార్టీలు అన్నీ కలిసే పరిస్థితి వస్తుంది. రేపు కూడా మీ ఎంఎల్ఏలు ఊర్లకు పోతే మిమ్ములను కూడా వదిలిపెట్టరు. ప్రతి వారికీ న్యాయం జరిగే వరకూ పేదవారు వదిలిపెట్టే పరిస్థితి లేదు. మీకు ఏమీ బాధ లేదు. ఒక ఇష్యూ మీద నేను మాట్లాడుతున్నాను. ఈసమస్యకు ఎంత ప్రాధాన్యత ఉందో, ఆ సమస్య పైన నేను మాట్లాడుతున్నాను. ఈరోజు మీరు చూస్తే వీళ్లు చేసే పనులు అధ్యక్షా, ల్యాండ్ ఎక్విజిషన్ కోసం ముందు నోటిఫికేషన్ ఇవ్వడం, నోటిఫికేషన్ వచ్చిన తరువాత వాళ్లు వస్తే మరలా నోటిఫికేషన్ మార్చడం, ఈ విధంగా ల్యాండ్ ఎక్విజిషన్ కోసం అనేక డిపార్టుమెంట్లు నోటిఫికేషన్లు పెట్టి ఎన్ని మార్చారు. ఆ డీటైల్స్ అన్నీ కావాలంటే ఇస్తాము.

ఇంకొక పక్క చూస్తే ఈ రోజు సెటిల్‌మెంట్ భూములు వీళ్లు సొంతానికి సెటిల్ చేసుకొనే పరిస్థితి వచ్చింది. ఎండోమెంట్ భూములను కబ్జా చేసుకొనే పరిస్థితి వచ్చింది. ఇంకొక పక్క వక్ఫ్ ప్రాపర్టీస్ అయితే మామూలుగా ముందు ఇచ్చేయడం, ఇచ్చిన తరువాత వాళ్లు పోరాడితే మరలా క్యాన్సిల్ చేయడం, వాళ్ళు కోర్టుకు పోయి ఇదొక లిటిగేషన్‌గా తయారయ్యి, ఎప్పుడో ఒకసారి వాళ్లకు ఫేవరబుల్ వాళ్లే చేసుకొనే పరిస్థితి వస్తుంది. ఇంకొక ప్రక్క డిస్ప్యూట్ ల్యాండ్స్ అన్నీ కూడా వీళ్లే చేసుకొనే పరిస్థితి వస్తుంది. కొంతమంది జెన్యూన్‌గా ఎవరైనా కట్టుకున్నా వాళ్లను బెదిరించే పరిస్థితి వచ్చింది. ఏపీఐఐసీ గాని, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ గాని, హౌసింగ్ బోర్డు గాని, ట్రస్ట్ బోర్డు గాని, వక్స్ బోర్డు గాని, అర్బన్ సీలింగ్ గాని ఇవన్నీ కూడా మీరు మిస్‌యూజ్ చేస్తున్నారు.

ఈ రోజున ఎస్ఈజెడ్‌లను మీరు మిస్‌యూజ్ చేశారు. పేదవాళ్ల ఆస్తులు ఇవి. పేదవాళ్ల ఆస్తులను మీ ఇష్టం ప్రకారం మిస్‌యూజ్ చేసి, పేదవాళ్ల ఆస్తులను, కొంతమంది రైతులను మోసం, దగా చేసి కొంతమంది అనుభవించే పరిస్థితి వచ్చింది. హౌసింగ్ బోర్డు ఎందుకు పెట్టారని ఈ ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను? హౌసింగ్ బోర్డు పెట్టిన ముఖ్య ఉద్దేశ్యం మధ్య తరగతి వాళ్లు గాని, పేదవాళ్లు గాని, లో ఇన్‌కం గ్రూపు కోసం ఇళ్లు కట్టియ్యాలని పెట్టారు. మీరు వచ్చిన తరువాత ఎప్పుడో కొన్న ల్యాండ్సుకు ఇప్పుడు విలువ పెరిగింది. ఈ రోజున విలువ

పెరిగితే ఇటీవలి కాలంలో దాని కోసం 'దిల్' అని పెట్టారు. దిల్ అని చెప్పి ప్రయివేటు, పబ్లిక్ పార్ట్‌నర్ షిప్ అధ్యక్షా. అవతలివాడికి ఏ మాత్రం ఇది లేకపోయినా బుక్ వ్యాల్యూ కోసం, లేకపోతే ఏదో ఒకటి మ్యానిప్యులేషన్ చేసి, కొన్ని వేలకోట్ల రూపాయల ఆస్తులను ప్రయివేటు వాళ్లకు అప్పజెప్పే పరిస్థితి వచ్చింది. హౌసింగ్ బోర్డును ఇంకా స్ట్రీమ్‌లైన్ చేయండి. మీరు వచ్చిన తరువాత అది పెట్టింది కాదు, అది ఎప్పుడో పెట్టింది. ఎప్పుడో పెట్టిన హౌసింగ్ బోర్డును ఎందుకు మీరు డైల్యూట్ చేశారు. ఎందుకు మీరు ప్రయివేటు పార్టీని తీసుకువచ్చారని అడుగుతున్నాను. ఒక ఎగ్జాంపుల్ ఇస్తాను దీనిలో'. ఇలాంటి కొన్ని వేల ఎకరాలు వీళ్లకు ఇచ్చారు. నల్గొండ జిల్లా, పోచారం గ్రామంలో 1,730 ఎకరాలు ఉంది. 732 ఎకరాలు ఈ హౌసింగ్ బోర్డుకు ఉండేది. ఇది 82 నుండి ఉంది.

ఈ రోజు అక్కడ సింగపూర్ టౌన్‌షిప్ కోసం వంద ఎకరాలు ఇచ్చారు. ఆ సింగపూర్ టౌన్స్ వచ్చిన తరువాత రేట్లు పెరిగాయి. పక్కనే వీళ్లు వచ్చిన తరువాత రహేజా కోసం 104 ఎకరాలు ఇచ్చారు. ఇంకా 520 ఎకరాలు అక్కడ ఉంది. 50 ఎకరాలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ల్యాండ్ ఉంది. ఈ 500 ఎకరాలు దిల్‌కు అప్పజెప్పి, దానినే కాకుండా 390 ఎకరాల ప్రయివేటు భూమిని ఎక్విజిషన్‌కి ఇచ్చారు మీరు. ప్రయివేటు భూమిని ఎక్విజిషన్‌కు పెట్టి, ఈ ప్రయివేటు భూమిని ఎందుకు మీరు ప్రోత్సహిస్తున్నారని అడుగుతున్నాను. ఆ రైతుల కడుపు కాలదా అని అడుగుతున్నాను. ఎందుకు మీరు తీసుకుంటున్నారని అడుగుతున్నాను. మీరు వెళ్లిన తరువాత అక్కడ పెద్ద ఆందోళన జరిగితే ఇప్పుడు పెండింగ్ పెట్టారు. దాని పక్కనే 100 ఎకరాలు ఉంది. ఆ వంద ఎకరాలు మీరు చూస్తే కాంగ్రెస్ ఎంఎల్ఏ, కడపకు చెందిన ఎంఎల్ఏ ఒకరు ఉన్నారు. ఇది మాత్రం ఎగ్జెంప్ట్ చేశారు. ఒక ఎకరా, అర ఎకరా, రెండు ఎకరాలు ఉండే ల్యాండ్స్ ఎక్విజిషన్‌కి పెట్టే పరిస్థితి వచ్చింది. వాళ్లు ఏమి చేయాలని అడుగుతున్నాను. అదే మాదిరిగా ఈ రోజు ఏపీఐఐసీ ఉంది. ఏపీఐఐసీ ఎందుకు పెట్టారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడం కోసం పెట్టారు.

ఈ రోజున హైదరాబాద్ చుట్టుపక్కల భూముల విలువలు పెరిగాయి. దానికి కారణం కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. మీరు ఆలోచించుకోవాలి. మొట్టమొదట ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్నారు. దానిలో బాగా అడ్వాన్సులు ఇచ్చారు. డబ్బులు మీ దగ్గర పెట్టుకున్నారు. ఆ డబ్బులు తీసుకువచ్చి రియల్ ఎస్టేట్‌లో పెట్టారు. మీరు సంపాదించిన డబ్బులను రియల్ ఎస్టేట్ అయితే గోప్యంగా ఉంటుందని రియల్ ఎస్టేట్‌లో పెట్టే పరిస్థితి వచ్చింది. దాని వల్ల కూడా భూముల విలువలు పెరిగాయి. ఇదే ఏపీఐఐసీ 5,577 ఎకరాలు భూ సేకరణకు పెట్టారు. ఎవరున్నారండీ వీళ్లందరూ? ఎకరా, రెండు ఎకరాలు, అర ఎకరా భూమి ఉండే పేదవాళ్లు. ఆ విధంగా పెట్టి 1,500 ఎకరాలు మినహాయింపు ఇచ్చారు. మినహాయింపు ఏ రూల్‌లో ఇచ్చారని నేను అడుగుతున్నాను. మీరు మినహాయింపు ఇచ్చిన ఈ భూమి వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసేది. వెయ్యి కోట్ల రూపాయలు ఎవరి చేతులు మారాయో మీరు చెప్పవలసిన అవసరం ఉంది. అక్కడ దగాపడ్డ రైతులు బాధపడే పరిస్థితి వచ్చింది. పట్టణాలలో భూ గరిష్ట పరిమితి అంటే అర్బన్ ల్యాండ్ సీలింగ్. ఈ అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో అవినీతి పెరిగింది.

మేము ఉన్నప్పుడే రెగ్యులరైజ్ చేయమని అన్నాము. కానీ అప్పటి కంటే ఇప్పుడు భూముల విలువలు పెరిగాయి. ఈరోజున భూముల విలువలు పెరిగితే మీరు అవన్నీ రెగ్యులరైజ్ చేయడం కోసం కావాలని మీదగ్గర పెట్టుకున్నారు. ఎవరైతే డబ్బులు ఇస్తారో వారికి ఇచ్చేయడం, లేకపోతే వాళ్లను వేధింపులకు గురిచెయ్యడం ఇవన్నీ జరిగాయి. ఒకవేళ కావాలంటే ప్రూవ్ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. దానికి మీ ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని అడుగుతున్నాను. ఇంకొక పక్కన ఎంత ఇచ్చారో చెప్పండి. ఈయొక్క అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో ఎన్ని కోట్ల రూపాయలు ఎంతమందికి ఇచ్చారు. హైదరాబాద్ చుట్టుప్రక్కల రెండువేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆధారాలు ఉన్నాయి. ఆ విధంగా మీరంతా కూడా ఎవరైతే మీ దగ్గరకు వచ్చి డబ్బులు ఇస్తారో, వాళ్లకు రెగ్యులరైజ్ చేస్తున్నారు. ఎవరైతే డబ్బులు ఇవ్వరో వాళ్లకు రెగ్యులరైజ్ చేసే పరిస్థితి లేదు. ఆ రోజున మేము ఒక ట్రాన్స్‌పరెంట్ ప్రొసీజర్‌ను పెట్టాము. సి.ఎం. గారికి రావాల్సిన పనిలేదు, మంత్రి గారికి రావాల్సిన పనిలేదు. ఆ ప్రొసీజర్ ప్రకారంగా ఎక్కడికక్కడ రెగ్యులరైజ్ చేసుకొనే అవకాశం పెడితే అప్పటికప్పుడు రేట్లు పెరిగాయి. కావాలంటే మీరు ఎన్‌హేన్స్ చేయండి. మీ దగ్గరకు ఎందుకు రావాలని అడుగుతున్నాను.

దీనికి సమాధానం చెప్పే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదు. ఎక్కడ చూసినా డబ్బులు ఇస్తే తప్ప అవి క్లియర్ చేసే పరిస్థితి లేదు. దానివల్ల కూడా ప్రజలు ఆందోళనకు వచ్చే పరిస్థితి వచ్చింది. మీరు వచ్చిన తరువాత ఎన్ని ఎండోమెంట్ భూములు పోయాయి. ఆ రోజున మంత్రిని మీరు ట్రాన్స్‌ఫర్ చేశారు. దాని పైన ఒక విజిలెన్స్ కమిషన్ వేశారు. ఇంకొక మంత్రి అయితే అధ్యక్షా, ఎండోమెంట్ ఇన్‌చార్జ్ ఇస్తూనే బాంబేలో భూములు ఉంటే వాటికి రెక్కలు వచ్చి వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. ఎన్నో సంవత్సరాలుగా అర్బన్ ఏరియాలో ఎండోమెంట్ భూములు ఉన్నాయి. ఆ భూములను కాపాడే పరిస్థితి ఉండేది. మీరు వచ్చిన తరువాత ఎండోమెంట్ భూములన్నీ ప్రయివేటు వ్యక్తుల హస్తగతమవుతున్నాయి. అలాగే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్‌ను ఒకసారి చూస్తే 25 సార్లు జోనల్ రెగ్యులేషన్స్ మార్చారు. ఎందుకు మార్చారని నేను అడుగుతున్నాను. మీకు ధైర్యం ఉంటే ఈ జోనల్ రెగ్యులేషన్స్ అన్నీ ప్రజల ముందు పెట్టండి, రీజన్ చెప్పండి, అప్పుడే ప్రజలకు అర్థమవుతుంది. ఆ విధంగా మీరు మార్చారు.

అదే మాదిరిగా ఇక చెప్పవలసిన పని లేదు ఔటర్ రింగు రోడ్డు గురించి. ఎన్ని వంకర, టింకర్లు అధ్యక్షా, అది రింగ్ రోడ్డేనా. మీరు సీబీఐ ఎంక్వయిరీ వేశారు. సీబీఐ కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అయిపోయింది. అందుకనే మీరు ఏది మాట్లాడినా సీబీఐకి రిఫర్ చేస్తామని అంటారు. ఆ కేసుని సుబ్బరంగా కోల్డ్ స్టోరేజ్‌లో పడేశారు. ఇన్నేళ్లయింది, కనీసం వాళ్లకు కళ్లు కనబడడం లేదా? మొత్తం డాక్యుమెంట్స్ అన్నీ కూడా మేము ప్రొడ్యూస్ చేశాము. పేపర్‌లో ఇచ్చాము. ఎవరెవరు, ఏ విధంగా మంజూరు చేశారో టోటల్ డాక్యుమెంట్స్ ఇస్తే, ఇంత వరకూ ఎంక్వయిరీ చేసే శక్తి ఈ సీబీఐకి లేదంటే ఏమి చెప్పాలని నేను అడుగుతున్నాను. క్యాష్ అండ్ క్యారీ, హైదరాబాద్ అధ్యక్షా, ట్రక్‌నర్ల కోసం నేను ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హుడా ఇచ్చిన ఆ భూమిని ఏవిధంగా అయినా కాపాడాలని చెప్పి ఆ

భూమిని ట్రక్‌నర్‌లో పెడితే మీరు వస్తూనే బ్రహ్మాండంగా దొరికిందని క్యాష్ అండ్ క్యారీ సంస్థకు ఇచ్చారు. వాళ్లు చేసింది ఏమిటి? క్యాష్ అండ్ క్యారీ కంపెనీకి మీరు ఎందుకు ఇచ్చారని అడుగుతున్నాను. టెక్స్‌టైల్ పార్కు కోసం ఉప్పల్‌లో 35 ఎకరాలు ఇచ్చారు. టెక్స్‌టైల్ పార్కు ఎక్కడ కావాలి? గ్రామాలలో పెడతారు తప్ప ఇక్కడ కావాలని పెట్టి, కొన్ని కోట్ల రూపాయల విలువ చేసే భూమిని వాళ్లకు ఇస్తారా? పేదవాడు ఒక్క సెంటు భూమి అడిగితే వాళ్లను ఉప్పు పాతర పైన తొక్కేసే పరిస్థితి వస్తుంది.

అందుకనే ఈ రియాక్షన్స్ వస్తున్నాయి. పుప్పాలగూడ కాందిశీకుల భూమి ఎంత వ్యాల్యూ అధ్యక్షా. 15 కోట్ల రూపాయలకు ఇచ్చారు. ఈ 300 ఎకరాలు చూస్తే నాలుగు వేల కోట్ల రూపాయలు చేసే ఆస్తి. ఆ రోజున మేము యాక్షన్ తీసుకున్నాము. మీరు వచ్చిన తరువాత 5, 6 రోజులు పోరాడితే కోర్టుకు వేస్తామని అన్నారు. మీకు అధికారం లేదు అన్నారు. ఫైనల్‌గా ఎవరైతే ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారో ఆ ఆఫీసర్‌ను ప్రమోట్ చేసుకోవడం, కాపాడుకోవడం మీరు ఇవన్నీ చేసే పరిస్థితి వచ్చింది. ఈ రోజున ముఖ్యమంత్రి గారు ఆలోచించుకోవాలి. ఈరోజు రాష్ట్రంలో చూస్తే మీరు చేసే పనుల వల్ల ప్రతి ఒక్కరికీ ధైర్యం వస్తుంది.

ఈ ప్రభుత్వం అవినీతిపరులకు అండగా ఉంటుందని, అక్రమాలు చేస్తే ఏ చర్యా తీసుకోలేదని ప్రతి ఒక్కరూ ఆలోచించి బరితెగించే పరిస్థితి వస్తుంది. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా అమీనాపూర్‌లో 343 సర్వేలో 50 ఎకరాల భూమి స్వాతంత్ర్య సమరయోధుల పేరిట కబ్జా జరిగినా ప్రభుత్వం పట్టించుకోలేదు. అలాగే కొత్త పరిశ్రమ పేరుతో మీరు ఎక్కడికక్కడ ఫ్యాబ్ సిటీ పేరుతో 1,200 ఎకరాలు పేదవాళ్ల ల్యాండ్ తీసుకున్నారు. ఆ అగర్వాల్ అనే వ్యక్తి అయితే ఏమి చేస్తున్నారో తెలిసే పరిస్థితి లేదు. మరలా వంద ఎకరాలు ఆయనకే ఇచ్చారు. వంద ఎకరాలు మీరు ఎందుకు ఇచ్చారని నేను అడుగుతున్నాను. చుట్టుప్రక్కల ఎన్నో సంవత్సరముల నుండి వ్యవసాయం చేసుకుంటున్న రైతుల భూములున్నాయి. వాటిని మీరు లాక్కొని ఈ రోజున అవన్నీ మీరు ప్రయివేటు వాళ్లకు ఇస్తే వాళ్లు ఏ విధంగా ఫీల్ అవుతారనేది మీరు ఆలోచించుకోవలసిన పరిస్థితి ఉంది.

అదే మాదిరిగా ఎలక్ట్రానిక్ సిటీ. ఇదొక పెద్ద ఫార్స్. ఆ ఎలక్ట్రానిక్ సిటీ అయితే చాలా దారుణంగా, అక్కడ ఎలక్ట్రానిక్ సిటీ వస్తుందని చెప్పి మోసం చేశారు. ఇది రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని ఆలూరు గ్రామం సమీపంలో ఉంది. ఈ ఊరు చూస్తే ఎంతో దారుణంగా ఉంది. అక్కడకు కొంతమంది మంత్రులు, వాళ్ల పుత్రరత్నాలంతా కలసి ఇక్కడ ఎలక్ట్రానిక్ సిటీ వస్తుంది కాబట్టి ల్యాండ్ వ్యాల్యూ పెరుగుతుందని హెలికాప్టర్స్ వేసుకొని తిరిగి మొత్తం ల్యాండ్ వ్యాల్యూ పెంచి, నలభై లక్షల చొప్పున అమ్మేసుకున్నారు. వీళ్ల భూముల కోసమని రేట్లు వచ్చాయి. వీళ్లకు మాత్రం కోట్ల రూపాయలు వచ్చాయి. అక్కడ ఎలక్ట్రానిక్ సిటీ రాలేదు. రైతులు మాత్రం ఆందోళన పడి, చాలా బాధపడే పరిస్థితి వస్తుంది. ఇలాంటి అవకతవకలన్నీ ఎన్ని చేశారంటే లెక్కలేదు. అక్కడ డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఉండే పరిస్థితి వచ్చింది. ఇంకొక ప్రక్కన నాదర్‌గుల్ గ్రామం. ఇదొక మాయ. అక్కడయితే 50 సంవత్సరములుగా వాళ్ల అనుభవంలో ఈ భూమి ఉంది. 664, 721

సర్వే నెంబర్లలోని 392 ఎకరాల ఈ భూమిని రాత్రికి రాత్రే కొంతమంది రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు. ఆ రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులందరూ ముఖ్యమంత్రి గారికి బాగా తెలుసు.

ఆ విధంగా వీళ్లు రిజిస్ట్రేషన్ చేసుకొని, ఒకే ఇంటి నెంబరు ఇచ్చి ఈ భూములన్నీ రిజిస్ట్రేషన్ వేసుకున్నారు. మేము అక్కడకు వెళ్లాము. వాళ్లు వాస్తవాలు చెప్పారు. ఆ వాస్తవాలు చెప్పిన తరువాత కూడా ఈ ప్రభుత్వం ఎంత బాగా పనిచేసిందో చూస్తే, ఆ యజమానులు అదే ఊరిని తాకట్టు పెట్టి విదేశీ బ్యాంకులలో 800 కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకున్నారు. వాళ్ల పైన ఏమీ చర్య తీసుకోలేదంటే మీకు, వాళ్లకు ఉండే యాక్సెస్ చాలా స్పష్టంగా అర్థమవుతుంది. అందుకనే ఈ ధైర్యంతోనే పేదవాళ్ల భూములను లూటీ చేసే పరిస్థితికి వచ్చారు. ముఖ్యమంత్రి గారి జిల్లా నుండి కొంతమంది మనుషులను ఆ స్థలంలో అక్కడ పెట్టారు. అది చూడడానికి మేము పోతే వాళ్లు పారిపోయే పరిస్థితికి వచ్చారు. అక్కడ కాపలా కుక్కలు పెట్టుకున్నారు. చుట్టూరా ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ వేశారు. గుర్రాలు పెట్టుకొని వాళ్లు ఎంత దారుణంగా కొట్టే పరిస్థితి వచ్చింది. పోలీస్ స్టేషన్‌కు పోతే దిక్కు లేదు. ఒక పక్క రౌడీలు, పోలీసులు కొల్యూడ్ కావడం, ఇద్దరూ కలసి పేదవారి జీవితాలతో ఆడుకొనే పరిస్థితి వచ్చింది. దాని పర్యవసానం నాదర్‌గుల్ గ్రామం. ఇంత దారుణం జరిగితే నాదర్‌గుల్ గ్రామంలో, వేల కోట్ల రూపాయల విలువ చేసే భూమిని ఎందుకు మీరు పేదవాళ్లకు ఇప్పించలేదని అడుగుతున్నాను. మేము మీకు అండగా ఉంటామని, మీరు తిరుగుబాటు చేయండని, అవసరమయితే జైలుకు పోవడానికి సిద్ధముగా ఉండండని ఆ రోజున మేము అక్కడి వారికి చెప్పాము. మీరు జైలుకు పోకపోతే ఈ ప్రభుత్వం మీమాట వినే పరిస్థితి లేదు. ఈ భూమిని లాగేసుకుంటారు, జీవితాంతం బాధపడతారు కాబట్టి ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉండమని మేము పిలిపించాము.

ఎన్నో సంవత్సరముల నుండి వ్యవసాయం చేసుకుంటున్న రైతుల భూములున్నాయి. వాటిని లాక్కొని ఈ రోజున అవన్నీ మీరు ప్రైవేటు వాళ్లకు ఇస్తే వాళ్లు ఏ విధంగా ఫీల్ అవుతారనేది ఆలోచించుకోవలసిన పరిస్థితి ఉంది.

ఇప్పటికైనా సరే మీరు ఆ భూమిని వాళ్లకు ఇచ్చారా అని అడుగుతున్నాను. అధ్యక్షా, పేదవాళ్ల జీవితాలు కారుచీకట్లలో ఉన్నాయి. వారు బాధ పడుతున్నారు. వీళ్లకు ఏ మాత్రం కూడా నేను చెప్పినవి చెవికి ఎక్కే పరిస్థితి లేదు, బాధ లేదు. అదేవిధంగా మెదక్ జిల్లా రామచంద్రాపురం మండలంలోని అమీన్‌పూర్ గ్రామంలో 15 ఎకరాల చెరువు భూములు, 16 ఎకరాలు ప్లాట్స్‌ని కర్నూలు నుండి వచ్చిన ఎంఎల్ఏకి మొత్తం ప్లాట్స్ ఇచ్చివేశారు. నేను ఇక్కడ కావాలని పేర్లను డెలిబరేట్‌గా చెప్పడం లేదు. నా దగ్గర డీటైల్స్ అన్నీ ఉన్నాయి. వాళ్ల భూమి దగ్గరకు వెళ్లేందుకు ఎంట్రన్స్ లేదు. వాళ్లను కొట్టి బయటకు పంపించి, వాళ్ల భూములు కూడా వీళ్లు ఆక్యుపై చేసుకొనే పరిస్థితి వచ్చింది.

ఈ రోజున ఇంత దారుణం జరుగుతూ ఉంటే ముఖ్యమంత్రి గారు యాక్షన్ తీసుకొనే పరిస్థితి లేదు. చీఫ్ విప్ ఎట్లా ప్రవర్తించారో మీరే చూశారు. అనకాపల్లి అయితే, అక్కడ ఎండోమెంట్ భూమి ఉంది. ఆ భూమిని అక్కడ ఉండే మంత్రులు ఆక్యుపై చేసుకొనే పరిస్థితి

వచ్చింది. ఇది వందకోట్ల రూపాయల విలువ చేసే భూమి. జనగాంలో అయితే ప్రభుత్వ భూమిని చాలా తక్కువ రేటుతో అమ్మేసుకున్న పరిస్థితి వచ్చింది. ఈ రోజు తిరుపతి...

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం)

నేను ఎవరి పేర్లూ చదవలేదు. వాళ్లను చెప్పుకోమను, నాకు ఏమీ బాధ లేదు. నేను ఎవరి పేర్లూ చెప్పడం లేదు. **I am not mentioning any name.** తిరుపతిలో అయితే, ప్రభుత్వ భూమిని, సెటిల్‌మెంట్ భూమిని కాపాడాలి. మీరు ఒకసారి చూస్తే తెలుగుదేశం గాని, ముందు ఉన్న ప్రభుత్వాలు గాని భూములను కాపాడారు కాబట్టి ఈరోజు మీ ఇష్ట ప్రకారం ప్రైవేటు వారికి అన్యాక్రాంతం చేసే పరిస్థితి వచ్చింది. ఈ రోజు వారు ఒక్క ఎకరా ప్రభుత్వ భూమి కూడా కనపడకూడదని ధ్యేయంగా పెట్టుకున్నారు. ఎక్కడ వివాదమున్నా దానిని కోర్టు బయట సెటిల్‌మెంట్లు, పంచాయితీలు చేసి, ఆ భూములు లాగేయాలని చూస్తున్నారు. తిరుపతి పట్టణంలో ఇటువంటి సంఘటనలు జరిగినాయి. తిరుపతి పట్టణంలో రెండు వేల మందికి మా ప్రభుత్వం ఇంటి స్థలాలకోసం పట్టాలు ఇస్తే వాటిని రద్దుచేశారు. సెటిల్‌మెంట్ పట్టాలు మీరు చేసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న భూముల్ని సెటిల్‌మెంట్ పట్టాలు చేసుకొని శాసనసభ్యులు గానీ, అర్బన్ డెవలప్‌మెంట్ వారు కానీ స్వాధీనం చేసుకొనే పరిస్థితి వచ్చిందంటే ఎంత దారుణమైన పరిస్థితులున్నాయో మీరు ఒకసారి ఆలోచించుకోవాలి. అదే మాదిరిగా 1,500 కోట్ల రూపాయల భూములను మొత్తం మీద అన్యాక్రాంతం చేసే పరిస్థితి వచ్చింది. తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయభ్రాంతులయ్యే పరిస్థితి వచ్చింది. పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి.

విజయనగరంలో కాళీమాత దేవాలయ భూమిని కూడా ఒక మంత్రి ఆక్రమించిన పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వాన్ని నేను నేరుగా అడుగుతున్నాను. అసైన్‌మెంట్ ఎందుకిచ్చారని అడుగుతున్నాను. అసైన్‌మెంట్ భూములు పేదలకిచ్చిన భూములు. కానీ ఆ భూములను డబ్బులున్నవారు లాక్కోకూడదని అసైన్‌మెంట్ భూములిచ్చాం. కానీ ఇప్పుడు ఏమి జరుగుతున్నది? అలా అసైన్డ్ భూములను మీరు లాక్కుంటున్నారు. పేదవారి భూమిని ఇతరులకిచ్చి ఉన్న పక్షంలో వారి నుంచి తీసుకొని మరలా పేదవారికి ఇవ్వండి. వారి మీద మీకేమైనా అనుమానం ఉంటే వారికి రెగ్యులర్ పట్టా ఇవ్వండి. వారు అమ్ముకుంటామంటే వారిని అమ్ముకోనివ్వండి. పేదవారు ఒక ఎకరా భూమి అమ్మి పది లక్షల రూపాయలు వచ్చినచో మీరు ఓర్చుకోలేరా అని అడుగుతున్నాను. పేదవారి భూముల్ని మీరు లాగేసుకొని ప్రభుత్వ భూములను పెద్ద పెద్దవారికి అప్పగిస్తున్నారు. అందుకే మీరు చట్టానికి సవరణ తీసుకొచ్చారు. మీరు తీసుకొచ్చిన ఆ అమెండ్‌మెంట్ ఎంత దారుణంగా ఉందంటే పేదవారి భూముల్ని మీరు తీసుకొని పెద్దవారికి ఇవ్వడం జరుగుతున్నది.

అదే మాదిరిగా పేదవారి భూముల్ని మీరు తీసుకోవడమే కాకుండా పెద్దవారి స్వాధీనంలో ఉన్న పేదల భూములను నామినల్ రేటు నిర్ణయించి వారికే పట్టాలిస్తున్నారు. పేదవారి భూములు పేదవారికి మాత్రమే ఇవ్వాలి తప్ప పెద్దవారికి కేటాయించరాదని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఆ విషయాన్ని మీరు గుర్తించాలి. ఈ విషయంపైన హైకోర్టు జడ్జిమెంట్ ఇస్తే

ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఈ విషయంలో మీరెందుకు సవరణ తీసుకువచ్చారో మాకు తెలుసు. ముఖ్యమంత్రిగారి ఆధీనంలో అసైన్డ్ భూములున్నాయి కాబట్టి వాటిని కాపాడేందుకు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ సవరణ తీసుకొచ్చారు. ప్రధానంగా ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడానికి అక్రమంగా స్వాధీనం చేసుకున్న భూములను రెగ్యులరైజ్ చేసుకున్నారు తప్ప ఇంకొకటి కాదు. పేదవారి భూములు వారికే చెందాలి. రాజధాని శివార్లలో ఉన్న మెదక్ జిల్లా పటాన్‌చెరు మండలంలోని అమీన్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమిని స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు చెప్పి ఒక శాసనసభ్యుడు నలభై ఎకరాలు ఆక్రమించారు. ముఖ్యమంత్రిగారి వ్యవహారం ఎలా ఉందంటే నేను కంఫర్టబుల్ చేసుకుంటున్నాను, మీరు కూడా చేసుకోండనే పద్ధతిలో తనకు ఏ బాధా లేదు అన్నట్లుగా వారికి అనుమతిచ్చినట్లుగా కనిపిస్తుంది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అలాగే గురుకుల్ ట్రస్టుకు చెందిన సుమారు 650 ఎకరాల భూమిని కొంతమంది ఆక్రమించారు. అందరికీ ఒక రూలు, ముఖ్యమంత్రికి, ఆయన కుటుంబ సభ్యులకు ఒక రూలా అని అడుగుతున్నాను. చట్టం అందరికీ సమానమే. మనకు ఒక చట్టం, ఇతరులకు ఒక చట్టముంటే సమస్యలు వస్తాయి. ముఖ్యమంత్రిగారి సోదరుడు పార్లమెంటు సభ్యుడిగా ఉండి గురుకుల్ ట్రస్టుకు చెందిన భూమిని ఆక్రమించి అక్రమంగా ఇల్లు కట్టుకుంటే, మీరు ఆ ఇంటిని ముట్టరు కానీ పక్కనున్న ఇండ్లు మాత్రం కూలుస్తామని కూల్చుతున్నారు. మీకు అసలు నైతిక హక్కు ఉందా అని అడుగుతున్నాను. అక్కడ ఇళ్లు నిర్మించుకున్న పేదల ఇళ్లు కూల్చి, మీ సోదరుని ఇల్లు కూల్చకపోతే ఎట్లా అని అడుగుతున్నాను. ఆ ప్రాంతంలోనివారు వేస్తున్న ప్రశ్నలను ఒకసారి మీరు ఆలోచించుకోవాలి. ముందు ముఖ్యమంత్రి సంబంధీకుల ఇల్లు కూల్చి తరువాత మా ఇండ్లకు రండి, లేకపోతే ఈ పక్కకు రానీయమని తరిమికొట్టే పరిస్థితి వచ్చిందంటే వారి గుండె మంట ఎలా ఉందో అర్థం చేసుకోండి. అధ్యక్షా, ఫ్యాబ్ సిటీ గురించి ఇంతకు ముందే చెప్పాను. కొత్తగా ఇది స్టార్ట్ చేశారు.

హైదరాబాద్‌కు త్రాగు నీరందించే జలాశయాల చుట్టూ పది కిలోమీటర్ల దూరం వరకు ఎలాంటి నిర్మాణాలు చేయడానికి వీలులేదు. ఆ విషయాన్ని సుప్రీంకోర్టు కూడా ధృవీకరించింది. వీరి సంబంధీకులు నిషేధించిన పరిధిలోని భూములను తక్కువ ధరకు కొని ఆ భూముల రేట్లు పెంచుకోవడానికి కొత్త నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ నోటిఫికేషన్ ప్రకారం జలాశయాలకు పది కిలోమీటర్ల పరిధిలోపు ప్రభుత్వం నిర్మాణాలకు అనుమతిస్తున్నారు. దీనిలో కొన్ని వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగింది. ఇక ప్రత్యేక ఆర్థిక మండళ్ల గురించి చెబుతాను. మీ పార్టీ నాయకులు శ్రీమతి సోనియా గాంధీగారు, ప్రధాని మన్మోహన్ సింగ్ గారు ఏమి చెప్పారు? మీరేమి చేస్తున్నారు? ఈరోజు దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా రాష్ట్రానికి 65 ప్రత్యేక ఆర్థిక మండళ్లు మంజూరు చేశారు. ఇందులో ఒకటిన్నర లక్షల ఎకరాల భూమి వీటికి కేటాయిస్తున్నారు. ఇప్పుడు హైదరాబాద్ నగరానికి చుట్టుపక్కల ప్రత్యేక ఆర్థిక మండళ్లు ఇచ్చారు. అది కూడా రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఇచ్చారు. బ్రాహ్మణి సంస్థకు 250 ఎకరాలు, ఇందూ ప్రాజెక్టుకు

200 ఎకరాలు, ఇలా వందల, వందల ఎకరాలు కేటాయించారు. ఇంకొక పక్క చూస్తే ఇంత భూమి ఇచ్చి ప్రత్యేక ఆర్థిక మండళ్లు పెట్టిస్తున్నారు. ప్రభుత్వం ఇన్ని ప్రత్యేక ఆర్థిక మండళు ఎందుకు క్రియేట్ చేయాలి. ఆర్థిక మండళ్లు ఏర్పాటుచేసిన ప్రాంతంలో ఎకరా లక్ష రూపాయలు ఉంటే కొద్ది రోజుల్లో నాలుగు లక్షలు, 5 లక్షలు, ఇరవై లక్షలు, యాభై లక్షలు ఆ తరువాత కోటి రూపాయలవుతుంది. ఆ పక్కనున్న భూమి మాత్రం ఎకరా కోటి రూపాయలకు అమ్ముకొనే పరిస్థితి ఉంది. కానీ ఆర్థిక మండళ్లకు ప్రభుత్వం ఎకరా రెండు లక్షల రూపాయలకు మాత్రమే ఎందుకు కేటాయిస్తున్నారు.

ఇక ఔటర్ రింగ్ రోడ్డు విషయానికొస్తే దాని ద్వారా భూములు కోల్పోతున్నవారు తాము భూముల్ని కోల్పోతున్నామని కావున ప్రభుత్వ పోరంబోకు భూమిని ఇవ్వమని కోరితే ప్రభుత్వం భూమిని కేటాయించకపోవడం శోచనీయం. ఔటర్ రింగ్ రోడ్డులో భూమిని కోల్పోయిన ఎకరా, రెండెకరాలు ఉన్న చిన్న, సన్నకారు రైతు, ఆ ఊరిలో ఇంటి స్థలం కూడా కొనుక్కునే పరిస్థితి లేదు. ఇటువంటి సంఘటనలు చూసినపుడు ప్రభుత్వం ఇంత దారుణంగా చేస్తుందా అని తెలుస్తుంది. వీటన్నింటి వలన ప్రజలలో విపరీతంగా రియాక్షన్ వచ్చింది.

ఇక మంత్రుల విషయానికొస్తే మంత్రులు చాలా సోషలిస్టిక్ మంత్రులు. ఒక మంత్రి అయితే తన డ్రైవర్, సేవకుడు, మేనేజర్, ఈ ముగ్గురికోసం 1,625 ఎకరాలు లీజుకు తీసుకొని సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టిస్తున్నారు. ఎంత కమ్యూనిజం? మావో గానీ, కార్ల్ మార్క్స్ గానీ బతికి ఉంటే వీరిని చూసి బ్రహ్మాండంగా ప్రజలకు సేవలు చేస్తున్నారని అభినందించేవారు. మంత్రులు ఇటువంటి కార్యక్రమాలు చేస్తుంటే పేదవారు చూస్తూ గమ్మునుంటారా అని అడుగుతున్నాను. ఈరోజు రాష్ట్రంలో ఎన్ని కంపెనీలకు భూములిచ్చారు? హైదరాబాద్ చుటుపక్కల ఐటీ సంస్థలకు భూములు విచ్చలవిడిగా కేటాయించారు. నేను కూడా అధికారంలో ఉన్నప్పుడు ఐటీ సంస్థలకు భూములు కేటాయించాను గానీ ఈ విధంగా కాదు. మైక్రోసాఫ్ట్‌కు 25 ఎకరాలు, ఇన్ఫోసిస్ కు 25 ఎకరాలు ఇచ్చి కనీసం 25 వేల మందికి ఉద్యోగాలు కల్పించాలని నిబంధనలు పెట్టాం. మేం చాలా పారదర్శకంగా కేటాయింపులు చేశాం. ఇన్ని ఉద్యోగాలు కల్పిస్తే ఇంత భూమి ఇస్తాం అని చెప్పాం. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఇన్ఫోసిస్‌కు 500 ఎకరాలు కేటాయించారు. అక్కడ ఎకరం ధర రెండు, మూడు కోట్ల రూపాయలు ఉంది. కానీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వచ్చిన తరువాత ఎకరం ధర 6, 7 కోట్ల రూపాయలకు చేరింది. మేం ఐటీ కంపెనీలకు ఇచ్చినప్పుడు భూముల విలువ బాగా తక్కువ ఉన్నప్పుడే మేం 25, 30 ఎకరాలు కేటాయించి భూముల విలువ పెరిగేట్లుగా చూశాం. కానీ ఇప్పుడు కోట్లాది రూపాయల విలువ చేసే భూమిని బడా కంపెనీలకు ఇచ్చి పేదవారికి అన్యాయం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హైదరాబాద్ చుట్టుపక్కల ఏఏ సంస్థలకు, వ్యక్తులకు భూములిచ్చారో చెప్పండి.

ఎవరెవరికి ఇంటి జాగాలు ఇచ్చారో చెప్పమంటున్నాను. ప్రయివేట్ వ్యక్తులకు వందల వేల కోట్ల రూపాయల విలువ చేసే భూముల్ని మీరు అప్పజెప్పారు. ఐ.టి.లో స్పెషల్ ఎకనామిక్ జోన్లు పెట్టారు. కాని అక్కడ ఐ.టి. పరిశ్రమలు పెట్టడం లేదు. ఈ ఎస్.ఇ.జెడ్‌లన్నీ కూడా రియల్

ఎస్టేట్ వ్యాపారంగా తయారయిపోతున్నవి. అవినీతి కూపాలుగా తయారయిపోతున్నాయి. మీకు డబ్బులు వస్తున్నాయి. రైతులు మాత్రం దగా పడుతున్నారు. చాలా దారుణాలు జరుగుతున్నాయని కూడా మీకు తెలియచేసుకుంటున్నాను. ఇదే అసెంబ్లీలో ఎం.ఎల్.ఎ.లు అందరూ అడిగారు హైదరాబాద్ కలెక్టరేట్ ఆఫీసు కొరకు గాంధీ ఆసుపత్రి స్థలం ఇవ్వమని. కాని వీళ్లకు మనసు రాలేదు. కమర్షియల్ కాంప్లెక్స్‌కు అమ్ముకున్నారు...

(కాంగ్రెస్ పక్షం నుండి అంతరాయం)

ఎస్... సెంట్రల్ జైల్ స్థలంలోని 30 ఎకరాల స్థలంలో రూ.100 కోట్లు ఖర్చు పెట్టి బ్రహ్మాండంగా గాంధీ ఆసుపత్రిని కట్టిన ఘనత మాదే. ఆ రోజున పబ్లిక్ పర్పస్ కోసం స్థలం ఇచ్చాము. దానికి కట్టిన తర్వాతే మిగిలిన భూమిని పేద వాళ్లకు ఇవ్వాలని ఆలోచించాము. కానీ మీరు ఆ పేద వాళ్లకు ఇవ్వకుండా ఇతరులకు అమ్ముకోవడం కరెక్టు కాదని కూడా మీకు తెలియచేసుకుంటున్నాను. ఇంకొక ప్రక్క శంకర్‌పల్లిలో జెన్‌కో సంస్థకు 200 ఎకరాలు ఇవ్వాలని ఆనాడు మేము నిర్ణయం తీసుకుంటే, దాన్ని కూడా మీరు ఈనాడు అమ్ముకోవాలని చూస్తున్నారు. అంటే ఎక్కడ ల్యాండ్ కనిపిస్తుందో అక్కడకు వెళ్ళిపోతున్నారు. ఎంత దారుణం అంటే అధ్యక్షా, దేశంలోనే **one of the best training centres in country** పోలీసులకు మంచి ట్రైనింగ్ ఇచ్చే అప్పా సెంటర్‌కు చెందిన స్థలాన్ని కూడా అమ్ముకోవాలని ప్రయత్నించారు...

(షేమ్ షేమ్ అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు అన్నారు)

అదేవిధంగా ఇంకొక ప్రక్కన చూస్తే, వ్యవసాయం గురించి మీరు ఎప్పుడూ మాట్లాడుతారు. వ్యవసాయం కోసం మాట్లాడే మీరు అగ్రికల్చర్ యూనివర్సిటీకి చెందిన ల్యాండ్స్‌ను కూడా అమ్ముకోవాలని చూస్తే, అక్కడి విద్యార్థులు, అధ్యాపకులు తిరగబడ్డారు. వాళ్లకు మేము సహకరిస్తే మీరు తోక ముడిచారు. ఆ విధంగా మీకు ఎక్కడా చిత్తశుద్ధి కనపడటం లేదు. ఆ విధంగా ముఖ్యమంత్రిగా మీరు ఆలోచించుకోవాలి. మీరే కాదు, మీ ఎం.ఎల్.ఎ.లు, మీ మంత్రులు పెద్ద ఎత్తున ల్యాండ్ స్కాముల్లో ఇన్‌వాల్వ్ అయ్యారు. ఒకరిద్దరు కాదు, చాలా మంది ఇన్‌వాల్వ్ అయ్యారు.

(ప్రతిపక్షం నుండి తీవ్ర అంతరాయం)

ఈరోజున దీన్ని అంత ఈజీగా వదిలిపెట్టే సమస్యే లేదు. రాబోయే రోజుల్లో ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలదీస్తాము. మీ వాళ్లను వదిలిపెట్టే సమస్య లేదని మీకు తెలియచేసుకుంటున్నాను. ఎంత దారుణం అంటే అధ్యక్షా, ఈ ఇళ్లు కట్టే దాంట్లో, 'ప్లీజ్ ఈసారికి వదిలివేయండి, ఇందిరమ్మ పథకంలో తప్పు చేసింది మనం.. శిక్ష అధికారులకా' అంటూ ర్యూలు డీడీఆర్‌సీ మీటింగ్‌లో కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ.ల వేడుకోలు. అంటే మీరు ఎన్ని తప్పులు చేశారో దీన్ని బట్టే అర్థమవుతోంది. ఇప్పటికైనా మీరు మారండి. ప్రజల ఆవేదనను అర్థం చేసుకోండి. వాళ్లకు ఇంటి జాగాలు ఇద్దాము. సీపీఐ, సీపీఎంలు ఈరోజున ఆందోళన చేస్తున్నారు. వారికి మేము కూడా సంఘీభావం తెలియచేశాము. మేము కూడా వాళ్లతో కలిసి పని చేస్తామంటున్నాము. మీరు కూడా రండి. అందరం కలిసి పని చేద్దాము. ఎక్కడ ఎవరు ఆపుకున్నా ఆ భూముల్ని తీసి, పేద వాళ్లకు పంపిణీ చేద్దామని మీకు తెలియచేసుకుంటున్నాము.

అందుకే ఈ సందర్భంగా నేను కొన్ని నిర్దిష్టమైన డిమాండ్స్ మీ ముందు పెడుతున్నాను. పోయిన ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలన్నింటిని యాజ్ ఇట్ ఈజీగా మీరు ఇవ్వాలి. వాటిని క్యాన్సిల్ చేయకుండా, అవసరమయితే మీరు వెరిఫై చేయండి. పేదలకు పట్టాలు ఇవ్వాలని మిమ్మల్ని కోరుతున్నాను. అసైన్డ్ భూములున్నాయి. నేను ఒకటే మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాను. అసైన్డ్ భూములన్నీ పేద వాళ్లకే చెందాలి. అవసరమయితే రెగ్యులర్ పట్టాలు ఇద్దాము. వేరే వాళ్లకు ఎవరికైనా ఇస్తే వాళ్ల నుండి తీసుకుని మళ్లీ పేద వాళ్లకే ఇవ్వండి. ఆ విధంగా రెగ్యులరైజ్ చేద్దాం. ఆ విధంగా ఆ భూమిని పేదవాళ్లు అమ్ముకుంటే వాళ్ల జీవితాలు బాగుపడతాయి. ఇన్ని సంవత్సరాల పాటు ఆ భూమిని నమ్ముకున్నారు. అలాంటి వాళ్లను దగా చేయవద్దండీ. మోసం చేయవద్దండీ. ఒకవేళ ప్రజా అవసరాల కొరకు అవసరమయితే, ఆ భూమికి మార్కెట్ రేటు ఇచ్చి తీసుకొందాము తప్ప, వాళ్ల వద్ద నుండి లాగేసుకోవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఇంటి జాగా ఇవ్వాలి. ఇళ్లు కట్టి ఇవ్వాలి. దీన్ని మనం చేస్తే ఒక **entitlement** కింద వీళ్లందరికీ ఇవ్వవలసిన అవసరం ఉంది. మధ్య తరగతి వాళ్లు ఈరోజున ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి ఉంది. స్వంత ఇల్లు ఒక కల మాదిరిగా మారిపోయే పరిస్థితి వచ్చింది. అందుకే నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను మధ్య తరగతి ప్రజలకు ఇంటి జాగాలు ఇవ్వాలి. పేద వాళ్లకు ఇంటి జాగాలు ఇవ్వాలి, ఇళ్లు కట్టి ఇవ్వాలి. ఇళ్లు లేని కుటుంబాలు రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయో అన్ని కుటుంబాలకు ఇళ్లు ఇచ్చే విధంగా మనం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. దానికి కూడా ప్రభుత్వం ముందుకు రావాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఇవన్నీ అమలు చేయాలంటే సర్వాధికారాలు కల్గిన ఒక స్వతంత్ర భూసంస్కరణల కమిషన్‌ను ఏర్పాటు చేయండి. ఇండిపెండెంటు అథారిటినీ పెట్టి ఈ కార్యక్రమాల్ని సూపర్‌వైజ్ చేయమని చెప్పవలసిన అవసరం ఉంది. కోనేరు రంగారావు గారు ఇచ్చిన రికమండేషన్స్‌ను మీరు యాక్సెప్ట్ చేయండి. యాక్సెప్ట్ చేసి వాటన్నింటిని అమలు చేయమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఈ రోజు ప్రభుత్వ స్థలాలు, ప్రయివేటు స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన స్థలాల్లో ఎక్కడెక్కడ గుడిసెలు వేసుకున్నారో వాటన్నింటిని రెగ్యులరైజ్ చేయండి. గతంలో నేను సి.ఎం.గా ఉన్నప్పుడు విశాఖపట్టణంలో గుడిసెలు వేసుకున్నారు. వాళ్లందరికీ పట్టాలు ఇచ్చాము. మీరు కూడా అది చేయండి. ఇళ్లు లేని వారికి ఆ విధంగా ఇంటి జాగా ఇద్దాము. అది ఇచ్చిన తర్వాతే మిగిలిన భూమిని ఇతరులకు అమ్మాలి. ఈరోజున రేట్లు పెరిగిపోయాయి కాబట్టి తిరిగి లాక్కొందామని చెప్పి, పేద వాళ్లకు గుండె కోత పెట్టడం కరెక్టు కాదు. అది కూడా ఆలోచించుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

భూదాన ఉద్యమంలో పేద వాళ్ల భూముల్ని ఏవయితే ఐడెంటిఫై చేశారో ఆ భూములన్నింటికి పట్టాలు ఇవ్వమని డిమాండ్ చేస్తున్నాను. చాలా మంది దరఖాస్తులు పెట్టుకున్నారు వాటిని ఎగ్జామిన్ చేయండి. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని, దాని ప్రకారం మొత్తం అన్నీ కూడా డిస్పోజ్ చేయండి. వాళ్లకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అదే మాదిరిగా ఈ రోజు ఇందిరమ్మ పథకంలో అవకతవకలు జరిగాయి. వాటిని విచారించి యాక్షన్

తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అసైన్డ్ పట్టా భూములకు సంబంధించి కమిటీ సిఫార్సులకు వ్యతిరేకంగా ఉన్న సవరణలు ఉపసంహరించుకోవాలి. ఇదే అసెంబ్లీలో చెప్పడం జరిగింది. ఏవయితే పేద వాళ్లు భూములు తీసుకున్నారో వాటిని రెగ్యులరైజ్ చేస్తామన్నారు. కానీ దాని మీద హైకోర్టు స్టే ఇచ్చింది. మళ్లీ మీరు సుప్రీంకోర్టుకు పోయారు. అలా వెళ్లడం కరెక్టు కాదు. వెంటనే ఆ భూముల్ని తిరిగి పేద వాళ్లకు ఇచ్చేయవలసిందిగా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఈరోజు పేదవాళ్లు ఆందోళన చేస్తున్నారు. వారి మీద మీరు పెట్టిన కేసులు చూస్తే చాలా దారుణం. రాజద్రోహం కేసులు పెట్టారు. ముఖ్యమంత్రిగారు ఇంకా తాను రాజే అనుకుంటున్నాడేమో నాకు అర్థం కావడం లేదు, నియంతలు పోయారు, రాజ్యాలు పోయాయి, సామ్రాజ్యాలు పోయాయి. ఈ రోజు ప్రజాస్వామ్యంలో ఉన్నాము. సీపీఐ జనరల్ సెక్రటరీ మీద రాజద్రోహం కేసు పెట్టారు. తొమ్మిది సంవత్సరాల పాటు నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. కానీ ఇలాంటి చట్టం ఉందని కూడా నాకు తెలియనే తెలియదు. ముఖ్యమంత్రిగారికి ఎంత కక్ష ఉందో దీని బట్టి అర్థమవుతోంది. నేను అందుకే ముఖ్యమంత్రిని అడుగుతున్నాను ఇలాంటి అవుట్ డేటెడ్ పద్ధతుల్లో ముందుకు పోవద్దని, ప్రభుత్వ భూముల్ని పేదలు అమ్ముకుంటున్నారని ముఖ్యమంత్రిగారు గేళి చేస్తున్నారు. అది కరెక్టు కాదు. అందుకే బేషరతుగా ఎవరయితే పేద వాళ్ల పైన కేసులు పెట్టారో వాటన్నింటిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

నేను ఈ హౌస్ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు నుండి ప్రభుత్వం భూముల్ని అమ్ముకోవడం మానాలి. పేదలకు ఇళ్ల జాగాలు ఇవ్వాలి. పేద వాళ్లకు ఇచ్చిన తర్వాతే మిగిలిన స్థలాల్ని అమ్ముకోవాలని తెలియచేసుకుంటున్నాను. తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా చెపుతోంది ఈ ఉద్యమం ఇంతటితో ఆగదు. ఇంకా ఉధృతంగా ముందుకు తీసుకుని వెళతాము. ఇంకా ఒకటి, రెండు విషయాలు చూస్తే, ముఖ్యమంత్రిగారు తనకు ఉన్న ల్యాండ్స్ అన్నీ ఇచ్చేశాను అంటారు. అసలు ఆయనకు ఎక్కడెక్కడ భూములు ఉన్నాయో ఆయనకే తెలియని పరిస్థితి ఉంది. భూములన్నింటిని పేద వాళ్లకు పంచి పెడితే బాగుంటుంది. ఇక మీదట భూమిని కబ్జా చేసుకోవడం మంచిది కాదు. చాలాసార్లు చర్చ జరిగింది కానీ చెప్పడంలేదు. ఇడుపులపాయలో ఇంకా ఎక్కడెక్కడో భూములు ఉన్నాయి. సుమారు 4 వేల ఎకరాలు వారు, వారి బంధువుల పేరుతో వచ్చింది.. వీటిపై ప్రజలలో చాలా ఆందోళన ఉంది.

ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ దీనిపై నిర్దిష్టమైన విధానాన్ని ప్రభుత్వం ఎనౌన్స్ చేయాలని కోరుకుంటున్నాను. అన్నింటికంటే ముఖ్యమైన ఒక విషయం చెప్పాలి. ముఖ్యమంత్రిగారు ఉన్నారు ఆయనకు కూడా చెప్పాలి. ఈ హౌస్‌లో నాలుగయిదు రోజుల నుండి ఓబుళాపురం మైన్స్ గురించి చాలా చర్చ జరిగింది. ఓబుళాపురం మైన్స్‌కు సంబంధించి ప్రభుత్వం మిస్‌లీడ్ చేసింది. అది ఆలోచిస్తే ఈ ఓబుళాపురంలో ఇది కూడా భూములకు సంబంధించిన విషయమే మాట్లాడుతున్నాను.

ఇదే హౌస్‌లో చర్చ జరిగినపుడు 25.98 హెక్టార్ల భూమి ఏదైతే ఆ కంపెనీ రామమోహన్‌రెడ్డిగారికి ఇచ్చారు. అది టీడీపీ హయాంలో జరిగింది. అవకాశం వచ్చింది కాబట్టి చెబుతున్నాను 64లో లీజుకు ఇచ్చారు. 84లో రెన్యువల్ అయింది. 2004లో రెన్యువల్ కావాలి కానీ 2002లో కంపెనీ ట్రాన్స్‌ఫర్‌కు తెలుగుదేశం ఉన్నపుడు వచ్చింది. కంపెనీ ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ రోజు రెన్యువల్‌కు వచ్చింది, ఈ విషయాన్ని కావాలని డెలిబరేట్‌గా ప్రభుత్వం చెప్పలేదు చాలా ముఖ్యమైన విషయం. మీద్వారా రికార్డుకు వెళ్లాలని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: I request you to please seek only specific clarifications. Don't deviate from the subject of lands.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: వినండి. రికార్డుకు వెళ్లనివ్వండి. ఇక్కడ అసైన్‌మెంట్ భూములు ఉన్నాయి. ఆ భూములు కూడా ఎవరైతే ఓబుళాపురం మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు ఆపుకున్నారు. ముఖ్యమంత్రిగారూ, నేను మిమ్ములను అడిగేది 2004కు ఇది ఎక్స్‌పైర్ అయింది ఇంతవరకు రెన్యువల్ చేయలేదు. ఇది రూ.50వేల కోట్ల విలువచేసే భూమి, ప్రజల ఆస్తి. ఖనిజ సంపద ఉంది. దీనిని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపైన ఉంది. దీనిని యాక్షన్ చేస్తే ఓపెన్ కాంపిటీషన్‌లో టెండర్లు వేస్తే చాలా డబ్బులు వస్తాయి. రెన్యువల్ చేయలేదని మంత్రిగారు చెప్పారు. నిన్న 19వ తేదీ మీకు వచ్చింది. అనంతపూర్ నుండి ఇక్కడకు పంపారు. మీరు ఆగమేఘాల మీద బెంగళూరు పంపబోతున్నారు, ఎంత బ్రహ్మాండంగా జరుగుతుందంటే బెంగళూరు నుండి లెటరు వస్తే మరుసటిరోజు 18న లెటరు వస్తే 19న లెటరు రాస్తూ అన్ని కండిషన్స్ కంప్లీట్ చేయాలని అన్నారు. మూడు నాలుగు రోజుల నుండి జరుగుతున్నది.

ప్రభుత్వ భూమ్ముల్ని పేదలు అమ్ముకుంటున్నారని ముఖ్యమంత్రిగారు గేలి చేస్తున్నారు. అది కరెక్టు కాదు. అందుకే బేషరతుగా ఎవరయితే పేద వాళ్ల పైన కేసులు పెట్టారో వాటన్నింటిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

కనీసం డిపార్ట్‌మెంట్‌లో ఇలాంటివి జరుగుతున్నాయని మీరు చెప్పలేదు. మీరు ఆలోచించండి మీరు అంత ఈజీగా తప్పించుకోవాలంటే మంచిది కాదు. నవ్వండి. మీరు నాన్ సీరియస్. వేల కోట్లు విలువ చేసే ఆస్తుల భూమి ఉంది, జీవో ఉంది మీ గవర్నమెంట్‌లో పెండింగ్ ఉంది. దయచేసి ఆలోచించండి. దీనిని క్యాన్సిల్ చేయండి. రెన్యువల్ వద్దు. దీనిని ఓపెన్ కాంపిటీషన్‌లో గ్లోబల్ టెండర్‌కు పోతే రూ.40, 50 వేల కోట్లు వస్తుంది. ఈ 25 హెక్టార్ల విలువ రూ.50 వేల కోట్లు. దయచేసి మీరు ఆనందపడుతున్నారు. మీరు నవ్వుతుండవచ్చు గానీ దయచేసి నిర్దిష్టంగా ఈ అసెంబ్లీలో దానిని ఆపుతాము, రెన్యువల్‌కు ఇవ్వడంలేదు అని చెప్పాల్సిన బాధ్యత మీకు ఉంది. మీవాళ్లయితే వార్ పుట్టింగ్ బేసిస్‌లో ఫ్లయిట్‌లో ఇవన్నీ తీసుకుని పోవాలని అనుకుంటున్నారు. ఏదయితే నేను ఇప్పుడు చెప్పానో ఓబుళాపురం దగ్గర డీకెటీ పట్టాలు ఆపుతున్నారు. అది గవర్నమెంట్ టేకోవర్ చేయాలి. చేసి భూములు ఇవ్వాలి. వ్యవసాయానికి అనువుగా ఉంటే పేదవారికి ఇవ్వాలి. ఇది చాలా ఖరీదైన భూమి. దాని వల్ల ఆదాయం వస్తుంది.

ఆ డబ్బులతో పేదవారి సంక్షేమానికి ఉపయోగపడే పరిస్థితి వస్తుంది. 2004 నుండి ఇల్లీగల్ మైనింగ్ చేస్తున్నారు. ఈ రోజు ప్రభుత్వం వారు రెన్యువల్ చేయబోతున్నారు. ఆల్‌పార్టీ వాళు వెళ్లి వచ్చే వరకు పెండింగ్ పెట్టమనండి. ఆ డైరెక్షన్ మీరు ఇవ్వండి. లేదంటే కావాలని పంపించి రూ.50వేల కోట్లు విలువ చేసే ఆస్తిని అన్యాక్రాంతం చేయబోతున్నారు. ఇప్పుడు ఫ్లైట్‌లో పంపించబోతున్నారు. అందుకని ఆందోళనగా ఉన్నాను. ఆల్ పార్టీస్ సంతకం పెట్టి ఇచ్చాము. మీ ఎం.ఎల్.ఎ.లు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

MR. SPEAKER: Now you have to conclude please. Will you please listen to me? నేను ఛెయిర్ నుండి రిపీటెడ్లీ అప్పీల్ చేశాను. మీరు మాట్లాడే సమయంలో ఆపి అప్పీల్ చేశాను. You have said whatever you want to say. yes, now please conclude.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: ప్రభుత్వానికి మీరు డైరెక్షన్ ఇస్తారని అనుకున్నాము. మీరు ఇవ్వలేకపోయారు. ఈ డిస్కషన్ అప్పుడు వారు సమాధానం చెప్పాలి. కోనేరు రంగారావుగారి కమిటీని యాక్సెప్ట్ చేయడం జరిగింది. భూములు ఆక్షన్ పూర్తిగా ఆపాలి. ఎప్పటికప్పుడు పేదవారికి ఇంటి జాగాలు, ఇళ్లు ఇవ్వడం అదే విధంగా వ్యవసాయ యోగ్యంగా ఉన్న భూములను వారికి ఇవ్వవలసిన అవసరం ఉంది. కేసులన్నీ విత్ డ్రా చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా చేయాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

జాతీయ పార్టీల నేతలతో
కలిసి రైతుల పక్షాన పోరాటాలు

వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర అందించడం

లఘు చర్చ

06 నవంబర్, 2007

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజు అతి ముఖ్యమైన సబ్జెక్ట్, ఎందుకంటే రాష్ట్రంలో ఉండే రైతులు గాని, దేశంలో ఉండే రైతాంగానికి సంబంధించిన విషయం. అంతేగాకుండా ఈ రోజు రైతులు ఏ విధంగా అవస్థ పడుతున్నారో, ఇటీవల కేంద్ర ప్రభుత్వం గోధుమల ధర పెంచినప్పుడు ఏ విధంగా వరి రైతాంగానికి వివక్ష చూపెట్టారో, ఇదే కాకుండా స్వామినాథన్ కమిటీ రిపోర్టు గాని, జయతీ ఘోష్ కమిటీ రిపోర్టు గాని, చెన్నారెడ్డి కమిటీ ఆన్ సూసైడ్స్ గాని ఇవన్నీ రిపోర్టులు ఉన్నాయి. వాటిని ఎంత వరకు అమలు చేశారో మనం ఇక్కడ మాట్లాడవలసిన అవసరం ఉంది. దేశంలో ఒకప్పుడు పీఎల్-480 క్రింద మనం దిగుమతి చేసుకొని ఆహారధాన్యాలు అన్నీ ఉపయోగించుకొనే పరిస్థితి, ఆ తరువాత మన శాస్త్రజ్ఞులు గ్రీన్ రివల్యూషన్ బాగా చేసి ఇటీవలి కాలంలో ఎగుమతి చేసే పరిస్థితి వచ్చింది. ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత, యూపీఏ వచ్చిన తరువాత మరలా వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు రాకుండా, ప్రభుత్వం నుండి ప్రోత్సాహం సరిగా

అందకుండా ఈ రోజు ఆత్మహత్యలు కూడా జరిగే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ చూసినపుడు ఈ సమస్యపైన చాలా తీవ్రంగా స్పందించాల్సిన అవసరముంది. ఇటీవల కాలంలో ఆర్థిక సంస్కరణలు రావడంవల్లగానీ, తొమ్మిది శాతం పెరుగుదల రేటువల్లగానీ, భారతదేశంలో సంపద సృష్టించడం జరిగినా, రైతుల ఆర్థిక పరిస్థితిలో మాత్రం చాలా సమస్యలున్నాయి. రైతులు విపరీతంగా నష్టపోయే పరిస్థితి వస్తుంది. వ్యవసాయం చేస్తున్న రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారు తప్ప రైతులకు ఒరిగింది ఏమీ లేదు. అటువంటి సమస్యలు చాలా ఉన్నాయి కావున మనం ఆలోచించి సరైన చర్యలు తీసుకోవాలని ఈ సభలోని వారందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా రైతుల సంక్షేమంకోసం మనమందరం ఆలోచించాలి. ఎందుకంటే ప్రస్తుతం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం పెరిగింది, సంపద సృష్టించబడుతున్నది, టెక్నాలజీ చాలా ముందుకు పోతున్నది. అయితే ఇప్పటికీ కూడా రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

రైతులకు ఒకపక్క గిట్టుబాటు ధర రావడంలేదు. ఇంకొకపక్క పంట ఉత్పత్తికోసం చేసే ఖర్చులు పెరిగిపోతున్నాయి. రైతులకు కావలసిన అప్పు కూడా సరిగా అందడంలేదు. ఇన్‌పుట్స్ కూడా సరిగా రావడంలేదు. ఇవన్నీ కలిసిన తరువాత వ్యవసాయం చేస్తున్న ఏ రైతు కూడా ఆనందంగా లేడు. రైతు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. కనీసం రైతులు వారి పిల్లలను కూడా చదివించుకోలేకపోతున్నారు. వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం బాగాలేకపోతే, ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తే చేతిలో డబ్బులేక అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి రావడంతో రైతులు ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితి వస్తుంది.

ముఖ్యంగా మనం రెండు విషయాలను గుర్తుపెట్టుకోవాలి. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వకుండా గోధుమకు మాత్రం ఇచ్చారు. స్వామినాథన్ కమిటీ రిపోర్టును కూడా మీరు దృష్టిలో పెట్టుకోండి. వరికి కనీస మద్దతు ధర నిర్ణయించడంకోసం మీద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. వరి ఉత్పత్తి చేయడానికి సాలీనా పది నుంచి ఇరవై ఐదు శాతం వరకు ఖర్చు పెరుగుతోంది. కూలీ రేట్లు పెరుగుతున్నాయి. రైతులు తీసుకున్న రుణాలకు వడ్డీ ఎక్కువగా విధిస్తున్నారు. అంతేగాకుండా అకాల వర్షాలవల్ల, అధిక వర్షాల వల్ల పంట పూర్తిగా దెబ్బతింటోంది. ఈ సంవత్సరం మన రాష్ట్రంలో అకాల వర్షాలవల్ల పత్తి దిగుబడి నాణ్యత లేక దెబ్బతిన్నది. ఇంకొక పక్క వరి ధాన్యం ఉత్పత్తి అకాల, అధిక వర్షాలవల్ల ముప్పై శాతం పడిపోయింది. ఆ విధంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

1995-96 నుంచి పంటల గిట్టుబాటు ధరలు సగటున చూస్తే 7.5 శాతం పెరిగాయి. కానీ కనీస మద్దతు ధర గోధుమకు ఎక్కువగా పెంచారు కానీ వరికి చాలా తక్కువగా పెంచారు. విషయాలు మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఒకపక్క రైతులు, రైతు ప్రతినిధులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు ఆందోళన చేస్తున్నారు. ఇంత పెద్దఎత్తున ఆందోళన చేసినా ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది కావున మనం ఒక విషయాన్ని గురించి ఆలోచించాలి.

వరి ధాన్యం కోతలు ఇప్పుడిప్పుడే వస్తున్నాయి కావున ఇప్పుడు కనీస మద్దతు ధర పెంచకపోతే తరువాత పెంచినా ఆ ప్రయోజనం మధ్యవర్తులు, వ్యాపారస్తులకు అందుతుంది తప్ప రైతులకు చేరదు.

ఇటీవల నేషనల్ శ్యాంపిల్ సర్వే ఒకటి చేశారు. వారు చెప్పిన దాన్ని బట్టి వ్యవసాయదారులకు గిట్టుబాటు ధర రావడం లేనందున వ్యవసాయంనుంచి వైదొలగాలని నలభై శాతం రైతాంగం భావిస్తున్నట్లు చాలా స్పష్టంగా చెప్పారు. ఈ సర్వే మనకందరికీ కనువిప్పు కావాలి. ఈ విధంగా జరిగితే భవిష్యత్‌లో చాలా సమస్యలు వస్తాయి. దేశంలో వరి, గోధుమలను రెండింటినీ సమానంగా చూసినపుడు 1995-96లో వరికి మద్దతు ధర గోధుమతో చూస్తే పది రూపాయలు ఎక్కువ ఉండేది. కాలక్రమేణా చూస్తే అటువంటి పరిస్థితి మారిపోయి ఇప్పుడు 305 రూపాయల తేడా ఉంది. గోధుమకు ఈ సంవత్సరం కనీస మద్దతు ధర 250 రూపాయలు పెంచి వరికి మాత్రం యాభై రూపాయల బోనస్ ప్రకటించారు. బోనస్ అంటే అందరికీ తెలిసే ఉంటుంది. ఈ సంవత్సరం బోనస్ ఇస్తే వచ్చే సంవత్సరం ఇవ్వరు. కానీ కనీస మద్దతు ధర శాశ్వతంగా ఉంటుంది. ఆ లెక్కన మీరు వరికి 640 రూపాయలు కనీస మద్దతు ధర ఇస్తే, గోధుమకు వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. ఈ నిష్పత్తిలో గోధుమకు పెంచుతూ, వరికి పెంచకపోతే చాలా సమస్యలు వస్తాయి. ఇది చాలా దారుణం.

గోధుమలు మెట్ట ప్రాంతాల్లో కూడా పండుతాయి కావున ఖర్చు కూడా తక్కువ. కానీ వరి విషయానికి వస్తే వరి ఉత్పత్తికి ఎక్కువ ఖర్చు పెరుగుతున్నది, లేబర్ ఛార్జీలు పెరుగుతున్నాయి, రిస్క్ కూడా ఉంది.

గోధుమలు మెట్ట ప్రాంతాల్లో కూడా పండుతాయి కావున ఖర్చు కూడా తక్కువ. కానీ వరి విషయానికి వస్తే వరి ఉత్పత్తికి ఎక్కువ ఖర్చు పెరుగుతున్నది, లేబర్ ఛార్జీలు పెరుగుతున్నాయి, రిస్క్ కూడా ఉంది. గోధుమకు మద్దతు ధర ఎందుకు పెంచారని అడిగితే వారు చెప్పే సమాధానమేమంటే గోధుమలను ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాం కాబట్టి మద్దతు ధర ఎక్కువ పెంచామని చెబుతున్నారు. భవిష్యత్తులో మరలా బియ్యాన్ని దిగుమతి చేసుకొనే పరిస్థితి వస్తే అప్పుడు వారు పెంచుతారా? ఆ విధంగా సమాధానం వారు చెప్పడం చాలా దారుణమని మీద్వారా సభ దృష్టికి తెస్తున్నాను.

ఈ విషయంలో సెప్టెంబర్ ఒకటో తేదీన, మరలా 19వ తేదీన నేను ప్రధాన మంత్రికి లేఖలు రాశాను. మరలా అక్టోబర్ 3వ తేదీన మరొక లేఖ రాశాను. ఆ లేఖల్లో గోధుమకు మద్దతు ధర పెంచినట్లుగానే వరికి కూడా గిట్టుబాటు ధర లేనందున, స్వామినాథన్ కమిటీ రిపోర్టులో కూడా చాలా స్పష్టంగా చెప్పినందున ఇవన్నీ పరిశీలించి వరికి కూడా మద్దతు ధర వెయ్యికి పెంచాలని నేను నా లేఖల్లో చాలా స్పష్టంగా రాశాను. ప్రధానమంత్రిని కలుసుకునేందుకు అక్టోబర్ 10 నుంచి 23వరకు ప్రయత్నం చేశాను. మా పార్లమెంటరీ పార్టీ నాయకులు కూడా ప్రధానమంత్రితో అపాయింట్‌మెంట్ కొరకు సమయం కేటాయించమని ప్రధానమంత్రి కార్యాలయాన్ని అడిగారు. అయినా పద్నాలుగు రోజులు సమయం కేటాయించలేదు. అక్టోబర్

27న నేను ప్రధానమంత్రిగారిని కలిసి వరికి మద్దతు ధర విషయంపై చాలా స్పష్టంగా వివరించాను.

గోధుమకు మద్దతు ధర పెంచి వరికి పెంచకపోవడంలో హేతుబద్ధత లేదు. వరికి పెడుతున్న పెట్టుబడి కూడా ఒక పద్ధతి ప్రకారం లెక్కలోకి తీసుకోలేకపోతున్నారు. వరికి మద్దతు ధర విషయంలో ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. స్వామినాథన్ కమిటీ రిపోర్టు వచ్చి సంవత్సరం అయింది. ఆ రిపోర్టులో చాలా స్పష్టంగా చెప్పారు. వరి ఉత్పత్తి ఖర్చులు పెరిగినందున పెట్టిన పెట్టుబడిని లెక్కలోకి తీసుకొని మేనేజ్‌మెంట్ చేసిన కూలీ కూడా పరిగణన తీసుకోవాలని చెబుతూ కనీసం యాభై శాతం అదనంగా ఇస్తే తప్ప వ్యవసాయం లాభసాటిగా ఉండదని, రైతులు వ్యవసాయం చేయలేరని చాలా స్పష్టంగా చెప్పారు. ఈ రిపోర్టు కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్నా, ఆ రిపోర్టును పూర్తిగా విస్మరించారు. గోధుమ రైతులు తెచ్చిన ఒత్తిడి మేరకు వారి ప్రయోజనాలు కాపాడడంకోసం కేంద్ర ప్రభుత్వం గోధుమకు మద్దతు ధర పెంచి వెయ్యి రూపాయలు చేసింది. కానీ వరి ధాన్యానికి బోనస్‌గా యాభై రూపాయలు మాత్రమే పెంచింది. నేను ప్రధానిని కలిసినపుడు ఈ విషయాన్ని పూర్తిగా పరిశీలించమని చెప్పాను. గోధుమ ఉత్పత్తికంటే వరి ధాన్యం ఉత్పత్తికి ఎక్కువ ఖర్చు అవుతుంది. స్వామినాథన్ కమిటీ రిపోర్టులో కూడా చాలా స్పష్టంగా అన్ని విషయాలు చెప్పారు.

దేశంలోని పన్నెండు రాష్ట్రాలలో వరి సాగవుతుంటే ఆరు రాష్ట్రాలలోని రైతాంగం పూర్తిగా నష్టాల్లో ఉన్నారు. మన రాష్ట్రంలో వరి పండించే రైతులు వారు పండించిన పంటకు క్వింటాలుకు పద్దెనిమిది రూపాయలు నష్టపోతున్నారు. స్వామినాథన్ రిపోర్టు ప్రకారం గోధుమ పండించే ఏడు రాష్ట్రాలలోని రైతులుంటే ఆరు రాష్ట్రాలలోని రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు. ఒక్క రాష్ట్రంలో మాత్రమే నష్టం వస్తుంది. ఆ విధంగా పరిస్థితులున్నా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఏకపక్ష నిర్ణయాల వల్ల వరి పండించే రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. ఇంకొక పక్క చూస్తే పండిన పంటను ఎగుమతి చేసుకోకుండా ఆంక్షలు విధిస్తున్నారు. దానివలన గత సంవత్సరం వ్యాపారస్తులు కొన్న తరువాత రేట్లు తగ్గించే పరిస్థితులు వచ్చాయి. ప్రజలకు రెండు విధాలుగా నష్టం వచ్చింది. గోధుములకు, బియ్యానికి ధరల్లో వ్యత్యాసం చాలా పెరిగింది. ఇంకొక పక్క చూస్తే ఎగుమతులు నిలిపివేసినందున వాటి రేట్లు కూడా పడిపోయాయి. దానితో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. గత సంవత్సరపు బియ్యం నిల్వలు ఇంకా గోదాములో ఉంటే ఈ సంవత్సరం పంట వచ్చిన తరువాత రైతుల పరిస్థితి చూస్తే ఏవిధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించాలి. నేను ప్రధానమంత్రిగారిని కలిసినపుడు వారు ఒక సమాధానం చెప్పారు.

వరికి మద్దతు ధర ఇస్తే ఆటోమ్యాటిక్ బియ్యం ధరలు పెరుగుతాయని అన్నారు. మూడున్నర సంవత్సరాలుగా గిట్టుబాటు ధర రాలేదు. బియ్యం ధర విపరీతంగా పెరిగింది. వెయ్యి రూపాయల మద్దతు ధర గోధుమలకు ఇచ్చారు. గోధుమల ధర పెరగదా? మీరు సబ్సిడీ ఇవ్వాలి కాని రైతుల పొట్ట కొట్టే పరిస్థితి మంచిది కాదు అని చెప్పాము. ఇంకొక పక్క చూస్తే, ప్రధానమంత్రి గారు తమ సమాధానంలో, ధరల నిర్ణయ సంఘం ఉంది. అదే చూసుకుంటుంది, మాకు సంబంధం

లేదని అన్నారు. మీరు తప్పు చేశారు, వరి ధాన్యానికి అన్యాయం చేశారు. మన రాష్ట్రంలో డెబ్భై లక్షల ఎకరాలలో వరి పంట వేస్తే నలభై రెండు లక్షల ఎకరాల వరిపంట వస్తుంది. యాభై శాతం పైన మన రాష్ట్రంలో వరి ధాన్యం పండిస్తున్నారు. ఆ విధంగా చూస్తే, చాలావరకు అన్యాయం జరుగుతుంది. ఒకసారి అన్యాయం జరిగిందన్నప్పుడు, ఆ అన్యాయాన్ని సరిచెయ్యవలసిన బాధ్యత మీకుందని చాలా స్పష్టంగా చెప్పాము. కేంద్ర మంత్రి శరద్ పవార్ గారిని కలిసినప్పుడు, వరికి ధర పెంచము, ఇందులో అరవై అయిదు శాతం బియ్యం వస్తుంది అదే గోధుమకు నూటికి నూరు శాతం వస్తుందని అన్నారు. నూకలు, తౌడు, చిట్టు, పొట్టు ఇవన్నీ కూడా అందులో వస్తాయని వారు మరిచిపోతున్నారు.

ఇవన్నీ కూడా డిస్పోజ్ చేసుకునే అవకాశం ఉంది. వరి పండించే రైతాంగానికి అన్యాయం చేసి సమర్థించుకోవాలని ప్రయత్నిస్తున్నారు తప్ప దీన్ని సరిచేసుకోవాలనే ఆలోచన లేదు. ఎన్.డి.ఏ గవర్నమెంట్‌లో క్వింటాల్‌కి యాభై రూపాయలు మాత్రమే పెంచారు, మేము రూ.135/- పెంచామని అన్నారు. నా దగ్గర అన్ని డీటెయిల్స్ ఉన్నాయి. అదే మాదిరిగా చిదంబరం గారూ మాట్లాడారు. దేశంలో ఆహార ధాన్యాల నిల్వలు తరిగిపోతున్నాయి. దాని వల్ల బియ్యం ఎగుమతులని నిలిపివెయ్యవలసి వస్తుందని అన్నారు. అనాడు **WTO** ఉంది. **WTO**ని పి.వి.నరసింహారావు గారు తీసుకొచ్చారు. ఆరోజు మీరేమి చెప్పారు? ప్రపంచీకరణ జరుగుతుంది, ఇండియాలో ఉన్న రైతులను ప్రపంచీకరణలో భాగం చేస్తాము అని అన్నారు. సబ్సిడీలు ఇస్తాము, ఎగుమతులు చేస్తాము, దీని వల్ల రైతాంగానికి మెరుగైన ఆదాయం వస్తుందని అన్నారు. ఈ రోజేమో, ఇక్కడ రేట్లు పెరుగుతాయి. కాబట్టి మేము ఎగుమతులకు **allow** చెయ్యడం లేదని అంటున్నారు. రైతులు నష్టపోయినా ఫరవాలేదు, రేట్లు పెరగకుండా చూడడం మా ప్రధాన ధ్యేయం అంటున్నారు.

ఈరోజు రేట్లు పెరుగుతున్నాయి. రేట్లు పెరిగినప్పుడు సబ్సిడీ ఇవ్వండి. పేద ప్రజలను ఆదుకోండి. మూడున్నర సంవత్సరాలలో ఇంతవరకూ చరిత్రలో ఎప్పుడూ పెరగని విధంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో మహారాష్ట్రను తీసుకున్నట్లయితే, మద్దతుధర లేకపోవడం వల్ల రైతాంగం 19 వేల కోట్ల రూపాయలు నష్టపోయిన పరిస్థితి ఉంది. ఇవన్నీ వాస్తవాలు. నా దగ్గర డాటా ఉంది. ఫుడ్ సబ్సిడీ విషయమై ఇరవై రెండు వేల కోట్ల రూపాయలు ఇస్తున్నామని ఫైనాన్స్ మినిస్టర్ అన్నారు. ఇంతకు ముందు ఇంకా ఎక్కువ ఇచ్చారు. కేంద్రంలో ఆదాయం విపరీతంగా పెరిగింది. ఆ డీటెయిల్స్ మీ ముందు పెడతాను. అదే విధంగా రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి గారు కూడా మాట్లాడారు. అఖిల పక్షాన్ని తీసుకెళ్లాలి అని ఎగతాళి చేస్తూ మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లాయి. మేము పూర్తిగా మీకు సహకరిస్తాము, ఢిల్లీకి వెళ్దాము, కేంద్రం పై ఒత్తిడి తీసుకొద్దామని అన్నారు. నాకు తెలుసు ఎట్లా సాధించాలో, నేను సాధిస్తాను, ఆ క్రెడిట్ మీకు ఇవ్వవలసిన పని లేదు అని ముఖ్యమంత్రి సాక్షాత్తు అన్నమాటలను వారొచ్చి నాకు చెప్పారు. ఇంకొక పక్క చూస్తుంటే ఒక్కొక్కసారి వరికి ఎక్స్‌పోర్ట్స్

కట్ చేసినప్పుడు, ఆ దేశాలు కూడా వేరే ఆల్టర్నేటివ్ అరేంజ్‌మెంట్స్ చూసుకుంటున్నాయి. ఒకసారి ఆల్టర్నేటివ్ అరేంజ్‌మెంట్స్ చూసుకుంటే, మళ్లీ ఎగుమతులు చెయ్యాలన్నా, ఎగుమతులకు కావలసిన ఆర్డర్స్ తేవాలన్నా అసాధ్యం.

మేము గట్టిగా మాట్లాడుతున్నాము. మేము గట్టిగా అన్న తరువాత, 425 డాలర్స్ కంటే ఎక్కువ ఉండి, ఫైన్ వెరైటీస్‌కు మాత్రం ఎక్స్‌పోర్ట్స్‌కు అనుమతించి, బియ్యానికి ఏదీ ఇవ్వకుండా ప్రొహిబిషన్ పెట్టారు. దీని వల్ల ఎంత నష్టం వస్తుందో ఒకసారి ఆలోచించాలి. డ్యూటీ ఎగ్జెంప్షన్ పాస్ బుక్ దీనిని ఇంక్లూడ్ చేశారు. మామూలుగా ఎగుమతులు చెయ్యాలంటే మూడు శాతం రాయితీలు ఇవ్వాలి. ఆటోమ్యాటిక్‌గా దాని వల్ల 1.5 శాతం తగ్గిపోయింది. ఎగుమతులు చెయ్యనివ్వకుండా ఈ కార్యక్రమాలు చేశారు. అదే విధంగా అభిషేక్ సింఘ్వీ గారు చెప్పారు. గోధుమలకు ఇచ్చిన మద్దతు ధర వరి ధాన్యానికి ఇవ్వలేమని చాలా స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో గాని, కేంద్రంలో గాని వరి పండించే రైతాంగానికి అన్యాయం చేసే విధంగా మాట్లాడుతున్నారు తప్ప సానుకూలంగా ఎవరూ మాట్లాడలేని పరిస్థితి ఉంది. రఘువీరారెడ్డి గారు మాట్లాడారు. అగ్రికల్చర్ మినిస్టర్ గారు ఎప్పుడూ వ్యవసాయాన్ని సపోర్ట్ చెయ్యాలి. అలాంటిది వరి మద్దతు ధరకి ఆయనా వ్యతిరేకంగా మాట్లాడారు. గోధుమలు ఎగుమతి చేసుకుంటున్నారు. అందువల్ల వెయ్యి రూపాయలు ఇచ్చారు అని అన్నారు. ఈ విధంగా ప్రతి ఒక్క మంత్రి మాట్లాడారు. ఏ ఏ తేదీలలో మాట్లాడారో కూడా చూపిస్తాను. అదే విధంగా జీవన్‌రెడ్డి గారు, రత్నాకర్ రావు గారు కరీంనగర్ నుండి మాట్లాడారు.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే, రైతు పొట్టనింపడానికి కేంద్రాన్ని అడిగే దరిద్రం ఎందుకని వారు మాట్లాడుతుంటారు. 660 రూపాయలు క్వింటాలుకు ఇవ్వమని గవర్నమెంట్ రికమండ్ చేసింది. ఆ విధంగా చేస్తే, కేంద్రం దానిని ఆసరాగా తీసుకొని వెయ్యి రూపాయలు గోధుమలకిచ్చి, ఆరు వందల నలభై అయిదు రూపాయలు ప్లస్ యాభై రూపాయలు బోనస్‌గా యాడ్ చేసి మొత్తం ఆరు వందల తొంభై అయిదు రూపాయలిచ్చారు. మీరు అడిగింది ఆరు వందల అరవై రూపాయలు, వాళ్లు ఇచ్చింది ఆరు వందల తొంభై అయిదు రూపాయలు. కేంద్ర ప్రభుత్వం ఆసరాగా తీసుకొని ఒక సాకుగా చూపించే పరిస్థితి వచ్చింది. ఇది బాధ్యతారాహిత్యం కాదా అని నేను అగ్రికల్చర్ మినిస్టర్ గారిని అడుగుతున్నాను. వారిని సమాధానం చెప్పమనండి.

ఈ రోజు మీరు చూస్తే 31.10.2007 నాడు స్వామినాథన్ కమిటీ రిపోర్టు ఇచ్చిన తరువాత మన రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక ఎసెస్‌మెంట్ చేశారు. వివిధ పంటలకు అయ్యే ఖర్చులకు, కాస్టు ఆఫ్ కల్టివేషన్ స్కీమ్ క్రింద వాళ్లు ఒక ఎసెస్‌మెంట్ చేస్తే 660 రూపాయలు వరికి వచ్చింది. క్వింటాల్ వరి పండించాలంటే 660 రూపాయలు వచ్చింది. స్వామినాథన్ చెప్పినట్టు దానికి అదనంగా 50 శాతం ఇవ్వాలంటే 990 రూపాయలు అవుతుంది. అక్కడ స్వామినాథన్ కమిటీ రిపోర్టు మీరు చదివినా లేకపోతే వ్యవసాయ విశ్వవిద్యాలయం చేసినటువంటి కాస్టు ఆఫ్ కల్టివేషన్ స్కీమ్ చూసిన మీరు 645 రూపాయలు, 660 రూపాయలు అడిగేవారు. మీరు చూడలేదు, మీ డిపార్టుమెంటు పట్టించుకోలేదు. దానివల్ల మీరు తక్కువ రికమెండ్ చేసే

పరిస్థితి వచ్చింది. మేము ఢిల్లీకి వెళ్లాము, మా కంటే ముందు కాంగ్రెస్ ఎంపీలు అడిగారు. నేను రాజకీయాలు ఇక్కడ మాట్లాడడంలేదు. ఆ రోజు మొత్తం రైతాంగంలో ఆందోళన ఉంది. రైతు సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకోలు, రైల్ రోకోలు చేశారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఆందోళన చేశాము. నేను కూడా జిల్లాలలో తిరిగి వాస్తవ పరిస్థితి అవగాహన చేసుకొని రైతాంగంలో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాము. వాళ్లు ఇక్కడ ఒక బిల్డప్ ఇచ్చారు. 2వ తారీఖు ముఖ్యమంత్రిగారు ఢిల్లీపోతున్నారు మొత్తం సమస్య పరిష్కారం అయిపోతుందని చెప్పుకొచ్చారు.

శరదపవార్ దగ్గర ఆ రోజు కేంద్రంలో ఉండే మంత్రులు ఒక మీటింగ్ పెట్టించారు. ఆ మీటింగ్‌లో వీళ్లు అడిగింది కనీసం 100 రూపాయలు పెంచమని అడుక్కునే పరిస్థితి వచ్చింది. దానికి కూడా సానుకూల స్పందనరాలేదు. తరువాత ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లారు. ముఖ్యమంత్రిగారు చాలా గట్టిగా మాట్లాడారు ఎట్టి పరిస్థితులలో వెయ్యి రూపాయలు సాధిస్తామని మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రితో మాట్లాడిన తరువాత, ప్రధానమంత్రి అంటున్నారు, బియ్యం రేటు పెరుగుతుంది కాబట్టి మనం కూడా ఆలోచించాలి, అని మాట్లాడారు. ఈ రోజు చూస్తే రాష్ట్ర రైతాంగానికి అన్యాయం జరిగినా ఫర్వాలేదు. కేంద్రానికి వెళ్లి ప్రధాన మంత్రి చెబితేనే మీరు మాట్లాడే పరిస్థితి వచ్చింది. ఇది చాలా దారుణం కేంద్ర ప్రభుత్వం పట్టిక ప్రకారమే చెబుతున్నాను. 1995-96లో గోధుమ కంటే వరి ధాన్యం మద్దతు ధర 10 రూపాయలు ఎక్కువ ఉన్నది. 1996-97లో మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం పెద్ద ఎత్తున 125 రూపాయలు పెంచారు. మీరు ఒకసారి చూస్తే 35.71 శాతం పెంచి వ్యత్యాసాన్ని పెంచారు. 2004-05 యూపీఏ గవర్నమెంటు వచ్చింది. యూపిఏ గవర్నమెంటు వచ్చిన తరువాత, ఒకసారి డేటా చూడండి, 12 సంవత్సరాలుగా వరి, గోధుమ మద్దతు ధరలు చూస్తే 360 రూపాయలు ఒకప్పుడు ఉంటే, 2007 సంవత్సరం వచ్చేసరికి 695 రూపాయలు వరి ధర అయినది, వెయ్యి రూపాయలు గోధుమలకు అయినది. ఈ 12 సంవత్సరాలలో వ్యత్యాసం చూసినప్పుడు 93.05 శాతం వరి ధాన్యానికి రేటు పెరిగితే 185.71 శాతం గోధుమకు పెరిగింది. శ్రీ పి.వి.నరసింహా రావు ప్రధానమంత్రిగా 1996లో ఉన్నప్పుడు 35.71 శాతం పెంచారు.

అధ్యక్షా, మొత్తం నా స్పీచ్ విన్నాక, ఎవరెవరు శ్రీవైష్ణవ మతం తీసుకున్నారు? ఎవరు రైతుల్ని మోసం చేశారు? ఏ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్యాయం జరిగింది? అన్ని వాస్తవాలు బయటకు వస్తాయి. ఎవరు పంచె కట్టుకుని రైతు వేషం వేసుకుని రైతుల్ని మోసం చేస్తున్నారో అది కూడా చెపుతా. అది విన్నాక, ఈ ముఖ్యమంత్రి సాధించిన ఘన విజయాలు ఏవి చెప్పుకోవాలో చెప్పుకోమనండి. ప్రజలే నిర్ణయిస్తారు. నేను ఒకటే ప్రశ్న అడగదలచుకున్నాను. ఈ అసెంబ్లీలో కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ.లు ఉన్నారు. మీరు రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతారా? కేంద్రం చెప్పిన మాటలకు వంత పాడుతారా? మీరే నిర్ణయించుకోండి.

1995-96 లో వరి మద్దతు ధర రూ.360లు కాగా, గోధుమల మద్దతు ధర రూ.350లు. అప్పుడు మీ ప్రభుత్వం ఉంది. 1996-97లో మీరు వరి ధాన్యానికి రూ.380లు, గోధుమలకు రూ.475లుగా నిర్ణయించారు. ఎవరు ప్రధానమంత్రి అధ్యక్షా అప్పుడు? ఆనాడు మీ ప్రధాన

మంత్రి పి.వి. నరసింహారావుగారే. కాబట్టి ఎవరు అజ్ఞానో డిసైడ్ చేద్దాము. ఆ ఫిగర్స్‌కు వద్దాము. మీరు మొత్తం అనలైజ్ చేసుకుని రండి. నా దగ్గర ఉన్న ఫిగర్స్ నేను చెప్పాను, మీ దగ్గర ఉన్నవి మీరు చెప్పారు. ఒకసారి మీరు డిపార్టుమెంట్ దగ్గరకు వెళ్లి వెరిఫై చేసుకుని రండి, మేమూ వెరిఫై చేసుకుని వస్తాము. వచ్చి, రేపు మాట్లాడుదాం. నాకేమి అభ్యంతరం లేదు. ఈ హౌస్‌లో అందరూ ఉన్నారు. నేను ఒకటే ప్రశ్న అడుగుతున్నాను. 2005-06 సం.లో వరి ధాన్యం మద్దతు ధర రూ.570, గోధుమల మద్దతు ధర రూ.700లు, 2006-07 సం.లో రూ.620 వరికి, రూ.850 గోధుమకి, 2007-08 సం.లో రూ.695 వరికి, రూ.1000 గోధుమకి. పాత చరిత్ర వదిలిపెట్టి ఈ మూడు సంవత్సరాలు కేంద్రంలో మీ యు.పి.ఎ. గవర్నమెంటే ఉంది. మీ యూపీఏ గవర్నమెంట్ వచ్చిన తర్వాత, వరి ధాన్యం మద్దతు ధర 22.66 శాతం పెంచితే, గోధుమలకు 50.29 శాతం మీరు పెంచారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

ఎక్కడ పెట్టుకుంటారండీ మీ తలల్ని? నిర్ణయించుకోండి మీరే. మళ్లా వచ్చి మాకు నీతులు చెపుతారా? ఏదైనా చేసినపుడు ప్రాపర్ **exercise** చేయాలి. నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను, ఈ విషయంలో **thorough debate** జరగవలసిన అవసరం ఉందని మనవి చేసుకుంటున్నాను అధ్యక్షా. ఈ రిపోర్టు (పుస్తకాన్ని చూపిస్తూ) నేను ప్రింట్ చేసింది కాదు. 2007-08 సంవత్సరానికి సంబంధించి

Agriculture Action Plan. దీన్ని నేను ప్రింట్ చేయలేదు. మీ ప్రభుత్వం చేసింది. 2007-08 సంవత్సరానికి మీరు ఎం.ఎస్.పి. అడిగింది రూ.660లు.....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు షేమ్ షేమ్ అని నినాదాలిచ్చారు)

ఈ రిపోర్టు మీది కాదా? ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. మీ ప్రభుత్వం కాదా? మీరు 660 రూపాయలు అడిగితే, ఈరోజున మేము వేయి రూపాయలు కావాలని యాజిటేషన్ చేస్తే రైతులు ఎక్కడ రియాక్ట్ అవుతారో అని, మీకు ఉన్న పరపతి ఎక్కడ పోతుందో అని, మీకు బాగా వ్యతిరేకం అవుతారని, ఇప్పుడు మీరు మా వంత పాడుతూ వేయి రూపాయలు అడిగారు తప్ప, మీకు చిత్తశుద్ధి లేదు. అది వాస్తవం కాదా?.....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు షేమ్ షేమ్ అని అనసాగారు)

అధ్యక్షా, ఈనాడు ఒక్క వరి పండించే రైతులే కాదు, ఇతర పంటలు పండించే రైతులు కూడా బాగా దెబ్బతిన్నారు.

అధ్యక్షా, చెరుకు రైతాంగం పరిస్థితి చూస్తే, పోయిన సంవత్సరం మంత్రులు, అందరూ ఉన్నారు. ఎక్కడైనా చెరుకుకు గిట్టుబాటు ధర ఇచ్చారా? పూర్తిగా క్రష్ చేశారా? మీ జిల్లాలో చెరుకు ఉంది. మీ జిల్లాలో ఉన్న చెరుకును పూర్తిగా షుగర్ ఫ్యాక్టరీలు క్రష్ చేశాయా అని అడుగుతున్నాను. మేము జహీరాబాద్ వెళ్లి వచ్చాము. అక్కడ మొత్తం చెరుకును తగలబెట్టారు. పండించిన చెరుకుకు గిట్టుబాటు ధర రాకపోవడంతో, ఆ చెరుకునంతా కనీసం పంట చెరుకుగా అయినా ఉ

పయోగించుకోండి, కావాలంటే కొట్టుకోండి అని అంటే, కొట్టుకునే నాధుడు లేడు. పైగా 500 రూ.లు ఖర్చు పెట్టి పొలాల్లో ఉన్న చెరుకును నరికి రోడ్ల మీద పారబోస్తున్నారు. ఈనాడు చెరుకు రైతాంగం పూర్తిగా దెబ్బతిన్నది. ఇది వాస్తవం. మీరు షుగర్ ఫ్యాక్టరీలను కంట్రోలు చేయలేకపోయారు. ఎక్కడా కూడా పూర్తి క్రషింగ్ జరగలేదు. రైతుల్ని మోసం చేసే పరిస్థితి వచ్చింది. ఈ విధంగా ఒక ప్రక్క చెరుకుకు మద్దతు ధర లభించకపోగా, మరో ప్రక్క బెల్లం తయారీదార్లకు కూడా గిట్టుబాటు ధర లభించని పరిస్థితి. పోయిన సంవత్సరం పది కిలోల బెల్లం ధర రూ.160లు ఉండేది. అది ఈరోజు రూ.55లకు పడిపోయింది. రూ.100 ఖర్చు అవుతున్న దానికి రూ.55లు ధర వస్తే, బెల్లం తయారీదార్లు ఏమి కావాలి? మీరు ఒక్క రోజైనా ఆ రైతాంగం గురించి ఆలోచించారా? ఈ ప్రభుత్వాన్ని నేను నిలదీయదలచుకున్నాను, ఏవో మాటలు మాట్లాడుతూ, 24 గంటలు కష్టపడుతున్నాము, అది చేస్తున్నాం, ఇది చేస్తున్నాం అని చెప్పడం కాదు, వాస్తవ రూపంలో మీరు చేసింది చెప్పవలసిన అవసరం ఉంది. ఇంకొక పక్క పత్తి రైతుల పరిస్థితి ఎంత దారుణం అధ్యక్షా? 2002-03లో క్వింటాలు రూ.2,318 లు. ఇవి మీ లెక్కలే, నా లెక్కలు కాదు. 2003-04లో రూ.2,430. మీరు వస్తూనే 2004-05లో రూ.1,845, 2005-06లో రూ.2,027.....

(అధికారపక్షం నుండి అంతరాయం)

ఎం.ఎస్.పి. కాదు. ఎం.ఎస్.పి. వచ్చి రూ.2,050లు. మీకు తెలియకపోతే, కనుక్కోండి. తెలుసుకుని రండి. నాకేమి బాధ లేదు. రూ.2,050 ఉంటే, మంచి కాటన్ అయితే మూడు వేల రూపాయలకు అమ్మారు. ఈరోజున అకాల వర్షాలు పడి, కనీసం వేయి రూపాయలకు అమ్ముకోవడానికి కూడా పత్తి రైతాంగం అవస్థ పడవలసి వస్తోంది. అప్పుడే పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తోంది. దీనికి సమాధానం చెప్పగల్గుతారా అని మిమ్మల్ని అడుగుతున్నాను. అదే మాదిరిగా అధ్యక్షా, ఇంకొక ప్రక్క వేరుశనగ. మొన్నటి వరకు క్వింటాల్ వేరుశనగ రూ.2,750 అమ్మింది. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయి. పంట బాగా వచ్చింది అనుకున్నాము. మెట్ట రైతాంగానికి ఉపయోగం జరుగుతుంది అనుకున్నాము. కాని ఈనాడు రూ.1,500లు కంటే తగ్గిపోయింది. ఈ రోజు రఘువీరారెడ్డి ఆనందంగా నవ్వుతున్నాడు. వాళ్లకు తగ్గిపోయినా పరవాలేదు. ఈయనకు మాత్రం ఆనందంగా ఉంది. ఈనాడు రాష్ట్ర రైతాంగం వేరుశనగ పంట వేసుకున్నది. అయితే వాళ్లు చాలా బాధలు పడుతున్నారు. కాని వేరుశనగ నూనె ధర మాత్రం కిలో 70 రూపాయలు ఉంది.

అదే మాదిరిగా వేనేశపగలు క్వింటాల్ రూ.2,750 ఉన్నపుడు రూ.70 ఉంది. ఈరోజు రూ.1,500 ఉన్నపుడూ రూ. 70 ఉంది. ఇది ప్రభుత్వ వైఫల్యం అవునా కాదా? దీనికి మీరు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఇంకో పక్క మొక్కజొన్న ఉంది. మొన్నటి వరకూ మీ జిల్లాలోనిది, మీకు కూడా తెలుసు. మొక్కజొన్న రూ.850 అమ్మింది. ఈ రోజు రూ.550కి పడిపోయింది. రూ.550కి పడిపోతే కనీసం దాన్ని పెంచాలని గాని, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ గాని మీరు చేయలేదు. దానిని గురించి ఆలోచించలేదు. పసుపు విషయానికొస్తే పోయిన సంవత్సరం

మీరు కూడా అందులో భాగస్వాములు. మీకు కూడా చెడ్డ పేరు వచ్చింది మీ నియోజకవర్గంలో. మీరు మాకు సహకరించి ఉంటే, రేటు పెరిగి మీ రైతాంగానికి కూడా మేలు జరిగి ఉండేది. మీరు సహకరించలేదు. దేశం అంతా పెద్ద ఆందోళన జరిగింది.

మిస్టర్ స్పీకర్: ఈ రోజు మొత్తం మాట్లాడినందువల్ల ఆ కండువాలు వేసుకుని వచ్చారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: I am very happy అధ్యక్షా. నేను కోరేది మీరు స్పీకరుగా ఉన్నా మీరు కూడా వేసుకోవాలని. ఈ కండువా వేసుకుంటే మనందరకూ కూడా గౌరవం వస్తుంది. రైతులకు మేలు చేయాలి. ఊరికే మాటలు కాదు. వేషాలు కాదు. చిత్తశుద్ధితో చేద్దాం. అప్పుడు మంచి పేరు వస్తుంది. పోయిన సంవత్సరం పసుపు విషయం మీద ఇదే హౌసులో పెద్ద గొడవ జరిగింది. మేము పోరాడాము. ఏ మాత్రం కాలేదు. రెండు సార్లు టీమ్స్ వెళ్లాయి. మీకు తెలుసు. మీ నియోజకవర్గం నుంచి ఢిల్లీకి వెళ్లి ఆందోళన చేశారు గానీ ఫలితం రాలేదు. రైతులు పసుపు పంటలో నష్టపోయారు. ఇంకోపక్క రాష్ట్రంలో ఆముదం గానీ, మిర్చి పరిస్థితి దారుణంగా ఉంది. కొబ్బరి రైతాంగం పరిస్థితి చూస్తే చాలా దెబ్బతిన్నారు. కోడిగుడ్డు రేటు కొబ్బరి కంటే ఎక్కువ ఉంది. ఇది వాస్తవం. ఈ రోజు మినిస్టరు గారు ఇలా మాట్లాడుతున్నారు. వరికి వెయ్యి సరికాదు అని మంత్రులు. అక్టోబర్ 15న జీవన్‌రెడ్డి గారు, రత్నాకరరావు గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌నే వినిపిస్తున్నాను. దీనిపైన కౌంటరు ఇచ్చిఉంటే మీరే చెప్పండి.

ప్రధాన పంట మన రాష్ట్రంలో ఏదైతే ఉందో దానికి మద్దతు లేదు. వ్యవసాయం చాలా ఇబ్బందులలో ఉంది. ఇవన్నీ సరి చేయాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ స్వామినాథన్ గారి నేతృత్వంలో జాతీయ రైతు సంక్షేమ కమిషన్ వేశారు.

(శ్రీ టి. జీవన్‌రెడ్డి తనకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు.)

నేను ఈ స్టేట్‌మెంట్‌ను మీకు పంపిస్తాను అధ్యక్షా. జస్టిఫై చేయమనండి. ప్రధాన పంట మన రాష్ట్రంలో ఏదైతే ఉందో దానికి మద్దతు లేదు. గిట్టుబాటు ధర లేదు. ఈ రోజు దేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయం చాలా ఇబ్బందులలో ఉంది. ఇవన్నీ సరి చేయాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ స్వామినాథన్ గారి నేతృత్వంలో జాతీయ రైతు సంక్షేమ కమిషన్ వేశారు. ఈ కమిషన్ 2006 అక్టోబర్‌లో ప్రభుత్వానికి ఒక రిపోర్టు ఇచ్చారు. ఈ రోజు 2007 నవంబర్‌లోకి వచ్చాము. అంటే సంవత్సరం పైన ఒక నెల అయింది. ఈ రికమెండేషన్సు ఏమాత్రం అమలుకు నోచుకోలేదు. ఆమోదించలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదు. ఆయనిచ్చిన రికమెండేషన్సు అన్నీ కాదు, హైలైట్స్ మాత్రమే చెబుతాను.

కనీస మద్దతు ధర కన్నా సేకరణ ధర ఎక్కువ ఉండాలి. ఈ విషయం మనం గుర్తుంచుకోవాలి. చాలా స్పష్టంగా చెప్పారు. కనీస మద్దతు ధర ఉంటుంది. ఎప్పుడూ సేకరణ ధర దానికంటే ఎక్కువ ఉంటేనే రైతు బాగు పడతాడు. కనీస మద్దతు ధర కూడా పంట సాగుకు ముందే ప్రకటించాలి. మార్కెట్ ధరను పరిగణనలోకి తీసుకుని పంట కోతకు వచ్చే సమయంలో సేకరణ ధరను

నిర్ణయించాలి. పంట సాగు సమయంలో పెరిగిన ఎరువులు, క్రిమిసంహారక ధరలతో బాటు డీజిల్ ధరను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. రైతు పంట ఉత్పత్తి చేస్తున్న వ్యయం కన్నా కనీస మద్దతు ధర తక్కువగా ఉంది. ఒక్క వరికే కాదు అన్ని పంటల పరిస్థితి ఇలాగే ఉంది. పంటకు కనీస మద్దతు ధర ప్రకటించినపుడు ఖర్చులన్నీ తీసుకుని 50 శాతం దాని కంటే ఎక్కువ ఇవ్వాలని చాలా స్పష్టంగా రికమెండేషను ఇచ్చారు. వ్యవసాయం పక్కదారి పడితే ఇంకేమీ సరైన మార్గంలో ఉండవు. సన్న, చిన్నకారు రైతుల ఉత్పత్తులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి. 11వ పంచవర్ష ప్రణాళికలో దీనికి అధిక ప్రాధాన్యతనివ్వాలని చాలా స్పష్టంగా చెప్పారు.

వారి రిపోర్టులో చెప్పిందే చెబుతున్నాను. 12 రాష్ట్రాలలో వరి పండిస్తున్నారు. అన్ని రాష్ట్రాలలో మద్దతు ధర తక్కువ ఉంది. గోధుమలు పండించే రాష్ట్రాలు 7 ఉన్నాయి. ఒక్క మధ్యప్రదేశ్ తప్ప అన్ని రాష్ట్రాలలో అధికంగా ఉంది. ఇంకో మాట కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గుర్తుంచుకోవాలి. అనేక రాష్ట్రాలలో పెట్టుబడి వ్యయం కూడా రావడం లేదు. ఇందులో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. అందులో కూడా, ఒక క్వింటాలు వరి ధాన్యానికి రూ.18 నష్టం వస్తోందని చాలా స్పష్టంగా చెప్పారు. ఇది కాకుండా 9 పాయింట్లు చెప్పారు. ఒకటి – ఆత్మహత్యలు చేసుకుంటే పరిహారం ఇవ్వాలి. పునరావాసం కల్పించాలి.

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

వారేం బాధ పడనక్కర్లేదు. నేనేం మాట్లాడినా రికార్డులోనిదే చెబుతాను. దానికి సమాధానం ఇవ్వండి. అధ్యక్షా, వాళ్లకు స్వామినాథన్ రిపోర్టు కూడా వినే ఓపిక లేదు. వాళ్లు రైతుల వద్దకెలా పోతారు? రైతులు మిమ్మల్ని చూసుకుంటారు. 9 సూత్రాల కార్యాచరణ ప్రణాళిక ఇచ్చారు. అందులో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు పరిహారం ఇవ్వాలని, పునరావాసం కల్పించాలని. సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయంలో రావాలని. వాతావరణం అనుకూలంగా ఉండాలని, నీటి వసతి, రుణ సదుపాయం కల్పించాలని, మార్కెట్ ప్రయోజనం ఉండాలని ఆ నివేదికలో చెప్పారు. ఇంకొకటి, ఆత్మహత్యలు జరగడానికి ముఖ్య కారణం ఖర్చులు పెరిగిపోతున్నాయి. వ్యాపారస్తుల నుంచి అధిక వడ్డీలకు తీసుకుంటున్నారు. దీని వల్ల సమస్య వస్తోంది. రైతులతో రాష్ట్ర స్థాయి కమిషన్ వేయాలి. ఇందులో మహిళా రైతులు ఉండాలి. ఒక రికమెండేషను ఇచ్చారు.

ఇప్పుడు వీరిచ్చిన సమాధానంలో చెబుతున్నారు. ఎప్పుడో విలేజ్‌ని యూనిట్‌గా చేసుకుని ఇన్సూరెన్సు ప్రవేశ పెట్టాము. దానిని అమలు చేయలేదు. ఇప్పుడు చేస్తామని చెబుతున్నారు తప్ప ముందు మీరు ఎందుకు చేయలేదు? మీ ఎలక్షను మేనిఫెస్టోలో పెట్టారు. చూపిస్తాను. ధరల ఆటుపోట్లు ఉన్నపుడు రైతులను ఆదుకోడానికి ధరల స్థిరీకరణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. మీరు ఎలక్షన్ మేనిఫెస్టోలో రూ.500 కోట్లు పెడతామన్నారు. ఒక్క పైసా పెట్టారా? ఈ మూడున్నర సంవత్సరాలుగా మార్కెట్ ఇంటర్వెన్షన్ చేశారా? రైతులను ఆదుకున్నారా? మీరు చెప్పాల్సిన అవసరం ఉంది. ఒక్క వరి, వీటికే కాకుండా మెట్ట పైర్లు రాగి, జొన్న, సజ్జ పంటలకు ప్రాధాన్యత నివ్వాలి. ప్రజాపంపిణీలో ఉండాలని స్పష్టంగా చెప్పారు. ఈ రోజు వారిచ్చిన టేబుల్ చూస్తే మొత్తం ఆంధ్రప్రదేశ్ రూ.578 అప్పుడు వ్యయం అవుతూ ఉంటే స్వామినాథన్ గారు

ఇచ్చింది రూ.560. అంటే మైనస్ రూ.18. హర్యానాలో అయితే మైనస్ రూ.125. కేరళలో అయితే రూ.205. క్వింటాల్ గోధుమలు చూస్తే హర్యానాలో రూ.24 ప్లస్ వస్తోంది. మధ్యప్రదేశ్‌లో మాత్రం రూ.16 మైనస్ క్వింటాల్‌కి వస్తోంది. ప్రొడక్టివిటీ గురించి చెప్పారు. మీరన్నారు, 40 శాతం ఉత్పాదక శక్తిని పెంచుతామని ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టారు. నేను అడుగుతున్నాను ప్రభుత్వాన్ని ఎంత పెంచారని.

అధ్యక్షా, నేను రైతుల గురించి మాట్లాడుతూ దప్పికతో ఇప్పుడు నీళ్లు తాగాను. రైతులు వీళ్లని నీళ్లు తాగిస్తారు. మరిచిపోవద్దు. నివేదికను అమలు చేసినట్లయితే దేశంలో ధరలు ఏ విధంగా వస్తాయో ఆ విషయం కూడా చెబుతాను. 2001-02లో 211 మిలియన్ మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయ్యాయి. ఈ రోజు మీరు చాలా గొప్పగా మాట్లాడారు. వే-ఏమేదో పొడిచేశామని అన్నారు. 2006-07 సంవత్సరంలో 211 మిలియన్ మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి ఉంది. అంటే ఒక్క మిలియన్ టన్ను కూడా ఉత్పత్తి పెంచలేదు. అటు కేంద్రంలో కూడా ఏ మాత్రమూ ముందుకుపోలేదు. అది వాస్తవం. ఈ రోజు పాపులేషన్ గ్రోత్ రేటు చూసినట్లయితే 1.9 శాతం ఉంది. అదే మాదిరిగా వ్యవసాయం గ్రోత్ రేటు చూసినట్లయితే 1.8 శాతం ఉంది. జనాభా పెరుగుతోంది. పెరిగే జనాభాకు అనుగుణంగా ఈ రోజు ఆహార ధాన్యాలు పెరిగే పరిస్థితి లేదు.

ఇక రెండో విషయానికి వస్తే ఇటీవల ప్రధానమంత్రి గారు ఒక ప్రోగ్రామ్ ఇచ్చారు. 2015 నాటికి 210 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 420 మిలియన్ మెట్రిక్ టన్నులకు వ్యవసాయ ఉత్పత్తి పెంచాలని ఒక ప్రోగ్రామ్ ఇచ్చారు. వరి సాగులో ఉండే 40 మిలియన్ హెక్టార్లలో 120 మిలియన్ మెట్రిక్ టన్నులు పెంచాలని, గోధుమలలో ఉండే 25 మిలియన్ హెక్టార్లలో 100 మిలియన్ మెట్రిక్ టన్నులను పెంచాలని ఒక ప్రోగ్రామ్ ఇచ్చారు. అయితే, ఈ మాదిరిగా అయితే ఆహార ధాన్యాలు పెరిగే పరిస్థితి లేదు. ఇంకా, ఆహార ధాన్యాల దిగుబడి తగ్గిపోతుంది.. ఇటీవల ఐక్యరాజ్య సమితి ఆహార మండలి వారు ఒక ఎస్టిమేట్ తయారు చేశారు. వారి లెక్కల ప్రకారం చూస్తే, దేశ జనాభా పెరుగుతోంది, ప్రపంచ జనాభా కూడా పెరుగుతోంది. 2008 నాటికి ప్రపంచ వ్యాప్తంగా చాలా సమస్యలు వస్తాయి, షార్టేజ్ ఉంటుంది, ఇండియాలో పరిస్థితి ఇంకా వరస్ట్ ఉంటుందని స్పష్టంగా చెప్పడం జరిగింది. కేంద్రంలో ఉండే సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ కూడా ఒక ఎస్టిమేషన్ తయారు చేసింది.

గత 4, 5 సంవత్సరాలుగా బియ్యం వినియోగం 10 నుంచి 15 లక్షల మెట్రిక్ టన్నులు పెరుగుతోందని ఒక ఎస్టిమేట్ తయారు చేశారు. ఈ రోజు 50 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను ఇంపోర్ట్ చేశారు. 10 లక్షల మెట్రిక్ టన్నుల పప్పుధాన్యాలను ఇంపోర్ట్ చేశారు. ఈ సంవత్సరం 5 లక్షల నుంచి 7 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేసుకునే పరిస్థితి వస్తోంది. గోధుమల రేటు పెరగడం వల్ల వారు బియ్యం తినడం మొదలుపెట్టారు. ఆ రకంగా డైవర్షన్ వస్తోంది. బియ్యం పండించే రైతాంగం గిట్టుబాటు ధర లేక పంటలు వేయడం మానేస్తున్నారు. దీనివల్ల 5 నుంచి 7 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దిగుమతి చేసుకుంటూ పోతున్నారు. ఒకప్పుడు

అమెరికాలో బియ్యం కాని, గోధుమలు కాని ఎక్కువగా ఉండేవి. వారు మనకు వీట్ పంపించేవారు. ఈ రోజున వారు మొక్కజొన్నను విత్తనాలకు ఉపయోగించుకుంటున్నారు. ప్రపంచంలో ఎక్కడా ఆహార ధాన్యాల సర్‌ప్లస్ లేదు. దానివల్ల చాలా ప్రాబ్లమ్స్ వస్తున్నాయని గవర్నమెంట్ గుర్తించవలసిన అవసరం ఉంది.

మీరు వచ్చి 4 సంవత్సరాలైంది. ఈ 4 సంవత్సరాలలో వరుణ దేవుడు కరుణించాడు, వర్షాలు బాగా పడ్డాయి. కాని మీ కరుణ మాత్రం రైతుల మీద లేదు. మీ కరుణ లేనందువల్ల రైతులు రూ.19,000 కోట్లు నష్టపోయే పరిస్థితి వచ్చింది. మీరు ఆ రోజున చెప్పారు. కాటన్ మీద ఉన్న సేల్స్‌ట్యాక్సు 4 నుంచి 2 శాతానికి తగ్గిస్తామని చెప్పారు. కాని కాటన్ పైన మీరు 12.5 శాతం 'వాట్' వేశారు. మీరు అంత ట్యాక్స్ వేస్తే కాటన్‌ను పండించే రైతాంగం ఏమి కావాలో మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజున విత్తనాలు కానీ, ఎరువులు కానీ, పురుగు మందులు కానీ, అన్నీ నకిలీవే వస్తున్నాయి, పరిస్థితి చాలా దారుణంగా ఉంది. బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు. మీకు కావాలంటే నేను చూపిస్తాను. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. మనం రైతుల దగ్గరకు పోదాము, వారే మీకు చూపిస్తారని తెలియజేసుకుంటున్నాను.

ఇక డ్రిప్ ఇరిగేషన్‌కు 5 సంవత్సరాలలో 90 శాతం సబ్సిడీ ఇస్తామని అన్నారు. రూ.1,060 కోట్లు ఖర్చు పెడతామని అన్నారు. ఆ రోజున నేను నాబార్డు ద్వారా రూ.1,060 కోట్లు తీసుకువస్తే, 5 లక్షల ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ చేయాలనుకుంటే మీరు దానిని డైవర్ట్ చేశారు. ఆ రోజున 90 శాతం సబ్సిడీ ఇస్తామని చెప్పి ఈ రోజున 50 శాతం ఇస్తామని చెప్పే పరిస్థితికి వచ్చారు. ఈ 4 సంవత్సరాలలో ఎంత డ్రిప్ ఇరిగేషన్ చేశారో చెప్పవలసిన అవసరం ఉంది. కోఆపరేటివ్ రుణాలన్నిటికీ వన్‌టైమ్ సెటిల్మెంట్ చేస్తామని అన్నారు. కానీ చేశారా? ఎక్కడా చెయ్యలేదు. మీ పద్ధతి ఇక్కడ ఇట్లా ఉంటే, కేంద్ర ప్రభుత్వ ఎలక్షన్ మానిఫెస్టోలో, యు.పి.ఎ. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో మీరు చెప్పింది, **Farmers all over the country will receive fair remunerative price, terms of trade will be managed in favour of agriculture. The UPA Government will take all the steps to ensure that all the dues to the farmers including sugar crane farmers will be cleared at the earliest.**

అగ్రికల్చర్‌కు టాప్ ప్రయారిటీ ఇస్తామని, అదేవిధంగా అగ్రికల్చర్‌లో మద్దతు ధర అన్నింటికీ ఉంటుందని, ఫార్మర్స్‌కు ఫేవరబుల్ నిర్ణయాలు తీసుకుంటామని ఎలక్షన్ మానిఫెస్టోలో చెప్పారు. చక్కెర రైతులకు పూర్తిగా ఇస్తామని అన్నారు. మీరు మీ గవర్నమెంట్‌కు అనుకూలంగా ఎక్స్‌పోర్ట్స్ బ్యాన్ చేశారు కానీ రైతులకు అనుకూలంగా ప్రవర్తించలేదు. ఇది వాస్తవం. ఇంకొక ప్రక్క మీ బడ్జెట్‌ను ఒకసారి చూస్తే రాష్ట్ర వార్షిక ప్రణాళికలో 4.29 శాతం గతంలో వ్యవసాయానికి ఖర్చు పెడుతూ ఉంటే ప్రస్తుతం 3.04 శాతానికి దానిని తగ్గించేశారు. ఆ రోజున మేము అన్ని విత్తనాలనూ 50 శాతం సబ్సిడీకి ఇస్తే ఈ రోజు వేరుశనగ, సోయాబీన్‌కు తప్ప మీరు దేనికీ ఇవ్వడం లేదు. ఆ రోజున 90 శాతం సబ్సిడీకి జింక్ సల్ఫేట్‌ను ఇస్తే మీరు దానిని 50 శాతానికి తగ్గించేశారు. మేము ఆ రోజున 7,800 మంది వ్యవసాయ అధికారులను నియమిస్తే, వారిని

తీసివేసి, మీ కాంగ్రెస్ కార్యకర్తలను 50,000 మందిని ఆదర్శ రైతుల పేరుతో నియమించి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. మీ సమాధానంలోనే ఇచ్చారు. 25,000 మందిని నియమించామని. ఆ 25,000 మందికీ భూమి లేదు, వ్యవసాయమంటే తెలియదు, అసలు వారు ఆ ఊరిలోనే ఉండేవారు కాదు. 24 గంటలూ మీ పార్టీ జెండా పట్టుకుని మీ చుట్టూ తిరుగుతూ ఉంటే, వారినే ఆదర్శరైతులుగా నియమించే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం, కావాలంటే మీకు చూపిస్తాను.

విత్తనాల కోసం రైతులు పోరాటం చేస్తే లాఠీఛార్జ్ చేశారు. ఎక్కడ చూసినా నకిలీ రాజ్యమేలుతోంది. ఈ రోజు ప్రైవేటు వడ్డీ వ్యాపారులపైన రైతు ఆధారపడుతున్నాడు. సహకార బ్యాంకుల నుంచి 25 శాతం చొప్పున ఒకప్పుడు రుణాలను తీసుకుంటూ ఉంటే, ఇప్పుడు అది 19 శాతానికి తగ్గిపోయింది. గతంలో 4,610 సొసైటీలు ఉంటే 2,790కి వాటిని కుదించేశారు. వాటిలో గతంలో 40 లక్షల మంది రైతులు ఉంటే, వారిని 35 లక్షలకు తగ్గించేశారు. ఇవన్నీ కూడా వాస్తవాలు. మద్దతు ధరలో ఇవన్నీ వస్తాయి. మద్దతు ధరలో క్రెడిట్ రావాలి, క్రిమిసంహార మందులు, విత్తనాలు, ఎరువులు, ఇవన్నీ కూడా రావాలి. ప్రభుత్వం జయతీ ఘోష్ కమిటీ రిపోర్టును పట్టించుకోలేదు. ఎస్.ఇ.జెడ్‌ల క్రింద 1.60 లక్షల ఎకరాల పేద రైతులకు చెందిన భూములను రియల్ ఎస్టేట్‌కు ఇచ్చారు. ఆ రకంగా 70 ఎస్.ఇ.జడ్‌లను ఇచ్చారు. ఆ భూములను ఇచ్చిన రైతులకు ఎకరానికి లక్షా, రెండు లక్షల రూపాయలను ఇచ్చారు. ప్రభుత్వం వాటిని కోటి రూపాయలకు అమ్ముకునే పరిస్థితి ఉంది. ఇది రియల్ ఎస్టేట్ వ్యాపారం తప్ప మరొకటి కాదని తమకు మనవి చేసుకుంటున్నాను. మొత్తం 4,414 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీ దగ్గర లిస్ట్ లేకపోతే నేను ఇస్తాను. ఆ లిస్టు ఒకసారి చూసుకోమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మరో ప్రక్క ఈ విషయాలన్నీ ఇలా ఉంటే, అగ్రికల్చర్ కనెక్షన్స్‌కి సంబంధించి చూసినట్లయితే, 9 గంటలు కరెంటు ఇస్తామని 7 గంటలే చేశారు. 2 గంటల పొదుపుకు రూ.800 కోట్లు. వారిచ్చిన సబ్సిడీ రూ.400 కోట్లు. ఈ రోజు ఉచిత కరెంటు ఇస్తామని రూ.400 కోట్లు ఆదా చేసుకునే పరిస్థితి వచ్చింది. ఆ 7 గంటల కరెంటు కూడా నాణ్యమైన కరెంటు ఇవ్వడం లేదు. ఈ కరెంటుకు సంబంధించి 2,200 మంది డిస్ట్రిబ్యూషన్ సరిగ్గా లేక కరెంట్ షాక్‌తో రైతులు చనిపోవడం జరిగింది. సదరు లిస్ట్ వారి వద్ద లేకుంటే, లిస్ట్ పంపిస్తాము. అది కూడా వారిని పరిశీలించమనండి.

ఇక మేఘమథనం గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. వర్షాలు పడుతూ ఉంటే కూడా మేఘమథనం ఆపరేట్ చేశారు. వరదలు వస్తే కూడా మేఘమథనం ఆపరేట్ చేశారు. అలా ఎందుకు చేశారు? ఆ డబ్బులన్నీ ఎవరికి పోయాయో, దేవుడికే తెలియాలి. మేఘమథనం వర్షం, వరద లేనప్పుడు ఆపరేట్ చేస్తారు. కానీ వరద వచ్చినప్పుడు, వర్షం వచ్చినప్పుడు మేఘమథనం ఆపరేట్ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. మరొక ప్రక్క జయతీ ఘోష్ చేసిన 90 శాతం సిఫారసులు అన్నీ అమలుచేశామన్నారు. అందులోని 104 రికమండేషన్స్ ఆమోదించామన్నారు. అందులో కొన్ని కేంద్రానికి పంపించామన్నారు. ఆవిడే చెప్పారు. నేను

చెప్పడం కాదు. జయతీ ఘోష్ గారు ఏమన్నారంటే, అసలు సిఫారసుల అమలు కాదుకదా, అసలు వాటి వంక ప్రభుత్వం చూసినట్లు లేదు. నేను ఇచ్చిన సిఫారసులు పూర్తిగా వృథా అయ్యాయని వారే మాట్లాడారు. అవి ఏమయ్యాయో? వాటిని బుట్టదాఖలు చేశారు. ఆ విధంగా పరిస్థితి వచ్చింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా హిస్టారికల్‌గా చూసినట్లయితే, 1951-56లో 14.9 శాతం అగ్రికల్చర్, అలైడ్ సర్వీసెస్‌కి అలొకేషన్ పెట్టారు. 1979-80కి 12.3 శాతానికి తగ్గింది. 2005-07కి 3.9 శాతానికి తగ్గింది. వారి ఆదాయాలు కేంద్రంలో పెరిగాయికానీ అగ్రికల్చర్‌కి మాత్రం మొత్తం తగ్గించే పరిస్థితి వచ్చింది.

ఇంకో ప్రక్క టోటల్ ప్లాన్, నాన్ ప్లాన్ అలొకేషన్ 2005-06లో అగ్రికల్చర్‌కి 2 శాతం, రూరల్ డెవలప్మెంట్‌కి 5శాతం పెంచారు. ఈనాడు 60 శాతం వ్యవసాయం మీద ఆధారపడ్డారు. వారిపైన ఖర్చు పెట్టింది 7 శాతం. మరొక ప్రక్క జీఎస్‌డీపీ, కాంట్రిబ్యూషన్ 1950-51లో 56.5 శాతం ఉంది, 2005-06లో 20 శాతం అయింది. 2006-07లో 17 శాతం అయింది. జనాభాలో 60 శాతం మంది వ్యవసాయం పైన ఆధారపడుతున్నారు. వారికి వచ్చే జి.డి.పి. కాంట్రిబ్యూషన్ 17 శాతం. ఆ మిగిలిన 40 శాతం ఎవరైతే ఉన్నారో, వారికి వచ్చే జి.డి.పి., 83 శాతం, ఈ వ్యత్యాసం చాలా స్పష్టంగా కనబడుతోంది. రైతుల పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉందనడానికి ఇదే ఉదాహరణ, అదేవిధంగా, దేశంలో ఆదాయం ఏవిధంగా పెరిగిందనేది చూస్తే 2003-04వ సంవత్సరంలో 2,54,348 కోట్ల రూపాయలు కేంద్రానికి ఆదాయం, అదే 2007-08వ సంవత్సరంలో రూ.5,46,365 కోట్లు అంటే రూ.2,92,017 కోట్ల రూపాయలు కేంద్రానికి అదనంగా ఆదాయం లభించింది. 2003-04 సంవత్సరంతో పోల్చుకుంటే అలా వచ్చే పరిస్థితి వచ్చింది. కేంద్రానికి ఆదాయం విపరీతంగా పెరిగింది.

ప్రతి సంవత్సరం ఇన్‌కంట్యాక్స్ రూపంలో 50 శాతం ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉంది. ఆ విధంగా ఆదాయం పెరుగుతూ ఉంది. కానీ, రైతాంగానికి పేద వాళ్లకు ఖర్చు పెట్టే డబ్బుల విషయంలో మాత్రం వెనుకబడిపోతున్నారు. అది వాస్తవం. ఇంకో ప్రక్క సర్వీస్‌ట్యాక్స్ ఉంది. 120 వరకూ పెంచారు. 2003-04వ సంవత్సరానికి 7,891 కోట్లు సర్వీస్‌ట్యాక్స్ ద్వారా వచ్చాయి, అదే ఈ రోజు 50,200 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. అంటే అదనంగా 42,309 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే పరిస్థితి ఉంది. రూ.2,00,92,017 రూపాయలు వస్తే కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యానికి ఇంకో రూ.300 ఎక్కువ ఇస్తే, రూ.4,000 కోట్లు ఎక్కువ అవుతుంది. దానికిగాను కేంద్రం మీనమేషాలు లెక్కేస్తుంది. అన్నీ ఆదాయం పెంచుకునే మార్గాలు. ఈడబ్బు ఎక్కడ ఖర్చు పెడుతున్నారనేది చెప్పడం లేదు. రైతులకు మాత్రం అన్యాయం జరుగుతోంది.

మన రాష్ట్రంలో అధ్యక్షా, ట్యాక్స్‌లు నాన్-ట్యాక్స్‌ల రూపంలో 2003-04వ సంవత్సరానికి 22,472 కోట్లు, 2007-08 బడ్జెట్ ఎస్టిమేట్స్ ప్రకారం 47,446 కోట్లు, అంటే ఆదాయం అదనంగా రూ.25,962 కోట్లు ఆదాయం వచ్చింది. ఎప్పుడయితే, జి.ఎస్.డి.పి. ఆదాయం పెరిగిందో అప్పుడు విపరీతంగా అప్పులు తీసుకువచ్చే అవకాశం వచ్చింది. అంతేగాక దానికి

అదనంగా భూములు కూడా అమ్మి అదనంగా ఆదాయాన్ని సమకూర్చుకున్నారు. ఈ మూడున్నర సంవత్సరాలలో మద్దతు ధర కోసం వీరు ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టారా? ఈ విషయంలో ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ రోజు మేము రేట్లు తయారుచేశాము. స్వామినాథన్ కమిటీ సిఫారసు చేసిన రేటు, మేము అడిగే రేట్లు, వీటిని చూసినట్లయితే, సాధారణంగా వరికి రూ. 1,000, జొన్నలకి రూ. 1,200, సజ్జకు రూ. 1,200, మొక్కజొన్నకు రూ. 950, రాగికి రూ. 1,200, కంది, పెసర, మినుములకు రూ. 3,100, వేరుశనగ రూ. 2,800, సోయాబీన్స్ రూ. 1,700, పొద్దు తిరుగుడు రూ. 2,800, నువ్వులు రూ. 2,800, పత్తి రూ. 3,100 ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ విధంగా ఎక్కువగా ఆశ పడడంలేదు. ఒకసారి స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ చూస్తే, ఇంతే వస్తుంది. ఈ రోజు రాష్ట్ర రైతాంగం బాగుపడాలంటే, కనీస వసతులు వారికి కావాలంటే, రైతాంగం దానిని సాధించే పరిస్థితిలో లేదు. ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. అదేవిధంగా, సంపద సృష్టించబడుతోంది. ఆర్థిక సంస్కరణల ఫలితాలు కొంతవరకూ కొంతమందికే, కొన్ని ప్రాంతాలకు పరిమితమవుతున్నాయి. ఈ సందర్భంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రం పేదల కోసం, రైతుల కోసం, చేతి వృత్తులవారి కోసం, బడుగు, బలహీనవర్గాల వారి కోసం ఎక్కువ డబ్బులు కేటాయించవలసిన అవసరం ఉంది. అది ఒక్కటి కూడా చేయలేదు. మా ఆవేదన అంతా అదే. వారి వద్ద రికార్డ్స్ ఉంటే చూపించమనండి. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అలా ఎప్పుడూ జరగలేదు. కడప జైళ్లలో కర్షకులను పెట్టారు, రైతుల కోసం ప్రత్యేకంగా బ్యారెక్స్ నిర్మించారు. అప్పులు తీర్చలేక వారంతా కటకటాలపాలయ్యారు. మరొకప్రక్క రైతుల మీద పెరిగిన లాఠీలు, దిగ్బంధంలో ప్రకాశం కలెక్టరేట్, భాష్పవాయు ప్రయోగాలు, రాళ్ల వర్షాలు కురిపించారు. రైతులు నీళ్లు అడిగితే, రైతుల కాళ్లకు బేడీలు వేశారు. రఘువీరారెడ్డిగారికి తమ ద్వారా చెప్పేదేమంటే, ఒక ఆస్పత్రిలో పెట్టిన వ్యక్తికి ఆసుపత్రిలోనే మంచానికి కట్టేసి బేడీలు వేసిన ఘనత వీరి ప్రభుత్వానికే దక్కింది. 9 సంవత్సరాల తెలుగుదేశం పాలనలో ఎప్పుడూ ఇలా జరగలేదు. ఇది వాస్తవం.

ఇవి అన్నీ వారు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. రైతులు, దొంగలు కాదు, కడుపు మండిన రైతులను నాగర్‌కర్నూలుకు తీసుకువచ్చి వారి బట్టలు విప్పి వారిని జైళ్లలో పెట్టారు. ఇది మానవత్వమా? ఇది రైతు ప్రభుత్వమా? దీనికి వీరు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఇటువంటి సంఘటనలు కొన్ని వందలు ఈ మూడున్నర సంవత్సరాలలో జరిగాయి. దళిత రైతులను తరిమేశారు, వారి భూములను కూడా అన్యాక్రాంతంగా ఆక్రమించుకున్నారు. అటువంటి పరిస్థితి వచ్చింది. పంచాయతీరాజ్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ, మద్యం ఖర్చు తగ్గిస్తే, కెపాసిటర్స్ పెట్టుకోవచ్చునని అన్నారు. అంటే వీరి ఉద్దేశ్యం, రాష్ట్రంలో ఉండే రైతులు మొత్తం తాగుబోతులా అధ్యక్షా? మాకు అర్థం కాలేదు. హైదరాబాద్‌లో జరిగిన ఒక సమావేశంలో ముఖ్యమంత్రి గారి సమక్షంలోనే పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగారు రైతులతో అంటారు, 'నిజం చెప్పండీ, మీరు జల్సా చేయడం లేదా' అని. అంటే రైతులు జల్సాలు చేస్తున్నారా? మీ పి.సి.సి. అధ్యక్షుడు

మాట్లాడుతూ, 'రైతుల ఆత్మహత్యలు మానసిక రోగమే' అని అంటారు. పనిలేకుండా, చేత కాకుండా ఆత్మహత్యలు చేసుకొంటున్నారని మాట్లాడే పరిస్థితికి పి.సి.సి. అధ్యక్షుడు వచ్చారు. ఈ రోజు వీరి ఉద్దేశ్యం ప్రకారం రాష్ట్రంలోని రైతులందరూ, మానసిక రోగంతో ఆత్మహత్యలు చేసుకొన్నట్లు చిత్రీకరించే పరిస్థితి వచ్చింది.

వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ, 'వరి వేస్తే తల్లి రక్తం త్రాగినట్లే'. ఇంత దారుణమైన స్టేట్‌మెంట్స్ ఇస్తూ, వారు నేడు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెపుతున్నారు. అదే వ్యవసాయశాఖ మంత్రి గారు మరో సందర్భంలో, 'రైతులంతా ఈ రోజు కార్పొరేటు ఆసుపత్రులకు వెళుతున్నారు, వారి పిల్లలు కాన్సెప్ట్ స్కూల్స్‌కి వెళుతున్నారు, పెళ్లిళ్లకు నగలు కొనుక్కొంటున్నారు. అందుకే రైతులు అప్పుల పాలౌతురు' అని అన్నారు. సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రే ఈ విధంగా మాట్లాడితే, ఇక రైతులకు దిక్కెవరని అడుగుతున్నాను. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, 'ఆత్మహత్యలు చేసుకొంటారా? చేసుకొంటే చేసుకోపోండి, ప్రతి వాడు బెదిరించే వాడే' అంటారు. అంటే వీరు ఎక్కడికి వెళుతున్నారు. మీకు ఓపిక లేదు. ఏమీ చేయలేకపోతున్నారు.

వ్యవసాయశాఖ మంత్రి గారు మరో సందర్భంలో, రైతులంతా ఈ రోజు కార్పొరేటు ఆసుపత్రులకు వెళుతున్నారు, వారి పిల్లలు కాన్సెప్ట్ స్కూల్స్‌కి వెళుతున్నారు, పెళ్లిళ్లకు నగలు కొనుక్కొంటున్నారు' అందుకే రైతులు అప్పుల పాలౌతున్నారని అన్నారు.

మీ పార్టీ ఎం.పి. ఒకరు అంటారు, 'వరి రైతులు మొత్తం సోంబేరులే', అంటే రైతులంతా సోంబేరులు, మీరు మాత్రం బాగా కష్టపడుతున్నట్లు బ్రహ్మాండంగా మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి గారు 'రైతులను వ్యవసాయం నుండి మళ్లించాలని' ప్రధాన మంత్రిని కోరారు. ఈయన ఎన్నికల ముందు వ్యవసాయాన్ని ఉద్ధరిస్తామని చెప్పి, నేడు రైతులను వ్యవసాయం నుండి మళ్లించాలని అంటున్నారు. పల్లె జనం పట్టణ బాట పట్టాలని ముఖ్యమంత్రి గారు అంటున్నారు. అందరూ పట్టణాల్లోని వారు పల్లెలకు వెళ్లాలని అంటుంటే, ఈ ముఖ్యమంత్రి గారు పల్లెల నుండి పట్టణాలకు రమ్మంటున్నారు. 'కళాశాలల్లో భాషా ప్రయోగాలు' అన్న అంశంపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ, లోకంలో బ్రతకడానికి ఆంగ్లం అవసరమని, సేద్యం నుండి రైతులు బయటకు రావాలని చెపుతున్నారు. మరో ప్రక్క వ్యవసాయం కంటే పరిశ్రమలే మేలు అని ముఖ్యమంత్రి అంటున్నారు. అలాగే రైతు పిల్లలు, సాగు చేయడాన్ని వదిలి పెట్టాలని కూడా అంటున్నారు. అంటే, రైతు పిల్లలు వ్యవసాయం చేయక్కర లేదు, బయటకు రావాలి అంటున్నారు. మరో ప్రక్క ఆదర్శరైతులు మావాళ్లే అని అంటున్నారు. అంటే కాంగ్రెస్ వాళ్లే ఆదర్శరైతులు, ఇంకెవరికీ వ్యవసాయం తెలియదు. అందుకనే ఆదర్శరైతులు మావాళ్లే అని అంటున్నారు. కాంగ్రెస్ వారే ఉత్తమ రైతులు, రాష్ట్రంలో మీకు అధికారం అప్పగించింది కేవలం మీ కార్యకర్తలకు దోచిపెట్టడానికే కానీ రాష్ట్రాన్ని, రైతుల ప్రయోజనాలను కాపాడడానికి కాదు అని తెలియ జేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. రైతులపట్ల మొన్న మొసలికన్నీరు కార్చారు.

ఈ రోజు వారిని ఆదుకోవాల్సిన పరిస్థితి వస్తే వెనక్కి వెళ్లే పరిస్థితిలో ఉన్నారు. రైతులకు గోధుమలకు ఇచ్చినట్లు వరి ధాన్యానికి కనీస మద్దతు ధర వెయ్యి రూపాయలు ఇవ్వాలి. అలా

ఇప్పించడానికి మీరు కూడా ముందుకు రండి. అందరం కలిసి వెళ్లి ముందుకుపోదాము. స్వామినాథన్ కమిటీ రిపోర్టుని వెంటనే ఆమోదించి, ఆచరించి, అమలు చేయాలి. అంతవరకు ఈ రాష్ట్ర, దేశ రైతాంగం పోరాటం చేయాల్సి ఉంది. ఈ రెండు విషయాలు చేయడానికి మీలో మార్పు రావాలి. మీరు జలయజ్ఞం కోసం ఖర్చు చేశారని అంటున్నారు. మీరు జలయజ్ఞం కోసం కాదు, ధనయజ్ఞం కోసం ఖర్చు పెట్టారని తెలియజేస్తున్నాను. రైతులు అవస్థలు పడుతుంటే పట్టించుకొనే పరిస్థితుల్లో మీరు లేరు. నేను కోరేది, వరికి వెయ్యి రూపాయలు, జొన్న, సజ్జలకు 1,200 రూపాయలు, మొక్కజొన్నకి రూ.950లు, కందులు, పెసలు, మినుములకు రూ.3,100లు, వేరుశనగకు రూ.2,800లు, సోయాబీన్‌కి రూ.1,700లు, పొద్దుతిరుగుడుకి రూ.2,500లు, ప్రత్తికి రూ.3,100లు ఇవ్వాలి. ఇవన్నీ ఎప్పుడో కాదు, ఈ ఖరీఫ్ సీజన్ నుండే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఇది మీ బాధ్యత. ప్రజలకు మీరు ఆశలు చూపారు. కానీ నేడు మొండిచేయి చూపిస్తున్నారు. మీరు తక్షణమే అమలు చేయాలి. తక్షణమే అమలు వేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై
ప్రజా క్షేత్రంలో పోరాటాలు

మంత్రి మండలిపై అవిశ్వాస ప్రతిపాదన - చర్చ

31 మార్చి, 2008

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, ఈ రోజు ఈ హౌస్‌లో అవిశ్వాస తీర్మానం గురించి మనం చర్చించబోతున్నాము. ఇదొక చరిత్రాత్మక సంఘటన అని నేను మీకు తెలియచేసుకుంటున్నాను. ఎందుకంటే అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రం అవతరించిన తర్వాత, రాష్ట్ర అసెంబ్లీ ఏర్పడిన తర్వాత అయిదుసార్లు అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. మొట్టమొదటగా, బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆహార కొరతపైన మొదటిసారి, రెండవసారి, శాంతిభద్రతలు పైన అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. ఆ తర్వాత 1979వ సం.లో మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అవినీతిపైన, తులాభారాలపైన, తిరిగి 1990, అక్టోబర్‌లో శాంతిభద్రతలపైన పెట్టడం జరిగింది. ఆ తర్వాత 1994, మార్చిలో కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డిస్టిలరీలపైన, ఒకటి, రెండు అవినీతి ఆరోపణలపైన అవిశ్వాస తీర్మానం పెట్టే పరిస్థితి వచ్చింది. అయితే ఈరోజు ఒకసారి ఆలోచిస్తే, ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వమ్ము చేసి, రాష్ట్ర, సంపదనంతా కొల్లగొడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రతిపక్షాలపై పత్రికలపై కక్ష గట్టి, ముఠాకక్షలను పెంచి పోషిస్తున్న ఈ ప్రభుత్వ కక్షలను, ఆగడాలను ఈరోజు ప్రజలకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతోనే ఈనాడు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం జరిగిందని మీకు

తెలియచేసుకుంటున్నాను. అయితే అధ్యక్షా, ఈ రోజు మనమందరం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ రోజు ప్రధాన ప్రతిపక్షంగా మాకు ఒక బాధ్యత ఉంది. ప్రభుత్వం విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నప్పుడు, దాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలి, ఏ విధంగా కౌంటర్ చేయాలనే దానిపైన మేము ఆలోచించవలసిన అవసరం ఉంది. అందుకే ఈరోజున అవిశ్వాస తీర్మానం పెట్టామని కూడా మీకు తెలియచేసుకుంటున్నాము.

అయితే, అధ్యక్షా, ఈ రోజు ఇవన్నీ చూసినపుడు, 1991-92వ సంవత్సరంలో భారతదేశంతోపాటు, మన రాష్ట్రంలో కూడా ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టబడ్డాయి. ఆర్థిక సంస్కరణలు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టడంతో సంపద బాగా పెరిగే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా, రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఈ సంపద వల్ల వచ్చిన ఫలితాలు పేద వాళ్లకు వెళుతున్నాయా అంటే, ఒక విధంగా చెప్పాలంటే పాలకులు ఎవరైతే ఉన్నారో వారు ఆ సంపద మొత్తం దోచుకునే పరిస్థితి వస్తోంది. ఈ రోజు ఇష్టారాజ్యంగా చేసుకునే పరిస్థితి వచ్చింది. ఇంకొక ప్రక్క చూస్తే, ఆరోజున తెలుగుదేశం పార్టీ ఎన్నో సంస్కరణలు చేపట్టింది. దాని ఫలితాలు కూడా ఈ రోజు వచ్చాయి. కాని ఆ ఫలితాలన్నీ ఈ రోజున ఏ విధంగా దుర్వినియోగం అవుతున్నాయో మనం ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉందని కూడా మీకు నేను తెలియచేసుకుంటున్నాను.

అదే మాదిరిగా, విద్యుత్ సంస్కరణలు తీసుకుని వచ్చాము. ప్రాజెక్టులు తీసుకుని వచ్చాము. Infrastructure క్రియేట్ చేశాము. ఐ.టి. రంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించి, ఉపాధి అవకాశాల్ని పెంచి, సంపద కోసం ముందుకు పోయాము. ఆ విధంగా ఈ రోజు చూస్తే, 2003-04 సంవత్సరంలో ఈ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం 26,820 కోట్లు ఉంటే, అదే 2008-09 సంవత్సరం వచ్చే సరికి 70,927 కోట్లుగా అంచనా వేశారు. అంటే 44 వేల కోట్ల రూ.లు అదనంగా ఆదాయం వచ్చింది. ఇంకొక ప్రక్కన కేంద్రానికి కూడా బాగా ఆదాయం పెరిగింది. 2002-03లో రూ.2 లక్షల 30 వేల కోట్లు ఉంటే, 2008-09 సంవత్సరం వచ్చేసరికి రూ.6,02,935 కోట్లు అయింది. అంటే 3 లక్షల 72 వేల కోట్ల రూ.లు అదనపు ఆదాయం వచ్చింది. అయితే అధ్యక్షా, ఇక్కడ మనం చూసినపుడు, ఈ దేశంలో మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాము. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మనం రాజ్యాంగాన్ని కూడా రచించుకున్నాము. ఆ విధంగా మనం చూసినపుడు, ఒక పక్క చట్ట సభలు కానీ, ఇంకొక పక్క ఎగ్జిక్యూటివ్ కానీ, మరో పక్క ప్రెస్ గానీ, ఇంకొక పక్క జ్యుడీషియరీ గానీ ఇవన్నీ కూడా ఎక్కడికక్కడ వారి యొక్క పాత్ర పోషించే పరిస్థితి వస్తోంది. ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన తర్వాత, మెజార్టీ సీట్లు పొందిన ఏ పార్టీ అయితే గవర్నమెంట్ ఫార్మ్ చేస్తుందో, వారు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈరోజు మీరు చూస్తే, ...అను నేను శాసనం ద్వారా ఏర్పడిన భారత రాజ్యాంగం పట్ల యథార్థమైన శ్రద్ధాభక్తులు కలిగి ఉందునని, భారత సార్వభౌమాధికారం పట్ల....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, వాళ్ల బాధ ఏమిటో తర్వాత చెప్పుకోమనండి. ఈ రోజున మేము అవిశ్వాస తీర్మానం పెట్టాము. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈనాడు ఏ విధంగా ప్రవర్తిస్తున్నదో ఎలాబరేట్‌గా చెపుతున్నాను. అది విన్నాక, మీరు ఏమి చెప్పాలనుకుంటున్నారో వారిని చెప్పమనండి. ఈ రోజున మీరు చూస్తే, కురుక్షేత్రానికి వెళ్లే ముందు జరిగే కౌరవ సభలాంటిది ఇది. ఈ కౌరవసభలో ఎవరెవరి పాత్రలు వారే ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. కురుక్షేత్రంలో కౌరవసభలో మీకు మెజారిటీ ఉంది కాబట్టి మీరు ఏమన్నా చేయగలుగుతారు అనుకుంటున్నారు. కానీ, అల్టిమేట్‌గా కురుక్షేత్రంలో పాండవులే గెలిచిన సంగతి మీరు మర్చిపోవద్దని మీకు తెలియజేస్తున్నాను. మీరు ఎన్ని మాట్లాడుతారో మాట్లాడండి. ఇందాక ప్రెస్‌లో చెప్పారు. ఒకాయన ముఖ్యమంత్రిగారు దానకర్ణుడుగా చెప్పారు. ఆ విషయం కూడా తీసుకుని వస్తాను. ఎవరు దానకర్ణుడో ఎవరు దుర్యోధనుడో అందరూ నిర్ణయించుకోవాలి. మీ పాత్రలు ఏమేమి ఉన్నాయో అని మీరే నిర్ణయించుకోవలసిన అవసరం ఉంది. స్వంతడబ్బులు ఖర్చుపెట్టి పనులు ఏమేమి చేశారో డీటెయిల్డ్‌గా చెబుతాను. నేను, మిమ్ములను కోరేది ఒకటే ఈ హౌస్‌లో ఈ రోజయినా సరే, ఈ నో కాన్ఫిడెన్స్, మోషన్ పెట్టినపుడు దయచేసి కంట్రోల్ చేయాలని కోరుతున్నాను. మాకయితే రిజర్వేషన్స్ శాసనసభపైన ఉన్నాయి. అవి కూడా నేను చెబుతాను.

అధ్యక్షా, ఈ హౌస్‌లో నాలుగు సంవత్సరాల నుంచి ఏవిధంగా జరిగిందో నేను చెప్పాలని అనుకున్నాను. చెప్పాను. అయితే, రోశయ్యగారు లేచి మాట్లాడుతున్నారు. నాకు కూడా అపీల్ చేశారు. అదేవిధంగా చివరలో ఆయన మాట్లాడుతూ, వీళ్ల దగ్గర సబ్జెక్టు లేదు కాబట్టి ఈ విధంగా మాట్లాడుతున్నారు అనేమాట కూడా అన్నారు. రోశయ్యగారూ, మీరు చాలా కాలం ఫైనాన్స్ మినిస్టరుగా ఉన్నమాట వాస్తవం. ఈ రోజు నేను చెప్పే ఈ ఎవిడెన్స్ అన్నీ విన్న తరువాత, మీకంటూ ఒక కాన్షస్ ఉంటే మీకంటూ ఈ రాష్ట్రం మీద అభిమానం గానీ లేక ఏదన్నా చేయాలని గానీ ఉంటే, మీరు ఏమి సమాధానం చెబుతారో చెప్పండి. అప్పుడు ప్రజలు నిర్ణయించుకుంటారు.

(అంతరాయం)

అదే అధ్యక్షా, అదే రోశయ్యగారిని కంట్రోల్ చేసుకోమని చెబుతున్నాను. మా నోరు ఇన్నిరోజులు నొక్కేశారు. ఇప్పుడు కూడా నొక్కాలనుకుంటే నో కాన్ఫిడెన్స్ మోషన్‌లో కూడా నొక్కలేరు. స్పీకరుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మేము అవిశ్వాస తీర్మానం పెట్టాము. కనీసం ఈ రోజయినా అన్‌ఇంటరప్టెడ్‌గా మైక్ ఇవ్వాలని కోరుతున్నాను. చరిత్రలో ఎప్పుడూ జరగని సంఘటనలు జరిగాయి. ఆ విషయమే చెబుతున్నాను. దానికి స్పీకరుగారిని కూడా అభ్యర్థించాను, ఈ రోజు, రేపు, ఎల్లుండి జరిగేది అవిశ్వాస తీర్మానం పై చర్చ కాబట్టి మైక్‌లు మాత్రం కట్ చేయవద్దని మిమ్ములను కోరుతున్నాను. ఈ రోజు నేను ఏ విధంగా ఓత్ తీసుకున్నారో, రాజ్యాంగంపైన తీసుకున్న ఓత్‌ను ఏవిధంగా వయొలేట్ చేశారో ఆ విషయమే నేను చెబుతాను. రెండుసార్లు గమనించితే డ్యాష్ అనునేను శాసనం ద్వారా ఏర్పడిన భారతరాజ్యాంగం పట్ల యథార్థమైన శ్రద్ధ నిష్టలు కలిగిఉందునని, భారతదేశపు సార్వభౌమత్వమును, అఖండతను

సమర్థింతుననియు రాష్ట్రమంత్రిగా కర్తవ్యములను శ్రద్ధతో మనఃపూర్వకంగా నిర్వహిస్తానని, భయము, పక్షపాతము, రాగద్వేషాలు లేకుండా రాజ్యాంగానికి శాసనమునకు అనుగుణంగా సకల జనులకు న్యాయం చేకూరుస్తాననియు దైవసాక్షిగా సత్యనిష్టతో ప్రమాణం చేయుచున్నాను. అంటే దైవం లేదు. పక్షపాతంలో మీరేమి చేశారో అవన్నీ చెబుతాను. రాగద్వేషాలకు అతీతంగా అంటే, ఎంత రాగద్వేషాలు ఉన్నాయో మీరే ఈ హౌస్‌లో ఒప్పుకున్నారు. 'నాకు కోపం అనే నరం ఉంది. ఆ నరం తెగిపోయింది. ఇప్పటి నుండి బ్రహ్మాండంగా ఉంటాను' అని సీఎం గారు అన్నారు. కానీ, ఆ కోపం నరం తెగలేదు. ఇంకా బాగా బలపడిపోయింది. ఇంకా ఏమి చేశారో చెబుతాను. రెండవది డాష్ అను నేను. రాష్ట్రమంత్రిగా నా పరిశీలనకు తేబడినట్టి లేక నాకు తెలియవచ్చినట్టి ఏ విషయాన్ని అట్టిమంత్రిగా నా కర్తవ్యాన్ని యథోచిత నిర్వహణకొరకు ఆవశ్యకమైన మేరకే తప్ప ఏ వ్యక్తికిగానీ, వ్యక్తులకు గానీ ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ తెలియపరచనని లేక వెల్లడించనని దైవసాక్షిగా సత్యనిష్టతో ప్రమాణం చేస్తున్నాను.

ఎక్కడైనా అభివృద్ధి కార్యక్రమం వస్తే, ముందుగానే వీళ్ల మనుషులకు చెప్పడం, అక్కడ అంతా భూములు కొనడం, ఏ ప్రాజెక్టు వస్తున్నా, దాని విలువ పెరగడం, పెరిగిన తరువాత వీళ్లు లాభం పొందడం, వాళ్లూ లాభం పొందడం - ఇది ప్రతి రోజూ జరిగే పని.

అధ్యక్షా, ఈ 4 సంవత్సరాలలో చూస్తే, ఇవన్నీ గాలికి కొట్టుకుని పోయాయి. ఈ రోజు ఈ ప్రభుత్వాన్ని చూస్తే, మొత్తం ఏవైతే ప్రమాణాలు చేశారో, ముఖ్యమంత్రి గారు కానీ, మంత్రులు గానీ, దానికి పూర్తిగా వ్యతిరేకంగా పని చేసే పరిస్థితి వచ్చింది. ఎక్కడైనా అభివృద్ధి కార్యక్రమం వస్తే, ముందుగానే వీళ్ల మనుషులకు చెప్పడం, అక్కడ అంతా భూములు కొనడం, ఏ ప్రాజెక్టు వస్తున్నా, దాని విలువ పెరగడం, పెరిగిన తరువాత వీళ్లు లాభం పొందడం, వాళ్లూ లాభం పొందడం – ఇది ప్రతి రోజూ జరిగే పనిలాగ తయారైపోయింది.

ఆ విధంగా వీరి బంధువులకు, మనుషులకు, సన్నిహితులకు, ఎంఎల్ఎలకు, మంత్రులకు కూడా ఈ సమాచారం చేరిన తరువాత, పూర్తిగా ఈ రాష్ట్రంలో అవినీతిని విచ్చలవిడిగా చేసారు. ఆ రకంగా ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. నేను ఆ ఇష్యూస్ వచ్చినపుడు చెబుతాను. ఈ రోజు అవుటర్ రింగ్ రోడ్డు ఇష్యూ చూశారు. దానికి ఒక అలైన్‌మెంట్ వచ్చింది. ఆ వివరాలను తీసుకొని, ఎక్కడికక్కడ వీరి మనుషులు భూములను కొని, అలైన్‌మెంట్‌ను మార్చేసి, వీరి ఇష్ట ప్రకారంగా చేసుకునే పరిస్థితి వచ్చిందంటే ఎంత దారుణమో ఆలోచించవలసిన అవసరం ఉంది. 'ఉడా' కానీ, 'హుడా' కానీ, ఏపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కానీ, వారి ఇష్టప్రకారంగానే ఇవన్నీ చేస్తూ ముందుగానే ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం, అక్కడ కొనడం జరుగుతోంది. ఎస్ఈజెడ్‌లు కూడా ముందుగానే ఊహించుకోవడం, ఎంత అక్వైర్ చేస్తారో తెలుసుకోవడం, ఆ తరువాత కొనడం, ఆ పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక సీక్రెసీ లేదు. బంధువులకు కానీ, మిత్రులకు కానీ ఎంత చేయాలో అంతా చేశారు. రాగద్వేషాలకు అతీతంగా పోతామని ప్రమాణం చేసి, రాగద్వేషాలు పెంచుకుని, అందరినీ అణగద్రొక్కే పరిస్థితి వచ్చింది. డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ ఆఫ్ స్టేట్ పాలసీని చూస్తే, "that the ownership and control of the ma-

terial resources of the community are so distributed as best to subserve the common good." పూర్తిగా కామన్ గుడ్‌ను మరచిపోయారు, పర్సనల్ గుడ్, పర్సనల్ గెయిన్ తప్ప ఇంకొకటి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. "that the operation of the economic programme does not result in the concentration of wealth and means of production to the common detriment. అంటే వీరు చేసే పనులన్నీ కొంతమందికే పరిమితం కావడం, కొంతమందికే చెంది ఉండడం, జరగకూడదని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. దీనికి వ్యతిరేకంగా ఈ రోజు ఇవన్నీ జరుగుతున్నాయి.

రాజ్యాంగంలో చూస్తే, కరప్షన్‌ను కంట్రోల్ చేయడం కోసం ఈ రోజు రాజ్యాంగంలో కొన్ని ఏజెన్సీలను పెట్టుకున్నాము. నేను ముందరే చెప్పాను. లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియరీ వ్యవస్థలు ఉన్నాయి. ఇంకొక ప్రక్క చూస్తే, ఫోర్త్ ఎస్టేట్ క్రింద ప్రెస్– ఈ నాలుగింటినీ ఎవరూ కూడా ధిక్కరించి, వాటికి వ్యతిరేకంగా పోలేరు. ఇందిరాగాంధీ గారు ఆ రోజు ఎమర్జెన్సీ పెట్టినా, ఈ రోజు అంత కంటే దారుణమైన పరిస్థితులను ఈ రాష్ట్రంలో క్రియేట్ చేశారు. ప్రజలను భయభ్రాంతులను చేసే పరిస్థితి వచ్చింది. ఆ రోజు జైళ్లలో పెట్టారు కానీ, ఈ రోజు చంపేసే పరిస్థితి వస్తోంది. మనుషులను చంపడమే కాకుండా, ఆర్థికంగా, మానసికంగా సంక్షోభానికి వారిని గురి చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది.

విజిలెన్స్ కమిషనర్‌ను ఎవరు పెట్టుకుంటారు అధ్యక్షా? ఈ ప్రభుత్వమే నియమించింది. ఇంకొక ప్రక్క లోకాయుక్త. దానిని కూడా ఈ ప్రభుత్వమే నియమిస్తుంది. 'కాగ్' ను అటు కేంద్ర ప్రభుత్వమూ, ఇటు రాష్ట్ర ప్రభుత్వమూ రాజ్యాంగం ప్రకారం ఎప్పటికపుడు ఆడిట్ జరగాలి, అవినీతి ఉంటే కంట్రోల్ చేయాలి అనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారు. అట్లాగే ఏసీబీ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటును కానీ, ఇంకా కొన్ని కమిటీలను కానీ ప్రభుత్వం నియమిస్తుంది. వీటన్నింటినీ ఎవరు మానిటర్ చేస్తారు? విజిలెన్స్ కమిషనర్ మానిటర్ చేస్తారు. ఆయన మానిటర్ చేసి ఆ ఫైల్స్‌ను ముఖ్యమంత్రి గారికి పంపిస్తారు. ముఖ్యమంత్రి గారు అవసరమైన వాటిపై చర్యలు తీసుకుంటారు.

ఆ నివేదికలో సమాల్ గారు చెప్పారు. నీటి పారుదల, రోడ్లు, భవనాలు మరియు రవాణా, పంచాయతీరాజ్, పురపాలక శాఖ, సాంఘిక సంక్షేమం, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, పశు సంవర్ధక శాఖలు తమ సిబ్బందిపై పూర్తిగా పట్టు కోల్పోయారని సమాల్ గారు చాలా నిశితంగా విమర్శించారు. ఈ శాఖలకు బడ్జెట్ గణనీయంగా పెరిగింది. దానిని ఖర్చు చేయడానికి తీవ్రమైన ఒత్తిళ్లు వస్తున్నాయి, నాణ్యతను ఎవరూ పట్టించుకోకపోవడం, సమర్థులైన వారిని పట్టించుకోకపోవడం వల్ల, అసమర్థులైన, అవినీతిపరులైన అధికారులు పెరిగిపోవడంతో దుర్వినియోగం పెరిగిపోయింది. ఆదాయాన్ని సమకూర్చే శాఖలైన ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, గనుల శాఖలలో ఏడాదికేడాది రెవెన్యూ పెరిగిపోయింది. అవినీతి ఈ విభాగాలలోని మూలాలలోకి చేరుకుంది. అవినీతి సిబ్బందిపై పనిచేసే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందిపై పని భారం పెరిగిపోయింది. తప్పు చేసిన వారు తప్పించుకుపోవడం పెరిగిపోతోంది. విజిలెన్స్ అండ్

ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో కూడా సమర్థులైన అధికారుల కొరత ఉంది. ఈ పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు కారకులు. అధికార వ్యవస్థలో ఉన్నత విభాగం పూర్తిగా కుప్పకూలిపోయింది. పురపాలక శాఖ పరిధిలో ఉన్న 'హుడా', 'తుడా' తదితర నగరాభివృద్ధి సంస్థలు వ్యాపార సంస్థలుగా మారిపోయాయి. రాష్ట్రంలోని మిగిలిన శాఖలు అన్నిటికీ నీటి పారుదల శాఖ ఆదర్శంగా మిగిలింది. ఆర్ అండ్ బీదీ అదే పరిస్థితి. అసమర్థ, అవినీతి అధికారుల వల్ల ఖజానా గుల్ల అవుతోంది. ప్రజాధనం ప్రైవేటు వ్యక్తుల జేబులలోకి వెళ్లిపోతోంది. గనుల శాఖ వ్యవహారాలను వర్ణించడానికి మాటలు చాలవు. ఆ శాఖలో డీడీ స్థాయి అధికారిని డైరెక్టర్‌గా నియమించారు. ఆ శాఖలో అన్నీ తానే అయి, ఆయన వ్యవహరిస్తున్నారు. ఇది, ఎంత దారుణంగా తెలుస్తుంది.

అమాయకులను వేధిస్తున్న ఏసీబీ. హైదరాబాద్‌లో ఏసీబీ చెందిన ఒక డీఎస్‌పీ స్థాయి అధికారి, కొన్ని రోజులలో ఆయన రిటైర్ అయిపోతారని అన్ని స్థాయిల నుంచీ డబ్బులు వసూలు చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న అధికారులపై తప్ప, ఉన్నతాధికారులపై ఏసీబీ కేసులను నమోదు చేయడం లేదు. అమాయకులు వేధింపులకు గురవుతున్నారు. ఇది ఒక నిద్రపోతున్న ఆవినీతి సంస్థ. కొందరు మంచి అధికారులు ఉన్నా వారిని సమర్థనీయంగా పని చేయనివ్వడం లేదు.

ఏసీబీ నెల నెలా జిల్లాలవారీగా నివేదికలు తయారు చేస్తుంది. రహస్యంగా చేసిన విచారణలు, ఆకస్మిక తనిఖీలు, సాధారణ విచారణలు, నమోదైన కేసుల వివరాలు ఉంటాయి. ఈ నివేదికలను అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బందిపై వ్యక్తిగత కక్షలను తీర్చుకోడానికి కేసులను నమోదు చేస్తున్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. ఇవన్నీ చూస్తే ఇప్పటికైనా ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలి. ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి. ఇరిగేషన్ శాఖకు సంబంధించి సమాల్ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఈ శాఖకు బడ్జెట్ గణనీయంగా పెరిగింది. దానిని ఖర్చు చేయడానికి తీవ్రమైన ఒత్తిళ్లు వస్తున్నాయి. నాణ్యతలను పట్టించుకోవడం లేదు. సమర్థులైనవారు లేకపోవడం, అసమర్థులైన అధికారులు పెరిగిపోవడంతో దుర్వినియోగం, అవినీతి పెచ్చు మీరిపోయాయి. ధనయజ్ఞం జెట్ స్పీడ్‌తో పారుతోంది. ఇంజనీరింగ్ విభాగాలలో పరిస్థితి చూస్తే, నాణ్యతా నియంత్రణ ప్రస్తుతం గాలికి కొట్టుకుపోయింది. ప్రత్యామ్నాయాలు ఒక భ్రమ. అందరూ కాంట్రాక్టర్లుగా మారిపోయారు. ముఖ్యమంత్రి పేషీలో నీటిపారుదల వ్యవహారాలు చూసే కార్యదర్శి చంద్రభాను ప్రకాశిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని శాఖలకు నీటి పారుదల శాఖ ఆదర్శంగా మారిపోయింది. ఇది చాలా దారుణమైన కామెంట్ అధ్యక్షా.

ఇంకొక ప్రక్క సాక్షాత్తు ముఖ్యమంత్రి గారి పేషీ, అక్రమాలకు నిలయంగా మారింది. క్రింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకూ అందరూ లంచాలు తీసుకుని పనిచేస్తున్నారని సమాల్ తీవ్రమైన ఆరోపణలు చేశారు. నేను సిబ్బంది కోసం ఎన్ని ప్రతిపాదనలు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. మేము ఎంత బాగా పనిచేసినా అవినీతి కార్యదర్శులను పొగిడే పనిలో ప్రభుత్వం నిమగ్నమైపోయింది. సీఎం పేషీలో అధికారులు అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. సీఎం ముఖ్యకార్యదర్శి జన్నత్ హుస్సేన్ వియ్యంకుడు గిరిజన సంక్షేమ విభాగంలో సీఈగా పని

చేస్తున్నారు. ఆయన పైన వచ్చిన ఆరోపణలను జన్నత్ హుస్సేన్ బయటకు రాకుండా చేశారు. నిజానికి ఆ వియ్యంకుడు కనీసం అటెండర్ పోస్టుకు కూడా పనికి రాడు. అక్రమ ఆస్తులు కలిగి ఉన్నాడు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల పేషీలలో పైరవీలు చేసుకుని, శిక్ష పడకుండా తప్పించుకుని తిరగడమే కాకుండా పదోన్నతులు పొంది బయట దర్జాగా తిరుగుతున్నారనీ ఆయన వెల్లడించారు. ఇదెంత సీరియస్ ఆరోపణంటే, నేను డీటెయిల్స్ కూడా చెబుతాను. విజిలెన్స్ కమిషన్‌ను, కాగ్‌ను, లోకాయుక్తను కాదు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

ఐయాం నాట్ ఈల్డింగ్.

ఈరోజు చూస్తే నాలుగు సంవత్సరాలలో కాగ్ అనేక నివేదికలు ఇచ్చింది.

అధ్యక్షా, ఈ రోజు రాజ్యాంగ వ్యవస్థలో విజిలెన్స్ కమిషనర్ కూడా ఒకరు. మన కంటే సెంట్రల్ అయితే విజిలెన్స్ కమిషనర్‌కు స్వతంత్రప్రతిపత్తి ఇచ్చారు, రిక్రూట్‌మెంటులో స్పష్టంగా అపోజిషన్ లీడరును కూడా ఇన్‌వాల్వుచేసే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా ఇక్కడ విజిలెన్స్ కమిషనర్ ఇచ్చిన రిపోర్టు మీద ప్రభుత్వం చీఫ్ సెక్రటరీగారి ఎంక్వైరీ చేయిస్తాఉన్నారు. ఆ విధంగా ఎంక్వైరీ చేసినప్పుడు దానిని కూడా కోట్ చేయకూడదని అంటే నాకు అయితే లాజిక్ అర్థం కావడంలేదు. మీరు అసెంబ్లీలో మమ్మల్ని బుల్‌డోజ్ చేయలేరు. ఆ విషయాలు చెప్పండి మీకు చేతనయితే. గవర్నమెంటు ఆఫ్ ఇండియా రాజ్యాంగ పరంగా సీఏజీని నియమించారు. వారు ఇచ్చిన రిపోర్టుపైన రాష్ట్ర ప్రభుత్వం యాక్షన్ తీసుకోలేదు. ఈ రోజు చాలా విషయాలు చెప్పారు. ముఖ్యంగా భూముల విషయం పెద్ద ఎత్తున చెప్పారు. ప్రాజెక్టుల విషయం పెద్దఎత్తున చెప్పారు. ఇంకొక ప్రక్కన మినరల్‌వెల్సు, మైన్సు, దానిపైన కూడా వారు చాలా విషయాలు చెప్పారు. ఇవి అన్నిటి పైన ఈ రోజు రాష్ట్రంలో పెద్దఎత్తున అధికార దుర్వినియోగం కాకుండా ఈ డబ్బులు అన్నీ కొంతమందికి వెళ్లిపోతున్నాయి. అనుచితంగా వాళ్లకి వచ్చేవిధంగా అధికారు ప్రవర్తిస్తున్నారు. రూల్సును వయొలేట్ చేశారు. చాలా స్పష్టంగా వారు రిపోర్టు ఇచ్చారు. నాలుగు సంవత్సరాలు అయినది ఇంతవరకు ఒక్క యాక్షన్ లేదు.

పోయిన సంవత్సరం సీఏజీ ఎల్లంపల్లిపైన రిపోర్టు ఇచ్చారు. అవి వచ్చినప్పుడు డిటేల్సు చెబుతాను. రోశయ్యగారు ఒక సంవత్సరం చాలదు మీకు, 4 సంవత్సరాలు కావాలి, ఇంకొక 5 సంవత్సరాలు కావాలి, దీనికి మీరు సమధానం చెబుతారు. ఒక పక్క సీఏజీ ఇంకొక ప్రక్క లోకాయుక్త, లోకాయుక్త రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు రానీయకుండా అన్ని విధాల మీరు ప్రయత్నం చేస్తున్నారు. ఈ మూడు వ్యవస్థలకు, రాజ్యాంగ పరంగా కొన్ని అధికారాలు సంక్రమించాయి. దాని ప్రకారం వాళ్లు డ్యూటీ చేస్తారు. అవి రానీయకుండా అన్నివిధాలా మీరు చేశారు. ఈరోజు రాష్ట్రంలో చట్టం లేదు, న్యాయం లేదు, రూల్సు లేవు ఇష్టారాజ్యంగా ఉంది. రోశయ్యగారు మీరు చెవిలో హెడ్‌ఫోను పెట్టుకున్నారు, ఎవరు ఏమి మాట్లాడుతున్నారో మీరు వినాలి. ఆ విధంగా ఆటవిక రాజ్యం ఈ రోజు రాష్ట్రంలో రాజ్యం ఏలుతాఉన్నది. దానికి కూడా నేను చెబుతాను.

మీరు ఏ విధంగా రూల్సు వయొలేట్ చేశారో, ఏ విధంగా చట్టాన్ని వయొలేట్ చేశారో కూడా చెబుతాను. పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తం అయిపోయింది. ఈ రోజు దొంగ చేతికి తాళాలు ఇస్తే ఏ విధంగా ఉంటుందో రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి అదే మాదిరిగా తయారు అయినది. ఈ రోజు కడాన ఎంఆర్ఓ, ఎస్.ఐ.లు కూడా వాళ్లు స్వతంత్రంగా పనిచేసే పరిస్థితి లేదు. వీళు చెప్పింది వింటే వాళ్లు ఉంటారు. వీళ్లు చెప్పింది వినకపోతే ఒక్క రోజు కూడా ఉండరు. దానికి పరాకాష్ట అనంతపురం జిల్లా ఎస్.పి., అక్కడ ఉన్న మంత్రిగారి మాట వినలేదని, మంత్రిపోయి ముఖ్యమంత్రిగారికి చెబితే సాయంత్రానికి ట్రాన్స్‌ఫర్ అవుతుంది. చారుసిన్హా అనే అధికారిని 4 సార్లు మార్చారు, అదే మాదిరిగా ఐ.జి. మహంతిని పోలీసు కమిషనర్‌గా వేసి, వెంటనే మార్చారు. వాళ్లు డిఫెండ్ చేసుకోనక్కరలేదు, వాళ్లను మేమే డిఫెండ్ చేస్తున్నాము.

అధ్యక్షా, అజయ్‌కల్లం, టీటీడీ ఇ.ఒ.గా ఉన్నప్పుడు అవినీతి పనులు చేయలేదని అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేసే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా వచ్చి రెండు, మూడు నెలలు అయినది. ఈ రెండు, మూడు నెలలలో ప్రయివేటు బస్సులపై కొరడా ఝళిపిస్తున్నారనే ఉద్దేశ్యంతో ప్రయివేటు బస్సులు ఉన్న మంత్రి వెంటనే ముఖ్యమంత్రిగారికి చెబితే వారిని మార్చివేసే పరిస్థితి వచ్చింది.

ఇంకొకప్రక్కన ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులో ఎవరైతే హానెస్ట్‌గా పని చేస్తున్నారో కొప్పుల రాజు, సమారియా, సతీష్ చంద్ర, హరీష్ కుమార్ లాంటి వారు కాస్తో కూస్తో గట్టిగా పని చేసే వారందర్నీ ట్రాన్స్‌ఫర్‌చేసే పరిస్థితికి వచ్చారు. వాళ్లు గనుక మీరు చెప్పిన పనులు చేయకపోతే వారి మీద ఒత్తిడి తీసుకొచ్చే పరిస్థితి తెస్తున్నారు, చేయకపోతే ట్రాన్స్‌ఫర్ వేటు వేసే పరిస్థితికి వచ్చారు. అట్లాగే నీటిపారుదల శాఖలో సీఈగా ఉన్న వివిఎస్ ప్రకాశ రావ్ అనే వ్యక్తి ఆదాయానికి మించి ఆస్తులున్నాయని ఏసీబీ నిర్ధారణ చేసి జైలుకు పంపిస్తే, జైలు నుంచి వచ్చిన తరువాత అయనకు సీఈగా కాకుండా ఈఎన్‌సీగా చేసి సత్కరించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. అంటే మీరు చెప్పినట్లు చేస్తే వాళ్లు మీ మనుషులయ్యే పరిస్థితి వస్తుంది. అట్లాగే తుంగభద్ర డ్యాంలో సీఈగా పనిచేస్తున్న ఆర్.ప్రభాకర రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ అనుమతి లేకుండా అధికారులను పిలిచి టెండర్లు పిలిచారని తెలిసి ఐఏఎస్ అధికారి అయిన హరీష్ కుమార్ కఠిన చర్యలు తీసుకోవాలని రికమెండ్ చేశారు. కాని హరీష్‌కుమార్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. ప్రభాకరరెడ్డి గారికి మళ్లీ రెండేళ్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. ఆయనను నల్గొండలోని టన్నెల్ వర్క్‌కు పంపించారు.

అంటే మీరు చెప్పినట్లు అవినీతి చేశారు కాబట్టి మీరు పూర్తిగా సమర్థించే పరిస్థితికి వచ్చారు తప్ప ఇంకొకకటి కాదు. అదేమాదిరిగా అల్వాల్ మునిసిపల్ కమిషనర్ అయిన శ్రీనివాస్ గౌడ్‌ను ఏసీబీ పట్టుకుని జైలుకు పంపితే ఆ తరువాత ఆయనను మళ్లా అదే పోస్ట్‌కు తీసుకొచ్చారు. అంటే మీకు కంట్రోల్ ఉందా లేక ఇవన్నీ చేస్తున్నారా మీరే ఆలోచించుకోవాల్సిన అవసరముంది. ఏసిబి పట్టుకున్న ఏ అధికారి విషయంలోనైనా సరే ముఖ్యమంత్రి పేషీ నుంచి ఫోన్ వస్తుంది. మంత్రి పేషీ నుంచి ఫోన్ వస్తుంది. ఆవిధంగా వారి మీద ఏ విధమైన యాక్షన్ ఉండదు. కానీ, కింది స్థాయిలో ఉన్న వారి మీద మీకు అంతకుముందు ఎవరి మీదనోకోపం ఉంటుంది. కాబట్టి

అలాంటి వారి మీద కక్ష్య తీర్చుకుంటారు తప్ప ఇంకొకటి కాదు. ఇంకొకపక్క ఈ ప్రభుత్వానికి ఎన్నో వ్యతిరేకమైన జడ్జ్‌మెంట్లు వస్తే ఒక్క జడ్జ్‌మెంట్‌ను కూడా పట్టించుకోవడం లేదు. ఆవిధంగా చాలా దారుణమైన పరిస్థితులున్నాయి. ఇంకొకపక్కన ఈ హౌస్‌లో మాకు జరుగుతున్న బాధగురించి ఒక విషయం చెప్పాలి. ఈ హౌస్‌లో ఇంతవరకు ఎప్పుడూ జరగలేదు. ఈ హౌస్‌లో గతంలో అయ్యదేవర కాళేశ్వర రావు గారు, జి.నారాయణ రావు గారు, శ్రీ రామచంద్రా రెడ్డి గారు, శ్రీపాదరావు గారు, యనమల రామకృష్ణుడు గారు, శ్రీమతి ప్రతిభా భారతి గారు స్పీకర్స్‌గా పని చేశారు. నేను గతంలో ఈ సభలో ఒక సామాన్య సభ్యునిగా ఉన్నాను. ఈ రోజున అపోజిషన్ లీడర్‌గా ఉన్నాను. సామాన్య సభ్యునిగా ఉన్నప్పుడు కూడా నా మైకు కట్ చేయలేదు. నేను ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగా చాలా కాలం పని చేశాను. మీరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా అది నగ్నసత్యం. ఇది చరిత్ర, ముఖ్యమంత్రి గారికి నవ్వు వసోంది.

అధ్యక్షా, ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి సాధారణంగా ఎవరినీ 'నోర్ముయ్' అనకూడదు. నేను 'నోర్ముసుకో' అన్నాను. కానీ, నన్ను బెదిరించారు. అందుకే నేను 'నోర్ముసుకో' అన్నాను. అందుకు గాను నాకు క్షమాపణ చెబితే నేను కూడా క్షమాపణ చెబుతాను. అధ్యక్షా, నా తల్లి చనిపోయి చాలా రోజులైంది. తల్లి అంటే ఎవరికైనా గౌరవం ఉంటుంది. అలాంటి నా తల్లి గురించి కూడా మాట్లాడారు. పాపం బీజేపీ లీడర్ కిషన్ రెడ్డి గారినైతే 'నీకు బుద్ధుందా' అన్నారు. కిషన్‌పైన చిటపటలాడారు. అధ్యక్షా, ఒకరినని కాదు. ఈ హౌస్‌లో దాదాపు అన్ని పార్టీల వారిని ఇదే రీతిలో 'చాల్లేవయ్యా కూర్చో' అనేపద్ధతిలో మాట్లాడారు. ఇలాంటివి ఈ సభ హుందాతనాన్ని పెంచుతాయంటే మేమేమీ మాట్లాడం. ఈ హౌస్‌లో చాలాసార్లు చెప్పాము. బయట కూడా చెప్పాము. అపోజిషన్ లీడర్‌గా ఉన్న నాకు మైకు ఇచ్చి, మైకు కట్ చేసిన సందర్భాలు, అట్లాగే మేం లేవకపోయినా మమ్మల్ని సస్పెండ్ చేసిన సందర్భాలు, అదేవిధంగా హౌస్‌ను అడ్జర్న్ చేసి వెళ్లిపోయిన సందర్భాలూ చాలా ఉన్నాయి. అవన్నీ చూసి మే బాధపడ్డాము. అవి మీ దృష్టికి తీసుకురావాలనుకున్నాము.

నేను గతంలో ఈ సభలో ఒక సామాన్య సభ్యునిగా ఉన్నాను. ఈ రోజున అపోజిషన్ లీడర్‌గా ఉన్నాను. సామాన్య సభ్యునిగా ఉన్నప్పుడు కూడా నా మైకు కట్ చేయలేదు. నేను ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగా చాలా కాలం పని చేశాను.

అదేమాదిరిగా ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి '30 సంవత్సరాల నుంచి నాకు 700 ఎకరాల అసెన్డ్ భూములున్నాయన్న విషయం తెలియదు. మా నాన్న గారు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. నేను కూడా రిజిస్ట్రేషన్ చేసుకున్నాను. కాని న్యాయ నిపుణులు అలా ఉండడం తప్పని చెప్పారు కాబట్టి వాటిని బేషరతుగా ప్రభుత్వానికి ఇచ్చేస్తున్నాను' అని చెప్పారు. 700 ఎకరాలని ఒకసారి చెప్పారు. 610 ఎకరాలని మరొకసారి చెప్పారు. ఆఖరికి ప్రభుత్వానికి 310 ఎకరాలు మాత్రమే సరెండర్ చేశారు. 30 సంవత్సరాలు రాజకీయ జీవితంలో ఉండి కూడా అసైన్డ్ ల్యాండ్స్ పెట్టుకోవడం తప్పని తెలియకుండా పెట్టుకొని, ఈ రోజున దానికి ఎటువంటి పనిష్‌మెంట్ లేకుండా రెగ్యులరైజ్ చేసుకునేందుకు ఒక చట్టం తీసుకొచ్చే పరిస్థితికొచ్చారు. మాకు చట్టవిరుద్ధంగా

భూములున్నాయని చెప్పి 30 సంవత్సరాలుగా అనుభవించి ప్రభుత్వానికి సరెండర్ చేసిన ఈ ముఖ్యమంత్రి గారిని, వారి హైకమాండ్ ఒక వినోబాభావేలాగా, నెహ్రూ లాగా ఒక త్యాగమూర్తిలాగా పొగుడుతోంది. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి 30 ఏళ్లపాటు అసైన్డ్ ల్యాండ్స్‌ను అనుభవించి ప్రభుత్వానికి కొంత మాత్రమే సరెండర్ చేసి, ఏమాత్రం పనిష్‌మెంట్ లేకుండా దానిని రెగ్యులరైజ్ చేసుకోవడానికి చట్టం తీసుకొచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హుడు కాదు. అందుకనే మేము అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

ఇంకొక పక్క ఒక చట్టాన్ని తీసుకొచ్చారు. G.O.938ని తీసుకొచ్చారు. చెప్పిన అసత్యాలు చెప్పకుండా ఈ ముఖ్యమంత్రి గారు అసత్యాలు చెబుతారు. బయట ఒక మాట, హౌస్‌లో ఒక మాట, మళ్లీ బయటకి వెళ్తే మరో మాట, ఈ విధంగా రకరకాలుగా మాటలు మార్చే మనస్తత్వం ఈ ముఖ్యమంత్రి గారిది. అధ్యక్షా, G.O.938ని తీసుకొచ్చారు. సెన్సార్ చెయ్యడం కోసం, మీడియా వాచ్ పెట్టి, ఆ ప్రకారం చేస్తామని చెబితే పెద్ద రియాక్షన్ వచ్చింది. రియాక్షన్ వస్తే అప్పుడు మార్చారు, మార్చిన తరువాత ఇదే ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ఆ రోజున్న సి.ఎస్‌తో ఎంక్వయిరీ చేయించారు. ఎంక్వయిరీ చేయించకుండా ఢిల్లీకి వెళ్లి 'ఏం మారిస్తే తప్పా' అని దబాయించారు. ముందు సంతకం పెట్టలేదని అన్నారు. సంతకం పెట్టారు. 'సంతకం పెడితే తప్పా' అని బుకాయించే పరిస్థితి వచ్చింది. నేను అడుగుతున్నాను. ఒక ముఖ్యమంత్రి సంతకం పెట్టి, సంతకం పెట్టలేదనడం సబబు కాదు. ఇక్కడ హౌస్‌లో ఒప్పుకొని, బయటకు వెళ్లి మాత్రం సంతకం పెడితే తప్పా అని బుకాయించడం చాలా దారుణమైన పరిస్థితి. ఈ మాదిరిగా ఏ ముఖ్యమంత్రి ఉండరు. ఇంకొక పక్క చూస్తే, గౌరు వెంకట్‌రెడ్డి గారి కేసు. సుప్రీంకోర్టు తప్పు పట్టింది. సుప్రీంకోర్టు తప్పు పట్టినా ముఖ్యమంత్రి గారు సంతకం పెట్టి గవర్నర్ గారికి పంపించారు. 'నేను ఫైల్ చదవకుండా, ఫైల్ చూడకుండా సంతకం పెట్టాను' అని ఇదే ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇటువంటి ముఖ్యమంత్రి భారతదేశ చరిత్రలో, ప్రపంచంలో ఒక్క రాజశేఖరరెడ్డి గారు తప్ప ఇంకొకరు లేరని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అదే మాదిరిగా రోశయ్య గారు అన్నారు. 'అబ్బే అది ఉత్తుత్తి జీవో' అని అన్నారు. జీవో 5 వచ్చింది. 'అది ఉత్తుత్త జీవో' అని వారు చెప్పారు, ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇదే హౌస్‌లో, హౌసింగ్ విషయం వచ్చింది. 11 లక్షల 86 వేల 31 ఇళ్లు అని బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఆర్థిక సర్వేలో 5 లక్షల 77 వేల 846 ఇళ్లు ఉన్నాయని అన్నారు. మేము దీనికి సమాధానం చెప్పమని ముఖ్యమంత్రి గారిని అడిగాము. ముఖ్యమంత్రి గారు ముద్రా రాక్షసం అని అన్నారు. తమకు తెలియదేమో దీనిని ముద్రా రాక్షసం అంటారు, ఇంగ్లీషులో ప్రింటర్స్ డెవిల్ అంటారు అని మాకు చెప్పారు. తప్పుడు విషయాలను ఏ విధంగా సమర్థించుకుంటారో ఇది ఒక ఉదాహరణ. ఇలాంటివి ఒకటి, రెండు కాదు, చాలా జీవోలు ఇష్యూ చెయ్యడం, జీవోలు విత్‌డ్రా చెయ్యడం వంటివి చేశారు. అదే మాదిరిగా టి.టి.డి. జేఈఓగా అర్హతలేకుండా ధర్మారెడ్డిని వెయ్యడం, ఆ విధంగా వెయ్యడం తప్పు అని అంటే మళ్లీ అతనిని ట్రాన్స్‌ఫర్ చెయ్యడం, మళ్లీ అధికారం వచ్చిందని ఆయననే పోస్ట్ చెయ్యడం, దేవాలయ కమిషనర్‌గా పోస్ట్ చెయ్యడం వంటివి

చేశారు. ఈ విధంగా ఎన్నో జీవోలు ఇష్యూ చేశారు. ఆ జీవోలు చూసినప్పుడు, ముఖ్యమంత్రి గారు అవకాశవాద రాజకీయంతో ఎక్కడికక్కడ మాట్లాడుతున్నారు తప్ప ఇంకొకటి కాదు.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా స్తంభించిపోయింది. There is no administration. ఆ విధంగా ఈ రాష్ట్రం ముందుకు వెళ్తుంది. అసలు ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా? ప్రజల ఆస్తులను కాపాడవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో మీరు చెప్పిన ఆఫీసర్లే ఉండాలి. మీరు ఎవరిని చెబుతారో, వారికే పోస్టింగ్స్ ఇస్తారు. కడకు, కానిస్టేబుల్స్ విషయంలో కూడా అంతే. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒకటి, రెండు మతకలహాలు కాదు, చాలా జరిగాయి, మక్కామసీదు పేలుళ్ల సంఘటన 18.05.2007లో జరిగింది. ఇంకొక పక్క గోకుల్ ఛాట్, లుంబినీ పార్క్ దగ్గర జరిగిన ఘటనలలో 44 మంది చనిపోయారు. మక్కా మసీదు పేలుళ్ల సంఘటనలో 16 మంది చనిపోయారు. గంగవరంలో కాల్పులు జరిగాయి. ముదిగొండలో కాల్పులు జరిగాయి, అక్కడ 7 మంది చనిపోయారు. పంజాగుట్ట ఫ్లైఓవర్ కూలిపోయి చనిపోయిన వారు కూడా ఉన్నారు. పెనుకొండ ఉప ఎన్నికలో 6 మంది చనిపోయారు. అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా. అని అడుగుతున్నాను. లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉంది? మేము చెప్పడం కాదు. 2006లో క్రైం బ్యూరో ఇచ్చిన రిజల్ట్ చూస్తే, అన్నింట్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉంది. బిహార్, ఉత్తరప్రదేశ్‌ను మించిపోయే విధంగా లా అండ్ ఆర్డర్ పరిస్థితి వచ్చింది.

అదే మాదిరిగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎంతో మందిని పొట్టనపెట్టుకున్నారు. ఇదే హౌస్‌లో మేము అడిగాము. పరిటాల రవిని కాపాడమని మిమ్మల్ని, గవర్నర్‌ని, ప్రెసిడెంట్‌ని, ప్రైమ్‌మినిస్టర్‌ని, ముఖ్యమంత్రి గారిని కూడా అడిగాము. బి.ఎ.సిలో కూడా రిఫర్ చేశాము. ఒక పార్టీ ఆఫీసులో అతనిని సెక్యూరిటీ లేకుండా చేసి, దారుణంగా చంపేశారు. ఈ రాష్ట్రంలో ఇప్పటికి 130 మందిని చంపారు. 409 మంది పైన దాడులు చేశారు. 750 మంది ఆస్తులను ధ్వంసం చేశారు. తప్పుడు కేసులు పెట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులపైన, కార్యకర్తలపైన అటెంప్ట్ మర్డర్ కేసులు, రేప్ కేసులు, ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ యాక్ట్ పెడుతున్నారు. వీళ్ల మాట వినకపోతే ఎలాంటి తప్పుడు కేసులు పెట్టడానికి అయినా ఈ ప్రభుత్వం వెనుకాడడం లేదు. ఆ విధంగా ముందుకు వెళ్తున్నారు.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి ఒక అలవాటు ఉంది. మనిషిని ఏ విధంగా దెబ్బతియ్యాలో, ఆ విధంగా దెబ్బ తియ్యడం కోసం అన్నివిధాలా ప్రయత్నం చేస్తారు. మొట్టమొదట వాళ్లకు హెచ్చరిక చేస్తారు. హెచ్చరిక చేసిన తరువాత ఆస్తుల మీద యుద్ధం ప్రకటిస్తారు. అంటే, ఆర్థికంగా దెబ్బతీస్తే వాళ్లు సరెండర్ అవుతారనే ఉద్దేశ్యంతో ఆ విధంగా చేస్తారు. అది కూడా వినకపోతే, మనిషిని ఏ విధంగా మానసిక క్షోభ పెట్టాలో ఆ విధంగా చేస్తారు. తెలుగుదేశం పార్టీ నాయకులపైన ఇన్‌కమ్ ట్యాక్స్ రెయిడ్స్, కమర్షియల్ ట్యాక్స్ రెయిడ్స్ చేయించారు. ఇవన్నీ నా దగ్గర ఎగ్జాంపుల్స్ ఉన్నాయి. నేను అవన్నీ ఇస్తాను. మావాళ్లు కాదు, మీ వాళ్లు మిమ్మల్ని విమర్శించినా మీరు భరించే పరిస్థితి లేదు. పీజేఆర్‌కి ఏమయ్యిందో మీకు ఈ హౌస్‌లో చెప్పాను. ఇంకొక పక్క హరిరామజోగయ్య ఇంటి పైన మీరు దాడి చేయించే పరిస్థితి వచ్చింది.

మధుయాష్కిని చంపేస్తామని మీ పార్టీ వారే బెదిరించే పరిస్థితి వచ్చిందంటే ఎంత దారుణంగా ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఉందో మీరే ఆలోచించుకోవాలి. రాష్ట్రాన్ని నేరాంధ్రప్రదేశ్‌గా మార్చాలనుకొంటున్నారు. ఇంకొక పక్క ముఖ్యమంత్రి గారి నేటివ్ ప్లేస్ అయిన పులివెందుల నుంచి ఫ్యాక్షన్ లీడర్స్ హైదరాబాద్‌కు వస్తున్నారు. 'సీమ ముఠాలు, వీళ్లను కాదంటే ఖతమ్', అదే మాదిరిగా సీమ ముఠాల రగడ, 'హఫీజ్‌పేట భూములపై కన్ను', '200 కోట్ల రూపాయల భూ వ్యవహారం', ఇంకొక పక్క చూస్తే, 'బాంబులు తియ్యండిరా, వేసేద్దాం'. **BHEL** దగ్గర ఇవన్నీ జరిగాయి. పేపర్‌లో జరిగింది మనం మాట్లాడుతున్నాము. పేపర్ ద్వారా ప్రజలకు తెలుస్తుంది తప్ప, ఊరూరా పోయి మనం చెప్పము. ఇక్కడ జరిగిన సంఘటనలు ప్రజలలోకి వెళ్లాలంటే, పేపర్ల ద్వారా, మీడియా ద్వారానే వెళ్తుంది. అదే మాదిరిగా 'అయిదు కోట్ల రూపాయలు ఇవ్వకపోతే చంపేస్తాం', 'పులివెందుల వాసుల నుంచి బెదిరింపులు. రాయలసీమ రియల్టర్ల వీరంగం'. అందులో పులివెందుల అని చాలా స్పష్టంగా ఉంది. ఇంకొక పక్క 'పులివెందుల పులులం అడ్డు వస్తే నరికేస్తాం', 'పులివెందుల ఉడుములు', ఈ విధంగా ఎక్కడ చూసినా. పులివెందుల వారి దౌర్జన్యం శృతి మంచిపోతుందని, రాజకీయ పెద్దల ప్రాబల్యం పెరుగుతుందని ముఖ్యమంత్రి గారికి ఒక లెటర్ రాసే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఆయేషా అనే మైనారిటీ బాలిక చదువుకోసం పోతే, మానభంగం చేసి, దారుణంగా చంపి, చంపిన తర్వాత కూడా మానభంగం చేశారని అమ్మాయి తల్లిదండ్రులు గానీ, అక్కడ చూసిన వారందరూ కూడా ఆరోపించిన పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారు ఆ విషయంపై మాట్లాడింది చూస్తే – ఈ అత్యాచారం జరిగిన చోట దొరికిన ఒక ఉత్తరం ఈ అమ్మాయికి సంబంధించిన మేనమామ చేతి వ్రాతలాగా ఉంది అని మాట్లాడారు. అయితే ఆ అమ్మాయి తల్లి మాత్రం – మా తమ్ముడు ఎవ్వరూ లేరు, మా తమ్ముడు చనిపోయి రెండేళ్లయింది, శ్మశానం నుంచి వచ్చి లెటర్ రాశాడా అని అనడం జరిగింది. ఈ కేసుకు సంబంధం ఉన్న వారిని ఇంతవరకు పట్టుకోకుండా ఉన్న పరిస్థితి ఉంది. ఇటీవల కాలంలో లద్దూ అలియాస్ గురు వీందర్ సింగ్ అనే వ్యక్తిని పట్టిస్తే రూ. 25 లక్షలు ఇస్తామని పేపర్లలో చెప్పడం జరిగింది. ఈ కేసును పూర్తిగా నిర్వీర్యం చేస్తూ సమాజానికి ఏ మెసేజ్ ఇస్తున్నారో మీరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, పులివెందుల నుంచి వచ్చిన కొంతమంది మనుష్యుల గురించి చెప్పాను. వారి గురించి పేపర్లలో కూడా వచ్చింది. దానిపై ముఖ్యమంత్రిగారు ఒక్కరోజైనా స్టేట్‌మెంట్ ఇచ్చారా? ఇది తప్పు. పులివెందుల నుంచైనా రానీ, ఎక్కడ నుంచైనా రానీ, వారిపై యాక్షన్ తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు ఒక్క మాట కూడా మాట్లాడకపోతే ఎలాంటి సిగ్నల్స్ ఈ రాష్ట్రానికి పంపుతున్నారో ఒకసారి ఆలోచించండి. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, తిరుపతి మొత్తం పోయి, వాళ్లు అక్కడ స్వైర విహారం చేస్తుంటే, ముఖ్యమంత్రిగా ఒక్క మాట కూడా మాట్లాడకుంటే, ఏవిధంగా ఆయన ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హులో ఆలోచించండి. అందుకే మేము చెప్పాం, **No Confidence Motion** పెట్టామని, ఈ ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఏవిధంగా ఉందో చెప్పడానికి ఆయేషా హత్య, మానభంగం

ఒక ఉదాహరణ మాత్రమేనని తెలియజేసుకుంటున్నాను. ఇంకొక వైపు పాదయాత్రలు. ఆయన పాదయాత్రలు చేశారు, రాష్ట్రంలో హామీలు ఇచ్చారు. నేను అడుగుతున్నాను ముఖ్యమంత్రిగారిని, మీరు పాదయాత్రలు చేసినప్పుడు చేసిన హామీలు నిలుపుకున్నారా? ఇటీవల కాలంలో తిరుగుతున్నారు, తిరిగిన గ్రామాలు తిరగకుండా తిరుగుతున్నారు. ఒక్క హామీని కూడా నెరవేర్చిన పరిస్థితుల్లో లేరు. వాళ్లు 176 చెప్పుకోవచ్చు.. టైము లేదు, ఒకటి రెండు ఎగ్జాంపుల్స్ మాత్రమే ఇస్తున్నాను, ఎక్కువ ఇవ్వడం లేదు. ఖమ్మం జిల్లా పాదయాత్రకు పోయినపుడు మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేస్తామని చెప్పారు, 2003, మే నెల ఆరో తారీఖున ఈ హామీ ఇచ్చారు. ఇంతవరకూ ఇది నెరవేరలేదు. ఇలాంటివి చాలా ఉన్నాయి. వికారాబాద్‌లో శివారెడ్డి ప్రాథమిక పాఠశాల తాగునీటి సమస్య పరిష్కారం చేస్తామని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు హామీ ఇస్తే, అది కూడా ఇంతవరకు కాలేదు. ఈరాష్ట్రంలో చాలా జరిగాయి, ఏదీ మీరు చేసే పరిస్థితుల్లో లేరు.

ఈరోజు చూస్తే, ధరలు ఎంత దారుణంగా పెరిగాయో చూస్తున్నాం. ఈ రాష్ట్రంలో ధరలు విపరీతంగా పెరిగితే మీరు మాట్లాడే పరిస్థితుల్లో లేరు. ఈరోజు 300 శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. ఈ వారంలో ఏడు శాతం భారతదేశం మొత్తం మీద ధరలు పెరిగితే, ఇక్కడ కూడా ఏడు శాతం పెరిగితే, దానిపై మీరు ఒక్క సమీక్షా సమావేశం పెట్టిన పాపాన పోలేదు. మీరు ఎన్నికలపుడు చెప్పారు, గ్యాస్ ధరలు తగ్గిస్తానని, సిలిండర్‌కు వంద రూపాయలు తగ్గిస్తామని ఆరోజు చెప్పారు. తగ్గించకుండా ఇంకా పెంచే పరిస్థితి వచ్చింది. ప్రజా పంపిణీ వ్యవస్థ కుప్పకూలిపోయింది. ఈ రోజు రాష్ట్రంలో **Fair Prince Shop**ను మీ మనుష్యులకు ఇచ్చుకోవాలని పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేయడం వల్ల చాలా వరకు ఈ షాపులు దెబ్బతినే పరిస్థితి వచ్చింది. రైతు బజారులు నిర్వీర్యం అయ్యాయి.

ఈరోజు ఏవిధంగా ధరలు పెరిగాయో చూస్తే, 2003కు, ఇప్పటికీ పొంతనే లేదు. బియ్యం కేజీ రూ.12ల నుంచి రూ.20లకు పెరిగింది, పప్పుధాన్యాల రేట్లన్నీ పెరిగాయి. నూనె కేజీ రూ.45ల నుంచి రూ.95ల వరకు పెరిగింది. డీజిల్, పెట్రోల్ ధరలు తొమ్మిది సార్లు పెంచారు. సిమెంట్ బస్తా ధర రూ.80ల నుంచి రూ.225లకు పెరిగింది. స్టీలు టన్ను ధర రూ.19 వేల నుంచి రూ.60 వేలకు పెరిగిన పరిస్థితి ఉంది. ధరలు ఈవిధంగా విపరీతంగా పెరిగితే, ఈ ధరలను నియంత్రించాలనే కనీస ఆలోచన మీరు చేయడం లేదు. ఇంతకు ముందు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఉండేది, అది లేకుండా ఈరోజు ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా మీరు ఏమీ ప్రొక్యూర్ చేయడం లేదు. ప్రజలను వారి మానాన వారిని వదలిపెట్టి, వారి కష్టాలకు వారిని వదలిపెట్టారే తప్ప మీరు చేసిందేమీ లేదని తెలియజేసుకుంటున్నాను.

ఇక వ్యవసాయం విషయానికి వస్తే, వ్యవసాయానికి సంబంధించి ఈ ముఖ్యమంత్రిగారు ఎన్ని హామీలు ఇచ్చారు అధ్యక్షా. ముఖ్యమంత్రి అయిన కొత్తలో ఈరోజు నుంచి ఏ ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోవడానికి వీలు లేదని మీరు మాట్లాడారు. కానీ ఈరోజు ఎక్కడ చూసిన కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నిన్నటి వరకు 4,625 మంది రైతులు, 518 మంది చేనేత కార్మికులు మొత్తం కలిపి 5,243 మంది ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి ఉంది. మీరు

ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చారు, అనేక విషయాలు చెప్పారు. ఈ రోజు రాష్ట్రంలో రైతుల పరిస్థితి చూస్తే– భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంవత్సరం వ్యవసాయం చేస్తే, రూ.4,500లు అదనంగా అప్పయ్యే పరిస్థితి ఉంది. సోనియాగాంధీగారు గానీ, మన్మోహన్ సింగ్ గారు గానీ ఈరోజు ఎస్ఈజెడ్‌ల గురించి మాట్లాడారు, వాళ్లు చాలా స్పష్టంగా చెప్పారు, ఈ ఎస్ఈజెడ్‌లు ఎక్కడైతే ఆయకట్టు ఉందో, సాగునీరు ఉందో అక్కడ రావడానికి వీలు లేదని చెప్పారు. కానీ మీరు మాత్రం 72 ఎస్ఈజెడ్‌లను పెట్టారు. భూముల విషయంలో ఎంత విలువ వచ్చిందో, ఆ వివరాలు కూడా చెబుతాను.

ఈ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఆదర్శ రైతులు మా వాళ్లే, తప్పేముంది? కావాలంటే మీరూ కాంగ్రెస్ పార్టీలో చేరండని, 50 వేల మందిని ఇప్పటివరకు రిక్రూట్ చేసిన పరిస్థితి ఉంది. రైతుల ఆత్మహత్యలు జరిగాయని కేంద్ర ప్రభుత్వం రుణాలను మాఫీ చేస్తుంటే ఆ రుణాల మాఫీకి కూడా అడ్డుపడింది ఈ ప్రభుత్వం. ఎంత దారుణమంటే, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిన్న, మొన్న అకాల వర్షాలుపడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇంత వరకు ఆరు నుంచి పది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, కొంతమంది గుండె ఆగి చనిపోయారు. అవన్నీ చూసిన తర్వాత ముఖ్యమంత్రిగారు ఒక అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చారు. వరుణ దేవుడికి మళ్లీ వందనాలు' అని. అంటే ఇదేమిటి? ఇది ఒక **sadist attitude** కాకపోతే మరి దీన్నేమంటారో మీరు చెప్పవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, మనం ఒక సామెతను విన్నాం, 'రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్లు' గా ఉంది మన ముఖ్యమంత్రిగారి వ్యవహార శైలి. ఈరోజు రైతులు బజారులో పడి, వాళ్లంతా గుండె కోతతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తే, ముఖ్యమంత్రి గారు మాత్రం వరుణ దేవుడికి మళ్లీ వందనాలు అని చెప్పే పరిస్థితికి వచ్చారు. ఈవిధంగా అడ్వర్టయిజ్‌మెంట్ చేశారు, అది కూడా ఫ్రంట్ పేజీలో, హెడ్‌లైన్స్‌తో ఎంత దారుణం! దీన్నేమంటారో ముఖ్యమంత్రిగారే చెప్పాలి. అలాంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని పరిపాలించడానికి అర్హుడా? అలాంటి కేబినెట్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందో లేదో మీరే చెప్పాలి.

మీరు ఎన్నికలకు ముందు గృహావసరాలకు ఇరవై నాలుగు గంటలు విద్యుత్ ఇస్తామన్నారు. రోల్‌బ్యాక్ చేస్తామన్నారు. పీపీఏలు సమీక్షించి తగ్గిస్తామన్నారు. విద్యుత్ కనెక్షన్ కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వంద రోజుల్లో క్లియర్ చేస్తామన్నారు. ముప్పై రోజులలో కొత్త దరఖాస్తులు తీసుకుని పరిష్కరిస్తామని చెప్పారు. విద్యుత్ వ్యవస్థ కుప్పకూలిపోయే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం. బడుగు, బలహీన వర్గాలకోసం కేటాయించిన బడ్జెట్‌లో మీరు 3,755 కోట్ల రూపాయలు కేటాయించి కూడా మంజూరు చేయకుండా కోతపెట్టారు. ఆ బడ్జెట్ రిలీజ్ చేయలేదు. సాంఘిక సంక్షేమ శాఖలో రూ.1,956 కోట్లు, గిరిజన సంక్షేమంలో రూ.444 కోట్లు, మహిళా, శిశు సంక్షేమంలో రూ.1,353 కోట్లు కలిపి మొత్తం 3,755 కోట్ల రూపాయల కోత పెట్టారు. బడుగు, బలహీన వర్గాలవారు బకాయి ఉన్న 1,690 కోట్ల రూపాయలను మీరు మాఫీ చేశారు. ఆ మొత్తాన్ని మీరు మీ ఇష్టప్రకారం మాఫీ చేయలేదు. మేం వరంగల్లులో పెద్దఎత్తున బీసీ గర్జన సభ పెట్టి, బలహీనవర్గాల రుణాలను మేం అధికారంలోకి వస్తే పూర్తిగా మాఫీ చేస్తామని తెలుగుదేశం పార్టీ

ప్రకటించిన తరువాత, వారు అధికారంలోకి వస్తే ఎలాగూ మాఫీ చేస్తామని చెప్పారు. కాబట్టి, ఆ పేరు మేం తెచ్చుకోవాలని మీరు మాఫీ ప్రకటించారు తప్ప ఇంకొకటి కాదు. మీకు మీరుగా మాఫీ చేస్తే దీనికి సమాధానం చెప్పండి. బడుగు, బలహీనవర్గాలకోసం నాలుగు సంవత్సరాలలో వారికి కేటాయించిన బడ్జెట్‌లో 3,755 కోట్ల రూపాయలు కేటాయించి కూడా కోత పెట్టారు. మీకు వెనుకబడిన తరగతుల ప్రజలపైన, పేదవారిపైన ఎలాంటి ప్రేమ లేదు. మీరు చూపుతున్నది అంతా కపట ప్రేమ. మీరు కపట ప్రేమను ప్రదర్శిస్తూ, బడుగు, బలహీన వర్గాలపట్ల మొసలికన్నీరు కారుస్తున్నారు. కార్పొరేషన్లంటికీ కూడా మీరు కేవలం యాభై కోట్ల రూపాయలు మాత్రమే కేటాయిస్తున్నారు.

ఇంకొక పక్క ఎన్నికల మ్యానిఫెస్టోలో మీరు అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీలతో భర్తీచేయవలసిన యాభై వేల బ్యాక్‌లాగ్ పోస్టులు, వెనుకబడిన తరగతులతో భర్తీ చేయవలసిన డెబ్భై అయిదు వేల పోస్టులు భర్తీ చేస్తామన్నారు. కానీ మీరు అధికారంలోకి వచ్చిన తరువాత భర్తీ చేసిన పోస్టులు కేవలం 1,667 మాత్రమే. ఈ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలను మీరు పూర్తిగా మోసం చేశారు తప్ప వారికి మీరు ఇచ్చింది ఏమీ లేదు. మరొకపక్క సంక్షేమ బాట పట్టారు. మీరు మీ పార్టీ శాసనసభ్యులను, మంత్రులకు సంక్షేమ బాట పట్టమని కోరారు. మీరు సంక్షేమ బాట చేపట్టింది మీరు పిల్లలను ఆదుకోవడానికి కాదు. ఇతరులెవరో హైకోర్టులో పిటిషన్ వేసి, వారు మానిటరింగ్ చేయాలని మొదలుపెట్టడంతో విధిలేని పరిస్థితుల్లో మీరు సంక్షేమ బాట పేరుతో మీ మంత్రులను, శాసనసభ్యులను పంపించారు తప్ప వారిమీద మీకు ప్రేమ ఉండి కాదు. ముఖ్యమంత్రిగారు వెనకుబడిన తరగతులకు సామాజిక న్యాయం చేస్తున్నారా అని అడుగుతున్నాను. రాష్ట్రంలోని రాజ్యాంగపరమైన పోస్టులలో ఒక్క పోస్టు అయినా సరే వెనుకబడిన తరగతులవారికి ఇచ్చారా అని అడుగుతున్నాను.

రాజశేఖరరెడ్డిగారు గతంలో అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారికి రాసిన లేఖ గురించి మాట్లాడతాను. ఈ లేఖ నేను రాసింది కాదు. రాజశేఖరరెడ్డిగారు స్వయంగా రాసినదే. ఆ లేఖలో మీరు ఏమి రాశారంటే ఆంధ్ర రాష్ట్రంలో అత్యధిక శాతం రెడ్డి కులస్తులే ముఖ్యమంత్రి పదవులు నిర్వహించారని, అయితే వారెవరి కాలంలోనూ లేని కులతత్వం అనే చెడ్డపేరు విజయ-ాభాస్కర్‌రెడ్డి గారి హయాంలో పెరగడానికి కారణం వివరించి, రెడ్ల చెడు పేరు తొలగించడానికి ముఖ్యమంత్రిగా మీరు ప్రయత్నించారా అని విజయభాస్కరరెడ్డిగారిని ప్రశ్నించారు. ఆనాడు విజయభాస్కరరెడ్డిగారికి లేని కులతత్వం మీ రాజకీయ ప్రయోజనాలకోసం ఆయనమీద మీరు రుద్దారు. కానీ మీరు ముఖ్యమంత్రి అయిన తరువాత వెనుకబడిన తరగతులకు కానీ, ఎస్టీ, ఎస్టీలకు గానీ, మైనారిటీలకు గానీ ఏయే పదవులు ఇచ్చారో చెప్పాలి. ముఖ్యమంత్రిగా మీరు పదవి చేపట్టిన తరువాత మీరు చేసిన నియామకాలను చూసినపుడు, ఎలక్షన్ కమిషనర్ గాని, లోకాయుక్తగానీ, మానవ హక్కుల సంఘ అధ్యక్షుడు గానీ, అడ్వొకేట్ జనరల్‌ను గానీ, స్పీకర్, ఛీఫ్ విప్‌లాంటి అన్ని పోస్టులు మీరు ఎవరికి ఇచ్చారని అడుగుతున్నాను. ఆరోజు అప్పటి ముఖ్యమంత్రిని అలా మాట్లాడిన మీరు ఇలా చేయడం రాజకీయం కాదా అని అడుగుతున్నాను.

కావున, ఎవరైనా చెప్పే ముందు ఆలోచించాలి. అప్పటి ముఖ్యమంత్రిపైన మీరు అలా ఆరోపణలు చేసి పబ్బం గడుపుకోవాలని, రాజకీయంగా ముందుకు వెళ్లాలని అనుకున్నారు. కానీ మీ దగ్గరకు వచ్చేసరికి వారిని పూర్తి నిర్లక్ష్యంచేశారు, వారికి అన్యాయం చేశారు. ఇది వాస్తవం. ఎనభై శాతం జనాభా ఉన్న వెనుకబడిన తరగతులవారిలో ఎంతమందికి మీ క్యాబినెట్‌లో పదవులు ఇచ్చారని అడుగుతున్నాను. వారిలో ఎవరికీ ఇవ్వలేదు. మీరు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన తరగతులవారిని అణగదొక్కుతున్నారు. అందుకు నిరసనగానే మేం ఈ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టామని మరొకసారి రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. నిరుద్యోగులకు మీరు అధికారంలోకి వస్తే లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. కానీ ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఉన్న ఉద్యోగుల్ని తీసివేసే పరిస్థితి వచ్చింది.

మహిళా, శిశు సంక్షేమం గానీ, వికలాంగుల సంక్షేమం గానీ, పేదల సంక్షేమంగానీ పూర్తిగా నిర్వీర్యమైపోయింది. వారి సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం, తరువాత నిధులు విడుదల చేయకుండా కోతపెట్టడం చేస్తున్నారు. అలాగే బడుగు, బలహీనవర్గాలవారికి పదవులు ఇవ్వకపోవడంతో అన్నివిధాలా వారికి అన్యాయం జరుగుతున్నది. రాష్ట్రంలోని మహిళల పరిస్థితిని ఒకసారి చూస్తే యూనిసెఫ్ ఆంధ్రప్రదేశ్‌లో మహిళల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని వ్యాఖ్యానించింది. రాష్ట్రంలో మేం అధికారంలో ఉండగా డ్వాక్రా సంఘాలు ప్రారంభిస్తే, ఆ సంఘాలను మేమే ప్రారంభించామని మీరు మీటింగులకు పిలిపించుకున్నారు. తప్ప మీరు ఒరగబెట్టింది ఏమీ లేదు. ఈరోజు రాష్ట్రంలో మహిళలపైన దాడులు జరుగుతున్నాయి. ఈ విషయం కూడా నేను చెప్పింది కాదు, మీ డీజీపీనే స్వయంగా చెప్పారు. మహిళలపై అత్యాచారాలు పెరిగాయని, వరకట్న చావులు ఎక్కువ అయ్యాయని మీ డీజీపీనే స్వయంగా ఒప్పుకున్నారు. మహిళల పరిస్థితి రాష్ట్రంలో ఇంత దారుణంగా ఉంది. వికలాంగుల సంక్షేమాన్ని కూడా దెబ్బతీశారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ నిర్వీర్యం చేసే పరిస్థితి వచ్చింది. పేదవారికి రాష్ట్రంలో చాలా అన్యాయం జరిగింది. ముఖ్యమంత్రిగారూ, మీరు ఈ విషయాలను గుర్తుపెట్టుకోవాలి. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేం అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలకు అధికారాలిస్తామని చెప్పారు. అందుకోసం మొదటి సంతకం పెడతానని చెప్పారు. మీరు ఎన్ని లక్షల సంతకాలు పెట్టారో తెలియదు కానీ స్థానికసంస్థలకు ఉన్న అధికారాలను కూడా తీసివేశారు. ఇసుక రేవుల వేలంపాటలు గతంలో గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగితే, ఇప్పుడు మీ పార్టీ శాసనసభ్యుల పేరుతో చేస్తున్నారు. ఏలూరులో ఎంపీటీసీలు ఆందోళన చేస్తే, ఆడపడుచులనే అభిమానం కూడా లేకుండా వారిని జైలులో పెట్టి, ఆ ఆడపడుచుల తాళిబొట్లు కూడా తీసివేసిన ఘనత ఈ ముఖ్యమంత్రిగారికే దక్కింది. ఇందుకు మీరు సిగ్గుపడాలి. హిందూ సాంప్రదాయాలకు వ్యతిరేకంగా, జైలు మాన్యువల్‌కు వ్యతిరేకంగా ఆడపడుచుల తాళిబొట్లు తీయడాన్ని మీరు ఏవిధంగా సమర్థించుకుంటారో ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి.

రాష్ట్రంలో విద్యా రంగాన్ని పూర్తిగా దెబ్బతీశారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయవలసినవి సుమారు డెబ్భై వేల వరకు ఉన్నాయి. వీటిని భర్తీ చేయకుండా కాన్సెప్ట్ స్కూల్స్ పెడుతున్నారు.

కాన్సెప్ట్ స్కూలు పెడుతున్నది కోటీశ్వరులకోసం తప్ప ఇంకొకరికోసం కాదు. ఇది ముమ్మాటికీ నిజం. మీరు ఇంకొక పక్కన పెద్దఎత్తున జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించానని, పెద్దఎత్తున పేదల మేలుకోసం చేశామని చెబుతున్నారు. ఎస్ఆర్ఏసీ, ఆర్ఎల్ఈజీపీ, ఈఏఎస్, జేఆర్వై, ఎఫ్ఎఫ్డబ్ల్యూ పథకాలన్నీ కలిపి ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకం అమలుతీరుపై ఇటీవలే సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఆ ఆడిట్ రిపోర్టును ఒకసారి చూడండి, చాలా విషయాలు తెలుస్తాయి. ఉదాహరణకు మూడు జిల్లాలలో ఈ పథకం అమలును చెబుతాను. కడప, మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాల్లో చాలా అవినీతి జరిగింది. ఆరోజు పనికి ఆహార పథకంలో అవకతవకలు జరిగాయని చెప్పిన పెద్ద మనుషులు ముఖ్యమంత్రిగారి సొంత నియోజకవర్గంలోని వేంపల్లె మండలంలో పరిస్థితి చూడండి.

వేంపల్లి ముఖ్యమంత్రి గారి మండలం. ఇక్కడ ఓల్డ్ సర్పంచ్ రవిశంకర్ రెడ్డి, present Surpanch paleti Reddy have got the soil transported by tractors to their lands and have withdrawn Rs.1,14,564/- డ్రా చేస్తే దిక్కులేదు. ఇదే కాదు, అన్ని జిల్లాలలో ఇదే మాదిరిగా ఉన్నాయి. నేను ఉదాహరణలు మాత్రం కోట్ చేస్తున్నాను, మొత్తం కోట్ చేయలేను కాబట్టి. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ. 13,064/- EGS కింద డ్రా చేసి మొత్తం భోంచేసే పరిస్థితి వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆత్మకూర్ మండలంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగితే రూ. 13,000/- ఒకటి, రు. 65,000/- కింద డ్రా చేసి నలుగురు ఫ్యామిలీ మెంబర్లు మొత్తం భోంచేసే పరిస్థితికి వచ్చారు. ఇంకొక ప్రక్క ఇదే మండలంలో BPM రూ. 18,650/- కలెక్ట్ చేసి 373 వేజ్ సీకర్స్ కింద రూ. 50/- లంచం తీసుకొని మొత్తం కొట్టేసే పరిస్థితి వచ్చింది. ఇది కాకుండా అనంతపూర్ వజ్రకరూర్‌లో మొత్తం కలిపి రూ. 25,000/- డ్రా చేసి అక్కడ ఉండే బయ్యపరెడ్డి మొత్తం డ్రా చేసే పరిస్థితికి వచ్చారు. అదే మాదిరిగా ఇంకొక గ్రామంలో రూ. 31,000/- డ్రా చేసి అది కూడా తినే పరిస్థితి వచ్చింది. నేను చెప్పడం కాదు, ఉపాధికి చెదలు, గుర్నాథ్ గుర్రు, చిన్నారెడ్డి చిర్రు ఈ విధంగా చూస్తే ఉపాధి హామీ పథకం National Emaployment Guaratee Scheme పూర్తిగా కాంగ్రెస్ కార్యకర్తల పరమైంది. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఏ గ్రామంలోనైనా సరే బాగా జరిగి ఉంటే నేను ఎలాంటి ఛాలెంజ్ కైనా సిద్ధంగా ఉన్నాను.

మీ కాంగ్రెస్ కార్యకర్తలు పందికొక్కులుగా తయారయ్యి మొత్తం భోంచేసే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం. మీరంతా ఆనాడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేశారని చెప్పారు. ఈరోజు మీరు ఏమి సమాధానం చెబుతారో చెప్పండి.

మీ కాంగ్రెస్ కార్యకర్తలు పందికొక్కులుగా తయారయ్యి మొత్తం భోంచేసే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం. మీరంతా ఆనాడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేశారని చెప్పారు. నేను ఈరోజు మిమ్మల్ని అడుగుతున్నాను. మీరు ఏమి సమాధానం చెబుతారో చెప్పండి. ఏ గ్రామానికి పోదామో రండి, నిరూపించే శక్తి మాకుంది. తప్పకుండా ఇది అవినీతికి ఆలవాలమైంది. చాలా దారుణంగా జరుగుతున్నాయి. దీన్ని ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని నేను మీకు తెలియచేస్తున్నాను.

ఇంకో విషయం రాజీవ్ ఆరోగ్యశ్రీ. రోశయ్య గారూ, ఇలాంటి వండర్స్ ప్రపంచంలో ఎక్కడా జరగవు. మీరు, మీ ముఖ్యమంత్రి గారు ఒక్కసారి వినండి ఇంక రాబోయే ఆరోపణలన్నీ నేను చెప్పే ఆరోపణలు కాదు. ఎవిడెన్స్‌తో సహా చెబుతున్నాను. డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఇస్తున్నాను. వట్టి, వట్టి మాటలు చెబుతున్నానని మీరు అడిగారు. నేను మాట్లాడిన ప్రతి ఒక్క మాట కూడా వట్టివట్టి మాటలు కాదు. డాక్యుమెంటరీ ఎవిడెన్స్ తీసుకొనే మాట్లాడుతున్నాను. ఇప్పుడు ఒక ఉదాహరణ రాజీవ్ ఆరోగ్యశ్రీ గురించి చెబుతాను.

అధ్యక్షా, ఇది హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్. 01.04.2007లో ప్రారంభించారు. మూడు జిల్లాలలో ఫేజ్-1 కింద అనంతపూర్, శ్రీకాకుళం, మహబూబ్‌నగర్ మూడు జిల్లాలలో ప్రారంభించారు. అది కూడా 01.04.2007 నుంచి 31.03.2008 వరకు అమలులో ఉంటుంది. దీని కోసం టెండర్లు పిలిస్తే **ICICI** వచ్చింది. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ వచ్చింది, నేషనల్ ఇన్సూరెన్స్ వచ్చింది, ఓరియంటల్ ఇన్సూరెన్స్ వచ్చింది. న్యూ ఇండియా మరియు స్టాక్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు వచ్చాయి. మొత్తం మూడు ప్రైవేట్ కంపెనీలు వచ్చాయి, మూడు పబ్లిక్ సెక్టార్ కంపెనీలు వచ్చాయి. మీరు ఎవరికి ఇచ్చారంటే స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌కి ఇచ్చారు. ఈ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏమి చేశారంటే 2006-07, 2007-08 మీరు వాళ్లకు ఆపద్బంధు అప్పజెప్పారు గతంలో యునైటెడ్ ఇన్సూరెన్స్ చేస్తూ ఉంటే, అది తీసి వీరికి అప్పజెప్పారు. అది కూడా 2006-07లో రూ.10 కోట్లు, 2007-08లో రూ.13 కోట్లు ఇచ్చారు. ఈ కంపెనీ ఆదాయం చూస్తే ఎంత సిల్లీనో మీరొకసారి ఆలోచించాలి. అధ్యక్షా.

17.06.2005లో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా వీళ్లు రిజిస్టర్ చేశారు. మళ్లీ వినండి రోశయ్య గారూ 17.06.2005లో ప్రైవేట్ కంపెనీగా రిజిస్టర్ చేశారు. ముఖ్యమంత్రి గారూ మీరూ వినండి స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీకి **IRDA** ఎప్పుడు ఇచ్చారంటే 16.03.2006లో ఇచ్చారు. 2005-06లో వారి తలసరి ఆదాయం, లాభాలు ఎంత అంటే రూ.12,617/- మరలా రిపీట్ చేస్తున్నాను రూ.12,617/- 2005-06లో వారి ఆదాయం. 2006-07లో రూ.38,520/- అలాంటి కంపెనీకి మీరు ఫస్ట్ ఫేజ్‌కి ఇచ్చారు. ఫస్ట్ ఫేజ్ క్రింద వాళ్లకు ఇస్తే మొత్తం రూ.74 కోట్లు రావాలి. రూ.74 కోట్లకు గానూ వాళ్లు క్లెయిమ్ చేసింది రూ.51 కోట్లు. రూ.23 కోట్లు మీరు క్లెయిమ్ కూడా చేసుకోలేకపోయారు. ఒక ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ఎవరైతే ఉన్నారో మీ మనిషికి అంటే ఏజెంట్ ఎవరైతే ఉన్నారో ఆ ఏజెంట్‌కు ఇవ్వాలని ఈరోజు ఆరోగ్యశ్రీ తెచ్చారు తప్ప, రాష్ట్ర ప్రజానీకానికి మంచి చేయాలని మీరు ఆరోగ్యశ్రీ తేలేదని నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నాను.

నేను అడుగుతున్నాను, ఇలాంటి ఇన్సూరెన్స్ కంపెనీలు చాలా ఉన్నాయి వాటికి ఇవ్వకుండా పనికిమాలిన ఇన్సూరెన్స్ కంపెనీకి, దీనికోసం రిజిస్ట్రేషన్ చేసిన కంపెనీకి మీరు ఇన్సూరెన్స్ ఇచ్చారంటే దీనికంటే నీచమైన కార్యక్రమం ఇంకొకటి లేదు. నేను ఆరోపణలు చేయడం కాదు. మొన్న మరలా చాలా జిల్లాలు రెండో విడత క్రిందకు తీసుకున్నారు. 05.12.2007 నుంచి 04.12.2008 వరకు. అది కూడా వీళ్లకే ఇచ్చారు. ఈసారి కూడా అన్నీ ప్రైవేట్, పబ్లిక్ లిమిటెడ్

కంపెనీలు పోటీపడ్డాయి. మళ్లీ రూ.118 కోట్లు వారికిచ్చారు. నేను అడిగేది ఏ మాత్రం అనుభవం లేదు, రిజిస్ట్రేషన్ ఉంది, ఇన్సూరెన్స్ ఎప్పుడు తీసుకున్నారో ఉంది. చేతగాని కంపెనీ రూ.35,000/- ఆదాయం వచ్చే కంపెనీకి మీరు రూ.74 కోట్లు రూ.118 కోట్లు అంటే రూ.200 కోట్లు హెల్త్ ఇన్సూరెన్స్ పెట్టి ఆరోగ్యశ్రీ అని మీరు గొప్పలు చెప్పుకుంటూ ఉంటే ఎవరు నమ్ముతారని నేను అడుగుతున్నాను. ఇది దోపిడీకాదా అని మిమ్మల్ని అడుగుతున్నాను. నేనేదో పైపైన మాట్లాడటం లేదు. ఇది రోశయ్య గారు ఆలోచించుకోవాలి. ఇలాంటి ఆరోపణలు చాలా ఉన్నాయి. ఇది క్లియర్‌గా ముఖ్యమంత్రి మనిషికి ఆరోగ్యశ్రీ ఇవ్వాలి కాబట్టి సహాయం చేయాలి కాబట్టి ఈరోజు ఆరోగ్యశ్రీ పెట్టి హెల్త్ ఇన్సూరెన్స్ పేరుతో మీరు దోచిపెట్టే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఇళ్ల పరిస్థితి చూస్తే ఎంత దారుణం. మనం ఎంత డబ్బులు ఇస్తున్నాం? దానితో ఎవరన్నా ఇల్లు కట్టగలుగుతాడా? పేదవాళ్లు ఎవరన్నా ఇల్లు కడుతున్నారా? ఎక్కడా ఇల్లు కట్టే పరిస్థితి లేదు. ఈ ఇండ్లన్నీ తప్పులతడక, నేను ఇక్కడ ఈ సభలోనే ప్రూవ్ చేశాను. వీళ్లు ఏదైతే చెప్పారో ఇవన్నీ కూడా ఎక్కడా కట్టే పరిస్థితి లేదు. ఒకటి మాత్రం చెబుతున్నాను. ఈ కాంగ్రెస్ పార్టీ, వీళ్ల మనుషులు మాత్రం 5 మంది పేరుతో ఒక్కరే ఇల్లు కట్టుకొంటున్నారు. పాత ఇళ్లు సున్నం కొట్టి డబ్బులు తీసుకొంటున్నారు. అదే మాదిరి ఈరోజు ఈ నాయకులు తప్పుడు లెక్కలు చూపించి ముందుకు పోయే పరిస్థితి వచ్చింది తప్ప ఇంకొకటి కాదు. ఫేజ్-1 గానీ, ఫేజ్-2 గానీ, ఫేజ్-3 గానీ అవన్నీ కూడా బూటకాలు, ఎక్కడా లేవు. ఇవన్నీ మేము ప్రూవ్ చేస్తాం. ఈ రోజు మీరు ఆలోచించాలి. రూ.25,000/- ఇస్తున్నారు. అది ఇచ్చినా కూడా ఇల్లు కట్టే పరిస్థితిలో లేరు. మీరిచ్చే డబ్బులు, మీరు చెప్పే టాలీకి ఎక్కడా పొంతన లేదు. సిమెంట్ చూస్తే రూ.85/- నుంచి రూ.225/-కి పెరిగింది. రూ.50,000/- కాదూ, మీరు డ్వాక్రా సంఘాలను ఇమ్మన్నారు. డ్వాక్రా సంఘాలకు ఈ విషయంలో రుణాలు ఇచ్చే వారు లేరు. చాలా మంది తిరస్కరిస్తున్నారు. ఇంకోవైపు మీరు Employment Guarantee Schemeలో రూ.10,000/- ఇమ్మన్నారు. అది సగం తినేసే పరిస్థితికి వచ్చారు. ఇళ్లు శాంక్షన్ చేస్తే మీ కార్యకర్తలు ఇంటికి రూ.8,000/- చొప్పున తీసుకొని మిగిలిన డబ్బులు వాళ్లకు ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం.

అధ్యక్షా, ఈరోజు మీరు ఒక్కసారి ఆలోచిస్తే 2003లో రూ.85/- ఉండే సిమెంట్ రూ.225/- అయింది. స్టీల్ రూ.19,000/- ఉంటే రూ.60,000/- అయింది. ఇసుక టన్ను రూ.1,000/- ఉంటే రూ.6,000/- అయింది. ఇటుక రూ.1,000/- ఉంటే రూ.3,500/- అయింది. కంకర రూ.2,000/- ఉంటే రూ.7,000/- అయింది. గుమ్మాల తలుపులు రూ.2,000/- ఉంటే రూ.4,000/- అయినాయి. మీరు ఇచ్చే రూ.25/- అక్కడ మేస్త్రీలకు, సెంట్రింగ్ సామానుకి కూలీలకు సరిపోతుంది తప్ప ఏ పేదవాడు కూడా ఇల్లు కట్టే పరిస్థితిలో లేరని మీకు తెలియచేస్తున్నాను. ఇది వాస్తవం. మీరు ఇచ్చే సబ్సిడీ చూస్తే రూ.25,000/-లో రూ.7,000/- సబ్సిడీ ఇస్తున్నారు మిగిలింది రుణాలు ఇస్తున్నారు. అందుకనే మేము ఒక మాట చెప్పాం, ఇళ్ల పైన తీసుకొన్న రుణాలన్నీ పూర్తిగా మాఫీ చేయిస్తామని తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. దానికి

ప్రధాన కారణం పేదవారికి అన్యాయం జరుగుతున్నది. ఈ ముఖ్యమంత్రి గానీ, ఈ ప్రభుత్వం గానీ డబ్బులు ఉన్న వాళ్లకు డబ్బులు ఇస్తున్నారు తప్ప పేదవాళ్లను పట్టించుకోవడం లేదు. ఇంకొక వైపు ఈ రోజు రాష్ట్రంలో మద్యం విచ్చలవిడిగా పెరిగిపోయింది. మద్య నిషేధాన్ని దశల వారీగా తీసుకువస్తామని, మీరు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు. ఆ విధంగా నిషేధం పెడతామని చెప్పిన మీరు, ఈరోజు 70,000 బెల్టుషాపులు పనిచేస్తున్నాయి. గతంలో ఆదాయం రూ.3,800 కోట్లు ఉంటే దానిని రూ.12 వేల కోట్లుగా పెంచారు. రెండురూపాయలకు కిలో బియ్యం పథకం మేము అనౌన్స్ చేస్తే అప్పుడు మీరు కూడా ఇస్తామని ముందుకు వచ్చారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వలేదు గానీ ఇమ్మీడియట్‌గా మద్యం రేట్లు విపరీతంగా పెంచారు. రూ.12 వేల కోట్ల రూపాయల విలువజేసే మద్యం రూపంలో పేదవాళ్ల రక్తం తాగుతూ వాళ్లకు రెండువేల కోట్లు, మూడువేల కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం ఇస్తామని చెబుతున్నారు. ఒక పక్క ధరలను పెంచుతున్నారు, మరొక పక్క బెల్టుషాపులను క్లోజ్ చెయ్యమంటే చెయ్యకుండా ముందుకు పోతున్నారు. దీని కంటే నీచమైన కార్యక్రమం ఇంకోటి లేదు. దీనికి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ తరఫున అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టామని మీకు మనవి చేస్తున్నాను.

ముఖ్యమంత్రి అయినప్పటినుంచి రూ.14,960 కోట్ల రూపాయలు వరదల కోసం, కరువు, సునామీ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని సహాయం అడిగితే మీకు వచ్చింది రూ.482 కోట్లు మాత్రమే. తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించమని అడిగితే ఢిల్లీలో మీకు దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. బాబ్లీ ప్రాజెక్టును ఆపించమని రాష్ట్ర ప్రభుత్వం అడిగితే మొత్తం కట్టే పరిస్థితి ఏర్పడింది. ఇంకొకపక్క రైల్వే బడ్జెట్‌లో అన్యాయం. ఐదు బడ్జెట్లలో మన రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగింది. ఇండస్ట్రీస్ అన్నీ తమిళనాడుకు వెళ్లే పరిస్థితి వచ్చింది. మనకు రావలసిన రోడ్డు గ్రాంట్లు అన్నీ తమిళనాడుకు వెళ్లాయి. రాజశేఖరరెడ్డిగారు మీరొక్క విషయం ఆలోచించుకోవాలి. మన రాష్ట్రం నుంచి దోచుకుని డబ్బులను తీసుకువెళ్లి ఢిల్లీలో కప్పం కడుతున్నారు. దీని కోసం మీరొక అడ్వైజర్‌ను పెట్టుకున్నారు. సీఎం ఏజెంట్ ఆయన. బాగా కలెక్షన్ చెయ్యడం, మానిప్యులేట్ చెయ్యడం, డిస్ట్రిబ్యూషన్ చెయ్యడంలో ఆయన ఎక్స్‌పర్ట్. ఇక్కడ దోచుకోవడం ఢిల్లీలో కప్పం కట్టడం. ఈ విషయం నేను కాదు మీ ఎంఎల్ఏలు చెబుతున్నారు. ఇది వరకు ఇదే హౌస్‌లో డిస్కషన్‌కు వచ్చినప్పుడు ఈ విషయం గురించి చాలా స్పష్టంగా చెప్పాము. ఈ రోజు మొత్తం డబ్బులన్నీ కూడా ఇడుపులపాయ మీద ఖర్చు పెడుతున్నారు. ఇడుపులపాయ పైన ఎందుకంత ప్రేమో నాకర్థం కావడం లేదు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి రాగద్వేషాలకతీతంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చెయ్యాలి. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చెయ్యాలి. మన ముఖ్యమంత్రిగారికి ఇడుపులపాయ తప్ప వేరే ధ్యాస లేదు.

ఈరోజు వెనుకబడిన ప్రాంతాలను, అక్కడి ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదు. రూ.8 కోట్ల రూపాయలతో 'ఎకో' ప్రాజెక్టు తలపెట్టారు. రూ.3,500 కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి నీళ్లు అలొకేషన్ లేకపోయినా అక్కడ మాత్రం ప్రాజెక్ట్ చెయ్యాలని తలపెట్టారు. అది కూడా ప్రజలకోసం కాదు, మీ కాంట్రాక్టర్ల కోసం రాయచోటిలో తాగడానికి నీళ్లు లేవు. తాగునీటి సమస్య

అలానే ఉంది. ఒకపక్క రాజంపేట, ఇంకొకపక్క కోడూరు, లక్కిరెడ్డి పల్లి మొత్తం వెనుకబడిన ప్రాంతాలు. వాటి అభివృద్ధికి మీరేమి చేశారు? 20 ఎకరాలలో గోల్ఫ్ కోర్స్ పెట్టారు. మీరు అక్కడికి వెడతారు కాబట్టి మీ విలాసాల కోసం అక్కడ ఆడుకోవడానికి ఈ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా బెంగళూరు నుంచి కడపకు రైల్వే లైన్ వస్తే రూ.550 కోట్లు గ్రాంటు ఇస్తామన్నారు. పులివెందుల కోసం, మీ ఇడుపులపాయ కోసం రూ.550 కోట్లు ఇస్తామంటారు. ఇక్కడున్న ఎంఎల్ఏలనందరినీ అడుగుతున్నాను ఒక్క ఇడుపులపాయ కోసం రూ.800 కోట్లు ఖర్చు పెడితే ఏ ముఖం పెట్టుకొని మీ నియోజకవర్గాలకు పెడతారో ఆలోచించుకోండి.

వీటికి సమాధానం చెప్పవలిసిన అవసరం లేదా అని అడుగుతున్నాను. అధ్యక్షా మీరు కూడా ఒకసారి ఆలోచించండి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంత విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతుంటే, వచ్చిన ప్రతి ఇన్‌స్టిట్యూషన్‌ను అక్కడికే తీసుకువెడుతుంటే ఈ రాష్ట్రంలోని మిగతా వెనుకబడిన ప్రాంతాల పరిస్థితి ఏమిటి? ఈ రోజు రాష్ట్రంలో ప్రాంతీయ విద్వేషాలు వచ్చాయంటే దానికి ప్రధానమైన కారణం ఈ ముఖ్యమంత్రిగారే. నాలుగు కోట్ల రూపాయలతో 21వ దశాబ్దపు గురుకులం పెడతారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ పెడతారు. రాజీవ్ నాలెడ్జ్ వాలీ పెడతారు. పబ్లిక్ స్కూల్ పెడతారు, సైనిక్ స్కూల్ పెడతారు. జేఎన్‌టీయూ తరఫున ఇంజనీరింగ్ కాలేజీ పెడతారు. ప్రతిభా పాఠశాల పెడతారు. ఇంకొక పక్కన చూస్తే అంతర్జాతీయ పశు పరిశోధనా కేంద్రం రూ.386 కోట్లతో పెడతారు. మీ ఇడుపులపాయకు 4 లైన్స్ రోడ్లు, 6 లైన్స్ రోడ్లు ఎక్కడిదండీ ఈ భోగం? అదే పక్కనే ఉన్న లక్కిరెడ్డిపల్లికి ఒక్క రోడ్డు కూడా వెయ్యరు. నిన్ననే మనం చూశాం రఘురాం సిమెంట్ ఫ్యాక్టరీకి రూ.9 కోట్లు ఖర్చు పెట్టి ఒక రోడ్డు వేస్తే దానిని సమర్థించుకుంటారు. డెవలప్ చెయ్యండి. కానీ, మీ ఆస్తుల విలువలను పెంచుకోవడం కోసం డెవలప్ చేస్తే ఈ రాష్ట్ర ప్రజానీకం నోరుమూసుకుని కూర్చునే పరిస్థితిలో లేదు.

ఇది వాస్తవమని మీకు తెలియజేస్తున్నాను. ఇంకొకపక్క సోమశిల నుండి రూ.3,500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకువచ్చింది మీరు పెట్టే ఫ్యాక్టరీల నీళ్ల గురించి. ఇది ఎంత దారుణమో మీరు ఆలోచించండి అధ్యక్షా. 22 ఎకరాలలో శిల్పారామం పెడుతున్నారు. జాతీయ నిర్మాణ అకాడమీకి రూ.10 కోట్లు ఇచ్చారు. టౌన్‌కి వందలకోట్లు మీరు ఇచ్చారు. అది కూడా పనులేమీ జరగడం లేదు. పొల్యూషన్ కంట్రోల్ కోసం రూ.25 కోట్ల రూపాయలు పులివెందులలో ఖర్చు పెట్టారు. విపరీతమైన పొల్యూషన్, నిరంతరం ట్రాఫిక్ జామ్‌లతో సతమతమయ్యే హైదరాబాద్ నుంచి కూడా నిధులను తీసుకుపోయి పులివెందులలో ఇడుపులపాయ గురించి ఖర్చు పెడుతున్నారు. అక్కడైనా ప్రజలకు మంచి జరిగితే మేము సంతోషించేవాళ్లమే. ప్రజలకు మంచి జరగడం లేదు, మీ కాంట్రాక్టర్లకు మంచి జరుగుతోంది. మీ ఆస్తులకు విలువ వస్తోంది. జేఎన్‌టీయూ ద్వారా మీరొక ఇంజనీరింగ్ కాలేజీ ఎక్కడ పెట్టారండీ ? చుట్టుపక్కల మీ భూములున్న చోట పెట్టారు. మీ భూములకు విలువలు పెంచుకోవడం కోసం మీరు ఇంజనీరింగ్ కాలేజీ పెట్టారు తప్ప ఇంకోటి కాదు. మేము అభివృద్ధిని ఎప్పుడూ అడ్డుకోము.

అభివృద్ధికి సహకరిస్తాము. కానీ బరితెగించి ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఒక్క ఇడుపులపాయే ధ్యేయంగా కేటాయిస్తే మేము దానిని పూర్తిగా వ్యతిరేకిస్తాము.

అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ప్రాంతీయ విద్వేషాలు వచ్చాయి. దానికి కారణం మీరు. ఎన్‌టీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాయలసీమ యాజిటేషన్ చేసింది మీరు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీ ఎంఎల్ఏలకు చెప్పి తెలంగాణ ఆందోళన ప్రారంభించింది మీరు. ఈ రోజు సమైక్య ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడుతున్నారు. నాకు అబ్జెక్షన్ లేదు. ఈ రోజు మీరొక్కసారి ఆలోచిస్తే రూ.8 వేల కోట్ల రూపాయలు దగ్గర దగ్గర మీ నియోజకవర్గంలోనో లేదా పక్కన పెట్టి మొత్తం అధికారాన్ని దుర్వినియోగం చేసి ఈ డబ్బులను మిస్ యూజ్ చేస్తుంటే వేరే వాళ్లకు బాధ కలగదా అని అడుగుతున్నాను. వెనుకబడిన నియోజకవర్గాలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. అలాంటి నియోజకవర్గాలకు మనం ఏం సమాధానం చెబుతాము? అందుకని ఇలాంటి పనికిమాలిన పనులు చేసి ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నందుకు ఈ రోజు మేము అవిశ్వాస తీర్మానం విధిలేని పరిస్థితులలో ప్రవేశపెడుతున్నామని తెలియజేస్తున్నాను.

ఇంకొక పక్క కళ్లు తిరిగిపోయే ప్రచారం ఎక్కడ చూసినా పేపర్‌లో ఆయన గురించే హెడ్‌లైన్స్ ఉండాలి. అన్ని పేపర్లలో ఆయనే ఉండాలి. టి.వి.లలో ఆయనే ఉండాలి. ఇంటికొక స్టూడియో కట్టించారు. 147 స్వరాజ్ మజ్‌దాలను రాష్ట్రమంతటా తిప్పుతున్నారు. 100 కోట్ల రూపాయలు ఆదా అవుతోందని రోశయ్యగారు మాట్లాడారు. కానీ వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి. ఇది వాస్తవం. ప్రతి సంవత్సరం సుమారు వెయ్యి కోట్లు మీ ప్రచారానికి ఖర్చు పెడుతున్నారు. ప్రచార ఆర్భాటం తప్ప అక్కడ జరిగింది ఏమీ లేదు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. రేపు ప్రజలు దీనిని క్షమించే పరిస్థితిలో ఉండరు. ఇంతటి పనులు మీరు చేశారు. నేను ముఖ్యమంత్రిగారిని తమద్వారా కోరేదేమంటే, ప్రభుత్వం ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. మా ప్రభుత్వం పోయిన తరువాత 19, 20 ఎంక్వయిరీలు వేశారు. ఒక ఎంక్వయిరీలో క్యాబినెట్ సబ్ కమిటీ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ మీద వేశారు. అలాట్‌మెంట్ ఆఫ్ ల్యాండ్స్ ఎట్ సిటీ సరౌండింగ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ మీద అన్నింటి మీద వేశారు. అన్నీ అయ్యాయి. ముఖ్యమంత్రికి డబ్బులు వచ్చాయి. అంతా నెగోషియేట్ చేసుకున్నారు. సెటిల్‌మెంట్ అయింది. వారి అడ్వైజర్ బ్రహ్మాండంగా నెగోషియేట్ చేశారు. కొన్ని చోట్ల పార్ట్‌నర్‌షిప్ అడిగారు. కొన్ని దగ్గర డబ్బులు తీసుకున్నారు. అవన్నీ బ్రహ్మాండమయిన ప్రాజెక్ట్స్ అని సర్టిఫై చేసే పరిస్థితి వచ్చింది. అన్ని ప్రాజెక్టులు పెడితే ఒక ప్రాజెక్ట్ ఇవన్నీ చేసిన తరువాత ఏ ఉద్దేశ్యంతో రివ్యూ చేశారు? తరువాత ఏ నిర్ణయం తీసుకున్నారో కనీసం ఈ హౌస్‌కి చెప్పలేదు. వారు డబ్బులు ఇస్తూ ఉంటే అవన్నీ క్లోజ్ అవుతున్నాయి.

ఆ రోజు మేము ప్రారంభించిన ప్రాజెక్టులు తప్ప చివరకు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 5,000 ఎకరాలు మేము అక్వైర్ చేశాము. ఎన్‌టీఆర్ పేరు డొమెస్టిక్ టర్మినల్‌కి ఉండేది. ఇంటర్నేషనల్ టెర్మినల్‌కి రాజీవ్ గాంధీ పేరు ఉండింది. మేము ఎప్పుడూ మార్చలేదు. మార్చాలని ఎప్పుడూ ఆలోచించలేదు. ఆ విధంగా 5,000 ఎకరాలు అక్వైర్ చేసి 32 మీటింగ్స్

ప్రధానమంత్రిగారితో పెట్టడం జరిగింది. దేశంలో ప్రప్రథమంగా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ తెలుగుదేశం పార్టీ తీసుకువస్తే, చేస్తే అక్కడ ఎటువంటి గొడవ లేకుండా, దేవేందర్ గౌడ్‌గారి నాయకత్వంలో ఆ రోజు ల్యాండ్ అక్వైర్ చేస్తే, ఈ రోజు ఎన్.టి.రామారావుగారి పేరు మార్చి, రాజీవ్ గాంధీ పేరు పెట్టుకున్నారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ కాంగ్రెస్ నాయకులు చెన్నారెడ్డిగారికి, విజయభాస్కరరెడ్డిగారికి మెమోరియల్స్ కట్టించాము. వెంగళరావు గారి పేరుతో గార్డెన్, బ్రహ్మానందరెడ్డిగారి పేరుతో బ్రహ్మాండంగా పార్క్ పెట్టాము. ఇన్ని పనులు చేశాము. ఇంతా చేస్తే, ఈ రోజు వీరంతా ఎన్‌టిఆర్ పేరు పెడితే ఆ పేరు మార్చే పరిస్థితి వచ్చింది. ఈ రాష్ట్రంలో చాలా మంది నాయకులు వచ్చారు. పోయారు. కానీ శాశ్వతంగా ప్రజల హృదయాలలో ఉండేది ఒక ఎన్.టి.రామారావుగారు తప్ప ఇంకొకరు కాదు.

ఈ రోజు ఎన్.టి.రామారావుగారికి చేసిన అవమానం రాష్ట్ర ప్రజానీకానికి చేసిన అవమానంగా తెలుగు వారు అందరినీ అవమానించారుతప్ప ఇంకొకటి కాదు. ఈ రోజు రాజీవ్ గాంధీ పేరు పెట్టారు. ఇందిరమ్మ పేరు పెట్టారు. ఇవి పెట్టకపోతే మనుగడ ఉండదు అని ఆ పేర్లు పెట్టే పరిస్థితి వచ్చింది తప్ప మరొకటి కాదు. ఈ రోజు, రోశయ్యగారు సమాధానం చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లలో ఎవరికి లాభం వచ్చింది? ఈ ప్రభుత్వం వస్తూనే ఫ్రీ క్వాలిఫికేషన్ పెట్టారు. నేను డాక్యుమెంటరీ ఎవిడెన్స్ చెబుతున్నాను. ఇప్పటికయినా, వినాలి ఎందుకు నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టామో ప్రజలకు తెలియాలి. మొట్టమొదట ఫ్రీ క్వాలిఫికేషన్ తెచ్చారు. దేవాదుల ప్రాజెక్ట్ ఇపిసి ఉంది. దానిని మాడల్‌గా తీసుకున్నామన్నారు. ఇది ఒకసారి చూస్తే, చాలా స్పష్టంగా ఈ ప్రాజెక్ట్‌ని ఆ రోజు 'వాస్కో' ద్వారా ఎస్టిమేట్స్ తయారుచేయడం, టెండర్స్ పిలిచి అవి కూడా గ్లోబల్ టెండర్స్ పిలిచి ఎవరికీ డిస్క్రిషన్ లేకుండా ఆ పనులు ఫైనలైజ్ చేశాము. అదే నమూనా తీసుకొన్నామని వారు మొట్టమొదట 9 మందిని వేస్తే, మరొక 10 మందిని యాడ్ చేసి క్లాస్ 1 కాంట్రాక్టర్ క్రింద వారు క్వాలిఫై చేశారు.

ఏ పనులు వేసినా వీరికి ఇవ్వాలని ఒక నార్మ్ తీసుకువచ్చారు. వారు అంతా ఒక సిండికేట్‌గా ఫార్మ్ అయిన తరువాత వారికి ఏమి వచ్చింది? అప్పటి నుండి 30 నుండి 40 శాతం లెస్ కోట్ చేసి, ఇష్ట ప్రకారంగా రేట్లు తీసుకున్నారు. కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్‌ని పెట్టారు. వారు పీస్ కాంట్రాక్టర్‌ని పెట్టారు. క్రింది వరకూ తీసుకువెళ్లారు. ఎక్సెస్ కోట్ చేశారు. ఇంటర్నల్ బెంచ్ మార్క్ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా జరిగింది. వారు ఏమి చెబితే అది వీరి అధికారులు చేసే పరిస్థితికి వచ్చారు. ఈ రోజు చూస్తే, ఇంతకుముందు ఇంత కాస్ట్ ఎస్కలేషన్ ఉండేది కాదు. దేవాదుల ప్రాజెక్ట్‌లో కాస్ట్ ఎస్కలేషన్ ఉందా అని అడుగుతున్నాను. లేదు, అది వారు చేసిన పని. ఆ రోజు వాటిని టెండర్స్, టింకర్ చేసి మళ్లీ దానిలో సిమెంట్ పెరిగింది, స్టీల్ పెరిగింది, డీజిల్ పెరిగిందని వారికి ఇస్తున్నారు. అది చాలా దారుణమయిన కార్యక్రమం, ఈ రోజు ఎల్లంపల్లి రాత్రికి రాత్రే రూ.1,344 కోట్ల నుండి రూ.1,725 కోట్లకు పెంచారు. 18 రోజులు ఇదే అసెంబ్లీలో చర్చించాము. సీఏజీ కమిటీ రిపోర్ట్ ఇచ్చారు. అనుచితంగా దాచిపెట్టారని అన్నారు. లోకాయుక్త రిపోర్ట్ ఇచ్చారు.

ఇంతవరకూ మోక్షం వచ్చే పరిస్థితి లేదు. నేను ఉదాహరణ ఇస్తాను. ఇక కల్వకుర్తి స్టేజ్-3 లిఫ్ట్ ఇరిగేషన్‌లో చూస్తే, సర్జిఫుల్ కోసం 10 లక్షల క్యూబిక్ మీటర్ ఇష్యూ చేసి 1 క్యూబిక్ మీటర్‌కి రూ.200 నుండి రూ.590కి పెరుగుతుందని అనుకున్నా టోటల్ 10 లక్షలు ఇచ్చారు. అది 3 లక్షల క్యూబిక్ మీటర్‌కి వచ్చింది. రేట్లు పెంచి 1,234 క్యూబిక్ మీటర్స్‌కి ఇచ్చారు. ఇంకొక ప్రక్క 50 అడుగుల దాని మీద 2,000లకు ఇచ్చారు. ఇలా 200 నుండి 500, 1234 నుండి మరొక ప్రక్క 2,000 వరకూ చేశారు. ఎక్కడ ఉందో చెప్పవలసిన అవసరం ఉంది. కాంట్రాక్టర్ ఏది చెబితే ఆ విషయం చేసే పరిస్థితి వచ్చింది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ 3లో ఫార్మ్ 1 నుండి 'డి' 8 వరకూ ఇది కూడా ఐబిఎం వేశారు. ఈ పని అంతా చూస్తే, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా ఎంత కావాలో అంత తీసుకోవచ్చు. వారికి ఇవ్వవలసిన డబ్బులు ఇస్తే, ఏదయినా చేసే పరిస్థితి వచ్చింది. ఈ కాంట్రాక్టర్ అయితే చాలా స్పష్టంగా రూ.43 కోట్లకు కొన్ని పనులు కోట్ చేస్తే డీ 1 నుండి 8 వరకూ మామూలు అయితే పదాలు వ్రాస్తాము. అంకెలు వేస్తారు. ఎప్పటికప్పుడు మార్చుకున్నారు. కానీ హ్యాండ్‌రైటింగ్‌లో తక్కువ వ్రాశారు.

గండికోట టెండర్లో చీఫ్ ఇంజనీర్ ప్రభాకరరెడ్డి, అంచనాలకు మించి ఎస్టిమేట్ వేసి ఇష్టానుసారంగా చేస్తే, దానికి అనుమతి ఇస్తారు. ఆయనను తీసుకువచ్చి మళ్లీ రెండు సంవత్సరాలు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు.

అదే అంకెలో ఎక్కువ వేసే పరిస్థితి వచ్చింది. మామూలుగా అంకెలు తీసుకోకుండా అక్షరాలలో వ్రాసింది తీసుకుంటే, వీరు అంకెలు తీసుకొని రూ.43 కోట్లు అదనంగా ఇచ్చే పరిస్థితి వచ్చింది. మరొక ప్రక్కన కొన్ని పనులు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్టేజ్ 2లో విజిలెన్స్ వారు చాలా స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చారు. అనుభవ సర్టిఫికెట్, ఎన్ఓ సర్టిఫికెట్ లేవని అదే విధంగా ఎస్.ఇ.కి భారీ శిక్ష వేయాలని చాలా స్పష్టంగా ఇచ్చారు. ఆ రిపోర్ట్ ప్రకారంగా, టెక్నికల్ బిడ్ సక్రమంగా లేదని ఫైనాన్షియల్ బిడ్ లోపభూయిష్టంగా ఉందని తిరస్కరించిన టెండర్ ఎస్.ఇ., ఆమోదించారు. ఆయన మీద చర్య తీసుకోవాలని చాలా స్పష్టంగా చేశారు. ఆయన రికమెండ్ చేస్తే ఇదే ఫైల్ మంత్రికి, ముఖ్యమంత్రికి వస్తుంది. అందులో ఏముందో, చదవరు. గుడ్డిగా సంతకాలు పెడతారు. వారికి రావలసిన డబ్బులు వచ్చాయి కాబట్టి వెంటనే పెట్టారు. ఇంకొకటి కాదు. వారు ఒకప్పుడు హరీష్ కుమార్, హీరాలాల్ సమారియా, సతీష్ చంద్రలను వేసి ఇదే హౌస్‌లో చెప్పారు. బ్రహ్మాండమైన టీమ్ అన్నారు. ఒకటి, రెండు సంవత్సరాలలో ఆ టీమ్‌ని మార్చవలసి వచ్చింది. గండికోట టెండర్లో చీఫ్ ఇంజనీర్ ప్రభాకరరెడ్డి అంచనాలకు మించి ఎస్టిమేట్ వేసి ఇష్టానుసారంగా చేస్తే, దానికి అనుమతి ఇస్తారు. ఆయనను తీసుకువచ్చి మళ్లీ రెండు సంవత్సరాలు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. మరొకపక్క ఎస్ఎల్‌బీసీ పనులకు జయప్రకాశ్ అసోసియేట్స్ 30 శాతం బూడిద కలుపుతామని అంటే దానికి, కొంత మంది ఇంజనీర్లు అబ్జెక్షన్ చేస్తే, వారిని ట్రాన్స్‌ఫర్ చేసి వారికి కావలసిన మనుషులను వేయడం జరిగింది. ఇటువంటి తప్పుడు పనులు చేసిన అధికారుల మీద చర్యలు ఉండవు. తప్పుడు పనులు చేయని వారిని మార్చే పరిస్థితి ఉంది. ఈ రోజు మొత్తం కల్వకుర్తికి సంబంధించి మావాళ్లు చాలా సమాచారం పెట్టారు. మామూలుగా ఏ ప్రభుత్వం అయినా, సదరు

సమాచారం వచ్చిన తరువాత చర్య తీసుకోవలసిన అవసరం ఉంది కనీసం చర్య తీసుకోవడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేసే పరిస్థితిలో లేరని నేను చెప్పాను.

ఎల్లంపల్లిలో అవకతవకలు మీరు చూస్తే, కాగ్ రిపోర్టు ప్రకారం 19-1-2005వ సంవత్సరంలో 1,36,000 ఎకరాలకు గాను, రూ.935 కోట్లు. 2005వ సంవత్సరంలో రూ.2,00,000లకు ఇచ్చారు. టెండర్లు 15-3-2005వ సంవత్సరంలో తీసుకున్నారు. IBM చేసింది, 15-3-2005 నుంచి 17-3-2005కు చేశారు. నేను అడుగుతున్నాను, ఇందులో చాలా క్లియర్‌గా ఉన్నాయి. నేను ఏవైతే చెప్పానో, ఆ డాక్యుమెంట్స్ అన్ని ఈ రోజు లోకాయుక్త కన్‌ఫర్మ్ చేసింది. సీఏజీ కన్‌ఫర్మ్ చేసింది. అందరూకూడా కన్‌ఫర్మ్ చేసే పరిస్థితి వచ్చింది. నేను అడుగుతున్నాను, ప్రతిపక్ష పార్టీలకి డాక్యుమెంట్స్ ఇచ్చాం. మీకు ఏ మాత్రం నిజాయితీ ఉన్నా ముఖ్యమంత్రి గారు ఆ రోజు చర్య తీసుకోవాల్సిఉంది. మీరు చర్య తీసుకోలేదు. అదే మాదిరిగా మేమే కాదు. సీఏజీ రిపోర్టు ఇచ్చింది. ఒక సంవత్సరం అయింది. ఇంత వరకు చర్య తీసుకోలేదు. లోకాయుక్త రిపోర్టు ఇస్తే, ఆ రిపోర్టును త్రొక్కి పెట్టడం కోసం కోర్టుకు పంపించి, మీరు అడ్డం పడే పరిస్థితి వచ్చింది. ఇదే కాదు అధ్యక్షా, టెండర్లను పిలిచిన తర్వాత మీ తప్పులు కప్పిపుచ్చుకోవడం కోసం Memo No.5217 Reform 6ను తేది 23-02-2006వ సంవత్సరంలో ఒక మెమో ఇచ్చారు. ఎంత దారుణమైన మెమో అండీ.

ఈ మెమోలో మీరు చెప్పింది, టెక్నికల్ మంజూరు లేకుండా, అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ లేకుండా, అగ్రిమెంట్ ఏమైనా తప్పులు ఉన్నా, బ్యాంకు గ్యారంటీ లేకుండా, ఇతర నిబంధనలన్నింటిని మినహాయింపు చేశారు. ఏ కాంట్రాక్టర్ కూడా మన మీద అభిమానంతోనో, ప్రజల మీద ప్రేమతోనో పనులు చేయరు. లాభాల ఆశతో చేస్తారు. అది మామూలుగా చేసే పని. కనీసం వారికి ఉండే commitment లేకుండా, రాష్ట్రం అంతటా మీరు ప్రజాధనాన్ని మీరు కాపాడ లేకుండా, కొల్లగొట్టే పరిస్థితి వచ్చింది. ఎక్సైజ్ డ్యూటీ మరియు కస్టమ్స్ డ్యూటీని ప్రభుత్వం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి, వారు ఇష్ట ప్రకారం లూటీ చేసే పరిస్థితి వచ్చింది. ఈ రోజు నేను అడుగుతున్నాను. EPC అంటే మొత్తం టర్న్ కీ ఇవ్వాలి. ఆ రోజు ఇదే హౌస్‌లో చెప్పారు. రికార్డులో ఉంది. టర్న్ కీ ఇచ్చామని అన్నారు. టర్న్ కీ ఇచ్చామని ఈ జీఓను వారు తీసుకొని వచ్చి, ఈ రోజు వారికి దోచిపెట్టే పరిస్థితి వస్తా ఉంది. ఈ రోజు స్టీలు, సిమెంట్, డీజిల్ పెరిగింది. దీనికి అనుగుణంగా కొన్ని వేల కోట్ల రూపాయలు వారికి మీరు దోచిపెడుతున్నారు.

ఎందుకు ఈ విధంగా చేస్తున్నారో, మీరు చెప్పాల్సిన అవసరం ఉంది. థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్‌ను పెట్టారు. 50 శాతం ఇస్తున్నారు. రూ.500 కోట్లు ఇస్తున్నారు. ఈ రోజు నేను పోయి చూశాను. పైపు లైనులు పగిలిపోయాయి. కాలువలు తెగిపోయాయి. ఒక విషయం ఈ హౌస్‌లో గుర్తు పెట్టుకోవాలి. సుబ్బిరామి రెడ్డి అనే క్వాలిటీ కంట్రోల్ ఇంజనీరును వేస్తే, రాష్ట్రం మొత్తం అన్ని ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో క్వాలిటీ కంట్రోల్‌ను చూశారు. ఈ రోజు మీరు ఇన్ని డబ్బులు ఖర్చు పెట్టినా, ఏమి చేయలేకపోతున్నారు. ఈపీసీ లోపభూయిష్టం, భూగర్భంలో ఏమి ఉందో చూడకుండా, కాంట్రాక్టర్ ఏమి రిపోర్టు ఇస్తే, దానికి డబ్బులు ఇచ్చే పరిస్థితి వచ్చింది.

నేను కల్వకుర్తికి వెళ్లాను. సాయిల్ చూశాను. 60 శాతం హార్డ్ రాక్ ఉందని అన్నారు. 60 శాతం హార్డ్ రాక్ మీరు చూస్తే, 150 రూపాయలు చెల్లిస్తున్నారు. మామూలుగా 30 రూపాయలు చెల్లించాలి. నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. మీరు నాతో రండి, నేను చెప్పినట్లు కల్వకుర్తికి పోదాం. ఇప్పుడే వెళ్లదాం. మధ్యాహ్నం హౌస్ అయిపోయిన తర్వాత కల్వకుర్తికి పోదాం. నేను చూపిస్తాను, కల్వకుర్తిలో మీరు చెప్పిన ప్రకారం అక్కడ ఉంటే, నేను అవిశ్వాస తీర్మానాన్ని కూడా విత్‌డ్రా చేసుకుంటానని, మీకు తెలియజేసుకుంటున్నాను. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్నోసార్లు చెప్పాము. మీకు కాంట్రాక్టర్లపై ప్రేమ ఉంది. రాష్ట్ర ప్రజల మీద ప్రేమ లేదు. ఒక కాంట్రాక్టర్‌కి 459 కోట్ల రూపాయలు దోచి పెట్టడానికి ఉండే శ్రద్ధ, హాస్టల్ విద్యార్థులు దుప్పట్లు లేకుండా, తిండి లేకుండా 250 మంది విద్యార్థులు చనిపోయారంటే, వారి మీద మీకు లేదని కూడా నేను తెలియజేసుకుంటున్నాను.

ఆ విధంగా రాష్ట్రాన్ని దోచి పెట్టే పరిస్థితి వచ్చింది. ఇంకొక్క ప్రక్క యస్ఆర్యస్పీ ఎంత దారుణం అధ్యక్షా, క్యాటగిరీ 2లో పిలిచారు. 521 కోట్ల రూపాయల పనులు, రూ.349 కోట్లకే వచ్చాయి. వీళ్లకు ఒక కమిట్‌మెంట్ ఉంది. క్యాటగిరీ 1 కే ఆ పనులు ఇవ్వాలి. అప్పుడు టెండర్లను క్యాన్సిల్ చేసి, మరల వారికి అప్పజెప్పడం కోసం, మరల వారి కోసం టెండర్లను పిలిచారు. అది 627 కోట్ల రూపాయలకు పోయింది. అంటే రూ.349 కోట్లతో అయ్యే పని, మొత్తం 627 కోట్లు ఇచ్చి ఒక పనిలో రూ.270 కోట్లు ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఇది ఎక్కడి న్యాయం? ఇది ఆలోచించాలి. ఈ రోజు రాష్ట్రంలో ఎవరు పంపుల తయారీదారులు లేనట్లు, మొత్తం కిర్లోస్కర్‌కే అప్పజెప్పారు. ఏ పని వచ్చినా కిర్లోస్కర్ పంపునే వాడాలి. కిర్లోస్కర్ పంపు వాడాలంటే ఆయనకు కావలసిన 10 శాతం లంచం తీసుకొని, వీరు చెప్పిన కాంట్రాక్టరుకు అగ్రిమెంట్ చేసుకుంటాడు. కాంట్రాక్టర్లందరూ ముఖ్యమంత్రి గారు మీ పేషీ నుంచే మీరు మానిటరింగ్ చేస్తున్నారు. పాపం మంత్రికి ఏదో 1 శాతం నుంచి 2 శాతం కావాలి బట్టి, ఆ పర్సెంటేజ్‌కు కక్కుర్తిపడి అన్నింటికి సంతకాలు పెట్టే పరిస్థితి వస్తా ఉంది. ఇది వాస్తవం. ఈ రోజు మీ కాంట్రాక్టర్స్‌గా ఎవరు ఉన్నారంటే గాయత్రి కన్‌స్ట్రక్షన్ ఎవరిదో మీకు తెలుసు.

ఇంతకు ముందు మాట్లాడిన దానికి **continuity**గా, ఏదైతే కేటగిరీ-1 కాంట్రాక్ట్స్ ఉన్నాయో, వాటికి ప్రీ క్వాలిఫికేషన్ పెట్టడం, ఇష్టానుసారంగా ఐబీయం చేయడం, ఎస్కలేషన్ ఇవ్వడం, తప్పులు చేసిన వారిని కనీసం ఖండించకుండా పోవడం, ఈవిధంగా చాలా జరిగాయి. ఒక ఉదాహరణ చెబుతున్నాను. దీపిక అనే ఒక కంపెనీ మీద మా వాళ్లు కంప్లెయింట్ ఇచ్చిన తర్వాత వెరిఫై చేశారు. కల్వకుర్తి లిఫ్ట్-3లో **accorded permission for sub contracting during execution in violation of Clause 1.11.10 and 3.7 of tender document and G.O.Ms.No.94, dated 1-7-2003.** ఈ విధంగా చాలా స్పష్టంగా టెండర్ వయొలేట్ చేశారు. సబ్‌కాంట్రాక్ట్‌కు ఇచ్చారని చాలా స్పష్టంగా ఫిర్యాదు చేసిన తర్వాత కూడా ఇదే కాంట్రాక్టర్‌కు రూ.700 కోట్లు అదనంగా ఇవ్వడానికి ఈరోజు ప్రభుత్వం ఫైలు మూవ్ చేసి అంతా రెడీగా పెట్టారు. ఈ వర్క్ చూసిన వాళ్లందరూ బాధ పడుతున్నారు. ప్రజలు ఎంత బాధ

పడుతున్నారో ఆలోచించాలి. తోటపల్లి ప్రాజెక్టు పనులు జరుగుతుంటే స్పిల్ వే కొట్టుకుపోయింది. వంశధార కాల్వకు గండ్లు పడి రూ.120 కోట్లు రైతులు నష్టపోయారు. జంఝావతి రబ్బరు డ్యామును ముఖ్యమంత్రిగారు ఇనాగ్యురేట్ చేసి హెలికాప్టర్ ఎక్కారు, వెంటనే రబ్బరు డ్యాము కొట్టుకుపోయింది.

విశాఖపట్నం జిల్లాలో తాండవ నదిపై నిర్మిస్తున్న రెండు ఆనకట్టల గోడలన్నీ కూలిపోయాయి. గురు రాఘవేంద్ర ప్రాజెక్టులో రిజర్వాయర్ పది మీటర్ల వరకు గండిపడింది. హంద్రీ-నీవా సుజల స్రవంతిలో చేసిన కాలువలు, వంతెనలకు చాలా చోట్ల బ్రీచెస్ వచ్చిన పరిస్థితి ఉంది. తెలుగుగంగ కాలవ్రై 44 చోట్ల గండ్లుపడ్డాయి. పులిచింతల ప్రాజెక్టులో కాఫర్ డ్యాము కొట్టుకుపోయింది. పెద్ద వాగుపై నిర్మిస్తున్న జగన్నాథపూర్ ప్రాజెక్టు డయాఫ్రం కొట్టుకుపోయింది. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు గండి పడింది. మొన్న ఈ ఫొటోలన్నీ ఎగ్జిబిషన్‌లో మేము పెట్టాం. నేను అడుగుతున్నాను ఈ ప్రభుత్వాన్ని. మీరు ఒరిజినల్‌గా చెప్పింది, మొత్తం రాష్ట్రంలో 26 ప్రాజెక్టులకు రూ.46 వేల కోట్లవుతుందని ముందు చెప్పారు. అయితే 2007 సంవత్సరానికి వచ్చేసరికి రూ.58,325 కోట్లని చెప్పారు. 2008-09కి రూ.95,402 కోట్లని చెబుతున్నారు. ప్రధాన మంత్రికి మీరు చెప్పిన దాని ప్రకారం, ఎస్కలేషన్ క్లాజు అంతా చూస్తే, ఒక లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు అవుతోంది. మళ్లీ కొత్తగా పిలుస్తున్నారు, అది ఇంకా పెరిగే అవకాశం ఉంది. నేను అడుగుతున్నాను, ఇన్ని ఎగ్జాంపుల్స్ ఇచ్చిన తర్వాత, ఇంత దారుణంగా కాంట్రాక్టర్స్ దోచుకుంటుంటే ప్రభుత్వం ఏమి చేస్తోందని అడుగుతున్నాను. మీకు లాలూచీ లేకపోతే ఎందుకు ఇది జరుగుతుందని అడుగుతున్నాను. ఈరోజు మీరు ఒకసారి చూస్తే, ఇది లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు అయినప్పుడు కనీసం 40 నుంచి 50 శాతం అందులో ఎక్సెస్ కోట్ చేశారనే విషయం చాలా స్పష్టంగా అర్థమవుతోంది. అంటే రూ.60 వేల కోట్లనుంచి రూ.70 వేల కోట్లను అదనంగా మీరు కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారు. ఇది వాస్తవం.

ఇప్పుడు ఇంత మంది బాధపడుతున్నారు. ప్రజలు ఎంత బాధ పడుతున్నారనే విషయాన్ని ఆలోచించాలి. రూ.46వేల కోట్లు ఉన్నది లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు అయింది. నేను ఎవరి పేర్లూ చెప్పలేదు, నియోజకవర్గం పేర్లు చెబితేనే రియాక్ట్ అయ్యారు, పేర్లు చెప్పని వారు కూడా రియాక్ట్ అయ్యారు. గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లుగా వాళ్ల మనస్సులో అవే కనిపిస్తాయి. నేను అడుగుతున్నాను, ఒక జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయండి, లేకపోతే ఒక హౌస్ కమిటీ వేయండి. ఈరోజు ఎవరెవరు కాంట్రాక్టులను సబ్ కాంట్రాక్టులకు ఇచ్చారో, ఏఏ కాంట్రాక్టర్లు కండిషన్‌ను వయొలేట్ చేశారో అవన్నీ కూడా ఎస్టాబ్లిష్ చేయవలసిన అవసరం ఉంది. ధైర్యం ఉంటే ముఖ్యమంత్రిగారూ, ఏఏ కాంట్రాక్టర్లు సబ్ కాంట్రాక్టులకు ఇచ్చారో, ఎవరెవరు రూల్స్ వయొలేట్ చేశారో, అదేవిధంగా మీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులలో ఎవరెవరు బినామీ పేర్లతో ఇందులో ఇన్వాల్వ్ అయ్యారో మేము ఎస్టాబ్లిష్ చేస్తాం, ఒక జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయాలని మేము ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ధైర్యం ఉంటే వేయండి. ప్రాజెక్టులకు రూ.46వేల కోట్లు అవుతుందని చెబితే, ఈనాడు అది లక్షా ముప్పై వేల కోట్లయింది.

ఈవిధంగా ఇష్టానుసారంగా జరుగుతుంటే మేము గమ్మున ఉండాలా? ఈ విషయాన్ని మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఈ పనుల వల్ల రైతులకు ఇంతవరకు లాభం కలుగలేదు. మీ మంత్రులూ, మీ వాళ్లే మాట్లాడారు, ఇది ధనయజ్ఞమని. మీ వాళ్లే చాలా స్పష్టంగా చెప్పే పరిస్థితి వచ్చింది. ఇది జలయజ్ఞం కాదు, ధనయజ్ఞమని. ఇందులో సీఎం గారి వాటా మూడు శాతం అని, ఇంకా చాలా మంది ఇన్వాల్వ్ అయ్యారని, రాష్ట్రం నుంచి 15 శాతం కలెక్ట్ చేసి ఢిల్లీకి పంపుతున్నారని మీ ఎంపీనే చెప్పే పరిస్థితి వచ్చింది. ఇంకొక వైపు మీ ఎమ్మెల్యే ఉప్పునూతల దేవాదులకు పోయినపుడు, అక్కడ లోపాలున్నాయని చెప్పే పరిస్థితి వచ్చింది. చాలా దారుణంగా, నాసిరకంగా పనులు జరుగుతున్నాయి. మొన్న పడిన వర్షాలకు కొట్టుకుపోయిన పరిస్థితి ఉంది. భవిష్యత్తులో ఇంకా చాలా ప్రమాదకరంగా ఉంటుంది. మీరు చేస్తున్న పనుల వల్ల కాంట్రాక్టర్లు బాగు పడ్డారు. నాకు కాంట్రాక్టర్ల మీద కోపం లేదు. కానీ ఏవిధంగా జరిగింది, మీ జలయజ్ఞం ఎవరికి ఉపయోగపడిందో ఐదు ఉదాహరణలు చెబుతున్నాను. 2004, జనవరిలో నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ యొక్క మొత్తం మార్కెట్ కేపిటలైజేషన్ రూ.1,880 కోట్లుంటే, అది ఈరోజు 8,171 కోట్లు అయింది. రోశయ్యగారు వాళ్లను కోటీశ్వరులను చేస్తున్నారు, వేల కోట్లు వస్తోంది, ఒకసారి చూడండి. మైటాస్‌కు అప్పటికి ఏమీ లేదు, ఇప్పటివరకు దాని మార్కెట్ కేపిటలైజేషన్ రూ.5,347 కోట్లు. అలాగే హిందుస్తాన్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్‌కు రూ.2,883 కోట్లుంటే, ఇప్పుడు రూ.6,222 కోట్లు. ఐవీఆర్‌సీఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు లిమిటెడ్‌కు రూ.1,900 కోట్లుంటే, ఈరోజు రూ.7,215 కోట్లుంది.

ఈ నాలుగు కంపెనీలను చూస్తే, సుమారు రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకు వాటి మార్కెట్ కేపిటలైజేషన్ పెరిగింది. మీరు అర్థం చేసుకోవాలి. మీరు పెట్టిన సిద్ధాంతాలు, పాలసీల వల్ల నీళ్లు పూర్తిగా పనులు చేయకుండా సబ్‌కాంట్రాక్టర్లను పెట్టారు, సబ్‌కాంట్రాక్టర్లు మళ్లీ సబ్ కాంట్రాక్టర్లను పెట్టుకుని, ఈరోజు సీఎం పేషీని ఆసరాగా పెట్టుకుని మొత్తం కాంట్రాక్టర్లే డిసైడ్ చేసే పరిస్థితికి వచ్చింది. ఇది నేను చెప్పడం కాదు, ఈరోజు సీఏజీ చెప్పింది. విజిలెన్స్ చెప్పింది, సాక్ష్యాధారాలతో చెప్పాం. కాంట్రాక్టర్లు బాగు పడ్డారు, రాష్ట్రం నష్టపోయింది. ప్రజలపై ట్యాక్సులు పడ్డాయి, ఇవన్నీ వాస్తవాలని తెలియజేసుకుంటున్నాను. మరొకసారి డిమాండ్ చేస్తున్నాం, జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయండి, సిట్టింగ్ జడ్జితో ఎంక్వైరీ చేయించండి, ప్రూవ్ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం ఈరోజు ల్యాండ్స్ విషయం దారుణంగా ఉంది.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం ల్యాండ్స్ విషయంలో ఎంత ఇదిగా తయారయ్యిందో చెబుతాను. పేదవాళ్ల ల్యాండ్స్‌ను ఇష్టానుసారం పెద్ద వాళ్లకు ధారాదత్తం చేస్తున్నారు. కొన్ని భూములను ఆవిధంగా అలాట్ చెయ్యడం జరిగింది. కొన్ని భూములను కబ్జా చేశారు. హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతిలలో అన్ని భూములు అన్యాక్రాంతం అయ్యాయి. ఎండోమెంట్ ల్యాండ్స్, వక్ఫ్ ప్రాపర్టీస్, చర్చి ప్రాపర్టీలు పూర్తిగా పోయే పరిస్థితి ఉంది. ఈ భూములనేవి రాష్ట్రం యొక్క సంపద. ఇది ప్రజలకు చెందవలసిన సంపద. అలాంటి భూములను ఇష్టానుసారం దోచిపెడుతున్నారు. ఇటీవల జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గారు చాలా స్పష్టంగా మాట్లాడారు. " సమాజ

విస్తృత ప్రయోజనాల కోసం, రాజ్యానికి చెందిన ఆస్తులను కాపాడడానికి ప్రభుత్వం ట్రస్టీగా వ్యవహరిస్తుంది, రాజ్యాంగ లక్ష్యాలను సాధించడంలో న్యాయవాదుల పాత్ర, బాధ్యత గురించి మాట్లాడేటప్పుడు, ఏవైతే భూములు ప్రభుత్వం ఇచ్చిందో.... దేశంలో అంతరాలు పెరుగుతున్నాయి, ఈ విధంగా ల్యాండ్స్ ఇస్తున్నారు, ఇది పూర్తిగా రాజ్యాంగ ఉల్లంఘన " అని వారు చాలా స్పష్టంగా చెప్పారు. భూములన్నీ ఎవరికీ ఇచ్చారు? ఎంత దారుణంగా ఇచ్చారో!

అధ్యక్షా, మొత్తం 154 కంపెనీలకు 60,291 ఎకరాల భూమిని ఇచ్చారు. ఈ భూముల విలువ 81,326 కోట్ల రూపాయలు. వాళ్లకు అనుచితంగా ఈ భూములను ఇచ్చారు. నేను డేటా అంతా కలెక్ట్ చేశాను. ఆ కంపెనీ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీనా, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీనా, వాళ్ల అనుభవం ఏమిటి, ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేస్తున్నారా అనే విషయాలు కలెక్ట్ చేశాను. కొన్ని విషయాలను చూసి షాక్ తిన్నాను. మంత్రులు చెప్పాలి. బ్రాహ్మణి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ 12.8.1999న రిజిస్టర్ అయ్యింది. ఆ రోజు ఆ కంపెనీ వారు ఆథరైజ్డ్ క్యాపిటల్ 5 లక్షల రూపాయలు పెట్టారు. 28.2.2002 నాడు ఈ కంపెనీ ఆథరైజ్డ్ క్యాపిటల్‌ని పెంచారు. పెయిడ్ అప్ క్యాపిటల్ లక్ష రూపాయలు. 2005-06 ఆర్థిక సంవత్సరం లాభం 22 వేల రూపాయలు. 2006-07లో ఈ కంపెనీకి 25 లక్షల రూపాయలు లాభం వచ్చింది. అలాంటి ఆర్థిక స్తోమత లేని కంపెనీకి, ఆషామాషీగా తీసుకున్న కంపెనీకి 250 ఎకరాలు ఎస్.ఇ.జెడ్ కోసం ఇచ్చారు.

నా దగ్గర అన్ని డీటెయిల్స్ ఉన్నాయి. కంపెనీ ఎప్పుడు వచ్చింది, వాళ్ల ఆర్థిక సామర్థ్యం ఏమిటి, వాళ్ల ఆథరైజ్డ్ క్యాపిటల్ ఏమిటో అన్నీ చూశాను, సుమారు 250 ఎకరాలు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర, ఎకరానికి సుమారు 10 కోట్ల రూపాయలు వేసుకున్నా 2,500 కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తిని అనామక కంపెనీకి దోచిపెట్టారంటే ఇందులో మీకు వాటా లేదా అని అడుగుతున్నాను. ఇది మీ బినామీ కంపెనీ అవునా కాదా మీరే చెప్పాలి. అధ్యక్షా, థర్మల్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. ఈ కంపెనీ 8.1.2008లో హైదరాబాద్‌లో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా రిజిస్టర్ అయ్యింది. ఈ కంపెనీ వారు అయిదు కోట్లరూపాయల ఆథరైజ్డ్ క్యాపిటల్, అయిదు లక్షల రూపాయల పెయిడ్ అప్ క్యాపిటల్‌ని పెట్టారు. ఈ కంపెనీకి 1,200 ఎకరాల భూమిని ఇచ్చారు. కనీసం 250 కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తిని వీళ్లకు అప్పజెప్పారు. 20వ తేదీ అంటే, మంగళవారం నాడు రిజిస్టర్డ్ కంపెనీగా సర్టిఫికెట్ పొందారు. ప్రాథమిక సమాచారం చూడకుండా ఇచ్చారు. కేంద్రమంత్రికి సంబంధించిన కంపెనీ కాబట్టి 1,200 ఎకరాలు థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఇచ్చారు. మచిలీపట్నం దగ్గర వీరికి భూమిని ఇప్పించారు. ఇది అధికార దుర్వినియోగం కాదా? ఏవిధంగా వీరికి ఇప్పించారని అడుగుతున్నాను. ఎంత దారుణంగా ఇచ్చారో? యునైటెడ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ 2.4.1993లో ఢిల్లీలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా రిజిస్టర్ అయ్యింది.

ఈ కంపెనీ వారు పది లక్షల రూపాయలు ఆథరైజ్డ్ క్యాపిటల్‌గా పే చేశారు. 200 రూపాయలు పెయిడ్ ఆఫ్ క్యాపిటల్‌ను పే చేశారు. విశాఖపట్నంలో 1,750 ఎకరాల భూమిని వీరికి ఇచ్చారు. ఎకరం 20 లక్షల రూపాయల చొప్పున ఇచ్చారు. మాములుగా మూడు కోట్ల

రూపాయలుంటుంది. ఆ విధంగా చూస్తే అయిదు వేల కోట్ల రూపాయల విలువ గల ఆస్తిని యునైటెడ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఇచ్చారు. ఢిల్లీలో మీ కాంగ్రెస్ నాయకులు చెప్పారనే ఉద్దేశ్యంతో పూర్తిగా ఈ భూమిని వారికి దోచిపెట్టారు. హిందూ ప్రాజెక్ట్ లిమిటెడ్ 7.12.2007లో రిజిస్టర్ అయ్యింది. 5 లక్షల రూపాయలు ఆథరైజ్డ్ క్యాపిటల్, అయిదు లక్షల రూపాయల పెయిడ్ అప్ క్యాపిటల్ పే చేశారు. వీళ్లకు 350 ఎకరాల భూమినిచ్చారు. నేను వెళ్లి చూశాను. రోశయ్య గారూ! మీరేమో డబ్బులు లేవని అంటారు. కూకట్‌పల్లిలో హౌసింగ్ బోర్డ్ ల్యాండ్ ఎకరం, కోటీ యాభై లక్షల రూపాయలకు ఇచ్చారు. పక్క స్థలాలను ఆక్షన్ వేశారు, 22 కోట్ల యాభై లక్షల రూపాయలకు ఇచ్చారు. వాళ్లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ కడుతున్నారు, రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నారు. వీళ్లు రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నారు. ఒక కంపెనీకి సుమారు అయిదు వేల కోట్లరూపాయల విలువ చేసే ఆస్తులను మీరు అప్పజెప్పడం జరిగింది. ప్రజల సంపదను కాపాడాలనుకున్నప్పుడు మీరు ఏ విధంగా వారికి ఇచ్చారో చెప్పవలసిన అవసరం ఉంది. వాళ్లు ఒక్క పైసా ఇన్వెస్ట్‌మెంట్ పెట్టకుండా, బ్యాంకుల నుండి డబ్బు తీసుకున్నారు. వాళ్ల షేర్ వ్యాల్యూ 1,200 రూపాయలకు పెరిగింది. అది కూడా **not fixed company.**

ఈరోజు 2,100 రూపాయలకు షేర్ అమ్ముకున్నారు. మీరిచ్చిన భూములతో కోటీశ్వరులు కావాలనుకుంటున్నారు. మార్కెట్ క్యాపిటలైజేషన్ చూస్తే, రాబోయే రోజులలో 15 వేల కోట్ల రూపాయలు అవుతుంది. 154 కంపెనీలు ఇదే పంథాలో ఉన్నాయి. మీరు ఈ కంపెనీలకు ఏ విధంగా ఇచ్చారో, ఎందుకు ఇచ్చారో చెప్పవలసిన అవసరం ఉంది. ఇంకొక పక్క **SEZs. 68 SEZ**లకు పదిహేను వేల ఎకరాల భూమిని ఇచ్చారు. 25 వేల కోట్ల రూపాయలు అదనంగా ఇచ్చారు. ఒక పక్క 85 కోట్ల రూపాయలు 144 కంపెనీలకు ఇచ్చారు., ఈ కంపెనీలకు 25 వేల కోట్ల రూపాయలు ఇచ్చారు. ఇప్పుడు ఇంకా బాగా పెరిగింది. ఎస్.ఇ.జెడ్‌ల చుట్టుపక్కల ఇంకా వ్యాల్యూ పెరిగి, ఈ ప్రాపర్టీలకు బాగా వ్యాల్యూ వచ్చింది. రాష్ట్రంలో మొత్తం 48 కాన్సెప్ట్ స్కూల్స్ పెట్టారు. వీటికి 650 ఎకరాల భూమిని ఇచ్చారు. రెండు వందల కోట్ల రూపాయల ఆస్తిని వీళ్లకు అప్పజెప్పడం జరిగింది. హైదరాబాద్‌లో పుప్పాలగూడ కాందిశీకుల భూమి గురించి చెబుతాను. మీరు ఒక మోడ్ ఆఫ్ ఆపరేషన్ నేర్చుకున్నారు. డిస్‌ప్యూట్ ఉన్న భూమికి సంబంధించి ఎవరికైనా పట్టా ఇస్తే, అవసరమైతే కోర్టుకు వెళ్లి, కోర్టు ద్వారా తెచ్చుకోవాలని ఆలోచించారు. ఇదే హౌస్‌లో మనం డిస్కస్ చేశాము. వక్ఫ్ ప్రాపర్టీ విజయవాడలో ఉంది. దానిపైన పోరాటం చేశాము. మీరు క్యాన్సిల్ చేస్తామన్నారు.

ఆ రోజు సీఎం గారి పేషీ ఇన్‌వాల్వ్ అయ్యింది. క్యాన్సిల్ చేసి కోర్టుకు వెళ్లారు. హైకోర్టు ప్రభుత్వానికి ఫేవర్‌గా జడ్జిమెంట్ ఇచ్చింది. డబ్బు కట్టి మిమ్మల్ని తీసుకోమన్నారు. కాని, మీరు మాత్రం తీసుకోకుండా అవతలి వారు సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చేవరకు ఊరికే ఉండి, ఈ రోజు మాట్లాడుతున్నారు. దీనికంటే దారుణమైన కార్యక్రమం ఉందా అని ఆలోచించాలి. పది కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తిని ల్యాంకో కంపెనీకి ఇచ్చారు. ఇక 'కోకాపేట్‌లో భూముల కుంభకోణం'. అది పేద వాళ్లకు చెందవలసిన ఆస్తి. పేద వాళ్ల ఆస్తిని తీసుకొని మీరు ఆక్షన్

పెట్టారు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఒక వ్యాపార సంస్థగా మారింది. పేద వాళ్లకు ఇళ్లు కట్టడంలేదు. ఇంకొక పక్క హౌసింగ్ బోర్డును దుర్వినియోగం చేస్తున్నారు. హౌసింగ్ బోర్డ్ భూములను మీరు అమ్మడానికి లేదు. తరతరాల నుండి ఈ భూములున్నాయి. ఆ రోజు నిజాం అమ్ముకొని ఉంటే, ఈ భూములన్నీ ఉండేవా అని మంత్రులని, ముఖ్యమంత్రిని అడుగుతున్నాను. బ్రిటీష్ వాళ్లు కూడా అమ్మలేదు. ఏ ప్రభుత్వం కూడా ధైర్యం చేసి భూములను ధారాదత్తం చెయ్యలేదని, అమ్మలేదని, ల్యాండ్ గ్రాబింగ్ చెయ్యలేదని తెలియజేస్తున్నాను.

అమీన్‌పూర్‌లో మీ పార్టీ శాసనసభ్యులు 50 ఎకరాలు కబ్జా చేశారు. గురుకుల్ ట్రస్ట్ భూమిని ముఖ్యమంత్రిగారి తమ్ముడు కబ్జాచేసి కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే, ఎందరు విమర్శించినా, ఆక్రోశించినా ఈ ముఖ్యమంత్రిగారు పట్టించుకోలేదు. ఆనాడు దాతలు ఎంతో నమ్మకంతో కొన్ని వందల ఎకరాల భూమిని ట్రస్టు ఏర్పాటు కొరకు అప్పగిస్తే ఆ భూమిని కూడా కబ్జా చేశారు. నగర శివార్లలోని భూములను మీపార్టీవారు ఎక్కడ చూసినా కబ్జా చేస్తున్నారు. పట్టణాల్లో భూ గరిష్ట పరిమితి చట్టానికి తూట్లు పొడిచి పదిహేను వందల రూపాయల లెక్కన వసూలు చేస్తున్నారు. ఫైలు వచ్చిన వెంటనే సంబంధీకులకు ఫోన్‌లు చేసి, పిలిచి, డబ్బులు వసూలు చేస్తున్నారు. అర్బన్ సీలింగ్‌లో పెద్దఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇలా జరగడం చాలా బాధాకరం.

ఔటర్ రింగ్ రోడ్డు గురించి చెప్పాల్సిన అవసరంలేదు. చాలా పెద్ద కుంభకోణం జరిగింది. అలైన్‌మెంట్ మార్చివేశారు. ఎక్కడ చూసినా, ఒకటి, రెండు కాదు, మొత్తం భూకుంభకోణాలు, నాదర్‌గుల్‌లో 800 ఎకరాల ప్రభుత్వ భూమిని బ్యాంకులలో తాకట్టుపెట్టి డబ్బు తీసుకున్నారంటే ఈ ప్రభుత్వం ఎక్కడికి వెళుతుందో నాకు అర్థం కావడంలేదు. తిరుపతిలో హాథీరాంజీ మఠం భూములను కూడా దుర్వినియోగం చేస్తున్నారు. ఎక్కడైనా భూవివాదాలు ఉంటే మీ శాసనసభ్యులు వెళ్లి సెటిల్మెంట్లు చేస్తున్నారు. ఆ విషయాల గురించి, సాక్ష్యాలతో సహా ఎన్నో సార్లు చెప్పాం. కానీ వాటిని ఏమాత్రం ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రిగారు గతంలో అప్పటి ముఖ్యమంత్రికి 15.9.1994న ఒక లేఖ రాశారు. ఎమ్మెల్యేలకు ఇంటి స్థలాలు, వేతనాల పెంపు, కార్లు కొనుక్కోవడానికి రుణాలు, ఇలా రుణాలు మంజూరు చేస్తూ శాసనసభ్యులలో ఉన్న అసమ్మతిని చల్లార్చడానికి ప్రయత్నిస్తున్నారు.

దీనివలన శాసనసభ్యులంటే ప్రజల్లో చులకన ఏర్పడుతుందనే విషయం ఆలోచించారా అని ఆనాటి ముఖ్యమంత్రికి ఒక లేఖ రాశారు. కానీ ముఖ్యమంత్రిగారూ, మీరు ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉండి శాసనసభ్యులు, పార్లమెంటుసభ్యులు 300 మందికి ఇంటి స్థలాలు ఇస్తున్నారు. కానీ హైదరాబాద్‌లో పేదవాడికి ఇంటి స్థలం మంజూరు చేయడంలేదు. కానీ పేదవారికి గతంలో ఇచ్చిన భూములను లాక్కుంటున్నారు. ఢిల్లీకి చెందిన శ్రీ జైరాంరమేష్ గారు మన రాష్ట్రంనుంచి రాజ్యసభకు ఎన్నికైతే ఆయనకు కూడా ఇంటి స్థలం ఇచ్చారు. హైదరాబాద్‌లో ఇంటి స్థలాలున్న ఎంపీలకు, ఎమ్మెల్యేలకు అందరికీ ఇండ్ల స్థలాలిస్తున్నారు. కానీ ఆనాడు మీరు చేసింది ఏమిటి, ఇప్పుడు చేస్తున్నదేమిటి? అప్పుడు మీరు చెప్పిన మాట ఏమైనది? ఇప్పుడు మీరు చేసేదేమిటి? కొన్ని వేల కోట్ల రూపాయల విలువచేసే వేల ఎకరాల పేదల భూమిని, కోటీశ్వరులకు

ఇస్తున్నారు. పరిశ్రమలకు ఎనభై ఆరు వేల కోట్ల రూపాయల విలువచేసే భూమిని ఇచ్చారు. ఎస్ఈజెడ్‌ల కోసం కొన్ని వేల ఎకరాలు కేటాయిస్తున్నారని ఈ మధ్య వార్తాపత్రికల్లో కూడా వస్తున్నది. ఐటీకోసం గతంలో నిర్మించిన భవనాల నుంచి అన్ని కంపెనీలు ఖాళీ చేసి మొత్తం ఈ ఎస్ఈజెడ్‌లకు ఇచ్చే పరిస్థితి వస్తున్నది. ఆ విధంగా వస్తే హైటెక్ సిటీలో మొత్తం జాగా ఖాళీ అయి, కట్టిన నిర్మాణం మొత్తం ఖాళీ అవుతుంది. ఐటీకోసం హైదరాబాద్‌లో ఎస్ఈజడ్ పెట్టలేదు. అయినా ఐటీ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందింది. మీరు కావాలని ఒక పథకం ప్రకారం, కొందరు వ్యక్తులు లాభం పొందడంకోసం కొన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూమిని మీరు అన్యాక్రాంతం చేస్తున్నారు. మొన్న ఈ సభలో కూడా పేదలకు ఇచ్చిన 31,366 ఎకరాల భూముల్ని వెనక్కు తీసుకోవడంకోసం బిల్లు పెట్టారు. పేదవారికి ఒక ఎకరా, అర్ధ ఎకరా భూమి అసైన్ చేసి ఎందుకిచ్చారంటే వారు ఒకవేళ అమ్ముకున్నా, తిరిగి ఆ పేదవానికే ఆ భూమి రావాలని, లేకపోతే తిరిగి ఆ భూమిని ప్రభుత్వం తీసుకొనే విధంగా నిబంధనలతో భూమిని ఇచ్చారు. ఆ లొసుగులను ఆధారం చేసుకొని పేదవారికి అసైన్ చేసిన భూముల్ని మీరు లాక్కుంటున్నారు.

అందుకే 'సర్కారే పెద్ద భూకబ్జాదారు' అని హైకోర్టు జడ్జీలు వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది. చాలా స్పష్టంగా చెప్పాలంటే భూములన్నీ పరాధీనమవుతున్నాయి. ప్రభుత్వమే పెద్ద భూకబ్జాదారుగా వ్యవహరిస్తున్నదని, ప్రభుత్వం చేపట్టే భూ కేటాయింపులన్నీ మేం కూడా గమనిస్తున్నామని హైకోర్టు వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది. దానిపైన ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్యగారు ఈ సభలో దానిపైన చర్చ తీసుకొస్తున్నారు. మీరు చేసిన పనులను ఎవరూ తప్పుపట్టకూడదా? మీకు అసెంబ్లీ అంటే లెక్క లేదు, ప్రతిపక్షాలు అంటే లెక్కలేదు, వార్తాపత్రికలు అంటే లెక్కలేదు, విజిలెన్స్ కమిషన్ అంటే లెక్కలేదు. ఇప్పుడు కోర్టులను కూడా తప్పు పట్టే పరిస్థితికి ఈ ప్రభుత్వం వచ్చిందంటే చాలా బాధాకరం. పేదవారికి ఇచ్చిన భూమిని కూడా తిరిగి తీసుకొనే పరిస్థితి వచ్చింది. హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో గత నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ఒక్క చదరపు గజం భూమిని కూడా పేదలకు ఇవ్వలేదు. ఇది వాస్తవం. పేదలకు భూముల్ని కేటాయించకుండా, మీ ఇష్టప్రకారం చేయడం చాలా దారుణం. అందుకోసమే తెలుగుదేశం పార్టీ మీపైన, మీ మంత్రిమండలిపైన సభలో అవిశ్వాస తీర్మానం పెట్టామని రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. ఇరిగేషన్‌లో అక్రమాలు జరిగాయి, భూములన్నీ అయిపోయాయి. తరువాత ఈ ప్రభుత్వం దృష్టి ఖనిజ సంపదపై పడింది. ఆర్థిక సంస్కరణలు వచ్చిన తరువాత రాష్ట్రంలోని ఖనిజ సంపదకు బాగా విలువ పెరిగింది. దీనికి ఒక ఉదాహరణ చెబుతాను. ఎన్నోసార్లు ఓబుళాపురం మైనింగ్‌కు సంబంధించి ఈ సభలో చర్చించడం జరిగింది.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు సంవత్సరాలనుంచి, వారి మిత్రుడు గాలి జనార్థనరెడ్డిగారికి ఎంత పెద్ద ఎత్తున దోచిపెడుతున్నారంటే, వారు రోజుకు ఇరవై ఐదు వేల మెట్రిక్ టన్నుల ముడి ఇనుప ఖనిజాన్ని వెలికితీస్తున్నారు. నెలకు ఏడు లక్షల డెబ్భై ఐదు వేల మెట్రిక్ టన్నులు, సంవత్సరానికి తొంభై లక్షల మెట్రిక్ టన్నుల లెక్కన మూడు సంవత్సరాలకు రెండు కోట్ల డెబ్భై లక్షల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం వెలికితీస్తున్నారు. నాలుగు సంవత్సరాల

క్రితం ముడి ఇనుప ఖనిజం మెట్రిక్ టన్ను ధర అరవై, డెబ్భై రూపాయలు ఉండగా ఆ తరువాత అయిదు వందల రూపాయలకు పెరిగింది. ఆ తరువాత ప్రపంచవ్యాప్తంగా ముడి ఇనుప ఖనిజం ధర విపరీతంగా పెరిగి, అయిదు వందల రూపాయల నుంచి ప్రస్తుతం మూడు వేల రూపాయలు ఉంది. మెట్రిక్ టన్ను వెలికితీయడానికి సుమారు మూడు వందల రూపాయలు ఖర్చు అవుతుంది. రెండు కోట్ల డెబ్భై లక్షల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం విలువ లెక్క వేస్తే 8,100 కోట్ల రూపాయలు అవుతుంది. అందుకయ్యే ఖర్చు 810 కోట్ల రూపాయలు తీసివేస్తే 7,290 కోట్ల రూపాయలు గాలి జనార్ధనరెడ్డిగారు సంపాదించుకొనే పరిస్థితి వచ్చింది.

అతనికి విధించిన షరతులు చూస్తే సంవత్సరానికి 7.5 లక్షల మెట్రిక్ టన్నులు, మూడు సంవత్సరాలకు 22,50,000 మెట్రిక్ టన్నులు వెలికితీయాలి. ప్రస్తుత ధర ప్రకారం చూసినా ఆ సంస్థకు 665 కోట్ల రూపాయలు వస్తుంది. ఖర్చులు రెండు వందల కోట్ల రూపాయలు పోను ఆ సంస్థకు 468 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. కానీ మీరు తీసుకున్న నిర్ణయంవలన ఆయనకు ఎనిమిది వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ఇది వాస్తవం. ఓబుళాపురం మైనింగ్ విషయంలో మీరు చాలా విషయాలు చెప్పారు.

మీరు ఎంత దారుణంగా వేశారంటే అసలు ఈ భూమిని రామమోహన్‌రెడ్డి అనే వ్యక్తి ఇరవై ఆరు హెక్టార్లు భూమిని 1964లో ప్రభుత్వంనుంచి లీజుకు తీసుకున్నాడు. ఆ లీజు కాలపరిమితి 1984తో పూర్తవుతుంది. తరువాత రెన్యువల్ చేయడంతో కాలపరిమితి 2004వరకు ఉంది. కానీ అతను తాను మైనింగ్ కొరకు పూర్తిగా ఉపయోగించుకోలేకపోయాను పొడిగించమని అతను వస్తే పొడిగించకపోవడంతో అతను కోర్టుకు వెళ్లానాడు. కోర్టు కూడా లీజు కాలపరిమితి 2004 వరకే ఉందని స్పష్టంగా తెలియజేసింది. ప్రభుత్వం లీజు పొడిగించకుండా తీసుకున్న నిర్ణయాన్ని కోర్టు కూడా సమర్థించింది. కానీ మీరు అధికారంలోకి వచ్చిన తరువాత మీరు మొత్తం మార్చివేశారు. కానీ ఇదే సభలో మేం అడిగిన ప్రశ్నకు సమాధానంగా అప్పుడు మేం ఇవ్వకపోయినా, మేం అధికారంలో ఉండగా ఇచ్చామని తప్పుడు సమాచారం సభకు ఇచ్చారు. మేం ఆ లీజును రెన్యువల్ చేయలేదు. ఆ విషయాన్ని నేను చాలా స్పష్టంగా అపుడే చెప్పాను. ఇపుడు కూడా చెబుతున్నాను. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాతనే మీరు ఆ లీజును రెన్యువల్ చేశారు. వ్యక్తిగత ఆస్తులను కంపెనీకి ట్రాన్స్‌ఫర్ చేయాలంటే తెలుగుదేశం పార్టీ చేసిందే తప్ప కొత్తగా ఇచ్చింది లేదు.

కానీ మీరు వచ్చిన తరువాత 25.4.2017వరకు లీజును పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. 1997లో పూర్తి అయిన లీజును 2017వరకు పొడిగించారు. భారత ప్రభుత్వం నుంచి పర్యావరణ అనుమతి ఇవ్వకపోయినా ఆ సంస్థ రెండు సంవత్సరాలనుంచి మైనింగ్ కొనసాగించింది. అయినా మీరు ఏమి చేస్తున్నారు? ఆ రెండు సంవత్సరాలు మీరు ఆయనకు పూర్తిగా సహకరించారనేది వాస్తవం. ఈ విషయానికి వ్యతిరేకంగా మేం గట్టిగా పోరాడాం, చెప్పాం, అయినా కూడా ఈ ప్రభుత్వం లక్ష్యపెట్టలేదు. ఆ సంస్థలకు పూర్తిగా ఇచ్చింది. ఇటీవల కాలంలో ఇంకా అదనపు భూములు వారికిచ్చారు. నోటిఫికేషన్ ద్వారా ఆ సంస్థకు అదనంగా భూమిని కేటాయించడం.

ఎంతో దారుణం. అంతకు మునుపు తపాల తిమ్మప్ప అనే ఆయన ప్రభుత్వం నుంచి 230 ఎకరాలు లీజ్‌కు తీసుకున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత 12.7.2004లో మరల నోటిఫికేషన్ ఇచ్చారు.

ఆ నోటిఫికేషన్ ములపలగుడి అనే గ్రామాన్ని మాత్రమే చూపించి తరువాత కేటాయింపులో మాత్రం సిద్ధాపురం అనే గ్రామాన్ని కూడా కలిపి ఇచ్చారు. నోటిఫికేషన్ చూపించింది ఒకటి, కానీ కేటాయించింది మాత్రం వేరొకటి. ఆ రెండూ కలిసి 18.06.2007న 151 జీవో నంబరు జారీచేశారు. ఆరోజు 18వ తారీఖు ఇస్తే 19వ తారీఖు మైనింగ్ డైరెక్టర్‌కి వెళుతుంది. 19వ తారీఖు అక్కడకి వెళితే నేరుగా అదే రోజు అనంతపూర్‌లో ఉండే అసిస్టెంట్ డైరెక్టర్‌కి ఆ జీఓ వెళుతుంది. జూన్ 21వ తారీఖున డిస్ట్రిక్ట్ కోర్టులో ఇది ఉంది. హియరింగ్ అయ్యేలోపే మొత్తం పరిస్థితి ఆయనకి చెప్పడానికి ఈ ప్రయత్నం అంతా చేశారు. అది కూడా 21వ తారీఖు ముందుగానే నేరుగా ఆయనకు అప్పజెప్పారు. ఆయనకు అప్పజెప్పినా హైకోర్టులో కూడా పెండింగ్‌లో ఉంది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండగా మీరు ఇవ్వడానికి వీలు లేదు. వీలు లేకపోయినా ఇది మీరు ఆయనకు ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ కూడా మీరూ, మీ డైరెక్టర్ రాజగోపాల్ చేశారు.

భారత ప్రభుత్వం నుంచి పర్యావరణ అనుమతి ఇవ్వకపోయినా ఆ సంస్థ రెండు సంవత్సరాలనుంచి మైనింగ్ కొనసాగించింది. అయినా మీరు ఏమి చేస్తున్నారు? ఆ రెండు సంవత్సరాలు మీరు ఆయనకు పూర్తిగా సహకరించారనేది వాస్తవం.

నేను చాలా స్పష్టంగా మిమ్మల్ని కోరేది 253 ఎకరాలు ఒక వ్యక్తికి నోటిఫికేషన్‌లో ఒకటి ఇస్తారు, ఇక్కడ మాత్రం ఇంకొకటి ఇస్తారు. రెండవది ఆగమేఘాలపైన 18వ తారీఖున చెప్పి 19వ తారీఖున ఇచ్చి 21వ తారీఖు లోపలే మొత్తం ఎగ్జిక్యూట్ చేశారు. అక్కడ డైరెక్టర్ చెప్పినా ఎవరు చెప్పినా లెక్క లేకుండా మొత్తం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఎవరికి ఇచ్చారంటే మీకు కావలసిన వ్యక్తికి ఇచ్చారు. కర్ణాటకలో ఫారెస్ట్ డిపార్టుమెంట్ ఈయన పైన కేసు పెట్టారు. ఈయన దొంగతనంగా మొత్తం అక్కడ కొట్టుకొనిపోయారు. మా ఫారెస్ట్ ల్యాండ్లు అన్నీ పోయాయి, ఎన్విరాన్‌మెంట్ కూడా క్లియరెన్స్ లేకుండా చేశారని చాలా స్పష్టంగా చెప్పారు. అక్కడ పోలీస్ కేసు కూడా బుక్ చేశారు. సుంకాలమ్మ దేవాలయం ఉంది. ఆ దేవాలయాన్ని కొట్టేశారని వాళ్లు కంప్లైంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి గారూ నేను అడుగుతున్నాను, ఇంత విలువైన భూమిని మీరు ఒక వ్యక్తికి అప్పజెప్పారు. అది కూడా మీ స్వార్థంతో అప్పజెప్పారు. నా దగ్గర చాలా స్పష్టంగా జీఓలు ఉన్నాయి. నోటిఫికేషన్ ఇవ్వడం గానీ, మీరు ఆర్డర్ ఇవ్వడం గానీ మీ క్రింద వాళ్లు ఎగ్జిక్యూట్ చేయించడం గానీ, మీ పేషీని నేరుగా మానిటర్ చేసి మొత్తం అప్పజెప్పే పరిస్థితి వచ్చింది. ఇది మామూలు ఆస్థి కాదు. రూ.250/-, రూ.300/-ఖర్చు అయితే రూ.3,000/- ఆదాయం ఈరోజు వస్తే అదే మీ మైనింగ్ కార్పోరేషన్ చేసి ఉంటే రూ.2,500/-అదనంగా ఆదాయం వచ్చేది. మీకు రూ.30/- వస్తున్నది. మీరు చెప్పే నెపం మేమందరం కూడా ఇండస్ట్రీ పెడుతున్నాం కాబట్టి ఇదంతా చేస్తున్నాం అని చెప్పారు. మా ఎంపీలు వెళ్లారు, మీరు ఆరోజు

వాళ్లను అనుమతించలేదు. మా ఎంఎల్ఏలు వెళ్లారు, ఆరోజు కూడా మీరు అనుమతించలేదు. All party delegation వెళ్లింది, ఆరోజు కూడా మీరు చూపించలేదు. ఇప్పటికీ కూడా అక్కడ టెంపుల్ లేదని మాట్లాడుతున్నారు. ఎంత దారుణం అంటే, బళ్లారి మొత్తం ఈ విషయంలో పెద్ద మాఫియాగా తయారైంది. మీ మీద కూడా ఈరోజు కర్ణాటక, ఆంధ్ర కాంగ్రెస్ నేతలు అవినీతి సొమ్ము ఇస్తున్నారని పెద్ద యెత్తున ధ్వజమెత్తే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఈ ముఖ్యమంత్రి గారికి డబ్బులంటే ఎంత ప్రియమో ఇదొక ఉదాహరణ మాత్రమే. అక్కడ ఆయనొక బీజేపీ ఎంఎల్సీ, వాళ్ల తమ్ముడు అక్కడ ఎంపీ, ఇంకొక బ్రదర్ బళ్లారిలో కాంగ్రెస్ మేయర్. అలాంటి బీజేపీ వ్యక్తిని పెట్టుకొని లావాదేవీలు పెట్టుకొని ఈనాడు బినామీల పేరుతో స్టీల్ ప్లాంటు పెట్టాలి కాబట్టి రూ.10000 కోట్లతో స్టీల్ ప్లాంట్ పెట్టే పరిస్థితికి మీరు వచ్చారంటే ఎక్కడివి డబ్బులు అని నేను అడుగుతున్నాను. ఇంత దారుణంగా, ఇంత అవినీతి జరిగితే దీనికి సమాధానం ఏమి చెబుతారని నేను అడుగుతున్నాను. ఈరోజు ఈ రాష్ట్రానికి చెందిన ఆస్తుల్ని కొల్లగొడుతుంటే తెలుగుదేశం పార్టీ ఒక ప్రతిపక్షంగా రాజీ లేని పోరాటం చేస్తున్నాం. అందుకనే ఈరోజు అవిశ్వాస తీర్మానం పెట్టాం.

నేను డేట్లు ఇచ్చాను, రోశయ్య గారూ, ఆరోజు చెప్పాను. ఈరోజు చెబుతున్నాను మీకు ధైర్యం ఉంటే మీరొక్కసారి ఫైల్ తెప్పించుకొని చూడండి. ముఖ్యమంత్రి గారైతే బరి తెగిస్తున్నారు గానీ కనీసం మీలాంటి వ్యక్తులన్నా ఇదొకసారి చూడవలసిన అవసరం ఉందని మీకు తెలియచేస్తున్నాను. ఈరోజు వీళ్ల నాయకులే ఢిల్లీకి వెళ్లారు. రూ.2,000 కోట్లు అక్కడ బీజేపీకి ఇస్తున్నారని కాబట్టి వెంటనే చర్య తీసుకోమని ఢిల్లీలో కంప్లైంట్ చేసే పరిస్థితి వచ్చింది. మొన్నే ఎస్.ఎమ్.కృష్ణ గారు ఫిర్యాదు చేస్తూ దీని వల్ల పెద్ద యెత్తున దోపిడీ జరుగుతున్నది, వీళ్లకు డబ్బులు వస్తున్నాయి చర్య తీసుకోమని చెప్పే పరిస్థితి వచ్చింది. అంటే దీన్ని బట్టి ఈ ప్రభుత్వం ఏ విధంగా కొల్యూడ్ అయ్యారు, ఏ విధంగా కలిసిపోయారు, అతి ముఖ్యమైన విలువైన ఖనిజ సంపదను ఐరన్ ఓర్‌ను ఏ విధంగా దోచుకుంటున్నారో ఇదొక ఉదాహరణ. నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను దీనికెందుకు గ్లోబల్ టెండర్లు పిలవలేదని. మాట్లాడితే తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చారని అంటున్నారు. మేము ఇవ్వలేదని చాలా స్పష్టంగా చెప్పాను. ఆరోజు ఇంత విలువ కూడా లేదు. ఆరోజు వచ్చింది. ఈరోజు విలువ పెరిగింది. ఆస్తి విలువ పెరిగినప్పుడు దాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని నేను మీకు తెలియచేస్తున్నాను.

వీళ్లకు ఇండస్ట్రీ పైన అభిమానం ఉంటే, నేను అడుగుతున్నాను ఆరోజు మీరు ఇండస్ట్రీ పెట్టాలనుకొన్నప్పుడు తప్పకుండా పెట్టి ఉండవచ్చు. అక్కడే నోటిఫికేషన్ ఇచ్చి గ్లోబల్ టెండర్లను పిలిపించి టాటానో, బిర్లానో చాలా మంది ఉన్నారు వాళ్లు పెట్టే వారు. కానీ వాళ్లకంటే మించిపోవాలన్నారు. మీరొక ఉదాహరణ చెప్పారు. ఈరోజు విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్‌కు ఎన్నో త్యాగాలు చేశారు. ఎలాంటి త్యాగాలు లేకుండా అవినీతి డబ్బులతో నేనొక స్టీల్ ప్లాంట్ కడపలో పెట్టానని గొప్పగా చెప్పుకొనే పరిస్థితి ఈరోజు ఈ రాష్ట్రంలో వచ్చింది. దీనికి చాలా బాధ పడాలి, సిగ్గుపడాలి, రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో మీరొక ట్రస్టీగా ఉండాలి తప్ప ఇలా ఎవరైతే

రాష్ట్రాన్ని కొల్లగొడతారో వాళ్లకు మీరు మధ్యవర్తులుగా ఉండి ఇది చేయడం చాలా దారుణం అని నేను మీకు తెలియజేస్తున్నాను. ఇదే కాదు ప్రధానమైన మినరల్స్ నాలుగు, అయిదు దొరికాయి. ఇంకొక ప్రక్క గెలాక్సీ గ్రానైట్స్ విషయానికొస్తే ఈ సభలోనే చెప్పాను, డాక్యుమెంట్ అంతా ఉంది, అన్నీ చాలా స్పష్టంగా ఉన్నాయి.

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో రూ.44,900/- ఒక క్యూబిక్ మీటర్‌కి పిలిచాం. పిలిస్తే ఆయన 19.01.2003లో నేను కట్టలేనన్నాడు. లీజు రద్దు చేశాం. ఆయన హైకోర్టుకి వెళ్లాడు, సుప్రీంకోర్టుకి వెళ్లాడు, ఎక్కడా రిలీఫ్ రాలేదు. మీ ప్రభుత్వం వచ్చింది. మార్చారు, మార్చి ఒక కేబినెట్ సబ్ కమిటీ వేశారు. కేబినెట్ సబ్ కమిటీ వేసి మీరంతా చర్చ జరిపి రూ.44,900/- ఉండేది రూ.4,000/-కి ఇచ్చారు. రెండు కంపెనీలకిచ్చారు. మిడ్‌వెస్ట్ అనే కంపెనీకి ముఖ్యమంత్రి గారికి కావలసిన వ్యక్తికి ఇచ్చారు. ఇంకొకటి జింపెక్స్‌కి ఇచ్చారు. నేను చెప్పిన లెక్కలు కాదు, ఈ లెక్కలు పేపర్‌లో చాలా స్పష్టంగా ఉన్నాయి. టెండర్లకు పిలిచినప్పుడు ఎంతైతే అక్కడ మైనింగ్ ఉందో అవన్నీ డీటెయిల్స్ ఇచ్చారు. అది మీరు చూస్తే 7,79,000 క్యూబిక్ మీటర్ ఉంది. రేటు చూస్తే రూ.44,900/- ఆవిధంగా లెక్క వేసుకొన్నప్పుడు మొత్తం రెండూ చూస్తే రూ.3,264 కోట్లు మిడ్‌వెస్ట్‌కు వస్తున్నది.

ఇంకొకటి జింపెక్స్‌కి సుమారు రూ.5,774 కోట్లు వస్తున్నది. నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను, ఆరోజు మేము గ్లోబల్ టెండర్లకు పిలిచాం. గ్లోబల్ టెండర్లు పిలవలేం, భారత ప్రభుత్వం ఏమి చేసిందో దాని ప్రకారం చేశామని మీరు మాట్లాడారు. మేము గ్లోబల్ టెండర్లకు పిలిస్తే ఒప్పుకొన్నారు. అధ్యక్షా, మీరొకసారి చూస్తే ఇవన్నీకూడా మీరు కావాలని మీ మనుషులకు ఇవ్వాలనీ, వారి ద్వారా ఇంత డబ్బులను దుర్వినియోగం చేసే పరిస్థితి వచ్చింది. ఒక్క చీమకుర్తిలో రూ.8,687 కోట్లు నష్టం వచ్చే విధంగా ఏ ఉద్దేశంతో మీరు నిర్ణయం తీసుకొన్నారని నేను అడుగుతున్నాను. దీనికి సమాధానం చెప్పే ధైర్యం ముఖ్యమంత్రి గారికి ఉందా అని అడుగుతున్నాను. ఇది ప్రజల ధనాన్ని కొల్లగొట్టకపోతే ఇంకేమిటో మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. పేద వారి కోసం, వెనుకబడిన వర్గాల కోసం, సంక్షేమానికి డబ్బులు లేవు. వెల్‌ఫేర్‌కి రూ.3,500 కోట్లు కోత పెట్టారు. ఆ రూ.3,500 కోట్లకి మీరు ఆక్షన్ వేసి ఉంటే రూ.8,600 కోట్లు వచ్చేది. మీకింకా డబ్బులు మిగిలేవని తెలియచేస్తున్నాను. రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. వాళ్లకు కూడా ఉపయోగపడేది. మూడవ విషయం బాక్సైట్, ఈ బాక్సైట్ గురించి గతంలోనే సభలో మాట్లాడాం. 200 కిలోమీటర్లలో విశాఖపట్టణం, ఈస్ట్ గోదావరి రెండు జిల్లాలలో 7 కోట్ల మెట్రిక్ టన్నుల విలువ చేసే ఈ బాక్సైట్ ఉంది. ఈ బాక్సైట్ చూస్తే ఒక్కొక్క టన్ను 55 నుంచి 60 డాలర్లు అమ్ముతుంది. ఆ విధంగా చూస్తే రూ.1,40,000 కోట్ల విలువ చేసే బాక్సైట్ అక్కడ ఉంది. దానిపైన వీరికి కన్నుబడింది. వీళ్ల ఎంపీ జిందాల్ కంపెనీకిచ్చారు. వీళ్లకు కావలసిన వ్యక్తి ఆల్‌ఖైమా అని ఒక ఏజెన్సీని తీసుకువచ్చి వాళ్లకు ఇచ్చే పరిస్థితి వచ్చింది. 2001లో ట్రైబల్ ఏజెన్సీ బోర్డు రిసొల్యూషన్ పాస్ చేశారని తప్పుడు సమాచారం ఇచ్చే పరిస్థితి వచ్చింది.

2001లో ట్రైబల్ ఏజెన్సీ బోర్డ్ వారు రిజల్యూషన్ పాస్ చేశారని తప్పుడు సమాచారం ఇచ్చే

పరిస్థితి వచ్చింది. ఆ రోజున మేము నిలిపేశాం, అక్కడ ఆందోళన జరిగింది. గిరిజనులు బాధ పడ్డారు. ఎక్కడికక్కడ ఆందోళన చేస్తే ఇది మంచిది కాదని ఆ రోజు మేము నిలుపుదల చేశాం. ఆ రోజున కమ్యూనిస్టు పార్టీ వాళ్లు కూడా చెప్పారు. మేము నిలుపుదల చేస్తే, ఆ తీర్మానం ఉందని, ఆ తీర్మానం ప్రకారం గ్రామసభలు కూడా పెట్టకుండా ఈ రోజు మీరిచ్చే పరిస్థితి వచ్చిందంటే, ఎంత దారుణమో మీరు ఆలోచించాల్సిన పరిస్థితి ఉంది. అదే విధంగా ఈ రోజు మీరు చూస్తే ఎవరైతే శ్రీలక్ష్మి సెక్రటరీగా ఉన్నారో, ఆవిడ మెస్సర్స్ ఆల్‌ఖైమా వాళ్లకు ఇవ్వాలని చాలా స్పష్టంగా లెటర్ కూడా రాసే పరిస్థితి వచ్చింది. ఒక పక్క చూస్తే మంత్రి గారు సమాధానం చెబుతూ మేము ఈ ల్యాండ్‌ను గ్లోబల్ పార్కు కోసం చేస్తున్నాం అని వీరు మాట్లాడతారు, అక్కడ సెక్రటరీ మాత్రం పలానా వాళ్లకు ఇవ్వాలనుకున్నాం, ల్యాండ్ అక్విజిషన్ చేస్తామని వారు మాట్లాడతారు. ఈ అంశంపై అధ్యక్షా, మా ఎంఎల్ఏలు పోరాడితే వాళ్లను జైల్లో పెడతారు. జిందాల్ కంపెనీకోసం ల్యాండ్ అక్వైర్ చేయవద్దని మా మాజీ ఎంఎల్ఏ శోభా హైమావతి అనే ఒక గిరిజన మహిళ పోరాడితే, ఆ అమ్మాయిని తీసుకెళ్లి జైల్లో పెట్టారు. దీని కంటే నీచమైన కార్యక్రమం ఇంకేమన్నా ఉందా అని నేను అడుగుతున్నాను. ఇంకొక పక్క రస్ అల్ ఖైమా కంపెనీకి ఇవ్వొద్దని మా అయ్యన్నపాత్రుడు పోరాడితే మీరు చేసిన పని ఆయన్ను పోలీసులతో కొట్టిస్తారు. ఇది ఎంత దారుణమని నేను అడుగుతున్నాను. ఈ రోజు ఏజెన్సీ ఏరియాలో చాలా భయంకరంగా ఉంది. మీ రాహుల్‌గాంధీ చెప్పారు, మీ పార్టీ జనరల్ సెక్రటరీ చెప్పారు 'ఒరిస్సాలో నేనొక ట్రైబల్‌గా పోరాడతాను, ట్రైబల్స్‌ను కాపాడతాను' అని మాట్లాడినారు. ఆయన మీ జనరల్ సెక్రటరీ అవునా, కాదా, అని నేనడుగుతున్నాను. ఒరిస్సాలో ఒక రూలు, ఆంధ్రాలో ఒక రూలా అని అడుగుతున్నాను. దీనికి సమాధానం చెప్పే పరిస్థితిలో మీరుండాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఈ రోజు ఈ మూడు ప్రాపర్టీలను చూస్తే లక్షా నలభై వేల కోట్ల రూపాయల బాక్సైట్, ఎనిమిది వేల ఆరు వందల కోట్ల రూపాయలు చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్, అదేవిధంగా ఎంతైందీ విలువ కట్టలేం గానీ మూడు సంవత్సరాలలో ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఇప్పటికే లూటీ చేశారు. కొన్ని వేల కోట్ల రూపాయల విలువ చేసే ఐరన్ ఓర్, ఇదే గాకుండా బీచ్ సాండ్ పోయింది, అన్నీ కొట్టేశారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా మైనింగ్ కార్పొరేషన్‌లో మైన్స్ ఉండే పరిస్థితి లేదు. ఒకవేళ అవి ఉంటే రాజశేఖరరెడ్డి గారి దగ్గరో, రాజశేఖరరెడ్డి గారి బినామీ కంపెనీల దగ్గర ఉండే పరిస్థితి తప్ప వేరే వాళ్లకు వచ్చే పరిస్థితి లేదు. ఈ బాక్సైట్‌కు సంబంధించి చాలా స్పష్టంగా చెబుతున్నాం. మీ అనుంగు మిత్రుడు ప్రతాపరెడ్డి గారు అక్కడ సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టాడు. ఆయన్ను దృష్టిలో పెట్టుకొని అక్కడ ఇచ్చే పరిస్థితి వస్తుంది. కాబట్టి, ఈ రోజు ఇవన్నీ జరిగే పరిస్థితి వచ్చింది. ఇవి కాకుండా, ఈ రోజు ఈ ప్రభుత్వాన్ని చూస్తుంటే రాఘవరెడ్డికి మిడ్వెక్స్ ఇచ్చారు. ఆయనతో అగ్రిమెంట్ చేసుకున్నారు. ఏదైతే ఈ రోజు సాక్షి పేపర్ పెట్టారో, దానికి ఎంత లాస్ వస్తే ఆ లాస్ మొత్తం ఆయన భరించే విధంగా మీరు లాలూచీ పడే పరిస్థితి వచ్చింది. అది కూడా చెబుతాను, ఎక్కడొచ్చిందో కూడా మీరు చెప్పాల్సిన అవసరం ఉంది. అధ్యక్షా, ఈ రోజు మంత్రులున్నారు, ఏం చెప్పాలో నాకైతే అర్థం కాలేదు. ఇప్పుడే ఒక ఎంఎల్ఏ గారు బాధపడ్డారు నా పేరే చెబుతున్నారు, ఈ మంత్రుల కథేమిటని, మెజారిటీ శాతం మంత్రులు

ప్రతి ఒక్కరూ కూడా అవినీతిలో కూరుకుపోయారు. ఎక్కడికక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటూ ఒక మంత్రి, ఇంకొక మంత్రి దేవాలయ భూమిని, మున్సిపల్ భూమిని ఆక్రమించుకుంటే, ఇంకొకాయన ఎక్కడ చూసినా బదిలీలలో కూడా డబ్బులు తీసుకునే పరిస్థితి వస్తే, ఇంకొకాయన దొంగ రవాణా, భూ కబ్జాలు, ఓక్స్ వ్యాగన్, కాళీమాత ఆలయం దగ్గర మూడు ఎకరాల భూమి ఇవన్నీ కొట్టేసే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఇక్కడ మా ఆరోపణ అంతా కూడా కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్సు, అధికార దుర్వినియోగం మీద. అదే మాదిరిగా బంధు ప్రీతిగాని ఆ విషయంలో చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారిపైన, మంత్రులపైన మేము నిర్దిష్టమైన విషయాలు వారి దృష్టికి తీసుకొని వస్తున్నాము. ఎందుకు మేము నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టాము అంటే ఉదాహరణకు మేము గురుకుల ట్రస్టు దగ్గరకు వెళ్లాము. అక్కడ ఒక్కటే బిల్డింగ్, ఈ బిల్డింగ్ ఎవరిది అని అడిగితే అది ముఖ్యమంత్రిగారి సోదరుడిది అని చెప్పారు. మేము వెళ్లి వచ్చిన తరువాత కూడా డెడికేటెడ్ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టి బ్రహ్మాండంగా చేశారు. ఇది బంధు ప్రీతి కాదా? ఆ ఇష్యూని ఎట్లా రైజ్ చేయకుండా ఉంటాము? అదే మాదిరిగా కడప మేయర్ అక్రమ కలప వ్యవహారం ఏమి చేశారు? మా పాలనలో మాపైన కేసులు పెడతారా అని చెప్పి వాళ్ల ఆఫీస్ ఎటాక్ చేశారు. అది చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారి బావమరిదిది కాకపోతే ఆ పనిచేయలేరు.

ముఖ్యమంత్రిగారి బావమరిది కాకపోతే ఆ రోజే అరెస్టు చేసేవాళ్లు. ఇది టోటల్‌గా అధికార దుర్వినియోగం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఆర్‌డిఎస్ అక్కడ మన ముఖ్యమంత్రిగారి తోడల్లుడు ఆయన చాలా స్పష్టంగా అధికార దుర్వినియోగం చేసుకొని బంధుప్రీతితో అతన్ని ఎలా చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రజానీకం చాలా అవస్థలు పడుతున్నారు రైతులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యమంత్రిగారి వదిన, ఆవిడ ఔటర్ రింగ్ రోడ్డులో ఎలైన్‌మెంటు మార్పించి ఆ విధంగా ల్యాండ్ కొనుక్కొని లబ్ధి పొందారు. అవన్నీ కూడా అధికార దుర్వినియోగం, బంధు ప్రీతికి పరాకాష్ట. అందుకనే మేము పెట్టిన అవిశ్వాస తీర్మానంలో మీరు మీ కుటుంబాన్ని పూర్తిగా సంరక్షిస్తున్నారు తప్ప ప్రజలను పూర్తిగా విస్మరించారు, ప్రజా ధనాన్ని మీ కుటుంబం కోసం ఉపయోగిస్తున్నారు, అధికార దుర్వినియోగం చేస్తున్నారు.

దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉన్నది. ఆయన ఎప్పుడు మాట్లాడినా నేను కోటీశ్వరుడ్ని, పుట్టకతోనే కోట్లు ఉన్నాయని చెప్పి మాట్లాడే పరిస్థితి. ఈ డాక్యుమెంటు ఎవిడెన్స్, నేను ఎదో ఒకటి మాట్లాడడం లేదు. నేను చాలా స్పష్టంగా ఆదాయపన్ను శాఖకు ఫైల్ చేసిన రిటర్న్, అసెంబ్లీ ఎథిక్స్ కమిటికి ఇచ్చిన రిపోర్టు. ఈ మూడింటిని ఆధారం చేసుకొని 2003-04లో ముఖ్యమంత్రిగారి ఆదాయం 10 లక్షల 6 వేల రూపాయలు, వారి కుమారుడికి 11 లక్షల 3 వేల రూపాయలు. ఆయన సతీమణి ఆదాయం 5 లక్షల 50 వేల రూపాయలు, మొత్తం కలిపి 26 లక్షల 59 వేలు వారి కుటుంబ ఆదాయం, ఇవి నా ఫిగర్సు కాదు మీరు ఇచ్చిన రికార్డు అన్ని ఉన్నాయి, ఆ రికార్డు ఆధారంగా నేను మాట్లాడుతున్నాను. మీ పేరుతో ఉన్న ఆస్తి 39 లక్షల 51 వేల రూపాయలు, మీ కుమారుడి

పేరుతో ఉండేది కోటీ 73 లక్షల 91 వేల రూపాయలు, మీ సతీమణిగారి పేరు మీద ఉండేది 87 లక్షల 10 వేల రూపాయలు, మొత్తం మూడు కోట్ల 52 లక్షల రూపాయల ఆస్తులు మీ కుటుంబ సభ్యుల పేర్లతో ఉన్నాయి. 2004 నాటికి మీ వ్యాపార సంస్థలు అన్నీ 1992లో స్థాపించబడిన ఫారెస్టు ప్లాంటేషన్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్, దాని మీద క్యాపిటల్ వచ్చి 42 లక్షల రూపాయలు, మీ వార్షిక ఆదాయం 20 లక్షలు, అది కూడా ఇంకా కొంతమంది మెంబర్సు ఉన్నారు. విజయలక్ష్మీ మినరల్స్ ఇది ఒక కుటుంబం పార్ట్‌నర్‌షిప్. ఇందులో మీ మిసెస్, మీ డాటర్ వీళ్లు అందరు కూడా మెంబర్సుగా ఉన్నారు. దాని ఆదాయం 20 లక్షల నుంచి 30 లక్షల రూపాయలు, సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 31.3.99లో గ్రంధి ఈశ్వరరావు అనే వ్యక్తి స్థాపించాడు. 31.10.99 ఆ కంపెనీ మీరు కొనుగోలు చేశారు. మీరు ఏ కారణాలవల్లనో పూర్తి చేయకుండా 2004 తరువాతనే పెట్టుబడులు పెట్టుకున్నారు. మొత్తం క్యాపిటల్ వచ్చి 3 కోట్ల 51 లక్షల రూపాయలు, అదే మాదిరిగా తాండూరు పవర్ కంపెనీ లిమిటెడ్ ఆ సంస్థ బెంగళూర్‌కి చెందిన గార్పొడ అనే వ్యక్తి 23.10.1998లో స్థాపించి జూన్ 2001లో మీ కుమారుడు కొనుగోలు చేశారు. 2002లో ఐఆర్ఈడీఏ క్రింద 66 కోట్ల రూపాయలు అప్పు అడిగారు.

2002వ సంవత్సరంలో ఐఆర్‌డీఏ క్రింద 66 కోట్ల రూపాయలు అప్పు అడగాలని అనుకున్నారు. అది వద్దు అనుకొని బ్యాంకుల నుంచి 90 కోట్ల రూపాయలు తీసుకున్నారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తిగా, మీరు 2004వ సంవత్సరంలో మొదలుపెట్టారు. స్వంత పెట్టుబడి రూ.55 లక్షలు పెట్టారు. మే నెలలో ఉత్పత్తికి వచ్చింది. 2004వ సంవత్సరం నుంచి 2005వ సంవత్సరం వరకు నిర్మాణంలో ఉన్నాయి. 2004-2005వ సంవత్సరం వరకు లాభాలు లేవు. లాభాలు లేకపోయినా 10 రూపాయల షేరును, 20 రూపాయలు చేసి, సుమారుగా మీరు చూస్తే, ఆ షేర్స్ ద్వారా అన్ని 6 కోట్ల 65 లక్షల రూపాయల ఆదాయాన్ని చూపించారు. అంతకు ముందు మీ ఆదాయం రూ.26 లక్షలు. 2004-2005న సంవత్సరమునకు వస్తే రూ.6 కోట్ల 65 లక్షల రూపాయలు మీ ఆదాయం. అవి కూడా బినామీ కంపెనీలు ఎక్సెల్‌ప్రో సాఫ్ట్‌కాని, లేటెస్టు ఫైనాన్షియల్ లిమిటెడ్ గాని, జెడ్ అండ్ ఇన్‌ఫోటెక్ గాని, సాయిల్ సూర్య వేర్ హౌసింగ్ లిమిటెడ్ గాని, సిగ్మా ఆక్సిజన్ లిమిటెడ్, ఈ 5 కంపెనీలకు అమ్మి బ్లాక్ మనీని, వైట్ మనీ చేశారు. అవినీతి డబ్బులను వైట్ చేసుకున్నారు.

అదేవిధంగా ఇంకా 15 కంపెనీలను మీరు ఫార్మ్ చేసుకున్నారు. ఆ కంపెనీలు రఘురాం సిమెంట్స్, బ్రహ్మణీ స్టీల్స్, సాక్షి పేపర్, సౌత్ కెనరా ఎలక్ట్రిక్ కంపెనీ, ఫ్లాగ్ ప్రాపర్టీస్ లిమిటెడ్, స్కేల్ ఆన్ టెక్నాలజీ, ఏవిటి లిమిటెడ్, కార్నల్ ఏసియా హోల్డింగ్ లిమిటెడ్, స్వస్తిక్ పవర్ ఇంజనీరింగ్ లిమిటెడ్, పులివెందుల పాలిమర్స్ ప్రైవేట్ లిమిటెడ్, సిలికాన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, భగవాన్ సన్నిధి ప్రైవేట్ లిమిటెడ్, 13 కంపెనీలను మీరు స్థాపించుకున్నారు. ఇవన్నీ కూడా బినామీలు ఉన్నాయి. మీ స్వంతం ఉన్నాయి. ఇక్కడ మీరు చేస్తున్న పని మీరు చూస్తే, తాండూర్ పవర్ ప్లాంట్‌లో నేను అడుగుతున్నాను. ఎందుకంటే ఇది చాలా సీరియస్ విషయం. మీకు సీరియస్ కాకపోవచ్చును. గాని, రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించిన విషయం. మీ అవినీతికి

పరాకాష్ట, మీ అవినీతి గురించి నేను చెప్పడం కాదు. మీరు ఇచ్చిన రికార్డుల ఆధారంగానే నేను చెబుతున్నాను. తాండూర్ కంపెనీలో మారిషస్ కంపెనీ వచ్చింది. 2005వ సంవత్సరములో 1 కోటి 75 లక్షల 49 వేల 307 సాధారణ షేర్లు.

ఈ కంపెనీ లిస్టెడ్ కంపెనీ కాదు. పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ లిస్టు చేయలేదు. ట్రేడింగ్ లేదు. షేరు ఎంటర్ వ్యాల్యూ లేదు. అలాంటి కంపెనీని 10 రూపాయల షేరును తీసుకొని పోయి ప్రీమియం 61 రూపాయలు తీసుకొని, 71 రూపాయలు షేర్ వ్యాల్యూ చేశారు. 71 రూపాయలు చేసి, 2 పై క్యాపిటల్ పీసీసీ కింద మొత్తం మారిషస్ కంపెనీ అనే ఫిక్షన్ కంపెనీ పెట్టుకొని రూ. 124. 60 కోట్లు ఆ కంపెనీ ద్వారా తీసుకొని వచ్చారు. అంటే కంపెనీ ఖర్చు ఎంత అయిందో ఖర్చు అంత ఒకేసారి వచ్చేసింది. మీ లాంటి తెలివితేటలు ఉంటే, హౌస్‌లో ఉన్న వారి అందరికీ వ్యాపారం గురించి చెప్పుతే, అందరూ కూడా వ్యాపారంలోకి బ్రహాండంగా దిగుతారు. మీలాంటి ఆదాయాలు వస్తే, బ్రహాండంగా చేయగలుగుతారు. ఈ రోజు నేను చాలా స్పష్టంగా అడిగేదీ **Fictitious, It is a public Limited company,** ఈ కంపెనీని మీరు స్థాపించారు. స్థాపించిన తర్వాత ముందుగానే 10 రూపాయల షేరును, 20 రూపాయలుగా చేసి ఒక సంవత్సరం 6 కోట్ల 65 లక్షల రూపాయలు ఆదాయం చూపించారు. రెండవది దీనిలో సగం షేర్లు మాత్రమే అమ్మి 1 కోటి 75 లక్షల 49 వేల 307 షేర్లు అమ్మి 125 కోట్ల రూపాయలు తీసుకొనివచ్చారు. మామూలుగా ఎవరైన కంపెనీలు తీసుకొని వస్తే, మీ ఆడిటర్ ఎవరైతే ఉన్నారో, ఆ ఆడిటర్‌ను ఆ కంపెనీ ద్వారా రాజీనామా చేయించి, ఆ కంపెనీ ద్వారా మరల డైరెక్టర్‌గా తీసుకొనివచ్చారు.

అంటే మీ ఆడిటర్‌ను ఎవరైతే పరిశ్రమలు పెడుతారో సంవత్సరం కూడా గడపకుండా, 10 రూపాయల షేరును 75 రూపాయలకు ఇచ్చి, మరల మీ ఆడిటర్‌ని అందులో డైరెక్టరుగా పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ యొక్క విజయసాయి రెడ్డి అయితే ఓరియంటల్ బ్యాంకు ఆఫ్ కామర్స్ డైరెక్టరుగా మీరే ఇప్పించారు. తిరుమల తిరుపతి బోర్డు మెంబరుగా మీరే ఇప్పించారు, ఇవన్నీ కూడా మీరు వచ్చిన తర్వాతనే జరిగాయి. ఇప్పుడు నేను అడుగుతున్నాను. 2పై క్యాపిటల్ ఇండియా లిమిటెడ్, ఏ విధంగా మీకు రూ. 125 కోట్లు ఇచ్చింది? ఇది మీ డబ్బులే, ఇది అవినీతి డబ్బులు. మారిషస్ రూట్‌లో తీసుకొని వచ్చి, ఆ అవినీతి డబ్బులను, వైట్ చేస్తున్న మాట వాస్తవం అవునా కాదా అని, ఈ సందర్భంగా ఈ ముఖ్యమంత్రి గారిని నిలదీస్తున్నాను. సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రజానీకం తెలుసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు తప్పకుండా చెప్పి తీరాలి. 26 లక్షల రూపాయల ఆదాయం ఉండే కుటుంబము రెండు సంవత్సరాలలోనే ఈ రోజు రఘురాం సిమెంట్ పెట్టారు. రూ. 500 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఈ రూ. 500 కోట్లు ఇంకా రూ. 1,000 కోట్లు అవుతుందో మరెంత అవుతుందో తెలియదు. దీనికి పెట్టే పరిస్థితి వచ్చింది. అంబుజాకు అయితే ఆ రోజు లీజుకు ఇస్తే, అది క్యాన్సిల్ చేసి ఈ రఘురాం సిమెంట్ కంపెనీకి ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఇది అధికార దుర్వినియోగం కాదా అనేది చెప్పాల్సిన అవసరం ఉంది.

ఈ రోజు బ్రహ్మణి స్టీల్ ఉంది. నేను చాలా క్లియర్‌గా చెబుతున్నాను. ఇది మీ బినామీ సంస్థ.

అందుకనే మీ ఇష్ట ప్రకారం మొత్తం లీజుకు ఇచ్చారు. ఇది వాస్తవం. ఈ రోజు ఏ కోర్టుకు పోయినా సరే, తప్పు పట్టే పరిస్థితి వస్తుంది. ఈ రోజు మీరు అవినీతి డబ్బును ఇష్ట ప్రకారంగా తవ్వుకుంటున్నారు. దినానికి రూ.7 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఓబుళాపురం మైన్స్‌లో అవినీతి డబ్బులు వస్తున్నాయి. ఇది వాస్తవం. అక్కడ కూడా మీకే షేర్స్ ఉన్నాయి. అతను మీ బినామీ పేరుకు తప్ప ఇంకొక్కటి కాదు. అందుకనే మీరు పూర్తిగా సహకరించవలసిన పరిస్థితి వచ్చింది. రూ.10,000 కోట్లు పెట్టారు. రూ.26,00,000లు ఆదాయం వచ్చిన వ్యక్తులు, రూ.10,000 కోట్లు పెట్టి స్టీల్ ఫ్యాక్టరీ పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. మూడవది అధ్యక్షా, సాక్షి దినపత్రిక మొన్ననే ఇనాగరేషన్ చేశారు. 23 ఎడిషన్లు పెట్టారు. రూ.500 కోట్లు ఖర్చు చేశారు. వారే ఇచ్చారు. 12 లక్షల 70 వేల కాపీలు అమ్ముతున్నారు. ఈ రోజు ఒక్కొక్క కాపీకి రూ.15 అవుతుంది. వీళ్ళు రూ.2 కలెక్ట్ చేస్తున్నారు. మిగిలిన అన్ని తెలుగు దినపత్రికలు రూ.3 వసూలు చేస్తే, మీరు మాత్రం రూ.2 వసూలు చేస్తున్నారు. మార్కెటింగ్ అంత పోతే వీరికి రూ.1 మాత్రమే వస్తుంది. అంటే రూ.15 నుంచి రూ.1 పోతే రూ.14 ఒక్కొక్క కాపీకి నష్టం వస్తుంది. ఒక నెలకు నష్టం వేసుకుంటే దగ్గర దగ్గర 1 కోటి 50 లక్షల రూపాయల నుంచి 1 కోటి 75 లక్షల రూపాయలు నష్టం వస్తుంది.

ఈ రోజు బ్రహ్మణి స్టీల్ ఉంది. నేను చాలా క్లియర్‌గా చెబుతున్నాను. ఇది మీ బినామీ సంస్థ. అందుకనే మీ ఇష్ట ప్రకారం మొత్తం లీజుకు ఇచ్చారు. ఇది వాస్తవం. ఈ రోజు ఏ కోర్టుకు పోయినా సరే, తప్పు పట్టే పరిస్థితి వస్తుంది.

ఈ విధంగా లెక్క వేసుకుంటే 450 కోట్ల నుంచి 500 కోట్ల రూపాయలు నష్టం వచ్చే పరిస్థితి ఉంది. మీరు 26 లక్షల రూపాయల ఆదాయం ఉండే ఆసామి, ఈరోజు 450 కోట్ల రూపాయలు సంవత్సరానికి నష్టాన్ని భరించే పరిస్థితి వచ్చిందంటే, ఈ డబ్బులు ఎవరివని అడుగుతున్నాను. ఇది అధికార దుర్వినియోగం కాదా? బంధు ప్రీతి కాదా? మొదటి రోజు పేపర్ ఇనాగరేషన్ చేస్తే, ఆ రోజే ప్రకటన ఇస్తారు. ఇది ప్రపంచం మొత్తంలో ఎక్కడ జరుగదు. ఆ విధంగా మీరు చూస్తే, అన్ని కూడా కలర్స్, ఆరు నెలలు ఎవరూ కూడా ప్రకటన ఇవ్వరు. అలాంటి వీళ్లు మాత్రం మొదటిరోజు ప్రకటనలు ఇచ్చుకోవడం, పూర్తిగా అధికార దుర్వినియోగానికి పరాకాష్ట ఇది. ఇంకొక్క ప్రక్క పెద్దపెద్ద ప్రకటనలు చేయిస్తున్నారు. ప్రకటనలు ఎందుకు ఇస్తారంటే ఈ ముఖ్యమంత్రి గారు పనులు చేస్తారు.

కాబట్టి, ఆ పేపర్ ఈయన కుమారునిదే కాబట్టి, కావాలని ప్రకటనలు ఇవ్వవల్సిన పరిస్థితి వచ్చింది. భారత దేశంలో చాలా మందిని చూశాం. పేపర్లు పార్టీకి పెడుతారు. కాని, స్వంతగా పేపర్ పెట్టుకున్న వ్యక్తి అది కూడా ముఖ్యమంత్రిగా ఉండి, అధికార దుర్వినియోగం చేసి, అవినీతికి పాల్పడి ఈ రోజు పేపర్ పెట్టడం ఈ ఒక ముఖ్యమంత్రి గారిని మాత్రమే చూస్తున్నాం. ఇవి అన్నీ నేను చెప్పేది కాదు. సాక్ష్యాలతో ఉన్నాయి. డాక్యుమెంటరీ సాక్ష్యం ఉంది. మీరు సబ్‌మిట్ చేసిన రిటర్న్స్ ఉన్నాయి. మీరు ఒకసారి అన్నారు. నాకు ఏమి డబ్బులు అవసరం లేదు. బినామీ ఆస్తులు అవసరం లేదు. నా కుమారుని ఆస్తి రూ.40 కోట్లు అని, మీరే చెప్పారు.

సంవత్సరం ఆదాయం రూ.40 కోట్లను తేది 29-7-2007 ఇప్పుడు కూడా మీరు ఆదాయపు పన్ను కోటి రూపాయలు కట్టే పరిస్థితి లేదు. నేను అడుగుతున్నాను. రూ.40 కోట్లు అంటే రూ.13 కోట్లు ఆదాయపు పన్ను కట్టాలి. అది కట్టారా అని నేను అడుగుతున్నాను. అది వయొలేట్ చేశారని అడుగుతున్నాను. ఎందుకు కట్ట లేదని నేను ముఖ్యమంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను. వారి ఆదాయం 2005-2006 నుంచి వారి ఆదాయం 1 కోటి రూపాయలు. 1 కోటి రూపాయలు ఆదాయం వస్తే, రూ.39 కోట్లు ఎక్కడ ఉన్నాయి? ఎక్కడ ఖర్చు పెట్టారో మీరు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

నేను ఇంతకు ముందే చాలా స్పష్టంగా చెప్పాను. ముఖ్యమంత్రి గారు గాని, వారి మనుషులు గాని, ఏ విధంగా నల్లధనాన్ని, అవినీతి డబ్బులను వైట్ చేయాలని ఆలోచిస్తున్నారు. ఈ రోజు మీరు చూస్తే, కొడుకు సొమ్ముతోనే బ్రతుకుతున్నానని, ఆవిధంగా చూస్తే, నేను చెప్పడం కాదు. వాళ్ల ఎంపీ మధుయాష్కి చెబుతున్నాడు. అభివృద్ధి ఎక్కడ జరిగింది? అవినీతి అక్రమాలలోనా? అధిష్టాన వర్గానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని, అదే మాదిరిగా ఇంకొక ప్రక్క కడప జిల్లాకు రూ.8 వేల కోట్లు, మొత్తం 23 జిల్లాలకు కాదని, వాళ్ల ఎంఎల్ఏ శంకర్‌రావు గారు ప్రశ్నించాల్సి వచ్చింది. సాగునీటి ప్రాజెక్టులలో పూర్తిగా ధనయజ్ఞం జరుగుతుందని, వాళ్ల ఎంపీ మాట్లాడే పరిస్థితి వచ్చింది. అవినీతి మనో వేగాన్ని మించిపోయిందని వాళ్ల ఎంఎల్ఏ గుదిబండ వెంకటరెడ్డి గారు అనే పరిస్థితి వచ్చింది. కొందరు ఎంఎల్ఏలు అధికారులను బెదిరించి పనులు చేసుకుంటున్నారు. మరి కొందరు ఏసీబీకి పట్టిస్తానంటూ సొమ్ము లాగేసుకుంటున్నారు. కొందరు ఎంఎల్ఏలు నెలసరి మామూళ్లను తీసుకుంటున్నారు. ప్రతీ పనికి కమీషన్ తీసుకుంటున్నారని వారి పార్టీ సభ్యులే చెపుతున్నారు. కడకు, పెద్దమనిషి సత్యనారాయణ రావు మాట్లాడుతూ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలయజ్ఞం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని అన్నారు. రాజశేఖరరెడ్డి గారూ, ఈ రోజున ఈ దేశంలో చాలా అవినీతిని చూశాము. బోఫోర్స్ కుంభకోణం విలువ రూ.65 కోట్లయితే 105 మంది ఎంపీలు రాజీనామా చేశారు. షుగర్ స్కామ్, హవాలా కుంభకోణం రూ.67 కోట్లు. కాంగ్రెస్ పార్టీ ఫోరెక్స్ స్కామ్ రూ.3.5 కోట్లు, పెట్రోల్ పంపుల అలాట్‌మెంట్‌లో రూ.297 కోట్లు. ఇవన్నీ పరిశీలిస్తే ఆ కుంభకోణానికి, మీరు చేసే కుంభకోణానికి ఏ మాత్రం పొంతన లేదని నేను తెలియజేస్తున్నాను. రూ.5,80,000 కోట్ల విలువ చేసే బాక్సైట్ ఉంది. రూ.40,000 కోట్ల విలువ చేసే గ్రానైట్ ఉంది. రూ.1,00,000 కోట్ల ఐరన్ ఓర్ ఉందని అనుకుంటున్నాము.

కానీ ఇంకా ఎక్కువ విలువ చేసే ఐరన్ ఓర్ ఉండే అవకాశం ఉంది. మొత్తం రూ.7,20,000 కోట్ల విలువ చేసే ఖనిజ సంపద ఉంది. ఇదంతా ఆరు మందికే అని వారికి ఇచ్చారు. ల్యాండ్స్ చూస్తే 152 మంది, వారు కాకుండా స్పెషల్ ఎకనామిక్ జోన్లు పెట్టి 65 మంది కొత్త జాగీర్‌దార్లను తయారు చేస్తున్నారు. 25,00,000 నుంచి 30,00,000 కోట్ల వరకు వస్తుంది. కాన్సెప్ట్ స్కూళ్లను 40 మందికి ఇచ్చారు. మీరు బినామీ పేర్లతో చాలా మందికి ల్యాండ్ అన్యాక్రాంతం చేశారు. భూకబ్జాలు చేశారు. ఈ ఆస్తి విలువ రూ.1,50,00,000 లకు తక్కువ

కాకుండా ఉంది. వంద మంది కాంట్రాక్టర్లకు రూ.46,000 కోట్లు, రూ.1,36,000 కోట్లకు పెరిగిపోయింది. కాంట్రాక్టులో, ఇరిగేషన్ వర్కుల్లో రూ.40,000 నుండి 50,000 కోట్లను దోచుకుంటున్నారు. మొత్తం 250 మందికి రూ.8,50,000 కోట్ల విలువ చేసే ఆస్తులను కట్టపెట్టారు. ఈ రాష్ట్ర ప్రజానీకం ఏమి కావాలో ఆలోచించవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉంది. ఈ రోజు మేము అవిశ్వాస తీర్మానం పెట్టానంటే ప్రజల సంపదను దోచుకుంటున్నారు. బంధుప్రీతితో, అధికార దుర్వినియోగం చేస్తున్నారు. ఈ రాష్ట్రం భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా తయారయ్యే పరిస్థితి వస్తుంది. భవిష్యత్తులో చాలా సమస్యలు వస్తాయి.

ముఖ్యమంత్రిగారూ, **Mohamed Suharto, Ferdinand Marcos, Mobutu Sese Seko, Isani Abacha, Slobodan Milosecvic, Jean-Claude Duvalier, Akberto Fujimori, Pavlo Laxarenko, Arnoldo Aleman, Joseph Estrada** ఇది ప్రపంచంలోని టాప్‌టెన్ అవినీతిపరుల లిస్ట్, ఇది ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ గ్లోబల్ కరప్షన్ రిపోర్టు, 2004లో తయారయ్యింది. ముఖ్యమంత్రిగారు ఈ రోజు ఒక పని చేశారు. వీడీఎస్ స్కీమ్ ద్వారా రూ.1,500 కోట్ల అవినీతి జరిగిందని బయటపెట్టారు. అసైన్డ్ భూములన్నీ వశపరచుకోవడానికి చట్టాన్నే మార్చేశారు. సెంట్రల్ గవర్నమెంట్‌లో వారే ఉన్నారు కాబట్టి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను ఒప్పించండి. అసైన్డ్ భూములకు సంబంధించిన చట్టాన్ని మార్చినట్లుగా, అవినీతి డబ్బులకు చట్టాన్ని మార్చి లీగలైజ్ చేసుకోవడానికి మీరు కృషి చేయండి. మీరు తప్పనిసరిగా దానిని సరిచేసే అవకాశం ఉంది. మీరు హైకమాండ్‌కే హైకమాండ్. సోనియాగాంధీ మీ కంట్రోల్లో ఉంది. మీరు వారికి అవసరమైనవన్నీ సమకూరుస్తారు కనుక, రాష్ట్రంలోని డబ్బులన్నీ హైకమాండ్‌కు వెళతాయి కాబట్టి తప్పకుండా వారు ఒప్పుకుంటారు. ఆ చట్టాన్ని మన రాష్ట్రానికి తీసుకువస్తే ప్రపంచంలోని పది మంది రిచ్చెస్ట్ పీపుల్లో, మీరు కూడా తయారయ్యే పరిస్థితి వచ్చింది. మీకు డబ్బు పిచ్చి పట్టింది. గంటకు ఒక కోటి రూపాయల సంపాదన అని నేను అన్నాను కానీ, గంటకు కోటి రూపాయలకు మించిపోయే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం. ఇలాంటి అవినీతి కార్యక్రమాలు చేసిన ఈ ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు అధికారంలో ఒక్క నిమిషం కూడా ఉండడానికి వీలు లేదు. మేము అందుకే ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాము. ఇమీడియట్‌గా ఈ మంత్రివర్గం రాజీనామా చేసి దిగిపోవాలని కోరుతున్నాను. ఇది నా కోరిక కాదు. ప్రజల కోరిక. రాష్ట్ర భవిష్యత్తు కోసం చెపుతున్నాను. ఇలాంటి ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉంటే, అధికార దుర్వినియోగం చేసి, డబ్బులు సంపాదించుకుంటున్నారు. రాష్ట్రంలో ఎలక్షన్లలో గెలవడం కోసం వయొలెన్స్ పెట్టి రాజకీయాలను వ్యాపారంగా చేసే పరిస్థితి వచ్చింది. ఇది చాలా దారుణమైన పరిస్థితి, ఈ పరిస్థితికి ఒకటే విరుగుడు ఉంది. ఇలాంటి అవినీతిపరుడైన, బంధుప్రీతి కలిగిన, మనుషులకు సహాయం చేయలేని ముఖ్యమంత్రి ఒక్క నిమిషం కూడా ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హుడు కాదు. అందుకే మేము అవిశ్వాస తీర్మానమును పెడుతున్నాము.

అధ్యక్షా, ఈ రోజు ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మేము సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. ఈ రోజు మీరు చూస్తే ఒక స్కూల్ పెట్టాం, ఒక బ్లడ్ బ్యాంక్ పెట్టాం, ఇండియాలో

హైదరాబాద్‌లో అధ్యక్షా, ఈ రోజు 2000 **units per day** ఏవైతే నార్మ్ పున్నాయో, ఆ నార్మ్ ప్రకారం రక్త దానం చేసే పరిస్థితి వచ్చింది. రక్తాన్ని అందరికీ కూడా ఎవరెవరికి కావాలో అందరికీ ఇస్తున్నాం. అదే విధంగా ఇప్పటికే 15 మొబైల్ క్లినిక్స్ రాష్ట్రమంతటా ఆపరేట్ చేస్తున్నాయి. ఆ విధంగా మొబైల్ క్లినిక్స్ పెట్టాం. ఫ్లోరైడ్ సమస్య ఉన్న ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాము. ఇవేకాకుండా కంటి ఆపరేషన్లు కూడా పెద్ద ఎత్తున చేస్తున్నాం. మెటర్నిటీ కేసులు చేస్తున్నాం. ఇవన్నీ కూడా ఈ రోజు ఒక్కసారి ఆలోచిస్తే అధ్యక్షా, మొన్న ఇటీవలి కాలంలో ఏదైతే వెల్ఫేర్ హాస్టళ్లలో దుప్పట్లు లేక చలికి పిల్లలు వణికి పోతుంటే మూడు లక్షల దుప్పట్లు 15 రోజుల్లో పంపిణీ చేయగలిగాము. మేము పిలిపించినపుడు ఎన్‌టీఆర్ ట్రస్ట్ పైన ఉండే నమ్మకంతో ఎక్కడికక్కడ దాతలు ముందుకు వచ్చి ఇవన్నీ డొనేషన్స్ ఇచ్చే పరిస్థితి వచ్చింది.

ఈ రోజు కాంగ్రెస్ పార్టీ మా రక్తాన్ని తాగుతుంటే, ప్రాణాలు కాపాడడానికి ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా తెలుగుదేశం పార్టీ రక్త దానం చేస్తున్నాం అధ్యక్షా. వీళ్లు మా రక్తాన్ని తాగుతున్నారు, మేము ప్రజల ప్రాణాలను కాపాడడానికి మా రక్తం ఇస్తున్నాం. ఈ రోజు రోశయ్య గారు ఏదైతే ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్ అంటున్నారో, హెరిటేజ్ ఫౌండేషన్ మీకు గుర్తుకు వస్తుంది. ఇది ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్ అమెరికాలో రిజిస్టర్ కాబడి, హెరిటేజ్ ఇండస్ట్రీకి గాని, మనకు గాని ఎటువంటి సంబంధం లేదు. అక్కడ ట్యాక్స్ బెనిఫిట్ కావాలి. ఆ విధంగా ఇస్తే గవర్నమెంట్ ట్యాక్స్ బెనిఫిట్ ఇస్తుంది కాబట్టి, ఆ బెనిఫిట్ కోసం ఎవరు చెక్కులు ఇచ్చినా, వాళ్లకు ఇస్తే వాళ్లు ఇక్కడికి పంపిస్తారు. నేను ఒక్కటే చెబుతున్నాను. ఇది రిజిస్టర్ చేశాం. ఫారెన్ ఎక్స్చేంజ్ రెగ్యులేషన్స్ ప్రకారం చేస్తున్నాం. నేను ఒక్కటే చెబుతున్నాను. ఎక్కడైనా కూడా ఒక్క పైసా మిస్ యూజ్ అయినా, వయొలేషన్ ఎక్కడ జరిగినా, రాజకీయాలకు శాశ్వతంగా రాజీనామా చేయడానికి గాని, వైదొలగడానికి గాని నేను సిద్ధంగా ఉన్నాను. చవుకబారు విమర్శలు చేసి అప్రతిష్టపాలు కావద్దని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు కావాలంటే మొత్తం ఫైల్స్ పంపిస్తాను. అంతేకానీ మీరు పూర్తిగా బురదలో కూరుకుపోయి మా మీద బురద చల్లుతామంటే అది అతికే పరిస్థితిలో లేదు. ఆ విషయం గుర్తు పెట్టుకోమని ప్రభుత్వానికి చెబుతున్నాను.

వాస్తవంగా అయితే ఈ రోజు మేము ఎన్టీఆర్ ట్రస్టు తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాము. ఆ విషయాలే చెప్పాను. ఇన్‌కంట్యాక్స్ విషయంలో కూడా మీరే మా మీద కోపంతో అక్కడ చెప్పారు. వారు నోటీసు ఇచ్చారు. దానికి కూడా మేము సమాధానం ఇచ్చాము. వాళ్లు నోటీసు ఇవ్వక ముందునుండి సేవా కార్యక్రమాలు చేస్తున్నాము. ఇప్పుడు చేస్తున్నాము, రేపు కూడా చేస్తాము. రోశయ్య గారు మేము ఈ రోజు ఈ ప్రభుత్వంపై నో కాన్ఫిడెన్స్ పెట్టాముగానీ ఎన్‌టీఆర్ ట్రస్ట్ పైన కాదు. దానిపైన డిస్కషన్ అవసరం లేదు. మీరు చర్చించాలనుకుంటే నేను సిద్ధంగా ఉన్నాను. వారం కాదు పది రోజులు కూర్చుని డిస్కస్ చేద్దాం. ఎన్‌టీఆర్ ట్రస్ట్ ఏవిధంగా సర్వీస్ చేస్తోందో, మీరు మీ ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా లూటీ చేస్తున్నారో డిస్కస్ చేద్దాం. నాకు ధైర్యం ఉంది. ఎన్‌టీఆర్ ట్రస్ట్‌కు సంబంధించి మొత్తం ఫైల్స్ స్పీకర్ గారి ముందు పెడతాను. మీ గవర్నమెంటులో నేను చేసిన ఆరోపణలకు

సంబంధించి మొత్తం ఫైల్సు పెట్టండి. మీరేమిటో మేమేమిటో తేలిపోతుంది. ఏదో నోరుంది కదా అని మాట్లాడడం మంచిది కాదు రోశయ్య గారు. ఉదయం నేనిన్ని విషయాలు అడిగాను, ఇంతవరకు మీరు సమాధానం చెప్పలేకపోయారు. మీ ముఖ్యమంత్రిగారి అవినీతిని నేను రికార్డులతో చూపిస్తాను. అడ్డగోలుగా మాట్లాడవద్దు.

రోశయ్యగారు మీరు కావాలని దీనిని డైవర్ట్ చెయ్యాలనుకుంటున్నారు నాకు అబ్జెక్షన్ లేదు. అందరూ చెవులు ఇక్కడ పెట్టి వింటే కొంచెమైనా జ్ఞానం వస్తుందేమో వినండి. నేను చెప్పేదేమంటే అధ్యక్షా, ఎన్‌టీఆర్ ట్రస్ట్ ద్వారా ఇక్కడ సేవా కార్యక్రమాలు చేస్తున్నాము. అమెరికాలో ఎవరన్నా చెక్కులిస్తే ఆ గవర్నమెంటు ట్యాక్స్ బెనిఫిట్ ఇస్తుంది. కాబట్టి ట్యాక్స్ బెనిఫిట్ కావాలంటే ఆ ఆర్గనైజేషన్‌కి ఇస్తేనే వస్తుంది. అందువల్ల ఎక్కువ డొనేషన్స్ ఇచ్చే అవకాశం ఉంటుంది. అక్కడున్న ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్‌కు మేము మేనేజ్‌మెంట్‌లో భాగమేమీ కాదు. కానీ, మన తెలుగు వాళ్లే స్టార్ట్ చేశారు. అక్కడ ఫండ్స్ కలెక్ట్ చేసి ఎన్‌టిఆర్ ట్రస్ట్‌కు పంపిస్తూంటారు, వాటిని ఇక్కడ ఖర్చు పెడుతుంటాము. ఆ విధంగా చేస్తున్నామని నేను చాలా స్పష్టంగా ఎక్స్‌ప్లయిన్ చేస్తున్నాను. ఇప్పటికైనా రోశయ్యగారు మీరు కన్విన్స్ కాకపోతే ఫైల్స్ అన్నీ పెడతాను. నేనొక్క విషయం అడిగాను మీరు ఫైనాన్స్ మినిస్టరుగా ఉన్నారు. ఉదయం నేను ల్యాండ్స్, మైనింగ్, ఇరిగేషన్, హెల్త్ గురించి, ముఖ్యమంత్రిగారి ఆస్తుల గురించి ఫైల్స్ అడిగాను. అదేవిధంగా రూ.125 కోట్ల రూపాయల మారిషస్ ట్రాన్సాక్షన్ గురించి అడిగాను. మీ ముఖ్యమంత్రి అవినీతి డబ్బులని మారిషస్ ట్రాన్సాక్షన్ ద్వారా లీగలైజ్ చేస్తున్నారు. ఫైల్స్ ఎక్కడ తెచ్చారో చెబితే సంతోషిస్తాము. నిన్న మొన్న రోశయ్యగారు జూబ్లీహిల్స్‌కు మనుషులను కూడా పంపించారు. మొత్తం డాక్యుమెంట్లు అడిగారు.

అధ్యక్షా, ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్ గురించి వారు ఒప్పుకున్నారు చాలా సంతోషం అందరు ఎంఎల్ఏ లు మాదిరిగానే 1978లో వెంకటేశ్వరా హౌసింగ్ సొసైటీలో ప్లాట్ ఇచ్చినారు. అదే మాదిరిగా జూబ్లీహిల్స్‌లో నేను థర్డ్ పార్టీ దగ్గర సైట్ తీసుకున్నాను. థర్డ్ పార్టీ దగ్గర సైట్ తీసుకోవడం లీగల్‌గా ప్లాట్ కూడా వారి దగ్గర నుంచి ట్రాన్స్‌ఫర్ చేసుకోలేదు. నేను తీసుకోలేదు కొన్నాను. ముఖ్యమంత్రిగారి మాదిరిగా ఇంటి కోసం ల్యాండ్ గ్రాబ్ చేయలేదు. నేను థర్డ్ పార్టీ దగ్గర కొన్నాను రిజిస్ట్రేషన్ చేసుకున్నాను. ఆ రిజిస్ట్రేషన్ కూడా తప్పు అనుకుంటే మీరు ఏమి చేస్తారు? గవర్నమెంటు మీ చేతుల్లో ఉంది మీరు ఏమన్నా చేయండి. ప్రాసిక్యూట్ చేయండి మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి, కాని దాన్ని అడ్డం పెట్టి 24 గంటలు మీరు తప్పించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. మీరు తప్పించుకోలేరు అది గుర్తు పెట్టుకోవలసిందిగా మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంతకు మునుపు కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ఇదే మాదిరిగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు గురించి మాట్లాడితే, ఇండియన్ హెరిటేజ్ ఫౌండేషన్ వచ్చినపుడు రోశయ్యగారు మాట్లాడుతూ అపొజిషన్ లీడర్ లేవాలి, సమాధానం చెప్పాలి అని insist చేశారు. అదే ఇప్పుడు నేను వేరే ఇష్యూలో ఇంటర్‌వీన్ కావాలంటే, ముఖ్యమంత్రిగారు లేచి వారు ఇంటర్‌వీన్ కావడానికి వీల్లేదని చెప్పారు. అధ్యక్షా, దీన్నే మేము అపోజ్ చేస్తున్నాము. ఈ హౌస్‌ను స్పీకర్‌గారు కాని, ఆ సీటులో కూర్చొన్న

వారు కాని రన్ చేస్తే మాకు బాధ లేదు. కాని ముఖ్యమంత్రిగారి కనుసన్నల్లోనో, ఆయన డైరెక్షన్ మీదనో ఈ హౌస్ రన్ చేయడానికి వీల్లేదు. ఆ విషయం చెప్పాలనుకుని ఇంటర్‌వీన్ అయ్యాను. నేను అడుగుతున్నాను, ముఖ్యమంత్రిగారి బిజినెస్ ఏమిటి? ఆయన ఎందుకు ఇంటర్‌వీన్ అయ్యారు? ఆయన ఎందుకు లేచారు? ఎందుకు చెప్పవలసి వచ్చింది? మీకు కావాలన్నప్పుడు మాత్రం మేము ఆన్సర్ చెప్పాలని డిమాండ్ చేస్తారు. మీకు అవసరం లేకపోతే, స్పీకర్‌గారు అవకాశం ఇచ్చినా మీరు అడ్డుపడతారు. దానిపైన చెపుతున్నాను, ముఖ్యమంత్రిగారు ఇది మంచిది కాదు.

30 సంవత్సరాలు రాజకీయాలలో ఎవరెవరు ఉన్నారు? మంత్రులుగా ఎవరెవరు పని చేశారు? వారి ఆస్తి వివరాలు ఏమిటి? ఏవిధంగా సంపాదించారు? ఈ రాష్ట్రంలో అవినీతి ఏవిధంగా పెంచారు? అదే మాదిరిగా ఇటీవల కాలంలో జరిగినవి మేము కొన్ని చెప్పాం. అవన్నీ కూడా కలుపుకొని ఈ సభలో యునానిమస్‌గా తీర్మానం పాస్ చేద్దాం. తీర్మానం పాస్ చేసి, ఆ తీర్మానాన్ని హైకోర్టుకి పంపిద్దాం. ముఖ్యమంత్రి గారి లెటర్ కాదు, ఈ సభ తీర్మానాన్ని హైకోర్టుకు పంపి మొత్తం వాస్తవాలు ఏమి ఉన్నాయో ఎస్టాబ్లిష్ చేయమందాం. అవన్నీ ప్రజలకు తెలియచేద్దాం. మాటలు మాట్లాడటం కాదు, ఈరోజు ఎవరు అధికార దుర్వినియోగం చేస్తున్నారో, అవినీతి చేస్తున్నారో అవన్నీ రావాలంటే తప్పకుండా విచారణ ఉండాలి. దానికోసం నేను అడుగుతున్నాను. మేము సిద్ధంగా ఉన్నాం. ఈరోజు తీర్మానం పాస్ చేసి ఈ ప్రక్కన ఉన్న వాళ్లు, ఆ ప్రక్కన ఉన్న వాళ్లు కాదు, అన్నీ ప్రక్కన ఉండే వాళ్లు, మీ ప్రక్కన ఉండే వాళ్లు, ముఖ్యమంత్రి గారి ప్రక్కన ఉండే వాళ్లు అందరూ కూడా వస్తారు. 294 మంది పైన విచారణ చేసి వాస్తవాలు చెప్పడానికి తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తున్నది. దాన్ని మీరు యునానిమస్‌గా తీర్మానం పాస్ చేయండి. ముఖ్యమంత్రి గారు కాదు, మీరు సభాపతిగా ఈ సభలో తీర్మానం పాస్ చేసి హైకోర్టుకి ఆ తీర్మానం పాస్ చేసి ఆ విధంగా అడగవలసిందిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను. సభ తీర్మానం పాస్ చేయాలి, కస్టోడియన్‌గా మీరు పంపించాలి.

తిరుమల తిరుపతి దేవస్థానపు పవిత్రతకు భంగం

లఘుచర్చ

31 ఆగస్టు, 2009

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మంత్రి గారు, అదేమాదిరిగా ముఖ్యమంత్రి గారు విషయాన్ని చాలా సింప్లిఫై చేశారు. మనం ఇక్కడ హౌస్‌లో ఏం చర్చించుకున్నా, బయట ఏం మాట్లాడుతున్నారనేది కూడా చాలా ముఖ్యం. గడచిన 10 రోజులుగా టీవీల్లో గాని, మీడియాలో గాని వాస్తవాలన్నీ బయటకు తీసుకురావడం.. వీళ్లే కాదు అధ్యక్షా..

ఈరోజు హైకోర్టు కూడా చాలా స్పష్టంగా కొన్ని ఆదేశాలు ఇచ్చారు. అవి ఇక్కడ మంత్రిగారుగాని, ముఖ్యమంత్రిగారుగాని ఎక్కడా ప్రస్తావనకు తీసుకురాలేదు. అదృష్టవశాత్తు స్వామిపై ప్రజలకు విశ్వాసం ఉండబట్టి సరిపోయింది, లేకపోతే ఈపాటికి వెంకటేశ్వర స్వామికి భూమి కూడా లేకుండా నిరుపేదను చేసేవాళ్లు అని చెప్పి, అబ్జర్వేషన్ ఇచ్చారు. అవును అధ్యక్షా, ఇది సీరియస్‌గా హైకోర్టు ఇచ్చిన అబ్జర్వేషన్స్, దీనిని కూడా మనం తీసుకోవాల్సిన అవసరముంది. అంతేకాకుండా, ఇవన్నీ తీసుకొని మనం ఏవిధంగా ముందుకు పోవాలి, ఏవిధంగా స్ట్రీమ్‌లైన్ చేస్తారో చెప్పకుండా, ఏమీ లేదని బ్యాడ్ కేసుని ఒక అడ్వొకేట్ ఏవిధంగా ఆర్గ్యూ చేస్తారో, ఆ విధంగా వెంకట్ రెడ్డిగారు ఆర్గ్యూ చేశారు. వెంకట్ రెడ్డిగారు మీరు దేవుని తరఫున ఆర్గ్యూ

చేయండి, మేం సంతోషపడతాం, దేవుని తరపున కాకుండా, ఎవరైతే దేవుణ్ని మోసం చేస్తారో వాళ్ల తరపున మీరు ఆర్గ్యూ చేసి, కేసును దోషుల తరపున ఆర్గ్యూ చేయడం మంచిది కాదు వెంకట్ రెడ్డిగారూ.. అదే మీరు చేశారు. ఈరోజు ఒక మాట అన్నారు అధ్యక్షా, హైకోర్టు, తహసీల్దారు కూడా బాధ్యతాయుతంగా చార్జ్ మరొకరికి అప్పగిస్తారు. అలాంటిది, స్వామి వారి బంగారు డాలర్ల విషయంలో లెక్కలుండాలి కాదా! 15.5 లక్షల డాలర్లు కనిపించకుండాపోతే.. ఎప్పుడు ఎన్ని పోయాయి అనే లెక్కలు కూడా లేవని మాట్లాడారు.

అధ్యక్షా, నేను కామెంట్స్ కాదు, ఆదేశాలు కూడా చెబుతున్నాను. ఆదేశాలు ఏమిచ్చారంటే, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మాస్టర్ జాబితాలో ఉన్న అభరణాల వివరాలు, ప్రస్తుతం ఉన్న వెండి, బంగారు నగలు, వజ్రాలు పూజాసామగ్రితో సహా అన్ని నగలకు సంబంధించిన వివరాలు సీల్డ్ కవర్లో పెట్టి, అక్టోబర్ 31లోపు ఇవ్వమన్నారు. రెండవది మీరు చూస్తే, ఫైనాన్షియల్ అడ్వైజర్ లేరంటే, చీఫ్ అకౌంటెంట్ ఉన్నాడు, బ్రహ్మాండంగా ఉన్నాడని మంత్రిగారు అంటున్నారు. ప్రతి సంవత్సరం నగల లెక్కింపుగానీ.. పరిశీలన లేకుండా పోవడం, ఆడిట్ నిర్వహించకుండా పోవడం.. ఈవో తిరుమల తిరుపతి దేవస్థానం, ప్రభుత్వంలో ఎవరు బాధ్యత అని అడిగారు, మన ఈవో ఒక మాట చెప్పారు, నేను పూర్తిగా రెస్పాన్సిబిలిటీ తీసుకోలేనంటే.. కాదు మీరు తీసుకోండీ.. వెంకటేశ్వర స్వామి నగలకు ఏవిధంగానైతే సెక్యూరిటీనిస్తామో... మీకు కూడా ఆవిధంగా సెక్యూరిటీనిస్తామని.. కోర్టులు అబ్జర్వ్ చేసే పరిస్థితి వచ్చింది.

మీ ఈవోకి, టీటీడీ ఈవోకి ఆదేశాలిచ్చారు.. మీకు, ఆదేశాలకు, అబ్జర్వేషన్‌కి తేడా తెలియకపోతే నేనేమి చేయలేను. చాలా స్పష్టంగా ఆదేశాలిచ్చారు.. నగల లెక్కింపులో అవకతవకల పై ఆగస్టు 11న విజిలెన్స్ కమిషన్ ఇచ్చే నివేదికపై ఏం చర్య తీసుకున్నారో తెలియజేయాలని చాలా స్పష్టంగా అడిగారు. మీరు ఇప్పుడు మేం అడిగితే ఏం చెబుతున్నారు. మళ్లా ఎగ్జామిన్ చేస్తామంటున్నారు. రిపోర్టు ఎప్పుడో ఇచ్చారు, ఏం యాక్షన్ తీసుకున్నారో మీరు చెప్పాల్సిన అవసరముంది. ఆఖరుకు తనకు వచ్చే బెదిరింపులు, ప్రలోభాలకు సంబంధించి, పిటిషన్ అఫిడవిట్ దాఖలుచేయాలి, అది కూడా చెప్పారు. బయట బెదిరిస్తున్నారంటే మీరు అన్నారు ఎవరు బెదిరించలేదన్నారు, కోర్టే డైరెక్షన్ ఇచ్చింది. ఇవన్నీ కూడా ఫైల్ చేయమని ఇచ్చారు. అధ్యక్షా, ఇవన్నీ చూసిన తరువాత ఈరోజు తిరుమల తిరుపతి దేవస్థానంలో చాలా వరకు ఇలాంటి అవకతవకలు గాని చాలా సమస్యలున్నాయి. అధ్యక్షా, ఇప్పుడొకసారి మీరు ఆలోచిస్తే, పాలక మండలి గురించి మంత్రిగారు మాట్లాడారు. ఏమీ డిఫరెన్స్‌లు లేవు, ఏదైనా ఉంటే, చాలా లైట్‌గా మాట్లాడుతూ, అలాంటివి ఉంటే పరిష్కారం చేస్తామనే విధంగా మాట్లాడారు. మీ ముఖ్యమంత్రిగారు మాట్లాడారు, ఒక కుటుంబంలో కూడా కలహాలుంటాయి, ఆవిధంగా తీసుకుంటామని మాట్లాడారు. మీరు ఇక్కడ చూస్తే, ఆదికేశవులు నాయుడు పైన సభ్యుల ఆరోపణలున్నాయి. ఏమనీ.. గెస్ట్ హౌస్‌లోని గదులన్నింటినీ.. సొంత అవసరాలకు వాడుకొంటున్నారు, అదేమాదిరిగా అన్నదానానికి ఇచ్చిన నిధుల్ని, భారీఎత్తున దుర్వినియోగం చేశారు, సొంత అతిథి గృహానికి దేవస్థానం నిధులు వినియోగించారు.

స్వామివారి దర్శనానికి పెద్దఎత్తున టికెట్లు అమ్ముకున్నారు, సుప్రభాతం, అర్చన, వీఐపీ దర్శనాలు, వారోత్సవ సేవలకు సంబంధించి, వేల సంఖ్యలో తన వారికి అప్పజెప్పి, వాళ్లను అనుమతించారు, టీటీడీ అతిథి భవనాన్ని డీకే సొంత భవనంగా ఉపయోగించుకున్నారని వారు ఆరోపించారు, తిరిగి టీటీడీ బోర్డు ఛైర్మన్, మెంబర్స్ పైన చెప్పారు, తుమ్మలకుంట గ్రామంలో చెనిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆలయానికి టీటీడీ నిధులు ఖర్చుపెడుతున్నారని చెప్పి, దీనికి అవసరమేమివచ్చిందని వారు ఆరోపించారు. 2007-08లో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వీఐపీ దర్శనాలకు ఏ మేరకు ఉపయోగించుకున్నారో చెప్పమని వారు చెప్పారు. అంటే వీఐపీ దర్శనానికి ఇచ్చే టికెట్లు కూడా అమ్ముకుంటున్నారు అనే విధంగా, ఒకరినొకరు ఆరోపణలు చేసుకున్న తరువాత ఇది సీరియస్ విషయం కాదా మీకు, ఇక కమిటీ ఎందుకండీ.. నేను అడుగుతున్నాను. దేవుని యొక్క పవిత్రతను కాపాడాలంటే, మీరు మేం చెప్పక్కర్లేదు. ఆరోజే టీటీడీ బోర్డ్ కమిటీని పూర్తిగా రద్దు చేసుంటే, ప్రజలు మిమ్మల్ని అప్రిషియేట్ చేసేవారు. నేనడుగుతున్నాను, ఇప్పుడు కూడా మొహమాటం ఎందుకని అడుగుతున్నాను.

అర్చకుల విషయం చెప్పారు. చాలా సంతోషం, అవసరమైతే ఇంకా లిబరల్‌గా ఇద్దాం. అవినీతి లేకుండా, వాళ్ల కుటుంబాలు కూడా బాగుండాలి, వాళ్ల కుటుంబాలు బాగుండాలంటే, అర్చకులకు ఉండే వెల్ఫేర్ ఫండ్ గాని, జీతాలుగాని పెంచుదాం.

ఈరోజు స్పెసిఫైడ్ అథారిటీ ఉంది. మీరొక నమ్మకాన్ని కల్పించండి, మాటల్లో నమ్మకాన్ని కల్పించలేరు. కొన్ని యాక్షన్స్ తీసుకోవాలి. ఈరోజు పేపర్లో వచ్చాయి, హైకోర్టు అబ్జర్వ్ చేసింది, కౌన్సిల్‌లో డిస్కస్ చేశారు, ఈరోజు అసెంబ్లీలో మేమందరం కూడా రమణ కుమార్ రిపోర్టు కూడా పెట్టాం, చాలా విషయాలు మీకు చెప్పాం, ఎప్పుడైనా అధ్యక్షా ఆరోపణలు లేకపోతే అవకతవకలు, కొన్ని మాత్రమే మన దృష్టికొస్తాయి, చాలా దారుణంగా జరుగుతుంది. మిమ్మల్నందరినీ నేను అడుగుతున్నాను అధ్యక్షా, రాష్ట్రంలో, దేశంలో ఇంత పెద్దఎత్తున భక్తులు చర్చిస్తున్నారు. అక్కడ టీవీలు పెట్టి మాట్లాడుతుంటే, వెంకటేశ్వర స్వామి ఎప్పుడు కరుణిస్తాడు, మాకు ఎప్పుడు దర్శనం సరిగ్గా జరుగుతుంది, ఈ అవకతవకలు పూర్తిగా ఎప్పుడు కంట్రోల్ అవుతాయోనని అడిగే పరిస్థితికొచ్చారు.

ఇలాంటిని వచ్చినపుడు, మంత్రిగారిని నేను అడుగుతున్నాను, ఒక పక్కన టీటీడీ బోర్డును డిసాల్వ్ చేయడం, ఇమీడియట్‌గా మీరు డిసాల్వ్ చేసి, స్పెసిఫైడ్ అథారిటీని వేయండి, దీనివల్ల ఏమి నష్టంలేదు, ఒక నమ్మకం కలుగుతుంది, కాన్ఫిడెన్స్ బిల్డప్ అవుతుంది, పవిత్రతను ఏవిధంగా కాపాడుకోవాలో, ఇక్కడి నుంచి ప్రారంభించే అవకాశం వస్తుంది. అర్చకుల విషయం చెప్పారు. చాలా సంతోషం, అవసరమైతే ఇంకా లిబరల్‌గా ఇద్దాం. అవినీతి లేకుండా, వాళ్ల కుటుంబాలు కూడా బాగుండాలి, వాళ్ల కుటుంబాలు బాగుండాలంటే, అర్చకులకు ఉండే వెల్ఫేర్ ఫండ్ గాని, జీతాలుగాని పెంచుదాం, ఇంకా ఎక్కువ ఇవ్వండి, మేం కూడా పూర్తిగా సమర్థిస్తాం, అందరం కలిసి, అర్చకుల్ని అన్నివిధాలా ఆదుకుంటే వాళ్లు కూడా పూజలు గాని భక్తి గాని ఇవన్నీ పెంచే అవకాశం వస్తుంది.

అదేమాదిరిగా ఈరోజు ఇవన్నీ ఉన్నాయి కాబట్టి, వారిని నేను అడుగుతున్నాను ఒక హౌస్ కమిటీ వేయండి, హౌస్ కమిటీ వేసి, వాస్తవాలను తీసుకొద్దాం. అక్కడ ఇంకా ఏమైనా తప్పులుంటే, మీకు మొహమాటం ఉండొచ్చు. మీరు ఒక విషయం ఆలోచించండి వెంకట్ రెడ్డిగారు, మీరు ఇన్ని విషయాలు చెప్పారు, ఇంత జరిగితే నిన్న మీ పీసీసీ ప్రెసిడెంట్ అక్కడికి వెళ్లి, మహాద్వారం ద్వారా లోపలికి వెళ్లారు. నేనడుగుతున్నాను, ఇది సరైన చర్యా అని అడుగుతున్నాను. ప్రపంచమంతా వాచ్ చేసిన సమయంలో పీసీసీ ప్రెసిడెంట్ నేరుగా మహాద్వారం ద్వారా వెళ్లి, అక్కడ అడిగితే, ఆయన్ని వికలాంగుడి కింద చిత్రీకరించారు. ఆయన్ని ఫిజికల్లీ హ్యాండీ క్యాప్ట్ కింద చిత్రీకరించారు. ఇదెక్కడి న్యాయం, మీరు దేవుని ముందరనే తప్పు చేసి, ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి మీ పీసీసీ అధ్యక్షుడినే వికలాంగుడిగా సృష్టించే పరిస్థితికి మీరు వచ్చారంటే, ఇది న్యాయమా? అని అడుగుతున్నాను. ఇది మంచిది కాదు.

ఈరోజు కూడా తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే అవకతవకల గురించి ఇక్కడ చర్చకు రావడం దురదృష్టకరం. వెంకటేశ్వర స్వామి వారికి జరిగే అపవిత్రతను హౌస్‌లో చర్చించడమంటేనే నేను నామోషీగా భావిస్తున్నాను. ఎందుకంటే వెంకటేశ్వర స్వామి వారి పవర్ దెబ్బతింటే చాలా ప్రమాదం వస్తుంది. నేను ఇప్పటికి కూడా ఒకటే చెబుతున్నాను, ఇక్కడుండే సభ్యులు ఏమైనా అనుకోవచ్చు గాని చరిత్ర చెబుతున్నదేమిటంటే వెంకటేశ్వర స్వామి వారికి అపచారం చేసిన ఏ వ్యక్తి అయినా సరే జీవితంలో బాగు పడలేదు, బాగు పడరు, ఇది వాస్తవం, అది జరిగి తీరుతుందనే నమ్మకం నాకున్నది.

మీరేమీ చేయకపోతే మీరు బాధ పడవలసిన అవసరం లేదు. మీరేమైనా తప్పు చేస్తేనే మీరు బాధ పడండి. మీరు కూడా మంచి చేస్తే మీరు బాధ పడాల్సిన అవసరం లేదు. వెంకటేశ్వర స్వామి వారి నగలు, డైమండ్లకు సంబంధించి ఒక ఇంటర్నేషనల్ రెఫ్యూటెడ్ ఆర్గనైజేషన్ ద్వారా వ్యాల్యుయేషన్ వేయించి వాటి వివరాలను ఇంటర్నెట్‌లో పెట్టాలి. దీని గురించి ప్రజలందరికీ తెలియాలి. ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా చూడాల్సిన అవసరం ఉన్నది. స్వామి వారికి యాభై అయిదు వేల కోట్ల రూపాయల విలువ చేసే బంగారం, ముప్పై, ముప్పై అయిదు వేల కోట్ల రూపాయల విలువ చేసే భూములు బాంబే, చెన్నై, ఊటీ మరియు ఇంకా అనేక ప్రాంతాలలో ఉన్న ఆస్తుల వివరాలను ఇంటర్నెట్‌లో పెట్టి ఒకవేళ ఏదైనా ల్యాండ్ డిస్‌ప్యూట్‌లో ఉంటే ఆ డిస్‌ప్యూట్ ఎవరెవరి మధ్యన ఉందనేది కూడా ఇంటర్నెట్‌లో పెట్టాల్సిన అవసరం ఉన్నది. ఇంకొక విషయం ఏమంటే భక్తులకు సంబంధించిన దర్శనాలు గాని, వీఐపి దర్శనాలు కట్ చేయడం గాని, తిరుమలలో స్వామి వారి అర్చనకు సంబంధించి గాని, సేవలకు సంబంధించిన టికెట్లను ట్రావెల్ ఏజెన్సీలో అమ్ముతున్నారంటే బ్లాక్ మార్కెట్‌లో అమ్మే పరిస్థితికి దిగజారడం చాలా దారుణం. ఇది నేను మాట్లాడటం కాదు. తిరుపతికి వెళ్లి చూస్తే అక్కడ సామాన్య ప్రజానీకం కూడా మాట్లాడే పరిస్థితి వస్తున్నది.. అదేవిధంగా కాటేజెస్ గురించి సభ్యులు మాట్లాడారు. పేదవారి కొరకు అక్కడ ఒక కాటేజీ కట్టాలన్నా, లేకుంటే ఒక ధర్మశాల కట్టాలన్నా ఈ ప్రభుత్వానికి ఎన్విరాన్‌మెంటు గుర్తుకొచ్చింది. నేను అడిగేదేమంటే మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత యాభై

ప్రైవేటు కాటేజెస్‌ను కట్టడం కొరకు అనుమతి ఇచ్చారు. ప్రైవేట్ కాటేజెస్ కట్టుకునే వారేమో డబ్బులు గెస్ట్ హౌస్‌లకు ఇచ్చారు కనుక వెంటనే ఏవైతే భూములు యాభై కాటేజెస్ కట్టడం కొరకు ఇచ్చారో అవి టి.టి.డి. వారు టేకోవర్ చేయమని మీ ద్వారా మినిస్టర్ గారిని డిమాండ్ చేస్తున్నాను. అదేవిధంగా భక్తి ఛానల్‌కు సంబంధించి నేను అడిగేదేమంటే భక్తి ఛానల్‌ను పెట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? మనకు పదిహేను ఛానళ్లు ఉన్నాయి. వెంకటేశ్వర స్వామి వారి గురించి ప్రమోషన్ చేయమని అడిగితే ప్రతి ఒక్క ఛానల్ వారు ప్రతిరోజూ రెండు మూడు గంటలు చేసే పరిస్థితి ఉన్నప్పుడు భక్తి ఛానల్ కోసం నలభై రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఏమున్నది? అందులో డాక్యుమెంట్లు తీయడంలో కూడా అవకతవకలు జరిగాయి. ఇలాంటివన్నీ చేయడం కరెక్ట్ కాదు.

అదేవిధంగా వెంట్రుకలు ఆక్షన్ వేయడంలో గాని, వస్తు సామగ్రిని కొనడంలో గాని, ధర్మ ప్రచారంలో గాని పెద్దయెత్తున అవకతవకలు జరుగుతున్నాయి. ఇవన్నీ బయటకు రావాలంటే నేను ప్రభుత్వాన్ని మళ్లీ ఒకసారి డిమాండ్ చేసేదేమంటే దీనికి సంబంధించి ఒక హౌస్ కమిటీని వేయండి, మేం రాజకీయం చేయము, మేం పూర్తిగా సహకరిస్తాం, మనందరం కలిసి వెంకటేశ్వర స్వామి వారి పవిత్రతను కాపాడదాం. వెంకట్ రెడ్డి గారు చెప్పినట్లుగా మన కలియుగ దైవం అయిన వెంకటేశ్వర స్వామి వారి పవిత్రతను కాపాడుకుందాం. మీకైనా ఆ నమ్మకం ఉండాలి. ఆ నమ్మకం మీకుంటే హౌస్ కమిటీకి ఒప్పుకోవలసిందిగా మరొక్కసారి డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

బాబ్లీ వద్ద ధర్నా సందర్భంగా
పోలీసుల వాగ్వాదం

రాష్ట్ర ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఇతర రాష్ట్రాలలోని సాగునీటి ప్రాజెక్టుల అక్రమ నిర్మాణం

01 సెప్టెంబర్, 2009

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తీర్మానంలో మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని ఆలోచించమని కోరుతున్నాను. ఈ తీర్మానంలో కృష్ణా, గోదావరి రెండూ కలిపి పెట్టారు. గోదావరికి సంబంధించి బాబ్లీ ప్రాజెక్ట్ గురించి మాత్రమే మీరు పెట్టారు, Including that, 13 ప్రాజెక్టులు కడుతున్నారు. ఇంకా 4 అదనంగా కడుతున్నారని సమాచారం వస్తున్నది. దాని పైన ఎక్కడా మెన్షన్ లేదు. ముఖ్యమంత్రి గారు కూడా వినాలి. 02.04.2004లో కృష్ణా ట్రిబ్యునల్లో వేశారు. ట్రిబ్యునల్ దగ్గరకి మన గవర్నమెంటు వాళ్లు వెళ్లారు. కర్ణాటక గవర్నమెంటు వాళ్లు వెళ్లారు. మహారాష్ట్ర గవర్నమెంటు వాళ్లు కూడా వెళ్లారు. Karnataka and Maharastra filed I.As., to stop A.P.Projects based on surplus water. Maharastra filed I.A. on submersion due to Almatti and Andhra Pradesh filed I.A. on illegal projects of Maharastra and Karnataka. The Tribunal after hearing the arguments of the State disposed of all the I.As., by an order

dated 09.06.2006 declining the relief prayed by the States. మీరు అడిగారు, వాళ్ళు ఇప్పటికే రిజెక్ట్ చేశారు. అది కూడా 09.06.2006లో రిజెక్ట్ చేశారు. నేను ఈ రోజు ఈ సభ ద్వారా మిమ్మల్ని అడుగుతున్నాను, ఈ ట్రిబ్యునల్‌లో జరిగేటప్పుడు మీరు (గవర్నమెంటు) ఎప్పుడైనా ఆల్ పార్టీస్‌ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకున్నారా? మీరెప్పుడూ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోలేదు.

అంటే మూడు రాష్ట్రాల్లో ఎంతెంత వాటర్ వాడుతున్నారో డేటా మీరు అడిగారు, వాళ్లు ఇచ్చారు. 55 ప్రాజెక్టులని మేం చెబుతున్నాం, మంత్రిగారు లిస్టులో 50 ఇచ్చారు. ఇవన్నీ కూడా మనం సంపాదించిన డేటా గాని, లేకపోతే ట్రిబ్యునల్ ద్వారా వచ్చిన, అదర్ స్టేట్స్ నుంచి వచ్చిన ఇన్ఫర్మేషన్‌కి ట్యాలీ అయ్యిందా? అని కాకుండా ఇల్లీగల్‌గా ఏమైనా ప్రాజెక్టు వాళ్లు కడుతున్నారా? వాళ్లు క్లెయిమ్ చేసిన డేటా కంటే ఎక్కువ కడితే, దాన్ని మనం ట్రిబ్యునల్ దగ్గరకు తీసుకువెళ్లామా? దీంట్లో మనం చూస్తే 13 ప్రాజెక్టులను ఏవిధంగా తీసుకువస్తారు? ఒక్క బాబ్లీ ప్రాజెక్టుని మాత్రం మీరు తీసుకువచ్చారు. రెండవది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఈ రోజు ఈ తీర్మానంలో కృష్ణా వాటర్ అంశం తీసుకుపోయినప్పుడు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మళ్లీ ట్రిబ్యునల్ దగ్గరకి పోవాలే తప్ప, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏమన్నా చేసే అవకాశం ఉందా? మమ్మల్ని కూడా ఎడ్యుకేట్ చేస్తే మాక్కూడా ఉపయోగపడుతుంది. ఎందుకంటే, మనం ఒక తీర్మానం పాస్ చేసేటప్పుడు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గర నుంచి కృష్ణా ట్రిబ్యునల్ కొత్తగా కాన్‌స్టిట్యూట్ చేసిన మాట వాస్తవం అవునా, కాదా? అయితే, మీరు ఆర్గ్యూ చేస్తున్నారక్కడ. ఇంకా పటిష్టంగా ఏవిధంగా అర్గ్యూ చేయాలి, ఏ పాయింట్స్‌లో మనం మిస్ అవుతున్నాం. ఇటీవల 55 ప్రాజెక్ట్స్, మొత్తం bridges cum barrages అన్నీ వచ్చాయి.

ఇటీవల మొయిలీ గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ – కర్ణాటక ఇల్లీగల్ ప్రాజెక్టేమీ కట్టడం లేదు అని ఒక సెంట్రల్ లా మినిస్టర్‌గా ఆయనొక స్టేట్‌మెట్ ఇచ్చారు. న్యాయ-సమ్మతంగానే, న్యాయంగానే కడుతున్నామని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈరోజు ట్రిబ్యునల్ ఇచ్చిన తరువాత, మీరు ఏయే ప్రాజెక్టులను ఎక్స్‌ఛేంజ్ చేసుకున్నారు, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర. మీరు ఇంకొకటి కూడా చేశారు. అది కూడా మీరు చెప్పాలి. ఆ వార్తలన్నీ మేం పేపర్లో చూశాం. మీరు ట్రిబ్యునల్‌కు ఒక అండర్‌టేకింగ్ లెటరిచ్చారు. భవిష్యత్తులో సర్‌ప్లస్ వాటర్ మేము అడగం అని ఇచ్చారు. మనం కట్టే ప్రాజెక్టులన్నీ సర్‌ప్లస్ వాటర్‌తోనే కడుతున్నాము. ఆ సర్‌ప్లస్ వాటర్ మీద మేము రైట్స్ అడగమని మీరొక అఫిడవిట్ ఇచ్చారు. అది వాస్తవమా? అది వాస్తవమైనప్పుడు, దీని యొక్క రిపర్‌కేషన్స్ ఏమిటి? ఇంప్లికేషన్స్ ఏమిటి? ఆ విషయాలు కూడా చెప్పి, ఈ తీర్మానాన్ని మేము సమర్థిస్తాము. తప్పకుండా ఇది పాస్ చేయాలి. అవసరమైతే మనం ఒత్తిడి తీసుకురావాలి. అమెండ్‌మెంట్స్ కూడా పెట్టి, అవసరమైతే రెండు తీర్మానాలు వేరువేరుగా పెట్టి, మీరు కృష్ణా ట్రిబ్యునల్ పెట్టినప్పుడు, ట్రిబ్యునల్లో ఉన్నప్పుడు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏదైనా ఇంటర్‌ఫియర్ అయ్యి, వాళ్లేదన్నా రికమెండ్ చేస్తారా? ఆవిధంగా చేయగలుగుతామా? లేక ట్రిబ్యునల్‌ను ఇంకా ఎఫెక్టివ్‌గా పెడతారా? గోదావరిపైన వచ్చిన బాబ్లీ, అదిగాకుండా 13 అదర్ ప్రాజెక్ట్స్, మళ్లా 4 కొత్త ప్రాజెక్టులు కడుతున్నారు.

అవన్నీ స్టాప్ చేయడం కోసం గట్టిగా మనం ఏం ఒత్తిడి తేగలుగుతామో అది కూడా హైలైట్ చేస్తే బాగుంటుంది ముఖ్యమంత్రి గారు.. మేమందరం మాట్లాడినాము. అప్పుడు మీరు లేరు. మీరు వస్తూనే తీర్మానం ప్రవేశపెట్టారు. మేం మనస్ఫూర్తిగా ఇక్కడ రాజకీయాలకంటే అతీతంగా మన హక్కులను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. మేం హోల్ హార్టెడ్‌గా గవర్నమెంట్‌లో మీరున్నారు కాబట్టి, మహారాష్ట్రలో మీ గవర్నమెంట్ ఉంది, ఢిల్లీలో మీ గవర్నమెంట్ ఉంది. ఈ రోజు ఒక విధంగా ఆలోచిస్తే, మహారాష్ట్ర మొత్తం బాబ్లీపైనైతే, 5 హెచ్‌పీ మోటార్ ఒకటి పెడితే, ఆ పక్కా, ఈ పక్కా 1 క్యూసెక్కు వాటర్ డిశ్చార్జి చేస్తుంది. 10 వేలు పెడితే, పదివేల క్యూసెక్కులు పోతుందంటే, ఒక్క దినానికి ఒక టీఎంసీ నీళ్లు వాడుకునే విధంగా వాళ్లు ఇల్లీగల్ పంప్‌సెట్లు పెట్టి వాటర్‌నంతా లిఫ్ట్ చేస్తున్నారు. మేము చెప్పిన ప్రాజెక్టులే కాకుండా. వీటన్నింటిపైన ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో... రోశయ్య గారు టైం చూసుకుంటున్నారు అధ్యక్షా.

ఒక అర్ధగంట అటూ ఇటూ అయినా పర్వాలేదు. ఇంకొకపక్క, మేము ఇక్కడ రాజకీయం చేయడం లేదని మంత్రి గారు అన్నారు. కడపటి రోజున మేము ఈ ఇష్యూ టేకప్ చేస్తున్నామని అన్నారు. డే వన్. ఈ అసెంబ్లీ ప్రారంభమైనప్పటి నుంచి మేము రికార్డ్ స్ట్రెయిటెన్ కావాలి, మేము ఈ రోజు కూడా గన్‌పార్క్ నుంచి ధర్నా చేసి వచ్చాము. ఒక్కరోజు కాదు, చాలా రోజులు చేశాం. అసెంబ్లీలో పోరాడాం, బీఏసీలో చెప్పాం, మీ దగ్గరకొచ్చి చెప్పాం, స్పీకర్ గారి దగ్గరకొచ్చి చెప్పాం. అన్ని చేసిన తరువాత వచ్చింది, దాని గురించి ఇంకా డిస్ప్యూట్ అవసరం లేదు. ఈ రోజు అక్కడ ఎన్నికలున్నాయి. ఎన్నికలున్నప్పుడు, ఇంకొక్క నెలలోపల వాళ్లు అన్ని ప్రాజెక్టులు ఇనాగరేట్ చేయబోతున్నారు. ఇప్పటికే నీళ్లను వదిలిపెడుతున్నారు. అంతలోపల ఏవిధంగా ఒత్తిడి తేగలుగుతామో మీరు ఆలోచించండి. మేం మీకు పూర్తిగా సహకరిస్తాం. గట్టిగా ఒత్తిడి తీసుకువచ్చి, ఎట్టి పరిస్థితుల్లో ఈ ఇల్లీగల్ ప్రాజెక్టులను ఆపడానికి ఏం చేస్తారు? అదేమాదిరిగా కృష్ణానదిపైన మీరు మమ్మల్ని ఎడ్యుకేట్ చేయవలసిన అవసరముంది, చేయమని వారిని కోరుతున్నాను.

మైనారిటీలతో చంద్రబాబు నాయుడు

ముస్లిం మైనారిటీలకు 4% రిజర్వేషన్లు

25 మార్చి, 2010

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, చాలా మంది మిత్రులు మాట్లాడారు. మైనారిటీ ముస్లిం సోదరులు అయితే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పూర్తిగా వెనుకబడి ఉన్నారు. సమాజంలో అందరికీ సామాజిక న్యాయం జరిగినప్పుడే ఒక నమ్మకం వస్తుంది. ఆవిధంగా వెనుకబడిన వర్గాలు వెనుకబడిన వర్గాలుగానే ఉంటుంటే చాలా సమస్యలు వస్తాయి. ఈ విషయంలో మైనారిటీ ముస్లిమ్స్ కోసం అనేక కమిషన్‌లను గవర్నమెంట్ ఇండియా లెవల్‌లో వేయడం జరిగింది. డా. గోవిందసింగ్ కమిటీ 1983వ సంవత్సరంలో వేశారు. తర్వాత జస్టిస్ సచార్ కమిటీ వేయడం జరిగింది. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిటీ వేయడం జరిగింది. జస్టిస్ రాజిందర్ సచార్ అయితే ఇప్పుడే కొంతమంది మిత్రులు మాట్లాడినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఎడ్యుకేషన్ విషయంలో కొంచెం బెటర్‌గా ఉంది. కాని, ఆల్ ఇండియా లెవల్లో చాలా తక్కువ లిటరసీ ఉంది. అదేవిధంగా దేశంలో ఉండే ముస్లిం సోదరులలో 25 శాతం 6 నుంచి 14 సంవత్సరాల వయసు ఉండేవాళ్లలో అయితే అసలు పాఠశాలలకే వెళ్లడం లేదు.

ఆవిధంగా రెగ్యులర్‌గా స్కూల్స్ కూడా పోకుండా చాలా వరకు వెనుకబడి ఉన్నారని, ప్రొఫెషనల్ మరియు మేనేజ్‌మెంట్ క్యాడర్‌లో అయితే ముస్లిమ్స్ చాలా తక్కువగా ఉన్నారని, ఐఏఎస్ అయితే 3 శాతం, ఐపీఎస్ అయితే 4 శాతం, ఐఎఫ్ఎస్ అయితే 1.8 శాతం ఉన్నారని,

రైల్వేలో అయితే 4.5 శాతం నుంచి అందులో కూడా లోకల్ క్యాడర్‌లో చూస్తే 98.7 శాతం కింది స్థాయిలో ఉద్యోగాలు ఉన్నాయని, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలలో 6 శాతం, ఆరోగ్య శాఖలో 4.4 శాతం, రవాణా శాఖలో 6.5 శాతం ఉన్నారని, విశ్వవిద్యాలయాలలో మరియు బ్యాంకర్లలైతే నామమాత్రంగా ఉన్నారని చాలా స్పష్టంగా ఇవ్వడం జరిగింది. ఇంకొక్క పక్క జస్టిస్ రంగనాథ్ మిశ్రా అయితే వారు చెప్పింది ముస్లిమ్‌లలో కూడా బ్యాక్‌వర్డ్ ఉంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌తో సమానంగా వారికి కూడా రిజర్వేషన్స్ ఇవ్వాలి. అదేమాదిరిగా ఎస్సీలలో ఎవరైతే బాగా వెనుకబడి ఉన్నారో ముస్లిమ్స్‌తో సమానంగా వారికి కూడా రిజర్వేషన్స్ ఇవ్వాలి.

ఇంకా వెనుకబడి ఉంటే ఎస్సీలతో సమానంగా ఉంటే ఎస్టీ రిజర్వేషన్స్ కూడా కల్పించాలని చాలా క్లియర్‌గా చెబుతూ విద్యాసంస్థలలో 15 శాతం రిజర్వేషన్స్ పెట్టి 10 శాతం ముస్లిమ్స్‌కు ఇవ్వాలి, మిగిలిన వారికి 5 శాతం ఇవ్వాలని వారు చెప్పారు. ప్రభుత్వ స్కీమ్‌లలో కూడా 10 శాతం ముస్లిమ్స్‌కు ఇవ్వాలని ఇతర మైనారిటీలకు 5 శాతం ఇవ్వాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో కూడా అదే రేషియోలో ఇవ్వాలని చాలా స్పష్టంగా చెప్పారు. అయితే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఒకటి, రెండు విషయాలు మమ్మల్ని గురించి మాట్లాడారు. మేము వాటి గురించి మాట్లాడుతున్నాం. ఒక విషయం మనం స్పష్టంగా ఆలోచించాలి ఈ దేశంలో గాని, ఈ రాష్ట్రంలో గాని ఎక్కువ కాలం పరిపాలించింది కాంగ్రెస్ పార్టీ. ఈ రోజు ముస్లిమ్ సోదరులలో వెనుకబడిన తనం ఉందంటే దానికి కారణం మీరు. ఎక్కువ బాధ్యత మీరే తీసుకోవాలి. మీరు ఎస్కేప్ కాలేరు, ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవల్సిన అవసరం ఉంది.

ఈ దేశంలో గాని, ఈ రాష్ట్రంలో గాని ఎక్కువ కాలం పరిపాలించింది కాంగ్రెస్ పార్టీ. ఈ రోజు ముస్లిమ్ సోదరులలో వెనుకబడిన తనం ఉందంటే దానికి కారణం మీరు. ఎక్కువ బాధ్యత మీరే తీసుకోవాలి.

అదేమాదిరిగా ఈ రోజు రిజర్వేషన్స్ గురించి వచ్చినప్పుడు ఇంతకు ముందే మన రాష్ట్రంలో రిజర్వేషన్స్ అమలు అయ్యాయి. మెహిదర్ గాని, దూదేకులు గాని ఇవి అన్ని అమలు చేసిన వరకే వచ్చాయి. అవి ఎన్ని అమలు చేశారు. ఈ రోజు అక్బర్ మాట్లాడినా, ఎవరూ మాట్లాడినా రిజర్వేషన్స్ కావాలని అంటున్నారు తప్ప, ఏదో మతపరమైన రిజర్వేషన్సే కావాలని ఎవరూ ఇక్కడ కోరలేదు. ఇక్కడ మనందరం కోరేది వెనుకబడి ఉన్నారు. బాగా వెనుకబడిన తనం ఉంది. వాళ్లకు రిజర్వేషన్స్ ఇవ్వాలి. అందరితో సమానంగా పైకి తీసుకొని రావాలన్న ఉద్దేశంతోనే అందరం మాట్లాడుతున్నాం. వెస్ట్ బెంగాల్లో ఇవే రిజర్వేషన్స్ అమలు అయ్యాయి. 10 శాతం రిజర్వేషన్స్ వెస్ట్ బెంగాల్‌లో ఇచ్చారు. కర్ణాటక రాష్ట్రంలో మూడు క్యాటగిరీలుగా **divide** చేసి అత్యంత వెనుకబడిన వర్గం, ఎక్కువ వెనుకబడిన వర్గం, వెనుకబడిన వర్గాలుగా బీసీలను విభజించడానికి 32 శాతం రిజర్వేషన్స్ పెడితే అందులో 4 శాతం అత్యంత వెనుకబడిన వర్గంలో ముస్లిమ్స్‌కు అక్కడ రిజర్వేషన్స్ ఇచ్చారు. కేరళలో 40 శాతం రిజర్వేషన్స్ పెడుతూ 12 శాతం ముస్లిమ్స్‌కు రిజర్వేషన్స్ ఇచ్చి అక్కడ విజయవంతంగా అమలు చేస్తున్నారు. తమిళనాడులో అయితే 50 శాతం పైగా రిజర్వేషన్స్ పెట్టి 95 శాతం ముస్లిమ్స్ ఎవరైతే ఉన్నారో

వాళ్లందర్నీ ఏదో ఒక విధంగా ఈ రిజర్వేషన్ క్యాటగిరీలో పెట్టి అక్కడ అమలు చేస్తున్నారు. ఈ విధంగా దేశంలో ఉండే చాలా రాష్ట్రాలలో ఈ ముస్లిమ్ సోదరులకు రిజర్వేషన్స్ అమలు అవుతున్నాయి. అయితే మన రాష్ట్రంలో ఎందుకు అమలు కాలేదని అందరూ కూడా ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ రోజు ఇదే హౌస్‌కు వచ్చినప్పుడు మొట్టమొదటిసారిగా 2004వ సంవత్సరం తర్వాత రిజర్వేషన్స్ కావాలన్నప్పుడు నేను ఒక మాట చెప్పాను, ఇదే సీటులో నుంచి మేమందరం సపోర్ట్ చేస్తాం, ఒక భారతీయ జనతా పార్టీ తప్ప ఈ హౌస్‌లో అందరూ కూడా ముస్లిమ్ సోదరులకు రిజర్వేషన్స్ ఇవ్వడానికి పూర్తిగా సహకరిస్తాం. మీరు కూడా **legal aspects** ఎక్కడ తప్పు చేయవద్దండీ, తొందరపాటు చేయవద్దండీ. మేము 3 శాతం రిజర్వేషన్స్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో 2004వ సంవత్సరంలో చెప్పాం, మీరు 5 శాతం ఇస్తామని చెప్పారు. 50 శాతం క్రాస్ అవుతుందనే ఉద్దేశంతో మరల మీరు ఎక్సర్‌సైజ్ చేసే పరిస్థితికి వచ్చారు.

అధ్యక్షా, మూడుసార్లు ఇక్కడ కొట్టివేశారంటే, ఒక విషయం గుర్తు పెట్టుకోవల్సిన అవసరం ఉంది. 2005వ సంవత్సరంలో మీరు మున్సిపల్ ఎన్నికలు వస్తున్నాయని 2004వ సంవత్సరం జూలై నెలలో మీరు రిజర్వేషన్స్ తెచ్చారు. మీరు మున్సిపల్ ఎన్నికలలో లాభం పొందినా మాకు నష్టం లేదు. కాని, కనీసం బీసీ వర్గాలలో వీళ్లను కలపాలంటే ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉన్నాయా? లేకపోతే **there is a Government** బీసీ డిపార్టుమెంట్ ఉంటుంది. మీ లా డిపార్ట్‌మెంట్ ఉంటుంది. అడ్వొకేట్ జనరల్ ఉన్నారు. మీరు కూర్చొని మొత్తం సమీక్ష చేసుకొని ఒక **foolproof**గా ఏవిధంగా చేస్తే ఈ రిజర్వేషన్స్ కోర్టులలో నిలుస్తాయో మీరు ఆలోచన చేయవల్సింది. మీరు ఆ విధంగా చేయకుండా చట్ట ప్రకారం అయితే ఈ రోజు **AP Commission for Backward Class Commission Act** ఒకటి ఉంది. దాని తర్వాత 1993వ సంవత్సరంలో తీసుకొని వచ్చారు. దాని ప్రకారం చూస్తే తప్పనిసరిగా మీరు కమిషన్‌ను సంప్రదించాలి, మీరు సంప్రదించకుండా జీఓ నెం.33ను ఇచ్చారు. ఆ ఒక టెక్నికల్ పాయింట్‌తో దానిని హైకోర్టులో కొట్టివేశారు. మళ్లీ ఇదే హౌస్‌లో మేము చెప్పాం. ఇప్పుడు కూడా మీరు తొందరపడుతున్నారు. తొందరపడవద్దండీ ఆల్ పార్టీ మీటింగ్‌కు పిలవండి.

మేము పూర్తిగా సహకరిస్తాం. ఇది **foolproof**గా చేద్దామంటే మళ్లీ మీరు చేసింది దీనిని నవంబర్ 18న బీసీ కమిషన్‌కు మీరు రెఫర్ చేశారు. బీసీ కమిషన్‌కు రెఫర్ చేస్తే కనీసం వాళ్లు కూడా **thorough exercise** చేయకుండా ఆరు నెలల్లో ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టును బేస్ చేసుకొని 20.06.2005వ సంవత్సరంలో మళ్లీ ఒక ఆర్డినెన్స్ తేవడం అదేమాదిరిగా నవంబర్ 7న మళ్లీ కోర్టులో కొట్టివేయడం జరిగింది. ఈ రెండూ జరిగిన తర్వాత అప్పటికైనా మీలో మార్పు వచ్చిందా అంటే అప్పుడు కూడా మీలో మార్పు లేదు. రెండవసారి 07.11.2005న కొట్టి వేసింది. మొత్తం ముస్లిమ్ సోదరులందరినీ మైనారిటీ సోదరులుగా పెట్టారు. రాజ్యాంగంలోని 15(4), 16(4) నిబంధనల ప్రకారం ఇది చెల్లదని కొట్టివేసినారు. మీరు ఒక పద్ధతి ప్రకారం చేస్తారని మేము ఆశించాం. ఆ విధంగా చేయకుండా 05.05.2007 పి.యస్. క్రిష్ణ ఐఏఎస్ ఆధ్వర్యంలో ఒక బీసీ కమిషన్ ఒకటి వేశారు. ఆయనను కూడా చూస్తే వన్ మంత్ అధ్యక్షా,

ఎంత దారుణంగా అంటే మూడు జిల్లాల్లో ఒక రోజు, రెండు రోజులు తిరిగాడు. కొన్ని సర్వేలు చూస్తే ఆశ్చర్యకరంగా కేవలం ఒక కుటుంబం నుంచి డేటా సేకరించారు. ఇంకొక్క గ్రూపు మూడు కుటుంబాల నుంచి డేటా సేకరించి అది ఒక రిపోర్ట్ ఇచ్చారు. ఇవి అన్నీ ఇక్కడ చూసినప్పుడు జూలై 2న ఆయన ఒక రిపోర్టు ఇవ్వడం, అంటే కమిషన్ వేసి ఒక నెలలో ఆ రిపోర్ట్ ఇచ్చారు. దానిని మీరు తొందరపడి జూలై 6న ఆర్డినెన్స్ తీసుకొని వచ్చారు. జూలై 23న బిల్లు తీసుకొని వచ్చారు. అంటే ఇవి అన్నీ మీరు చూస్తే చాలా దారుణంగా కోర్టులో చాలా క్లియర్ వాస్తవాల వివరాలపై ఆధారపడి నివేదిక సమర్పించలేదు. సర్వే సక్రమంగా నిర్వహించలేదు. 6 జిల్లాల్లో కేవలం 3 రోజులే సర్వే చేసి నిర్ణయానికి వచ్చింది. పి.యస్. క్రిష్ణ రిపోర్ట్ చూస్తే మెకానికల్‌గా పోయారు తప్ప ప్రభుత్వం ఏమాత్రం కూడా శ్రద్ధ చూపించలేదని చాలా స్పష్టంగా ఈ కేసు కొట్టివేశారు. అంటే ఫిబ్రవరి 8, 2010న కొట్టివేశారు. నేను అడుగుతున్నాను ఈ రోజు ఈ ప్రభుత్వాన్ని ఇంతకు ముందే మెంబర్ చెబుతున్నారు ఇది ప్రభుత్వం తప్పు అని.

ఈరోజు మీరు చేసినటువంటి చేతగాని పని వల్ల, లేదా తప్పుల వల్ల మైనారిటీ సోదరులు దెబ్బతినే పరిస్థితి వచ్చింది. రిజర్వేషన్స్ వచ్చాయి. ఆ రిజర్వేషన్స్ 4 శాతం వచ్చాయని ఆనందపడ్డారు. కాని ఆ ఆనందం శాశ్వతంగా లేకుండా పోయే పరిస్థితి వచ్చింది. అయితే మేం ఈరోజు మిమ్మల్ని సభలో కోరేది, మళ్లీ మీరు ఈ రోజు సుప్రీంకోర్టులో అయినా మంచి అడ్వొకేట్‌ను పెట్టారా? ఇప్పుడే అక్బరుద్దీన్ గారు ఒక మాటన్నారు. ఒకప్పుడు రిజర్వేషన్స్ వ్యతిరేకించిన వ్యక్తిని ఈ రోజు అడ్వొకేట్ జనరల్‌గా పెట్టి రిజర్వేషన్స్‌ను సమర్థించమంటే ఏ విధంగా అతను సమర్థిస్తాడు? ప్రజలలోకి ఏవిధంగా మెసేజ్ పోతుందో ఒకసారి మనం ఆలోచించవలసిన అవసరం ఉంది.

అందుకని మేం చాలా స్పష్టంగా కోరుతున్నాం. మీరు కొన్ని పనులు చేశామంటున్నారు. మేం కూడా కొన్ని పనులు చేశామని అంటున్నాం.. 13 జిల్లాలలో ఉర్దూను రెండవ భాషగా ప్రవేశపెట్టింది ఆ రోజు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వమే. అధ్యక్షా, ఈ రోజు మసీదులు గాని, షాదీ ఖానాలకు గాని ఆర్థిక సహాయం చేశాం. ఇంకా అనేక కార్యక్రమాలు మేం చేశాం. ఈ రోజు మీరు ఫీజులన్నారు, అవన్నారు, ఇవన్నారు. ఇంకొక విషయం కూడా మీరు గుర్తు పెట్టుకోవాలి. మేం ఎన్డీఏకు సపోర్టు చేశామన్నారు. మీరు కూడా ఒకసారి ఆలోచించి చూడండి. అలా చూసినట్లైతే, ఆ రోజు అద్వానీ రథయాత్ర చేసి బాబ్రీ మసీదు కూలగొట్టే వరకూ మీరు ఏ మాత్రం యాక్షన్ ఎందుకు తీసుకోలేకపోయారు? అది వాస్తవం అధ్యక్షా, మీరు విమర్శలు కనక మమ్మల్ని చేస్తే, నేను మిమ్మల్ని యింకా ఎక్కువ విమర్శలు చేయగలిగినటువంటి సమాచారం కూడా మా వద్ద ఉంది అధ్యక్షా.

నేను ఒకటే అడుగుతున్నాను, ఈ ప్రభుత్వం చేయవలసింది 4 శాతం రిజర్వేషన్స్‌ను కాపాడుకోవాలి. కేంద్రంలో మంచి అడ్వొకేట్‌ను పెట్టండి. ఇప్పటికే మూడుసార్లు కేసు కొట్టేశారంటే కారణం ప్రభుత్వం చేతగానితనమే. మీరు సమస్యను సక్రమంగా అవగాహన చేసుకుని, కోర్టులో ఏవిధంగా నిలబడగలరో ఆ విధంగా మీరు చేయండి. అలా చేయలేకపోయారు కాబట్టే ఈ రోజు

కేసు కొట్టివేయబడింది అధ్యక్షా. నేను వేరే వాటిని గురించి మాట్లాడటం లేదు. ఈరోజు ప్రభుత్వం చేయవలసింది, సుప్రీంకోర్టులో మంచి అడ్వొకేటును పెట్టుకోవడం ఒకటి. మొన్న విమెన్ రిజర్వేషన్ బిల్ కొరకు ఈ హౌస్‌లో అందరం సహకరించాము. మీరు కూడా కేంద్రానికి వెళ్లి బీజేపీ సపోర్టు, ఎన్డీఏ సపోర్టు కూడా తీసుకుని అక్కడ విమెన్ రిజర్వేషన్ బిల్లును రాజ్యసభలో పాస్ చేయించారు. దానిని మేం స్వాగతిస్తున్నాం.

నేను కాంగ్రెస్ పార్టీని కోరేది ఒక్కటే, ఈ రోజు మనం రాజ్యాంగ సవరణ తీసుకువద్దాం. మైనార్టీ సోదరులకు రిజర్వేషన్స్ ఇవ్వాలి. తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా చెబుతున్నది, వారికి రిజర్వేషన్స్ ఇవ్వడం గురించి, వారు కోరిన దామాషా ప్రకారం తప్పకుండా రాజ్యాంగ సవరణ చేసైనా సరే వారికి రిజర్వేషన్స్ ఇచ్చి తీరాలి. మొన్ననే మీరు బీజేపీని, ఎన్డీఏని కూడా కన్విన్స్ చేశారు. ఓబీసీల కోసం, మైనారిటీల కోసం బీజేపీని కన్విన్స్ చేసే బాధ్యతను మీరు తీసుకోండి. మేం మీకు పూర్తిగా అండగా ఉంటాం. అవసరం అయితే, ఈ హౌస్ నుంచి ఆల్ ఫ్లోర్‌లీడర్సు పోయి, కేంద్రంలో ఉండే ప్రధాన మంత్రికి, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు చెప్పి చేద్దాము. అవసరం ఉంది కాబట్టి తప్పకుండా రాజ్యాంగ సవరణ చేసి అయినా సరే మనం ముస్లిం సోదరులకు రిజర్వేషన్స్‌ను కల్పించాలి. దానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని నేను అడుగుతున్నాను. చట్టపరంగా, చట్టసభలలో, ఉద్యోగాలలో, కాలేజీ సీట్లలో మైనార్టీలకు 10 శాతం రిజర్వేషన్ పెడుతూ రాజ్యాంగ సవరణ తేవాలని, ఈ అసెంబ్లీలో ఒక తీర్మానం పెట్టమని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాము. అందుకు మేం పూర్తిగా మీకు సహకరిస్తామని మరోసారి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ధ్వంసమైన విగ్రహాలు

మిలియన్ మార్చ్ సందర్భంగా విగ్రహాల ధ్వంసం

11 మార్చి, 2011

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజు మనందరం ఈ హౌస్‌లో ఈ విధంగా మాట్లాడవలసి వస్తుందని అనుకోలేదు. చాలా మంది సభ్యులు మాట్లాడారు. చాలా విషయాలు చెప్పారు. ముఖ్యంగా ఏవైతే విగ్రహాలున్నాయో, ఈ విగ్రహాలన్నీ కూడా చరిత్రలో చిరస్థాయిలో మిగిలిపోయే వ్యక్తులవి, ఇప్పుడు ఉండేవారికి కాకుండా భావితరాలకు ఆదర్శంగా ఉండే వ్యక్తులు, వారి, వారి ఫీల్డ్స్‌లో చూస్తే ఊహించినటువంటి చరిత్ర సృష్టించిన మహానుభావులు. చాలా మంది డీటెయిల్స్ చెప్పారు. నేను వాటి జోలికి పోవడం లేదు. అన్నమయ్య, ఎర్రాప్రగడ, శ్రీకృష్ణ దేవరాయులు, సర్ ఆర్థర్ కాటన్, సిద్ధేంద్ర యోగి, పల్నాటి బ్రహ్మనాయుడు, ముట్నూరి కృష్ణారావు, కందుకూరి వీరేశలింగం, త్రిపురనేని రామస్వామి చౌదరి, బళ్లారి రాఘవ, గురజాడ అప్పారావు, రఘుపతి వెంకయ్య విగ్రహాల్ని పూర్తిగా ధ్వంసం చేశారు. అదే మాదిరిగా నేను ఈరోజు అక్కడికి వెళ్లాను. ఆ ప్రాంతమంతా కళావిహీనంగా తయారయ్యింది. సి.ఆర్.రెడ్డి, శ్రీశ్రీ, గుర్రం జాషువా, క్షేత్రయ్య, నన్నయ్య, సురవరం ప్రతాపరెడ్డి, మొహియుద్దీన్ వంటి విగ్రహాలు పాక్షికంగా డ్యామేజ్ అయ్యాయి. ఈ రోజు ఏ వ్యక్తిని చూసినా సమాజంలో, వారి వారి విధానాల వల్ల, వారు చూపించిన చొరవ వల్ల, అనేక రంగాలలో వారు చేసిన కృషి వల్ల ఆదర్శంగా మిగిలిపోయారు. అలాంటి వ్యక్తుల విగ్రహాలను ఈరోజు విరగ్గొట్టడం, పగలకొట్టడం చాలా దారుణం.

దీనిని మా పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము. అదేవిధంగా మీడియాపైన దాడులను చూశాము. చాలా భయంకరంగా కెమెరాలను హుస్సేన్‌సాగర్‌లో పడేయడం, ఇంకొక పక్క లైవ్ వెహికల్స్‌ని పూర్తిగా కాల్చేయడం జరిగింది. దీనిని మా పార్టీ తరపున కండెమ్ చేస్తున్నాము. ఈ రోజు మనందరం గుర్తుపెట్టుకోవలసిందేమిటంటే, ఈ రోజు మేము ఎన్ని మాట్లాడినా, ఎన్ని విషయాలు చెప్పినా, ప్రభుత్వం అనేది చాలా ముఖ్యం అధ్యక్షా, పార్టీల పరంగా దీనిపై అనేక విషయాల మీద మాట్లాడారు. ఇప్పుడు అన్ని రాజకీయ పార్టీల వారు మాట్లాడారు. ఎం.ఐ.ఎం; సి.పి.ఐ.యం; సి.పి.ఐ; లోక్‌సత్తా సభ్యులు మాట్లాడారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడారు. మా సభ్యులు మాట్లాడారు. కొంత మంది కాంగ్రెస్ సభ్యులు, మా పార్టీ సభ్యులు, టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన సభ్యులు బయట ఉన్నారు. ఈ సున్నితమైన విషయం పైన ఈ రోజు పార్టీలలో భేదాభిప్రాయాలున్నాయి. అదే మాదిరిగా పార్టీలు కొన్ని నిర్ణయాలు తీసుకున్నాయి.

ఈరోజు ప్రభుత్వం అనేది చాలా ముఖ్యం. మేము ఎన్ని చెప్పినా ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరితో ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. ఇక్కడ అన్ని పార్టీల సభ్యులమూ ఉన్నాము. అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడిన తరువాత మా పార్టీ పరంగా కూడా మేము మా యొక్క స్టాండ్‌ని చెప్పవలసిన అవసరం ఉంది. కొంత టైం ఇవ్వమని మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాము. ఇక్కడ ఎమోషనల్‌గా కాకుండా, మనందరం ప్రాక్టికల్‌గా దేశ ప్రజానీకానికి అర్థమయ్యే విషయంగా చెప్పవలసిన అవసరం ఉంది. చాలా మంది సభ్యులు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. సమాజం, దేశం మనకి ముఖ్యం. అదేవిధంగా రాజకీయ పార్టీలు కూడా అవన్నీ దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది.

మీడియాపైన దాడులను చూశాము. చాలా భయంకరంగా కెమెరాలను హుస్సేన్‌సాగర్‌లో పడేయడం, ఇంకొక పక్క లైవ్ వెహికల్స్‌ని పూర్తిగా కాల్చేయడం జరిగింది. దీనిని మా పార్టీ తరపున కండెమ్ చేస్తున్నాము.

ఫస్ట్, నిన్నటి ఇన్సిడెంట్ గురించి ఒక విషయం మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. నేను కూడా కాస్తో కూస్తో 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిని కాబట్టి చెప్పాలి. దీని పైన అవగాహన ఉంది కాబట్టి చెప్పాలి. ఈ రోజు కోదండరామ్ గారు కాల్ ఇచ్చారు. పిలుపు ఇచ్చినప్పుడు ఆయన చాలా స్పష్టంగా, మేము ట్యాంక్‌బండ్ పైన మిలియన్ మార్చ్ పెడతామని చెప్పారు. చెప్పిన తరువాత గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వలేదని హోమ్ మినిస్టర్ గారు సమాధానంలో చెప్పారు. వాళ్లు కోర్టుకి కూడా వెళ్లారు. కోర్టు కూడా చాలా స్పష్టంగా గవర్నమెంట్‌నే హ్యాండిల్ చేయమని చెప్పడం జరిగింది. చాలా మందిని అరెస్ట్ చేశారు. గవర్నమెంట్ యొక్క అధికారాన్ని ఉపయోగించుకొని మీరు ఏమి చేయాలి? లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేయడం కోసం నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ మీకు ఉంది. నిర్ణయాలు తీసుకోవాలి, శాంతిని పరిరక్షించాలి, లా అండ్ ఆర్డర్‌ని మెయింటెయిన్ చేయాలి. అయితే అధ్యక్షా, ఇక్కడ జరిగింది మీరు చూస్తే మార్నింగ్ విగ్రహాలను పడగొట్టబోతున్నారు కాబట్టి మేము అక్కడ సెక్యూరిటీ పెడుతున్నాము, పోలీసు ప్రొటెక్షన్ పెట్టాము అని పోలీసులు స్పష్టంగా చెప్పారు.

అది చెప్పిన తరువాత తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.ఏ.లు ఇక్కడ నుంచి బయలుదేరితే మీరు అరెస్ట్ చేశారు. టి.ఆర్.ఎస్ ఎం.ఎల్.ఏలను కూడా అరెస్ట్ చేశారు. ఇంకొక పక్క కోదండరామ్ గారిని కూడా అరెస్ట్ చేశారు. మిగిలిన వారిని కూడా అరెస్ట్ చేశారు. అదేవిధంగా కె.సి.ఆర్, మధుయాష్కి వెళ్తే ఒక డి.సి.పి. ఎస్కార్ట్ ఇచ్చి తీసుకుపోయే పరిస్థితి వచ్చింది. బి.జె.పి. లీడర్స్ కిషన్‌రెడ్డి గారిని, బండారు దత్తాత్రేయ గారిని తీసుకెళ్లారు. చట్టం అనేది, రూల్స్ అనేవి అందరికీ ఒకటిగా ఉంటే ప్రభుత్వం పైన, పోలీసులపైన విశ్వాసం పెరుగుతుంది. అట్లా కాకుండా ఒక్కొక్కరికీ ఒక్కొక్క విధంగా పెడితే ఏవిధంగా మెసేజ్ వెళ్తుందో మీరు ఆలోచించుకోవాలి. ఎవరైతే కాల్ ఇచ్చారో ఆ వ్యక్తిని మీరు అరెస్ట్ చేశారు.

కొంతమందిని పోనిచ్చారు. ప్రొహిబిటెడ్ ఏరియా అని మీరు ఇప్పుడు కూడా చెప్పారు. మంత్రి గారిచ్చిన సమాధానంలో అది ప్రొహిబిటెడ్ ఏరియా అని, ప్రొహిబిట్ చేశామని చెప్పినప్పుడు కొంత మందిని మీరు ఏవిధంగా లోపలకి తీసుకెళ్లారో మీరే ఆలోచించుకోవాలి. ఫైనల్‌గా స్టాట్యూస్‌ని మీరు కాపాడలేకపోయారు. మార్నింగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ స్టాట్యూస్‌ని పగలగొట్టినప్పుడు మీరు ఎక్కడా దానిపైన శ్రద్ధ చూపించలేదు. కాంట్రడిక్షన్స్‌ని చూస్తే, కోదండరామ్ గారు చెప్పారు, పోలీసులే మఫ్టీలో వచ్చి ఇవన్నీ చేశారని వారు చెప్పడం. డి.జి.పి. గారు యాంటీ సోషల్ ఎలిమెంట్స్ వచ్చారు, అసాంఘిక శక్తులు వచ్చాయి కాబట్టి ఇవన్నీ జరిగాయని చెప్పే పరిస్థితికి వచ్చారు. నేను ఒకటి అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఉన్నారు, ఇది సున్నితమైన సమస్య. ఇది జరుగుతుంది. అక్కడ ఎవరైతే ఆర్గనైజర్స్ ఉన్నారో వారిని పిలిపించి మీరు మాట్లాడుతున్నారా? నిర్దిష్టమైన సలహాలు తీసుకొని మీరు చేశారా? అలాంటివి అయితే ఇవి ఎక్కడా చూసే పరిస్థితి లేకుండా ఉంటుంది.

ఇదే కాకుండా ఇంకొక పక్కన చాలా ప్రాపర్టీస్‌ను డ్యామేజ్ చేశారు. ఇదే కాకుండా అసలు ఈ అంశంలో పూర్వాపరాలు చూస్తే రాష్ట్రంలో రాజకీయంగా దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో చూస్తే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డా॥ జనార్ధనరెడ్డి గారి మీద దాడి చేయడం, శాసనసభ ప్రాంగణంలో డా॥ జయప్రకాశ్ నారాయణ గారి మీద దాడి చేయడం, మా పార్టీకి చెందిన నిజామాబాద్ జిల్లా జుక్కల్ శాసనసభ్యుల మీద దాడి చేయడం, ములుగులో సీతక్క మీద దాడి చేయడం, నల్గొండ జిల్లా తుంగతుర్తిలో నర్సింహులు మీద దాడి చేయడం, తెలుగుదేశం పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మనోహర్ ఇంటి మీద దాడి చేయడం జరిగింది. ఈ దాడులన్నింటినీ చూస్తే రాజకీయంగా కొంత మంది, కొన్ని రాజకీయ పార్టీలు కావాలని చేసినపుడు కూడా మీరు సరిగా చర్యలు తీసుకోలేకపోయారు. అందువల్లనే ఇలాంటి సమస్యలు మరలా మరలా వస్తున్నాయి. సమస్య ఇంకా జటిలమైంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కొంత మంది మిత్రులు ఇంతకు ముందే చెప్పారు. 2004 ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ పొందుపరిచింది. ఈ రోజు వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ 2004లో టీఆర్ఎస్‌తో అలయెన్స్ పెట్టుకున్నామని చెప్పారు. చాలా జరిగాయి, వాటి గురించి నేను మాట్లాడడం లేదు.

తరువాత 2009లో మేమేమి చేశామో, అది కూడా కొంతమంది మిత్రులు చెప్పారు. అవన్నీ చరిత్ర. దానిలో ఎవరికీ అనుమానం లేదు. మిత్రులు ఒవైసీ గారు ఒక మాట చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 2009 డిసెంబర్ 9వ తేదీన ఒక నిర్ణయం తీసుకున్నది, తరవాత 23వ తేదీన మరలా ఆ నిర్ణయాన్ని మార్చుకున్నది. దీని పర్యవసానంగా కొంత మంది తెలంగాణవాదులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అనేక విధాలుగా పోరాటాలు చేశారు. దానిపైన కూడా మేం ఎన్నో సార్లు చెప్పాం. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని, సంయమనం పాటించండని మేం కోరాం. శాంతియుతంగా పోరాడమని, నిరంతర పోరాటం నష్టం లేదని, ఆత్మహత్యలు మాత్రం చేసుకోవద్దని, సమస్యకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని చాలా సార్లు చెప్పాం. ప్రజలకు పదే పదే విజ్ఞప్తి చేశాం.

అదే మాదిరిగా ఇంకొక పక్క చూస్తే ఇదే సభలో గత సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయమని మా పార్టీ తరఫున చాలా స్పష్టంగా చెప్పాం. కొంత మంది విద్యార్థులు ఆవేశకావేశాలతో ఉద్యమంలో పాల్గొన్నా, వారు చదువుకొంటున్న విద్యార్థులు కాబట్టి వారిని హింసించడం కరెక్ట్ కాదని, కేసులు విత్‌డ్రా చేయమని చెప్పాం. అప్పుడు ప్రభుత్వం కేసుల ఉపసంహరణకు ముందుకు రాలేదు. మా పార్టీతోపాటు మిగిలిన పార్టీలు కూడా కేసుల ఉపసంహరణ కోరాయి. కానీ అప్పుడు కేసులు ఉపసంహరించేందుకు ప్రభుత్వం ముందుకు రాలేదు. ఆ రోజు ముందుకు రాకుండా అనంతరం మీ పార్టీ పార్లమెంటు సభ్యులు 12 గంటలో, 14 గంటలో నిరవధిక నిరాహార దీక్ష చేస్తే మీరు కేసులన్నీ ఉపసంహరిస్తామని స్టేట్‌మెంట్ ఇచ్చారు.

(కేసులు డ్రాప్ చేయమని మీరు కూడా చెప్పారు. కాగ్నిజబుల్, నాన్ కాగ్నిజబుల్ తేడా లేకుండా చేస్తారా అని కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ తైనాల విజయకుమార్ అన్నారు)

(అంతరాయం)

ఆ విషయమే చెబుతున్నాను. మేం ఆ రోజు జరిగిన సంఘటనపై ఈ సభలో డిమాండ్ చేసినపుడు మీరు కేసులను విత్‌డ్రా చేయకుండా మీ పార్టీ పార్లమెంటు సభ్యులు నిరాహార దీక్ష కొన్ని గంటలు చేశారంటే మీకు అధికారం ఉంది. కాబట్టి ఆ అధికారాన్ని ఉపయోగించుకొని చేశారని చెబుతున్నాను. ఇంతకు ముందు మాట్లాడిన జయప్రకాశ్ నారాయణ గారు, ఒవైసీ గారు, మిగిలిన సభ్యులు చెప్పినట్లు ఈ అంశంలో సమస్య, రాజకీయాలు రెండూ ఇమిడి ఉన్నాయి. ఆ విషయం అందరూ గుర్తుంచుకోవాలి. మీకు రాజకీయ ప్రయోజనాలు కావాలని మీరు ఆలోచిస్తే మిగిలినవారు మాత్రం కానాలని ఎక్స్‌పోజ్ చేయాలనుకోవడం కరెక్ట్ కాదు. రాష్ట్రంలో, దేశంలో మీ పార్టీయే అధికారంలో ఉంది. ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. అధికారం ఇచ్చినపుడు నిర్ణయాలు చేయడం గానీ, చర్యలు తీసుకోవడం మీ పరిధిలోనిది. ట్యాంక్‌బండ్ పైన జరిగిన సంఘటన పట్ల, మీరు చేసిన తప్పులు మేం సభలో చెప్పగలం తప్ప మేం మీ నిర్ణయాలను ప్రభావితం చేయలేం. మమ్మల్ని కూడా ఎన్నోసార్లు చిన్న చిన్న విషయాలపై అరెస్ట్ చేశారు. మీరు ఏమి చేయాలని నిర్ణయించుకొన్నారో అదే చేస్తున్నారు. మీరు చేసినది కరెక్ట్ అవునో కాదో చెప్పే

అవకాశం మాకు ఉంటుంది. ప్రతి పార్టీకి సిద్ధాంతాలు ఉంటాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తే వారు మరలా అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. మీరు తప్పు చేస్తే మేం ఎన్నోసార్లు కండెమ్ చేశాం. ఆందోళనల్లో చాలా ఆస్తులను ధ్వంసం చేశారు. ప్రైవేట్ ఆస్తులు నష్టపరచడం కరెక్ట్ కాదని చాలాసార్లు కోరాం. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 2009 డిసెంబర్ 9వ తేదీన, 23వ తేదీన కేంద్ర ప్రభుత్వ ప్రకటనల పర్యవసానంగా కేంద్ర ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీని నియమించింది. ఆ కమిటీకి దాదాపు రూ.20 కోట్ల రూపాయలు ఖర్చు అయిందని చెప్పారు. శ్రీకృష్ణ కమిటీ తన రిపోర్టును కేంద్రానికి సమర్పించింది. ఆ రిపోర్టు పైన చర్యలు తీసుకోవలసినది కేంద్ర ప్రభుత్వమే. నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. శ్రీకృష్ణ కమిటీ రిపోర్టుపైన యాక్షన్ తీసుకోవలసింది కేంద్రమే, నాకు ఏమీ సంబంధం లేదనే విధంగా చెప్పారు.

ఇపుడు వచ్చిన సమస్యను మీరు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తున్నందున సమస్య ఇంకా జటిలమవుతుంది తప్ప సమస్యను పరిష్కరించలేకపోతున్నారు. అధికారంలో ఉండి మీరేమి చేయాలో మేం చాలాసార్లు చెప్పాం. తెలుగుదేశం పార్టీని బలహీనపరచడానికి ఎంతో మంది ఎన్నో ప్రయత్నాలు చేశారు. చాలా మంది ఈ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు పెట్టారు, కానీ ఆ పార్టీలు మనుగడ సాగించలేకపోయాయి. మొట్టమొదటిసారిగా ఎన్.టి.రామారావు గారు తెలుగువారి ఆత్మ గౌరవం కోసం, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారు. అంతే కాకుండా ఆయన రాజకీయ పార్టీని స్థాపించింది తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశంతో, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా అండగా ఉండాలని, రాష్ట్రంలోని పేదలకు అండగా ఉండి అన్నివిధాలా వారిని అభివృద్ధి చేయాలని స్థాపించారు. ఇక్కడ ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి.

తెలుగుదేశం పార్టీ స్థాపించి ఇప్పటికి 29 సంవత్సరాలైంది. అందులో దాదాపు 17 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. మీరు 12 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. ఈ చారిత్రక నిర్ణయాన్ని మనమందరం గుర్తుంచుకోవాలి. మీరేమి చేస్తున్నారో రాష్ట్ర ప్రజానీకమంతా చూస్తున్నారు. వారికి తెలియాలి. మా మిత్రులు ఒక స్టాండ్ చెప్పారు. నేను మిమ్మల్ని విమర్శించడంలేదు. వాస్తవాలు చెబుతున్నాను. 29 సంవత్సరాలలో రాష్ట్రంలోని రెండు ప్రాంతాలు అనగా తెలంగాణ, సీమాంధ్రలలో తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆదరించారు. తెలంగాణ ప్రాంతం గానీ, సీమాంధ్ర ప్రాంతం గానీ రాష్ట్ర ప్రజలందరూ తెలుగుదేశం పార్టీని ఆదరించారు. ఆ విధంగా మాకు అధికారం ఇచ్చారు. మాకు గత ముప్పై సంవత్సరాల నుంచి సహకరించి సపోర్ట్ చేశారు.

అధ్యక్షా, ఒక పార్టీ అధ్యక్షుడిగా నాకు ఒక బాధ్యత కూడా ఉంది. ఈ రాష్ట్రంలో ఏ వ్యక్తికీ దక్కని గౌరవం ఎక్కువ సమయం ముఖ్యమంత్రిగా ఉండే అవకాశం రెండు ప్రాంతాల ప్రజలు నాకిచ్చారు. ఆ విధంగా ఆదరించారు, గౌరవించారు. అందుకనే నన్ను గానీ ఎన్టీ రామారావు గార్ని గానీ గౌరవించినంతగా తెలుగు ప్రజానీకం మిమ్మల్నెవరినీ గౌరవించలేదు. మీ పార్టీలో ఏ నాయకుణ్ణి గౌరవించలేదు. ఇది యథార్థం, ఇది చరిత్ర, ఆ చరిత్రే ఇక్కడ చెబుతున్నాను.

అందువల్లే నా మీద బాధ్యతుంది. ఆ బాధ్యతనే ఇక్కడ చెబుతున్నాను. అయితే ఈ రోజు తెలుగుదేశం పార్టీని కాపాడుకోవలసిన బాధ్యత..... ఇప్పుడు కూడా శైలజానాథ్ గారు, నేను బయట ఉంటే ఏదో మా ఎంపీలు, మా ఎంఎల్ఏలు ఏదో చేశారని మాట్లాడారు. మా ఎంఎల్సీలు కాదు, మీ ఎంపీలైతే పార్లమెంటులో ఎప్పుడూ జరగని విధంగా నోటికి నల్లగుడ్డలు కట్టుకుని పార్లమెంటులో ప్రదర్శన చేస్తూ సాక్షాత్తూ మీ ప్రధానమంత్రి గారు, మీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ గారు, ప్రణబ్ ముఖర్జీ గారు చెప్పినా కూడా వినకుండా పోడియం వద్దకు వచ్చే పరిస్థితికి వచ్చారు. స్పీకర్ గారు వార్నింగ్ ఇచ్చే పరిస్థితి కూడా వచ్చింది. ఇంకొక పక్క ప్రతిపక్ష నేత కూడా దీన్ని కండెమ్ చేసే పరిస్థితి వచ్చింది. ఆ విషయాన్ని మీరు మర్చిపోతున్నారు.

మీరు ఈ సమస్య పరిష్కారం చేయవలసిన వ్యక్తులు. బాధ్యతారాహిత్యంగా మాట్లాడి, కావాలని ఎదుటి వాళ్ల మీద విమర్శలు చేస్తే తప్పించుకోలేరు. నేను ఒక పార్టీ అధ్యక్షుడిగా పదే పదే చెప్పాను. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో గానీ, సీమాంధ్రలో గానీ ఒక చారిత్రక అవసరంతో వచ్చిన పార్టీ. ప్రపంచంలో తెలుగు వారికి ఎక్కడ ఇబ్బంది కలిగినా వారి కోసం పోరాడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. ఈరోజు ఆల్ ఇండియా పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఉండవచ్చు. ఢిల్లీలో ఏమి చెబితే అది మీరు చేయవచ్చు. కానీ తెలుగుదేశం పార్టీ తెలుగు వారి మనోభావాల ప్రకారం తెలుగు వారి ఆత్మగౌరవాన్ని పెంచడం కోసం, తెలుగు వారిని ప్రపంచం మొత్తం ప్రమోట్ చేయడం కోసం, ఎవరికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా వారి తరఫున పోరాడటం కోసం పెట్టుకున్న పార్టీ కాబట్టి ఆ బాధ్యత మా మీద ఉంది. అయితే ఇక్కడ బడుగు, బలహీన వర్గాల ప్రజలున్నారు. వారికి అండగా నిలబడింది తెలుగుదేశం పార్టీ. వెనుకబడిన వర్గాలకు అండగా నిలబడిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఒక్క విషయం మనం ఆలోచించుకోవాలి. ఈ రోజు రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో అభివృద్ధి కార్యక్రమాలను మీరు ఒకసారి చూస్తే మీ అందరి కంటే నాకు ఎక్కువ బాధ్యత ఉంది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మీ అందరి కంటే నాకు ఎక్కువ ఆవేదన, బాధ ఉంటుంది. ఎందుకంటే ప్రతి అభివృద్ధి కార్యక్రమం వెనుక ఎంత శ్రమ పడ్డామో, ఎంత కష్టపడ్డామో నాకు తెలుసు. ఆ రోజు నాతో పనిచేసిన వాళ్లకు తెలుసు.

ఈ రోజు ప్రపంచంలోని ఉత్తమ ఎయిర్‌పోర్టుల్లో 5వ స్థానం హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిందంటే, ఆ రోజు ఆనాటి ప్రధానమంత్రితో 32 మీటింగులు పెట్టుకుని గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్-పోర్టుగా హైదరాబాద్‌కు తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. అధ్యక్షా, ఒవైసీ గారు చెప్పలేదు గానీ వారు గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పాలి. హైదరాబాద్‌లో ఏమన్నా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయంటే, సైబరాబాద్ సిటీ వచ్చిందంటే, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు వచ్చిందంటే, హైటెక్ సిటీ వచ్చిందంటే, మైక్రోసాఫ్ట్ కాకుండా, ఐఎస్‌బీ కాకుండా, బయో టెక్నాలజీ పార్కు కాకుండా ఏది వచ్చినా అది తెలుగుదేశం పార్టీ చొరవతో వచ్చిందే తప్ప ఇంకొకటి కాదు. మీరు కాస్మోపాలిటన్ సిటీ అవన్నీ చెప్పారు తప్ప ఏ పీరియడ్‌లో వచ్చాయో ఎవరి వల్ల వచ్చిందో మీరు రాజకీయ కారణాల వల్ల చెప్పలేకపోయారు (శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీనుద్దేశించి) గానీ మీ మనసుకు తెలుసు. రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారూ ఇప్పుడది సందర్భం కాదు గదా. **Where is the need to mention it? You need not have to say that.**

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మీ ద్వారా వారికి చెబుతున్నాను అధ్యక్షా, బ్యాక్‌వర్డ్ ఏరియాల అభివృద్ధి గురించి కూడా నేను చాలాసార్లు చెప్పాను. ఇదే సభలో కూడా నేను ఛాలెంజ్ చేశాను. బ్యాక్‌వర్డ్ ఏరియాల్లో ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వచ్చినా, స్కూళ్లు గానీ, కాలేజీలు గానీ ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలు గానీ, మెడికల్ కాలేజీలు గానీ, రోడ్లు గానీ, హాస్పిటల్స్ గానీ ఏమి వచ్చినా అవన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలో వచ్చాయి తప్ప ఇంకొకటి కాదు. ఈ రాష్ట్రంలో జరిగే పరిణామాల పట్ల మీ అందరికంటే ఎక్కువగా మొట్టమొదట బాధపడే వ్యక్తిని నేను. మొదటిసారి ఎన్నికైన ఎంఎల్ఏలకు కష్టాలు తెలియవు. ఏమి చేశామో చరిత్ర చూస్తే తప్ప. ఇప్పుడు మనం మాట్లాడుకునేది వంద సంవత్సరాల కంటే ముందు పని చేసిన వ్యక్తుల యొక్క గుర్తులను, వారి స్ఫూర్తిని మనం పెట్టుకుని ఈ రోజు జరిగిన సంఘటన పట్ల మనం కండెమ్ చేశాం. ఈ రోజు కాటన్ దొర బ్రిటన్ నుంచి వచ్చారు. ఆయన సమాజం కోసం, ప్రజల కోసం చూపిన చొరవ వల్ల ఈ రోజు కూడా ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకునే పరిస్థితి వచ్చింది. నిన్న జరిగిన విధ్వంసానికి రాష్ట్రం మొత్తం బాధపడిన పరిస్థితి వచ్చింది.

నేను చాలా స్పష్టంగా చెప్పాను. రెండు ప్రాంతాలూ నాకు సమానం. రెండు ప్రాంతాల వాళ్లనూ గౌరవించాల్సిన అవసరం నాకు ఉంది. ప్రజల మనోభావాల ప్రకారం ఇక్కడ గానీ, అక్కడ గానీ మావాళ్లు కృషి చేస్తున్నారు. మావాళ్లే కాదు మీవాళ్లు కూడా చేస్తున్నారు.

ఈరోజు మనమందరం ఒక విషయం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. నేను రెండు కళ్ల తీరే అని ఇప్పుడు కూడా మాట్లాడుతున్నారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. రెండు ప్రాంతాలూ నాకు సమానం. రెండు ప్రాంతాల వాళ్లనూ గౌరవించాల్సిన అవసరం నాకు ఉంది. ప్రజల మనోభావాల ప్రకారం ఇక్కడ గానీ, అక్కడ గానీ మావాళ్లు కృషి చేస్తున్నారు. మావాళ్లే కాదు మీవాళ్లు కూడా చేస్తున్నారు. నేను మాత్రం రెండు ప్రాంతాలను సమానంగా చూసుకుంటానని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. బాధ్యత మీ మీదుంది నేను ఒక్కటే అడుగుతున్నాను. ఈ రోజు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో మీరున్నారు. శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు ఇచ్చిన తరువాత దానిపైన యాక్షన్ తీసుకోవలసింది మీరు తప్ప ఇంకొకరు కాదు. ఆ విషయమే నేను చెప్పాను. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మీటింగుకి పిలిచింది. తెలుగుదేశం పార్టీ మీటింగులకు రాదని చెప్పి కేంద్ర హోం మినిస్టర్ గారు పిలిచిన మీటింగుకు మేము వెళ్లలేదు. భవిష్యత్తులో కూడా రామని చాలా స్పష్టంగా తెలుగుదేశం పార్టీ తరఫున చెప్పాం.

ఆ రోజునే నిర్ణయం చేశాం. మీరు ఈ సభలో ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. మా పార్టీ తరఫున మాకు స్పష్టత ఉంది. మేము స్పష్టంగా కేంద్రానికి చెప్పాం. ఈరోజు మీరు అధికారంలో ఉన్నారు. శ్రీకృష్ణ కమిటీ పైన యాక్షన్ తీసుకోవలసిన బాధ్యత మీపైన ఉంది మీరు యాక్షన్ తీసుకుంటే ఈ సమస్యలు రావు. మీరు యాక్షన్ తీసుకుని అనిశ్చిత పరిస్థితులు తొలగించవలసిన బాధ్యత మీపైన ఉంది.

అధ్యక్షా, ఒక్క విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. ఒకప్పుడు ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా భారతదేశానికి వస్తే ఢిల్లీ దేశ రాజధాని కాబట్టి ఢిల్లీకి వచ్చేవారు. అక్కడ నుంచి అభివృద్ధి చూడాలంటే బిల్ క్లింటన్ మొదలుకొని, టోనీ బ్లెయిర్ మొదలుకొని ప్రపంచంలో ఏ అధినేత వచ్చినా హైదరాబాద్‌కు వచ్చారు, ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. అది జరిగిన చరిత్ర. నేను ఏమంటున్నానంటే ఈ రోజు అభివృద్ధి ఆగిపోయింది. సంక్షేమం ఆగిపోయింది. ఇన్వెస్ట్‌మెంటు రావడం లేదు. చాలా సమస్యలు వచ్చాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: నిన్నటి ఇన్సిడెంట్స్ మీద మనం ఫోకస్ చేస్తున్నామండీ.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: దాని గురించే నేను చెబుతున్నాను. దీనికి కారణం కూడా అందరూ చెప్పారు. మీరు కూడా ఒకటి ఆలోచించాలి. అన్ని రాజకీయ పార్టీలు వాళ్ల స్టాండ్స్ వాళ్లు చెప్పారు. మా పార్టీ స్టాండ్ కూడా మేము ఈ విషయంలో చెప్పాలి. దీనికి ఆరిజన్ ఏమిటి, ఎందుకు జరుగుతున్నాయి అనే విషయాలకు సంబంధించి ఆవేదన, బాధ చెప్పే అవకాశం మాకు కూడా ఉండాలి. ఈ రోజు రాష్ట్రంలో ఒక హేట్రెడ్ కాంపెయిన్ స్టార్ట్ అయ్యింది. ఎవరెవరి స్టాండ్ వారికున్నప్పుడు వ్యక్తుల మధ్య విభేదాలొస్తున్నాయి. సమాజంలో విభేదాలొస్తున్నాయి. ఇంకొక పక్క ఆస్తులు విధ్వంసం చేస్తున్నారు. ఇవన్నీ జరుగుతూ ఉంటే చాలా మంది భయపడే పరిస్థితి వస్తుంది. వారి మనోభావాలు దెబ్బతినే పరిస్థితి వస్తుంది. ఇది సమాజానికి మంచిది కాదు. కులాల పేరిట, మతాల పేరిట, ప్రాంతాల పేరిట సమాజం విడిపోవడం మంచిది కాదు. వీటన్నిటికీ పరిష్కార మార్గం మీ చేతుల్లో ఉంది తప్ప ఇంకొకటి కాదు. అందుకనే మేం కోరేది కేంద్రం నిర్ణయం తీసుకోవాలని చాలా స్పష్టంగా చెప్పాం. అధికారం మీకు ఉంది. శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టు ఇచ్చింది. దాని మీద యాక్షన్ తీసుకోవలసిన బాధ్యత మీది. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన నేను ఈరోజు రాష్ట్రంలో ఏమిటి ఈ మాదిరిగా జరుగుతున్నాయని ఒక విధంగా బాధ పడుతున్నాను.

ఈ రాష్ట్రంలో జరుగుతున్న ఒక మంచి కార్యక్రమాన్ని ఏ విధంగా విధ్వంసం చేశారన్న దానిపై బాధపడుతూ ఏవైతే విగ్రహాలను ధ్వంసం చేశారో అవన్నీ ఇమ్మీడియట్‌గా ఎరెక్షన్ చేయించాలి. మీడియాపై జరిగిన దాడిని కూడా కండెమ్ చేస్తున్నాను. అది పూర్తిగా చట్టవ్యతిరేకం. అది మంచిది కాదు. ఎవరిపాటికి వారు బెదిరిస్తే మీడియా స్వేచ్ఛ పోయే పరిస్థితి వస్తుంది. దానిపై యాక్షన్ తీసుకోవలసిన అవసరముంది. మీడియా వారికి సంబంధించిన కెమెరాలపై ఇతర వాటిపై నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాను. అట్లాగే జరిగిన ఘటనలపై ఎట్లా జరిగాయి, ఎక్కడెక్కడ ఏమి జరిగింది, ఎవరెవరు చేశారు, ప్రభుత్వం ఏమి చేయగలిగింది, అక్కడుండే వ్యక్తులు ఏవిధంగా ప్రవర్తించారు, వీటన్నిటికి సంబంధించి ఎంక్వయిరీ జరిపించి, ఎవరు బాధ్యులో వారి మీద ఎకౌంటబిలిటీని ఫిక్స్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఫైనల్‌గా ఈ సమస్యకు పరిష్కారం కావాలంటే ఒవైసీ గారు, మిగిలిన మిత్రులు చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీ నివేదికపై యాక్షన్ తీసుకొని రాష్ట్రంలో ఉన్న అనిశ్చిత పరిస్థితిని తొలగించి తెలుగుజాతిని కాపాడవలసిందిగా కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను.

ప్రజల ఇబ్బందులను నేరుగా అడిగి తెలుసుకుంటున్న చంద్రబాబు నాయుడు

మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం చర్చ

05 డిసెంబర్, 2011

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈరోజు కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ పైన పదవ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడం జరుగుతున్నది. అయితే ఇంతకు ముందు కూడా మీరు చూస్తే తరిమెల నాగిరెడ్డి గారు ప్రకాశం పంతులు గారి పైన అవిశ్వాస తీర్మానం పెట్టడం దగ్గర నుంచి ప్రారంభమైంది. గత సంవత్సరం 2008లో ఇదే మాదిరిగా మేము అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ రోజు పరిస్థితి చూస్తే ఇంతకు ముందు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానాల కంటే ఈ రోజు భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో, దేశంలో రైతుల దుస్థితి చాలా దయనీయమైన పరిస్థితిలో ఉంది. అందుకనే తెలుగుదేశం పార్టీ రైతుల యొక్క కష్టాల పైన, పేద వారి సమస్యల పైన అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడం జరిగింది.

అధ్యక్షా, ఇటీవలి కాలంలో దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ రైతుల పరిస్థితి చాలా దయనీయంగా తయారైంది. మన రాష్ట్రానికొస్తే ఇంకా పరిస్థితి భయంకరంగా తయారైంది. 2010వ సంవత్సరంలో ఖరీఫ్‌లో వరదలు వచ్చాయి. ఒకసారి కాదు ఐదారు సార్లు తుఫాన్, వరదలు రావడం వలన రైతులు పూర్తిగా నష్టపోయారు. అదే మాదిరిగా రబీ వచ్చేసరికి పంట పండింది కానీ ఈ ప్రభుత్వం ఎక్కడా పంట కొనుగోలు చేసే పరిస్థితి లేదు. క్వింటాలు ధాన్యం రూ.600/- లకు కొన్ని ప్రాంతాల్లో రూ.500/- లకు కొనే పరిస్థితికి వచ్చారు. చాలా భయంకరంగా రైతులు

నష్టపోయారు. 2011 ఖరీఫ్‌కు వచ్చేసరికి మీరు చెప్పిన లెక్కల ప్రకారం 876 మండలాలను ఇప్పటికి కరువు కింద డిక్లేర్ చేశారు. అంటే 80, 90 శాతం ప్రజలు కరువులో ఉన్నారు. అయితే మేము చాలా సార్లు ప్రయత్నం చేసాం. ఇదే అసెంబ్లీలో నైట్ హాల్ట్ చేశాం. మమ్మల్ని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళితే అక్కడ నుంచి నడుచుకుంటూ వచ్చాం. క్షేత్ర స్థాయిలో చాలా సార్లు వరదలు వచ్చినప్పుడు గానీ కరువు వచ్చినప్పుడు గానీ, ధాన్యం కొనుగోలు చేయనప్పుడు గానీ లేదా వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయనప్పుడు గానీ మేము అనేక సందర్భాల్లో రైతుల దగ్గరకు వెళ్లాం. ఇటీవల క్రాప్ హాలిడే డిక్లేర్ చేస్తే మంత్రులు వెళ్లలేదు గానీ, ముఖ్యమంత్రి వెళ్లలేదు గానీ మేము వెళ్లడమే కాకుండా ప్రతిపక్షాలన్నీ వెళ్లాయి. జాతీయ స్థాయిలో వివిధ పార్టీల నాయకులను తీసుకుని వచ్చి ఆ రోజు అక్కడ అధ్యయనం చేయడం, పార్లమెంటులో రెయిజ్ చేయమని కూడా వారిని రిక్వెస్ట్ చేశాం. ఇటీవలి కాలంలో నేను వ్యక్తిగతంగా రైతులను చైతన్యవంతులను చేయాలి, వాళ్ల కష్టాలను తెలుసుకోవాలి అనే ఉద్దేశంతో పోరుబాట కార్యక్రమం పెట్టి రైతుల దగ్గరకు వెళ్లాం. అది అయిన తరువాత జాతీయ స్థాయిలో 8 రాజకీయ పార్టీలతో రైతు సంఘాలతో ఒక సమావేశం పెట్టి జాతీయ స్థాయిలో ఒక కో-ఆర్డినేషన్ కమిటీ పెట్టుకుని రైతు సమస్యల పైన పోరాడాలి, ప్రభుత్వాల పైన వత్తిడి తీసుకుని రావాలి, రైతులకు న్యాయం జరిగే వరకూ ఈ ఒత్తిడి కొనసాగించాలనే ఉద్దేశంతో మేము ముందుకు వెళ్లాం. అయితే ఈ రోజు తెలుగుదేశం పార్టీ తీసుకున్న నిర్ణయం వల్ల రైతు ఎజెండా ముందుకు వచ్చింది. నా ఉద్దేశం రైతు ఎజెండా జాతీయ ఎజెండా కావాలి, రైతులకు న్యాయం జరగాలి అంతవరకూ ఈ పోరాటం కొనసాగించాలనేది తెలుగుదేశం పార్టీ ఉద్దేశమని నేను మీకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజు పరిస్థితి చూస్తే తీవ్రమైన వర్షాభావం, ఎక్కడ చూసినా భూములన్నీ పగుళ్లు వచ్చి బీటలు వారిన పొలాలు, ఎండిపోయిన పంటలు, ఉపాధి కోల్పోయిన కూలీల వలసలు ఎక్కడికక్కడ పెరిగిపోయాయి. పంట పూర్తిగా నష్టమైంది. రైతులు పంటలు దగ్ధం చేసే పరిస్థితికి వచ్చారు. ఇంకో వైపు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా హృదయ విదారక సంఘటనలు తప్ప ఎవ్వరూ ఆనందంగా ఉండే పరిస్థితి లేదు.

నేనైతే 13 జిల్లాలు తిరిగాను. 19 నియోజకవర్గాల్లో 93 గ్రామాలు తిరిగి, 203 కిలోమీటర్లు తిరిగి వాస్తవాలను కనుక్కోవడం జరిగింది. అక్కడ చూస్తే చాలా భయంకరమైన పరిస్థితి, నేను కర్నూలు జిల్లాలో పత్తికొండ మండలానికి వెళ్లాను. అక్కడ దేవనబండ గ్రామంలో ఒక మహిళైతే ఎద్దును తీసుకువచ్చి, నేను పోయిన సీజన్లో 65 వేలకు కొన్నాను. ఈ రోజు దీనికి గడ్డి కూడా లేదు, మేత సమస్య ఉంది, అడిగే నాథుడు కూడా లేకుండా పోయాడు, నేను 20-25 వేల రూపాయలకు ఇస్తానన్నా కూడా ఎవ్వరూ కొనేందుకు ముందుకు రాలేదని బాధపడే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా ఒక ఆటో డ్రైవరైతే భూమి లేదు గాని, ఆటో అమ్మి ఆ డబ్బులతోబాటు మళ్లీ అప్పు చేసి, ఏడు ఎకరాలు పత్తి వేశాడు. ఈ డబ్బులన్నా వస్తాయి, నా జీవితం బాగుపడుతుందనుకుంటే పత్తి మొత్తం ఎండిపోయింది. దీంతో ఆటో పోయింది, మొత్తం రెండు లక్షల రూపాయల అప్పుతో కౌలు రైతుగా మిగిలే పరిస్థితికి వచ్చాడు.

ఇంకొక పక్క విశాఖపట్నం వెళ్లినప్పుడు నేను చూశాను. మామూలుగా పశువులకు గడ్డి తీసుకువస్తాము, కానీ, ఈసారి మాత్రం ఇంటి దగ్గర పంటరాని వరిని కోసుకు వచ్చి ఇంటి ముందరవేస్తే, నేను ఆ ఇంటిముందు నిలబడి ఆయన్ని రమ్మని మాట్లాడితే ఎంత బాధ పడ్డాడంటే, కళ్లనీళ్లు పెట్టుకుని ఏడుస్తూ, నాకు ఇంకేం మిగలలేదు, మొత్తం నష్టపోయాను, ఆత్మహత్య తప్ప గత్యంతరం లేదు, ఏం చేయాలో దిక్కుతోచడం లేదు, ప్రభుత్వం ముందుకు రావడం లేదని చెప్పి చాలా బాధ పడే పరిస్థితి వచ్చింది. అనంతపూర్‌లో ఒక రైతు ఏడు ఎకరాలు వేరుశనగ పంట వేశాడు. మొత్తం ఏడెకరాలూ పోయింది. ఆ జిల్లాలో మొత్తం పంట పోయింది. రెండవది, గొర్రెలు మేపుకుంటుంటే ఆ గొర్రెలన్నీ చనిపోయాయి. ఈరోజు గొర్రెలకు మేత, నీళ్లు లేవు. రోగాల బారినపడ్డాయి. గొర్రెలు చనిపోయాయి. ఇన్సూరెన్స్ కట్టాడు గానీ ఇన్సూరెన్స్ రీయింబర్స్‌మెంట్ ఇచ్చే పరిస్థితిలో లేరు. అంటే ఇటు పొలం పోయింది, అటు గొర్రెలు పోయాయి. ఆ విధంగా గొర్రెల కాపరులు కూడా బాధపడే పరిస్థితి వచ్చింది.

నేను రంగారెడ్డి జిల్లాకు పోతే వ్యవసాయం చేసుకునే కూలీ మహిళలు.. పక్కగ్రామాల నుంచి ఆటోలలో వచ్చి కూలీ చేసుకునే మహిళలతో మాట్లాడాను. వాళ్ల బాధ చూస్తే, ప్రతి ఒక్కరూ 'ధరలు పెరిగిపోయాయి, కూలి పనులు దొరకడం లేదు, ఏం చేయాలో దిక్కుతోచడం లేదు, కడుపు నిండాలి కాబట్టి మేం అప్పులు చేశామని' చెప్పారు. ఒక్కొక్కరు రెండు, మూడు లక్షల రూపాయలు అప్పులు చేసే పరిస్థితికి వచ్చారు. అంతే గాకుండా నేను మాట్లాడుతుంటే, ఒక పక్క ఈ సమస్యలుంటే, ఇంకొక పక్క బెల్టుషాపులున్నాయి. మద్యాన్ని విపరీతంగా అమ్ముతున్నారు. ఈ రోజు మా ఇంట్లో మగవాళ్లు గాని, మా బిడ్డలు కూడా మమ్మల్ని కొట్టే పరిస్థితికి వచ్చారు. కూలీ డబ్బులు ఇవ్వకపోతే మమ్మల్ని కొడుతున్నారనే పరిస్థితికి వచ్చారు, కూలీ డబ్బులు ఇవ్వకపోతే తంతున్నారని నాకు చెప్పడానికి కూడా భయపడి మేం చెబుతున్నాం, మళ్లా మమ్మల్ని తంతారేమో మీ అడ్రసివ్వండి మీకు ఫోన్ చేస్తామనే పరిస్థితికి వచ్చారు. ఎంత భయంకరం. ఇవన్నీ మనం చూస్తే ఒక బాధాకరమైన, భయంకరమైన పరిస్థితి.

(ఈ సందర్భంలో కొందరు అధికార పక్ష సభ్యుల నుంచి నవ్వులు)

వీళ్లకు నవ్వుగా ఉంటుంది. ఈ మంత్రులెవరికైనా ధైర్యముంటే నేను ఒకటే అడుగుతున్నాను. ధైర్యముంటే ఫీల్డ్‌లోకి పోదాం. వాళ్ల దయనీయమైన బాధలు వినండి. మీరు ఇదే మాదిరిగా నవ్వండి. నాకేమీ బాధ లేదు. బెల్టుషాపుల వల్ల, ఈ రోజు మీ మద్యం పాలసీ వల్ల కుటుంబాలు చితికిపోయాయి. రాష్ట్రంలో మహిళలు బాధపడే పరిస్థితికి వచ్చారు. వాళ్లకు ఏడుపు తప్ప, వాళ్ల జీవితాలు పూర్తిగా సర్వనాశనమయ్యే పరిస్థితికి వచ్చారు. నేను ఖమ్మం జిల్లాకు వెళ్లినప్పుడు చూశాను. ఖమ్మం జిల్లా వేల్పూరు మండలంలో మొత్తం రెండు వేల ఎకరాలు ఒకటే ప్లాటు. నీళ్లు లేక ఆ రెండు వేల ఎకరాలు ఎండిపోయింది. అలా ఎండిపోతే, ఈ రోజు ఎండోమెంట్స్ వాళ్లు మాకు లీజు కట్టమని బలవంతం చేసే పరిస్థితికి వచ్చారు. ఒకపక్క పెట్టుబడులు పోయాయి. లీజు డబ్బులు కట్టమని బలవంతం చేసే పరిస్థితికి వచ్చారు, దాని వల్ల చాలా భయంకరంగా వాళ్లు బాధపడే పరిస్థితికి వస్తున్నారు.

అదే మాదిరిగా నల్గొండ జిల్లా సూర్యాపేట దగ్గర నేను చూశాను. లంబాడాలు మొత్తం పత్తిపంట వేశారు. మొత్తం పత్తి ఎండిపోయింది. చాలా బాధపడుతూ, ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితికి వచ్చారు. అధ్యక్షా, ఎప్పుడూ కూడా రైతు అనే వాడు వర్షం పడితే, లేకుంటే సీజన్ వస్తే, పొలం దగ్గర ఉంటాడే తప్ప, ఇంట్లో ఎప్పుడూ ఉండడు. కానీ, ఈ రోజు మనం చూస్తే రైతులందరూ దీనావస్థలో, నిస్సహాయ స్థితిలో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉండే పరిస్థితి వచ్చింది. రైతులు పంట కాపాడుకోవడానికి తెచ్చుకున్న పురుగుల మందు తాగి చనిపోయే పరిస్థితి వచ్చింది. ఇంకొకపక్క పొలాల్లో ఉండే చెట్లకు ఉరి వేసుకుని చనిపోయే పరిస్థితి వచ్చింది. కరెంటు తీగలు పట్టుకుని ఎంత దయనీయమైన పరిస్థితి అంటే – ఇంక నేనేమీ చేయలేనని కరెంటు తీగలు పట్టుకుని చనిపోయే పరిస్థితి వచ్చింది. ఇలాంటివి మనం చూస్తే చాలా భయంకరమైన పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. అందుకని, ఈ రోజు మీరు చూస్తే, అవిశ్వాస తీర్మానం పెట్టడం కేవలం విధిలేని పరిస్థితుల్లోనే, ఈ ప్రభుత్వం ఏమాత్రం కూడా స్పందించడం లేదు, అది చూసిన తరువాతే ఈ రోజు అవిశ్వాస తీర్మానం పెట్టాల్సి వచ్చింది. నిన్న వీళ్లు సమాధానమిస్తూ 876 కరువు మండలాలు డిక్లేర్ చేసినట్లు చెప్పారు.

అధ్యక్షా, నిన్న ఆన్సర్ ఇచ్చారు. నిన్ననే కరువుపైన చర్చ జరిగింది. కరువు పైన చర్చ జరిగితే దీంట్లో ఆన్సర్ ఏముంది అధ్యక్షా. ఒక నెలలో అక్టోబర్, నవంబర్ నెలలో యాభై శాతం వర్షం పడలేదు. పెట్టుబడులన్నీ పెట్టారు. పంట చేతికి వచ్చే సమయం. వర్షం పడలేదు. మొత్తం పంటంతా ఎండిపోయింది. తరువాత ఎన్ని మండలాలిచ్చారు? ఎన్యుమరేషన్ ఇంతవరకు పూర్తి కాలేదు. ఇంతవరకు సెంట్రల్ గవర్నమెంట్‌కు ఇన్‌ఫామ్ చేయలేదు. అంటే ఎంత బాధ్యతారాహిత్యమిది అధ్యక్షా. మీరు ఎన్యుమరేషన్ చేయలేదు. పంటలు తీసేశారు. పంటలు పొలం మీద లేవు. అంతా అయిపోయింది. ముఖ్యమంత్రి వెళ్లడు, కరువు మంత్రి వెళ్లడు, లేకపోతే అగ్రికల్చర్ మినిస్టర్ ఇప్పుడు అడిషనల్ చార్జ్ పెట్టారు. జిల్లా మంత్రులు వెళ్లరు, ఎమ్మెల్యేలు వెళ్లరు, అధికార యంత్రాంగం వెళ్లరు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

ఏంటి అధ్యక్షా ఇది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు, ప్రజలు సమస్యల్లో ఉన్నప్పుడు ఒక బాధ్యత కల్గిన ప్రభుత్వం ప్రవర్తించవలసిన తీరా ఇది అని నేను బాధతో అడుగుతున్నాను. మీరు కూడా కొన్ని ప్రాంతాలను సందర్శించారు. ఆ విషయంలో నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను. కానీ, ఎవరైతే బాధ్యత తీసుకోవాలో వాళ్లు ఆ బాధ్యతను తీసుకోకపోతే, మనం ప్రజలకు ఎలాంటి సంకేతాలిస్తున్నాం. దీని కంటే క్లిష్టమైన పరిస్థితి రైతుకు ఇంకేముంది. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితి రైతులకు ఉన్నప్పుడు, మనం ఒక బాధ్యతతో మెలగవలసిన అవసరం ఉందా, లేదా అనే విషయాన్ని మీరు ఆలోచించాలి. ఆ ప్రశ్ననే ప్రజలు మమ్మల్ని అడిగారు. మా వద్దకు ఎవరూ రారని, మమ్మల్ని పరామర్శించరని, మా కష్టాల గురించి తెలుసుకోరని, మాకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి, సమీక్షించే పరిస్థితి లేదని అందరు రైతులు అడిగే పరిస్థితి వచ్చింది. ఇది చాలా బాధాకరం. అధ్యక్షా, ఈ రోజున మనం ఒకసారి ఆర్థిక సంస్కరణలను చూసినట్లయితే, ఈ దేశంలో 1991వ

సంవత్సరంలో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టడం జరిగింది. ఆరోజు కూడా శ్రీ పి.వి. నరసింహారావు గారు ఏదో ఆర్థిక సంస్కరణలు రావాలని గాకుండా, విధిలేని పరిస్థితిలో ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ రిజర్వ్‌స్‌కూడా లేవనే ఉద్దేశంతో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారు. ఈ ఇరవై సంవత్సరాల్లో ఆర్థిక సంస్కరణలు వచ్చిన తరువాత, పెను మార్పులువచ్చాయి. ప్రభుత్వాలకు ఆదాయాలు పెరిగాయి. సంపద వచ్చింది. ఆర్థిక అసమానతలు పెరిగాయి. ఎవరైతే రైతులు గానీ, పేద వాళ్లు గానీ, మధ్య తరగతి కుటుంబాలకైతే చాలా సమస్యలు వచ్చాయి. ఈ రోజు ధరలు పెరిగాయి. ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడు ఎవరైతే ఇబ్బందుల్లో ఉన్నారో, ఆ ఇబ్బందుల నుంచి వాళ్లను బయటపడేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఒకసారి మీరు చూసినట్లయితే, ఈ రోజు రైతులు గానీ, పేద వారు గానీ, మధ్య తరగతి కుటుంబాలు గానీ, ఎస్సీ, ఎస్టీ, బి.సి.లు గానీ, అందరు కూడా పెద్దయెత్తున ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది.

పంటల విషయానికొస్తే, వరి సాగుకు ఎకరాకు 29,000/- రూపాయలు, అంటే కౌలు కూడా 6,600/-రూపాయలు లేదా 7,000/- రూపాయలు తీసుకుంటే, 29,000/- రూపాయలు ఖర్చు అవుతోంది. ఇందులో కూడా ఈ రోజున దిగుబడి చూస్తే 25 బస్తాల ప్రకారం ఎకరాకు లెక్కవేసుకుంటే 20,000/- రూపాయలు వస్తోంది. వరి గడ్డి 3,000/- రూపాయల ప్రకారం లెక్కవేస్తే, 23,000/- రూపాయలు వస్తోంది. మనం ధరలు నిర్ణయించిన ప్రకారం మొత్తం ఈ రోజు 6,025/- రూపాయలు నష్టపోతున్నాడు. పత్తి పంట విషయానికొస్తే, పత్తి పంటకు మొత్తం 33,600/- రూపాయలు ఖర్చు అవుతోంది. నేల తయారీకి 2,600/- రూపాయలు, బలం ముందు గుంటకి 1,200/- రూపాయలు, విత్తనం ఖర్చు, నాటు కూలీకి 2,800/- రూపాయలు, ఎరువులు, బలం మందు కలిపి 5,000/- రూపాయలు, మరో 5,000/- పురుగు మందుకు, పవర్ స్ప్రేయర్, పెట్రోల్ కూలీ ఖర్చులు 2,000/- రూపాయలు, పత్తి ఎరువు కూలీ 2,000/-రూపాయలు, రవాణా ఖర్చు 1,000/- రూపాయలు, కౌలు 10,000/- రూపాయలు, ఇన్సూరెన్స్ అప్పుకైతే 2,000/- రూపాయలు, మొత్తం కలిసి 33,000/- రూపాయలు ఖర్చు అవుతోంది. 7 క్వింటాళ్ల ప్రకారం దిగుబడిని లెక్కవేసుకుంటే, 3,200/- రూపాయలు వేసుకుంటే, 22,400/- రూపాయలు వస్తోంది. అంటే రైతుకు 11,200/- రూపాయలు నష్టం వస్తోంది.

ఆర్థిక సంస్కరణలు వచ్చిన తరువాత, పెను మార్పులువచ్చాయి. ప్రభుత్వాలకు ఆదాయాలు పెరిగాయి. సంపద వచ్చింది. ఆర్థిక అసమానతలు పెరిగాయి. రైతులు, పేదలు, మధ్య తరగతి కుటుంబాలకు చాలా సమస్యలు వచ్చాయి.

అదేగాకుండా కౌలు కూడా లీజ్ తీసివేస్తే, అప్పటికీ కూడా నష్టం వస్తోంది. అదేవిధంగా వేరుశనగ పంటకైతే 16,200/- రూపాయలు ఖర్చు అవుతోంది. దిగుబడి 15 బస్తాల ప్రకారం వేసుకుంటే 10,500/- రూపాయలు అతనికి వచ్చే పరిస్థితి వచ్చింది. సగటున 4,000/- రూపాయలు నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడింది. చెరుకు పంటకైతే 80,000/- రూపాయలు ఖర్చు అయితే, 60,000/- రూపాయలు దిగుబడి వస్తోంది. 17,300/- రూపాయలు నష్టం వచ్చే

పరిస్థితికి వచ్చింది. అంటే పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయినాయి. ఒకటి కాదు, ఈ రోజున అన్ని పెట్టుబడులు పెరిగినాయి. కూలీ రేట్లు పెరిగాయి. ఎరువుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ రేటు పెరిగింది. అదే విధంగా పురుగు మందుల రేట్లు పెరిగినాయి. విత్తనాల రేట్లు పెరిగినాయి. అన్ని ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయే పరిస్థితి ఏర్పడింది. ధరలు పెరిగినప్పుడు, ప్రభుత్వం నిర్ణయించే ధరలు మాత్రం నామమాత్రంగా ఉన్నాయి. అనేక ఇబ్బందులు వస్తూ, చాలా వరకు దెబ్బతినే పరిస్థితికి వచ్చారు.

అధ్యక్షా, బడ్జెట్ విషయానికొస్తే, ఇక్కడే ముఖ్యమంత్రి గారు ఉన్నారు. 2003-04వ సంవత్సరానికి 9.42% పెడితే, 2004-05లో అది 9.08% ఉంటే, 2009-10వ సంవత్సరానికి వచ్చేసరికి 2.82%, 2010-11వ సంవత్సరానికి వచ్చేసరికి 3.57%కు తగ్గిపోయే పరిస్థితికి వచ్చింది. ఈరోజున ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కూడా నేను ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. నేను అనని మాటను వ్యవసాయం దండగ అని అన్నానని చెప్పి పదే, పదే చెప్పారు. ఋజువు చూపించమంటే ఎక్కడా చూపించలేకపోయారు. చాలాసార్లు ఇదే హౌస్‌లో ఛాలెంజ్ చేశాను. అయినప్పటికీ కూడా చెప్పలేకపోయారు, చూపించలేకపోయారు.

ఈ రోజున ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సేద్యంలో లాభం లేదు, అదేవిధంగా రైతుకు గౌరవం తగ్గింది, ప్రపంచ వ్యాప్తంగా కూడా ఇంతే అంటూ, వ్యవసాయం లాభసాటి కాదు, పరిశ్రమల వైపునకు తరలండి, సేవా రంగం వైపునకు రండి, కుటుంబానికి ఇద్దరు మారాలని చెప్పి, ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చే పరిస్థితికి వచ్చారు. ఒకవైపు రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు, సమస్యల్లో ఉన్నారు. నేను అనేదేమిటంటే, ఈ సమయంలో మీరు రైతులను ఆదుకోవాలనే తాపత్రయం మీకు ఉండాల్సిన అవసరం ఉంది, ముఖ్యమంత్రి గారు జిల్లాకు వెళ్తారు. రచ్చబండో, ఇంకో కార్యక్రమమో పెడతారు. కానీ, ఏ పొలం చూడరు, ఏ రైతును పరామర్శించరు. రైతులను వెక్కిరించే విధంగా ఇలాంటి స్టేట్‌మెంట్‌లిచ్చి, రైతులను కించపర్చారు తప్ప ఇంకొకటి కాదని చెప్పి నేను మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, కిరణ్‌కుమార్‌రెడ్డి గారు పొలం దగ్గరకు పోయాడో లేదో తెలియదు గానీ, నేనైతే పొలం దగ్గరకు పోయాను. వ్యవసాయ పనులు కూడా చేశాను. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. ఆయన హైదరాబాద్‌లో చదువుకున్నాడు, కానీ నేను గ్రామీణ ప్రాంతంలో చదువుకున్నాను. **That is the difference.** ఒకసారి ఆయన చెప్పని స్టేట్‌మెంట్ వస్తే, దాన్ని ఆయన కౌంటర్ చేయాలి కదా! నేను అడిగింది అదే. నా మీద వచ్చిందని చెప్పారు. ఎక్కడైనా చూపించమని నేను అనేక సార్లు సవాలు చేశాను. సవాలు చేస్తే ఎక్కడ కూడా రాలేదు. మేము రైతులు కోసం ఏమి చేశామనే విషయానికొస్తే, తొమ్మిది సంవత్సరాలు, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎరువుల కోసం పోలీస్ స్టేషన్లలో క్యూలు లేవు. ఏ ఒక్క రైతూ ఎరువుల విషయంలో కానీ, విత్తనాల విషయంలో కానీ ఎప్పుడూ ఇబ్బంది పడలేదు. ఈ విషయాలు కావాలంటే నేను ప్రూవ్ చేస్తాను. మీరు రైతు ప్రభుత్వమని చెప్పుకొని రైతు నడ్డి విరగ్గొట్టారు తప్ప వారికేమీ చేయలేదు. అందువల్లనే

ఈ రోజు రాష్ట్రంలో, దేశంలో రైతాంగం పూర్తిగా నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంలో, దేశంలో రైతు వ్యతిరేక ప్రభుత్వాలు, రైతు వ్యతిరేక విధానాలు తీసుకున్నారు తప్ప ఇంకొకటి కాదు. మేం దాని మీదనే పోరాడుతున్నాం. నేను వ్యవసాయం దండగ అని చెప్పినట్లుగా ప్రూప్ చేయడానికి ఇన్ఫర్మేషన్ డిపార్ట్‌మెంటు నుంచి మొత్తం క్లిప్పులు వెతికి వెతికి అలసిపోయారు.

ముఖ్యమంత్రి గారు నిన్న సభలో కరువు పైన సమాధానం చెప్పారు. మేం సీరియస్‌గా అవిశ్వాస తీర్మానం పెడతామని చాలా స్పష్టంగా ఎన్నో సార్లు చెప్పినా ఇంతవరకు స్పందించలేదంటే ఏవిధంగా ఈ ప్రభుత్వాన్ని అర్థం చేసుకోవాలో మీరే ఆలోచించుకోవాలి. రాష్ట్రంలోని రైతులు ఏవిధంగా అర్థం చేసుకుంటారనేది కూడా మనందరం ఆలోచించాల్సిన అవసరమున్నది. నిన్న సభలో ఎరువులకు సబ్సిడీలిస్తున్నామని చెప్పారు. డీఏపీ రూ.486/- నుంచి రూ.1045/- కు పెరిగింది. ఇది బ్లాక్‌లో రూ.1250/- ఉంది. అన్ని రకాల ఎరువుల ధరలు మూడు, నాలుగు రెట్లు పెరిగాయి. రైతులకు ఈ ప్రభుత్వం ఎరువులు సరఫరా చేయలేకపోగా హోంమంత్రి గారి సమక్షంలోనే వారిపైన దాడి చేశారు. హోం మంత్రి గారికి పోలీసులు వారి కంట్రోల్‌లో ఉంటారు కాబట్టి ఎక్కువ దాడులు చేయించొచ్చు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కే పరిస్థితులు వచ్చాయి. సిద్దిపేటలో రైతులు ఎరువుల కోసం క్యూలు కట్టి రాత్రి సమయాల్లో కూడా అక్కడే నిద్రపోయారు. ఎందుకంటే రాత్రి ఇంటికి వెడితే ఎరువుల బస్తా దొరకదని అక్కడే నిద్రపోయారు.

అదేవిధంగా, కరీంనగర్ జిల్లాలో మహిళలు కూడా ఎరువుల కోసం క్యూలో నిలబడలేక వారి చెప్పులను వారి వారి స్థానాలలో పెట్టారంటే రాష్ట్రంలో ఎరువుల పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నదనేది మనం ఆలోచించాలి. "రగులుతున్న ఎరువుల కాష్టం" అదేవిధంగా "అడ్డదారిలో మాత్రం మహా మిక్సింగ్" రాష్ట్రంలో ఎక్కడ చూసినా రైతులకు ఎరువులు లేవు. ఫర్టిలైజర్ మిక్సింగ్ ప్లాంట్లు మాత్రం ఇష్టానుసారంగా ధారాదత్తం చేయించారు. కడప జిల్లా మాజీ మేయర్ చేసిన నిర్వాకం వల్ల వారిపైన పెద్ద గొడవ జరిగి కేసులు కూడా పెట్టారు. రైతులు ఋణాలు చెల్లించలేదని రైతుల ఫోటోలన్నీ పోలీస్ స్టేషన్లలో డిఫాల్టర్స్ కింద పెట్టి చూపించే పరిస్థితికి వచ్చారు. ఒక పక్క ఎరువుల ధరలు పెంచారు, ఇంకొక పక్క పెట్రోల్, డీజిల్ ధరలు అనేక సార్లు పెంచారు. డీజిల్ ధర పెరగడం వల్ల కూడా వ్యవసాయ ఖర్చులు పెరిగాయి. పురుగు మందుల ధరలు పెరిగాయి, విత్తనాల ధరలు పెరిగాయి. రూ.400/-లకు దొరికే బి.టి. కాటన్ విత్తనాలు ఈ మధ్య కాలంలో రూ.2 వేలకు బ్లాక్ మార్కెట్‌లో కొనే పరిస్థితి తీసుకొచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పెరిగిన ఖర్చులకు అనుగుణంగా రైతులు పండించిన పంటకు ధరలు పెంచే పరిస్థితిలో లేరు. ఈ మధ్యనే నాకు శరద్ పవార్ గారు రాసిన లెటర్‌లో మేం ధరలు పెంచే పరిస్థితులలో లేమని వారే స్వయంగా ఒప్పుకున్నారంటే ఎంత దారుణమనేది మనం అర్థం చేసుకోవాలి. ప్రపంచం మొత్తం వ్యవసాయ ఉత్పత్తులకు, ఎగుమతులకు, దిగుమతులకు చాలా దారుణంగా తయారయ్యే పరిస్థితికి వచ్చింది. కేంద్రంలో ఉండే ప్రభుత్వం ఏమాత్రం బ్యాలెన్స్ చేయకుండా రైతులను నష్టపర్చే విధంగా ఒక్కొక్కసారి ఎగుమతులు, దిగుమతులు చేస్తున్నారు.

గత సంవత్సరం పత్తి క్వింటాలుకు రూ.8,500/- మార్కెట్లో ఉంటే ప్రస్తుతం కేవలం రూ.6,000/-, రూ.6,500/- క్వింటాలుకు వచ్చే పరిస్థితి వచ్చింది. అప్పుడు కేంద్ర ప్రభుత్వం వారు ఎక్స్‌పోర్ట్స్‌ను బ్యాన్ చేశారు. బ్యాన్ చేసినందువల్ల రూ.3 వేలకు పడిపోయే పరిస్థితికొచ్చారు. ఇంటర్నేషల్ మార్కెట్‌లో ధర బాగున్నప్పుడు కొంతవరకైనా వారు ఎగుమతి చేసుకొనుంటే చాలా వరకు లాభమొచ్చేది. ఈ అనుచితమైన నిర్ణయం వల్ల మొత్తం టెక్స్‌టైల్స్ మిల్స్ దెబ్బ తిన్నాయి. యార్న్, పత్తిని కూడా బ్యాన్ చేశారు. పత్తి ధర క్వింటాలు రూ.8 వేలు ఇంటర్నేషనల్ మార్కెట్లో ఉంటే మన దగ్గర రూ.3 వేలకు కూడా కొనే నాథుడు లేకుండాపోయాడు. మేం ఎన్నోసార్లు ధాన్యాన్ని ఎగుమతి చేయమని ముఖ్యమంత్రి గారిని కోరాం, సర్‌ప్లస్ ఉన్నదని కూడా వారికి చెప్పాం. మన రాష్ట్రంలో గాని, దేశంలో గాని సెవెన్ టైమ్స్ రిక్వైర్‌మెంట్ కంటే ఎక్కువ ధాన్యం ఉంటే ఎగుమతి చేయమంటే చేయకుండా పది లక్షల టన్నుల ధాన్యాన్ని రైతులు అమ్మేసుకున్న తర్వాత చేశారు. అది కూడా వెస్ట్ బెంగాల్ నుంచి ఒక్కరే ఆన్‌లైన్ ద్వారా తీసుకొని కాంట్రవర్సీ అయ్యి ఎక్స్‌పోర్ట్ చేసే పరిస్థితి లేకుండాపోయింది. మొన్ననే ఇరవై లక్షల టన్నులు మళ్లీ ఎక్స్‌పోర్ట్ చేసే పరిస్థితికొచ్చారు. అంతే కాకుండా, రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎగుమతులు, దిగుమతుల విషయంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. రైతుకు వ్యతిరేకంగా ఎగుమతులు చేస్తున్నారు తప్ప వారికి న్యాయం చేద్దామని ఎప్పుడూ ఆలోచించలేదు.

ఈజిప్టులో వరి పంట హెక్టారుకు 9,431 కేజీల దిగుబడి వస్తున్నది. చైనాలో హెక్టారుకు 6,074 కేజీలు వస్తే మన దగ్గర మాత్రం హెక్టారుకు 3,000 కేజీలు వస్తున్నదంటే సగానికి సగం తక్కువ. ఇంటర్నేషనల్‌గా ప్రపంచం మొత్తం వరి గాని, గోధుమలు, వేరుశనగ వంటి పంటల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది. చైనాలో హెక్టారుకు 3,604 వస్తే ఇండియాలో 930 కేజీలు క్వింటాలుకు వస్తున్నది. అయితే దీని మీద ప్రభుత్వాలు ఏమాత్రం శ్రద్ధ పెట్టలేదు. మన దగ్గర ఉండే ఎక్స్‌టెన్షన్‌ను కూడా పూర్తిగా భ్రష్టు పట్టించారు.

తెలుగుదేశం పార్టీ హయాంలో చాలా స్పష్టంగా 'రైతు మిత్ర' పెట్టి 8,500 మంది క్వాలిఫైడ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను పెట్టి వాళ్లకు అటాచ్ చేసి ఉత్పాదకత శక్తి పెంచాలి, ఖర్చులు తగ్గించాలని సూచించాం. మీ ప్రభుత్వం మాత్రం ఎక్స్‌టెన్షన్ మీద కాన్సన్‌ట్రేట్ చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ఆదర్శ రైతుల పేరుతో కొందరిని నియమించారు. ఆదర్శ రైతులుగా ఎంపిక చేసిన వ్యక్తులు ఎవరంటే అసలు వ్యవసాయం తెలియని వ్యక్తులు, ఆటో డ్రైవర్లు, చిన్న చిన్న షాపులు పెట్టుకున్న వారు, లేదంటే కాంగ్రెస్ పార్టీలో పనిచేసే కార్యకర్తలను ఆదర్శ రైతులుగా ఎంపిక చేసి మొత్తం ఎక్స్‌టెన్షన్ సిస్టమ్‌ను కుప్పకూల్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది. ఇక రాష్ట్రంలో పంటల బీమా పరిస్థితి కూడా చాలా దారుణంగా ఉన్నది. పంటల బీమాను ఎప్పుడైతే రైతులకు పంట నష్టం వస్తుందో అప్పుడు వారికి మళ్ళీ పంట వేసుకోవడానికివ్వాలి కానీ పది నెలలైనా బీమా అందడం లేదు. గత రబీ బీమా పరిహారం ఖరీఫ్‌లో విడుదల చేశారు. అసలు రైతులకిచ్చే బీమానే నామమాత్రం. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం కూడా చాలా దారుణంగా ఇస్తున్నారు. మూడు, నాలుగు సంవత్సరాల వరకు ఇవ్వడం లేదు. పెద్ద ఎత్తున ఇబ్బంది కలిగించారు. మార్కెటింగ్ లోపాలు

చాలా ఉన్నాయి. మన దగ్గర గోడౌన్ ఫెసిలిటీ సరిగ్గా లేదు. మేము పరిపాలనలో ఉన్నప్పుడు 20 లక్షల మెట్రిక్ టన్నులకు అదనంగా గోడౌన్ల ఫెసిలిటి క్రియేట్ చేశాము.

ఈ రోజు ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లలో 31 లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ల కెపాసిటీ కల్పిస్తే, మనకు కల్పించింది 5 లక్షల మెట్రిక్ టన్నులకు. ఈ రోజు గోడౌన్ కెపాసిటీ లేనందున ప్రొక్యూర్‌మెంట్ ఆగిపోయింది. గోడౌన్లలో స్థలం లేదు. పంటను ఎక్కడ పెట్టాలో తెలియడం లేదు. పరిస్థితి దారుణంగా ఉంది. ప్రొక్యూర్ చేయకుండా కాలయాపన చేస్తూ, మధ్యవర్తులు, వ్యాపారస్తులు ధనాన్ని దోచుకొనే పరిస్థితి ఉంది. ఈ మార్కెట్ కమిటీలలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. రైతులను పూర్తిగా దోచుకునే పరిస్థితికి వచ్చారు. దాని వల్ల పెద్ద ఇబ్బంది వచ్చింది. వరంగల్‌లో చూడడం జరిగింది. పత్తి ధర ఆటోమేటిక్‌గా తగ్గింది. రైతులు గోడౌన్లను అటాక్ చేసే పరిస్థితి వచ్చింది. చాలా దారుణం, బాధాకరం, ఈ రోజు పెట్రోల్, డీజిల్ అన్నీ కూడా గ్లోబలైజేషన్. ఎరువుల పరిస్థితి దారుణంగా ఉంది. విత్తనాలను కూడా సరఫరా చేయని పరిస్థితి ఉంది. వ్యవసాయానికి కావలసినవి ఇచ్చే పరిస్థితిలో లేము. కానీ ధర మాత్రం నిర్ణయిస్తున్నాము. ఎప్పుడయితే వారికి ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం లేదో వారు పండించే పంట మీద ధర నిర్ణయించే అధికారం ఈ ప్రభుత్వానికి లేదని చాలా స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే, ఒక సూది తయారుచేసుకున్నా, ఏమి తయారుచేసుకున్నా కూడా వారు మాత్రం ధర నిర్ణయిస్తారు. లాభం, మార్కెట్ రేట్ నిర్ణయిస్తారు. దాని ప్రకారంగా మాత్రమే చేస్తారు కానీ, రైతు పండించిన పంటకు ధర నిర్ణయించలేని నిస్సహాయ పరిస్థితిలో ఉన్నారు. ఇది చాలా దారుణంగా ఉంది. రైతు పండించే పంట మాత్రమే కావాలని, వినియోగదారుల పేరుతో ధరలు తగ్గించే పరిస్థితికి వచ్చింది. ఇది చాలా బాధాకరమైన పరిస్థితి.

మరొక పక్క ప్రకృతి వైపరీత్యాల వల్ల అనేక విపత్తులను మనం చవిచూశాము. అవి వచ్చినప్పుడు రూ.42,553 కోట్లు కేంద్రాన్ని అడిగారు. మనకు వచ్చింది రూ.2,012 కోట్లు. ఈ ప్రభుత్వం ఏవిధంగా సమర్థించుకుంటుందో అని అడుగుతున్నాను. 2009వ సంవత్సరంలో ప్రధాన మంత్రి కృష్ణానదికి వరదలు వచ్చినప్పుడు వచ్చారు. రూ.1,000 కోట్లు మనకూ, కర్ణాటకకి అనౌన్స్ చేశారు. కర్ణాటకకి రూ.1,000 కోట్లు వచ్చాయి. మనకు మాత్రం రూ.685 కోట్లు మాత్రమే వచ్చాయి. కనీసం దాని డబ్బుల కోసం ప్రయత్నం చేయలేదు. అది కూడా అనౌన్స్ చేసిన డబ్బులే. అటువంటి నిస్సహాయ స్థితిలో ఉన్నారంటే ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు. మరొక పక్క మొత్తం 32 మంది ఎంపీలు మన వారు అక్కడ ఉన్నారు. వారి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉంది. ఎందుకు రాష్ట్రానికి రావలసిన నిధులు తెచ్చుకోలేదు? కరువుని ఎందుకు ఆదుకోలేదు? తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరువు వస్తే, 55 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తీసుకువచ్చి కరువు పనులు చేయించి పనికి ఆహారం పథకం ప్రవేశపెట్టి పేదలను, రైతులను ఆదుకోవడం జరిగింది. ఒక్కో ఇంటికి 3, 4 బస్తాల బియ్యాన్ని ఇచ్చే పరిస్థితి వచ్చింది. అప్పుడు తెలుగుదేశం పార్టీ అలా చేసింది. ఆ డబ్బులతో పొలాలకు రోడ్లు కూడా వేశారు. గ్రామాలలో అసెట్స్ క్రియేట్ అయ్యాయి. అనేక మార్పులు వచ్చాయి.

1996లో తూర్పు గోదావరి జిల్లాలో తుఫాన్ వస్తే, తెలుగుదేశం పార్టీ ఆరోజు ఒత్తిడి తీసుకువచ్చి చివరకు కొబ్బరి చెట్లకు కూడా కాంపెన్‌సేషన్ ఇప్పిచ్చిన ఘనతను తీసుకువచ్చింది. ఇప్పుడు ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదు? కేంద్రంలో, రాష్ట్రంలో మీరే అధికారంలో ఉన్నారు. ఎందుకు గట్టిగా అడగడం లేదు. ఎందుకు రాష్ట్రానికి న్యాయం చేయడం లేదనేది చెప్పాలి. ఈ రోజు విద్యుత్ సంక్షోభం ఎక్కువగా ఉంది. విద్యుత్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియదు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లుగా ఎందుకు విద్యుత్‌ను 9 గంటలు ఇవ్వలేకపోయారు. ఈ రోజు 7 గంటలు అని అన్నారు. 4,5 గంటలే ఇస్తున్నారు. అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియదు. రాత్రి అంతా రైతులు పంట దగ్గరే కాపలా ఉండే పరిస్థితి ఉంది. డిస్ట్రిబ్యూషన్ సరిగ్గా లేక షాక్ కొట్టే పరిస్థితి ఉంది. పాము కాట్లు గురించి తరచూ వింటున్నాము. ఇటువంటి దయనీయ దారుణ పరిస్థితి అక్కడ ఉంది.

ఆ రోజు విద్యుత్‌కి సంబంధించి నేను రిఫామ్స్ తెచ్చింది క్వాలిటీ కరెంట్, సర్‌ప్లస్ కరెంట్ ఉండాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని భారతదేశంలో విద్యుత్‌కి సంబంధించి మొట్టమొదట మన రాష్ట్రంలో రిఫార్మ్స్ తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. మేము అధికారం కోసం పాకులాడడం లేదు. నేను ఎన్నికైన తరువాత పోలింగ్, కౌంటింగ్ రోజుకు మధ్యలో రూ.1,600 కోట్లను గ్రాంట్ రూపేణా బలవంతంగా తెప్పించాము. ఎక్కడా వసూలు చేయలేదు. ఆ రోజు ఉచిత కరెంటు 9 గంటలు ఇస్తామని మాయమాటలు చెప్పి రైతులను దెబ్బతీసారు. రెండు గంటలు ఆదా చేస్తే కనీసం రూ.1,500 కోట్లు ఆదా చేసే పరిస్థితి ఉండింది. వారి బడ్జెట్‌లో ఎక్కడా అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా లేదు. ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్‌కి పెట్టలేదు. చివరకు వారు ఇవ్వవలసిన సబ్సిడీ కూడా ఇవ్వకుండా ఈ రోజు రూ.12,000 కోట్లు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు ఈ ప్రభుత్వం బకాయి పడింది. దీనికి సమాధానం ఏమిటి?

ఇంధన ఛార్జీల నిమిత్తం రేపో, ఎల్లుండో రూ.10,000 కోట్లు పేదవారి మీద భారం వేయబోతున్నారు. ఈ రోజు విద్యుత్ శాఖని మొత్తం అస్తవ్యస్తం చేసి 20 సంవత్సరాల వెనుకకు తీసుకువెళ్లారంటే, చాలా బాధగా ఉంది. వారు నిర్వహిస్తున్న తీరు చూస్తుంటే చాలా బాధగా ఉంది. ట్రాన్స్‌ఫార్మర్స్ లేవు. రూ.25,000 ఖర్చు పెడితే తప్ప రైతుకి ట్రాన్స్‌ఫార్మర్స్ వచ్చే పరిస్థితి లేదు. ఆ రోజు 24 గంటలు ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కడ కాలిపోయినా రీప్లేస్‌మెంట్ చేసిన ఘనత మాదే. లో వోల్టేజ్ వచ్చింది. మిషన్లు కాలిపోతున్నాయి. ఒక పంపుసెట్టుకు రూ.2,000 నుంచి రూ.5,000 వరకూ ఖర్చు పెడుతున్నారు. ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. 5 లక్షల ఎకరాలలో రైతులు వేసిన పంట ఎండిపోయింది. ఇదంతా కరెంటు కోత వల్ల నష్టపోయిందంటే దానికి ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

అచ్చంపేటలో 2 ఎకరాలలో పంట ఎండిపోయిందని అంటే, రాష్ట్రం మొత్తానికి ఒక మెసేజీని ఇచ్చి, ఒక్క ఎకరం కూడా ఎండిపోయినా ఊరుకోమని అప్పుడు హామీ ఇచ్చాము. వారికి కరెంటు ఇచ్చాము. ఆ ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుంది. ప్రజలే చెబుతారు. ఈ రోజు కరెంటు ఇవ్వకుంటే ఒక్క మాట కూడా ప్రజలకు ధైర్యం చెప్పకుండా 5 లక్షల ఎకరాలను ఎండబెట్టారంటే

అంతకన్నా దారుణం మరొకటి లేదు. దేశంలో ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయం గిట్టుబాటు కాకుండా రైతులు అప్పులపాలై 1,50,000 మంది చనిపోయారు. 16,000 మంది రైతులు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండడం చాలా బాధ కలుగుతోంది. ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదు. రోజుకు 10 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. వారు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే సరైన పద్ధతి కాదు. మేము ఆదుకొంటామని చెప్పే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదు. చాలా బాధగా ఉంది. వారు 2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చారు. అనంతపురంలో రైతులు ఆత్మహత్య చేసుకున్నారని అంటే, భిక్షాటన చేసి డబ్బులు వసూలు చేసి వారి నాయకురాలు సోనియా గాంధీతో ఆ డబ్బులను డిస్ట్రిబ్యూట్ చేయించారు. ఇప్పుడు మన రాష్ట్రంలో 16,000 మంది చనిపోయారు. ప్రధానమంత్రిగారికి కనబడలేదా, వారి నాయకురాలు సోనియా గాంధీకి ఇది కనబడదా అని ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాను. ఇది ఏమిటి అధ్యక్షా? వారు రాజకీయం కోసం రాజకీయాలు చేస్తున్నారు. ఈ రోజు హిందూ దినపత్రికలో చూసినట్లయితే 1995-2002 వరకూ 1,590 మంది, 2003-2010 వరకూ 2,301 మంది చనిపోయారని ఉంది.

హిందూ పేపర్లో వచ్చింది. సర్వేలు చాలా జరుగుతున్నాయి. రైతుల ఆత్మహత్యలు రాష్ట్రంలో చాలా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. మొన్న కూడా వెళ్లి చూసి వచ్చి రిపోర్ట్ ఇచ్చారు. ఇది యదార్థం అని తెలియజేస్తున్నాను. క్రాప్ హాలిడే రైతులకు ఎవరైనా ఇస్తారా? కడుపు మండి ఏమి చేయాలో దిక్కుతోచకుండా ఉన్నారు. గోదావరి డెల్టాలో నీరు ఉంది. నీటికి సమస్య లేదు. కాని, పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే నష్టం వస్తోంది. ఇప్పటికే రైతులు నష్టాల్లో, అప్పుల్లో ఉన్నారు. కాబట్టి, ఇంకా నష్టాన్ని భరించలేం, అదనంగా అప్పుల ఊబిలో చిక్కుకోలేం అని రైతులు అంటున్నారు. వ్యవసాయం మానేయడమే మంచిదనే పరిస్థితికి రాష్ట్ర రైతాంగం వస్తుంటే, ఈ ముఖ్యమంత్రి గారు కానీ, వ్యవసాయ శాఖ మంత్రి గానీ ఎప్పుడైనా రైతుల వద్దకు వెళ్లారా? కనీసం అధ్యయనమైనా చేశారా? అని అడుగుతున్నాను. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు భారతదేశంలో మొట్టమొదటిసారిగా క్రాప్ హాలిడే ఇస్తే, ఈ క్రాప్ హాలిడే ఎందుకిచ్చారో కూడా కనుక్కునే సమయం మీకు లేదంటే, ఏవిధంగా మీరు ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తారని అడుగుతున్నాను. ఇటువంటి ప్రభుత్వం ఉండడం రైతుల దౌర్భాగ్యం తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను.

జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చారు. మొత్తం డబ్బుల కోసం కక్కుర్తి పడ్డారు. ఆ రోజు ఐదేళ్లు, రెండేళ్లన్నారు. ఎన్నేళ్లు అయింది? 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఇంత ఖర్చు చేసినా కనీసం 70 ఎకరాలో, 700 ఎకరాలో, 70 వేల ఎకరాలో మీరు అదనంగా ఆయకట్టు తీసుకువచ్చారా అని అడుగుతున్నాను. సి.ఎ.జి. వారు రిపోర్ట్ ఇచ్చారు. దీని ప్రకారం భారీ, మధ్యతరహా అన్ని ప్రాజెక్టుల కోసం రూ.27,140 కోట్లు పెట్టారు. ఒక్క సంవత్సరంలో ఎస్టిమేట్స్, ఓవర్‌హెడ్స్ పెరిగాయని చెప్పారు. మీరు ఇ.పి.సి. ఇచ్చారు. దీనితో కాంట్రాక్టర్‌కి రైట్ వచ్చింది. మీరు సంవత్సరం సంవత్సరం డిలే చేస్తున్నారు. రెండేళ్లన్నారు, ఐదేళ్లన్నారు

ఇప్పటికి 8 సంవత్సరాలైంది. ఏ ప్రాజెక్ట్ పూర్తి కాలేదు. ఇవి పూర్తి అయ్యే పరిస్థితి లేదు. వారు మాత్రం కాస్ట్ ఎస్కలేషన్ అని చెప్పి, ఇష్టానుసారం చేస్తే, ఒక్క సంవత్సరంలోనే 27 వేల 127 కోట్ల రూపాయలకు పెరిగింది. రాబోయే సంవత్సరాల్లో మరింత పెరుగుతుంది. దీనికెవరు సమాధానం చెపుతారని అడుగుతున్నాను. ఆ రోజు మీరెందుకు ప్రయారిటైజేషన్ చేయలేకపోయారని అడుగుతున్నాను. ఆ రోజు మీరు పది ప్రాజెక్టుల్లో మూడు ప్రాజెక్టులు తీసుకొని రెండేళ్లలో పూర్తి చేసి, మళ్లీ కొన్ని ప్రాజెక్టులు తీసుకొని పూర్తి చేసి ఉంటే, రైతులకు న్యాయం జరిగేది. ప్రభుత్వ ధనం దుర్వినియోగం జరిగేది కాదు. ఈ రోజు డబ్బు పెట్టినా ఫలితం రాకుండా పోయింది. దీనివల్ల కాంట్రాక్టర్స్‌కి లాభం చేకూర్చారే తప్ప మీకు ప్రాజెక్టులపై ప్రేమ లేదు. అందుకే ఆ రోజు చేశారు. దాని ఫలితాన్ని ఈ రోజు రాష్ట్రం, రాష్ట్ర ప్రజానీకం అనుభవిస్తోందని మీకు తెలియజేస్తున్నాను.

మేము 'నీరు-మీరు' కార్యక్రమం పెట్టి వాటర్ కన్జర్వేషన్ కోసం ప్రయత్నిస్తే, ఆ రోజు మీరు అవహేళన చేశారు. వాటర్ కన్జర్వేషన్‌పై, వాటర్ మేనేజ్‌మెంట్ విషయమై గుజరాత్ తదితర రాష్ట్రాలు కాన్సన్‌ట్రేట్ చేశారు, వీరి థియరీ ఎట్లా ఉందంటే, ఇక్కడ వర్షం పడితే, ఎక్కడో 700 కి.మీ. దూరం నీటిని తీసుకువెళ్ళి మళ్లీ అక్కడ లిఫ్ట్ పెట్టి మళ్లీ ఇక్కడకు తీసుకువస్తామని అంటున్నారు. ఆ రోజు మేము హోలిస్టిక్ అప్రోచ్ తీసుకోవాలని చెప్పాం. వాటర్ కన్జర్వేషన్‌పై శ్రద్ద పెట్టాలని, పవర్ లేకపోతే రా మెటీరియల్ ఉండదు. ఒక స్టేజీ దాటిన తరువాత ఎనర్జీ సేవ్ చేసుకోవాలని చెపితే వీరు ఎక్కడా పట్టించుకోలేదు.

ఆ రోజు మీరు పది ప్రాజెక్టుల్లో మూడు ప్రాజెక్టులు తీసుకొని రెండేళ్లలో పూర్తి చేసి, మళ్లీ కొన్ని ప్రాజెక్టులు తీసుకొని పూర్తి చేసి ఉంటే, రైతులకు న్యాయం జరిగేది. ప్రభుత్వ ధనం దుర్వినియోగం జరిగేది కాదు.

ఆ రోజు మేము తయారు చేసిన వాటర్ కన్జర్వేషన్ స్ట్రక్చర్స్‌ని వీరు కాపాడలేదు. మెయింటేన్ కూడా చేయలేదు. డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ విషయాలకు వస్తే, మేము రెండు వేల కోట్ల రూపాయలను 'నాబార్డు' దగ్గర డబ్బు ఇప్పించి, ఏడున్నర లక్షల హెక్టార్స్‌కి డ్రిప్ ద్వారా నీరిద్దామంటే దాన్ని కూడా వీరు నీరుగార్చారు. ఆనాడు నేను జాతీయ స్థాయిలో ఒక రిపోర్టు ఇచ్చాను. ఆ రిపోర్టు అమలై ఉంటే, 90% సబ్సిడీ ఇవ్వాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని పెట్టాం. అది కూడా లేకుండా పోయింది. ఈ రోజు వ్యవసాయ రంగంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్కడా లేదు. ఇరిగేషన్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. గోడౌన్స్, కోల్డ్ స్టోరేజీ, ప్రాసెసింగ్ వంటివి లేవు. వీటి వల్ల కూడా రాష్ట్రంలో చాలా భయంకరమైన పరిస్థితులు వచ్చాయి. దీనికి అదనంగా నేడు 'ఎఫ్.డి.ఐ.' తోడౌతోంది.

ముఖ్యమంత్రి గారు ఒక సంవత్సర కాలం పూర్తి చేసినా, సబ్జెక్ట్ స్టడీ చేసినట్లు లేదు. 30 లక్షల మెట్రిక్ టన్నులకు సరిపడా గోడౌన్స్ ఉంటే, 20 లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ ఫెసిలిటీని క్రియేట్ చెసింది తెలుగుదేశం పార్టీ ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో. ఆ రోజు దేశంలో ఏదైనా కార్యక్రమం భారతదేశంలో చేపడితే మొట్టమొదటగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చేవారు. 35 లక్షల

మెట్రిక్ టన్నులు పంజాబ్ రాష్ట్రానికి, తమిళనాడుకి, యూ.పి., కేరళకు ఇచ్చారు. మనకు 5 లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ స్పేస్ తీసుకువచ్చిన ఈ ముఖ్యమంత్రి గారి నాయకత్వాన్ని ఏమనాలి. ఆయన గొప్పగా చెప్పుకొంటున్నాడు. నేను ఎప్పటికప్పుడు పనులు చేయమని చెపుతున్నాను. నేనే అధికారంలో ఉండి ఉంటే 35 లక్షల మెట్రిక్ టన్నులు ఇవ్వకపోతే ఆ ప్రభుత్వమే అధికారంలో ఉండేది కాదు. ఆవిధంగా మేం ఫైట్ చేసే వారం. మీది వెన్నెముక లేని ప్రభుత్వం. మీరేమీ చేయలేరు. మీరు ఇక్కడ మాట్లాడతారే గానీ, ఢిల్లీలో మాట్లాడలేరు. మాట్లాడే ధైర్యం మీకు లేదు. పదవుల కోసం పాకులాట తప్ప ప్రజల కోసం ఆలోచించే సమయం లేదు. మీరు ఆ పని కూడా చేయలేరు.

'స్వామినాథన్ కమిటీ' రిపోర్టు ఇచ్చారు. పెరిగిన వ్యవసాయ ఖర్చులన్నీ కాలిక్యూలేట్ చేసుకొని 50% లాభాన్ని ఇవ్వమని, అలా ఇచ్చినప్పుడే వ్యవసాయం సర్‌వైవ్ అవుతుందని, అప్పుడే ఆహార భద్రతకు ముప్పు ఉండదని చాలా స్పష్టంగా ఆ రిపోర్టులో చెప్పారు. దీన్ని కేంద్ర ప్రభుత్వమే వేసిన కమిటీ అయినా ఆ సిఫార్సులను ఎందుకు అమలు చేయలేదని అడుగుతున్నాను. కేంద్రం సమాధానం చెప్పాలని కోరుతున్నాను. 10 వేల రూపాయలు ఎకరానికి ఇవ్వమని రికమండ్ చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రం నాలుగు వేలు, అదనంగా మరో రెండువేల రూపాయలు ఇస్తామని అంటున్నారు. తమిళనాడులో పదివేలు ఇస్తున్నారు. కేంద్రం 'హుడా కమిటీ'ని మీ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో వేశారు. ఆ కమిటీ రిపోర్టుని ఎందుకు ఆమోదించరని అడుగుతున్నాను. కరువు, వరదలు వచ్చినప్పుడు, వరి, వేరుశనగ వంటి పంటలు దెబ్బతింటే ఎకరానికి పది వేల చొప్పున ఇవ్వాలని స్పష్టంగా చెపుతున్నాను. అదేవిధంగా, పత్తి, పొగాకు, చెరకు వంటి పంటలకు ఎకరాకు 25 వేల రూపాయలు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. మేఘమథనం విషయానికి వస్తే, వర్షాలు ఆ రోజు బ్రహ్మాండంగా కురిసినప్పుడు, రూ.140 కోట్లు వర్షాల నిమిత్తం ఖర్చు చేశారు.

ఇదే సభలో జరిగిన చర్చల రికార్డ్స్ చూసుకొంటే, మేఘమథనం ప్రపంచంలో ఎక్కడా సక్సెస్ కాలేదని, మీరు అధ్యయనం చేయండని, తొందరపాటు చర్య మంచిది కాదని నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఆ రోజు నాకేమీ తెలియదని, వారికన్నీ తెలుసని చెప్పారు. ఏ ఉద్దేశ్యంతో వారు చేశారో అది వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. రూ.140 కోట్ల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. మీకు ధైర్యం ఉంటే ఇప్పుడు కురిపించండి. ప్రూవ్ చేయండి. వర్షాలు పడినప్పుడు, మేఘమథనం ద్వారా వర్షాలు కురిశాయని చెప్పుకోవడం మంచిది కాదు. ఈ రోజు ల్యాండ్ రికార్డులను గురించి యిదే హౌస్‌లో డిస్కషన్‌కు వచ్చింది. నేను ఆ రోజే చెప్పాను మీరు అనుకున్నంత ఆషామాషీగా లేవు. ల్యాండ్ రికార్డ్స్‌లో చాలా సమస్యలున్నాయి. ఒకసారి ఈ విషయం ఆలోచించమని చెప్పాను. తెలంగాణ ఒకటిగా ఉంది. ఆంధ్ర ఒకటిగా ఉన్నాయి. ఈ విషయాన్ని గూర్చి ఆలోచించమని చెప్పాను. అప్పుడు వారు కాదు కాదు అని రూ.2,500 కోట్లతో ల్యాండ్ రికార్డ్స్ అప్‌గ్రెడేషన్ చేస్తామని వచ్చారు. ఏమైందో వారే చెప్పాలి. రైతుల పేరుతో యిలాంటివి చాలా జరిగాయి అధ్యక్షా.

ఇదే హౌస్‌లో ఆనాడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు పోలవరం ప్రాజెక్టు 5 సంవత్సరాలలో పూర్తి చేస్తానంటే, నేను ఆనాడే ఛాలెంజ్ చేశాను. 5 ఏళ్లలో మీరు గనుక ఈ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తే యిదే హౌస్‌లో నేను సన్మానం చేస్తానని చెప్పాను. ఆ విషయాన్ని మరొకసారి గుర్తు చేస్తున్నాను. అవగాహన లేకుండా, ఆలోచన లేకుండా స్వార్థంతో, డబ్బుల కోసం, ముడుపుల కోసం మీరు మాట్లాడితే నేనేం చెప్పలేను అధ్యక్షా. అది ఆ రోజు జరిగింది. కాల్వలు తవ్వారు. ప్రాజెక్టులు కట్టలేదు. పక్కనే ఉన్న పుష్కర్ గానీ, తాడిపూడి ప్రాజెక్ట్స్ రెండు లిఫ్ట్ ఇరిగేషన్స్ పెడితే వాటిని 18 నెలల్లో పూర్తి చేయవలసిన లిఫ్ట్ ఇరిగేషన్‌ను యిప్పటికి కూడా పూర్తి చేయలేదు. ఒకటి గుర్తు పెట్టుకోండి తెలుగుదేశం పార్టీ హయాంలో రూ.10 వేల కోట్లు ఖర్చు పెట్టి 12 లక్షల ఎకరాల భూమిలో అదనపు ఆయకట్టును గాని, అదేవిధంగా కొత్త ఆయకట్టు అయితే సుమారు 18 లక్షల ఎకరాలను తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది అధ్యక్షా. ఇలాంటిని మేం చాలా చేశాం అధ్యక్షా.

అందుకని నేను ఈ రోజు అడుగుతున్నది రైతు సమస్యలు, కష్టాలు జాతీయ ఎజెండా కావాలి. దానిని తయారు చేయాలి. రైతుల కష్టాలు తీరాలి. వ్యవసాయం లాభసాటిగా తయారు కావాలి. స్వామినాథన్ కమిటీ రిపోర్టును ఆమోదించాలి. దాని ప్రకారం పెరిగిన ఖర్చులన్నీ భరించుకుని 50 శాతం ఆదాయం రావాలి. అదేవిధంగా ఏ రైతూ కూడా ఇన్వెస్ట్‌మెంట్ చేసి, ఖర్చులు పెట్టి దివాలా తీయడానికి, అప్పులపాలు కావడానికి వీలు లేదు. అందుకనే నేను మనవి చేస్తున్నాను, రేపు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు పెట్టిన పెట్టుబడికి గ్యారంటీ యిస్తాం. అది వాన వచ్చినా, వరద వచ్చినా, కరువు వచ్చినా అతను పెట్టిన పెట్టుబడికి గ్యారంటీ యిస్తాం అధ్యక్షా. అతనికి తిరిగి ఆ డబ్బును యివ్వడం జరుగుతుందనే గ్యారంటీ ప్రభుత్వం తీసుకుంటుంది అధ్యక్షా. అదేమాదిరిగా వ్యవసాయం లాభసాటిగా తయారయ్యే వరకూ ఈ పోరాటం ఆగదు అధ్యక్షా. వదిలిపెట్టే సమస్య లేదు అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ రైతుల సమస్యను ఒక జాతీయ సమస్యగా తయారు చేశాం. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి. కరువు రైతును ఆదుకోవాలి. ఎందుకు ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెట్టామో నేను డీటెయిల్డ్‌గా చెబుతాను.

ఇక ధరలకు సంబంధించి అధ్యక్షా. ఈ రోజు మీరు చూస్తే ఎంత దారుణంగా ధరలు పెరిగాయి అధ్యక్షా. 2004 సంవత్సరం ఎన్నికల మ్యానిఫెస్టోలో అధ్యక్షా, తాము అధికారంలోకి వచ్చిన 100 రోజులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూడా ధరలు తగ్గిస్తామని చెప్పారు. రూ.100 గ్యాస్ సిలిండరు ధర తగ్గిస్తామని హామీ యిచ్చారు. 2009 ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా ఆహార భద్రతకు చట్టం తెస్తామని, కిలో రెండు రూపాయలకు గోధుమలు యిస్తామని, మూడు రూపాయలకు బియ్యం యిస్తామని చెప్పారు. ఏదీ కూడా అమలు జరిగే పరిస్థితి లేదు. ఈ రోజు ఇన్‌ఫ్లేషన్ చూస్తే 11 శాతం ఉండేది 20 శాతానికి పెరిగే పరిస్థితి వచ్చింది. ఈ రోజు ఫైనాన్స్ మినిస్టర్ గారిని అడిగితే వారు నా దగ్గర అల్లాఉద్దీన్ అద్భుత దీపం లేదు. ధరలు తగ్గించే సమస్య లేదని, చేతులెత్తేసే పరిస్థితికి వచ్చేశారు. కేంద్రం అంటే ఎంత

నిర్లక్ష్యం అంటే గ్రామాలలో నూటికి రూ.26 వస్తే, పట్టణాలలో రూ.32 వస్తే దానిని ఎబోవ్ పావర్టీ లైన్‌కు తీసుకువస్తామని పెద్ద స్టేట్‌మెంట్ యిచ్చే పరిస్థితికి వచ్చారు అధ్యక్షా.

మళ్లీ దేశమంతా కూడా అవసరం వస్తే యిక్కడ కరెంటు తీసుకునే పరిస్థితి వస్తుంది అధ్యక్షా. మనిషికి రూ.26, రూ.32 దేనికి సరిపోతాయి? కనీసం ఒక పావు లీటర్ పాలు వచ్చే పరిస్థితి లేదు. పావు కేజీ వంట నూనె వచ్చే పరిస్థితి లేదు. ఇది కాకుండా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గడచిన మూడు సంవత్సరాలకు ప్రజలు ధరలు పెరిగిన దానికి రూ.5 లక్షల 80 వేల కోట్లను అదనంగా ఖర్చు పెట్టారు. ఇది మన దేశం మొత్తంలో ఒక వ్యక్తి కనీస అవసరాలకు నెలకు రూ.1,034 ఖర్చు పెట్టుకోవాల్సి వస్తే, మన రాష్ట్రంలో రూ.1,234 ఖర్చు చేసుకునే పరిస్థితి ఉంది. అంటే మన రాష్ట్రంలో నెలకు ఒక వ్యక్తి రూ.1,234 ఖర్చు పెట్టవలసి వస్తోంది. ఈ రోజు ట్యాక్స్‌లు అన్నీ పెరిగిపోయాయి. ఈరోజు మనం మొత్తం భారతదేశంతో పోలిస్తే, మన రాష్ట్రంలో వినియోగదారులు నెలకు ఈరోజు రూ.200 అంటే 10 శాతం అదనంగా ఖర్చు పెడుతున్నారు. దీనికి ప్రభుత్వం మన రాష్ట్రంలో ఎందుకు ఎక్కువగా ఖర్చు పెడుతున్నారో సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఈ రోజు నిత్యావసర ధరలను నియంత్రించడంలో రాష్ట్రంలో ఫెయిల్ అయ్యారు, కేంద్రంలో ఫెయిల్ అయ్యారు. మన రాష్ట్రంలో అదనంగా ట్యాక్స్ వేశారు. దీని మూలంగా మనపై అదనంగా భారం పడే పరిస్థితి వచ్చింది అధ్యక్షా.

ఈరోజు మనం చూసినట్లయితే 2004 సంవత్సరంలో కిలో కంది పప్పు ధర రూ. 20 ఉంటే అది యిప్పుడు రూ.70 అయింది. పెసర పప్పు రూ.22 ఉంటే, యిప్పుడు రూ.80 అయింది. చక్కెర రూ.15 ఉండేది. ఇప్పుడు రూ.35 అయింది. వేరు శనగ నూనె రూ.48 ఉంటే, యిప్పుడు రూ.100 అయింది. మీరు స్థిరీకరణ ఫండ్ పెడతామని చెప్పారు. అది ఏమైందని అడుగుతున్నాను. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రైస్ ఫ్లక్చుయేషన్ ఫండ్ పెట్టి అడ్వాన్స్‌గా రేట్స్‌ని అన్నిటినీ ఎనలైజ్ చేసుకుని అవన్నీ కూడా ఎప్పుడు రేటు పెరిగితే అప్పుడు రిలీజ్ చేశాం. అలాగే మేం రైతు బజార్‌లను పెట్టాం. వాటన్నిటినీ మీరు నిర్వీర్యం చేశారు. దళారులకు అప్పచెప్పారు. మళ్ళీ రైతు ఎప్పుడూ రైతు బజారుకు రైతు వెళ్లే అవకాశం లేకుండా చేశారు. మళ్లీ యిప్పుడు మాట్లాడుతున్నారు. మేం దానిని ఆలోచిస్తామనే పరిస్థితికి వచ్చారు.

నిన్న మొన్న మంత్రి గారు మాట్లాడుతూ, చింతపండు ఎవరు తింటారు? మిరప కాయలు ఎవరు తింటారు? పప్పు ఎందుకు తింటారనే పరిస్థితికి మీరు వచ్చారు. మీ చేతగాని తనంతో మీరు ధరలు నియంత్రణ చేయలేని స్థితికి వచ్చారు. మీరు ఒకటి గుర్తు పెట్టుకోవాలి అధ్యక్షా. ఉల్లిపాయల ధరలు పెరిగితే ప్రభుత్వాలు ఓడిపోయే పరిస్థితికి వచ్చింది. దేశంలో ఏ మాత్రం మీరు ఈ రోజు ధరలను నియంత్రణ చేయలేకపోయారు. ఇక్కడ మన రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి గారు కూడా ఏమాత్రం ధరలను నియంత్రణ చేయలేకపోయారు. ఎక్కడకు పోయినా నిరసన వచ్చింది. వారు మహబూబ్‌నగర్ వెళ్లారు అధ్యక్షా. అక్కడ ఆడవాళ్లు లేచి "ధరలన్నీ పెరిగిపోయాయి, మీరు యిచ్చేది కె.జి. బియ్యం, నెలకు 4 కె.జి.ల బియ్యం యిస్తున్నారు. ఒక వ్యక్తికి 4 కె.జి.లకు 4 రూపాయలు వస్తున్నాయి. మా ఊరిలో 4 రూపాయలకు ఒక టీ రాదు.

టీ తాగాలంటే 5 రూపాయలవుతుంది. నెలకు ఒక టీ తాగే అవకాశం కూడా లేదు అన్నారు. 4 రూపాయలకు కె.జి. బియ్యం యివ్వడం కాదు, మిగిలిన నిత్యావసర వస్తువుల సంగతి ఏం చేశారు" అని నిలదీశారు అధ్యక్షా. అప్పుడు ముఖ్యమంత్రి గారు కోపం వచ్చి, కోపపడుతూ, రేషన్ కార్డు తిరిగి యిచ్చేయండి అని...

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

వాళ్లకు అవకాశం ఉంది అధ్యక్షా. వాళ్లను చెప్పమనండి. నాకు అభ్యంతరం లేదు. నేను చెప్పేది మీరే మీటింగుకు పెట్టి, మీరే బస్సులు, లారీలూ పెట్టి మీరే మొబిలైజ్ చేసుకుని ఆ మీటింగు తీసుకుని వస్తే, వాళ్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, ధరలను తగ్గించే శక్తి మీకు లేక వాళ్లను కన్విన్స్ చేయలేక మీకు ఇష్టం లేకపోతే కార్డులు తిరిగి యిచ్చేయమనడం ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? (అంతరాయం).. ఈ బెదిరింపులు ఏమిటి అధ్యక్షా! నేను ఈల్డు కావడం లేదు. మీరు ప్రతాపం చూపించాల్సింది పేదల మీద కాదు అధ్యక్షా. బ్లాక్ మార్కెట్ చేసే వారిపైన. మీ అసమర్థతపై మీ ప్రతాపం చూపించుకోవాలి తప్ప, పేదవాళ్లపై కాదు. మీరు ఏమీ చేయలేక పేదవారడిగినందుకు వారిపై కోపపడుతూ, వారిని కార్డులు తిరిగి యిచ్చేయమని దబాయించే పరిస్థితి అన్యాయం అధ్యక్షా. ఇది నేను చెప్పేది కాదు అధ్యక్షా. నిన్న మీరు యిచ్చిన ఆన్సర్‌లో చాలా స్పష్టంగా ఏమేం జరిగాయో అవన్నీ యిస్తూ.....

మీరు ఇచ్చిన ఆన్సర్‌లో కూడా చాలా స్పష్టంగా ఏమేమి పెరిగాయో అవన్నీ ఇచ్చారు. చింతపండు కేజీ రూ.99.26ల నుంచి రూ.100 ఉంది. కానీ మీరిచ్చిన లెక్కలు కరెక్టు కాదు. అక్కడ రూ.120 నుంచి రూ.130 ఉంది, కొన్ని చోట్ల రూ.150 ఉంది. మిరపకాయలు రూ.98లు... మీరిచ్చిన రేట్లే ఇవి. మా రేట్లు కావు. నిన్న మీరిచ్చిన సమాధానంలో, సివిల్ సప్లైస్ విషయం చర్చకు వస్తుందని, నిత్యావసర వస్తువుల పైన చర్చ వస్తుందని చెప్పి మీరిచ్చిన లెక్కలే ఇవి. దీని ప్రకారం ఎంత పెరిగిందో చాలా స్పష్టంగా అర్థమవుతోంది. నేను అందుకే అనేక సందర్భాలలో అడిగాను. మీరు ధరలు తగ్గిస్తామన్నారు గానీ ధరలు తగ్గించలేకపోయారు. ఈ రోజు మీరు ధరలు తగ్గించలేక పేదవాళ్ల మీద కోప్పడే పరిస్థితికి వచ్చారు. ఇది మంచిది కాదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. అదేవిధంగా వాళ్లు యఫ్‌డీఐకి అనుమతినిచ్చారు. యఫ్‌డీఐకి అనుమతినివ్వడమంటే వాల్‌మార్ట్, సిస్కోకు తాకట్టుబెడుతున్నారు భారతదేశం మొత్తం వ్యాపారాన్ని. మేము ఆ విషయమే చెప్పాం. ఒకప్పుడు బ్రిటిష్ వాళ్లు వచ్చి మొత్తం దోచుకెళ్లారు. ఈసారి వాల్‌మార్టోనో, సిస్కోనో వస్తే మంచిది కాదని మేమందరమూ అపోజ్ చేశాం. కేంద్ర ప్రభుత్వంలో వారికి సహకరించే పార్టీలు కూడా అపోజ్ చేస్తే కడకు కేంద్ర ప్రభుత్వం తోక జాడించే పరిస్థితికి వచ్చింది. విత్‌డ్రా చేసుకునే పరిస్థితికి వచ్చారు. యఫ్‌డీఐను అనుమతిస్తే ఐదు కోట్ల కిరాణా షాపులు పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వస్తుంది, అంటే 20 కోట్ల జనాభా ఉపాధి లేకుండా దెబ్బతినే పరిస్థితి వస్తుంది. రైతులకు కూడా ఇబ్బంది వస్తుంది. ఆ విషయమే మేము చెప్పాం. దాన్ని ఈ రోజు విత్ డ్రా చేసుకునే పరిస్థితికి వచ్చారు.

(అంతరాయం)

(అధికార పక్ష సభ్యుడినుద్దేశించి) నువ్వు కూడా పెట్టుకోవయ్యా కావాలంటే, ఎవరొద్దన్నారు. నువ్వూ పెట్టుకో. అందుకే వాల్‌మార్ట్‌కు ఇవ్వొద్దని అంటున్నాం. మొత్తం ఒక్కసారి దేశమంతా వాళ్లు షాపులు పెడితే ఏమవుతుందో గుర్తు పెట్టుకోమని చెబుతున్నాం. నువ్వు మాట్లాడినప్పుడు అన్నీ చెప్పు. ముందు ప్రజలను అర్థం చేసుకోనీయండి.

ఒక పక్క ధరలు పెరిగిపోయాయి. ఇంకొక పక్క ట్యాక్సేషన్ బాదుడు, పన్నులు విపరీతంగా వేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకసారి చూస్తే, తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల ఆదాయం పెరిగింది, వీళ్లు చేసిందేమీ లేదు. ఈ రోజు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వచ్చినా, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వచ్చినా లేక అభివృద్ధి జరిగినా, అది తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందే తప్ప వీళ్ల హయాంలో ఏమీ జరగలేదు. అది వాస్తవం. కానీ ఇష్టానుసారంగా ట్యాక్సేషన్ పెంచేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చూస్తే మొత్తం కలిసి 1996-97 నుంచి 2003-04కి 119 శాతం పెరిగింది. 2003-04 నుంచి 2011కి 290 శాతం పెరిగింది. తెలుగుదేశం పార్టీ హయాంలో వంద శాతం ట్యాక్సులు పెరిగితే వీళ్ల హయాంలో 300 శాతం ట్యాక్సులు పెరిగాయి. ఫైనాన్స్ మినిస్టర్ గారు ఇక్కడే ఉన్నారు. ఎక్కడెక్కడ ట్యాక్సులు వేశారో చూపిస్తాం. కమోడిటీపై 306 శాతం పెరిగింది. అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ ఐదో ర్యాంకులో ఉంది. అభివృద్ధిలో మాత్రం 12వ ర్యాంకులో ఉంది. మానవ వనరుల అభివృద్ధిలో పదో ర్యాంకులో ఉంది, అవినీతిలో మాత్రం భారతదేశంలోనే మొదటి ర్యాంకులో ఉంది.

ఆకలిలో కూడా భారతదేశంలోనే మనం మొదటి స్థానంలో ఉన్నాం ఈ ముఖ్యమంత్రి గారు వచ్చిన తర్వాత మొన్ననే రూ.10 వేల కోట్ల ట్యాక్సులు వేశారు. విద్యుత్ ఛార్జీలు వెయ్యి కోట్లు పెంచారు. ఆర్టీసీ రేట్లు రూ.800 కోట్లు పెంచారు. వ్యాట్‌ను నాలుగు శాతం నుంచి ఐదు శాతం చేసి రూ.1200 కోట్లు పెంచారు. లైఫ్ ట్యాక్సు 12 శాతం నుంచి 14.5 శాతానికి పెంచి దాన్ని కూడా రూ.1,200 కోట్లు పెంచారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు వెయ్యి కోట్లు పెంచారు. తాగునీటి ఛార్జీలు రూ.250 కోట్లు పెంచారు. క్లాత్‌పై వ్యాట్ వేశారు. భారతదేశంలో ఎక్కడా కూడా వ్యాట్ వేయలేదు క్లాత్ మీద. ఇక్కడ ఐదు శాతం వేశారు. తమిళనాడులో వేసి తర్వాత విత్‌డ్రా చేసుకున్నారు, వేరే రాష్ట్రాలలో విత్‌డ్రా చేసుకున్నారు. ఈ ప్రభుత్వానికి మాత్రం ట్యాక్సులు కావాలి. వస్తువులపై వ్యాట్ చేసి రూ.600 కోట్లు అదనంగా వసూలు చేసే పరిస్థితికి వచ్చారు. అందరమూ కూడా ఆపోజ్ చేశాం. మేము ఒకటే చెబుతున్నాం, దీని వల్ల వ్యాపారస్తులు దెబ్బతింటారు, పక్క రాష్ట్రాలలో ఈ ట్యాక్స్ లేనందువల్ల **diversion of trade** ఉంటుంది, మీరు ఆలోచించండని కోరితే, ఏమాత్రం ఆలోచించకుండా ఈ ముఖ్యమంత్రి గారు నిర్దాక్షిణ్యంగా ముందుకు పోయే పరిస్థితి ఉంది. ఏ పన్ను వేసినా దాన్ని వ్యాపారస్తులు **bear** చేయరు, ఆ పన్నును అల్టిమేట్‌గా కట్టేది వినియోగదారుడు, పేద ప్రజలు కడతారు. కోటీశ్వరులకు బాధ లేదు. పేద వాళ్లకే ఈ సమస్య. వీటన్నింటి మూలంగా నిత్యావసర వస్తువుల ధరలు ఇంకా పెరుగుతాయే తప్ప మరొకటి కాదు.

అధ్యక్షా, అప్పులు కూడా విపరీతంగా పెంచేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో

2003-04 నాటికి రూ.58 వేల కోట్ల అప్పుంది. అంతకు ముందు చూస్తే, 1994లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే వరకు రూ.18 వేల కోట్లుంది. మొత్తం రూ.42 వేల కోట్ల అప్పులు తీసుకుంటే సంవత్సరానికి రూ.4.5 వేల కోట్ల అప్పు వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.82 వేల కోట్లు తీసుకొస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా సగటున చేస్తున్న అప్పు రూ.12 వేల కోట్లు. ఆరోజు సాలీన రూ.4,500 కోట్లుంటే దాన్ని ఈ రోజు రూ.12,000 కోట్లకు పెంచేశారు. ఈ రోజు మొత్తం ఒక లక్షా నలభై ఒక్క వేల కోట్ల రూపాయల అప్పు అయ్యే పరిస్థితి వచ్చింది. పర్‌కేపిటా ట్యాక్స్‌కు సంబంధించి దేశంలోనే మనం హైయస్ట్, పర్ కేపిటా డెట్‌లో కూడా దేశంలో మనమే హైయస్ట్, దీనికి ఏమి సమాధానం చెబుతారు మీరు? ఒక పక్క ట్యాక్సులు వేశారు, మరొక పక్క అప్పులు తెచ్చారు, ఏదైనా అభివృద్ధి చేశారంటే ఎక్కడా అభివృద్ధి జరగలేదు.

అధ్యక్షా, ఈరోజు ఫీజు రీయింబర్స్‌మెంటు విషయం చూస్తే చాలా బాధాకరంగా ఉంది. రూ.3,600 కోట్లు కావాల్సి ఉంటే ఈరోజు బడ్జెట్‌లో రూ.2,700 కోట్లు పెట్టారు. ఫీజుల రీయింబర్స్‌మెంటు ఇవ్వకుండా వారిని ఇబ్బందిపెట్టడం చాలా దారుణం, వెల్ఫేర్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం లేదు. హాస్టల్స్‌లో సరైన మేనేజ్‌మెంటు లేదు. చాలా వరకు పేద పిల్లలు చదువుకునే దగ్గర ఫీజు రీయింబర్స్‌మెంటు లేకుండా, స్కాలర్‌షిప్‌లు లేకుండా, సరైన హాస్టల్ మేనేజ్‌మెంటు లేకుండా చాలా ఇబ్బందికరమైన పరిస్థితి కల్పిస్తున్నారు, ఇది చాలా బాధాకరంగా ఉంది. ఇదే గాకుండా ఈరోజు రాష్ట్రంలో చేతి వృత్తులు, కుల వృత్తులు, చేనేత కార్మికులు బాగా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. చేనేత కార్మికులకు పని లేదు. రూ.320 కోట్లు పాలసీ పెట్టి ఇస్తామన్నారు, కానీ ఇచ్చింది రూ.110 కోట్లు మాత్రమే. ఈరోజు 50 శాతం మంది ఆ వృత్తిని మానేశారు. చేనేత కార్మికుల పరిస్థితి భయంకరంగా ఉంటుంది, వారికి ఆ పని తప్ప వేరే పని తెలియదు. చాలా ఇబ్బందులున్నాయి. ఈ ప్రభుత్వ విధానాల వల్ల, ప్రపంచీకరణ వల్ల, మీరు వాళ్లను ఆదుకోనందువల్ల వాళ్లు పూర్తిగా దెబ్బతినే పరిస్థితికి వచ్చారు. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంకొక పక్క ఆకలి చావులకు గురవుతున్నారు.

ఇది ఒక భయంకరమైన పరిస్థితి. చేనేత కార్మికులను అదుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. పవర్‌లూమ్స్ కూడా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. తడ నుంచి ఇచ్ఛాపురం వరకు పొల్యూషన్ విపరీతంగా పెరిగిపోయి సముద్రంలో చేపలు లేక మత్స్యకారులు వేటకు పోయే పని లేకుండా ఉంది, ప్రభుత్వం వాళ్లను ఏమాత్రం కన్సిడర్ చేయకుండా వాళ్లను ఇబ్బంది పెట్టే పరిస్థితికి వచ్చింది. గొర్రెల కాపరుల విషయానికి వస్తే- గొర్రెలకు ఇన్సూరెన్స్ లేకుండా, వాళ్లకు అవసరమైన వెటర్నరీ డాక్టర్లను పంపకపోవడంతో గొర్రెలు పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. దీనికి కరువు కూడా యాడ్ అయింది. ప్రభుత్వ విధానాల వల్ల కల్లు గీత కార్మికుల షాపులు మూతపడ్డాయి, కావాలని వారి మీద కక్ష కట్టినట్లు చేశారు. దాని వల్ల కల్లు గీత కార్మికులు దెబ్బతినే పరిస్థితికి వచ్చారు. చేతి వృత్తుల వారికి, కుల వృత్తుల వారికి ఆస్తులు లేవు, భూములు లేవు. వాళ్లు తమ చేతివృత్తుల పైనే ఆధారపడతారు. ప్రపంచీకరణలో వాళ్లకు చాలా ఇబ్బందులు వచ్చాయి. ఈ ఇబ్బందుల వల్ల వాళ్లు అదనంగా దెబ్బతిన్నారు. నిన్న మీరు ఒక ఆన్సర్ ఇచ్చారు.

గడచిన నాలుగు సంవత్సరాలలో ఫెడరేషన్లకు ఇచ్చిన నిధుల లెక్క చెప్పారు. ఉప్పర కమ్యూనిటీకి రూ. 6.25 లక్షలు, వాల్మీకి బోయ సహకార సమాఖ్యకు రూ. 6.25 లక్షలు, కృష్ణ బలిజ సహకార సమాఖ్యకు రూ. 6.25 లక్షలు, భట్రాజుల సహకార సమాఖ్యకు రూ. 6.25 లక్షలు– మొత్తం కలిపి నాలుగు సంవత్సరాలలో ఖర్చు చేసింది రూ. 13.22 కోట్లు మాత్రమే.

అంటే ఏమి చెప్పాలి అధ్యక్షా? ఈ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల పైన కక్ష కట్టి వారిని అణగ దొక్కుతున్నారు. వారికి న్యాయం చేసే పరిస్థితి లేదు. రాజీవ్ గాంధీ పేరుతో వాళ్లందరికీ అర్బన్ ఏరియాలలో రాజీవ్ యోజన కార్యక్రమం కింద ఉపాధి కల్పిస్తామని చెప్పారు. రూ. 1200 కోట్లు అని చెప్పి రూ. 20 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. ఇవన్నీ చూస్తే చాలా బాధ వేస్తుంది. చేతి వృత్తుల వారు, కులవృత్తుల వారు చాలా నష్టపోయారు. వారు చాలా ఇబ్బందులలో ఉన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగపరంగా ఖర్చు పెట్టాలి. ఫైనాన్స్ కార్పొరేషన్లో డబ్బులు లేవని, వారి పిల్లలకు రెస్ట్రిక్షన్ పెట్టారు. ఎస్సీల స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ దెబ్బతీశారు. వాటిని వేరే పనులకు డైవర్ట్ చేశారు. ఆ విధంగా వారిని దెబ్బ తీశారు. అదేవిధంగా మైనారిటీస్‌కు సంబంధించి ఎడ్యుకేషన్‌లో వెనుకపడ్డారు. వారు ఆర్థికంగా కూడా చాలా వెనుకపడ్డారు. వారికి రిజర్వేషన్స్ పెట్టమని గట్టిగా చెబితే, అందరం చర్చిద్దామంటే కాదని, రిజర్వేషన్స్ పెడతామని, కోర్టులో డిస్ప్యూట్ పెట్టారు తప్ప మీరు ఒరగపెట్టింది ఏమీ లేదు. సచార్ కమిటీ కూడా అమలు కాలేదు. మైనారిటీల పరిస్థితి చాలా భయంకరంగా ఉంది.

మహిళలకు బ్యాంకు పెట్టామని, వారికి రివాల్వింగ్ ఫండ్ ఇచ్చామని అంటున్నారు. డ్వాక్రా సంఘాలు, పొదుపు ఉద్యమం చేపట్టింది తెలుగుదేశం పార్టీ. 33 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చి ఒక్క పైసా ధర పెంచకుండా 9 సంవత్సరాలు గ్యాస్ ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. రూ. 100లు కన్సెషన్ ఇస్తామన్నారు, ఎక్కడ ఇచ్చారు? మీరు గ్యాస్ ధరలు నాలుగైదు సార్లు పెంచారు. గ్యాస్ సరఫరా ఉందా? కొత్త గ్యాస్ సిలిండర్లు ఇచ్చారా? ఎక్కడా కొత్త గ్యాస్ కనెక్షన్లు ఇచ్చే పరిస్థితిలో లేరు. ఆనాటి ముఖ్యమంత్రి పొదుపు ఉద్యమం గురించి మాట్లాడుతూ మహిళలందరినీ లక్షాధికారులను చేస్తామన్నాడు, కానీ బిక్షాధికారులను చేశాడు. వారంతా అప్పుల పాలయ్యారు. వారంతా చాలా అవస్థలు పడే పరిస్థితి వచ్చింది. మైక్రో ఫైనాన్స్ కేంద్రంలో 50 నుంచి 60 శాతం వరకు ఇంట్రెస్టు రేటు. మేము దానికి వ్యతిరేకంగా పోరాడాము, కట్టవద్దని పిలిపిచ్చాము. వారంతా అఘాయిత్యాలు చేసుకునే పరిస్థితి వచ్చింది. మైక్రో ఫైనాన్స్ కంపెనీలు దివాలా తీసే పరిస్థితి వచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు, పేదలకు అండగా నిలబడింది.

ఈ ముఖ్యమంత్రిగారు ఇంట్రస్ట్ ఫ్రీ అని కొత్త మాట చెబుతున్నారు. పాత బకాయిలు కట్టండి. రూ. 2 వేల కోట్లు పాత బకాయిలున్నాయి. మీరు పెట్టే సిస్టమ్ చూస్తే, మీరు అప్పు తీసుకున్న తరువాత మామూలు బ్యాంకు వడ్డీ కట్టాలి. తరువాత నాలుగైదు సంవత్సరాలకు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నారు, కొన్ని సార్లు ఇవ్వడం లేదు. రైతులకు, మహిళలకు అదే జరిగింది. మీరు ఇమ్మన్నా బ్యాంకులు ఇచ్చే పరిస్థితి లేదు. వారిని మోసం చేయడానికి తప్ప ఇంకొకటి కాదు. ఏడున్నర సంవత్సరాలలో ఒక్కరికి ఇంటి జాగా ఇచ్చారా అని అడుగుతున్నాను. మీ లెక్కలు చూపించండి. ఇంటి జాగాలు ఇవ్వలేదు.

హౌసింగ్‌కు సంబంధించి ఎవరికి కావాలంటే వారికి ఇస్తాము, శాచురేషన్ పాయింటుకు తీసుకువస్తామని ఆ రోజు చెప్పారు. ఏమి చేశారు? ఈ కాంగ్రెసు నాయకులు ఒక్కొక్కరు దొంగ బిల్లులు వేసుకొని పది మంది పేరుతో డబ్బులు డ్రా చేశారు తప్ప పేదవారికి ఇళ్లు కట్టలేదు. వాలంటరీ డిస్‌క్లోజర్స్ వచ్చాయి. పెద్దయెత్తున అవినీతి జరిగింది. ఈ విషయం నిరూపించడానికి ఏ గ్రామానికి అయినా పోదామని సవాలు చేస్తున్నాను. ఇంతకు ముందు ఉన్న ఇళ్లు అపోజిషన్ ఎమ్.ఎల్.ఎ.లకు ఇవ్వరు. రెండు వేల ఇళ్లు మీ మంత్రులు శాంక్షన్ చేస్తారా? ఇదెక్కడి న్యాయం? తెలుగుదేశం పార్టీ హయాంలో మీకు కూడా ఇచ్చాము. అది కూడా గుర్తు పెట్టుకోవాలి. ఇటువంటివి చాలా జరుగుతున్నాయి. దీనిని మేము గుర్తిస్తున్నాము. మైక్రో ఫైనాన్స్ భూతం ఎంతో మందిని మింగేసింది. ఉసురు తీసిన సూక్ష్మ రుణాలు. ముహిళల పేరిట కోట్లు – కొత్తగూడెంలో మోసాలు. ఇవన్నీ చూస్తే అసలు ప్రభుత్వం ఉందా అనే అనుమానం వస్తుంది.

నిన్న, మొన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఏమి ఇస్తున్నారు? ఏడున్నర సంవత్సరాలుగా ఒక్క రిక్రూట్‌మెంట్ కూడా చేయలేదు. డీఎస్‌సీ పెట్టలేదు. అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో ఖాళీలున్నాయి. ఆ ఖాళీల పోస్టులు ఫిలప్ చేస్తామంటున్నారు. కాని కొత్తగా ఇచ్చే ఉద్యోగాలు ఏమీ లేవు. 15 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇంతకు ముందు ఇదే మాదిరిగా చెప్పారు.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

వారికి మైకు ఇవ్వండి అధ్యక్షా. అసెంబ్లీ సమావేశాలను రేపు, ఎల్లుండి ఎక్స్‌టెండ్ చేయండి. వాళ్లందరినీ మాట్లాడమనండి. నాకు రిప్లై తరువాత మాట్లాడే రైట్ ఉంది. అందులో వాళ్లు మాట్లాడిన వాటికి సమాధానం ఇస్తాను. పెద్ద యెత్తున గవర్నమెంట్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు, డబ్బులు తీసుకోవడం ఇష్టానుసారంగా పోస్టులు అమ్ముకోవడం జరుగుతుంది. 9 సంవత్సరాలు టీచర్ పోస్టులకు సంబంధించి ఒక్క పైసా తీసుకోకుండా భర్తీ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది. నేను చెప్పడం కాదు. ఇచ్చిన వాళ్లు, తీసుకున్న వాళ్లు చెబుతున్నారు. పెద్ద గందరగోళంగా ఉంది. నేను చెప్పడం కాదు.

అధ్యక్షా, పేపర్‌లో ఏదైనా వస్తే, అది కరెక్ట్ కాకపోతే దానిని కండెమ్ చేసుకునే అవకాశం మీకు ఉంది, నెంబర్ వన్. ఏ వ్యక్తి అయితే అన్నారో ఆయన కండెమ్ చేయాలి. ఆ వ్యక్తి కండెమ్ చేయకపోతే ఇది వాస్తమమని ఎస్టాబ్లిష్ అవుతుంది. ఎవరి మీద అయితే అవినీతి ఆరోపణలున్నాయో ఆయన్నే ఛైర్మన్‌గా పెట్టి వేల కోట్ల రూపాయలు ట్రైనింగ్‌కి ఇస్తున్నారు. ఇది ఏ విధంగా ఉందంటే ఒక బట్టల షాపు పెట్టి, బట్టల షాపులో ఎవరికైనా ఉద్యోగం కావాలా మేము పంపిస్తాము అన్నట్లుగా ఉంది. ఆఫీసర్లు చిన్న చిన్న షాపులకు వెళ్లి మీకు ఉద్యోగులు కావాలా మేము పంపిస్తామని చెబుతున్నారు. వాళ్లు పెట్టుకుంటారేమో మీరు ప్రాక్టికల్‌గా ఆలోచించండి. బట్టల షాపులకి, బ్రాందీ షాపులకి, కిరాణా షాపులకు కూడా పంపించే పరిస్థితి ఉంది. ఎవరూ పెట్టుకోరు. వీళ్లు వాళ్లకి ట్రైనింగ్ ఇస్తారంట, బజారులో ఏ విధంగా ఉందంటే ప్రభుత్వం అనేది జోక్ కింద తయారయ్యింది. అందుకే అవిశ్వాస తీర్మానం.

అధ్యక్షా, ఎస్.ఐ పోస్టులకు, మూడు సంవత్సరాల కంటే ముందు అప్లికేషన్స్ కాల్ ఫర్ చేశారు. 25-26 సంవత్సరాలకే ఎలిజిబిలిటీ అంటున్నారు. వాళ్లు నష్టపోతున్నారు. వయోపరిమితిని ఇరవై ఎనిమిది సంవత్సరాలు చేయండి. ఎస్.సి; ఎస్.టి.లకు ఇంకా పెంచండి, అవసరమైతే అప్లికేషన్ డేట్‌ను పరిగణనలోకి తీసుకోండి. కొంతవరకూ న్యాయం జరుగుతుంది. ఎస్.ఐ. పోస్టులకు వారు అనుసరించిన విధానం కరెక్ట్ కాదు. మూడు సంవత్సరాలకు ముందు అప్లికేషన్స్ కాల్ ఫర్ చేశారు. అది కన్సిడరేషన్‌లోకి తీసుకోకుండా, ఈరోజు 25 సంవత్సరాల వయసు అంటున్నారు. ఆ డేట్ తీసుకోవాలి. మీ ప్రవర్తన మంచిది కాదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. మీరు అంత ఈజీగా తప్పించుకోలేరు. లా అండ్ ఆర్డర్ అధ్వాన్నంగా తయారయ్యింది. పరిటాల రవి గారి గురించి ఇదే హౌస్‌లో ఆరోజు స్పీకర్ గారిని రిక్వెస్ట్ చేశాము. ముఖ్యమంత్రి గారిని, గవర్నర్ గారిని, ప్రైమ్ మినిస్టర్ గారిని, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాని కూడా అడిగాను. చాలా దారుణంగా ఆయన్ని చంపించారు. ఇది ప్రభుత్వ హత్య, దానికి సంబంధించి మిగిలిన అందరినీ ఒకరినొకరు చంపుకుంటూ వచ్చారు. కడప జిల్లాకు చెందిన భానుకిరణ్ ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థితి ఉంది. ఎంత అసమర్థంగా ఈ ప్రభుత్వం ఉందో అర్థం చేసుకోవాలి. ఆడపిల్లలపైన యాసిడ్ దాడులు, హోంమినిస్టర్ గారి పైన ఆరోపణలున్నాయి. ఎంత దారుణం అధ్యక్షా, హోం మినిస్టర్ గారు అసాంఘిక శక్తులతో ఎక్కడికక్కడ పనులు చేయిస్తున్నారని ఆరోపణలు వచ్చిన పరిస్థితులున్నాయి. అలాంటి పరిస్థితులలో లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేయలేరు అధ్యక్షా.

లా అండ్ ఆర్డర్ అధ్వాన్నంగా తయారయ్యింది. పరిటాల రవి గారి గురించి ఇదే హౌస్‌లో ఆరోజు స్పీకర్ గారిని రిక్వెస్ట్ చేశాము. ముఖ్యమంత్రి గారిని, గవర్నర్ గారిని, ప్రైమ్ మినిస్టర్ గారిని, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాని కూడా అడిగాను.

అధ్యక్షా, భానుకిరణ్ విషయంలో చాలా స్పష్టంగా ఆరోపణలు వచ్చాయి. లా అండ్ ఆర్డర్ గురించి ఏవైతే ఆరోపణలు వచ్చాయో, నేను అన్ని డీటెయిల్స్ మళ్లీ అనలైజ్ చేసి సి.యం. గారికి పంపిస్తాను, ఎంక్వైరీ చేయండి. ఆరోజు ఓబులాపురం మైనింగ్ విషయంలో ఈ మంత్రి గారు కూడా సంతకం పెట్టారు కదా. సెక్రటరీ ఒకరికే బాధ్యతా అధ్యక్షా? మంత్రికి బాధ్యత ఉండదా అధ్యక్షా? అడ్డదారుల్లో అధికారంలోకి రావాలని మాకు లేదు. రైట్ రాయల్‌గా వస్తాం. మీ మాదిరిగా నామినేటెడ్‌గా కాదు. ఎవరి దయాదాక్షిణ్యాల మీదనో రాలేదు. ప్రజల దయాదాక్షిణ్యాల పైన వస్తాం తప్ప, ఎవరో హైకమాండ్ పైననో ఢిల్లీ దయాదాక్షిణ్యాల పైననో మేము వచ్చే సమస్యే లేదు. అది గుర్తు పెట్టుకోండి మీరు.

(అంతరాయం)

మీరు మాట్లాడతారా.. ఈయనకొక జాక్‌పాట్ వచ్చింది. ఒక జాక్‌పాట్ అధ్యక్షా.. ఎవరికీ తెలియదు. ఇక్కడ ఉండే ఎమ్మెల్యేలు ఆయన్ను ఎన్నుకోలేదు. నన్ను ప్రజలు ఎన్నుకుంటారు. ఆ సమయం వస్తే, రైట్ రాయల్‌గా ప్రజల ద్వారా వస్తాను తప్ప, దొడ్డి దారిన రానని మరోసారి తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

అలాగే, స్థానిక సంస్థల ఎన్నికలు అధ్యక్షా. రాజ్యాంగానికి సవరణ తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ గారు. 73, 74 రాజ్యాంగ సవరణలను తీసుకువచ్చారు. లోకల్ బాడీస్‌కి ఎన్నికలను ఎందుకు జరపడం లేదు? మామూలుగా, ఎన్నికలు పెట్టకపోతే, మీకు ఫండ్స్ రావు. ఫండ్స్ పోయినా పర్వాలేదు. మునిసిపాలిటీలకు, కార్పొరేషన్లకు, పంచాయతీలకు ఎన్నికలు జరపరు. మీకు ఎన్నికలంటే భయం. ఎన్నికలు పెడితే మరలా మీరు గెలవలేరు. కాబట్టి, ఎన్నికలను పోస్ట్‌పోన్ చేసుకుంటూ పోయారు.

ఈరోజు ఏమైయింది అధ్యక్షా. గ్రామీణ ప్రాంతాలలో నాయకత్వం పోయింది. ఒకప్పుడు ప్రజలకు ఏదైనా సమస్యలుంటే సర్పంచ్ దగ్గరకో, ఎంపీటీసీ దగ్గరకో లేక జిల్లా పరిషత్‌కో, కౌన్సిలర్ దగ్గరకో పోయేవారు. ఇప్పుడు ఎవ్వరూ లేకుండా, ఏవిధంగా వారి సమస్యలను పరిష్కరించుకోవాలో అర్థంకాని పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల యొక్క రాజ్యంలో నడిపే పరిస్థితికి వచ్చింది. దీనిని కూడా మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది మంచి పద్ధతి కాదు. స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టాలి. స్థానిక నాయకత్వం రావాలి. వారు ప్రజా సమస్యలను పరిష్కరించాలి. ఈ విధంగా చేయడం కరెక్టు కాదు. ఇప్పుడు మాట్లాడుతూ నాలుగంచెల విధానం ఉండాలా? మూడంచెల విధానం ఉండాలా? ఇప్పుడు చర్చిస్తానని మాట్లాడే పరిస్థితికి వచ్చారు. మేము ఆ రోజే చెప్పాము. ఇక్కడ అపోజిషన్‌లో మీరుండి అప్పుడు మాటలన్నీ చెప్పి, ఢిల్లీకి వెళ్లి కాలయాపనలు చేసి, వీలుకాదని చెప్పించిన పార్టీ, కాంగ్రెస్ పార్టీ. అలాంటి వారు, ఇప్పుడు ఇవన్నీ ఆలోచిస్తూ, ఎన్నికలను పోస్ట్‌పోన్ చేయడానికి కాలయాపన తప్ప, మరొకటి కాదు. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి.

ఈ రాష్ట్రంలో ఏమి జరిగిందో ఒక్కసారి మీరు ఆలోచించండి అధ్యక్షా. మొత్తం జలయజ్ఞాన్ని ప్రారంభించారు. మేము ఆ రోజే చెప్పాము. తప్పు చేస్తున్నారు. జలయజ్ఞానికి మేము వ్యతిరేకం కాదు. ధనయజ్ఞం చేయొద్దండీ.. ఇది మంచిది కాదు. రాష్ట్ర ప్రజల ధనాన్ని దుర్వినియోగం చెయ్యొద్దని పదే పదే ఈ హౌస్‌లో చెప్పాము. మా మాట వినకుండా పోయారు. ఈ రోజు రూ.70 వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఈరోజు వాళ్లు ప్రారంభించిన జలయజ్ఞం రాష్ట్రానికి ఒక గుది బండగా తయారయ్యింది. ప్రాజెక్టులు పూర్తి కావడం లేదు. నీళ్లు వచ్చే అవకాశం లేదు. వీళ్లకు మాత్రం డబ్బులు ముట్టాయి. మొత్తం రాష్ట్రాన్ని ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు భ్రష్టు పట్టించే పరిస్థితికి వచ్చారు తప్ప, ఇంకొకటి కాదు. అంతేకాదు మీరొకసారి చూడండి అధ్యక్షా. హైదరాబాద్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో ఉన్న భూములు, ఆ భూములను ఇష్టానుసారంగా ఇస్తారా! ఒకటి కాదు రెండు కాదు.

(అంతరాయం)

ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనే 2004 నుంచి కంటిన్యూ అవుతున్నది. 2009 ఎన్నికల్లో గెలిచారు కావున ఆ పార్టీ పాలనే కంటిన్యూ అవుతోంది. అప్పుడు రాజశేఖరరెడ్డి గారు, తరవాత రోశయ్య గారు, ఆ తరవాత కిరణ్‌కుమార్‌రెడ్డి గారు ముగ్గురు వచ్చారు. ఎలాంటి పరిస్థితుల్లో

ఈ రాష్ట్రం ఈ స్థితికి దిగజారిందో చెప్పాల్సిన బాధ్యత నాకుంది కాబట్టి చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో జరిగిన అవినీతి గురించి గతంలో ఇదే సభలో ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. గతంలో అవిశ్వాస తీర్మానం పెట్టినపుడు కూడా నేను చెప్పాను. ఆ విషయాలే ఈ రోజు ఎస్టాబ్లిష్ అవుతున్నాయి. ఇది యథార్థం. అప్పుడు అవిశ్వాస తీర్మానం పెట్టినపుడు రోశయ్య గారు ఆర్థిక మంత్రిగా ఉన్నారు. రోశయ్య గారు అవినీతి లేదని చెప్పారు. రోశయ్య గారూ, ఈ అవినీతిని కంట్రోల్ చేసుకోండి, డెఫిసిట్ బడ్జెట్ ఉండదు, సర్‌ప్లస్ ఉంటుంది అని చెప్పాను. ఆవిధంగా మిగులు నిధులను సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెట్టండని కూడా చెప్పాను. ఈ రోజు ఈ సభలో కూడా అదే చెబుతున్నాను.

ఓబులాపురం గనుల గురించి ఈ సభలో ఎన్నిసార్లు చర్చ జరిగింది? 15 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆ రోజు మేం చెబితే, ఈ రోజు అదే ఎస్టాబ్లిష్ చేసే పరిస్థితికి కూడా వచ్చారు. ఇపుడు ఒక్కొక్కరిగా అందరినీ అరెస్ట్ చేస్తున్నారు. ఆ విషయమే అప్పుడు మేం చెప్పాం. ఆ రోజు ఓబులాపురం గనులను క్యాప్టివ్ మైనింగ్ విషయమై ఈ సభలో ఎన్ని గంటలు చర్చించాం? మంత్రి గారు ఇపుడు చెబుతున్నారు. ఆ రోజు జరిగిన విషయం మీకు తెలియదు. క్యాప్టివ్ మైన్ కోసం తీసుకొని, పోటీదారులను అందరినీ తప్పించి ఫైనల్‌గా ఫైల్ తెప్పించుకొని క్యాప్టివ్ మైనింగ్ పేరుతో పోటీదారుల దరఖాస్తులను తోసివేశారు. మైనింగ్‌కు తీసుకున్న వారు కావాలంటే ఎగుమతి చేసుకోవచ్చని చెప్పారు. మైన్స్ ఇచ్చిందేమో ఉక్కు కర్మాగారం కోసం, కాంపిటీటర్స్‌ను అవాయిడ్ చేయడంకోసం స్టీల్ ఫ్యాక్టరీ పేరుతో ఇచ్చారు. ఉక్కు కర్మాగారానికి ముడి ఖనిజం కోసం ఉపయోగించుకోవాలన్నారు కానీ అల్టిమేట్‌గా తీసుకుంటే మొత్తం ఇక్కడే కాకుండా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో అక్రమంగా వెలికితీసిన ఖనిజం విలువను ప్రస్తుతం సీబీఐ రూ.5,100 కోట్లుగా కోర్టుకు తెలియపరచింది. కానీ వాస్తవంగా 15 వేల కోట్ల రూపాయలని అంటున్నారు. ఓబులాపురంలో వచ్చిన మొత్తాన్ని కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో ఖర్చు పెట్టి ఉంటే కరువు తీరి ఉండేది. ఈ విషయం ఎందుకు ఆలోచించరు?

బాక్సైట్ గనులను ఎవరు అప్పగించారు? బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ గురించి మేం పోరాడాం. అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారి పదవి పోవడానికి ప్రధాన కారణం గ్రానైట్ భూముల కేటాయింపు, మెడికల్ కళాశాలల మంజూరు. అలాంటిది ప్రొహిబిటరీ బుక్‌లో పెట్టి గ్లోబల్ టెండర్లు పిలిచి క్యూబిక్ మీటరుకు రూ.44,400లకు అవార్డ్ చేస్తే మీరు అధికారంలోకి వచ్చిన తరవాత మీకు అడ్డం లేదని అందులో పది శాతం అనగా రూ.4,400లకు ఏవిధంగా ఇచ్చారు? ఎవరి డబ్బులు ఇవి? ఇది దోపిడీ కాదా? మీరు మా మీద మాట్లాడతారా? మేం ఈ రాష్ట్రంలో ఆస్తులు కాపాడితే మీరు అధికారంలోకి వచ్చిన తరవాత మీ ఇష్టానుసారం దోపిడీ చేశారు. హైదరాబాద్ నగరం చుట్టుపక్కల కోకాపేట, పుప్పాలగూడలోని భూములను ఇష్టానుసారంగా పంపిణీ చేశారు. బ్రహ్మణి ఇన్ఫోటెక్ తదితర సంస్థలకు వందలు, వేల ఎకరాలు ఇచ్చారు. మీ ఇష్టం వచ్చినట్లు ఎలా ఇస్తారు? ఈ రోజు ఏ ప్రాంతంలో ఉండే భూమిని ఆ ప్రాంతం అవసరాలకు, అభివృద్ధికి వినియోగించకుండా మీ ఇష్టానుసారం ఎవరికంటే వారికి ఇచ్చి మీరు

చేసిన నిర్వాకం ఏమిటి? ఒక పక్కన ఆస్తులు ఇచ్చి, వారి దగ్గర నుంచి మీరు డబ్బులు పొందారు. మీరు భూములు ఇచ్చిన వారు మీ సంస్థలోని పది రూపాయల విలువైన ఒక్కో షేరును 350 రూపాయలు, 1,200 రూపాయలు లెక్కన కొని మీ సంస్థలో పెట్టుబడులు పెట్టాలి. మూడవది భాగస్వామ్యం ఇవ్వడం, ఈ విధంగా ఇష్టానుసారంగా అనేక విషయాలలో అక్రమాలకు పాల్పడ్డారు.

మీ హయాంలో 113 సెజ్‌లు పెట్టారు. ఆ సెజ్‌లను బినామీ పేర్లతో పెట్టారు. ఆ సెజ్‌లలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగించారు. ఆ విధంగా వచ్చిన డబ్బుతో జమీందారులు, నయా జమీందారులు అయ్యారు. పేద వారి పొట్ట కొట్టి నయా జమీందారులకు 15,000 ఎకరాల నుంచి 20,000 ఎకరాలు ఇచ్చారంటే మిమ్మల్ని ఏమనాలి? రాహుల్ గాంధీ గారు కొత్తగా ఉత్తరప్రదేశ్ వెళ్లి అక్కడ భూసేకరణ మీద పోరాడారు, అందుకు వారిని అభినందిస్తున్నాను. భూసేకరణ గురించి కొత్త బిల్లు తెస్తామన్నారు. వారికి ఈ రాష్ట్రంలో జరుగుతున్న భూకేటాయింపులు, భూసేకరణ తెలియదా అని అడుగుతున్నాను. అదే మాదిరిగా మేం అధికారంలో ఉన్నప్పుడు 65 మెగా ప్రాజెక్టులు మంజూరు చేశామని వాటి మీద మీరు రివ్యూ చేశారు, వాటిలో 62 మీరు క్లియర్ చేశారు. వాటిలో ఎమ్మార్, రహేజా, కాకినాడ పోర్టులన్నింటికీ ఫర్దర్‌గా ఇన్సెంటివ్స్ ఎందుకు ఇచ్చారు? మా మీద ఆరోపణలు చేశారు. తరువాత మీరే అదనపు రాయితీలు మీ ఇష్టానుసారంగా ఇచ్చారు. ఆ విధంగా చేసిన మీకు మా గురించి మాట్లాడే అర్హత ఉందా అని అడుగుతున్నాను. అక్రమాలన్నీ మీరే చేశారు.

ఆరోజు మేం పెట్టిన ప్రాజెక్టులు ఈ రోజు ఉన్నాయి. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, హైటెక్ సిటీ, ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ ఎవరి హయాంలో వచ్చాయి, మా హయాంలో వచ్చాయని మీరు గుర్తు పెట్టుకోండి. (పుస్తకం చూపిస్తూ) "రాజా ఆఫ్ కరప్షన్ – డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి" అనే పుస్తకం ముద్రించి ఢిల్లీలో కూడా ఇచ్చాం. కేంద్ర ఆర్థిక మంత్రికి ఇచ్చాం. దానిలో సాక్ష్యాలు అన్నీ పెట్టాం. నేను అసెంబ్లీలో కూడా పెద్దఎత్తున పోరాడాను. అప్పుడు అవిశ్వాస తీర్మానం పెట్టాం. "మైనింగ్ మాఫియా, త్రెట్ టు డెమోక్రసీ" అనే పుస్తకాన్ని కూడా ముద్రించి దేశమంతా కూడా సర్క్యులేట్ చేశాం. "ఫైట్ ఎగనెస్ట్ కరప్షన్ ఎ లాంగ్ బ్యాటిల్" అనే పుస్తకంలో అన్ని రాజకీయ పార్టీలు కలిసి పోరాడాం. అపుడు మేం చెప్పినవే ఈ రోజు యథార్థం అయిందనే విషయం గుర్తు పెట్టుకోండి. ఆ రోజు ఏవైతే చెప్పామో అవన్నీ వాస్తవాలు అవుతున్నాయనే విషయం గుర్తు పెట్టుకోవాలి.

గతంలో విజిలెన్స్ కమిషనర్‌గా పనిచేసిన వారు రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చారు. ఇరిగేషన్ శాఖలో అవినీతిపై సమాల్ వ్యాఖ్యలు, ఆయన రిపోర్టులో ఏముందంటే, ఈ శాఖకు బడ్జెట్ గణనీయంగా పెరిగింది. దానిని ఖర్చు చేయడానికి తీవ్రమైన ఒత్తిడులు వస్తున్నాయి. నాణ్యత ఏమాత్రం పట్టించుకోవడం లేదు. సమర్థులైనవారు లేకపోవడం, అసమర్థ, అవినీతి అధికారులు పెరిగిపోవడంతో దుర్వినియోగం హెచ్చింపు అయింది. ధనయజ్ఞం జెట్ స్పీడ్‌లో సాగుతుంది. దీనితో సహా అన్ని ఇంజనీరింగ్ విభాగాలలో ప్రస్తుతం నాణ్యతా నియంత్రణ వ్యవస్థ పూర్తిగా కూలిపోయింది. ప్రత్యామ్నాయం ఒక భ్రమ. అందరూ కాంట్రాక్టర్లుగా మారిపోయారు.

ముఖ్యమంత్రి పేషీలో నీటిపారుదల వ్యవహారాలు చూసే కార్యదర్శి భాను ప్రకాశిస్తున్నారు. రాష్ట్రంలోని మిగిలిన శాఖలన్నింటిలోనూ నీటిపారుదల శాఖ ఆదర్శంగా మిగిలిపోయింది. సి.ఎం. పేషీలో అధికారులు అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. సి.ఎం. ముఖ్య కార్యదర్శి జన్నత్ హుస్సేన్ వియ్యంకుడు గిరిజన సంక్షేమశాఖ విభాగంలో సీఈగా పని చేస్తున్నారు. ఆయనపై వచ్చిన ఆరోపణలన్నీ చెప్పారు. అధికార దుర్వినియోగం, అక్రమాస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలు, క్రిమినల్ కేసులున్న అధికారులు ముఖ్యమంత్రి, మంత్రుల పేషీలలో పైరవీలు చేసుకుంటూ శిక్షలు పడకుండా తప్పించుకోవడమే కాకుండా పదోన్నతులు పొందుతున్నారు

నీటిపారుదల, రవాణా, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, పురపాలక, సాంఘిక సంక్షేమ, వైద్య, ఆరోగ్య, పశుసంవర్ధక శాఖలు తమ సిబ్బందిపై పూర్తిగా పట్టుకోల్పోయాయని సమాల్ నిశితంగా విమర్శించారు. ఈ శాఖలకు బడ్జెట్ పెరిగింది. దానిని ఖర్చు చేయడానికి తీవ్రమైన ఒత్తిడులు వస్తున్నాయి, నాణ్యతను ఏమాత్రం పట్టించుకోవడం లేదు, సమర్థులైన అధికారులు లేకపోవడం వలన అసమర్థ, అవినీతి అధికారులు పెరిగిపోవడంతో దుర్వినియోగం హెచ్చుమీరిపోయింది. ఆదాయాన్ని సముపార్జించే వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, గనుల శాఖలలోని ముఖ్య విభాగాలలో అవినీతి చేరిపోయింది. అంటే, ఇవన్నీ చెబుతూ రాష్ట్రంలోని శాఖలన్నింటిలోకి నీటి పారుదల శాఖ ఆదర్శంగా నిలిచింది. రోడ్లు, భవనాల శాఖదీ అదే పరిస్థితి, అసమర్థ, అవినీతి అధికారుల వల్ల ఖజానా గుల్ల అవుతోంది. ప్రజాధనం ప్రైవేట్ వ్యక్తుల జేబుల్లోకి వెళుతోంది. గనుల శాఖలోని వ్యవహారాలను వర్ణించడానికి మాటలు చాలవు. ఆ శాఖలోని డిప్యూటీ డైరెక్టర్ స్థాయి అధికారిని డైరెక్టర్‌గా నియమించారు. ఆ శాఖకు అన్నీ తానై వ్యవహరిస్తున్నారని మీరు నియమించిన విజిలెన్స్ కమిషనరే రిపోర్టు ఇచ్చారు.

ఎప్పుడైనా ఆలోచించారా, ఎందుకు ఆలోచించ లేదు? ఆ విషయాలే కదా ఈ రోజు వస్తున్నాయి. మెట్రో ప్రాజెక్టు గురించి చెప్పాలి. ఇవన్నీ రిలవెంట్ విషయాలే. ఎందుకంటే రాష్ట్రం ఏవిధంగా దెబ్బతిన్నదో నేను చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. హైదరాబాద్ మెట్రోకు ఒక చరిత్ర ఉంది. ఎన్‌డీఏ ప్రభుత్వ హయాంలో బెంగళూరు వరకే మెట్రో ప్రాజెక్టు ఇస్తామంటే కాదు హైదరాబాద్‌ను కూడా ఇన్‌క్లూడ్ చేయాలని నేను గట్టిగా పట్టుబట్టాను. దాని తరువాత అహ్మదాబాద్, హైదరాబాద్ రెండూ ఇన్‌క్లూడ్ చేశారు, ఢిల్లీ మెట్రో ప్రాజెక్టును శ్రీధరన్ పూర్తి చేశారు. **Sridharan is one of the best consultants in India.** ఆయన ఢిల్లీ మెట్రో ప్రాజెక్టును పూర్తి చేసిన తరువాత ఆయన్ని కన్సల్టెంట్‌గా పెట్టుకుని మొత్తం వైబ్రంట్ రిపోర్టును, ప్రాజెక్టు రిపోర్టును తయారు చేయించాం. వీళ్లు (కాంగ్రెస్ పార్టీ) అధికారంలోకి వచ్చారు. మొత్తం మార్చేశారు. భారీ కుంభకోణం జరిగింది. హైదరాబాద్ మెట్రో పనులపై శ్రీధరన్ అనుమానం వ్యక్తం చేశారు. ప్రణాళికా సంఘానికి లేఖ రాశారు. మొత్తం గుత్తేదారుకే లాభం..... చివరకు ఏ పరిస్థితికి వచ్చారంటే దేశం కోసం పాటుపడే వ్యక్తి మీద కావాలని మాకు అడ్డం పడుతున్నాడని ఆయన పైన పరువు నష్టం దావా వేస్తామని బెదిరించే పరిస్థితికి వచ్చారు. ఆయన ఏమి చెప్పారంటే, ఎక్కడా ప్రపంచంలో మెట్రో ప్రాజెక్టు వల్ల లాభాలు రావడం లేదు. కేంద్ర, రాష్ట్ర

ప్రభుత్వాలు సబ్సిడీ ఇవ్వాలని ఆయన చెబితే, కాదు, కాదు హైదరాబాద్‌లో ఉండే భూమి అంతా వాళ్లకు అప్పజెబితే వాళ్లే తిరిగి పది కోట్ల రూపాయలో, ఇరవై కోట్ల రూపాయలో ఇస్తారని మీరు లాలూచీ పడి ఆ రోజు ముందుకు పోయారు. దాని పర్యవసానం ఆ మెట్రో పోయింది, ఇప్పుడు మరలా కొత్తగా టెండర్లు పిలిచారు.

కర్ణాటకలో, హైదరాబాద్‌లో ఒకేసారి మెట్రో ప్రాజెక్టు శాంక్షన్ చేస్తే కర్ణాటకలో ప్రాజెక్టు మొత్తం పూర్తై నిన్నో, మొన్నో ప్రారంభించారు. ఆ రోజు శ్రీధరన్ వెళ్లిపోయారు. చివరకు కర్ణాటకలో రైలు కదిలింది. మన రైలు మాత్రం కదిలే పరిస్థితి లేదు. అది మీరు చేసినటువంటి అవినీతి తప్ప మరొకటి కాదు. దీనికి సమాధానం ఎవరికి చెబుతారు? అదే మెట్రో హైదరాబాద్‌కు ఇప్పటికి వచ్చి ఉంటే పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్‌కు ఇంత సమస్య ఉండేదా అని మిమ్ముల్ని అడుగుతున్నాను. మీ అవినీతి ఏవిధంగా పెరిగిపోయిందో ఇది కూడా ఒక ఉదాహరణ అని నేను మీకు తెలియచేస్తున్నాను.

8 సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలో సిస్టమ్స్ అన్ని నాశనం చేశారు. భ్రష్టు పట్టించారు. నేనడుగుతున్నాను, ఇదే ఐఏఎస్ ఆఫీసర్లు 2004వ సంవత్సరం కంటే ముందు కూడా పని చేశారు. ప్రపంచం మొత్తం గుర్తింపు తీసుకువచ్చారు. సేమ్ ఐఏఎస్ ఆఫీసర్లు కొంత మంది మీతో లాలూచీ పడ్డారు. నయానా భయానా ప్రలోభ పెట్టి మీరు లొంగదీసుకున్నారు. తప్పుడు పనులు చేయించారు. ఈ రోజు వాళ్లు ఇబ్బంది పడుతున్నారు. మీరు మాత్రం తప్పించుకుంటున్నారు. ఇది న్యాయమా? ఈ రోజున ఎంటర్‌ప్రెన్యూర్స్ గురించి చెప్పాలంటే..... ఒకప్పుడు నేను గర్వపడే వాడిని. రాష్ట్రంలోని ఇండస్ట్రియలిస్టులు ఇదే మాదిరిగా ఉంటే భారత దేశం మొత్తం వెళతారు, మన వాళ్లకు పేరు వస్తుందని నేను ఆలోచించాను. వాళ్లను మీరేమి చేశారు. మీ స్వార్థం కోసం ఉపయోగించుకున్నారు. మీరు పనులు చేసుకోండి నాకు డబ్బులివ్వండి, వాటాలు ఇవ్వండి, పార్ట్‌నర్‌షిప్ ఇవ్వండి, షేర్లు కొనండి అని వాళ్లకు చెప్పి వాళ్లందర్నీ జైలుకు పంపించే పరిస్థితికి తీసుకువచ్చారు. ఇదేమిటి అధ్యక్షా, మీరు మాత్రం పెద్ద మనుషులు. మీరు చేయించింది తప్పుడు పనులు, మీరు బాగుపడటం కోసం చేశారు. రాష్ట్రాన్ని లూటీ చేయడం కోసం మీరు ప్రయత్నం చేసి అధికారులు ఎవరైతే ఉన్నారో వాళ్లందర్నీ బలి పశువుల్ని చేశారు. వాళ్లు కూడా తప్పులు చేశారు. ఆశ పడ్డారు. శాశ్వతమనుకున్నారు. ఆశ పడి ఈ రోజు పరువు పోగొట్టుకునే పరిస్థితి వచ్చిందంటే ఎంత దారుణమో మీరొకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. పోయింది వాళ్ల పరువే కాదు, రాష్ట్రం పరువు పోయింది. ఈ రోజు ఎవరైనా ఐడీబీఐకో, ఐసీఐసీఐకో, All India level Institutionsకో వెళితే ఆంధ్ర ఎంటర్‌ప్రెన్యూర్స్ అంటే స్కానర్స్ పెట్టారు. మీ వాళ్ల దగ్గర తప్పులుంటాయి, సీబీఐ ఎంక్వైరీలు ఉంటాయి. మేము ఇచ్చే పరిస్థితిలో లేము అని చెప్పే పరిస్థితి వచ్చింది. ఒక వ్యక్తి స్వార్థం కోసం రాష్ట్రాన్ని పూర్తిగా లూటీ చేసిన పరిస్థితి వస్తే దానికి సహకరించిన మంత్రులను ఏమనాలో మీరు ఆలోచించండి. అదే నా ఆవేదన.

నేను అవినీతి గురించి ఇప్పుడే కాదు, బోఫోర్స్ నుంచి పోరాడుతున్నాను. 2జీ స్పెక్ట్రమ్ గురించి చెప్పాం, కామన్ వెల్త్‌కేర్స్ గురించి చెప్పాం, బ్లాక్‌మనీ విషయంలో పోరాడాం, ఆదర్శ్

హౌసింగ్ స్కాములో కూడా పోరాడాం. నేను ఎన్నోసార్లు చెప్పాను. రాజకీయ నాయకులం అందరం మనం ఇక్కడ ఉన్నాం. మనం కష్టపడుతున్నాం. మనం కష్టపడిన దానికి గుర్తింపు ఏమిటి? మనకు గుర్తింపు రావాలా, వద్దా? నేను 32 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నాను. నేను క్రమశిక్షణతో ఉన్నాను. ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నాను. కానీ ఈ రాజకీయ నాయకులకు ఉండే ఇమేజ్ వల్ల ప్రజలందర్నీ సందేహించే పరిస్థితికి వచ్చారు. రాజకీయ వ్యవస్థనే ప్రక్షాళన చేయవలసిన అవసరం భారతదేశంలో ఉందని పదే పదే చెబుతున్నాను. దానికి కృషి చేస్తాను, పోరాడుతాను. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు బలంగా ఉండాలి, రాజకీయ నాయకులు బలంగా ఉండాలి. అప్పుడు ప్రజాస్వామ్యం కూడా బలంగా ఉంటుంది.

(సింగపూర్ హోటల్ అని అధికార పక్షం నుంచి వినిపించింది)

సింగపూర్ హోటల్ మీకే రాసిస్తాను అన్నాను. ఇప్పుడే రాసిస్తాను తీసుకోండి. సిగ్గుండాలి (అధికార పక్ష సభ్యులనుద్దేశించి) నేను ఆ విషయం కూడా చెబుతాను. అన్ని విషయాలూ మీకు చెబుతాను. వదిలిపెట్టే సమస్యే లేదు. వీళ్లు అడగాలనుకుంటే అన్ని విషయాలూ రెయిజ్ చేయమనండి. ప్రతి ఒక్కదానికీ సాక్ష్యాధారాలతో సహా, డాక్యుమెంటరీ ఎవిడెన్సుతో సహా వాళ్ల ముందర పెడతాను. ప్రజల ముందర పెడతాను. వదిలిపెట్టను. మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, మీ మీద బురద చల్లితే బురదంతా అంటుకుని, బురద ఊబిలో ఉండి ఎదుటి వ్యక్తి మీద బురద చల్లాలనే ఆలోచన చేస్తున్నారు. ఒక అపవాదు వేయాలని ఆలోచిస్తున్నారు. వీళ్లు అపవాదులు చేస్తే నిలవవు. వీళ్లు నన్ను బ్లాక్‌మెయిల్ చేయలేరు. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. అందుకనే నేను ఒక మాట అడిగాను. ఈ దేశంలో రాజకీయ సంస్కరణలు రావాలి. రాజకీయ సంస్కరణలు వచ్చి పార్టీలకి ఫండ్స్ ఎట్లా వస్తున్నాయో అవన్నీ ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలి. ఎన్నికల్లో కూడా సంస్కరణలు రావాలి. ఎన్నికల్లో ఏ విధంగా డబ్బులు ఖర్చు పెట్టాలో చట్టాలు పటిష్టంగా ఉండి ఎవరైనా దుర్వినియోగం చేస్తే వాళ్ల పైన చర్యలు తీసుకోవాలి. ఫైనాన్షియల్‌గా ఫిస్కల్ రిఫార్మ్స్ రావాలి.

ఎవరైనా ఇండస్ట్రియలిస్టులు తప్పు చేస్తే వాళ్లను కూడా కఠినంగా శిక్షించే అవకాశం ఉండేలా చట్టం రావాలి. జన లోక్‌పాల్ బిల్లును ముందుగా స్వాగతించింది గట్టిగా సమర్థించింది, అన్నా హజారే చేస్తున్న ఉద్యమాన్ని బలపరిచింది భారతదేశంలో ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే. భయపడే సమస్యే లేదు. నేను విద్యార్థుల దగ్గరకు కూడా వెళ్లాను. వాళ్లతో కూడా డిస్కస్ చేశాను. ఏ మాత్రం తప్పు చేసినా మేము భయపడతాం, అందుకనే ఈ రిఫామ్స్ రావాలి. భారత దేశాన్ని అవినీతి రహిత భారత దేశంగా తయారు చేయడానికి అందరం ముందుకు రావలసిన అవసరం ఉంది. జ్యుడీషియల్ అకౌంటబిలిటీ బిల్లు రావాలి, **Whistle Blowers Protection Act** రావాలి. ఇవన్నీ వస్తే తప్ప ఇది సాధ్యం కాదు. ఈ హౌస్‌లో ఉన్నందుకు నా విషయం కూడా చెప్పాలి. ప్రజలకు కూడా తెలియాలి.

అధ్యక్షా, మేము అధికారంలో ఉన్నప్పుడు నా మీద కాంగ్రెస్ పార్టీ 25సార్లు పీఐఎల్ గానీ, రిట్ పిటిషన్లు గానీ వివిధ కోర్టుల్లో వేశారు. నేను అపోజిషన్‌లోకి వచ్చాక దాన్ని కోర్టు డిస్మిస్

చేస్తూ ఒకటే కామెంట్ చేసింది. పిటీషనర్ ఎవరైతే ఉన్నారో సేమ్ అడ్వొకేట్లను పెట్టుకుంటున్నారు, సేమ్ కంటెంట్స్ పెట్టుకుంటున్నారు, సేమ్ పిటీషనర్‌గా వస్తున్నారు. 1999వ సంవత్సరంలో పిటిషన్ వేశారు, 2004వ సంవత్సరంలో వేశారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వచ్చారు తప్ప అవినీతిపైన వీరికి శ్రద్ధ లేదు, అవసరమైతే సంబంధిత అథారిటీ దగ్గరకు వెళ్లమని ఒక డైరెక్షన్ ఇచ్చారు. ఇదే సభలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు నా మీద 23 ఎంక్వైరీలు వేశారు. 13 హౌస్ కమిటీలు, 4 జ్యుడీషయల్ ఎంక్వైరీలు, 4 ఆఫీసర్ ఎంక్వైరీలు, 3 క్యాబినెట్ సబ్ కమిటీలు వేశారు. చివరకు సీబీసీఐడి ఎంక్వైరీ కూడా వేశారు. ఏమి చేశారని నేను అడుగుతున్నాను. ఈ సభలో రోజూ చర్చించారు. హెరిటేజ్ వల్ల చిత్తూరు డెయిరీ మూసేశారని ఎన్నోసార్లు చెప్పారు. అదే హెరిటేజ్ డెయిరీ మీద మీరు వరదరాజులరెడ్డి గారి ఆధ్వర్యంలో ఒక హౌస్ కమిటీ వేశారు. వరదరాజుల రెడ్డి గారు ఒక రిపోర్టు ఇచ్చారు. అందులో చిత్తూరు డెయిరీ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే కుప్పకూలింది. అప్పుల పాలైంది. రూ.75 కోట్లు అప్పయ్యింది. కోఆపరేటివ్ బ్యాంకుల దగ్గర రూ.7 కోట్లు తెచ్చారు. అవి కూడా కట్టలేకపోయారు. 1991లో రిఫామ్స్ వచ్చినప్పుడు, ఎంఎంటీఓ ఆర్డర్ వచ్చింది. ఒక్క హెరిటేజ్ మాత్రమే కాదు, చాలా ప్రైవేటు కంపెనీలు వచ్చాయి. ప్రభుత్వ విధానాల వల్ల, ఫెడరేషన్ ఇంటర్ ఫియరెన్స్ వల్ల అ డెయిరీ సిక్ అయిపోయిందని వాళ్లే స్టేట్మెంట్ ఇచ్చుకున్నారు. కాబట్టి, ఎక్కడా నన్ను గురించి మాట్లాడే పరిస్థితి లేదు. నేను అడుగుతున్నాను.

హెరిటేజ్ వల్ల చిత్తూరు డెయిరీ మూసేశారని ఎన్నోసార్లు చెప్పారు. అదే హెరిటేజ్ డెయిరీ మీద మీరు వరదరాజులరెడ్డి గారి ఆధ్వర్యంలో ఒక హౌస్ కమిటీ వేశారు. ఆయన ఒక రిపోర్టు ఇచ్చారు. అందులో చిత్తూరు డెయిరీ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే కుప్పకూలింది.

నా మీద ఇలాంటి తప్పుడు ఆరోపణలు పెట్టి, నా మీద అపనిందలు వేయాలనుకోవడం ఎంతవరకు న్యాయం? రెండవది, ప్రైవేటువి 20 డెయిరీలు ఉన్నాయి. దాంట్లో 15 మంది కాంగ్రెస్ వాళ్లున్నారు. ఎవరైనా మిల్క్ తీసుకోవచ్చు, వ్యాపారం చేసుకోవచ్చు. అలాంటి ఆరోపణలు కూడా చేశారు. నేను రెండు, మూడు ఎగ్జాంపుల్స్ చెబుతాను, మిగతావన్నీ మీరు వదిలిపెట్టండి మళ్లా మాట్లాడుకుందాం. కాకినాడ పోర్టు అధ్యక్షా. మేమున్నప్పుడు ఎవరికిచ్చాం? ఎల్ అండ్ టీ వాళ్లందరూ కూర్చుని, ఆ కన్సార్టియం వచ్చింది వాళ్లకిచ్చాం. తరువాత సెప్టెంబరులో కె.వి.రావు (కె. వెంకటేశ్వరరావు) అనే ఒక వ్యక్తిని, రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత తీసుకువచ్చారు. ఆయనకు బోలెడన్ని ఇన్సెంటివ్స్ ఇచ్చారు. దానితోబాటు ఎస్ఈజడ్‌లు ఇచ్చారు. ఓఎన్‌జీసీ ల్యాండ్ లాక్కుని ఆయనకిచ్చి, తరువాత అవన్నీ జీఎమ్మార్ ఎవరికో అమ్ముకున్నారు. అలాంటి వ్యక్తిని బినామీ అనే పరిస్థితికి వచ్చిందంటే... ఏం మాట్లాడుతున్నారు అధ్యక్షా. నేను అడుగుతున్నాను. నాకు సమాధానం చెప్పాలి. అదే మాదిరిగా జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్క్ అధ్యక్షా. ఆ పార్కు కావాలని గ్లోబల్ టెండర్లు పిలిచాం, 16 మంది, 17 మంది వచ్చారు. వారిలో ఒక ఇంటర్నేషనల్ కంపెనీ కూడా వచ్చింది. ఆ పార్కుకు సంబంధించి నేను గ్లోబల్ టెండర్లు పిలిచి, రూ.6 కోట్ల 10 లక్షల రూపాయలకు ఒక ఎకరా ఇస్తే, రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత రూ.2 కోట్ల 40 లక్షలకు తగ్గించారు. అదిప్పుడు నా బినామీ నా అధ్యక్షా.

బెనిఫిట్ ఇచ్చేది మీరు, రూల్స్ మార్చింది మీరు, ఇన్సెంటివ్‌లు ఇచ్చింది మీరు. అలాంటి మీరు తిరిగి నా మీద అపవాదులు వేస్తారు! ఇంకొకటి అధ్యక్షా. ఈ రోజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వచ్చింది. ఇదొక మాన్యుమెంట్. మేం గర్వపడుతున్నాం. 32 మీటింగులు ప్రధానమంత్రి గారితో పెట్టుకుని, ఫస్ట్ టైం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఇండియాలో రావడానికి తెలుగుదేశం పార్టీ దోహదం చేసింది. **One of the best Airports in the Country** ఇక్కడకు వచ్చింది. దాని తరువాతే బెంగళూరు, బాంబే, ఢిల్లీ ఎయిర్‌పోర్టులు వస్తున్నాయి. వీటిల్లో ఏం జరిగింది అధ్యక్షా. 1998లో ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వం కలిసి స్థలాన్ని ఐడెంటిఫై చేశారు. దానిపైన ఏం చేశారు – నేను ఇన్ఫర్మేషన్ ఇచ్చానని రామోజీరావు గారు 2001లో ల్యాండు కొన్నాడని అన్నారు. అది కూడా ఎవరి దగ్గరా? రామేశ్వర్‌రావు అని ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి దగ్గర కొంటే, నేను ఇన్ఫర్మేషనిచ్చాను కాబట్టి రైతులను మోసం చేసే విధంగా ఆ భూములను కొన్నారని ఆరోపణ చేశారు.

(అంతరాయం)

మీరు అడిగారు కాబట్టి చెబుతున్నాను. సింగపూర్ హోటల్ గురించి అడిగారు. ఇంటర్నెట్‌లో ఒక ఫోటో తీసుకుని సింగపూర్‌లో ఏదో హోటల్ ఉందని ఒక ఫోటో పెట్టి మొత్తం పబ్లిసైజ్ చేశారు. నేను ఒకటే మాట చెప్పాను. ఆ సింగపూర్ హోటల్ ఏదైతే ఉందో అది మీకే రాసిస్తాను. అవసరమైతే నా ఆస్తులు కూడా అమ్మి కొంత పర్సంటేజీ ఇస్తానంటే ఒక్కరు కూడా పోలేదు. అంటే బురద చల్లడం, అపనింద వెయ్యడం, తుడుచుకోమనడం, నేను అందుకే ఒక మాట చెప్పాను. మీరు దాంట్లో ఉండే ఆరోపణల్ని చూస్తే, నేను కాకుండా మరో 7 మందిని రెస్పాండెంట్లుగా పెట్టారు. నేను అడుగుతున్నాను. నేను గవర్నమెంట్‌లో ఉన్నప్పుడు ఒక్క పైసా బెనిఫిట్ ఈ ఏడు మందికి ఎవరికైనా జరిగిందా అని నేను సవాలు విసురుతున్నాను. దానికి మీరు సమాధానం చెప్పాలి. అంటే రేపంటాడు అధ్యక్షా. ఈ అసెంబ్లీ కూడా నా బినామీ ప్రాపర్టీ అనే పరిస్థితిలో నీచమైన ఆరోపణలు చేసే పరిస్థితికి వీరు వస్తున్నారు, అదే చేస్తున్నారు.

మీరొకటి గుర్తు పెట్టుకోవాలి. 30 సంవత్సరాలుగా రాజీలేని పోరాటం ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఒక్కటే చేస్తోంది. 1984లో మీకు తెలుసు. ఆగస్టు క్రైసిస్ వచ్చింది. ఆ రోజు ఎన్టీ రామారావు గారి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి, మొట్టమొదటిసారిగా ప్రభుత్వాన్ని మళ్లా నియమించిన ఘనత ఒక్క ఎన్టీఆర్ గారికే దక్కింది. భారతదేశంలో మరెక్కడా జరగలేదు. మేము పీవీ నర్సింహారావు గారికి సపోర్ట్ చేస్తే, ఆయన ఆరోజు మా మీద 8, 9 మంది ఎంపీలను తీసుకునే పరిస్థితి వచ్చింది. తెలుగు బిడ్డ అని, తెలుగువాడు అని నంద్యాలలో పోటీ లేకుండా పెడితే తిరిగి మా పార్టీలో కొంతమంది ఎంపీలను తీసుకున్నారు. మొన్న కూడా ఇద్దరు ఎంపీలు పోయారు. అయినా కూడా తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ భయపడదు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం కోసం 30 రోజులు ఎన్టీ రామారావు గారు రోడ్డు మీద పడితే, తిరిగి మహా నాయకురాలైన ఇందిరాగాంధీ గారే ఎన్టీ రామారావు గారిని ముఖ్యమంత్రిని చేశారు. ఇది చరిత్ర. అలాంటి ఎన్టీ రామారావు గారి పైన 104 ఎలిగేషన్లు పెట్టారు. సుప్రీంకోర్టు వరకు

తీసుకుపోయారు. అన్నివిధాలా ఇబ్బందిపెట్టారు. కానీ తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ భయపడలేదు, రాజీపడే సమస్య లేదు, భయపడే సమస్యే లేదని తెలియజేస్తున్నాను.

నేను చేసిన తప్పేంటి అధ్యక్షా. ఇది ఎనిమిదవ సంవత్సరం. ఎనిమిదేళ్లు నేను అపోజిషన్‌లో ఉంటే, రెండవసారి అపోజిషన్‌లో ఉంటే ఇప్పుడు నా మీద ఎంక్వైరీ వేస్తామని వీళ్లు ఆలోచిస్తే, వీళ్ల ఆటలు ఏ విధంగా సాగుతాయి? ఏం చేయగలుగుతారు? అధ్యక్షా. నేను ఒక్కటే చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయ పార్టీగా పోరాడుతోంది. ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల వేదిక తెలుగుదేశం పార్టీ, నేను చేసిన తప్పు ఈ కాంగ్రెస్‌పై రాజీలేని పోరాటం చేయడమే. నిరంతరం చేస్తాను, భవిష్యత్తులో కూడా చేస్తాను. రాజీపడే సమస్య లేదు. ఎన్నో పార్టీలు వచ్చాయి. చాలా పార్టీలు వచ్చాయి. ఇక్కడ చెప్పాల్సిన అవసరముంది. ఆ రోజున ప్రజారాజ్యం పార్టీ రాకపోతే కాంగ్రెస్ పార్టీ ఎక్కడ గెలిచేది? అప్పుడు కూడా ఒక్కటే ఒక్క పర్సంట్ ఓట్ల డిఫరెన్స్. మీకు ఎంపీ ఎన్నికల్లో 4 శాతం డిఫరెన్స్ వస్తే, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఒక్క పర్సంట్ డిఫరెన్స్ వచ్చింది. ఆ విధంగా ప్రజల్లో ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ. మీరు ఈరోజు ఒక్కటే గుర్తుపెట్టుకోండి. తెలుగుదేశం పార్టీగా ఎప్పుడూ రాజీ పడం, అంతేగాదు ఈ రోజు ఈ రాష్ట్రానికి ఒక ప్రత్యామ్నాయం అవసరం. తెలుగుదేశం పార్టీ వచ్చాక, కాంగ్రెస్ కంటే ఎక్కువ సమయం అధికారంలో ఉన్న పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీనే అధ్యక్షా. అదీ ప్రజలకు మా మీద ఉండే నమ్మకం. అయితే అనేకసార్లు కుతంత్రాలు పన్నారు, కుట్రలు చేశారు, మమ్మల్ని దెబ్బతియ్యాలని ప్రయత్నం చేశారు. ఒకట్రెండు సార్లు కాదు. ఎప్పుడు మీరు మమ్మల్ని దెబ్బతియ్యాలని అనుకున్నప్పుడల్లా ఇంకా బలంగా, బలమైన శక్తిగా తయారయ్యామే తప్ప ఎప్పుడూ భయపడలేదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. అందుకనే అధ్యక్షా, మొన్న కూడా మేము ఈ విషయంలో కోర్టుకెళ్లాం.

అదే మాదిరిగా అధ్యక్షా. ఈ రోజు మీరు చూస్తే తెలంగాణ విషయంలో మేము చాలా స్పష్టమైన వైఖరి చెప్పాం. మహానాడులో నేనొక స్పష్టత కూడా ఇచ్చాను. ఈ రాష్ట్రంలో అధికారంలో ఉంది కాంగ్రెస్ పార్టీ, దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అధికారం మీకుంది, బాధ్యత మీకుంది. ఈ సమస్యలు పరిష్కారం చేయవలసిన బాధ్యత మీకే ఉందని చాలా స్పష్టంగా చెప్పిన తరువాత కూడా అటు కేంద్రంలోగాని, ఇటు రాష్ట్రంలో గాని కాంగ్రెస్ పార్టీ ఈ సమస్యను పరిష్కారం చేయలేకపోయింది. ఈ రోజు ఈ రాష్ట్రంలో ఇన్‌స్టెబిలిటీ ఏదైతే ఉందో దానికి పూర్తిగా కారణం ఈ కాంగ్రెస్ పార్టీ తప్ప ఇంకొకరు కాదు. ఈ సమస్యను సత్వరమే పరిష్కారం చేసి, ఈ రాష్ట్రంలో నెలకొని ఉన్న అనిశ్చిత పరిస్థితిని తొలగించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరముందనే విషయాన్ని అనేక సార్లు డిమాండ్ చేశాము, మళ్లీ ఈ హౌస్ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను, కేంద్రాన్ని కూడా డిమాండ్ చేస్తున్నానని మీకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఇవన్నీ ఒక ఎత్తయితే ముఖ్యమంత్రి గారు పదవిలోకి వచ్చి ఒక సంవత్సరం అయ్యింది. ఏమిటి అధ్యక్షా. ఎందుకు మేము నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టాల్సి వచ్చింది? ఒకపక్క రైతులు పూర్తిగా దెబ్బతిన్నారు. మీరు అక్కడికి పోయే పరిస్థితిలో లేరు. ధరలు విపరీతంగా పెరిగిపోయాయి, వాటిని పరిష్కారం చేసే పరిస్థితిలో లేరు. ఇంకోపక్క స్కాలర్‌షిప్‌లు ఇచ్చే పరిస్థితిలో లేరు, వెల్ఫేర్

పూర్తిగా దెబ్బతింది. అదీ గాకుండా ఈయన పదవిలోకి వచ్చిన తరువాత ఎవరికి కన్సెషన్స్ ఇచ్చారు? పోలవరం ప్రాజెక్టు గురించి మేము మీ దగ్గరకు వచ్చాం అధ్యక్షా. మీకు చెప్పాం కదా అధ్యక్షా. ఆల్ పార్టీ మీటింగ్‌కు మీరు పిలిస్తే మా పార్టీ అభిప్రాయాన్ని చాలా స్పష్టంగా చెప్పాం. అధ్యక్షా, అవినీతిలో రాజకీయపార్టీలనేది కూడా లేకుండా అందరూ కలిసిపోతున్నారు. ఆ రోజున గాలి జనార్ధన్‌రెడ్డి గారి విషయంలో అదే జరిగింది. మేము చాలా స్పష్టంగా పోలవరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయి, రికార్డ్స్ ట్యాంపర్ చేశారు, టెండర్లన్నీ మ్యానిపులేట్ చేశారని చెప్పాం. ఆ రోజు ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఏమనంటే ఈ టెండర్లలో రూ.600 కోట్లు మాకు మిగిలింది, ఒక రూపాయి కిలోబియ్యం పథకానికి సరిపోతాయని స్టేట్‌మెంట్ ఇచ్చారు.

అధ్యక్షా! అవిశ్వాస తీర్మానం అసాధారణ పరిస్థితులలో పెడతారు తప్ప లేకపోతే అవిశ్వాస తీర్మానం పెట్టే పరిస్థితులుండవు. రాష్ట్రంలోని అసాధారణమైన పరిస్థితులు కూడా ప్రజలకు అర్థం కావాలి. అధ్యక్షా, ఈ రోజు పోలవరం విషయం గురించి మీకు చెప్పాం. మీరు ఆ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని ఫైల్సు తెప్పించుకోండి. వాస్తవాలన్నీ బయటకు వస్తాయి. మేము దానిపైన ఎస్టాబ్లిష్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. ఎందుకంటే, ఇప్పుడు ఉండే ప్రాజెక్ట్స్ అన్నింటిని కూడా ప్రారంభించి, అది ఒక ధనయజ్ఞంగా తయారైపోయినప్పుడు, ఈరోజు మరల కొత్త ప్రాజెక్టులను ప్రారంభిస్తే, వాటికి ఫండ్స్ ఎట్లా వస్తాయనే విషయాన్ని ఆలోచించకుండా, తొందర, తొందరగా చేసే పరిస్థితి ఎందుకు రావాల్సి వచ్చింది. పరిస్థితి ఎట్లా తయారైందంటే, డబ్బులు కావాలనుకున్నప్పుడు ప్రాజెక్టులను ప్రారంభించడం, మొబిలైజేషన్ ఆఫ్ అడ్వాన్సెస్ తీసుకోవడం, తరువాత ఆ ప్రాజెక్టు మీద దృష్టి సారించకపోయి మధ్యలో వదిలేయడం అనేది ఒక అలవాటుగా మారిపోయింది. అందుకనే, ఈ ముఖ్యమంత్రి వచ్చిన తరువాత పోలవరం ప్రాజెక్టులో పెద్దయెత్తున అవకతవకలు జరిగినాయి. వాటిని నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. కాబట్టి మీరు ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ఫైళ్లను తెప్పించవలసిందిగా నేను కోరుతున్నాను.

అదే విధంగా ప్రభుత్వం బెల్ట్ షాపులను ప్రోత్సహించి, మద్యంపైన ఎం.ఆర్.పి. కూడా లేకుండా ఇష్టానుసారంగా ఈ రోజున అమ్మే పరిస్థితికి వచ్చారు. దీని వల్ల యాభై కోట్ల రూపాయలు ఎవరికైతే మద్యం తయారు చేసే కంపెనీలున్నాయో, వారందరికీ లాభం చేకూర్చారు. పేద వాళ్ల రక్తాన్ని తాగుతూ, మద్యాన్ని ఎవరైతే తయారు చేస్తున్నారో, వాళ్లకు లాభం చేకూర్చడమనేది చాలా దారుణం. అలాంటి విషయానికి ఈ ముఖ్యమంత్రి గారు పాల్పడడం చాలా అమానుషం. అలాగే, డిస్టిలరీస్‌కు కూడా ఇన్‌సెన్‌టీవ్స్ ఇవ్వడమనేది జరిగింది. చివరకు పేదవాళ్ల బట్టల మీద కూడా పన్ను వేస్తారు. తిండి గింజల మీద పన్ను వేస్తారు. ఇంటి పన్నును విపరీతంగా పెంచుతారు. పన్నులే గాకుండా పేదవాళ్ల పేరుతో అప్పులు తెస్తారు. మళ్లీ మీరు మాత్రం డబ్బులు ఉన్న వాళ్లకు విపరీతంగా కన్సెషన్స్ ఇవ్వడమంటే, ఇది ఏమాత్రం సమంజసం కాదు. ఆ విషయంలో పెద్దయెత్తున అవినీతి ఉంది. ఆ విషయమై మీ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ ముఖ్యమంత్రి గారు ఎంతకు బరితెగించారంటే, వై.ఎస్.ఆర్. కడప జిల్లాలోని ప్రొద్దుటూరు పట్టణంలో ఒక కాలేజీకి సంబంధించిన 11 ఎకరాల భూమిని ట్రస్టుకు ఇచ్చారు.

రాజశేఖరరెడ్డి గారి పర్మిషన్ విని మరల బయపడి పెండింగ్‌లో పెట్టారు. ఈ ముఖ్యమంత్రి వచ్చిన తరువాత 77 కోట్ల రూపాయల విలువ చేసే ఆ భూమిని అమ్ముకోవడానికి కాలేజీ యాజమాన్యానికి పర్మిషన్ ఇచ్చారంటే, చాలా దారుణం. ఆ విషయాన్ని గురించి కూడా కొంచెం ఆలోచించాల్సిన అవసరముంది. ఇందులో ఒక యువనేత, ముఖ్యమంత్రి గారి సోదరుడు తలదూర్చడం, ఇదంతా కూడా ప్రజల్లో ఒక చర్చనీయాంశంగా తయారయ్యే పరిస్థితి వచ్చింది. ఆయన చక్రం తిప్పి ఇంత పెద్దయెత్తున అవినీతికి పాల్పడడం చాలా దారుణం. అదేవిధంగా కర్నూలు జిల్లాలోనైతే ప్రిజెమ్స్ సిమెంట్ ఫ్యాక్టరీకి 1,000 ఎకరాల భూమిని కేటాయించారు. ఇదే హౌస్‌లో గతంలో కూడా మేము ఎన్నోసార్లు చెప్పాము. మా పార్టీ అధికారంలో ఉన్న కాలంలో చేసిన భూ కేటాయింపుల పైన ఒక హౌస్ కమిటీని వేయమని మిమ్మల్ని కోరాం. మీరు కూడా ఒప్పుకున్నారు. గత సమావేశంలో ఆ అంశంపైన చాలా పెద్దయెత్తున వివాదం చెలరేగింది. చివరకు మీరు ఒప్పుకున్నారు. ఇంకా హౌస్ కమిటీ వేయలేదు. ముఖ్యమంత్రి గారైతే ఆ సందర్భంలో ఒక మాట చెప్పారు. కేటాయింపులు జరిగిన భూములన్నింటిపైన సమీక్ష చేస్తామని చెప్పారు. ఒక వైపు సమీక్ష చేస్తామని చెబుతూ, మరో వైపు కర్నూలు జిల్లాలో సుమారు 1,000 ఎకరాల భూమిని వారు కేటాయించే పరిస్థితి వచ్చింది. అంటే, వారు సమీక్ష చేశారా, లేకపోతే ధారాదత్తం చేశారనే విషయాన్ని ముఖ్యమంత్రి గారు చెప్పవలసిన అవసరముంది.

అదేవిధంగా భవానీ ద్వీపం విషయం అధ్యక్షా. భవానీ ఐల్యాండ్స్ విజయవాడ నగరంలో ఉంది. ఆ ఐల్యాండ్స్‌కు సంబంధించిన భూమి పర్యాటక శాఖకు చెందినది. మా ప్రభుత్వ కాలంలో ఆ భూముల్ని కాపాడాం. ఇప్పుడు వాటిని కూడా అస్మదీయులకు అప్పజెప్పే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఈరోజు ముఖ్యమంత్రి గారి విషయంలో, విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్స్‌లర్స్ పోస్టులను కూడా అమ్ముకుంటున్నారనే ఫీలింగ్, బయటంతా రకరకాలుగా రేట్లు మాట్లాడుకుంటున్నారు. చాలా బాధేస్తోంది. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేదు. చివరకు వైస్ ఛాన్స్‌లర్ పోస్టులకు రేట్లు పెట్టి కోట్లు వసూలు చేసుకునే పరిస్థితికి వచ్చారంటే, ఇది చాలా దారుణం బాధాకరం. ఇవే గాకుండా, ఈ రోజున పరిపాలనలో ఉండే వ్యక్తులు నిబద్ధతతో ఉండాల్సిన అవసరముంది. ఈ రోజు నిబద్ధతతో ఉన్నప్పుడు.....

(గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ కన్నా లక్ష్మీనారాయణ
తన స్థానంలో నిల్చొని మైక్ లేకుండా మాట్లాడసాగారు).

అధ్యక్షా, వైస్ ఛాన్స్‌లర్ ప్యానల్‌కు ప్రభుత్వమే పంపిస్తుంది. ప్యానల్‌ను ప్రభుత్వం పంపిస్తే, గవర్నర్ వైస్ ఛాన్సలర్స్‌ను సెలెక్ట్ చేస్తారు తప్ప, మరల తిరిగి పంపించినటువంటి సందర్భాలు కూడా చాలా ఉన్నాయి. చాలా వరకు అవన్నీ ఉన్నాయి. ఎమ్మెల్యేలకు లేని అధికారం, ప్రొటోకాల్‌ను కూడా వైలెట్ చేసి లేకపోతే మన ప్రజాప్రతినిధులకు లేని అధికారం ఆయనకు ఎవరు అప్పజెప్పారు అధ్యక్షా. తిరుపతిలోని స్విమ్స్‌లో ఈయన పాలన, **SVIMS is the autonomous body.** దాంట్లో పోయి ఈయన ఇంటర్ఫియర్ కావడమేమిటి? పత్రికల్లో వచ్చిన

శీర్షికలు ఉన్నాయి. ఏమిటంటే, "సి.ఎం. సోదరుని కనుసన్నల్లో స్విమ్స్ పాలన" అని వచ్చాయి. ఇది న్యాయమా మీకు. ఇంకో శీర్షిక ఏమిటంటే, "వరాల జల్లులు కురిపించిన రచ్చబండ".

(ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి అంతరాయం)

ఏంటి అధ్యక్షా, అధికార దుర్వినియోగం కాదా ఇది. అవిశ్వాస తీర్మానం పెట్టింది ఎందుకో చెప్పాల్సిన పని లేదా? **Yes, I am having every right. Let them answer.** ఇది కరెక్టు కాదని వారిని చెప్పమనండి. "వరాల జల్లులు కురిపించిన రచ్చబండ" అని పేపర్లలో వచ్చింది. ముఖ్యమంత్రి సోదరుడు అక్కడ రచ్చబండ కార్యక్రమాన్ని కండక్ట్ చేస్తారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమా, లేదా సొంత కార్యక్రమమా? **Let them answer.** ప్రభుత్వ కార్యక్రమమైతే వీరు చేస్తారా అధ్యక్షా. మీ ఇష్ట ప్రకారం మీ ఇంట్లో కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు. ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడంలో కొన్ని సాంప్రదాయాలున్నాయి. ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు, మంత్రులున్నప్పుడు మంత్రులు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని నిర్వహించాలి గానీ కుటుంబ సభ్యులు కూడా ఇష్ట ప్రకారం చేయడానికి వీలు లేదు. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఇక్కడ ఫోటోలు చూస్తే ప్రజలకు అర్థం అవుతుంది. (ఫోటో చూపిస్తూ) రచ్చబండ కార్యక్రమానికి ఓడిపోయిన ఎంఎల్ఏలు వెళతారు, గెలిచిన ఎమ్మెల్యేలను రానివ్వరు. వెళితే వీరి పైన దాడి చేస్తారు. ఓడిపోయిన ఎంఎల్ఏలు రచ్చబండ కార్యక్రమం చేయడమా? ఈరోజు రమేష్ రాథోడ్ గారిని అరెస్ట్ చేశారు. ఎక్కడ పడితే అక్కడే చేస్తున్నారు.

(అంతరాయం)

నో కాన్ఫిడెన్స్ మోషన్ కాబట్టి మాట్లాడుతున్నాను. వారి ఇష్ట ప్రకారంగా వారు చేయలేరు. ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలి తప్ప ఓడిపోయిన ఎమ్మెల్యేలను, వారి బంధువులను, వారి కుటుంబ సభ్యులను రచ్చబండ కార్యక్రమంలో ఇన్వాల్వ్ చేయడం మంచిది కాదు. దానిని నేను ఖండిస్తున్నాను.

(అంతరాయం)

దానిని కూడా సమర్థించుకోవడం మంచిది కాదు. తమరు కూడా రూలింగ్ ఇవ్వండి. ప్రభుత్వ కార్యక్రమాలలో ఎమ్మెల్యేలు ఇన్వాల్వ్ కావాలా, కుటుంబ సభ్యులను పెడతారా? ఓడిపోయిన ఎమ్మెల్యేలు చేస్తున్నారు. ఇద్దరు బ్రదర్స్ ఉంటే ఒక బ్రదర్‌ని జిల్లాకి అప్పచెప్పి, మరొక బ్రదర్ని రాష్ట్రానికి అప్పచెప్పి మొత్తం ఇష్టానుసారంగా పెత్తనం చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారు. రాజ్యాంగేతర శక్తులు తప్ప మరొకటి కాదు. రాజ్యాంగంలో ఒక పద్ధతి ఉంది తప్ప ఇష్టం వచ్చినట్లు చేయడానికి వీలు లేదు. ఒక సమయంలో ఎక్కడా లేని విధంగా అవినీతి, అధికార దుర్వినియోగం పెద్ద ఎత్తున జరిగే పరిస్థితి ఉంది. ఆ రోజు రాజశేఖర రెడ్డిగారు ఇష్టం వచ్చినట్లు 'ఆకర్ష్' అనే ప్రోగ్రామ్ పెట్టడం వల్ల ఎమ్మెల్యేలను, నాయకులను కొనే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కూడా ఆ విధంగా ఉంది. డిబేట్ జరగాలి. ప్రజలకు తెలియాలి.

కుటుంబంలో చాలా మంది సభ్యులుంటారు. ఓట్లు మాకు వేశారు తప్ప కుటుంబ సభ్యులకు కాదు. రాచరిక పాలన కాదు, ప్రజాస్వామ్య పాలన, ఈ రోజు లోకల్ బాడీ ఎన్నికలు పెట్టలేదు. పెడితే వారుండే వారు. స్పెషల్ ఆఫీసర్స్‌ని పెట్టారు. వారు డయాస్ మీద ఉండి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించాలి తప్ప వారి సోదరులు, వారి కుటుంబ సభ్యులు డయాస్ మీద కూర్చొని సమస్యల పరిష్కారం చేయడం కాదు. వారు కార్యక్రమాలు పెట్టుకోవడానికి కాదు. రాజ్యాంగం ఒప్పుకోదు. రూల్స్ పర్మిట్ చేయవు. వారు మాట్లాడిన మాటలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయి. ఈ ముఖ్యమంత్రి ఎంఎల్ఏగా నేను ఉన్నాను కాబట్టి కుటుంబ సభ్యులు పార్టిసిపేట్ చేశారని అన్నారు. మేము ఆ విధంగా పెట్టుకోలేదు. దానిని కూడా విమర్శిస్తున్నారు, ఇది ఏమిటి అధ్యక్షా?

అధ్యక్షా, ఆనాటి ముఖ్యమంత్రి 'ఆకర్ష్' పెట్టి సభ్యులను పార్టీలోకి లాక్కోవాలని ప్రయత్నం చేశారు. ఈ రోజు ఈ గవర్నమెంట్‌ని, ముఖ్యమంత్రిని చూస్తే, 'ఆపరేషన్ స్వగృహ' పెట్టారు. అందరికీ ప్యాకేజీలు అధ్యక్షా. మేము రైతుల విషయమై నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేస్తే, మీరు ప్యాకేజీలపై బార్ గెయిన్ చేసుకొనే పరిస్థితికి వచ్చారు. ఎమ్.ఎల్.ఏ. ప్యాకేజీలు, పార్టీల ప్యాకేజీలు ఇంకా చాలా ప్యాకేజీలు చేశారు. ఇది చాలా బాధాకరం.

(అంతరాయం)

మీరు, మంత్రులు బయటకు వెళ్లి అడగండి. బయటేమి చెప్పుకొంటున్నారో తెలుస్తుంది. నేను అవన్నీ సభ్యత కోసం చెప్పడం లేదు. గౌరవం పోతోందని చెప్పడం లేదు. బయట ఏమి మాట్లాడుతున్నారో మీరు వెళ్లి తెలుసుకోండి. మీ గురించి చాలా దారుణంగా మాట్లాడుతున్నారు. ఎమ్.ఎల్.ఎ.ల పరువు పోయింది. రాష్ట్ర గౌరవం పోయింది. ఈ సభకే మీరు మచ్చ తెచ్చే పరిస్థితికి వచ్చారు. ప్రజా ప్రతినిధులకు మీరు చెడ్డపేరు తెచ్చే పరిస్థితికి తెచ్చారు. ఆ విషయాలనే నేను చెపుతున్నాను. మేము అవిశ్వాస తీర్మానం రైతుల కోసం పెట్టాం. ఆ రైతులకు మీరు మంచి ప్యాకేజీ ఇచ్చి ఉంటే, ఈ ప్యాకేజీలేవీ అవసరం పడేవి కావు. రైతులకు ప్యాకేజీ ఇవ్వకుండా మీరు ఓట్ల కోసం, గెలవడం కోసం ప్యాకేజీలు ఇస్తున్నారంటే, దీనికంటే దౌర్భాగ్యం మరొకటి లేదు.

(అంతరాయం)

మన ప్రవర్తనను, మన హుందాతనాన్ని పెంచుకోడానికే నేను ఈ విషయాలు చెపుతున్నానే తప్ప మరొకటి కాదు. అందుకే అవిశ్వాస తీర్మానం పెట్టానని కూడా చెపుతున్నాను. మన రాష్ట్రానికి జరగాల్సిన న్యాయం జరగలేదు. కేంద్రం వివక్షత చూపిస్తోంది. ప్రాణహిత–చేవెళ్లని జాతీయ ప్రాజెక్టుగా చేయమని అడిగితే, దాన్ని నేషనల్ ప్రాజెక్టుగా చేయించలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. అలాగే పోలవరం ప్రాజెక్టుని జాతీయ ప్రాజెక్టుగా చేయమని అడిగాం. దానికి కూడా ఇవ్వలేదు. అలాగే ఎన్.టి.పి.సి. లో మనకు రావాల్సిన వాటా విషయం, ఒకప్పుడు మీరు చూస్తే, వంద శాతం డెడికేటెడ్ యూనిట్ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చింది. అటువంటిది ఈరోజు మొత్తం ఎక్స్‌పాన్షన్‌లో నాలుగు రాష్ట్రాలకు పంచేశారు. అదే విధంగా రైల్వే బడ్జెట్‌లో పూర్తిగా అన్యాయం జరుగుతూనే ఉంది. రోడ్ల విషయంలో కూడా మొత్తం తమిళనాడుకే వెళ్లి పోయే పరిస్థితి వచ్చింది. కృష్ణా ట్రిబ్యునల్‌లో మనకు అన్యాయం జరిగింది. బాబ్లీపై 14 ప్రాజెక్టులు కట్టి మహారాష్ట్ర వారు

మనకు అన్యాయం చేస్తున్నారు. ఉత్తర తెలంగాణ మొత్తం ఎడారిగా మారిపోయే పరిస్థితి వస్తోంది. ఒరిస్సా ప్రాజెక్టులన్నీ వంశధార నదిపై కట్టే విధంగా వచ్చారు. వీటి విషయంలో ఈ ప్రభుత్వం ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదు. మన రాష్ట్రం నుండి 32 మంది ఎంపీలు ఉన్నా, 42 వేల కోట్ల రూపాయలు కరువుకి కావాలని కోరినా, రెండువేల కోట్లు మాత్రమే ఇచ్చారు. మన రాష్ట్రానికి ఏ నిధులు రాకపోయినా వీరేమీ మాట్లాడలేకపోయారు. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగింది. ఈ కాంగ్రెస్ పార్టీ వల్ల, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు వల్ల ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని మీకు తెలియజేస్తున్నాను.

రచ్చబండ కార్యక్రమానికి ఎంతో పబ్లిసిటీ ఇచ్చారు. ఈ ముఖ్యమంత్రి గార్కి ఐడెంటిటీ కావాలి. ఇంటర్వ్యూలు ఇస్తే కూడా దానికి కూడా రేట్లు పే చేస్తున్నారు. ఏదైనా లైవ్ ఇవ్వాలన్నా, ఇంటర్వ్యూలు ఇవ్వాలన్నా అవన్నీ కూడా పబ్లిసిటీకి పెట్టుకొనే పరిస్థితి వచ్చింది. ఇంత పెద్దఎత్తున ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలో మరెవరూ లేరు. ఆ స్థానం మొట్టమొదటగా ఈయనకే మిగిలిపోయే పరిస్థితి వచ్చింది. దీన్ని కూడా మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నాం. రూపాయికి కేజీ బియ్యం విషయానికి వస్తే, ఇచ్చేది నాలుగు కేజీలు కూడా లేదు. 'నెలంతా కడుపు నిండా తిని, చల్లగా ఉండాలనే' ఈ రూపాయికి కేజీ బియ్యం అని చెబుతున్నారు. నాలుగు కేజీల బియ్యంతో కడుపునిండా ఎట్లా తింటారు అధ్యక్షా. నెలంతా సరిపోతుందా? దానికి ఉప్పు కావాలి, పప్పులు కావాలి, కూరగాయలు కావాలి. అవన్నీ ఏమయ్యాయి. ఏ విధంగా దోచుకొన్నారో మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది.

అదే మాదిరిగా ఈ రాష్ట్రంలో మీరు చూస్తే ముఖ్యమంత్రులు అయిన వ్యక్తులు, మంత్రులు అయిన వ్యక్తులు, వారు యిచ్చిన స్టేట్‌మెంట్స్ చూస్తే తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు నన్ను సి.ఎం.గా ఎందుకు చేశారో నాకే తెలియదు అని అంటే ఏమిటి అధ్యక్షా, ఈ స్టేట్‌మెంట్ ఏమిటి అధ్యక్షా, ఆయనకన్నా ముందు ముఖ్యమంత్రిగా ఉన్న ఇంకొకాయనైతే 'ఉండమంటే ఉంటాను, పొమ్మంటే పోతాను' అని, ఇది ఎక్కడి స్టేట్‌మెంట్స్ అధ్యక్షా. ఇంకొకాయన 'నేనేమిటి, నేను దారినపోయే దానయ్య'... అధ్యక్షా, యిక్కడ తెలుగు వారి ఆత్మ గౌరవం ఉంది. వీళ్లు వ్యక్తులు. అది కాదు ముఖ్యం. వీళ్లు రాష్ట్రానికి ముఖ్యమంత్రులు. ఒక ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత వారి మీద ఉంటుంది. ఆ ఆత్మ గౌరవం పోయిందని చెబుతున్నాను అధ్యక్షా. మరి వీళ్లే ఈ విధంగా మాట్లాడినపుడు ఢిల్లీలో వీళ్ల మాట ఎవరైనా వింటారా అధ్యక్షా? వినకపోతే ఎవరికి అన్యాయం అధ్యక్షా? రాష్ట్రానికి అవునా కాదా? ఈ రోజు మీరు చూస్తే రాష్ట్రానికి పెద్ద ఎత్తున అన్యాయం జరుగుతోంది.

ఈరోజు కార్డులు యిచ్చామని చాలా గొప్పగా రచ్చబండ పెట్టారు. అందులో ఏమిచ్చారు? కూపన్లు యిచ్చారు. మూడు నాలుగు నెలలకు గొప్పగా కూపన్లు యిచ్చారు. అంటే మీరు తాత్కాలికంగా మూడు నాలుగు నెలల కొరకు రచ్చబండలో కూపన్లను యిచ్చారు. ఆ విధంగా కూపన్లు యిచ్చి ప్రజలనందరినీ మోసం చేస్తున్నారు. మీరు కార్డులు యివ్వలేదు. అందరికీ కూపన్లు

యిచ్చే పరిస్థితికి వచ్చారు. మీ ప్రవర్తన ఎలా అయితే అడ్‌హాక్ బేస్‌లో ఉందో, అలాగే మీరు యిచ్చేటువంటి కార్డులు కూడా ఆ బేస్‌లోనే ఉన్నాయి. మీరు ఆ విధంగా 6 నెలలు కూపన్లు యిచ్చారు తప్ప యింకోటి కాదని నేను చెబుతున్నాను. అంతేకాదు. ఇంకోటి మనం చూస్తే మంత్రులకు ముఖ్యమంత్రి గారి మీద నమ్మకం లేదు. వాళ్లే చెబుతున్నారు. మీ పథకాలు సరికాదు – 'పి.సి.సి. చీఫ్. అవినీతిపై పోరు సీఎంకి ఇష్టం లేదు. – ఒక మంత్రి'. 'అవినీతి మంత్రుల్ని తొలగించకుంటే రెండు నుంచి రాజీనామా' – సిగ్గుతో తలవంచుకుంటున్నా – హాస్పిటల్లో ఎక్కడా మందులు లేవు – రూపాయి పథకానికి నేను కూడా వ్యతిరేకిని – నిన్న ఉండవల్లి నేడు డి.ఎల్. ఇంకా అధ్యక్షా ఈరోజు మీరు చూస్తే మంత్రుల్లో సఖ్యత లేదు. ఇదే మంత్రులు వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడున్నారు. రోశయ్య గారున్నప్పుడున్నారు.

ఈయన ఉన్నప్పుడున్నారు. వారందరూ అవినీతిలో భాగస్వాములు. అలాంటి మంత్రులను పెట్టుకున్నారు. ఏ ఒక్క మంత్రిని తొలగించే అధికారం వీరికి లేదు. మీ ముఖ్యమంత్రి గారే చెబుతున్నారు. ఎవరన్నా మంత్రి విషయం వస్తే ఢిల్లీ చూసుకుంటుందని. అన్ని విషయాలూ ఢిల్లీ చూసుకుంటే, మీరేం చూసుకుంటారు. ఇదేం పద్ధతి? రైతుల విషయం కూడా ఢిల్లీ చూసుకుంటుంది. ఈ విధంగా మొత్తం మీద చూస్తే రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది. రాష్ట్రం ఎలా నష్టపోయిందంటే, ఒక ఎగ్జాంపుల్ చెబుతున్నాను. ఇది ఒకప్పుడు ఇండియా టుడే సర్వే చేశారు. ప్రతి సంవత్సరం చేస్తారు. ఆ విధంగా సర్వే చేసి ఆంధ్రప్రదేశ్‌కు నెంబర్ వన్ ప్లేస్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ సీఎంగా నాకు వన్ వస్తే, మిగిలిన వాళ్లకి ఏడు, ఎనిమిది ఇలా వచ్చాయి. ఆ రోజున మీరు చూస్తే, వాళ్లు ఒక సర్వేలో జీఎస్‌డీపీ తలసరి ఆదాయం మొత్తం ఎనలైజ్ చేశారు. 1981-82, 1993-94 అదేమాదిరిగా 1999-2000కి ఎనలైజ్ చేశారు. వాళ్లు ఎనలైజ్ చేసినప్పుడు ఏవిధంగా ఆదాయం అభివృద్ధి అయ్యిందనే దానిపైన 2.7.1982, 1994లో ఉంటే అది 5.7కి పెరిగింది. అంటే 3 పర్సంట్ ఎక్కువ వచ్చిందంటే, ఏ రాష్ట్రాన్ని చూసినా మన తరువాత ఒరిస్సాకి 3.7 నుంచి 5.8కి వెళ్లింది. మహారాష్ట్ర 3.1 నుంచి 5.1 వచ్చింది. దీంట్లో వాళ్లిచ్చిన కామెంట్ ఏమంటే- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక విజన్‌తో పోతున్నారు. జనాభా తగ్గించారు, అభివృద్ధికి ప్రాధాన్యం పెంచారు. ఈ రెండింటి వల్ల పేదరికం తగ్గడానికి ఇది మంచి మార్గమని ఎనలైజ్ చేసి ఇండియా టుడే వాళ్లు అసెస్ చేశారు.

ఈ రోజు మీరు చూస్తే, 2011లో ఎనలైజ్ చేశారు. 24 రాష్ట్రాల్లో ఓవరాల్ పెర్ఫార్మెన్స్ చూస్తే మన రాష్ట్రం 12వ స్థానంలో ఉంది. అగ్రికల్చర్‌లో 5, కన్స్యూమర్ మార్కెట్‌లో 19, ఎడ్యుకేషన్‌లో 11, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో 13, ఇన్వెస్ట్‌మెంట్‌లో 17 అధ్యక్షా, ఇదివరకు ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉంటే నేడు దానిని 17వ స్థానంలోకి తీసుకుపోయి మేం 15 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని గొప్పలు చెప్పుకుంటే ఎవరు నమ్ముతారు అధ్యక్షా. ఇటీవల 2009 సంవత్సరం, 2010 సంవత్సరం, 2011వ సంవత్సరం ఏ సర్వేలో చూసినా ఆంధ్రప్రదేశ్ చిట్టచివరిలో ఉంది అధ్యక్షా. దీనికి కారణం ఎవరో మీరు ఆలోచించాల్సిన అవసరం ఉంది. అదే మాదిరిగా రాష్ట్రానికి పూర్తిగా ప్రతిష్ట పోగొట్టారు. పూర్తిగా దెబ్బతీశారు. వీటికి నేను ఒక చిన్న కొటేషన్ చెబుతాను అధ్యక్షా. స్వామి

వివేకానంద గారి కొటేషన్. "We are responsible for what we are and whatever we wish ourselves to be we have the power to make ourselves. If we fail to know what we are now has been the result of our own past actions. It certainly follows that. Whatever we wish to be in future can be produced by our present actions. So, we have to know how to act."

ఆరోజు ఈ రాష్ట్రంలో మీ ప్రభుత్వంలో రాజశేఖరరెడ్డి గారు చేసిన చెడ్డ పనుల ఫలితాలను ఈరోజు మనం అనుభవిస్తున్నాం. ఈ రోజు మీరు కూడా యివే పనులు చేస్తే భవిష్యత్తులో అనుభవిస్తాం. అందుకని ఈ హౌస్‌లో గాని, బయట గాని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. మనం ఈ రోజు చేసే పనుల వల్ల, ఈ రోజు మనం ప్రవర్తించే తీరువల్ల భావితరాలపైన, భవిష్యత్తుపైన దీని ఇంప్యాక్ట్ ఉంటుంది. అందుకనే ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమయ్యింది, ఫెయిలయ్యారు. అందుకనే ఈ ప్రభుత్వం పైన, ఈ మంత్రులపైన, విశ్వాసం ప్రజలు కోల్పోయారు. ఈ సభ కోల్పోయింది. అందుకనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాము. ఒకటి స్వామినాథన్, హుడా కమిటీ రిపోర్టులను అమలు చేసే బాధ్యత మీరు తీసుకోవాల్సింది. కేంద్రంలో మీ ప్రభుత్వం ఉంది. ఇక్కడ మీరున్నారు. కనీసం ఈ రెండు విషయాల్లో మీరు న్యాయం చేయాల్సింది. ఇది జరిగుంటే రైతులు అప్పుల్లో ఉండే వారు కాదు. దీనికి ప్రధాన కారణం రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే అది ప్రభుత్వం చేయించిన హత్యలే తప్ప ఇంకొకటి కాదు. నేను ఒక్కటే అడుగుతున్నాను. రైతు వ్యవసాయం చేసి నష్టపోవాలా అని అడుగుతున్నాను. తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా ఉన్నాం. రైతు ఏదైతే పెట్టుబడి పెడతాడో ఆ పెట్టుబడులన్నీ ఏ వరదలు వచ్చినా, కరువు వచ్చినా అతన్ని కాంపెన్సేట్ చేయాలి.

మీ ప్రభుత్వంలో రాజశేఖరరెడ్డి గారు చేసిన చెడ్డ పనుల ఫలితాలను ఈరోజు మనం అనుభవిస్తున్నాం. ఈ రోజు మీరు కూడా యివే పనులు చేస్తే భవిష్యత్తులో అనుభవిస్తాం. అందుకని ఈ హౌస్‌లో గాని, బయట గాని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

ఈరోజు నేను చెప్పడం కాదు. ఎప్పుడైనా సరే మళ్లీ తెలుగుదేశం పార్టీ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టి రైతులను ఆదుకుంటామని మీ ద్వారా రైతులందరికీ హామీ ఇస్తున్నాను. మూడవది కరువు, కరెంటు కోత. పంటలు నష్టమైపోయాయి. కాంపెన్సేషన్ ఇవ్వడం లేదు. దానికి మీరేమో కేంద్రానికి రాశాము, కాబట్టి వస్తాయనేది కాదు. దానికి మీరు సరైన సమయంలో స్పందించలేదు. దీనికి కూడా ఈ రోజు మేము అవిశ్వాసం పెడుతున్నాము. 2009 ఎన్నికల్లో మీరు వ్యవసాయానికి 9 గంటల ఉచిత కరెంటు ఇస్తామన్నారు. 7 గంటలన్నారు, నాలుగైదు గంటలు కూడా ఇవ్వలేదు. 9 గంటలపాటు మీరు కరెంటు ఇవ్వలేదు కాబట్టి మేము ఈ అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. అదే మాదిరిగా కౌలు రైతులు, కూలీలు పనులు లేక ఇబ్బందులు పెడుతున్నారు. అలాంటి కౌలు రైతులు కూలీలకు ఉపాధి కల్పించలేకపోయారు దానికి కూడా ఈ అవిశ్వాస తీర్మానం పెడుతున్నాము. అదేమాదిరిగా పంటల బీమా అస్తవ్యస్తంగా తయారయ్యింది.

దాన్ని పటిష్టంగా, రైతులకు అనుకూలంగా మీరు చేయలేకపోతున్నారు. దీనికి అనుకూలంగా మేము అవిశ్వాస తీర్మానం పెడుతున్నాము. వ్యవసాయానికి ప్రత్యేకమైన బడ్జెట్ పెట్టమన్నాం. కనీసం ఒక్కమాట మీరు చెప్పలేకపోతున్నారు. దీన్ని కూడా ఈ అవిశ్వాస తీర్మానంలో చేరుస్తున్నాం. ఇదిగాకుండా రైతుల ఆత్మహత్యలకు మీరు కారణం. మీరిచ్చే డబ్బులు కూడా సరిగ్గా ఇవ్వడం లేదు. 13 కండీషన్లు పెట్టారు. అనేక విధాలుగా ఇబ్బంది పెడుతున్నారు. అవన్నీ చూస్తే రైతుల్ని కావాలనే ఇబ్బంది పెడుతున్నారు. దానికి కూడా ఈ అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. ఈ రోజు రుణాలు తీసుకున్నారు. పాత బకాయిలున్నాయి. మళ్లా ఫ్రీగా ఇస్తామంటున్నారు. ఫ్రీగా ఇచ్చేది ఇవ్వండి. పాత బకాయిలు పూర్తిగా మీరు కాంపెన్సేట్ చెయ్యాలి, దానికి డబ్బులివ్వాలి. అవి కూడా ఇవ్వలేదు. దానికి కూడా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. ఇవి కాకుండా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రణ చేయలేకపోయారు, పూర్తిగా ఫెయిలయ్యారు. దీనిక్కూడా మీ మీద అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం.

ఇది గాకుండా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించలేకపోయారు. పూర్తిగా మీరు ఫెయిల్ అయ్యారు. దీనికి నిరసనగా మేము అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారు, చదువులు ఇబ్బంది అయ్యాయి. మీరు ఇస్తామని మోసం చేశారు, రీయింబర్స్‌మెంటు ఇవ్వలేదు. వెల్ఫేర్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వలేదు. హాస్టల్స్ అధ్వాన్నంగా ఉన్నాయి. దీనికి నిరసనగా మేము అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. సంక్షేమం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. మీరు పెద్ద ఎత్తున బాక్సులు వేశారు, వచ్చిన ఆదాయాన్ని పూర్తిగా మీ అవినీతిలో ఖర్చు పెట్టారు, వాళ్లను ఆదుకోలేకపోయారు. దానికి కూడా మేము అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. మీరు ఏడున్నర సంవత్సరాలుగా పూర్తిగా అవినీతిలో ఉన్నారు. దొరికింది దోచుకుంటున్నారు. రాష్ట్ర సంపదను లూటీ చేస్తున్నారు. దీనికి నిరసనగా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం ప్రజలు అనాథలుగా మారారు, ప్రభుత్వంలో ఉన్న వాళ్లు మాత్రం వారి ఇష్టానుసారంగా ప్రజల ఆస్తులను లూటీ చేసే పరిస్థితికి వచ్చారు. దీనికి నిరసనగా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. కుక్క కాటుకు మందులేదు, డెంగ్యూకు మందులు లేవు. ప్రభుత్వ ఆసుపత్రులు ఎక్కడ చూసినా పడకేసే పరిస్థితి వచ్చింది. అక్కడ డాక్టర్లు లేరు. అధ్యక్షా, వీళ్లకు ఆనందం, నవ్వుతారు, ఇది మంచిది కాదు. ఈ రోజు కుక్క కరిస్తే, ఆ మనిషి, మళ్లీ భార్యను కరుస్తాడేమోనని భయపడే పరిస్థితి వచ్చిందంటే ఎంత అనాగరికమో మీరు ఆలోచించాలి. ఆరోగ్య శాఖ పూర్తిగా పడకేసింది. మందులు లేవు, డాక్టర్లు లేరు, దీనికి నిరసనగా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం.

అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ ఎక్కడ కూడా లేదు. సెటిల్‌మెంట్లు చేసుకుంటున్నారు. మహిళలపై దాడులు జరుగుతున్నాయి. విజయవాడకు వెళ్లి సెటిల్‌మెంట్లు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మీరొకసారి ఆలోచించాలి. హైదరాబాద్‌లో ప్రతిరోజూ సెటిల్‌మెంట్లే తప్ప మరొకటి లేదు. దీనికి నిరసనగా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం.. కేంద్రాన్ని ఒప్పించలేకపోయారు, మన న్యాయమైన కోర్కెలను సాధించలేకపోయారు. మనకు అన్యాయం

జరిగింది. మేము రిపీటెడ్‌గా చెప్పాం. అయినా కూడా మీరేమీ చేయలేకపోయారు. మీ స్వార్థం కోసం, మీ అధికారం కోసం పాకులాడారే తప్ప రాష్ట్రం కోసం ఎక్కడా మాట్లాడిన పరిస్థితి లేదు. దానికి నిరసనగా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఫెయిలయ్యారు, పేదవాళ్ల సమస్యలను పరిష్కరించడంలో ఫెయిలయ్యారు. అన్ని రంగాలలో ఈ ప్రభుత్వం విఫలమైంది. మేము అనేకసార్లు హెచ్చరించాం.. అయినా ఈ ప్రభుత్వం వినలేదు. ఈ రోజు రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలంటే ఈ ప్రభుత్వం ఒక్క నిమిషం కూడా అధికారంలో కొనసాగడానికి వీలు లేదు, ఆ అర్హత ఈ ప్రభుత్వానికి లేదు. అందుకే అవిశ్వాస తీర్మానం పెట్టాం.

మేమేదో దొడ్డి దారిన అధికారంలోకి రావాలని మాకు లేదు. మేము ప్రజల్లోకి వెళతాం, ప్రజలతో ఉంటాం, మీరు చేసిన పనికి ప్రజలంతా కోపంగా ఉన్నారు కాబట్టి వాళ్ల కోరిక ప్రకారం ఈ రోజు తెలుగుదేశం పార్టీ తరఫున అవిశ్వాస తీర్మానం పెట్టాం. విజ్ఞులు ఒకసారి ఆలోచించండి, అందరూ ఒకసారి ఆలోచించండి. ఈ ప్రభుత్వం వల్ల లాభం లేదు. ఈ అవిశ్వాస తీర్మానం పాస్ కావడానికి ఏకగ్రీవంగా అందరూ సహకరించండి. ఎవరైనా అవినీతిలో ఇన్వాల్వ్ అయి ఉంటే తప్ప, మిగతా వారందరూ కూడా కలిసిరండి. అధికారంలో కొనసాగడానికి ఈ ప్రభుత్వానికి అర్హత లేదు. అలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం.. అనిశ్చిత పరిస్థితిని తొలగించి ఈ రాష్ట్రాన్ని కాపాడుకుందాం. రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు. మళ్లీ ఈ రాష్ట్రాన్ని రీబిల్ట్ చేసుకోవాలి, కాపాడుకోవాలి, అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి. దానికి ముందుకు రావలసిందిగా అందరినీ కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.



ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లు - 2013పై చర్చ

25 జనవరి, 2014

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మనకు రాజ్యాంగం ఉంది కాబట్టి చట్టసభల సభ్యులుగా మనమందరం రాజ్యాంగం ప్రకారం పనిచేయాలి. రాజ్యాంగం ప్రకారమే పార్లమెంట్, ముఖ్యమంత్రి, సభాపతి, ప్రధానమంత్రి, రాష్ట్రపతి గారు పనిచేస్తారు. రాజ్యాంగంలో అన్ని విషయాలు చాలా స్పష్టంగా పొందుపరచి ఉన్నాయి. ఇపుడు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఒక మాటన్నారు. నాకు తెలియకుండా ఢిల్లీ నుంచి వచ్చిందని, బిల్లు అంతా తప్పులతడకగా ఉందని అన్నారు. ముసాయిదా బిల్లులో చాలా డేటా ఉంది. ఆ డేటా ఎక్కడి నుంచి వచ్చింది? కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకున్నారా, మీరు రాష్ట్రం నుంచి పంపించారా, లేక మీ కార్యదర్శులు పంపించారా? అంబేద్కర్ గారు గతంలో ఈ విధంగా చెప్పారు. "In this connection, we may also refer to what Dr.Ambedkar had to said, while answering a debate in the Constituent Assembly in the context of very Articles 355,356 and 257 of the Constitution of India, he had further emphasized that not withstanding the fact that there are many provisions in the Constitution where under the Centre has given powers to override the states. Our Constitution is a fed-

eral constitution. It means that the states are sovereign in the field which is left to them'' మీరు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నప్పుడు కేంద్రం మీకు తెలియకుండా సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకొన్నదా?

ఎందుకు అంటున్నానంటే విభజన, సమైక్యం అనేది కాదు ఇక్కడ ఇష్యూ. నేను అడిగేది మన భారతదేశం ఫెడరల్ స్ఫూర్తితో పని చేయాలి తప్ప కేంద్రం రాష్ట్రాన్ని ఓవర్ డామినేట్ చేయడానికి అధికారం లేదు. There should be clarity. సమాచారం ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పోయి ఉంటే మీకు తెలియకుండా మీ సెక్రెటరీ పంపించి ఉంటే ఇది తప్పు. మిమ్మల్ని డిస్ మిస్ చేసి వాళ్లు పంపించుకోవాలి తప్ప లేకపోతే...

అధ్యక్షా, వాళ్లు విభజన కోసం సమాచారం అడిగితే మీరు ఇచ్చారు. వాళ్ళు చాలా విషయాలు చెప్పారు. అధ్యక్షా, అంబేద్కర్ గారు తేదీ 25.11.1949న ఒక మాట చెప్పారు. ''However good Constitution may be bad, it is sure to turn out to be bad because those who are called to work, it happen to be backlog. However, the Constitution may be, it may turn out to be good if those who are called to work, it happen to be good a lot. The working of the Constitution does not depend only upon the nature of the Constitution. The Constitution can provide only organs of the State such as Legislature, Executive and Judiciary. The factors on which the working of these organs of the State depend upon the people or the political parties, they will set up as their instruments to carry out their wishes and their politics.''

అదే జరుగుతోంది ఇక్కడ, బిల్లంతా తప్పులతడక అని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. బిల్లును ఇష్టానుసారంగా పంపించారు. బాధేస్తున్నది. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు ఒక డిగ్నిటీ ఉంది. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా నుంచి వచ్చిన లెటర్‌లో 22వ తేదీ కొట్టేసి 23వ తేదీ వేశారు. ఈ బిల్లును పార్లమెంటుకు పంపించాలని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అంటారు. ఎక్కడకి పోతున్నాం? అన్నీ తప్పులు జరుగుతున్నాయి. మీరు రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్నారు. తప్ప ఇంకొకటి కాదు. ఒక బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి ఫెడరల్ స్పిరిట్‌లో అథారిటీగా ఉన్నప్పుడు ఆయన నాకు తెలియకుండా బిల్లు వచ్చింది, అన్నీ తప్పులు వచ్చాయి అని ఆయన చెప్పే పరిస్థితికి వచ్చారు. జానారెడ్డి గారు కూడా మాట్లాడారు. వ్యక్తులు ముఖ్యం కాదు వ్యవస్థలు ముఖ్యం. రాజ్యాంగం ముఖ్యం. ఇన్‌స్టిట్యూషన్స్ ముఖ్యం. నన్ను చాలా మంది ఎగతాళి చేశారు. ఇక్కడున్న వాళ్లందరూ నన్నే కాన్సన్‌ట్రేట్ చేస్తూ మాట్లాడారు. వాటన్నింటికీ నేను మాట్లాడేటప్పుడు చెబుతాను. రాజ్యాంగాన్ని అధిగమించి విచ్చలవిడిగా చేయడానికి ఎవరికీ అధికారం లేదు. కానీ అదే జరుగుతున్నది. రాజ్యాంగాన్ని అధిగమించారు, ఇన్‌స్టిట్యూషన్స్ మొత్తం ఇష్టానుసారంగా వయలేట్ చేశారు. ముఖ్యమంత్రి గారి స్పీచ్ చూస్తే అదే అర్థమవుతున్నది. ఆయన కూడా హెల్ప్‌లెస్ సిట్యుయేషన్‌లో ఉన్నానని చెబుతున్నారు. అసెంబ్లీకి అధికారం ఉంది, రాష్ట్రానికి

అధికారం ఉంది, పార్లమెంటుకు అధికారం ఉంది, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు అధికారం ఉంది, ప్రైమ్ మినిస్టర్ గారికి కూడా అధికారం ఉంది. కానీ పరిమితులు కూడా ఉన్నాయి. ఇది క్వాసీ ఫెడరల్ యూనియన్. రాష్ట్రాధికారాలు కేంద్రం తీసుకోవడానికి లేదు. కేంద్రం అధికారాలు రాష్ట్రం ఎక్సర్‌సైజ్ చేయడానికి లేదు. రెండూ కలిసి ప్రజల మంచి కోసం పనిచేయాలి తప్ప ఇష్టానుసారంగా పని చేయడానికి వీలు లేదని రాజ్యాంగంలో చాలా స్పష్టంగా చెప్పారు. ముఖ్యమంత్రి గారు ఇప్పుడు ఏదైతే చెప్పారో మొదటి నుంచి ముఖ్యమంత్రి గారు దానిని **ascertain** చేసుకోవాలి.

ఈరోజు ఆయన ఉల్లంఘనల గురించి చెప్పారు. ఏడు రోజులు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి ఇవన్నీ ఉల్లంఘనలు జరిగాయని నేను గతంలోనే చెప్పాను. ఆరోజే దీనిని **ascertain** చేసి ఉండాల్సింది. విభజనా, సమైక్యమా కాదు ఇక్కడ ఇష్యూ, కేంద్రం, రాష్ట్రం ఫెడరల్ స్పిరిట్, వ్యక్తులు ముఖ్యం కాదు. రాజ్యాంగం శాశ్వతం. దానిని ఆమోదించే వ్యక్తులు గానీ అమలుచేసే వ్యక్తులు గానీ రాగద్వేషాలకు అతీతంగా, రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా పని చేయవలసిన అవసరం ఉంది. కానీ అదే ఇక్కడ జరిగింది. దాని వల్లనే ఇన్ని సమస్యలు వచ్చాయి. ఇంత డిఫెక్టివ్ బిల్లు అయితే బిల్లు పెట్టినప్పుడే మీరెందుకు అపోజ్ చేయలేదు. ఎందుకు చేసి ఉండకూడదు. మీకు తెలుసు కదా? అధికారంలో ఉన్నప్పుడు ప్రొసీజర్స్ అన్నీ చెప్పడానికి మీకు అన్నీ డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. ఆరోజు మీరు ఎందుకు చెప్పలేకపోయారు? ఇన్ని రోజులు ఎందుకు మీరు సైలెంట్‌గా ఉన్నారు. అందువల్లనే మీరూ, నేను అందరం ఆలోచించాల్సింది రాజ్యాంగ పరిధిలో పని చేయాలి తప్ప ఇష్టానుసారంగా రాజ్యాంగాన్ని వక్రీకరించి ఏ రాజకీయ ప్రయోజనాల కోసమో, ఏ పార్టీని ఉద్దేశించో ఇష్టానుసారంగా చేస్తే దానిని మన ఇష్ట ప్రకారం ఆమోదించడానికి సిద్ధంగా లేమని చెప్పడానికే నేను ప్రయత్నం చేస్తున్నాను.

అధికారంలో ఉన్నప్పుడు ప్రొసీజర్స్ అన్నీ చెప్పడానికి మీకు అన్నీ డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. ఆరోజు మీరు ఎందుకు చెప్పలేకపోయారు? ఇన్ని రోజులు ఎందుకు మీరు సైలెంట్‌గా ఉన్నారు.

అధ్యక్షా, నేను సోమవారం సమయం అడిగాను. సమైక్యమా లేక విభజనకు అనుకూలమా అని అందరూ అడిగారు కదా? ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా సమైక్యమని చెప్పారు. అందరూ మాట్లాడినప్పుడు నేను విన్నాను. ప్రతీ ఒక్కరూ నన్ను దృష్టిలో పెట్టుకునే మాట్లాడారు. ఖచ్చితంగా సోమవారం అన్ని విషయాలు చెబుతాను. మీరందరూ ఎవరెవరు మాట్లాడారో.....

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

మీరు చాలా తెలివైన వాళ్లు కదా? మొన్నటి వరకూ సమాచారం పంపించిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాత్రం చెబుతున్నారు కాబట్టి మీరు చాలా తెలివైన వారు. చాలా తెలివెక్కువై పోయి మీరు మాట్లాడుతున్నారు. అన్ని విషయాలు మాట్లాతాను. ఎవరు ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం, ఎవరు ఈ తెలుగు జాతి ప్రయోజనాల కోసం ఉన్నారో సోమవారం చెబుతాను. మీరు కూడా సమయమిచ్చారు కాబట్టి నేను సోమవారం మాట్లాడతాను.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి నేను చెప్పింది, మీరు సభా నాయకుడు, ప్రభుత్వాధినేత. మీరు ప్రభుత్వాధినేతగా ఏ బిల్లునైనా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు పంపించినా ఇంక ఎవరికి పంపించినా, ఆ బిల్లు అంతా లీడ్ చేయడానికి మీకు బాధ్యత ఉంది. బాధ్యత ఉన్నప్పుడు ఆ బిల్లులో తప్పుంటే 23 రోజులు చర్చ జరిగిన తర్వాత ఈ రోజు ఎందుకు ఆ విషయాన్ని తీసుకొస్తున్నారు? అప్పుడే మాట్లాడాలి కదా! మీరు అప్పుడే తిరిగి పంపించాలి కదా! మీకు ఒక బాధ్యత ఉందంటున్నాను. ఆ బాధ్యతను సక్రమంగా మీరు నిర్వహించలేదనేది నా అభిప్రాయం.

రెండవది, కేంద్రం ఇన్ఫర్మేషన్ అడిగింది, ఇవన్నీ ఉన్నాయని స్పష్టంగా మీరు ఆరోజే చెప్పి ఉండాల్సింది. ఆ ఇన్ఫర్మేషన్‌ని పంపించడం కూడా మీకు తెలిసే పంపించారన్నారు. నేను అందుకే అడిగాను, తెలిసి పంపించి ఉంటే ఫెడరల్ స్పిరిట్‌కి వ్యతిరేకం కాదు. ఒక వేళ కేంద్రం అడిగిన విషయం మీకు తెలియకుండా చీఫ్ సెక్రటరీ పంపించి ఉంటే అది తప్పకుండా నేరమయ్యేది, నేను దానిని కాదనలేదు. అందుకే నేను కన్ఫర్మేషన్ అడిగాను. అదే మాదిరిగా ఈ రోజు బిల్లులో ఉండే లోపాలను ఆ రోజు మీరు ఎత్తి చూపించి, సరైన బిల్లు వస్తే తప్ప మేము చర్చించమని అంటే కరెక్టుగా ఉంటుంది. లోపభూయిష్టమైన బిల్లుని ఇక్కడ చర్చించడానికి మనం సిద్ధంగా లేము. మన అధికారాలను ఢిల్లీకి తాకట్టు పెట్టడానికి ఈ అసెంబ్లీ సిద్ధంగా లేదని మరొకసారి మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. ఈ రోజు మీరు ముఖ్యమంత్రిగా ఉంటారు మూడు నెలల తర్వాత మీరు అక్కడ ఉండకపోవచ్చు, మరొకరు రావచ్చు. ఇంతకు ముందు నేను అక్కడ ఉన్నాను, ఇక్కడకు వచ్చాను. అది వేరే విషయం. కానీ రాజ్యాంగాన్ని పర్యవేక్షించాల్సిన బాధ్యత మన పైన ఉంది. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోండి. రాజ్యాంగాన్ని పర్యవేక్షించేటప్పుడు మీరు ఈ విషయాలను గుర్తు పెట్టుకోవాలి.. కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 356ను తెలుగుదేశం పార్టీ పైన ఉపయోగించి ఎన్‌టీ రామారావు గారిని ముఖ్యమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేస్తే, ఢిల్లీ మెడలు వంచి ఎన్‌టీ రామారావు గారిని తిరిగి ముఖ్యమంత్రిగా చేపించిన ఘనత తెలుగుజాతిదని తెలియజేస్తున్నాను. మీలో కూడా అటువంటి కర్తవ్యం రావాలి. ఎమ్మెల్యేలేదో ఆ పక్క ఈ పక్క మాట్లాడటం కాదు. మనమందరం ఎవరైనా సరే రాజ్యాంగాన్ని అతిక్రమించినా, ధిక్కరించినా, ఇష్టానుసారంగా చేసినా దానిపైన పోరాడాల్సిన బాధ్యత, మన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ శాసనసభకు ఉంది. ఈ శాసనసభ ఎవరి కిందనో పని చేయడం లేదు. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పంపించినా కూడా మీరు పంపించినది లోపభూయిష్టంగా ఉందని తిరిగి పంపించే సర్వహక్కులు ఈ శాసనసభకు ఉన్నాయి. ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి.

అధ్యక్షా, జానారెడ్డి గారు ప్రస్తావించిన అంశానికి సంబంధించి నేను చెబుతాను. భారత రాష్ట్రపతి గారు గానీ, ప్రధాన మంత్రి గారు గానీ, లోక్‌సభగానీ, అసెంబ్లీ గానీ, స్పీకర్ గారు గానీ, ముఖ్యమంత్రి గారు గానీ, గవర్నర్ గారు గానీ అందరం కూడా రాజ్యాంగ పరిధిలో పనిచేస్తున్నాం. ఎప్పుడైతే భారత రాష్ట్రపతి గారు తప్పుడు బిల్లును అసెంబ్లీకి పంపిస్తే ఆ బిల్లు పైన మనం చర్చించాల్సిన అవసరం లేదు. బిహార్ రాష్ట్రం కూడా భారత రాష్ట్రపతి గారు ఆ

రాష్ట్ర విభజనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీకి పంపిస్తే, తిరిగి ఆ బిల్లును పంపించింది. సర్వహక్కులు ఈ అసెంబ్లీకి ఉన్నాయి. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి జానారెడ్డి గారు. ఈ అసెంబ్లీ ఎవరికీ సర్వెంట్ కాదు. స్వయంప్రతిపత్తి కలిగిన అసెంబ్లీ ఇది. మన నిర్ణయాలు మనం చేసుకునే హక్కు మనకు ఉంది. మన నిర్ణయం అవసరం లేకపోతే ఈ బిల్లు మన దగ్గరకు రాదు. ఆ విషయం కూడా మీరు గుర్తుపెట్టుకోవాలి.

అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. ఈ అంశం పైన డిబేట్ జరగాలి. భారత రాష్ట్రపతి గారు కాబట్టి లోపభూయిష్టమైన బిల్లును అసెంబ్లీకి పంపించినా గానీ లేకుంటే భారత ప్రభుత్వం కాబట్టి పెద్దరికంతో పెద్దన్న పాత్ర పోషిస్తే ఈ అసెంబ్లీలో ఇష్టానుసారంగా అనుసరించడానికి మనం సిద్ధంగా లేము. మన హక్కులను మనం కాపాడుకుందాం. అందుకే ముఖ్యమంత్రి గారిని నేను అడిగాను. ఒక విషయం గురించి చాలా స్పష్టంగా అడిగాను, ముఖ్యమంత్రి గారికి తెలిసి సమాచారం పంపించారు కాబట్టి సరిపోయింది. అదే ముఖ్యమంత్రి గారికి తెలియకుండా సమాచారం పంపించినట్లయితే కేంద్ర ప్రభుత్వం ఈపాటికే చాలా తప్పు చేసినట్లవుతుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం యాక్షన్ తీసుకోవాల్సి వస్తే ఈ ముఖ్యమంత్రి గారిని డిస్‌మిస్ చేయమనండి. కొత్త ప్రభుత్వాన్ని గానీ, గవర్నర్ రూల్‌ను గానీ పెట్టుకోమనండి. కానీ ఆ పనిచేయడానికి కూడా వీలు లేదు. వివరంగా చెబుతాను. ఎందుకంటే మన మందరం కూడా రాజ్యాంగానికి లోబడే పనిచేస్తున్నాం. డెమోక్రసీ రోజురోజుకు మెచ్యూర్ అవుతోంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలి. నేను అన్ని విషయాలను సోమవారం నాడు ఈ సభలో ప్రస్తావిస్తాను. మీ అందరి కంటే ఎక్కువ అనుభవమున్న వ్యక్తిని నేను. ఎనిమిది సంవత్సరాల ఎనిమిది నెలల కాలం తెలుగుదేశం పార్టీ తరఫున ముఖ్యమంత్రిగా పనిచేశాను. రెండు పర్యాయాలు ప్రతిపక్షనాయకుడిగా ఉన్నాను. దేశ రాజకీయాలను కూడా శాసించాను. దేశ రాజకీయాల్లో కూడా మా పార్టీ పార్టిసిపేట్ చేసి కీలకపాత్ర పోషించింది. కాబట్టి ఇష్టానుసారంగా ఎవరికి వాళ్లు రాజ్యాంగం ఉల్లంఘిస్తుంటే, చూసి మన హక్కులను ఈ విధంగా వాళ్లకు ధారాదత్తం చేయడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా లేదని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

విద్యుచ్ఛక్తి ఒప్పందాలపై సమీక్ష

ప్రభుత్వ తీర్మానం

13 డిసెంబర్, 2005

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ ఇష్యూ ఎందుకు వచ్చిందో రోశయ్యగారు, అదే మాదిరిగా ఈ సభ అంతా ఆలోచించుకోవాలి. ఇదే హౌస్‌లో చాలాసార్లు డిస్‌కషన్‌కు వచ్చింది. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా పదే పదే ఈ పీపీఏల మీద పెద్దఎత్తున చర్చకు వచ్చాయి. వేరే రాష్ట్రాల్లో ఏవిధంగా పీపీఏలు చేసుకున్నారు, వాటిని సి.ఏ.ల కింద ఏవిధంగా కవర్ చేసుకున్నారు, ఏవిధంగా ఈ ప్రాజెక్టు ఎస్టిమేట్లను ఫైనలైజ్ చేశారు అన్నీ కూడా చర్చించాము. అదేవిధంగా ఆ రోజున లీగల్ హర్డల్స్ కూడా డిస్‌కషన్ చేసుకున్నాము. ఆ రోజున స్పెక్ట్రమ్, జి.వి.కె.లతో మేము ఒప్పందాలు చేసుకోలేదు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న పీపీఏలు ఇవి. మొట్టమొదటిసారిగా ప్రైవేట్ సెక్టార్‌లో జీవీకే, స్పెక్ట్రమ్ పవర్ ప్రాజెక్టులు వస్తున్నాయని అప్పటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు ఎక్కడకు పోయినా చెప్పారు. ఆ విధంగా మీరు చేసుకున్న పీపీఏలు ఇవన్నీ.

అదేమాదిరిగా ఇవన్నీ కూడా మనం చర్చకు వచ్చేటప్పుడు పదే పదే చెప్పారు. మేము తగ్గిస్తాము ఇది జరుగుతుందని చెప్పడమే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వం దారుణమైన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకుంది, వాటిని సమీక్ష చేసి సవరిస్తే రు.350 కోట్లు మిగులుతాయి, ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అది చాలు అని అన్నారు. వాటిని సవరిస్తే పేదలకు ఇచ్చే కరెంటు ధరలు బాగా తగ్గుతాయని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఒప్పందాలు సవరిస్తామని మీరే చెప్పారు. ఆ రోజుకు, ఈ రోజుకు రూల్సు మారలేదు, చట్టాలు మారలేదు. ఇటీవల ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ పీపీఏలు సమీక్షించడం ద్వారా ధరలు తగ్గించి ఆ ధరలతో ఉచిత విద్యుత్ ఇస్తామని మీరు ఎన్నికల ముందు చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత మాట మరచిపోయారని వారు రిమైండ్ చేశారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు చూస్తే, మేము మరచిపోలేదు, అధికారంలోకి రాగానే పీపీఏల సమీక్షకు చాలా ప్రయత్నించాము, వారు మొండిగా ఉన్నారు, వారి వద్ద గత ప్రభుత్వంలో కుదుర్చుకున్న కట్టుదిట్టమైన ఒప్పందాలున్నాయి, మేము తగ్గమంటున్నారు. తగ్గించవలసిన అవసరం లేదంటున్నారు, చట్ట వ్యతిరేకంగా ఏమి చేయలేము కదా, పీపీఏలను సమీక్షించి తగ్గించడం సాధ్యం కాదని స్పష్టమైంది. ఈ ఒప్పందాలు

రద్దు చేయడానికి ఏమైనా మార్గాలున్నాయా అని ఆలోచిస్తున్నామని వారు మాట్లాడారు.

రోశయ్యగారూ మీరు ఇన్ని రోజులు ఆలోచించారు. మీరు మరల గెయిల్ విషయం తీసుకువస్తున్నారు. గెయిల్ ప్రయివేటు సంస్థ కాదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సంస్థ, పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ అది. ఒకవేళ ఆ విధంగా ఆ రోజు చెప్పినప్పుడు దానిపైన పీపీఏలు వస్తే కంప్లసరీగా ఆనర్ చేయవలసిన బాధ్యత గెయిల్ పైన ఉంది. మీరు ఆ విధంగా ఒత్తిడి తేవడంపోయి, తిరిగి మమ్ములను బ్లేమ్ చేయాలని చూస్తున్నారు. అది కరెక్ట్ కాదు. ఒకవేళ మీరు చేయలేకపోతే అది మీ తప్పు. ఎన్‌టీపీసీ సింహాద్రి మూడు రాష్ట్రాలకు ఇవ్వవలసి వస్తే ఆరోజు ప్రధానమంత్రి దేవెగౌడ గారు, ఫైనాన్స్ మినిస్టరు చిదంబరం గారు అడ్డం పడితే నేను పోరాడి 100 శాతం డెడికేషన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ 1,100 మెగావాట్సు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. ఈరోజు ఇక్కడ ఎంపీలున్నారు, కేంద్రంలో యూపీఏ ఉంది, మీరు ఉన్నారు. మీరు ఎందుకు ఒత్తిడి తేలేకపోతున్నారు? మమ్ములను దానికి బ్లేమ్ చేయడం కరెక్ట్ కాదు.

కాబట్టి రిమైండ్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఎల్‌వీఎస్ గురించి చెప్పారు. అది ఎవరు ఇచ్చారు? మీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చారు. అంతకుముందు కోర్టుకు వెళితే మీరు ఎందుకు అప్పీలుకు వెళ్లలేకపోయారు? ఆ విషయాలు మరచిపోయి దానికి కూడా తిరిగి మమ్ములను బదనాం చేసే పరిస్థితి వస్తే బాగుండదు. రోశయ్యగారు మీ వయస్సు తగ్గేది కాదు. మీరు చేసిన తప్పుకు తిరిగి మమ్ములను బ్లేమ్ చేయాలని చూస్తున్నారు. ఇది వాస్తవం కాదు, మంచిది కాదు. ఆ రోజు చట్టాలు మీకు బాగా తెలుసు. సీబీసీఐడీ అన్నారు. సీబీసీఐడీ ఏమి చేసింది? తగ్గిస్తామని అన్నారు. అవసరమైతే చర్యలు తీసుకుంటామన్నారు, ఎందుకు తీసుకోలేదు. ఈ రోజు వారు చెప్పారని అన్నారు. ఆ రోజు అదేరూల్సు, అవే చట్టాలున్నాయి. ఆ రోజు మీరు చెప్పింది తప్పయితే ప్రజలకు క్షమాపణ చెప్పవలసిన బాధ్యత మీపైన ఉంది. ఆ రోజు మాకు తెలియకుండా చేశాము, చట్టాలు చదువుకోలేదు. ఈ రోజు చట్టాలు చదువుకున్నాము, ఏమి చేయలేకపోతున్నామని మీరు క్షమాపణ చెప్పగలిగితే బాగుంటుంది. కాదంటే మీరు ఏ మాట అయితే చెప్పారో, ఆ మాటకు తప్పకుండా తగ్గించవలసిన అవసరం ఉంది. ఇప్పటికి 20 నెలలు అయింది. ఇప్పటికీ ఏమి చేయకుండా ఇంకా తిరిగి మమ్ములను బ్లేమ్ చేసే పరిస్థితి తేవద్దు. సీఐఏ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్. ఏ ప్రాజెక్టు ఇచ్చినా వారు స్క్రూటినీ చేశారు. ఆ రోజు ఇచ్చిన ప్రాజెక్టులలో వేరే రాష్ట్రాలు ఇచ్చిన వాటి కంటే మన పీపీఏలు తక్కువగా ఉన్నాయి. అది వాస్తవము. ఆ విషయం ఆ రోజు చెప్పాము, ఈ రోజు కూడా చెబుతున్నాము. కాని రెండుసార్లు మాట మార్చింది మీరు కాబట్టి ఏది వాస్తవమో ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది.

ఒక్కటి మాత్రం వాస్తవం. ఫూల్ ప్రూఫ్ అగ్రిమెంట్ చేసుకున్నారు కాబట్టి దానిని తిరగదోడటం కష్టం అవుతుందని చెప్పిన విషయం వాస్తవం. అది చేయలేకపోతున్నాము. ఎందుకు చేయలేకపోతున్నాము అంటే వాళ్లు పీపీఏను మా ముఖాన చూపించి చేతనైతే ఏమన్నా చేసుకోమని అంటున్నారు. రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన ఇంటరెస్ట్‌ను ఈ పి.పి.ఏ ద్వారా అడ్డగోలుగా అమ్మిపారేసి టోటల్‌గా సేలౌట్ చేసిన పరిస్థితిని చూడమని కోరుతున్నాను.

అదే విధంగా ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఏదైతే చెప్పారో, తప్పుడు, దొంగ అగ్రిమెంట్ చేసుకున్నారని చెప్పారో అది తెలుగుదేశం పార్టీ పవర్‌లో ఉన్నపుడు జరగలేదు. 1993లో ఇదే కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నపుడు, రోశయ్యగారు మినిస్టరుగా ఉన్నారు. అప్పుడు స్పెక్ట్రం, జీవీకె అగ్రిమెంట్ జరిగింది వాస్తవమా కాదా అని రికార్డు చూసుకోవాలి. తప్పుడు దొంగ అగ్రిమెంట్ చేసుకుంది ఆ రోజు తప్ప తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కాదు. ధైర్యం ఉంటే సమాధానం చెప్పాలని నేను ముఖ్యమంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను. అగ్రిమెంట్ ఆ రోజు జరగకపోతే నేను రాజీనామా చేస్తాను, లేకపోతే ముఖ్యమంత్రిగారు రాజీనామా చేస్తారా? చెప్పాలని కోరుతున్నాను.

డా వై.ఎస్.రాజశేఖరరెడ్డి: నేను అడిగిన వాటికి జవాబు చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఆ రోజు అగ్రిమెంట్ జరిగితే 23.1.97న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 144 పైసల నుండి 129 పైసలకు అంటే 15 పైసలు తగ్గించి 18 సంవత్సరాలలో రూ. 444 కోట్లు కన్సెషన్ చేయగలిగాము. 93లో జీవీకె రివ్యూ చేసి, ఫిక్స్‌డ్ కాస్ట్ 136 పైసల నుండి 131 పైసలుగా చేసి 5 పైసలు తగ్గించాము. తద్వారా 18 సంవత్సరాలలో రూ. 144 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా చేశాము. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత రివ్యూ చేసి తగ్గించారు తప్ప ఇంకొకటి కాదు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే ముఖ్యమంత్రిగారు రెచ్చగొట్టే విధంగా ప్రభుత్వంలో ఉండి మాట్లాడడం చాలా దారుణం, అన్యాయం, అనాగరికం. రెండవసారి ఎ.పి.జి.పి.సి.ఎల్ భారతప్రభుత్వం సెమీ ఆర్గనైజేషన్ మేము అధికారంలో ఉన్నపుడు వచ్చింది. ఎల్.వి.ఎస్ గురించి మాట్లాడుతున్నపుడు ఇటీవల కాలంలో ఏమైనా సమస్యలు వస్తే కోర్టుకు వెళ్లాలి. మీరు ఏ కోర్టుకు వెళ్లారు, తీర్పు ఏమి వచ్చింది? వాస్తవాలు చెప్పండి. ఎందుకు పోలేకపోతున్నారు, ఆ యూనిట్ ఎవరిది అనేది చెబితే ప్రజలకు తెలుస్తుంది. వాస్తవాలు బయటకు వస్తాయి. కోనసీమ, ఓక్‌వెల్, టి.ఎస్.సి.ఎల్, గౌతమి, వేమగిరి ప్రాజెక్టులకు 95 పైసల వంతున ఫ్యూయల్ గ్యాస్ భారతదేశంలోనే ఎక్కడా లేదు. అతి తక్కువ కాస్ట్‌తో వచ్చింది భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మరెక్కడా కాదని తెలియజేస్తున్నాను. గెయిల్ నుండి గ్యాస్ తేలేని అసమర్థత మీది. ఆ రోజు కేంద్రంతో పోరాడి ఎన్.డి.టి.పి.సి. సాధించుకుని తెస్తే, గెయిల్ అగ్రిమెంట్ చేసుకుని గ్యాస్ ఇస్తున్నారు అన్నారు. ఇప్పుడు ఏ అధికారంతో వెనక్కు పోతారు? కేంద్రంలో మీ ప్రభుత్వం ఉంది. చేతకాకపోత చేతకాదని చెప్పవచ్చు. కానీ ఒ.ఎన్.జి.సి. ఆపరేషన్ ఆంధ్రప్రదేశ్‌లో తగ్గించారు. సకాలంలో గ్యాస్ వస్తుంది అని మనం ప్రాజెక్టులకు పోతాము. గ్యాస్ రాకపోతే తిరిగి మమ్ములను బ్లేమ్ చేస్తున్నారు తప్ప, మీ చేతకాని తనానికి మమ్ములను బ్లేమ్ చేసే పరిస్థితికి వస్తున్నారు. ఇది ఆలోచించుకోవాలి. మీరు అధికారంలో ఉండి ఒ.ఎన్.జి.సి. ఆపరేషన్ చేయించి, సక్రమంగా చేయకపోతే గెయిల్ మెడలు వంచి చేయించుకోవలసింది పోయి, మేము మంచి ఉద్దేశ్యంతో చేస్తే మమ్ములను బ్లేమ్ చేయడం మంచిది కాదు, ఇది గుర్తు పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

ఇంకొక పక్క ప్రతిసారీ జెన్‌కో గురించి మాట్లాడుతున్నారు. మీరు అధికారంలో ఉన్నపుడు జెన్‌కో దేశంలోనే చాలా వరకూ లోయస్ట్‌లో ఉండి, 68 శాతం పి.ఎల్.ఎఫ్. ఉంటే, పి.ఎల్.ఎఫ్.ను

తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 82 శాతానికి పెంచాము. దేశం మొత్తం మీద జెన్‌కోను బెస్ట్ ఆర్గనైజేషన్‌గా చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. మీరు ఏదేదో చేసేశామని చెప్పుకుంటున్నారు కాని మీరు ఏమీ చేయలేదు. అదే మాదిరిగా ఎక్స్‌పాన్షన్ గురించి మాట్లాడుతున్నాం. ఆర్.టి.పి.పి.కి నేనే ఫౌండేషన్ వేశాను. దానికి కావలసిన డబ్బులు తీసుకొచ్చి ప్రాజెక్ట్‌ను క్లియర్ చేయడం జరిగింది. దాని గురించి కూడా ఏదో గొప్పగా మేమే చేశామని చెప్పుకునే పరిస్థితికి మీరు వచ్చారు. ఆ రోజు ఎక్స్‌పాన్షన్‌కు మేము అన్నీ రెడీ చేస్తే, 20 నెలలు గడచినా మీరు టెండర్లు కూడా ఫైనలైజ్ చేయకుండా మమ్మల్నే బ్లేమ్ చేసే పరిస్థితికి వచ్చారంటే, దీనిని బట్టే మీ దివాళాకోరుతనం అర్థమవుతోందని తెలియజేసుకుంటున్నాను. ఇక గ్యాస్‌కు ఆల్టర్‌నేటివ్ ఫ్యూయల్ గురించి అనుకున్నాము. ఆ రోజు గ్యాస్ లేదు. అందుకనే పెండింగ్ పెట్టాము. ఇప్పుడు రిలయన్స్, అవన్నీ వచ్చాయి, అది కూడా 2009లో గ్యాస్ వచ్చినపుడు ప్రాజెక్ట్ వస్తుంది తప్ప, లేకపోతే రాదు. దానిని కూడా మేమే చేశామని మీరు గొప్పలు చెప్పుకుంటున్నారు.

ఈ రోజు ఇంకొక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. మీరు వచ్చి 20 నెలలైతే, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు ఏమి గొప్ప పనులు చేశారని అడుగుతున్నాను. 5,250 మెగావాట్ల కరెంట్‌ను మేము అదనంగా ఉత్పత్తి చేశాము. మేము రిఫార్మ్స్ తీసుకొచ్చాము. క్రిసిల్ రేటు కనుక చూస్తే, భారత దేశంలో మీరు పరిపాలించే ఏ రాష్ట్రంలోనైనా సరే ఎలక్ట్రిసిటీ బోర్డు ఈ విధంగా ఉందా అని అడుగుతున్నాను. కాని మీరు సమాధానం చెప్పే పరిస్థితులలో లేరు. మీరు ఉచిత కరెంటు ఇస్తామని అన్నారు. ఇక్కడే కాదు, మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాలలో ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నారు. మీరు రెండు రాష్ట్రాలలో ఉచిత విద్యుత్‌ను ఇస్తామని ఇవ్వకుండా వెనుకకు పోయారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఇవ్వగలిగారు. దానికి కారణం మేము రిఫార్మ్స్ చేశాము, ఎఫిషియెన్సీ పెంచాము. మేము బ్రహ్మాండంగా చేస్తే, మేము చేసిన పని మీద మీరు పెత్తనం చేస్తున్నారు తప్ప మీరు చేసింది ఏమీ లేదు. అదే విధంగా నేను అడుగుతున్నాను, ముఖ్యమంత్రి గారిని.

మీరు వచ్చి 20 నెలలైతే, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు ఏమి గొప్ప పనులు చేశారని అడుగుతున్నాను. 5,250 మెగావాట్ల కరెంట్‌ను మేము అదనంగా ఉత్పత్తి చేశాము. మేము రిఫార్మ్స్ తీసుకొచ్చాము.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

మీ ముఖ్యమంత్రి గారు ఇంకా చాలా విషయాల గురించి చెప్పారు.

(తిరిగి అంతరాయం)

పవర్ ప్రాజెక్ట్స్ మన రాష్ట్రానికి ఏ విధంగా వచ్చాయంటే, నేను ఏమి చేసినా ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం, ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసమే చేయడం జరిగింది. కేంద్రంతో, ఎన్.టి.పి.సి.తో పోరాడి, 1,020 మె.వా. ప్రాజెక్ట్‌ను తెచ్చాము. ఆ రోజు కర్ణాటక రాష్ట్రానికి చెందిన దేవెగౌడ గారు ప్రధానమంత్రిగా ఉంటే, తమిళనాడుకు సంబంధించిన చిదంబరం గారు ఫైనాన్స్ మినిస్టర్‌గా

ఉంటే, ఆ ఇద్దరినీ కాదని, ఆంధ్ర రాష్ట్రానికి డెడికేటెడ్ యూనిట్ 1,020 మె.వా. సింహాద్రి ప్రాజెక్ట్‌ను తీసుకొచ్చాము కాబట్టే మీరు కరెంటు ఇవ్వగలుగుతున్నారు. ఆ రోజు ఆ ప్రాజెక్ట్ మనకు రాకపోయి ఉంటే, మీరు ఈ రోజున కరెంటు ఇవ్వలేరు. 'గెయిల్ ' నుంచి ఒక చిన్న విషయాన్ని మీరు సాధించుకోలేకపోయారు కాని, మమ్మల్ని అనవసరంగా బ్లేమ్ చేస్తున్నారు. కరెంటు విషయంలో చూస్తే, మేము రోజుకు 9 గంటలపాటు కరెంట్ రైతులకు ఇస్తూంటే, మీరు కాదు, 12 గంటలు ఇవ్వాలని చెప్పి, ఇప్పుడు 7 గంటలు కూడా ఇచ్చే పరిస్థితులలో లేరు.

మేము చేసిన అన్ని పనులూ, రాష్ట్ర ప్రయోజనాలకోసమే చేశాము. రాజోలిబండ స్కీమ్‌ను మీ స్వార్థ ప్రయోజనాల కోసం, మీ కుటుంబ ప్రయోజనాల కోసం డైవర్ట్ చేసి, కర్ణాటక రాష్ట్రంతో దొంగ అగ్రిమెంట్లు చేసుకుని, ఈ రోజు ఇక్కడకు వచ్చి, దానికి కంపెన్సేషన్ ఆంధ్ర రాష్ట్రం పే చేయాలనే పరిస్థితికి వచ్చారంటే, అది ఎంత దారుణమో ఒక్కసారి ఆలోచించుకోవాలని తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా బిగ్ బాస్ విషయం గురించి మాట్లాడారు. ఒక దొంగ సంతకంతో, ఒక ఫోర్జరీ పేపర్ తీసుకొచ్చి బనాయించే ప్రయత్నం చేశారు. మీరు ఎక్కడ, ఏ రకమైన ఎంక్వైరీ చేసుకుంటారో, ఆ రకమైన ఎంక్వైరీ చేసుకోమని నేను ఆ రోజే చెప్పాను. మీరేదో మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చెయ్యాలనుకుంటున్నారు. నేను అడుగుతున్నాను ఈ సభ ద్వారా, రాష్ట్రంలో ఉండే ప్రజలందరికీ తెలియాలి. 22 ప్రాజెక్ట్‌లను రివ్యూ చేస్తామని రోశయ్య గారు అన్నారు. ఎన్ని ప్రాజెక్ట్‌లను రివ్యూ చేవారు? 22 ప్రాజెక్ట్‌లను రివ్యూ చేస్తామని చెప్పి, కక్ష కోసం 1, 2 రివ్యూ చేసి, మిగతావన్నీ సక్రమంగానే ఉన్నాయని అంటే ప్రజలు నమ్ముతారా అని అడుగుతున్నాను. మీకు ఏ దురుద్దేశ్యమూ లేకపోతే, మీకు ఎటువంటి లాలూచీ లేకపోతే 22 ప్రాజెక్ట్‌లలో 21 ప్రాజెక్ట్‌లను ఎందుకు క్లియర్ చేశారో, ఈ ప్రభుత్వానికి ధైర్యముంటే, ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియపరచాలని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఇప్పుడు నేను చాలా స్పష్టంగా చెప్పాను. 1993లోనే స్పెక్ట్రమ్ కానీ, జీవీకె ఫేజ్ వన్ ఇవి రెండు కూడా అగ్రిమెంటు అయినవి. దానిపైన మళ్లీ మేము అధికారంలోకి వచ్చి రివ్యూ చేసి గవర్నమెంటుకి ఆదాయం వచ్చే విధంగా నెగోషియేట్ చేశాము ఉదాహరణకు 414 కోట్ల రూపాయలు స్పెక్రమ్‌లో, 144 కోట్ల రూపాయలు జీవీకెలో ఆదాయం వచ్చేటట్లు చేశామని చెప్పి చాలా స్పష్టంగా చెప్పాను. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఆ రోజు అగ్రిమెంట్సు అన్నీ అయినాయి. వారు చెప్పినదంతా రిపిటీషన్‌గా చెప్పారు. పవర్‌లో 5,250 మెగావాట్లు అదనంగా కరెంటు ఉత్పత్తి చేశాము. మీ దగ్గర లెక్కలు ఉన్నాయి. 19 వేల కోట్ల రూపాయలు, అగ్రికల్చర్‌కి సబ్సిడీ ఇచ్చాము. 12 వేల కోట్ల రూపాయలు ఆరోజు డిస్ట్రిబ్యూషన్‌కి, ట్రాన్స్‌మిషన్‌కి ఖర్చు పెట్టాము. రిఫార్మ్ తీసుకొనివస్తే, ముఖ్యమంత్రిగారు అంటున్నారు. మీరు చేసింది వాస్తవం. మేము చెడగొట్టాము, మళ్లీ మేము చేశామని మాట్లాడుతున్నారు. మాట్లాడడానికి ఏదైనా మాట్లాడవచ్చు కాని దేశంలో ఎవరు చెడగొట్టారు, అది ఎందుకు రిపేరు చేయలేకపోయారు. అక్కడ లేనిది, ఇది ఎందుకు జరిగిందని అడుగుతున్నాను. 1995-99లో 35 శాతం అని వారు చెప్పారు. అలాంటిది 22.5 శాతానికి ట్రాన్స్‌మిషన్ లాస్ తగ్గింది. ఈ 1

1/2 సంవత్సరంలో మీరు కూడా 2.3 శాతానికి తగ్గించారు. ఎనర్జీ ఆడిటంగ్ పెట్టింది మేము, జెన్‌కో కానీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీస్, ట్రాన్స్‌మిషన్ కంపెనీస్ కానీ సెపరేట్ చేసింది మేము.

ఆ రోజు సింగల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్ తేవడం, ఎనర్జీ ఆడిట్ పెట్టడం, ఎకౌంటిబులిటీ తేవడం చేశాము కాబట్టి అక్కడ నుంచి కంటిన్యూ చేయగలిగారు, కాని మీ ఇన్‌వేషన్ ఏమి లేదు. క్రిస్టల్ రేటింగ్ గురించి మాట్లాడారు. క్రిస్టల్ రేటింగ్ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు కూడా రిఫార్మ్ స్టార్టు చేసినప్పటి నుంచి మొదటి స్థానంలోనే ఉన్నాము. ఆల్ ఇండియా లెవెల్లో బాగుపడి ఆ విధంగా జెన్‌కో కూడా భారతదేశంలోనే మొదటిస్థానంలో ఉంది. ఆవిధంగా బీఎల్ఎఫ్, ఎఫిషియెన్సీ ఇవి అన్నీ చేశాము. క్రెడిట్ మీరు తీసుకోండి. కానీ, గవర్నమెంట్ కంటిన్యూస్ ప్రాసెస్ నాకు ఏమీ అబ్జెక్షన్ లేదు. ఏదో కావాలని అపవాదువేసే ప్రయత్నం మాత్రం చేయవద్దు అని వారికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఆ రోజు చేశాము కాబట్టి, ఈ రోజు వర్షాలు పడ్డాయి వర్షాలు పడిన దానివల్ల అదనంగా కరెంటు వచ్చింది. మీరు 9 గంటలు కాదు 12 గంటలు కరెంటు ఇస్తామని అన్నారు. 9 గంటల నుంచి 7 గంటలు అని చెప్పారు. 7 గంటల నుంచి 5 గంటలు కూడా సరిగా ఇవ్వడం లేదు. రాష్ట్ర రైతాంగం బాధపడుతున్నారు. వర్షాలు లేనప్పుడు, నీరు లేనప్పుడు 9 గంటల నుంచి 11 గంటలు కరెంటు ఇచ్చి పంటలు కాపాడాము. ఈ రోజు వర్షాలు పడితే కరెంటు కూడా సక్రమంగా ఇవ్వలేకుండా ఏ విధంగా ఆదాచేసుకోవాలో మీరు ఆదా చేసుకొనే పరిస్థితికి వస్తున్నారు.

ఇది చాలా దారుణం, బాధాకరం, గుర్తు పెట్టుకోండి 9 గంటల నుంచి 7 గంటలు కరెంటు ఇస్తే ప్రభుత్వానికి 500 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. అదే మీరు చేసిన పని. మీరు ఏదో ఉచిత కరెంటు చెప్పారు రెండు గంటలు తగ్గించారు దానికి, దానికి సరిపోయింది. మీరు గొప్పగా ఇచ్చింది ఏమీ లేదు. దానివల్ల పంటలు వచ్చే పరిస్థితి కూడా లేదు, చాలా ఇబ్బంది వచ్చే పరిస్థితి వచ్చింది. ఈ రోజు ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు ఎ.జి. విషయం మాట్లాడినారు. ఆ రోజు, ఈ రోజు ఉన్నాయి. మేము అందుకే అడుగుతున్నాను. 22 ప్రాజెక్టు మీరు రివ్యూ చేశారు. నేను రోశయ్యగారిని అడుగుతున్నాను. అన్ని రిపోర్టు హౌస్ ముందు పెట్టండి. ఏ ప్రాజెక్టు ఎందుకు వచ్చింది. మీరు ఏమి రివ్యూ చేశారు. రివ్యూ చేస్తే మీకు ఏమి అనిపించింది, ఏది సబబుగా ఉంది, అదనంగా కొన్ని ఇన్‌సెంటీవ్స్ ఇచ్చారు. కొన్నింటికి ఎందుకు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు వల్ల ఈ రాష్ట్రానికి వచ్చేది ఏమిటి, లేకుంటే మీకు వచ్చేది ఏమిటి అన్నది రాష్ట్ర ప్రజానీకానికి తెలియాలని కాబట్టి అవి కూడా పెట్టండి, మనం మాట్లాడుదాము. బిగ్‌బాస్ విషయం మాట్లాడుతున్నారు.

ముఖ్యమంత్రిగారు ఆనందంగా మాట్లాడుతున్నారు. ఆ రోజు ఈ హౌస్‌లో చెప్పాను ఫోటోస్టాట్ కాపీ తెచ్చారు సంతకం ఎవరన్నా చేసుకోవచ్చు అని ఆరోజు చెప్పాను ఈ రోజు చెబుతున్నాను. మీరు ఏదో లీగల్ యాక్షన్ అంటున్నారు. మీరు అందరినీ బెదిరిస్తారు, బ్లాక్ మెయిల్ చేస్తారు. ఇంకా అవసరం అయితే కక్ష సాధిస్తారు. ఎవరు భయపడేవారు లేరు. మీరు యాక్షన్ తీసుకొంటే మీ వల్ల అయినది చేయమన్నాము. ఈ హౌస్‌లో మీరు ఉండి, మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు దిక్కుఉన్న దగ్గర చెప్పుకోమన్నారు. నేను ఆ మాట కూడా అనలేదు.

న్యాయంగా ఏమి చేయాలో చేసుకోమంటున్నాను. నేను ఏమీ బాధపడడం లేదు. మీరు ఇదే కాదు చాలా విషయాల్లో ఇదే మాదిరిగా వస్తున్నారు. నేను ఆ విషయాల్లో ముందుకు పోవడం లేదు. ఇకపోతే ఇన్ని మాట్లాడారు కానీ, రాజోలిబండ విషయం మాత్రం ఏమి మాట్లాడడం లేదు. అది స్వార్థం, సొంత విషయం కాబట్టి ఆ విషయం మాత్రం మాట్లాడలేదు. తక్కినవి అన్నీ మాట్లాడారు. ఇంకో ప్రక్క రోశయ్య గారికి ఈ మధ్య విపరీతం అయిపోయింది. ఏదో ఇంకుడు గుంతలు తవ్వితే వర్షాలు పడ్డాయి అని చెప్పాము అని అన్నారు. నాకు అర్థం కావడం లేదు, ఈ రోజు రాష్ట్రంలో మీరు ప్రభుత్వంలో ఉన్నారు. ఇంకుడు గుంతలవల్ల భూగర్భ జలాలు పెరిగాయా లేదా? సింపుల్ పాల్టిక్స్, మీరు వెకిలి చేయవచ్చు. మీరు అనుకున్నారు. మెట్ట ప్రాంతాలలో కాని రాష్ట్రంలో కాని ప్రపంచం అంతటా టెస్టెడ్ మెథడ్ వచ్చి ఈ యొక్క వాటర్ కన్జర్‌వేషన్ కోసం వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కానీ, వన సంరక్షణ సమితులు పెట్టి ఇంకుడుగుంతలు, నీరు-మీరు అన్ని చేశాము. దానివల్ల భూగర్భజలాలు పెరిగాయి.

మీ మాదిరిగా ఇరిగేషన్ ప్రాజెక్టు పేరుతోటి కోట్ల రూపాయలు కాంట్రాక్టర్సుకు వదిలిపెట్టే పరిస్థితికి మేము రాలేదు. ఇది వాస్తవం. కాని మీరు మాట్లాడింది ఇంకుడుగుంతలు తవ్వితే వర్షాలు పడ్డాయి అని చెప్పి మేము క్లైమ్ చేసుకున్నామని అన్నారు. మీరు రికార్డు చూసుకోండి. మీరు అన్నారు మేము 9 గంటలు కరెంటు ఇస్తామని 7 గంటలు కూడా ఇవ్వలేదని మీరు మాట్లాడుతున్నారు. రోశయ్యగారు, మీరుపెద్ద వారు నేను మాట్లాడనక్కరలేదు. నిన్న కూడా విశాఖపట్టణంలో మాట్లాడుతూ మీ అల్లుడికి ఏదో జరిగితే అది నావల్ల జరిగిందని అన్నారు. ఇలాంటి తప్పుడు విధానాలు వద్దు ఒక పద్ధతి ప్రకారం పోదాము. వ్యక్తిగత విషయాలు కూడా వేరే వాళ్లపైన నెపం వేయడం ఇది మంచిది కాదని చెప్పి ఈ హౌస్‌కి తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

హెరిటేజ్ ఫుడ్స్‌పై కాలుష్యం ఆరోపణ - చర్చ

16 డిసెంబర్, 2005

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా! హెరిటేజ్ పొల్యూషన్ వల్ల ముగ్గురు చనిపోయారని చెప్పారు. మునీశ్వరనాయుడు ఆ కంపెనీలో పనిచేసే వ్యక్తే. డాక్టర్స్ సర్టిఫికెట్ ఇచ్చారు. ప్రైవేట్ డాక్టర్స్ కాదు, గవర్నమెంట్ డాక్టర్స్ సర్టిఫికెట్ ఇచ్చారు. ఇతనికి కార్డియాక్ అరెస్ట్ వచ్చిందని చెప్పారు. యాక్యూట్ పల్మనరీ వచ్చిందని, హైపర్‌టెన్షన్ వచ్చిందని చెప్పారు. నాగమ్మకు 82 ఏళ్లు. ఓల్డ్ ఏజ్ వలన చనిపోయారని, ట్రీట్‌మెంట్ నెగ్లెక్ట్ చేశారని చాలా స్పష్టంగా చెప్పారు. సుప్రతిక అనే ఆమె యాక్యూట్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్‌వలన చనిపోయారని ఇచ్చారు. రుయా హాస్పిటల్స్ డాక్టర్స్ సర్టిఫికెట్స్, పి.హెచ్.సి. సర్టిఫికెట్స్ చాలా స్పష్టంగా ఉన్నాయి. నేను మీకు పంపిస్తున్నాను. మీరు కూడా చూడవచ్చు. 5-7-2005 నాడు పొల్యూషన్ బోర్డ్‌వారు ఒక లెటర్ పంపించారు. ప్రమోద్‌కుమార్‌రెడ్డిగారు ఒక లెటర్ పంపిస్తూ...

"Sub: Identification of your industry under cleaner production programme for adopting Cleaner production programme, waste minimization practices - Certain Information Called for - Reg.

During the inspection by the Board Officials, it was observed that your industry has adopted some of the equipments, cleaner production methods to reduce water consumption as well as for introduction of waste water management, reduction of pollution loads and energy conservation etc. Therefore, you are requested to submit details in the prescribed format, which is enclosed herewith, so as to forward it to the Board Office for the Cleaner Technology Award and appreciation letter for your industry. 5-7-2005 నాడు ఒక లెటర్ పంపిస్తూ బాగాచేశారని, క్లీనర్ ప్రొడక్షన్ ప్రోగ్రామ్ బాగుందని, ఎఫ్లుయెంట్స్ తగ్గించారని, వేస్ట్ మేనేజ్ మెంట్ బాగా కంట్రోల్ చేశారని, చాలా బాగుందని, తాము అప్రిసియేషన్ ఇవ్వాలంటూ ఒక లెటర్ పంపించారు. సర్పంచ్ విషయం చెప్పారు. చాలా స్పష్టంగా వారు ఒక లెటర్ పంపిస్తే మేనేజ్‌మెంట్ కూడా వారికి ఒక లెటర్ పంపించటం జరిగింది. అందులో చాలా స్పష్టంగా చెబుతూ, "గ్రామస్తుల అభ్యర్థన మేమెప్పుడూ అలక్ష్యం

చేయలేదు. మీరిచ్చిన ప్రతి సలహా మేము మా మేనేజ్‌మెంట్ వారికి తెలియచేశాము. మీరిచ్చిన విజ్ఞాపనపత్రం కూడా మా మేనేజ్‌మెంట్‌కు తెలియచేశాము. గ్రామస్తులకు సంబంధించి మా సంస్థ ఎప్పటికీ మీకు సహకారం అందిస్తుంది. మీకు ఎప్పుడైనా ఏ డౌట్ ఉన్నప్పటికీ మీరు ఫ్యాక్టరీకి రండి. అన్ని విధాలుగా చూడండి. ఆవిధంగా చూసి మేము ఏమేమి చేస్తున్నామో మీరు వాచ్ చేయండి" అని చాలా స్పష్టంగా పంపించారు.

మూడవ విషయం ఏమంటే సర్పంచ్ మొన్న ఒక లెటర్ ప్రెస్‌కు రిలీజ్ చేశారు. అక్కడ చనిపోయిన ముగ్గురు దీనివలన చనిపోలేదు, ఆరోగ్యాన్ని నెగ్లెక్ట్ చేయటం జరిగిందని వారి కుటుంబసభ్యులు చెప్పారు. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి. ఇది మిల్క్ ఇండస్ట్రీ. **This is not a chemical industry.** ఈనాడు నెల్లూరులో సుమారు 80,000 లీటర్లు ప్రాసెస్ చేస్తున్నారు. ఆ మిల్క్ ఇండస్ట్రీలో ఈవెన్ పొల్యూషన్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కూడా లేదు. హైదరాబాద్‌లో స్టేట్ ఫెడరేషన్ ఫ్యాక్టరీ ఉంది. విజయవాడలో సెంటర్ మిల్క్ ప్లాంట్ ఉన్నది. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్, అదేవిధంగా నల్గొండ, రంగారెడ్డి యూనియన్ల ఫ్యాక్టరీలు ఎక్కడ ఉన్నాయి? అదేవిధంగా విశాఖపట్నం నడిబొడ్డులో మిల్క్ ప్లాంట్ ఉన్నది. గాజువాకనుండి పోతుంటే రోడ్డుపైన మీకు కన్పిస్తుంది.

అధ్యక్షా, ఈరోజు వారు మాట్లాడుతూ ఆ ఫ్యాక్టరీ వలన కొన్ని వందల గ్రామాలలో పొల్యూషన్ ఉందని అన్నారు. అక్కడ ఫ్యాక్టరీకి ఎలాంటి పొల్యూషన్ లేకపోయినా పొల్యూషన్ ఉందని మాట్లాడుతున్నారు. అక్కడ ఆ ఫ్యాక్టరీలో పొల్యూషన్ రాకపోవడానికి కారణం అక్కడ పొల్యూషన్ లేకుండా ఫ్యాక్టరీ రన్ అవుతుందని అంటే అది బయోడీగ్రేడబుల్ ఇండస్ట్రీ. అంటే. ఆ ప్రొడక్ట్ ఆ మిల్క్ అనేది ఒకసారి వాటర్ భూమిలోకి వెళ్తే ఆటోమ్యాటిక్‌గా పొల్యూషన్ కంట్రోల్ అయ్యే పరిస్థితి ఉంది. అలాంటి పరిస్థితులు అక్కడున్నాయి. కాని..... దీనివల్లనే వచ్చాయని చెప్పడం సమంజసం కాదు. అక్కడ చాలా స్పష్టంగా పొల్యూషన్ కంట్రోల్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కూడా మూడు లక్షల యాభై వేలు పెట్టుకున్నారు. ఇప్పటివరకు మూడు లక్షలు కూడా క్రాస్ కాలేదు. మళ్లీ ఎక్స్‌పాన్షన్‌కు పోతున్నారు. రేపు ఏమైనా ఎక్స్‌పాన్షన్ చేస్తే కూడా సరిపోవాలనే ఉద్దేశ్యంతోనే అంత ఎక్కువ పెట్టుకున్నారు. నేను చెప్పినట్లు వాస్తవంగా వారి కుటుంబ సభ్యులు లెటర్స్ ఇచ్చారు. ఆ గ్రామంలో గ్రామపంచాయతీ కూడా ఒక లెటర్ ఇచ్చింది. గ్రామంలో కొంతమంది కలిసి గ్రామ సంరక్షణ కమిటీని పెట్టుకొని వారు ప్రెస్ స్టేట్‌మెంట్ ఇచ్చారు.

అదే విధంగా హాస్పిటల్స్‌లో డాక్టర్స్ కూడా ముగ్గురి విషయంలో వారు ఎందుకు చనిపోయారనే విషయానికి సంబంధించి సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఇదే కాకుండా ఈరోజు అక్కడ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏదైతే ఉందో దాని పక్కన ఒక బోర్ ఉంటే, ఆ బోర్ వాటర్ సాంపిల్ తీసుకొని నెస్లే వారు కర్డ్ తయారు చేయడం కోసం ముందుకొస్తే వాళ్లకు అవుట్‌సోర్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వారు అడిగితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి పర్మిషన్ కూడా తీసుకునే విధంగా మేము ఆ విధంగా రన్ చేసే పరిస్థితి వచ్చింది. అంటే ట్రీట్‌మెంట్ ప్లాంట్ పక్కన ఉండే బోరును ఈరోజు ప్రజలు ఉపయోగించుకునే పద్ధతిలో ఉంటే ఏ విధంగా ఊరంతా ఈ వాటర్ వలన చనిపోయారని

మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇందులో రాజకీయం తప్ప ఇంకొకటి కనబడడం లేదు. అదే మాదిరిగా ఈరోజు ఎన్విరాన్‌మెంటల్ అసోసియేషన్ నుండి కూడా ఎగ్జామినేషన్ చేసినట్లుగా సర్టిఫికెట్స్ కూడా ఉన్నాయి. ఈ యొక్క కంటామినేషన్ కానీ, పొల్యూషన్ కాని ఏ స్టాండర్డ్స్‌లో ఉన్నాయో చాలా క్లియర్‌గా వారు సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఆ విధంగా వారు క్లియర్‌గా మెయింటెయిన్ చేస్తున్నారు. ఆ విధంగా వారు మెయింటెయిన్ చేస్తూ ముందుకుపోతూ ఉంటే..... జిల్లాలో కూడా చాలా స్టేట్‌మెంట్స్ వచ్చాయి. 'మలిరెడ్డిపల్లిలో ఒకరి మృతి'. అని పేపర్లలో వచ్చింది. ఈ విధంగా డయేరియా వచ్చి ఇదే సీజన్‌లో ఒకరు చనిపోయారు. సారాండ్లవానిపల్లిలో మరొకరి పరిస్థితి అందోళనకరంగా ఉంది. ఇది కాకుండా కురబలకోటలో అతిసార వ్యాధితో ఇద్దరి మహిళల మృతి.

అధ్యక్షా, ఈ విధంగా అతిసార వ్యాధితో చనిపోతే అవి ఈ ఫ్యాక్టరీ వల్ల వచ్చాయని చెబుతున్నారు. అధ్యక్షా, ఈ సీజన్‌లో ఇలాంటివి జరుగుతాయని వారు ఆలోచించాలి కదా! ఆ విధంగా అతిసారతో చనిపోతే ఈరోజు చాలా స్పష్టంగా పొల్యూషన్ లెవల్స్ గాని ట్రీట్‌మెంట్ గాని ఆ ఫ్యాక్టరీలో ఎక్కడాలేని విధంగా జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటే ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు. అధ్యక్షా, నేను ఎప్పుడూ కూడా మీకు చెబుతూ ఉండేవాడిని. నా మీద కావాలని ఆరోపణలు చేస్తారు. ఎందుకంటే, నేను ఇప్పుడు అపోజిషన్ లీడర్‌గా ఉన్నాను కాబట్టి మీరు చాలా జాగ్రత్తగా ఉండాలని పదే పదే చెబుతూ ఉండేవాడిని. ఈరోజు ఈ విధంగా మాట్లాడడానికి వారికి ఒకటే కారణం ఉంది. ఏవిధంగానైనా నాపైన కక్ష తీర్చుకోవాలని, ఈ విధంగా కక్ష తీర్చుకోవాలని అనుకున్నప్పుడు నా నియోజకవర్గంలో పనులు కాకుండా చేయడం, వివిధ పనుల కోసం వచ్చిన గ్రాంట్స్ అన్నీ ఆపివేయడం చేస్తున్నారు. రెండవ ప్రక్కన హెరిటేజ్ కంపెనీ రన్ అవుతుంటే, దానికి రాజకీయాలను జోడించి మాట్లాడుతున్నారు. అక్కడ పొల్యూషన్‌కి సంబంధించి అన్ని ప్రాపర్‌గా సర్టిఫికెట్స్ కూడా ఇచ్చారు. అవన్నీ కూడా తేవాలా అధ్యక్షా ఇక్కడికి? ఎన్నిసార్లు ఆ విషయాలు ఇక్కడికి తీసుకొచ్చారు? ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కి సంబంధించిన రిపోర్ట్స్ చూస్తే ఏవైతే ప్రాపర్‌గా చర్యలు తీసుకుంటున్నామో వాటిని గురించి కూడా పట్టించుకోకుండా మాట్లాడుతున్నారు. నిన్న హౌస్ కమిటీ రిపోర్టు చూస్తే..... ఏవైతే ప్రైవేట్ డెయిరీలుంటే అవి పదివేల లీటర్స్ కంటే ఎక్కువ ప్రొక్యూర్ చేయకూడదనే విధంగా పెట్టే పరిస్థితికి వచ్చారంటే.... ఎందుకు చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎంతసేపున్నా చంద్రబాబు నాయుడు గారిని పనిష్ చెయ్యాలి, కక్ష తీర్చుకోవాలి అనే ఏకైక ధ్యేయం తప్ప మరొక మాట కనబడడం లేదు.

అధ్యక్షా, నేను ఎప్పుడూ కూడా ఎవరి మీద వ్యక్తిగతంగా పోలేదు. చంద్రగిరి ఎం.ఎల్.ఏ గారు అపోజిషన్‌లో ఉన్నప్పుడు నేను రూలింగ్‌లో ఉన్నాను. అంటే, మీ ఉద్దేశ్యం ప్రకారం రూలింగ్‌లో ఉన్నవారు అపోజిషన్‌కు పనులు చేయకూడదు. కాని, నేను రూలింగ్‌లో ఉన్నప్పుడు చంద్రగిరి ఎం.ఎల్.ఏ గారికి ఆ రోజు వారు ఒక ఫ్యాక్టరీ పెడుతున్నామంటే జిల్లాలో ఫ్యాక్టరీ రావాలని నేను చాలా స్పష్టంగా గవర్నమెంట్ ల్యాండ్ వీళ్లకి ఇచ్చాను. నేను వెళ్లి ఆ ఫ్యాక్టరీని ఇనాగరేట్ చేశాను, ఎందుకంటే, రాజకీయాలకు ఇండస్ట్రీస్‌కు, రాజకీయాలకు వ్యక్తిగత సమస్యలకు

ఏమాత్రం సొంతన ఉండకూడదు. డిఫరెన్స్ రాకూడదు. మనం అలాంటివి చేయాకూడదు. వ్యక్తిగతంగా ఉండకూడదని నేను ఆలోచిస్తూంటే ఈ విధంగా మీ మంత్రి గారే స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత తిరిగి మా మీద బురద చల్లే కార్యక్రమాలు చేస్తున్నారంటే ఎంత దారుణంగా ఉన్నారో మీరే అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, చాలా క్లియర్‌గా ఈరోజు జిల్లాలో పెనుమూరు మండలం మలిరెడ్డి పల్లి గురించి నేను చెప్పాను. చిత్తూరులోని రేణుమాకులపల్లిలో సుబ్బలక్ష్మి చనిపోయారు.

చౌడేపల్లి మండలం దాసయ్యగారి పల్లిలో సురేంద్ర చనిపోయారు. పెదమాణ్యం మండలం చిన్నయ్యగారి పల్లెలో కుమార నాయుడు చనిపోయారు. కురబలకోటలో గంగులమ్మ చనిపోయింది. నిమ్మనపల్లిలో నర్సమ్మ చనిపోయింది. ఈ విధంగా అతిసారవ్యాధి వచ్చి కొంతమంది చనిపోతే అవన్నీ మీకు కనబడడం లేదు. నేను అడుగుతున్నాను. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక ప్రాక్టీస్ పెట్టాను. రాష్ట్రంలో బోర్‌వెల్స్ కాని, ఓపెన్‌వెల్స్ కాని ఇంకా ఏవైతే డ్రింకింగ్ వాటర్ సోర్సెస్ ఉన్నాయో వాటన్నింటినీ ఆరు నెలలకు ఒకసారి సాంపిల్స్ తీసుకొని ఎలాంటి పొల్యూషన్ లేకుండా వాటిపై చర్యలు తీసుకున్నాము. ఎలాంటి కంటామినేషన్ లేకుండా ఉండే విధంగా చేశాము. ఈరోజు మీరు ఇటువంటిది చేయడం లేదు. నిన్న మొన్నటి వరకు పొల్యూషన్ ప్లాంట్ చాలా బాగుందని మెచ్చుకొని ఆల్ ఆఫ్ ఎ సడన్ ముఖ్యమంత్రి గారు ఇక్కడ నుండి ఫోన్లు చేయడం..... అందరినీ వెళ్లమనడం..... ఇక్కడ నుండి మనుషులను పంపించడం..... లేనిపోని అవాస్తవాలు పెట్టి ఇలాంటివి చేయడం మంచిది కాదు. అధికారంలో ఉంటాము, పోతాము. ఏదైనా ఇండస్ట్రీ రన్ చేసుకున్నప్పుడు ఏదైనా తప్పు చేస్తే మీరు పనిష్ చేయండి. దానికి బాధ లేదు. ఈ రాష్ట్రంలో మీరు తప్ప ఎవరూ వ్యాపారాలు చేసుకోకూడదు. ఎవరూ బాగుపడకూడదు. ఇలా ఉంటే ఏమాత్రం సబబు కాదని తెలియజేసుకుంటున్నాను. ఇప్పటికైనా సరే మీరు ఏ తప్పైనా ఉంటే చర్య తీసుకోండి. అంతేకాని రాజకీయ కక్షతో మాత్రం మీరు ఏదో చెయ్యాలనుకుంటే అది సమంజసం కాదని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక ప్రాక్టీస్ పెట్టాను. రాష్ట్రంలో బోర్‌వెల్స్ కాని, ఓపెన్‌వెల్స్ కాని ఇంకా ఏవైతే వాటర్ సోర్సెస్ ఉన్నాయో వాటన్నింటినీ ఆరు నెలలకు ఒకసారి సాంపిల్స్ తీసుకొని ఎలాంటి పొల్యూషన్ లేకుండా చర్యలు తీసుకున్నాము.

తెలుగును ప్రాచీన భాషగా గుర్తించుట

అధికార తీర్మానం

22 ఫిబ్రవరి, 2006

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నిన్ననే ప్రపంచమంతా కూడా మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. నిన్న మన అసెంబ్లీ సమావేశం లేదు కాబట్టి మనం ఈ విషయం గురించి మాట్లాడలేకపోయాం. అయితే ఈరోజు ఏదైతే తీర్మానాన్ని ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టారో దాన్ని మేము మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం. ఈరోజు మనమందరమూ ఆలోచించేదేమంటే, తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని, దాని ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానుకుంటున్నాం. ఇటీవల తమిళభాషను ప్రాచీన భాషగా గుర్తించారు. అలాంటపుడు ఆ భాషకు మనకు వ్యతిరేకం కాదు, తమిళనాడుకు మనం పోటీ కాదు. ఏవిధంగా తమిళ భాషకు గౌరవం ఇవ్వడం జరిగిందో, అదే విధంగా తెలుగు భాషకు కూడా గౌరవం ఇవ్వవలసిన అవసరం ఉంది. తమిళ భాషకు ఏవైతే గైడ్‌లైన్స్ ఉన్నాయో, అవన్నీ మనకు కూడా ఉండే అవకాశం ఉందని తెలియజేసుకుంటున్నాను.

భాష అన్నది చాలా ముఖ్యం. మన నాగరికతను కాపాడుకోవాలన్నా, మన సంస్కృతి సంప్రదాయాలను నిలబెట్టుకోవాలన్నా ఈ భాషను పరిరక్షించుకోవలసిన అవసరం ఉంది. మన

తెలుగు జాతిని సంఘటితంగా ముందుకు తీసుకెడుతున్నది తెలుగు భాషే. అలాంటి భాషను మనం ఎప్పటికప్పుడు కాపాడుకోవాలి. దీన్ని ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలో ఆలోచించవలసిన అవసరం ఉంది. తెలుగు భాషకు ఒక ప్రత్యేకత ఉంది. భారతదేశంలో హిందీ తర్వాత ఎక్కువ మంది మాట్లాడుతున్న భాష తెలుగు భాష. ఆవిధంగా దీనికి ఒక ప్రత్యేకత ఉంది. 1983 తర్వాత ఎన్.టి. రామారావుగారు తెలుగును పాలనా భాషగా ప్రవేశపెట్టడం, తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం తదితర కార్యక్రమాలను తీసుకుని ఈ భాషను ప్రోత్సహించడానికి ఆయన ప్రయత్నం చేయడం జరిగింది. ఈ భాషను మనం కాపాడుకోవడం కోసం కేంద్రాన్ని ఒప్పించి ప్రాచీన భాషగా ప్రకటించేలా చేయడం ఒకటి, రెండోది – మనం కూడా చదువు విషయంలో, పాలనలో, శాసనాలలో, చట్టసభలలో గాని వీలైనంత వరకు ఈ భాషను ఉపయోగించవలసిన అవసరం ఉంది. మాతృభాషలో బోధిస్తే విద్యార్థుల్లో అవగాహన, చైతన్యం పెరుగుతాయి. ఇటీవల కొన్ని రూమర్స్ కూడా వస్తున్నాయి. ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో కూడా ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు రూమర్స్ వస్తున్నాయి, అవి వాస్తవమో కాదో ప్రభుత్వం చెప్పాలి. ప్రాథమిక స్థాయిలో బోధన మాధ్యమంగా ఇంగ్లీష్ పెట్టడం సరైనది కాదని నా అభిప్రాయం. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించాలని తెలియజేసుకుంటున్నాను.

భారతదేశంలో గాని, బయట గాని చూస్తే 15 కోట్ల మంది తెలుగు భాషను మాట్లాడుతున్నారని లెక్కలున్నాయి. అదే విధంగా తెలుగు భాషను జాతీయ భాషగా గుర్తించాలని జె.బి.యస్. హెల్డెన్ ఎప్పుడో చెప్పడం జరిగింది.

భారతదేశంలో గాని, బయట గాని చూస్తే 15 కోట్ల మంది తెలుగు భాషను మాట్లాడుతున్నారని లెక్కలున్నాయి. అదే విధంగా తెలుగు భాషను జాతీయ భాషగా గుర్తించాలని జె.బి.యస్. హెల్డెన్ ఎప్పుడో చెప్పడం జరిగింది. 2001 జనాభా లెక్కల ప్రకారం, పేపర్లలో వచ్చిన లెక్కల ప్రకారం గవర్నమెంటు దాన్ని వెరిఫై చేసుకునే అవసరం ఉంది. తెలుగు భాష మాట్లాడేవారు ఆంధ్రలో 7.5 కోట్ల మంది ఉన్నారని, తమిళనాడులో 2.5 కోట్లున్నారని, కర్ణాటకలో 1.7 కోట్లు, మహారాష్ట్రలో 1.5 కోట్లు, ఒరిస్సాలో 80లక్షలు, కేరళ, పాండిచ్చేరి, ఛత్తీస్‌గఢ్‌లలో 60 లక్షలు, దేశంలోని ఇతర ప్రాంతాలలో మరో పది నుంచి ఇరవై లక్షల మంది ఉన్నారని, ఆవిధంగా ఓవరాల్‌గా చూస్తే 15 కోట్ల మంది ఉన్నారని లెక్కలున్నాయి. దీన్ని ప్రభుత్వం వెరిఫై చేసుకుని జస్టిఫై చేసుకోవలసిన అవసరం ఉంది. అమెరికా, బ్రిటన్, కెనడా, దక్షిణాఫ్రికా, మారిషస్, ఫిజీ, కువైట్, సౌదీఅరేబియా, గల్ఫ్ కంట్రీస్‌లో కూడా తెలుగు భాషను ఎక్కువ మంది మాట్లాడుతున్నారు. బయట వేరే ప్రాంతాలలో కూడా తెలుగు భాషను ఎక్కువ మందే మాట్లాడుతున్నారు. మీరు గాని నేను గాని బయటకు పోయినపుడు చూస్తుంటాం, అక్కడ ఎవరైతే మన వాళ్లు బయట ఉంటారో వాళ్లు ఇక్కడి కంటే ఎక్కువగా తెలుగు భాషను కాపాడుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ విషయాన్ని మనం గుర్తించుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ రోజు భాష విషయంలో మనం చూస్తే, మన ప్రాచీన సాహిత్య గ్రంథాలు కాని, వెయ్యి సంవత్సరాల

లిఖిత చరిత్ర గాని మన భాష కలిగి ఉంది. క్రీస్తుపూర్వం ఐతరేయ బ్రాహ్మణం, అదే విధంగా అశోకుని శాసనాలలో ఆంధ్రుల ప్రస్తావన ఉంది. క్రీస్తుశకం ప్రారంభంలో రోమన్ చరిత్రలో ఆంధ్రుల గురించి వ్రాశారు. ఒకటవ శతాబ్దానికి చెందిన అమరావతి స్తూప శిథిలాలలో తెలుగు తొలి పదం కనబడడం జరిగింది. ఈవిధంగా మనం చూస్తే వేలాది సంవత్సరాల చరిత్ర గల భాషగా, ప్రాచీన భాషకు అవసరమైన అర్హతలన్నీ కూడా తెలుగు భాషకు ఉన్నాయి. అలాంటి తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించకపోవడం చాలా బాధాకరం.

ఇప్పుడు ఒక టాస్క్‌ఫోర్స్‌ను వేశారు. ఇంకా ఏమేమి సాక్ష్యాధారాలు కావాలో వాటిని కలెక్ట్ చేయవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలుగు భాషా చైతన్య సమితి, తెలుగు భాషా వికాస సమితి లాంటి అనేక సంస్థలు, అలాగే తెలుగు మీద అభిమానం ఉన్న వాళ్లందరూ కూడా రాష్ట్రంలో ఉద్యమాలు చేస్తున్నారు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ప్రొటెస్టులు తెలియజేసే పరిస్థితి వచ్చింది. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. నిన్న పార్లమెంటులో మాతృభాషా దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో అంబికా సోనీ మాట్లాడుతూ, తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించడం వీలు కాదనే మాటన్నారు. అది కరెక్టు కాదని నా అభిప్రాయం. తెలుగువారి మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడడం సరైనది కాదని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఒకసారి ప్రాచీన భాష హోదా వస్తే అనేక లాభాలు వచ్చే అవకాశం ఉంది. దేశ వ్యాప్తంగా తెలుగుకు గుర్తింపు వస్తుంది. సంస్కృతానికి గౌరవం ఏర్పడే అవకాశం ఉంది. ప్రతి సంవత్సరమూ రూ. 100 కోట్ల ఆర్థిక సహాయం మనకు వచ్చే అవకాశం ఉంది. ఇవే గాకుండా కేంద్రీయ విశ్వవిద్యాలయాలన్నింటి లో కూడా తెలుగు పీఠాలను నెలకొల్పుతారు. తెలుగు భాష పురోగతికి కేంద్ర ప్రభుత్వం బోర్డును కూడా ఏర్పాటు చేస్తుంది. ప్రతి సంవత్సరం ఎంపిక చేసిన భాషా విద్వాంసులకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంటు అవార్డులు ముగ్గురికి ఇస్తారు. అందులో ఇద్దరైతే అంతర్జాతీయ స్థాయిలో ఉంటారు. తెలుగు భాషకు ఉదాత్తమైన సేవలందించే విద్వాంసులకు రూ. 50వేల విలువ గల ఐదు జాతీయ అవార్డులు ఇస్తారు. ప్రాచీన భాషా పరిశోధకులకు పది డాక్టరేట్స్ గాని, ఫెలోషిప్స్ గాని ఇచ్చే అవకాశం ఉంది. ఇవి గాకుండా మైసూరులోని భారతీయ భాషా సంస్థాన్‌లో తెలుగు భాషా పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఆనాడు తెలుగు ప్రముఖులు, పండితులు గాని, తెలుగు వాగ్గేయకారుల విగ్రహాలను ట్యాంక్‌బండ్ పై ఏర్పాటు చేసి మనం ముందుకు పోవడం జరిగింది. తెలుగు భాషకు ఏవిధంగా ప్రాచీన భాషగా గుర్తింపు తెచ్చుకోవాలో మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఏదో ఇక్కడ ఒక తీర్మానం పాస్ చేసి పంపించినంత మాత్రాన అది అవుతుందని నేను అనుకోవడం లేదు. అవసరమైతే ఆల్ పార్టీ డెలిగేషన్‌ను ఢిల్లీకి తీసుకెళ్లాలి. మన తెలుగు భాషను పరిరక్షించుకోవడం కోసం ఎవరైతే ఉద్యమాలు చేస్తున్నారో వారిని కూడా కలుపుకుని ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో మనమందరమూ ఢిల్లీకి పోదాం, వీలైనంత తొందరగా తెలుగుకు ప్రాచీన భాష గుర్తింపును తేవడం కోసం ఏమేమి చేయాలో అవన్నీ చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎందుకంటే భాష అన్నది అందరికీ సంబంధించినది. తెలుగు భాషను కాపాడుకోవలసిన అవసరం ఉంది. మీ యూపీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాతే తమిళ భాషను ప్రాచీన భాషగా ఎనౌన్స్ చేశారు. తమిళ భాషను ప్రాచీన భాషగా అక్కడ ఎనౌన్స్ చేస్తుంటే, మీరు ఇక్కడ గాని అక్కడ గాని గవర్నమెంటులో ఉన్నారు కాబట్టి, మా సహకారం కూడా తీసుకుని తెలుగు భాషను కూడా ప్రాచీన భాషగా ఎనౌన్స్ చేసి ఉంటే మేము పూర్తిగా ఆనందించేవాళ్లం గాని మీరు తిరిగి ఈ విధంగా క్వశ్చన్ చేయడం మంచిది కాదు. మేము తొమ్మిదేళ్లలో ఏమి చేశాం, మీరు 25, 30 ఏళ్లలో ఏమి చేశారో చర్చిద్దామంటే నాకు అభ్యంతరమేమీ లేదు. చర్చకు సిద్ధంగా ఉన్నాం. దయచేసి రాజకీయాలకు అతీతంగా ఈ విషయాన్ని మాట్లాడండి. మేము పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. ఆ రకంగా మీరు ఆలోచించుకుని ముందుకు పోవలసిన అవసరం ఉందని తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, తెలుగు భాషకు సంబంధించి మన రాష్ట్రంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రాథమిక స్థాయిలో తెలుగును కంపల్సరీ చేయాలి. ఇంగ్లీష్ మీడియంలో ఒక్కొక్క దగ్గర హిందీ గాని, ఇంగ్లీష్‌ను గాను రెండో భాష క్రింద పెడుతున్నారు. వీలైనంత వరకు తెలుగును రెండో భాష క్రింద పెట్టవల సిన అవసరం ఉంది. సెంట్రల్ రిక్రూట్‌మెంటులో మన రాష్ట్రానికి చాలా అన్యాయం జరుగుతోంది. అక్కడ హిందీ గానీ ఇంగ్లీష్ గాని పెట్టారు. దాని వల్ల మనకు నష్టం జరుగుతోంది. సెంట్రల్ రిక్రూట్‌మెంటులో జరిగే వ్రాత పరీక్షలను తెలుగులో కూడా వ్రాయడానికి అనుమతించేలా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఎవరైనా ఇతర రాష్ట్రాల వాళ్లుగాని, విదేశీయులు గాని తెలుగు నేర్చుకోవాలనుకుంటే, వారి కోసం ఒక ఇనిస్టిట్యూట్ పెడితే బాగుంటుంది.

అది కూడా ఆలోచించాలని కోరుతున్నాను. రేషన్ కార్డులపై తెలుగు ప్రింట్ చేస్తే బాగుంటుంది. వీలైనంతవరకు తెలుగు పెడితే బాగుంటుంది. మన రాష్ట్రం కాకుండా ప్రక్క రాష్ట్రాలలో తెలుగు మాట్లాడే వారున్నారు. వారంతా తెలుగు పాఠశాల కావాలని అంటున్నారు. కాబట్టి ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి తెలుగు పాఠశాలలు పెట్టడం కోసం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అసెంబ్లీలోనూ, గవర్నమెంట్‌లోనూ జి.ఒ.లు వీలైనంత వరకు తెలుగులో వస్తే బాగుంటుంది. ఆ విధంగా ప్రయత్నం చేయాలి. మీరు కేంద్రంతో మాట్లాడండి. అందరం కలిసి వెళ్లి తెలుగును ప్రాచీన భాషగా గుర్తించడం కోసం కేంద్రంతో మాట్లాడుదాము. తెలుగుదేశం పార్టీ దీనికి పూర్తిగా సహకరిస్తుంది.

గంగవరం గ్రామంలో కాల్పులు - పోలీసుల దమనకాండ

27 మార్చి, 2006

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఏదైతే సంఘటన జరిగిందో టీవీలలో లైవ్ చూపిస్తున్నారు.. వాస్తవాలు జరిగింది లైవ్ వస్తుంటే మంత్రిగారు హైడ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప వాస్తవాలు చూపించే పరిస్థితి లేదు ఇందులో మీరు చెప్పినదాని ప్రకారమయితే ఈ 7.3.200న 7.30 నుండి 8 గంటలకు ఎక్కువమంది అక్కడ గ్యాదర్ అయ్యారు. వారు అక్కడ ఆల్‌పార్టీలు కవర్ కాబడి పీస్‌ఫుల్‌గా ధర్నా చేస్తున్నారు. చేసేవారిని మీ పోలీసులే డిస్టర్బ్ చేశారు. చేసి 10 ప్లాటూన్లను ఎందుకు తీసుకుని పోయారో మీరే చెప్పాలి. ముగ్గురు ఏసీపీలు, ఒక డీసీపీ, వారు పీస్‌ఫుల్‌గా డిమానిస్ట్రేషన్, హంగర్ స్ట్రైక్ చేస్తున్నవారిని డిస్టర్బ్ చేసి మళ్లీ ఈ స్టేట్‌మెంట్ ఇవ్వడం దారుణం. విలేజర్స్ తిరిగి ఎటాక్ చేశారని స్టేట్‌మెంట్ ఇవ్వడం దారుణం, మీరు వారిని ప్రొవోక్ చేసి దారుణంగా ప్రవర్తించారు. అక్కడ ఉన్న గ్రామస్తులు మత్స్యకార్మికులు. అక్కడ చేపలు పట్టుకుంటూ ఆ వృత్తిపైన ఆధారపడ్డారు. వారికి అన్యాయం జరిగిందని చాలా ప్రశాంత వాతావరణంలో ధర్నా చేస్తుంటే మీరు ఇవన్నీ చేయడం దారుణం. మీరు ఇక్కడ స్టేట్‌మెంట్‌లో అంటున్నారు.

టీవీలలో మీరు చూశారో లేదో గానీ చాలా దారుణంగా పోలీసులు అయితే ఆడ, మగ తేడాలేకుండా ఒకవైపు భాష్పవాయువు ప్రయోగించి ఫైరింగ్ చేశారు. ఇంటింటికి వెళ్లి బాలింతలు అని కూడా లేకుండా కాళ్లతో తొక్కి తొక్కి పడేసింది టీవీలలో చూపించారు. పడిపోయిన వారిమీద లాఠీచార్జి చేశారు. మాట్లాడుతుంటే కొట్టారు. అరెస్టు చేసి లారీలలో విసిరి విసిరి వేశారు. ఇంత దారుణం చేసి ఏమీ చేయలేదని మాట్లాడడం చాలా దారుణం. మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ సెల్ఫ్ డిఫెన్స్ కోసం చేశామని అంటున్నారు. మీ పోలీసులు చాలా ఎగ్రెసివ్‌గా ప్రవర్తించారు. మీ ప్రతాపం చూస్తే వెనుకబడిన తరగతుల, మత్స్యకారులు వృత్తి పోయిందని ఎన్నోరోజుల నుండి అడుగుతున్నారు. ఈ సమస్య ఈ రోజు కొత్తగా వచ్చింది కాదు. దానిని పరిష్కారం చేయకుండా వాళ్లు అడిగింది మాకు అన్యాయం జరిగింది వృత్తి పోతున్నది కల్పించమని అడుగుతుంటే, న్యాయ సమ్మతంగా రావలసిన డిమాండ్లు పరిష్కారం చేయకుండా చాలా దారుణంగా ప్రవర్తించారు. ఈ స్టేట్‌మెంట్ చూస్తే ఏమీ లేదు. కేవలం కంటితుడుపుగా స్టేట్‌మెంట్ ఇచ్చారుతప్ప నిజాయితీ, చిత్తశుద్ధితో ఇచ్చిన స్టేట్‌మెంట్ కాదని తెలియజేస్తున్నాను.

ఈ విధంగా మేము కూడా హౌస్‌ను తమరు ఎడ్జర్న్ చేస్తే టీవీలో చూస్తున్నాము. మీరు కూడా చూశారని అనుకుంటున్నాను. ఇంత దారుణంగా ఇద్దరు చనిపోతే ఒకరే చనిపోయారని ఇచ్చారు. 20 మందిపైన చాలా తీవ్రంగా దెబ్బలు తగలడం వాళ్ళు ఆల్‌పార్టీ లీడర్స్‌ను అరెస్ట్ చేయడం చాలా

దారుణంగా చేశారు. మీ ఆఫీసర్ మోహన్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్‌గా అక్కడ ఉన్నారు. చాలా దారుణంగా నిన్న, ఈ రోజు కూడా ప్రొవోక్ చేశారు. రెచ్చగొట్టారు, అలాంటి ఆఫీసర్‌ను మీరు పెట్టారు. మీరు సమస్య పరిష్కారం చేయాలంటే వాళ్లను కూర్చోబెట్టి వారితో చర్చ చేసిన తరువాత ఏ విధంగా పరిష్కారం చేయాలో చేయకుండా ఉంది. దౌర్జన్యం చేయాలని అనుకుంటున్నారు. ఈ ప్రభుత్వం ప్రజలను రెచ్చగొడుతున్నారు. ల్యాండ్ ఎక్విజిషన్‌కు పోయినపుడు సర్వస్వం కోల్పోయినప్పుడు మానవతా దృక్పథంతో ఆలోచించాలి. గంగవరం పోర్ట్ చూస్తే విశాఖపట్టణం నుండి ఒకసారి సెటిల్‌మెంట్‌లో వచ్చారు. మరొకచోటకు పొమ్మని అంటున్నాము. వారికి న్యాయసమ్మతంగా ఏవిధంగా చేయాలో ఆవిధంగా రిహ్యాబిలిటేట్ చేయాలి. మనిషి ఒక చోటు నుండి ఇంకొక చోటుకు వెళ్లేప్పుడు ఏవిధంగా ఇవ్వాలో ఆవిధంగా ఇవ్వకుండా మోహన్‌రెడ్డి రెచ్చగొట్టేవిధంగా ప్రవర్తించారు. దీనికి కారణం అయ్యారు ఏసీపీ, సీఐలు చాలా దారుణంగా ప్రవర్తించారు. నేను టీవీలో చూశాను. మీరేమీ దాపరికం కాదు టీవీలో లైవ్ వచ్చింది. చాలా దారుణంగా చితకబాదారు. వాళ్లు బాధలలో ఉన్నారు.

మరి వారికి దిబ్బపాలెం సాగరతీరంలో లాఠీచార్జి జరిగింది, పోలీసులు అప్రమత్తంగా ఉండాల్సినది వారు ఆ విధంగా లేని కారణంగా ఇది జరిగింది. బలవంతంగా మత్స్యకారుల బోట్లను తరలించాలని అనుకున్నారు. వాళ్లు అడిగింది మాకు న్యాయం చేసి తరలించమని వారు మిమ్ములను కోరారు. వాళ్లు ప్యాకేజీ అడిగారు ఏ విధంగా ఇస్తారు చెప్పమని అడిగారు. ఈ పిటీషన్ ఈ రోజు ఇప్పటిది కాదు. ఎప్పటినుండో వారు తిరుగుతున్నారు. వాళ్లు అడిగింది గంగవరం గ్రామంలో వాడబలిజ, పల్లీలు, జాలరులు, అగ్నికుల క్షత్రియులు మత్స్యకార్మికులుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని 3,600 కుటుంబాలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రెండవది మత్స్యకార్మికుల పడవలు, వలలు, సామగ్రి వంటి పరికరాలకు ప్రస్తుత ధరప్రకారం ఇవ్వాలని అన్నారు. ఇవి ఇచ్చి ఒక కుటుంబానికి రూ. 3 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. నల్ల మారెమ్మ పదాల నుండి సముద్రంలోకి కొండతొలిచి 15 అడుగుల రోడ్ నిర్మించి షిప్పింగ్ జెట్టీకి మార్గం నిర్మించాలనీ, మంచినీటి సౌకర్యం పోర్ట్ యాజమాన్యం ఇవ్వాలని, గంగవరం పోర్ట్ ఉద్యోగాలు దిబ్బపాలెం, గంగవరంలకు 1:1 దామాషా ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలనీ మిగిలింది గంగవరంకు ఇవ్వాలనీ, వేటకు పర్మనెంట్ ఉద్యోగం వారికే ఇవ్వాలని అంటున్నారు. ఎండు చేపలు, పచ్చి చేపలు పని చేసుకునే మహిళా మత్స్య కార్మికులకు పోర్టులోనూ, గోడౌన్‌లోనూ, ఇతర ప్రాంతాలలోనూ స్వీపర్ ఉద్యోగాలు ఇవ్వాలని, పర్మనెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని, వారికి శిక్షణనిప్పించాలని, కాంట్రాక్ట్ లేబర్ పనులను, మత్స్యకారులకు ఇవ్వాలని, అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మంచి నీరు, డ్రైనేజ్, హైస్కూలు, రోడ్లు వంటి సౌకర్యాలను కల్పించాలని, అంతే కాక, మత్స్యకారుల పిల్లలకు హాస్టల్ వసతి కల్పించాలని మీకు ఎప్పుడో మెమోరాండం ఇచ్చారు.

అక్కడ పని జరగాలని అనుకుంటున్నారు. అటువంటప్పుడు, అక్కడ వారికి ఒక సెటిల్‌మెంట్ ఇవ్వాలి, వారికి న్యాయం చేయాలి. న్యాయం చేసిన తరువాత, వారి న్యాయ సమ్మతమైన కోర్కెలు తీర్చిన తరువాత మాట్లాడవచ్చు కాని, పోలీసులను పంపించి, మీరు దౌర్జన్యం చేయాలనుకుంటున్నారు. ఇక్కడే కాదు, ఈ రాష్ట్రంలో ఎక్కడైనా సరే చూస్తే, రిహాబిలిటేషన్ సరిగా ఇవ్వకుండా, భూములు పోయినా, ఇళ్లు పోయినా, వారికి నష్టపరిహారం ఇవ్వకుండా మీరు విపరీతంగా ప్రవర్తిస్తున్నారు. కాబట్టి ఎక్కడ

చూసినా టెన్షన్ ఉంది. వారు తమ సర్వస్వం కోల్పోతున్నారు. సర్వస్వాన్ని కోల్పోతున్నపుడు కనీస రిహాబిలిటేషన్ కల్పించడం, వారికి నమ్మకం కల్పించడం ప్రభుత్వం యొక్క కనీస బాధ్యత. అసలే వారు టెన్షన్‌లో ఉంటే, దానికి తోడు పోలీసులను పంపించి రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఆ విధంగా మీ అధికారులందరూ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించారు కాబట్టే ఇంత అన్యాయం జరిగింది. 48 మంది మత్స్య కార్మికులకు గాయాలయ్యాయి, ఇద్దరు చనిపోయారు. ఆఖరికి గర్భిణీ స్త్రీలను కూడా వదిలి పెట్టకుండా చితకబాదారు. బాలింత అని కూడా చూడకుండా బూటు కాలితో తన్నారంటే, జరిగిన సంఘటనను గురించి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

నేను అడుగుతున్నాను, ఇంత జరుగుతూ ఉంటే, అసలు ప్రభుత్వమే సుమోటోగా ముందుకు రావాల్సి ఉంది. మొన్న జరిగిన సంఘటనపై ఒక ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఇచ్చారు. మీరు ఇంత జరిగిన తరువాత ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ కుడా చాలా మొక్కుబడిగా ఇచ్చారు తప్ప, మరొకటి కాదు. దీనిని తెలుగుదేశం పార్టీ చాలా తీవ్రంగా ఖండిస్తోంది, గర్హిస్తోంది. ఈ రోజు ఎవరైతే చనిపోయారో, వారికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. అదే మాదిరిగా చాలా మందికి సివియర్ ఇంజురీస్ అయ్యాయి. అటువంటి వారికి ప్రభుత్వ ఖర్చుతో ట్రీట్‌మెంట్ ఇప్పించి, వారికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ వ్యవహారం మొత్తం తేలాలి అంటే, ఒక జ్యుడీషియల్ ఎంక్వైరీని వేయాలి. ఆవిధంగా జ్యుడీషియల్ ఎంక్వైరీ వేసి, పోలీసులు ఏవిధంగా దౌర్జన్యం చేశారో, అవన్నీ ఎస్టాబ్లిష్ చేయాలి. అందువల్ల మేము జ్యుడీషియల్ ఎంక్వైరీకి కూడా డిమాండ్ చేస్తున్నాము.

48 మంది మత్స్య కార్మికులకు గాయాలయ్యాయి, ఇద్దరు చనిపోయారు. ఆఖరికి గర్భిణీ స్త్రీలను కూడా వదిలి పెట్టకుండా చితకబాదారు. బాలింత అని కూడా చూడకుండా బూటు కాలితో తన్నారు.

అదే విధంగా అక్కడ మోహన్ రెడ్డి అనే ఆఫీసర్ ఏవిధంగా రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించారో పత్రికలలో వచ్చింది. అటువంటి ఆఫీసర్‌ను సస్పెండ్ చేసి ఇమ్మీడియట్‌గా ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. అదే మాదిరిగా పోలీసు కాల్పులకు ఎవరైతే బాధ్యులయ్యారో, ఆ అధికారులను అంటే ఏ.సీ.పీ., డీ.సీ.పీ.లను సస్పెండ్ చేయాలి. కుమార్ అనే వ్యక్తి మంత్రిగారి బంధువునని వీరంగం చేశారు. వారి మీద యాక్షన్ తీసుకోవాలని కూడా మేము డిమాండ్ చేస్తున్నాము. వారి న్యాయమైన కోర్కెలను తగిన విధంగా పరిష్కారం చేయాలని, అవసరమైతే ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి ఈ డిమాండ్స్‌ను పరిష్కారం చేసిన తరువాతనే పనులు ప్రారంభించాలని, అంత వరకూ పనులను ఆపివేసి వారికి ఒక ప్యాకేజ్ ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వం చాలా ఘోరంగా విఫలమైంది. మత్స్యకారులను, వెనుకబడిన తరగతుల వారు అనే కనీస మర్యాద కూడా లేకుండా, కనీసం వారు కష్టాలలో ఉన్నారనే ఆలోచన కూడా లేకుండా ఈ విధంగా చాలా దారుణంగా ప్రవర్తించడాన్ని మా తెలుగుదేశం పార్టీ తరఫున గరిర్హిస్తున్నాము, ఖండిస్తున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వానికి కనువిప్పు కావాలి. వారికి మనుషులన్నా, మనుషుల ప్రాణాలన్నా లెక్క లేకుండా ఉంది. వారికి ప్రజలే గుణపాఠం చెబుతారు. మేము అడిగిన డిమాండ్లు అన్నింటినీ ప్రభుత్వం తక్షణమే అంగీకరించాలని మరొకసారి మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

బీడీల తయారీలో మహిళలు

బీడీ కార్మికుల సంక్షేమం

ప్రభుత్వ తీర్మానం

11 డిసెంబర్, 2006

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఏదైతే ఈ రోజు మనందరం మాట్లాడుకుంటున్నామో ఈ బీడీ పరిశ్రమ మీద ప్రత్యక్షంగానో పరోక్షంగానో మన రాష్ట్రంలో 15 లక్షల మంది ఆధారపడుతున్నారు. ఇందులో కూడా 90, 95 శాతం దగ్గర దగ్గరగా మహిళలున్నారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ మంది దీనిపై ఆధారపడటం జరిగింది. ఆ విధంగా మన రాష్ట్రంలో చెప్పాలంటే వారి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బీడీ పరిశ్రమ ఒక లైఫ్‌లైన్‌గా ఉంది. ఇదివాస్తవం. ఒక విధంగా చూస్తే చాలా మంది పని లేకుండా ఉన్నవారు కాని, చాలీచాలని వేతనాలతో బ్రతుకుతున్న వారు కాని ఈ బీడీ పరిశ్రమ కార్మికులుగా ఆధారపడి బ్రతుకుతున్నారు. అలాంటి వారంతా ఈ రోజున రోడ్డు మీద పడే పరిస్థితి వచ్చింది. ఇంతకాలం వరకు మనం రైతులు, చేనేత కార్మికుల ఆత్మహత్యలే చూశాం. కాని ఇటీవల కాలంలో బీడీ కార్మికుల ఆత్మహత్యలు కూడా స్టార్ట్ అయ్యే పరిస్థితి వచ్చింది. ఇది ఒకరోజులో వచ్చింది కాదు. రాష్ట్రంలో మీరు చూస్తే 1950 నుంచి బీడీ పరిశ్రమ ప్రారంభమయ్యింది. 1980కి ఇది భారీగా విస్తరించింది. నిజామాబాద్ జిల్లాలో మూడు లక్షల 50 వేలు, కరీంనగర్ జిల్లాలో రెండు లక్షల 50 వేలు, వరంగల్ జిల్లాలో లక్ష మంది ఉన్నారు. ఇంకా ఆదిలాబాద్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలలో

ఈ పరిశ్రమ పైన చాలామంది ఆధారపడి ఉన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు అన్నిరాజకీయ పార్టీలు కూడా దీనిపైన శ్రద్ధ చూపించాల్సిన అవసరముంది. కేంద్రప్రభుత్వం చాలా అడమెంట్‌గా ఉండే పరిస్థితులు మనం చూశాం.

అందుకనే మనందరం కూడా ఆందోళన తెలియజేయడమే కాకుండా వాస్తవాలు కూడా ప్రజలకు తెలియాలి. కేంద్రంపైన ఒత్తిడి తేవలసిన అవసరముంది. ఆ దృష్టితో నేను ఈ విషయాలన్నీ మీ దృష్టి తెస్తున్నాను. ఇంకొక విషయం ఈ ఇష్యూ ఇటీవల జరిగిన ఎన్నికలలో మెయిన్ పాయింట్‌గా చర్చ జరిగింది. డిబేట్ జరిగింది. ప్రజలు నిలదీస్తే అన్ని రాజకీయ పార్టీలం కమిట్ అయ్యాం. కమిట్ అయ్యాం కాబట్టి దీనిపైన మనందరం రిజల్యూషన్ పాస్ చెయ్యాల్సిన అవసరముంది. ఇది కూడా మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. అందులో శవం గుర్తు కూడా ఉంది. కాబట్టి అది కూడా మనం యాడ్ చేయాల్సిన అవసరముంది. ఏదైతే బీడీ కట్టలపై శవం గుర్తు, పుర్రె గుర్తు, రెండు ఎముకల గుర్తు పెట్టినప్పుడు ఎవరు కూడా ఈ బీడీలు త్రాగేపరిస్థితి ఉండదు. అలాంటి బొమ్మలున్న బీడీ కట్టలను జేబులో పెట్టుకుంటున్నప్పుడు వారికి ఆటోమేటిక్‌గా జ్ఞాపకం వచ్చే పరిస్థితి వస్తుంది. అలా జ్ఞాపకం వచ్చినప్పుడు వారు దానిని జేబులో పెట్టుకోలేరు. ఒక వేళ పెట్టుకున్నా బీడీ త్రాగే పరిస్థితి రాదు. దీనివల్ల బీడీ పరిశ్రమ మొత్తం కుంటుపడే పరిస్థితి వస్తుంది. అదే మాదిరిగా ఎవరైతే ఈ బీడీ పరిశ్రమపై ఆధారపడి ఉన్నారో వారు రోడ్డుమీద పడే పరిస్థితి వస్తుందని మీకు తెలియపరుస్తున్నాను. ఇటీవల ఈ బీడీ పరిశ్రమకు సంబంధించి ఒక నోటిఫికేషన్ ఇచ్చారు.

బీడీ కట్టలపై శవం గుర్తు, పుర్రె గుర్తు, రెండు ఎముకల గుర్తు పెట్టినప్పుడు ఎవరు కూడా ఈ బీడీలు త్రాగేపరిస్థితి ఉండదు. అలాంటి బొమ్మలున్న బీడీ కట్టలను జేబులో పెట్టుకుంటున్నప్పుడు వారికి ఆటోమేటిక్‌గా జ్ఞాపకం వచ్చే పరిస్థితి వస్తుంది.

ఈ నోటిఫికేషన్ ఇవ్వగానే సుమారు ఏడుమంది మన రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్నారు. ముద్దా నారాయణ, 48 సంవత్సరాలు, రుద్రారం గ్రామం, మిరుదొడ్డి మండలం, మెదక్ జిల్లా బిక్కర దుర్గయ్య, దుద్దెన గ్రామం, కొండపాక మండలం, మెదక్ జిల్లా అదేపు అనసూయ, దుబ్బాక మండలం, మెదక్ జిల్లా కమ్మరి ఈశ్వరి, అన్నారం గ్రామం, మాచారం మండలం, నిజామాబాదు జిల్లా చింతా భారతమ్మ, సిద్దిపేట మండలం, మెదక్ జిల్లా కనకాభాయి, కోటగెల్లి గ్రామం, నిజామాబాదు జిల్లా కొత్తపల్లి నర్సయ్య, ఎల్లంపేట గ్రామం, నిజామాబాదు జిల్లా ఈ ఏడు మంది ఇటీవల ఆత్మహత్యలు చేసుకున్నారు. కాబట్టి మనం మానవతా దృక్పథంతో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ బీడీ కార్మికులు ఈ నోటిఫికేషన్ విషయం తెలియగానే కొంతమందికి షాక్ రావడంతో చనిపోవడం జరిగింది. మరో ఇద్దరైతే వినగానే దిక్కుతోచని పరిస్థితుల్లో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఒక మహిళ ఆత్మహత్య చేసుకోవడానికి ఒంటిపై కిరోసిన్ పోసుకుని కాల్చుకుని చనిపోవడం జరిగింది. అంటే ఇది ఎంత సీరియస్ ఇష్యూనో మనమందరమూ ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. నేను అక్కడికి పోయినపుడు ఈ విషయాలు వారితో మాట్లాడాను. వారితో మాట్లాడుతున్నపుడు అక్కడి గ్రామాలలోని ఆడవాళ్లు సుమారు 12 గంటలు

ఈ పరిశ్రమలో పని చేస్తూ బీడీలు కడతారు. ఆ విధంగా 12 గంటలు పని చేస్తే వారు వెయ్యి బీడీలు కట్టగలుగుతారు. ఆవిధంగా వెయ్యి బీడీలకు గాను సుమారు 50 నుంచి 60 రూపాయలు వస్తుంది. ఈవిధంగా చూస్తే నెలంతా రోజుకు పన్నెండు గంటల చొప్పున పని చేస్తే సుమారు రూ.1,500ల నుంచి రూ.1,800ల వరకు వస్తుంది. ఆ విధంగా ఆదాయం పొందడం కోసం కొంత మందైతే అక్కడ బయట పనిలోకి వెళ్లకుండా ఇంట్లోనే ఇంటి పనులు చేసుకుంటూ పిల్లలను చూసుకుంటూ, వంటపని చేసుకుంటూ ఈ పని చేస్తూ సంపాదించుకుంటున్నారు. కొంతమంది చిన్నచిన్న బంకులు పెట్టుకుని పనిచేసుకుంటున్నారు. మరి కొంతమంది పార్ట్‌టైము క్రింద పని చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. మీ జిల్లాలో మీరు కూడా చూస్తున్నారు.

రెండు సంవత్సరాల క్రిందటి పరిస్థితిని చూస్తే, 220 ఫ్యాక్టరీలు ఇప్పటికే క్లోజ్ అయ్యాయి. ఈనాడు 370 ఫ్యాక్టరీలు మాత్రమే ఉన్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల తర్వాత 70 ఫ్యాక్టరీలు మూత పడ్డాయి. ఇక కేంద్రం ఉత్తర్వులు అమలు చేస్తే ఉన్న ఫ్యాక్టరీలు కూడా పోతాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరమూ వెయ్యి బీడీలకు రూ.2ల చొప్పున సెస్ వసూలు చేస్తోంది, అంటే వారికి వంద కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది. కాని వాళ్లు కార్మికుల వెల్ఫేర్‌కు సంబంధించి కేవలం రూ.40 కోట్లు మాత్రమే ఖర్చు పెడుతున్నారు. 2003-04 సంవత్సరంలో బీడీ కార్మికులకు సంబంధించి 20 వేల ఇళ్లు ఇస్తే, యూపీఏ వచ్చిన తర్వాత ఆ డబ్బులు కూడా ఇవ్వలేదు. ఆవిధంగా చూస్తే రూ.20కోట్లు వారికి ఇవ్వలేదు, ఇవ్వకపోవడం వల్ల బీడీ కార్మికులకు సంబంధించి ఇళ్లు కట్టించే పరిస్థితి లేదు. కనీస వేతనాల గురించి కూడా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. బీడీ కట్టల విషయానికి సంబంధించి కేంద్రం 297 నోటిఫికేషన్ ఇష్యూ చేసింది. అయితే కేంద్ర మంత్రి ఎన్నికల ముందు చెప్పారు. నాలుగవ తారీఖు పోలింగ్ ఉంది కాబట్టి, రెండో తారీఖు సాయంత్రం ఐదు, ఆరు గంటల మధ్యన చెప్పారు, బీడీలకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని మేము ఆరు నెలలు డిఫర్ చేస్తున్నాం, తర్వాత చర్చించి మళ్లీ నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. దీని పూర్వాపరాలు ఒకసారి ఆలోచిస్తే బీడీ కట్టలపై ప్రమాద హెచ్చరికగా పుర్రె బొమ్మ లేబుల్ అతికించాలని సుప్రీంకోర్టు సూచించినపుడు ముఖ్యమంత్రిగారు చాలాసార్లు మాట్లాడుతూ చెప్పారు. అప్పటి కేంద్ర కార్మిక మంత్రి కె.చంద్రశేఖర్ రావుగారు సరిగా స్పందించలేదని.

అధ్యక్షా, నేను నా వెర్షన్ చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు ఆరోజు టీఆర్ఎస్ ప్రెసిడెంటును ఉద్దేశించి అన్న మాటలను చెప్పానే తప్ప నా వెర్షన్‌గా చెప్పలేదు. ఇదంతా కేంద్రంలో ఉన్న హెల్త్ మినిష్టర్ గారు చేశారని చంద్రశేఖర్‌రావుగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇది వాస్తవమా కాదా ముఖ్యమంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. చేయవలసిన పనులన్నీ చేసి ఇప్పుడు మాత్రం ఏమీ అవసరం లేదంటే ఎలా? నిన్న ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లారు గాని ఈ సమస్య గురించి మాట్లాడలేదు. నూటికి నూరు శాతం ముఖ్యమంత్రిగారే అన్నారు.

(ఈ సందర్భంగా - ఇది ఎన్‌డీఏ గవర్నమెంటు నిర్ణయం - అని కాంగ్రెస్ పార్టీ సభ్యులన్నారు)

ఎన్‌డీఏ గవర్నమెంటు విషయాలు కూడా మాట్లాడుదాం. ఎన్‌డీఏలో మేమున్నపుడు ఈ విషయాన్ని అపోజ్ చేశాం. రోశయ్యగారు ఈ మధ్యన మాట్లాడుతూ ఎర్రన్నాయుడుగారిని పెద్ద ఎత్తున విమర్శించారు. తర్వాత వాస్తవం తెలుసుకున్నారు అది కరెక్ట్ కాదని. ఆరోజు తెలుగుదేశం పార్టీ ఈ ఇష్యూకు సంబంధించి సపోర్ట్ చేయలేదని రోశయ్యగారు చెప్పారు.

ఒక విషయం ముఖ్యమంత్రిగారు చెప్పాలి, ఆయన ఒక మాట అన్నారు. బీడీ కట్టలపై ఉన్న పుర్రె బొమ్మకు సంబంధించి పరిష్కారం చూపే సత్తా ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంది, దీనికి సంబంధించిన చట్టపరమైన సంఖ్యా బలం మాకే ఉందన్నారు. మీ చిత్తశుద్ధిని ఎందుకు శంకిస్తున్నామంటే ఇక్కడ తీర్మానం పాస్ చేసి ఇక మా పని అయిపోయిందాంటరని. మేము కావాలంటే ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తాం. మీరు దీనిపై తప్పకుండా బాధ్యత తీసుకుని బీడీ కట్టలపై పుర్రె, ఎముకల గుర్తులు లేకుండా చర్యలు తీసుకుంటారా లేదా చెప్పాలని కోరుతున్నాను. మీరు రమ్మంటే ఢిల్లీకి కూడా డెలిగేషన్ వస్తాం. డెలిగేషన్‌ను లీడ్ చేసే బాధ్యతను ముఖ్యమంత్రిగారు తీసుకోవాలి. ఇక్కడ తీర్మానం పాస్ చేసి ఢిల్లీకి పంపించాం, మేము ఢిల్లీలో చేసేది ఏమీ లేదంటే కరెక్ట్ కాదని ఈ సందర్భంగా మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకొస్తున్నాను. ఎందుకంటే ఉన్నఫళంగా 15 లక్షల మంది రోడ్డున పడ్డారు. చాలా మందికి ఉపాధి పోయింది. ఈరోజు తీర్మానం పాస్ చేసి ఢిల్లీకి పంపిస్తాం, అంతటితో మా పని అయిపోతుందనుకోవడం కరెక్ట్ కాదు. కావున ఈ బాధ్యతను ముఖ్యమంత్రిగారే నేరుగా తీసుకోవాలని నేను కోరుతున్నాను. నేను కాంట్రవర్సీ ఏమీ మాట్లాడడం లేదు. మీరు ఇక్కడ పెట్టిన తీర్మానంలో పుర్రె మరియు ఎముకలు. ఈ రెండు గుర్తుల గురించే ప్రస్తావించారు, శవం గుర్తు లేదు. శవం గుర్తును కూడా ఇక్కడ చేర్చవలసిన అవసరం ఉంది. ఈ మూడు గుర్తులను బీడీ కట్టల మీద నుంచి తీసేయాలని రెజల్యూషన్‌లో పెట్టాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఆ మూడూ తీసివేయాలని, వాటిని రెజల్యూషన్‌లో పెట్టాలని కోరుతున్నాను. దీనికి ముఖ్యమంత్రిగారు పూర్తి బాధ్యత తీసుకోవాలి. డేంజర్ మార్క్‌ను తీసివేయాలని కోరుతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

గీతా కార్మికుడి ఇబ్బందులను అడిగి తెలుసుకుంటున్న చంద్రబాబు

చేతి వృత్తుల వారికి బడ్జెట్‌లో సముచిత కేటాయింపులపై చర్చ

14 నవంబర్, 2007

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజు హౌస్‌లో మినిస్టరు గారు ఇచ్చిన సమాధానం చూస్తే పూర్తిగా ఏ మాత్రం కూడా సంతృప్తికరంగా లేదు. నాలుగు బడ్జెట్‌లు అయ్యాయి, ఇంకొక బడ్జెట్ ఉంది. ఈ నాలుగు బడ్జెట్‌లు అయిన తరువాత వారి సమాధానం చూస్తే ఈ రోజున మేము వేరే రాష్ట్రాలకు పంపిస్తున్నాము. నిన్నా, మొన్నా ఆ రిపోర్టులు వచ్చాయి. అవన్నీ ఎనలైజ్ చేస్తున్నాము. ఇప్పుడు ముఖ్యమంత్రి గారికి చెబుతామని వారు చెప్పే పరిస్థితి వచ్చింది. ఇదే హౌస్‌లో చాలాసార్లు ప్రామిస్ చేశారు. మంత్రిగారు కొత్తగా పెట్టారు గానీ, ఈ యొక్క బి.సి. వెల్ఫేర్ పైన, చేతి వృత్తుల పైన చాలా సార్లు మాట్లాడారు. ఎవరికైనా వారు ఇచ్చిన సమాధానం చూస్తే బాధ వేస్తుంది. అసహ్యం కూడా వేస్తుంది. కోపం కూడా వేస్తుంది. రోశయ్య గారు ఇక్కడే ఉన్నారు. ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజున ఏవైతే చేతి వృత్తులు ఉన్నాయో, ప్రపంచీకరణలో పూర్తిగా వృత్తులు కోల్పోతున్నారు. ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఒక ప్రక్క ప్రపంచీకరణ, మరొక ప్రక్క మోడ్రనైజేషన్‌లో చాలా మంది ఉపాధి కోల్పోయి, చాలా అవస్థ పడే పరిస్థితి వస్తుంది. అలాంటి సందర్భాలలో ప్రభుత్వం ఉదారంగా ముందుకు వచ్చి

వారిని ఆదుకోవడం పోయి ప్రభుత్వం కూడా పూర్తిగా నిరాదరణ చూపించినప్పుడు వారి బ్రతుకు ఏమవుతుందో మనం ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఈ రోజున చేతి వృత్తులు చేసుకుంటున్న చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చాలామంది ఏ మాత్రం ఉపాధి లేకుండా బజారున పడే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వానికి ఆదాయం బాగా పెరిగింది. నేను అడుగుతున్నాను అధ్యక్షా. ప్రభుత్వానికి ఆదాయం పెరిగినప్పుడు ఆ ఆదాయాన్ని ఇలాంటి చేతి వృత్తుల పైన, కుల వృత్తుల పైన మీరు ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. మీరు చెప్పేది ఒకటి చెబుతున్నారు. చేసేది ఒకటి చేస్తున్నారు. వారు ఇచ్చిన సమాధానం మీరు ఒకసారి చూస్తే ఏవైతే ఆరు ఫెడరేషన్లు ఉన్నాయో, ఈ రోజు ఫైనాన్స్ మినిస్టరు గారు ఇక్కడే ఉన్నారు, ఇదే హౌస్‌లో చెప్పారు. ఏదైతే రాజీవ్ అభ్యుదయ యోజన ఉందో మేము ఆ రోజునే అడిగాము. తెలుగుదేశం పార్టీ హయాంలో ఆదరణ ఉంది. ఈ రోజు మీరు ఆదరణ అమలు చేయడం లేదు. చేతి వృత్తులను ఏ విధంగా ఆదుకుంటారని, మీరేం చేయదలచుకున్నారని గట్టిగా అడిగితే ఇదే హౌస్‌లో ముఖ్యమంత్రి గారు గానీ...

(అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం)

అంటే, మీరేం మాట్లాడినా గమ్మున కూర్చుంటామా అండీ. తప్పకుండా మేము చెప్పవలసింది చెప్పిన తరువాతనే ప్రొటెస్ట్ చేస్తాము. అది కూడా, మీరు హౌస్‌లో కూడా మీకంత అసహనం ఉంటే కనీసం వెనుకబడిన వర్గాల గురించి, చేతి వృత్తుల గురించి మాట్లాడే అర్హత మాకు లేదంటే మీరు ఏమైనా చేయండి, మేము సిద్ధముగా ఉన్నాము. మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. మీరు చేసిన పనికి సిగ్గు పడాలి తప్ప దానిని ఏదో మళ్లీ మేము దబాయించుకుంటామనే పరిస్థితికి రాకూడదు.

(అంతరాయం)

ఆ ఫిగర్‌లనే ఇస్తున్నాము. మీరు చేసిన పనులు చూస్తే నాలుగు సంవత్సరాలలో వెనుకబడిన వర్గాల పైన, చేతి వృత్తుల పైన కక్షగట్టి మీరు ఉన్నారు. కావాలని చెప్పి మీరు చేస్తున్నారు. ఆ విషయమే నేను చెబుతున్నాను.

అధ్యక్షా, మంత్రిగారు ఫిగర్స్ చెప్పారు. స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసామన్నారు. వాస్తవాలు చెప్పడం లేదు. 2004-05లో ఖర్చు పెట్టింది ఆరు కోట్ల రూపాయలు. నా దగ్గరున్న సమాచారం ప్రకారం 2005-06లో 24.80 లక్షలు ఖర్చు పెట్టారు. 2006-07లో ఇరవై ఆరు కోట్ల ఇరవై లక్షల రూపాయలు ఖర్చు పెట్టారని మీరిచ్చిన ఫిగర్స్ వల్ల తెలిసింది. ఈ ప్రభుత్వం రాజీవ్ అభ్యుదయ యోజన క్రింద 1,300 కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని చెప్పారు. 5 సంవత్సరాల్లో పది లక్షల మంది చేతి పని చేసేవారికి ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. కానీ మొదటి సంవత్సరం 2005-06లో 5 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించి 20,510 మందికి ఇస్తామని రెండున్నర కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 4,500 మందికి మాత్రమే ఇచ్చారు.

అధ్యక్షా, రాజీవ్ అభ్యుదయ యోజన క్రింద 1,300 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు.

అధ్యక్షా, ఈ సమావేశంలో గానీ, బయట గానీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేశాము. చేతివృత్తుల వారికి అన్యాయం జరుగుతున్నది. కుల వృత్తులకు అన్యాయం చేశారు, దగా చేశారు. ఆ విషయం చెప్పాము. కానీ ఏ మాత్రం ప్రభుత్వం పట్టించుకోలేదు. వారిచ్చిన ఫిగర్స్‌లో చూస్తే మేము ఏది చెప్పామో అది ధృవీకరించే పరిస్థితి వచ్చింది. నేను ఎందుకు ప్రొటెస్టు చేస్తున్నానో బయట ప్రజలకి తెలియాలి. ఏమి చెపుతున్నాం, ఎందుకు ప్రొటెస్టు చేశామో రికార్డు లోనైనా ఉండాలి అని చెబుతున్నాను. ఒక ప్రక్క ఆర్థికంగా, రాజకీయంగా ఈ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలని, చేతి వృత్తులను, కుల వృత్తులను అణగ ద్రొక్కే ప్రయత్నం చేస్తున్నారు. దానికి నిరసనగా ఈ రోజు మేము ప్రొటెస్టు చేస్తున్నాము. 1,300 కోట్ల రూపాయలు ఖర్చుతో రాజీవ్ అభ్యుదయ యోజన క్రింద పది లక్షల మందికి 5 సంవత్సరములలోగా ఉపాధి కల్పిస్తామని చెప్పారు. మీరు అధికారంలోకి ఇప్పటికి 4 సంవత్సరములు పూర్తి అయింది. ఇంత వరకు సంవత్సరానికి సుమారు 5 కోట్ల రూపాయల చొప్పున 15 కోట్ల రూపాయలు కూడా ఖర్చు పెట్టలేదు, ఇది వాస్తవం. వాషర్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ పెట్టారు. వారికి ఖర్చు పెట్టింది 12 లక్షల రూపాయలు పెట్టారు. వారికి అలకేషన్స్ ఏమీ ఇవ్వలేదు. నాయీ బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ పెట్టారు. దానికి కూడా అలకేషన్స్ ఏమీ ఇవ్వలేదు. ఫిషర్‌మెన్‌కైతే ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. గీత కార్మికులకి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా తప్ప ఏమి ఇవ్వలేదు. ఏపీ వడ్డెర కో ఆపరేటివ్ సొసైటీ పెట్టారు. వారికి ఆఫీసు కూడా ఇచ్చే పరిస్థితి లేదు.

ఈ విధంగా చేతివృత్తుల వారికి చాలా దారుణంగా అన్యాయం జరుగుతున్నది. గీత కార్మికులను అణగద్రొక్కే విధంగా 767 జీఓను తెచ్చి 50 కిలోమీటర్ల పరిధి పెట్టి వారి పొట్ట కొట్టారు. వారికి ఆర్థిక సహాయం చేయకపోతే చేయకపోయారు. వారు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి వచ్చింది. దీనికి నిరసన తెలుపుతున్నాను. ఉపాధి కోల్పోయిన గీత కార్మికులు 24 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. దానికి కూడా నిరసన తెలుపుతున్నాను. చేనేత కార్మికులు 513 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. రోశయ్య గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేశారు. 35 రికమెండేషన్లు ఇచ్చారు. వాటిలో ఏ ఒక్క రికమెండేషన్ కూడా అమలు చేయనందుకు నిరసన తెలుపుతున్నాను. ఇప్పటికీ చేనేత కార్మికుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. సునామీ వచ్చినపుడు ప్రభుత్వానికి డబ్బులు వచ్చాయి ఆ డబ్బులు మత్స్యకారులకు ఖర్చు పెట్టలేదు వారిని పూర్తిగా నిరాదరించారు.

దానికి నిరసన తెలుపుతున్నాను. 14 లక్షల గొర్రెలు చనిపోతే ఆ గొర్రెల కాపరులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. 250 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. వారికి ఏమాత్రం సహాయం చేయలేదు. దానికి నిరసన తెలుపుతున్నాను. స్వర్ణకారులను పోలీసులు వేధిస్తున్నారు. బంగారు ఆభరణాలన్నీ మోడ్రనైజేషన్‌లోకి వెళ్లి వారు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం ఆ వృత్తిదారులకు పునరావాసం కల్పించకుండా, ఆదరించకపోవటం వలన 20 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వడ్రంగి, కమ్మరి, శిల్పులను ఆదరించలేదు. అధ్యక్షా మీరొకసారి ఆలోచిస్తే మంగలి వాళ్ల పైన కూడా పడే పరిస్థితి వచ్చింది. మొట్టమొదటిసారి జుట్టు మీద కూడా పన్నువేసే పరిస్థితి

వచ్చింది. వారు ఆందోళన చేస్తే దాన్ని తీసివేసే పరిస్థితికి వచ్చింది. మేము చాలా సార్లు చెప్పాము. మీకు వెనుకబడిన వర్గాల మీద కోపం ఉంది. అందుకని జిఓ నెం.23 తెచ్చి గౌడ, పద్మశాలి మున్నూరుకాపు, ముదిరాజులను బీసీల్లో నుంచి తీసివేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. దీన్ని మేము ప్రొటెస్ట్ చేస్తే దాని మీద ఇంతవరకు చర్య తీసుకోలేదు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులను చూస్తే కనీసం ఒక్కరిని కూడా చేతివృత్తులు, వెనుకబడిన తరగతికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వలేకపోయారు.

చేతి వృత్తుల వారు, కుల వృత్తుల వారు, వెనుకబడిన వర్గాల వారు ఎక్కువగా ఉన్నారు. వారిని రాజకీయంగా అణగద్రొక్కే ప్రయత్నం జరుగుతుంది. ఒక ప్రక్క రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మీరు పూర్తిగా వారిని అన్యాయం చేసే పరిస్థితి వచ్చింది. దీనిని నిరసిస్తున్నాము. ఈ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల వ్యతిరేక ప్రభుత్వం. ఏ వర్గాన్ని అణగద్రొక్కడం మంచిది కాదు. వారి కడుపు కొట్టడం మంచిది కాదు. టీడీపీ పార్టీ దీనిని పూర్తిగా ఖండిస్తూ, తెలుగుదేశం పార్టీ తరఫున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నది.

ఎస్సీ ఎస్టీలకు ఆసరా

ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలి!

15 నవంబర్, 2007

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గురించి సభ్యులు మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలు, దళిత సంఘాలు, గిరిజన సంఘాలు మరియు అన్ని ప్రజా సంఘాలు కూడా ఆందోళన చేశారు, ఇంకా చేస్తున్నారు. వారి డిమాండ్లు కూడా ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ఇక్కడ అధికార పార్టీ సభ్యులు ప్రభుత్వం పైన ఒత్తిడి తెస్తారని అనుకొన్నాను కానీ వారు మమ్మల్ని విమర్శిస్తారని అనుకోలేదు. ఇది చాలా బాధాకరం. ఇక్కడ ఉన్న అంకెలు నేను చెప్పినవి కాదు, నేను చెప్పిన అంకెలయితే మీరు బాధపడాలి, కాని ఇవి సాక్షాత్తూ మంత్రిగారు ఇచ్చిన అంకెలు. ఇదే సభలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ 2004-05లో ప్రభుత్వం కేటాయించింది 860 కోట్ల రూపాయలు, ఖర్చు పెట్టింది 778 కోట్లు. అంటే 82 కోట్ల రూపాయలు తక్కువ ఖర్చు పెట్టారు. 2005-06లో కేటాయించింది 1,020 కోట్లు అందులో ఖర్చు పెట్టింది 662 కోట్లు, 358 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేదు. 2006-07లో కేటాయించింది 1,553 కోట్లు అయితే అందులో ఖర్చు పెట్టింది 952 కోట్లు మాత్రమే అంటే ఖర్చు పెట్టనిది 591 కోట్లు 2007-08 సంవత్సరంలో 17,019 కోట్ల రూపాయలు కేటాయించి సెప్టెంబర్ వరకు ఖర్చు పెట్టింది 369

కోట్లు. అంటే మూడు సంవత్సరాల్లో బడ్జెటులో కేటాయించి, ఖర్చు పెట్టకుండా డైవర్ట్ చేసినవి గానీ, ఖర్చు పెట్టకుండా మిగిలిపోయింది గానీ 1,100 కోట్ల రూపాయలు. కానీ 2003-04లో 807 కోట్ల రూపాయలు కేటాయించి 829 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 2004-05లో 778 కోట్లు ఖర్చు పెట్టారు. ఒక వేళ ఎన్నికల కోసం మేము ఖర్చు పెట్టామని అనుకొన్నా దాన్ని మీరు హర్షించాలి. ఆనాడు మా ప్రభుత్వం ఎస్.సి.ల కోసం 50 శాతం ఇండ్లు రిజర్వ్ చేసింది. ఎక్కడ ఇళ్లు కట్టినా తప్పనిసరిగా 50 శాతం వారి కోసం రిజర్వేషన్ ఉండాలని పెట్టాం. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రోజు ఎస్.సి.లు ఇళ్లు కట్టుకొనే పరిస్థితిలో లేరు. ఇది వాస్తవం, ఒక్కసారి ప్రభుత్వం కట్టించిన ఇళ్లలో ఎంత మంది ఎస్సిలు ఇళ్లు కట్టుకున్నారో చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. అంతే కాకుండా ఎస్‌టీలు కూడా ఈనాడు ఇళ్లు కట్టుకునే పరిస్థితిలో లేరు. వారికి వచ్చే కూలీ రోజుకు యాభై రూపాయలు, కొంత మందికి ఆ కూలీ కూడా రావడం లేదు. కాబట్టి వారు యాభై వేలు లేదా అరవై వేల రూపాయలు తెచ్చుకొని ఇళ్లు కట్టుకొనే పరిస్థితిలో లేరు. ఈ వాస్తవాన్ని మీరు గుర్తించకుండా మేము ఇళ్లు కట్టిస్తున్నాం, పెన్షన్లు ఇస్తున్నాం అని మాయమాటలు చెబుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకొని అన్ని సంఘాల వారు దామాషా వారీగా జనాభా దామాషాకు అనుగుణంగా మాకు డబ్బులు కేటాయించండి, సబ్‌ప్లాను తీసుకురమ్మని దానికి నోడల్ ఏజెన్సీ తీసుకురమ్మని డిమాండ్ చేసే పరిస్థితి వచ్చింది. ఈనాడు ప్రభుత్వం అస్పష్టంగా జీఓ జారీ చేశారు.

అందుకనే మేము దీన్ని గట్టిగా వ్యతిరేకించాం. అందరము కలిసి గట్టిగా ఆందోళన చేసాం. ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకుంటూ ఒక వేళ గానీ ఖర్చు పెట్టలేక పోతే వేరే వారు ఎవరన్నా ఖర్చు పెడితే అది కూడా ఎస్.సి., ఎస్.టి.ల కోసం దాన్ని డైవర్ట్ చేయమని ప్రభుత్వం చెప్పింది. ఆ పద్ధతి కరెక్టు కాదు. ఆ విధంగా డబ్బులు ఖర్చు కావడం లేదు. అందుకని ఎస్.సి, ఎస్.టి. సబ్‌ప్లాను ఉండాలి, దీనికి నోడల్ ఏజెన్సీ ఉండాలి, ఆ నోడల్ ఏజెన్సీకి కూడా ఫైనాన్స్ సెక్రటరీ ఉండాలి అని తెలుగుదేశం పార్టీ స్పష్టంగా డిమాండ్ చేస్తున్నది. ఒక వేళ డబ్బులు ఆ సంవత్సరం ఖర్చు పెట్టలేక పోతే ఆ డబ్బులు వచ్చే సంవత్సరం కూడా ఖర్చు పెట్టడానికి వీలు ఉండాలి కానీ, ఆ డబ్బులు మురిగిపోకూడదని మా పార్టీ తరఫున స్పష్టంగా చెబుతున్నాం. ఆ రకంగా చేయడం వలన వారికి ఎంతో ఉపయోగం ఉంటుంది. కానీ ఈ ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి.ల బడ్జెటు నుంచి మొత్తం MLA గ్రాంట్లకు కూడా ఆ డబ్బులు మళ్లిస్తున్నది తప్ప ఎస్.సి, ఎస్.టి.ల కోసం ఉంచడం లేదు. గత రెండు సంవత్సరాల్లో కేంద్రం నుంచి రావాల్సిన సుమారు 647 కోట్ల రూపాయల డబ్బును తెప్పించలేకపోయారు. 2007-08లో 407 కోట్లు రూపాయలు రావాల్సి ఉంటే ఇప్పటికి వచ్చింది. 96 కోట్ల రూపాయలు మాత్రమే. ఈ సమస్యలన్నింటి మీద మేము ప్రభుత్వాన్ని ఆలోచించమని కోరుతున్నాము.

ప్రతి యేటా ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతున్నది. ఈ మూడు సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు 28 వేల కోట్ల రూపాయలు ఆదాయం పెరిగింది. కేంద్రప్రభుత్వానికి 2003-04 కంటే నాలుగు లక్షల కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వచ్చింది. ఆ డబ్బును

మనం పేద వారి కోసం ఖర్చు పెట్టాలి. ఎక్కువ మంది పేదవారు గిరిజనుల్లో, షెడ్యూల్డు కులాల్లో, వెనుకబడిన తరగతుల్లో, మైనార్టీలలో ఉన్నారు. ఆ డబ్బును వీరందరి కోసం ఖర్చు పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. అందుకని యస్.సి, యస్.టి. ఉప ప్రణాళిక కు తప్పనిసరిగా నోడల్ ఏజెన్సీ పెట్టాలి. నోడల్ ఏజెన్సీలో ఫైనాన్స్ సెక్రటరీ మెంబరుగా ఉండాలి. మొత్తం ప్లానింగ్ చేసుకునే అధికారం వారికి ఇవ్వాలి. ఖర్చు కాని డబ్బుల్ని రీఅప్రాప్రియేషన్ చేసుకునే అధికారం ఆయనకి ఇవ్వాలి. ఇప్పటికి నాలుగు బడ్జెట్‌లు అయిపోయినాయి. ఇంక మిగిలిన ఒక్క బడ్జెట్‌లో అయినా ఈ పని చేయాలి.

(ఇంకా ఆరు బడ్జెట్‌లు ఉన్నాయని అంటూ కాంగ్రెసు సభ్యులచే అంతరాయం)

మళ్లీ మేము అధికారంలోకి వస్తాం, ఇంకా ఆరు బడ్జెట్‌లు ఉన్నాయని కలలు కంటూ ఉండండి, మీరు చేసే పనులు చూస్తూ ఉంటే మళ్లీ మీరు అధికారంలోకి వచ్చే సూచనలు కనబడడం లేదు. నోడల్ ఏజెన్సీలో కొన్ని నిబంధనలు పెట్టాలి. నోడల్ ఏజెన్సీ నిబంధనలను అమలు చేయడంలో జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, డివిజన్ల స్థాయిలో కొన్ని కమిటీలు వేసి ఎప్పటికప్పుడు దీని పనితీరును సమీక్ష చేయవలసిన అవసరం ఉంది.

ఎప్పటికప్పుడు ఇవ్వన్నీ కూడా సమీక్ష చేయవలసిన అవసరం ఉంది. రెండవది అసైన్డ్ ల్యాండ్ ఉన్నాయి. మేము అదే కోరాము. ఆ రోజు **SC, ST**ల కోసం మేము అసైన్డ్ భూములు ఇచ్చాం. ఆ రోజు ఎందుకు అసైన్డ్ భూములు ఇచ్చామంటే ఆ భూములన్నా వారు వేరే వారికి అమ్మేసుకుని వేరేవారికి ట్రాన్స్‌ఫర్ అయినా వారికి తిరిగి వచ్చే విధంగా అసైన్డ్ భూముల పేరుతో ఇచ్చాం. ఈ రోజు ఈ భూములన్ని లాగేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది కరెక్టు కాదు. ఇది కూడా ఎస్‌సీల కోసం మాట్లాడుతున్నాం కాబట్టి ఆ భూములు వేరే వారి దగ్గర ఉంటే అవి వెంటనే తీసుకుందాం. తీసుకుని ఎస్‌సి, ఎస్‌టీలకు అసైన్డ్ భూముల పేరుతో కాకుండా పర్మనెంట్‌గా పట్టాలు ఇద్దాం. ఆవిధంగా వారికి ఉపయోగపడుతుంది. మరో ప్రక్కన ఇంటి జాగాలు లేకుండా వారు చాలా అవస్థలు పడుతున్నారు. ఇంటి జాగాలైతే ప్రభుత్వం ఆక్షన్ వేస్తున్నారు. ఫస్ట్ మీరు పేదవారికి ఇంటి స్థలాలు ఇవ్వడానికి ఆలోచన చేయండి. ఇచ్చిన తరువాతనే మిగిలిన స్థలాలను వేలం వేయండి. ఎక్కడా ఎవ్వరికి భూములు ఇవ్వలేదు. హైదరాబాద్‌లో అయితే మీరు అన్ని స్థలాలు అమ్ముకుంటున్నారు. అమ్ముకోవడం మానండి. పేద వారికి ఇళ్ళు ఇవ్వండి. ఇంటి జాగాలు ఇవ్వండి. మీకు సిన్సియారిటీ లేదు. అందుకని నేను ఒక నోడల్ ఏజెన్సీని క్రియేట్ చేయమని, **Finance Secretary** ని మెంబరుగా పెట్టమని ఇవన్నీ కూడా **carry forward** కింద వారి యొక్క జనాభా ప్రాతిపదిక కింద వాళ్లకు **funds creat**వ చేయాలని, ఖర్చు పెట్టాలని, ఖర్చు కాకపోతే రాబోయే సంవత్సరానికి **re-appropriation**లో ఆ డబ్బును **automatic**గా తీసుకురావాలని నేను కోరుతూ ఎక్కడికక్కడ కమిటీలు పెట్టి వాటి ద్వారా మానిటర్ చేయాలని మరొక్కసారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి - చర్చ

10 మార్చి, 2010

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ విద్యుత్ పరిస్థితి చూస్తుంటే చాలా బాధ వేస్తుంది. 1994 కంటే ముందు ఇదే మాదిరిగా ఈ శాసనసభలో ప్రతీరోజు ఫిబ్రవరి, మార్చి నెలల్లో అరగంటనో, గంటనో విద్యుత్ సరఫరాపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేయడం, విద్యుత్‌సౌధ దగ్గరికి వెళ్లడం నాకు బాగా జ్ఞాపకం ఉన్నాయి. అప్పుడు రాఘవరెడ్డి గారు ఉండేవారు. ప్రతి సంవత్సరం నల్గొండ నుంచి రైతులను తీసుకొచ్చి ధర్నాలు చేయించేవారు. మళ్లీ అది ఇప్పుడు రిపీట్ అయిన పరిస్థితి చూస్తుంటే చాలా బాధ వేస్తుంది. మనం ఒకసారి ఆలోచిస్తే 1995 తరువాత సంస్కరణలు తీసుకువచ్చి జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌ల వ్యవస్థలను ఏర్పాటు చేయడం, ఎక్కడికక్కడ సెంట్రల్ ఆడిటింగ్ పెట్టడం జరిగింది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా పవర్ సెక్టార్‌లో రిఫార్మ్స్ తీసుకువచ్చిన ఘనత ఆ రోజు తెలుగుదేశం పార్టీకే దక్కింది. ఇది వాస్తవం. నేను ఇక్కడ రాజకీయం చేయడం లేదు. ఈ రోజు మనం ఆలోచించాల్సింది ఏమంటే అభివృద్ధి జరగాలంటే పవర్ కావాలని అందరూ మాట్లాడారు. పవర్ అనేది నాగరిక ప్రపంచంలో అభివృద్ధికి సూచిక. ఎంత పర్ క్యాపిటా కన్జంప్షన్ ఆఫ్ పవర్ చేస్తామో దాని మీద అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. అయితే, మీరు ముందుచూపు చర్యగా చేయలేకపోయారు. ఆ రోజు స్టార్ట్ చేసిన గ్యాస్ బేస్డ్ ప్రాజెక్ట్స్ అన్నీ ఇప్పుడు కొంతవరకు ఉపయోగంలోకి వచ్చాయి.

ఇటీవల గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులు కూడా వచ్చాయి కాబట్టి కొంతవరకు ఉపయోగకరంగా ఉంటోంది, అవి రాకపోతే ఇంకా ఎక్కువ ఇబ్బంది వచ్చేది. జనరల్‌గా చూస్తే, **power consumption average**గా పది శాతం పెరుగుతోంది. ఈరోజు చాలా రిపోర్టులున్నాయి. పెరుగుతున్న పవర్ డిమాండుకు అనుగుణంగా ముందుచూపుతో ఆలోచించుకోవడం, ఒకవైపు పవర్ జనరేషన్ పెంచుకోవడం, ఇంకొక పక్క డిస్ట్రిబ్యూషన్‌ను సమాంతరంగా పెంచుకోవలసిన అవసరం ఉంది. అయితే వీటిపై ఇన్వెస్ట్‌మెంటు తగ్గిపోయింది. ముందుజాగ్రత్త లేకుండా పోయింది. మళ్లీ 15 సంవత్సరాల కిందటి పరిస్థితి అంటే 1994 కంటే ముందు పరిస్థితి ఈరోజు వచ్చింది. మీరు ఒకటి గుర్తు పెట్టుకోవాలి, పవర్ ప్రాజెక్టులంటే ఓవర్‌నైట్ అయ్యేవి కాదు. దీనికి సమయం పడుతుంది, ఒక ప్రాజెక్టు రావాలంటే మూడు, నాలుగు సంవత్సరాలు పడుతుంది. ఇప్పుడు ప్రారంభించిన ప్రాజెక్టులు మూడు నాలుగు సంవత్సరాల తర్వాత గానీ వచ్చే పరిస్థితి

లేదు. నేను మంత్రిగారికి కొన్ని సూచనలు చేస్తున్నాను. గవర్నమెంటు సీరియస్‌గా తీసుకోవలసిందేమంటే – అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్టులు వస్తున్నాయి, ఒక్కొక్కటి నాలుగువేల మెగావాట్ల కెపాసిటీ ఉంటుంది. దీంట్లో మనకు 600 మెగావాట్స్ మాత్రమే ఇచ్చి మిగతా 800 మెగావాట్లను సెంట్రల్ పూల్‌లోకి తీసుకుని వేరే రాష్ట్రాలకు ఇస్తామంటున్నారు.

(అంతరాయం)

ఆ ప్రాజెక్టుల విషయంలో నేను గవర్నమెంటును కోరేదేమంటే మీరు డిమాండ్ చేయండి. మన ప్రాజెక్టులే కాదు, వేరే రాష్ట్రాలలో ఫస్ట్ ఫేజ్‌లో నాలుగు ఇచ్చారు, సెకండ్ ఫేజ్‌లో నాలుగు ఇస్తున్నారు, మళ్లీ మూడో ఫేజ్‌లో ఇస్తున్నారు. అందులో మాగ్జిమమ్ షేర్ మనకు వస్తే చాలా వరకు కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఉంటాయి, రెండోదేమంటే షార్టేజ్ కూడా తగ్గే పరిస్థితి వస్తుంది. దాని మీద కూడా **concentration** చేయవలసిన అవసరం ఉంది. సింహాద్రి ప్రాజెక్టు గురించి మీకు తెలుసు. నాలుగు రాష్ట్రాలకు కాకుండా ఆంధ్రప్రదేశ్‌కు 1,040 మెగావాట్ల డెడికేటెడ్ యూనిట్‌ను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చాం. ఆరోజు వేణుగోపాలాచారి గారు కేంద్రంలో మంత్రిగా ఉన్నారు. కేంద్రంలో మంత్రిగా పనిచేసి ఈ హౌస్‌లో శాసనసభ్యునిగా ఉన్న ఏకైక వ్యక్తి ఆయన, వారికి ఐడియా ఉంది. ఆయన మంత్రిగా ఉన్నపుడు రాష్ట్రానికి 1,040 మెగావాట్ల యూనిట్‌ను తీసుకొచ్చాం. మనం ఆ ప్రాజెక్టుకు నీళ్లు ఇస్తున్నాం, ల్యాండ్ ఇచ్చాం, అన్నీ ఇచ్చాం. **That is only expansion now.** దానికి మీరు ఏమి చేశారంటే – మూడు రాష్ట్రాలకు షేర్ ఇస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు. మనకే పూర్తిగా డెడికేటెడ్‌గా తెచ్చుకున్నాం. ఆ ఆర్న్యమెంటునే పెట్టి వచ్చే వెయ్యి మెగావాట్లు కూడా మనకే వస్తే చాలా ఉపయోగపడుతుంది. అది మీరు చేస్తారని ఆశిస్తున్నాను. సెంట్రల్‌లో కొంత పవర్‌ను రిజర్వ్‌లో పెట్టుకుంటారు. ఎమర్జెన్సీ పీరియడ్‌లో ఇస్తుంటారు దాన్ని.

ఆరోజు మేము రాష్ట్రంలో అధికారంలో ఉన్నపుడు, మా ఎంపీలు ఎక్కువగా ఉన్నా మేము గవర్నమెంటులో భాగస్వాములు కాలేదు, ఆనాడు కేవలం ప్రజాప్రయోజనాలనే చూశాం. దానికంటే ఎక్కువగా ఈనాడు మీ ఎంపీలున్నారు. గుర్తు పెట్టుకోండి, ఆంధ్రప్రదేశ్ ఎంపీల వల్లనే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. మీరు గట్టిగా ఫైట్ చేయండి. మాగ్జిమమ్ పవర్ తీసుకురండి, రాష్ట్రానికి ఉపయోగపడుతుంది. ఆవిధంగా చేయాలని కోరుతున్నాను. గ్యాస్ ఆధారిత పవర్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే పవర్‌లో 20 శాతం బయట అమ్ముకోవడానికి పర్మిషన్ ఇచ్చారని తెలుస్తోంది. దీని వల్ల రూ.1,500 కోట్ల భారం ప్రభుత్వంపైన పడే పరిస్థితి వస్తుంది. కాబట్టి దాన్ని క్యాన్సిల్ చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఏడు గంటలపాటు ఉచితంగా వ్యవసాయ విద్యుత్ సరఫరా అయ్యేటట్లు చూడవలసిఉంది –అని అన్నారు. చూడవలసింది కాదు, తప్పకుండా ఇవ్వవలసింది. చూస్తాం, చేస్తాం అని కాకుండా నిర్దిష్టంగా ఇంతసేపు ఇస్తామని చెప్పండి. మీరు ఎన్ని గంటలపాటు ఇస్తారని కొంతమంది సభ్యులు అడిగారు. మీరేమో ఏడు గంటలపాటు సరఫరా అయ్యేటట్లు చూడవలసి ఉందని అంటున్నారు. మక్తల్ నియోజకవర్గం నుంచి దయాకర్ రెడ్డిగారు కొంత

సమాచారం తెప్పించారు. ఇది మేము ఇచ్చిన ఇన్ఫర్మేషన్ కాదు, మీ అధికారులు ఇచ్చిన ఇన్ఫర్మేషనే. మక్తల్‌లో ఏడు గంటలు విద్యుత్ సరఫరా చేయవలసి ఉండగా, మధ్యమధ్యలో దాదాపుగా రెండు గంటలపాటు పవర్ కట్ జరిగి, లో ఓల్టేజీ వచ్చి చాలా వరకు పంటలు ఎండిపోతున్నాయి. రైతులందరూ తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వ్యవసాయ పంపుసెట్లు, మోటార్లు కాలిపోతున్నాయని మీ ఎమ్మార్వోనే లెటర్ ఇచ్చారు. మాగనూరులో ఐదు గంటలు మాత్రమే వస్తోంది, తాగునీటికి ఇబ్బంది ఉంది, విద్యార్థులు చదవలేకపోతున్నారని అక్కడి ఎండీఓ లెటర్ ఇచ్చారు. అదే మాదిరిగా ఉట్నూరులో ఐదు గంటలే ఇస్తున్నారని వాళ్లు లెటర్ ఇచ్చారు. గ్రామాలలో మూడు, నాలుగు గంటలే పవర్ సప్లై చేస్తున్నానని ఆత్మకూరు ఎమ్మార్వో, ఎండీఓలే చెప్పారు. డ్రింకింగ్ వాటర్‌కు మూడు, నాలుగు గంటలు– బోర్‌వెల్స్‌కు మూడు, నాలుగు గంటలు ఇస్తున్నామని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా మొత్తం పరిస్థితి ఇలాగే ఉంది.

మొత్తం 1,141 మండలాల ఇన్ఫర్మేషన్‌ను వెరిఫై చేశాం. నిన్న, మొన్న వెరిఫై చేసి, ఈ చర్చకు పనికి వస్తుందని తీసుకొస్తే, చివరకు తేలిందేమంటే మీరు యావరేజ్‌గా కేవలం ఐదు గంటలే కరెంటు ఇస్తున్నారనే వాస్తవం వెల్లడైంది. అది కూడా ఒకేసారి ఇవ్వడం లేదు. రాత్రి సమయంలో ఎక్కువ ఇస్తున్నారు, పగటి పూట తక్కువ ఇస్తున్నారు. లో ఓల్టేజీ సమస్య ఉంది. వ్యవసాయ పంపుసెట్లు కాలిపోతున్నాయి, ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి, చాలా భయంకరమైన వాతావరణం ఉంది. రోలింగ్ స్టాక్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గృహాలకు సంబంధించి మండలాలలోనైతే నాలుగు గంటలు, మున్సిపాలిటీస్ మరియు కార్పొరేషన్ పరిధిలోనైతే రెండు గంటల వరకు లోడ్ రిలీఫ్ ఉందని అంటున్నారు. అది కూడా వాస్తవం కాదు. యావరేజ్‌గా ఏడు గంటలపాటు కరెంటు కోత ఉంటోంది. గ్రామాలలోనైతే పది, పన్నెండు గంటలపాటు కరెంటు పోతున్న పరిస్థితి ఉంది. ఇది కూడా గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి. వీటికి సక్రమంగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీరు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి కనీసం అక్కడైనా కొన్ని జనరేటర్స్‌ను పెట్టించండి. ఆవిధంగా చేస్తే ఆ పిల్లలు బాగా చదువుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విషయంపై ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాత్రుళ్లు చాలా సమస్యలు వస్తున్నాయి. కొన్ని చోట్ల కరెంటు లేకపోవడం వల్ల రాత్రుళ్లు నిద్రపోయే పరిస్థితి లేదు. బయటకు వస్తే దోమల బెడద, ఫ్యాన్లు వేసుకునే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రజల ఇళ్లలో ఉండే టి.వి.లు, ఫ్రిజ్‌లు లో ఓల్టేజీ మూలంగా కాలిపోతున్నాయి. నేను ఒక్కటే కోరుతున్నాను, మీరు గ్రామీణ ప్రాంతాలలో రోలింగ్ స్టాక్ పెట్టండి. మేము అడిగాం కాబట్టి మీరు చెప్పకూడదనే పద్ధతి గాకుండా, వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుని మీరు కూడా మానిటరింగ్ చేయండి. కొంతవరకైనా ప్రజలకు న్యాయం జరుగుతుంది. అవసరమైతే ఇంకా ట్రాన్స్‌ఫార్మర్స్ పెంచండి. రోలింగ్ స్టాక్ సిద్ధంగా పెట్టండి. 24 గంటల్లో రీప్లేస్ చేస్తారా, లేక 48 గంటల్లో రీప్లేస్ చేస్తారో ఆలోచించి చేయండి. పరిస్థితులు కొన్నిసార్లు మీ చేతుల్లో ఉండవు. చాలా పవర్ ప్రాజెక్టులు ఆగిపోయాయని, మళ్లీ వస్తున్నాయని, పదకొండు నుంచి మెరుగయ్యే పరిస్థితి ఉందని

మీరు ఇప్పుడే చెప్పారు. కిన్నెరసానిలో వాటర్ లేకపోవడంతో కేటీపీఎస్‌లో 300 మెగావాట్ల యూనిట్ ఆగిపోయే పరిస్థితి వచ్చింది.

మీరు ముందుగా ఆలోచించుకుని ఉంటే, అక్కడ నీరు ఉండిఉంటే ఆ వెయ్యి మెగావాట్లు కూడా మనకు వచ్చేది. మీరిప్పుడు టెండర్లు పిలిచారు, ఆ ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందో తెలియదు. కిన్నెరసానిలో నీళ్లు ఉండేలా చూసుకుని ఉంటే, నీళ్లు లేకపోయినా అడ్వాన్స్ ప్లాన్ చేసి, నీళ్లు తెచ్చినా ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఇప్పటికే మూడు వందల మెగావాట్ల పవర్ షట్ డౌన్ చేసే పరిస్థితి వచ్చింది. వేసవిలో చాలా పవర్ ప్రాజెక్టులు అనుకోకుండా ఫెయిల్ అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఎమర్జెన్సీ పరిస్థితి వస్తుంది, అప్పుడు ఇంకా భయంకరమైన పరిస్థితి వస్తుంది. పవర్ ప్రాజెక్టులు, జనరేషన్‌ను మీరు పర్‌ఫెక్ట్‌గా మానిటర్ చేయండి. రోలింగ్ స్టాకును రెడీగా పెట్టండి. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలందరూ కూడా ఆవేదనలో ఉన్నారు. మీరు అవునన్నా కాదన్న అందరూ మాట్లాడతారు.

కనీసం అసెంబ్లీలోనైనా ఈ అంశంపై మాట్లాడకపోతే ఎమ్మెల్యేలు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితుల్లో లేరు. ఎందుకుంటే రైతులు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి. మోటార్లు కాలిపోతున్నాయి, చాలా భయంకరమైన పరిస్థితులున్నాయి. మినిస్టర్‌గారిని ఒక్కటే కోరుతున్నాను, మీరు రోలింగ్ స్టాక్ ఇవ్వండి. ఈరోజు కూడా ఇక్కడ మానిటరింగ్ చేశాం దీనికి సిగ్గు పడవలసిన అవసరం లేదు, భేషజాలకు పోనవసరం లేదు. ఒక ఆఫీసర్‌ను పెట్టండి, మావాళ్లు డే టు డే ఇన్ఫర్మేషన్ ఇస్తారు, మీ వాళ్లు కూడా ఇస్తారు. ఈ ఇన్ఫర్మేషన్‌ను తెప్పించుకుని, ఎక్కడ సమస్యలున్నా వాటిని పరిష్కారం చేయండి. దానివల్ల రైతులకు కొంతవరకైనా న్యాయం జరుగుతుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు న్యాయం జరుగుతుంది. ఆవిధంగా ఒక మానిటరింగ్ మెకానిజాన్ని ఒక్క డిపార్ట్‌మెంటులోనే గాకుండా liaisoning కోసం ఒక వ్యక్తిని అసెంబ్లీలో పెట్టి ఎప్పటికప్పుడు కంప్లెయింట్స్‌ను అటెండ్ చేసి, సమస్యలను పరిష్కారం చేయాలని మినిస్టర్‌గారిని కోరుతున్నాను.

సంతాప తీర్మానాలు

దేశంలో సంస్కరణలకు ఆద్యులు

శ్రీ పీవీ నరసింహారావు మృతికి సంతాపం

15 ఫిబ్రవరి, 2005

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, శ్రీ పి.వి. నరసింహారావుగారు సుదీర్ఘంగా రాజకీయాలలో ఉండి రాష్ట్రానికి, దేశానికి ఉపయోగపడే అనేక పనులు చేశారు. వరంగల్ జిల్లా లక్నేపల్లి గ్రామంలో వారు జన్మించారు. న్యాయశాస్త్రంలో పట్టభద్రులు అయ్యారు. బూర్గుల రామకృష్ణారావుగారి వద్ద జూనియర్‌గా ప్రాక్టీస్ చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో చాలా చురుకుగా పాల్గొన్నారు. తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1957లో మంథని నుండి మొదటిసారిగా ఎమ్.ఎల్.ఎ.గా ఎన్నికయ్యారు. 1962 నుండి 1971 వరకు రాష్ట్రంలో మంత్రిగా ఉన్నారు. 1971 నుండి 1973 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటం, 1980-1989 మధ్యకాలంలో కేంద్ర మంత్రిగా అనేక పదవులను సమర్థవంతంగా నిర్వహించారు. విదేశీ వ్యవహారాల మంత్రిగా చాలా మంచిపేరు సంపాదించారు. వారు ఒక అవగాహనతో ముందుకుపోవటం ద్వారా అన్ని దేశాలతో మంచి సంబంధాలు ఏర్పరచుకోవటం జరిగింది. 1991లో రాజీవ్ గాంధీగారు చనిపోయిన తరువాత ఆల్ ఇండియా కాంగ్రెస్‌పార్టీ ప్రెసిడెంట్‌గా ఎన్నికకావటం, తరువాత వచ్చిన ఎన్నికల ఫలితాలతో ప్రధానమంత్రి కావటం జరిగింది. ప్రధానమంత్రి అయిన తరువాత నంద్యాలనుండి పార్లమెంట్‌కు వారు కంటెస్ట్ చేసినప్పుడు తెలుగువారికి ప్రధానమంత్రి అయ్యే

గౌరవం మొట్టమొదటిసారిగా దక్కిందనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ పోటీపెట్టకుండా పూర్తిగా సహకరించింది. విశ్వనాథ సత్యనారాయణగారు తెలుగులో రచించిన వేయిపడగలు అను నవలను హిందీలో సహస్రఫణ్ పేరుతో స్వయంగా వారు అనువదించారు. 14 భాషలు తెలిసిన వ్యక్తి వారు, ఇన్‌సైడర్ పేరుతో ఆయన తన జీవితానికి అద్దంపట్టే విధంగా ఆటోబయోగ్రఫీ వ్రాయటం జరిగింది. సమైక్య ఆంధ్రప్రదేశ్ నినాదంతో వారు ముందుకుపోయారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే సాధ్యమని వారు అనేక సందర్భాలలో చెప్పటం జరిగింది. వారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నేను ముఖ్యమంత్రిగా ఉండటం జరిగింది. స్వామి రామానందతీర్థ శిష్యులుగా వారు రాజకీయాలలోకి వచ్చినందున వారంటే ఎనలేని గౌరవం చూపించేవారు. రాష్ట్రంలో స్వామి రామానందతీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్ నెలకొల్పాలనే ప్రపోజల్ ఒకటి పెట్టారు. పేదవారికి మంచి చేయాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో ఈ ఇన్‌స్టిట్యూట్‌ను తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. ల్యాండ్ రిఫామ్స్‌కు వారే నాంది పలికారు.

ప్రధానమంత్రిగా వారు ఎన్నో కార్యక్రమాలు చేశారు. ఈ దేశానికి ఒక డైరెక్షన్ ఇచ్చారు. రిఫామ్స్ తీసుకువచ్చే దిశగా వారు ముందడుగు వేశారు. అప్పుడు కొన్ని ఇబ్బందులు వచ్చాయి. బంగారం తాకట్టు పెట్టే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. ఫారిన్ ఎక్స్చేంజ్ నిల్వలు లేనప్పుడు వారు ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని రిఫామ్స్ దిశలో ముందుకుపోయారు. దేశం యొక్క డైరెక్షన్ మారే పరిస్థితి వచ్చింది. ఈ దేశానికి ఒక డైరెక్షన్ ఇచ్చిన వ్యక్తి వారు. ఈరోజు వారు లేకపోయినా వారిపట్ల మనం గౌరవభావంతో ఉన్నామంటే దానికి కారణం వారు అనాడు తీసుకువచ్చిన రిఫామ్స్ అని చెప్పవచ్చును. ప్రధానమంత్రిగా లేనప్పుడు రైతులకోసం తన కృషి ఫలితంగా ఏర్పడిన స్వామి రామానందతీర్థ వాలంటరీ ఆర్గనైజేషన్ కార్యక్రమాల్లో పాలుపంచుకునేవారు. కాన్ఫరెన్సెస్, వర్క్‌షాప్స్ పెట్టారు. పదవిలో లేకపోయినా ఈ ఇన్‌స్టిట్యూట్ ద్వారా, ఈ వాలంటరీ ఆర్గనైజేషన్ ద్వారా రైతులకు మేలుచేయాలనే ఉద్దేశ్యంతో వారు ముందుకెళ్లారు. దేశంలో ఉండే ఎక్స్‌పర్ట్స్‌ను పిలిపించటం, వారితో ఇక్కడ మీటింగ్స్ పెట్టటం జరిగింది. మెడిసినల్ ప్లాంట్స్‌తోపాటు రైతులకు ఏవేవి ఉపయోగపడతాయో అవన్నీ వారు ఆలోచించారు. వారు చాలావరకు నిగ్రహంగా ఉండేవారు. ఏదైనా క్రైసిస్ వచ్చినప్పుడు చాలా హుందాగా ప్రవర్తిస్తారు. లవారి చివరి రోజుల్లో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఉన్నప్పుడు నేను వెళ్లి కలవటం జరిగింది. ఆవిధంగా వారిని చివరిసారిగా కలుసుకోవటం జరిగింది. తరువాత వారిని ఇంటికి తీసుకెళ్లటం, మరలా హాస్పిటల్‌కు తీసుకురావటం, తదనంతరం వారి ఆరోగ్యం డిటీరియేరేట్ అవ్వటం జరిగినది. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారు పూర్తిగా సహకరించారు. ఇటు రాష్ట్రానికి, అటు కేంద్రానికి వారు లేని లోటు తీరనిది. పి.వి. నరసింహారావుగారికి ఒక కోరిక ఉండేది. ఢిల్లీలో ఆయనకు ఒక మెమోరియల్ ఉండాలి. ఎవరైనా మంచి పనులు చేసినప్పుడు వారి గుర్తుగా ఏదైనా చేయాలనే కోరిక మనకుంటుంది. ఢిల్లీలో ఒక మెమోరియల్ ఏర్పాటుచేసేందుకై మనందరం కృషిచేయాలి. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

కనివిని ఎరుగని ఉపద్రవం... సునామీ

15 ఫిబ్రవరి, 2005

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, డిసెంబర్, 26వ తేదీన వచ్చిన 'సునామీ' ఉపద్రవం వల్ల ప్రపంచం మొత్తంలో 65 వేల మంది చనిపోవడం జరిగింది. కోట్లాది మంది అనేక కష్టాలకు గురైనారు. ఇంత పెద్దఎత్తున ప్రాణ నష్టం ఎన్నడూ జరగలేదు. 'సునామీ' ఇండోనేషియాలోని సుమత్ర దీవిలో ప్రారంభమైంది. అక్కడ 25వేల మంది చనిపోయారు. శ్రీలంకలో 25 వేలమంది, మన దేశంలో 5వేల మంది థాయిల్యాండ్‌లో 5వేల మంది, మాల్దీవుల్లో 5వేల మంది, మలేషియాలో 65 మంది, మన రాష్ట్రంలో 108 మంది చనిపోవడం జరిగింది. మలేషియాలో ఉదయం 6.29 గంటలకు సునామీ సంభవించింది. ఉదయం 9 గంటలకు సముద్రం ఉప్పెనలా ఉప్పొంగడం, అది చెన్నై తీరానికి రావడం, ఇంటెన్సిటీ తగ్గినా, వేవ్స్ ఉధృతంగా వచ్చి పెద్ద ప్రమాదాన్ని సృష్టించింది. ఈ పరిణామాన్ని ఎవరూ ఊహించలేదు. ఊహకందకుండానే అంతా జరిగిపోయింది. యావత్ ప్రపంచం ఈ విషయమై స్పందించింది. తీర ప్రాంతాల్లో నివసించే మత్స్యకారులు పడవలు, వలలు సర్వస్వం కోల్పోయారు. నేడు జీవనోపాధిని పోగొట్టుకొని దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. మన రాష్ట్ర ప్రజలు తమిళనాడు వెళ్లడం వల్ల అక్కడ కొంత మంది చనిపోవడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన తెలుగు వారు అండమాన్‌లో జీవనోపాధికని వెళ్లి, అక్కడ ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన వారు జీవనోపాధి లేక బాగా దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నారు.

రాష్ట్రంలో 9 జిల్లాల్లో సునామీ బీభత్సాన్ని సృష్టించింది. వేరే ప్రాంతాలతో మన రాష్ట్రాన్ని పోలిస్తే ప్రాణనష్టం తక్కువగా ఉన్నప్పటికీ, మత్స్యకారులు పెద్దఎత్తున ఉపాధి కోల్పోయి దెబ్బతిన్నారు. అండమాన్‌లో మూడు లక్షల మంది తెలుగువారు ఉన్నారు. అందులో చాలా మంది సునామీ బారినపడి చనిపోవడం జరిగింది. కొంత మంది తమిళనాడు, పాండిచ్చేరి, మాల్దీవులకు వెళ్లి నష్టపోయారని తెలియజేస్తున్నాను. ఇటువంటి ఉపద్రవాలు సంభవిస్తున్న తరుణంలో వాటిని ముందుగానే గుర్తించేందుకు, ప్రజలను అప్రమత్తం చేయుటకు అవసరమైన కేంద్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలి. ఇటీవల కాలంలో సునామీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని అందరూ చెపుతున్నారు. ఈ కేంద్రం ఏర్పాటుకు విశాఖపట్టణం అనువుగా ఉంటుందని, ప్రభుత్వం ఈ దిశలో ప్రయత్నం చేయాలని కోరుతున్నారు. సునామీ సంభవించినప్పుడు, 13 సంవత్సరాల 'మేఘన' నడి సముద్రంలో 14 గంటల పాటు ఎంత అవస్థ పడిందో మనందరికి తెలుసు. ఆమె తండ్రి నికోబార్ ఐల్యాండ్స్‌లో ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేస్తున్నారు. ఆ రోజు ఆ సంఘటన జరిగే ముందు ఆమె వారి కుటుంబ సభ్యులతో ఉండి ఉదయమే వేకువజామున సూర్యోదయాన్ని వీక్షించడానికి బయటకు రాగా సముద్రంలో వస్తున్న ఉప్పెనను గమనించి, దాని గురించి తన తండ్రికి వివరించింది. ఆయన ఆ అమ్మాయి చెప్పే విషయాలను జోక్‌గా తీసుకోవడం జరిగింది.

దాని తర్వాత 5 నిమిషాలలో నీళ్లు రావడం అందరూ బిల్డింగ్ పైకి వెళ్లడం, తర్వాత ఒక ఉప్పెన రావడం. అందులో అందరూ కొట్టుకుపోవడం తర్వాత ఎక్కడికక్కడ అందరూ చెల్లాచెదరవడం జరిగింది. ఆ విధంగా జరగడంలో ఆ అమ్మాయి ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 12, 13 గంటలు నీళ్లలోనే ఉండి అక్కడి నుంచి ఈదుకురావడం అక్కడ నుంచి రాత్రంతా ఎక్కడికి పోతున్నదో తెలియకుండా నడిచి సాహసంతో బయటకు వచ్చి, బయటపడటం జరిగింది. ఇలాంటి సంఘటనలు చూస్తే చాలా బాధ కలుగుతుంది. ఆ అమ్మాయే కాదు, అనేక మంది అలాంటి బాధితులు ఉండి ఉంటారు. అందుచేత ఆ అమ్మాయి ఇక్కడకు వచ్చిన తర్వాత ఎన్.టి.ఆర్. ట్రస్ట్ ద్వారా ఆ అమ్మాయిని భవిష్యత్తులో చదివిస్తామని మేము చెప్పడం జరిగింది. ఈ విధంగా చాలా మంది ముందుకు వచ్చి అనేక విధాలుగా సునామీ బాధితులను ఆదుకుంటున్నారు. ఇది చాలా మంచి పద్ధతి.

అదే విధంగా నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది, అండమాన్‌లో తెలుగు వారు చాలా మంది ఉన్నారు. అక్కడ చాలా నష్టం వచ్చింది. వారు చాలా మంది ఇక్కడకు వచ్చారు. అలాంటి వారు ఇక్కడకు వచ్చినప్పుడు వారిని సర్టిఫికెట్స్ అడుగుతున్నారు. దాని ద్వారా, అవి ఉన్నవారికే బెనిఫిట్స్ ఇస్తున్నారు. అయితే ఇక్కడి వారికి ఇస్తున్న విధంగానే అక్కడి వారి గురించి కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. కొంత సబ్సిడీ ఇచ్చే విషయాలను గురించి కూడా ప్రభుత్వం ఆలోచించాలి. కొన్ని కుటుంబాలలో అందరూ చనిపోయారు. కొన్ని కుటుంబాలలో ఒకరిద్దరు మిగిలారు. ఆ విధంగా ఎవరయితే చనిపోవడం జరిగిందో వారి ఆత్మలకు శాంతి కలిగేలా భగవంతుని ప్రార్థిస్తూ, ఆ చనిపోయిన వారి కుటుంబాల వారికి మరియు ఆ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

పేదప్రజల పెన్నిధి

శ్రీ పరిటాల రవీంద్ర మృతికి సంతాపం

15 ఫిబ్రవరి, 2005

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మొన్నటి వరకు మన ముందు గల పరిటాల రవి గారు ఈ రోజున లేరు. ఆయన మరణం పట్ల నా యొక్క దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నాను. అతి చిన్న వయసులోనే వారు చనిపోవడం జరిగింది. 1957 జూన్, 28న జన్మించారు. 2005లో ఉన్నాము. 47 సంవత్సరాల వయసులోనే చనిపోయారు. ప్రాథమిక విద్య వరకూ నర్సన్నకోటలో చదివారు. పేరూరులో హైస్కూల్ విద్య వరకూ చదివారు. ఆయనకు ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల ఉన్నారు. 1992లో ఎన్.టి. రామారావుగారు ఉండగా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయన కానీ ఆయన కుటుంబ సభ్యులు కానీ భూస్వాములకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశారు. 1994లో పెనుకొండ శాసనసభ్యుడిగా ఎన్నికయినారు. రామారావుగారి మంత్రి వర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశారు.

1999-04లో రెండుసార్లు శాసన సభ్యుడిగా ఎన్నికయ్యారు. వారి జిల్లాలో బడుగు, బలహీన వర్గాల తరఫున పోరాడి, వారికి ఎనలేని సేవలు చేసి, అందరి అభిమానాన్ని పొందారు. 1997లో ఒకసారి ప్రత్యర్థులు ఆయనను చంపాలని అనుకున్నారు. జూబ్లీహిల్స్ కారు బాంబు కేసులో

అదృష్టవశాత్తు ఆయన బయటపడ్డారు. రూ.20 కోట్లతో కనగానపల్లి, రామగిరి మండలాలలో మంచినీటి పథకాలను చేపట్టారు. వంద జనాభా గల అన్ని గ్రామాలకు మంచి నీరు సరఫరా చేయించారు. రూ.40 కోట్లతో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు వేయించారు. పెనుకొండలో డిగ్రీ కాలేజీ పెట్టించారు. పెనుకొండలో ఆర్.టి.సి. డిపోను నెలకొల్పారు. పెనుకొండలో రక్షిత మంచినీటి సదుపాయాన్ని కల్పించారు. రామగిరి మండలం, పేరూరులో బి.సి రెసిడెన్షియల్ స్కూల్ పెట్టించారు. రామగిరి, రొద్దంలలో జూనియర్ కాలేజీలు పెట్టారు. తన నియోజకవర్గంలో పాఠశాలల స్థాపనకు కృషి చేశారు. జన్మభూమి కార్యక్రమంలో చెరువుల మరమ్మతులు చేసినప్పుడు, అనంతపూర్‌లో మేజర్‌గా లీడ్ తీసుకుని అన్ని చెరువులలో పూడికలు తీయించే కార్యక్రమంలో ముందుకు పోయారు. 17 పెద్ద చెరువులలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేశారు.

ఒక వైపున శాసనసభ్యుడిగా ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొంటూనే, విపరీతమైన కరువు జిల్లా అయిన అనంతపూర్‌లో పెళ్లిళ్లు చేసుకోలేని పరిస్థితి ఉంటే, ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. నర్సన్నకోట మండలంలో తిరుమల దేవర ఆలయాన్ని 2001లో రెనోవేట్ చేశారు. ఆ సమయంలో ఏదయినా మంచి కార్యక్రమం చేస్తే బాగుంటుందని అక్కడి పూజారులు చెబితే సామూహిక వివాహాలు రెండుసార్లు చేయించారు. 2003 మే నెల 26వ తేదీన 306 మంది జంటలకు వివాహాలు చేయించారు. 2004 ఫిబ్రవరిలో 506 జంటలకు వివాహా కార్యక్రమం జరిపించారు. ఒక మన రాష్ట్రంలోనే కాకుండా వేరే రాష్ట్రాల నుంచీ పెద్ద యెత్తున వచ్చేవారు. కర్ణాటక బార్డర్ నుంచి కూడా వచ్చి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కరువు సమయంలో పెళ్లిళ్లు చేసుకోలేకపోతే, వారికి తోడ్పడే విధంగా ముందుకు పోయారు. ఆయన అనంతపూర్ జిల్లాలో ముఖ్యంగా పెనుకొండ నియోజకవర్గంలో పేద, బడుగు, బలహీన వర్గాల వారి తరఫున వారి అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. అటువంటి వ్యక్తి ఈ రోజున మన మధ్య లేకపోవడం బాధాకరం. తీరని లోటు. వారి మరణం పట్ల నా విచారాన్ని వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను.

సామాన్యుడి స్థాయి నుంచి అసామాన్యుడిగా ఎదిగారు

శ్రీ కె.ఆర్. నారాయణన్ మృతికి సంతాపం

03 డిసెంబర్, 2005

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈరోజు భారత దేశం ఒక మంచి స్టేట్స్‌మెన్‌ని, ఒక మంచి రాజకీయవేత్తను కోల్పోవడం జరిగింది. అంతేకాకుండా ఆయన ఒక సాధారణ కుటుంబంలో పుట్టడం ఒక దళిత కుటుంబంలో పుట్టి అత్యున్నతమైన పదవి భారత రాష్ట్రపతి వరకు ఎదగడం జరిగింది. దీని ద్వారా ప్రజలకు ఒక సంకేతం ఇవ్వడం జరిగింది. ఎవరైనా సరే ఒక సాధారణ కుటుంబంలో పుట్టి ఒక అత్యున్నతమైన స్థానాన్ని ప్రజాస్వామ్యంలో అలంకరించవచ్చని వారి ద్వారా మెసేజ్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా కేరళలో ఒక మారు మూల గ్రామంలో 1920 అక్టోబరు 28న నారాయణన్ కొట్టాయంలో జన్మించారు. 10 కి.మీటర్లు ప్రతిరోజూ చదువుకోవడానికి వెళ్లడం, ఒక పట్టుదలతో చదవడం ఎమ్.ఏ ఇంగ్లీషులో కూడా టాపర్‌గా నిలవడం అదే మాదిరిగా ఉన్నతమైన చదువు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో 1947 లో లండన్‌కు వెళ్లడం అక్కడ ఉన్నత విద్యను అభ్యసించిన తరువాత ఫారిన్ సర్వీసులో చేరడం జరిగింది. ఫారిన్ సర్వీస్ అయిన తరువాత కూడా ఆయనను చూస్తే ఒక పట్టుదల మళ్లీ

రాజకీయాలలోకి రావడం పేదప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో 1984లో రాజకీయాలలోకి రావడం తరువాత ఎమ్.పి.గా గెలవడం జరిగింది. కేంద్రంలో మంత్రి కావడం అక్కడ నుంచి ఆయన ఉప రాష్ట్రపతి కావడం ఆ సందర్భంలో నేను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉండే సమయంలో రాష్ట్రపతి ఎలక్షన్స్ రావడం నాకు వారి పేరు ప్రతిపాదించే అవకాశం రావడం అన్ని రాజకీయ పార్టీలను కోఆర్డినేట్ చేసి వారు ఏకగ్రీవంగా ఎన్నిక జరగడానికి ఆరోజున ప్రయత్నం చేయడం జరిగింది. ఆ విధంగా ఒక మంచి వ్యక్తికి సహకరించడం నా అదృష్టంగా నేను భావిస్తున్నాను. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి 1978లో అప్పటికే పార్టిసిపేట్ చేయడం ఐక్యరాజ్య భద్రతా సమితి 1986లో పార్టిసిపేట్ చేయడం ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సమావేశంలో 1986లో భారత ప్రతినిధిగా ఆయన వ్యవహరించారు.

ఆ విధంగా చాలావరకు ప్రపంచంలో అన్ని దేశాలలో తిరగడం కానీ అన్ని సదస్సులలో భారత దేశ ప్రతినిధిగా పాల్గొనడం జరిగింది. వారు పుస్తకాలు బాగా రచన చేసేవారు. మంచి రచయిత. **India and America- Essays in understanding. Images and insights. Non-alignment in contemporary international relations.** ఇలాంటి మంచి పుస్తకాలు రాశారు. అంతేకాకుండా నారాయణన్ గారు ఒక మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి. రాజ్యాంగానికి కట్టుబడి పని చేసిన వ్యక్తి. ఆ విధంగా చూసినప్పుడు ఆయనకు అంతర్జాతీయ దౌత్య రీతిలో కూడా అనుభవం ఉంది. ఇది దేశానికి ఎంతో ఉపయోగపడింది. అంతే కాకుండా కేంద్రంలో చూస్తే ఆయన రాష్ట్రపతిగా ఉన్నప్పుడు రాజ్యాంగ నిబంధనలకు లోబడి పని చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించి ముందుకు పోవడం జరిగింది. వారికి ఉన్న అధికారాలను మిస్‌యూజ్ చేయకుండా చాలా నిర్మొహమాటంగా పని చేశారు.

అనేకసార్లు కేంద్ర ప్రభుత్వం పంపించిన సిఫారసులను కూడా ఆయనకు నచ్చకపోతే తిరిగి పంపించడం జరిగింది. ఉత్తరప్రదేశ్, బిహార్ అయితే రెండు సార్లు రాష్ట్రపతిపాలన విధించాలి అనుకున్నప్పుడు ఆయనకు ఉండే అధికారాలను ఉపయోగించుకుని తిరిగి పంపించడం జరిగింది. గవర్నమెంట్ రీ కన్సిడర్ చేసి దాని పైన వెనుకకు పోయిన సందర్భాలు ఉన్నాయి. ఆ విధంగా ఆయన తాను నమ్మిన సిద్ధాంతం కోసం అనునిత్యం పని చేసిన వ్యక్తి. మన రాష్ట్రంలో చూస్తే అనేక సందర్భాలలో రాష్ట్రానికి రావడం, ఆయన రాష్ట్రపతిగా ఉన్నప్పుడు జన్మభూమి కార్యక్రమానికి ఒకసారి ఇనాగరేట్ చేయడమే కాకుండా వారు ప్రసంగించిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి వ్యక్తి చనిపోవడం చాలా బాధాకరం. అయితే ఒక సాధారణ కుటుంబంలో పుట్టినా అత్యున్నతమైన స్థానాన్ని అధిష్టించవచ్చునని ఆయన ఇచ్చిన స్ఫూర్తి. భారత దేశంలో ఒక దళిత కుటుంబంలో పుట్టి అత్యున్నత స్థానానికి రీచ్ అయిన వ్యక్తి నారాయణన్ గారు. వారి మృతికి మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసుకుంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటున్నాను.

గొప్ప పోరాటయోధులు... స్ఫూర్తిదాత

శ్రీ సర్దార్ గౌతు లచ్చన్న మృతికి సంతాపం

21 ఆగస్టు, 2006

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ప్రజల్లో ఒక చైతన్యాన్ని తీసుకుని వచ్చేందుకు అనునిత్యం ఆయన పనిచేశారు. ఆయన చేస్తున్న యాక్టివిటీస్‌ను చూసిన తరువాత బ్రిటీష్ వాళ్లు ఆయన్ని ఏ విధంగా అయినా జైలులో పెట్టాలని విశ్వ ప్రయత్నాలు చేశారు. ఆయన ఎక్కడ ఉన్నారో కనుక్కోవడానికి ప్రతి ఇల్లు వెదకడం మొదలుపెట్టారు. అయితే ఆయన్ని ఏ విధంగా ప్రొటెక్టు చేసుకోవాలో ఆ విధంగా ప్రజలు లచ్చన్నగారిని ప్రొటెక్టు చేసుకున్నారు. అదే మాదిరిగా జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా 1932లో ఇచ్ఛాపురం నుండి మద్రాసు వరకు 1912 మైళ్లు నడిచారు. ఆయన ఒక్కడే కాకుండా ఆయనతోపాటు 25 వేల మంది ప్రజలు కూడా ఆయన పాదయాత్రలో భాగం పంచుకున్నారంటే, ఆయన ఏ విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకుని రాగలిగారు అనే దీనికి ఇదొక ఉదాహరణ.

అదొక మహా ఘట్టం అని తెలియచేసుకుంటున్నాను. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో లచ్చన్నగారు పాల్గొని కొంత కాలం అజ్ఞాతవాసం గడిపారు. దాంతో లచ్చన్నగారు ఎక్కడ కనిపించినా కాల్చివేయమని బ్రిటీష్ వాళ్లు ఉత్తర్వులిచ్చారు. అందుకే అప్పటి నుండి ఆయన

అభిమానులు సర్దార్ గౌతు లచ్చన్న అని పిలవడం మొదలుపెట్టారు. బ్రిటీష్ వాళ్లకు ఎప్పుడూ భయపడకుండా దీటుగా ఎదురు నిలిచి పోరాడిన వ్యక్తి. అదే మాదిరిగా ఆయన జీవితాన్ని చూస్తే, ఆయన సిద్ధాంతాలకు గాని, నిబద్ధతకు గాని మారుపేరు. నీతి నిజాయితీలతో ముందుకు వెళ్లిన వ్యక్తి. ఎక్కడా రాజీ పడలేదు. ఏదైన విషయం చెప్పదలచుకున్నప్పుడు కుండబద్దలు కొట్టినట్లుగా చెప్పిన వ్యక్తి గౌతు లచ్చన్నగారు. 1951 లో రైతుబంధు ఆచార్య ఎన్.జి. రంగాగారు కృషికార్ అనే పార్టీ పెట్టినపుడు, ఆ పార్టీలో వీరు చేరారు.

ఆ పార్టీ తరఫున 1952లో సోంపేట నియోజకవర్గం నుండి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. ఆయనలో ఒక విలక్షణం ఉంది. ఆనాడు ఎన్.జి. రంగా కాంగ్రెస్ పార్టీలో చేరినపుడు, లచ్చన్నగారు చాలా స్పష్టంగా చెప్పారు-- నేను అపోజిషన్‌లో ఉంటే ప్రజలకు సేవ చేయగల్గుతాను. మీరు నాకు గురువు అయినప్పటికీ, మీ వెంట నేను రాను, నన్ను మన్నించండి-- అని నిర్మొహమాటంగా చెప్పిన వ్యక్తి లచ్చన్నగారు. ఆయన ఇంకొక మాట కూడా అన్నారు. అందరూ అధికార పార్టీలోకి పోతే, ప్రతిపక్షంలో ఉండి ప్రజల తరఫున ఎవరు పోరాడుతారు, కాబట్టి నన్ను వదలిపెట్టండి అని స్పష్టంగా చెప్పి, ప్రజల తరఫున పోరాడిన వ్యక్తి ఆయన. మద్రాసు నుండి వీడిన తరువాత ఆంధ్ర రాష్ట్రంలో ప్రకాశం పంతులుగారి నాయకత్వంలో ఏర్పడిన తొలి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అయిదు మంది సభ్యులతో ఏర్పాటు చేసిన పెద్ద మనుషుల కమిటీలో ఈయన కూడా ఒక సభ్యుడు. అదే విధంగా బెజవాడ గోపాలరెడ్డిగారి మంత్రి వర్గంలో విద్య, కార్మిక సంక్షేమ శాఖ మంత్రులుగా కూడా పనిచేశారు. అయిదుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. నేను అసెంబ్లీకి మొట్టమొదటిసారిగా ఎమ్.ఎల్.ఏ.గా ఎన్నికైనప్పుడు వారు కూడా ఈ సభలో ఉన్నారు. ఆ విధంగా వారి ఉపన్యాసాలు విన్నాను.

ఆయన చిన్నప్పటి నుండే మద్యపాన నిషేధ ఉద్యమానికి నాయకత్వం వహించారు. గీత కార్మికుల సంక్షేమం కొరకు నిరంతరం పోరాడిన వ్యక్తి. అదే విధంగా రైతు కూలీల ప్రయోజనాల గురించి ఆయన ఎప్పుడూ మాట్లాడుతుండేవారు. 1967లో కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం భూమి శిస్తు పెంచితే, దానికి వ్యతిరేకంగా ఆయన మంత్రిగా ఉండీ సుప్రీంకోర్టులో కేసు వేసి, దానిని రద్దు చేయించారు. ఆ విధంగా ఆయన ప్రజల కొరకు ముందుకు వెళ్లిన వ్యక్తి. టంగుటూరి ప్రకాశం పంతులు మరియు ఆచార్య ఎన్.జి. రంగాలకు శిష్యుడిగా, టశీశ్రీశ్రీశీఎవతీగా ఉండి నిరంతరం పనిచేశారు. ఆచార్య రంగాగారు లచ్చన్నగారిని ఉద్యమాల దీప్తి అని, రాజాజీగారు లచ్చన్న ఒక వ్యక్తి కాదు, వ్యవస్థ అని అభివర్ణించారు. అయినప్పటికీ, రాజాజీ ప్రభుత్వం రైతులపై పన్ను విధిస్తే, దానిని పూర్తిగా వ్యతిరేకించాడు. ఆ విధంగా అవసరమయితే గురువును కూడా వ్యతిరేకించిన వ్యక్తి లచ్చన్నగారు. బలహీన వర్గాల కోసం, వారిలో చైతన్యం తేవాలనే ఉద్దేశ్యంతో అనునిత్యం లచ్చన్నగారు పోరాడారు. అందుకే ఉత్తర కోస్తా జిల్లాలోని యువకులంతా ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆయన స్ఫూర్తిని మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వ్యక్తుల్లో ఈయన అరుదైన

వ్యక్తి. అటువంటి వ్యక్తి చనిపోవడం నిజంగా మనందరికీ బాధే. ఆయన చనిపోయిన తరువాత ప్రభుత్వం సంస్మరణ సభ ఏర్పాటు చేసినపుడు, మేము మాట్లాడినా, ఆ రోజున రాజకీయం చేయదలచుకోలేదు. ఆయన తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి కాదు. ఆయన ఎప్పుడూ ఏ రాజకీయ పార్టీలోనూ లేదు. ఇండిపెండెంటుగా ఉన్నారు. అయితే అలాంటి వ్యక్తి చనిపోయినపుడు, ఎవరూ చెప్పక ముందే గవర్నమెంటే ఆయన్ని గుర్తుంచుకునే విధంగా చేయవలసిన అవసరం ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు చెన్నారెడ్డిగారు గాని, విజయభాస్కరరెడ్డిగారు గాని, వెంగళరావుగారు కాని చనిపోయినప్పుడు వారి జ్ఞాపకార్థం విగ్రహాలను పెట్టాము. హైదరాబాద్‌లో ఒక స్టేడియానికి విజయభాస్కర రెడ్డిగారి పేరు, అదే విధంగా కర్నూలులో ఒక బ్రహ్మాండమైన మెమోరియల్ కట్టాము. ఒక పార్కుకు వెంగళరావుగారి పేరు పెట్టాము. అదే విధంగా ట్యాంక్‌బండ్ కింద చెన్నారెడ్డిగారికి మెమోరియల్ కట్టించాము. అయితే నేను ఇక్కడ క్రిటిసైజ్ చేయడం లేదు కాని, గవర్నమెంట్, సెంటిమెంట్స్ గురించి కూడా ఆలోచించాలి. లచ్చన్నగారు చనిపోగానే మా లీడర్స్, మేము అంతా వంశధార ప్రాజెక్టుకు ఆయన పేరు పెడితే బాగుంటుందని చెప్పిన తరువాత కూడా, ప్రభుత్వం బొడ్డేపల్లి రాజగోపాల్ పేరు పెట్టారు.

నేను రాజకీయం చేయకూడదని ఇన్నాళ్ల నుండి మాట్లాడలేదు. నేను ఇప్పుడు కూడా రాజకీయం చేయదలచుకోలేదు. అరవడంలో మీకు ఉన్న శ్రద్ధ మనుష్యుల్ని గౌరవించడంలో ఉంటే బాగుండేది. మేము ఇన్ని రోజులు ఎందుకు వెయిట్ చేశామంటే, ప్రభుత్వమే గుర్తు పెట్టుకుంటుందని. నేను ఆనాడు జరిగిన మీటింగ్‌లో కూడా ప్రభుత్వానికి చెప్పాను.... లచ్చన్న గారి కుమారుడు శివాజీ ఉన్నారు, ఆయన్ని పిలిచి, లచ్చన్నగారిని గుర్తు పెట్టుకునే విషయమై డిస్‌కస్ చేయండని. కాని ఇప్పుడు ముఖ్యమంత్రిగారి మాటలు వింటుంటే ఎప్పుడో కట్టే బిల్డింగుకు ఆయన పేరు పెడతామని చెపుతున్నారు. ఎంత బాధ వేస్తుందో చెప్పండి. ఎంతో ఉన్నత విలువల కోసం పోరాటం చేసిన వ్యక్తిని గుర్తు పెట్టుకోవలసిన బాధ్యత అందరి మీద ఉంది. మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఎప్పుడో కట్టే బిల్డింగుకు పేరు పెట్టడం కాకుండా, ఆయన స్మృత్యర్థం ప్రత్యేకంగా ఒక మెమోరియల్ బిల్డింగ్ కట్టాలి. రెండవది, హైదరాబాద్, విశాఖపట్టణంలో ఆయన విగ్రహాలు ప్రతిష్టించాలి. మూడవది, సోంపేటలో ఎక్కడయితే ఆయన అంత్యక్రియలు జరిగాయో, అక్కడ కూడా ఒక మెమోరియల్ కట్టాలని కోరుతున్నాను. ఇకపోతే, మీ చేతిలో పని అసెంబ్లీలో ఆయన చిత్రపటాన్ని పెట్టాలని రిక్వెస్టు చేస్తున్నాను.

అదే విధంగా ఆయన పేరు మీద పోస్టల్ స్టాంపు రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ప్రజల సెంటిమెంట్స్‌ను కూడా మీరు ఆలోచించుకోవాలి. మేము ఇప్పటివరకూ అడగలేదంటే, మీరే ఒక పద్ధతి ప్రకారం పోతారనే ఉద్దేశ్యంతో అడగలేదు. అయితే ఎన్ని రోజులైనా మీరు చేయకపోవడంతో, ఇప్పుడైనా చెప్పకపోతే మీరు చేయరనే ఆవేదనతో డిమాండ్ చేస్తున్నాము. చివరగా, గౌతు లచ్చన్నగారి ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ విరమించుకుంటున్నాను.

నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన ప్రజాస్వామ్యవాది

శ్రీ చంద్రశేఖర్ మృతికి సంతాపం

16 జూలై, 2007

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, పదవుల వల్ల కొంతమంది నాయకులకు పేరు ప్రఖ్యాతలొస్తే ఎలాంటి పదవులు పెద్దగా లేకపోయినా ప్రజల హృదయాలలో శాశ్వతంగా కొంతమంది ఉంటారు. ఆ కోవకు చెందినవారే చంద్రశేఖర్ గారు. ఈయన 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయన ప్రధానిగా పని చేసింది కేవలం ఏడు నెలలు మాత్రమే. అంతేగాకుండా మంత్రిగా పనిచేయకుండా ఆయన ప్రధాన మంత్రి అయ్యారు. అదేవిధంగా గడచిన రెండు, మూడు సంవత్సరాలుగా అనారోగ్యంతో, ముఖ్యంగా క్యాన్సర్‌తో ఆయన బాధపడుతూ జూలై 8వ తేదీ, 2007న వారు చనిపోవడం జరిగింది. ఆయన జీవితం మొత్తం ఉన్నత విలువల కోసం కృషి చేశారు. ప్రజా ఉద్యమాలను వినూత్న పంథాలో నిర్వహించి సామాన్య ప్రజలలో కూడా గొప్ప చైతన్యాన్ని నింపిన వ్యక్తి చంద్రశేఖర్ గారు. ఒక మారుమూల గ్రామంలో ఆయన పుట్టడం, ఆ విధంగా బాలియా జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఇబ్రహీంపట్టి అనే గ్రామంలో ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. విద్యార్థి దశ నుంచే

రాజకీయాలంటే ఎక్కువ ఇంటరెస్ట్ చూపించారు. ఆ విధంగా సోషలిస్ట్ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటూ ఆచార్య నరేంద్ర దేవ్ ప్రభావంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. అదే మాదిరిగా బాలియా జిల్లా ప్రజా సోషలిస్టు పార్టీకి సెక్రటరీగా ఒక ఏడాది పని చేసి రాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ జాయింట్ సెక్రటరీగా, ఆ తర్వాత జనరల్ సెక్రటరీగా ఎంపికయ్యారు. మొట్టమొదటిసారిగా 1962లో ఆయన రాజ్యసభకు ఎంపిక కావడం జరిగింది. అశోక్ మెహతా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రోత్సహిస్తే చంద్రశేఖర్ గారు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో చేరడం, అదేవిధంగా పార్లమెంటరీ పార్టీకి జనరల్ సెక్రటరీ కూడా అయ్యారు. కృష్ణకాంత్, చంద్రశేఖర్, మోహన్‌దారియా వీళ్లందరూ కలిసి యంగ్‌టర్క్స్‌గా, ఒక ప్రెషర్ గ్రూపుగా ఉంటూ ఎప్పటికపుడు ముందుకు పోయారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్నడూ రాజీ పడని వ్యక్తి అని చెప్పడానికి ఇది ఒక మంచి ఉదాహరణ. అదేమంటే – 1971లో సిమ్లాలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యుల ఎంపిక జరిగింది. ఆనాడు ఇందిరాగాంధీగారు కొన్ని నేమ్స్ ఫైనలైజ్ చేసి వారినే ఎంపిక చేయంటే, దాన్ని కాదని ఆయన పోటీలో నిలబడి అతి పెద్ద మెజారిటీతో గెలవడం, ఆవిధంగా తాను నమ్మిన సిద్ధాంతాలు ఏవైతే ఉన్నాయో వాటి కోసం ఆయన ఎప్పటికపుడు ముందుకు పోతూవచ్చారు. అదే మాదిరిగా సైకోఫాన్సీ గానీ, వ్యక్తి పూజను గానీ ఆయన ఎప్పుడూ కూడా ప్రోత్సహించిన వ్యక్తి కాదు. ఆవిధంగా ఆయన ముందుకు పోయారు.

1977 జూన్‌లో దేశంలో ఎమర్జెన్సీ విధించినపుడు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కూడా ఆయన దాన్ని తీవ్రంగా విభేదించారు, వ్యతిరేకించారు. మీసా చట్టం క్రింద అరెస్ట్ అయ్యారు, జైలులో కూడా ఉన్నారు. ఆవిధంగా జైలులో ఉంటూనే, జైలు నుంచే 'మేరీ జైల్ డైరీ' అనే పుస్తకాన్ని రాశారు. 'యంగ్ ఇండియన్' అనే పత్రికను స్వయంగా నడిపి అందులో వారు సంపాదకీయం కూడా చేస్తే దానికి చాలా స్పందన వచ్చింది. అది అయిన తర్వాత ' సంపూర్ణ విప్లవం' పేరుతో జయప్రకాశ్ నారాయణ్ ఇచ్చిన పిలుపును అందుకుని ఆయన ముందుకు పోవడం, జనతాపార్టీ ప్రెసిడెంట్ కావడం జరిగింది. అదే మాదిరిగా ప్రజలలో చైతన్యం తేవడానికి, సమైక్యత పెంచడానికి 1983 జనవరి 6 నుంచి జూన్ 25, 1983 వరకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4,260 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అది ఆ రోజుల్లో ఒక సంచలనం సృష్టించింది. వి.పి.సింగ్ తర్వాత ఆయన 1990 నవంబర్ నుంచి 1991 జూన్ వరకు అంటే ఏడు నెలలు మాత్రమే ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆరోజు కూడా మనందరికీ జ్ఞాపకం ఉండే ఉంటుంది. చాలా చిన్న కారణాల వల్ల ఆయన ప్రధానమంత్రిగా ఉండకుండా సపోర్టు విత్‌డ్రా చేయడం జరిగింది. ఆయన రాజీనామా చేసిన రోజు కూడా నేరుగా పాదయాత్ర చేసుకుంటూ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి ప్రెసిడెంటుకు తన రిజిగ్నేషన్‌ను సబ్‌మిట్ చేసి, ఆత్మగౌరవాన్ని చాటుకున్న వ్యక్తి ఆయన.

1983 నుంచి ఎన్.టి.రామారావుగారు ప్రతిపక్ష పార్టీలన్నింటినీ ఐకమత్యం చేసినపుడు అందులోకి ఆయన కూడా రావడం జరిగింది. అనేక కాన్‌క్లేవ్స్‌లో ఆయన భాగస్వాములయ్యారు. ఆగస్ట్, 1984లో ప్రజాస్వామ్యాన్ని కాలరాసినప్పుడు ఆరోజు వచ్చిన 'సేవ్ డెమోక్రసీ' ఉద్యమంలో కూడా ఆయన ముందున్నారు. ఆవిధంగా ఒక నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజాస్వామ్య

విలువలను, ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం ముందుకు పోయిన వ్యక్తి ఆయన. ఆయన ఎనిమిది సార్లు బాలియా లోక్‌సభ స్థానానికి ఎంపికయ్యారు. 1984లో మాత్రం ఆయన ఒకసారి ఓడిపోవడం జరిగింది. ఈవిధంగా ఆయన జీవితం చూస్తే చాలా వరకు ఆదర్శంగా ఉన్న వ్యక్తి. 1995లో ఆయనకు అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డు ఇవ్వడం జరిగింది. కొంతమంది అధికారంలో ఉన్నపుడు రాణిస్తే, అధికారం లేకపోయినా నిరంతరమూ ప్రజల కోసం పోరాడి, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి చంద్రశేఖర్ గారు. ఏదేమైనా కడపటి రోజుల్లో ఆయన క్యాన్సర్‌తో చాలా బాధపడుతున్నపుడు నేను వెళ్లి కలిశాను, అప్పుడు కూడా ఆయన దేశం గురించే మాట్లాడారు తప్ప ఇంకొక విధంగా మాట్లాడలేకపోయారు. వారి మరణం ఈ దేశానికి తీరని లోటు. వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

గరీబోళ్ల నేతగా పేరుతెచ్చుకొన్నారు

శ్రీ పి. జనార్దన రెడ్డి మృతికి సంతాపం

12 ఫిబ్రవరి, 2008

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మొన్న సెషన్‌లో శాసనసభలో మన అందరితో ఉన్న జనార్దన రెడ్డిగారు ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. హైదరాబాద్ నగరంలో ఈ రోజు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఉన్నాయి. అనేక అరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఐనా కూడా ఆయనకు హఠాత్తుగా గుండెపోటు రావడం జరిగింది. ఎక్కడో మారుమూల ప్రాంతాలలో ఊహించుకోగలుగుతామేమో గానీ, ఈ రోజు ఆధునిక యుగంలో మెడిసిన్ బాగా డెవలప్ అయిన సందర్భంలో ఆయన హైదరాబాద్‌లో, గుండెపోటుతో చనిపోవడం అనేది చాలా బాధాకరమైన విషయం. అంతేకాదు 1978లో మొట్టమొదటిసారిగా ఆయన శాసనసభ్యులు అయ్యారు. అంతకు ముందు కార్మిక ఉద్యమాలు చెయ్యడం, 1978 నుంచి ఎం.ఎల్.ఏ అయ్యారు. అంతేకాకుండా 1994లో ఒకసారి ఇక్కడ శాసనసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు.

అదే మాదిరిగా చాలాసార్లు ఎం.ఎల్.ఏగా గెలిచారు. ఒక్క 1999వ సంవత్సరంలో తప్ప మిగిలినసార్లు ఎం.ఎల్.ఏ అయ్యారు. ఆయనకు ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. ఆ రోజు నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, కాంగ్రెస్ పార్టీకి 26 మంది ఎం.ఎల్.ఏలు ఉన్నప్పుడు

ఆయన అనునిత్యం పోరాటం చేస్తూ ముందుకు పోయినటువంటి వ్యక్తి. ఆరోజు అసెంబ్లీలో 26 మంది ఉన్నా ఎంత సమయం ఇచ్చామో మీకు తెలుసు అధ్యక్షా. ప్రతిపక్షానికి ఇవ్వవలసినటువంటి గౌరవం ఆ రోజు ఇవ్వడం, ప్రతిపక్ష నేతగా కూడా ఆయన ఎప్పటికప్పుడు సమస్యలను ప్రజల దృష్టికి తేవడం జరిగింది. ఆయన ముక్కుకు సూటిగా పోవడం, ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడం, ఆతనకంటూ ఒక శైలిని, ఒరవడిని ఏర్పాటు చేసుకొన్నారు. నాకు ఇప్పుడు కూడా జ్ఞాపకం, నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ నగరంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఒక కాంప్లెక్సుకు పర్మిషన్ ఇచ్చారని శ్రీ జనార్ధనరెడ్డిగారు ఇదే అసెంబ్లీలో పెద్ద ఎత్తున ఫైట్ చేస్తే హౌస్ కమిటీ వేశాము. వేసిన తరువాత అందరూ ఇచ్చిన రికమండేషన్స్ ఉపయోగించుకుని వాటి ప్రకారం హైదరాబాద్ మునిసిపల్ రెగ్యులరైజేషన్స్ అన్నీ స్ట్రీమ్‌లైన్ చేశాము. అంటే ఎవరికీ అధికారం లేకుండా ఆ రోజు మొత్తం అడ్మినిస్ట్రేషన్ లో ఎవరు ఏ విధంగా ఇవ్వాలో ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ గానీ, ఏరియా వైజ్ తీసుకున్న తరువాత స్ట్రీమ్‌లైన్ చేశాము. ఆ విధంగా చెయ్యడం జరిగింది.

అధ్యక్షా, ఇవన్నీ చూసినప్పుడు ఒక్కోసారి బాధ వేస్తుంది. ఆయన వయసు కూడా పెద్ద వయసు కాదు. ఇంకా 60 సంవత్సరాలు కూడా రాలేదు. ఈ రోజులలో బాగా ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకునే అవకాశం ఉంది. అయితే అధ్యక్షా, ఆ రోజు నేనిక్కడ లేను గానీ నాకనిపిస్తుంది ఆరోజు జరిగిన సంఘటన చూస్తే అంతకుముందు కూడా ఆయన ఒకసారి చెకప్ కోసం హాస్పిటల్‌కు వెళ్లారు, కానీ ఆ రోజు హార్ట్ ఎటాక్ రావడం, హాస్పిటల్‌కు వెళ్లే లోపలే చనిపోవడం చాలా బాధాకరం. ఆయన మరణం పట్ల తెలుగుదేశం పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేసుకుంటూ అలాంటి వ్యక్తి మరణించడం మనకందరికీ చాలా బాధాకరం, దీని పట్ల నా విచారం తెలియజేస్తున్నాను.

విలువలకు చిరునామాగా నిలిచారు

శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ మృతికి సంతాపం

01 డిసెంబర్, 2008

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మాజీ ప్రధాని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది. తెలుగుదేశం పార్టీకి అయితే వారు చాలా శ్రేయోభిలాషి. అలాంటి నాయకుడిని కోల్పోవడం జరిగింది. అయితే 17 సంవత్సరాలుగా బ్లడ్ కాన్సర్‌తో, మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ, 27-11-2008వ తేదీన ఢిల్లీలో అపోలో హాస్పిటల్‌లో మరణించడం చాలా బాధాకరం. ఆయనకంటూ రాజకీయాల్లో ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. వారు బి.ఏ. చదివిన తరువాత లా డిగ్రీ తీసుకున్న తర్వాత, తిరిగి తాను అణుశాస్త్రవేత్త కావాలనే ఉద్దేశ్యంతో 30 ఏళ్ల వయసులో పూనేలో బి.ఎస్సీ, తర్వాత ఎం.ఎస్సీ చేయాలనుకున్నారు. అయితే అది చేయకముందే రాజకీయాల్లోకి రావడం జరిగింది. మొట్టమొదటిసారిగా 1957వ సంవత్సరంలో భూదాన ఆందోళన ద్వారా ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. మొట్టమొదటిసారిగా విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ గారు 1969లో శాసనసభ్యుడిగా ఎన్నికై, తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. రెండు దశాబ్దాల కాలం వివిధ పదవులు చేపట్టారు. ఆ విధంగా ఆయన అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చి, కేంద్రంలో అనేక పదవులు చేపట్టారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఇన్‌కమ్ ట్యాక్స్ ఎగవేసే వారిందరిపైన పోరాడటం,

అటువంటి వారిని గట్టిగా శిక్షించడం జరిగింది. బ్లాక్ మనీ పైన జాతీయ స్థాయిలో చర్చ జరగాలని పిలుపు ఇచ్చారు. ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు ఆ శాఖను ప్రక్షాళన చేసే సమయంలోనే బోఫోర్సు కుంభకోణం బయటకు రావడం, దానిపై, ఆయన కాంగ్రెస్ పార్టీనీ వదిలి, బయటకు వచ్చి, దేశం మొత్తం మీద అనేక ఉద్యమాలు చేపట్టారు. ఆ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన 105 మంది పార్లమెంటు సభ్యుల చేత రాజీనామా చేయించగలిగారు. ఆ విధంగా నైతిక విలువలతో ఆయన ముందుకు వెళ్లారు. ఆ విధంగా తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాటం చేశారు.

అందుకోసం జనమోర్చా అనే ప్లాట్‌ఫాం ఏర్పాటుచేశారు. తరువాత జనమోర్చా, జనతాపార్టీ, కాంగ్రెస్, లోక్‌దళ్ అన్నిపార్టీలను విలీనంచేసిన సందర్భంలో ఎన్‌టీఆర్ గారితో కలిసి జాతీయస్థాయిలో నేషనల్‌ఫ్రంట్ ఏర్పాటుచేస్తే బాగుంటుందని చర్చకు రావడం, దానిపైన నేషనల్ ఫ్రంట్‌కు కూడా రూపకల్పన చేశారు. ఆయన మొట్టమొదటిసారిగా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా గెలవడం, గెలిచిన తరువాత పార్లమెంటులో మంత్రులందరూ కూడా కుటుంబ ఆస్తిపాస్తుల వివరాలను ప్రకటించాలని నిర్ణయించడం, లోక్‌పాల్ వ్యవస్థ తెచ్చి రాజకీయ అవినీతి నిరోధించడానికి ప్రయత్నం చేయడం అదేవిధంగా ఎన్నికల సంస్కరణలు తెచ్చి, దానికోసం ఒక పార్లమెంటరీ కమిటీని ఏర్పాటుచేసి ఎన్నికల రిఫాంస్ తేవాలని ప్రయత్నం చేశారు. ఇంతే కాకుండా మొట్టమొదటిసారిగా నేషనల్ ఫ్రంట్ వచ్చిన తరువాత రీజనల్ పార్టీలనన్నింటినీ ఒక వేదికపైకి తీసుకుని వచ్చి, ఎన్.టి.రామారావుగారు చైర్మన్‌గా, వి.పి.సింగ్ గారు కన్వీనర్‌గా రాజకీయపార్టీలను ఒక ప్లాట్‌ఫాం క్రిందకు తెచ్చి, గవర్నమెంట్‌లో భాగస్వాములను చేసి, రీజినల్‌పార్టీలను బలోపేతం చేయడానికి కారకులు అయ్యారు. పి.వి.నరసింహారావుగారి ప్రభుత్వం కంటే ముందు ఆర్థిక మంత్రిగా ఉండి దేశంలో సరళీకృత విధానం ప్రవేశపెట్టాలని ఆయన ప్రయత్నం చేశారు. ఆయన కొన్ని విలువలతో కూడిన రాజకీయాలలో ముందుకుపోతూ, బందిపోట్లను అరికట్టడానికి విశేషమైన కృషిచేసి, ఆ కర్తవ్య నిర్వహణలో ఫెయిల్ అయ్యాననే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

అప్పటినుండి వారికి దేశం మొత్తం నుండి గుర్తింపు రావడం జరిగింది. వారు ప్రైంమినిస్టరుగా ఉన్నపుడు దేవీలాల్ డిప్యూటీ ప్రధానమంత్రిగా ఉన్నపుడు అప్పట్లో కష్టాలలో ఉన్న రైతులను ఆదుకోడానికి రూ.10 వేల రూపాయల రుణం మాఫీ చేసిన ఘనత వి.పి.సింగ్ గారికి, దేవీలాల్‌గారికి దక్కుతుంది. స్వర్ణాలయాన్ని సందర్శించి, గాయపడిన సిక్కుల హృదయాలకు స్వాంతన కలిగించారు. శ్రీలంకలో జాతుల ఘర్షణలో ఇరుక్కుపోయిన భారత బలగాలను వెనక్కు పిలిపించి ఆ విధంగా అక్కడ ఉన్న తమిళులను కాపాడడం, మొట్టమొదటిసారిగా మండల్ కమిషన్ వేయడం, కేంద్రసర్వీసులలో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ పెట్టిన ఘనత వి.పి.సింగ్ గారి నాయకత్వంలోనే జరిగింది. అనేక రిఫాంస్, సామాజిక మార్పుల కోసం కృషిచేసిన వ్యక్తి వి.పి.సింగ్ గారు ఈ రోజు మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా మనమందరం సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నామంటే ఆ సామాజిక న్యాయం కోసం మండల్

కమిషన్ వేయడం, దానిని ఆధారంగా చేసుకుని కేంద్ర సర్వీసులలో రిజర్వేషన్ పెట్టిన ఘనత వి.పి.సింగ్ గారికి దక్కుతుంది. ఎన్‌టిఆర్‌గారు నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్నపుడు మేము కూడా ఆయన దగ్గర కలిసి పనిచేసే అవకాశం వచ్చింది. చాలా సింపుల్‌గా ఉంటూ, ఎప్పటికప్పుడు ప్రజలకు దగ్గర కావాలి, అనేక సంస్థల ద్వారా మెరుగైన పాలన ఇవ్వాలని వారు ముందుకు పోయారు. వారు 25 సంవత్సరాలలో ఇవన్నీ చేశారు.

1990లో ఆయనకు క్యాన్సర్ రావడం వలన క్రియాశీలక రాజకీయాలకు దూరం కావడం, రాజకీయాలలో ఇంకా ఏదో చేయాలనే తపనతో యూపీలో భూములు కోల్పోయిన రైతులకు అక్కడకు వెళ్లి పూర్తిస్థాయిలో రాజకీయాలలో ఉంటూ, పెద్దఎత్తున ఉద్యమాలు కూడా చేపట్టారు ఆయన ఆరోగ్యం సహకరించకపోయినా, లేని శక్తి తెచ్చుకుని ఎప్పటికప్పుడు ప్రజలకోసం పోరాడినందుకు ఉదాహరణగా ఆయన ఒక మాట అన్నారు. వ్యాధులు భౌతికంగా నామీద గెలుపు సాధించవచ్చుగాక, నాలోని పోరాటస్ఫూర్తిని అవి లొంగదీయలేవని చాలా స్పష్టంగా చెప్పారంటే, ఏవిధంగా నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రజాసమస్యలపైన పోరాడారో ఇది ఒక చిన్న ఉదాహరణ. అలాంటి వ్యక్తి ఈరోజు మనముందు లేకుండా పోవడం, దేశం ఒక గొప్ప రాజకీయ నాయకుడిని కోల్పోయింది. ఆయన మరణంపట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబసభ్యులకు తెలుగుదేశం పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

'ముంబై ఉగ్రదాడిలో అమరులైన వారికి నివాళి'

01 డిసెంబర్, 2008

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఉగ్రవాద రక్కసి కోరలలో భారతదేశం మరొక్కసారి తల్లడిల్లింది. అయితే ఇప్పటికే చాలాసార్లు ఉగ్రవాదులు దాడులు చేశారు. అయితే ఈసారి చూస్తే అత్యంత అధునాతనమైన ఆయుధాలు వాడడం, బాంబులు వేయడం, గ్రనేడ్స్ వాడడం, అదే మాదిరిగా ముంబైలో మన ఫైనాన్షియల్ క్యాపిటల్ మీద తొమ్మిది చోట్ల కొద్ది వ్యవధిలో దాడులు చేసి ఆ విధంగా భయభ్రాంతులు సృష్టించారు. ఒక యుద్ధ వాతావరణం చూపెట్టడం జరిగింది. ఇది ఒక విధంగా చెప్పాలంటే చాలా భయంకరంగా 60 గంటలపాటు ఉగ్రవాదులకు, భద్రతా దళాలకు మధ్య జరిగిన యుద్ధం. ఈ మాదిరిగా ఇవన్నీ టి.వి.లలో కూడా వచ్చాయి. దేశం అంతా కూడా చూశారు. ఒక భయంకరమైన పోరు జరిగింది. పోరాటాలు జరిగాయి. ఈ పోరాటంలో చూస్తే, మొట్టమొదటిసారిగా చూస్తే 195 మంది చనిపోవడం, ఇందులో 173 మంది పౌరులు చనిపోవడం, వేరే వ్యక్తులు అయితే 22 మంది చనిపోవడం.

ఎవరైతే ఈ పోరాటం చేశారో వీళ్లలో చూసినప్పుడు ఎన్ఎస్జీ కమాండోస్‌లో ఇద్దరు, మహారాష్ట్ర పోలీసులు 15 మంది, ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ ఒకరు, హోమ్ గార్డ్స్ ఇద్దరు, మొత్తం 20 మంది చనిపోవడం, దగ్గరదగ్గర గాయపడిన వారిని చూస్తే 295 మంది, అదే మాదిరిగా ఫారినర్స్ 23మంది, ఎన్ఎస్జీ సిబ్బంది 8 మంది, మొత్తం 326 మంది గాయపడడం జరిగింది.

ఈ పోరాటంలో ఉగ్రవాదులు పదిమందిని చంపివేయడం జరిగింది. ఈ యొక్క పోరాటంలో మన సిబ్బందిని మనం మనస్ఫూర్తిగా అభినందించవలసిన అవసరం ఉంది. 610 మందిని వారు రక్షించారు. తాజ్ హోటల్‌లో 300 మందిని, ఒబెరాయ్ హోటల్‌లో 250 మందిని, నారిమన్ హౌస్ నుండి 60 మందిని వీళ్లు రక్షించడం జరిగింది. ఈ యొక్క పోరాటంలో ఎన్ఎస్‌జీ వాళ్లు చాలా వీరోచితంగా పోరాడారు. చాలా టాక్టిఫుల్‌గా పోరాడారు. కమెండోలు అయితే టెర్రరిస్ట్‌లకు గట్టిగా బుద్ధి చెప్పడం జరిగింది. ఎయిర్ ఫోర్స్ గానీ, నావీ గానీ, ఎన్ఎస్‌జీ గాని అదే మాదిరిగా ముంబై పోలీసుల సహాయంతో చాలా సాహసోపేతంగా పోరాడి, టెర్రరిస్ట్‌లను మట్టుబెట్టడం జరిగింది. ఇది యుద్ధం మాదిరిగా జరిగింది. ఈ దాడిలో హేమంత్, ఆయన తోటి సిబ్బంది చనిపోవడం అదే విధంగా మేజర్ కూడా ఆయన ఫాలోయర్స్‌ని ప్రొటెక్ట్ చేయడం కోసం చనిపోయారు. గజేంద్రసింగ్ గారు కూడా చనిపోయారు. వీరి ముగ్గురితో కలుపుకుంటే మొత్తం 10 మంది చనిపోయారు. వీరు ప్రజల ప్రాణాలను కాపాడడానికి పోరాడారు. వీరు ప్రజల ప్రాణాలను కాపాడడానికి వాళ్ల ప్రాణాలను కూడా లెక్కచేయలేదు. అలాంటి అమరవీరులకు మనం నివాళులర్పించవలసిన అవసరం ఉంది. వారి ధైర్యసాహసాలకు సెల్యూట్ చేయవలసిన అవసరం ఉంది. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని కోరుకుంటున్నాను. ఆ ఘటనలో 175 మంది చనిపోయారు. అందులో మన రాష్ట్రానికి సంబంధించిన వారు ముగ్గురు వ్యక్తులున్నారు. వీరి కుటుంబాలకు కూడా నా ప్రగాఢ సానుభూతి తెలియజేసుకుంటున్నాను.

ఈ ఘటనలో దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఉగ్రవాదులు సముద్ర మార్గాన వచ్చి దాడిచేశారు. ఇప్పటికీ కథనాలు వస్తున్నాయి. వారు మెయిన్ షిప్ నుండి బోట్‌కి మారారు. బోట్‌లో ఉన్న వారిని కూడా హతమార్చారు. ఆ ఫొటోలు కూడా చూస్తున్నాము. మనందరం రాజకీయాలకు అతీతంగా ఈ విషయంలో ముందుకు వెళ్లాలి. ప్రజలంతా కూడా ఈ ఘటనలో చనిపోయిన వారి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నారు. ప్రజలంతా భయభ్రాంతులు చెందుతున్నారు. ఇటువంటి దాడులు ఇది మొదటిసారి కాదు. రెండు, మూడు సార్లు ఈ విధంగా జరిగాయి. ఇంకొక పక్క మనం ఆర్థికంగా ముందుకు వెళ్తున్నాము. ఆర్థికవ్యవస్థను దెబ్బతీయడానికి ఉగ్రవాదులు బాంబేను టార్గెట్ చేశారు. బాంబే మనకు ఫైనాన్షియల్ క్యాపిటల్ సిటీ. అలాంటి సిటీ మీద దాడి చేశారు.

అధ్యక్షా, టెర్రరిస్టులకు కులం, మతం లేవు, చనిపోయిన వారిలో ముస్లిమ్స్ కూడా ఉన్నారు. టెర్రరిస్టులు పాకిస్తాన్ నుండి వచ్చారని చెబుతున్నారు. ప్రజలు, వాళ్ల వారిని కాపాడుకునే పరిస్థితులలో లేరు. ప్రజల దగ్గర వెపన్స్ లేవు. టెర్రరిస్టులు ఏ.కె.47లను ఉపయోగించారు. సామాన్య ప్రజానీకం వారిని ఎదుర్కోవడం కష్టతరంగా ఉంది. అపోజిషన్ పార్టీగా మా సానుభూతిని తెలియజేస్తున్నాము. ఈ సంఘటనను ఖండిస్తున్నాము. ప్రభుత్వం దీనిపైన చర్యలు తీసుకోవాలి. ఢిల్లీలో కూడా దాడి జరిగింది, 11.7.2000న మహారాష్ట్రలో, 8.9.08న మాల్గావ్‌లో దాడులు జరిగాయి. మన దగ్గర మక్కా మసీదులో, లుంబినీ పార్క్, గోకుల్ ఛాట్‌లో టెర్రరిస్టులు

దాడి చేశారు. టెర్రరిస్టులు జయ్‌పూర్‌లో దాడి చేసినప్పుడు 68 మంది చనిపోయారు. గుజరాత్‌లో దాడి చేసినప్పుడు 56 మంది చనిపోయారు. అస్సాంలో కూడా వారు దాడి చేశారు. ఫైనల్‌గా ఇప్పుడు ముంబైలో దాడి చేశారు. మనం టీవీలలో చూస్తూనే ఉన్నాము. ప్రజలు రాజకీయనాయకులను అసహ్యించుకునే పరిస్థితి వచ్చింది. మీ మీద నమ్మకం పోయింది, మీరు మమ్మల్ని కాపాడలేరు, అన్నీ రాజకీయం చేస్తున్నారు తప్ప లా అండ్ ఆర్డర్‌పై దృష్టి సారించడం లేదని రాజకీయ నాయకులను నిందించే పరిస్థితులు వచ్చాయి. ఈ విషయమై ప్రతి ఒక్కరూ పునరాలోచించాలి.

రాజకీయ నాయకులు ప్రజల ప్రాణాలను కాపాడతామని, ప్రజల ఆస్తులను రక్షిస్తామని, లా అండ్ ఆర్డర్‌ని మెయింటెయిన్ చేస్తామని చెప్పి అధికారంలోకి వస్తున్నారు. వచ్చిన తరువాత ప్రజల ప్రాణాలను కాపాడడంలో కాని, వారి ఆస్తులను రక్షించడంలోగాని ఫెయిల్ అయ్యారని చెబుతున్నారు. నేను జరిగిన ల్యాప్సెస్ గురించి మాట్లాడుతాను. కేవలం చనిపోయిన వారికి కన్‌డొలెన్స్ తెలిపి, చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపి, ఒకరి మీద ఒకరు బురదజల్లుకొని ముగించడం కరెక్ట్ కాదు. మళ్లీ మళ్లీ ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 2004వ సంవత్సరం నుండి 21 సంఘటనలు జరిగాయి. ఇప్పటివరకూ 729 మంది ప్రాణాలను కోల్పోయారు. 2,232 మంది దాకా గాయపడ్డారు. వారు చాలా భయంకరమైన వెపన్స్‌తో వచ్చారు.

2007 సంవత్సరానికంటే ముందు **Antony** గారు పార్లమెంట్‌లో మాట్లాడుతూ రాబోయే రోజులలో సముద్ర మార్గాన ఎక్స్‌ట్రీమిస్టులు, టెర్రరిస్టులు మన దేశానికి వచ్చే అవకాశాలున్నాయని చెప్పారు. కాబట్టి కోస్టల్ గార్డ్‌ని స్ట్రెంగ్తెన్ చేయవలసిన అవసరం ఉంది. ఇన్వెస్టిగేషన్ ప్యానెల్ కొన్ని విషయాలను తప్పుబట్టారని ఆయనే పార్లమెంట్‌లో చెప్పారు. ఇంత పెద్ద సంఘటన జరిగిన తరువాత ఇంటెలిజెన్స్ ఫెయిల్ అయ్యిందని చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఇంటెలిజెన్స్ వర్గాలు ఏమి చేస్తున్నాయి? ఎందుకు సమాచారాన్ని తెప్పించుకోలేకపోయారు? నేవీకి సంబంధించి కోస్టల్ గార్డ్ ఉన్నారు. వారు ఎంతవరకూ పనిచేశారు? టెర్రరిస్టులు రెండు సార్లు బోట్స్ ఎక్స్‌ఛేంజ్ చేసుకున్నప్పుడు, ఎవరెవరు చనిపోయారు, ఎందుకు చనిపోయారని వాచ్ చేసుకోలేకపోయారు. డిప్లాయ్‌మెంట్ అఫ్ ఫోర్సెస్ గురించి నిన్న ఢిల్లీలో డిస్కషన్ జరిగింది. ఆల్‌పార్టీ డెలిగేషన్‌తో చర్చలు జరిగాయి. దాడులు జరిగి పది, పన్నెండు గంటలవుతున్నప్పటికీ వీరు ఏమి చేస్తున్నారు? మినిట్ టు మినిట్ అక్కడ ఏమి జరుగుతుందో వివిధ ఛానెల్స్ ప్రసారం చేస్తున్నాయి.

ఇలాంటి ఆపరేషన్స్ జరుగుతున్నప్పుడు, కనీసం గవర్నమెంట్‌లో ఉండే వ్యక్తులు ఈవిధంగా దీనిని కంట్రోల్ చెయ్యాలి అని అపీల్ చెయ్యాలి. అవి కూడా చేసి ఉంటే ఇంకొంచెం బెటర్‌గా పెర్ఫార్మ్ చెయ్యడానికి అవకాశం ఉండేది. ఇవన్నీ మనం ఆలోచిస్తున్నప్పుడు కొన్ని ల్యాప్సెస్ మనకు స్పష్టంగా కనబడుతున్నాయి. పాల్ జనరల్ ఒక ఎడిటోరియల్ రాశారు. భారతదేశం పైన దాడి చేయడం చాలా స్పష్టంగా కనపడుతుంది, భద్రతా వ్యవస్థను కట్టుదిట్టం చెయ్యలేకపోవడం ఇందుకు ప్రధాన కారణం అని అన్నారు. మనం కూడా లెసన్స్ నేర్చుకోవలసిన

అవసరం ఉంది. అమెరికాలో 9.11.08న ఒక ఘటన జరిగింది. తరువాత దేశంలోని భద్రతా వ్యవస్థను కట్టుదిట్టం చేశారు. మనం అమెరికా వెళ్లినప్పుడు చూశాము. అక్కడ చెప్పులు తీయించి థరోగా చెక్ చేశారు. అమెరికాలో టవర్స్‌పై ఎటాక్ చేసినప్పుడు, రకరకాలుగా వీరు ఎటాక్ చేయవచ్చని అనుకున్నారు. ఇప్పుడు సముద్ర మార్గాన వచ్చారు. మన రాష్ట్రంలో 1,500 కి.మీ.ల కోస్టల్ ఏరియా ఉంది. అనేకసార్లు కొన్ని రూమర్స్ వచ్చాయి. ఎక్కడైతే ఎకనామిక్ యాక్టివిటీ ఉంటుందో అక్కడ ఎక్కువ దాడులు జరుగుతాయని అనుకున్నారు. హైటెక్ సిటీ, తిరుమలలో దాడులు జరగవచ్చని రూమర్స్ వచ్చాయి.

ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ విధంగా ఉగ్రవాదాన్ని కంట్రోల్ చెయ్యాలని ఆలోచించాలి. ఒక్కొక్క సంఘటనకు సంబంధించి స్పెషల్ కోర్టులు పెట్టాలి. 21 సంఘటనలు జరిగాయి. ఒక్క ఇన్సిడెంట్‌కి సంబంధించి కూడా మనం ఏమి చెయ్యలేకపోయాము. ఇటీవలనే నేను పేపర్లలో చూశాను. మన రాష్ట్ర రాజధానిలో గతంలో జరిగిన మక్కా మసీదు, లుంబినీ పార్కు, గోకుల్ ఛాట్‌ల వద్ద జరిగిన బాంబు పేలుళ్ల కేసు విచారణను నిన్నా, మొన్న మరలా ఇంకొక ఏజెన్సీకి మార్చారని తెలిసింది. ఇటువంటి సంఘటనలు జరిగిన ప్రతిసారీ ఒక్కొక్క సంఘటనకు ఒక్కో ప్రత్యేక కోర్టు స్థాపించి, అందులో రెగ్యులర్‌గా విచారణ జరిపించి, దోషులుగా తేలినవారిపై చర్య తీసుకోవలసిన అవసరముంది. ఉదాహరణకు 1993లో ముంబైలో పేలుళ్లు జరిగినపుడు వందలమంది చనిపోయారు. కానీ ఆ కేసులో ఇంతవరకు విచారణ జరగలేదు. ఆ సంఘటన జరిగి ఇప్పటికి పదిహేను సంవత్సరాలైంది కానీ దోషులను పట్టుకోలేకపోయారు. కాబట్టి ఇటువంటి సంఘటనలు జరిగినపుడు వాటిని సీరియస్‌గా తీసుకొని అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వాలుకానీ ఎక్కడికక్కడ ప్రత్యేక కోర్టులను స్థాపించి విచారణ వేగవంతంగా జరిపించినచో చాలా ఉపయోగం ఉంటుంది. ఇంకొకపక్క భారతీయులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయవలసిన అవసరముంది. ఈ కార్డుల జారీగురించి మనం ఎన్నో సార్లు అనుకొన్నాం కానీ, ప్రభుత్వం ఇంతవరకు జారీ చేయలేదు. కావున ఇప్పటికైనా భారతదేశంలోని పౌరులందరికీ గుర్తింపు కార్డులు జారీచేయవలసిన అవసరమవుతుంది.

భూమార్గంద్వారా కానీ, సముద్రమార్గంద్వారా గానీ తీవ్రవాదులు భారతదేశంలోకి ప్రవేశించకుండా నిరోధించవలసిన అవసరం ఉంది. ఇందుకోసం విజిలెన్స్‌ను పకడ్బందీగా నిర్వహించవలసిన అవసరముంది. ఇలాంటి సంఘటనలు జరిగినపుడు రెండు, మూడు రోజులు గట్టిగా మాట్లాడడం తరువాత మరచిపోవడం అత్యంత బాధాకరం, ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలను ఎక్స్‌పీరియన్స్ చేసే పరిస్థితి వచ్చింది. కులాలకు, మతాలకు, దేశాలకు అతీతంగా ఉగ్రవాదం ఎక్కడ ఉందో అక్కడ మనమందరం గట్టిగా పోరాడవలసిన అవసరముంది. అందుకోసం కేంద్ర ప్రభుత్వం దౌత్యమార్గాల ద్వారా ఒత్తిడి తేవడం అత్యంత అవసరం. ప్రపంచంలోని అన్ని దేశాలు సమిష్టిగా కలిసి పనిచేసి ఎక్కడ తీవ్రవాదం ఉన్నా దానిని అతీతంగా ఉపయోగించుకోవాలి. ఆ విధంగా రాజకీయాలకు అతీతంగా ఉపయోగించకపోతే ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతాయి.

ఇలాంటివి జరిగినపుడు ప్రభుత్వాలు ప్రజల విశ్వసనీయతను కోల్పోయే పరిస్థితి వస్తుంది. ప్రభుత్వాలను ప్రజలు నమ్మరు. ఇటువంటి సంఘటనలు జరిగినపుడు తెలుగుదేశం పార్టీనుంచి రాజకీయం చేయాలనే ఉద్దేశం మాకు లేదు. కానీ, ఇటువంటి సంఘటనలు జరిగినపుడు, సంతాప తీర్మానాలు పెట్టి, దానితో పని అయిపోయింది అనుకోవడం కరెక్ట్ కాదు. కేంద్ర హోం శాఖ మంత్రి గారు నిన్ననే రాజీనామా చేశారు. దానిపై కూడా చాలా విమర్శలు వచ్చాయి. ఆయన ఎప్పుడో రాజీనామా చేసి ఉంటే ప్రజలకు సరైన మెసేజ్ వెళ్లి ఉండేదని అంటున్నారు. ఈ విషయమై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో కూడా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. యూపీఏలోని భాగస్వామ్య పక్షాలు కూడా మాట్లాడాయి. ఏది ఏమైనప్పటికీ టెర్రరిజాన్ని మనమందరం చాలా గట్టిగా, కలిసికట్టుగా ఎదుర్కోవాలి. ప్రజలు కూడా వారి సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సభలో ప్రధానప్రతిపక్షంగా ఉన్న మేం కూడా పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తూ, జరిగిన సంఘటనలపట్ల మేం మా సానుభూతిని తెలియజేస్తున్నాను. మా పార్టీనుంచి పూర్తి సహకారాన్ని ప్రభుత్వానికి అందిస్తామని తెలియజేస్తున్నాను. అయితే ఇలాంటి సంఘటనలు జరగకుండా కాపాడవలసిన బాధ్యత అటు కేంద్ర ప్రభుత్వంపైన, ఇటు రాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. దేశంలో ఇటువంటి సంఘటనలు ఇప్పటికి 21 జరిగాయి. ఇటువంటి సంఘటనలు మరలా జరగవని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు విశ్వాసం కలిగించే చర్యలు తీసుకోవాలి. అందుకోసం ప్రభుత్వం అన్నివిధాలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మరలా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ముంబైలో తీవ్రవాదులతో ఎన్ఎస్జీ కమెండోలు, వాయుసేన సిబ్బంది, నావికాదళ కమెండోలు, మహారాష్ట్ర పోలీసులు ధైర్యసాహసాలతో చాలా బ్రహ్మాండంగా పోరాడారు. వారికున్న తక్కువ సమయంలో దేశాన్ని కాపాడడంకోసం, టెర్రరిజంపై పోరాడడంకోసం, ప్రజల ప్రాణాలను కాపాడడంకోసం వీరోచితంగా పోరాడారు. ఆయా విభాగాలకు చెందిన సుమారు ఇరవై మంది సాయుధ బలగాల సిబ్బంది ప్రాణాలర్పించారు. ప్రాణాలర్పించిన సాయుధ బలగాల వీరులకు మనస్ఫూర్తిగా సానుభూతిని తెలియజేయడమే కాకుండా నివాళులర్పించవలసిన అవసరముంది. ప్రపంచ దేశాల ముందు మన దేశం చిన్నబోకుండా మనమందరం కలిసి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడడంకోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

ఆయన మరణం రాజకీయాలకు తీరనిలోటు

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి మృతికి సంతాపం

07 డిసెంబర్, 2009

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, పోయిన అసెంబ్లీ సమావేశాలలో మన ముందున్న రాజశేఖరరెడ్డిగారు ఈ రోజు లేరంటే చాలా బాధ వేస్తుంది. మీరు కూడా చూశారు. అసెంబ్లీ సెషన్‌లో ఆయన లీడర్‌గా, ముఖ్యమంత్రిగా మాట్లాడడం, మేము కూడా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ఎక్స్‌పోజ్ చేయడం అన్నీ జరిగాయి. కడపటి రోజు వారు బయట ఒక స్టేట్‌మెంట్ ఇస్తే, నేను కూడా ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అది వారికి యాక్సిడెంట్ జరిగిన రోజే రావడం, అవన్నీ ఒకసారి జ్ఞాపకం చేసుకుంటే చాలా బాధ వేస్తుంది. అయితే యాక్సిడెంట్ జరిగిన వెంటనే, మధ్యాహ్నానికి మిస్ అయ్యారని కనిపించడం లేదని వార్త తెలిసింది. వెంటనే నేను చీఫ్ సెక్రటరీగారితో, ప్రిన్సిపల్ సెక్రటరీ జన్నత్ హుస్సేన్ గారితో మాట్లాడడం జరిగింది. రోశయ్యగారు మానిటరింగ్ చేస్తుంటే వారితో కూడా రెండు, మూడు సార్లు ఫోన్ ద్వారా మాట్లాడడం జరిగింది. ఆంథోనీ గారితో వర్షాలు పడుతున్నాయని ఈ సెర్చింగ్‌లో ఢిల్లీ నుంచి నేవీని కాని, ఆర్మీనికాని ఉపయోగించాలని కోరడం జరిగింది. ఆ రోజు రాత్రి అంతా ఆయన సేఫ్‌గా ఉన్నారని, ఆయనను తీసుకువస్తారని అనుకున్నాము.

నెక్స్ట్ డే వారు చనిపోయారని వార్త రావడం చాలా బాధ వేసింది. ఇంతకు మునుపే ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు మేము ప్రధాన ప్రతిపక్షంగా గత ఐదు సంవత్సరాలు పోరాడాము. అదే మాదిరిగా మొన్న కూడా పోరాడాము. అయితే వ్యక్తిగతంగా మాత్రం ఎప్పుడూ కూడా మాకు ఏలాంటి కక్షలు లేవు. ఒకప్పుడు నేను, ఆయన ఒకేసారి ఎంఎల్ఏలు కావడం, మంత్రులం కావడం, ఆవిధంగా కలసి పనిచేయడం, తరువాత తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీల తరఫున ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపైన మేము డిఫర్ కావడం, అదే మాదిరిగా వారు అనేక సందర్భాలలో నన్ను విమర్శించడం జరిగింది, నేను కూడా వారిని అదే మాదిరిగా విమర్శించడం జరిగింది. అయితే ఈరోజు ఒక ఉన్నతమైన విలువల కోసం మనమందరమూ ముందుకు పోవాలనే ఉద్దేశ్యంతోటి తెలుగుదేశం పార్టీ ఆయన మరణించిన తరువాత అన్నివిధాలుగా ఒక మానవతా దృక్పథంతో ఏమేమి చేయగలుగుతామో అన్నీ మేము సహకరించాము.

ఎప్పుడూ కూడా రాజకీయాలలో మనం పాలసీల మీద విభేదిస్తున్నాము, ప్రజా సమస్యల పైన పోరాడతాము తప్ప వ్యక్తిగతంగా కాదు. అందుకని వారి సతీమణిని ఎంఎల్ఏగా యునానిమస్‌గా చేయడం కోసం తెలుగుదేశం పార్టీని రోశయ్య గారు అడిగిన వెంటనే దానికి కూడా పూర్తిగా సహకరించాము. ఏది ఏమైనప్పటికీ కూడా ఒక నాయకుడిని మనం కోల్పోవడం జరిగింది. వర్షాలు పడుతూ ఉన్నప్పుడు ఇంకొన్ని జాగ్రత్తలు కానీ తీసుకొని ఉంటే ఇంకొక విధంగా ఉండేదేమో. విధిని మనం తప్పించలేము. ఏది ఏమైనప్పటికీ వారి మరణం రాజకీయాలలో ఒక తీరని లోటు. ఆవిధంగా కాంగ్రెస్ పార్టీకి ఒక తీరని లోటని మేము భావిస్తున్నాము, ముఖ్యమంత్రిగా ఉండి ఆవిధంగా జరగడం చాలా బాధవేస్తుంది. దానికి తెలుగుదేశం పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

తెలంగాణ తొలి, మలి ఉద్యమాలలో క్రియాశీల పాత్ర పోషించారు

స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ మృతికి సంతాపం

21 సెప్టెంబర్, 2012

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, కొండా లక్ష్మణ్ బాపూజీ గారు చనిపోవడం చాలా బాధేస్తోంది. స్వాతంత్ర్య సమరయోధుడిగా అనేక సందర్భాల్లో అనేక విధాలుగా పోరాడిన వ్యక్తి ఆయన. కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ఆదిలాబాద్ జిల్లాలోని వాంకిడిలో 1915, సెప్టెంబర్ 27వ తేదీన జన్మించారు. మరో ఆరు రోజుల్లో వారు జన్మ దినాన్ని జరుపుకోవాలని అనుకొన్నారు. ఈ రోజు ఉదయం మా సభ్యులు ఆయన్ని గుర్తు చేసుకొంటూ, 'బాపూజీ గారి పుట్టిన రోజున అందరిని పిలవాలనుకొంటున్నట్లు, అందరూ తప్పకుండా రావాలని పిలుచుకొంటున్న తరుణంలో ఈ సంఘటన జరిగింది'. ఈరోజు ఆయన అన్ని దినచర్యలతోబాటు ఎక్సర్‌సైజ్‌లు కూడా చేసుకొన్నారు. తరువాత ఈ వార్త మనం విన్నాం. 'విధి'ని మనమెవరం కాదనలేం. ఆయనకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఈయన ప్రముఖ పాత్ర పోషించారు. తెలంగాణ సాధన సమితిలో క్రియాశీలకంగా వ్యవహరించారు. 1952లో నాన్ ముల్కీ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. మీరు చెప్పినట్లు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి

డిప్యూటీ స్పీకర్‌గా రెండుసార్లు మంత్రిగా వ్యవహరించారు. ఈ విధంగా రాష్ట్రంలో ప్రజల కోసం ఎనలేని సేవలు అందించిన వ్యక్తి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. అదేవిధంగా 1969లో మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం జరిగింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు. బడుగు, బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేసిన ఆయన చేనేతకారుల కుటుంబంలో పుట్టారు. అదేవిధంగా బలహీన వర్గాల కోసం, చేనేత కార్మికుల కోసం చాలా పెద్దయెత్తున పోరాటాలు చేయడంతో పాటు అనునిత్యం వారి అభ్యున్నతి కోసం పోరాడిన వ్యక్తి. అదేవిధంగా బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం దక్కాలన్నది ఆయన పట్టుదల. దాని కోసం ఆయన ఎప్పుడూ పోరాటాలు చేస్తూ వచ్చారు. తన ఆశయ సాధన కోసం ఆయన ఇటీవలే నవ తెలంగాణ ప్రజా పార్టీ పెట్టి తన ఆశయ సిద్ధి కోసం, ఆ పార్టీని ముందుకు తీసుకువెళ్లడం కోసం అనేక విధాలుగా కృషి చేశారు. అదేవిధంగా ఆయన ఇటీవల ఇండియా గేట్ వద్ద నుంచి పార్లమెంటు భవనం వరకు పాదయాత్ర చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం బిల్లు పెట్టమని కోరడం జరిగింది.

అదేవిధంగా తెలంగాణ ఏర్పాటు కోసం సత్యాగ్రహాలు చేయడం, అనేక సద్భావనా సదస్సులు పెట్టడం జరిగింది. చాలా నిరాడంబరంగా జీవించిన వ్యక్తి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. అదేవిధంగా అవినీతి రహిత భారత దేశం కోసం కలలు కన్న వ్యక్తి, పోరాడిన వ్యక్తి, పరితపించిన వ్యక్తి. అందరికీ ఆదర్శప్రాయుడు. ఎంతో అకుంఠిత దీక్ష కలిగిన దేశ భక్తుడు. అలాంటి వ్యక్తి ఈ రోజు చనిపోవడం దురదృష్టకరం. ఆయన మరణం ఈ ప్రాంతానికి, రాష్ట్రానికి, దేశానికి ఎనలేని లోటు. అందుకే ఆయన అంత్యక్రియలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా ప్రజలు ఆయనను నిరంతరం గుర్తుంచుకునేలా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఆయన ఆశయాలను ప్రజలు నిరంతరం శాశ్వతంగా జ్ఞాపకం ఉంచుకునేలా ఆయన జ్ఞాపకార్థం ఒక మెమోరియల్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మరొకసారి ఆయన మరణం పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

టి.డి.జనార్థన్

తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి.డి.జనార్ధన్ కృష్ణా జిల్లా, వత్సవాయి మండలం, లింగాల గ్రామంలో జన్మించారు. ప్రథమ శ్రేణిలో ఎం.ఏ., ఎకనామిక్స్ పాసయ్యారు. కొంత కాలం వ్యవసాయం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం రోజునే పార్టీలో చేరారు. 1985లో మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైనారు. 1995లో వత్సవాయి మండల జడ్పీటీసీగా గెలిచారు. ఎంతో మంది సీనియర్ నేతలు ఉన్నప్పటికీ ఎన్టీఆర్ ఆశీస్సులతో చిన్నవయస్సులోనే కృష్ణా జిల్లా సహకార బ్యాంకు చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై రికార్డు సృష్టించారు. 1995లోనే చంద్రబాబునాయుడి గారి ఆశీస్సులతో రాష్ట్ర సహకార బ్యాంకు (ఆప్కాబ్) అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1996లో రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1997లో జాతీయ సహకార వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకుల ఫెడరేషన్ చైర్మన్‌గా రెండుసార్లు ఎన్నికయ్యారు. కృష్ణా జిల్లా బ్యాంకు అధ్యక్షునిగా నాబార్డ్ నుంచి, రాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షునిగా నాఫ్‌స్కాబ్ నుంచి బ్యాంకుల ఉత్తమ పనితీరు అవార్డులను సాధించారు.

మరోవైపు తెలుగుదేశం పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహించారు. 1998లో మండల, నియోజకవర్గ, రాష్ట్రస్థాయి నాయకులను 1999 ఎన్నికలకు సమాయత్తం చేయడానికి పార్టీ నిర్వహించిన శిక్షణా శిబిరాల కమిటీలో మాజీ ఎంపి ప్రొ॥ లక్ష్మన్న, మంత్రి కేసీఆర్‌లతో కలిసి పని చేశారు. 2002లో కృష్ణా జిల్లా పార్టీ కన్వీనర్ అయ్యారు. 2003లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కృష్ణా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారు. 2004లో టీడీపీ హెచ్‌ఆర్‌డీ విభాగం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. అదే సంవత్సరం రాష్ట్ర పార్టీ కార్యాలయ కార్యదర్శిగా, ఆ తర్వాత రాష్ట్ర పార్టీ సమన్వయ కార్యదర్శిగా బాధ్యతలను 2004 నుంచి 2019 వరకు 15 ఏళ్లపాటు సమర్థవంతంగా నిర్వహించారు. 2015లో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపికయ్యారు. 2019లో తెలుగుదేశం పార్టీకి రాజకీయ కార్యదర్శిగా నియమితులై నేటికీ ఆ పదవిలో కొనసాగుతున్నారు. అలాగే, తెలుగుదేశం పార్టీ అత్యున్నత నిర్ణాయక కమిటీ అయిన పొలిట్‌బ్యూరో సభ్యులుగా కూడా నేటికీ కొనసాగుతున్నారు.

ఎన్టీఆర్ శత జయంతి సంవత్సరం 2023లో 'ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ'ని ఏర్పాటు చేసి చైర్మన్‌గా ఇతర సభ్యుల సహకారంతో ఎన్టీఆర్‌పై 1) ఎన్టీఆర్ అసెంబ్లీ ప్రసంగాలు, 2) ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలు, 3) శకపురుషుడు, 4) తారకరామం అనే 4 అపురూప గ్రంథాలను వెలువరించారు. ఎన్టీఆర్‌పై 'మహాపురుషుడి మైలురాళ్లు' చంద్రబాబునాయుడిపై 'మన చంద్రన్న' పుస్తకాలను తెచ్చారు. తాజాగా, రెండు సంపుటాలుగా వెలువడుతున్న స్వర్ణాంధ్ర సారథి 'నారా చంద్రబాబునాయుడు' అసెంబ్లీ ప్రసంగాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించడమేకాక 'జయప్రద ఫౌండేషన్' చైర్మన్‌గా వాటి ప్రచురణ బాధ్యతలను స్వీకరించారు.

విక్రమ్ పూల

రెండు సంపుటాలుగా వెలువడుతున్న **స్వర్ణాంధ్ర సారథి నారా చంద్రబాబు నాయుడు 'అసెంబ్లీ ప్రసంగాలు'** పుస్తకాల రూపకల్పనలో పాలుపంచుకొన్న సీనియర్ జర్నలిస్ట్, రచయిత విక్రమ్ పూల విజయవాడలో జన్మించారు. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాక న్యాయ శాస్త్రంలో పట్టా పుచ్చుకొన్నారు. 1983 నుంచి పలు మీడియా మాధ్యమాలలో పని చేస్తూ వచ్చారు. జనత, ఆంధ్రభూమి దినపత్రికలలో; పల్లకి, ఆదివారం, మయూరి, షేర్ కాలమ్, బొబ్బిలిపులి వారపత్రికలకు వివిధ హోదాల్లో పనిచేశారు. 'తెలుగుదేశం' పార్టీ ఇన్‌హౌస్ మేగజైన్‌కు అసోసియేట్ ఎడిటర్‌గా పనిచేయడమే కాకుండా పార్టీకి సంబంధించిన లిటరేచర్ రూపకల్పనలో దశాబ్దానికిపైగా క్రియాశీలక పాత్ర పోషించారు. వందలాది వ్యాసాలు, కథలు రాశారు. రాజకీయాలపై 3 పుస్తకాలు రాశారు. అనువాద రచనలు చేశారు.

1993లో పల్లకి వార పత్రికలో ఎన్టీఆర్ జీవిత చరిత్రపై ధారావాహిక రాశారు. 2023లో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా 'ఎన్టీఆర్ అసెంబ్లీ ప్రసంగాలు', 'ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలు', 'శకపురుషుడు' పుస్తకాల రచనలో, రూపకల్పనలో భాగస్వాములయ్యారు. చంద్రబాబునాయుడి గారిపై రాసిన 'మహాస్వాప్నికుడు' పుస్తకానికి విమర్శకుల ప్రశంసలు పొందారు. ప్రముఖ రాజకీయ నాయకుల రచనలకు, పుస్తకాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. వివిధ యూట్యూబ్ చానెళ్లలో 500లకు పైగా పొలిటికల్ ఇంటర్వ్యూలు చేశారు. ప్రస్తుతం ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా, పొలిటికల్ ఎనలిస్ట్‌గా పని చేస్తున్నారు.